# సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు

ఖండం - 1 : మానవుడు, సామాజిక పరిణామం

ఖండం - 2 : సామాజిక పరిణామ దశలు

BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2004

Dr. B.R.A.O.U. LIBRARY
Acc. No. 114836
Date 13/4/05
Call No. 301 SAM
114836
13-4-05

## కోర్సు రూపకల్పన కమిటీ

ఆచార్య అఫ్జల్ మహమ్మద్
ఆచార్య వి.యస్. ప్రసాద్
ఆచార్య వి. వెంకయ్య
ఆచార్య ఏ. రామయ్య
ఆచార్య ఆర్.వి.ఆర్. చంద్రశేఖరరావ్
ఆచార్య వి. రామకృష్ణ

| సంపాదకులు | పరిష్కృత ప్రతి సంపాదకుడు |
|---|---|
| ఆచార్య ఆర్.వి.ఆర్. చంద్రశేఖరరావు | ఆచార్య వి. రామకృష్ణ |
| ఆచార్య యోగేంద్ర సింగ్ | |
| ఆచార్య వి.యస్. ప్రసాద్ | |

## రచయితల బృందం

| | | |
|---|---|---|
| ఆచార్య హర్‌బాన్స్ ముకియ | ఆచార్య బిపిన్ చంద్ర | డా॥ యస్.కె. శ్రీవాత్సవ |
| ఆచార్య అర్జున్ దేవ్ | ఆచార్య డి.ఆర్. ప్రసాద్ | డా॥ నరెందర్ సింగ్ |
| ఆచార్య జి. హరగోపాల్ | ఆచార్య యస్. సచ్చిదానంద్ | డా॥ దీపాంకర్ గుప్త |
| ఆచార్య వి.యస్. ప్రసాద్ | ఆచార్య అమితాబ్ కుందర్ | డా॥ శరన్ రత్నాకర్ |
| ఆచార్య (శ్రీమతి) రామలక్ష్మి | ఆచార్య యస్. బట్టాచార్య | డా॥ యస్. సుధాకర్ రెడ్డి |
| ఆచార్య వి.ఎల్.యస్. ప్రకాశరావు | ఆచార్య రియాస్ అహమ్మద్ | డా॥ ఐ. రామబ్రహ్మం |
| ఆచార్య కే. రంగారావు | ఆచార్య విజయ గుప్త | శ్రీ జి. చక్రపాణి |
| ఆచార్య సి.పి. బాంబ్రి | డా॥ పిబి.కె. మిత్ర | శ్రీ ఆర్. వెంకటేశ్వర్ రావు |
| | | డా॥ శ్రీమతి వి. లలిత |

BRAOU

| కోర్సు సమన్వయకర్త | ముఖ చిత్రం | అనువాదం |
|---|---|---|
| శ్రీ పి. వెంకటయ్య | చంద్ర | శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు |

**డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**
**హైదరాబాద్ - 500 033.**

సంపూర్ణ మొదటి పరిష్కృత ప్రచురణ, 1999, రీప్రింట్ 2000, 2001 2002 2003 2004
© 2000, డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా
ఉపయోగించదలచుకొంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.
ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్) డా॥ బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ -33.

Lr. No. 691/Dr. BRAOU/DMP/PTG/F.NO. 30/J.O. 59 , Dated: 14-7-2004. No. of Copies - 52000
Printed at : M/s. Planographers Hyderabad. 23203390, 55103390

# అధ్యయన పరిచయం

మానవ సమాజ పరిణామంలో చుట్టూగల పరిసరాల ప్రభావం, యుగ యుగాలుగా ఎలా మార్పులు చెందుతూ వస్తుందో దానిలోనున్న ప్రధాన ధోరణులను విద్యార్థులకు పరిచయం చేయడమే సమాజ విజ్ఞానం, మౌలికాంశాల ముఖ్య ధ్యేయం. ఈ బోధనా ప్రయత్నానికి ప్రధాన కారణం ఇప్పటి ఉన్నత విద్యలో సమగ్రమైన మానవ చరిత్రకు తగిన ప్రాముఖ్యం లేకపోవడమే. అయితే మానవ చరిత్రకు ప్రాముఖ్యంగల పాఠ్యాంశాలు విద్యార్థులకు ఉపయుక్తం, ఉత్తేజకరమని ప్రతిచోటా గుర్తించారు. ఈ రకమైన పాఠ్యాంశ బోధన మానవ చరిత్ర క్రమంపట్ల స్పృహను, మానవుడు సాధించిన విజయాల ప్రాముఖ్యంపట్ల చైతన్యాన్ని కలిగిస్తుంది. విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం దాదాపు ఈ పాఠ్యాంశాలు రూపొందించిన మార్గంలో సమాజ విజ్ఞానం మౌలిక అంశాలను ఉన్నత విద్యలో చేర్చాలని సూచించింది. కాబట్టి డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ పాఠ్యాంశాల్ని విద్యార్థులకు బోధించడం అవసరమని భావించింది.

ఈ సంపుటిలో సమాజ విజ్ఞానానికి సంబంధించిన అధ్యయనం ఈ క్రింది ఆశయాలను సాధించడానికి కృషిచేస్తుంది.

1. మానవ చరిత్రలో యుగయుగాలుగా సంభవించిన ప్రధాన పరిణామాలను ముఖ్యంగా సాంఘిక పరిస్థితులు, నమ్మకాలు, ఆలోచనలు, రాజకీయ మార్పులగూర్చి విద్యార్థికి అవగాహన కలగజేయుటం. మరో విధంగా చెప్పాలంటే ప్రపంచ చరిత్రలో ప్రధాన చారిత్రక మార్పులను గురించి విద్యార్థులలో చైతన్యం కలగజేయటమే.

2. మానవ చరిత్రలో జరిగిన మార్పుల స్వభావాన్ని విద్యార్థి అర్థంచేసుకొనేటట్లు చేయడం, చారిత్రక మార్పులకు దారితీసిన పరిస్థితులను గురించి విద్యార్థి ఆలోచించేటట్లు చేయడం. ఈ సందర్భంలో మానవుని ఆలోచనలు, పనులు అతని చుట్టూవున్న భౌతిక ప్రపంచంపై కలుగచేసిన ప్రభావాన్ని విద్యార్థి దృష్టికి తేవడానికికూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

3. నేటి కాలంలో ముఖ్యంగా భారతదేశం వంటి మూడవ ప్రపంచ దేశాలలో కలుగుతున్న పరిణామాలు వివరంగా విశదీకరించటంతోపాటు మూడవ ప్రపంచంపై ఆధునిక పరిణామాలు కలుగజేస్తున్న ప్రభావాన్ని వాటి పరిమితులను కూడా విద్యార్థి దృష్టికి తేవడానికి కృషిజరిగింది.

సమాజ శాస్త్రాలలో వివరించబడే వివిధ ధోరణులు సామాజిక శాస్త్రవేత్తలకున్న విలువలు, నమ్మకాలు, వారి చారిత్రక నేపథ్యాన్ని బట్టి ఉంటాయి. ఇవి వారి సిద్ధాంత ధోరణులను ప్రభావితం చేస్తాయి. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి సహజవిజ్ఞాన శాస్త్రాలతో పోల్చినట్లయితే సమాజశాస్త్రాలలోని సిద్ధాంత రూపకల్పనపై అనేక రకాల సాంఘిక కారకాలు ప్రభావానికి గురిచేస్తాయి. ముఖ్యంగా భారతదేశ సమాజ వాస్తవికతను, దాని చరిత్రను గూర్చి తెలుసుకుంటే మనకు ఈ విషయాలన్ని ద్యోతకమవుతాయి. భారతదేశ సామాజిక పరిణామాన్ని చూస్తే అది ఎన్నో దశల గుండా ప్రయాణం చేసింది. రాతియుగం నుండి హరప్పా, మొహంజోదారోలో విలసిల్లిన ప్రధాన ప్రాచీన నాగరికతలు, బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర్యోద్యమ పోరాటం కూడా ఈ పరిణామానికి దోహదం చేసినవే. ఈ చారిత్రక అనుభవాలనన్నింటిని వివిధ పరిశోధకులు పరిశీలించి, విశ్లేషించారు.

సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు అనే ఈ అధ్యయనాంశం సామాజిక, సాంస్కృతిక, మానవీయ సామస్యల స్వభావానికి సంబంధించిన ప్రధాన భావనలను మీకందివ్వడానికి ప్రయత్నం చేస్తుంది. అది భారతదేశంలోని సమాజిక మార్పు ప్రగతికి సంబంధించిన లేదా చారిత్రక నేపథ్యానికి సంబంధించినవైనా సరే అవి అన్ని పరస్పరాధీనమైన ప్రక్రియలుగా గుర్తించినపుడే వాటినన్నింటిని సరైన విధంగా అర్థంచేసుకోవడానికి వీలవుతుంది.

సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు అనే ఈ అధ్యయనాంశంలో 26 భాగాలున్నాయి. విద్యార్థుల సౌలభ్యం కోసం దీనిని ఐదు ఖండాలుగా విభజించాం. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మానవ పరిణామ ప్రక్రియతోపాటు, చరిత్ర పూర్వ చరిత్రనుండి ప్రధాన నదీలోయ నాగరికతలు విలసిల్లడం, ఫ్యూడల్ వ్యవస్థ దాని తర్వాతి రాజరిక వ్యవస్థ

BRAOU

అంతమై ప్రజాస్వామ్య స్ఫూర్తితో కూడిన జాతి రాజ్యాల ఆవిర్భావం వరకు సాగిన మానవ చరిత్ర వివిధ సామాజిక, సాంస్కృతిక పరిణామ దశలను మొదటి ఖండంలో వివరించాం.

ఫ్యూడలిజం, రాజరిక వ్యవస్థలలోని లోపాలే ఉదారవాద భావాలు వ్యాప్తి చెంది ఫలితంగా ప్రజాస్వామ్య, సామ్యవాద విలువలు, వ్యవస్థలు నెలకొన్నాయి. మానవ సమాజాల పరిణామ క్రమంలోనే నేడు 20వ శతాబ్దాంతానికి స్వేచ్ఛావిపణి (Liberalization) ప్రపంచీకరణ (Globalization) అనే భావాలు ప్రజలలో ఆసక్తులు రేకెత్తించి ప్రపంచమే ఒక గ్రామం అనే బావం బలపడింది. ఇది సమాచార విజ్ఞానం ప్రాధాన్యతను గుర్తించి ప్రపంచ దేశాల మధ్య దూరాన్ని తగ్గించి మెరుగైన అవకాశాలకోసం ఆసక్తులు పెరిగాయి. ఇవన్ని రెండవ ఖండంలో వివరించాం.

వలసపాలనలోని సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులే భారత స్వతంత్రోద్యమ పోరాటానికి దోహదం చేశాయి. దీనికి సంబంధించి ప్రజలలో జాతీయ భావాలు పెల్లుబుకలడం, బలమైన జాతీయోధ్యమంగా మలచబడి అది స్వాతంత్ర్య సాధనకు ఎలా దోహదం చేసిందనేది మూడవ ఖండంలో వివరించాం.

నాలుగవ ఖండంలో స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ప్రవేశపెట్టిన సంస్థాగత మార్పులను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక ప్రగతిని వివరించడానికి ఉద్దేశించబడింది. ఈ రంగాలలో చేపట్టిన ప్రధాన కార్యక్రమాలను ఈ ఖండం మీకు వివరిస్తుంది.

సమాజంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక పరివర్తనను, అభివృద్ధి ప్రక్రియలో ప్రజల, భాగస్వామ్యం, స్త్రీల స్థానం, పర్యావరణ పరిరక్షణ అవసరం, నిలకడైన అభివృద్ధి, మానవ హక్కులు అనే అంశాలను ఐదవ ఖండంలో వివరించాం.

BRAOU

* * *

# విషయసూచిక


| భాగం | పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| భాగం-1 : | మానవ అధ్యయనం - దృక్పథాలు | 1 - 14 |
| భాగం-2 : | పనిముట్లు తయారుచేసి, ఉపయోగించే జీవిగా మానవుడు | 15 - 30 |
| భాగం-3 : | ఆలోచన జీవిగా మానవుడు | 31 - 50 |
| భాగం-4 : | సామాజిక పరివర్తన, పరిణామం | 51 - 64 |
| భాగం-5 : | సంచార, నదీలోయ నాగరికతలు (హరప్ప నాగరికతతోపాటు) | 65 - 86 |
| భాగం-6 : | భూస్వామ్య సమాజాలు | 87 - 103 |
| భాగం-7 : | పునరుజ్జీవనం, మతసంస్కరణోద్యమం - హేతువాద యుగం | 104 - 132 |
| భాగం-8 : | పారిశ్రామిక విప్లవం (పారిశ్రామికానంతర సమాజం) | 133 - 148 |
| భాగం-9 : | ప్రజాస్వామ్యం, సామ్యవాదం | 149 - 156 |
| భాగం-10 : | సమాచార సమాజం | 157 - 167 |


BRAOU

BRAOU

# ఖండం I

## మానవుడు, సామాజిక పరిణామం : ఒక దృక్పథం

BRAOU

# భాగం - 1 : మానవుని అధ్యయనం - శాస్త్రీయ దృక్పథం

విషయక్రమం

1.0 లక్ష్యాలు
1.1 పరిచయం
1.2 సామాజిక క్రమాల కేంద్రం మానవుడు
1.2.1 ప్రతిఫలన మీమాంసగా సామాజిక శాస్త్రం
1.2.2 సృజనశీలిగా మానవుడు
1.2.3 నిర్ణాయక ప్రతిఫలనంగా విజ్ఞాన శాస్త్రం
1.3 సామాజిక శాస్త్ర సరళి
1.3.1 మానవుల్ని వారి సామాజిక నేపథ్యంలో అవగతం చేసుకోవడం
1.3.2 మానవ పరిస్థితుల సమాలోచనగా శాస్త్రం
1.4 జాతుల విభిన్నత, మానవాళి ఏకత
1.5 దురభిమానాల సాంఘిక మూలాలు, రూపాలు
1.5.1 శాస్త్రంలో దురభిమానం
1.5.2 ప్రాంతీయ దురభిమానం
1.6 జ్ఞానం, సమాజం
1.7 సంస్కృతిలో సార్వజనీన అంశాలు, ప్రత్యేక అంశాలు
1.8 ముగింపు
1.9 ముఖ్య పదాలు
1.10 అవగాహన ప్రశ్నలకు - జవాబులు
1.11 మాదిరి పరిక్షా ప్రశ్నలు

B R A O U

## 1.0 లక్ష్యాలు

ఈ ఖండిక చదివిన తర్వాత మీరు మానవులు యావత్ సామాజిక క్రమాల కేంద్రంగా యెందుకు వున్నదీ.

- సామాజిక శాస్త్రాల అధ్యయన క్రమం యేమిటి అన్నదీ.
- మానవుల సామాజిక మూలాలు, అనేక దురభిమానాల రూపాలు.
- జ్ఞానానికీ సమాజానికీ మధ్య సంబంధం.

అనే అంశాల గురించి తెలుసుకుంటారు.

## 1.1 పరిచయం

అనేక శాఖలుగా వున్న వ్యవస్థీకృత జ్ఞానం అది సమాజ శాస్త్రం (Sociology) గానివ్వండి, మానవశాస్త్రం (Anthropology) గానివ్వండి, మరే ఇతర సామాజిక శాస్త్ర విభాగం కానివ్వండి వాటికి ఉమ్మడిగా వుండేదేదన్నా

వుందా? వుంది. అదేమిటంటే యివన్నీకూడా యేదో ఒక దశలో, యేదో ఒక సందర్భంలో, వాటి కేంద్ర బింధువుగా మానవుల మీదనే లగ్నమవుతాయి. యిలా మానవుడే కేంద్రబిందువుగా వుండడమనేదే సమాజంలోని అనేక అధ్యయనాంశాలన్ని ఆర్థిక, పౌరపాలన వ్యవస్థలాంటి వాటిని లేదా ప్రకృతి, పర్యావరణాలని సంఘటితపరుస్తుంది. ఈ విభాగాలలో దేని దృక్పథం, అధ్యయన పద్ధతి దానికి వున్నా అవి పరస్పరం ఒకే పరిశీలన అంశంలో వుంటాయి. అదే మానవాళి.

## 1.2 సామాజిక క్రమాల కేంద్రంగా మానవుడు

సమాజం యెలా యేర్పడుతుంది. యెలా నిలుస్తుంది? సమాజాన్ని యెవరు అభివృద్ధి పథంమీద పెట్టారు? ఎవరు ఆహారోత్పత్తి చేస్తారు? రాజకీయ వ్యవస్థలని సృష్టించింది యెవరు? యీ ప్రశ్నలన్నింటికి జవాబు "మానవుడు' కాదా? అందుకనే మానవుడే సాంఘిక, విజ్ఞానశాస్త్ర పరిశోధనలన్నింటిలోనూ ముఖ్య పరిశీలనా విషయం అని తేలింది. సాంఘిక, విజ్ఞానశాస్త్ర ప్రయత్నాల్లో మానవుడి పాత్రని శాస్త్రజ్ఞులు నిరాకరించిన రోజులు లేకపోలేదు. ఆ రోజుల్లో శాస్త్రజ్ఞులు తమను తాము దర్శించుకోలేదు. ఇతరుల్ని అంచనా కట్టడమే యెక్కువగా వుండేది. ఇవాళ శాస్త్రజ్ఞులు (ప్రకృతి శాస్త్రజ్ఞులైనా, సామాజిక శాస్త్రజ్ఞులైనా) మానవుణ్ణి గురించి అధ్యయనం చెయ్యటానికి మరింత ఆసక్తి చూపిస్తున్నారు. ప్రకృతి శాస్త్రాల్లో, అలాగే సామాజిక శాస్త్రాల్లో ప్రత్యేక విభాగాల కింద అధ్యయనాలు (Specialisation) పెరిగాయి, నిజమే. అయినా కూడా, మానవాళి తను వున్న కేంద్రస్థానం వల్ల, అన్ని అధ్యయనాలకీ విషయమైంది. ఉదాహరణకు, జంతువుల గురించి అధ్యయనం చేసే జంతుశాస్త్రజ్ఞులు కూడా, వాటి దేహ నిర్మాణాన్ని, మానవులతో పోల్చి చెపుతున్నారు. అలాగే వృక్షసంతతి గురించి అధ్యయనం చేసే వృక్షశాస్త్రజ్ఞుడు మానవాళికి వాటి ఉపయోగాల గురించే అధ్యయనం చేస్తున్నాడు.

### 1.2.1 ప్రతి ఫలన మీమాంసగా సామాజిక శాస్త్రం

వాస్తవ పరిస్థితి గురించి స్థిరమైన నిష్పాక్షికదృక్పథం వున్నప్పుడే శాస్త్రం ముందుకు సాగుతుందనికదా అంటారు. యదార్థాల ప్రయోగ పరిశీలన ప్రక్రియలు, వాటి వర్గీకరణ, సామాన్యీకరణ యిందులో వుంటాయి. అన్ని పరిశీలనలూ ప్రామాణికత, సరిచూసుకోవటం అనే నియమాలను అనుసరించే వుండాలి. ఇవి శాస్త్రం గురించిన వాస్తవపూరిత భావనల అంశాలు. అంటే పరిశీలనలు ప్రామాణికత, సరిచూసుకోవడంలాంటి నియమాలని అనుసరించి సాగాలి అని. ఈ సూత్రాల ఆధారంగా శాస్త్రవేత్తల పరిశీలనలని సాధారణీకరించగలిగితేనే శాస్త్రం ప్రామాణికం అయినట్టు. ఈ నియమాలు మానవ విలువలు, అర్థాలు, ప్రతిఫలన స్వభావం పరిగణనలో తీసుకోవు. అందుచేతనే తన అధ్యయనాంశానికి బోధక విషయం మానవుడు, తోటిమానవుడు అని ఒప్పుకొన్నట్లయితే శాస్త్రజ్ఞునికి వాస్తవాన్ని అధ్యయనం చేసే శాస్త్రీయ పద్ధతి గండాలమయం అయినట్టు అనిపిస్తుంది. ఈ సమస్య సామాజిక శాస్త్రాలలో మరీ యెక్కువ. అలాగని సామాజిక శాస్త్రాల విభాగాలన్ని ఒకలాగే యీ గండాలకు గురవుతాయని కాదు. అదేరకంగా అర్థశాస్త్రం, సామాజిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం వాటి వాటి క్షేత్రాల్లో మానవుల ద్వారా వెల్లడయ్యే సామాజిక వాస్తవికత నడవడిని అధ్యయనం చేస్తాయి. ఇవాళ - సామాజిక శాస్త్రాలు శాస్త్రీయ వాస్తవిక భావన (Positivistic notion of Science)ను అనుకరిస్తున్నాయి. ప్రకృతి శాస్త్రాలు మానవ విలువల్ని, అర్థాలని, ప్రతిఫలనా స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఆ రకంగా విభిన్న శాస్త్రాల - ప్రకృతిపర, సామాజిక - కేంద్రం "మానవుడు".

### 1.2.2. సృజనశీలిగా మానవుడు

సకల సామాజిక క్రమాలకీ మానవులే అధికేంద్రం. మానవులకి సృజనాత్మక సామర్థ్యం వుంది. దాంతో వాళ్లు తమని ఆవరించి వున్న పరిస్థితుల్ని నిరంతరం ప్రతిఫలింపచేస్తూ వుంటారు, మెరుగుపరుస్తూ వుంటారు. ఉదాహరణకు ఓ పిట్ట వుంది గూడుకట్టుకుంటుంది. అయితే దాని ఆకారం, నిర్మాణం మారకుండా అలానే వుంటాయి. యుగాల తరబడి అవి అలానే వుంటున్నాయి. అదేరకంగా ఓ సింహం, యుగాలుగా దాని ఆవాసం ఆ గుహే. మరి చెట్లలో,

B R A O U

పొదల్లో, గుహల్లో తలదాచుకున్న మానవులు క్రమేపీ గుడిసెలు, చిన్నయిళ్లు ఆ తర్వాత మిద్దెలు, యిక యిపుడు బహుళ అంతస్తుల భవనాలు నిర్మించుకునే దశకు చేరుకున్నారు. మానవుల సృజనాత్మక ప్రేరణవల్ల, సామర్థ్యంవలల్ల యిది సాధ్యమైంది.

మానవులు సంస్కృతి, సంప్రదాయం, సాంఘిక నిర్మాణంలాంటి వాటిని వూరికే నిర్లిప్తంగా భరించేవాళ్లు మాత్రమేకాదు. వాళ్లు సృజించడమే కాదు, విలువల్ని, ఉద్దిష్టభావాల్ని నేమనల్ని (aspirations) యింకా అలాంటి వాటిని రూపొందించే సృజనశీలురు. ఇక అటుపక్క, ఆ సంస్కృతే మానవుల సృజనాత్మకతని వెల్లడించే వస్తుగత పరిస్థితుల్నీ అందించింది. "మానవునికి సంస్కృతి వుండబట్టే స్వేచ్ఛ వుంది" "సంస్కృతే స్వేచ్ఛకు తొలికొస్తే" అన్నాడు మాలినోవ్స్కీ.

## 1.2.3. నిర్ణాయక ప్రతిఫలనంగా విజ్ఞానశాస్త్రం

మానవాళి గురించి అధ్యయనం చెయ్యడానికి మనకి రెండే రెండు (Options) మార్గాలున్నాయని మీరు అనచ్చు. మానవుల మౌలిక మానవత్వాన్ని నిరాకరించి ప్రకృతిలో వస్తువులుగా వాళ్ళని చూడ్డమో లేదా ప్రకృతిలో మానవుల సన్నిహితమూలాల్ని కాదని వాళ్లని ఒట్టి భావనలుగా లేదా ఉద్దిష్ట భావాల లక్ష్యంగా చూడడమో అని.

అయితే అదృష్టవశాత్తూ యీ రెండు విపరీత వైఖరులకూ మధ్యస్థంగా ఒక సమతుల దృష్టివుంది. అంటే మానవుడు ప్రాకృతిక సాంస్కృతిక జీవి అని. దీన్ని అనుభూతి శక్తినిబట్టి, ప్రతిఫలన క్రియని బట్టీ గ్రహించవచ్చు. సామాజిక శాస్త్రవేత్తలు మానవుని గురించి యీ రంగంలోనే అధ్యయనం చేస్తారు. సామాజిక శాస్త్రవేత్తలు ముందుగా తమను, తమ సంస్కృతి గురించీ చూడకుండా, యితర సంస్కృతుల గురించి ఉద్దేశపూర్వకంగా తీర్మానించ నిరాకరిస్తూ యిలా చేస్తారు.

సామాజిక శాస్త్రవేత్తకు తన శాస్త్ర పరిశోధన కొనసాగడానికి ఆ మాత్రం స్వీయస్పృహ (ఆత్మస్పృహ, ఆత్మ జ్ఞానం) అవసరమేననుకోండి. యేమంటే అప్పుడు మాత్రమే తన పరిశీలనాంశాన్ని ప్రతిఫలింపచేసి నిర్ధారించగలడు. నిర్ణాయకంగా వుండడం అంటే మీ ప్రమాణాల పరిశీలనాంశాన్ని అంచనా కట్టడం కాదు, పరిశీలనార్థి దృక్కోణంనుంచీ, పరిశీలనార్థి తన గురించి తను వేసుకున్న అంచనాలవైపునుంచి కూడా చూడడం అన్నమాట. యిది అంతసులువైన విషయం కాదు. యేమంటే శిక్షణ వల్లా, అలవాటువల్ల, ఒక సామాజికశాస్త్రవేత్తకు యెన్నో నిర్బంధాలుంటాయి. బాగా బతకడం అంటే పెత్తనం చెలాయించగలగడం అన్న భావన వున్న ప్రపంచంలో పెరిగిన మనిషి అవడంవల్ల, యిష్టారాజ్యంగా అవతలి వాళ్లని లోబరచుకోవచ్చునన్న అభిప్రాయం వుంటుంది. అలాంటి దృష్టి యెన్నో యేళ్ల తరిఫీదు ఫలితం. అదేరకంగా సామాజిక శాస్త్రవేత్తగా కృషిచేస్తూ వుండడంవల్ల మరిన్ని తక్షణ నిర్బంధాలు వుంటాయి. శాస్త్ర నియమాలేమో నిష్పాక్షికంగా వుండాలనీ రాగద్వేషరహితంగా విలువకట్టాలనీ ఉద్బోధిస్తూ వుంటాయి. అది పరిశీలన పరికరాల తయారీకావచ్చు. పరికల్పనల్ని రూపొందించుకోవడం కావచ్చు. అయితే, అసలు పరిశోధన సమస్యల యెంపికలోనే విలువలు, విలువల అంచనాలు ఇమిడి వుంటాయి. ఒక సమస్యని యెలా గుర్తించాలీ అన్నదాని గురించి యే పరిశోధనా పద్ధతీ, విధానం పూర్తి నిష్పాక్షికతను సొడ్డు లేకుండా అందివ్వలేదు. అదేమాదిరి సమస్యల మీద, యితర సమస్యల మీద పైవాళ్ల పరిశోధనలని చూశాననే ఓ ఫలానా సమస్యని గుర్తించడం జరగాలి అన్నది అంగీకృత పద్ధతి. తరచుగా యిలానే సమస్యని గుర్తించడం జరుగుతూ వుంటుంది. ఆ రకంగా యే సమస్యల గురించి అధ్యయనం చెయ్యవలసిన అవసరం వుందో సంప్రదాయం, కాల సంబంధి అవసరం, యింకా చెప్తే అలవాటు నిర్ణయిస్తాయి. వీటన్నిటివల్ల నిష్పాక్షికత నియమాలకు గండం మూడుతుంది. విలువలని రాగద్వేషరహితంగా పరిశీలించడానికి సామాజిక శాస్త్రపరిశోధనలో గండం మూడుతుంది. అలా అని సామాజిక శాస్త్రవేత్త తలనొప్పి అంతటితో పోలేదు. అతనికి వున్న వ్యవధి పరిమితం, సొమ్ము పరిమితం, దీనికితోడు "యితర జనాల"ని గురించీ అధ్యయనం చెయ్యాలి అయితే ఆవగింజంత కూడా యెదురులేని దారి ఒకటుంది. అదేమిటయ్యా అంటే సామాజిక శాస్త్ర "నియమాల"కు ఒక అలవాటుగా లేకపోతే వ్యవస్థాగత సంప్రదాయంగా సర్వాత్మనా తొలగిపోవడం, ఆలోచనా శీలంగా కాదన్నమాట.

BRAOU

ఇదే యిప్పటికీ సాంఘిక మానవశాస్త్ర అధ్యయనంలో |అదర్శణీయమైన| పద్ధతిగా వుంది. ఇతర సంస్కృతుల్ని అధ్యయనం చెయ్యడం అనేది పై ఆచారలనీ, సంస్కృతినీ గురించి లోగడ జరిగిన అధ్యయనాల సంప్రదాయం ఆధారంచేసుకుని సాగించడం అన్నమాట. లేదా సామాజిక శాస్త్రంలో యిటీవలి ధోరణులు చాటి చూపిస్తున్నట్టు, ఓ సమస్యకు పరిష్కారకీలకం సామాజిక క్రమాల పరిమాణాత్మక విశ్లేషణలో వున్నట్టు భావించడం, సాంఘిక క్రమాల్ని పరిమాణాత్మకంగా విశ్లేషించవచ్చా లేదా అన్నదాంతో నిమిత్తం లేకుండా యిది సాగుతుంది. ఆరకంగా సామాజిక శాస్త్రవేత్తల వాస్తవ విషయాల పరిశీలనలు మానవసమాజంలో మౌలిక సమస్యల అవగాహనకు అందకుండా పోతున్నాయి.

## 1.3 సామాజిక శాస్త్ర సరళి

సామాజికశాస్త్రాన్ని యెలా నిర్వహించాలీ అన్న దాని గురించి విరుద్ధ అభిప్రాయాలు చాలా వున్నాయి. సద్యోవబోధ (Intuition) నుంచి కచ్చితమైన ప్రాకృతిక నియమాల పరిశీలన వుండాలన్నదాకా చాలామంది పండితులు ఉత్తర ధృవం, దక్షిణ ధృవంలా కనిపించే అభిప్రాయాల్ని వెల్లడించారు కొందరు ఈ రెండు విపరీత వైఖరులకీ మధ్యే మార్గం సూచించారు. మానవ వ్యవస్థల గురించి అసలైన శాస్త్రీయ అధ్యయనం చేయాలంటే శాస్త్రీయ, క్రమబద్ధ నైపుణ్యాలను కలగలిపే సద్యోవ బోధా సామర్థ్యం వుండాలి. యేమంటే మానవాళిలో ప్రకృతి లక్షణాలూ, సంస్కృతి లక్షణాలూ రెండూ వున్నాయి. మానవులకి ఒక జీవశాస్త్రపరమైన అస్తిత్వంవుంది, ఎందుకంటే వాళ్లు సంస్కృతి, సమాజాల వల్ల రూపుతీసుకున్నవాళ్లు కదా!

### 1.3.1 మానవుల్ని వారి సామాజిక నేపథ్యంలో అర్థం చేసుకోవడం

సామాజిక నేపథ్యంలో మానవాళి బహుముఖ్య పార్శ్వాల గురించి అర్థం చేసుకోవడమే సామాజిక శాస్త్రాల మొదటి లక్ష్యంగా వుండాలి. సామాజిక శాస్త్రాల సబబైన స్థాయిని సాధించడానికి సామాజిక శాస్త్రవేత్త తన పరిశీలనాంశాలని ఒక ఆదరానుభూతితో చూడాలి. యిదే ప్రతివర్తిక్రియ (Reflection) అసలు అర్థం. దీనివల్ల సమాజంలో మానవులు యెదుర్కొనే ఒత్తిళ్లు, నిర్బంధాలు, స్వేచ్ఛ ప్రత్యామ్నాయాలు యేమిటైందీ పరిశీలించి, అవగతం చేసుకునే సామర్థ్యాన్ని సామాజిక శాస్త్రవేత్త అందుకోవడానికి యిది తోడ్పడుతుంది. దీనివల్ల సావకాశపూరిత ప్రవర్తనల్లోని పార్శ్వంగా ఒక పరిశీలిత ప్రవర్తనని చూచే దృక్కోణం శాస్త్రవేత్తకు అందుతుంది.

ఉదాహరణకు, పల్లె ప్రాంతాల్లో ప్రజలు స్వభావతః కర్మవాదులు అన్న అభిప్రాయం ప్రాచుర్యంగా వుంది. శాస్త్రీయ నైపుణ్యాలద్వారా యీ నమ్మకాన్ని విశదీకరించచ్చు. ఈ ఏడు పంటల దిగుబడి యెందుకు తక్కువగా వుంది అనే ప్రశ్న యే పల్లెటూరి మనిషినైనా అడిగామనుకోండి. అప్పుడామనిషి "అంతా విధివశం" అని జవాబు చెప్పచ్చు. కాని శాస్త్రజ్ఞుడు తనకున్నపాటి హేతుకత, వినయం, ఆలోచనా సామర్థ్యం ఆ గ్రామీణునికీ వున్నాయని భావిస్తే ఆ సమాధానాన్ని విశ్లేషించడంలో కొంచెం జాగ్రత్త పడతాడు. యే సందర్భంలో ఆ జవాబు వచ్చిందనే దాన్ని లోతుగా చూస్తాడు. దాన్ని గ్రామస్థునికి యితర విషయాలకి సంబంధించివున్న నమ్మకాలతో, చర్యలతో తూచి చూస్తాడు. ఉదా: వ్యవసాయరంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలును మారుమాటాడకుండా గ్రామస్థుడు ఒప్పుకోవడం. అప్పుడా శాస్త్రజ్ఞునికి తన పరిశోధనా తీర్మానాలు యింకా యేమాత్రం నిక్కచ్చిగా లేవని అర్థమవుతుంది. ఫలానా జనం కర్మవాదులు అని రూఢిగా (ఖచ్చితంగా) చెప్పగలిగే పరిస్థితులు యేవి; పరిశీలనలో వున్నవాళ్ళ బౌద్ధిక సాధనాలనీ, విస్తృత సామాజిక, సాంస్కృతిక, పూర్వాపర సందర్భాన్ని సంగ్రహణచేసి విధికృత భావన అనువర్తించే దానిమీద సామాజిక శాస్త్రవేత్త ఆలోచన వెడితే, అంతకు ముందు తొందరపాటుగా చేసుకున్న నిర్ణయాన్ని పునః పరిశీలించుకోవాలి.

### 1.3.2. మానవ పరిస్థితుల సమాలోచనగా శాస్త్రం

పై వాదప్రతివాదాలు శాస్త్రాన్ని యేరకంగానూ లెక్క చెయ్యవు. వీటివల్ల తేటపడేది సామాజిక శాస్త్రాలకు ఉనికి లోపం అని, సాధారణంగా, సామాజిక శాస్త్రాల్లో మానవ పరిస్థితుల ప్రతిఫలనాత్మక సమాలోచన అవసరం వుందన్న

ఉనికి లేదు. మానవశాస్త్రజ్ఞుల లాగా అధ్యయన అంశంగా వున్న ప్రజల భాష నేర్చుకుని వాళ్ళతో మాట కలుపుతూ సంబంధం పెట్టుకోవడమ్మో, లేదా వాళ్ళలో వాళ్ల గుడిసెల్లో వుంటూ, నాట్యాలు చేస్తూ గడపడమో చాలవు. సామాజిక శాస్త్రవేత్త తన అధ్యయనాంశమైన జనంతో కష్టసుఖాల్ని, మానవసంబంధాల్ని పంచుకోవాల్సి వుంటుంది. అసలైన పరిశోధనా సమస్యని పట్టుకోవడమూ అధ్యయనం చెయ్యడమూ యిలానే సాగాలి. జనం కర్మవాదులనీ, మూఢత్వంలో వున్నారనీ, ఛాందసంగా వున్నారనీ, యింకా చెపితే ఉదాసీనంగా, మరీ అనుచితస్వార్థపరత్వంతో ఉన్నారనీ తమ తమ కొలమానాలతో చూసి అనెయ్యడం సులువే. సామాజిక శాస్త్రవేత్తలు శాస్త్రీయ పద్ధతుల్ని అనువర్తింపచేస్తూ, ప్రతిస్పందిస్తూ వుంటే తాము అధ్యయనం చేసే సామాజిక సమస్యల లోతుకు వెళ్ళగలుగుతారు. సమగ్ర, ప్రామాణిక అంతర్ దృష్టిని యివ్వగలుగుతారు. అలాంటి వైఖరి వల్లే మానవ పరిస్థితి గురించి సామాజిక శాస్త్రం సమాలోచన చెయ్యగలుగుతుంది. పరిశోధనాంశాలుగా హెచ్చుప్రాముఖ్యం సంతరించుకున్న సామాజిక సమస్యలే, సామాజిక శాస్త్రాలకి విమర్శనాత్మక, ప్రతిఫలనాత్మక, మానవీయ లక్ష్యాలుగావుండి అధికభాగం సఫలం అయినటువంటివి.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1**

1. ఈ క్రింది వ్యాక్యాల్లో సరైనవి ( ✓ ) కానివి (x) చూపించండి.
   (i) సామాజిక శాస్త్ర అధ్యయనంలో కేంద్ర బిందువు మానవుడు.
   (ii) మానవులు సంస్కృతిని నిరాసక్తంగా భరించేవాళ్లు.
   (iii) మానవుల గురించిన శాస్త్రీయ అధ్యయనానికి ప్రకృతి అంశాలకీ, సంస్కృతి అంశాలకీ మధ్య ప్రతిచర్య వుండడం అవసరం.
2. మానవుల సృజనాత్మ సామర్థ్యం గురించి 50 మాటలలో రాయండి.

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

B R A O U

## 1.4 జాతుల విభిన్నత, మానవాళి ఏకత

మానవుల యదార్థ పరిస్థితి గురించి అధ్యయనం చేసి, విశ్లేషించడంలో సామాజిక మానవ శాస్త్రవేత్తలలో అసంగత్వం, విరోధ భావనసన్నివేశం యెదురవుతూ వుంటుంది. మానవాళి ఒకటే అన్న విషయం ఒప్పుకుంటారు, నిజానికి అలా అని తెలుసుకూడా. అయితే తాము యెవరిగురించి అధ్యయనం చేస్తున్నారో వాళ్లు (పైవాళ్లు) ఆ విషయాన్ని ఒప్పుకోవడం లేదని పరిశోధనలనుంచి తెలుసుకుంటూ వుంటారు. సామాజిక మానవ శాస్త్రంలో తలమునకలు చేసే అనుభవపూరిత సాధారణ సూత్రీకరణ యేదన్నా వుందీ అంటే అది మానవులు పైవాళ్ల నుంచి తమని తాము తటక్కున వేర్పాటు చేసుకోవడం. ఉదాహరణకు అలాంటి వేర్పాటు కులం, జాతి, గణం రక్త సంబంధంలాంటి వాటి మీద ఆధారపడి సాగుతుంది. ఈ వేర్పాటు యెక్కువగా పక్షపాతానికి దారితీయిస్తుంది. యిక అది సాంఘిక ప్రవర్తనకు బోధక అంశంగా పరిణమిస్తుంది. సాంఘిక ప్రవర్తనకు ప్రాంతీయ పక్షం కూడా కొన్ని సందర్భాల్లో ఊతం అందిస్తూ వుంటుంది. ఉదాహరణకు కాచిన్ ప్రాంతంలో జనం పొరుగువాళ్లు మనుషులు కాదని అనుకుంటూ వుంటారు. - వాళ్లు షాన్‌లు కానివ్వండి, బర్మీయులు కానివ్వండి, థాయ్‌వాళ్ళు కానివ్వండి, అహోమ్‌లు కానివ్వండి. చాలా కాలంపాటు యూరప్‌వాసులు మిగిలిన అన్ని ప్రాంతాల వాళ్లకంటే అధికులమని తల యెగరేసేవాళ్లు. యితర జాతుల్ని సమాజాల్ని నాగరికం చేసే బరువు తెల్లవాళ్ల తలలమీదే వున్నట్లుగా భావించుకునేవాళ్లు. సామ్రాజ్యవాదాన్ని వలసవాదాన్ని

సమర్థించుకునేందుకు ఈ అభూత కల్పన వాడుకున్నారు. క్రమేపీ "యితర ప్రాంతాల" శాస్త్రజ్ఞులు (ప్రకృతి శాస్త్రజ్ఞులు, సామాజిక శాస్త్రజ్ఞులు కూడా) తమ కృషివల్ల, పరిశోధనలవల్లా తెల్లవాళ్ల తలబరువు సిద్ధాంతం బూటకం అని రుజువు చేశారు. ఇతర సమాజాలు సాంస్కృతికంగా యూరపియన్ సమాజాలకు యేరకంగానూ తీసిపోవనీ చూపించారు.

జాతుల విభజన ఆధారం గురించీ దాన్ని ఆవరించుకున్న 'దురభిప్రాయాలనీ' వాటిని వమ్ముచేసిన పద్ధతి గురించీ యిప్పుడు మీకు తెలుస్తుంది.

## (1) జాతి ఆధారంగా విభజన

మానవులలో శరీరఛాయ, కళ్ళు, ముక్కురూపం, పెదవులు, జుట్టు యింకా అలాంటి శారీరక నిర్మాణ అంశాలకి సంబంధించి తేడాలు వున్నాయి. జన్యువుల విస్తరణకి సంబంధించింది యిది. వంశపారంపర్యంగా సంక్రమించిన యీ లక్షణాలు భౌగోళిక రేఖల మీద విస్తరించినట్టు తెలుస్తుంది. కాని అకళంక మానవజాతి అనడానికి అర్హమైన మానవబృందంలేదు.

"జాతి" అనిపిలిచేది ఒక గణాంక అంశం. ఒక తరహా జనాభాలో ఒక తరహా జన్యువులు విస్తృతమై, సాంద్రీకృతమై వుండడం. అంతేకాని, లేకపోతే యావత్ సమాజాల్లోని యావత్ ప్రజానీకం తమ జావకజాల్ని ఒక ఉమ్మడి కుదురునుంచే పొరాడారు. తరతమ భేదాల తేడా అంతే ఆరకంగా జీవశక్తి దృక్కోణం నుంచి చూస్తే జాతి విభజన అనేది వస్తు సంబంధి అనే దానికంటే తరతమ స్థాయిది అని చెప్పవచ్చు. యిక రెండవది : భాషాపాటవం, బుద్ధిశీలత, గ్రహించే శక్తి, తార్కికత లాంటి యితర నాగరిక లక్షణాలు, సామాజిక సాంస్కృతిక లక్షణాలు అన్ని మానవ బృందాలలోనూ సమానంగానే వుంటున్నట్టు అధ్యయనాలవల్ల పుష్కలంగా తేలింది. ఈ విషయంలో మానవాళి ఉమ్మడి సాంస్కృతిక, బౌద్ధిక, మానవధర్మాలని వారసత్వంగా పొందుతుంది. ఆస్ట్రలాయిడ్స్ (నల్లని) కాకసాయిడ్ (తెల్లని) మంగోలాయిడ్ (పసుపు) అనే ప్రధాన జాతులు యీ మానవ, సాంస్కృతిక సామర్థ్యాన్ని ఉమ్మడి భాగస్వామ్యంగా పొందుతున్నాయి.

## (2) జాతి, జాతి దురహంకారం

జాతుల అంతర్గత జీవకణ విభాగాలకు తరచూ తప్పుడు అర్థాలు కల్పిస్తున్నారు. చర్మం రంగును సాంస్కృతిక, బౌద్ధిక సామర్థ్యాలకు అంటగడుతున్నారు. - తప్పుగానే ననుకొండి, యెలాగంటే "తెల్లవాళ్లు నల్లవాళ్లకంటే యెక్కువ తెలివైన వాళ్లు" అంటూ. యిక దానికి అధికృత - న్యూనత భావాలు (superiority and inferiority notions)ని కూరుతున్నారు. దురభిమానాలని రెచ్చగొడుతున్నారు. అలాంటి దురభిమానులనుంచి జాతివివక్షత, దోపిడీ పుట్టుకొస్తున్నాయి. బాగా నలుగురికీ తెలిసింది జాతి దురహంకారం. ఉదాహరణకు దక్షిణ ఆఫ్రికాలో తెల్లవాళ్లకు జాతి ఆధిక్య భావన చాలా వుంది. నల్లవాళ్లకు హక్కులూ హోదాలూ యేమీలేకుండా చేశారు. అక్కడి పాలనని జాతి దురహంకారపాలనగా చూస్తున్నారు.

## (3) జాతి ఆధిక్య భావనల గురించిన తప్పు భావనలు

మానవుల సాంస్కృతిక సామర్థ్యాలని నిర్వచించ ప్రయత్నిస్తూనూ, వాటిని భౌతిక లక్షణాలతో, ఐ.క్యు. (I.Q) (మేధోసామర్థ్య) పరీక్షలతో అవినాభావ సంబంధం కలిగించి చూపిస్తూనూ జాతి ఆధిక్యభావన అనే తప్పుడు భావనకు బలం కల్పించ చూశారు. యిలాంటి పద్ధతుల నవలంబించిన సామాజిక శాస్త్రవేత్తలకే వాళ్ల జాతి ఆధిక్య పాక్షికత వుంది. అదీగాక "ఐ.క్యు." కొలత పద్ధతుల్లో వాళ్లకున్న పరిమితులవల్ల కూడా తెల్లవాళ్లకంటే నల్లవాళ్లు తక్కువ అన్న తీర్మానాలకు దారి కలిగింది. "ఐ.క్యు." పరీక్షలు, అధికులమని చాటుకున్న తెల్లవారి లాంటి జాతులకనుకూలంగా సాంస్కృతిక సాంద్రీకృతం చేసినవి.

పత్రికా రచయితలు కానివ్వండి, రాజకీయ నాయకులు కానివ్వండి, పర్యాటకులు కానివ్వండి, ఎవరైనా గానీ

BRAOU

యీ జతి ఆధిక్య భావనకల వాళ్ల అదే దృక్పధంలోవుండే వాళ్లు, వ్యాసాలు రాశారు. "ధర్మం" యేమిటీ అంటే వేడి వాతావరణం యెంత యెక్కువగా వుంటే బుద్ధి అంత బలహీనంగా వుంటుంది అని రుజువు చెయ్యడానికి రాశారు. ఉదాహరణకు, యీ దృక్పధం వున్నవాళ్లు ఇటాలియన్లకి మాండెలిన్‌కు ప్రత్యేకం అనీ, స్పానిష్ వాళ్లు చక్కని నృత్య సంగీతాలకనీ భావించేరు. ఇక ఆఫ్రికా దక్షణాదికి వెడుతూ వుంటే వెర్రిగా భేరిలు మోగించడమనీ, గిరిజన తెగ గీతాల పిచ్చిపాటలనీ అనుకున్నారు. అంచేత స్థలం యెంత వేడిగా వుంటే, అంతలా ఆ ప్రజల ఆసక్తులు తక్కువ తార్కికతతో వుంటాయని, విక్టోరియారాణి కాలంనాటి పెద్ద మనిషిని బెర్ముడా కురచలాగుల(Shorts)తో కరిబియన్ ద్వీపాల స్వాప్నిక సంగీతానికి తూగుతూ పాడుతూ వున్నట్లు ఊహించుకోవడం యెంత విడ్డూరమో చూడండి అంటూవుంటారీ బాపతు వాళ్లు.

వాణిజ్యం, వ్యాపారం, విజ్ఞాన శాస్త్రం మొదలైనవన్నీ ఆధిక్య శ్వేతజాతి మస్తిష్క సృష్టేనట. అయితే పైవాళ్లు (ఇతరులు) దీనికి "ఊఁ" కొట్టేరా?

## (4) తప్పుడు భావనలకి తూట్లు

1930 ప్రాంతంలో ఆఫ్రికాలో భౌతిక మానవ శాస్త్రజ్ఞులు (Physical anthropologists) పురావస్తు శాస్త్రజ్ఞులు అనేక తవ్వకాలు జరిపేరు. చాలా ఆసక్తికరమైన అంశాలు తేలాయి. మూడువేల వేళ్లనాడే ఆఫ్రికా మానవ నాగరికతలో సుమారైన భాగానికి పురిటి గడ్డగా వుందని తెలిపింది. అంటే యేదో తొలిమానవ కదలికలు కన్పించేయనికాదు. ఒక దివ్యమైన నాగరికతకు సాక్షి అది. ప్రపంచంలోని యితర ప్రాంతాలనుంచి జనం అక్కడకు ఆకర్షితులయేరు. అక్కడి కళా, సంస్కృతులు యే బౌద్ధిక స్థాయిని అందుకున్నాయంటే చాలాకాలం తర్వాతే ఉత్తరాదివాళ్లు దాని యెత్తుని అందుకోగలిగేరు.

ఈ తొలి ఆఫ్రికా నాగరికత అవశేషాలు చాలాచోట్ల కనిపించేయి, అదీ యాదృచ్ఛికంగా సహారా ఎడారిలో ఎవరైన వూహించగలరా? ఆమాటకు వస్తే పరిస్థితులు శీతోష్ణస్థితుల ప్రభావంవల్ల, సామాజిక తదితర కారణాలవల్ల ఆఫ్రికాలో దిగజారినట్టు దిగజారిపోతాయని యెవరో అనుకోగలరు? సంగీతకారులతో, కళాకారులతో, చింతనాశీలురులతో వెలిగి ధగద్ధగాయమానంగా సంస్కృతి కాంతులు విమ్మిన ఖండం నుంచి ఆఫ్రికా యుద్ధాలు, బానిసవ్యాపారం, పేదరికం, జాడ్యాలు నాశనం చేసిన ఖండంగా పడిపోయింది.

పోనీ గ్రీకుదేశాన్ని తీసుకుందాం. గ్రీకు నాగరికత సాధించిన ఘనవిజయాలు అవిచ్ఛిన్నంగా కొనసాగలేదు. అది గ్రీకేతరుల వల్ల సుసంపన్నంఅయిందా యింకా ఐరోపేతరుల వల్లకూడా, మాటకు, అరబ్‌లవల్ల, అరబ్బులు హిప్పొక్రేట్ విజ్ఞానానికి తమ సొంత జ్ఞానాన్ని జతచేసి వైద్యశాస్త్రాన్ని సుసంపన్నం చేసి వుండకపోతే హిప్పొక్రటిక్ వైద్యం యెక్కడ వుండేది? రోమన్లు దాన్ని అరబ్‌ల నుంచి గ్రహించేరు, అయితే అప్పటికే ప్రాచీన వైద్య జ్ఞానం గణనీయంగా అభివృద్ధి చెందింది క్రమపద్ధతిలో పట్టుసడలకసాగిన చారిత్రక పరిశోధన ధర్మమా అని జాతి ఆధిక్య పాక్షికత అభమ్ పునాదుల మీద నిలబెట్టినదని రుజువయింది.

## (5) కుహనా శాస్త్రం, జాతి

అయితే శాస్త్రీయ (లేదాకుహనా-శాస్త్ర) పద్ధతుల మాటయేమిటి, జాతి దురభిప్రాయాల్ని అవేకదా అను కర్రలతో నిలబెట్టాయి! "ఐ.క్యు" ప్రయోగాలు? కపాల తూకాలు, శారీరక కొలతలు? "శాస్త్రీయ"మైన పద్ధతులు అనిపిలిచే వాటిని బట్టి తమ దృక్పధాలకు దాఖలాలు జాతిదురహంకారాలు పొందలేదా? మళ్లీ యిక్కడా సామాజిక శాస్త్రవేత్తలే ప్రతిఫలనాత్మక వైఖరిద్వారా యీ ప్రయోగాల పటుత్వాన్ని మొదట నిలదీసినవాళ్లు. ఆ ప్రయోగాలు సాంస్కృతికంగా పాక్షికం, పేలవమైన తర్కబాధితం.

జాతి ఆధిక్య, న్యూనత అభిప్రాయాలు చెల్లుబాటు కావని సామాజిక శాస్త్రవేత్తలమధ్య వేలుపెట్టి చూపించలేని ఏకాభిప్రాయం వుంది. అయినా కూడా జాతిపర విభజనలు జాతిదురహంకార విశ్వాసాలు యింకా ప్రాచుర్యంగా

BRAOU

వుండడం చాలా విచిత్రం. యీ దురభిప్రాయాల మూలాలు సామాజిక, సాంస్కృతిక రాజకీయ విభజనల్లో మానవబృందాల్లో లోతుగా వున్నాయి. వీటి పునాది జీవశాస్త్రపరమైందికాదు. సాంఘిక, రాజకీయ ఆర్థిక సంబంధమైనవి.

## 1.5 దురభిమానాల సాంఘిక మూలాలు, రూపాలు

సామాజిక దురభిమాన తీవ్రరూపమే జాతి దురహంకారం. ఇతర దురభిమానాలు కళ్లముందు వున్నప్పుడు జాతి దురహంకారం అన్నపదబంధాన్ని వాడడానికి తటపటాయిస్తాం. మామూలుగా పరిశీలనకు రాని సహజ విభేదాలని సామాజిక అంతరాన్ని సమర్థించేందుకు చూపెట్టిన సందర్భాల్లో సామాజిక దురభిప్రాయాల ఆధారాలని పరిశీలించినట్లయితే గనక మనకి పెద్ద గుణపాఠం వస్తుంది. యింతాచేసి చూస్తే. విభిన్న వర్గాలమధ్య తేడా గమనించగల జాతిపర విధానాలే లేవు. అయినా ప్రతివర్గం, జాతి పుట్టుకలోనే విభేదంతో వున్నట్లు నటిస్తుంది. ఇతర జాతులకంటే అధికంగా వున్నట్లు చాటకపోయినా కూడా శుచిశుద్ధి ఆచారాలు, ఆహార నిషేధాలు, కులకర్మకాండలు లాంటివన్నీ జాతులు విభేదాలతో వున్నవనీ, వాటి హోదా జన్మతః సంక్రమించిందేననీ వ్యాప్తిలోవున్న విశ్వాసాలని బట్టే అంతిమ ఆమోదముద్ర వేయించుకుంటాయి.

ఇక్కడకూడా సామాజిక శాస్త్రవేత్త కర్తవ్యం పూరికే ప్రస్తుతం వున్న సాంఘిక వాస్తవాన్ని వివరించడం మాత్రమే కాదు. అలా యెందుకు వుందీ అన్న విశేషాన్ని చారిత్రక నేపథ్యంలో ప్రస్తుత స్థితి పూర్వం వున్న అనేక దశలనిబట్టి వివరించడం. యిలా యెలాసంభవించిందీ అని సామాజిక శాస్త్రవేత్త లోతుగా పరిశోధించాలి.

భారతదేశంలో చాలా మూలంలేని దురభిప్రాయాలు చాలా వున్నాయి. జాతుల విభిన్నత సిద్ధాంతం దురదృష్టవశాత్తూ వీటిని సర్వగ్రాసిగా వివరించరు. పేదప్రజలు యెంతమూర్ఖులో మొద్దులో నంటు సంపన్నబృందాలు చేసే సణుగుడు మనం వినలేదూ; పేద ప్రజానీకం అర్థపర్థం లేకుండా, అదుపూ అదుపూ లేకుండా పిల్లల్ని కనేస్తూ వుండడం గురించి యెన్నిసార్లు మనం వినలేదు? యేమండి, పల్లెవాసి, అర్థంపర్థంలేని, మౌఢ్యపూరిత చికిత్సా చిట్కాలకే మొగ్గుతున్నాడని మనం యెన్నిసార్లు వినలేదు? ఉదాహరణకు పేదలపట్ల వున్న సాంఘిక దురభిప్రాయాన్నే చూడండి. పేదమనిషి సౌకర్యవంతమైన, సౌఖ్యవంతమైన బతుకు గడపలేకపోవచ్చు. అంతమాత్రంచేత ఆ మనిషి మొద్దు అనీ, అజ్ఞాని అని అర్థంకాదు. ఆర్థికపరమైన యిబ్బందులవల్ల అతని పిల్లలు బడిచదువులకు వెళ్లలేకపోవచ్చు. అంతమాత్రంచేత చదువుకునే తెలివితేటలు వాళ్లకు లేవనికాదు. నిజం చెప్పాలంటే సామాజిక యదార్థ పరిస్థితుల్ని విస్మరించి, సాధారణీకరించడం అక్కడ పాతుకుపోయిన దురభిప్రాయాల వ్యాప్తి యెంతటిదో తెలియజేస్తుంది.

### 1.5.1 శాస్త్రంలో దురభిమానం

శాస్త్రాలు కూడా దురభిమానం లేకుండా వుండవని మీరు గమనిస్తారు. వాస్తవిక దృష్టిగల శాస్త్రజ్ఞుడు (Reflective Scientist) తన పరిశీలనాంశానికి మౌలిక మానవాంశ వుందని అంగీకరిస్తాడు. పరివ్యాప్త వాదనా రూపాలలో వున్న యిలాంటి ధోరణుల్ని, ఆరకంగా అధిగమిస్తాడు. ఉదాహరణకు గ్రామీణ ప్రజానీకం దురభిప్రాయాల పుట్టలని ముద్రవేసే సామాజిక శాస్త్రవేత్త అసలైన ప్రశ్నలు అడగలేడు. యేమంటే అలాంటి శాస్త్రజ్ఞులు తాము ముందే యేర్పరచుకొన్న భావాల పరిధి దాటి ముందుకు పోలేరు.

పర్యాలోచనా శీల (Reflective Scientist) శాస్త్రజ్ఞుడు విశదమైన శాస్త్రప్రమాణాల విషయంలో నిష్పాక్షికంగా వుండప్రయత్నిస్తాడు. అంటే పరిశీలన ప్రామాణికత, రుజువులు లాంటి వాటికి సంబంధించి అన్నమాట. పరిశీలనాంశాల సామాజిక, ఆర్థిక పరిస్థితులనీ, మానవ వ్యత్యాసాలనీ పరిగణనలోకి తీసుకోవడమూ జరుగుతోంది. సామాజిక శాస్త్రవేత్త తను పరిశీలించే వాళ్ల కామనలతో కోరికలతో సానుభూతి చూపిస్తూ అలాంటి సున్నితమనస్కులై నిష్పాక్షిక శాస్త్రజ్ఞుల నైపుణ్యాల్ని మిళితం చేసుకునే సామర్థ్యంలో వుండాలి. యీ శక్తినే సామాజిక శాస్త్రంలో 'ప్రతిఫలనాత్మకత' అంటారు. ఓ ఉదాహరణ చూద్దాం.

BRAOU

గ్రామస్థులకు అయుర్వేద వైద్యులకన్నా, యునాని వైద్యులకన్నా ఇంగ్లీషు డాక్టర్లు మెరుగ్గా "ఆకర్షణ" వున్నవాళ్లు అనిపిస్తారట. గ్రామీణ ఆరోగ్యకేంద్రాల్లోని అలోపతి డాక్టర్ల దగ్గరుండే చాంతాళ్లలాంటి బారులు కట్టిన జనాలను చూస్తే ఈ విషయం యిట్టే తెలుస్తుంది. అంతేకాదు వాళ్ల ఆరోగ్యప్రవర్తనలనిబట్టి ఆచరణలని బట్టి కూడా తెలుస్తుంది. ఏ వ్యక్తికైనా రోజువారీ పనులు కూడా చేసుకోలేనంత ప్రమాదకరమైన జబ్బు చేసిందనుకోండి. అతను స్వదేశీ వైద్యునికంటే ఇంగ్లీషు మందుల డాక్టర్ల దగ్గరకు వెళ్లడానికే మొగ్గుచూపిస్తాడు. అలోపతీ డాక్టరు అందుబాటులో లేనపుడు, శ్రద్ధపట్టనపుడు, లేకపోతే నయం చెయ్యలేనపుడు గ్రామస్థులు ప్రత్యామ్నాయ చికిత్స ను వెతుక్కుంటారు. అంచేత చెప్పవచ్చేదేమంటే పాతకాలం పద్ధతులూ, ఆధునిక పద్ధతులూ రెండూ ఆచరణలో ఉన్నపుడు వివిధ చికిత్సా పద్ధతుల్లో రోగులు దేనిమీద ఆధారపడేదీ వాళ్ళచుట్టూ వుండే యదార్థ పరిస్థితుల్ని బట్టి వుంటుంది. ఔషధంపట్ల వాళ్ల వైఖరిని బట్టి గ్రామీణులు మానసికంగా వెనకబడి వున్నారన్న అభూతకల్పనని కొట్టిపారెయ్యవచ్చు. బహువిధ చికిత్సా పద్ధతులు పక్కపక్కనే వుండడం మధ్యతరగతి బస్తీ భారతంలోనూ వుంది, పురోగమించిన పారిశ్రామిక సమాజాల్లోనూ వుంది.

### 1.5.2. ప్రాంతీయ దురభిమానం

ఏ దేశంలోనైనా, సమాజంలోనైనా కొంత ప్రాంతీయ దురభిమానం అనేది వుంటుంది. దాన్నిబట్టి యేం తెలుస్తుంది? ఓ ప్రత్యేక ప్రాంతానికి చెందిన ప్రజలు తమ ఆధిక్యతనో, న్యూనతనో పరిగణించే సంకుచిత ఆలోచనా ధోరణి వాళ్లని తెలుస్తుంది. ఇదీ యెక్కువగా సామాజిక శాస్త్రవేత్త కృషిలో ప్రతిఫలిస్తూనే వుంటుంది. ఉదాహరణకు ఆహారోత్పత్తి పంజాబ్, హర్యానా పశ్చిమ ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల్లో తూర్పు ఉత్తర ప్రదేశ్, బీహార్ ప్రాంతాల్లో కంటే యెక్కువ వుంటుంది. ఈ తక్కువ ఉత్పాదకతకు కారణం ఈ ప్రాంతాల్లోని రైతుల సోమరితనమనీ, ఎక్కువ ఉత్పాదకత వున్న ప్రాంతాల్లోని రైతులు ఒళ్లు దాచుకోకుండా పనిచెయ్యడమనీ అంటూ వుంటారు. కాని అసలు కారణం నిజంగా అదేనా? నిజానికి ఉత్పాదకతలో ఎక్కువ, తక్కువ అనేవి వ్యవసాయ పద్ధతి, సాగునీటి సౌకర్యాలు, నేల సారం విత్తనాల రకాలు, పనిముట్లు రకాలు లాంటి వాటిమీద ఆధారపడి వుంటాయి. ఈ అంశం కూడా సామాజిక శాస్త్రవేత్తలు, ప్రకృతి శాస్త్రజ్ఞులు పరిశోధనల వల్ల రుజువైంది. తూర్పు ప్రాంతం ప్రజల అలవాట్లని, ఆచారాలని, సంస్కృతిని అధ్యయనం చేసి, సోమరితనం గీమరితనంలాంటి వేవీ లేవని సామాజిక శాస్త్రవేత్తలు చూపించారు. ఆరకంగా సోమరితనం ముద్రతో మనుషుల్ని వేర్పాటుగా చూసే ప్రాంతీయ దురభిమానం శాస్త్రజ్ఞుల (ప్రాకృతిక, సామాజిక) అధ్యయనంవల్ల సరికాదని తేలింది.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. జాతీయ దురహంకారం అన్నా, జాతి వివక్ష అన్నా అర్థం యేమిటి? 50 మాటల్లో రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. ఆహారోత్పత్తి విషయంలో భారతదేశంలో ప్రాంతీయ దురభిమానాలకు ఆధారం లేదని యెలా చెప్పగలరు? అయిదు వాక్యాల్లో రాయండి.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

BRAOU

3. ఈ కింది వాటిలో యేది ఒప్పు ( ✓ ) యేది తప్పు (×) తెలుపండి.

ఎ. దక్షిణాఫ్రికా ప్రభుత్వం జాతి వివక్ష విధానాన్ని పాటిస్తుంది.

బి. "తెల్లవాడి భారం" అన్నది తప్పుడు భావన.

సి. జాతి దురభిమాన మూలాలు జీవశాస్త్రపర అంశాలలో వుంటాయి.

డి. సమాజాన్ని గురించి అధ్యయనం చెయ్యాలంటే సామాజిక వాస్తవాలని పట్టించుకోనక్కర్లేదు.

## 1.6 విజ్ఞానం, సమాజం

ఇప్పటిదాకా మనం అధ్యయనం చేసిన దాన్ని జ్ఞానం, సమాజంమధ్య వుండే సంబంధాన్ని విశ్లేషణ చెయ్యడానికి అనువర్తింపజేద్దాం. అనాదినుంచి మానవులు తమ సామాజిక లోకాన్ని అర్థం చేసుకుని, వర్గీకరించేందుకు ప్రకృతినీ, ప్రకృతి నమూనానీ వాడుకున్నారని కొంతమంది సామాజిక శాస్త్రవేత్తలు అన్నారు. సామాజికలోకం మాదిరి కాకుండా ప్రకృతిలో కొంత స్థిరత్వం వుంది. చెట్లకి కొమ్మలుంటాయి. కాకులు నలుపు, ఆవులు పాలు యిస్తాయి. పెంకు పురుగు (Beetle) పెంకు పురుగే, రాబందులు రాబందుల్లాగే పీక్కుతింటాయి, రాయి సాధారణంగా కదలదు. వగైరా వగైరా. అదే మరి సామాజిక లోకం చూస్తే ఏదీ నాలుగు రోజులు స్థిరంగా ఉండదు, ఎప్పుడూ మారుతూవుంటాయి. దేన్ని గురించీ యిదమిద్ధంగా ఫలానా అని చెప్పయ్యలేం. సామాజిక లోకాన్ని ఒక క్రమపద్ధతిలో పెట్టాలి. మరి అలా పెట్టాలంటే నమూనాగా ప్రకృతి ప్రపంచంలోని స్థిరత్వాన్ని గాక దేన్ని తెచ్చుకోగలం. ఇదే సామాజిక లోకానికి ఆదర్శంగా వుంటుంది. అంచేతనే సామాజిక, సాంస్కృతిక విభేదాలు మాత్రమే వున్న చోట ప్రకృతి తారతమ్యాన్ని ఆపాదించడం కనిపిస్తుంది.

ఈ తత్వశాస్త్రంలో మొదట తలెత్తిన దృక్కోణంలో యీ అవగాహన జత అయింది. తర్వాత మానసిక-విశ్లేషణలోకి, మానవ శాస్త్రంలోకీ ప్రవేశించింది. ఈ దృష్టి ప్రకారం మానవులు ప్రపంచం గురించి తత్వ సూత్రీకరణ చెయ్యకుండా వదలరు. భూమి చుట్టూతా సూర్యుడు పరిభ్రమిస్తూ వుంటాడని కోపర్నికస్‌కు ముందు అనుకునేవారు. అట్లాస్ భుజాల మీద భూమిని ఎత్తి మోస్తూ వుండేటట్టు మనుగడ జరిగిందన్న కల్పనను మరికొందరు నమ్మేవారు. ఈ భూగోళం ఓ మహావృషభం కొమ్ముల మీద అతి జాగ్రత్తగా అనుకుని వుందనీ, ఆ యెద్దుకు ఎక్కిళ్లు వచ్చినపుడల్లా భూకంపాలు వస్తాయనీ నమ్మేవాళ్లు కూడా వున్నారు. తగినంత అధికారిక, ప్రామాణిక లేదా శాస్త్రీయ సాక్ష్యం లేని కారణంగా యే ప్రాకృతిక దృగ్విషయాన్నీ యే విశ్వరహస్యాన్ని వివరించకుండా ఆపలేదు, తీర్మానించకుండా నిలవలేదు. అంచేత మానవాళిని వర్గీకరించడంలో, పునః వర్గీకరించడంలో వింతాలేదు, విశ్వం గురించి పౌనఃపున్యంగా(repeatedly) సిద్ధాంతీకరించడంలో విడ్డూరమూలేదు.

ఈ దృష్టితో మనం సాగినట్లయితే మనం ఏమి చేయకపోయిన కనీసం ఇతర మానవాళికి సంబంధించి కొన్ని రకాల సామాజిక శాస్త్రాలకు మూలాధారం మృతక ప్రాకృతిక నమూనాలలోనే ఉందనే తృప్తి అయినా మిగలేది. మన సమకాలీన శాస్త్రీయ సిద్ధాంతాలు ముందుతరాల శాస్త్రజ్ఞులకు విపరీతంగానూ, హేళనగానూ కనిపించవచ్చుకూడా. అంచేత విజ్ఞాన వ్యవస్థల గురించి అవి విశ్వాసాలకు సంబంధించి వుండచ్చు, విలువలకు సంబంధించి వుండచ్చు, సిద్ధాంతాలకు, కార్యాచరణలకు, ప్రాచీన సంప్రదాయాలకు సంబంధించి వుండవచ్చు - తీర్పు చేసే సామాజిక శాస్త్రవేత్త తనని తాను ముందు పరిశీలించుకోవాలి. అప్పుడు మాత్రమే ఆ విజ్ఞానం ఉద్భవించిన మానవనేపథ్యాన్ని గుర్తిస్తాడు. ఏమంటే యీ నేపథ్యంబట్టే ఫలానా జ్ఞాన శాఖలు ఆమోదయోగ్యంకావడం, తిరస్కృతం కావడమో వుంటుంది. శాస్త్రం గురించి యివాల్టి మన అభిప్రాయాలు మన పిల్లల కాలం నాటికి పిల్లచేష్టలులా కనిపించవన్న

BRAOU

హామీ ఏముంది?

అలా అని యీ విషయానికి తలవూపుతూనే తొందరపడి ఎవరు కూడా జ్ఞానం అనేది మానవుల క్రియాశీల ప్రమేయం లేకుండా నిశ్చితమైన దిమ్మలుగా సాగుతుందని తీర్మానించకూడదు. మానవులే శాస్త్ర అభివృద్ధికీ, పరిణామానికి దోహదపడే పరివేష్టిత వాతావరణాన్ని చిన్న అతిసూక్ష్మమైన మోతాదులో సృష్టిస్తారు. మైక్రోస్కోప్‌ని కనిపెట్టడం, రక్తప్రసరణని ఆవిష్కరించడం, యాంటీ-సెప్టిక్ మందుల తొలి ప్రయోగాలు చెయ్యడం, యింకా అలాంటి ఆవిష్కరణలెన్నో మానవాళికి మహత్తర సామర్థ్యాన్ని ప్రసాదించేయి. మానవులు నిర్వహించవీలు గల మార్గాలపై సామాజిక నిర్మాణం కొన్ని పరిమితులు విధించవచ్చు కాని అవి మరెన్నిట్నో అడ్డగించలేవు. నిజం చెప్పాలంటే, ఎవరైన ఇద్దరు సొంత అన్నదమ్ములల్లో వ్యక్తిత్వాల తేడా వున్నప్పటికీ అదే కుటుంబంలో సభ్యుడుగా కొనసాగగలుగుతున్నారంటే అందుకు కారణం యీ ద్వైవిధ్యమే. మనకి నిర్బంధాలున్నాయి. అయినా చెప్పుకోదగ్గంతగా స్వేచ్ఛ వుంది. యిదేరకంగా మనం పొందినవి జ్ఞానం కాలానుగుణంగా పరీక్షకు గురవుతుంది. మానవులు జ్ఞానం ఎలా పెంపొందించుకుంటారని చెప్పడానికి రెండు ఊహలున్నాయి.

(1) జ్ఞాన సృష్టి అంటే అంతకు పూర్వం వున్న జ్ఞానం కదలిపోవడం.

(2) మానవునికి ఆలోచనా స్వేచ్ఛకొరవడితే జ్ఞానసృష్టి జరగడం అసాధ్యం.

యీస్వేచ్ఛ పీక నొక్కెయ్యాలని మతపర పాలనల్లోనూ నియంతృత్వ పాలనల్లోనూ ప్రయత్నాలు జరిగాయి. కానైతే అవివృథా అయ్యేయి. మానవాళి కడపటి గమ్యం చేరిందన్న పొరపాటు అభిప్రాయంతో అలాంటి ప్రయత్నం జరిగింది. మానవుని అవిశ్రాంత వ్యాకులత వల్లనే సామ్రాజ్యాలు పతనం అయ్యేయి, పాలనలు కూలిపోయేయి, మహామహా సిద్ధాంతాలకు కాలం చెల్లిపోయింది. అంచేత యేదీ యీ విశ్వంలో స్థిరోభవ, వరదోభవ అంటూ వుండదు.

## 1.7 సంస్కృతిలో సార్వజనీన అంశాలు, ప్రత్యేక అంశాలు

సార్వజనీన అంశాల కోసం, పరమమైన వాటికోసం వెతకమని ఒక పాత మానవశాస్త్ర సూక్తి వుండేది. అది కొన్ని దశాబ్దాలపాటు వాడుకలో వుండేది. ఉదాహరణకు కుటుంబం అంటే, చిన్న కుటుంబమనీ (Nuclear) న్యాయ వ్యవస్థలకు ప్రత్యేక నివేశం కల వృత్తి వాళ్లు, న్యాయస్థానాలు, లిఖిత చట్టాలు వుండాలనీ, మన మతం తప్ప మిగిలిన అన్ని మతాలూ అర్థంపర్థంలేని తంతులతో వున్నవనీ విశ్వసించడం శాశ్వతమైన వాటికోసం ఆరాటాన్ని తెలియజేస్తాయేగాని, సాంస్కృతిక సార్వజనీన అంశాల ప్రతిఫలనాత్మక మానవత్వపూరిత అన్వేషణని తెలియజెయ్యవు. ట్రొబ్రియండ్ తెగ నాయకుడు తన జనంతో కలిసి పెండలం దుంపల (Yarns) గిడ్డంగిని చూసుకుని మురిసిముప్పందులై పోవడం చాలామంది యాత్రికులు, మానవ శాస్త్రజ్ఞులు యెతికుతం చెయ్యడం సర్వసాధారణంగా వుండేది. యెంతచెప్పినా, యెన్ని పెండలం దుంపలు తిన్నా తరగవు, చాలామట్టుకు తినకుండానే మిగిలిపోవచ్చు. యీ ప్రవర్తన పరాయిదిగానే వుండిపోయింది, మాలిన్‌వ్‌స్కీ దాని మాయని విశదీకరించేదాకా ఆ పెండలం దుంపల గిడ్డంగి రాణీగారి కిరీటరత్నాలకంటే యేమంత భిన్నమైంది కాదని ఆయన వివరించేడు. అంచేత కిరీటంలోని వజ్రవైఢూర్యాలని డబ్బెట్టి మరీ చూడ్డం లండన్ వాసులకి యుక్తంగా కనిపిస్తే తోటి ట్రోబియాండర్లలో కలిసి ట్రోబియాండర్ తెగ ముఖ్యుడు పెండలం గిడ్డంగిని చూసి కోరలు విరుచుకోవడంలో తప్పేమిటి.

ప్రతి సమాజంలోనూ నైతిక ప్రవర్తనకు సంబంధించీ లైంగిక ప్రవర్తనకు సంబంధించీ కచ్చితమైన నియమాలూ, నిషేధాలూ వుంటాయి. మానవశాస్త్రజ్ఞులు అవిశ్రాంత కృషి ధర్మమా అని మనకీ సంగతి తెలును. ఫలానా నియమ, నిర్బంధాలు పరమమైనవిగా యెందుకు వుండాల్సిందీ వివరించే పరమ నియమాలుగాని, సహజ హేతువుగాని యేమీ లేవు. ఉదాహరణకు మాతృస్వామిక కుటుంబాలు పితృస్వామిక కుటుంబాలకంటే భిన్నమైనవి. అయినా యీ రెండింటిలోనూ అధికారం, ఆప్యాయత సమానంగానే కనిపిస్తాయి. మాతృస్వామిక సమాజాల్లో అధికార కేంద్రం, తండ్రికాదు, మేనమామ. యీ సమాజాల్లో తండ్రి పిల్లల్తో సన్నిహితంగా, నిమ్మకు నీరెత్తినట్టు వుండే విగ్రహమే.

BRAOU

పిల్లలు అతనితో సాయిలా పాయిలాగా (Intimate and comfortable) వుంటారు. యింతకీ ముఖ్యమైన విషయం యేమిటంటే యదార్థపరిస్థితిలో మనకి తెలిసిన పరిచితమైన దానికంటే చాలా వైవిధ్యాలు వుంటాయి. ఆ ఫలానా రూపమే మిగిలిన దానికంటే ముందుకు రావాలనడం యెందుకో తెలీదు.

మరోరకంగా చెప్పాలంటే, సంస్కృతిలోని యీ ప్రత్యేక అంశాలలో సార్వజనీనమైనవి వుంటాయి. మానవాళి గురించి జరిపే యే శాస్త్రీయ అధ్యయనంలోనైనా యీ సార్వజనీన అంశం ప్రతిఫలించాలి. యీ సార్వజనీన అంశం కనిపించే వైవిధ్యంలో దాగివుంటుది. దీన్నిబట్టి మానవ సమాజాన్ని యెన్నిరకాలుగా దర్శించవచ్చునో అసలుకు తెలుస్తుంది. మానవ సమాజపు అద్భుత వైవిధ్యం గురించి లోతుగా సామాజిక శాస్త్రం అధ్యయనం చేసిన తర్వాతనే శాస్త్రజ్ఞుడు ప్రతిఫలనాత్మక, అయినా శాస్త్రీయమైన, అధ్యయనాన్ని మానవుల్లో గురించి అందించగలడు. సామాజిక శాస్త్రం ద్వారా క్రమతః తనగురించే అధ్యయనం చేసికొంటాడు.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3

1. యీ కింది వాక్యాల్లో యేది ఒప్పు(✓) యేది తప్పో (x) వివరించండి.

   ఎ. భూగోళం ఓ మహా వృషభం కొమ్ముల మీద అతిజాగ్రత్తగా ఆనుకుని వుంది.

   బి. మానవులు ప్రపంచం గురించి సిద్ధాంత సూత్రీకరణ చెయ్యకుండా వదలరు.

   సి. జ్ఞానం అనేది జాతి ఆధిక్యతతో సన్నిహిత సంబంధం కలిగి ఉంటుంది.

   డి. 21వ శతాబ్దంలో విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వుండదు.

2. సమాజంలో సిద్ధాంత సూత్రీకరణ మాత్రమేమిటో 50 మాటల్లో రాయండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 1.8 ముగింపు

యీ ఖండికను చదివేక మీరు కింది యీ విషయాలగురించి తెలుసుకుని వుంటారు.

- మానవాళి గురించి శాస్త్రీయ అధ్యయనం చేసేందుకు మానవాళి యదార్థ స్థితిని ప్రతిఫలనాత్మక రీతిలో తెలుసుకుని వుండడం అవసరం.
- మానవుడు ప్రకృతిలోని వస్తువు అని భావించే దశ దాటి యీ అధ్యయనం సాగాలి, అంటే మానవాళి అధ్యయనంలో ప్రాకృతిక శాస్త్రాల ప్రయోగాత్మక పద్ధతులు వుండాలన్న అంశం గర్భితం.
- మానవులు ప్రకృతి సంస్కృతులతో రూపొందినవారే.
- మానవాళి గురించిన శాస్త్రీయ అధ్యయనంలో సహానుభూతిశీలత వుండాలి.

## 1.9 ముఖ్య పదాలు

Conditioning : అభ్యాసం, ద్వితీయ ప్రకృతిగా మారే అంశం

ఉదా : అలవాట్లు

Empathy : సహానుభూతిశీలత, పరుల స్థానంలో తనని వూహించుకోవడం.

Exploitation : ఒక బృందాన్ని గాని, ఒక వ్యక్తినిగాని వాళ్లకి దక్కవలసిన దాన్ని దక్కకుండా చెయ్యడం. దోపిడీ

Fatalistic : మనుషులు తలరాతని తప్పించుకోలేరన్నవాదం.

Hypothesis : రుజువుకాని సిద్ధాంతం: పరికల్పన.

Inferiority : న్యూనతా భావం, యితరులతో పోల్చుకుని

Irrational : అహేతుకం, తార్కికంకానిది

Maxim : సూక్తి

Paradoxical : విరోధాభాసగా. తనని తానే విరుద్ధపరచుకోవడం.

Positivism : పరిశీలనాంశాల మీదనే ఆధారపడి సామాజిక అధ్యయనం చేసే ఒక పద్ధతి. తత్వశాస్త్రం.

Prejudice : దురభిమానం: ఒక బృందానికి గాని / వ్యక్తులకుగాని వాళ్ల అలవాటుని బట్టీ, ప్రవర్తన బట్టీ ప్రతికూల అభిప్రాయం వుండడం.

Pseudo - Science : కుహనా శాస్త్రం

Racism : ఒక జాతికంటే మరోజాతి ఆధిక్యం వున్నదన్న భావం ఉదా. యు.ఎస్.ఎ.లో తెల్లవారికంటే నల్లవారు తక్కువ అని చూడ్డం.

Rites of Passage : జీవితంలో ప్రముఖ దశలని ప్రకటించే జననం, వివాహం. మృతి లాంటివాటి కర్మకాండలు.

Spacificities : సామాజిక శాస్త్రంలో ప్రత్యేక అంశాలని పరిశీలించడం.

Universalism : సామాజిక శాస్త్రాల్లో విస్తృత స్థాయిలో సాధారణీకరణ చెయ్యడం.

Validity : ప్రమాణం, సత్యాన్ని వాస్తవాలతో స్థాపించడం.

Value Judgement : వ్యక్తిగత యిష్టానిష్టాలతో తీర్మానం చెయ్యడం.

Verification : అనుభవాలని బట్టిగాని, వాస్తవాలని బట్టిగాని రుజువు చెయ్యడం.

## 1.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. అభ్యాసం 1

   (i), 1 (ii) x (iii) ✓

2. ఉపవిభాగం 1.2.2 చూడండి

2. అభ్యాసం 2

   1 విభాగం 1.4 చూడండి

   2. ఉపవిభాగం 1.5.2 చూడండి

   3. (i) ✓ (ii) x (iii) x (iv) x

3. అభ్యాసం 3

   1 (i) x (ii) ✓ (iii) x (iv) x

   2 విభాగం 1.6 చూడండి.

## 1.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. సామాజిక ప్రక్రియలన్నింటికి మానవుడే ఎందుకు కేంద్ర బిందువో వివరించండి.
2. సామాజిక శాస్త్రాల అధ్యయనానికి గల పద్ధతిని పరిశీలించండి.
3. విజ్ఞానం - సమాజానికి మధ్యగల సంబంధాన్ని చర్చించండి.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. జాతి దురహంకారం, జాతి వివక్ష అంటే ఏమిటి?
2. దురభిమానానికి గల సాంఘిక మూలాలను వివరించండి.
3. సృజనాత్మక వ్యక్తిగా మానవుడి పాత్రను వివరించండి.

BRAOU

# భాగం - 2 : పనిముట్లు తయారు చేసి, ఉపయోగించే జీవిగా మానవుడు

విషయక్రమం


2.0 లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 పరికరాల తయారీ : పరిణామాత్మక దృశ్యం

2.2.1 పాతరాతి యుగం

2.2.2 నవీన శిలాయుగం

2.2.3 కాంస్య యుగం

2.2.4 ఇనుప యుగం

2.3 పరికరాల తయారీ, సంస్కృతి ప్రస్థానం

2.3.1 సామాజిక వ్యవస్థలు, ప్రతిచర్యలు

2.3.2 శ్రమవిభజన, ప్రత్యేకీకరణ

2.3.3 పట్టణీకరణ విప్లవం

2.3.4 మహామతాల ఆవిర్భావం

2.4 మానవుడు, ప్రకృతి - సర్దుబాటు ప్రతిచర్య

2.4.1 సర్దుబాటు ధోరణులు

2.4.2 తెగలు, వాటి సర్దుబాటు ధోరణులు

2.4.3 ఆహారం అలవాట్లు, నిషేధాలు

2.5 మానవుడు, ప్రకృతి : ఆధారపడడం, అదుపుచేసుకోవడం, సమసించడం

2.6 ముగింపు

2.7 ముఖ్య పదాలు

2.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

2.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 2.0 లక్ష్యాలు

ఈ ఖండిక చదివిన తర్వాత మీరు మానవులు యావత్ సామాజిక క్రమాల కేంద్రంగా యెందుకు వున్నదీ.

- సంస్కృతి వికాసంలో పరికరాల తయారీ ప్రముఖ పాత్ర .
- మానవుల పరికర తయారీ సామర్థ్యంలో వచ్చిన మార్పులవల్ల సాంస్కృతిక వికాసం సాగిన దశలు
- ప్రకృతి, మానవుల ఇమిడిక, ప్రతిచర్యల క్రమం సంస్కృతి పురోగతిని పటుతరం చెయ్యడం
- మానవులకీ ప్రకృతికీమధ్య ఆధారపడడం, అదుపుచేసుకొనడం/సమసించడం లాంటి సంబంధాలు.


Dr. BRAOU LIBRARY Acc. No. 114836
Class No. 301

## 2.1 పరిచయం

మానవుల గురించిన అధ్యయనంలో శాస్త్రీయ పద్ధతిని అభివృద్ధి చెయ్యడానికి యెందుకు జాగ్రత్తగా వుండాలో భాగం 1లో తెలుసుకున్నారు. మానవులలో ప్రకృతీ, సంస్కృతీ ఉభయం వున్నాయి. వాటిని అంతర్లీనం చేసుకోవడం వుంది. వాళ్లకి ప్రకృతినుంచి జీవశాస్త్రపర అంశాలు వచ్చాయి. వాళ్లు ఉత్కృష్టమైన బౌద్ధిక, సృజనాత్మక, సాంస్కృతిక సామర్థ్యాలవల్ల ఆ అంశాల్ని అధిగమించేరు. పాతరాతియుగం నుంచి, ఎలక్ట్రానిక్, పరమాణు యుగం దాకా సాగిన మానవ పరిణామ చరిత్ర సుదీర్ఘమైంది. ఈ పరిణామం యెలాసాగిందో భాగంలో తెలుసుకుంటాం. అయితే యిక్కడ లోహ (ఇనుము) యుగందాకానే చూద్దాం.

మానవులకి ప్రత్యేక స్వాభావిక సామర్థ్యాలున్నాయి. పరికరాలు తయారు చేసుకోవడానికీ, ప్రకృతి పరికరాలకు యిమిడిపోవడానికీ, ఆవిష్కరణలు చెయ్యడానికీ ఆ సామర్థ్యాలు దోహదం చేశాయి. పాతరాతియుగం నుంచి నవీన శిలాయుగం దాకా సాంస్కృతిక పరిణామదశలగుండా మానవాళి ప్రస్థానం సాగించింది. దానివల్ల సామాజిక సాంస్కృతిక క్రమానుగత దశల పెరుగుదల కలిగింది. ఇక కాంస్యయుగ ఆవిర్భావంతో, లోహయుగ ప్రవేశంతోనే సాంస్కృతిక సామాజిక, ఆర్థిక, రాజకీయ క్షేత్రాల్లో మరిన్ని విస్తరణ రూపాలు వచ్చేయి. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పురోగతిలోని మహత్తర దశలు యెలా పరిణామాత్మక పరివర్తనలతో విశిష్టమైందీ కూడా చూస్తాం. శ్రమ విభజన జరిగింది, వ్యవసాయం పరిశ్రమ వచ్చేయి, పట్టణీకరణ జరిగింది, జ్ఞానక్షేత్రంలో విప్లవాత్మక సంఘటనలు వచ్చేయి. అనేక మతవ్యవస్థలు పెరగడానికీ, వాటి తాత్త్వికత పెరగడానికీ దోహదం కలిగింది. యీ క్రమంతోబాటుగానే శాస్త్రీయ విజ్ఞానమూ పెరిగింది.

ప్రకృతి శక్తులకీ మానవ ప్రయత్నాలకీ మధ్య జరిగే ప్రతిచర్యలవల్ల సర్వదా సర్దుబాటు (Adoption) సంబంధమైన సమస్యలు వస్తాయి. ప్రకృతిని వెనకాముందూ చూడకుండా కొల్లగొట్టడంవల్ల ప్రకృతి మానవునికీ మధ్య వుండాల్సిన సమతూకం దెబ్బతింటుంది. ఆ రకంగా ప్రకృతితో మానవులు అనుగుణ్యంగా లేకపోవడం అనేది సాంఘికంగా ఎంతో ఆందోళన కలిగించేదిగానే వుంది. మానవ నాగరికత ప్రస్థానానికి దోహదం చేసిన ప్రకృతి, మానవ సంబంధాల్లోని అనేక ధోరణుల్ని యీ భాగంలో పరిచయం చేసుకుందాం.

## 2.2 పరికరాల తయారీ, పరిణామాత్మక దృశ్యం

కొంత పురోగతి చెందిన ఆది మానవులు (Primates) ఎముకల్ని, రాళ్లని పరికరాలుగా వాడి వుండచ్చని భావిస్తున్నారు. అయితే, హోమోసెపియన్స్ ఆవిర్భావంతోనే, పరికరాల తయారీ ఉపయోగం, నిజంగా మొదలైంది. మనకి తెలిసిన ఆ కాలపు పరికరాలు వీరి కాలంలోనే తయారుచేయబడ్డాయి. నాటి మానవుడు పనిముట్లని తయారుచేసే వాడేకాదు, నిరంతరం వాటిని మెరుగు పరిచేవాడు కూడానూ. ఇదిగో, యిలా పరికరాలు తయారుచేసే నైపుణ్యమే మనల్ని నాటి యీదశకు తీసుకువచ్చింది. పరికరాల తయారీగనక యేదో వొక దశలో ఆగిపోయి వుంటే. ప్రపంచం యివాళ వున్నట్టుగా వుండేదే కాదేమో.

పురావస్తు శాస్త్రజ్ఞులు సినాంత్రపస్ (చైనాదేశంలో కనుగొన్న ఆది మానవుడు), యింకా అలాంటి మానవాళి తొలి పూర్వుల జాడ వెలికి తీశారు

ఆదిమ మానవుల జాడలు జర్మనీలో (నియాండర్తల్ మానవుడు), జావాలో (జావా మానవుడు) రొడీషియా (రొడీషియా మానవుడు) కనిపించేయి. అయితే చైనాదేశంలో కనుగొన్న మానవుని అవశేషాలు అద్వితీయమైనవి. అంటే పూర్తికుటుంబ వాతావరణంలో నివసిస్తూ కనిపించిన తొలిమానవులని. యీ రకం మానవులు 5,00,000 సంవత్సరాలకు పూర్వం వున్నట్లు భావిస్తున్నారు.

సంపూర్ణ అసంపూర్ణ పరికరాల ఆధారంగా మానవుల శారీరక నైపుణ్యం వృద్ధి చెందడంలోని చారిత్రక పురోగతిని పురావస్తు శాస్త్రవేత్తలు నిర్మించేరు. అభివృద్ధిలోని వివిధ దశలు యేమిటనేది మానవుల పరికర నైపుణ్యం బట్టి

ముఖ్యంగా తెలుసుకోవచ్చు. మానవుల చరిత్రను పురావస్తు శాస్త్రవేత్తలు యీ విధమైన దశలుగా విభజించేవారు. శిలాయుగం (ప్రాచీన, నవీన) కాంస్యయుగం, లోహయుగం. అయితే ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లోనూ యీ దశలన్నీ ఏకకాలంలోనే వికసించలేదు. ఓ ప్రాంతం శిలాయుగంలో వుంటే మరో ప్రాంతంలో కాంస్యయుగం కనిపించింది. యింకా మరో ప్రాంతంలో లోహయుగం అడుగుపెట్టింది.



ఆదిమానవుడు (Primate)

## 2.2.1 పాత రాతియుగం (Palaeolithic)

పాతరాతి యుగం లేదా ప్రాచీన శిలాయుగం అనే దశ 500000 - 250000 సంవత్సరాల క్రితం మొదలైంది. పాతరాతి యుగంలో నరులు పూర్తిగా వేటమీద, చేపల మీద, ఆహారసేకరణ మీద ఆధారపడి బతికారు. యీ అవసరాల కోసం వాళ్ళు రాళ్లతో తయారు చేసుకున్న పనిముట్లు ముతగ్గా వుండేవి. ఆ పరికరాల వల్ల ప్రకృతినుంచి విడిపోయి జీవించగలగడం వచ్చింది గాని యింకా ప్రకృతిని ప్రభావితం చెయ్యగలిగే స్థితిరాలేదు. వాళ్ల అవసరాలు ఉచ్చులు పన్నడం వేటాడ్డం, కోసుకోవడం, తవ్వడం లాంటి వాటితో తీరేవి. వాళ్లకి ప్రకృతిమీద యే నియంత్రణా వుండేదికాదు. యింకా చెప్పాలంటే వాళ్లు ప్రకృతి మీద ఆధారపడే వున్నారు.

బ్రిటీష్ మానవశాస్త్రజ్ఞులైన మోర్గాన్ సాంస్కృతిక పరిణామంలోని యీ దశను అనాగరిక / ఆదిమ దశ (Savagery) అన్నాడు. చెకుముకి రాళ్ల పెచ్చులతో ముతగ్గా చెక్కుకున్న పనిముట్లు అనేక రకాలుగా ఉపయోగపడేది. దాంతో వేటజంతువుని చంపేవారు, చర్మాలు వొలిచేవారు, కందమూలాల్ని తవ్వితీసుకునేవారు. యిక్కడ కూడా

పనిముట్ల తయారీ సామర్థ్యంలో క్రమేణా మెరుగుదల వుంది. ఓ రాతితో యింకో రాతిని ముతక ముక్కలుగా చెక్కడం నుంచి, ఓ దుడ్డుతో దెబ్బలు కొట్టి తేలినట్టు చెక్కడం కొంతమంది నేర్చుకున్నారు.



పటం 2 మానవ పరిణామం

B R A O U

## 2.2.2 నవీన శిలా (Neolithic) యుగం

నవీన శిలాయుగం లేదా కొత్తరాతి దశ పది లేదా పన్నెండు వేల యేళ్ల క్రితం మొదలైంది. ఈ యుగంలో నరులు ఆహారాన్ని పెంచుకున్నారు. ఆ రకంగా, కొంతమేరకు ఆహార సరఫరాని నియంత్రించుకున్నారు. పశుపోషణ ద్వారా, తృణధాన్యాలని పండించడంద్వారా దీన్ని సాధించేరు. ఈ దశలోని సాంస్కృతిక విశిష్ట అంశాలు మోర్గన్ చెప్పిన ఆదిమ / అనాగరిక యుగంతో సరిపోతాయి. ఈ దశలోనే కుండలు వెయ్యడం, ఉన్ని, నార, పత్తి దారంలా పడకడం వచ్చేయి. కడగా సానబట్టి పదును చేసిన రాతిగొడ్డళ్లు కూడా యీ దశలోనే దర్శనమిచ్చేయి. వీటన్నిటి ప్రభావం యెంత గణనీయంగా వుందంటే, దాన్ని అనుసరించి వచ్చిన మహత్తర పరిణామాన్ని "నవీనశిలా విప్లవం" అని సమంజసంగానే అన్నారు. ఈ కాలానికి సంబంధించిన పురావస్తు అవశేషాలలో (యివి డాన్యూబ్‌నది తీరంలోని చాలా గ్రామాల్లో దొరికేయి) అనేక రాతి బాణం మొనలు, ఎముకల పంట్రకోలలు, ఎముకల బల్లెంకొనలు లభ్యమయ్యాయి. సార అలుగులు, కొడవళ్లు, చిన్న తిరగళ్లు పెద్ద సంఖ్యలో దొరికేయి.

నవీన శిలా బర్బరులు (Bar-barians) తృణ ధాన్యాల్ని పండించడానికి యెంతటి ప్రాముఖ్యం యిచ్చారో కూడ [illegible]వి తెలియజేస్తాయి. గాదెలు, గిడ్డంగులు కూడా యీ దశలో వున్నట్టు దాఖలాలు వున్నాయి. అంటే తక్షణావసరాలను మించిన పరిధిలో ఆహార ఉత్పత్తి జరిగేదన్నమాట.



పటం 3 (అ) రాతి పనిముట్లు

ఎడమ : చేతి గొడ్డలి (కెన్యా 8,00,000 ఎళ్లు) మధ్యలో : తనూల పత్రం లాంటి మొన (పశ్చిమ ఆసియా 60,000 -50,000) కుడి : గోకుడుకత్తి (పశ్చిమ ఆసియా 60,000-50,000)



(ఆ) పూర్తికాని చేతిగొడ్డలి (కీన్యా 800000)



(ఇ) మచ్చుకత్తి

## 2.2.3 కాంస్యయుగం

పరికరాల తయారీలో తర్వాతి విప్లవం 5000 యేళ్లనాడు కాంస్యయుగంలో వచ్చింది. అంటే క్రీ.పూ. 3000 ఏళ్లనాడన్నమాట. ఈ కాలం పట్టణ ప్రాంతాలు విలసిల్లడానికి నైపుణ్యంవున్న వృత్తిపనివాళ్లు, వర్తకులు, పురోహితులు, రచయితలు, గుమాస్తాలు ఆవిర్భవించడానికి తోడుగా నిలిచింది. ఈ సమయంలోనే రాతకూడా రూపుతీసుకుంది. రాగి, కంచు ఆయుధాలు పనిముట్ల తయారీలో విరివిగా వాడటం ఈ కాలంలోనే మొదలైంది. అందుకనే యీ దశని కాంస్యయుగం అన్నారు. యెంతచెప్పుకున్నా రాతియుగంలో అవసరమైన దానికంటే కంచు గొడ్డలి తయారుచెయ్యడానికి మరింత యెక్కువ శాస్త్రజ్ఞానం అవసరం. కంచు పరికరాల కోసం ఆ సమాజం ప్రత్యేక సామర్థ్యం వున్న వాళ్లకి ప్రోత్సాహం కలిగించింది. గనిపనివాళ్లు, ముడిలోహం శుద్ధి చేసేవాళ్లని, లోహకార్మికులను ప్రోత్సహించింది. క్రీ.పూ. 3000 యేళ్ల నాటికే భారతదేశంలో, మెసపటోమియాలో, గ్రీస్‌లో రాగిని, తగరాన్ని మిశ్రితంచేసి కంచుని తయారుచేసే నైపుణ్యమే కాదు, చక్రాన్ని కూడా కనిపెట్టడం జరిగింది చక్రం (రాగిసిలలతో) వాడ్డంవల్ల రవాణా విప్లవాత్మక పరిణామం చెందింది. ఈ కాలం నాటికి రెండు చక్రాల, నాలుగు చక్రాల బళ్లు అనేక ప్రయోజనాల కోసం సాధారణంగా వాడుకలోకి వచ్చేయి.



పటం 4 సిందూనదిలోయలోని రథం (క్రీ.పూ.3500-2500)

ఈ కాలంనాటికి గాలిని కూడా ఒక యింధనం శక్తిగా వాడడం వచ్చింది. ముఖ్యంగా నీటి సరఫరాకు. పోలినేషియా నుంచి ఈజిప్టుదాకా తెరచాప పడవలని వాడేవారు. మొహెంజోదారో, హరప్పా శిధిలాలనిబట్టి బట్టీలోకాల్చిన ఇటుకల వాడకం గురించి తెలుస్తోంది. అంటే యింధనంకోసం చాలా మొత్తం వెచ్చించడం జరిగిందన్నమాట. హెచ్చుస్థాయి ఉష్ణోగ్రతలని నియంత్రించడానికి వృత్తిపనివాళ్ల సామర్ధ్యమూ వుండాలన్నమాట.

కాంస్యయుగంలో భూమిపనులు ఒక క్రమపద్ధతిలో సాగేయి. బాడవలనుంచీ, బీళ్లనుంచీ భూముల్ని సాగులోకి తేవడం వల్ల గణనీయమైన స్థాయిలో ఆహార ధాన్యాల ఉత్పత్తి సాధ్యపడింది. తవ్విన కాలవల్లాంటి వాటివల్ల ప్రకృతి దయాధర్మం మీద ఆధారపడడమూ సమాజానికి తగ్గింది. ఇక చివరగా చెప్పుకోవాల్సిందేమిటంటే మానవులకి పోతపొయ్యడం, రాగిని కరిగించి మిశ్రితం చెయ్యడంలాంటి మెలుకువల్ని పట్టుకోకపోతే కాంస్యయుగంలోని విప్లవాత్మక అంతరార్థాలు అవగతంకావు. చెకుముకి రాయిలాగా కాకుండా రాగిని కావలసినట్టు మలచుకోవచ్చు, సుత్తితో అనుకున్న రీతిలో రూపొందించుకోవచ్చు. రేకుల్లా చేసుకోవచ్చు. అదీగాక రాగిని తక్తగ్రస్తం చేస్తే ద్రవరూపం వస్తుంది. అప్పుడు దాన్ని కావాల్సిన రూపంలోకి మలచుకోవచ్చు. అది చల్లారిన తర్వాత ఆ రూపంలోనే వుంటుంది. అంతేకాదు, రాగికి రాతి లక్షణాలన్నీ వున్నాయి. ఎముకలక్షణాలూ కలపగుణాలూ వున్నాయి. రాతిలాగా కోసేందుకు సూదిమొనతోనూ వుండచ్చు, అది రాతికంటే యెక్కువ మన్నికతో వుంటుంది కూడాను. ఓ రాగిముక్క విరిగిపోతే దాన్ని మళ్లీ పోతపోసుకోవచ్చు. అంచేత రాగికి రాతి పనిముట్ల కంటే యెక్కువ లాభాలు వున్నాయి. కాంస్యయుగంలో రాగిని అలా అనేక రకాలుగా వినియోగించుకున్నారు.

### 2.2.4 లోహయుగం (ఇనుము)

క్రీ.పూ. 1200 ప్రాంతంలో ఇనుము యుగం (Iron Age) ఆరంభమైంది. రాగి, తగరం యెక్కడపడితే అక్కడ దొరకవు, అంచేత వ్యయపూరితం. అలాకాక ఇనుము భూమి పైపొరలో దొరుకుతుంది. సాధారణంగా లభ్యమయ్యే లోహం (అయితే ఓ విషయం గుర్తుంచుకోవాలి, సాధారణంగా లభ్యమవుతుందన్నంత మాత్రాన అప్పట్లో సులభంగా లభ్యమయ్యేదని భావించకూడదు) మొదట్లో అదీ అరుదుగా వుండేలోహమే. భూగర్భంనుంచి ఇనుప ఖనిజం (Iron Oe) తీసే పద్ధతి రాగి మాదిరే అయితే ఓ తేడా వుంది. రాగిని కరిగించడానికి అవసరమైన ఉష్ణోగ్రతకంటే ఇనుముని తియ్యడానికి పట్టే ఉష్ణం అధికం. మొదట్లో పోత ఇనుముకాక కొలిమిలో కాల్చి సాగదీసిన ఇనుమునే తీసేవారు (సుత్తితో కావలసినట్టు మలచుకొనేవారు) అర్మీనియా పర్వతాల్లో వుండే బర్బర తెగలు యినుము కరిగించే నేర్పు సాధించేదాకా చాలాకాలం యిలానేసాగింది. అలా తయారు చేసే పద్ధతిని చాలా గోప్యంగా వుంచేరు. అంచేత ఆ జ్ఞానం, అనేక మార్గాల ద్వారా పాకి, అనేక సంస్కృతుల గుండా అందరికి అందుబాటులోకి రావడానికి చాలా కాలం పట్టింది.

కాంస్య యుగసాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన కాలంలో గ్రీస్, ఆసియామైనరే, మెసపొటేమియా, ఈజిప్టు మొదలైన ప్రాంతాల్లో సువిశాల సామ్రాజ్యాలు ఆవిర్భవించాయి. యూరేసియా బర్బరులు (Barbarians) ఇనప పరికరాలనీ, ఆయుధాలనీ కనిపెట్టడం యీ సామ్రాజ్యాలకు పెనుముప్పు అయింది. భారతదేశంలో క్రీ.పూ.1000 ప్రాంతంలో ఇనుము వాడకంలోకి వచ్చింది. క్రీ.పూ. 800 నుంచి పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌లో బాణం కొనలు (arro heads) బల్లెంకొనలు (spear heads) లాంటి ఇనుప ఆయుధాల వాడకం వున్నట్టు తవ్వకాల వల్ల తెలుస్తోంది.

"ఇనుము" చవకగా దొరకడం వల్ల వ్యవసాయం, పరిశ్రమలు, యుద్ధ రంగాలలో దానిని విరివిగా వాడారు. బీడు భూమిని బాగుచేసుకొనేందుకు యే రైతైనా ఇనుప గొడ్డలి పొందగలిగే స్థితిలో వున్నాడు. అలాగే యే రాతినేలనైనా దున్నడానికి ఇనపకొర్రులు పొందగలిగే స్థితి వచ్చింది "అని గోర్డన్ చైల్డ్ అన్నాడు. ఇనుముకు పూర్వంగల కంచు, రాగి, పరికరాలు, ఆయుధాలు అరుదుగా లభ్యం అయ్యేవి, వ్యయపూరితం కూడాను. అవి కొందరికే అందుబాటులో ఉండేవి. ఇనుము ఆవిష్కరణలో దాని వాడకంలోని వ్యత్యాసాలను తొలగించింది.



పటం 5 తక్షశిల ఇనుము పరికరాలు (క్రీ.శ. 1-5 శతాబ్దాలు)

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1. పాత రాతియుగంలో మనుషులు ఆహారాన్ని యిలా సంపాదించుకున్నారు.

   (i) పంటలు పండించడం ద్వారా (ii) వేటద్వారా

   (iii) అడవుల్లో పోగుచేసుకోవడం ద్వారా (iv) యితర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడం ద్వారా

2. యీ కింది వాక్యాల్లో యేది ఒప్పు, యేది తప్పు

   (i) కొత్త రాతియుగంలో స్వంతవినియోగం తర్వాత మిగులు ఆహారం వుండేది కాదు.

   (ii) చేతి గొడ్డళ్లు తయారుచేసే నైపుణ్యాలు ప్రజలకు తెలియవు.

   ప్రజలు పశుపోషణ చేసుకునేవారు

   ఆయుధాల తయారీకి శల్యాన్ని (ఎముకలను) వాడేవారు

3. కాంస్య పరికరాలు దేనితో తయారు చేసుకొనేవారు

(i) రాగితో (ii) తగరం

(iii) రాగిని యినుముతో మిశ్రంచేసి (iv) రాగిని తగరంతో కలిపి

4. గాలి శక్తిని, చక్రాన్ని తొలిసారిగా వాడింది

(i) పాతరాతియుగం (ii) కొత్తరాతి యుగంలో

(iii) లోహ (ఇనుము) యుగంలో (iv) కాంస్య యుగంలో

5. లోహ (ఇనుము) యుగంలో ఇనుముని ఎందు నిమిత్తం వాడేవారు.

(i) తుపాకులు చెయ్యడానికి (ii) అడవుల్ని కొట్టే గొడ్డళ్ల తయారీకి

(iii) వ్యవసాయం కోసం నాగలి కొర్రులు చెయ్యడానికి (iv) యంత్రాల తయారీకి

## 2.3 పరికరాల తయారీ, సంస్కృతి ప్రస్థానం

మానవాళి శైశవ దశలో ఎన్నో ఇబ్బందులకు గురికాబడుతుంది. ఆటుపోట్లు తట్టుకుని నిలబడ్డానికి, శిశువు ఓ మేరకు పెరుగుదల సాధించడానికి దీర్ఘపోషణ అవసరం. మానవ శిశువు రక్షణ, పోషణ, దీర్ఘ సమాజీకరణ దశ అనేవి మానవుల్ని సమాజంలో, సంస్కృతితో అనుసంధిస్తాయని సరిగానే చెప్పారు. మానవులకు యితర జంతుజాలంపైన ఆధిపత్యం సాధించేందుకు తగ్గ విస్తృత మేధాశక్తి వుంది. అందే మానసిక శక్తి అభివృద్ధి చెందడమే సంస్కృతిని నిర్మిస్తుందనీ, యిక ఆ తర్వాత సంస్కృతిలో పెట్టిన మదుపులన్నీ యీ విస్తృత మానసిక శక్తి ఉత్పత్తి చేసేవే నని చెప్పవచ్చు.

సాంకేతిక పరిజ్ఞానం, సంస్కృతి హోమోసెపియన్లతో ఆరంభమయేయి. ఆ తర్వాత వేగంగా అభివృద్ధి చెందాయి. ఆ రకంగా, మానవుడే, పరికరాల సృష్టికర్తగా తన సృష్టిని నిరంతరం విస్తృతపరుచుకుంటూ, మెరుగుపరుచుకుంటూ వుంటాడన్నది నిర్వివాదం. మనం మానవుడు అంటే, సమస్త ప్రజలకు వర్తించే అర్థంలో, వాడుతున్నాం. ప్రతిజాతికీ, విశ్వాసాలకు, వర్ణాలకు చెందిన మానవులందరికీ గల సామర్థ్యాలలో పోలికలుంటాయి. అందరూ కూడా హోమోసెపియన్ల నుండి వచ్చినవారే. పాతరాతియుగం నాటినుంచీ మానవులు ఒట్టి పరికరాల తయారీదార్లు, వేటాడే వాళ్లు, పునరుత్పత్తి చేసుకునే జాతిమాత్రమేకారు. వాళ్లకి ఒక ఆధ్యాత్మిక సంస్కృతి వుంది. వాళ్లకు అశరీర శక్తుల (ఆత్మల) గురించి ప్రగాఢమైన భావనలుండేవి. బలిదానాలు చేసేవారు. ఓ మాదిరి కర్మకాండలో మృతుల్ని ఖననం చేసేవాళ్లు, అంతేకాదు. వాళ్లమానసిక చిత్రలేఖనం ద్వారా, చిత్రాలను అచ్చొత్తించడంద్వారా, పొగరపనిద్వారా వృద్ధి చేసుకున్నారు.

మానవాళి సంస్కృతికి సంబంధించి నవీన శిలాయుగంలో మరో పెద్ద ముందడుగు వుంది. బార్లీ గోధుమలు పండించడంవల్లా, పశుపోషణపై అజమాయిషి పెరిగి కళలు, మృణ్మయపాత్ర నిర్మాణంలో పురోగతి వల్లా సంస్కృతిలో గణనీయమైన అభివృద్ధి కనిపించింది. "జైమర్జి" అంటే బీరు పులియబెట్టడం, మృణ్మయ పాత్రలు తయారుచెయ్యడం లాంటి ఆవిష్కరణలెన్నో యీ దశలో వచ్చేయి. అవి నవీనశిలా యుగం స్త్రీల వల్లనే సాధ్యమయిందని అంటారు. మగవాళ్లు నేల సాఫుచేసి ఇళ్లు కట్టేవాళ్లు, వేటాడే వాళ్లు, పశుపోషణ చూసేవాళ్లు, అవసరమైన పరికరాలు తయారుచేసేవాళ్లు. యిక ఆడవాళ్లు మళ్లు దున్నేవారు, వంటచేసేవారు, నేతనేసేవారు, మట్టికుండలు కాల్చి తయారుచేసేవాళ్లు. ఆడవాళ్లు మంత్రతంత్రాలు కర్మకాండలకు ఆభరణాలు తయారుచేసేవాళ్లు, వస్తువుల్ని సమకూర్చేవాళ్లు.

### 2.3.1 సామాజిక వ్యవస్థలు, ప్రతిచర్యలు

ఏది ఏమైనా నవీన శిలాయుగం నరులు యింకా విడివడే వున్నారు. సాధారణంగా గ్రామాలు స్వయంపోషకంగా వుండేవి. ఆహారోత్పత్తి అప్పుడున్న జనాభాకు మాత్రం సరిపోయేటట్టు వుండేది. యింకా యెక్కువ ఉత్పత్తి చెయ్యాలన్న

భౌతిక ప్రేరకమూ లేకపోయింది. ఆ గ్రామాలు చుట్టూతా యెడారి పరివేష్టించివున్న నీటి చెలమల దగ్గర వుండేవి లేక కొండపాదపీఠాల దగ్గర వుండేవి. లేకపోతే దట్టమైన అడవుల్ని నరికి ఖాళీచేసిన జాగాల దగ్గర వుండేవి. దాంతో బాహ్యప్రపంచంతో సంబంధాలు యెప్పుడోగాని నియాండర్తల్ నరులకు వుండేవికావు. మరింత అభివృద్ధిచెందిన పాడి మధ్యధరాప్రాంతంలోనూ, దాని సమీప ప్రాచ్యంలోనూ మనుషులమధ్య గ్రామాలకీ, స్థిరావాసాలకీ సంబంధించి యెక్కువ సంబంధాలు వుండేవి.

మృణ్మయ పాత్రలని బట్టి, రొట్టె కాల్చడంబట్టి, సారాయి పులియబెట్టడం బట్టి, వృక్షసంతతితో చేసే ప్రయోగాలనిబట్టి చూస్తే నవీన శిలాయుగ శాస్త్ర విజ్ఞానం పెరిగినట్టే కనిపిస్తుంది. అయినా కూడా ఒక అధినాయక (Superior Chief) భావన లేదా "నాయకత్వ సూత్రం" గురించీ భావనలున్నట్టు వెల్లడవలేదు. తొలినాటి నవీన శిలాయుగం మనిషి శాంతియుతంగా వున్నట్టేననిపిస్తుంది. నవీనశిలాయుగ ప్రదేశాల్లో యుద్ధ ఆయుధాలకంటే వేటపనిముట్లేయెక్కువ కనిపించేయి. సమాధుల్ని బట్టి, ఖనన ప్రదేశాలనిబట్టి చూస్తే అంతకుముందటి రాతియుగం వాళ్లకంటే నవీన శిలాయుగంలో జనాభా చాలా పెరిగినట్లు తెలుస్తుంది. అంటే భౌతిక ఉత్పత్తికి సంబంధించిన మెలకువలతో గణనీయమైన అభివృద్ధి సాధించడం జరిగిందని తెలుస్తుంది.

### 2.3.2 ప్రత్యేక నైపుణ్య సాధన, శ్రమవిభజన

రాగినీ, కంచునీ వాడడం వల్ల మరో విప్లవం వచ్చింది. దీంతో యీ యుగంలో లోహశాస్త్రజ్ఞులు, కళాకారులు (Craftsman) లాంటి ప్రత్యేక నిపుణులు ఆవిర్భవించారు. వాళ్లు శ్రేణులని, గణాలని యేర్పాటుచేసుకొని తమ వృత్తి రహస్యాలని మహాగోప్యంగా వుంచుకునేవారు. లోహపరికరాల ప్రవేశంవల్ల శాశ్వతపాలకవర్గం అభివృద్ధి చెందడానికి దారి యేర్పడింది. చిన్నచిన్న ఆవాసాలు, గ్రామాలు మధ్య మరింతగా సంబంధాలు పెరిగాయి. మడి సేద్యం నుంచి భారీ స్థాయి వ్యవసాయానికి పోలంపని నాగలి నైపుణ్యం మారడంతో స్త్రీలు ఆపని నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఆడవాళ్లు సాధారణంగా పారతో తిరగదోసే మళ్ల సేద్యంచేస్తే మగవాళ్లు పొలాల్ని దున్నేవాళ్లు. యీ దిశలో తొలి అడుగు బహుశా పారకి బదులు వచ్చిన నాగలికి ఎడ్లని పూన్చడం జరిగి వుంటుంది. ఆ రకంగా నాగలి కొర్రులు వచ్చి వుంటాయి.

### 2.3.3 పట్టణ విప్లవం

కాంస్యయుగంలో పట్టణాలు గణనీయంగా పెరిగాయి. యీ యుగంలోని సుమేర్ (Sumer), అక్కడ్ (Akkad) లనే నాగరికతలకు గుర్తులు. పట్టణాలు అనేక కార్యకలాపాలకు కేంద్రాలయ్యేయి. వందలాది మంది పనివాళ్ల శ్రమతో దేవాలయాలు నిర్మించారు. వాళ్లపనిని పర్యవేక్షించి నిర్దేశించాల్సి ఉన్నందున అందుకుగాను నిర్మాణ ప్రణాళిక (Architectural plan) ముందుగానే సిద్ధంచేసుకోవాల్సి వచ్చేది. యీ స్థూలరేఖల్ని (Outlines) సన్నని తాళ్ళతో యేర్పాటు చేయ్యాల్సి వచ్చేది. ప్రాచీన భారతదేశంలో వాస్తు పరిజ్ఞానాన్ని "సుల్వె(String తాడు) సూత్ర" మని పిలవడంలో ఆశ్చర్యమేమిలేదు. అపురూపంగా కట్టిన అలాంటి దేవాలయాల్ని బాగా అజమాయిషీ చెయ్యాల్సి వచ్చేది. వసూళ్లు ఖర్చులకు సంబంధించిన దస్తావేజుల్ని నిర్వహించాల్సి వచ్చింది. దానివల్ల, లిపి అవసరమయింది. అది క్రీ.పూ. 2000 నాటికి అమలులోకి వచ్చి వుంటుంది. దైవారాధన యెక్కువగా వ్యవస్థాగతమై సహజంగానే దానికోసం పురోహిత వర్గం అనే ప్రత్యేక వర్గం కూడా ఆవిర్భవించాల్సి వచ్చింది. ఈ పురోహితులే సాహిత్య సంప్రదాయాన్ని మొదట కొనసాగించేవాళ్లు కాబట్టి సాహిత్య గ్రంథాలు సాధారణంగా పురోహితవర్గం దృక్కోణాన్నే చిత్రీకరించడం సహజం.

పేదలు, ధనికుల మధ్యగల అంతరం ఈ కాలంనుండే విపరీతంగా పెరిగింది. బలవంతంగా గుంజుకోవడాలు, దౌర్జన్యాలు, చిన్నచూపు చూడటం, బానిసత్వం, నానారకాల దోపిడీ పేదలపట్ల సంపన్నులు జరిపేవారు. కాంస్యయుగంలో మానవులు సాధించిన సాంకేతిక నైపుణ్యాల వల్లే యిలా జరిగింది. యీ నైపుణ్యంవల్ల ఆహారోత్పత్తిలో మిగులు

సాధ్యమయింది. దాంతో సామాజిక అంతరాలు, కులాల దొంతరలు పెరిగి సోపాన క్రమశ్రేణి వ్యవస్థ ఏర్పడింది.

పట్టణ విప్లవం వల్ల జ్ఞానం అపారంగా పెరిగింది. రేఖాగణితం (Geometry) లెక్కలు, ఖగోళశాస్త్రం, వైద్యం, పరమార్థవిద్య (Theology) బాగా వృద్ధిపొందాయి. ఈజిప్టు శాస్త్ర విజ్ఞానం అంతకుముందుకంటే రాశిచక్రాన్ని(Sign) మరింత కచ్చితంగా సమీపించింది. నైలునదీలోయలోనే సౌర పంచాంగం (Solar Calender) రూపొందించబడింది. తర్వాతి కాంస్యయుగానికి చెందినవి మొహెంజదారో, హరప్పా పట్టణ నాగరికతలు. ఇక్కడా తొలి కాంస్యయుగ నాగరికతల లక్షణాలు, విజ్ఞానమే కనిపిస్తాయి.

మిగులు ఆహారోత్పత్తి, మేలైన పనిముట్లు, పురోహిత వర్గం పెరుగుదలతోపాటు మతపరమైన కర్మకాండలతంతు పెరిగి అవి భాగ వ్యవస్థీకృతం కావడాన్ని కూడా మనం గమనించవచ్చు.

### 2.3.4 మహామతాల ఆవిర్భావం

బౌద్ధిక వికాసానికి సంబంధించి కాంస్యయుగం మరింత చక్కని కౌశలం కనబరిచింది. యిందుకు సింధునాగరికత అద్వితీయమైన ఉదాహరణ. వేద, ఉపనిషత్‌లలో ప్రతిఫలించే సమున్నత బౌద్ధిక అభివృద్ధి గురించి మన అందరికీ తెలుసు. ఈ ఉద్గ్రంథాలలో దైనందిన జీవిత వ్యవహారాలే గాక జీవిత రహస్య శోధన, తదితర తాత్విక అంశాల గురించి కూడా గాఢంగా తర్కించడం కనిపిస్తుంది. వీటిలో మత సిద్ధాంతాల గురించి, ప్రజల జీవితం గురించీ చాలా వివరంగా వర్ణించడం కనిపిస్తుంది.

మత విశ్వాసాలు అనేకరూపాల్లో అభివృద్ధి చెందాయి. గౌతమబుద్ధుడు బోధనలు చేశాడు. క్రీ.పూ. 500 ప్రాంతాల్లో నిర్యాణం పొందేడు. దాదాపు ఈ కాలంలోనో లేదా ఓ శతాబ్ది ముందో చైనాలో లావోట్సె, కన్‌ఫ్యూసియస్ (Lao-tse Confucious) లు టావోయిజాన్ని, కన్ఫ్యూసియసిజాన్ని బోధించేరు. తూర్పు ఇరాన్‌లో మహాప్రవక్త జరాత్రుజ (ఇరాన్‌లో లోహయుగం ప్రవేశించే సమయంలోనే కొంచెం యించుమించుగా) జన్మించాడు. ఆ రకంగా కాంస్యయుగం పురోహిత సంప్రదాయాలకు భిన్నమైన సంప్రదాయాలు లోహయుగంలో ద్యోతకమవుతున్నాయి. లోహయుగం పారమార్థిక చింతనలో బలంగా వున్న ధోరణి యేమిటంటే వ్యక్తినీ సమాజంతో సర్దుబాటు చెయ్యడం. త్వరలోనే గ్రీస్‌లో, భారతదేశంలో తత్వశాస్త్రం కొత్త పుంతతొక్కింది. ప్రకృతి అంటే అనేక అంశాల కలయికగా భావించబడింది. యిది గ్రీస్‌లో, భారతదేశంలో అణుసిద్ధాంతాలుగా ముందుకు వచ్చాయి.

BRAOU

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. కాంస్య, ఇనుప యుగాలలోని ఆహారోత్పత్తిలో వచ్చిన ముఖ్యమైన మార్పులు యేమిటి?

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

2. యీ క్రింది వాక్యాల్లో యేది ఒప్పు ( ✓ ) యేది తప్పు (x)

   (i) నవీన శిలాయుగం నరుడు శాంతికాముకుడుగా కనిపిస్తాడు.

   (ii) నవీన శిలాయుగంలో జనాభా తగ్గిపోతూ వుంది.

   (iii) రాతి యుగంలో పట్టణ ఆవాసాలు వున్నాయి.

3. పట్టణ విప్లవం గురించి తెలిసింది అయిదు పంక్తులలో రాయండి.

......................................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

## 2.4 మానవుడు, ప్రకృతి : అనుగుణ్యత, ప్రతిచర్య

శీతోష్ణస్థితి, భౌగోళిక పరిస్థితులలోని వైవిధ్యాలను బట్టి వివిధ జాతుల సంస్కృతుల మధ్య గల వైవిధ్యాలను వివరించడానికి పూనుకుంటూ సాంకేతిక శాస్త్రాభివృద్ధి సింహావలోకనాన్ని, మానవుల పరికరాల తయారీ నైపుణ్యాన్ని, సంస్కృతి, విజ్ఞానశాస్త్రం మతం అనే రంగాలలో మానవాళి సాధించిన పురోగతిని మీరు యింతకు ముందు చూశారు. మానవులలోని అలాంటి వైవిధ్యాలను భౌగోళిక విభిన్నతల వల్ల సరిగా అర్థం చేసుకోలేం. కాంస్యయుగం లేదా కొత్తరాతియుగం ప్రభావం యే ఒక్క భౌగోళిక ప్రాంతానికి పరిమితం కాలేదు. అవి యావత్ యిరోపా, ఆసియా ఖండాలకి విస్తరించుకున్నాయి. ఆఖరికి పాతరాతి యుగం నాటి దీర్ఘ తమస్సు (Long darkness) కూడా సార్వజనీనమైందిగానే వుంది. అలాగే ఆ యుగం సాధించిన బహుళ కళాత్మక ఆధ్యాత్మిక విజయాలునూ.

### 2.4.1 సర్దుబాటు ధోరణులు

అయినా కూడా, పరికరాలు తయారుచేసే జీవిగా మానవుడు ప్రకృతికనుగుణ్యంగా యెలా మారేడు ప్రకృతిని యెలా వశపరచుకున్నాడనే అంశాలు పరిశీలించడం చాలా అవసరం. సుదూర ఆర్కిటిక్ ప్రాంతంలోని ఎస్కిమోలు వాళ్ల పరిసరాలతో యిమిడి పోయారు. అదేవిధంగా కజక్, కిర్గిజ్ గుర్రం మధ్య ఆసియాలోని గొర్రెల కాపర్లు ఆయా పరిసరాలకు అనుగుణంగానే మారారు.

అదేవిధంగా ఒకే పరిసరాల్లో వుండే ప్రజలు కూడా విభిన్న జీవన శైలులు వుండటం కూడా మనం చూస్తాం. ఉదాహరణకు రాజస్థాన్‌లో సంచార జాతుల లేదా ఇతర ప్రజలు స్థిర ఆవాసాలూ వుంటాయి. అంటే ప్రకృతిలోని యితర ప్రాణులకంటే మానవులు తమ పరిసరాలనుంచి సాపేక్షంగా విముక్తులయ్యేరని అర్థం. వాళ్ళు తమ ప్రాంతంలోని విభిన్న వనరులని వినియోగించుకోవడానికీ విభిన్న పద్ధతులు వున్నాయి. ఉదాహరణకు చోటా నాగపూర్ పీఠభూమి తీసుకోండి. వాళ్లు జీవనాధారం కోసం ఖనిజాల్ని వెలికి తీస్తారు. సాగు పద్ధతినవలంబిస్తారు. ఆ రకంగా అక్కడి ప్రకృతికి అనుగుణంగా మారేరు. అంటే ప్రకృతిలో ప్రతిచర్యలు జరిపినప్పటికీ, అలా చేసే పద్ధతులు సవాలక్షవున్నాయన్న మాట.

తానున్న పరిసరాలే మానవుడిపై కొన్ని నిర్బంధాలు విధించడం సహజమే. ఉదాహరణకు ఎస్కిమోలు తామున్న పరిసరాలను బట్టి వెచ్చని బట్టలు వేసుకుతీరాలి. సంతాల్ తెగవాళ్ళకు వొంటిమీద గుడ్డముక్క లేకున్నా బ్రతకగలరు. ఎస్కిమోలకు వ్యవసాయం చేయాలంటే వీలుపడదు. కాని బతకడానికి ఆహారం కోసం వేట సాగించాలి. అలాగే హోపి తెగవాళ్లకు వ్యవసాయం తెలుసు, కాని తమ ప్రాంతాల యెడారి పరిస్థితులకు తల ఒగ్గాలి. వారు తమ ఆహారంకోసం మొక్కజొన్న పండించుకోవడానికి వరద నీటిమీద ఆధారపడాలి.

జనం తమకు అనుకూలంగా పరిసరాల్ని మార్చుకోగలరు కూడా. పోడు వ్యవసాయం కోసం పొదలు, తుప్పలు తగలబెట్టాలి. దాన్ని నేలకు ఎరువుగా వాడుకోవడం నీటిని నిలవచెయ్యడానికి గట్లు వేయడం లాంటివి పరిసరాలను తమకు అనుకూలంగా మార్చడానికి యిదీ ఓ పద్ధతే. "ఆదిమ" సమాజాల్లో మనుషులకు తమ పరిసరాల గురించి మార్మికంగా మాత్రమే తెలుసునని చాలా సులువుగా అనుకునేవారు. సమకాలీన మానవశాస్త్రం అది సరికాదని రుజువు చేసింది. నేటి ఆధునిక సమాజంలో జీవించని తెగలు ప్రకృతి గురించిన నిశిత పరిశీలకులనీ పట్టణాల్లో పారిశ్రామిక యుగంలో జీవించే సామాన్య మనిషికంటే ఖాయంగా మెరుగైన వృక్షశాస్త్రజ్ఞుడనీ, జంతుశాస్త్రజ్ఞుడనీ తెలియజేసింది



BRAOU

### 2.4.2 తెగలు, వాటి సర్దుబాటు ధోరణులు

తెగలకు ఆధునిక నాగరికత సోకక ముందు వారికి యెక్కువ చలన శీలత అంటే ఎక్కడ వీలయితే అక్కడ **వెళ్ళడానికి**, సుదూర ప్రాంతాలు సంచరించ గలిగేవి. పంట పండించడం వల్ల నిస్సారమైన నేలలను తిరిగి సారవంతం **చేయడానికి** నవీన శిలాయుగ మానవునిలా సర్వదా నేల గురించి ఆ తెగలు జాగ్రత్త తీసుకునేవి. తెగల వాళ్లకు **సాగుకోసం** ఎంతో విశాల ప్రాంతం వున్నప్పటికి దాన్ని కొంతకాలం బీడుగా వదిలేసి, అపుడు తిరిగి పంట వేసేవాళ్లు. ఆరకంగా ఆ నేలకేసి మళ్లీవెళ్లేవాళ్లు. ఆ విధంగా అడవి మళ్లీ పెరిగేది. ఆరకంగా తమ లాభంకోసం ప్రకృతి సమతౌల్యాన్ని కాపాడుకునేవాళ్లు.



పటం. 6 వేటలో ఓ తెగ మనిషి

ఆరకంగా ఆదిమమానవుడు ప్రకృతితో, పరిసరాలతో సఖ్యత వుంచుకున్నాడన్నమాట. కొన్ని సందర్భాల్లో ప్రకృతిని లొంగదీసుకోవడం కూడా తెలుసుకున్నాడు. వ్యవసాయ కార్యక్రమాలని బట్టి యీ విషయం తెలుసుకోవచ్చు. ప్రకృతి వనరుల వినియోగంలో పొదుపుగా వుండేవాడుకూడా. ఉదాహరణకు ఆస్ట్రేలియా ఆదిమ తెగలు. వాళ్ళు "కంగారు" జంతువు మాంసం తిన్నాక, ఆ ఎముకల్ని పరికరాలుగా, గోళ్లని కంఠహారాలుగా, నరాల్ని బల్లెం నారులుగా, కొవ్వుని సౌందర్య పోషక పదార్థంగా, బొగ్గుతో రక్తాన్ని మిళితం చేసి దాన్ని రంగులుగా వాడుకునే వాళ్లు. మాంసాన్ని నిలవవుంచేందుకు కొన్ని వనమూలికలు పూయడం, తంపట పెట్టడం కూడా తెలుసుకున్నారు.

ఆదిమ తెగల వాళ్లవైద్య విధానం చూస్తే, ప్రకృతి ఆధారిత ఔషధాలెన్నో మనకి కనిపిస్తాయి. దేశీయ వైద్యవిధాన అధ్యయనాల్లో ఆదిమ తెగల వాళ్ల వైద్యంలోని అలౌకిక (Supernatural) అంశాలని గురించే నొక్కి చెప్పడం దురదృష్టకరం. నిజానికి, ప్రకృతి ఆధారిత ఔషధులతో నయం చెయ్యగల వ్యాధులనీ, చెయ్యలేని వనీ ఆదిమ తెగల వైద్యశాస్త్రం వేర్పాటుచేసి చూపించింది. ఏదో వేళ్ళమీద లెక్కపెట్టగల వ్యాధుల్నే అలౌకిక ఆవిష్కరణలతో కుదుర్చ చూస్తుంది. యింకోవిధంగా చెప్పుకోవాలంటే, పరిసరాల పరిమితుల్లోనే, మానవాళి తనకు సాధ్యమైన మేరకు, లాభం పొందాలని, నిరంతర ప్రయోగాల ద్వారా దాన్ని అందుకోవాలని, ప్రయత్నాలు జరుగుతూ వున్నట్లు మనకు తెలుస్తుంది.

తెగల వాళ్ళకు మొక్కల, పీచుల, దుంపల, రాళ్ళ, చేపల, జంతువుల గుణాల గురించి తెలుసు. వాళ్లకి గ్రహభ్రమణాల గురించీ తెలుసు, సముద్రం ఆటుపోట్ల గురించి, వాతావరణ స్థితిగతుల గురించి, రుతువుల గురించి, యింకా అల్లాంటి విషయాల గురించి అంతో యింతో తెలుసు. ఈ పరిజ్ఞానమే చాలవరకు రైతు సమాజాలకి సంక్రమించింది.

### 2.4.3 ఆహారం అలవాట్లు, నిషేధాలు

కొంతమంది జనం ఓ ఫలానాదే తింటారు, మరికొన్నింటిని తినరు. ఆహారం అలవాట్లు, నిషేధాలు అంటే యిదే. ప్రజల ఆహారం అలవాట్లని, నిషేధాలను అంటే ఫలానా వాళ్లు ఫలానా ఆహారాన్ని ఎందుకు భుజిస్తారు, అన్ని రకాల ఆహారాలను ఎందుకు భుజించరు అనేది తార్కికంగా వివరించడం సాధ్యంకాదు. మానవుడు సాంస్కృతిక జీవి. ఆహారం అలవాట్లు ప్రజలు నివశించే ప్రాంతాల మధ్య దూరాన్ని తెలియజేస్తాయి. ప్రాంతంలో వుండే జనాల మధ్య దూరాన్ని తెలియజేస్తాయి. భారతదేశ తీర ప్రాంతం బెంగాల్‌నుంచి కన్యాకుమారిదాకా, గుజరాత్‌దాకా విస్తరించుకుని వుంది. ఇక్కడ ప్రజలకు అనేకరకాల ఆహారం అలవాట్లు వున్నాయి. ఆహార నిషేధాలు వున్నాయి. మౌలికమైన సారూప్యతలు వున్నా యిలావుంది. బెంగాలీ "భద్ర్యాక్" (బ్రాహ్మలు) వాళ్లు చేపల్ని మహారుచిగా తింటారు. మరి అదే గుజరాత్‌లోని యిదే కులం వాళ్లు చేపని వంటింటి దరిదాపులకు రానివ్వరు. ముస్లిమ్‌లు ఆవుమాంసం తింటారు. మేక మాంసం తింటారు. అయితే పంది మాంసాన్ని తాకనుకూడా తాకరు. ఇక కొందరు హిందువులు ఆవుమాంసం తినరు. మేక మాంసం, కోడి మాంసం తింటారు. మరికొందరు శాఖాహారులు గుడ్లు తింటారుగాని దాన్ని పెట్టిన కోడిని తినరు. ఆహారం అలవాట్లలో నియమాలకు లేదా ప్రతినిషేధాలకు కారణాలువున్నాయి. ఉదాహరణకు ఆవుని తినకపోవడం. వ్యవసాయ సమాజంలో ఆవు, ఎద్దు చాలా ముఖ్య పాత్ర పోషించేయి. పందిమాంసం మీద ప్రతినిషేధం బహుశా ఆరోగ్య కారణాలవల్ల వచ్చి వుంటుంది. అప్పట్లో అరబ్‌లు పందిని తిన్నప్పుడల్లా జబ్బు పడడం వల్ల యిది వచ్చి వుంటుంది.

## 2.5 మానవుడు - ప్రకృతి : ఆధారపడడం, అదుపుచేసుకోవడం సామరస్యం

పాతరాతియుగం నుండి మానవుడు తన పరికరాల ద్వారా ప్రకృతితో తలపడుతూ వున్నాడు, దానికి అనుగుణంగా మారుతూనూ వున్నాడు. పాతరాతియుగం మనిషి లేదా కలహరి ఆదిమజాతి మనిషి గంటకర్ర కలుపుకొనే పనిముట్టు లేకపోతే శల్యం కత్తికొర్రులాంటి సాదాపనిముట్లనే వాడివుండచ్చు. అయితే యిలాంటి పనిముట్లతోనే పాతరాతియుగం మనిషి ఆహారంకోసం ఆవాసంకోసం, బట్టకోసం ప్రకృతితో తలపడేవాడు. నవీన శిలాయుగం నుంచీ మానవుడు వేటగాడిగా. ఆహారం సేకరించే వాడుగా గాక, మేలైన పరికరాలతో, మరింత జ్ఞానంతో తనకి తగినంత ఆహారం సమకూర్చుకునేందుకు ప్రకృతితో పోరాటం చేయవలసి వచ్చింది. కాని దానివల్ల మనిషికీ మనిషికీ మధ్య యెడం యెక్కువ కాజొచ్చింది. మనుషుల మధ్య తారతమ్యాలు పెరిగాయి. దక్షిణాఫ్రికాలో హటెన్‌టాట్ (Hottentos) తెగలవాళ్లు యిటీవలిదాకా ప్రమాదభరిత వేట ఆహారసేకరణ మీదనే బతికేరు. విడి వ్యక్తులుగా బతకగలిగే భోగం వాళ్లకిలేదు, యేమంటే మనిషి అదృష్టం అబ్బందం మనుగడతో గట్టిగా ముడివడి వుండేది. ఆ పరిస్థితుల్లో యే ఒక్కడు తను వేటాడినదాన్ని తనొక్కడే స్వాహాచేసి, పక్కవాళ్ళతో పంచుకోకుండా బతకలేడు. ఆ మానవుడి పరికరాలు పేరుకు పరికరాలు, అంచేత తదుపరివేట యెప్పుడు బుట్టలో పడుతుందో గుండెమీద చెయ్యివేసుకు చెప్పే స్థితిలేదు. అంచేత ఆ కూటమి కష్టనష్టాలని తోటివాళ్లతో పంచుకోవాల్సి వచ్చేది.

ఇవాల్టికి కూడా వ్యవసాయంద్వారా క్రమపద్ధతిగా ప్రకృతిని వాడుకోవడం మొదట తెలుసుకున్న నవీన శిలాయుగం మానవుడు మేథ మనకి సంక్రమింపచేసుకున్నాం. నవీనశిలాయుగం నాటినుంచి అవసరాల రీత్యా ప్రకృతికి అనుగుణంగా మారడానికీ, ప్రయత్నానికీ చూడ్డమే వ్యవసాయ అభివృద్ధి, పశుపోషణ, కంచునీ, ఇనుమునీ ఆవిష్కరించుకోవడం, స్వయం చలన (automated) యంత్రాలని, వాహనాలని కనిపెట్టడం లాంటివన్నీ కూడా ప్రకృతిని జయించడానికి చేసిన యిలాంటిక ప్రయత్నాలే. అంచేత ప్రకృతితో జరిగే ప్రతిచర్య రెండు రకాలుగా వుంది: (1) ప్రకృతికి సాదాగా

ఇమిడి పోవడం (2) ప్రకృతిని అదుపులోకి తెచ్చుకోవడం. ప్రకృతి శక్తి అపారం. ఈ దృష్ట్యా చూసినప్పుడు మానవులు తమ అవసరాలకోసం ప్రకృతిని పిండుకున్నదీ, శిక్షణ యిచ్చుకున్నదీ చాలా స్వల్పం. అయినా యీనాటి సమాజాలు చాలా దురాక్రమణ చేస్తున్నాయి. ప్రకృతిని వినియోగించుకోవడంతో వుండాల్సిన పరిమితుల్ని, అవరోధాల్ని యేమాత్రం గుర్తించడం లేదు.

కొత్తఎత్తులు అందుకోవాలన్న నిరంతర తాపత్రయం మానవ స్వభావంలోనే వుంది. అయితే ఈ క్రమంలో వాళ్లు తమ జ్ఞానాన్ని గురించి యోచనచెయ్యాలి. తమ పరికరాలని, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రకృతిలో సమసించేటట్టు చూసుకోవాలి. లొంగదీసుకోవాలనీ, చిత్తంవచ్చినట్టు ప్రకృతిని నాశనం చెయ్యడం అన్నివేళలా చెల్లవు. మన చుట్టూతా వున్న అడవులు, కొండలు తరిగిపోతున్నాయి, నీటి కాలుష్యం, వాయుకాలుష్యం పెరిగిపోతున్నాయి. ఇది చాలా విచారకరం. ప్రకృతి వనరుల్ని కంకణం కట్టుకుని మరీ ధ్వంసంచేసేటట్టు పరిశ్రమలూ, సాంకేతిక పద్ధతులూ పెరగడమూ అంతే విచారకరంగా వుంది. అలా అని శాస్త్ర సాంకేతిక విజ్ఞానం నుంచీ, ఆవిష్కరణల నుంచీ వెనకడుగు వెయ్యమని కాదు. అది నిరర్థకం. కాలంతో తూగనిదని మన సమస్యలకు పరిష్కారం కూడా ఆవిష్కరణల్లో, నూతన సాంకేతిక నైపుణ్య వినియోగంలో వుంటుంది. వేటగాళ్ల కర్కశ, దుర్భర జీవితాలని మరిచిపోవద్దు, ఆహార సేకరణ చేసుకునేవాళ్ల స్థితిని మరువవద్దు, వాళ్లు దుర్భర బాధతో, నానారకాల వ్యాధులతో నిస్సహాయంగా మరణించేరో మరచిపోవద్దు శాస్త్ర విజ్ఞాన అద్భుతాల వల్ల మానవుల ఆయుర్దాయం పెరిగింది. మరి శాస్త్రవిజ్ఞానం తమ జాతుల మనుగడని పొడిగించడం మరింత అద్భుతం కాదా.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

1. తెగమనిషి జీవితం గురించి మీకు తెలిసింది అయిదు పంక్తుల్లో రాయండి.

.........................................................................................................................

.........................................................................................................................

.........................................................................................................................

.........................................................................................................................

.........................................................................................................................

2. ప్రకృతితో మానవుడు యెలా తలబడుతున్నాడు? అయిదు పంక్తుల్లో రాయండి

.........................................................................................................................

.........................................................................................................................

.........................................................................................................................

.........................................................................................................................

.........................................................................................................................

## 2.6 ముగింపు

మానవులు స్వభావతః యోచనా శీలంగా, క్రియాత్మకంగా వుంటారు. వాళ్ల శారీరక పరిణామంవల్ల పరికరాల తయారీసామర్థ్యం, ప్రకృతితో అనుగుణంగా వుండే లేదా అవసరమైతే అదుపుచేసే సామర్థ్యం వచ్చేయి. పరికరాల తయారీ సామర్థ్యం కాలక్రమేణా వచ్చింది. పరిణామ క్రమంలో రాతిపనిముట్లు, ఆయుధాలు పోయి లోహాలవి వచ్చేయి. మొదట్లో కంచువీ, తర్వాత ఇనుమువీ. తదనుగుణంగా వచ్చిన ప్రతి యుగంలోనూ సంస్కృతి, కళ, సామాజిక వ్యవస్థీకరణ, మతవిశ్వాసాలు, ఆర్థిక వ్యవస్థలు పెరుగుతూ వచ్చేయి. కాంస్యయుగంలో వృత్తిపర గిల్డులు, పట్టణ ఆవాసాలు వచ్చేయి. ఇనుము యుగంలో సంక్లిష్ట సామాజిక రాజకీయ వ్యవస్థలు వచ్చేయి, శాస్త్ర విజ్ఞాన

BRAOU

పద్ధతులు వచ్చేయి. వైద్యం, ఖగోళశాస్త్రం గణితం వచ్చేయి. వీటివల్ల సమకాలీన చారిత్రక-నాగరికత పుట్టుకొచ్చింది. కాంస్యయుగంలో లిపి నెమ్మదిగా పెరుగుతూ వచ్చింది. ఇనుము యుగంలో పూర్తిగా వికసించింది.

సంస్కృతీ పార్శ్వాల పరిణామంతో భావాలు, విలువలు, సామాజిక వ్యవస్థలూ పెరిగాయి. ఇవాళ మన నాగరికతలోని సంక్షోభం యీ ఇమిడిక స్వభావానికి సంబంధించింది. ఈనాటి మన పారిశ్రామిక, అణు నాగరికతల ఆవిర్భావంతో ప్రకృతితో సమసించే సంబంధాలని మనం యింకా స్థాపించుకోవాల్సి వుంది.

## 2.7 ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Adoptation | : | పరిసరాలకు అనుగుణ్యంగా మనిషి మారే క్రమం |
| Primates | : | ఆదిమానవులు |
| Anachronistic | : | కాలానికి యేమాత్రం అనుగుణంగా లేని |
| Billet | : | కొయ్యగద |
| Culture | : | సమాజంసాగే కళలు, ఆలోచనా రీతులు, నియమాలు, పద్ధతులు, మొత్తం జీవిత విధానం |
| Environment | : | మనిషి పరిసరాలు, ఉదా. వాతావరణం, భవనాలు వృక్షసంతతి వగైరా |
| Evolutionary | : | శారీరక నిర్మాణంగాని, వ్యవస్థలు గాని ముందుకు మరింత హెచ్చు దశకు సాగే అనతి క్రమనీయ క్రమం. ఉదా. మానవులు వానరం నుంచి పరిణామం చెందడం. |
| Extraction | : | ప్రధానమైన దాన్నుంచి తొలగించడం. |
| Homo Sapiers | : | ఒక తరగతి వస్తువులకు / ఒకే స్వభావం వున్న జీవ వ్యవస్థకు లాటిన్ పదం. |
| Institutionalised | : | సామాజిక క్రమంలో, వ్యవస్థలో అంగం. భావం అయిన ధోరణులు, నియమాలు |
| Insular | : | పరిసరాల బయట విడిగా, సురక్షితంగా |
| Mutilate | : | ఒక భాగాన్ని తొలగించి, నష్టం కలిగించు |
| Monolithic | : | ఏకశిలా సంక్లిష్ట నిర్మాణం |
| Mystically | : | మానవుని అంతర్దర్శననీ, బోధకతనీ పరిశోధించు |
| Neolithic | : | నవీన శిలాయుగ సంస్కృతి, యెన్నో యుగాల నాడు మానవుడు వేటకి చెక్కడానికి కోసిన రాతి ముక్క పనిముట్లని వాడేడు. మెరుగైన రాతి పనిముట్లు. |
| Nirvana | : | ఇహలోక బంధనాల నుంచీ, పోరాటాల నుంచీ కడసాయి ఆధ్యాత్మిక విముక్తి పొందడం |
| Palaeolithic | : | పాతరాతి యుగం సంస్కృతి. కోసిన రాతిపనిముట్లు, వేటకి కోతకి. |
| Patrification | : | మళ్లీపోవడం, చెడిపోవడం |
| Taboo | : | సామాజిక నియమాలకు విరుద్ధంగా వున్నందువల్ల చెయ్యరానిది. |
| Technology | : | పారిశ్రామిక నైపుణ్యాల శాస్త్రం, సంక్లిష్టమైన పనిముట్లని వాడడం. |
| Zymurgy | : | సారాయి తయారీకి పులియబెట్టడం తాలూకు రసాయనశాస్త్రం |

BRAOU

## 2.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

1. ii) iii)

2. i) తప్పు ii) తప్పు iii) ఒప్పు iv) ఒప్పు

3. iv)

4. iv)

5. ii) iii)

అభ్యాసం 2

1. ఉపవిభాగం 2.3.2 చూడండి

2. i) ✓ ii) × iii) ×

3. ఉపవిభాగం 2.3.3 చూడండి.

అభ్యాసం 3

1. ఉపవిభాగం 2.3.5 చూసి జవాబు రాయండి.

2. విభాగం 2.5 చూడండి.

## 2.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. మానవుల పనిముట్లు తయారు చేసే సామర్థ్యం సంస్కృతి పరిణామానికి ఎలా దోహదం చేసిందో వివరించండి.
2. పట్టణ విప్లవంపై ఒక వ్యాసం రాయండి.
3. ప్రకృతిలో మానవుల సర్దుబాటు ధోరణులపై ఒక వ్యాసం రాయండి

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. కంచు యుగంలోని ప్రధాన పరిణామాలను పరిశీలించండి.
2. ప్రకృతిలో మానవులు ఎలా మసలుకుంటున్నారో వివరించండి.
3. కొత్త రాతి యుగంలోని మానవుల పనిముట్లు తయారి ప్రయత్నాలను చర్చించండి.

BRAOU

# భాగం - 3 : ఆలోచనా జీవిగా మానవుడు

విషయక్రమం


3.0 లక్ష్యాలు

3.1 పరిచయం

3.2 ఆలోచనా సామర్థ్యం

3.2.1 ఆలోచన, సంస్కృతి

3.2.2 భాష, సంస్కృతి

3.3 సంస్కృతి, జీవశాస్త్రం

3.4 నిరంతర జ్ఞానాన్వేషణ

3.4.1 జాతుల ప్రత్యేక లక్షణాలు

3.4.2 సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్రానికీ, విలువలకీ వున్న సామాజిక లక్షణాలు

3.4.3 'రెండు సంస్కృతు''ల అభివృద్ధి

3.4.4 శాస్త్ర విజ్ఞానం మానవత్వం సుసంఘటితం కావడం : యోగ

3.4.5 సత్యం యెలాంటిది : విజ్ఞాన శాస్త్రం, మతం

3.5 లౌకిక జ్ఞానం

3.5.1 జ్ఞానం : మార్మికరూపం

3.5.2 విజ్ఞానశాస్త్రం, మతం వేరుపడం

3.6 జ్ఞాన విభజన

3.6.1 వాస్తవ, ఇంద్రియగ్రాహ్య వస్తువులనే గుర్తించే తత్త్వం

3.6.2 వస్తువు, విషయం : సంబంధ చక్రం

3.7 జ్ఞాన సమగ్రత

3.8 ముగింపు

3.9 ముఖ్య పదాలు

3.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

3.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 3.0 లక్ష్యాలు

ప్రాకృతిక, సామాజిక శాస్త్రాల అధ్యయన విషయం మానవులు అని మీరు యీ ముందటి భాగంలో తెలుసుకున్నారు. మానవులు ఆ శాస్త్రాల అధ్యయన విషయం మాత్రమే కాదు, అన్ని జీవరాశుల్లోనూ మానవులే పరికరాలను తమ అవసరాలకనుగుణంగా చేసుకుని వాడుకునేవాళ్లు కూడా. అయితే ఇది ఎలా జరిగింది? మానవుల ఆలోచనా సామర్థ్యం పరిణామం చెందడంవల్ల, అదే సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ, సమాజరంగాలలో మన అభివృద్ధికంతటికీ మూలం. ఈ భాగంలో ఆలోచనా సామర్థ్య పరిణామం గురించి తెలుసుకుంటాం.



BRAOU

ఈ భాగం చదివిన తర్వాత :

- సంస్కృతీ జీవ శాస్త్రాల సంబంధం గురించి తెలుసుకుంటారు.
- మానవుల జ్ఞానాన్వేషణ, ఆవిష్కరణలు సంస్కృతీ వికాసానికి దోహదంచేసిన తీరు విశ్లేషిస్తారు.
- ఇంద్రజాలం, మతపర రూపాల నుంచి శాస్త్రీయ, లౌకిక రూపాలకు జ్ఞానం అభివృద్ధి చెందడం చూస్తారు.
- సమాజాభివృద్ధికి మానవులు జ్ఞానాన్ని యెలా సమగ్రపరచుకున్నారో వివరిస్తారు.

## 3.1 పరిచయం

పరిణామ క్రమం మానవులకు అనేక అద్వితీయ సామర్థ్యాలు కల్పించింది. మానవులకు మాత్రమే ప్రతీకల్ని వాడడం, ఆలోచించడం, నవ్వడం, జీవన్మరణ రహస్యాల శోధనలాంటి సామర్థ్యాలు వున్నాయి. ఇలాంటి సామర్థ్యాలు యితర జంతుజాలంలో లేవు. మానవులలో యీ సామర్థ్యాలు యెలా పెరిగాయో మానవశాస్త్రజ్ఞులు పరిశోధిస్తున్నారు. మానవుల పెద్ద పుర్రె (మెదడు) సామర్థ్యం (యిప్పటి సగటు 14500 సిసి 500 సిసి నుంచి) మెల్లిగా పదిహేను నుంచి ఖరవై వేల సంవత్సరాలలో పెరిగింది. తులనాత్మకంగా చూస్తే భాష వినియోగం యింకా వేగంగా పెరిగింది. అయితే మెదడు పరిమాణం పెరుగుదల ప్రభావం దీనిమీద వుంది.

ఆలోచనా సామర్థ్యం "స్థితిసూచక కేంద్ర" (Critical evolution) పరిణామ సిద్ధాంతం, అలాగే స్థిరమైన నిరంతర పరిణామం అన్న సిద్ధాంతం వున్నాయి. వీటిగురించి యీ భాగంలో మీరు అధ్యయనం చేస్తారు. ఈ సిద్ధాంతాలు మానవుల శారీరక, సాంస్కృతిక ప్రతిభల మధ్య వున్న సంబంధాన్ని రుజువుచేస్తాయి.

జ్ఞానానికి వున్న సామాజిక స్వభావం యెలాంటిదీ అన్న విషయం యీ భాగంలో మీకు తెలుస్తుంది. సృజనాత్మకత దిశలనీ, రూపాలనీ జనాభివృద్ధినీ శైశవ సామాజీకరణ సామాజిక వ్యవస్థలు రూపొందిస్తాయి. జ్ఞానవిభాగాల వేర్పాటు వాటిసమగ్రీకరణ సూత్రాల పునాది ఆధారం సిద్ధాంతాలు, భావనలలోనేగాక, వాటి సామాజిక ఉపయోగాలలోనూ వుంటుంది. మంత్రాలు మహిమలు, మతం, విజ్ఞాన శాస్త్రం సమాజంలో చారిత్రక పరిణామాలగుండా సామాజిక శక్తుల మధ్య జరిగిన ప్రతిచర్యల ఫలితంగా అభివృద్ధి చెందినవే.

ప్రాకృతిక, సామాజిక శాస్త్రాలమధ్య విభజనలు ప్రత్యేకపద్ధతుల ఊహలమీద, ఆ రెండు జ్ఞానశాఖల వస్తువుమీద ఆధారపడి వున్నదనేది ఈ భాగం తెలియచేస్తుంది. అయితే యీ విభజన సర్వదా సమర్థనీయంకాదు. యిది "రెండు సంస్కృతు"ల వ్యక్తీకరణకి తావిచ్చింది. ఒకటి ప్రాకృతిక శాస్త్రాలది, రెండవది కళాసాహిత్య అలంకారిక శాస్త్రాలది. ఈ వ్యక్తీకరణ వల్ల మనకు సమగ్రమైన అసలు జ్ఞానాన్ని అందకుండా చేస్తుంది.

జ్ఞాన సమగ్రతను అన్వేషించే భారత సంప్రదాయం గురించి యీ భాగం తెలియజేస్తుంది. యోగ (ఏకత) సత్యం, శివం, సుందరం అనే సూత్రాల ద్వారా యీ సమగ్రతకోసం ప్రయత్నం జరిగింది. ఈ సంప్రదాయం ప్రాకృతిక శాస్త్రానికీ సామాజిక శాస్త్రాలకీ, యితర జ్ఞాన రూపాలకీ మధ్య ఒక సృజనాత్మక సంయోజన దిశని మనకి అందించే తీరునీ యీ భాగం తెలియచేస్తుంది.

## 3.2 ఆలోచనా సామర్థ్యం

మానవుని మెదడు పెద్ద పరిమాణంలో (అంటే యితర ప్రాణుల్లాకాక మానవుని శరీరంతో పోలిస్తే) వుండడంవల్ల, మానవ అమూర్త భావనలకు అవకాశం కలిగించింది. అంటే సంఘటనలను, అనుభవాలను అర్థవంతమైన అభివర్ణాలుగా లేదా భాషాపర ప్రతీకలుగా మేళవించి, కార్యకలాపాలని, సంఘటనలను వివరించేందుకు యివి ఉపయోగిస్తాయి. దీనివల్ల మనుషులకు మానసిక అమూర్త భావనలకు అవకాశం వచ్చింది. దీనివల్ల ప్రాకృతిక పరిస్థితులమీద ఆధారపడటం తగ్గింది, ఆ పరిస్థితుల్ని సవరించుకునే శక్తి వచ్చింది. మానవులు ప్రకృతం గురించే కాక భూత, భవిష్యత్‌ల గురించీ

ఆలోచించగలుగుతున్నారు. తమ ఆలోచనా శక్తిని తమ జీవన పరిస్థితుల, యదార్థాల గురించి ఆలోచించేందుకు, ముందుకు చూసేందుకు, అధిగమించేందుకు ఉపయోగించగలుగుతున్నారు. వేటద్వారానో, సేకరణ ద్వారానో మాత్రమేగాక ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోగలుగుతున్నారు. ఇతరులకు అర్థబోధ కలిగేటట్టు చెప్పగలుగుతున్నారు. తమ సాంఘికతనీ, సాంస్కృతిక సామర్థ్యాన్నీ విస్తృతపరచుకున్నారు.




భాష ప్రయోజనం సంకేతాలని అర్థాలతో జతచెయ్యడంలో వుంటుంది. సంకేతాల ద్వారా అర్థాలతో వ్యవహరించడం ఆలోచననీ సంస్కృతినీ పెంపొందిస్తుంది. మానవులు వాస్తవం నుంచి అమూర్త భావం సంపాదించడమూ, భావన చెయ్యడమూ సంపాదించాకనే భాష రూపు తీసుకుని వుంటుందని మానవశాస్త్రజ్ఞులు అనుకుంటున్నారు.




BRAOU

### 3.2.1 ఆలోచన, సంస్కృతి

మానవులకున్న మరో విశిష్ట అంశం సంస్కృతి. ఇది మనుషుల అమూర్త భావన సామర్థ్యం నుంచీ, భావన చేసే సామర్థ్యం (Conceptualise) నుంచీ వచ్చింది. ఇది మెల్లగా ఆవిర్భవించింది. మానవుల శారీరక పరిణామంతోబాటు వచ్చింది. గత యిరవై వేల యేళ్లల్లో శారీరకమైన పరిణామం కాకుండా సాంస్కృతిక పరిణామం సమాజ పరివర్తన విధానాన్ని నడిపించింది. భాష వినియోగం సంశ్లిష్ట సాంస్కృతిక వ్యక్తీకరణలకు అవకాశం కలిగించింది. వ్యవస్థీకృత రూపాల్ని పొందింది. అయితే భాషా వినియోగసామర్థ్యం అందకముందే సంస్కృతి వుండింది.

భాషాపూర్వ ప్రతీకలు భావనాత్మక క్రమానికి నాందీపలికాయి. సంఘటనల, అనుభవాల ప్రతిపాదన ప్రతీకల ద్వారా లేకపోతే బొమ్మల ద్వారా వచ్చి, అక్కడి నుంచి మాటల ద్వారా, అర్థాల ద్వారా రావడానికి అది పరివర్తన. ఆదిమ మానవులు గుహల్లో గీసిన తొలి చిత్రాలు వాళ్ల ఆర్థిక సామాజిక చరిత్రను వెలుగులోకి తెస్తాయి. ఈ చిత్రాలు

ఆకాలంనాటి మానవుల సాంస్కృతిక ధోరణుల్ని తెలియజేస్తాయి. ఈ చిత్రాల నుంచి భాషా సంకేతాలు వచ్చేయి. దాంతో మానవుల మధ్య నిలకడ అయిన సమాచార వినిమయం రాగలిగింది. అక్కడినుంచి సామాజిక, సాంస్కృతిక భాగస్వామ్యం ముమ్మరం అయింది. ఇక్కడ కూడా కాల పరిమితుల్లో ప్రాంతీయ విభిన్నతలు భాషా సంకేతాల పరిణామంలో గోచరమవుతాయి. 9వ పటం దీన్ని తెలియజేస్తుంది. యిక్కడ క్రీ.శ. 1000 దాకా మెక్సికో చిత్ర ప్రతిఫలనాలు కనిపిస్తాయి. భారతదేశంలో యెప్పుడో క్రీ.పూ. 3500 నాడే లిపి అభివృద్ధి చెందింది.



పటం 9. పైన మొహెంజోదారో లిపి (3500-2000 క్రీ.పూ.)
మధ్యలో మెక్సికో చిత్రాల రూపం లిపి (క్రీ.శ.1000)
కింద నందనాగరిలిపి (విజయనగర్ క్రీ.శ. 1543)

### 3.2.2 భాష, సంస్కృతి

భాషాసంకేతాల వినియోగంవల్ల సంఘటనలని, అనుభవాలని ప్రతిబింబించడానికి ఇతరులతో వ్యవహరించడానికి మరింత స్థిరమైన సాధనం త్వరలోనే వచ్చింది. దీనివల్ల సామాజిక వ్యవస్థలు, సాంస్కృతిక సంప్రదాయాలు, సాంఘిక నిర్మాణాలు వచ్చేయి. ఇవన్నీ మానవచైతన్యాన్ని నిశితం చేశాయి. ఇది మానవుల్ని ఇతర జంతుజాలం నుంచి వేరుచేసింది. ఇది శారీరక, సాంస్కృతిక పరిణామంవల్లనే సాధ్యపడింది.

భాషా సంకేతాల వాడకంతో మనుషులు భౌతికంగా, పరికరాల మీద ఆధారపడ్డం నుంచి విముక్తులయ్యారు. ప్రాకృతిక, సామాజిక దృగ్విషయాలని వస్తుగతంగా, విమర్శనాత్మకంగా అంచనా కట్టడం వీలుపడింది. ఈ సామర్థ్యం మనుషుల సాంస్కృతిక ప్రతిభలో మౌలిక భాగం అయింది.

## 3.3 సంస్కృతి, జీవశాస్త్రం

మానవుల సాంస్కృతిక, జీవపర పరిణామాల మధ్య యే సంబంధమన్నా వుందా? ఈ సంబంధం గురించి మానవశాస్త్రజ్ఞులు, చరిత్రకారులు అధ్యయనం చేశారు. సాంస్కృతిక పరిణామం గురించి వాళ్లు అనేక సిద్ధాంతాలు ప్రతిపాదించేరు.

సమాచారం అందించుకోవడం, నేర్చుకోవడం, బోధించడం, ప్రత్యేక అనుభవాలనుంచి అనుభూతులనుంచి సామాన్యీకరించడం లాంటి మానవ సాంస్కృతిక సామర్థ్యాలు పరిణామ చరిత్రలో ఒక "మలుపు" బిందువు దగ్గర హఠాత్తుగా సంభవించాయని ఆల్ఫ్రెడ్ క్రోయిబర్ అనే అమెరికన్ మానవశాస్త్రజ్ఞుడు (Anthropologist) అభిప్రాయపడి. ఆలోచించడంలో సంకేతపరం కావించడంలో, సమాచార వినిమయంలో మానవ సామర్థ్యానికి సంబంధించి యావత్ లేదా ఏమీలేని పరిమాణాత్మక లంఘన (Quantum-leap) అది బహుశా కపాల (మెదడు) నిర్మాణంలో మార్పులవల్ల అది జరిగి వుంటుంది. దానివల్ల ఆదిమానవుని సంతతి ఒక విభాగంలో మానవులు రూపొంది వుండాలి. జీవశాస్త్రపర పదబంధాల్లో చెప్పాలంటే అది ఒక చిన్న పరిణామాత్మక మార్పే. కాని దానివల్ల ఆలోచనా సామర్థ్యానికి సంబంధించీ, సంస్కృతి రూపొందడానికి సంబంధించీ గుణాత్మకమైన విభేదం వచ్చింది.

సాంస్కృతి పరిణామం గురించి ప్రతిపాదించిన రెండు సిద్ధాంతాలని యిక్కడ క్లుప్తంగా చర్చిద్దాం.

1) స్థితి సూచక సిద్ధాంతం (Critical Point theory)

స్థితిసూచక సిద్ధాంతం గురించి తెలుసుకోవడం ముఖ్యం. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించడానికి ఒక కారణం వుంది. మానవుల ఆలోచనా సామర్థ్యానికీ, మానవుల అతిసమీప బంధువులైన - వానరాల సామర్థ్యానికీ మధ్య చాలా పెద్ద అంతరం వుంది. మానవులు మాట్లాడగలరు, సంకేతపరం చెయ్యగలరు, పనిముట్లు రూపొందించగలరు. మరేయితర ఆదిమానవులు (Primates) కూడా యీ పన్లుచెయ్యలేవు. చింపాంజీలు చాలా రకాల పరికరాలని వాడడం నేర్చుకోగలవు. భావసూచకంగా అవయవ కదలికలు చెయ్యగలవు. కాని మాట్లాడ్డం మాత్రం చచ్చినా వాటికి రాదు. అదీగాక భాషా వినియోగసామర్థ్యం సంకేతపరం చెయ్యడం, గ్రహించడం అనేవి అద్వితీయ సామర్థ్యాలు.

ఈ పరిణామదశలు : సాదాప్రతిచర్య కార్యకలాపం, కల్పిత ప్రతిస్పందన, సంకేతాల వాడుక, సంక్లిష్ట స్వభావ ప్రవర్తన, చివరిగా సంకేతాత్మక ఆలోచన వినియోగం. ఈ సిద్ధాంతాన్ని అనుసరించే మానవ శాస్త్రజ్ఞులు వీటిని ప్రత్యేక లంఘటనలుగా పరిగణిస్తారు. ఒక నిరంతర క్రమం అని భావించరు. ఆఖరిగా, మానవులు ఒక జాతిగా ఏకతవున్న తరగతి అని భావించడంవల్ల మానవుల మానసిక ఏకత వున్నట్టే భావించడం తార్కికమే. ఆలోచనా ధోరణుల్లో మౌలిక భేదాలు లేవు, భిన్న మానవ జాతుల బృందాలలో మానసిక సామర్థ్యాలకు సంబంధించీ భేదాలు లేవు. ఇది మానవుల సంస్కృతీ పరివర్తనలో ఉమ్మడిగా, ఏకతగా వుండడం వల్లనే సాధ్యం.

## 2) పరిణామ సిద్ధాంతం (Evolutionary theory)

కొంతమంది మానవ శాస్త్రజ్ఞులు యీ స్థితి సూచక సిద్ధాంతంతో విభేదిస్తారు. మానవుల మృతజీవ పరిశీలన శాస్త్ర అధ్యయనాల ఆధారంగా సేకరించిన సాక్ష్యాల్నిబట్టి తమ అభిప్రాయాల్ని వివరిస్తారు. పరిణామ క్రమంలో ఒక స్థితిసూచక కేంద్రం దగ్గర "కపాల" లేదా "మెదడు" లంఘనవల్ల యిలా జరిగిందని ఒప్పుకోరు. మానవవానర (Australopithecine) శిలాజాల అధ్యయనాన్నిబట్టి వాటి స్వరూప లక్షణాలు బాగా పురోగమించినట్లు, కొన్నింటిలో వెనకబడి ఉన్నట్లూ తెలుస్తోంది. అవి ద్విపాత్తులవడం (bipedal) వల్ల మానవులకి దగ్గరగా వున్నాయి. కాని వాటికి ప్రాథమిక సంస్కృతివుంది. పరికర తయారీ సామర్థ్యం వుంది. వేటవల్ల జీవనం సాగించడం వుంది.

మానవ వానరాలు (australopethecine) అనేవి నశించిన ఆదిమానవుడు (Primate) కుటుంబానికి చెందినవి. అవి రమారమి ఏడులక్షల యాభైవేల యేళ్లనాడు ఆఫ్రికాలో నివసించాయి. ఈ ప్రాథమిక సంస్కృతి వుంది. ఆధునిక మానవుడి మెదడు పరిమాణంలో మూడోవంతు పరిమాణం వున్న మెదడు వుంది. మెదడు సామర్థ్యం. అలా తక్కువ స్థాయిలో వున్నప్పుడే ఆలోచనా సామర్థ్యం సాంస్కృతిక కార్యకలాపం కలిసివున్నాయంటే సంస్కృతి హఠాత్ ఆవిర్భావ సిద్ధాంత పరికల్పనను మార్చివేస్తుంది. హఠాత్ ఆవిర్భావం బదులు మానవులు శారీరక పరిణామం ద్వారా, అనువర్తన ద్వారా అధికాధిక మానసిక, సాంస్కృతిక పరిణామానికి క్రమేపీ చేరుకున్నారనే అవకాశం వున్నట్లు యీ ప్రతిపాదన తెలియజేస్తుంది.

BRAOU



పటం 10 మానవ పరిణామం - ఆదిమదశనుంచి ఆధునిక దశదాకా

దీన్నిబట్టి పరిణామానికి సంబంధించిన జీవపర, సాంస్కృతిక కొలతలు ప్రతిచర్యలతో, పరస్పర పరివర్తనాయుతంగా వున్నాయని అనుకోవచ్చు. ఓపక్క కపాల (Cranial) శక్తి పెరగడంతో సంస్కృతి, మానసికసామర్థ్యాల కోణాన్ని, సంక్లిష్టతను పెంచాయి. అంతేకాదు, అటుపక్క సామాజికంగా ప్రోదితమైన సాంస్కృతిక వాతావరణంలో జీవించే సామర్థ్యం మానవుల కపాల పరిణామాన్ని త్వరితం చేసింది. ఇది ఒక బిందువుదాకా స్వయం చోదితంగానే జరిగింది. అప్పటికి జీవపర పరిణామం స్థిరపడింది. మానవుల జీవపరపరిణామంలో స్థిరత్వస్థాయి చేరకముందే సాంస్కృతిక పరిణామం బాగా దారిలో వుంది. ఈ అంశానికి మానవ స్వభావంలో గణనీయమైన అంతరార్థం వుంది.

మానవులు- సంస్కృతిని పెంపొందించేవాళ్లే కాదు, జీవశాస్త్ర అర్థంలో వాళ్లు దాన్నుంచి వచ్చినవాళ్లే. అయితే యిలా వచ్చిన వాళ్లు పరిణామ క్రమంలో నిష్క్రియాపర ప్రేక్షకులుగా వుండరు. యీ క్రమంలో మానవులు క్రియాశీలంగా పాల్గొంటారు. మానవుల సృజనాత్మక ప్రక్రియలకీ, నూతన కల్పనలకీ ఆలోచనా శక్తి మహత్తరంగా దోహదం చేసింది.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1. ఆలోచించడం, నేర్చుకోవడం అనే సామర్థ్యాల ఆవిర్భావం గురించిన పరిణామాత్మక సిద్ధాంతం చెప్పేవి (ఈ కిందివాటిలో ఒప్పు యేదో సరిచూడండి)
   (i) ఆ సామర్థ్యం మెల్లిగా దశలవారీగా వచ్చింది.
   (ii) ప్రకృతి వస్తువుల నుంచి మనుషులు నేర్చుకున్నారు.
   (iii) ఈ సామర్థ్యం హఠాత్తుగా ఒక స్థితి సూచక కేంద్రం దగ్గర వచ్చింది.
   (iv) ఈ సామర్థ్యం వంశపారంపర్యంగా వచ్చింది.
2. మానవాళిలో ఆలోచనా సామర్థ్య పరిణామం విశదంచేసే అంశం (సరైనదాన్ని సూచించండి)
   (i) నూతన పరిసరాలని బట్టి ఈ సామర్థ్యం వచ్చింది.

(ii) సామాజిక ప్రతిచర్యల ద్వారా ఈ సామర్థ్యం వచ్చింది.

(iii) జీవశాస్త్రపరమైన, సామాజిక కలయికల పరస్పర పరిణామం వల్ల ఈ సామర్థ్యం వచ్చింది.

(iv) దేవుని వరంవల్ల వచ్చింది.

## 3.4 నిరంతర జ్ఞానాన్వేషణ

మానవులకీ జంతువులకీ సామ్యాలు వున్నాయి. ఈ విషయాన్ని కాన్రాడ్ లారెంజ్, బి.ఎఫ్. స్కిన్నర్‌లాంటి మనస్తత్వ శాస్త్రవేత్తలు గుర్తించారు. జంతువులకీ మనుషులకీ మధ్య ఎన్ని సాదృశ్యాలు వున్నా, మానవులకు సాటిలేదు. ఈ విశిష్టత మానవుల జ్ఞానాన్వేషణలో వుంది, వాళ్లు విజయం సాధించడంలో వుంది. చరిత్ర పూర్వదశనుంచీ మానవాళి చేసిన ఆవిష్కరణలూ, కనిపెట్టిన కొత్త అంశాలూ దీనికి దాఖలాగా నిలుస్తాయి.

### 3.4.1 జాతుల (Species) ప్రత్యేక లక్షణాలు

కపాలశక్తివల్ల, నడవడిక చలనశీలతవల్ల మానవులకు ఆలోచనా సామర్థ్యం కలిగింది. దీనికితోడు మానవులు సామాజికీకరణం కావడంలో దీర్ఘశైశవంగడపాల్సివచ్చింది. ఇదే ఈ మానవజాతి ప్రత్యేక లక్షణం.

మానవుల్ని శారీరక, పరిసర ఆధారితాన్నుంచి మెదడు విముక్తి చేసిది. మెదడు శక్తివల్ల పనిముట్లని తయారు చేసుకోగలిగారు, దానివల్ల పనిభారం తగ్గింది. అది వాక్‌శక్తినీ యిచ్చింది, భాషనీ, జ్ఞాపకశక్తినీ యిచ్చింది.

మానవుని మేధాశక్తి బాల్యం నుంచీ సామాజికంగా సాంస్కృతికంగా మలుచుకుంటూ సాగుతుంది. మానవులకు స్వభావ చలనశీలతనీ, ఆలోచనా రీతినీ సాంస్కృతిక ప్రతిస్పందనలనీ మేధాశక్తి కలిగిస్తుంది. సామాజికీకరణ ద్వారా కుటుంబంలో శిక్షణా క్రమాల ద్వారా దీన్ని అందుకుంటారు. పిల్లల్లో జ్ఞానమూ, నేర్చుకోవడమూ కలిసేసాగుతాయి. వాళ్లు పెరుగుతూనే వాళ్ల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, భౌతిక పరిసరాల అనుభవాలని ఆకళింపుచేసుకొంటూ వుంటారు. మానవ సాంస్కృతిక రీతుల్లో బహువిధ రూపాలున్నాయి. వీటినిబట్టి మానవ చలన శీల స్వభావం ఎలా ఎంపిక చేసుకుంటూ వుంటుందో, అయినా కొత్తకొత్త అనువర్తలను సాధ్యం చేస్తుందో తెలుస్తుంది. భాషారూపాల రకాలు, మాండలికాలు, విశ్వాసాల సమాహారం, జీవనరీతులు, సామాజిక వ్యవస్థలు లాంటివన్నీ మానవ చలనశీల స్వభావ అభివ్యక్తీకరణలే.

ఓ మనిషి వ్యక్తిత్వానికి బాల్యంలో జరిగే సామాజీకరణ సమాజంలో, మౌలిక వ్యవస్థలతో సమ్మిళితం చేస్తుంది. ప్రతీకల భాషారూపాలు, వ్యక్తికీ సమాజానికీ మధ్య ప్రతిచర్య సంస్కృతికీ, సామాజిక వ్యవస్థకీ దృఢమైన పునాదిని కలిగిస్తాయి.

అయితే యీ సంబంధం కదలిక లేకుండా అలానే వుండదు. సామాజికీకరణం ద్వారా మనుషులు సమాజం విలువల్ని, సూత్రాల్ని యిముడ్చుకుంటారు. ఆ సమాజం భాషనీ, సంజ్ఞాత, అనుభూతి ప్రతిస్పందనల సామర్థ్యాన్నీ నేర్చుకుంటారు. ఎంతయినా యీ సామాజికీకరణం అనేది ఎన్నటికీ సంపూర్తికాదు. మానవుల నమ్రతవల్ల వాళ్లు కొత్తకల్పనలు చేస్తూవుంటారు. అప్పటికప్పుడు కల్పిస్తూ వుంటారు. సృజనాత్మక సేవలు అందిస్తూ వుంటారు. ఈ సామర్థ్యమే శాస్త్రసాంకేతిక విజ్ఞాన సముపార్జనకి దోహదం చేసింది. తద్వారా నాగరికతకూ, అభివృద్ధివైపు నడిపించడం జరిగింది.

### 3.4.2 సృజనాత్మకత, విజ్ఞాన శాస్త్రానికీ విలువలకీ వున్న సామాజిక లక్షణాలు.

నిరంతర జ్ఞానాన్వేషణ మానవుల సృజనాత్మక ప్రేరణతోనూ, శక్తితోనూ గాఢమైన సంబంధం కలిగి వుంది. సంఘటనలనీ, అనుభవాలనీ (సంజ్ఞల ద్వారా దేశకాలాలగుండా) సంధించగలిగేసామర్థ్యంవల్ల మానవులకు కార్యకారణ సంబంధాన్ని లోతుగా చూడగలగడం వచ్చింది.

ఇదే శాస్త్రీయ తర్కానికి నాందీ. భూత భవిష్యత్‌లలోకి చొచ్చుకుపోగల నేర్పు, అనుభూతి ప్రేరణలను



BRAOU

దూరంగా వుంచగలగడం, స్మృతికి తెచ్చుకోవడం అనే నేర్పు నైతికత ఆవిర్భావానికి నాందిపలికింది.

ఓరకంగా చూస్తే శాస్త్ర విజ్ఞానం, నైతికత ఏకకాలంలోనే ఆవిర్భవించాయి. మానవుల జ్ఞాన తృష్ణ పెరిగేకొద్దీ యిలా జరిగింది. భాషాపర, సంఖ్యాపర మాధ్యమం ద్వారా మానవులు సంపాదించుకున్న తార్కిక హేతుబద్ధతా శక్తి, చరిత్ర, సమాజం, సంస్కృతి అనేవాటి గురించిన నిశిత చైతన్యం ఏకకాలంలో సంభవించాయి. ఈ చైతన్యంవల్ల సామాజిక వ్యవస్థలు రూపుతీసుకున్నాయి. అది శాస్త్రీయ విజ్ఞానాన్ని గాఢంగా ప్రభావితం చేసింది.

మానవులు జ్ఞానాన్వేషణ వల్ల ఏకకాలమందే విజ్ఞాన శాస్త్రాన్ని, విలువలనీ ఆవిష్కరించారు. శాస్త్రవిజ్ఞానంవల్ల కారణత్వ స్థాపన వచ్చింది. ప్రకృతి సంఘటల్ని వివరించడం, నియంత్రించడం వచ్చాయి. ఈ విలువల వల్ల తోటి మానవులతో తమ సంబంధాలని క్రమబద్ధీకరించడం వచ్చింది. భాషద్వారా శాస్త్రీయ, సాంస్కృతిక సంభాషణ వచ్చింది అది ఒక సాంఘిక వారసత్వం (heritage). ఆ రకంగా విజ్ఞాన శాస్త్రానికీ, విలువలకూ ఒక సాంఘిక లక్షణం ఏర్పడింది.

ఎన్నో మహత్తర అవిష్కరణలకీ, శాస్త్రీయ విజయాలకీ జ్ఞానాన్వేషణ నడిపించింది. రాతియుగం పరికరాల నుంచి మానవాళి సాధించిన సాంకేతిక విజ్ఞాన పురోగతి యిందుకు దాఖలా. మానవుల తార్కిక హేతుబద్ధతవల్ల, తార్కిక సామర్థ్యంవల్ల, శాస్త్రీయ ప్రయోగ పద్ధతుల వల్ల యిదంతా సాధ్యపడింది. ఈ పురోగతిలో జ్ఞానాభివృద్ధి ప్రమాణం పరిధి పెరిగాయి. అవి యెన్ని రెట్లో పెరిగాయి. శాస్త్రీయ జ్ఞానం ప్రతి పది సంవత్సరాలకు రెండింతలు అవుతుందని, యిప్పుడా వ్యవధి యింకా తగ్గిపోతోందనీ ఒక అంచనా.

### 3.4.3 "రెండు సంస్కృతుల" అభివృద్ధి

శాస్త్రవిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందింది కదా. దానితో సమాజానికీ విలువలకీ నైతిక క్రమానికీ మధ్య సంబంధాల్లో సమస్యలు తలయెత్తాయి. సమాజంలోని శాస్త్రీయ, నైతిక క్రమాలమధ్య దూరం రానురాను పెరిగిపోతూ వుండడం పాశ్చాత్య దేశాల పండితుల నిస్పృహకు దారితీసింది. శాస్త్రవిజ్ఞానం, నైతిక విలువలు సుసంఘటితం కావడం పోయి మరింత యెడం, పేర్పాటు ధోరణులు ఈ రెండింటి మధ్య వస్తున్నాయి.

శాస్త్ర విజ్ఞానం నుంచి విలువలు విడిపోవడం 'రెండు సంస్కృతు''ల్ని సృష్టించింది. అంతేకాదు రెండు విరుద్ధ లక్ష్యాలతో వున్నట్టు తయారుచేస్తుంది. శాస్త్రవిజ్ఞానం యెంతగానో సాంకేతిక శక్తిని సమకూర్చింది, కాని అడ్డూ అదుపూలేకుండా పోయి, నైతిక విలువలు నియంత్రణ లేకపోయింది. దానివల్ల శాస్త్రవిజ్ఞానం ఎంత మహత్తర సేవలందించినా మానవాళికి చెప్పలేని కష్టాల్ని తెచ్చిపెడుతుంది. ఇవాళ ఆయుధ పోటీ, పర్యావరణ వినాశనం మానవస్వేచ్ఛమీద నియంత్రణ, మొత్తం మానవాళి విధ్వంసానికి కారణమయ్యే అణుబాంబులాంటి ఆయుధాల ఆవిష్కరణలాంటివన్నీ యిందుకు సాక్ష్యం. ఆరకంగా మానవుల మనుగడకు, ఉనికికి ప్రమాదం రాకుండా వుండాలంటే శాస్త్రవిజ్ఞాన సామాజిక, నైతిక లక్షణాన్ని కాపాడడం అవసరం.

పాశ్చాత్య సంప్రదాయ ప్రధాన వాహిని ప్రకృతికీ-సంస్కృతికీ మధ్య, మానవులకీ- వాళ్ళ భౌతిక పరిసరాలకీ మధ్య వైరుధ్యం వుందని అనుకుంటుంది. భారత సంప్రదాయంలో యిలాలేదు. ఈ ఊహమీదనే కొన్ని పాశ్చాత్య తత్త్వశాస్త్రాలు సాంస్కృతిక శాస్త్రాలకీ, ప్రకృతి శాస్త్రాలకీ వైరుధ్యం వుందని అంటాయి. ప్రకృతి శాస్త్రాలు దృగ్విషయాన్ని (పదార్థాన్ని లేక ప్రకృతిని) అధ్యయనం చేస్తాయని, సాంస్కృతిక శాస్త్రాలు అభౌతిక లేక భౌతికేతరమైన దాన్ని అధ్యయనం చేస్తాయనీ వాళ్ళ ఊహ. ప్రాకృతిక, అభౌతికమైన శాస్త్రాల మధ్య వుండే సంబంధాల గురించి తగినంత అవగాహన లేకపోవడం వల్ల యీ తేడా వచ్చింది. దాంతో శాస్త్ర విజ్ఞానాన్ని విలువల లోకంతో సంబంధం లేనిదిగా చేసింది. దీన్ని విస్తరించడం ఫలితమే 'రెండు సంస్కృతు''ల మధ్య కృత్రిమ విభజన -శాస్త్రవిజ్ఞానానిదీ, మానవాళిదీ. మౌలికంగా శాస్త్రవిజ్ఞానం, మానవాళి కలిసేవుంటాయి. ప్రాకృతిక, సామాజిక శాస్త్రాలమధ్య వైరుధ్యం యేమీ లేదు.

పాశ్చాత్య దేశాల సంప్రదాయానికి భిన్నమైంది భారత సంప్రదాయం. భారత సంప్రదాయం అవిర్భవించినప్పటినుంచీ శాస్త్రవిజ్ఞానానికీ, సాంస్కృతిక లేదా విలువల చట్రానికీ మధ్య సజీవ సంబంధం వుందన్న దృష్టితోనేవుంది. నిజానికి



BRAOU

శాస్త్రవిజ్ఞానాన్ని నైతిక విలువల ప్రపంచ దృక్పథంలోనే చూడటం జరిగింది. సత్యం, సుందరం (సుందరమైన), **శివం** (సంక్షేమం) అనే ఆవిష్కరణ జరిగింది. పవిత్రమైన దానికీ, మైలపడినదానికీ (Profane) మధ్య **వైరుధ్యంలేదు.** నిమిత్తమైన దానికీ, అతీతమైన దానికీ మధ్య వైరుధ్యంలేదు. శాస్త్ర విజ్ఞానానికీ విలువలకీ వైరుధ్యంలేదు. **భారత** సంప్రదాయంలో ఇలానే భావించేరు. శాస్త్రవిజ్ఞానాన్ని అనుసరించారు. సత్యం, శివం, సుందరం త్రయం **విలువల** శ్రేణిసోపానం. శాస్త్రవిజ్ఞానం, మానవాళి, జ్ఞానవృక్షం కొమ్మలుగా వీటిని ప్రోదిచేసుకోవాలి. ఆరకంగా శాస్త్రవిజ్ఞానానికీ విలువలకూ మధ్య సజీవ సంబంధం వుంది. సత్యం, శివం, సుందరం అనే విలువలకు సంబంధం వుంది.

### 3.4.4 శాస్త్రవిజ్ఞానం, మానవాళి సుసంఘటితం కావడం - యోగ

మానవాళికీ, శాస్త్రవిజ్ఞానానికీ మధ్య సంఘటితత్వం యెలా సాధించవచ్చో చూద్దాం. వీటికి సంబంధించిన భారతీయ భావనలో శాస్త్రవిజ్ఞానపాత్ర, కళాకారునిపాత్ర కలిసే వుంటాయి. ఈ రెండూ సాధకుడు (**ఉత్తమలక్ష్యాలకోసం** కృషిచేసే వ్యక్తి), యోగి (చర్యలలో ఐక్యమత్యాన్ని సాధించేవాడు) రూపాల్లోనే మూసలో పడ్డాయి. పైనుంచి **కమానులాగా** పరుచుకున్న సర్వాతిశాయి(transcandental) ఏక చట్రం "యోగ"లోనివే. లౌకికమైనవీ అలౌకికమైనవీ, **శాస్త్రవిజ్ఞానం** విలువలు, సిద్ధహస్తులకీ సామాన్యులకీ (Laity) మధ్య విభజన వుందనడం శాస్త్రవిజ్ఞాన తొలివికాస సమయంలో పాశ్చాత్య ఆచరణ, సిద్ధాంతాలలో అంతర్గతంగా వుండేది. అలాంటి దృష్టి భారత సంప్రదాయంలో ఆదినుంచీ లేదు. దీనివల్ల ప్రాశ్చాత్యచింతనాపరుల్లో తప్పుడు అభిప్రాయాలు కలిగాయి. భారతదేశం శాస్త్ర విజ్ఞాన రంగంలో **ప్రయోగాత్మకత** లేదనేది తప్పుడు అభిప్రాయం. శాస్త్ర విజ్ఞానం పాశ్చాత్య దేశాల్నుంచి వచ్చిందని వాళ్ల భావన.

ప్రయోగాత్మకమైనవీ, విలువల పరమైనవీ శాస్త్రవిజ్ఞాన భారత సంప్రదాయంలో మిళితమయ్యాయి. ఈ విషయం సాంప్రదాయిక శాస్త్రాలైన శారీరక శాస్త్రంలో, వైద్యశాస్త్రంలో, వాస్తుశిల్పంలో, ఖగోళశాస్త్రంలో, **భౌతిక శాస్త్రంలో**, రసాయనిక శాస్త్రంలో దాఖలాగా కనిపిస్తుంది. తర్కశాస్త్రంలో, గణితశాస్త్రంలో భారతదేశం ప్రపంచంలోనే ఎదగాలి. ఉదాహరణకు "భూమి గుండ్రంగా వుందని, తన అక్షం మీద పరిభ్రమిస్తుందని ఊహించిన మొదటి వ్యక్తి ఆర్యభట్ట. గణిత శాస్త్రరంగంలో ఆయనే పై ( $\pi$ ) విలువ తెలిపినవాడు, ఇంకా యెన్నో గణకాలకు ఆయనేకర్త. ఆయన క్రీ.శ. 500లోనే యీ ప్రతిపాదన చేశాడు.

శాస్త్రవిజ్ఞానం యింకా యింకా ఆవిష్కరణల పథంలో పైకి వెళ్లేకొద్దీ పాశ్చాత్యదేశాల్లోనూ, ప్రపంచంలోని యితర ప్రాంతాల్లోనూ సమగ్ర దృక్పథం వేళ్లూనుకుంటోంది. సకల దృగ్విషయాలలోనూ అంతర్లీనంగా వున్న ఏకతకు గుర్తింపు వస్తోంది మనసుకీ, పదార్థానికీ, ప్రకృతికీ సంస్కృతికీ మధ్య వైరుధ్యం వుందన్నదానికి ఇవాళ శాస్త్రవిజ్ఞాన సిద్ధాంతానికీ ఆచరణకూ మధ్య అవకాశమేలేదు. ప్రకృతి శాస్త్రాలకూ, సామాజిక శాస్త్రాలకూ మధ్య వైరుధ్యం అనేది ఏదైనా ఉంటే అది అధ్యయన ధోరణిపరమైన, వాదనాపరమైన విభేదమే - వివరణ కోసం చేసే విభజన మాత్రమే.

### 3.4.5 సత్యం స్వభావం - విజ్ఞాన శాస్త్రం, మతం

శాస్త్రవిజ్ఞానం, ఆవిష్కరణలు, జ్ఞానం లక్షణాలు మారుతూవున్నాయి. దానితో మానవులు సత్యం ఎలాంటిదనేదీ తెలుసుకొనే అవగాహనను మరింతగా వృద్ధిచేసుకుంటున్నారు. భారత దృక్పథంలో సత్యం అన్న అవగాహనవుంది. ఈ సత్యాన్ని ఏ ఒక్క వ్యక్తీ పూర్తిగా గ్రహించలేడు. దీన్ని తొలి సూత్రాలలో గుర్తించేరు, దైవత్వం అన్నారు. దాన్ని పూర్తిగా మానవులు గ్రహించలేరు, మెట్టు మెట్టు ఎక్కుతూ గ్రహించాలి. ఇది సాధనద్వారా, యోగద్వారా సాధ్యపడుతుంది.

ముందే ప్రస్తావించుకున్నట్టు, భారత సంప్రదాయంలో విజ్ఞాన శాస్త్రం, మతం కలిసే బిందువులున్నాయి. అవి శాస్త్రాన్ని యోగ అని భావించడం, సాధన, సత్యం తుల్యం పాక్షికం అన్న భావనల్లో వున్నాయి. శాస్త్రవిజ్ఞానం సూత్రాన్ని ప్రయోగాత్మకంగా, నూతన ఆవిష్కరణలవల్ల, ప్రయోగాలవల్ల సమీక్షకంగా భావిస్తుంది. జ్ఞాన అన్వేషణ అనేది నిరంతరమైనది. శాస్త్ర విజ్ఞానానికీ (సత్యాన్వేషణ) విలువలకీ (సత్యం ఆచరణసూత్రం) మధ్య వైరుధ్యం వుందని భావించదు. ఇది సత్యం, శివం, సుందరం అనే భావనల మధ్య ఏకతను చూస్తుంది.

B R A O U

శాస్త్ర, మతపర సూత్రీకరణల్లో సత్యాన్ని భిన్నంగా కూడా చూశారు. మతాన్ని అనేక విధాలుగా నిర్మించవచ్చు. మతపర భావన శాస్త్రవిజ్ఞానానికి విరుద్ధమైందని చెప్పవచ్చు. మౌలిక ప్రమాణసూత్రాల స్థాయిలో మతాన్ని శాస్త్రంతో సర్వాతిశాయి ఏకత వున్నట్లు చెప్పచ్చు అయితే మత ద్వితీయ శ్రేణి వ్యక్తీకరణాల్లో యిలా వుంటుందని చెప్పలేం. యేమంటే యిక్కడ మూఢనమ్మకాలు, కాలంచెల్లిన సామాజిక ప్రవర్తనా నియమాలు, మౌఢ్యం వున్నాయి. కొన్ని ఉదాహరణలను బట్టి యీ అంశం గ్రహించవచ్చు, కుల విభేదాలు, వివక్షలు, స్త్రీల అణచివేత, శుచి శుభ్రత మైలలాంటి వాటికి సంబంధించిన అభిప్రాయాలు, ఇక వాటిని అనుసరించి సామాజిక, సాంస్కృతిక జీవితంలో వచ్చిన చెడుగులు ఈ బాపతు ఆచారాలు కొన్ని మతాలలో కనిపిస్తాయి. అలాంటి అభిప్రాయాలకు సత్యంలోనూ ఆధారంలేదు. అవి శుభప్కరమూ కాదు (శివం) సౌందర్యవంతమూ (సుందరం) కాదు. అవి ప్రపంచంలోని ఏ మత మౌలిక సందేశాలతో, అర్థాలతో సమసించనూ సమసించవు.

చరిత్ర విద్యార్థులూ, మతాల్ని తులనాత్మకంగా అధ్యయనం చేసేవాళ్లు చెప్పేదేమిటంటే అవి మతవిశ్వాసాల వ్యవస్థలో ఆయువు పట్టు అంశాలు కానే కావని అధికారంలో వున్న వాళ్లు మతం పేరుతో ప్రజల్ని అణచివుంచడానికి ఇలాంటి భావాలు పనిముట్లు పుట్టుకొచ్చాయని,

శాస్త్రజ్ఞానం, అలాగే సకల మతాల మౌలిక ప్రామాణిక సూత్రాలు స్వభావతః మానవత్వ పూరితమైనవే. విశ్వసౌంధర్యం, గౌరవం, మానవుల సమానత్వం అనే భావనలు అన్ని జాతుల్లోనూ మతాల్లోనూ, దేశాల్లోనూ మౌలికంగా వున్నవే. సకల సత్యావిష్కరణలనీ నైతికం చెయ్యడానికి శాస్త్రవిజ్ఞానం తోడ్పడుతుంది. మానవాళి సంక్షేమానికి, శ్రేయస్సుకీ యివి ఉపయోగం.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. రెండు సంస్కృతులు అన్న భావన యీ నమ్మకం వల్ల వచ్చింది (సరైన జవాబుని యీ కింది వాటిలో చూపించండి)
   - (i) మానవ సమస్యల పరిష్కారానికి శాస్త్రం సరిపోదు
   - (ii) విజ్ఞాన శాస్త్రానికీ, మానవ సామాజిక శాస్త్రానికి మధ్య అంతరం తీవ్రతరం అయింది.
   - (iii) సంపన్నుల సంస్కృతికీ పేదల సంస్కృతికీ విభేదం వుంది.
   - (iv) గ్రామీణ, పట్టణ సమాజాలు రెండు సంస్కృతులు అవుతున్నాయి.
2. ప్రకృతి శాస్త్రానికీ, మానవశాస్త్రానికీ మధ్యవున్న ద్వైవిధానాన్ని పాశ్చాత్య తత్త్వవేత్తలు యిలా భావించేరు (సరైనదాన్ని చూడండి)
   - (i) నమ్మదగ్గ, నమ్మతగని జ్ఞానం మధ్య ద్వైవిధ్యం
   - (ii) హేతువుకీ అనుభవానికీ మధ్య ద్వైవిధ్యం.
   - (iii) దృగ్విషయానికీ (పదార్థం) అభౌతికమైనదానికి (అలౌకిక) మధ్య ద్వైవిధ్యం.
   - (iv) ఊహించిన, ఊహించని వాటిమధ్య ద్వైవిధ్యం.
3. సాధకుడెవరంటే (సరి అయిన జవాబు చూడండి)
   - (i) విశుద్ధ స్వభావంగల మనిషి
   - (ii) సంపూర్ణ భగవద్భక్తుడు
   - (iii) ఉత్తమ లక్ష్యాల కోసం కృషిచేసే వ్యక్తి
   - (iv) తన లక్ష్యాలకు బద్ధుడైన మనిషి

4. శాస్త్రం, మతం మధ్య సంబంధాలను గురించి చిన్నవ్యాసం (150 మాటల్లో) రాయండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 3.5 మతజ్ఞానం, లౌకిక జ్ఞానం

ప్రకృతితో, తోటి వాళ్ళతో, చారిత్రిక శక్తులతో మానవుల ప్రతి చర్యల వలన వారి పరిజ్ఞానం పెరిగిందని చెప్పాలి. ఈ క్రమంలో మానవుల అస్తిత్వ పరిస్థితులు, వాళ్ల ప్రాథమిక అవసరాలు, వాటిని తీర్చుకునే పద్ధతులు నిర్ణాయకమైన పాత్రని నిర్వర్తించాయి. మానవ అస్తిత్వ స్వభావంలో సహజ ప్రతిభలూ, శారీరక మానసిక ప్రత్యేక లక్షణాలూ, సాంస్కృతిక శైలులూ, విజయాలూ అన్నీ వుంటాయి.

### 3.5.1 జ్ఞానం, మాంత్రిక (Magical) రూపం

ప్రకృతి ప్రతీకాత్మక ప్రతి ఫలనం, తన వ్యక్తిత్వం, తోటి మానవుల్ని ప్రతిబింబించడం ద్వారా తొలిగా జ్ఞానం పెరిగింది. ఈ జ్ఞానం అనేది ప్రకృతిలోనూ, సంస్కృతిలోనూ మానవుల సంబంధాలను నిర్ణయించడంలో కీలకపాత్ర నిర్వహించింది. మొదట్లో జ్ఞానం మాంత్రిక, మతపర రూపాలలో ముందుకు వచ్చింది. మంత్రమార్మికత ఆదిమ మానవులకు శాస్త్రవిజ్ఞాన తుల్యమైందే, యిది కార్యకారణ సూత్రాల మీద ఆధారపడింది. దీనికి రెండు నియమాలున్నాయి.

(i) మొదటిది, 'అలాంటిదాన్ని అలాంటిదే కలిగిస్తుంది.' ఉదాహరణకు వానకురుస్తుంది. ముందు ఉరుముతుంది. అంటే అలాంటి శబ్దాన్ని కలిగిస్తే, వానకురుస్తుంది. కొన్ని ప్రాచీన తెగల్లో పెద్ద పెద్ద బండరాళ్లని కొండల మీదనుంచి ఉరుములాంటి చప్పుడుతో కిందికి తోసెయ్యడం వానకురిపించడానికని ఆచారంగా వుండేది.



చిత్రం 11 మేఘాలు ఢంకా వాయిద్యం

(ii) రెండోది : "ఒకసారి భాగంగా వున్నది సర్వదా భాగంగానే వుంటుంది" ఓ వ్యక్తి శారీర భాగానికో, లేదా అక్కడి నుంచి తీసుకున్న దానికి లేదా అలాంటి ప్రతిమలో ఏదన్నా చేస్తే ఆ వ్యక్తిమీద, అవస్తువుమీదనే వాటి పరిణామ ఫలితాలు వుంటాయి. ఉదాహరణకు, ఓ మనిషి గోరునో, తల వెంట్రుకనో సంపాదించి దాన్ని కాల్చి మసిచేస్తే దానివల్ల ఆ మనిషికీ ఆ వస్తువుకీ అలాంటిదే జరుగుతుందన్న నమ్మకం. ఆ మనిషి రూపాన్ని తయారుచేసి, దానికి నష్టం కలిగిస్తే ఆ నష్టం ఆ మనిషికి తగులుతుంది.

ఈ మంత్రమహిమలు యీనాటి శాస్త్రవిజ్ఞానంలాగా కార్యకారణ సంబంధాన్ని స్థాపించాలని ప్రయత్నించేయి. అయితే అవి తప్పు ఊహలమీద ఆధారపడ్డాయి. ప్రమాణం అనేనియమాన్ని యివి అతిక్రమించేయి. అందుకనే మాయామంత్రాల్ని కుహనా శాస్త్రం అంటారు.

కొన్ని మంత్రమహిమల క్రతువులు, సంఘటనల అర్థాలు ఆచరణాత్మక జ్ఞానంతో సమ్మిళితమయ్యాయి. ఏమంటే అవి కాలం గడిచేకొద్దీ ప్రయోగం, వైఫల్యం నుంచి నేర్చుకోవడం పద్ధతిలో సాగేయి. వేట, ఆహార సేకరణ, వ్యవసాయం లాంటి ముఖ్యమైన ఆర్థిక కార్యకలాపాలన్నిటిలోనూ మంత్రతంత్రాలు సాధారణం. మరణం, జననం, వివాహం, దేన్నైనా ఆరంభించడం లాంటి వాటితో మార్మిక క్రతువులు ముడిపడి వున్నాయి. వీటినుంచే మాతృదేవత ఆరాధన ఆవిర్భవించింది. ప్రకృతి గురించి, ఆత్మగురించి, అలౌకికమైన వాటిగురించీ మనుషుల భావనలు ఆదినుంచీ మానవుల జ్ఞానార్జనక్రమంలో వున్నాయి.

| | | |
|---|---|---|
| మార్మిక మాంత్రిక దృష్టిలో | | ఆధునిక వైద్యంలో |
| జబ్బు అనేది | | జబ్బు అనేది |
| దుష్టశక్తులు | (బాహ్యశక్తులు) | క్రిములు, బాక్టీరియా |
| శరీరంలో ప్రవేశించడంవల్ల | | వైరస్ లాంటివి ప్రవేశించడంవల్ల |

మాయా మంత్రాల నమ్మకాలతోబాటే మత విశ్వాసాలూ పెరిగేయి. కొన్ని సందర్భాల్లో మంత్రమహిమ సూత్రాలు విఫలం అయినపుడు మత విశ్వాసాలు వచ్చివుంటాయి. శాస్త్రం లాగానే, మంత్రతంత్రాలు కూడా ప్రకృతిని శాసించాలని చూస్తాయి. మాంత్రిక ఆజ్ఞలు విఫలమయినప్పుడు మతవిశ్వాసాలు ముందుకు వస్తాయి. ప్రకృతి మీద మానవుని నియంత్రణ లేదు. అది అలౌకిక భయాన్ని కలిగిస్తుంది. దాన్ని సంకేతాత్మకంగా దేవతారూపాలకు ప్రతి చెయ్యడం కనిపిస్తుంది. అవి పూజకీ ఆరాధనకీ నెలవు అవుతాయి.

మంత్రతంత్రాలు, మత విశ్వాసాలు ఆవిర్భవించడానికి జననం, మరణం లాంటి సంఘటనలు చాలా దగ్గరగా ముడిపడి వున్నాయని సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సంఘటనలు చాలా మంత్రతంత్రాలతో, మతపర క్రతువులతో ముడిపడివున్నాయి. ఓ మనిషి మరణం చాలా భయోత్పాతకారకమై వుండేది. చాలా మంత్రతంత్రాలకీ, మత విశ్వాసాలకీ మరణానంతర జీవితంలో, నరకంతో, స్వర్గంతో, సకల శక్తివంతుడైన దేవునితో, మతపర విశ్వాభావన లాంటి వాటితో సాన్నిహిత్యం వుంది. వీటిని మానవ జనన మరణ చక్రంలో కనిపెట్టవచ్చు. అందుకనే తొలిదేవాలయం సమాధి అనీ, తొలిదేవుడు మృత వంశపూర్వీకుడు (మరణించిన తర్వాతి ఆత్మ జీవుడు) అనీ కొంతమంది మానవశాస్త్రజ్ఞులు అంటారు.

బతికున్న మనిషికంటే చనిపోయిన జీవుడు మరింత శక్తివంతం అని భావించేవారు. చనిపోయిన జీవాత్మల నుంచి పరమదైవత్వం అన్న భావనలు రూపుతీసుకున్నాయి. తర్వాత అవి లౌకికాతీత, అధిభౌతిక దృగ్విషయాలు అయ్యేయి. కార్యకారణ సంబంధ భావన, సంఘటనల అనుభవాల సంకేతాత్మక ప్రాతినిధ్యం లాంటివన్నీ మంత్రతంత్ర మతపరవిన్యాసాల పద్ధతిలో మానవజ్ఞానంలో భాగమయ్యేయి. నృత్యాలు, పాటలు, నాటకాలు, అనేక కళారూపాలు తొలినాటి మాంత్రిక మతపర కృతులకే ఓ మేరకు చెందుతాయి.

వ్యవసాయం, పరిశ్రమ, సాంకేతిక విజ్ఞానం లాంటి వాటివల్ల మానవ సంస్కృతి, నాగరికత పురోగమించేయి. ఆ పురోగమనంలో మతానికీ, మార్మిక క్రతువులకీ మధ్య నిశిత భేదం కలిగింది. యూరప్‌లో మతం ఒక వ్యవస్థీకృత సాంఘిక రూపం పొందింది. రోమన్ చర్చి అనీ యితర శాఖలనీ యేర్పడ్డాయి. మంత్రమార్మికత ఆదినుంచీ వైయక్తిక నైపుణ్యరూపంగా వుండి, శాస్త్రవిజ్ఞానం తాకిడికీ మతం ఒత్తిడికీ గురైంది. ఈ విషయానికి యూరప్‌లో మధ్యయుగాల నాడు మంత్రగాళ్లనీ, మంత్రగత్తెలనీ హింసించడమే దాఖలా. అవి బతికి బట్టకట్టినప్పుడల్లా ఓ వ్యక్తి నైపుణ్యరూపంలోనో, లేక కొంతమంది నైపుణ్య రూపంలోనో జరిగింది. దానికి ఓ వ్యవస్థ నిర్మాణం లేదా వ్యవస్థీకృత సాంఘిక పునాది లేకపోయేయి. ఆదిమదశ నుంచి ఫ్యూడల్ దశలకు పరిణామం జరిగింది. ఈ దశలు మాంత్రిక విశ్వాసాల నుంచి మతపరవిశ్వాసాలకూ ఆక్రతువులకు, ఆచారాలకు సాంఘికంగా పరివర్తన చెందని దశలు అని చెప్పవచ్చు.

### 3.5.2 శాస్త్రవిజ్ఞానం మతం వేరవడం

సార్వభౌమ రాజకీయ వ్యవస్థ ఆవిర్భావంతో వర్తక వాణిజ్యాల్లో, సాంకేతిక జ్ఞానంలో, పారిశ్రామిక ఉత్పత్తిలో భారీ పెరుగుదల వచ్చింది. ఈ విషయం భారత్, చైనా, ఈజిప్టు, గ్రీస్ / రోమ్ లాంటి ప్రాచీన నాగరికతలలో కనిపిస్తుంది. ఇప్పుడు శాస్త్రజ్ఞులకీ, మతపర లేదా పురోహిత వర్గాలకీ మధ్య అంతరం కనిపిస్తుంది. దీనికి అక్కడా యిక్కడా కొద్దిపాటి మినహాయింపులు వుండవచ్చు. శాస్త్ర సాంకేతిక జ్ఞానం పరిశ్రమల్లో, యుద్ధతంత్రంలో ఉపయోగంగా వుంది. నూతన సామ్రాజ్యాలకు యిదేపునాది. అంచేత వాటిని ఒక సమగ్ర వ్యవస్థీకృత రూపంలో నిర్వహించారు. సాంఘికాభివృద్ధి యీ దశకు చేరినపుడు, మంత్రతంత్ర కార్యకలాపాలు యెక్కువభాగం వైయక్తికం అయ్యేయి. శాస్త్రం, మతం వ్యవస్థారూపంగా నెమ్మదిగా విడిపోవడం మొదలైంది. ఈ విభజన యెక్కువగా మసకకమ్ముకుపోయి వుండేది. కాని నిర్వహణ విభజన వాటి ప్రత్యేక పాత్రలవల్ల అవసరం అయింది.

గ్రీకు - రోమన్ నాగరికత పతనం అయింది. దాంతో యూరప్‌లో చర్చి చాలా శక్తివంతమైన సాంఘిక, రాజకీయ సంస్థగా ఆవిర్భవించింది. శాస్త్ర, మతపర జ్ఞానం విభజితమయ్యే క్రమానికి అది పెద్దదెబ్బ. మధ్యయుగాల నాటి క్రైస్తవ ప్రపంచ దృక్పథమే పెరుగుతూ వచ్చింది. దానితో చర్చిద్వారా దాని ప్రభావమూ పెరిగింది. శాస్త్ర పరిశోధనలూ, మానవత్వపూరిత హేతుబద్ధ ప్రపంచ దృక్పథమూ తగ్గిపోయాయి. జ్ఞానమంతా మతాధికారానికి లొంగి వుండాల్సివచ్చింది. ఆ అధికారం చర్చిచేతిలోవుంది. చర్చి పాఠశాలలే (Seminaries) జ్ఞాన కేంద్రాలని గుర్తింపు పొందేయి, జ్ఞాన విస్తరణకు బీజమయ్యాయి. ఈ ధోరణి కొన్ని శతాబ్దాలు సాగింది. పునర్వికాస శక్తులు, 15, 16 శతాబ్దాల నాటి మత సంస్కరణలూ దీన్ని ఎదిరించాయి.

శాస్త్రవిజ్ఞానానికి గెలిలియో, కోపర్నికస్, న్యూటన్‌లు మహత్తర సేవలు అందించారు. లూథర్, కాల్విన్ మత సంస్కరణలు కావించారు. దానితో మానవత్వ పూరిత, హేతుబద్ధ, ప్రయోగాత్మక పద్ధతులు జ్ఞానాభివృద్ధికి దోహదం చేశాయి. మతపర ముక్తికి చర్చికంటే వ్యక్తికే ప్రాధాన్యం యిచ్చారు. లూథర్, కాల్విన్‌లు. మతపర విశ్వజ్ఞానానికి భిన్నంగా గెలిలియో, న్యూటన్‌లు శాస్త్రీయ, ప్రయోగాత్మక రుజువులు చూపించారు. విశ్వప్రణాళికలో మానవుల స్థానాన్ని చూపించారు. త్వరలోనే చర్చి పాఠశాలల తీరుమారింది. వాటిని చర్చినుంచి విడదీశారు. పౌర కౌన్సిళ్లు పాలనా పర అధికారాలు తీసుకున్నారు. జ్ఞానం పెంపొందించడానికి యిలా జరిగింది. లౌకిక పునాదిగా వ్యవస్థలు, ఉత్పత్తి జ్ఞానం అందించుకోవడం ఆరకంగా యీనాడు ముందుకు వచ్చాయి. యూరోపియన్ సమాజంలో జ్ఞానాన్నిలౌకికం.



పటం 12 ముని (పాలిక్రమ్, కొయ్య ఫ్రాన్స్ క్రీ.శ.15 శ.)

BRAOU

చేయడానికి చాలా శతాబ్దాలు పట్టింది. అందుకు దానికి దాని సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక పరివర్తనలు దోహదపడ్డాయి.

## 3.6 జ్ఞాన విభజన

యూరపియన్ సమాజంలో యూనివర్సిటీ విద్యావిధానం అవిర్భావ సమయంలో జ్ఞానం ప్రకృతి శాస్త్రాలుగా, సామాజిక శాస్త్రాలుగా, మానవ శాస్త్రాలుగా విభజితమైంది. ఈ విభజనని రెండు విధాలుగా విశ్లేషించవచ్చును. (1) జ్ఞాన శాస్త్రం (2) పాలక శాఖ అంటే ఆచరణాత్మక అనువర్తన.

(1) జ్ఞానశాస్త్రం అంటే జ్ఞానాన్ని గురించి తర్కించడం. ఈ స్థాయిలో యదార్థ పరిస్థితి స్వభావం గురించిన తాత్త్విక ప్రమేయాల ఆధారంగా చేసిన జ్ఞాన విభజన వుంటుంది. యదార్థాన్ని జర్మన్ తత్త్వవేత్తలు రెండు విశాల విభాగాలుగా చేశారు. దృగ్విషయం లేదా ప్రకృతి యదార్థం, ఆత్మలేదా సాంస్కృతిక యదార్థం. ప్రయోగాత్మక శాస్త్రాల పద్ధతిద్వారా ప్రకృతి యదార్థాన్ని అధ్యయనం చెయ్యవచ్చని వాళ్ల ఊహ. సామాజిక లేదా సాంస్కృతిక యదార్థాన్ని సహజావబోధ ద్వారా గ్రహించవచ్చు లేదా దాని అర్థాన్ని తాత్పర్యాన్ని మొత్తంగా బోధపరచుకోవచ్చు. ప్రాకృతిక, సాంస్కృతిక శాస్త్రాలుగా చేసిన ఈ విభజన క్రమేణా ప్రతివిభాగంలోనూ యదార్థస్థితి పరిధి ఆధారంగా మళ్లీ ఉపవిభజన చెయ్యడం జరిగింది.

జ్ఞాన విభజనకి సంబంధించి పరిణామాత్మక వివరణను ఫ్రెంచి సామాజిక శాస్త్రవేత్త అగస్ట్‌కోమ్టె (August Comte) యిచ్చేడు. ఆయన వివరణ ప్రకారం జ్ఞాన విభజన గణితం, భౌతికం అంటూ వున్న సామాన్య శాస్త్రాల

నుంచి వృక్షశాస్త్రం, రసాయనశాస్త్రం, సామాజిక శాస్త్రం లేదా సామాజిక భౌతికశాస్త్రం అంటూ పరిణమించింది. జ్ఞానం కూడా జీవపరక్షేత్ర పరిణామంలాగా మరింత సామాన్య సజాతీయ రూపాల నుంచి - అంటే తత్త్వశాస్త్రం, గణితం లాంటివాటి నుంచి మరింత ప్రత్యేక విజాతీయ రూపాలుగా సామాజిక శాస్త్రాలలో మానవ శాస్త్రాలలో ప్రత్యేక శాఖలుగా విభిన్నత సంతరించుకుంది.

## (2) ఆచరణాత్మక అనువర్తన, జ్ఞాన విభజన

జ్ఞానాన్ని మానవ అవసరాల కోసం అనువర్తింపచెయ్యడంలోనే చాలా శాస్త్రాలు పుట్టుకొస్తాయి కాబట్టి ఆకారణంగా కూడా జ్ఞానవిభజన జరిగింది. సమాజంలో ప్రత్యేక సమస్యలను పరిష్కరించడంలో జనం సాధించిన నిర్దిష్ట అనువర్తనా నైపుణ్యాలకు అధికభాగం శాస్త్రాల సిద్ధాంతం, తత్వం చారిత్రకంగా సంబంధించి వుంటాయి. ఆరకంగా జ్ఞాన అనువర్తన మొదట వచ్చింది. తర్వాత అది వర్గీకృతం, వ్యవస్థీకృతం అయింది. ఒక సంఘటిత తార్కిక రూపం సంతరించుకుంది. మానవాళి ఏనాటినుంచో నౌకాయానాలకు నక్షత్ర రాశుల్ని ఉపయోగపెట్టుకుంది. ఖగోళశాస్త్రం, విశ్వశాస్త్రం అనే శాస్త్రాలుగా వ్యవస్థీకృతం కాకముందే అలా జరిగింది. యంత్రశాస్త్రం, భౌతిక శాస్త్రం ఆవిష్కృతమవడానికి చాలా ముందే ప్రక్షేప్యాస్త్రాలు (Projectile) బాణాలనీ, అంబులనీ వాడడం జరిగింది.

గణాంక శాస్త్రం, అర్థశాస్త్రం, రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం వగైరా శాస్త్రాలన్నీ సమాజంలో ముందుకు వచ్చిన ప్రత్యేక అవసరాలని తీర్చడానికి ఆవిర్భవించినవే. "అవసరమే అన్ని ఆవిష్కరణలకు తల్లిలాంటిది" అయ్యింది. అయితే యాదృచ్ఛిక ఆవిష్కరణలు (Serendipity), సృజనాత్మకత కూడా జ్ఞానాభివృద్ధికీ, విభజనకీ దోహదం చేశాయి.

## 3.6.1. వాస్తవ, ఇంద్రియ గ్రాహ్య వస్తువులనే గుర్తించే తత్వం

ప్రకృతి శాస్త్రాలుగా, సామాజిక శాస్త్రాలుగా మానవ శాస్త్రాలుగా జ్ఞానం విభజితమైందని ఇంతకు ముందు చూశాం. ఈ విభజన యదార్థాన్ని కొన్ని తాత్విక పునాదుల మీద వర్గీకరించిన దాని ఆధారంగానే జరిగింది. "బుద్ధి" "పదార్థం" అనే వాటిమధ్య విభజన, లేకపోతే "దృగ్విషయం" "అలౌకికత" అనేవాటి మధ్య విభజన, అవి పూర్తిగా పరస్పరం వేర్పాటుగా వున్నాయన్న భావన నుంచి వచ్చింది. ఈ దృష్ట్యా చూసినపుడు ప్రకృతి శాస్త్రాలకూ, సామాజిక లేదా సాంస్కృతిక శాస్త్రాలకూ భావనల రీత్యాగాని, అధ్యయన పద్ధతిరీత్యా గాని, లేదా జ్ఞాన వినియోగం విషయంలోకాని కలిసేబిందువు వుండదు, సంఘటితం కావడమూ వుండదు.

ఈ వైఖరి మారి తర్వాత భిన్నమైన దృక్పథం వచ్చింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక లేదా కళాత్మక యదార్థాలు అదే ప్రకృతి యదార్థ సూత్రాలకు లొంగుతాయని, ప్రకృతి శాస్త్రాలలో వుండే పద్ధతులు, భావనలు యీ జ్ఞానవిభాగాలకూ సమంగా వర్తిస్తాయనీ భావించడం వచ్చింది. జ్ఞానానికి సంబంధించిన పాశ్చాత్య సంప్రదాయంలో ఈ దశను వాస్తవ, ఇంద్రియ గ్రాహ్య వస్తువులనే గుర్తించడం అనే తాత్విక దశ అంటారు. తర్వాత మరో వాదన వచ్చింది. ప్రకృతి శాస్త్రాల పద్ధతుల్ని మొత్తంగా సామాజిక, సాంస్కృతిక / యదార్థాన్ని అధ్యయనం చెయ్యడానికి వాడడం కుదరదనీ, యేమంటే యివి "వస్తువులు"గా కాక, "విలువలు"గా "అర్థస్ఫోరకాలు"గా వుంటాయనీ అన్నారు. ప్రకృతిలోని వస్తువుల "ప్రవర్తనల్ని" "విధుల్ని" శాసించే సూత్రాలుగా సాంస్కృతిక, సామాజిక రంగాల్లో వర్తించేవీ ఒకటే కాదన్న విషయం తేలింది.

## 3.6.2 వస్తువు విషయం : సంబంధ చక్రం

జ్ఞానాన్ని భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, ఆర్థికశాస్త్రం, సామాజిక శాస్త్రం అంటూ ప్రత్యేక శాఖలుగా విభజనచేసే సూత్రాలు ఆయా ప్రత్యేక శాఖలకి వాటి వాటి అధ్యయన "విషయం" వుంటుందన్న ఊహమీద వచ్చాయి. ఆయా శాఖలు అధ్యయనంచేసే వాస్తవాల, వస్తువుల విభజన మీద ఆధారపడి ఆ విభజనలు వచ్చాయి. శాస్త్రజ్ఞులు అనేక శాస్త్రాల్లో చేసిన పరిశోధనలవల్ల జ్ఞానం పురోగమించింది. దాంతో ఓ శాఖ పరిధిని అధ్యయనాంశం ఆధారంగా

కేటాయింపే చెయ్యలేమన్న విషయమూ తేలింది. ఆ శాఖ యదార్థాన్ని అవగతం చేసుకోవడానికి అందించే సంబంధ చట్రం (Frame of reference) గురించి భావనాత్మక దృక్పథం మీద ఆధారపడాలి అని వెల్లడైంది.

ఉదాహరణకు కుర్చీ, దీన్ని భిన్న జ్ఞాన శాఖలవాళ్లు భిన్నంగా చూస్తారు. భౌతిక రూపంవున్న వస్తువుగా యిది విద్యార్థికి యిలాంటి విషయంగా ద్యోతకమవచ్చు.

- భౌతిక శాస్త్రంలో, అది యెందుకు, నిటారుగావుంది. పడిపోవడంలేదు (గరిమనాభి సూత్రం)
- రసాయనశాస్త్రం, చెక్క లక్షణాలని తెలియడంకోసం
- పురావస్తుశాస్త్రం లేదా చరిత్ర పూర్వదశ, దాని కాలం, చరిత్ర తెలియాలంటే
- అర్థశాస్త్రం, దాని విపణి, ధరకోసం
- రాజకీయశాస్త్రం, ప్రతీకాత్మకంగా దాని అధికారం, ఆధిపత్యం తెలియాలంటే
- సామాజికశాస్త్రం, దాని సాంఘిక హోదా కోసం
- కళ, దాని సౌందర్యాత్మక సొగసులు వగైరాలకోసం

అంచేత జ్ఞాన విభజనను యదార్థాన్ని దానికిగా కృత్రిమ విభజనచేసి తార్కికంగా జరిపించలేం. లేదా యిక్కడున్న ప్రతి తునకనూ ఆ ప్రత్యేక శాఖకు అంటుగట్టావెయ్యలేం. సాధారణంగా యదార్థాన్ని అర్థం చేసుకోవడానికి ఆయా ప్రత్యేక శాఖల\భావనాత్మక అధ్యయనాత్మక పద్ధతుల దృక్కోణాల మీద ఆధారపడి మాత్రమే వెయ్యగలం.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

1. మంత్రమహిమలని కుహనాశాస్త్రం అనడం యెందుకంటే (సరైన జవాబుని చూడండి)
   (i) అది అలౌకిక శక్తుల మీద ఆధారపడింది
   (ii) మంత్రమహిమలకు సాక్ష్యంలేదు.
   (iii) యిది కార్యకారణ నియమాలని అన్వేషిస్తుంది కాని అది తప్పు
   (iv) మంత్రమహిమలు వ్యక్తిగత ప్రతిభ
2. పాజిటివిజమ్ యీ దృక్పథం మీద ఆధారపడింది (సరైన జవాబు చూడండి)
   (i) శాస్త్రం మానవాళి భవిష్యత్ జోస్యం చెప్పగలదు.
   (ii) సమాజంలో యేది సాధ్యమో, యేది కాదో దాఖలా యిస్తుంది శాస్త్రం
   (iii) శాస్త్రీయ పద్ధతులు సామాజిక ప్రాకృతిక సర్వ యదార్థానికీ సమంగా వర్తిస్తాయి.
   (iv) యేది మంచో యేది చెడో శాస్త్రం మాత్రమే చెప్పగలదు.
3. జ్ఞాన అనువర్తనకీ, దాన్ని వ్యవస్థీకరణకీ సంబంధం యెలాంటి దంటే (సరైన జవాబుని చూడండి)
   (i) వ్యవస్థీకరణ జ్ఞాన అనువర్తనకు ముందే వచ్చింది.
   (ii) మొదటి అనువర్తన, తర్వాత కాలక్రమేణ వ్యవస్థీకరణ వచ్చేయి.
   (iii) అనువర్తనకూ, వ్యవస్థీకరణకూ సంబంధంలేదు.
   (iv) అనువర్తనకూ, వ్యవస్థీకరణకూ సంక్షోభ సమయాల్లోనే సంబంధం వుంటుంది.

## 3.7 జ్ఞాన సమగ్రత

జ్ఞాన విభజనను వస్తువు విషయం విభజన రీత్యా కాకుండా విభిన్న సంబంధ చట్రాలుగా చూడాలి. అలా చూసినప్పుడు జ్ఞాన సమగ్రత అవకాశం ముందుకు వస్తుంది. ప్రకృతి, సామాజిక శాస్త్రాలలోని ప్రతి విభాగంలోనూ

BRAOU

లోతైన పరిశోధనలోనే ఆ సమగ్రత పథం వుంటుంది. శాస్త్రం తన అధ్యయన విషయాన్ని ఎంత లోతుగా చూడగలిగితే అంతలా యితర శాస్త్రాలు అదే సమస్యను చూసే దృక్పథం - యదార్థాన్ని మరింత సంపూర్ణంగా అర్థం చేసుకునేందుకు బోధపడుతుంది.

ఇలా భావనలు ఏకబిందువు దగ్గర కలవడం వల్లనే ప్రాకృతిక శాస్త్రాలు జీవరసాయన శాస్త్రం, జీవశాస్త్రాలు, జీవ భౌతిక శాస్త్రం వగైరాలుగా నూతన శాఖలు రూపొందడం జరిగింది. యిది జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం లాంటి పాతశాస్త్రాలకు తోడు అన్నమాట, విడివిడి శాఖల పరిధిని దాటి విస్తృత స్థాయిలో భావనల సాంగత్యం జ్ఞాన సమగ్రతకు నాంది.

సామాజిక శాస్త్రాలలో యిలాంటి పరిణామాలేవచ్చాయి. వాటిలో కొన్ని :

i) రాజకీయ శాస్త్రవేత్తలు యెక్కువగా రాజకీయ "సాంఘికీకరణ" "రాజకీయ సంస్కృతి" అనే పదబంధాలు వాడుతున్నారు. ఇవి సామాజిక శాస్త్రం నుంచి, సామాజిక మానవశాస్త్రం నుంచి తీసుకున్నవే,

(ii) సామాజిక శాస్త్రవేత్తలు "ఆధిపత్యం" "అధికారం" అనే మాటల్ని వాడుతున్నారు. వీటిని రాజకీయ శాస్త్రం నుంచి తీసుకున్నారు.

(iii) భిన్న సంస్కృతులలో, సమాజాలలో ఆర్థికాభివృద్ధి తరతమ ధోరణుల క్రమాన్ని బోధపరచుకునేందుకు సంబంధించిన సామాజికీకరణ క్రమాన్ని, వ్యక్తిత్వ నిర్మాణాన్ని, కల్పనాత్మక అభిరుచుల్ని ఆర్థిక శాస్త్రవేత్తలు కనిపెట్టారు.

(iv) కళలో, సంస్కృతిలో కనిపించే వ్యత్యాస పూరిత రూపాలని శైలుల్ని బోధపరచుకునేందుకు కళాకారుల సామాజిక, సాంస్కృతిక నేపథ్యాల సాంగత్యాన్ని సౌందర్యశాస్త్ర విద్యార్థులు, కళాధ్యయన శీలురు మరింతగా కనిపెడుతున్నారు.

ప్రత్యేక జ్ఞాన శాఖలలోని పరిధులలో పరిశోధన తీవ్రం అవుతూ వుండడంతో జ్ఞానం సమైక్యం అవడమూ సాగుతుంది. దీనివల్ల భావనాత్మక, అధ్యయన పద్ధతుల క్రమం సంపుటీకృతం అవుతుంది, పరస్పర ప్రతిచర్యలూ సాగుతాయి.

నిజానికి, భావనాత్మక స్థాయిలో జ్ఞాన సమైక్యతను స్థాపించడం సులువు. శాస్త్రజ్ఞుల మధ్య పరస్పర ప్రతిచర్యల స్థాయిలోకంటే యిక్కడ యిది సులభం.

భిన్నశాఖల శాస్త్రజ్ఞుల మధ్య పరస్పర ప్రతిచర్యలని విరుద్ధ మనస్తత్వాలు, పరిశోధనా వనరుల్ని పంచుకోవడం, పరిశోధనా ఫలితాల గొప్పతనంలో భాగస్వామ్యంలాంటి అంశాలు అడ్డగిస్తాయి. ఇవి పాలనాపరమైన నిర్బంధాలు, విద్యావిషయేతర పట్టింపులు. జ్ఞానం సమైక్య స్వభావం కలది. పరిశోధనలోతుల్లోకి వెడితే తెలుతుంది. అయితే బృందంగా శాస్త్రజ్ఞులు చేసే పరిశోధనలలో, పరిశోధన శాఖల మధ్య సంబంధాలలో యీ జ్ఞాన సమైక్యత భావాన్ని ఉపయోగపెట్టుకోవడంలేదు. దీనికి కారణం ప్రయోగాత్మక జ్ఞాన సాధనకంటే పాలనాపరమైన నిర్బంధాలు, మనుషుల్లో వుండే దురభిప్రాయాలూ అని తెలుస్తుంది.

ఇది మనుషులకి సంబంధించిన సమస్య. ముఖ్యంగా విభిన్న శాస్త్రాలమధ్య, శాస్త్రజ్ఞుల మధ్య పరస్పర ప్రతిచర్య అన్న సమస్య జ్ఞానం సమైక్యం కావడానికి యింతవరకూ పెద్ద తలనొప్పిగా పరిణమించింది. తర్కశాస్త్రంలో, భావన-పద్ధతి అనేది గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన పురోగతి సాధించింది. దీనివల్ల మరింతగా జ్ఞానం సమైక్యం అయ్యే అవకాశాలు వచ్చేయి.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4

1) జ్ఞానం సమగ్రం, సమైక్యం కావడం అంటే యేమిటి? 5 పంక్తుల్లో రాయండి

.......................................................................................................................

BRAOU

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2) జ్ఞానం సమైక్యం అవడానికి అడ్డుపడే సమస్యలు యేమిటి? అయిదు పంక్తుల్లో రాయండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 3.8 ముగింపు

ఆలోచించే సామర్థ్యం అంటే సంకేతాల ద్వారా మన స్వీయ అనుభవాలకావల వున్న యదార్థాన్ని అమూర్తంగా ప్రత్యామ్నాయం చూపించే శక్తి అన్నమాట. అంటే సంకేతం, చిత్రం తర్వాత భాషావినియోగం ద్వారా అనుభవాన్ని, అనుభూతిని వస్తుగతం (Objectification) చెయ్యడం. మానవుడి సామర్థ్యం పరిణామాత్మక పెరుగుదలకీ, మానసిక సామర్థ్యానికీ, సాంస్కృతిక ప్రతిభకూ దోహదం అన్నమాట. యిదేమీ హఠాత్ పరిణామం కాదు, నెమ్మదిగా మానవుని అద్వితీయ జీవపర వారసత్వం సంఘంలో కలవడం అనేవాటి ప్రతిచర్యల వల్ల పెరిగినటువంటిది.

ఆలోచనా సామర్థ్యం అనేది కాలక్రమేణా ఒక వ్యవస్థీకృత విద్యగా, జ్ఞానంగా పెరిగాయి. మంత్రతంత్రాలు, శాస్త్రవిజ్ఞానం, మతం సూత్రాలుగా పెరిగాయి. వీటిద్వారా ప్రపంచ యదార్థాన్ని వ్యవస్థీకృతం చేసే తొలిప్రయత్నాలు జరిగేయి. తర్వాత మతం ప్రాముఖ్యం వహించింది. యూరప్‌లో సంస్థాగత చర్చిగా రూపొందింది. మానవుల పరిస్థితి వివరణ వ్యవస్థగా మారింది. ప్రకృతి శాస్త్రాలలో పురోగతి, యూరప్ చర్చిలో పునరుద్ధరణ ఉద్యమాలు సామాజిక, ప్రాకృతిక దృగ్విషయాల స్వభావం గురించి శాస్త్రీయ దృక్కోణాల అభివృద్ధికి దోహదపడ్డాయి.

- దీనివల్ల శాస్త్రం నైతికం కావడం జరిగింది. మానవుల, సమాజ సమస్యల పరిష్కారానికి దాని ఉపయోగాలు వచ్చేయి.
- జ్ఞాన రూపాలు విభిన్నం కావడం, సమైక్యం కావడం జరిగింది.
- జ్ఞానం లౌకికం అయింది. ఒక శాఖ మరోశాఖ సంబంధం కలుపుకున్నాయి, సమైక్యం అయేట్టు సాగేయి.

ఇలా సమైక్యం కావడానికి మానవ అంశాలు ప్రతిఘటనాత్మకంగా వున్నాయి. ఇది సిద్ధాంత స్థాయిలోనూ, ఆచరణ స్థాయిలోనూ కూడా జరుగుతోంది. శాస్త్ర దృక్కోణాలకీ, మానవాళికీ, లేదా 'రెండు సంస్కృతులకు' మధ్య వైరుధ్యం వ్యర్థం అన్న దానికి గుర్తింపు వచ్చింది. అయినా పొందికైన సమైక్యం, సంపూర్తిగా సాధ్యంకావడం యింకా ముందే వుంది.

B R A O U

## 3.9 ముఖ్యపదాలు

| | | |
|---|---|---|
| Abstraction | : | భావాలు యేర్పడేక్రమం, లేదా వస్తువుల గుణం యేర్పడేక్రమం. ఫలానా నిర్దిష్ట వస్తువుని మానసికంగా వేర్పాటు చేసుకోవడం ద్వారా యిది వస్తుంది. |
| Aesthetic | : | సౌందర్య, కళాసంబంధి |
| Annihilation | : | శూన్యం కావించడం, నాశనం చెయ్యడం, లయం చెయ్యడం. |

Anthropologist : భౌతిక, సామాజిక, సంస్కృతి జీవితాన్ని సంపూర్ణంగా పరిశీలిస్తూ మనిషి గురించి అధ్యయనం చేసే శాస్త్రజ్ఞుడు.

Antiquarian : పురాతన వస్తువులతో వ్యవహరించడం.

Australopithecus : పదిలక్షల యేళ్లనాడు ఆఫ్రికాలో నివసించిన ఆదిమమానవులు.

Bipedal : ద్విపాత్తు

Cognitive : తెలుసుకునేశక్తి, గ్రహణ జ్ఞానానికీ, స్మృతికీ సంబంధించింది.

Conceptualise : సాధారణ భావన చెయ్యడం.

Cortical : మెదడుకు సంబంధించిన, మెదడుపైపొర

Cosmology : విశ్వంయావత్తు గురించీ అధ్యయనం చెయ్యడం.

Cranial : కపాల సంబంధమైన

Dialect : మాండలికాలు

Encapsulat : ఒక చిన్నగొట్టంలో పెట్టినట్టుచేసే

Ethics : నైతిక ప్రవర్తనా నియమావళి

Existential : మనుగడమీద ఆధారపడిన

Heritage : వారసత్వంగా సంక్రమించే ఆస్తి, పూర్వులనుంచి సంక్రమించేది.

Improvise : ఆశువుగా చెప్పడం.

Intrinsic : స్వతహాగావున్న, అంతర్గతమైన

Laity : సామాన్యులు, యేవృత్తికీ చెందనివారు.

Metaphysical : అధిభౌతిక, భౌతికమైన దానికావల

Morphological : జంతువుల, వృక్షాల, సమాజాల రూప నిర్మాణాలకు చెందిన

Over-arching : రెండు కమాన్ల మధ్య, ప్రత్యేక అంశాలని కలిపే అనుసంధించేది.

Palaeontology : శిలాజాల అధ్యయనం ద్వారాగాక తొలిరోజుల్లో యిలమీదవున్న జీవుల్ని అధ్యయనం చేసే శాస్త్రం

Perennial : చిరకాలం వుండే

Plasticity : నమ్రత

Pseudo : కుహనా; నిజంకాని

Quantum-leap : ప్రకృతిలో మౌలికంగావున్న పురోగతి

Renaissance : పునర్వికాసం, యూరప్‌లో 14, 16 శతాబ్దాల్లో వచ్చిన సాహిత్యపర, కళాత్మక సామాజిక చైతన్యం రెండవ ఖండంలో యెక్కువ తెలుసుకుంటారు.

Seminaries : మత పాఠశాలలు, పురోహిత శిక్షణ నిమిత్తం

Serendipity : యాదృచ్ఛిక ఆవిష్కరణలు

Transcendental : అమూర్త, అలౌకిక

Transformative : అసలు రూపాన్ని మార్చే

BRAOU

## 3.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం - 1

1. (i)

2 (iii)

అభ్యాసం - 2

1 (ii)

2 (iii)

3 (iii)

4. 4.4.5 4.4.6 చదివి అభిప్రాయాలు ఏర్పర్చుకోండి

అభ్యాసం - 3

1. (iii)

2. (iii)

3. (ii)

అభ్యాసం - 4

1. 3.7 విభాగం చూడండి.

2. 3.7 విభాగం చూడండి.

BRAOU

## 3.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. సంస్కృతి పరిణామ సిద్ధాంతాలను చర్చించండి.
2. మానవుల జాతి ప్రత్యేక లక్షణాలను పరిశీలించండి.
3. మతానికి - శాస్త్రానికి మధ్య గల సంబంధాలను పరిశీలించండి
4. విజ్ఞానం, మంత్ర రూపాలపై ఒక వ్యాసం రాయండి.

**II. కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. స్థితి సూచక సిద్ధాంతం అంటే ఏమిటి?
2. "రెండు సంస్కృతుల" అభివృద్ధిపై ఒక వ్యాసం రాయండి.
3. విజ్ఞానం సమైఖ్యపరచడంలోని సమస్యలెట్టివి?
4. పరిణామాత్మక సిద్ధాంతాన్ని వివరించండి.

# భాగం-4 : సామాజిక పరివర్తన, పరిణామం

విషయక్రమం


4.0 లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 పరివర్తనకు సంబంధించిన భావాలు : పరిణామం, అభివృద్ధి-పెరుగుదల

4.2.1 సామాజిక పరివర్తన

4.2.2 అభివృద్ధి

4.2.3 పెరుగుదల

4.3 సామాజిక రూపాల్లో వ్యత్యాసం

4.3.1 సరళమైన దాన్నుంచి సంక్లిష్టం దాకా

4.3.2 ప్రాంతీయ సంస్కృతులు, సాంకేతిక శాస్త్రపరమైన ముందడుగులు, సామాజిక భిన్నత్వం

4.4 వర్గ విభజన ఆవిర్భావం

4.5 మానవ ఆవాసాల క్రమం

4.6 ముగింపు

4.7 ముఖ్యపదాలు

4.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

4.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 4.0 లక్ష్యాలు

మానవులు నూతన పరికరాలని యెలా తయారు చేశారో, సాంఘిక సాంస్కృతిక ఆర్థిక పురోగతి యెలా సాధించారో, భాగం 2లో తెలుసుకున్నాం. ఈ భాగంలో అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పార్శ్వాలను తెలుసుకుంటారు. అభివృద్ధి అంటే సామాజిక, ఆర్థిక వ్యవస్థలతో ముడిపడి ఉందని గుర్తిస్తారు. యీ భాగం చదివిన తర్వాత :

- సమాజాలలో పరివర్తన, పురోగతి పరిణామం అనే భావనల మధ్య తేడా,
- సమాజం సరళ రూపాలనుంచి సంక్లిష్ట రూపాలకు మారడం,
- యేళ్లు గడిచే కొద్దీ మానవ ఆవాసాలు ఎలా జరిగిందీ తెలుస్తాయి.

## 4.1 పరిచయం

మనం ఎక్కువగా సామాజిక పరివర్తన గురించి వింటూ వుంటాం, అంటూ వుంటాం. సమాజం యెంతగానో మారిందన్న విషయం మీకు తెలుసు; నీతులు మారాయి. విలువలు మారాయి; ఆచారాలు మారాయి. తదితర అంశాలెన్నో మారాయి. అయితే యీ మార్పు క్రమం గురించి శ్రద్ధ వహించారా? ఆలోచించారా? ఉదాహరణకు ఆచారాలు మారాయి, అయితే ఆ మార్పులు యెలా జరిగింది? యెందుకు జరిగింది? ఆ మార్పు మంచికా? కాదా? అసలామార్పు అవసరమా? ఇలాంటి ప్రశ్నల్ని సరదాకోసమో, కుతూహలంతోనో అడగడం కాదు. మానవ సమాజ ఇతోధిక పరిణామానికీ, అభివృద్ధికీ ఈ ప్రశ్నలకు సంబంధం ఉంది.

సామాజిక పరివర్తన అనేది అన్ని సమాజాలకీ కీలకమైన అంశమే. ఏ సమాజానికైనా, మారే జీవ సాంఘిక, భౌతిక పరిసరాల కనువర్తనంగా వుండడం, మనుగడకు అవసరం. కాబట్టే మానవులు, వాళ్ల సామాజిక వ్యవస్థలు కాలగతిలో రూపొందడం జరిగింది. పరిసరాల మార్పుతోబాటుగా జరిగింది. సామాజిక మార్పు ఫలితం సామాజిక వ్యవస్థలు భిన్నం కావడం. సాధారణ రూపం నుంచి యీ వ్యవస్థలు సంక్లిష్ట రూపంపొందాయి. యీ సామాజిక వ్యవస్థల పరివర్తన చారిత్రక పరిస్థితుల ప్రభావానికి లోబడి వుంటుంది.

ఇలా అని ఊరికే మానవ సమాజం మారడమనేకాదు. మానవ జీవితానికి సంబంధించిన అనేక రంగాలనీ యిది వృద్ధిచేసింది. భావాలు వృద్ధిచెందాయి, సాంఘిక వ్యవస్థలు అభివృద్ధి చెందాయి, నైపుణ్యాలు కళలు వగైరా అభివృద్ధి చెందాయి. అయితే అభివృద్ధి అంటే యేమిటి?

అభివృద్ధి అనేది పరివర్తన క్రమం, దానికి సమాజాలు సానుకూలమైన విలువల్ని ఆపాదిస్తాయి.

సరళమైన నిర్మాణ రూపాలనుంచి, విధులనుంచి సంక్లిష్టరూపాలకూ విధులకూ మారే సమాజాల్లో వుండే వ్యత్యాసాల గురించీ యీ భాగం తెలియజేస్తుంది. యీ క్రమంలో సాంకేతిక శాస్త్రంలోనూ, ఉత్పత్తి విధానంలోనూ వచ్చే మార్పులు కీలకమైన పాత్రవహిస్తాయి. అయితే యీ భాగం సమాజాల్లో వృత్తిపర వ్యత్యాసాలు వచ్చిన తీరుని, దాన్నిబట్టి ఆవిర్భవించిన వర్గవ్యత్యాసాల గురించీ తెలియజేస్తుంది.

వ్యవసాయ సమాజం నుంచి పారిశ్రామిక సమాజానికి మానవ ఆవాసాలు సాగిన క్రమం, పట్టణ నాగరికతకు స్థిరపడినతీరు, అధికార వ్యవస్థల వంటి వాటిగురించి తెలుసుకుంటారు.

## 4.2 పరివర్తనకు సంబంధించిన భావాలు : పరిణామం, అభివృద్ధి, పెరుగుదల

పరిణామ క్రమంలో సామాజిక నిర్మాణం అనేక మార్పులకు గురవుతోంది. యీ మార్పుల పనిరకాలకు సంబంధించి, సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి సంబంధించి, విలువలకు విశ్వాసాలకు సంబంధించి, అనేక మానవ వ్యవస్థలకు సంబంధించీ వుంటాయి. అయితే జీవపరిణామంలో మాదిరి కాకుండా సామాజిక మార్పులు ఒక క్రమంగా వెనక్కి మళ్లించగలిగేటట్లు వుంటాయి. ఉదాహరణకు కాలక్రమంలో ఓ గ్రామం ఓ పట్టణంగా మార్పుచెందవచ్చు. కాని ఆర్థిక అనుకూలత, స్థల ప్రాముఖ్యం పోయినపుడు నగరం మళ్లీ పతనోన్ముఖమై గ్రామంగా మారవచ్చు. దీన్నే విపర్యయ క్రమం (Reversible Process) అంటారు. అయితే ఒక దశనుంచి మరోదశకు సాగే జీవపరిణామక్రమంలో విపర్యయం అనేది, అంటే వెనక్కి మళ్లడం అనేది వుండదు.

### 4.2.1 సామాజిక పరివర్తన

సామాజిక పరివర్తన అనేది ఓ క్రమం. దీని ద్వారా సామాజిక వ్యవస్థలు, సామాజిక సంబంధాలు, విలువల రూపాలు, ప్రజల నమ్మకాలు మారడం జరుగుతుంది. యిది సమాజంలో అంతర్గత పరివర్తనల ద్వారా జరగవచ్చు. అంటే జనాభా ఒత్తిడి, సాంకేతిక శాస్త్రంలో మార్పులు వంటివాటి వల్ల. లేదా బహిర్గత ఒత్తిళ్లవల్ల. యిందులో యితర సమాజాలతో సంబంధాలు వాణిజ్య వర్తకాల ద్వారా తదితరమైన వాటిద్వారా వుండచ్చు.

సామాజిక పరివర్తన ఒక కాలబద్ధమైన కొలమానానికి సన్నిహితంగా వుంటుంది. యీ సందర్భంలో చిన్న తరహా మార్పులు చూపించవచ్చు. ఓ క్లబ్బో, సమాజమో లాంటి చిన్న బృందంలో నాయకత్వపాత్ర అభివృద్ధి క్రమంగా జరగడం చూపించవచ్చు. ఉద్యోగ నియామక రేట్లలో స్వల్పకాల మార్పులు జరగవచ్చు. వృత్తిపర నిర్మాణాల్లోలాగ దీర్ఘకాలిక మార్పులూ వుండవచ్చు. ఓ సమాజం సాంస్కృతిక జీవితంలో వున్నట్లు చక్రనేమిక్రమ (Cyclical) పరివర్తనలూ వుండచ్చు, కొంతకాలంపాటు వెనకపడిన ఓ శైలి, జీవనశైలి కొంతకాలం విరామం తర్వాత మళ్లీ పుంజుకోవచ్చు.

కొంతమంది సామాజిక శాస్త్రవేత్తల అభిప్రాయంలో సామాజిక మార్పు అనేది కాలగమనంలో మానవుని సాంఘిక ఏర్పాట్లు వెల్లడి కావడమే. అంచేత సామాజిక పరివర్తనా విశ్లేషకులు తమ దృష్టిని సామాజిక రూపాల



BRAOU

కాలగతి వ్యత్యాసాల మీద, జనాభా అనుబంధిత అంశాలమీద, సమాజంలోని సభ్యుల మధ్య ప్రతిచర్యల ధోరణుల మీదా శ్రద్ధగా నిలపాలి. సంస్కృతి ధోరణుల పరివర్తనల్లో విలువలు, విశ్వాసాలు, జ్ఞానం, ప్రపంచ దృక్పథం కూడా భాగంగా వుంటాయి.

## 4.2.2 అభివృద్ధి

అభివృద్ధి అనేది సామాజిక మార్పులో ఒక ప్రత్యేక రూపం. సమాజ సభ్యులు కోరుకున్నట్లు ఒక దిశలో జరిగే మార్పులని యిందులో గర్భితమైన అర్థం. ఎల్.టి. హబ్‌హౌస్ "సోషల్ డెవలప్‌మెంట్" (1924) అనే గ్రంథం రాశాడు. యిందులో అభివృద్ధికి నాలుగు రకాల ప్రమాణ సూత్రాలు ప్రతిపాదించాడు. అని అధిరోహణ క్రమంలో పెరుగుదల, సామర్థ్యం, పరస్పర సహకారం, స్వేచ్ఛ అనేవి. సమాజం తాను ఆశించే లక్షణాల్ని పెంపుదల కావించే సామాజిక వ్యవహారాల స్థితి లేదా స్థానం అనేవాటికి యీ ప్రమాణాల్లో ప్రతి ఒకటీ సూచిస్తుంది.

సమకాలీన సామాజిక శాస్త్ర భాషలో "అభివృద్ధి" అనే మాటను మొదటిసారిగా ఒక తేడాను చూపించడానికి వాడారు. ఆ తేడా యేమిటంటే పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన సమాజాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంగా, వ్యవసాయ ఆధారంగావున్నవి, సాపేక్షంగా తక్కువ ఆదాయ స్థాయివున్నవి. వీటిని అభివృద్ధి చెందుతున్న సమాజాలు అంటారు. రెండవది, అభివృద్ధి చెందే సమాజాలు పారిశ్రామికం అయ్యే క్రమానికి యిది సూచికగా వుంటుంది. అభివృద్ధి అనే అభిప్రాయానికి రెండు ముఖ్య లక్షణాలున్నాయి.

(1) దీనికి అభివృద్ధికి సంబంధించిన యే సామాన్య సిద్ధాంతానికీ సంబంధంలేదు, ప్రస్తుతంలో గమనించదగ్గ ప్రత్యేక తరహా మార్పుని సూచిస్తుంది.

(2) రెండవ లక్షణం యిది ప్రధానంగా ఆర్థికపరివర్తనలకు చెందింది. వీటిని కొంత నిక్కచ్చిగా గుర్తించవచ్చు, కొలవవచ్చు.

అందువలన అభివృద్ధి అనేది సామాజిక పరివర్తనలో ఒక వ్యూహం; అదీ ఒకదిశలో. అది కూడా, యింతకు ముందే చెప్పినట్లు సమాజంలోని సభ్యుల కోరిక మేరకు జరగడం. యిది ఓ సమాజానికీ యింకోసమాజానికీ మారవచ్చు. ఆ సభ్యుల సామాజిక సాంస్కృతిక నేపథ్యం బట్టీ, రాజకీయ భౌగోళిక సన్నివేశంబట్టీ వుంటుంది. అయితే, సాధారణ అర్థం అన్ని సమాజాల్లోనూ ఒకటే. ఇందులో విద్య, వ్యవసాయం, పరిశ్రమ వగైరాలన్నీ ఏకకాలమందే గర్భితమై ఉంటాయి.

అభివృద్ధి లక్ష్యాలన్నీ ప్రత్యేక సామాజిక ఆర్థిక విధానాల నేపథ్యంలో రూపొందుతాయి. అవి ఒక ప్రత్యేక సామాజిక పరివర్తన దిశను సూచిస్తుంది. యీ సందర్భంలోనే మనకు ఎదురయ్యే మరో పదం "ఆధునికీకరణ". దీనికి అలాంటి అర్థమే (Connotation) వుంది. అయితే అభివృద్ధి అనేదాని అర్థంతో కొంచెం విభేదిస్తుంది. దీన్ని "సంప్రదాయం" అనే దానికి భిన్నంగా వాడుతూ వుంటారు.

ఆ రకంగా అభివృద్ధి అనేది సామాజిక పరివర్తన అనే భావనలో ఒక ప్రత్యేక క్రమాన్ని నిర్దేశిస్తుంది. రాజ్యం సంక్షేమ పాత్ర ఆవిర్భావంలో అభివృద్ధి అనేదానికి ఓ భావనగా ప్రాముఖ్యం వచ్చింది. సమాజాలు తమ సామాజిక పరివర్తన క్రమాల్ని ప్రణాళికాబద్ధం చేసుకోవాలి, వ్యవస్థీకరించుకోవాలి. అప్పుడు ప్రజల సంక్షేమం పెరుగుతుంది. ఉదాహరణకు భారతదేశ అభివృద్ధి లక్ష్యాలున్నాయి. ఆధునికీకరణ, ఆర్థిక పెరుగుదల, స్వావలంబన, సమానత్వం అనేవి యీ లక్ష్యాలు. మొదటి పంచవర్ష ప్రణాళికను భారతదేశంలో సాంఘిక, ఆర్థిక, పాదార్థిక లక్ష్య నిర్దేశనతో చేసుకున్నారు. వీటిని ఆర్థిక (Fiscal) , పారిశ్రామిక, వ్యవసాయ పరివర్తనా సిద్ధాంతాలుగా ప్రవేశపెట్టి సాధించాలని ప్రయత్నం జరిగింది.

సామాజిక పరివర్తనలో ప్రణాళికాబద్ధమైనవీ వుండవచ్చు, కానివీ వుండవచ్చు. ఊహించినవీ వుండవచ్చు, ఊహించనివీ వుండవచ్చు. యిందులో సాంఘిక ఉత్పాతాలు, అశాంతులు, యింకా చెపితే యుద్ధం కూడా వుండవచ్చు.

BRAOU

అయితే అలాంటి మార్పులు అభివృద్ధి అనే భావనకిందకు రావు. అభివృద్ధి అంటే సామాజిక పరివర్తన నిమిత్తం ఒక ప్రణాళికాబద్ధమైన దిశ అని యిక్కడ యీలక్ష్యాల్ని స్పష్టంగా చెప్పడం జరిగింది.

### 4.2.3 పెరుగుదల

పెరుగుదల అనే భావన సామాజిక పరివర్తనలో ఒక నిర్దిష్ట రూపానికీ, సమాజానికీ వర్తిస్తుంది. ఆర్థిక పరిభాషలో పెరుగుదల అంటే, సమాజాభివృద్ధి క్రమంలో నిర్దిష్ట వనరుల్ని సామాజిక ఆర్థిక దృష్టితో మదుపు పెట్టడం, అలా పెట్టిన దానివల్ల కోరుకున్నట్టుగా ఒక స్థాయి ఉత్పత్తి మొత్తం, లేదా ఉత్పత్తి సాధించడం. యీ సందర్భంలో అభివృద్ధి స్థాయిని జనాభారీత్యా, ఆర్థికమదుపుల రీత్యా పరిమాణాత్మకంగా గణించవచ్చు. అంచేత అవిధంగా పెరుగుదల అనేది ఒక అభివృద్ధి క్రమం. పెరుగుదలలేకుండా అభివృద్ధిలేదు.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1. సామాజిక పరివర్తన అంటే మీ భావం ఏమిటో ఐదు పంక్తుల్లో రాయండి.

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

2. అభివృద్ధి అనే భావనకు ఎప్పుడు ప్రాముఖ్యం వస్తుంది

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

.............................................................................................................................................

BRAOU

## 4.3 సామాజిక రూపాల్లో వ్యత్యాసం

ఓ వ్యవస్థలోని ప్రాథమిక లక్షణాల రూపాలలో మార్పులు పొందే క్రమమే వ్యత్యాసం. దీన్నుంచి మరింత సంక్లిష్ట జీవిత రూపాలు, సామాజిక వ్యవస్థరూపాలు పుట్టుకొస్తాయి. ఆ రకంగా యిది జీవపరమైనదీ, సామాజిక పరమైనదీ కూడా. యీ క్రమం అనేక కారణాలవల్ల సమాజంలో వస్తుంది. జనాభాపెరుగుదల, ఆహారం యితర వనరులు పెరగడం, సాంకేతికపరమైన నూతన ఆవిష్కరణలు వగైరాలన్నీ యీ కారణాలే. యీ మార్పులవల్ల పాత ఉత్పత్తి పద్ధతులు మారతాయి, వృత్తి పద్ధతులూ మారతాయి. కొత్త వ్యవస్థలూ, సాంఘిక సంస్థలూ పుట్టుకొస్తాయి. అ విధంగా 'సమాజం మార్పు' పరిణామాత్మక క్రమమే వ్యత్యాసం.

### 4.3.1 సరళమైన దాన్నుంచి సంక్లిష్టందాకా

మానవులు, సామాజిక సంస్థలు సరళమైనదాని నుంచి సంక్లిష్టమైన రూపాలకు ఎలా పరిణమించిందీ సాధారణ దృక్కోణంనుంచి చూద్దాం. అడవి దిమ్మరితనం నుంచి, ఆహారసేకరణ నుంచి గ్రామ ఆవాసాల వ్యవసాయాధారిత సమాజందాకా, చివరిగా భారీగా అభివృద్ధి చెందిన పారిశ్రామిక అధునిక సమాజాల దాకా, ఈనాటి సమాజంలోని మహానగర జీవనం దాకా వచ్చాం.

ఈ సామాజిక పరిణామం మెల్లగా, చాలా కాలం సాగింది. మీకు చరిత్ర పూర్వదశ గురించీ, పురావస్తు శాస్త్రం గురించీ యిప్పటికే పరిచయం అయింది. యీ విభాగాల అధ్యయనంవల్ల మానవులు, సమాజం ఎలా పరిణామం చెందిందీ స్పష్టంగా తెలుస్తుంది. సామాజిక వ్యవస్థల పరిణామంతో పాటే పరికరాలు, సాంకేతిక జ్ఞానం కూడా పరిణామం చెందాయి. తొలి రాతియుగంలో, మొదటి మానవులు గులకరాళ్లని పనిముట్లుగా వాడారని మనకు తెలుసు. తర్వాత ద్విశూల రాతిపనిముట్లు వచ్చేయి. చెక్కి, కోసే వాటిని తయారు చేసుకున్నారు. నిప్పు కనిపెట్టేరు. దాని ఉపయోగాలు తెలుసుకున్నారు. ఆ దశ చివరికి చేరేటప్పటికి తలదాచుకునేందుకు ఆవాసాల్ని యేర్పాటుచేసుకోవడం వచ్చింది. వేటాడీ, ఆహారం సేకరించుకునీ బతికేరు. ఆస్తికి సంబంధించిన భావాలూ, వస్తు వినిమయం మొగ్గదశలో ముందుకు వచ్చేయి.

సాంస్కృతికంగా కూడా తొలిరాతియుగం వాళ్లు మృతుల్ని ఖననం చెయ్యడంతో మొదలైంది. మృతులకు అవీ యివీ సమర్పించడం కూడా వచ్చింది. మంత్రతంత్రాలు అనుసరించేవాళ్లు. నమ్మకాలు పెంచుకున్నారు. దీని పర్యవసానంగా మతాలు పుట్టుకొచ్చేయి. భిన్న భిన్న బృందాలుగా, దండులుగా వ్యవస్థీకృత జీవనమూ వచ్చింది. స్త్రీపురుషుల మధ్య, వయస్సు భేదం వున్నవాళ్లమధ్య ఓ రకమైన శ్రమ విభజనా వచ్చింది. అలాగే నైపుణ్యాలు ప్రత్యేకం అవడమూ వచ్చింది.

ఈ దశదాటింది. మధ్యరాతియుగం వచ్చింది. యీ దశలో తీవ్రమైన శీతోష్ణస్థితి మార్పులు జరిగేయి. దానితో మనుషులు జీవన విధానాన్ని మార్చుకోవాల్సి వచ్చింది. హిమం కరిగిన (glaciation) తర్వాత యూరప్‌లో కొత్త అడవులు పెరిగాయి. ఆసియా, ఆఫ్రికాలో సగం యెడారి భూమిగా మారడం జరిగింది. దానితో వాళ్లు వలసపోవాల్సి వచ్చింది. కొత్త సవాళ్లని ఎదుర్కొనేందుకు కొత్త సాంకేతిక జ్ఞానం పెంచుకోవాల్సి వచ్చింది. యీ పరిణామ క్రమంలో మనకి కనిపించేది సరళసామాజిక రూపాలనుంచీ, వ్యవస్థలనుంచీ, యింకా అలాంటి వాటినుంచీ సంక్లిష్టమైన వాటివేపు సాగడం.

### 4.3.2 ప్రాంతీయ సంస్కృతులు, సాంకేతికపరమైన ముందడుగులు, సామాజిక భిన్నత్వం

ఈ దశలో పరిణమించిన ప్రతిసామాజిక బృందానికీ దాని దాని విశిష్ట సంస్కృతి వుండింది. ఉదాహరణకు తొలినాటి గుహ జీవులకు, బుష్‌తెగ వాళ్ళకు ఆహారానికి సంబంధించీ, పరికరాలకు సంబంధించీ, ఆవాస స్థలాలకు సంబంధించీ వాళ్ల ప్రత్యేక జీవనశైలులు వుండేవి. గుహల మనిషికి బొమ్మలు గీయడం తెలుసు. దానితో బయట తను చూసినదాన్ని గీయడం మొదలుపెట్టేడు. అదృష్టవశాత్తు మనకి కొన్ని కుడ్య చిత్రాలు దొరికాయి.





పటం 13 కుడ్య చిత్రాలు, చెక్కడాలు (అల్టామిర్ స్పెయిన్)

భిన్న ప్రాంతాల్లో సాంస్కృతిక క్రమ పరిణామం భౌగోళిక భిన్నత్వాల మీద ఆధారపడ సాగింది. ఉదాహరణకు, కొయ్యని తొలిచిన దుంగల్ని నీటిమీద మనుషులు వాడే సమయంలో ఆఫ్రికాలో కొయ్యతో తయారుచేసిన చిన్న పడవల్ని చేపల వేటకు వాడటం వచ్చింది.

ఇంతకీ యిక్కడ నొక్కి చెప్పదలచుకున్న విషయం యేమిటంటే అన్ని ప్రాంతాల్లోనూ ఒకే రకం సంస్కృతి వుండే అవసరంలేదు. స్పెయిన్‌లోని గుహ నివాసులు కుడ్య చిత్రాలు అద్భుతంగా గీస్తూ వుంటే, యితర ప్రాంతాల్లోని గుహ మనుషులు గీతలు గియ్యడం నేర్చుకుని వుండచ్చు. ఆరకంగా మొదటి రకం మనుషుల సాంస్కృతిక అభిలాషలు తెలుస్తూవుంటే రెండవ తరహా వాళ్ల సంస్కృతి గురించి యేమీ తెలియదు.

సాంఘిక పరిణామం తరవాతి దశలో, అంటే కొత్తరాతియుగంలో, మౌలికమైన సాంకేతిక, సామాజిక విప్లవం జరిగింది. అదేమిటి అని సహజంగానే మీరు అడగవచ్చు. అది ప్రధాన వనరుగా ఆహారోత్పత్తికి వ్యవసాయం వైపు మళ్లడం. యీ దశలో మానవులు ప్రకృతి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడడం సాపేక్షికంగా తగ్గింది. వాళ్లు తమ ఆహారాన్ని తామే ఉత్పత్తి చేసుకునే స్థితి వచ్చింది, స్థిర ఆవాసాల నిర్మాణం జరిగింది.

ఇవాళ సమాజం సాంస్కృతిక, సాంకేతిక రంగాల్లో చాలా పురోగతి సాధించబట్టి పైన చెప్పుకున్న దాని ప్రాముఖ్యం మనకి అంతగా పట్టకపోవచ్చు. కాని ఆనాటి పరిస్థితులని బట్టి చూస్తే, అంటే సుమారు 50వేల యేళ్లనాడు ఆమాత్రం పురోగతైనా మనుషులకు చాలా గొప్ప కిందే లెక్క. సాంకేతిక పురోగతికీ, ఉత్పత్తి విధానానికీ సాంఘిక సంబంధాలకీ మధ్య సన్నిహిత బంధం వుంది. మానవ సమాజ చరిత్రని చూస్తే మీకీ విషయం వెల్లడవుతుంది. ఈ బంధాన్ని గురించి సూక్ష్మంగా తెలుసుకుందాం.

అతి ఆదిమ సమాజాల్లో, మానవులు సాంకేతిక విజ్ఞానాన్ని ఉత్పత్తి విధానాన్ని మెల్లిగా వృద్ధి చేసుకుంటూ వున్నదశలో, వాళ్ల సామాజిక నిర్మాణం సాదాగా వుండేది. అందులో

- సాంకేతిక పరమైన ప్రాథమిక జ్ఞానం, అంటే రాళ్ల శల్య పరికరాలు,
- నమ్మకాలకీ, బంధుత్వానికీ, కుటుంబ వ్యవస్థకీ సంబంధించిన ప్రాథమిక అంశాలు,
- ప్రతీకల్ని, హావభావాల్ని, ఓ రకం భాషని (దీన్ని గురించి మనకి నిజంగా యేమీ తెలియదు) వ్యవహారంలో వాడడం వుండేవి.

ఈ దశలో మిగులు ఉత్పత్తిలేదు. అంచేత వర్గ వ్యత్యాసం కాని, అంతస్తుల విభజనగానీ లేవు. మనుషులు చిన్న బృందాలుగా, దండులుగా నివశించేవాళ్లు, ఓ చోటునుంచి యింకో చోటుకు మారుతూ దిమ్మరి బతుకు గడిపేవాళ్లు. అయితే వాళ్ల కదలికలు ఆహారం లభ్యం అవడం మీదనే ఆధారపడి వుండేవి.

అయితే వ్యవసాయం రాకతో ఏం వ్యత్యాసం వచ్చింది? అది సామాజిక పరిణామంలో ఒక మలుపు అనే చెప్పాలి.

మనుషులకి ఆహారోత్పత్తి చెయ్యడం యెలా పట్టుబడింది అనేది చెప్పడం సులభం కాదు. బహుశా మొక్కలు, చెట్లని చూసి నేర్చుకుని వుంటారు. ఆహారం పండించుకోవాలి అన్నది నిర్ణయించుకున్నాక వాళ్ల జీవితంలో గొప్ప మార్పు వచ్చింది. దిమ్మరి జీవితం నుంచి స్థిరజీవనం వచ్చింది. యిదినిజంగా అతి సంపూర్ణమైన విజయం - మానవ జీవన విధానంలో ఒక విప్లవం.



పటం 14 నాట్లు వెయ్యడం

BRAOU

స్థిర నివాసం రాకలోని అంతరార్థం యేమిటి?

- ఎక్కువ కాలం ఒకేచోట వుండాలీ అంటే గుడిసెలాంటి నిర్మాణాల అవసరం.
- తొలిదశలో ఆహారోత్పత్తి అవసరాలు తీరేటంత వుండకపోవచ్చు. దాంతో ఆహారోత్పత్తితోబాటుగా ఆహార సేకరణా కొనసాగి వుండచ్చు.
- ఆహారోత్పత్తిని పెంచుకొనేందుకు మనుషులు ప్రయోగాలు చేసి కొత్త పనిముట్లని కనిపెట్టి వుంటారు. ఉదాహరణకు రేఖాగణితాకృతి పరికరాలు రూపొందించడం. కొడవలిని పోలిన పరికరాన్ని దేన్నో పోలిన ఒకటిని. వాడినట్లు సూచిస్తుంది, యిది 10,000 నుంచి 8000 వేల యేళ్లనాటి విషయం. భారతదేశంలో అలాంటి సూక్ష్మశిలా పరికరాలు గుజరాత్‌లో దొరికేయి. వాటిని ఎముకతోనో, కొయ్యముక్కతోనో చేసేవారు. ఒక విధంగా కొడవలిలాంటి సంక్లిష్ట పరికరం అది.



పటం 15 ఏకశిలా (రేఖాగణితాకృతిగల) పరికరాలు (గుజరాత్ క్రీ.పూ.10000-8000)

- తొలి నాట్ల కార్యక్రమాలు తవ్వకం కర్రలతో సాగివుంటాయి. తర్వాత తాళ్లతో, నాగలి కొర్రు వచ్చి వుంటాయి.
- జంతువుల్ని మచ్చిక చేసుకొని, అనేక రకాల పనులకు వాడుకోవడం మొదలైంది.
- వ్యవసాయం వచ్చిందీ అంటే పాదార్థిక వనరులని (ఆహారం లాంటివి) మరింత శ్రమతో ద్విగుణీకృతం చెయ్యడమే. దీనివల్ల అధికోత్పత్తి (అంటే అవసరాలు తీరగా) అన్నమాట, తర్వాత మిగులు ఉత్పత్తి అన్నదానికి దారితీసింది. యిక్కడినుంచి వస్తువినిమయ విధానానికి శ్రీకారం చుట్టడం జరిగింది.
- దీన్నుంచి శ్రమవిభజన వచ్చింది. అంటే అది నైపుణ్యాలకు సంబంధించి మాత్రమే వుండేది. స్త్రీ, పురుష విభేదం మీదా, వయసునిబట్టి శ్రమ విభజన వచ్చి వుంటుంది.
- శ్రమ విభజన వల్ల ప్రత్యేక సామాజిక వ్యవస్థలు వచ్చేయి. పాలనా రూపాలు వచ్చేయి.
- శ్రమ విభజన వల్ల కొంతమంది ఆహారోత్పత్తి నుంచి బయట పడ్డారు. ఆహారోత్పత్తికి అవసరంలేని యీ జనం తమనైపుణ్యాల్ని కళలకు, చేతివృత్తులకు, పరికరాల తయారీకి వినియోగించేవారు.

ఒకరితో ఒకరికి సంబంధాలు పెరిగేయి. జ్ఞానం పొగైంది. వీటివల్ల పరిణామ గతి వేగం పుంజుకుంది. జనాభా పెరుగుదలలో యీ గమనవేగం యింకా పెరిగింది. విశ్వాసాలు ఆవిర్భవించాయి, సామాజిక నిర్మాణంలో వ్యత్యాసం లాంటివి వచ్చాయి.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. యీ కింది వాటిలో యేది ఒప్పు ( ✓ ) యేది తప్పు (x)

   (i) సాంస్కృతిక అభివృద్ధి యావత్ ప్రపంచంలోనూ ఏకకాలమందే జరిగింది ( )

   (ii) కొత్తరాతి యుగంలో ఏకశిలా పరికరాలు కంచుతో తయారయ్యేయి ( )

   (iii) వ్యవసాయానికి మారడం సామాజిక పరిణామంలో మహత్తర విజయం ( )

2. సామాజిక పరిణామం మీద స్థిర అవాస జీవితాల ప్రభావం గురించి 100 మాటల్లో రాయండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 4.4 వర్గ విభజన ఆవిర్భావం

అభివృద్ధి క్రమంలో అత్యంత ప్రముఖమైంది లోహ ఆవిష్కరణ, దాని ఉపయోగాల గురించి తెలియడం. గోర్డన్ చైల్డ్ అనే రచయిత చరిత్ర పూర్వకాలం గురించి అధ్యయనం చేసిన గొప్ప పండితుడు. ఆయన ఉద్గ్రంథం "మాన్ మేక్స్ హిమ్‌సెల్ఫ్" (Man Makes Himself) అనేది. అందులో ఆయన రాసిన విషయం.

"రాతిగొడ్డలి వుంది. దీన్ని స్వయంపోషకంగా వున్న వేటగాళ్ల బృందం, రైతుల బృందంలోని ఏ మనిషైనా తయారుచేసి, వాడుకోవచ్చు. యిందుకు ప్రత్యేక నైపుణ్యం, శ్రమా అవసరంలేదు. ఆ బృందం బయటి వృత్తినైపుణ్యమూ అక్కర్లేదు. దీని స్థానంలో కంచుగొడ్డలి వచ్చింది. అది దానికంటే మేలైన పరికరం మాత్రమే కాదు, అది మరింత సంక్లిష్ట ఆర్థిక, సామాజిక నిర్మాణాన్ని సూచిస్తుంది. కంచు పోతపొయ్యడం సంక్లిష్టమైన వ్యవహారం. ఆహారాన్ని ఉత్పత్తిచేసుకుంటూనో, సంపాదించుకుంటూనో లేదా పిల్లల్ని సాకుతూనో విరామసమయాల్లో ఒకళ్లు చెయ్యగలిగినా అంత సులువుకాదు. ఇది నిపుణుల పని. ఈ నిపుణులు ప్రాథమిక ఆహారం అవసరాలు తీరడానికి ఇతర నిపుణుల మిగులు ఉత్పత్తి మీద ఆధారపడాలి."

కాంస్యయుగంలో ఆయుధాలు, పరికరాలు, అలంకార వస్తువులు వంటి పరిమితమైన వాటి కోసమే లోహం వినియోగంలో వుండేది. అయితే ఇనుము ఆవిష్కరణ, దాన్ని కరిగించడం (Smelting) మానవ చరిత్రను మరో విప్లవానికి నడిపించాయి. ఇనుము గట్టిలోహం. పరికరాలు (నాగలి లాంటివి) దీనితో తయారైనవి వ్యవసాయాన్ని దాని ద్వారా మానవ చరిత్రను మరింతగా ముందుకు తీసుకుపోయాయి.



పటం 16 ఇనుప పనిముట్టు (తక్షశిల క్రీ.శ. 1-5 శ.)

BRAOU

మానవులు నీటిపారుదల, అంటే నీటిని నిలవ చేయ్యడం, వంటి పురోగామి నైపుణ్యాలనీ సాధించారు. క్రమేణా మరింత మిగులు ఆహారం ఉత్పత్తి అయింది.

చక్రం ఆవిష్కరణ వల్ల ప్రయాణం, రవాణా వేగవంతమయ్యాయి. కాంస్యయుగం నాగరికతలు వాళ్లు అధిక భాగం ఒకరితో ఒకరు సంబంధాలు కలిపించుకున్నారని యిప్పటికి రూఢి అయింది. ద్రవ్యంగా నాణేలు వచ్చేయి. దానితో వస్తు వినిమయం పోయింది. కాంస్యయుగంలోనే కొలతలు, తూనికలు వచ్చేయి. మానవాళి అన్ని రంగాలలోనూ అభివృద్ధికి సాగే పథం మీదకు వచ్చింది.

సమాజంలో యీ మార్పులు జరిగాయి. వీటితోబాటే సంబంధాలూ మారజొచ్చాయి. మిగులు ఆహారోత్పత్తితోబాటు వర్గ అంతరాలూ ఏర్పడ్డాయి. ఉత్పత్తి సాధనాల యజమానులూ, స్వంతదారులూ వున్న వర్గం వచ్చింది. అటుపక్క ఈ యజమానులకు సేవచేసే ఉత్పత్తిదారులూ, శ్రామికులూ వచ్చారు.



పటం 17 త్రాసు, తూకం రాళ్లు (సింధునదీనాగరికత క్రీ.పూ.3500 - 2500)

BRAOU

ఈజిప్టు, గ్రీసులాంటి కొన్ని సమాజాల్లో బానిసవిధానం ఏర్పడింది. కొద్దికాలంలోనే యీ వ్యవస్థ ఒక ఉత్పత్తి విధానం అయింది. బానిసల్ని వ్యవసాయం పనులకు నిర్మాణానికీ ఉపయోగించుకునేవాళ్లు. యీ బానిసల్ని వస్తువు మాదిరిగానే అమ్మేవాళ్లు.

యూరప్‌లో కొన్ని ప్రాంతాల్లో భూస్వామ్య దాస్య వ్యవస్థ, ఫ్యూడల్ వ్యవస్థ వచ్చాయి. రాబోయే భాగాల్లో ఈ విషయం తెలుసుకుంటాం.

## 4.5 మానవ ఆవాసాల క్రమం

ఇలాంటి ఉత్పత్తి విధానంలోని కొన్ని ముఖ్యాపార్శ్వాల గురించి మీకిప్పటికే పరిచయం చేశాం. సాంకేతిక జ్ఞానం, భౌగోలిక పరిస్థితులు వగైరాలు సామాజిక పరివర్తనకు, పరిణామానికీ, మానవ స్థిర ఆవాసాలకీ దోహద పడ్డాయి. యీ విభాగంలో సంబంధిత అంశాలు మరిన్నిటిని చూద్దాం. మానవులు స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకోవడానికి యివి కీలక పాత్ర వహించాయి.

(1) స్త్రీలు స్థిర నివాసాలకు కీలక పాత్ర వహించారు. స్త్రీలే మొక్కలనీ, పళ్లనీ, కాయగూరల్ని పెంచడంలో ముఖ్యంగా ముందు వున్నారని చరిత్ర పూర్వ దశను అధ్యయనం చేసే విద్యార్థులు గుర్తిస్తారు. నేలని వాళ్లే దున్నేవారు. మొక్కల్ని పెంచేవారు. పశువుల్ని పెంచేవాళ్లు, ఆహారంకోసం ఈ క్రమం స్త్రీ, పురుషుల మధ్య శ్రమవిభజనతో సాగివుంటుంది. మగాళ్లు వేటకు వెళ్లినపుడు ఆడవాళ్లు యీ పనులు చేసేవారు.

(2) మానవులు స్థిర నివాసాలు యేర్పరచుకునేందుకు కుటుంబం, గణం, తెగ వగైరాల్లాంటివీ తోడ్పడి వుంటాయి. దీనివల్ల చిన్న గ్రామాలు, పల్లెలూ ఏర్పడ్డాయి. ఈ ఆవాసాలని ఎంపిక చేసుకోవడానికి భౌగోళిక సౌకర్యాలు, అంటే నేల, నీటి వనరులు, శీతోష్ణస్థితుల వంటివి కారణం అయివుంటాయి.

(3) నీటి సరఫరా క్రమం తప్పకుండా వుండాలీ అంటే నదులు ముఖ్యం. అంచేత మానవుల తొలి ఆవాసాలు నదీలోయల్లోనే రూపు దిద్దుకోవడం వింతేమీకాదు. ప్రాచీన మహా నాగరికతలన్నీ నదీతీరాల్లోనే వెలిశాయి.

(4) మానవుల స్థిర ఆవాసాలకు వ్యవసాయం ప్రాణభూతమైన పాత్ర పోషించిందని ముందే చూశాం.

(5) స్త్రీ, పురుష భేదం మీద ఆధారపడి యేర్పడ్డ శ్రమ విభజన క్రమేణా ప్రత్యేక బృందాలకు, అంటే ప్రత్యేక వృత్తి అందుకున్న వాళ్లకూ విస్తరించింది. భారతదేశంలో వృత్తిపర శ్రమవిభజన వంశపారం పర్యంగా సంక్రమించేదిగా మారింది. కులవ్యవస్థ రూపం తీసుకుంది, అనేక దశలను దాటింది.




కుల వ్యవస్థ పరిణామంలో దశలు

మొదటి దశ  వృత్తిపర విభజనను బట్టే కులం, వంశపారంపర్యంకాదు. వృత్తితోబాటు కులం మారింది. వృత్తిని యెంచుకునే స్వేచ్ఛ.

రెండవ దశ  కులం వంశాన్నిబట్టి సంక్రమించింది, అంటే పుట్టుకతో అయితే వృత్తిస్వేచ్ఛ. అంటే, శూద్రుడు బ్రాహ్మణుని పని చెయ్యవచ్చు. కాని శూద్రుడనే పిలిచేవాళ్లు.

మూడవ దశ  వృత్తి, కులం రెండూ వంశపారంపర్యమే. కులాన్ని బట్టి వృత్తి.

నాల్గవ దశ  కులం ఉపశాఖలుగా విడిపోవడం.

(6) స్థిరావాసాలు యేర్పడి సామాజిక పరిణామం జరగడంలో కొన్ని రాజకీయ వ్యవస్థలు ఆవిర్భవించాయి. గ్రామ, సభ, గ్రామాధికారి, రాజు, మంత్రిమండలి వంటివి. వీటివల్ల మానవ ఆవాసాల అభివృద్ధి మరింతగా సాగింది.

(7) వర్తకం అభివృద్ధి చెందింది. సాంకేతిక జ్ఞానం, ప్రత్యేక నైపుణ్యాలు అభివృద్ధిచెందాయి. మానవ స్థిరావాసాలు పట్టణాలుగా, నగరాలుగా రూపుపొందాయి. పట్టణ స్వభావం వున్న నాగరికతలు ఆవిర్భవించాయి. గ్రామీణ ప్రాంతంనుంచి పట్టణ సమాజానికి మారినప్పుడు కనిపించిన కొన్ని లక్షణాలు :

- బస్తీలు వ్యాపార కేంద్రాలయ్యాయి.
- బస్తీలు అధికార కేంద్రాలు, పాలనా కేంద్రాలుగా మారాయి.
- కొన్ని నగరాలని యాత్రాస్థలాలుగా స్థాపించారు.
- కొన్ని పారిశ్రామిక సమాజాల్లో పారిశ్రామిక విప్లవం నగరాల పొందికను సంపూర్ణంగా మార్చివేసింది.
- పట్టణ, గ్రామీణ స్థిరావాసాల్లో వృత్తిపర నిర్మాణాల ఆధారంగా తేడాలు ఏర్పడ్డాయి.
- బస్తీ నివాస గృహాల్లో వ్యవసాయేతర వృత్తులు, గ్రామీణ ప్రాంతంలో ప్రధానంగా వ్యవసాయం.

BRAOU

- వ్యవసాయ వృత్తుల మీద ఆధారపడ్డ నిర్మాణం నుంచి వ్యాపారం, పరిశ్రమలు, సేవలు ఆధారంగా యేర్పడ్డ నిర్మాణంతో పట్టణ జీవితం ఆవిర్భవించింది, అభివృద్ధి చెందింది.

వీటి గురించి రాబోయే భాగాలలో తెలుసుకుంటారు. సామాజిక పరిణామ గతిని శాస్త్రసాంకేతిక రంగాల అభివృద్ధి అద్భుతంగా సాగింది. యివాళ అభివృద్ధి చెందని పారిశ్రామిక సమాజాలు పరిణామంలో పారిశ్రామికానంతర దశ విభాగంవేపు సాగుతున్నాయి. కొందరు సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం సాంకేతిక నిపుణులు, శాస్త్రజ్ఞులు, మేధావులు సమాజం మీద ఆధిపత్యం వహించే దశ అది.

### మానవ స్థిర ఆవాసాలు సాగిన క్రమం




### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3

1. యీ కింది యేది ఒప్పు ( ✓ ) యేది తప్పు (x)
   - (i) మానవ సమాజాల పరిణామం మీద లోహ ఆవిష్కరణ ప్రభావం యేమీలేదు ( )
   - (ii) కొన్ని ప్రాచీన సమాజాల్లో బానిస విధానం ఒక ఉత్పత్తి విధానం ( )
   - (iii) స్త్రీలు మొక్కల పెంపకం ప్రారంభించారు ( )
   - (iv) మహానాగరికతలన్ని ఎడారుల్లో వికసించాయి ( )
2. మానవ స్థిర ఆవాసాల పరిణామానికి స్త్రీలు చేసిన దోహదం

   ..................................................................................................

   ..................................................................................................
3. కుల వ్యవస్థ రూపుతీసుకున్న నాలుగుదశలు ఏవి? వందమాటల్లో రాయండి

   ..................................................................................................

   ..................................................................................................

   ..................................................................................................
4. గ్రామీణ, పట్టణ ఆవాసాల మధ్య భేదాలగురించి ఐదు వాక్యాలలో రాయండి

   ..................................................................................................

   ..................................................................................................

   ..................................................................................................

BRAOU

## 4.6 ముగింపు

సామాజిక పరిణామ క్రమం అనేది అన్ని సమాజాల్లోనూ వుంటుంది. అయితే దీని విభిన్న రూపాలను ఒక భావనగా అర్థంచేసుకోవడానికి దాని పరిణామం, పెరుగుదల, అభివృద్ధి అనే సంబంధిత భావనలనుంచి వేర్పాటుచేసి చూడాలి. జీవపరిణామం సరళం నుంచి సంక్లిష్ట రూపాలకు జీవితం మారడం, యిది వెనక్కి మళ్లించలేనిది.

సామాజిక పరివర్తన కొన్ని పరిణామ క్రమాల వల్ల నియంత్రితం అవుతుంది. అయితే కొన్ని సందర్భాల్లో యీ క్రమాన్ని వెనక్కి మళ్లించవచ్చు. పెరుగుదల, అభివృద్ధి, పురోగతి అనేవి ఆదర్శనీయమైన మార్పులు. యివి సాధారణంగా మానవ ప్రయత్నం, ప్రణాళికలను బట్టి వుంటాయి.

పరివర్తన క్రమంలో సమాజాలు ఒక దాన్నుంచి మరోదానికి మారడం వుంటుంది. వాటి వ్యవస్థ విభిన్నం కావడం వుంటుంది. దీని పద్ధతులు, సాంస్కృతిక ధోరణులు విభిన్నం కావడం వంటిది. యీ కదలిక సరళమైన దాన్నుంచి సంక్లిష్టమైన దానికి. ఈ క్రమంలో సాంకేతిక అభివృద్ధి ముఖ్యపాత్ర వహిస్తుంది. దీనివల్ల ప్రకృతి శక్తుల్ని మరింతగా నియంత్రించవచ్చు. ఆహారం మిగులు పెంచుకోవచ్చు. మానవ బృందాలు స్థిరనివాసం పెరుగుతుంది. వార్తా వినిమయం పెరుగుతుంది. పల్లెలు పట్టణాలు అవుతాయి. నగరాలవుతాయి. నూతన అధికార వ్యవస్థలు, సాంఘిక వర్గాలు, ప్రభుత్వరూపాలు వస్తాయి.

## ముఖ్య పదాలు

| | |
|---|---|
| Conoes | తెగలవాళ్లు ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో వాడిన చిన్న వెడల్పు తక్కువ పొడవాటి పడవలు. |
| Connotation | పదానికి వున్న అసలు అర్థంతోపాటువున్న యితర అర్థం. |
| Diffusion | చెదరడం, విస్తరించడం. |
| Fiscal | ద్రవ్య సంబంధమైన, పన్నులు, ఆధాయంవగైరా |
| Glaciation | భూమ్మీద చాలాభాగం మంచుతో కప్పబడిన నాటి రోజుల్లో హిమం యేర్పడ్డం |
| Guild | వృత్తిపర ప్రత్యేకతవల్ల యేర్పడిన బృందం- ముఖ్యంగా చేతివృత్తుల వాళ్లని, మధ్యయుగాల్లో |
| Heterogeneity | పుట్టుక నుంచి భిన్న మూలాల ద్వారా ఏర్పడ్డ భేదాలు. |
| Intellectual | బౌద్ధిక వ్యాపారం |
| Quantum | ఒక కాలంలో చాలినంత పరిమాణం |
| Retrogress | వెనక్కి మళ్లడం, తక్కువ స్థాయికి దిగడం |
| Smelting | ముడి లోహంనుంచి లోహం తీసేప్రక్రియ |
| Vagaries | వివరణకు లొంగని కదలికలు |

## 4.8 అవగాన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

1. ఉపవిభాగం 4.2 చూడండి
2. ఉపవిభాగం 4.2.2 చూడండి.

అభ్యాసం 2

1. (i) X (ii) X (iii) ✓ (iv) ✓
2. ఉపవిభాగం 4.3.2

అభ్యాసం 3

1. (i) X (ii) ✓ (iii) ✓ (iv) X
2. ఉప విభాగం 4.5.(i) చూడండి
3. ఉప విభాగం 4.5 చూడండి
4. ఉప విభాగం 4.5 (7) చూడండి.

BRAOU

## 4.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. పరిణామం, మార్పు, అభివృద్ధి వంటి భావనల మధ్య గల బేధాన్ని వివరించండి.
2. అభివృద్ధి భావనపై ఒక వ్యాసం రాయండి.
3. సామాజిక సంస్థలు సరళమైన వాటినుండి, సంక్లిష్టమైనవిగా ఎలా పరిణామం చెందాయి?
4. సమాజంలో జరిగిన వర్గ విభజన ప్రక్రియను పరిశీలించండి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. సామాజిక మార్పు అంటే ఏమిటి?
2. పెరుగుదల భావనను నిర్వచించండి.
3. మానవులు స్థిరనివాసాలను ఏర్పరచుకోవడంలో స్త్రీల పాత్ర ఏమిటో వివరించండి.
4. కుల వ్యవస్థ ఆవిర్భావంపై ఒక వ్యాసం రాయండి.

BRAOU

# ఖండం II

## సామాజిక పరిణామ దశలు

BRAOU

BRAOU

# భాగం - 5 : సంచార, నదీ లోయల నాగరికతలు

విషయక్రమం


5.0 లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 తొలినాగరికతలు విలసిల్లడానికి కారణాలు

5.3 మూడు విశిష్ట నదీలోయ నాగరికతల ముఖచిత్రం

5.4 దిగువ మెసపటోమియా నగరవాసులు

5.4.1 సుమెరియా నాగరికత

5.4.2 రాజు అధికారానికి ఆధారాలు

5.5 ఈజిప్టు

5.5.1 ఈజిప్టు సంస్కృతి

5.5.2 పరిపాలన

5.6 హరప్పా నగర నాగరికత

5.7 ముగింపు

5.8 ముఖ్యపదాలు

5.9 అవగాహన ప్రశ్నలకు - జవాబులు

5.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు


B R A O U

## 5.0 లక్ష్యాలు

తొలి వ్యవసాయ సమాజాలు నాగరికత దశకు పరివర్తన చెందిన తీరు గురించి లోతుగా చూసేందుకు యీ భాగం ఉద్దేశించబడింది. ఈ పరివర్తనలో సంక్లిష్టంగా మారిన సామాజిక వ్యవస్థ, పట్టణ అభివృద్ధి, పురోగమించిన వాణిజ్యం, విపణి, రాజకీయ సాంస్కృతిక వ్యవస్థలు చర్చనీయాంశాలు.

ఈ భాగం చదివితే కింది అంశాలు వివరించగలరు.

- మెసపటోమియా, ఈజిప్టు, మొహెంజోదారో, హరప్పాలాంటి నదీతీరాల నాగరికతలు,
- యీ నాగరికతల సాంఘిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వైనం వాటి అద్వితీయ లక్షణాలు,
- యీ నదీతీర నాగరికతల్లో జరిగిన సామాజిక, ఆర్థిక కాలక్రమ పరిణామాలు,
- రాజకీయ వ్యవస్థలకీ, పట్టణ కేంద్రాలకీ మధ్య జరిగిన ప్రతిచర్యలు, సాంస్కృతిక నమూనాలు

## 5.1 పరిచయం

వ్యవసాయ సమాజాలకంటే నదీలోయ నాగరికతలది కచ్చితంగా మెరుగైన దశ అని చెప్పాలి. యీ క్రమం ఒక రూపు తీసుకోవడానికి కొంత వ్యవధి పట్టింది. క్రీ.పూ. 2600 దాకా సింధునాగరికత ఆవిర్భవించలేదు. నాగరికత అనేది కేవలం వ్యవసాయ సమాజాల వలననే ఆవిర్భవించలేదు. ఎందుకంటే నాగరికత అభివృద్ధి అనేది తెగ నాయకుల రక్తసంబంధ రాజ్యాల స్థానంలో వ్యవస్థీకృత రాజ్యాల ఏర్పాటు, పట్టణ కేంద్రాల అవిర్భావం, పౌర అధికారులు, సాంస్కృతిక నిపుణులు, లిఖిత పత్రాలు, విపణి వ్యాపార వాణిజ్యాలు లాంటి కొత్త వ్యవస్థల ఏర్పాటు

మీద ఆధారపడి వుంటుంది. యివి వ్యవసాయ సమాజాల్లో వుండేందుకు అవకాశంలేదు. ఎందుకంటే అది సరళమైన సమాజంమీద ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. మెసపొటేమియా, ఈజిప్టు, మొహెంజోదారో, హరప్పా అనేవి ప్రముఖ నదీలోయ నాగరికతలు. ఇవి టైగ్రిస్, యూఫ్రేట్స్, నైలు, సింధునదుల ప్రాంతాలలో ఏర్పడ్డాయి. యీ నదుల వరదలు మైదానాల మీదకు వచ్చేవి. దానితో నేల సారవంతమయ్యేది. అక్కడి సాగువల్ల ఆర్థికంగా మిగులు దిగుబళ్లు వచ్చేవి. యీ నదీలోయ ప్రాంతాల్లో గొప్ప పట్టణ నాగరికతలు వికసించేయి. దీనివలన ఈ ప్రాంతాలలో కళలు, వాణిజ్యం, ఏకీకృత సంక్లిష్ట రాజకీయ వ్యవస్థలు రూపు తీసుకోవడానికి దోహదపడ్డాయి. యీ నాగరికతల పరిణామ కాలక్రమాన్నిబట్టి గణనీయమైన సామాజిక పరివర్తన ఓ సహస్రాబ్దిపాటు జరిగిందని మీకు తెలుస్తుంది. దీనివల్ల రవాణా, నౌకాయానం, వాస్తుశిల్పం లాంటివాటిలో సాంకేతికంగా నవీనమైనవి వచ్చేయి. సాంస్కృతికంగా సున్నితమైన రీతులకి యివి తోడు అన్నమాట.

## 5.2 తొలినాగరికతలు విలసిల్లడానికి కారణాలు

ఇపుడు తొలి నాగరికతలు విలసిల్లడానికి దోహదపడ్డ అంశాలేమిటో చూద్దాం. పటాన్ని చూసినట్టయితే మొదటి నాగరికతలు తొలి వ్యవసాయప్రాంతాల్లో ఉదయించలేదని తెలుస్తుంది. అదీగాక భారత వాయవ్య ప్రాంతంలో వ్యవసాయం క్రీ.పూ. 5000 యేళ్లనాడు కనిపిస్తే, క్రీ.పూ.2600 దాకా - అంటే యిరవైనాల్గు శతాబ్దాల తర్వాత దాకా - సింధు నదీ నాగరికత ఉదయించలేదు. ఆ రకంగా చూస్తే వ్యవసాయం అనేదే నాగరికతకు ఏకైక “కారణం” కాదు. అదీగాక, ఎన్నో తొలి, మలి వ్యవసాయ సమాజాలు ప్రపంచంలో వున్నాయి, అవి నాగరికతలుగా అభివృద్ధి చెందలేదు.

అంతేకాదు. వేట,'ఆహార సేకరణే ప్రధానంగా గల సమాజాలలో కూడా నాగరికత అభివృద్ధి చెందివుండలేదని ధీమాగా చెప్పవచ్చు. స్థానబద్ధత లేకుండా, నిలకడైన వ్యవస్థీకృత జనసమూహాలు లేకుండా, యిక అన్నిట్నిమించి నిలవచేసుకోదగ్గ ఆహారం లేకుండా నాగరికత ఉదయించదు. వరి, గోధుమ యేళ్లతరబడి నిలవ వుంటాయి. అదే మాంసమో, పళ్లో అయితే రోజుల్లోనే కుళ్లిపోతాయి. నిలవచేసుకోదగ్గ ఆహారం, దానికి నాగరికతతో వుండే సంబంధం యేమిటో తర్వాత చూద్దాం.

అనేక తెగ జన సమూహాలు ఒక రాజకీయ, ఆర్థిక విధానంతో - అంటే, రాజకీయ ఆర్థిక సంబంధాలు తెగబంధనాలని దాటి వుండే సందర్భంలో - ఏకమై వుండే చారిత్రక దశని నాగరికత ప్రతిఫలిస్తుంది. అలాంటివి రావాలీ అంటే కేంద్ర పాలకుడొకడుండాలి, అతని ఆజ్ఞల్ని శిరసావహిస్తూ అమలు జరిపే అధికార్లు వుండాలి. దీనికీ రక్తసంబంధాలతో కూడిన సామాజిక నిర్మాణానికి చాలా తేడా వుంది. పాలకుడు, లేదా రాజకీయ వ్యవస్థగా రాజు, ఎలా ఆవిర్భవించాయన్న సిద్ధాంతాల గురించి యిక్కడ చర్చించడంలేదు. కేంద్ర స్థాయిలోని పాలకుడి (రాజు) రాజకీయ చర్యలు, కార్యసాధకంగా అమలు పరచబడుతుందంటే దానికి సామాజిక అంగీకారం ఉంటుందని చెప్పుకోవడం ప్రస్తుతానికి సరిపోతుంది. ప్రజలకి అంగీకారం లేకపోతే, లేదా మరో గత్యంతరం లేకపోతే సైన్యంలో చేరడానికైనా, రాజుకు ఓ భవనం కట్టివ్వడానికైనా, లేదా రాజు అధికారులకు తమపంటలో కొంత పన్ను రూపంలో యివ్వడానికైనా, ప్రజలు ఒప్పుకోవాలంటే దానికి ముందు వారందరు అంగీకరించాలి లేదా వారికి మరో గత్యంతరం లేకపోవాలి. ఆరకంగా పాలకులకు వ్యాపారం నిర్వహించే శక్తి ఉంటుంది. సైన్యం తయారు చేసే శక్తి వుంటుంది. లేకపోతే ఓ వృత్తి ఉత్పాదనను నడిపించే శక్తి వుంటుంది.

దీనివల్ల పాలకుడి ఏలుబడి ప్రాంతంలో జనసంచారమూ, సరుకుల రాకపోకలు పెరిగాయి. నైలు, యూఫ్రేట్స్, సింధునాగరికతల్లో నగరాలు (పట్టణ కేంద్రాలు) పుట్టుకొచ్చేయి. పట్టణ కేంద్రాల్లో చాలామంది ఆహారోత్పత్తికి చెందని వృత్తులైన పరిపాలన, వృత్తినైపుణ్యం, రాతపని (గుమస్తాలపని), వ్యాపారం, లేదా పౌరోహిత్యం లాంటి వృత్తులకు చెందిన వాళ్ళుంటారు. ముద్రణ చేసేవాళ్లు లేదా రాతపని చూసేవాళ్లు ఆహారాన్ని ఉత్పత్తి చెయ్యరు కాని, తింటారు కదా. అంటే ఆహారసరఫరా గ్రామాలనుంచి క్రమం తప్పకుండా జరుగుతూ వుండాలి.

అలాంటి సమాజంలోనే ఆహారం నిలవ వుండేది. లేకుంటే పాలకులు పనిచెయ్యలేరు, నగరాలు బతకలేవు. అదీగ్గాక పల్లెకీ పట్టణానికీ మధ్య రవాణా చవకగా వుండాలి. ఉదాహరణకు, ఆరు ఎద్దులో, గాడిదలో వెయ్యికిలోల ధాన్యం పల్లెనుంచి పట్టణానికి తీసుకెళ్తాయనుకుందాం. వాటి మేతకు, తోలుకెళ్ళేవాళ్ల తిండికి 1005 కిలోల్లు ఖర్చయితే, నగర ఆర్థిక వ్యవస్థకు ఒరిగేది యేం వుంటుంది.

అంటే, అ) నమ్మకమైన వ్యవసాయపునాది, ఆ) ప్రకృతి ప్రసాదించిన సులభమైన రవాణా లేనట్లయితే నాగరికతలు వృద్ధిచెందవు. పటంకేసి అలా చూపుసారించినా మీకా విషయం స్పష్టమవుతుంది. పైన చెప్పుకున్న మూడు నాగరికతలూ ఓ రకంగా చదునైన నదీతీర మైదానాల్లోనే పెరిగాయి, పెద్దనదులు ఆ మైదానాల్ని అల్లుకుపోయేయి. ప్రాచీన కాలంలో ఉపరితల రవాణాకంటే జలమార్గరవాణా చాలా చవకే. ఎందుకంటే పడవలు తెరచాపలతోనో, వాయుశక్తివల్లనో, నది ప్రవాహంవల్లనో సాగేవి. పైగా మేత పెట్టాల్సిన జంతువులూ వుండవు. చక్రం వుపయోగించడంవల్ల రవాణాకి జంతువుల శ్రమా తగ్గింది. యిప్పుడు మనం చదవబోయే మూడు ప్రాంతాల్లోనూ నదిలో వెళ్లే పడవలూ, చక్రాలబళ్లు నాగరికత తొంగి చూడకముందు చాలాకాలంగా వినియోగంలో వున్నాయి.

ఈ మూడు నాగరికతల్లోనూ పనిముట్లు రాతితో, రాగితో, కంచుతో తయారైనవే. ఆభరణాలకోసం హస్తకళలకోసం, అనేక రకాల రాళ్లు, గవ్వలు, వెండి బంగారం వుండేవి. లోహం, విలువైన రాళ్లు నైలు, యూఫ్రేట్స్, సింధునదీ ప్రాంతాల్లో కనిపించలేదు. వాటిని వ్యాపారం ద్వారా, దాడులు జరపడం ద్వారా లేదా అవిలభ్యమయే సమీపాల్లో మకాంలు యేర్పాటు చేసుకోవడం ద్వారా సంపాదించుకునేవాళ్లు. యీ మూడు, నదీమైదానాలు చాలా సారవంతమైనవే, పెద్దవే. అన్నీ నదీమాతృకలైన బీళ్లే. ఆ నదులకు హెచ్చువర్షపాతం వల్ల, పర్వత ప్రాంతాలవల్ల నీరు అందేది. నిరంతర నీటిపారుదల వుండేది. మైదానాలకి సారవంతమైన మట్టి లభ్యమయ్యేది. యీ మూడునాగరికతల్లోనూ గోధుమ, బార్లీ ముఖ్య ఆహారం. పశుసంపద, ఆవులనుంచి, గొర్రెల నుంచీ, మేకల నుంచీ వచ్చేది.

## 5.3 మూడు విశిష్ట నదీలోయ నాగరికతల ముఖచిత్రం

అయితే యిక్కడితో యీ పోలికలు సరి. యీ మూడు నదుల్లోనూ నైలునదే ప్రపంచంలో అతిపొడవైన నది, నమ్మకమైందీ, సులభంగా అదుపుచేసుకోగలిగేది. నైలునది ఆశ్వాన్ (Aswan) దగ్గర ఈజిప్టులో ప్రవేశిస్తుంది. తూర్పు పడమరల్లో ఎడారులు వుంటే సన్నని లోయగుండా ప్రవహిస్తుంది. కైరో దగ్గర విశాలమైన డెల్టా యేర్పడింది. అక్కడ సాగునేల బాగా వుంది. యిక డెల్టా శీర్షభాగం ప్రాచీన ఈజిప్టులో చాలా జనసాంద్రతకల ప్రాంతం. సెప్టెంబరునెలలో నైలుకట్టలు తెంచుకుని పారుతుంది. అలా ఒక సరస్సు యేర్పడుతుంది. అప్పుడు గ్రామాలు నీటిలో తేలే ద్వీపాల్లా వుంటాయి. ఇరుకు లోయలో చాలా భాగాన్ని తడిపి సారవంతం చేశాక నది అక్టోబర్లో తగ్గిపోతుంది. రైతులు దున్నడానికి తయారవుతారు. ఈజిప్టులో వర్షపాతం చాలాతక్కువ, దాదాపు లేనట్టే. కాని నైలు చాలా దూరం పారుతూ వుండడంవల్ల నీటిపారుదల కోసం కాలవలు తవ్వడం అనవసరం అనిపించింది.

మెసపొటేమియాలో రెండు నదులున్నాయి. టైగ్రిస్, యూఫ్రేట్స్, సుమేరియన్ నాగరికత ఆవాసాలు యూఫ్రేట్స్ తీరం వెంబడే వున్నాయి. ఎందుకనగా టైగ్రిస్‌కి వడి యెక్కువ, హఠాత్తుగా వరదలు వస్తాయి. సుమేర్ ప్రాంతంలోకి ప్రవేశించగానే యూఫ్రేట్స్ మందగిస్తుంది, అనేక పాయలుగా చీలుతుంది. అవి మళ్లీ యింకా పాయలవుతాయి. ఈజిప్టులో పంటలకు ముందే నదికి నీరు ఎక్కుతుంది. అలాకాక యూఫ్రేట్స్‌కి డిసెంబర్లో నీరు ఎక్కుతుంది. ఏప్రిల్ నెలలో నది నిండుగా వుంటుంది. పంటలకు సరిపడా వర్షపాతం లేకపోవడం వల్ల, పంటల తరుణంలో నీటిమట్టాలు ఎత్తుగా వుండడంవల్ల నదికి సహజంగా యేర్పడ్డపాయలు లేదా మనుషులు తవ్విన కయ్యలు, కుంటలు పొలాలకు నీటిని సరఫరా చేస్తాయి. మెసపొటేమియాలో కాలవల తవ్వకానికీ, కాలవల పూడిక తియ్యడానికీ చాలా శ్రమించాల్సి వచ్చేది.

నైలునదిలాగానే సింధునదికి కూడా దుక్కి దున్నడానికి ముందే నీరు ఎక్కుతుంది. అంటే సామాన్యంగా ఆగస్టులో అయితే సింధునదిని అదుపు చెయ్యడానికి లొంగదు. నైలునదికంటే సింధునదికి రెండింతలు నీరు

అధికం. అంతకంటే వడి ఎక్కువ. అందువలన సింధునదికి ముంపు వరదలు రావు. దాని వరదనీళ్లు తూర్పునార్, పడమటి నార్ లాంటి నదుల్లోకి పారతాయి. అవి మళ్లీ పొంగిపొర్లిపోతాయి. తరచుగా ప్రవాహ గతిని మార్చుకొంటాయి. అరకంగా విశాలమైన సింధునదీమైదానం పంటల తరుణానికి ముందే నీటిని అందుకొంటుంది.ఓ క్రమపద్ధతిలేని తీరులో సారవంతం అవుతుంది. కొన్ని ప్రాంతాలకు నీరు బాగా అందుతుంది, మరికొన్ని ప్రాంతాలు మెట్టగానే వుండిపోతాయి. యిది కూడా సాలు సాలుకీ భిన్నంగా వుండచ్చు. అందువలన సింధునాగరికత వాసులు వ్యవసాయ ఉత్పత్తి కోసం చాలా తంటాలు పడివుంటారు.

యిలా యీ దృశ్యం స్పష్టపరచుకుని భౌగోళిక సారుప్యతలు చూశాం. యిప్పుడు యీ మూడింటి నాగరికతలనీ విడివిడిగా చూద్దాం. దేనికదేసాటి, పరిశీలనార్థం.

## 5.4 దిగువ మెసపొటేమియా నగరవాసులు

మెసపొటేమియా చరిత్రకు పుష్కలమైన ఆధారాలు ఉన్నాయి. ప్రపంచచరిత్రలో మెసపొటేమియాది ఉన్నతస్థానం. ఎందుకనగా యిక్కడ్నే తొలినగరాలు, రాజ్యాలు యేర్పడ్డాయి. ప్రాచీన కాలంలో వైభవంగా వెలిగిన వ్యవసాయ నాగరికత యిక్కడ వర్ధిల్లింది. సాహిత్య గణిత, ఖగోళ శాస్త్రాలలో ప్రపంచానికి ఘనమైన వారసత్వాన్ని అందించింది. పట్టిక-1లో చాలా పొడిపొడి కాలక్రమ పట్టికనే యివ్వగలిగాం గమనించండి. యీ చిన్నపాఠంలో క్రీ.పూ. మూడవ సహస్రాబ్ది నాటి యీ నాగరికత గురించి సంక్షిప్తంగా మాత్రమే వివరించగలం. మెసపొటేమియా చరిత్ర యింత వివరంగా మనకు యెలా తెలుస్తోంది? పురావస్తు శాస్త్రవేత్తలు దశాబ్దాల తరబడి త్రవ్వకాలు సాగిస్తూనే వున్నారు. దాని ఫలితంగా మనకి లెక్కలేనన్ని దేవాలయాల నమూనాలు, మృణ్మయ పాత్రలు, శిల్పాలు, ముద్రలు, లోహకళావస్తువులు, సమాధులు యిక అన్నిట్నీ మించి మట్టి ఫలకాలు దొరికాయి. యీ మట్టి ఫలకాలు ఏమిటనిపించవచ్చు. మెసపొటేమియన్లు గంటం (రెల్లుదో, కొయ్యదో) చివర కొనతేలిన భాగాన్ని తడిపలకలమీద ఒత్తి లిపి రాసేవారు. రాసిన తర్వాత ఆ మట్టి పలకను యెండబెట్టేవారు లేకపోతే కాల్చేవారు. కాల్చిన మట్టి భూమిలో వందలాది యేళ్లు అలానే వుంటుంది, కాగితంలాగా, భూర్జరపత్రంలాగా, కొయ్యలాగా కాదు. యివి కర్బన పదార్థాలు. అంచేత శిథిలమైపోతాయి. యీ పలకలమీద రాతలు ఆ కాలం గురించి ఎన్నో విశేషాలు తెలియచేస్తాయి.

BRAOU

తొట్టతొలి రోజుల వీరగాథల్ని, దేవతల లీలల గురించి, ప్రపంచ సృష్టి గురించిన గాథల్ని, జానపద కథల్ని రాజులు జారీచేసిన చట్టాలని, రాజులు అధికార్లకు రాసిన జాబుల్ని, ప్రజాకార్యాలయాల గురించిన వివరమైన వృత్తాంతాల్ని యిలా మట్టిమీదనే రాసారు. యావత్ మెసపొటేమియా సంస్కృతిలోనూ ముగ్గురు రాజులకంటే చదవడం రాయడం నేర్చిన వాళ్లెవరూ లేరు. కాని క్రీ.పూ. 2000 ల నాటికి రాయడం రాజ్యవ్యవహారాల నిర్వహణకు తప్పనిసరి అయింది. రాజు తన కిందివాళ్లకు రాసిన ఉత్తరాల ప్రతులని భద్రపరిచేవాళ్లు. జవాబులు వచ్చినప్పుడు వాటిని యీ ప్రతులతో జతచేసి పెట్టెల్లోనో, అరల్లోనో జాగ్రత్త చేసేవాళ్లు. వాటిని అలేఖ్యాగారాలు అనవచ్చు. అప్పటి ఆర్థిక చరిత్రని కూడా మనం రాయగలం. ఏమంటే వర్తకులు అందుకున్న వాటిని పంపినవాటినీ నమోదు చేసేవాళ్లు. అలాగే పశువుల కొట్టాల గురించిన లెక్కలూ, దేవాలయ, కర్మాగారాలు, నేతకీ వడకడానికీ నియమించుకున్న పనివాళ్ల గురించిన లెక్కలూ నమోదై వుండేవి. దేవాలయ భూమిమీద జరిగిన పనినంతట్నీ నమోదు చేసేవాళ్లు. అనేక పనుల్లో వున్న వాళ్లగురించి, వాళ్లకి అందజేసిన నాగళ్లు, విత్తనాల గురించీ నానారకాల పొలాల పరిమాణాల గురించీ, వాటిలో పండిన పంటల పరిమాణం గురించీ వివరాలన్నీ నమోదై వుండేవి.

### 5.4.1 సుమేరియా నాగరికత

తొట్టతొలి నగరవాసులు వాడిన భాష సుమేరియాది. అంచేత దీన్ని సుమేరియా నాగరికత అంటున్నాం - రాసిన ప్రతిచిహ్నం మొత్తం ఒక మాటకో, అక్షరానికో సూచకంగా వుండేవి. ఈనాటి పద్ధతికి యిది భిన్నం. ఈనాటి వర్ణమాలల్లో ఒక సంకేతం ఓ అచ్చుకో, ఓ హల్లుకో మాత్రమే సంబంధించి వుంటుంది. గంటంతో నొక్కడం వల్ల

చిహ్నాలు జ్యామితి రూపంలో వుంటాయి. కాలక్రమ పట్టికను బట్టి మెసపొటేమియాలో వాడిన రెండవ భాష గురించి మనకు తెలుస్తోంది. దాన్ని వాడిన తేదీల గురించీ తెలుస్తోంది. యీ రెండు భాషల లిపులకీ, అవి కొసదేరి వుండడంవల్ల, త్రికోణాకారపు (కీలాకారపు, క్యునిఫాం) లిపి అని పేరు వచ్చింది.



కీలలిపిలో అక్కడియన్ రాత

సుమేరియా స్థిరావాసాలు చిన్న గ్రామాలుగా ఆరంభమయ్యాయి (కాలక్రమ పట్టికలో మొదటి అడ్డ వరస చూడండి) కాని అవి క్రీ.పూ. 2500 నాటికి నగరాల స్థాయికి పెరిగేయి. ఈ నగరాలు ఆ సమకాలీన సింధు, ఈజిప్టు నగరాలకంటే చాలా పెద్దవిగా వున్నట్టు విస్తృత పురావస్తు పరిశీలనలవల్ల తెలుస్తోంది. వ్యవసాయం పనుల గురించిన దేవాలయ వివరాల్ని బట్టి చూస్తే భూమి ఉత్పాదకత చాలా ఎక్కువగా వుండేదని తెలుస్తోంది. బహుశా ప్రాచీన, మధ్య యుగాల్లో తెలిసిన దానికంటే చాలా అధికం అని అందుచేత, వ్యవసాయదారుల ఉత్పత్తి ఆహారోత్పత్తి రంగంలో కాక పట్టణాల్లో బతికే జనాభాలో గణనీయమైన ప్రజల అవసరాలు తీర్చగలిగేవి.

స్వతంత్ర నగర రాజ్యాల్లో, ప్రతినగరం మతపర, రాజకీయ కేంద్రంగా వుండేది. సుమేర్‌లో చాలా నగరాలుండేవి. ఎక్కువగా ఒకదానితో ఒకటి తలపడుతూ వుండేవి. నగర రాజ్యంలో పట్టణ కేంద్రం దాన్ని పరివేష్టించి వున్న గ్రామాలు, వ్యవసాయ భూములు, మత్స్యసంపద, గొర్రెలమందలకీ, మేకల మందలకీ పచ్చిక బీళ్లు వుండేవి. నగరంలోని అతివైభవోపేత భవంతులు పాలకులవో, ప్రధాన దేవతల దేవాలయాలకు చెందినవిగానో ఉండేవి.

దేవుళ్లు స్వర్గంలో వున్నా భూమ్మీద వాళ్లకి ఆస్తులు వుండేవి. అసలు దేవాలయం అనేదే భూమ్మీద దేవుని యిల్లు అని. యిక్కడ దేవునికి క్రమం తప్పకుండా భోజనాది నైవేద్యాలు, ఆడంబరమైన దుస్తులు, నగలు కానుకలుగా ముట్టేవి. దేవాలయ భూములు, మత్స్యస్థావరాలు, మందలు, కర్మాగారాలు దేవుని ఆస్తిలో భాగమై వుండేవి. మెసపొటేమియా విశ్వాసాల ప్రకారం దేవతలని కొలవడానికే మనిషిని సృష్టించడం జరిగిందట. వాళ్లు ఆనందించడానికట దేవాలయాల్లో గాయక పురోహితులు, మంత్రపఠన పురోహితులు వుండేవాళ్లు, దేవుళ్లని "సంతోష" పెట్టేవాళ్లు. మామూలు జనం ఆహారం నైవేద్యంగా తెచ్చేవాళ్లు, వృత్తిపనివాళ్లు సరంజామా సమకూర్చేవారు, అలంకరణలు చేసేవాళ్లు. జంతువులని బలియిచ్చేవాళ్లు.

కొన్ని దేవాలయ భూముల్ని కౌలుకు యిచ్చేవాళ్లు. బదులుగా పంటలో పదిశాతం యిచ్చేవాళ్లు. కొన్ని భూముల్ని పురోహితులకు దక్షిణ యిచ్చేవాళ్లు. జంతువుల్ని మందకట్టేవాళ్లు. దేవాలయ పరిచారకులు గొర్రెల ఉన్నితో బట్ట నేసేవాళ్లు. యీ పనికిగాను వాళ్లకి పిండి, నూనె బట్టలు లాంటివి వాళ్ల ప్రాథమిక అవసరాలు తీరడానికి ముట్టచెప్పేవాళ్లు, తెగ సమాజానికి భిన్నంగా యిక్కడ తమసొంత వనరులు లేని విభాగం ఒకటి సమాజంలో వుండేది. ఆబృందం పొట్ట పోషించుకోవడానికి తన శ్రమని అందించేదంతే. యీ కార్యకలాపం అంతటిలోనూ రాజు ఓమాదిరిగా అనిర్దిష్టపాత్ర పోషించేవాడు. కొన్ని శాసనాల్లో రాజులు ఫలానా దేవుళ్లు తమని రాజుగా ఎంపిక చేశారనీ, దేవుళ్ల వైభవాన్ని నిర్వహించమన్నారనీ గొప్పలు చెప్పుకునేవారు. అంటే రాజులు దేవుళ్లకి మొదటి పోటీ సేవకులన్నమాట, తామే దేవుళ్లమని చాటుకోకుండా, భారీ వనరుల్ని దేవాలయ భవనాలకోసం వ్యయం చేసేవాళ్లు. కానైతే రాజులు యెన్నడు అసలు పురోహితులుగా లేరు. అంటే, కర్మకాండల్లో, దేవాలయ పాలనలో ప్రత్యేకం నిమగ్నమైలేరు. దేవాలయ నిర్మాతలైనా, రాజులు శాసనకర్తలుగా, ముఖ్యపాలకులుగా, వ్యాపార నిర్వాహకులుగా, పెద్దసొంత సేరీదార్లుగా వుండేవాళ్లు, ప్రాసాదాలు దేవాలయాలకంటే చాలాపెద్దవి, గట్టి రక్షణ వుండేది ప్రాసాదాల్లో పనిచెయ్యడానికి, రాజుల సొంతభూముల్లో పనిచేయడానికి చాలామంది నియమితులై వుండేవాళ్లు.

B.R.A.O.U

తొలినాటి రాజుల్ని కేవలం మతపరమైన మూర్తులుగానే చూడకూడదు. సుమేరియా రాజులు ప్రధానంగా సైన్యాధికారాన్ని చెలాయించేవాళ్లు, అయినా దేవాలయ నిర్మాణంలో, నిర్వహణలో వుండేవాళ్లు. అది తమ అధికారాన్ని ఆమోదయోగ్యం చేసుకోవడం కోసం, అంటే ప్రజల దృష్టిలో తమ అధికారాన్ని సమర్థించుకునేందుకు, అన్నిట్నీ మించి దేవాలయ సంపద మీద ఆధిపత్యం సంపాదించేందుకు అలా వుండేవాళ్లు. దేవాలయాలు తొలి వంశపాలన నాటికే ఎంతో సంపదని కూడబెట్టుకున్నా, ఎంతో పొలం వాటి అధీనంలో వుంచుకున్నాయి! మొదట్లో యీ ఆస్తి అంతా ప్రజాపరంగా వున్నదే. అయితే దాన్ని సొంత ఆస్తి అయినట్టుగా వాడుకొనేందుకు తగిన అధికారం సుమేరియా రాజులకు వుండేది. తొలి రాజవంశాలనాటి దేవాలయ పత్రాల్లో దేవాలయ భూముల స్వామిగా దేవుళ్లు కాక రాజుని పేర్కోవడం కనిపిస్తుంది.

## 5.4.2 రాజుల అధికారానికి ఆధారాలు

దేవాలయ పురోహితుల్ని వెనక్కి నెట్టేసేటంత అధికారం రాజులకి యెలా సంక్రమించింది?

యాభైయేళ్లనాడు పురావస్తు శాస్త్రవేత్తలు ఉర్(Ur)నగరం దగ్గర తవ్వకాలు జరుపుతూవుంటే ఒక పెద్ద శ్మశానం బయటపడింది. కొన్ని వందల సమాధులు కనిపించాయి అవి సామాన్యులవి. వాటిలో కొన్ని అలంకార భూషణాలు, కుండలు కూడా పాతిపెట్టి వున్నాయి. పురావస్తు శాస్త్రజ్ఞులకు ప్రత్యేక తరహా సమాధులూ పదహారు కనిపించేయి. నేలకింద పెద్ద యిటుకలగదులు అవి. రాజుల కోసం, రాణులకోసం కట్టినవి. రాజ కుటుంబాల వాళ్లని యెన్నో నగలతో, సంగీత వాయిద్యాలతో, బంగారం వెండి పాత్రలతో ఖననం చేసేవారు. అలాగే ఉత్సవాలలో ధరించే బంగారం, వెండితో తయారుచేసిన ఆయుధాలూ వున్నాయి. మరికొన్ని సమాధుల్లో రాజో, రాణీయో యెంతోమంది ఆస్థాన ఉద్యోగులతో, భటులతో, ఎద్దులు లాగే రథాలతో, వాటి బోధకులతో ఖననం అయిన సందర్భాలున్నాయి. సుమేర్‌లో ఒక లోహంగాని, రాయిగాని దొరకదు. వాటిని జాగ్రోస్‌నుంచో, సిరియానుంచో టర్కీనుంచో, ఇండియానుంచో దిగుమతి చేసుకోవాలి. ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకుని చూసినప్పుడు యీ సమాధుల భారీ సంపద మరీ కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. అంటే ఆ రాజులు దూరప్రాంతాల వాణిజ్యం నిర్వహించి, చవగ్గా పండించిన ధాన్యాన్ని అక్కడికి పంపించి, చమురు, జౌళి లోహాలకు బదులుగా యిచ్చి బాగా సంపన్నులై వుంటారు. ఓ చోట దొరికిన పత్రాలని బట్టిచూస్తే వర్తకులు రాజు తరపున వాణిజ్యం కోసం విదేశాలకు వెళ్లి, సంపన్నులై తిరిగి వచ్చినట్టు తెలుస్తోంది. రాజులు విదేశీ వాణిజ్యంలో ఘనతగా సాధించినట్టు దేవాలయ శాసనాల్లో గొప్పలు చెప్పుకోవడం కనిపిస్తుంది. ఐశ్వర్యం, సైనికాధికారం పెనవేసుకొని సాగివుంటాయి. మూడవ సహస్రాబ్ది తొలిప్రాంతంలో యుద్ధతంత్రం సుమేర్‌లో నిరంతరంగా వుండేది. నేల సాటిలేనంత సారవంతంగా వున్నా వ్యవసాయం ఒడిదుడుకులతో వుండేది. యూఫ్రేటిస్ పాయలు వున్నట్టుండి ప్రవాహగతిని మార్చుకొనేవి. దాంతో దిగువలో వుండే వాళ్లందరికీ నీరు దక్కేదికాదు. కాలువలు యెక్కువకాలం వుండేవికావు. ఎమంటే త్వరత్వరగా పూడిపోయేవి. కొన్నేళ్లు అలానే వుంటే శుభ్రంగా పూడిక తియ్యడమూ వీలుపడేది కాదు. దానితో చీటికి మాటికి జనం నేలకోసమో, నీటికోసమో కొట్లాడుకునేవారు.

విజయాలు వరించిన సైనికాధిపతులు యుద్ధ ఖైదీల్ని సంపాదించుకునేవాళ్లు. వాళ్లతో తమసైన్యాల్ని విస్తరింప చేసుకునేవాళ్లు. కొల్లగొట్టిన సంపదతో, ముఖ్యంగా ఐశ్వర్యవంతమైన శత్రునగరాలని కొల్లగొట్టడంవల్ల, సంపదను కూడబెట్టుకోగలిగే వాళ్లు. (పురావస్తు శాస్త్రవేత్తలకు శిధిలాలు, నాశనం చేసిన వస్తువులు, దేవాలయాల నేలమీద బూడిద కనిపించేయి. దీన్నిబట్టి కొన్ని సుమేర్ దేవాలయాల్ని శత్రువులు ధ్వంసంచేసి నాశనం చేసివుంటారని చెప్పచ్చు). రాజు ఆయుధాల తయారీకి యెంత యెక్కువగా రాగినీ, కంచునీ దిగుమతి చేసుకోగలిగితే, అంత గొప్పగా యుద్ధంలో నెగ్గుకొస్తాడు.

BRAOU

"పేదవాళ్లే నోరెత్తని వాళ్లు సుమేర్‌లో" అని ఓ సుమేర్ సామెత వుంది. మనకి సామాన్య జనం దేవాలయాలకు బలినైవేద్యాలు తీసుకెళ్లేవారు, రాజుకి చాకిరీచేసేవాళ్లు లేదా సైన్యంలో చేరేవాళ్లు. రాజు మీద విసుగు, కోపం కొందరికి వుండేవని అడపాదడపా మనకు సాహిత్యంలో కనిపిస్తూ వుంటుంది. అయితే ఆచిరాకులూ, పరాకులూ సుంకాలకి సంబంధించికాదు. అవి దేవాలయాల నిర్మాణానికీ, నగర ప్రాకారాల నిర్మాణానికీ మీదపడ్డ చాకిరీ గురించి లేకపోతే దండయాత్రలకి వెళ్లడం గురించీ వుండేవి. గ్రామీణ ప్రాంత సామాన్య ప్రజానికానికి పంటపన్ను, కౌలు లాంటివి వున్నట్టు లేదు. రాజ్యానికి దేవాలయ భూములనుంచీ, రాజ ప్రాసాద భూములనుంచీ, వెట్టి శ్రమ నుంచీ, విదేశీ వాణిజ్యం నుంచీ ఆదాయం వచ్చేది.

అదే సమయంలో ఆనాటి న్యాయ ఒప్పందాలు కనిపించేయి. రైతులు - బహుశా పేదరికం వల్లనో, దిగజారిపోవడం వల్లనో - తమ భూముల్ని రాచకుటుంబాల వాళ్లకో, ఉన్నతవంశీకులకో అమ్ముకున్నట్టు యీ పత్రాల బట్టి తెలుస్తోంది. యీ విషయంలో రాజులు న్యాయంగానే వున్నారని చెప్పుకోవాలి. వాళ్లు అన్యాయంగా భూముల్ని ఒళ్లో వేసుకోకుండా సరసమైన ధరనే వాటికోసం చెల్లించినట్టూ, అది ధాన్యరూపంలోనో, రొట్టె రూపంలోనో చేపలు, నూనెలు, రాగి రూపంలోనో వున్నట్టూ యీ ఒప్పందాల్ని బట్టి తెలుస్తోంది.

పట్టిక-1 మెసపొటేమియా కాలక్రమ పట్టిక

| | | |
|---|---|---|
| క్రీ.పూ. 4500 నుంచి 2900 | ఉబాయిడ్(UBAID)<br>ఉరుక్ (URUK)<br>జమ్దత్(JAMDAT)<br>నాసర్(NASR) దశలు | దిగువ యూఫ్రేట్స్ మైదానాన్ని మొదట చేపలవాళ్లు, రైతులు స్వాధీనపరచుకున్నారు. మిగిలిన మైదానంలో క్రమేణా స్థిరావాసాలు వచ్చేయి. స్థిరావాసాల్లో చిన్న దేవాలయాలు వెలిశాయి. రాగి, కంచు లోహపరిశ్రమ చిన్నగా మొదలై హెచ్చు సాంకేతిక జ్ఞానస్థాయికి పెరిగింది. యీ దశలో చాలాకాలం గడిచేక లిపి వచ్చింది. గోళాకార ముద్రల వాడకం వచ్చింది. దేవాలయాలు పెద్దవయ్యేయి, వైభవంగా అలంకృతమయ్యేయి. |
| క్రీ.పూ.2900 నుంచి 2300 | తొలి వంశపారంపర్యపాలన | సుమేరియా నగరరాజుల దశ, తొట్టతొలి నాగరిక దశ. పాఠం చూడండి. |
| క్రీ.పూ.2300 నుంచి 2000 | అక్కాడ్ రాజవంశం, (UR) ఉర్ మూడవ వంశం | సుమేరియా భాష స్థానంలో అధికార, గృహసంబంధ భాష క్రమేపీ వచ్చింది అయితే బళ్లలో సుమేరియా బోధన వుంది. లిపి పద్ధతీ అదే. అక్కాడ్ సర్గాన్ అస్సీరియాని, సిరియాని జయించడం, ప్రపంచంలో తొలి చక్రవర్తి కావడం. ఉర్ మూడవ వంశం యావత్ సుమేరియాలో పాలనను పదిలం చేసుకోవడం. |
| క్రీ.పూ.2000 నుంచి 1600 | పురాతన బాబిలోన్ కాలం<br>(Old Babylonian Period) | కొత్త జనాలు మెసపొటేమియాకు వలస రావడం, కాని అక్కడి భాషనే వాడడం. బాబిలోన్ హమ్మురాబితో సహా చాలామంది రాజులు ఆధిపత్యంకోసం పోరాడ్డం లేఖన పాఠశాలల్లో చాలాపత్రాలని నకలు రాయడం. |

BRAOU

| | | |
|---|---|---|
| క్రీ.పూ.1600 నుండి 1150 | కస్సత్ కాలం (Kassite) | జాగ్రోస్ జనం బాబిలోన్ సింహాసనాన్ని ఆక్రమించి. మెసపొటేమియా సంస్కృతిని అనుసరించడం. యావత్ పశ్చిమ ఆసియాలోనూ అక్కాడ్ భాష అంతర్జాతీయ దౌత్య భాష అవడం. |
| చిన్న | రాజవంశాలు | ఇనుము యుగం ఆరంభం. ఒంటెని మచ్చికచేసుకోవడం. |
| క్రీ.పూ.1000 నుంచి 612 | అస్సీరియన్‌ల కాలం(Assyrians) | భారీ, సమర్థవంతమైన సైన్య యంత్రాంగంతో క్రీ.పూ.750 నాటికి అస్సీరియా సామ్రాజ్యాన్ని స్థాపించింది. ఇందులో సిరియా, పాలస్తీనా జాగ్రోస్ కొండ రాజ్యాలు వున్నాయి. అస్సీరియా రాజులు ప్రపంచంలో మొదటి జంతు ప్రదర్శనశాలనీ, గ్రంథాలయాన్నీ స్థాపించారు. వాళ్ల రాజధాని ''నినేవె'' క్రీ.పూ.612లో బాబిలోనియన్ల, మెదెస్‌ల చేతుల్లోకి పోతుంది. |
| క్రీ.పూ.625 నుంచి 539 | నవ్య బాబిలోన్ కాలం (Neo Babylonian Period) | అస్సీరియా బద్ధశత్రువులైన బాబిలోనియా గొప్ప మెసపొటేమియా శక్తికావడం. బాబిలోనియా ప్రపంచ మహానగరం కావడం. ఐశ్వర్యానికీ, బౌద్ధిక సంప్రదాయాలకీ పేరు పొందడం శూన్యాంక చిహ్నం యీ దశలోనే వచ్చి వుంటుంది. క్రీ.పూ.539లో బాబిలోన్ అఖిమెనీడ్ పర్షియన్ల వశం కావడం. |
| క్రీ.పూ.539 నుంచి 331 | అఖిమెనీడ్ (Achaemenid) పాలన | బాబిలోనియా పర్షియన్ సామ్రాజ్య ధాన్యాగారం. పర్షియన్ రాజులు బాబిలోనియాని శీతకాలపు విడిది చేసుకోవడం. |
| క్రీ.పూ. 331 | అలెగ్జాండర్ దండయాత్ర | పర్షియన్ల తర్వాత వచ్చిన అలెగ్జాండర్ బాబిలోనియా విశ్వజనీన విద్వత్ వైభవాన్ని చూసి చకితుడవడం. దాన్ని తన రాజ్యానికి ఆసియా రాజధాని చెయ్యాలనుకోవడం. కాని అలా చేసేముందే చనిపోవడం. |
| క్రీ.పూ.311 నుండి 125 | సెల్యూసిడ్స్ (Seleucids) | చిన్నా చితకా గ్రీకు రాజులు మెసపొటేమియా సాహిత్యం పట్లా, ఖగోళశాస్త్రం పట్లా ఆసక్తి పెంచుకోవడం. క్రీ.శ.75 తర్వాత అక్కాడ్ భాష కీలలిపి వాడుక నుంచి పోవడం. ఒకప్పుడు ప్రపంచ కేంద్రంగా వున్న బాబిలోనియా పతనావస్థలోకి వెళ్ళడం. |

BRAOU

## అవగాహన ప్రశ్నలు అభ్యాసం - 1

1) నాగరికతల విశిష్ట లక్షణాలేమిటో సూక్ష్మంగా వివరించండి.

---

---

---

2) మెసపాటేమియా నాగరికత పెరిగిన నదీమైదానాలు (ఒప్పు యేదో గుర్తించండి)

అ) సింధు ఆ) గంగా ఇ) టైగ్రిస్, యూఫ్రేట్స్ 2) నైలు

3. మెసపాటేమియా రాజ్య వ్యవహార నిర్వహణకు లిపి తప్పని సరి అయిన సమయం సుమారుగా

అ) క్రీ.పూ.5000 ఆ) క్రీ.పూ.2000 ఇ) క్రీ.పూ.1000 ఈ) క్రీ.పూ.500

4. సుమేరియా నాగరికతలో మతం పాత్ర గురించి రాయండి

---

---

---

5. సుమేరియా నాగరికతలో పురోహితుల కంటే రాజుల అధికారం యెక్కువని సాక్ష్యం చూపించే పురావస్తు స్థలం (ఒప్పు యేదో సరిచూడండి).

అ) యూఫ్రేట్స్ ఆ) నినెవె ఇ) ఉర్ 2) బాబిలోన్

BRAOU




పటం - 3

BRAOU

## 5.5 ఈజిప్టు

ఇప్పుడు ఈజిప్టు పురాతన రాజ్యం గురించీ, నాగరికత గురించీ తెలుసుకుందాం. పట్టిక-2 ను చూసి కాలక్రమ రీతిలో అభివృద్ధిని గురించి స్థూలంగా తెలుసుకోవచ్చు. ప్రాచీన ఈజిప్టులో ఫారో (రాజు)ల పేర్లూ, వంశక్రమం ఒక బలీయ సంప్రదాయ భాగంగా స్మృతిలో నిలిచేయి. తరచూ యీ సమాచారం, అలాగే ఫలానా వారి యేలుబడిలో జరిగిన ముఖ్య ఘటనల సమాచారం రాజ్యవృత్తాంత పత్రాల్లోనో, దేవాలయ కుడ్యాల మీదనో, సమాధి గోడలమీదనో నమోదైన వాటిని బట్టి తెలుసుకోవచ్చు. ఫారోకి తన రాజవంశ పూర్వుల్ని సన్మానించడం ఆచారం. ఫారో ఒకసారి అరవై, డెబ్బై మంది కీర్తిశేషులైన రాజవంశ పూర్వీకుల స్మృతి దినాన్ని కూడా జరపవచ్చు. అలాంటప్పుడు గతించిన ఆ రాజులందరి పేర్లు, పూజాపునస్కారాలు జరిపించే దేవాలయాల గోడల మీదకి యెక్కవచ్చు. అంచేత యెన్నో శాసనాల నుంచి మనకు నమ్మకంగా రాజుల చరిత్ర అందుతుంది.

చిత్రంయేమిటంటే, ప్రాచీన ఈజిప్టు గురించి మనకు పురావస్తు శాస్త్రం తెలియజేసేది తక్కువే. ఈజిప్టు శీతోష్ణస్థితి మరీ పొడారిపోయి వుంటుంది. దాంతో ప్రాచీన అవశేషాలు - నూనె పూసి యెండబెట్టిన ఫారోల మృతదేహాలు కూడా (మమ్మీలు) నేలలో భద్రంగా వున్నాయి. కాని యీ పొడి, యెడారి నేల ఖనన స్మృతిచిహ్నాలూ, దేవళాలూ మాత్రమే వున్న ఈజిప్టు పట్టణాలూ, గ్రామాలూ నైలునదీ తీరంలో సాగుచేసిన భూములలో వున్నాయి. యిరుకుగ్గా వుండే మైదానాలు యివి, సాలీనా వరదకు గురవుతూ వుంటాయి. జనసాంద్రత అధికంగా వున్న యీ లోయలో మధ్యయుగాల నాటి ఆవాసాలూ, యీనాటి నివాసాలూ ప్రాచీన గ్రామాలని కమ్ముకుంటాయి. అంచేత

సాదా గ్రామగృహాల అవశేషాలు, గ్రామ ఆలయాల అవశేషాలు లేకపోతే ముఖ్యమైన పట్టణ భవనాలు వరదలకు కొట్టుకుపోవడమైనా జరిగేది లేకపోతే బీడునేలలో కప్పబడిపోయైనా వుండచ్చు. పట్టణాల వైశాల్యం గురించి గాని, గ్రామాల విస్తీర్ణం గురించి గాని, సాదాయిళ్ల గురించి గాని, రైతుల జీవనం గురించి మనకి యేమాత్రం తెలియదు.

### 5.5.1 ఈజిప్టు సంస్కృతి

అయితే అదృష్టవశాత్తూ ఈజిప్టు చరిత్ర అంటే ఫారోల పేర్ల పట్టికా, యుద్ధాల సమాచారమూ మాత్రమే కాదు. దేవాలయాలమీద, సమాధి గోడల మీద కనిపించే రంగుల చిత్రాలు, ఉబ్బెత్తు ప్రతిమలు దైనందిన జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చూపెడతాయి. ఓమడ్డి దున్నడం, పనిచేసుకుంటూవున్న వడ్రంగం వాళ్లు, లేఖకులు, శిక్షకుణ్ణి కరిచే కోతి లాంటి వెన్నో కనిపిస్తాయి. లిఖిత వివరాలూ వున్నాయి. సమాధుల మీద చెక్కిన జీవిత చరిత్రలు, రెల్లు కాగితం మీదరాసిన అక్షరాలు, కథలు లాంటివి.

ఈజిప్టు రాత "చిత్రాకారలిపి". బొమ్మల్లాంటి చిహ్నాలు వుంటాయి. ఏది గీస్తే అదే ఆ బొమ్మ అర్థం. ఉదాహరణకు "ఇల్లు", మిగిలిన చిత్ర సంకేతాలు ఒక శబ్దానికే సంకేతాలు. ఉదాహరణకు 'న', 'డ'. అంటే అర్థం అందించే చిహ్నాలు శబ్ద సంకేతాలూ కూడా వున్నాయన్నమాట. ఈజిప్టులవాళ్లు "పాపిరస్" మీద (రెల్లులాంటిది దీన్నుంచే "పేపర్" అన్న మాట పుట్టింది). రాసిన తర్వాత ఆ సంకేతాల్ని గుదిగుచ్చేవారు. అప్పుడవి బొమ్మల్లా కనిపించేవికావు.

పాపిరస్ అనేది ఈజిప్టులో రెల్లులాంటి ఒక మొక్క, దాని ఆకుపచ్చ కాండాన్ని పల్చగా కోసేవాళ్లు. అప్పుడు రేకుల కింద చదునుచేసేవాళ్లు. వాటిని యెండలో ఆరబెట్టేవాళ్లు. అప్పుడవి రాసుకోవడానికి తయారుగా వుండేవి. అనేక రకాల సిరా యెండ బెట్టిన బిళ్లల రూపంలో వుండేది. అవసరమైనప్పుడు కలాలతో తడి వర్తికలతో వాడేవాళ్లు, అంచేత ఈజిప్టురాత నానా వర్ణాలుగా వుంటుంది, చిత్రలేఖనంలాగా, కంటికి యింపుగా వుంటుంది.



8. పాపిరస్ మొక్కలు (రెల్లు)

ఇవాళ ఈజిప్టులో పిరమిడ్లు గొప్ప సందర్శనా స్థలాలు. పిరమిడ్లు భారీ రాతిసమాధులు. మట్టం చదరంగా వుంటుంది. నాలుగు త్రిభుజ పార్శ్వాలుంటాయి. అవిపైన కోణంగా కలుస్తాయి. అవి ఒకొక్కటీ మరో పెద్ద సముదాయంలో భాగం. ఆసముదాయంలో నైలుదగ్గర దేవాలయం వుంటుంది. దీనికీ, ఆ పిరమిడ్‌కీ మధ్యకాలవ వుంటుంది. అవి ఒకొక్కటీ ఓ మృత మందిరం.

114836
301



9. మైదాన దేవాలయం, కాలవవున్న పిరమిడ్ సముదాయం

ఏఫారో అయినా మృతి చెందితే ఆ మృతకాయాన్ని పెద్ద కొయ్యపడవలో నైలునదిమీద ఆమైదాన దేవాలయానికి తీసుకొచ్చేవాళ్లు. అక్కడినుంచి ఆకాలవమీద పిరమిడ్‌లోపలికి, శాశ్వత విశ్రాంతి స్థావరానికి తీసుకు వేళ్లే వాళ్లు. ఓ పెద్ద పడవని ఆ పిరమిడ్ పక్కన భూస్థాపితం చెయ్యడమూ చాలాసార్లు జరిగేది. ఈజిప్టు వాసులు భూమ్మీద జీవితాన్ని సరిగ్గా ప్రతిబింబించే లాంటి మరణానంతర జీవితాన్ని కల్పన చేశారు. మృతి చెందిన ఫారోకి పుష్కలంగా బట్టలు తొడగడమేకాదు ఆహారం, కుర్చీబల్ల లాంటి వస్తువులు, ఆయుధాలు వగైరాలన్నింటినీ సమకూర్చేవారు.

ఫారోల అధికారానికి పిరమిడ్లు అనేక రకాలుగా చిహ్నాలు, అవి భారీ కట్టడాలు. ఏమైనా వాటి పరిమాణం ఫారోల దర్పానికి, అహంకారానికి మాత్రమే ఫలితంగా వచ్చిందికాదు. ఫారోని ఒక పవిత్ర మూర్తిగా భావించేవారు. ఏదేవుడో రూపొందించేడని నమ్మకం. "దేవునికి యేం జరిపించాలో జరిపించేందు"కని. ఫారోని హోరస్ అవతార మూర్తిగా భావించేవాళ్లు. హోరస్ గరుడదేవుడు, రే- అంటే సూర్యభగవానుడు- వారసుడు. విశ్వవ్యాపక నియతి యిచ్చేడు. అక్కడి ప్రతిదేవాలయంలోనూ ఆధిపత్యపురోహితుడు, ఫారో సుమేరియారాజు కంటే చాలా అధికమైన పవిత్రమూర్తి. అయితేనేం, ఓ రాజ్యానికి మనిషి రూపే అధిపతి. సింహాసనం అధిష్టించేటప్పుడు పవిత్ర శుద్ధి జరుగుతుంది. ఫారోకి ఎగువ, దిగువ ఈజిప్టు కిరీటాలు పెడతారు. అలాంటి ఫారో రాజ్యానికి వచ్చాక అంగరంగ వైభవోపేత భోగజీవితం గడిపేవాడు.





10. (అ) దిగువ ఈజిప్టు అరుణ కిరీటం (ఆ) ఎగువ ఈజిప్టు శ్వేతకిరీటం

ప్రతి రెండేళ్లకీ ఒకసారి రాజ్యం అంతటా పర్యటించేవాడు. మృతరాజుల గౌరవ సంస్కారం గురించి ముందే చెప్పుకున్నాం. ప్రతి పిరమిడ్ సముదాయం దగ్గరగా ఒక నిధిని యేర్పాటు చేసేవాళ్లు. అది మృత రాజులని గౌరవిస్తూ వుండేందుకు ఉద్దేశించింది. మృతఫారోల ఆరాధనలో నిమగ్నమై వుండే పూజారులకు కొంత భూమిని దానం యిచ్చేవారు. యీ భూమి మీద వచ్చే ఆదాయం సిబ్బంది జరుగుబాటుకీ, ధూపదీపనైవేద్యాలకీ ఉపయోగపడేది.



11. ఈజిప్టు లిపి

## 5.5.2 పరిపాలన

రాజ్యంలోని ఉన్నతాధికారులందరకూ వాళ్లకి అవసరమైన వాటిని మొదట్లో రాజ ప్రాసాదమే యిచ్చేది. అయితే అయిదవ వంశపాలకులు ఉన్నతాధికార్లకి భూమి ఖండాలు దానం చేసే ఆచారం పెట్టేరు. రాజానుమతితో యివి దాన గ్రహీత వారసులకు సంక్రమించేవి.

అంత భూ ఆస్తులు దక్కడంతో స్థానిక అధికార్ల హోదా పెరిగి స్వతంత్రించేవాళ్లు. ముఖ్యంగా ఎగువ ఈజిప్టు అధికార్లలో యిది వుండేది. దాంతో అయిదో వంశం, ఆ అధికార్ల స్వాతంత్ర్యాన్ని అదుపు చెయ్యడానికి "ఎగువ ఈజిప్టు గవర్నర్" పదవిని సృష్టించాల్సి వచ్చింది. ఎగువ ఈజిప్టు గవర్నర్ స్థాయికి ఎదిగిన ఒక అధికారి జీవితం గురించి తరచి చూద్దాం. అతని చరిత్రను అతని సమాధి ఫలకం మీద చెక్కేరు.

వేణి(Weni) అనే అధికారి సామాన్య కుటుంబంలో జన్మించాడు. ఆరవ వంశ ప్రాపకంలో రాజకీయ సోపానం యెక్కి పైకి యెగబాకాడు. "నేను ఒట్టి న్యాయాధికారిగా వున్నప్పుడు ఏలినవారు నన్ను రాజమిత్రుణ్ణి చేశారు, ప్రాసాద పర్యవేక్షకుణ్ణి చేశారు. అప్పటికే నలుగురు పర్యవేక్షకుల్ని అక్కడ్నుంచి తప్పించాను. రాజుగారి కాపలా దళాన్ని ఆయనకు తృప్తి కలిగేటట్టు యేర్పాటు చేశాను. ఆయన ప్రయాణమార్గం సుగమం చేశాను. రాజమందిర స్థానాలు అందుకున్నాను. దాంతో ఏలినవారు నన్ను చెప్పలేనంతగా శ్లాఘించారు. రాజుగారి అంతఃపుర రాణీవాసంలో యేదో గొడవ అయితే ఆ సంగతి నాకు చెప్పారు. నాకొక్కడికే చెప్పారు. ఆయనకు నేనంటే అంతనమ్మకం. దాన్ని నేనే రాతలో పెట్టేను, నా స్థానం ప్రాసాద పర్యవేక్షకునిదే అయినప్పటికీ, నాలా ఈ స్థానంలో వాళ్లెవరూ యింతకు ముందు అంతఃపుర రాణివాస రహస్యాలు వినలేదు"

"రాజుగారు ఆసియావాసులమీదా (పాలెస్తీనా), సైకత నివాసులమీదా (సినై ఎడారి ప్రజలు) దండన విధించినప్పుడు ఎగువ, దిగువ ఈజిప్టు నుంచి వేలాదిమందితో సైన్యం తయారు చేశాడు. సైన్యం అధిపతిగా నన్ను పంపించాడు. ఆ సైన్యంలో రాజు స్నేహితులు, మొహరు తీసుకెళ్లేవాళ్లు. పట్టణ అధిపతులు, అధికార అనువాదకులు, దేవాలయకౌలుదార్లు పర్యవేక్షకులు వున్నారు. నేను ప్రాసాద పర్యవేక్షకుణ్ణే అయినా దానికి అధిపతిగా వున్నాను. ఏమంటే నేనొక్కణ్ణే తోటివాళ్లలో ఎవరు కొట్లాడకుండా చూసేవాణ్ణి. రొట్టె, చెప్పులు బాటసారులనుంచి దోచుకోకుండా చూసేవాణ్ణి నేనే. ఓ గ్రామం నుంచి దొంగతనం జరగకుండా చూసేవాణ్ణి నేనే.

"సైన్యం శాంతిగా తిరిగి వచ్చింది.... ఎడారివాసుల ఆవాసాలను నేల మట్టం చేసింది. ... వేలాదిమందిని హతమార్చింది. చాలామందిని ఖైదీలుగా పట్టుకుంది... రాజుగారు నన్ను ఆకాశానికి యెత్తేసారు"

B R A O U

వేణి చాలా సైనిక దండయాత్రలు నడిపించాడు. ఎగువ ఈజిప్టుకు గవర్నర్ అయ్యాడు. పన్నులు వసూలు చెయ్యడం శ్రామికుల్ని పనిలో పెట్టుకోవడంలాంటి కార్యభారం నిర్వహించాడు. ఎగువ నైలు తీరం రాతిని తవ్వి ఫారోకు పంపిచేవాడు. ఆ పనిని చాలా శీఘ్రంగా నిర్వహించేవాడని గొప్పలు చెప్పుకున్నాడు. హోదావున్న వాళ్ళందరి లాగానే, అద్భుతమైన సమాధిలో ఖననం చెయ్యాలని పట్టుగా వుండేవాడు. ఫారోని సహాయపడమన్నాడు. "ఏలినవారు మొహరు అధికారిని పంపించారు. నావికుల్ని నైలునది మీద పంపించారు. తురా సున్నం రాయిని తెప్పించారు. ఓ శవపేటికను తెచ్చారు. మూత, తెరిచే తలుపు, విముక్తిబల్ల వున్నది. ఏ నౌకరుకీ యిలాంటిది ముందెన్నడు జరగలేదు.

వేణిని ఈజిప్టు దక్షిణ సరిహద్దుకు గవర్నర్‌గా పంపించారు. యీ ప్రాంతం ఆర్థికంగా ముఖ్యం అవుతుంది. రాజుగారికి సొంతంగా వున్న భూములనుంచి వ్యవసాయ వనరులు వచ్చేవి. సామాన్య ప్రజల మీద విధించిన పన్నులనుంచీ వచ్చేవి. కాని రాజ్యానికి యితర వనరులూ అవసరం అయ్యేయి. మంచి కలప, రాయి, లోహం, ఈజిప్టు దక్షిణాదిన వున్న న్యూబియా వీటిల్లో చాలా వాటిని సరఫరా చేసేది. ఆరవవంశంవాడైన హర్కుఫ్ అశ్వాన్‌లో సమాధిపైన రాయించుకున్నాడు. ఏలిన వారు తమ అద్వితీయ స్నేహితుడైన మాతండ్రి గారితోను, ఒక పురోహితునితోను న్యూబియాకు పంపించారు, యీ దేశానికి దారి తెరిచేటందుకు నేనా పనిని ఏడు నెలల్లో చేశాను. సకల విధాల లాభాన్ని తీసుకుచ్చేను." మూడవ యాత్రలో హర్కుఫ్ "300 గాడిదలని, సుగంధ ద్రవ్యాలు, కలప, చమురు, చిరుత చర్మాలు, ఏనుగు దంతాలు, విసిరే కర్రలు (boomerangs) తీసుకుని వచ్చేడు. ఈ సమాధి మీద హర్కుఫ్ ఈజిప్టుకు తీసుకువచ్చిన ఓ పిగ్మీ గురించీ ఫారో హర్కుఫ్‌కు రాసిన ఉత్తరం వుంది. ఆ పిగ్మీకి వింత నృత్యాలు తెలుసు. "మీరు దేవుని నృత్యాల డెంగ్‌ని (Pygmy) చదునుభూమి నివాసస్థుల (ఆఫ్రికా గుండెకాయ) ప్రాంతం నుంచి తెచ్చినట్టు మీ ఉత్తరంలో రాశారు. సరిగ్గా కిందటేడాది యెవరో తెచ్చిన డెంగ్ లాంటి వాడేనని మీకూ, మీ కొడుక్కీ యింకా చెప్తే మీ మనవడికి లాభం చేకూర్చే ప్రార్థనలు మన్నించేట్టు చేస్తాను. ఉత్తరాది ప్రాసాదానికి వెంటనే రండి యీ డెంగ్‌ని తీసుకుని త్వరగా రండి. అతను నీళ్లల్లో పడిపోకుండా వుండేందుకు గట్టి జెమాన్ జెట్టీలను రక్షణ పెట్టండి. సుదూర ప్రాంతాల కప్పాలన్నింటికంటే యెక్కువగా యీ డెంగ్‌ని చూడాలని అనుకుంటున్నాను," అని ఫారో రాశాడు.

ఈజిప్టు యితర దేశాల నుండి సరకులూ సంపాదించుకొన్నది. సినై ఎడారి (ఇసుక ప్రాంతనివాసులు) ఆకాశనీలం మణులకు, రాగికి ఆధారం. పాతరాజ్య ఫారోల ఆసనాలు యీ గనుల దగ్గర దొరికేయి. లెబనాన్ పర్వతాల నుంచి ఈజిప్టు దారుకొయ్యని తెచ్చుకునేది బైబ్లోస్ రేవు దగ్గర కొందరు ఫారోల పేర్లు చెక్కివున్నాయి. తూర్పు ఎడారుల్లో కూడా ఖనిజాలున్న విషయాన్ని మనం మరచిపోవద్దు. అవి ప్రకాశమానమైన చంద్రకాంతశిలలు, రాగి, కొద్దిగా బంగారం నిల్వలు కూడా ఉన్నాయి.

ఇక ముగింపుగా పిరమిడ్లని మళ్లీ చూద్దాం. గీజాలో మహాపిరమిడ్ వుంది. ఒక్కొకటి 2.5 టన్నుల బరువుతో ఒకోదాన్ని యెత్తడానికీ ఎనిమిది మంది అవసరమైన రెండు మిలియన్ల గ్రానైట్ బండలు దాని నిర్మాణంలోవున్నాయి. ఆ రాతిని ఎగువ ఈజిప్టులో తవ్వేరు. నైలునదిమీద 700 మైళ్లు దిగువకు రవాణా చేశారు. వేలాది మంది మనుషులు యిరవై యేళ్లపాటు ఈ కట్టడంలో నిమగ్నమయ్యేరు. యింతకాలమూ మొత్తం యింతమందికీ ప్రభుత్వం తిండి పెట్టాల్సి వచ్చింది. పిరమిడ్ల నిర్మాణం అప్పటి రాజ్యం ములుగులు పీల్చేసి వుంటుంది. తొలి మధ్యంతర దశలో దుర్బల రాజులు వచ్చేరు. ఆసియానుంచి దాడులు జరిగి వుంటాయి. రక్తపాతం అరాచకత్వం చోటు చేసుకుని వుంటాయి. మధ్యరాజ్య ఫారోలు పరిపాలనకు జవసత్వాలు కలిగించాల్సి వచ్చింది. కాని ఈజిప్టు అలాంటి మహా కట్టడాన్ని మళ్లీ నిర్మించలేకపోయింది. రేఖాగణిత శాస్త్రంలో పొరపాచ్చాలులేకుండా, అంత తీరైన పనితనంలో మళ్లీయే కట్టడమూ రాలేదు.

BRAOU

## పటం - 2 ఈజిప్టు కాల పట్టిక

| | | |
|---|---|---|
| క్రీ.పూ.3100 నుంచి 2686 | చరిత్ర పూర్వదశ<br>వంశాలు I, II | చాలా వ్యవసాయ గ్రామాల స్థాపన, రాగి, కంచు వాడడం, బంగారం దిగుమతి చేతి వృత్తుల అభివృద్ధి, లేఖన ఆరంభం ఈజిప్టులో అనేక భాగాల్ని ఏకీకృతం చెయ్యడానికి ఐతిహాసిక రాజుల పోరాటం |
| క్రీ.పూ.2686 నుంచి 2181 | పాతరాజ్యం<br>వంశం III, IV | పాఠం చూడండి<br>ఫారోలు పిరమిడ్ల కట్టడం, మెంఫిస్ రాజధాని |
| ................................ | తొలి మధ్యంతర దశ............................ | (దాడులు గందరగోళం పున్దదశ) |
| క్రీ.పూ.2050 నుంచి 1674 | మధ్యరాజ్యం<br>(XI నుంచి XIII వంశాలు) | థేబ్స్ రాజధాని పాలన సమర్థవంతం అవడం, లిబియా, సినై, న్యూబియా, పాలెస్తీనాల మీద సైన్యం దాడులు చాలా సాహిత్య కృతుల ఆవిర్భావం |
| ................................ | రెండవ మధ్యంతరదశ.......................... | (ఆసియా నుంచి హిక్సోస్ ఈజిప్టుమీద దాడి చెయ్యడం) |
| క్రీ.పూ.1559 నుంచి 1085 | కొత్త రాజ్యం(XVIII నుంచి XXI దాకా వంశాలు) | ఈజిప్టుకి గుర్రం రాక, కర్నాక్ థేబ్స్, అబిదాద్‌లలో దేవాలయాల నిర్మాణం. రాణి హాటేషెప్ సుత్ ఆఫ్రికా ఈశాన్యవాసులకి సాహసోపేత దండయాత్ర. ఆఫ్రికాజాతి హాసరాలకీ దంతం బంగారం, నల్లచేవమాను తీసుకురావడం. |




BRAOU

| | | |
|---|---|---|
| | | యీ మొత్తం సాహస యాత్రసంతట్నీ అవిడ అంతిమయాత్ర దేవళం మీద చిత్రించేరు. ఈజిప్టు పాలెస్తీనాని, సిరియాని జయించడం ఫారోలు ఆసియా రాజకుమార్తెల్ని పెళ్లాడ్డం. ఫారోను తెన్‌ఖామెన్ యివాళ ప్రసిద్ధనామం. ఏమంటే బంగారు ముసుగు, అద్భుతమైన నగలూ పెట్టుకుని తైలంపూసి ఆరబెట్టిన మృతదేహం వుంది. |
| .............................. | మూడవ మధ్యంతర దశ............. | (ఇనుము యుగం ఆరంభం) |
| క్రీ.పూ.664 నుంచి 332 | తర్వాతి దశ | రాజరికం దుర్బలం కావడం క్రీ.పూ.670లో అస్సీరియా దాడి తర్వాత క్రీ.పూ. 520లో అఖిమెనిడ్ దాడి, నాణెల రాక. |
| .............................. | క్రీ.పూ.332 .................. | అలెగ్జాండర్ దండయాత్ర |
| క్రీ.పూ.323 నుంచి 30 | టోలెమి (Ptolemaic) కాలం | గ్రీకులు ఈజిప్టును పాలించడం. ఈజిప్టు చరిత్రపట్ల చాలామంది గ్రీస్ ఆసియాల యాత్రికులు, వ్యాపారులకు ఆసక్తి కలిగించడం. గ్రీకులో దాని మతం గురించీ, చరిత్ర గురించీ రాయడం, క్రైస్తవ మతవ్యాప్తి. |
| క్రీ.పూ.30 నుంచి క్రీ.శ.640 | రోమన్ బైజాంటైన్ దశ | యావత్ రోమన్ సామ్రాజ్యానికీ ఈజిప్టు పాపిరస్ సరఫరా చెయ్యడం క్రీ.శ.400 తర్వాత చిత్రలిపి అదృశ్యం. ఇస్లాం రాక. |

## 5.6 హరప్పానగర నాగరికత

ఈజిప్టులో నివాసాల గురించిన పురావస్తు సమాచారం పరిమితంగా వుంది. స్మృతిచిహ్నాల మీద చారిత్రక అధ్యయనాల పత్రాల మీదా ఎక్కువ ఆధారపడాలి. అయితే భారత ఉపఖండంలో తొలినాగరికతకు సంబంధించి యిందుకు భిన్నంగా వుంటుంది. యిక్కడ పూర్తిగా పురావస్తు సమాచారం మీదనే ఆధారపడాలి. హరప్పా వాళ్లకి లేఖన పద్ధతి ఒకటివున్నా (చిహ్నాల్ని మొత్తం మాటని నిర్దేశిస్తూ వాడడం) యింకా దాన్ని బోధపరచుకోవడం సాధ్యంకాలేదు. ఈజిప్టు, సుమేర్, అక్కాడి లిపుల్ని రెండు శాసన భాషలనిబట్టి బోధపరచుకోవడం జరిగిందని మనం మరచిపోకూడదు. వీటిలో అదే అంశాన్ని రెండు (లేక యింకా యెక్కువ) భాషల్లో లిపుల్లో రాశారు. వాటిలో ఒకటి ఆధునిక పండితులకు తెలిసిందే. ఆరకంగా అజ్ఞాతమైన దాన్ని అర్థం చేసుకోవడం సాధ్యపడింది. హరప్పా లిపికి సంబంధించి యింతవరకూ ద్విభాషా శాసనం దొరకలేదు. తెలిసిన ప్రాచీనభాషా, లిపీ లభ్యంకాలేదు. ఏమైనప్పటికీ హరప్పా ఫలకాల మీద రాసినవి చిన్నగా వున్నాయి. సాధారణంగా ముద్రలు, అడపాదడపా కుండలు, రాగి, రేకులు వున్నాయి. హరప్పా వాళ్లు బహుశా బట్టమీద, బెరడుమీదా, అలాంటి మన్నికలేని వాటిమీదా రాసి వుంటారు. ఏమైనా మనకి యిప్పటికీ తెలియదు.

ఈజిప్టు, మెసపొటేమియాలలో విభేదించే మరో అంశం యేమిటంటే ఓదేవాలయంగాని, అద్భుతమైన సమాధి కాని హరప్ప తావుల్లో కనిపించలేదు. హరప్పా కర్మకాండలు ప్రత్యేకంగా నిర్మించిన పవిత్రభవనాల్లో జరిగేవి కావని మనం ఊహించుకోవాలంతే (తొలి హిందూ కర్మకాండలు కూడా గుప్తుల విషయం మనం గుర్తుంచుకోవాలి). యిక మృత్యువు గురించి హరప్పా వాళ్ల అభిప్రాయాలు రాజులకు సమాధి కట్టేటట్టు వుండేవికావు.

అయితే హరప్పా నాగరికతలో రాజులంటూ వున్నారా" అని ఎవరైనా అడగచ్చు. ఏదో రకం పాలకులున్నారని చెప్పాల్సి వుంటుంది. నగరాలకీ, నాగరికతలకీ సంబంధించిన సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థల గురించి యిదివరలో చెప్పుకున్నాం. హరప్పా నాగరికతలో అసలైన నగరాలు వున్నాయి. ముద్రలు చేసే నిపుణులు, లోహ పరికరాలు చేసేవాళ్లు, గవ్వపెంకు గాజులు చేసేవాళ్లు, నగిషీ చెక్కిన పూసలు చేసేవాళ్లు ఎంతమందో వుండేవాళ్లు. నగరాలని పల్లెలతో



BRAOU

కలిపే చక్కని వ్యవస్థీకృత ఆర్థిక వ్యవస్థ వుండేది (ఉదాహరణకు అన్ని హరప్పా ప్రాంతాల్లోనూ స్థిరపరిమాణతూకాలు కొలతలు వుండేవి). ఓ పాలక వర్గం అలాంటి సంక్లిష్ట వ్యవస్థల్ని అదుపుచేసి ఆర్థిక వ్యవస్థను చట్టాలలో నియంత్రించకపోతే అలాంటి వ్యవస్థ సాగదు. "అయితే హరప్పా పాలకులు యెక్కడ వున్నారు? ప్రాసాదాలు వున్నాయా, రాజసమాధులు లేకపోయినా అని ఎవరైనా అడగవచ్చు. రాజ ప్రాసాదంగా గుర్తించగలిగే భవనం ఒక్కటీ మొహెంజోదారోలోగాని, హరప్పాలోగాని లేదు. తవ్వకాలలో బయటపడ్డ అతిపెద్ద స్థలాలు యివి. (బహుశా యీరెండూ రాజధానులై వుంటాయి). అయితే హరప్పా స్థిరావాసాల్లో ఈజిప్టు, సుమేర్‌లలో కలికాలంలోకి కనిపించిన లక్షణం ఒకటి కనిపించింది.

మొహెంజోదారో, హరప్పాలలోనూ, అలాగే యితర స్థిరావాసాల్లోనూ మిగిలిన వాటికంటే ప్రత్యేకంగా వుండే నివాసేతర భవనాలు కనిపించాయి. ఎత్తుచేసి, గోడలు నిర్మించి వున్నాయి. యీ విభాగాన్ని "దుర్గాలు" అనేవారు. మొహెంజోదారోలో మహాస్నానఘట్టం, పెద్దగాదే, స్తంభాల చావడి యీ దుర్గంలో వలే వున్నాయి. లోథాల్‌లో పెద్ద కొఠారం యీ దుర్గంలోనే వుంది. కాలిబంగన్ దుర్గంలో కర్మకాండల కోసమని విస్తృతమైన ప్రాంతం వుంది. అందుచేత యీ దుర్గాలే సుమేరియా ప్రాకారప్రసాదాలకు ప్రతిగా వున్నవని చెప్పాలి యిక్కడే రాజ్యకార్యకలాపాలు (రాజ్యకర్మకాండలతో సహా) సాగేవి. అయితే ఓ సమస్య యెదురవచ్చు. రాజులు ప్రత్యేకంగా వుండాలని యెందుకనుకున్నారు? తమ పట్టణ జనాభా నుంచి 'ప్రభుత్వాన్ని' యెందుకు దుర్గరక్షణలో వుంచాలనుకున్నారు? దీనికి జవాబులు లేవు. పాలకులు పరాయి వాళ్లని కొందరన్నారు. యీ దుర్గాలు యుద్ధసమయాల్లో రక్షణ కోసం సౌకర్యవంతమైన తావులని కొందరన్నారు.

పటం చూసినట్లయితే రెండు పెద్ద తావులు మనకు కనిపిస్తాయి, మొహెంజదారో, హరప్ప గన్‌వేరి వాలాకూడా కనిపిస్తుంది - యీ మొదటి రెండింటంత పెద్దదీనూ, కాని యిక్కడ యింకా తవ్వకాలు జరగలేదు. మొహెంజదారో, హరప్పాలలో మాదిరీ కాకుండా గన్‌వేరి వాలా చుట్టూతా అనేక ఆవాసాలు అల్లుకున్నాయి. హరప్పా గుండెకాయ భాగం సరస్వతీ నదీవ్యవస్థ. మూడవ సహస్రాబ్దిలో సరస్వతినది సింధునదికి పెద్ద ఉపనదిగా వుండేది. పంజాబ్‌లోకంటే సింధ్‌లో యెక్కువ నివాసస్థానాలు వున్నట్టు, కథియ వాడలోకంటే కచ్‌లో యెక్కువ వున్నట్టు మనకు తెలుస్తుంది. మక్రాన్, దక్షిణ గుజరాత్ తీరమైదానం ఎగువ చీనాబ్, సట్లెజ్ నదులు బయట వున్నాయి. అలాగే బెలూచిస్థాన్, ఉత్తర ఆఫ్ఘనిస్తాన్‌లూనూ.

BRAOU

పటం - 3 వాయవ్య ఉపఖండ కాలక్రమ పట్టిక

| | | |
|---|---|---|
| క్రీ.పూ. 5500 నుంచి 3500 | నవీన శిలాయుగం | మెహ్రా గర్హ్‌తో మొదలై బలూచిస్థాన్‌లోనూ, సింధుమైదానాల్లోనూ వ్యవసాయం లేదా పశువుల మందలు కనిపిస్తాయి. గోధుమ, బార్లీ, ఖర్జూరం, పత్తి, గొర్రెలు, మేకలు, పశువులు కనిపిస్తాయి. మట్టి యిళ్లు, రాతి గొడ్డళ్లు, మృణ్మయ పాత్రలు, ముక్కరాతి పనిముట్లు, తిరగళ్లు, ఎముకల పనిముట్లు, చేతివృత్తుల ఉత్పత్తి - ఎక్కువపరిమాణంలో మృణ్మయపాత్రలు, సముద్రం గవ్వలు, ఆకుపచ్చ మణులు, వైఢూర్యం నగలు. |
| క్రీ.పూ.3500 నుంచి 2600 | తొలిసింధు నాగరికత | కొండల్లో, మైదానాల్లో మరిన్ని స్థిరావాసాలు. జనం భారీగా తరలి రావడం, మృణ్మయ పాత్రల మార్పిడి మైదానలమధ్యా కొండల మధ్యా రాగి వాడకం ఆరంభం. అదే మాదిరీ చక్రమూ, నాగలీ, యిక మిగిలిన వాటికి సంబంధించి సాంకేతిక పరిజ్ఞానంలో పెద్ద మార్పులు లేవు. కొన్ని ముద్రలు వున్నాయి. బహుశా మార్పిడి వ్యవహారాన్ని నిబద్ధం చేసేందుకు, యజమాని యెవరో |

| | | |
|---|---|---|
| | | తెలియచేసేందుకు. మెహ్రాగర్హ్‌లో ఉమ్మడి గాదెలు. చాలా ఆవాసాలకు రక్షణ గోడలు మెహ్రాగర్హ్, రహ్మాన్‌ధేరి చాలా పెద్దవి. చాలా దిగుమతి వస్తువుల వాడకం. |
| క్రీ.పూ. 2600 నుంచి 1800 | పరిణతి చెందిన హరప్పా దశ | చెకుముకి రాతిలాంటి శిలాస్ఫటికం తునకలు. రాగి, కంచు పనిముట్లు. అన్నీ ఒకే పరిమాణం 4:2:1 ఆకారం పెద్ద యిటుకలు. రాతి తూకాలు రాతి ముద్రలు, శంఖు గాజులు, పెద్ద గురువిందరాయి పూసలు. అభ్రక ఖనిజంలాంటి వాటి చిన్న గుండ్రటి పూసలు, దుర్గాలు, నగర ప్రణాళిక, మురుగునీటి పారుదల సౌకర్యం (పాఠం చూడండి). ఈ కళావస్తువులున్న తావులు మధ్య సింధూమైదానంలో, సింద్‌లో, సట్లెజ్, యమునల మధ్య, కచ్‌లో కథియవాడ్, తీరదక్షిణ గుజరాత్‌లో, ఎగువ చీనాబ్‌లో, ఉత్తర అఫ్ఘనిస్తాన్‌లో, మకరన్ తీరంలో ఉన్నాయి. |
| క్రీ.పూ.1800 నుంచి | స్థానిక సంస్కృతులు | చాలా హరప్పా తావులు బీడు పడడం. విదేశీ వాణిజ్యం లేదు. ప్రాంతీయ ఆంతరంగిక సంబంధాలు దిగజారడం, వాసి తగ్గడం, సింధ్‌లోని స్థానిక సంస్కృతులు, దిగువ పంజాబ్, సట్లెజ్, యమున, గుజరాత్ విభజన, లేఖనం, నగర జీవితం వదిలెయ్యడం. తక్కువ ముద్రలు తూకాలు. రాగి, కాంస్య వాడకం. చేతి వృత్తులు తగ్గిపోవడం, నాసిరకం. |

పటం - 5



హరప్పావాసులు తమ నివాసాలని అంత దూరంగా యెందుకు విస్తరించుకున్నారు? కారణాలు ఆర్థికమైనవిగానే కనిపిస్తాయి. ఉదాహరణకు షార్తుషై ఆవాసం. సింధునది నుంచి చాలా దూరం. అది ఆసియాలో విలువైన నీలంరాయి దొరికేచోటుకు దగ్గరగా వుంది మాండా, రోవర్‌లు చినాబ్, సట్లెజ్‌లు నౌకాయాన సావకాశాన్ని అందించే బిందువుల దగ్గర వున్నాయి. బహుశా ఎగువ కొండలనుంచి మంచి కలప సంపాదించుకోవచ్చును. దాన్ని యీ నదులమీద సింధు మధ్యప్రాంతాలకు రవాణా చెయ్యవచ్చు. భగత్రావ్ పశ్చిమ కనుమల టేకు అడవుల దగ్గర వుంది. మకరాన్ తీరంలో రెండు తావులున్నాయి. మకరాన్ మర్సీ సాగుకు అనుపు కాని ప్రదేశం. అవి బహుశా రుతుపవన తుఫానుల తాకిడి తగలని భద్రమైన రేవులుగా ఉపయోగపడి వుంటాయి. ఆ తుఫాన్‌లు పశ్చిమ భారతదేశాన్ని, సింద్ తీరాన్ని తరచు తాకుతూనే వుంటాయి.

హరప్పావాసులకు రేవులు కావాలి. వాళ్లకు మెసపొటేమియాతో పెద్దవ్యాపారం వుండేది. మెసపొటేమియాపత్రాల్లో "మెలుహ్హా" పడవల ప్రస్తావన వుంది. అంటే నెమిళ్లున్న నల్లనినేల, బంగారం, నీలమణులు ,చక్కని కలప అక్కడ్నుంచి వచ్చేవి. భారతదేశ తీరంలో మాత్రమే దొరికే శంఖం చిప్పలు, హరప్పా ముద్రలు, వాణిజ్యం కోసం వాడే తూకం ప్రత్యేక హరప్పాతీరంలో అలంకరించిన రాతి పూసలు అనేక సుమెర్‌తావుల్లో క్రీ.పూ. 2600- 1800 మధ్య దొరికాయి. వాణిజ్యం సరుకులు సముద్రం మీదుగా రావడం పోవడం గురించి కొన్ని సుమేర్ వాణిజ్య పత్రాల్లో వుంది. సుమేర్ ఎగుమతులలో ముఖ్యంగా ధాన్యం, తైలం, జవుళి, వెండికూడా వున్నాయి. మొహెంజోధారోలో వెండిపాత్రలు సుమారుగానే దొరికేయి. సుమేర్‌నుంచి వెండిని దిగుమతి చేసుకుని వుండేవారు. (సుమేర్‌వాళ్లే వెండిని టర్కీనుంచి దిగుమతి చేసుకుని, దాన్ని మళ్లీ ఎగుమతీ చేసేవాళ్లు)

హరప్పానగరాలు సుమేర్ మహానగరాలంత నగరాలు కానేలేదు. కాని సుమేర్ నగరాలు క్రమేపీ పెరిగి ఓ పద్ధతీ పాడు లేకుండా విస్తరించేయి. చాల హరప్పా నగరాలు, బస్తీలు ఒక పథకం ప్రకారం వలలాంటి అమరికతో పెరిగేయి. సన్నటి బారు వీధులు ఒక కోణం దగ్గర సంధించు కుంటూ సాగేయి, వాటిమధ్య నలుచదరం భవంతులు మొహెంజోదారోలో వందల యేళ్లు జనం నివశించారు. అయితేనేం అదే పట్టణ ప్రణాళిక వుండింది. ఏదో ఆనగరం ఆఖరి రోజుల్లో తప్పి వుంటుంది. పట్టణంలోని అన్ని భవనాలకు ఒకేరకం పరిమాణంవున్న ఇటుకల్ని వాడారు. దీన్నిబట్టి చూస్తే విడి గృహస్థులు తమ ఇటుకల్ని తయారు చేసుకున్నట్టులేదు. భారీ స్థాయిలో ఇటుకల ఉత్పత్తి వ్యవస్థీకృతం అయివుంటుంది. అదేరకంగా మొహెంజోదారోలాంటి నగరాల్లో పారిశుద్ధం పనులని విడిగృహస్థులకు అప్పగించినట్టులేదు. ఇళ్లనుంచి వాడిన నీటిని తొలగొంచేందుకు మురికికాలవలు వున్నాయి. పట్టణం వైశాల్యాన్ని బట్టీ మురుగునీటికాలవలని బట్టి చూస్తే పట్టణ జీవితానికి అవసరమైన సౌకర్యాలన్నీ వున్నాయని తెలుస్తోంది.

హరప్పానగరాలన్నిటిలోను సాదా సాంకేతిక పరిజ్ఞానమే అయినా అది ఒకేరకంగా వున్నట్టు కనిపిస్తుంది. పొడగాటి రాతికత్తులు (వీటిని చెకుముకి రాయిలాంటి దానితో చేస్తారు. ఆ రాయి ఒక్కసింధ్‌లోనే లభ్యం). గొడ్డళ్లు చేపగాలం కొక్కేలు కోతకోసం వాడే పనిముట్లు లాంటి సాదారాగి, కంచు పనిముట్లు, చక్రాలబళ్లు, దృఢమైన భారీ, బలమైన మృణ్మయపాత్ర శ్రేణి వున్నాయి. హరప్పావాసుల గొప్ప సాంకేతిక ఆవిష్కరణలు లేవని మనకి అనిపిస్తుంది (ఉదాహరణకు వాళ్ల లోహాల పని సుమేరియా లోహం పనంత పురోగమించలేదు). కాని లభ్యమైన వనరుల్ని, శ్రమని బాగా ఉపయోగపెట్టుకోవడం కపిపిస్తుంది. అందుచేత పనిముట్లు నగలు, పాదాగృహోపకరణాలు లాంటివి కొన్నిచోట్లే తయారైనా మిగిలిన అన్నిగ్రామాలకీ పట్టణాలకీ చేరాయి (గుజరాత్‌లోవున్న జనాభాకికూడా అక్కడ వ్యవసాయ సంప్రదాయం అంతకుముందులేదు, కంచుపని, పట్టణజీవితం మాటసరేసరి).

BRAOU



12 ఉర్‌కి చెందిన రాగి కంచు పనిముట్లు



13 మొహంజదారో పనిముట్లు ఆయుధాలు

సుమేరియా, ఈజిప్టు నాగరికతలు పాలకవంశాల ఉత్థాన, పతనాలని (rise and fall) దాటి 2000 సంవత్సరాలు నిలిచినా హరప్పా, నాగరికత 600 ఏళ్లతర్వాత పతనమైంది. చాలా ఆవాసాలు(మహానగరాలు, చిన్నగ్రామాలుకూడా) క్షీణించి పోయాయి. లేఖన పద్ధతి మరచిపోబడింది. లోహం పని ముద్రలు చెక్కడం, పూసలుచెయ్యడం లాంటి సాంకేతిక సంప్రదాయాలు అంతరించిపోయాయి. కొంతమంది మనుషులు సరస్వతినది యొగువకు వలసపోయారు. కొత్తగ్రామాల్ని స్థాపించారు. సింధ్, హరప్పా స్థావరాల్లో యితర సంస్కృతికి చెందిన వాళ్లు నివాసం యేర్పరచుకున్నారు. గుజరాత్‌లో కూడా కొన్ని ఆవాసాలు యేర్పడ్డాయికాని విదేశీవాణిజ్యం కాని, అంతర్గత వాణిజ్యం కాని లేవు. హరప్పాకాలవ్యవస్థపోయింది ఏ ఒక్కరు కూడా నగరాల్లో నివసించడం లేదు.

ఈపతనం ఎలా జరిగిందన్నది చిదంబర రహస్యంగానే మిగిలిపోయింది. ప్రాకృతిక విపత్తులవల్ల ఆర్థిక వ్యవస్థ భిన్నమైందా? జనంతగ్గడం జరిగిందా? వ్యాపార ఆర్థిక వ్యవస్థని ఎక్కువకాలం నిలబెట్ట గలిగితే వింతగా వ్యవసాయం అభివృద్ధి చెందలేకపోయిందా? లేకపోతే రాజ్యవ్యవస్థ మీద అతిగా ఆధారపడడం వల్ల ఇలా జరిగిందా, వ్యాపారం అల్లికమీదా, సాంకేతిక సంప్రదాయాలమీదా ఆధారపడడం వల్ల ఇలా జరిగిందా? ఈ ప్రశ్నలకు జవాబులను పండితులు యింకా అన్వేషిస్తూనే వున్నారు.

**అవగాహన ప్రశ్నలు: అభ్యాసం 2**

1 ప్రాచీన ఈజిప్టు సంస్కృతి, విశ్వాసాలకి సంబంధించి పిరమిడ్ల వల్ల మనకి యేం తెలుస్తుంది?

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

2 హరప్పా పట్టణాల ముఖ్యలక్షణాలేమిటో చెప్పండి.

..............................................................................................................

..............................................................................................................

## 5.7 ముగింపు

వ్యవసాయ ఆవిష్కరణతో స్థానబద్ధత స్థిరత్వం, స్థిరనివాసం వచ్చింది. దాని పర్యవసానంగా మెసపొటేమీయా, ఈజిప్టు, మొహంజోదారో, హరప్పా నాగరికతలు అభివృద్ధి చెందాయి. తర్వాత త్వరలోనే నాగరికత ఆవిర్భవించింది అస్థిర వ్యవసాయానికి నాగరికత ఆవిర్భావానికీ మధ్య కార్యకారణ సంబంధం చూపించలేకపోయినా, నాగరికత ఆవిర్భావంతో రాచరిక వ్యవస్థ బలపడటం, మరింత సంఘటిత రాజకీయ వ్యవస్థలు, తెగల వాళ్లకీ యితరులకీ మధ్యసంబంధాల విస్తృతి, పట్టణ నాగరికత ఉదయించడం జరిగాయి. వ్యాపారం విస్తరించింది, లేఖనం వినియోగంలోకి వచ్చింది, చేతివృత్తులలో, మతంలో, సంస్కృతిలో, పరిపాలనలో, ఆర్థికవ్యవస్థలో ప్రత్యేక నిపుణులు ముందుకు వచ్చారు. యివీ దాని విశిష్ట లక్షణాలు. యివన్నీ మెసపొటేమియా, ఈజిప్టు హరప్పా నాగరికతల లక్షణాలు. ఈ నాగరికతల వల్ల మహత్తర కళాఖండాల సృష్టికి, వాస్తు శిల్పానికి, సంస్కృతికి దోహదం కలిగింది. దేవాలయాల మహాభవనాలు సుమేరియా రాజుల ప్రాసాదాలు ఫారోల మహాపిరమిడ్లు, హరప్పా దుర్గాలు, యిందుకు దాఖలా. లేఖనంలో పద్దుల నిర్వహణలో, రవాణాలో కొత్త సాంకేతిక జ్ఞానం వచ్చింది. దాని వల్ల ఆర్థిక వ్యవస్థ బలపడింది. నదీలోయలవల్ల నీటిపారుదల చవకైన నౌకాయానం వ్యవసాయ విస్తృతి, సరకుల వాణిజ్యం వచ్చేయి. పర్యావరణ సౌకర్యాలు కలిగేయి. దీనివల్ల సంపద సృష్టి అయింది, పర్యవసానంగా బలమైన రాజవంశాలు వికసించే సంస్కృతి వచ్చింది. కొంత కాలం తర్వాత ఈ నాగరికతలు పతనమయ్యాయి. అందుకు కారణాలేమిటో యిప్పటికీ నిగూఢంగానే వున్నాయి.



BRAOU

## 5.8 ముఖ్యపదాలు

| | | |
|---|---|---|
| Artefacts | : | మనిషిచేసిన పనివాడితనం వస్తువులు |
| Booty | : | యుద్ధంలో కొల్లగొట్టిన సంపద |
| Chronology | : | కాలాన్ని వరసక్రమంలో పెట్టి గణించే శాస్త్రం |
| Citadel | : | బాగా యెత్తువుండే దుర్గం |
| Cosmopolitan | : | స్థానిక ప్రాంతీయ దురభిమానాలు లేని వ్యక్తి |
| Estate | : | భూ అస్తి |
| Hieroglyph | : | రాతల చిత్రాల సంకేతం, పవిత్ర అక్షరం |
| Inscription | : | గోడల మీద ,స్తంబాలమీద రాసిన రాత |
| Legitimise | : | న్యాయబద్ధం కావించడం, ఆమోదయోగ్యంచెయ్యడం |
| Millennium | : | వెయ్యి సంవత్సరాలు |
| Sheet Flood | : | భూమ్మీద పొర్లే వరద |

## 5.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం-1

1. విభాగం 6.2. చూడండి
2. (సి)
3. (బి)
4. విభాగం 6.4.1 చూడండి
5. (సి)

అభ్యాసం2

1. విభాగం 6.5.1 చూడండి
2. విభాగం 6.6 చూడండి

## 5.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. తొలి నాగరికతలు విలసిల్లడానికి గల కారణాలను పరిశీలించండి.
2. సుమేరియన్ నాగరికతను వర్ణించండి.
3. ఈజిప్టు సంస్కృతిపై ఒక వ్యాసం రాయండి.
4. హరప్పా నాగరికత లక్షణాలను పేర్కొనండి.

**II కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. మెసపొటోమియా నాగరికతపై ఒక వ్యాసం రాయండి.
2. ఈజిప్టులోని పిరమిడ్ల గూర్చి నీవేమి అర్థం చేసుకున్నావు?
3. హరప్పా నాగరికత నగరాల లక్షణాలను చర్చించండి.
4. సుమేర్ అధికారాలను వివరించండి.

BRAOU

# భాగం 6 ఫ్యూడల్ (భూస్వామ్య ) సమాజాలు

విషయ క్రమం


6.0 లక్ష్యాలు

6.1 పరిచయం

6.2 బానిసత్వం

6.2.1 భారతదేశంలో బానిసత్వం

6.2.2 బానిసత్వం, భూస్వామ్యదాస్యం, రైతుసమాజాలు

6.3 ఫ్యూడలిజానికి(భూస్వామ్యవిధానానికి) పరివర్తన

6.3.1 ఫ్యూడలిజం (భూస్వామ్యం) పై హెన్రీ పిరెన్నీ అభిప్రాయం

6.3.2 మార్క్ బ్లాక్ సిద్ధాంతం

6.3.3 ఫ్యూడలిజం(భూస్వామ్యం) పై పెర్రీ ఆండర్సన్ అభిప్రాయం

6.4. ఫ్యూడల్(భూస్వామ్య) వ్యవస్థ పెరుగుదల

6.4.1 ఫ్యూడలిజం( భూస్వామ్యం)లో శ్రమ రూపం

6.4.2 ఫ్యూడల్ (భూస్వామ్య) ఉత్పత్తి విధానం

6.4.3 ప్రభువుల వర్గం

6.5 ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ చలనశీలత

6.5.1 జనాభా పెరుగుదల

6.5.2 వ్యాపారం, పట్టణీకరణ

6.5.3 నూతన ఆర్థిక వ్యవస్థ పెరుగుదల

6.6 ఫ్యూడలిజం (భూస్వామ్య) పతనం

6.6.1 శ్రామికులకొరత

6.6.2 రైతు తిరుగుబాట్లు

6.7 భారత నేపథ్యంలో ఫ్యూడలిజం(భూస్వామ్య విధానం)

6.8 ముగింపు

6.9 ముఖ్యపదాలు

6.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు


## 6.0 లక్ష్యాలు

బానిసత్వం గురించి, యూరప్, బారతదేశాలలో వున్న ఫ్యూడలిజం గురించి చర్చించడం ఈ భాగం ప్రదానాశయం. ఈ బాగం చదివితే మీరు క్రింది విషయాలు వివరించగలుగుతారు.

- బానిసత్వం దాని అనేక రూపాలు,
- యూరప్‌లో ఫ్యూడలిజం ఆవిర్భావం గురించిన సిద్ధాంతాలు,

B R A O U

- ఫ్యూడలిజం, ఫ్యూడల్ సమాజాల ముఖ్య లక్షణాలు,
- ఫ్యూడలిజానికి ఆజ్యంపోసిన వ్యవస్థల స్వభావం, దాని పతనానికి దారి తీసిన కారణాలు,
- భారతదేశంలో ఫ్యూడలిజం (భూస్వామ్యం) స్వభావం.

## 5.1 పరిచయం

అస్సీరియా, ఈజిప్టు, బాబిలోన్, సింధూనదీ నాగరికతలు బానిస సమాజాలు కావు. ఎందుకనగా వాటికి చరాస్తి అంటే యేమిటో తెలియదు.

బానిసత్వాన్ని ఒక వ్యవస్థీకృత ఉత్పత్తి విధానంగా మార్చివేసింది సాంప్రదాయిక గ్రీకు. రోమ్ విషయంలో కూడా యింతే. ఇతర దోపిడీ పద్ధతులతో పోలిస్తే బానిసత్వం అదనపు విలువను పిండుకునేందుకు మెరుగైన సాధనం. బానిస శ్రమలో వున్నగొప్ప లాభం యేమిటంటే బానిసలకు సైనిక సేవలనుంచి మినహాయింపు రావడం. బానిసత్వంలోని మూడు మౌలిక అంశాలు:

1. ఆస్తిగా బానిసస్థాయి.
2. యజమానికి బానిస మీద సంపూర్ణ అధికారాలుండడం.
3. బానిసకు బంధుత్వం లేక పోవడం.

గ్రీక్, రోమ్ చేసిన యుద్ధాలు వ్యాపారాన్నీ, బానిసల్ని అందించాయి. బానిస ఉత్పత్తి విధానం కొన్ని ఏళ్ళపాటు సాగింది. అడపా దడపా తిరుగుబాట్లు, సంస్కరణలు లేకపోలేదు. అయినా అది మనగలిగింది. తర్వాత క్రమేపీ మార్పువచ్చింది. భారీ దండయాత్రలు ఆగిపోవడంతో బానిసలు లభించే దారులు మూసుకుపోయేయి. బానిసలు భూస్వామ్య దాసులుగా భూఖండాల మీద, క్షేత్రాల మీద స్థిరపడ్డారు. ఇళ్లల్లో సేవకులుగా మిగిలారు. యీ వ్యవస్థ ఫ్యూడలిజానికి దారి తీసింది.

ఇవాళ పశ్చిమ యూరప్‌లో ఫ్యూడల్ సమాజం అని చరిత్ర కారులు గుర్తించింది, క్రీ.శ. 5వ శతాబ్దంలో రూపు తీసుకోవడం జరిగింది. "ఫ్యూడమ్" (Feudum) అనే పదం పంథొమ్మిదవ శతాబ్ద చివర్లోనే వాడుకలోకి వచ్చింది. చిత్రమేమిటంటే ఫ్యూడల్ సమాజం గురించి ఒక పద్ధతిగా అధ్యయనం చెయ్యడం పద్దెనిమిది, పంథొమ్మిది శతాబ్దాలలోనే జరిగింది.

ఫ్యూడల్ సమాజ ఆవిర్భావం గురించీ, అందుకు నడిపించిన హేతువుల గురించీ విశ్లేషించడానికి పండితులు నడుం కట్టేరు. దీని పుట్టుక గురించి ఎన్నో సిద్ధాంతాలు వచ్చాయి.

ఆర్థిక వ్యవస్థ మరింత గ్రామీణం కావడానికి, వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానానికీ, భూస్వామ్య దాసులు (Serf) అనే పని వాళ్ల వర్గం ఆవిర్భవించడానికీ ఫ్యూడలిజం దోహదపడింది. భూస్వామ్యదాసుని స్థానం ప్రాచీనకాలంలోని "బానిస" లాంటిది కాదు - ఎందుకనగా బానిసకూ, ఉత్పత్తి సాధనలకూ యే సంబంధమూలేదు - ఈ ఉత్పత్తి సాధనాల మీద సర్వం సహాధికారం వున్న లాంటిదీకాదు. భూస్వామ్యదాసులు ప్రాచీన కాలం బానిసలకీ, పారిశ్రామిక పెట్టుబడిదారి వ్యవస్థలోని స్వేచ్ఛాయుత కూలి శ్రామికునికీ మధ్య వుంటారు, అదీ వాళ్ల స్థానం. భూస్వామ్య దాసుడు ప్రభువు భూములకు బంధితుడు. ఈ ఇద్దరి మధ్యసంబంధాలూ, హక్కులు, విధులు అనే విస్తృత వ్యవస్థలో విశిష్టమయ్యాయి.

యూరప్‌లో ఫ్యూడల్ సమాజానికి దాని చలనశీలత దానికి వుండేది. వ్యవసాయ విస్తృతి వల్ల ఆహారోత్పత్తి పెరింగింది. దానివల్ల జనాభా పెరిగింది. నీటిచక్రం, గాలిమర లాంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానం వచ్చింది. ఈ అదనపు జనాభా యూరప్‌లోని మారుమూల ప్రాంతాలకు పాకింది. అడవుల్ని నరికింది. ఆ రకంగా విస్తారమైన భూమి సాగులోకి వచ్చింది... ఈ క్రమంలో చిన్నరైతులు చొరవ తీసుకున్నారు. భూస్వామ్య ప్రభువులు కూడా కొంత



BRAOU

"బదాలయింపు" సొమ్ము (Commutation fee) తీసుకుని భూస్వామ్యదాసుల్ని కట్టు బానిసత్వం నుంచి విముక్తిచేశారు. విముక్తులైన భూస్వామ్యదాసులు రైతులు అయ్యారు. కాని వ్యవసాయంలో యిబ్బడిగా మదుపు పెట్టాలి. దానితో కొంత మందే నెగ్గుకొచ్చారు. చాలామంది అప్పుతెచ్చిన మదుపుని కూడా నష్టపోయేరు. ఇదంతా కూడా ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థకు పరాయిది. దానితో పెట్టుబడిదారీ వ్యవసాయ విధానానికి దారితీసింది.

భారతదేశంలో వ్యాపారం పతనమై, చెలామణీలో డబ్బు చాలా తక్కువగా వున్నదశను పండితులు ఫ్యూడలిజంతో అనుసంధించారు. బ్రాహ్మణులకు, అధికారులకు ఆర్థిక విస్తృతికోసం భూమి దానం చేసే ప్రేరణ ప్రభుత్వానికి వచ్చింది. యీ వర్గాలు నేలను దున్నే రైతుల్ని తమ చెప్పుచేతల్లో వుంచుకున్నాయి. తద్వారా ఫ్యూడల్ (భూస్వామ్య) సంబంధాలు పెరిగాయి. భారతదేశంలో ఫ్యూడలిజం అనేది నిజంగా వుందా అనేది పండితుల్లో చర్చనీయాంశంగానే వుంది.

## 6.2 బానిసత్వం

ఫ్యూడలిజం (భూస్వామ్యం) గురించి అధ్యయనం చేసే ముందుగా బానిసవ్యవస్థ గురించి, బానిస ఉత్పత్తి విధానం గురించీ అధ్యయనం చెయ్యాలి. అప్పుడు మాత్రమే బానిసత్వం నుంచి భూస్వామ్య దాస్య విధానానికి జరిగిన పరివర్తన బోధపడుతుంది. యిది క్రమేపీ జరిగింది.

"ప్రకృతికి విరుద్ధంగా ఒకరు మరొకరి అధికారానికి లోబడి వుండే వ్యవస్థ" అని బానిసత్వం గురించి సామాన్యంగా నిర్వచిస్తూవుంటారు. బానిస తన యజమానికి "స్వాధీనం" లేదా "ఆస్తి" అనేది బానిసత్వం అంటే అర్థం చేసుకొనేందుకు ముఖ్యం. బానిస సమాజంలో బానిస అంటే దాదాపు ఒక వస్తువు కిందే లెక్క. గ్రీకు తత్వవేత్త అరిస్టాటిల్ "ఆత్మవున్న ఆస్తిగా" బానిసను గురించి వర్ణించాడు. బానిసకీ, యజమానికీ మధ్య సంబంధాలు ఏరకమైన బంధుత్వమీద గాని, లాంఛనప్రాయ ఒప్పందంమీద గాని వుండవు. ఒకరిపై ఆధారపడి జీవించే వర్గంలో పుట్టిన పరిస్థితులరీత్యా గాని, రుణం మీదగాని, యితర రకాల కట్టుబడి తనంమీద గాని ఆధారపడి నిర్ణయమవుతాయి. బానిసకు స్వేచ్ఛాలేదు, పనిని ఎంచుకునే హక్కు గాని లేదు.

బానిసత్వం అనేది ఏదో ఒక రూపంలో అన్ని మానవ సమాజాల్లోనూ వుంది. అయితే గ్రీక్ - రోమన్ రాజ్యాల్లో బానిసత్వం గొప్ప ఆచరణ ప్రాముఖ్యాన్ని, సంఖ్యాత్మక బలాన్నీ సంతరించుకుంది. యీ సమాజాలలో బానిస శ్రమని భారీస్థాయిలో వినియోగించుకునే ఒక వ్యవస్థగా పరిణమించింది. బానిస ఉత్పత్తి విధానమే నాగరికతలకు గట్టి పునాదిని యేర్పాటు చేసింది. గ్రీస్, రోమ్‌ల పట్టణ సంస్కృతి విలసిల్లడం, క్షీణించడమనేది బానిస వ్యవస్థ అధికృత, పతనాలతో ముడిపడి వున్నాయి. యీ సమాజలు భారీగా "బానిస శ్రమ" మీద ఆధారపడినందువల్ల బానిస సమాజాలని పేరుపొందారు.

బానిసల సేకరణ, ఉపయోగాలు




BRAOU

బానిస శ్రమ ప్రాముఖ్యం రెండు పరస్పర విరుద్ధ గుణాల్లో వుంది:

అ) శ్రమ శక్తిని కించపరచడాన్ని యిది సూచిస్తుంది. ప్రాణమున్న మనుషుల్ని ఉత్పత్తి సాధనాలుగా మార్చడం యిక్కడ కనిపిస్తుంది. ఏ రకమైన సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కులూ లేకపోవటం యిక్కడ కనిపిస్తుంది. ఉదాహరణకు రోమన్ న్యాయశాస్త్రంలో వ్యవసాయ బానిస "ఇన్‌స్ట్రుమెంటమ్ వొకాలె", (Instrumentum Vocale) అంటే మాట్లాడే పరికరం, అని వుంది. శ్రమ పీడనలో దారుణమైన పీడకరూపంగా బానిసత్వం పరిణమించింది. ఈ వ్యవస్థలో మానవుడు తన శ్రమని అమ్ముకోవడమే కాదు, తనే అమ్మకం వస్తువుగా తయారవడం కనిపిస్తుంది. యజమాని బానిసను బజార్లో కొనుక్కుని, అనేక రూపాల శ్రమకు గురిచేయ్యవచ్చు. సాధారణంగా బానిస శ్రమని రవాణాలోగాని, పనిలో, నిర్మాణంలో, వ్యవసాయ కార్యకలాపాల్లో వినియోగించే వారు.

ఆ) బానిస ఉత్పత్తి విధానం వల్ల భారీస్థాయిలో మిగులు ఉత్పత్తి జరిగింది. దానివల్ల పాలక వర్గానికి భోగలాలస జీవితం, విశ్రాంతి దక్కాయి. అటు పక్క బానిసలు దుర్భర జీవితం గడిపారు. కొన్ని సందర్భాలలో బానిసలు రాక్షసబాధలని ప్రతిఘటించేవాళ్ళు. బానిసలు పారిపోయే ప్రయత్నాలు చెయ్యడం యెక్కువగా కనిపిస్తూ వుంటుంది. యజమానుల అమానుషత్వానికి వ్యతిరేకంగా తిరగబడటం కనిపిస్తుంది. అలాంటి సందర్భాలలో వాళ్లని అనేక దండనలకు గురి చేసేవాళ్ళు.

## 6.2.1 భారతదేశంలో బానిత్వం

ప్రాచీన భారతదేశంలో బానిసత్వం వుండేది. అనేక రకాల బానిసలుండేవాళ్లు, ఎక్కడ ఎలా సేకరణ జరిగింది అన్న దాన్ని బట్టి అరకాలు వుండేవి. ఉదాహరణకు కొందరు పుట్టుకతోనే బానిసలు. ఎందుకంటే బానిస తల్లి తండ్రులకు పుట్టేరు కాబట్టి.

బానిసల్ని ఎక్కువగా గృహ పరిచారకులుగా, సేద్యగాళ్ళుగా నియోగించే వాళ్ళు, కౌటిల్యుని అర్థశాస్త్రంలో బానిస వ్యవస్థని గుర్తించడం కనిపిస్తుంది. అయితే కౌటిల్యుడు బానిసల పని పరిస్థితుల గురించి చాలా విపులంగా చర్చించాడు. బానిసలస్వేచ్ఛకి షరతులు కూడా విధించాడు. ఉదాహరణకు యజమానికి బానిస స్త్రీవల్ల సంతానం కలిగితే, ఆ బిడ్డ స్వేచ్ఛని పొందినట్టే. అదే రకంగా యే బానిస అయినా అదనంగా పని చేసి కూడబెట్టుకోవచ్చు, సందర్భాన్ని బట్టి సొమ్ము చెల్లించి స్వేచ్ఛాయుతుడు కావచ్చు. నిజం చెప్పాలంటే, భారతదేశంలో బానిసత్వం ఒక ఉత్పత్తి విధానంగా అభివృద్ధి చెందలేదు. చంద్రగుప్త మౌర్యుని ఆస్థానంలో సెల్యూకస్ రాయబారి అయిన మెగాస్థనీస్ "భారతదేశంలో బానిసత్వంలేదు" అని వివరించాడు. ఎందుకంటే యూరప్ పరిస్థితులతో పోలిస్తే భారతదేశంలోవున్న బానిసత్వ స్వభావం చాలా భిన్నంగా ఉంది. దాని వల్ల భారతదేశంలో వున్న బానిసతో రూపాన్ని అతను గుర్తించలేదు.

## 6.2.2 బానిసత్వం, భూస్వామ్యదాస్యం, రైతు సమాజాలు

బానిసత్వం అంటే ఒక వ్యక్తినో, వ్యక్తులనో మరొకరు యే మినహాయింపులూ లేకుండా లొంగతీసుకోవడం. ఆ లొంగిన వ్యక్తి సర్వహక్కులూ, స్వేచ్ఛా కోల్పోతాడు. భూస్వామ్య దాస్యం అంటే ప్రాచీన సమాజంలోని బానిసత్వానికి, పారిశ్రామిక పెట్టుబడిదారీవిధానంలోని స్వేచ్ఛాయుత కూలిశ్రమకీ మధ్యదశ అన్నమాట. రైతుసమాజాలు అంటే అధిక సంఖ్యాక జనాభాకి వ్యవసాయమే ముఖ్యజీవనాధారంగా వున్నదన్నమాట . యిక్కడ భూకమతాలు సాధారణంగా చిన్నవేఅయివుంటాయి. కుటుంబం అవసరమైన శ్రమనీ అందిస్తుంది. అలాగే మిగులునీ వినిమయం చేసుకుంటుంది.

బానిసత్వం, భూస్వామ్యదాస్యం అనేవి రెండు రకాల సామాజిక నిర్మాణాలేకాదు,అవిరెండు సమాజాభివృద్ధి చారిత్రక దశలో రెండు దశలని ప్రతిబింబిస్తాయి. నిరపేక్షరూపంలో (absolute form) బానిసత్వం బానిస ఉత్పత్తివిధానాన్ని ప్రతిఫలింప చేసింది. భూస్వామ్య దాస్య విధానం ఫ్యూడల్ (భూస్వామ్య) ఉత్పత్తి విధానాన్ని తెలియజేస్తుంది. చారిత్రక అభివృద్ధి క్రమంలో మొదటిది ముందువచ్చిన దశఅయితే, రెండవది దాన్ని అనుకరించి వచ్చిన దశ.

BRAOU

బానిసత్వం నుంచి ఫ్యూడల్ భూస్వామ్య దాస్యానికి పరివర్తన క్రమేణా సాగింది. రోమ్ లో దండయాత్రలు ఆగిపోవడంతో, కొత్తగా బానిసలు రావడము ఆగిపోయింది. దాని వల్ల సమాజంలో అప్పటికే వున్న బానిసల పరిస్థితి మెరుగుపడింది. బానిస యజమానుల వంశం తనకి వారసత్వంగా లభించిన బానిసల్ని కాపాడుకోవాలని చూడటంతో దేశంలోపల బానిసల విక్రయంకూడా ఆగిపోయింది. దాని పర్యవసానంగా బానిసలు యజమానుల ఇళ్లకీ, భూములకీ మరింత అంటిపెట్టుకు పోతారు. బానిసల సరఫరా తగ్గడంతో స్వేచ్ఛా శ్రామికుల పుఃనస్థాపన వచ్చింది. సమాజంలో చేతి వృత్తికారులుగా, ప్రజాసేవకులుగా యింకా అలాంటి వాళ్లుగా స్వేచ్ఛాయుతులు సర్వదా వుండేవారు. కొన్నిసందార్భాల్లో వాళ్లు పొలంపనులు చేసేవాళ్లు, కూలిపని చేసేవాళ్లు.

వృత్తి, సాంఘికహోదా వంశపారంపర్యంగా వుండేటట్టూ స్థిరీకృతరూపంలో వుండేటట్టూ రాజ్యం వ్యవస్థీకృతమైంది. భారతదేశంలోని కులవ్యవస్థకీ దీనికిపెద్దతేడాలేదు. ఈ మార్పులవల్ల స్వేచ్ఛాయుతుడికి తనమీద తనకి వుండే ఆధిపత్యం తనవృత్తిని ఎంచుకునే అధికారం తగ్గాయి. అతనికీ బానిసకీ మధ్య అంతరం తగ్గింది. దాంతో క్రమేణా బానిసై యిళ్లల్లోపనిచేసే స్వతంత్రపరిచారకుడు, కార్ఖానాపనివాడు భూస్వామ్యదాస్యం అనే ఉమ్మడిస్థితిలోకి జారిపోయేరు. ఆరకంగా బానిసత్వం, భూస్వామ్యదాస్యం, రైతు సమాజాలు చలనశీలసాంఘిక చారిత్రక అభివృద్ధి విశిష్టలక్షణాలుగా సమాజాల్లో కనిపించాయి.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1 బానిసత్వం, బానిస ఉత్పత్తి విధానం మధ్యగల భేదం ఏమిటి?

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

2 బానిసత్వం నుంచి ఫ్యూడల్ భూస్వామ్య దాస్యానికి పరివర్తన జరిగిన తీరుని గురించి అయిదుపంక్తుల్లో రాయండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 6.3 ఫ్యూడలిజానికి ( భూస్వామ్యవిధానానికి) పరివర్తన

బ్రునెర్ అనే జర్మన్ చరిత్రకారుడు వుండేవాడు. సైనికవిషయాలమీద దృష్టినిలపాడు. 1887లో ఫ్యూడలిజం పట్టుపూర్వోత్తరాలని గుర్రం రికాబు(Horse stirrup)తో ముడివేసాడు. ఫ్రాన్స్ చక్రవర్తి( అప్పట్లో గాల్ అని పిలిచేవారు, చార్లెస్ మార్టెల్) క్రీ.శం. 733 లో పారిస్ దగ్గర వున్న పోయిటీర్స్(Poiters) యుద్ధంలో ఆరబ్‌లని ఓడించాడని యీ చరిత్రకారుడు అన్నాడు. ఏమైనా మార్టెల్ ఆరబ్‌ల వెన్నంటి సాగలేకపోయెడు. ఏమంటే అతనిసైన్యం ముఖ్యంగా పదాతిదళం, ఆరబ్‌సైన్యమేమో వెంటనే గుర్రాలమీద దౌడు తీసుకుంటు పారిపోయింది. తన రక్షణ శ్రేణుల్లో పెద్దఆశ్వికదళాన్ని ప్రవేశ పెట్టాల్సిన అవసరాన్ని మార్టెల్ గుర్తించాడు. ఆశ్వికదళాన్ని పోషించడం పదాతిదళాన్ని నిర్వహించడంకంటే చాల ఎక్కువ వ్యయపూరితం. అందుకుగాను మార్టెల్‌కి మరిన్ని వనరులు అవసరం అయ్యేయి. ఆధునిక పూర్వ సమాజాల్లో భూమే ప్రధాన వనరు. దానితో చక్రవర్తి భూమి ఎక్కువగా వున్న వాళ్లనుంచి సేకరించడం మొదలెట్టేడు. ఉదాహరణకు చర్చి నుంచి. అయితే భూమిని సేకరించడంతోనే మార్టెల్ సమస్యలన్నీ తీరలేదు. మధ్య యుగాల యూరప్‌లో డబ్బు కొరతగా వుండేది, వ్యాపారం మందగించడంవల్ల. సంపదకేలోటు లేకపోయినా చాలమందిలో డబ్బు తక్కువగా వుండేది ఆరకంగా మార్టెల్ చర్చినుంచీ సంపన్నవర్గాలనుంచీ భూమిని సేకరించినా

BRAOU

డబ్బుకు కటకటగా వుండడంతో అశ్వికులకు నగదు చెల్లించలేకపోయాడు. తత్ఫలితంగా వాళ్లకు భూమిని కట్టుబడి యీనాముగా యిచ్చేడు. బ్రునెర్ అభిప్రాయంలో ఫ్యూడలిజానికి పునాది ఇదే.

ఆ తర్వాత చాలకాలంపాటు చరిత్రకారులు బ్రునెర్ ప్రతిపాదనను కొంతమంది సమర్థించారు. కొంతమంది వ్యతిరేకించారు. యీ ప్రతిపాదనలో ఓముఖ్యమైన బలహీనతవుంది. ఓ వెయ్యేళ్లపాటు కొనసాగిన ఓమహా సామాజిక ఆర్థిక, రాజకీయ నిర్మాణ, ఆవిర్భావం, అభివృద్ధిలను గుర్రం రికాబు లాంటి క్షుద్రపరికరానికి అంట గట్టడమే అది.

## 6.3.1 ఫ్యూడలిజం( భూస్వామ్యం) గురించి హెన్రీ పిరెన్నె అభిప్రాయం

ఈలోపున ఫ్యూడల్ సమాజ భావన పెరగనారంభించింది. ఇది సైనిక పార్శ్వమే కాక అనేక యితర పార్శ్వాలనీ ఇముడ్చుకుంది. 1920, 1930 లలో హెన్రీ పిరెన్నీ (Henry Pirenne) అనే బెల్జియం చరిత్రకారుడు ఫ్యూడల్ వ్యవస్థనీ ఆర్థిక వ్యవస్థ స్వభావం దృష్ట్యా పరిశీలించాడు. ప్రాచీన యూరప్‌లో అభివృద్ధిచెందిన పట్టణ నాగరికత వుండేదనీ, సుదూర ప్రాంతాల వ్యాపారం మీద, లేదా మహావ్యాపారం మీద అది ఆధారపడివుండేదనీ అతను అభిప్రాయపడ్డాడు. మధ్యధరాసముద్రం మీదుగాసాగే చవక నౌకాయానం వల్ల సుదూరవ్యాపారం సాగడానికి వీలుకలిగింది. అయితే, ఏడవ శతాబ్దం ఉత్తరార్థంలోను, ఎనిమిదవ శతాబ్దంలోను అరబ్‌లు యూరప్‌లోని కొన్ని భాగాల మీద దాడిచేశారు. మధ్యధరా ప్రాంతంలోని కీలక స్థావరాలని స్వాధీన పరచుకున్నారు: జిబ్రాల్టర్, పశ్చిమం నుంచి వుండే ప్రవేశద్వారం; సముద్రమధ్యంలోని సార్డీనియా (Sardinia); వీటితోబాటు అలెగ్జాండ్రియా, తూర్పు ప్రవేశ ద్వారం - యిది అప్పటికే వాళ్ల ఆధిపత్యం కిందవుంది. ఆరకంగా యీ నౌకాయన కేంద్రాలు పరాయి వాళ్ల అధీనంలోకి పోవడంతో సుదూరప్రాంతాల వాణిజ్యానికి అంతరాయం కలిగింది. దాంతో ఆర్థికవ్యవస్థ స్థానికమూ, గ్రామీణమూ అయింది. లేదా పిరెన్నె చెప్పినట్టు, బంధించిన భూమి సంబంధ ఆర్థిక వ్యవస్థ (Closed Estate economy) అయింది. పదకొండోశతాబ్దంనుంచి క్రైస్తవ మతయుద్ధవీరులు అరబ్‌లని జిబ్రాల్టర్‌నుంచీ, సార్డీనియానుంచీ తరిమేశారు. మళ్లీ సుదూరప్రాంత వ్యాపారం పుంజుకుంది, అలాగే ఆర్థిక వ్యవస్థ పట్టణ స్వరూపము సంతరించుకుంది. అది జరగగానే ఫ్యూడలిజం క్షీణించింది. ఆ రకంగా పిరెన్నె వ్యాపారానికీ ఫ్యూడలిజానికీ మధ్యవున్నవైరుధ్యాన్ని చూపించాడు - యూరప్ చారిత్రరచన సంప్రదాయం ఈభావనని నిలదీసింది. తీలోదకాలు ఇచ్చింది. అయినా ప్రపంచంలోని యితర ప్రాంతాల చరిత్రకారులమీద, భారతదేశంతోసహా, దీని ప్రభావం యింకా బలంగా వుంది.

## 6.3.2 మార్క్ బ్లాక్ (Mark Block) సిద్ధాంతం

మార్క్‌బ్లాక్ అనే ఫ్రెంచి చరిత్రకారుడు ఫ్యూడల్ సమాజంగురించి సమగ్రవిశ్లేషణాత్మక గ్రంథం రాశాడు. సాంఘిక, సాంస్కృతిక , నైతిక అంశాలన్నింటినీ, అలాగే రాజకీయ పాలనాత్మక అంశాలని స్పృశిస్తు ప్రతిపార్శ్వాన్నీ పరిశీలించి రాశేడు. పశ్చిమ యూరప్ అనేక చోట్లనుంచి అనేక దాడులకు గురైంది. క్రీ శ కం 5వ శతాబ్దంలో చాల దూరంనుంచి జర్మన్ తెగలు ప్రతిప్రాంతంలోకి చొచ్చుకువచ్చాయి. మహారోమన్ సామ్రాజ్య భవనాన్ని తునాతునకలు చేశాయి. జర్మన్ దాడులని వెన్నంటే అరబ్‌దాడులు వచ్చాయి. తర్వాత హంగరీనుంచి మగ్యార్స్ (Magyars) వచ్చేరు. యిక ఆఖర్న పదవశతాబ్దంలో స్కాండినేవియన్లు వచ్చారు. ఈదాడుల వల్ల పెద్ద భద్రతారాహిత్యం అలముకుంది. ఆర్థికవ్యవస్థా చిన్నా భిన్నం అయింది. దీంతో పశ్చిమ యూరప్‌లో ప్రతివాళ్లు భద్రతకోసం, మనుగడకోసం అర్రులు చాచారు. భద్రత, మనుగడలకోసం వాళ్లపడ్డ తాపత్రయం వల్ల, మార్క్‌బ్లాక్ వర్ణించినట్టు "ఒకరి మీద ఒకరు ఆధారపడే బంధాలు యేర్పడ్డాయి". సమాజంలోని అన్నివిభాగాలూ యీ బంధాలు యేర్పరచుకున్నాయి, రైతులు తమ భూముల్ని వనరుల్ని స్థానిక ప్రభువులకు దత్తం చేశారు. ఆప్రభువు వాళ్లకు భద్రతనీ, జీవనాధారాన్నీ వాగ్దానం చేశాడు. తన భూముల్ని వాళ్లు ఏ కూలీ నాలీ లేకుండా సాగుచేసే షరతుమీద వాళ్ల భూముల్ని తిరిగి ఇస్తానని చెప్పేడు. ఆస్థానిక ప్రభువు తన వైపు నుంచీ భద్రతనీ, మనుగడను, తనకంటే బలమైన వాడికి తన భూముల్ని దారాదత్తం చేశాడు. ఆపెద్దప్రభువుకు సైనికకొలువు చేసేందుకు, తిరిగి జమీలుగా తన భూమిని వదులుకునేందుకు షరతుపెట్టేడు. యీ

BRAOU

చిన్న ప్రభువు ఆపెద్దప్రభువుకు సామంతుడయ్యేడు. ఆక్రమం యిలా కొనసాగిప్రతివాళ్లు మరొక పెద్దవానికి సామంతులు. ప్రభువులే- ఒక్కరాజుతప్ప. రాజు ఎవరికీ సామంతుకాడు, రైతుయేవరికీ ప్రభువుకాడు. యీ పరస్పరాధీన బంధాలు తత్సంబంధమైన మతసిద్ధాంతలనీ సాంస్కృతిక నీతులనీ తయారు చేశాయి. యీ అభిప్రాయాలన్నిటి లోను ఫ్యూడలిజం ఆవిర్భావం ఏదో నాటకీయ పరిణామానికో, సంఘటనకో ముడిపెట్టిందే.

### 6.3.3 ఫ్యూడలిజం (భూస్వామ్యం)పై పెర్రి ఆండర్సన్ (Perry Anderson) భావాలు

ఫ్యూడలిజం ఆవిర్భావం ,సమాజం అడుగున ఏర్పడిదీర్ఘకాలంసాగిన క్రమం అని పెర్రీఆండర్సన్ అభిప్రాయం. ఆయనప్రకారం ఫ్యూడలిజం అనేది రెండు సామాజిక వ్యవస్థల మధ్య భీకరపోరాటంవల్ల వచ్చింది. ఆరెండువ్యవస్థలూ పరివర్తనదశలోనే వున్నాయి, ప్రాచీన యూరప్‌సమాజం బానిసశ్రమ మీద ఆధారపడింది అది పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఉత్పాదకత అందక సమస్యలతో సతమతమవుతూ వచ్చింది. అంతరమేమో పెరుగుతూనే వుంది. ఏమనగా బానిసశ్రమ అసమర్థ శ్రమ రూపం. బానిసలకు ఉత్పాదకత పెంచే కొత్త పద్ధతులంటే ఏమాత్రం ఆసక్తివుండదు. ప్రాచీన గ్రీకు- రోమన్ నాగరికతలకు అలా సంక్షోభం ఎదురైంది జర్మన్ ప్రజల తెగ సమాజాలకీ మరోరకం సంక్షోభం ఎదురైంది. ఆ తెగల సమానత్వ సమాజం నిటవనీటిలా తయారై సమస్యలు తెచ్చిపెట్టింది. ఇది అంతర్గత సమస్య. ఇవి అభివృద్ధి చెందిన రోమన్ సమాజంతో సంబంధాల వల్ల పాక్షికంగా వచ్చినవి. అయిదవ శతాబ్దంలో వాటిమధ్య పోటీ పెరిగి, ఆరెండు పతనమయ్యాయి. దానినుండి నూతన సామాజిక ఆర్థిక వ్యవస్థ పుట్టుకొచ్చింది. అదే ఫ్యూడలిజం.

ఫ్యూడలిజం అనేది సంఘంలో అనేక శక్తుల మధ్య జరిగిన ప్రతిచర్యల ఫలితం అని నేడుచరిత్ర కారులు భావిస్తున్నారు. ఆర్థిక , రాజకీయ సాంస్కృతిక, వ్యవస్థాపక తదితర శక్తులమధ్య అన్నిస్థాయిల్లోను జరిగిన ప్రతిచర్యలు. అవి ఆరకంగా ఫ్యూడలిజం ఆవిర్భావం హఠాత్ పరిణామం కాదు. అది దీర్ఘకాలం సాగిన క్రమం.

## 6.4 ఫ్యూడల్ (భూస్వామ్య) వ్యవస్థ పెరుగుదల

BRAOU

చారిత్రకంగా ఫ్యూలిజం ప్రాచీన గ్రీక్ రోమన్ బానిస సమాజానికి ఈనాటి పెట్టుబడి దారీ సమాజానికీ మధ్యవుంటుంది ఇపుడు ఫ్యూడల్ వ్యవస్థలోని ముఖ్య అంశాల గురించి చూద్దాం.

### 6.4.1 ఫ్యూడలిజంలో శ్రమరూపం

బానిస సమాజంలో యజమాని భూమి వగైరాల మీద బానిస పనిచేసేవాడు, బానిసశ్రమకి ఏకూలీనాలీ వుండేదికాదు. భూమ్మీద ఏ రకమైన హక్కువుండేదికాదు. పంటమీద వుండేదికాదు. తనశ్రమతో పండించిన దాంట్లో ఏభాగం మీదా ఏ హక్కులూ ఉండేవికావు. అతనికి తనదీ అంటూ ఓ కుటుంబం కూడా మామూలుగా వుండేదికాదు. వున్నా అతని భార్యనీ, పిల్లల్నీకూడా అతన్నుంచి విడిగా అమ్మేసేవాళ్లు. అతన్ని యజమాని ఒట్టి మాట్లాడే పరికరంగా మాత్రమే చూశేవాడు. అరచేగొంతు వున్న(ఎద్దు) యేగొంతూలేని పరికరం(నాగలి) కంటే కొంచెం భిన్నంగా మాత్రమే యజమాని అతన్ని చూసేవాడు. అతన్ని సంపూర్ణంగా ఉత్పత్తి సాధనాలనుంచి వేరుచేసి చూద్దాం. భూమి, సాధనాలు వగైరాలు సరేసరి. అతనికి వాటిమీద ఏ అధికారంలేదు.

పెట్టుబడిదారీ విధానంలో కూడా శ్రామికుడు ఉత్పత్తి సాదనాలకి దూరంగానే వుంటాడు. ఫ్యాక్టరీ పనిముట్లు ,ముడిపదార్థాలు వగైరా. వాటితో అతను పనిచేస్తాడు. అయితే శ్రమకు ప్రతిఫలంగా కూలి ముదుతుంది. ఓ యజమాని నుంచి మరోయజమాని దగ్గరకు మారేస్వేచ్ఛా అతనికి వుంటుంది. ఈ లక్షణాలే అతన్ని ప్రాచీన బానిసనుంచి వేరుచేస్తున్నాయి.

ఈ ఇద్దరికీ మధ్యస్థానంలో వుంటాడు మధ్యయుగాలనాటి భూస్వామ్య దాసుడు. అతను ఉత్పత్తి సాధనాలనుంచి తను విడిపోయినవాడుకాదు. అలాఅని వాటిమీద అధిపత్యం వున్నవాడుకాదు. బానిస ఒక ఆస్తి కింద లెక్క. ఎలాపడితే అలా, ఎప్పుడు పడితే అప్పుడు అతన్ని అమ్మనూ వచ్చు, కొననూవచ్చు. (1) భూస్వామ్య దాసున్నే అతను

పనిచేసే పొలంనుంచి వేర్పాటుచేసి అమ్మడానికి లేదు. ఒకవేళ యజమాని భూమిని వేరేవాళ్లకు విక్రయిస్తే భూస్వామ్య బానిస కూడా దానితోపాటే కొత్తయజమానికి బదిలీ అవుతాడు. (2) భూస్వామ్య బానిసకు యజమాని యిచ్చిన భూమ్మీద వంశపారంపర్యహక్కులు వుంటాయి. అయితే తనదిగా యాజమాన్యహక్కులు లేవు. ఈ స్వాధీన హక్కుగురించి ఫ్యూడల్ సమాజ ప్రత్యేక లక్షణంగా వర్ణించే పదం "రైతు భూమికి బంధితుడు" అనేది వాడుకలో ఉండేది. ఈ పధానికి ద్వంద్వ అర్ధంవుంది. రైతు తన ప్రభువు భూమిని వదిలి ఎక్కడికీ పోలేదు అన్నది ఒక అర్ధమైతే, రైతుని భూమి నుంచి తొలగించేయజమాని హక్కునీ పరిమితం చెయ్యడం రెండోఅర్ధం. అరకంగా యజమాని కొంతమడిని (భూమిలో చిన్నభాగం) అమ్మివేసిన, రైతుని దాన్నుంచి తొలగించలేరు: ఆ విధంగా భూమి అతన్ని కొత్తయజమానికి బదలాయిస్తుంది.

## భూస్వామ్య దాసుని విధులు

భూమి యజమానికే లాంఛనంగా చెందినా, బద్ధుడైనరైతు లేదా భూస్వామ్యదాసుడు తనస్వాధీనంలో వున్న భూమిలో పండినదానికీ, తనూ తన కుటుంబమూ శ్రమించి పండించిన దానికీ పూర్తిగా హక్కుదారుడు. సరే అతని కుటుంబం అతనికి వుండేదనుకోండి. నేలస్వాధీనంలో వున్నందుకు భూస్వామ్యదాసుడు యితర భూముల్ని సాగుచేసి తీరాలి. దానిలో పండినపంట శ్రమకు ఏప్రతిఫలం లేకుండానే యజమాని గూటికి చేరేది. అంటే లాంఛనంగా ప్రభువుకు చెందిన భూమిని వినియోగించుకున్నందుకు ఇదీ అతను చెల్లించే కౌలు. అసలు మొదట్లో అభూమి భూస్వామ్య దాసుని స్వంతమే అయినా ఈ పద్ధతి యింతే. మేమంటే దాన్ని అతను భద్రతకోసం, మనుగడకోసం ప్రభువుకు దత్తంచేసేవాడు. మనం మొదట్లో చూసినట్టు అతను యిలా అందించిన శ్రమ మొత్తం శ్రమలో సగం వుంటుంది.

తొలిమధ్యయుగాలనాటి పశ్చిమ యూరప్‌లో ఉత్పత్తి విధానాన్ని గనక మనం పరిశీలించినట్లయితే ప్రభువు రైతుశ్రమను పిండుకోవడం లోని విశేషం బోధ పడుతుంది.

## 6.4.2 ఫ్యూడల్ (భూస్వామ్య) ఉత్పత్తి విధానం

దాదాపు క్రీ.శ. పదవశతాబ్దం దాకా పశ్చిమ యూరోప్‌లోని భూమి సారం చాల తక్కువస్థాయిలో వుండేది. అప్పటిదాకా విత్తనం దిగుబడి నిష్పత్తి 1:1.6 లేదా మహాగొప్పగావుంటే 1:2.5 వుండేది. అదీగాక సాగులో వున్న భూమిలో సగం మాత్రమే ఏడాదిలో దుక్కి కిందికి వచ్చేది. మిలిన సగం బీడుగావుండేది, ఇలాఎందుకు జరిగేదంటే యూరప్ వ్యవసా[illegible]రువు ముఖ్య ప్రతిబంధకంగా వుండడం. రసాయనిక ఎరువులు వచ్చేదాకా పరిస్థితి యిలానేవుండేది.

సారంలేమి సహజపరిస్థితికి తోడు సాంకేతిక పరిజ్ఞానం ఒకటి! తొలి మధ్యయుగాలనాటి నాగలి నేల పైపైన అలా గీరేదిఅంతే. అందుకని దాన్ని "గీరుడునాగలి" (Scratch Plough)అనేవాళ్ళు. నాగలితో యెలాపనిచెయ్యాలో తెలియదు. ఎద్దు[illegible]ద కాడి (Yoke) పెడితే ఆ బలంతో నాగలి లాగేదది. అలాకాక శుద్ధ అడ్డదిడ్డంగా నాగలికట్టడంతో [illegible] కూడా మెరుగ్గా పనిసాగేదికాదు- ఎద్దుకొమ్ములకు నాగలికట్టేవాళ్ళు. ఈపనికి గుర్రాన్ని వాడ్డం ఇంకా ప్రాచుర్యం కాలేదు - దానికి కారణం నాగలి ఎలా కట్టాలో తెలీకపోవడమే. గుర్రం ఛాతీదగ్గర ఓ పట్టీకట్టి నాగల్ని దానికి బిగించేవాళ్లు. దానితోగుర్రం ఎంతబలంగా నాగల్ని లాగితే అంత దానికి ఊపిరి బిగుసుకు పోయేది. ఇక యితర పరికరాలూ చాలామట్టుకు కొయ్యతో చేసినవే, దానితో ఏమి పనికొచ్చేవికావు.

పర్యవసానంగా నేలలోపలవుండేసారాన్ని ఉపయోగపెట్టుకోవడమేలేదు. దానితో విత్తనాలు చదునుగా పడేవి, నిటారుగాపడకుండా. దీనివల్ల ఓవిత్తనాన్ని యింకోవిత్తనాన్నీ దూరం దూరంగా విత్తాల్సివచ్చేది. అలా అయితేనే గాని మొలకెత్తడానికి తగ్గంత దూరం వుండేది కాదు. దానివల్లవిశాలమైన భూముల్ని దున్నడం అరకొర పంట తియ్యడం క్రీ.శ. పదవశతాబ్దం నాటిదాకా ఒకరైతుకుటుంబ పోషణకు 100 ఎకరాల భూమి కావాల్సివచ్చేది. అది కూడా డొక్కలు



BRAOU

మూడకుండా నిలబెట్టకునే వరకే ప్రభువుల భూకమతాలు సగటున 4000 ఎకరాలు.

అందుచేత తొలి మధ్యయుగాల యూరప్‌లో వ్యవసాయోత్పత్తి ఎక్కువ భాగం శ్రమ ఉత్పత్తి మీద ఆధారపడి వుండేది.

## శీతోష్ణస్థితులు

అయితే ఈక్రమంలోని శ్రమ ఉధృతికి మరో పార్శ్వం కూడా వుంది.

పశ్చిమ యూరప్‌లో ఎండ మహా అయితే నాలుగు నెలలు వుంటుంది. అంటే వ్యవసాయ పనులన్ని-నేలదున్నడం దగ్గర నుంచి పంటనూర్పిడి, గాదెలకి చేర్చడం దాకా మూడు నాలుగు నెలల్లొ అయిపోవాలి. ఆ రకంగా వ్యవసాయం పనుల కాలం 120 రోజులు మాత్రమే. దాంతో అప్పటికే శ్రమ ఉధృతి యెక్కువగా వున్న వ్యవసాయ పనులకి శ్రమ అవసరం మరీ ఎక్కువ అయ్యేది. అందుకనే శ్రమ కొలుమీద నొక్కి చెప్పడం. దానితో తొలి ఫ్యూడలిజం తక్కువ వనరులున్న వాళ్ళమీద. అంటే రెక్కల కష్టం తప్ప మరేమీ అందించలేని వాళ్ళమీద మరీ ఒత్తిడి పెట్టేది.

## 6.4.3 ప్రభువుల వర్గం

ఫ్యూడల్ సమాజానికి అప్పగించిన ముఖ్యలక్ష్యం కొద్దిమంది ప్రభువులకు వైభవోపేత జీవితాన్ని అందించడం. ఆ ప్రభువుల వర్గం అనేక అంతరాలతో వుండేదనుకోండి.

అ) పునాదిగా శూరులు (Knights) వుండేవాళ్ళు. వాళ్లకి కొంత మాన్యం యిచ్చే వాళ్లు. బదులుగా ఆశూరులు సైన్యం సేవలు అందించేవాళ్ళు. ఆ మాన్యాలు మొదట్లో యింతకాలానికి అని వుండేవి. రానురాను అవి వంశ పారం పర్యంగా సంక్రమించే స్థితివచ్చింది. మాన్యం అధిపతి దాన్ని సాగుచేయించేవాడు. కొన్నిసార్లు కూలి ఏమి ఇవ్వకుండానే, మరికొంత కూలి యిచ్చి, కొంత పంట భాగం ఇచ్చి, ఇలాంటి మార్గాల ద్వారా సాగుచేయించేవాడు.

ఆ) ఇక భూస్వాములలో ముఖ్యభాగం జమీందారీ ప్రభువులు(Manorial Lords). భూస్వామి లేదా సంస్థానం (Manor or estate) క్రింద సగటున 4000 ఎకరాల భూమి వుండేది. దాన్ని సాధారణంగా మూడుభాగాలుగా విభజించేవాళ్ళు, అవి: డిమీనె (Demeane), టెనెమెంట్ (Tenement), వేస్ట్(Waste). డిమీనె, టెనెమెంట్‌లు సాగులో వుండేవి. వేస్ట్‌లో అడవులూ, పచ్చిక బయళ్ళు వగైరా వుండేవి. యివి మొత్తం అందరికి చెందేటట్టు వుండేవి. డిమీన్‌లో పండిన పంట ప్రభువు గృహం (లేదా కొండ) చేరేది. టెనెమెంట్ రెండు జిల్లాలోని వేర్వేరు చోట్ల ఖండాలుగా చెదిరి వుండేవి.

ఇ) ఈ సోపాన శ్రేణిలో అగ్రభాగాన సాధారణ ప్రభువులు వుండేవాళ్లు. భూమ్మీద వాళ్ల ఆధిపత్యం బట్టి వాళ్లకి అధికారం వచ్చింది. తమ ఏలుబడి కింద వున్న నివాసితుల మీద ఇష్టం వచ్చినట్టు చెలాయించే హక్కు వాళ్ళకు వుండేది. ఆ వర్గంలో వాళ్ల వనరులూ అత్యధికంగా వుండేవి.

ప్రభువుల వర్గం రైతాంగం మీద రుద్దిన నిబంధనలు బట్టి వాళ్ళ అధికారం య్యేర్పడింది. ఇవి వారికి ఆచార రీత్యా సంక్రమించినవి. శాసనబద్ధసంహితకు బదులుగా ఆచారం అనేదే నిజంగా చెలామణిలోవున్న అంశం. దాని మీదనే న్యాయపాలన, సాంఘీక వ్యవస్థ ఆధారపడేది, లేదా "ఎలాపడితే అలా వెసులుబాటు కలవే! వాటికి యెంతో వ్యాఖ్యాన వివరణలు అవసరమయ్యేవి. క్రీ.శ. పదవ శతాబ్దం నుంచి పై తరగతి ప్రభువులు న్యాయాధికారహక్కుల్ని తమ చేతుల్లోకి తీసుకున్నారు. దాంతో రైతులు దాసోహమవడం పరిపూర్తిఅయింది. అటుపక్క ఆచారం మార్పులోనే యుండడం వల్ల ఎక్కువగా రైతులకు అదే అనుకూలం కలిగించేది. వాళ్లు కొత్త నిబంధనలను ప్రతిఘటి నే. స్లు. ఏమంటే అవి ఆచారంగా వస్తున్నవి కాదనే వాళ్లు. రైతులు గనక సమష్టిగా కూడగట్టుకోగలిగితే వాళ్ల వాదనలకు ఎక్కువ బలం సమకూరేది.

BRAOU

ఇప్పుడు ఫ్యూడల్ సమాజ మౌలిక లక్షణాలని ఓసారి సింహావలోకనం చేసుకుందాం. యిది వ్యవసాయపనులకు చాలమంది శ్రమ జీవులు అవసరమయ్యే వ్యవసాయ ఉత్పత్తి విధానం. ఆరకంగా అధిక సంఖ్యాక శ్రమజీవుల శ్రమ మీద కొద్దిమంది ప్రభువులు విలాసవంతమైన జీవితానికి తోడ్పడే వ్యవస్థ యిది. వ్యవసాయానికి ఎక్కువ పరిమాణంలో శ్రమ అవసరమైనపుడు రైతుని భూమికి కట్టి పడేశారు. రైతు భూమినివదిలి పోవడానికి లేదు. అయితే ఒకటి ,రైతు జీవితానికి. రక్షణకీ అతని కుటుంబానికి లాంఛనంగా హామీవుంది. క్రీ.శ. పదవశతాబ్దం ఆఖరుదాకా యించుమించు యిదే పరిస్థితి కొనసాగింది.

ఆ సమాజం మహాఉద్రిక్తంగా వుండేదన్నది స్పష్టం .వ్యవసాయం పనులు ముమ్మరంగా శ్రమని ఆపేక్షించే ఆ నాలుగునెలల్లోనూ శ్రమకొరతవల్ల, మిగిలిన ఏడాదిదాకా శ్రమ మిగులు యెక్కువకావడం వల్ల ఉద్రిక్తత వచ్చేది. ఏడాదిలో మిగిలిన కాలంలో కింది అంతస్తునుంచి ఆహారం కొరత సరఫరాకంటే యెక్కువగా వుండేది. దానితో "కరువులు" వచ్చేవి. బతికి బట్టకట్టడానికీ, ముందుకు సాగడానికి సమాజం యీ సమస్యకు పరిష్కారం చూడాల్సి వచ్చింది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2

1. ఫ్యూడలిజం ఆవిర్భావానికి సైనిక వివరణ యిచ్చిన వాడు (ఒప్పు ఎదో చూడండి)

   అ) మార్క్‌బ్లాక్ ఆ) పెర్రీ ఆండర్సన్ ఇ) బ్రునెర్ ఈ) హెన్రీపిరెన్నె

2. ప్రభువుల భూకమతాలు సగటు (ఒప్పు యేదో చూడండి)

   అ) 1000 ఎకరాలు ఆ) 2000 ఎకరాలు ఇ) 3000 ఎకరాలు ఈ) 4000 ఎకరాలు

3. ఫ్యూడల్ దశలో వ్యవసాయ ఉత్పాదకత యెందుకు తక్కువగా వుండేది?

   ..................................................................................................................

   ..................................................................................................................

   ..................................................................................................................

4. డిమిసె, టెనెమెంట్, వేస్ట్‌ల మధ్య తేడాయేమిటి?

   ..................................................................................................................

   ..................................................................................................................

   ..................................................................................................................

BRAOU

## 6.5 ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ చలన శీలత

యించుమించు పదకొండోశతాబ్దం నుంచీ పశ్చిమ యూరప్ సమాజం మార్క్‌బ్లాక్ చెప్పినట్టు రెండవ ఫ్యూడల్ యుగంలోకి ప్రవేశించింది. చాలా ముఖ్యమైన కొన్ని సాంకేతిక, సామాజిక, ఆర్థికమార్పుల వల్ల ఈదశ విశిష్టం అయింది. పాత "గీరుడు నాగలి" స్థానంలో కొత్త భారీ నాగలి వచ్చింది. ఈ నాగలి నేలలోతుల కంటా దున్నేది. ఆరకంగా కొత్త సారం సాగులోకి వచ్చింది. కొత్తనాగలివల్ల మట్టి పెళ్లలూ ఛితికి నేల పోషకత్వం విస్తరించింది. ఈ నాగలి గురించిన పరిజ్ఞానం పెరగడంతో రైతులు ఎడ్లని మరింత సమర్థవంతంగా పనిలో వినియెగించుకోగలిగారు. గుర్రాన్ని కూడా మునుపటికంటే సమర్థవంతంగా వినియోగించుకోగలిగారు. తోలుదట్టీ ఛాతికి బిగించే పద్ధతి బదులు మెడచుట్టూతా బిగించి దానికి నాగలి కట్టే వారు. అదేరకంగా గుర్రపునాడా గురించిన విశేషం తెలుసుకోవడంతో

గిట్టలు ఎక్కువకాలం బాగా వుండేవి. దాంతో గుర్రం దున్నని బీళ్ల మీద బాగా సాగగలిగేది. యీ కాలంలో ఓట్ (Oats) ధాన్యం పంట విస్తరించింది. అంటే వ్యవసాయం పనుల్లోనూ, యితర వ్యవహారల్లోను గుర్రం యెక్కువ వినియోగంలో వుందన్నమాట.

వ్యవసాయ కట్టుబాట్లు మారాయి. ఈసమయంలోనే కాయధాన్యాలపంట(Legumes) వల్ల చాల లాభాలు వచ్చాయి. చిక్కుళ్లు, అలసందలు, ఉలవలు యూరప్‌లో కొత్తగావచ్చేయి.

అ) వీటివల్ల రైతుల భోజనంలో శాకహారమాంసకృత్తులు చేరాయి. అప్పటిదాకా రైతుల భోజనంలో పిండిపదార్థాలు, అడివి జంతువునన్నా చంపినపుడు జంతు మాంసకృత్తులూ వుండేవి.

ఆ) కాయధాన్యం మొక్కల వేళ్లు నేలలో లోతుగా వేళ్లేవి. గోధుమ ,వరి లాంటిమొక్కలు ఉపయోగపెట్టుకోలేని దిగువ నేలసారాన్ని వినియోగించుకునేవి

ఇ) కాయధాన్యం మొక్కల వేరు పెరుగుతూనే నేలని నత్రజని పూరితం చేసేవి.

ఈ) కాయధాన్యాలూ, యితర కొత్త పంటలూ పంటమార్పిడి పద్ధతిని మెరుగుపరిచాయి. దానితో సాలుకు సాగుకు తయారీఅయిన భూమిలో మూడింట రెండువంతులు ప్రతీమీద సాగులో వుండేవి.అంతకు ముందు సగం మాత్రమే అలావుండేవి. వేరేవిధంగా చెప్పాలంటే రెండు క్షేత్ర మార్పిడిస్థానంలో మూడు క్షేత్రమార్పిడి వచ్చింది.

ఈ పరిణామాలన్నిటి ఫలితం నికరంగా మేలైన గింజల దిగుబడి నిష్పత్తి 1: 2.5 నుంచి 1:4కు చేరడం. అంటే వినియోగానికి అందుబాటులోకి వచ్చేతిండిగింజలు రెండింతలయ్యేవన్నమాట. అంతకుముందు వున్న ఉత్పత్తి నిష్పత్తిలో అంటే 2:5 నిష్పత్తిలో 1 భాగం రాబోయే నాట్లకు విత్తనాలుగా వుండాల్సి వచ్చేవి. మిగిలిన 1:5 నిష్పత్తి తిండికి వినియోగపడాలి. ఈ కొత్తనిష్పత్తిలో తిండికి 3 నిష్పత్తి దక్కేది. యీ పరిణామం వల్ల బోడి చేతులతో చెయ్యాల్సిన శ్రమగిరాకీ కూడా తగ్గింది. దిగుబడి పెరగడంతో రైతుకుటుంబపోషణకు 25,30 ఎకరాలు సరిపోయేది. అంతకుముందు అయితే 100 ఎకరాలు కావాల్సి వచ్చేది. ఆరకంగా పొలాలు చుట్టిరావడం వృథా శ్రమ తగ్గింది

## 6.5.1 జనాభా పెరుగుదల

ఎక్కువ ఆహారం, మంచి ఆహారం లభ్యమవడం వల్ల జనాభాలోనిదిగువ శ్రేణిలో అంతకుముందెన్నడు లేని స్థాయిలో జనాభా పెరుగుదల వచ్చింది. క్రీ.పూ.1000 కు ముందు మూడున్నర శతాబ్దాల్లోనూ జనాభా నూటికి నూరుశాతం పెరిగితే ఆ తర్వాతి మూడున్నర శతాబ్దాల్లోనూ 170 శాతం పెరిగింది. 20 మిలియన్ల నుంచి 54 మిలియన్లకు పెరిగింది. అరకంగా వ్యవసాయంపనులకు క్షేత్రాలు తగ్గి తక్కువశ్రమ సరిపోయినా జనాభా అంతకుముందెన్నడు లేనంతగా పెరిగిపోతుంది.

ఈ క్రమానికి దోహదపడ్డ సాంకేతిక అభివృద్ధి మరోటి వుంది. జలచక్రం రావడం మొదట, తర్వాత గాలిమర వీటిరాకతో యూరప్‌లో అప్పటిదాకా మనుషులు చేత్తో చేసే పనులు వీటికి బదిలీ అయ్యేరు. ఈ పనుల్లో చాలా విస్తృతమైనది ధాన్యం పిండిచెయ్యడం. దానితో వ్యవసాయనికి యెక్కువ మానవశ్రమ అవసరమైంది.

## 6.5.2 వ్యాపారం, పట్టణీకరణ

క్రీ.శ. 11,12వ శతాబ్దాల్లో వచ్చిన సాంకేతిక, సామాజిక, ఆర్థిక మార్పుల వల్ల పశ్చిమ యూరప్ రూపురేఖలేమారిపోయాయి. పెరిగిన జనాభా యూరప్‌లో నిర్జనంగావున్న ప్రాంతాలకు విస్తరించింది. మరింతనేలని సాగులోకి తేవడానికి అడవులను నరికింది (deforestation). అదేరకంగా పచ్చికబీళ్లు నాగలి కొర్రుక్రిందికి వచ్చేయి. యూరప్‌లో 12వ శతాబ్దం మరీముఖ్యంగా నేలని కృషియోగ్యం చేసిన మహోద్యమ శకం. ఈ ఉద్యమం సన్నకారురైతుల చొరవ పర్యవసానమే. తర్వాత ప్రభువులు యిందుకు ఆసరా ఇచ్చారు. దీనికి ఒక వ్యవస్థీకృత రూపం వచ్చింది. జనాభాపెరిగి, శ్రమగిరాకీ తగ్గడంతో భూస్వామ్యదాసుడు కట్టుబడి తనం నుంచి విముక్తుడయ్యేడు. విముక్తికి గాను భూస్వామ్యదాసుడు భూస్వామ్యప్రభువుకు విడుదల సొమ్ము (Commutation fees) చెల్లించాడు. ఈ డబ్బుతో ప్రభువు శ్రమ విఫణిలో చవకగా లభించే శ్రామికులను ఖరీదు



BRAOU

చేశాడు. భూస్వామ్యదాసుల నుంచి తనకు దక్కవలసిన శ్రమకు నాలుగింతలు విలువచేసే విడుదల సొమ్మును ఒక ప్రభువు పొందినట్టు అంచనావేశారు. వేతనశ్రమ వేతనం చెల్లించని శ్రమకంటే చాలా యెక్కువ ఉత్పాదకం.

గ్రామీణ ప్రాంతంలో పెరుగుతూవున్న ఉత్పాదకత,ఉత్పత్తిస్థాయి వ్యాపారానికి, పట్టణీకరణకు ప్రోత్సాహం కలిగింది.కొత్త గ్రామీణప్రాంతాలు ముందటికంటే ఎక్కువ అమ్మగలుగుతున్నాయి. వృద్ధి పొందుతూవున్న వ్యాపారం ఆరకంగా నగరాల్లోని జనాభా విభాగాలని పోషించగలిగింది. యింతకీ వ్యాపారం యెన్నడు తెరవెనక్కి పోలేదనుకోండి. అయితే యిపుడు యెక్కువ అయింది. వ్యవసాయ ఉత్పత్తి కూడా రాను రాను లాభాపేక్షతో నడుస్తూ వచ్చింది. దానితో వర్తకులు వ్యవసాయరంగం మీదకి వచ్చేరు యిలా వచ్చినవాళ్లల్లో పట్టణం వాళ్లు వున్నారు, గ్రామీణప్రాంతం వాళ్లు వున్నారు.

## 6.5.3 నూతన ఆర్థిక వ్యవస్థ పెరుగుదల

ఈ వ్యవసాయపురోగతి నాగలి, కాడి, గుర్రం వగైరా వంటి మూలధనం పెట్టుబడి తీవ్రత వల్ల వచ్చినంతగా శ్రమ తీవ్రత వల్ల వచ్చింది కాదు. యీ విషయం ముందే గమనించాం అందుచేత మదుపు పెట్టగల కొద్దిమంది రైతులు దీనివల్ల లబ్ధి పొందేరు. చాలమంది యితర రైతులు పెట్టుబడికోసం రుణాలు చేశారు. ఒక్కసారి పంటనష్టం సంభవిస్తే లేదా కొంచెంగా నైనా ధరలు పడిపోతే వీళ్ల భూములకీ యితర సరంజామాకీ ఎసరువచ్చేది. వాళ్లు కూడా భూమిలేని పేద వ్యవసాయకార్మికుల జనాభాలో చేరిపోయేవాళ్లు, ఆ జనాభా అలా ఎక్కువ అవుతూనే వుండేది. మరోపక్క భూస్వామ్య దాసులుగాని, వెట్టిచాకిరీగానీ, అందుబాటులో లేకపోవడంతో చిన్న భూస్వాములు వర్తకులు లాభాలు గడించాలన్న ఉద్దేశంతో వ్యవసాయానికి వచ్చేరు. ఆ రకంగా వాళ్లు అధిక ధరలు తెచ్చిపెట్టే పంటల్ని పండించేవాళ్లు ,వేతన కార్మికుల్ని పనిలోపెట్టుకునేవాళ్లు,

ఇది నూతన తరహా ఆర్థిక వ్యవస్థ ఫ్యూడల్ ఆర్థికవ్యవస్థకు పరాయిది. కొత్తగా వికసిస్తూవున్నపెట్టుబడిదారీరైతు భూమిలేని వేతనశ్రమ వ్యవసాయ కార్మికుడు రంగరించిన ఆర్థిక వ్యవస్థయిది. ఈవేతన శ్రమ కార్మికుడు ఎక్కడ కూలిడబ్బులు ఎక్కువవుంటే అక్కడికి వెళ్లిపోయేవాడు. ఫ్యూడల్ విశృంఖల భోగపరాయణత్వం పక్కకు తప్పుకుంది. కొత్తతరహాశైలి వచ్చింది. యిక్కడ వచ్చిన లాభాన్ని తను తీసుకోవడం బదులు దాన్ని తిరిగి మదుపు పెడితే ఉత్పత్తి పరిమాణము పెరుగుతుంది, మరింత లాభము దక్కుతుంది అన్నదృష్టి వుంది.

BRAOU

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3

1. విడుదల రుసుం అంటే యేమిటి? అయిదుపంక్తులలో రాయండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. వ్యవసాయ పురోగతి" వల్ల సంపన్నులే ఎందుకు లబ్ధిపొందారు?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 6.6 ఫ్యూడలిజం పతనం

ఏమైనప్పటికీ యీ వ్యవసాయ పురోగతి క్రీ.శం. పధ్నాల్గవ శతాబ్ది రెండో దశకంనుంచీ క్షీణించడం ఆరంభమైంది అది ఆప్రాంతం తర్వాతి చరిత్ర మీద గొప్ప ప్రభావం కలిగించింది.

వ్యవసాయ పురోగతి యిలా పతనం కావడానికి కారణం పన్నెండు పదమూడు శతాబ్దాల్లో వెలంవెర్రిగా నేలని కృషియోగ్యం చెయ్యడం. వేగంగా పెరుగుతూ వున్న జనాభా గబగబా అడవుల్ని నరికేసింది. పశ్చిక బీళ్లను నిర్మూలించింది. దానితో ఓ పక్క వీటికీ, మరోపక్క సాగునేలకు మధ్యవున్న సున్నితమైన పర్యావరణ సమతూకం దెబ్బతిన్నది. పశ్చిమ యూరప్‌లో అడవుల నరికి వేతవల్ల అడ్డూ అదుపులేకుండా వర్షాలు కురిశాయి. 1315, 1316 సంవత్సరాలలో ఎండ కరువైపోయింది. పర్యవసానంగా పంటలు నాశనమయ్యాయి. ఆతర్వాత వచ్చిన కరువు జనాభాలో పదిశాతాన్ని కబళించివేసింది. పశ్చికబీళ్ల నిర్మూలనతో అటు పక్క పశువుల ఆరోగ్యం క్షీణించివాటి సంఖ్య తగ్గిపోయింది. దానితో పశువుల ఎరువు తగ్గిపోయింది. పొలానికి ముఖ్యమైన ఎరువుని అందించే వనరుఇదే. దీనివల్ల నేల ఉత్పాదకతకి దెబ్బతగిలింది, పర్యవసానంగా మనుషుల ఆరోగ్యస్థితీ దిగజారింది.

మొత్తంమీద పధ్నాల్గవ శతాబ్ది అంతా ఓ పక్క అనేక కరువుకాటకాలతో నిండిపోయింది. వీటివల్ల మానవసత్తువ తగ్గిపోయింది, జబ్బుల్ని తట్టుకోలేకపోయేరు. మరోపక్క అంటూ వ్యాధులు ప్రబలాయి. అనేక ప్రాణులువాటకి బలయ్యాయి. వాటిల్లో 1348-51 నాటి కాలమృత్యువు(Black Death) ఒకటి మహావిపత్కరమైంది. అది ప్లేగువ్యాధివల్ల సంభవించింది. దానివల్ల యూరప్ జనాభాలో నాలుగోవంతునుంచి అర్ధభాగందాకా మృత్యువాత బడ్డారు.తక్కువ సంఖ్యే అయివుంటుందని అనుకున్నా పధ్నాల్గవ శతాబ్దం ఆఖరుకు శతాబ్ది ఆరంభం నాటికంటే జనాభా 40 శాతం తగ్గిపోయింది.

## 6.6.1 శ్రామికుల కొరత

మరి అలాంటి ప్రళయ మరణాలతో ఆఖండం విలవిల లాడిపోయింది. ఆ మరణాల తక్షణప్రభావం ఏమనగా చెప్పలేనంత శ్రామిక కొరత, వేతనాల పెరుగుదల , గిరాకీ లేకపోవడంతో వ్యవసాయోత్పత్తుల ధరలు పడిపోయాయి. అదికూడా ఆ మరణాలవల్లనే సంభవించింది. యీ ధోరణికి తక్కువ సారవంతమైన భూముల్ని వదిలెయ్యడం మరింత సారవంతమైన పొలాల్ని ఆకారణంగానే సాగుచెయ్యడం తోడయ్యాయి. విషమ పరిస్థితి ఏమిటంటే గిరాకీ సుళ్లుతిరిగి పడిపోతూ వున్నాగానీ ఉత్పత్తిసాయి పెరుగుతూవుండడం. పెరిగిన వేతనాలవల్ల పడిపోతువున్న ఆహారధాన్యాల ధరలవల్ల వేతన శ్రామికులు రెండింతలు లాభం పొందితే, ప్రభువులు ముఖ్యంగా నష్టపోయేరు. భూములనుంచి వాళ్ల రాబడులు తగ్గి పోయాయి. పెరిగిన వేతనాలవల్ల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి. పైగా విలాస వస్తువుల ధరలు ఒక్కఉదుట్న పెరిగాయి. ఏమంటే చాలామంది హస్త కళానిపుణులు చనిపోయేరు. దానితో ఉత్పత్తి స్థాయి దిగిపోయింది. ఆరకంగా ప్రభువులకు ఓ సంధిగ్ధపరిస్థితి ఎదురైంది: తమ ఆదాయాలు తగ్గిపోవడం వల్ల వాటిధరలు పెరగడం వల్ల శతాబ్దాలుగా అలవాటుపడ్డ విలాసవంతమైన జీవితానికి నీళ్లు వదులుకోవాలా? లేకపోతే తను విలాసవంత జీవితశైలిని తానే నిలబెట్టుకునేందుకు రైతుల్ని పీల్చిపిప్పి చేయ్యలా? మరివాళ్లు రెండోప్రత్యామ్నయాన్నే ఎంచుకుంటటారుకదా. అయితే వాళ్లు తమవ్యక్తిగత చొరవతో గాక ప్రభుత్వంనుండి వ్యవస్థాపక ప్రయత్నంతో రైతుని పిప్పిచెయ్యడం మొదలు పెట్టేరు. రాజ్యం ప్రామాణిక ఫ్యూడల్ పరిస్థితిల్లో ఎన్నడు అంత శక్తి వంతమైందిగా లేదు. ఏమంటే అధికారం ప్రభువులలో విస్తరించుకుని వుండేది. అలాంటిది, యిపుడు, ప్రభువుల పక్షాన జోక్యం చేసుకునేందుకు బలమైన వ్యవస్థగా తలెత్తింది. రైతు చలనానికి పరిమితం చేస్తూ ఎక్కడికక్కడ చట్టాలు చేసింది. ఆరకంగా రైతులు వేతనాల్ని అధికాధికంచేసుకునే సొకార్యాన్ని తొక్కేసింది.

## 6.6.2 రైతు తిరుగుబాట్లు

రైతాంగం పారిపొయి. తిరుగుబాట్లు లేవదీసింది, అవి నిజంగా దేశాంతర ఖండస్థాయిలో సాగేయి. బ్రహ్మాండమైన రైతు తిరుగుబాట్లు ఫ్రాన్స్, ఇంగ్లాండ్, స్పెయిన్, జర్మనీలలో పదిహేనవ శతాబ్దంలో తలెత్తాయి. ఆ తిరుగుబాట్లని చివరికి అణగదొక్కేశారు. అయితే వాటికి కారకమైన ఫ్యూడల్ వ్యవస్థ ఆ శతాబ్దంచివర్లో కుక్కలు చింపిన విస్తరిలా తయారయింది. ప్రభుత్వం ఆఖరి ప్రయత్నంగా రైతులమీద ఫ్యూడల్ నియంత్రణలను రుద్దడానికి ప్రయత్నించింది. కాని పరిస్థితులు రైతులకు అనుకూలంగా వున్నాయి. ప్రభుత్వ అధికారం అనుకున్నదాన్ని సాధించలేకపోయింది.

14,15 శతాబ్దాలనాటి సంక్షోభం లేదా యూరప్ ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభం వల్ల ఫ్యూడలిజం పతనం అయింది. పెట్టుబడిదారీ విధానం ఆవిర్భావానికి భూమిక సిద్ధం అయింది, యూరప్ ఆర్థిక వ్యవస్థ పోగొట్టుకున్న సత్తువను పదిహేనవ శతాబ్దం నుంచీ తిరిగి పుంజుకోగలిగింది. కాని వెనక చూపు వున్న వ్యవస్థ అని రాను రాను పిలిచేదానికి ఆర్థిక వ్యవస్థ ఎన్ను చూపించడం వల్ల యీ పుంజుకోవడం సాధ్యపడింది, ఫ్యూడలిజం వినాశనం శతాబ్దాల అంతర్గత పరిణామాల వల్ల స్వయం కృతమే అని చెప్పాలి. అయితే ఆ వినాశనం పశ్చిమ యూరప్‌లోని అన్ని ప్రాంతాల్లోను ఏక కాలమందే రాలేదు. ఫ్రాన్స్‌లో ఫ్యూడలిజం పతనం చాలా తర్వాత వచ్చింది. ఇంగ్లాండ్ కంటే తూర్పు యూరప్‌లో పదహారు పద్ధెనిమిది శతాబ్దాల మధ్యలో కూడా ఫ్యూడలిజం దృఢంగానే వుంది. ఆపాటికి పశ్చిమ యూరప్‌లో అది చరిత్రకారుల అన్వేషణాంశం అయింది.

## 6.7 భారతదేశ నేపథ్యంలో ఫ్యూడలిజం( భూస్వామ్యవిధానం)

పంథొమ్మిది ,యిరవై శతాబ్దాలలో ఫ్యూడలిజం అనే భావనను యూరప్ చరిత్రకారులు ముందు దాన్ని ప్రపంచంలోని చిన్నప్రాంతాల ఆధునిక యుగ పూర్వచరిత్రకు అన్వయించారు. చైనా. పశ్చిమాసియా, జపాన్, భారత్ లాంటిప్రాంతాలకు అన్నమాట. భారతదేశంలో కల్నల్ జేమ్స్ తనకాలంలో అంటే (ప్రామాణిక యూరప్ ఫ్యూడలిజం అభివృద్ధిని రాజస్థాన్‌లో చూశాడు, యీ భావనను అలా అన్వయించేందుకు తగ్గ అవకాశం వుండింది. ,యూరప్ దండయాత్రవల్ల, యీప్రాంతాల్లో సంబంధాల వల్ల అలా జరిగింది. ఫ్యూడలిజం "అనేది మొత్తం ఒక సన్నివేశశ్రేణిని వివరించేందుకు సౌకర్యవంతమైన పదబంధంగా పనికొచ్చింది యూరప్ చరిత్రకారులనుంచి యీ భావననను భారత చరిత్రకారులు అందిపుచ్చుకున్నారు. దాని తాత్పర్యాన్ని విస్తృత పరిచారు.

భారతదేశంలో "భారత ఫ్యూడలిజం" అనేపదం ఒక తరహా ఆర్థిక వ్యవస్థను కళ్లకు రూపుకట్టిస్తుంది. వ్యాపారం మందగించి నగదుకొరత యేర్పడిన సన్నివేశం అది. దానితో రాజ్యం బ్రాహ్మణులకు దానంగా అగ్రహారం భూముల్ని యివ్వడం, కొంచెం తక్కువస్థాయిలో అధికారులకు యివ్వడం కనిపిస్తాయి. యీ భూగ్రహీతలు రైతుల్ని తమ ఆధిపత్యంలో వుంచుకుని ఆ రకంగా ఫ్యూడలిజాన్ని స్థాపించారు. పదకొండవ శతాబ్దం నాటికి వ్యాపారం పుంజుకుంది. రైతు శ్రామికుల్ని విడుదల రుసుం తీసుకుని విముక్తిచేశారు. ఫ్యూడలిజం దిగజారింది.

### భారత ఫ్యూడలిజం గురించిన చర్చ

ఇటీవలి చరిత్రరచనా పద్ధతిలో"భారత ఫ్యూడలిజం" అనే భావన విమర్శకు గురైంది. వ్యాపారానికి ఫ్యూడలిజానికి మధ్యవైరుధ్యం వున్నట్టు యీ భావన ధ్వనింపచేస్తుంది. యీ భావన యూరప్‌నేపథ్యంలోనుంచి తీసుకున్న పదబంధాల్నీ అభివర్ణాలనీ విశ్లేషణలో వాడజూస్తుంది. జమీ, భూస్వామ్య దాసుడు, విడుదల సొమ్ము వగైరా. భారతపర్యావరణం, సాంకేతిక విజ్ఞానం ,సాంఘిక పద్ధతులు మౌలికంగా యూరప్ లో వాటికి భిన్నమైనవి. అంచేత భారత ఆధునిక పూర్వచరిత్రను అర్థం చేసుకోవడానికి యితరప్రాంతాలలో మాదిరి, యిక్కడి భాషా పదాల్నే తీసుకోవాలిగాని యూరప్‌లో వాడినవిపనికిరావు. యివీ యీ వాదనలో వినవచ్చే అంశాలు.

ఏమైనా ఫ్యూడలిజం అనే పదమే జనహితసాహిత్యంలో పండితరచనల్లో వాడుకలోవుంది. అర్థం అస్పష్టంగా వుండడంవల్ల కొంతమేరకు అలా జరుగుతోంది. అరకంగా అనేక సన్నివేశాల్ని స్పృశించవచ్చు. పైనచెప్పుకొన్నట్టు యీ పదబంధానికి తోడుగా సెమి- ఫ్యూడలిజం, (Semi fudalism) ప్రోటో-ఫ్యూడలిజం, (Proto fudalism) "ఫ్యూడలిజం" ల్లాంటి రూపాలూ వచ్చేయి.

BRAOU

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4

1 పద్నాల్గవ శతాబ్దంలో యూరపులో అనేక కరువులువచ్చేయి, కారణమేమిటంటే( ఒప్పు యేదో చూడండి)

అ) నిస్సారమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆ) రైతులలో చొరవ తగ్గడం, ఇ) శీతోష్ణస్థితి పాడవడం, ఈ) జనాభా పెరుగుదల

2) 14,15 శతాబ్దాల్లో రైతు తిరుగుబాట్లకు కారణాలేమిటి?

..............................................................................................................................................................

..............................................................................................................................................................

..............................................................................................................................................................

3) భారతదేశంలో ప్రామాణిక ఫ్యూడలిజం వుందని కల్నల్ జేమ్సుటాడ్ భావించిన రాష్ట్రం అ) ఉత్తరప్రదేశ్, ఆ) గుజరాత్, ఇ) బీహార్, ఈ) రాజస్థాన్

## 6.8 ముగింపు

ప్రాచీన సమాజాల్లో బానిసత్వం వుంది. కొన్నిచోట్ల యిది "ఉత్పత్తి విధానం" రూపం సంతరించుకుంది అయితే గ్రీస్, రోమ్‌లలో ఉన్నటువంటి ప్రామాణిక బానిసత్వానికి భిన్నమైన ఫ్యూడలిజం భారతదేశంలో వుండేది. "బానిస సమాజం" నుంచి ఫ్యూడల్ సమాజానికి జరిగిన పరివర్తనను చాలామంది చరిత్రకారులు వివరించారు. బ్రూనెర్ సైనిక సాంకేతిక వివరణ ఇచ్చాడు. యూరప్‌లో జరిగిన ప్రత్యేక ఆర్థికమార్పులు, వాటివల్ల వ్యాపారం దిగజారడం మరింతగా గ్రామీణీకరణం ఫ్యూడలిజం ఆవిర్భావానికి దారితీశాయని హెన్రీ పిరెన్నే వివరించాడు. ఫ్యూడలిజం గురించి మరింత సమగ్ర వివరణ మార్క్‌బ్లాక్ అందించాడు. క్రీ.శ. అయిదవ శతాబ్దంలో పశ్చిమ యూరప్ సమాజంలో అనేక సామాజిక ఆర్థిక, సాంస్కృతిక మార్పులు జరిగాయనీ వాటి పర్యవసానంగానే ఫ్యూడలిజం ఆవిర్భవించిందనీ ఆయన చెప్పాడు. వరసదండయాత్రలు, ఆర్థిక వ్యవస్థ అస్థిరత్వం, పేద జీవనస్థాయి లాంటివాటివల్ల ఒక నూతన అంతస్సంబంధ బంధాలు వచ్చే అవసరం కలిగింది. యీ సంబంధాలు సామాజిక వర్గాలలో, ప్రభువుల్లో, సామంతుల్లో భూస్వామ్యదాసుల్లో వచ్చాయి అని ఆయన వివరించాడు. ఫ్యూడలిజం ఆర్థిక వ్యవస్థ సవాళ్లను బాగానే ఎదుర్కొంది. వ్యవసాయసాంకేతిక పరిజ్ఞానంతో పంటల మార్పిడి తీరుల్లో కొత్తదారులు తెరుచుకున్నాయి. 'భూస్వామ్య దాసులు' (Serfs) అనే కొత్త శ్రామిక వర్గం అవతరించింది. ఆవర్గం ప్రాచీనకాలం నాటి "బానిసలకు, పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానంలోని "స్వేచ్ఛాయుత వేతన శ్రామికులకు మధ్యస్థ స్థాయిలో వుండేది. ఫ్యూడల్ ఉత్పత్తి విధానంలోని చలన శీలత వల్ల సంపద పెరిగింది. ఆహారోత్పత్తి పెరిగింది, జనాభా పెరిగింది. శ్రమకు మరింత గిరాకీ పెరిగింది.

ఫ్యూడల్ తరహా వ్యవసాయోత్పత్తిపెట్టుబడి తీవ్రత ఉన్నది. ముందటిలాగా కొత్తసాంకేతిక పరిజ్ఞాన విత్తనాలు, నాగళ్ళు, పంటలమార్పిడిలాంటి వాటివల్ల దిగుబడి చిన్న కమతాల మీద కూడా పెరిగింది. ఈ పెట్టుబడి తూగలేని రైతులు, ప్రభువులు భూమినుంచి తప్పుకున్నారు. కొత్తకృషి యోగ్యభూముల కోసం వేళ్లేరు. దానితో అడవుల కొట్టివేత. పర్యావరణ వినాశనం సంభవించాయి. పర్యవసానంగా పద్నాల్గవ శతాబ్దంలో తీవ్రమైన కరువు కాటకాలు సంభవించాయి. రైతు తిరుగుబాట్లు చెలరేగాయి. దానితో ఫ్యూడలిజంలో సంక్షోభం తలెత్తింది. అదిదానిపతనానికి దారి అయింది. భారత దేశంలో ఫ్యూడలిజం గురించిన చర్చ మొదట్లో పాశ్చాత్య చరిత్రరచన పద్ధతిమీద ఆధారపడింది. వ్యాపారం మందగించడం, డబ్బు చెలామణిలో లేకపోవడంవల్ల రాజ్యం భూమిని బ్రాహ్మణులకు ఆదాయాన్ని పెంచేందుకు యిచ్చింది. యీ అగ్రవర్గాల ఫ్యూడల్ ప్రభువులు వ్యవసాయం పనులకు రైతు భూస్వామ్య బానిసలని నియోగించుకున్నారు. దీన్నుంచి ఫ్యూడలిజం వచ్చిందని కొందరి అభిప్రాయం. కాని యీ వాదన యింకా చర్చనీయంశంగానే వుంది.

BRAOU

## 6.9 ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Black Death | : | 1348 లో ఇంగ్లాండ్‌లో సంభవించిన బుబోనిక్ ప్లేగ్ అనే ప్రాణాంతక అంటువ్యాధి. |
| Commutation | : | భూస్వామ్య బానిసల విడుదల సొమ్ము |
| Demeane | : | జమీగృహం; అనుకునే వున్న జమీ(దాని ఉత్పత్తి భూస్వామిదే) |
| Feudum | : | సైనిక కొలువు నిమిత్తం యిచ్చిన భూమి |
| Harness | : | నాగలిగొడ్ల సరంజామా |
| Legume | : | కాయధాన్యాలు |
| Manor | : | ప్రభువుల జమీ, సంస్థానం |
| Tenement | : | భూస్వామ్యదాసునికి పంటచెందేమడి |
| Wasteland | : | సాగులోలేని ఫ్యూడల్ ప్రభువు జమి లేదా ఆస్థి |
| Yoke : | | కాడి |
| Deforestation | : | అడవుల నిర్మూలన |

## 6.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

1 విభాగం 7.2 చదివి మీ జవాబు సొంతంగా రాయండి

2 7.2.2ఉపవిభాగం చూడండి

అభ్యాసం 2

1 సి

2 డి

3 ఉపవిభాగం 7.4.2 చూసి జవాబు సొంతంగా రాయండి

4 ఉపవిభాగం 7.4.3 చూడండి

అభ్యాసం 3

1 ఉపవిభాగం 7.5.2 చూడండి

2 ఉపవిభాగం 7.5.3 చూసి సొంతంగా రాయండి

అభ్యాసం 4

1 (ఇ)

2 ఉపవిభాగాలు 7.6.1, 7.6.2 చూడండి

3 (ఈ)

BRAOU

## 6.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. భానిసత్వం అంటే ఏమిటి? భారతదేశంలోని భానిసత్వాన్ని వివరించండి.
2. బానిసత్వం, భూస్వామ్య దాసత్వం మధ్యగల బేధాన్ని వివరించండి.
3. భూస్వామ్య విధానంపై మార్క్ బ్లాక్, పెర్రి అండర్సన్ అభిప్రాయాలను చర్చించండి.

**II కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. ఫ్యూడలిజం (భూస్వామ్య విధానం)లో శ్రమ రూపాన్ని వర్ణించండి.
2. ఫ్యూడలిజం పతనానికి గల కారణాలను వివరించండి.
3. ఫ్యూడలిజం అంటే ఏమిటి?
4. భారతదేశంలోని ఫ్యూడలిజంపై ఒక లఘుటీక రాయండి.

BRAOU

# భాగం 7 : పునరుజ్జీవనం, మతసంస్కరణోద్యమం, హేతువాదయుగం

విషయ క్రమం


7.0 లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 సామాజిక ఆర్థిక నేపథ్యం

7.3 పునరుజ్జీవనం

7.3.1 మానవతావాదం

7.3.2 లౌకిక వాదం

7.4 సాహిత్యం, పునరుజ్జీవనం

7.5 కళలు, వాస్తు శిల్పం

7.6 తత్త్వ శాస్త్రం

7.7 శాస్త్రీయ విప్లవ ఆరంభం

7.8 రాజకీయ సిద్ధాంతం

7.9 మతసంస్కరణోద్యమం

7.9.1 చర్చిలో సిద్ధాంతపర చర్చ

7.9.2 ప్రొటెస్టెంట్ విప్లవం

7.9.3 ఆర్థిక, రాజకీయ మార్పులు

7.10 జాతి రాజ్యాల ఆవిర్భావం

7.11 భౌగోళిక ఆవిష్కరణలు, వలస రాజ్యాల స్థాపన

7.12 ముగింపు

7.13 ముఖ్య పదాలు

7.14 అవగాహన ప్రశ్నలకు జవాబులు

7.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 7.0 లక్ష్యాలు

ఈ భాగం మానవ చరిత్రలో అతిముఖ్యమైన దశగురించిన అధ్యయనాన్ని అందిస్తుంది. యీ దశలో ఆర్థిక వ్యవస్థ, సమాజం, పరిపాలనలోనే గాక మొత్తం మానవుల గురించిన, ప్రకృతిగురించిన వైఖరి విషయంలోనూ గణనీయమైన మార్పులు వచ్చేయి. యీ భాగం చదివాక మీకు ఈ కింది అంశాలు తెలుస్తాయి.

- మతసంస్కరణోద్యమానికి, పునరుజ్జీవనానికి దోహదం చేసిన సామాజిక ఆర్థిక అంశాలు,
- పునరుజ్జీవన, మతసంస్కరణ దశలకు సంబంధించిన భావాలు, విలువలు, వ్యవస్థలు.
- యీదశలోని కళా సంస్కృతులు,
- యూరప్‌లో ఆధునిక రాజ్యాల ఆవిర్భావ క్రమం,



BRAOU

- యూరప్ శక్తులు ప్రపంచంలోని యితర ప్రాంతాలకు విస్తరించి తద్వారా వలసలకు దారితీయడం.

## 7.1 పరిచయం

మానవచరిత్రలోని కీలక దశ అధ్యయనాన్ని ఈ భాగం అందిస్తుంది. ఆధునిక ప్రపంచానికి పునాదులు యిక్కడే పడ్డాయి. అనేక అంతస్సంబంధ పరిణామాలు యీదశలోనే జరిగేయి. యీ దశ క్రీ.శ. పధ్నాలుగు నుంచి పదిహేడవ శతాబ్దందాకా వుంది. యూరపులోకొన్ని ప్రముఖ పరిణామాలు జరిగేయి. వాటిప్రభావం యావత్ ప్రపంచం మీదా పడింది. కొన్ని విషయాల్లో ఆప్రభావం యించుమించు తక్షణమే కనిపిస్తుంది. మరికొన్నింటికి సంబంధించి చాలా కాలం పట్టింది.

ఈ పరివర్తన దశని సాధారణంగా 'పునరుజ్జీవనం' మతసంస్కరణ' అనే పదబంధాలు వివరిస్తాయి. అంటే పునరుజ్జీవనం అంటే 'పునర్జన్మ' అని అర్థం. ప్రాచీన గ్రీక్, రోమ్‌లలో విద్యాపాండిత్యాల పట్ల ఆసక్తి ప్రాణం పోసుకోవడం జరిగింది. కాని ప్రాచీన విద్యాపాండిత్యాల పునః ప్రతిష్ఠ కంటే చాలా అధికంగానే యీదశలో జరిగింది. తత్త్వశాస్త్రం మతం. కళ, సాహిత్యం, రాజకీయాలు, శాస్త్రవిజ్ఞానం వంటివాటిలోను కొత్తభావాల్ని అక్కున చేర్చుకోవడం లాంటి విజయాలు ఇందులో ఉన్నాయి. వీటికి, ప్రాచీన వారసత్వానికీ సంబంధం అంతగా లేదు. ఒక్కొ సందర్భంలోఅవి కాథలిక్ చర్చిలకీ, పోప్ అధికారానికీ ఎదురు తిరిగాయి కూడా. దానివల్ల పదహారవ శతాబ్దంతొలి భాగంలో ప్రొటెస్టెం టిజమ్ ఆవిర్భవించింది. అలాగే పదహారవ శతాబ్దం మలిభాగంలో ప్రతి సంస్కరణోద్యమంగా పేరు పడిన కాథలిక్ సంస్కరణా వచ్చింది.

యూరప్‌లో మతసంస్కరణోద్యమ ప్రభావం ప్రగాఢంగా పడింది. అది మత పరిధిని దాటి ముందుకు పోయింది. పునరుజ్జీవన మతసంస్కరణోద్యమం రెండింటికీ ఉమ్మడి సామాజిక ఆర్థిక కారణాలేవున్నాయి, వాటి ప్రభావం నెరవడంలో అవి ఒకే కాలంలో సంభవించాయి. ఆరెండూ కలసి ఫ్యూడల్ వ్యవస్థను పతనంచేశాయి. కొత్తసాంఘిక వ్యవస్థకు పునాదులు వేశాయి. సమాజంలోను ఆర్థిక వ్యవస్థలోను యీ మార్పుల ననుసరించి అనేక అంతస్సంబంధ పరిణామాలు జరిగేయి. అవి మానవుల ఆలోచనా పరిధికి సంబంధించిన మౌలిక మార్పులు. ప్రపంచం గురించీ అందులో మనిషి స్థానంగురించీ కళ, సాహిత్యాల వస్తువుగురించీ , వాటిశైలి గురించీ వచ్చిన మార్పులు. దైవాంశ విషయాలగురించిన ఆలోచనలు మళ్లేయి. మానవ విషయాలపట్ల కచ్చితమైన మొగ్గువచ్చింది. మనిషి అద్భుత సృజనాత్మక శక్తులపట్ల అబేధ్యమైన విశ్వాసం వచ్చింది. ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి పునాదులు యీదశలోనే పడ్డాయి. యీ దశలోనే జాతి రాజ్యాలకు అంకురార్పణ జరిగింది. రాజకీయ వ్యవస్థ నూతన రూపాలు, నూతన రాజకీయ సిద్ధాంతాలు ఆవిర్భవించేయి. యీదశ ఆవిష్కరణల దశకూడా, యీదశలో ఆవిష్కరణ యాత్రలవల్ల చరిత్రలో మొట్టమొదటిసారి ప్రపంచంలోని నాలుగుదిశల్లోను ఒకదానితో మరో దానికి సంబంధం యేర్పడింది

BRAOU





14 ఆనాటి నౌకలు

ఈ పరిణామాలన్నింటికీ పరస్పర అంతర్గత సంబంధాలున్నాయి. యీ పరిణామాలు రూపుతీసుకున్న సామన్య ఆర్థిక నేపథ్యం చూద్దాం.

## 7.2 సామాజిక, ఆర్థిక నేపథ్యం

మధ్యయుగాలనాటి యూరప్ సమాజాన్ని విశిష్టం చేసిన ఫ్యూడలిజంగురించీ దానిపతనానికి దారితీసిన కారణాలగురించీ మీరు అధ్యయనం చేశారు. వ్యాపారపునరుద్ధరణతో పట్టణాలు పెరిగియి. పాత పట్టణాలు పెద్దవయ్యేయి. చాలా కొత్తపట్టణాలు పుట్టుకొచ్చేయి. ప్రధానంగా అవి ఉత్పత్తికీ వ్యాపారానికీ కేంద్రాలుగా వున్నవే. పట్టణప్రాంతాలు క్రమేపీ ఫ్యూడల్ పెత్తనం నుంచి బయట పడ్డాయి వాటి ప్రభుత్వాలు వాటికి యేర్పడ్డాయి. పట్టణవాసులు వాళ్ల అధికారులని ఎన్నుకునేవారు. వాటిపేర రక్షక దళం, న్యాయస్థానాలు వాటికి వుండేవి. ఫ్యూడల్ జమీలలోని భూస్వామ్యదాసుల మాదిరి కాకుండా పౌరులకు పట్టణాల్లో సంచరించడానికి ఏ నిర్బంధాలూ వుండేవికాదు. వాళ్లయిష్టప్రకారం రావచ్చు, పోవచ్చు, ఆస్తి కొనుక్కోవచ్చు, అమ్ముకోవచ్చు. 'బస్తీగాలి మనిషిని స్వేచ్ఛాయుతుణ్ణి చేస్తుంది' అని మధ్యయుగాల్లో ఓ సామెత వుండేది. ఫ్యూడల్ పీడననుంచి పారిపోయివచ్చిన భూస్వామ్యదాసులకు బస్తీలు ఆశ్రయం యిచ్చేవి. పట్టణాలు సరుకు ఉత్పత్తికి అవసరమైన వాణిజ్య పంటలు ప్రోత్సహించేవి. రైతులకు నగదు రూపంలో ధర గిట్టేది. రైతు యిపుడు ప్రభువుకు తను చెల్లించాల్సింది రొఖ్ఖం రూపం లో ముట్టచెప్పేవాడు, శ్రమతో గాక ఫ్యూడల్ సమాజాల్లో డబ్బుకు ఉపయోగంలేదు. ఓ ఫ్యూడల్ జమీ (Estate) తన అవసరాలు తీరేటట్టు స్వయం పోషకంగా వుండేది. కొనుగోళ్లు అమ్మకాలు బహుతక్కువ. ఆ ఉన్నవేనా వస్తుమార్పిడి పద్ధతిలో వుండేవి, వ్యాపారం పెరగడంతో డబ్బుకు వాడకం పెరిగింది. డబ్బువాడకం అంటే ఆర్థిక వ్యవస్థలో చెప్పలేనన్ని మార్పులని అర్థం.

### పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ

హోదాగల జనం దగ్గర బంగారం, వెండి రూపాల్లో డబ్బు వుండేది. కాని అది నిరుపయోగంగా మూలుగుతూ వుండేది. మరింత డబ్బు చేసుకోవడానికి దాన్ని వాడడానికి లేదు. వర్తకం, కార్ఖానా ఉత్పత్తి రావడంతో యీపరిస్థితి మారింది. ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థనుంచి పెట్టుబడిదారీ ఆర్థికవ్యవస్థకు పరివర్తన చెందడానికి అది నాంది. పెట్టుబడీదారీ ఆర్థికవ్యవస్థలో సంపద సామాన్యంగా డబ్బు రూపంలోనే వున్నా లాభార్జనకు గాను దాన్ని వినియోగించవచ్చు.

BRAOU

వ్యాపారంలో, వాణిజ్యంలో. పరిశ్రమల్లో డబ్బుని మదుపుపెట్టి లాభం తీసుకునేవాళ్లు, ఆవచ్చిన లాభాల్ని మళ్లా లాభాలకోసం పెట్టేవారు. అలాంటి సంపదను లేదా డబ్బును పెట్టుబడిఅంటారు. డబ్బురానురాను మనిషిసంపదకు కొలమానం అయింది. ఫ్యూడల్ సమాజంలో ఫ్యూడల్ ప్రభువులకు కాకుండా మూడువర్గాల ప్రజలు వుండేవాళ్లు ప్రార్థించేవాళ్లు- ప్రార్థనలు చేసే పురోహిత వర్గం, సైనికులకోసం పనిచేసే రైతాంగం. వ్యాపారం పెరగడంతో మరోవర్గం పుట్టుకొచ్చింది. అది మధ్యతరగతి వర్గం. వీరు ముఖ్యంగా వర్తకులు. జనాభారీత్యా తక్కువే అయినా వాళ్లు సమాజంలో ముఖ్యమైన పాత్ర నిర్వహించేరు. సంపద వాళ్ల దగ్గర వుండడమే అందుక్కారణం.



15 మార్కెట్(సంత) దృశ్యం

B R A O U

మొదట్లో అంతర్జాతీయ వర్తకం విలాసవంతమైన వస్తువులకే విస్తారంగావుండేది. అది తూర్పుదేశాలనుంచి జరిగేది. ఇటాలియన్ నగరాలైన వెనిస్, జెనోవా, పీసాలా వర్తకులు జర్మనీ దక్షిణాది పట్టణాలు ఆ వ్యాపారాన్ని అదుపులో వుంచుకోవడం జరిగింది. పదిహేనవశతాబ్దం అఖరిదశాబ్దంలో గొప్ప భౌగోళిక అవిష్కరణలు జరిగేయి. ఇందులో తూర్పునకు సముద్రమార్గన్వేషణ, అమెరికాను కనుగొనడం వున్నాయి . దానితో వ్యాపారసరళిమారింది. ప్రారంభంలో పోర్చుగల్, స్పెయిన్ తరువాత హాలండ్, బ్రిటన్‌లు - వర్తకంలో ఆదిపత్యం సంపాదించేయి.



16. అమెరికన్ ఇండియన్లు కోలంబస్‌ని ప్రతిఘటించడం

ఈ పరిణామాలతో బాటుగా సరకుల తయారీ పద్ధతిలో మార్పులు వచ్చేయి. మధ్యయుగాల నాటి తొలి దశలో రైతులకు అవసరం అయిన వ్యవసాయేతర ఉత్పత్తుల్ని చాలా మట్టుకు రైతుల యిళ్లల్లోనే తయారు చేసుకునే వారు. ప్రభువుల కవసరమైన వాటిని ఆయా ప్రత్యేక వృత్తుల్లో నిపుణులైన భూస్వామ్యదాసులు చేసేవాళ్ళు. అవృత్తి పనివాళ్లు శ్రేణులు (Guilds) గా యేర్పడేవాళ్లు. ఉదాహరణకు రొట్టెల తయారీవాళ్ల శ్రేణి, నేతపనివాళ్లశ్రేణి అద్దకంవాళ్లశ్రేణి అంటూ ఉండేవి. వృత్తి శ్రేణికీ దాని యజమాని ఉండేవాడు. ఉమెదువాళ్లు (apprentices) వుండేవాళ్లు. కూలివాళ్లు వుండేవాళ్లు. ఏదన్నా వృత్తి నేర్చుకోవాలంటే యజమాని దగ్గర చేరాలి. ఆవృత్తి నేర్చుకున్నాక యజమాని దగ్గర పనివాడుగా కూలికి చేరేవాడు. లేదా ఆవృత్తిని అపోశన పడితే తనే యజమాని అనవచ్చు.

ఉత్పత్తి శాఖలు చిన్నవి. యిద్దరో, నలుగురోవుండేవాళ్లు. ప్రతీ శాఖకో సరకులు అమ్ముకునే దుకాణంవుండేది. వృత్తిపనివారల శ్రేణిలోని ఒక శాఖలో గాని వివిధ శాఖల మధ్య గాని తరతమ హెచ్చుతగ్గులుండేవికావు, మిగతా వారెవరు కూడా ఆ వృత్తిని చెయ్యకుండా శ్రేణి నిరోధించేది. కాని వస్తువు నాణ్యం తగ్గకుండా చూసేది. అట్లాగే వ్యాపారం సరసంగా వుండేటట్టూ, ధరలు స్థిరంగా వుండేటట్టూ చూసేది.

శ్రేణివ్యవస్థ భారీస్థాయి అవసరాలకి తూగలేకపోయింది. సరుకులకోసం గిరాకీ పెరగడం వల్ల భారీస్థాయి ఉత్పత్తి అవసరం అయింది. దాంతో ఆ వ్యవస్థ పతనమై పెట్టుబడి దారీ ఉత్పత్తి విధానం వచ్చింది. వ్యవస్థ లోపల అంతరాలు యేర్పడ్డాయి. యజమానులు పనివాళ్లని యజమానులుగా కానివ్వలేదు. వారికి తక్కువ వేతనాలు ఇవ్వబడ్డాయి. పుట్టింగ్ ఔట్ (Putting out) పద్ధతి ప్రవేశపెట్టడంతో వాళ్ల స్వేచ్ఛ పడిపోయింది. యీ పద్ధతిలో వర్తకుడు, నిపుణుడైన పనివానికి ముడిసరుకులు యిస్తాడు. పనివాడు తన పనిముట్లతో అంతకు ముందటిలాగానే యింటిదగ్గర పనిచేస్తాడు. ముడిపదార్థాలు యిచ్చినందుకుగాను వర్తకుడు ఆ ఉత్పత్తిని తీసుకుపోతాడు. ఆ రకంగా పనివాడికి తను ఉత్పత్తి చేసినదానికి అతను యజమాని కాదు. అంతకుముందు పద్ధతిలో అతను యజమానే. దానితో రాను రాను వాళ్లు కూలి సంపాదన స్థాయికి దిగజారిపోయారు. తేడా అంతా వాళ్ల పనిముట్లు వాళ్లవే, యిళ్లవద్ద పనిచేసుకునే వాళ్లు . అంతే.

తరువాత తరవాత కార్ఖానా ఉత్పత్తి పద్ధతి వచ్చింది. యీ వ్యవస్థలోఉత్పత్తి పెట్టుబడిదారుని భవనాల్లో యంత్రాలతో జరిగేది. యంత్రాలు పెట్టుబడిదారునివి. కూలివాళ్లకు తమది అంటూ యేమి లేదు. వారుకూలి కోసమే పనిచేసేవాళ్లు. గనిపని, లోహంపని లాంటి పరిశ్రమలకు భారీ పెట్టుబడులు అవసరం. పెట్టుబడిదారీ విధానంలో కొంతమందే ముడిపదార్థాలు, యంత్రాలు, పరికరాలు, ఉత్పత్తులు లాంటి వాటన్నింటి మీద స్వామ్యం కలిగివుండేవారు. వేతనం కోసమే పనిచేసేవాళ్లు అనేవిధానం అమలులోకి వచ్చింది. కార్ఖానా ఉత్పత్తిదారుల సంఖ్య యీదశలో విపరీతంగా పెరిగింది. దీన్ని అనుసరించే పట్టణాల్లో సామాజిక అంతరాలు పెరుగుతూ వచ్చేయి, శ్రామిక వర్గం ఉదయించింది. ఫ్యూడలిజం పతనదశలో యూరప్‌లో రైతు తిరుగుబాట్లు చెలరేగినట్టే, కొత్తగా పుట్టిన పెట్టుబడిదారీ వ్యవస్థలో నగరపేదల తిరుగుబాట్లు వచ్చేయి.

## 7.3 పునరుజ్జీవనం

"పునరుజ్జీవనం" అనే పదానికి మళ్లీ ఊపిరిపోసుకోవడం అని అసలు అర్థం. మళ్లీ వెలుగు వికాసాలు చూడటం పరిమిత అర్థంలో గ్రీకు ,రోమ్ ప్రామాణిక నాగరికతల పట్ల ఆసక్తి తిరిగి పుట్టడం అని తెలిపేందుకు వాడుతున్నారు. యీ పునరుజ్జీవనం యూరప్ వాసుల మీద గాఢమైన ప్రభావం కలిగించింది. ఏమైన పునరుజ్జీవనం ప్రాచీన పాండిత్యావలోకన తోనే సరిపెట్టుకోలేదు. కళా,సాహిత్య మత, తాత్విక,శాస్త్ర రాజకీయ రంగాల్లో అనేక నూతన పరిణామాలు కూడా దర్శన మిచ్చేయి.

యూరప్ బౌద్ధిక, సాంస్కృతిక జీవితాన్ని శతబ్దాల తరబడి కాథలిక్ చర్చి తన గుప్పిట్లో వుంచుకుంది. పునరుజ్జీవనం దానికి గండికొట్టింది. క్రైస్తవ మత వర్గపు విద్యా పాండిత్యాల్ని పునరుద్ధరించడం గ్రీస్ రోమన్ సాంస్కృతిక

వైభవం పట్ల ఆసక్తి అనేవే ప్రాచీన చర్చి ఆధిపత్యాన్ని తగ్గించడంలో ముఖ్య అంశాలు. ఏమైనా పునరుజ్జీవనం పునరుద్ధరణదశను దాటి ఒక నూతన ఆలోచనా మార్గానికి దారి చూపించింది.



17. భారత యాత్రకు అనుమతిని యిస్తూ కొలంబస్‌కు యిచ్చిన రాజపత్రం

## 7.3.1 మానవతా వాదం

పునరుజ్జీవన చింతనలోని ముఖ్యలక్షణం మానవతావాదం. మౌలికంగా అది ...ర్థిక దైవ అంశాల నుంచి మానవుల పట్ల ఆసక్తిని ప్రదర్శించే మొగ్గు. మానవతావాదం మానవుని మంత్రించింది.మానవుని అతిముఖ్య యోగ్యతనీ, గౌరవాన్ని నొక్కిచెప్పింది. మానవుని అద్భుత సృజనాత్మక శక్తి పట్ల అజేయమైన విశ్వాసాన్ని వెల్లడించింది. వృత్తిస్వాతంత్ర్యాన్ని, పరాయికరించలేని హక్కుల్ని చాటింది. మనిషి యిహలోనే సంతోషాల్ని నిరాకరించనక్కర్లేదన్న భావం మీద యిది ఆధారపడింది. మానవ శరీరసౌందర్యాన్నీ, హూందానీ గుర్తించింది, మతపర సన్యాసి తత్వాన్ని వ్యతిరేకించింది. యిహలోక సుఖసంతోషాలకీ అవసరాలకు మనిషికి గల హక్కుని సమర్థించింది. యిది మానవపరమైన, ప్రాకృతిక స్వభావాల్ని ఆకాశానికి యెత్తడమే . మానవమనుగడపాపంలో పుట్టినదన్న క్రైస్తవ విశ్వాసాన్ని , అంచేత కలుషితమైందన్న నమ్మకాన్ని ,పరలోకవైఖరినీ తోసి రాజంది. మానవతావాదులు మతపర శారీరక శోషణని, ప్రపచంనుంచి ముడచుకుపోవడాన్ని తిరస్కరించింది. యింకా చెపితే ఎగతాళి చేసింది. మనిషి ఈలోకంలోనే సుఖసంతోషాలని అన్వేషించాలి. అంటే ప్రపంచంలోని సమస్త జీవరాసుల కంటే మానవ పుట్టుక మహత్తరమైనది గనుక మానవజన్మ ఆరాధించబడాలని, సకల సుఖసంతోషాలు అనుభవించాలి. కాని పుట్టుకతోనే మానవుడు పాపి అని చాటే కాథలిక్ విశ్వాసం (నమ్మకం ) తూలనాడ బడింది. అవిధంగా సౌందర్య ప్రపంచం నుండి మానవ దేహాన్ని వేరుచేసి మతంపేరిట దానిని తాకట్టు పెట్టడాన్ని మానవతా వాదులు అపహాస్యం చేశారు, తూలనాడారు. భూమ్మీద జీవించి ఉండగానే సకల సౌఖ్యాలు అనుభవించాలి గాని, చర్చ్ ప్రబోధించే మరణానంతరం పొందే పరలోకానందం వట్టి భ్రమేనని వీరు వాదించారు. వాళ్ల రచనల్లో మనిషి క్రియాశీల మస్తిష్కం ,శరీరం ప్రపంచాన్ని గురించి తెలుసుకోగలవనీ, అదుపు చేసుకోగలవనీ నిండుగా రాశారు. తన ఆనందాన్ని మనిషి తనే యేర్పాటు చేసుకోగలడు. యీ భావాల వల్ల దైవరాజ్యం కుంచించుకు పోయింది. మనిషిరాజ్యం విస్తరించింది.

పికోడెల్లా మిరేండోలా పదిహేనవశతాబ్దినాటి ఇట్టలీదేశ మానవతావాది. ఆయన విస్తృతంగా దేశాటనలు చేశాడు. అనేక తత్త్వశాస్త్రాలు అధ్యయనంచేశాడు. తొమ్మిదివందల సిద్ధాంతగ్రంథాల పట్టిక తయారుచేశాడు. మానవుడి

BRAOU

అపరిమిత శక్తి సామర్థ్యాల గురించి పునరుజ్జీవన నాటి విశ్వాసం యెంతటిదో ఆయనరచనల్లోని యీ భాగాలు తెలియజేస్తాయి.

"మనిషికంటే అద్భుతమైంది ఏదీలేదు. ఓ అరేబియా రచనలో నేను చదివింది యిదీ. ఓ ప్రఖ్యాత గ్రీకు రచయితప్రకారం మానవుడే గొప్ప అద్భుతం .యీ మాటల వెనుక ప్రాముఖ్యం యేమిటి. ? దేవునికీ దేవతలకీ దిగువన వున్న అన్ని ప్రాణులకీ, మనిషే రాజు. బుద్ధి, వివేచనవల్ల మనిషి ఆస్థానం పొందేడు. అయితే యీ కారణలేచాలవు.

"ప్రాణులన్నింటిలో మనిషే మహా అదృష్టవంతుడైన జీవి" ఎందుకని? ఏమంటే అన్ని యితర జంతువులకు లాగా దేవుడు మనిషిశక్తి సామర్థ్యాలని పరిమితం చేయ్యలేదు. దేన్నైనా ఎంచుకునే స్వేచ్ఛా మనిషికి వుంది. తమకి యిష్టమైన తీరులో తమని మలచుకోగలరు. పశువుకు లాగాపతనం అయిపోగలరు. శారీరకశక్తి, సహజానబోధ వల్ల మనుగడ సాగించేవీలువుంది. లేకపోతే , తమ బుద్ధిని ఉపయోగించి భగవంతునితో సమమైన ఉన్నత జీవి తాన్ని సాధించుకోగలరు.

"ప్రాచీన బాబిలోనియన్ల ప్రకారం విలక్షణ స్వభానంగల జీవి మానవుడు" యీ విషయాన్ని ఎందుకు నొక్కిచెపుతున్నాం? యెందుకంటే మనం, మనుషులం. మేంతలచుకుంటే అలా అవగలం"

"నిన్ను నువ్వు తెలుసుకో" యీ సూత్రం ప్రకారం ప్రకృతినంతట్ని పరిశోధించగలం. తనని తాను. తెలుసుకున్నమనిషి అన్నిట్ని గురించీ తెలుసుకోవచ్చు.

## 7.3.2 లౌకిక వాదం

మధ్యయుగాల ప్రపంచ దృక్పథంతో ఆధునిక జీవిత దృక్పథాన్ని మనం పోల్చి చూసినటులయితే. మతపర "దైవాంశ" దృక్పథంనుంచి మానవతా పూరిత"యిహలోక" దృక్పథానికి మహత్తర పరివర్తన జరిగిందని మనకు తెలుస్తుంది. మానవతావాదికి చుట్టూవున్న ప్రపంచ విషయాలంటేనే యెక్కువ ఆసక్తి. భౌతిక ప్రపంచ విషయాలంటేనే యెక్కువ ఆసక్తి, దేవుళ్ళు, దయ్యాలు, దేవతల కంటే యెక్కువ ఆసక్తి. మధ్యయుగాలనాటి వాళ్లకి దేవుళ్లు, దెయ్యాలు, దేవతలూ అంటే ఎక్కువ ఆసక్తి. ఉన్న జీవితకాలాన్ని సర్వవిధాలా సుఖవంతం చేసుకోవాలని మానవతావాదికి ఉంటే మధ్యయుగాల వాళ్లు ఆనందమయ జీవితానికి బాధాకరమైన రంగం సిద్ధం చేసుకునేవాళ్లు. అది మరణానంతరం వచ్చే ఆనందమయ జీవితం. పునరుజ్జీవనం ఫలితంగా వచ్చిన పరివర్తన మతం నుంచి లౌకిక వాదానికి పరివర్తన. నూతన బౌద్ధిక, సంస్కృతిక వాతావరణం, పునరుజ్జీవన ఫలితంగా సృష్టి అయింది. చర్చి క్రమానుగత శ్రేణిని ప్రభావితం చేసింది. ముఖ్యంగా శ్రేణులవాళ్లని. ఉదాహరణకు పదవ లియో 1513 నుంచి 1521 దాకా పోప్ గా ఉన్నాడు. పోప్ అయ్యేక," దేవుడిచ్చిన యీ పాపసీ (Papacy)ని అనుభవిద్దాం" అన్నాడు..

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1**

1. యూరప్‌లో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి గల కారణాలు చర్చించండి. హేతువులు చెప్పండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

2) యీ క్రింది వాటిలో ఒప్పు యేదో, తప్పు యేదో చెప్పండి.

అ) యూరప్‌లో పునరుజ్జీవన కాలంలో పౌరుల మీద కఠినమైన నిబంధనలు వుండేవి. (      )

ఆ) ఫ్యూడల్ సమాజం వర్గరహిత సమాజం (      )

ఇ) పునరుజ్జీవనం అందించిన గొప్ప అంశం మానవతా వాదం (      )

ఈ) పునరుజ్జీవనం లౌకిక భావాలకు దోహదపడింది ( )

3) మానవతావాదం అంటే యేమిటో అయిదు పంక్తుల్లో రాయండి

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 7.4 పునరుజ్జీవన సాహిత్యం

పునరుజ్జీవన మానవతా వాద భావాలు, సాహిత్యం, చిత్రలేఖనంలో ,శిల్పంలో, వాస్తు శిల్పంలో ప్రతిబింబించాయి. పునరుజ్జీవన కాలంలో గొప్ప గొప్ప రచయితలు, కవులు, నాటకకర్తలు ఉన్నారు. వారిలో ఇటలీకి చెందిన పెట్రార్క్ (Petrarch), బొక్కాచియోలు (Boccacio), ఫ్రాన్సుకుచెందిన రాబెలె, (Rabelais), హాలండ్‌లో ఇరాస్మస్, జర్మనీలో వాన్ హుటెన్, స్పెయిన్లో సెర్వాంటెజ్, ఇంగ్లాండ్‌లో షేక్స్పియర్‌లు పేరెన్నిక గలవారు. వాళ్ల రచనలకు మతంతో గాని ధార్మికతతోగాని సంబంధంలేదు. సన్యాసి తత్వంతో పనిలేదు. అవి యెక్కువగా పురోహిత వ్యతిరేకమే (anti-clergical) పునరుజ్జీవ కాలం ఆ తరువాత జరిగిన సాహిత్య సృష్టి ప్రధానాంశం ఏమనగా ప్రాంతీయ భాషల ఉపయోగం పెరగడం. భాష ప్రజలు అప్రాంతంలో దేశంలో మాట్లాడమనేదే. పధ్నాల్గవ శతాబ్దంలోనే యూరప్ లోని భిన్న ప్రాంతాల్లో ప్రజలు మాట్లాడుకునే భాషలైన ఇటాలియన్, స్పానిష్, ఫ్రెంచి, జర్మన్, ఇంగ్లీషు వగైరా భాషల్లో రచనలు సాగలేదు. శతాబ్దాల తరబడి పండితవర్గాలకు లాటిన్ భాషే వాడుకలో వుండేది. దాన్నే అధ్యయనం చేసేవాళ్లు, కొద్దిమందే చదువుకునేవాళ్లు ఆభాషను అర్థంచేసుకునేవారు. పునరుజ్జీవనం వల్ల ఆధునిక యూరోపియన్ భాషలే సాహిత్యభాషలయ్యాయి, ఆ భాషల అభివృద్ధి జరిగింది. కొద్దికాలంలోనే యీ భాషలు లాటిన్‌ని తొలగించి ఆస్థానంలోకి వచ్చేయి. కవిత్వం . నాటకం ,కల్పనాసాహిత్యం యీ భాషల్లోనే వెలువడ్డాయి. అయితే లాటిన్ యింకా కొంతకాలంపాటు తత్వశాస్త్ర భాషగా ,శాస్త్రభాషగా కొనసాగింది.



పటం18 తొలినాటి అచ్చుయంత్రం

పదిహేనవ శతాబ్దం ఉత్తరార్థం దాకా యూరప్ లో లభ్యమయ్యే పుస్తకాలు చాలాతక్కువ. మొట్టమొదట అచ్చుపుస్తకం గుటెన్‌బర్గ్ ముద్రించిన బైబిల్. అది 1456లో వెలువడింది. అచ్చు యంత్రం వచ్చేదాకా పుస్తకాలని చేత్తోరాసేవారు (రాతప్రతులు) వాటిని చేత్తో రాసేవారు. యెత్తి రాసి నకళ్లు తయారుచేసేవాళ్లు. అవే గ్రంథాలయాల్లో దొరికేవి. ఆ రకంగా చదువు వచ్చిన వాళ్లకి కూడా పుస్తకాలు అందుబాటులో వుండేవి కావు. అయితే చాలమందికి చదవడము రాదు, రాయడమూరాదు. పదిహేనవ శతాబ్దం తొలిభాగంలో యూరప్‌లో 100,000 రాతప్రతులే వుండేవి. అచ్చు యంత్రం వచ్చేక యాభై యేళ్లల్లో 90 లక్షల పుస్తకాలు వచ్చేయి. ఇది గొప్ప పరిణామం. అయితే దాని ప్రభావం పడడానికి చాలకాలం పట్టింది. అచ్చు పుస్తకాలు చాలా ఖరీదు. అంచేత వున్నవాళ్లే వాటిని కొనుక్కోగలిగేవాళ్లు. అక్షరజ్ఞానం వున్నవాళ్లు కొద్దిమందే అయినా అచ్చువల్ల భవిష్యత్‌లో చాల ద్వారాలు తెరుచుకున్నాయి. సమాజంమీద దాని ప్రభావం గాఢంగా పడింది.

ఆధునిక యూరప్ భాషల్లో పునరుజ్జీవన సాహిత్యం శైలిలో, యితివృత్తంతో మార్పుల వల్ల ప్రముఖం అయింది. మొదట్లో లాటిన్ సాహిత్యశైలిని అనుకరించే మొగ్గువుండేది. దాని ప్రభావం కవిత్వంలో కనిపించింది. అస్థానకవుల్ని అనుసరించడం పోయింది. కొత్తశైలి, ఛందస్సువచ్చేయి . అవి మరింతగా లౌకికం అయ్యేయి. నాటకంలో చాలా మార్పులు వచ్చేయి. వ్యంగ్యరచనలు ఎక్కువగావచ్చేయి. వచన రచన విశిష్టత సంతరించుకొంది. అంతకు ముందటివచనం పండితులకే పరిమితం అయ్యేది, కథల్ని పద్యాల్లో తెల్పేవాళ్లు. పద్యకథ వచ్చింది, అతిముఖ్యమైనదిగా గుర్తింపువచ్చింది. కొత్తరకం వచన కత ఆవిర్భవించింది, చాలముఖ్యమైన సాహిత్యరూపం అది (Boccaccio) బొక్కాసియో రాసిన 'డికామెరాన్' ఇటాలియన్‌లో కథా సంకలనం. అది కథ నిర్దేశక రచన. యూరప్‌లోని మొత్తం పునరుజ్జీవన వచనాన్ని అతిప్రభావితం చేసింది.

## 7.5 కళలు, వాస్తు శిల్పం

పునరుజ్జీవనం సాధించిన ఘనవిజయాలలో కొన్ని చిత్రలేఖనం, శిల్ప, వాస్తుశిల్పరంగాల్లో వున్నాయి. పునరుజ్జీవన మానవతావాదం యీ కళారూపాల్లో దివ్యంగా వెల్లడైంది. పునరుజ్జీవన కళాకారులు బైబిల్ యితివృత్తాల్నే గ్రహించేరు. అయితే వాటికి వాళ్లు యిచ్చిన వ్యాఖ్యలకి సంప్రదాయ మతపరవైఖరికీ సంబంధమేలేదు. కళ స్వతంత్ర కార్య కలాపం. ఆ రకంగా అది మధ్యయుగాలలో లేని హోదా సంపాదించుకుంది. మధ్యయుగాలనాటి కళలక్ష్యం నైతిక విలువల్ని వెల్లడించడం, మతబోధనల్ని ప్రచారం చేయ్యడం. అక్కడ చిత్రించిన పురుషులు రక్తమాంస పుష్టిగల మనుషులుకారు. కళాకారులు చాలమట్టుకు అజ్ఞాతంగానే వుండేవాళ్లు. వాళ్ల సాంఘిక హోదా తక్కువగా వుండేది. వాళ్లు వృత్తి పనివాళ్లల్లా బృందాలుగా పనిచేసేవాళ్లు. తమకంటూ ఒక వ్యక్తిత్వం లేదు. పునరుజ్జీవన కాలంలో కళాకారులు ఉద్భవించారు. ప్రతివాళ్లకీ వాళ్ల అద్వితీయ వ్యక్తిత్వం వుంది. సంఘంలో గొప్ప గౌరవంవుంది. సంపన్న వర్తకులు, యువరాజులు, చర్చివాళ్లని పోషించడం జరిగేది. కళ మతపర, క్రతుపర అర్థాల నుంచి విముక్తి అయింది. సహజ సౌందర్యవిలువల కోసం కొత్తకళాసృష్టుల్ని ఆహ్వానించారు. విడి కళాకారుల విజయాలుగా వాటిని పరిగణించారు.



పటం 19(ఎ) మోనాలీసా లియోనార్డో డావిన్చి



పటం 19(బి) రాఫెల్ మడోన్నా

BRAOU



పటం 19(సి) మైఖేలేంజెలో సిస్టిన్ చాపెల్ మీద గీసిన కుడ్య చిత్రాలు.

సకల కళారూపాలలోకీ పునరుజ్జీవన యుగం సాధించిన మహత్తర విజయం చిత్రలేఖనంలో వుంది. కలాజీవితానికి అనుకరణ అని పునరుజ్జీవన యుగ కళాకారులు గుర్తించారు. యిందుగ్గాను మనిషి స్వభావాన్ని, కొండల్ని, వృక్ష సంతతిని, జంతువుల్ని మనిషి. శారీరక నిర్మాణాన్ని నిశితంగా పరిశీలించాలి. కళాకారులు దృష్టి సంబంధవిషయాల్ని రేఖాగణితాన్ని (Geometry) అధ్యయనం చేశారు. జ్ఞానాన్ని దృక్కోణాలని అభివృద్ధిచేయ్యడానికి వినియోగించారు. యిందులో వాయు సంబంధ దృక్కోణాలు వున్నాయి,. వాటిని చిత్రలేఖనంలో వాడుకున్నారు. మనుషుల హావభావాల్ని విశేషాల పుట్టుపుర్వోత్తరాలు తెలుసుకునేందుకు మానవ శరీరనిర్మాణాల్ని అధ్యయనం చేశారు. లియోనార్డో డావిన్సి (Leonardo davinci) మానవ శరీరనిర్మాణాన్ని అధ్యయనం చేయ్యడమే కాదు, కదలికను చూపించడానికి ఓకదలిక సందర్భంలో శరీరంలోని భిన్న భాగాలు యెలా రూపుతీసుకునేదీ కూడా అధ్యయనం చేశాడు. లియోనార్డ్ చిత్రలేఖనాన్ని శాస్త్రంగా పరిగణించాడు.

పునరుజ్జీవన కళ ప్రాముఖ్యం గుర్తించడానికీ మధ్యయుగాల కళనుంచి యెలా మళ్లిందీ తెలుకోవాలంటే యీరెండు దశల చిత్రలేఖనాలనీ కళాచరిత్ర సచిత్రసంపుటాల్లో చూడాలి. అదశలోనివే విడికళా కారుని గురించిన ప్రస్తావనగాని కళాఖండం గురించిన ప్రస్తావన గాని సవివరంగా వుండవు. పునరుజ్జీవన దశలోని యీ క్రింది చిత్రలేఖనాలని కొన్నింటిని చూసి పాఠకులు తెలుసుకోప్రయత్నించవచ్చు. బాట్టిసెల్లి "అలెగరీ ఆఫ్‌స్ప్రింగ్" "బర్త్ ఆఫ్ వీనస్" లియోనార్డో డావిన్సి "వర్జిన్ ఆఫ్ ది రాక్స్" "లాస్ట్ సప్పర్" "మోనాలిసా" రాఫెల్ "స్కూల్ఆఫ్ ఏథెన్స్" "సిస్టైన్, మడోన్నా" మైఖేల్ ఎంజెలోకుడ్య చిత్రపరంపరలు- యివి రోమ్ నగరంలోని సిస్టిన్‌చాల్ మీద వున్నాయి. - చూడవచ్చు.

పునరుజ్జీవన కాలం నాటి శిల్పకళ కూడా చిత్రలేఖనం దారిలోనే నడిచింది. మధ్యయుగంనాటి శిల్పకళలో మునిపుంగవుల రూపాలని వాడుకోవడం వుంది. వాస్తు శిల్పంలో భాగంగా ఇతివృత్తాన్ని చిత్రించడం వుంది. యిప్పటికి వచ్చిన ప్రముఖ పరిణామాల్లో ఒకటి ఏమిటంటే, స్వేచ్ఛాయుతంగా కళ రూపొందడం. వాస్తుశిల్పం దాని కదే ఒక కళగా వికసించింది. అది ఒక మతపరమాధ్యమంగా వుండడం పోయింది. చిత్రలేఖనంలో మాదిరిగానే శరీర శాస్త్రవిజ్ఞానాల అభివృద్ధి ,నూతన సౌందర్యప్రమాణాలు శిల్ప అభివృద్ధిని ప్రభావితం చేశాయి.



20 మైఖేల్ ఏంజెలో చిత్రించిన సెంటార్ యుద్ధం పాలరాతిమీద ఉబ్బెత్తు చిత్రం
శిల్పకళలో మానవతావాదానికి సాటిలేని ప్రతీక.

ఆరకంగా పునరుజ్జీవన కళ గాథిక్ (Goethic) వాస్తు శిల్పక్షీణదశని సూచించింది. గాథిక్ శిల్పకళ గుడివాస్తు శిల్పాన్నీ, చర్చికట్టడాలనీ పన్నెండు పదమూడు శతాబ్దాలనుంచీ ఏలింది. ఈవాస్తు శిల్పంలోఉన్న మౌలిక అంశం పక్కవంపులు, సూటిగా తేలిన కమానులు. గోడదన్ను వుండడం. గాథిక్ కట్టడాల్లో యెత్తైన శిఖరాలు వుండేవి.వాటికి రంగుఅద్దాల కిటికీలు. మలిచిన ముఖపార్శ్వాలు వుండేవి. పౌరాణిక విశేషాలు అలంకరించి వుండే గాథిక్‌కళ వైరాగ్యమని, పారలౌకికమనీ పునరుజ్జీవ యగం శిల్పకళాకారులు భావించేరు. 'గాథిక్' అనే పదాన్ని అనాగరిక అనే అర్థంలో వాడేరు. నూతన తరహావాస్తు శిల్పరీతులు అభివృద్ధిచెందాయి. మొదలు ఇటలిలో తర్వాత యూరప్ యితరప్రాంతాల్లో అభివృద్ధిచెందాయి. ప్రాచీన రోమ్ వాస్తుశిల్పాన్ని అధ్యయనంచేసి ఆ పునాదిమీద అధారపడ్డాయి. అవి నూతన తరహా శిల్పానికి మేలైన మచ్చుతునక రోమ్‌లో వున్న సేయింట్ పీటర్స్ చర్చి కొత్తతరహా భవనాల్లో చాలామటుకు చర్చిలే. అవి శుద్ధ లౌకిక ఆదర్శాలనే వెల్లడిచేశాయి. ఇహ జీవితంలో సంతోషం మానవ విజయాలపట్ల గొప్పతనం వెల్లడిచేశాయి.



21.(అ) కాథెడ్రల్‌డోమ్ ఫ్లొరెన్స్



21(ఆ) ఫ్లొరెన్స్, కాథెడ్రల్ డోమ్ నిర్మాణాన్ని సూచించే చిత్రం

BRAOU

## 7.6 తత్త్వశాస్త్రం

పునరుజ్జీవన పూర్వపు మధ్యయుగాల యూరప్‌లో తాత్త్విక వ్యవస్థ పాండిత్య ప్రాగల్భ్యం హేతువాదాన్ని విశ్వాసాన్నీ సమసింప చేసేదిగావుండేది. ఎందుకంటే మౌలికంగా మతపరవిశ్వాసాలకు కొలువుచెయ్యడానికి అతితర్కం మీద ఆధారపడివుండేది. ప్రయోగ ఆధారిత శాస్త్రంగా లేదు. అనుభవం మీద ఆధారపడిందీకాదు. ఇంద్రియ గ్రాహ్యజ్ఞానం, వస్తువుల బహిర్ రూపాల జ్ఞానాన్ని అందించవచ్చుగాని వస్తువుల యదార్థ గుణాన్ని తెలియనిచ్చేవి కావు అని ఈ తత్త్వదృష్టి చెపుతుంది. యదార్థ గుణం తెలియడానికి హేతువేకావాలి. ఇంద్రియ గ్రాహ్యత సూచనేలేదు. దాని ఉద్దేశ్యం అంతా క్రైస్తవ సిద్ధాంతానికి ఒక వ్యవస్థీకృత వివరణ అందించడం, దాన్ని అంతర్గత వైరుధ్యాలు లేకుండా చెయ్యడం. అందుకు హేతువు ఒక్కటే చాలదు. ఇక రెండవ కాలమానం మతగ్రంథాల అధికారం. ఆ సిద్ధాంతాన్ని ఆమోదించడానికి వాస్తవాలకి తూగడం అవసరంలేదు. మతగ్రంథాల, ప్రామాణికవ్యక్తి దాన్ని ఆమోదయోగ్యం చేస్తేచాలు. అయితే కొంతమంది పండితులు సందేహం ప్రాముఖ్యాన్ని, నిరంతరశోధనప్రాముఖ్యాన్ని సత్యాన్వేషణకు సంబంధించి నొక్కిచెప్పారనుకోండి. విశ్వాసంకంటే హేతువు ముఖ్యం అనీ చెప్పారనుకోండి. కాని వాళ్లు చాలా తక్కువ సంఖ్యలోనే వుండేవాళ్లు. పునరుజ్జీవదశ పండితులు శుష్కపాండిత్యధోరణిని ధిక్కరించారు. యదార్థానికి, దానికీ పొంతన లేదు కాబట్టి అని చాటేరు. ప్రకృతి పుస్తకం దగ్గరకు వెళ్లి మానసికంగా భౌతికంగా దాన్ని అధ్యయనం చేయ్యడం వల్లే జ్ఞానం పెరుగుతుందని అన్నారు. మనం యింతకుముందే ప్రస్తావించుకున్న లియోనార్డో డావిన్సి జ్ఞానానికి ఆధారంగా ప్రామాణ్యాన్ని నెత్తికెత్తుకోవడం తప్పన్నాడు. ఆగమనాత్మక ప్రమాణం వుండాలన్నాడు.

అనుభవాత్మక శాస్త్రం పాండిత్యవాదానికి (Scholasticism) వ్యత్తిగా గాక కల్పనాత్మక పద్ధతికి ప్రతిగా వచ్చింది. అనుభవాత్మక శాస్త్రం అంటే పంచేంద్రియ గ్రాహ్యమైనదే. జ్ఞానానికివున్న ఏకైక ఆధారం అని చెప్పేదిగా నిర్వచించవచ్చు. జ్ఞానంయావత్తు అనుభవం నుంచి వచ్చిందే. దాని ద్వారానే అది లభ్యం అని యిది చెబుతుంది. అనుభవాత్మక శాస్త్రజ్ఞుల్లో ఒక్కడైన ఫ్రాన్సిస్ బేకన్ కల్పనాత్మక పద్ధతికి బదులు ఆగమనాత్మపద్ధతిని ప్రవేశపెట్టేడు. ఈ పద్ధతిలో పరిశీలన మీద, ప్రయోగం మీద, సమాచారసేకరణమీద, సాధారణ సూత్రీకరణాలకు ఆవిష్కారానికి వర్గీకరణమీద జ్ఞానం ఆధారపడుతుంది. దీనికి ముందే ఏర్పాటుచేసుకున్న అభిప్రాయాలు, వ్యక్తిగతరాగద్వేషాలు, పనికిరావు. కొన్ని భావాల్ని ఎంతగా పూర్వంనుంచి నెత్తిమీదపెట్టుకుని మోస్తువున్నవైనా వాటిని శాశ్వత సత్యాలుగా పరిగణించడానికి లేదు. ఇంగ్లండ్‌లో మొట్టమొదటి కార్యసాధక శాస్త్రీయ సంఘం రాయల్‌సొసైటీ. దాన్ని బేకన్ భావాల ఆధారంగానే స్థాపించారు. అనుభవాత్మకశాస్త్రం ఎలాంటి పరిమితులు లేనిదని అనలేం. ఎన్నివున్నా అది ఆధునిక శాస్త్ర విజ్ఞాన పురోగతిలో ఒక ముందడుగు. భౌతిక విశ్వం ప్రకృతి నియమాలకు కట్టుబడి ఉంటుందని వాటిని కనిపెట్టి మానవాళి లాభంకోసం వినియోగించుకోవచ్చని ఈ శాస్త్రం భావన. మానవ వ్యవహారాలనీ యిదేరకంగా అర్థం చేసుకోవచ్చని ఈ రచయితల అభిప్రాయం.

పాండిత్యవాద (చర్చితోపాటు) అధిపత్యాన్ని బౌద్ధిక జీవితంలో అంతంచేసి శాస్త్రవిజ్ఞానం పెరుగుదలకు సాయపడ్డ మరో తాత్త్విక విధానం డెస్కార్టె (Descartes) పేరుతోముడిపడివుంది. ఆలోచనా 'స్పష్టతతో హేతుబద్ధంగా తెలుసుకోగల ప్రతిదాన్ని గురించి తెలుసుకోవచ్చని డెస్కార్టె అన్నాడు. ఆయన నిగమన (Deductive) పద్ధతిని నొక్కి చెప్పాడు. దీనికి ప్రయోగం సహాయకారి అన్నాడు. నిగమనపద్ధతి ప్రమేయాలని తార్కికంగా రూపొందించుకోవడం మీద వుంటుంది. వాటి అంతర్గత హేతుబద్ధ సంబంధాల మీద వుంటుంది. అక్కడినుంచి పరిశీలనమీద, ప్రయోగాలమీద సాగుతుంది. ఆ ఊహల ప్రాణాన్ని నిర్ధారించడానికి వాస్తవాలతో రుజువు చేస్తుంది. ఆగమనపద్ధతిల ఊహల తార్కికతను చేరుకోవడానికి వాస్తవాల పరిశీలన అవసరం. సిద్ధాంతం ఉద్దేశము బాకన్ పద్ధతిలాంటిదే. తన సూత్రీకరణలకు సంబంధించి డెస్కార్ట్స్ ఇలా రాశాడు.

"జీవితానికి ఉపయోగపడే జ్ఞానం సాధించడానికి అవకాశం ఉందని నాకు తెలియవచ్చింది. పాఠశాలల్లో బోధించే కల్పనాత్మక తత్త్వశాస్త్రం బదులు అచరణ శీలమైనది యిపుడు లభిస్తుంది. దీనివల్ల నిప్పు. నీరు, వాయువుల

శక్తి చర్యలు, నక్షత్రాలు, ఆకాశం, గోళాలు యితర గ్రహాలగురించి తెలుసుకుంటాం, వాటివల్లవృత్తిపనివాళ్లకు లాభం ఏమిటో తెలుస్తుంది. మనకి పనికి వచ్చేఉపయోగాలు తెలుసుకుంటాం. ఆ రకంగా ప్రకృతికి యజమానులం, స్వాములం కావచ్చు.

## 7.7 శాస్త్రీయ విప్లవ ఆరంభం

ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి పునరుజ్జీవనం నాందీపలికింది. దీని తొలివిజయాలు ఖగోళశాస్త్రంలో వచ్చాయి. భూమి తన అక్షంమీద పరిభ్రమిస్తోందని, అది సూర్యుని చుట్టూ తిరుగుతోందని కోపర్నికస్ వివరించాడు. ఇదిప్రాచీన ఆలోచనావిధానం నుంచి వచ్చిందే. వెయ్యేళ్లపాటు భూమి ఈ విశ్వానికి కేంద్రంగా వుందని భావించారు. అది పాండిత్యప్రాగల్భ వాద తత్త్వ వేత్తల ఆయువుపట్టు నమ్మకం. అటాంటి దాన్ని తోసిరాజనడమంటే విశ్వంగురించిన మతపరభావనను ఎదిరించడమే. అందుచేత దీన్ని ఖండించాలి, యిది విశ్వాసాలకు విరుద్ధమైన వాదం. 1543 లో కోపర్నికస్ గ్రంథం "ఆన్‌ది రివల్యూషన్ ఆఫ్‌ది సెలెస్టియల్ ఆర్బ్స్" (On the Revolution of the Celestial Orbs) ప్రచురణ జరిగింది. ఆయన ఆ ఏడే చనిపోయాడు. చర్చినుంచి విద్వేషం ముంచుకొస్తుందన్న భయంతో దాన్ని ప్రచురించడానికి జంకాడు. ఈ సిద్ధాంతాన్ని తర్వాత గెలీలియో రుజువు చెయ్యబోతున్నాడు. ఈ లోపున ఈ భూమి ఒక చిన్న భాగంగా విస్తృత విశ్వం వుండడం అనే భావనే విశ్వం మూసుకుపోయివుందన్న అభిప్రాయాన్ని తునాతునకలుచేసింది. ఈ విశ్వాన్ని దేవుడు సృష్టించి కాపాడుతున్నాడని కదా అప్పటిదాకా వున్ననమ్మకం. కోపర్నికస్ పుస్తకం ప్రచురితమైన అర్థశతాబ్ది తర్వాత జియోర్డానో బ్రూనో అనే శాస్త్రవేత్తని 1606 లో మతవిరుద్ధఅభిప్రాయాలకుగాను దహించి వేశారు. ఇలా మత విరుద్ధ భావాలు రావడానికి అనంతవిశ్వం అన్నదే ప్రేరకం.

ఈ విశ్వంగురించిన నూతన భావనకు తిరుగులేని ఋజువు టెలిస్కోప్ కనిపెట్టడం వల్ల వచ్చింది. ఆయుగం నాటి మహత్తర శాస్త్రీయ పరికరం అది. గెలీలియో, కోపర్నికస్ మృతి చెందిన పదకొండేళ్లకు పుట్టేడు.ఆయన తన ప్రయోగాల్లో ఖగోళదృశ్యాన్ని పరిశీలించడానికి ఈ పరికరాన్ని వాడాడు. ఆయన పరిశీలనల వల్ల కోపర్నికస్ సిద్ధాంతం రుజువైంది. వృద్ధాప్యంలో వున్న గెలీలియోని విచారణచేశారు, ఖండించారు. తన అభిప్రాయాలని మార్చుకొమ్మని ఒత్తిడిచేశారు. నామమాత్రం దండన విధించి తన శాస్త్ర పరిశోధనలని తనని చేసుకోనిచ్చారు. కాని అది ఖగోళశాస్త్రంతో ప్రత్యక్షంగా సంబంధం లేనిదై వుండాలి. గెలీలియో విచారణ విజ్ఞాన శాస్త్ర చరిత్రలో ఒక దశముగింపు అని చెప్పాలి. గెలీలియో ఖండనకు జనాదరణలభించలేదు. విశ్వంగురించిన పాత భావనలని రుద్దే ప్రయత్నాలని గుట్టుచప్పుడు కాకుండా వదులుకున్నారు.

మానవ శరీరాన్ని గురించి రక్త ప్రసరణ గురించి గణనీయమైన ఆవిష్కరణలుజరిగాయి. వీటిలో అనేక మూఢనమ్మకాలకి పునాదులు కదిలాయి. మానవ శరీరనిర్మాణం గురించి పునర్వికాస కళాకారులు చేసిన కృషి గురించి ముందే ప్రస్తావించారు. 1543లో కోపర్నికస్ గ్రంథం ప్రచురితమైంది. అఏడే వెసాలియస్ అనే బెల్జియమ్ శాస్త్రజ్ఞుడు పుంఖాను పుంఖాలుగా బొమ్మలతోవున్న " డి హ్యూమాని కార్పోరిస్ ఫాబ్రికా" (De Humani Corporis Fabrica) అన్న గ్రంథాన్ని ప్రచురించాడు. మానవ శరీరాన్ని అంగవిచ్ఛేదం చేయడంద్వారా ఆయన తన అధ్యయనం కొనసాగించాడు. ఆ గ్రంథం మానవశరీర నిర్మాణం గురించి సంపూర్ణంగా వివరించింది. చర్చి త్రయం (Trinity) పట్ల ఉన్న నమ్మకాన్ని ఎదిరించినందుకు ఆయనకు మరణదండన విధించారు. రక్తప్రసరణ నిరంతరత గురించి సకలభాగాలకీ ప్రసారం కావడం గురించీ వివరించిన వాడు హార్వే అనే ఆంగ్ల శాస్త్రవేత్త 1610 లో ఆయన "మూవ్‌మెంట్ ఆఫ్ హార్ట్" గురించిన సిద్ధాంత వ్యాసం ప్రచురించాడు. ఆ యుగంలో మెరుపుల్లాంటి శాస్త్రవేత్తలు పుట్టారు. గొప్ప ఆవిష్కరణలూ, కొత్తవాటిని కనిపెట్టడం జరిగాయి.

BRAOU









22(అ) స్కూల్ఆఫ్ ఏథెన్స్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్తల బృందం

22(ఆ) స్కూల్ ఆఫ్ ఏథెన్స్ కు చెందిన ఖగోళ శాస్త్రజ్ఞుల బృందం

22(ఇ) ఓ, నౌకా శాస్త్ర గ్రంథం. కోపర్నికస్ అభిప్రాయాల్ని చర్చివారి సెన్సార్‌షిప్‌వల్ల నల్లరంగు పూయడం కనిపిస్తుంది.

B R A O U





23(అ) ఎముకలు, నరాల అధ్యయనం లియోనార్డో డావిన్సి బొమ్మ

23(ఆ)మానవ శరీరశక్తి అధ్యయనం (క్రీ.శ. 1490-1500)

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1 పునరుజ్జీవన యుగంలో కళ, వాస్తు శిల్పాల మీద మానవతావాద ప్రభావం గురించి 100 మాటల్లోరాయండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. ఈక్రింది వాటిలో ఏదిఒప్పు (✓) ఏదితప్పు (x) గుర్తులు వుంచండి

అ) పునరుజ్జీవన కాలంలో స్థానిక భాషల వాడకం పెరిగింది . ( )

ఆ) పునరుజ్జీవన కాలంలో కుల మతపరభావాల ప్రకటనకు ఒక విధానం మాత్రమే ( )

ఇ) ఆధునిక విజ్ఞాన శాస్త్రపురోగతికి అనుభవవాదం దారిచూపించింది. ( )

ఈ) గెలీలియో ఆవిష్కరణలకు గాను చర్చి ఆయన్ని గౌరవించింది ( )

3. పునరుజ్జీవన కాలంలో ఆధునిక విజ్ఞానశాస్త్రం రంగం సాధించిన పురోగతిగురించి క్లుప్తంగా వివరించండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 7.8 రాజకీయ సిద్ధాంతం

మధ్యయుగాల తొలినాళ్లల్లో రాజ్యంగురించి చర్చి వత్తాసు పలికిన ఒక దృక్పథం వుండేది. అది రాజ్యాన్ని దేవుడు స్థాపించాడని, అందుచేత ప్రజలు పాలకునికి అణిగిమణిగివుండాలి. అతను నిరంకుశుడైనా సరే. తర్వాత కాలంలో నిరంకుశుణ్ణి చంపే అధికారం గురించి తత్వవేత్తల్లో చర్చలు సాగాయి. 14 వ శతాబ్దంలోనూ ఆతర్వాత అనేక తిరుగుబాట్లు చెలరేగాయి. దానితో యూరప్‌లో ఒక విప్లవభావం పుట్టుకొచ్చింది. చాలామంది తిరుగుబాటు నాయకుల్ని మత ఆవేశంతో చంపేశారు. వాళ్ల కార్యకలాపాలవల్ల, భావాలవల్ల ఓ నూతన శ్రేయోదాయకత గురించిన తపన పెరిగింది. నిరంకుశపాలనకు, సామాజిక, ఆర్థిక పీడనకు వ్యతిరేకంగా, ప్రజలహక్కులు అనే సమస్య దీర్ఘకాలం చర్చనీయాంశంగానే వుంది. క్రైస్తవులు తమపాలకుల ఆజ్ఞలు శిరసావహించాలనీ, ఎందుకంటే ఆ పాలకులు భూమిమీద దేవుని ప్రతినిధులనే అభిప్రాయం వుండేది. యావత్ పశ్చిమ యూరప్, ఏకఛత్రాధిపత్యంగా వుండేపాలకుల కింద, లేదా అధినేతకింద వుండాలని వాళ్లకింద యితర రాజులు,రాకుమారులు వుంటూనే యిలా జరగాలనీ మధ్యయుగాల నాటి తత్త్వవేత్తలు భావించారు. ఈ అధినేత పోప్‌కావాచ్చు లేదా పవిత్రరోమ్ సామ్రాజ్యం కావచ్చు.

ప్రతిపాలకుని అధికారం పరిమితమని మధ్యయుగాల రాజకీయసిద్ధాంతవేత్తల నమ్మకం. పాలకుడు తన యిష్టారాజ్యంగా చట్టాలు చెయ్యలేడు. అతను వూరికే చట్టాల్ని అమలు జరిపిస్తాడు. ప్రజాస్వామ్యం అంటే ఏమిటో ప్రజల సర్వంసహాధికారం అంటే ఏమిటో వూహకే అందని స్థితి అది. నియంతృత్వం పెరగడంతో "నైతిక" లేదా "మతపర" భావనలనుంచి విడిపోయిన సిద్ధాంతాలు, రాజ్యంగురించి పెరగనారంభించాయి. ఈయుగంనాటి అతి ప్రముఖ రాజకీయ సిద్ధాంతవేత్త మాఖియవెల్లీ. (Machiavelli) రాజకీయ సిద్ధాంతానికి వాస్తవమైన మౌలికమైన సాహసోపేతమైన వివరణని యిచ్చాడు. అప్పట్లో వున్న అంచనాభరిత దృష్టియేమి లేనిది అది. "మాఖియవెల్లియనిజం" (Machiavellianism) అనే పదబంధం యేర్పడింది. "రాజకీయాలు మాములు విషయాలే. ఎంత కర్కశమైన పద్ధతులనైనాసరే నిరాక్షేపణీయంగా రాజకీయాధికారసాధనలో వాడుకోవచ్చు" నన్నదే ఈ దృష్టి అన్న అర్థం ఈ పదబంధానికి వచ్చింది. ఆనాటి రాజకీయ వాస్తవాలపట్ల "క్రూరహృదయ పతిచర్య" (hard-headed reaction)ని మాఖియవెల్లీ అభిప్రాయాలు ప్రతిబింబించాయి. ఆయన "ది ప్రిన్స్" అన్న గ్రంథం రాశేడు. దాని అంకిత భాగంలో,

BRAOU

ప్రకృతి దర్శనకళకు సంబంధించి చిత్రకారుడు చేస్తూవున్న దాన్నే తాను రాజకీయాలకు చేస్తున్నట్టు రాశాడు. అంటే దృశ్యాన్ని అనుకూలమైన తావునుంచి చూడటం ,ఆరకంగా తను తీసుకున్న విషయ స్వభావాన్ని సరిగా చిత్రించడం. రాజ్యం దానికి అదే లక్ష్యం అన్నాడు మాఖియవెల్లీ. రాజ్యాన్ని ఘనతరంచేసి బలోపేతం చెయ్యడానికి పరమఅధికారం వుండాలన్నాడు. రాజు అధికారానికి ఏరకమైన ఖినహాయింపులు వుండరాదన్నాడు. రాజ్య అధికారాన్ని, రక్షణనీ నిర్వహించడమే పాలకుని పరమవిధి అన్నాడు. ఈ విధి నిర్వహణ కోసం అందుబాటులో వున్న అవకాశాలన్నిట్నీ ఉపయోగించుకోవడం అతని కర్తవ్యం అన్నాడు.

### నిరంకుశ రాచరికం పెరుగుతూవున్న దశ

నిరంకుశ రాజకీయ అధికారం పెరిగేదశ అది. దానివల్ల యిబ్బందులు పడ్డవాళ్లు దాన్ని వ్యతిరేకించారు. ఫ్యూడల్ ప్రభువులకు వ్యతిరేకంగా రాజుని సమర్థించే మధ్యతరగతి వర్గం కూడా రాజు అధికారాన్ని ఎదిరించింది. పార్లమెంటరీ వ్యవస్థలన్నింటిలో పై వర్గాలకే ప్రాతినిధ్యం వుండేది. వారు ఏవో ప్రత్యేక హక్కుల్ని పొందేవాళ్లు, క్రీ.శ. పద్నాల్గవ శతాబ్దం తొలి భాగంలో పాడువాకి(Padua) చెందిన మార్సిలియం అనే రచయిత ప్రజాసార్వభౌమాధికారం అన్న సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. సార్వభౌమత్వం అన్నది దేవునినుంచి ప్రజలకు విస్తరిస్తుందని, వాళ్లనుంచి వాళ్ల ప్రభుత్వానికని అందుచేత ప్రభుత్వం ప్రజలకు బాధ్యతగా వుండాలని వాదించాడు. ప్రజలంటే అర్థం పై వర్గాల వాళ్లని. ఒకవేళ పాలకుని అధికారం మీద ఏమైన పరిమితులు విధిస్తే అది పై వర్గాలేనని అన్నాడు. "ప్రజాసార్వభౌమత్వం" అన్న పధాన్ని ప్రజాస్వామ్యాన్నీ, గణతంత్రస్వామ్యాన్నీ (రిపబ్లిక్‌నిజమ్) సూచించేందుకు అనువుగా వాడేరు. ఇటిలి, జర్మనీ, హాలండ్, స్విట్జర్‌లాండ్‌లలోని నగర-రాజ్యాలు చాలా వుండేవి. అయితే ఏ ఒక్క దాంట్లోనూ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన ప్రభుత్వాలు లేవు. ఒక్క బోహేమియా (ఛెకోస్లావేకియా)లో మాత్రం జాన్‌హస్ అనుయాయులు రిపబ్లిక్‌ని స్థాపించారు. అదీ కొద్దికాలం మేరకే. ప్రజాసార్వభౌమత్వం అన్న సిద్ధాంతం, దాని ఆచరణ చరిత్రలో తర్వాతి కాలంలో వచ్చినదని చెప్పాలి.

## 7.9 మత సంస్కరణోద్యమం

పునరుజ్జీవన మలిదశలో సంభవించిన మత సంస్కరణోద్యమం అనేది ఐరోపా చరిత్రలో రెండు ప్రధాన పరిణామాలను సూచిస్తుంది. మొదటిది ప్రొటస్టెంట్ విప్లవం. దీనివల్ల క్రైస్తవమతం చీలిపోయింది. రెండవది అనేకదేశాలు రోమన్ కాథలిక్ చర్చినుంచి విడిపోవడం. ఆ దేశాలు విడిగా చర్చిలను ఏర్పాటు చేసుకున్నాయి. అవి సామాన్యంగా జాతీయమైనవిగానే వున్నాయి. దీంతో రోమన్ కాథలిక్ చర్చిలోనే సంస్కరణలు ఆరంభమయ్యాయి. దీన్నిసాధారణంగా కాథలిక్ మతసంస్కరణ అనీ, ప్రతి సంస్కరణ అనీ అంటారు. అయితే సంస్కరణోద్యమం కేవలం మత ఉద్యమమేకాదు. రాజకీయ, సామాజిక ఉద్యమాలతో సన్నిహితంగా కలిసి, అందులో భాగంగా వుంది. వీటివల్ల మధ్యయుగాల దశ ముగిసింది. ఆధునిక ప్రపంచం ఆవిర్భవించింది. పునరుజ్జీవన యుగం మాదిరిగానే,యూరప్‌లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిణామాల నేపథ్యంలోనే మతసంస్కరణోద్యమ దశనీ చూడాలి.

మధ్యయుగాల తొలిరోజులలో కాథలిక్‌చర్చి అతి పెద్ద క్రమ శ్రేణి వ్యవస్థగావుండింది. దానికి పోప్ అధిపతి. అతను రోమ్ నగరంలోవుండేవాడు. ఈ మొత్తం శ్రేణిమీద అగ్రభాగంలో పోప్ వుండేవాడు, అధికారాన్ని ప్రత్యక్షంగా చెలాయించేవాడు. పోప్ స్థానాన్ని సాధారణంగా పాపల్‌రాజరికం" అని వ్యవహరించేవాళ్లు. చర్చి అధికారాన్ని ప్రతివాళ్లమీదా చిన్న పెద్దా తేడా లేకుండా చలాయించేందుకు ఓ పద్ధతిగా యత్నాలు జరిగాయి. ప్రతివాళ్లు సాలుకోసారి అయినా పూజారికి పాపనివారణ చేసుకుని, విధించిన దండనని అనుభవించాలి. అది విధాయకం. మాట వినని మొండిఘటాల్ని బహిష్కరించేవాళ్లు. అలా బహిష్కృతమైన వాళ్లు తాత్కాలికంగా లేదా నరకంలో పడ్డట్టే. ఒకవేళ ఆవ్యక్తి చనిపోతే యదావిధిగా కర్మకాండలు జరిపి ఖననం చెయ్యడానికి లేదు. మిగిలిన క్రైస్తవులు అతనితో సంబంధాలు పెట్టుకోకూడదు నిషిద్ధం.

### 7.9.1 చర్చిలో సిద్ధాంత చర్చ

క్రైస్తవ పండితుల్లో సిద్ధాంతసమస్యల గురించి విభేదాలు దాదాపు చర్చి స్థాపితమైన నాటినుంచీ వున్నాయి. ఈవిభేదాలు శతాబ్దాల తరబడి సాగాయి. పదమూడవ శతాబ్దం నాటికి క్రైస్తవ సిద్ధాంతం గురించిన కొన్ని సమస్యల్ని తాత్త్విక చర్చల పరిధినుంచి తప్పించారు. వాటిని విశ్వాసంమేరకే ఆమోదించాలి. కాథలిక్ చర్చిలోని ముఖ్యాంశం సంస్కార సంబంధ సిద్ధాంతం (Sacrament). సంస్కార సంబంధంమంటే మనిషికి అందించే భాగవత్కృప పత్రం అనవచ్చు. సప్తసంస్కార పత్రాలని ఆమోదించేవాళ్లు. బాప్తిజం (Baptism), ఉపదేశం(Confirmation), ప్రాయశ్చిత్తం (Penance), యూఖరిస్టు(Eucharist), లేదా దైవ భోజనం, వివాహం, దీక్ష, చరమదశ సంస్కార లేపనం . భగవత్కృప సంపాదించడానికి ఈ సంస్కార పత్రాలు చాలా ముఖ్యం, తప్పనిసరి. అవిలేకపోతే మోక్షం లేదు. యీ సిద్ధాంతంతో ముడిపడివున్నదే పౌరోహిత సిద్ధాంతం. ఓ బిషప్ దీక్ష యిచ్చిన పురోహితుడు(దీన్నిపోప్ ధ్రువపరచాలి). క్రైస్తవ సెయింట్ పీటర్ (పోప్‌లకు అధికారం సెయింట్ పీటర్ నుంచే వస్తుంది) యిచ్చిన అధికారంలో ఓ భాగానికి వారసుడు. సాదామానవులకు మూడు ముఖ్యమైన సంస్కారపత్రాలుండేవి. బాప్తిజం, ప్రాయశ్చిత్తం, యూఖరిస్టు. ఈ సిద్ధాంతం ప్రకారం పురోహితుడు కొన్ని అద్భుతాలు చేసి పాపులకు పాప పరిణామాల నుంచి విముక్తి చేసేందుకు దేవునితో సహకరించే అధికారం పొందుతాడు. క్రీస్తు, యితర సెయింట్‌లకు చెందిన అవశేషాలను ఆరాధించడం సాగేది. ఆ అవశేషాలు చాలమట్టుకు దొంగవే. పురోహితులకు బ్రహ్మచర్యం వుండాలన్న నియమాన్ని , పోప్ విమోచనస్థల విశ్వాస నియమాన్ని కూడా అమలు జరిపేవారు.

ఆత్మల రక్షణ నిమిత్తం స్థాపించిన చర్చి పదమూడవ శతాబ్దంనాటికి పటిష్టమైన నియంత్రణకీ, దోపిడీకి కీలకంగా మారింది. ప్రొటెస్టెంట్ విప్లవం అనేది కాథలిక్ చర్చిలో చీడగా పెరిగిన దుష్కృత్యాలకి వ్యతిరేకంగా జరిగిన విప్లవం అని వర్ణిస్తారు. చర్చిలో కొంతమంది పురోహితులు ఇంకా ఆ పైఉద్యోగులు లంచగొండిదారిలో ఆస్థానాలని సంపాదించుకునేవాళ్లు. అలా నియమితులైన వాళ్లల్లో చాలమంది శుద్ధఅజ్ఞానులు.వాళ్లు అంగరంగవైభవంగా, అవినీతిగా బతికేవాళ్లు, జూదగృహాలు నడిపేవాళ్లు, వేశ్యలని వుంచుకునేవాళ్లు, ఎవరు ఎక్కువ ముట్టచెపితే వాళ్లకి మత అధికార హోదాలు కట్ట బెట్టేవాళ్లు. అలా డబ్బుతో హోదా కొనుక్కున్నవాళ్లు తమనేరాలకు హెచ్చు ముడుపులు వసూలు చేసేవాళ్లు. కొన్ని చర్చి శాసనాల నిషిద్ధకార్యాలకు అనుమతిచ్చే పత్రాన్ని యిచ్చేవారు. వివాహానికి సంబంధించీ ప్రాయశ్చిత్తాలకు సంబంధించీ యివిపుండేవి. వాటిని అమ్మేవాళ్లు. పోప్‌లు, పురోహితవర్గం, పైఅధికార్లు రాజకుమారుల్లా బ్రతికేవాళ్లు. సాపేక్షంగా మరో దుష్కృత్యం పాపపరిహార పత్రాల్ని(Indulgences) అమ్మడం. వాటిలో పురోహితులు ప్రసాదించే క్షమవుంటుంది. యిహలోకంలో దండనల రాయితీ, పాపాలకు విమోచన ప్రసాదించే క్షమ వుంటాయి. పాపపరిహార పత్రాల అమ్మకం స్వర్గానికి ప్రయాణపత్రాలని భావించేస్థితి వచ్చింది, ప్రొటెస్టంట్ విప్లవంరావడానికి తక్షణ కారణాల్లో యిదొకటి.

BRAOU



24 (అ) పాపపరిహారపత్రాల అమ్మకం



24(అ) పాపపరిహారపత్రాల అమ్మకం

చర్చివిశ్వాసాలకు విరుద్ధంగా వున్న యే అభిప్రాయమైనా, సిద్ధాంతమైన మతవిరుద్ధమైనదని భావించి దండించె వాళ్లు. మతవిరుద్ధ అభిప్రాయాలను అణగదొక్కడానికి చర్చి భారీ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. మతవిరుద్ధ అభిప్రాయాన్ని కనిపెట్టడానికీ, దండించడానికీ మతవిచారణ సంఘాన్ని (Inquisition) యేర్పాటు చేశారు, చర్చివిశ్వాసాలకు వ్యతిరేకంగా వున్న దాన్నీ, పక్కదారి పట్టించేదాన్నీ , చర్చికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శించే వారిని అణిచివేసేవాళ్లు. మత విశ్వాస వ్యతిరేకుల్ని కొయ్యగుంజలమీద కాల్చివేసేవాళ్లు. పదమూడవ శతాబ్దం ఆదిలో ఫ్రాన్సిస్‌కన్, డోమినికన్ అనే రెండు సన్యాసిని పీఠాలు స్థాపించారు. ఈ పీఠాల సంచార సన్యాసులు త్వరలోనే పతనమై గూఢచారి పనులకీ, మోసపూరిత బెదిరింపులకీ దిగజార్చబడ్డారు. విచారణ మఠాధిపతి నల్లని దుస్తులు, నెత్తిమీద నల్లముసుగు వేసుకుని కొంత సిబ్బందితో ఊళ్ళు, బస్తీలు తిరుగుతాడు. మత భ్రష్టులుకాని, మతభ్రష్టులనితాము అనుమానిస్తున్నవాళ్ళుగాని ఎవరన్నా వున్నారేమో చెప్పమని అక్కడివాళ్లని పిలిపించి అడిగేవారు. ఉన్నావాటిని లేని వాటిని కల్పించి కొంతమంది పాతకక్షలని తీర్చుకొనేవారు.

పద్నాల్గవ శతాబ్దం నుంచీ కొన్ని చర్చి సిద్ధాంతాలపట్ల వ్యతిరేకతవచ్చింది. దాని దుష్కృత్యాల పట్ల నిరసన వచ్చింది. ఒకవ్యవస్థగా కాథలిక్ చర్చిమీద ఆధారపడరాదనీ, అందుకు మారుగా మతగ్రంథాల్నే నమ్ముకోవాలనీ ఓవాదన వచ్చింది. జాన్‌వైక్లిఫ్ అనే ఇంగ్లీషాయన పవిత్రగ్రంథాలే పరమప్రాముఖ్యం అని వాదించాడు. అయితే కాథలిక్ చర్చి భాష లాటిన్ .అది మాములు వారికి అర్థంకాదు. లాటిన్, హీబ్రూ, గ్రీకు మూడు భాషలు పవిత్రభాషలని భావించేవాళ్లు. పవిత్ర గ్రంథాలని యితర భాషల్లోకి అనువదించడం వల్ల వాటి విశ్వాస భాండాగారాన్నీ, పవిత్రతనీ ధ్వంసం చెయ్యడమేనని భావించేవాళ్లు, అసలైన క్రైస్తవ విశ్వాసం, సచ్ఛీలతే కొలమానంగావున్న విశ్వాసం, నాశనం అయిపోతుంది అందుచేత అసలు పవిత్రగ్రంథాల్లో ఏం వున్నది జనసామాన్యానికి తెలియాలి, అప్పుడే విముక్తి. అలాతెలియాలంటే వాటిని ప్రజలభాషల్లోకి అనువాదం చెయ్యాలి. వైక్లిఫ్ (Wycliffe) తొలిబైబిల్ అనువాదానికి ప్రేరణ కలిగించాడు. పోప్‌ని రాక్షస సైన్యాధ్యక్షుడని తిట్టిపోశాడు. పాపపరిహార వర్గాన్ని తిట్టిపోశాడు. అనుజ్ఞాపత్రాల అమ్మకాన్ని ఖండించాడు. దేవునివిందు (Eucharist) లాంటి కొన్ని సిద్ధాంతాలని తిరస్కరించాడు. పేదప్రచారకులని పేరుపడిన కొంతమందిని చేరదీసి, సామాన్యజనంలో మతగ్రంథాల బోధనలని ప్రచారం చేయించాడు. 1384 లో ఆయన చనిపోయేడు. తర్వాత కొంతమంది అతని అనుయాయులు మరింత ముందుకెళ్లి ఇంకా చాలా సిద్ధాంతాలనీ, ఆచారాలనీ ఖండించారు.

## 7.9.2 ప్రొటెస్టెంట్ విప్లవం

1517లో మార్టిన్ లూథర్ జర్మనీలోని విట్టెంబర్గ్ చర్చి తలుపుమీద పాపపరిహార పత్రాల అమ్మకాలని దుయ్యబడుతూ తొంభై అయిదు ప్రకటనల్ని అతికించాడు. ఇతడు సెయింట్ ఆగస్టిన్ పీఠం సన్యాసి. అప్పుడే ప్రొటెస్టెంట్ విప్లవం ఆరంభమైందని చెప్పవచ్చు. ఎవరైనా గానీ వచ్చి తనతో ఆ ప్రకటనల గురించి తర్కించవచ్చుని అన్నాడు. ఆ ప్రకటన ప్రతుల్ని అనేక నగరాలలోవున్న తన మిత్రులకు పంపించాడు. వాటిలో కొన్ని :

"పాపపరిహార పత్రాలని ప్రచారం చేసేవాళ్లు పొరపడుతున్నారు. పోప్ అనుమతియిస్తే సకల దండనలనుంచీ మనిషి విముక్తుడై బంధం నుండి తప్పించుకుంటాడా.

"సొమ్ము తమ ఖజానాలోకి చేరగానే మనిషి పాపవిమోచనచెంది, ఆత్మ నిరాటంకంగా యెగురుతుందని అంటారు.

"సొమ్ము తమ ఖజానాలో గణగణమనగానే దురాశ, లాభం పెరుగుతాయి, కాని చర్చి సమ్మతి దేవుని ఆజ్ఞ మీదనే వుంటుంది.

"క్రైస్తవులకు బోధించాల్సింది ఏమనగా అవసరమైతే సెయింట్ పీటర్ చర్చిలోని న్యాయస్థానాన్ని (Basilca) అమ్మికాని లేదా సొంత డబ్బైనా సరే మతప్రచారకుల ద్వారా పాపపరిహార పత్రాలను అమ్మడం ద్వారా సొమ్ము చెల్లించిన బాధితులందరికి తిరిగి చెల్లించడం పోప్ విధి, అదే అతని కోరికై ఉండాలి.

ఆ తర్వాత రెండేళ్ల పాటు లూథర్ ధారాళంగా కరపత్రాలు రాస్తూనే వున్నాడు. తన సిద్ధాంతాలు ప్రచారంచేస్తూనే వున్నాడు, యిక తన అభిప్రాయాలు, కాథలిక్ చర్చి అభిప్రాయాలకు పొంతన కుదరవన్న నిర్ణయానికి వచ్చాడు. యిక చీలిపోవడం తప్ప మార్గాంతరం లేదనుకున్నాడు, తనఅభిప్రాయాల్ని అరవైరోజుల లోపల మార్చుకొమ్మని పోప్ ఆజ్ఞాపించాడు. అది జరిగింది 1520లో. మార్చుకోకపోతే మతభ్రష్టునిగా ఖండన జరుగుతుంది. లూథర్ పోప్ ప్రకటనను బహిరంగంగా తగలబెట్టేడు. యిన్ని రోజులూ అతన్నీ శాక్జనీప్రభువు (Ruler of Saxony) కాపాడాడు. వాళ్లిద్దరూ స్నేహితులు. జర్మనీలో చాలమంది పాలకులకు చర్చిఅంటే ద్వేషం. అందుచేత లూథర్‌ని బహిష్కరించినా అతనికి యే హాని జరగలేదు. ఆతర్వాతి పాతికేళ్లు అతను స్వతంత్ర జర్మన్ చర్చి నిర్మాణంగురించే ఆలోచించాడు. తన సిద్ధాంతాన్ని విపులీకరిస్తూనేవున్నాడు. కాథలిక్ చర్చిలోని యావత్ క్రమశ్రేణి వ్యవస్థను తిరస్కరించాడు. చర్చి ఆరాధనల్లో జర్మన్ భాషను ప్రవేశపెట్టాడు. మఠాశ్రమాలని రద్దుచేశాడు. పూజార్లు పెళ్లిచేసుకోవచ్చని అన్నాడు. దేవుని ప్రతినిధులుగా పురోహితుల ప్రత్యేక హోదాని రద్దుచేశాడు. బాప్తిజం, దేవుని విందు తప్ప మిగిలిన శాసన పత్రాలన్నిట్నీ రద్దుచేశాడు. తీర్థయాత్రలు. మరణించిన సన్యాసుల గౌరవార్థం వారి అవశేషాలను పూజించడంలాంటి పనులకంటే విశ్వాసం వుండాలన్నాడు. దైవసంకల్ప విధికి అన్నిటికీ మించిన స్థానం యిచ్చాడు. పవిత్రగ్రంథాలకు తిరుగులేని అధికారాన్ని ఇచ్చాడు. మరోముఖ్యమైన మార్పుకాథలిక్ చర్చి రాజ్యంకంటే అధికం అన్న అభిప్రాయానికి నీళ్లు వదిలేయ్యడం.

కాథలిక్ చర్చితో తెగతెంపులు జరిగాక తిరుగుబాట్లు వచ్చాయి. మొదటిగా యుద్ధవీరులు, ఆ తర్వాత కింది తరగతుల వాళ్లు తిరుగుబాట్లుచేశారు. ఇందులో ముఖ్యంగా రైతులున్నారు. ఈ తిరుగుబాట్ల వల్ల ఓ పక్క లూథర్ శత్రు వర్గం నాశనం అయింది. రెండోవైపున ఒక తీవ్రవాద, సామాజిక, ఆర్థిక సంస్కరణల ఉద్యమంగా లూథర్ ఉద్యమ పరిమితులు తెలియవచ్చాయి. రైతాంగ తిరుగుబాట్ల అణచివేతలో లూథర్ ప్రభువుల్నీ, రాజులను సమర్థించాడు. తిరుగుబాటుదార్లని "పిచ్చికుక్కల్ని" తరిమినట్లు తరిమివేయాలని భోదించాడు. ఆ తిరుగుబాటుదారుల్లో అనబాప్తిస్టులన్న (Anabaptists) శాఖవాళ్లు వున్నారు. ఆ నాడు వాళ్లని మహాతీవ్రవాదులుగా పరిగణించేవాళ్లు. రాజ్యం, చర్చి. సంపూర్తిగా వేర్పాటు కావాలని వాళ్లు అనేవాళ్లు. పురోహితులు అక్కర్లేదన్నారు. సంపదని కూడబెట్టుకోకూడదని ఖండించారు. అధికారహోదాలక్కర్లేదన్నారు. వున్నదాన్ని యితరులతో పంచుకోవడం క్రైస్తవుల ధర్మం అన్నారు. లూథర్, వాళ్లని ఖండిస్తూ ఇలా అన్నాడు :

" ఎవరు ఏ అధికారాన్నీ సహించ నక్కర్లేదనే మతభ్రష్టులున్నారు.......... ఎవరికీ సొంతం అనేది యేదీవుండరాదంటారు. యిల్లువాకిలీ వదిలేసి అన్నిటినీ సమష్టిగా వుండాలంటారు. అలాంటివాళ్లు మతభ్రష్టులేకాక తిరుగుబాటు దార్లుకూడా. అంటే యే అనుమానాలు లేకుండా వాళ్లని దండించాలి".

## 7.9.3 ఆర్థిక, రాజకీయ మార్పులు

చర్చి సిద్ధాంత వివాదాలకు, పతనానికితోడుగా ప్రొటస్టెంట్ విప్లవాన్ని సమాజంలోని ఆర్థిక, రాజకీయ మార్పులు ప్రభావితం చేశాయి. యూరప్‌లోని అనేకదేశాల్లో ప్రజలలో జాతీయ చైతన్యం వస్తూ వున్నదశఅది. తాము ఇతరప్రజలకంటే భిన్నమైన వాళ్లమన్న చైతన్యంఅది. తమని పరాయి వాళ్లు పాలించకూడదు. తమప్రభుత్వం, తమ పాలకులు వుండాలి. బయటి వారి ఆధిపత్యము(చర్చి) ఏదీ వుండకూడదు. మధ్యయుగాలలోమాదిరీ కాకుండా జాతిరాజ్యాలు యీ చైతాన్యానికి అనుగుణంగా ఆవిర్భవిస్తున్నాయి.

వర్తకుల ప్రాముఖ్యాన్ని పెంచేటట్టు సామాజిక, ఆర్థిక పరిణామాలు వచ్చి యీక్రమాన్ని పటుతరం చేశాయి. రోమన్ కాథలిక్ చర్చి సకల విషయాల్లోను రాజుల నియామకం, తొలగింపు దగ్గర్నుంచి అన్నింటిలోనూ అన్ని జాతుల మీదా ఆధిపత్యం చెలాయించింది.ఆరకంగా ఉద్దీప్తమవుతూవున్న జాతీయభావానికీ, చర్చికి మధ్య మౌలిక స్పర్థ ఏర్పడింది. చర్చి అధికారాల్ని కత్తిరించకుండా జాతీయతకు ఎదుగుదలలేదు.

పునరుజ్జీవన యుగంలో రాజకీయ సిద్ధాంతాలగురించి చర్చించేటపుడు నిరపేక్ష రాచరికం (absolutism) ఆవిర్భవించడంగురించి ప్రస్తావించుకున్నాం. రాజులు తమతమ ఏలుబడిప్రాంతాల్లో సర్వం సహాధికారాన్ని కాంక్షించారు.

పరిపాలించే తమ హక్కు దైవదత్తం అనేదాకావెళ్లారు. వారు లౌకికమైన విషయాలమీద సర్వాధికారము వుండాలన్నారు. ( యిదేహక్కుతనకీవుందని పోప్‌కూడా అన్నాడు) అంతేకాదు తమతమ రాజ్యాల్లోని చర్చీలమీదా, పురోహితవర్గంమీదా కూడా అధికారం వుండాలన్నారు. ఇక యెన్నో ఆర్థిక అంశాలుండనేవున్నాయి. విశాలమైన ఆర్థిక సామ్రాజ్యం చర్చికిందవుంది. పోప్‌కిందవున్నచర్చీలకు, మఠాలకు అంతులేని సంపదవుండేది. అడ్డులేని భూవసతివుండేది. చర్చి అనేకరకాల సుంకాలు విధించేది. ఉదాహరణకు పీటర్స్ పెన్స్, తిథే అనే సుంకాల లాంటివి. ఎన్నోదేశాలలో వసూలైన ఈ సొమ్ములో చాలాభాగం రోమ్‌కు తరలించబడేది. అలాగే పాపపరిహారపత్రాల అమ్మకం వల్ల వచ్చిన సొమ్ము రోమ్‌కు చేరేది.

తమ సంపదలో ఎక్కువ మొత్తం రోమ్‌కు పోవడం సామాన్యజనానికి ఇష్టంలేదు. ఇదిలావుంటే చర్చిఆస్తులను స్వాధీనం చేసుకోవడంద్వారా తమ వనరుల్ని పెంచుకునే అవకాశాలను పాలకులు ఆలోచించారు. అవనరులు సైన్యం ఖర్చులకీ యితరమైన వాటికీ వినియోగపడతాయి. చర్చి ఆస్తులకి సుంకాలు లేవు. సొంతరాజ్యంలోపల పన్నుల భారం వర్తకులమీదా, పైకి వస్తున్న పెట్టుబడిదారులమీదా పడుతుంది. మతపర భిన్నాభిప్రాయాల్ని ఏదో రకంగా పరిష్కరించుకోవచ్చు, కాని మౌలికంగావున్న ఈ వైరుధ్యాల్ని పరిష్కరించుకోవడంకుదరదు. ప్రొటెస్టంట్ విప్లవాన్ని ఏకైక అధికారపరిధికింద- పోప్ పెత్తనంలో వున్న కాథలిక్ చర్చికి లాగా- స్థాపించే ఉద్దేశంతో తీసుకురాలేదు, అలాఅని ఉద్దేశించనూలేదు. దానివల్ల రాజ్యం అధికారం కింద ఉండే వేర్వేరు జాతీయ చర్చిలు స్థాపితమయ్యాయి.

జర్మనీలో లూథర్ విజయంసాధించాడు. తర్వాత ప్రొటెస్టంట్ విప్లవం చాలా దేశాలకు పాకింది. ప్రొటెస్టెంట్ల సిద్ధాంతాలు అన్ని చోట్లా ఒక్కలాగానే లేవు. స్విట్జర్‌లాండ్‌లో జ్వింగ్లి (Zwingli), కాల్విన్‌లు(Calvin) ప్రొటెస్టంట్ విప్లవానికి నాయకులు. నిజానికి యూరప్‌లోని యితరప్రాంతాల్లో లూథర్ అభిప్రాయాలకంటే కాల్విన్ అభిప్రాయాలకే ప్రాచుర్యం ఎక్కువ. ఇంగ్లాండ్‌లో ఎనిమిదవ హెన్రీ రాజుని చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు అధిపతిని చేశారు. దాన్ని రాజు అధికారం కింద వుండే స్వతంత్ర చర్చిగా ప్రకటించారు.

ప్రొటెస్టెంట్ విప్లవం రాకతో కాథలిక్కులకు, పోప్, పురోహితవర్గం, కాథలిక్‌పాలకులు, పండితులతో సహా అందరికీ ఒక రకమైన జ్ఞానోదయం అయింది. అదేమిటంటే అణచివేతచర్యల వల్ల, రాజకీయ నైతిక చర్యలవల్ల ప్రొటెస్టెంట్ సిద్ధాంతాల్ని నిలవరించడం కుదరదు. కావాల్సింది చర్చీల్లోనూ, పోపులలో నైతిక పునరుద్ధరణ. 16వ శతాబ్దంలోనే అనేక సంస్కరణలకు ఇది శ్రీకారం చుట్టారు.

మతసంస్కరణోద్యమం వల్ల పాశ్చాత్య క్రైస్తవలోకంలో చీలికవచ్చింది. దాని వెనకాలే, చాలాకాలంపాటు అనేక మతవైషమ్యాలు, యుద్ధాలు చెలరేగాయి. పాతికేళ్ల కాలంలో (1560 నుంచి) ఎనిమిది మతయుద్ధాలు ఫ్రాన్స్‌ని చుట్టుముట్టాయి. క్రైస్తవమత విశేషప్రచారం (ఎవాంజెలికలిజమ్), పోటీచర్చీల మతప్రచార అమితోత్సాహం తిరిగి మొగ్గతొడిగింది. దాని వల్ల పునరుజ్జీవన లాభాలు కొన్ని తగ్గేయి. ముఖ్యంగా మతపరవిషయాలనుంచి మానవ వ్యవహారాలకి మళ్లడం లాంటివి 1560 నుంచి 1630దాకా సాగినదశ. మంత్రకత్తెల వేటలో సాగిన పరమ అధ్వాన్నదశ. అది ఒక ఉన్మాదస్థాయిని చేరింది.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3

1 యీక్రింది వాటిలో యేది ఒప్పు, యేది తప్పు (✓, × గుర్తులు వుంచండి.

అ) మధ్య యుగాలనాటి ప్రజా ప్రముఖ రాజకీయ వ్యవస్థ ప్రజాస్వామ్యం ( )

ఆ) ప్రజాస్వామిక సార్వభౌమత్వాన్ని పాడువా నివాసి మార్సిలియన్ ప్రతిపాదించాడు ( )

ఇ) బాప్తిజం, ప్రాయశ్చిత్తం, యూఖరిస్ట్‌లు ముఖ్యమైన సంస్కారాలు ( )

ఈ) లూథర్ రైతు తిరుగుబాటుని బలపరిచాడు. ( )

ఉ) మతసంస్కరణోద్యమ పర్యవసానంగా జాతీయ చర్చీలు ఆవిర్భవించాయి ( )

BRAOU

2) యూరప్‌లో ప్రజల సామాజిక, రాజకీయ జీవితాన్ని గుప్పిట్లో వుంచుకునేందుకు చర్చి అనుసరించిన పద్ధతులగురించి పదిపంక్తులు రాయండి

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

3) ప్రొటెస్టంట్ విప్లవం అంటే యేమిటి? అయిదు పంక్తులు రాయండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

4) మతసంస్కరణోద్యమ ప్రముఖ పరిణామాలగురించి అయిదు పంక్తులు రాయండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 7.10 జాతి రాజ్యాల ఆవిర్భావం

పదమూడవ శతాబ్దంనాటి యూరప్ రాజకీయ పటాన్ని చూచినట్లయితే ఆధునిక యూరప్‌లోని కొన్ని జాతీయ రాజ్యాలు ఆయూరప్‌లోని వేలాదిమంది ఫ్యూడల్ ప్రభువుల ఏలుబడిలో ఉన్నట్లు గుర్తించగలం. నేటి యూరప్ రాజకీయ సమీకరణలు లేనేలేవు. ఫ్యూడల్ ప్రభువుల అధికారం పూజ్యం. పరాయి రాజులమీద యుద్ధాలు చెయ్యాలంటే వాళ్లు ఫ్యూడల్ ప్రభువులు అందించే సుంకంమీద ఆధారపడాలి. ఫ్యూడల్ ప్రభువుల సంస్థానాలకి, రాజ్యాలకీ ఓ సక్రమమైన ఎల్లలు ఉండేవికావు. మారిపోతూ వుండేవి. సమష్టి జాతీయత అనేది లేదు. దాంతో ఒక రాజ్యానికి మిగిలిన రాజ్యాలకీ ప్రత్యేకత లేకుండా పోయింది.

పన్నెండవ శతాబ్దంలో పవిత్రరోమన్ సామ్రాజ్యం ఆవిర్భవించింది. తనది విశ్వవ్యాప్త సామ్రాజ్యం అని అది చాటుకుంది (యిదేమాదిరీ కాథలిక్ చర్చికూడా విశ్వవ్యాప్తచర్చిఅని చాటుకుంది). యిందులో ప్రధానంగా ఇటలీ, జర్మనీలు మాత్రమే వున్నా అక్కడ కూడా చక్రవర్తి అధికారం పరిమితం. రాజకీయ అభివృద్ధి, నేటి ప్రపంచంలో స్వతంత్ర సార్వభౌమ రాజ్యాలని మనం వ్యవహరించే జాతీయ రాజ్యాలు ఏర్పడటం పునరుజ్జీవన, మతసంస్కరణోద్యమ కాలంలో, ప్రారంభమైనది జాతీయ చైతన్యం ఉదయించడంతో ఈ క్రమం మొదలైంది. ఒక నిర్దేశిత భూభాగంలో నివశిస్తూ వున్న ప్రజలు తాము ప్రత్యేకం అన్న చైతన్యం అది. ఇది జాతీయ రాచరికాలు ఆవిర్భవించడంతోవచ్చింది. మొట్టమొదట్లో అలా వచ్చినరెండూ ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లు.

రాజులు ఫ్యూడల్ ప్రభువులమీద ఆధిపత్యం చూపించబోయారు. కొంతకాలం వాళ్లిద్దరి మధ్య ఘర్షణలు సాగేయి. వ్యాపారస్తులు నగర ప్రజలు రాజుకు మద్దతుపలికారు. నగరాల్లో వ్యాపారం పెరగజొచ్చింది. మధ్యతరగతి అభివృద్ధి కొసాగింది. ఫ్యూడల్ ప్రభువుల జోక్యంనుంచి బయటపడి తమ ప్రయోజనాలని నెరవేర్చుకోవడానికి వాళ్లకి బలమైన కేంద్రాధికారం కావాల్సి వచ్చింది. ఆ అధికారాన్ని రాజులు ఫ్యూడల్ ప్రభువుల పెత్తనాన్ని కత్తిరించి సాధించచూచారు. రాజులు బలంగా వుంటేనే వర్తకుల ప్రయోజనాలని కాపాడగలరు. రాజులు ఫ్యూడల్ అరాచకాన్ని స్థానిక అస్తవ్యస్త పరిస్థితులుల్ని అంతంచేసి వ్యాపారం మీద ఆంక్షల్ని తొలగించగలరు. ఇది రాజకీయ విభజన వల్ల వచ్చింది. రాజులకు అధికారం వుంటే రహదార్లు నిర్మించగలరు. కాలవలు తవ్వించగలరు, శాంతిభద్రతల్ని కాపాడగలరు. ఆ రకంగావాళ్లు వర్తకుల్ని సంరక్షించడంద్వారా వ్యాపారాన్ని సానుకూలం చెయ్యగలరు. దేశీయ వర్తకులకు విదేశీవర్తకులపోటీ

BRAOU

నుంచి కాపాడగలరు. తమసైనిక శక్తితో ప్రత్యర్థులనుంచి అనుమానం లేకుండా తోడ్పాటు యివ్వగలరు. ఆ రకంగా రాజులకు వర్తకులు మిత్రులయ్యారు. రాజుల కవసరమైన సొమ్మును వర్తకులు అందించేరు. రాజులు తమ స్వంతసైన్యాన్ని తమ చెప్పుచేతల్లో ఉండేటట్లు నిర్మించుకోగలరు. పాలనావ్యవస్థను స్థాపించడానికి. అంటే న్యాయస్థానాల తదితర సరంజామా సమకూర్చుకోవడానికి ఈ సొమ్ము పనికి వచ్చింది. అంతకుముందు. రాజులకు అధికారం లేకపోయింది. సైన్యం కోసం రాజులు ఫ్యూడల్ ప్రభువుల మీద ఆధారపడవలసి వచ్చింది. ఇపుడు ఫ్యూడల్ ప్రభువుల పతనం ప్రారంభమైంది. ఈక్రమం యూరప్‌లో ఫిరంగిమందు కనిపెట్టడంతో పుంజుకుంది. ఈ కొత్త ఆయుధం ముందు ఫ్యూడల్ కోటలు, దుర్గాలూ చేతులెత్తేశాయి.

బలమైన జాతీయ రాజ్యాలు ఉదయించడానికి జాతీయచైతన్యం తోడువచ్చింది. ఈక్రమం జాతీయభాషల ఆవిర్భావంతో బలం పెంచుకుంది. కొత్త జలమార్గాలు, కొత్త భూఖండాలు ఆవిష్కరణ జరగడంతో వలస విస్తరణ జరిగింది. ఇవన్నీ ఈ పురోగతికి సంబంధించినవే.

ఈదశలో ఆరంభమైన జాతి రాజ్యాల ఆవిర్భావం మధ్య యుగాల నాటి రాజకీయ వ్యవస్థకు స్వస్తి పలికింది. మధ్యయుగాల్లో రాజకీయ అధికారం కేంద్రీకృతమై వుండేదికాదు. దాని స్థానంలో జాతి రాజ్యాలు వచ్చేయి. నియంతృత్వ ప్రభుత్వాలు ఇక్కడి విశిష్టలక్షణం. తర్వాతి శతాబ్దాల్లో జాతీయత మీద ఆధారపడిన సుసంఘటిత రాజ్యాలు, బలిష్టమైన ప్రభుత్వం కొనసాగాయి. రాజకీయ పరిణామంలో మరో కొత్త అంశం పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా, రాజకీయ ప్రజాస్వామ్యం పెరుగుదల.

ఈ దశలోని రాజకీయ పరిణామాల స్వభావం అవగతం చేసుకొనేందుకు కొన్ని ఉదాహరణలు చూడాలి. ఇంగ్లండ్, ఫ్రాన్సులని చూద్దాం. జాతి రాజ్యాలు రూపొందే క్రమం పూర్తవడానికి చాలాకాలం పట్టిందన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. కొన్ని యూరప్ రాజ్యాలైతే యిరవయ్యవ శతాబ్దంలోనే స్వతంత్ర రాజ్యాలయ్యాయి.

## 7.11 భౌగోళిక ఆవిష్కరణలు, వలస రాజ్యాల స్థాపన

వ్యాపారం, నగరాలు పెరగడంతో ఫ్యూడల్ అధికారం సన్నగిల్లింది. నూతన బౌద్ధిక, మతపర రాజకీయ పరిణామాలకు వేదిక యేర్పాటు చేసింది. యీ విషయాలు ముందే తెలుసుకున్నాం. ప్రాచ్యఖండంలో లాభసాటిగా సాగేవ్యాపారాన్ని ఇటాలియన్ వాసులు, ముఖ్యంగా వెనిస్‌నగరవాసులు (Venetians) అదుపులోవుంచుకున్నారు. యీ వ్యాపారంలో వాటా కావాలన్న కోరిక మొదట పోర్చుగల్‌లో, స్పెయిన్‌లో పుట్టింది. తర్వాత ఇంగ్లాండ్, ఫ్రాన్స్, హాలండ్‌లకు పాకింది. దానితో పదిహేనవ శతాబ్దం ఉత్తరార్థం నుంచీ గొప్పభౌగోళిక ఆవిష్కరణలకి అడుగువెయ్యడం మొదలైంది. యూరప్‌లోనే గొప్ప మార్పులు వచ్చాయి. నూతన అంతర్జాతీయ సంబంధాల స్థాపనకి అంకురార్పణ జరిగింది.

పదిహేనవ శతాబ్దం తరవాతి భాగందాకా భూఖండంలోని యెక్కువ భాగం ప్రపంచంలోని చాలమందికి తెలియకుండానే వుండిపోయింది అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆఫ్రికా, ఆసియాలలోని చాలప్రాంతాలు అక్కడవున్న వాళ్లకి తప్పమిగతా ప్రపంచానికి వారిగూర్చి తెలియనే తెలియవు. సువిశాల అట్లాంటిక్ మహాసాగరాన్ని దాటిన వాళ్లేలేరు. అట్లాంటిక్ ఆవల బ్రహ్మాండమైన భూఖండాలున్నాయన్న సంగతి కలలోకూడా యెరుగరు. ఆఫ్రికా ఖండం చుట్టి నౌకాయనం సాగించవచ్చనే సంగతే తెలియదు. భూఖండం గోళంగా వుందని చాలమంది నమ్మేస్థితి వచ్చినా. సముద్రంలో దూరంగా ప్రయాణంసాగించే నావికులు అనంత సాగరంలో అలా అంతులేకుండా పోవచ్చనీ, లేకపోతే అంచులకు చేరాక భూమ్మీదనుంచి కిందికి పడిపోవచ్చనీ యెంతోమంది అనుకునేవాళ్లు.

BRAOU



25 (అ) కోలంబస్ యాత్రకు బయర్దేరడం



25 (ఆ) కోలంబస్ పోగుచేసుకున్న సాహస నౌకలు

భూఖండ శోధనలో మొదటిపెద్ద అడుగులు పోర్చుగీస్, స్పానిష్ పాలకుల పోషణలో జరిగేయి. మొదటియత్నం తూర్పుదేశాలకు సముద్రమార్గం కనుక్కోవడం. అక్కడి లాభసాటి వ్యాపారంలో వాటా సంపాదించచడం. అవ్యాపారాన్ని వెనిస్‌వర్తకులు గుప్పిట్లో పెట్టుకున్నారు. సముద్ర జలాలపై దూర ప్రయాణానికి ఉపయోగపడే దిక్సూచి, గ్రహపరిజ్ఞాన యంత్రం కనుగొనబడ్డాయి. అలాగే నావికులకు అవసరమయ్యే ఖగోళ సంబంధమైన గ్రహపరిజ్ఞాన పట్టికలు, పటాలు గీయడం లాంటివి శీఘ్రంగా అభివృద్ధి చెందాయి.

బార్త్ లోమియో డియాజ్ 1487-88 సంవత్సరంలో పశ్చిమ ఆఫ్రికా యాత్రచేశాడు. గుడ్‌హోప్ అగ్రాన్ని (Cape of Good Hope) చుట్టి వెళ్ళి ఆఫ్రికా తూర్పు భాగం చేరాడు. 1492 లో కోలంబస్ ప్రాచ్యదేశాలకు కొత్త మార్గం కనిపెడదామనే ప్రయత్నంలో అమెరికాఖండం చేరాడు. మూడు విజయవంతమైన సాహసయాత్రల తర్వాత కూడా తన ఆవిష్కరణ ఎంతఘనమైందో తెలుసుకోకుండానే చనిపోయాడు. చివరిగా 1497-98 సంవత్సరంలో వాస్కోడిగామా భారత్ ఉపఖండానికి సముద్రమార్గం కనిపెట్టాడు.

ప్రపంచాన్ని మొట్టమొదటగా చుట్టివచ్చినవాడు మాజెల్లాన్ (1519-22). ఆయన ఓడలు అట్లాంటిక్ మహాసముద్రాన్ని, పసిఫిక్ మహాసముద్రాన్ని చుట్టివచ్చాయి. బతికి బట్టకట్టిన వాళ్లు హిందుమహాసముద్రాన్ని దాటి స్పెయిన్‌చేరుకున్నారు. అప్పటికీ ఆఫ్రికా, ఆస్ట్రేలియాఖండాలలోని చాలా భూభాగం అజ్ఞాతంగానే వుండిపోయాయి. అయినా ఈ యాత్రలవల్ల ప్రపంచంగురించిన సంపూర్ణ భౌగోళిక జ్ఞానం వచ్చింది. ఈ ఆవిష్కరణల తర్వాత ప్రపంచంలోని అన్ని భాగాలకీ మొట్టమొదటి సారిగా, ఒక దానితో ఒకదానికి ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడ్డాయి.

నూతన భౌగోళిక ఆవిష్కరణల పరిణామాలు యావత్ప్రపంచానికీ చాలా గణనీయమైనవి. భారత దేశానికి సముద్రమార్గ ఆవిష్కరణవల్ల వ్యాపారం మీద వెనిస్ పెత్తనం అంతమైంది. ఆసియాతో యూరప్ వాణిజ్యం మీద పోర్చుగీస్‌వాళ్ల ఆధిపత్యం స్థిరపడింది. యిక తర్వాత పోర్చుగీస్‌వాళ్లని తప్పించి బ్రిటిష్, డచ్, ఫ్రెంచివాళ్లు పైచెయ్యి సాధించారు. వాణిజ్యంలో, వాణిజ్యసరుకులలో అద్భుతమైన పెరుగుదల, విస్తృతి వచ్చేయి. దీనితో ఆసియా వలసలు ప్రారంభమయ్యాయి. తర్వాతి శతాబ్దాల్లో ప్రాచ్యదేశాలు యూరప్ దేశాల గుప్పిట్లోకి సంపూర్తిగా పోయాయి.



26పాతభౌగోళిక పటం

ఆఫ్రికాలో వలసలస్థాపన ఆరంభమైంది. అయితే అది తీరప్రాంతాలకే పరిమితమైంది సామ్రాజ్యవాదదేశాలు భారీస్థాయిలో ఆఫ్రికాని లోబరుచుకోవడం పందొమ్మిదవ శతాబ్దపు ఉత్తరార్థంలోనే జరిగింది. అమెరికా ఖండాల్లో భౌగోళిక ఆవిష్కరణలు జరిగిన తర్వాత కొద్ది దశాబ్దాల్లోనే ఇన్కా(Inca). అజ్టెక్ (Aztec) నాగరితల విధ్వంసం జరిగింది. అధిక సంఖ్యాక స్థానిక ప్రజలను అల్ప సంఖ్యాకులైన యూరప్‌వాసులు తమ గుప్పిట్లో బంధించగలిగారు. యూరప్‌వాళ్లు ఇన్‌కా, అజెలుక్‌ల బంగారాన్ని, వెండిని కొల్లగొట్టేరు. వారు, మెక్సికో, బొలివియాలలోని గనులను, విలువైన లోహాలను తవ్వేశారు. లెక్కలేనంత వెండిబంగారాన్ని యూరప్‌కి తరలించారు.

అంతకుముందు యూరప్‌లో యెన్నడు కనీ వినీ ఎరుగని బంగాళదుంప,పొగాకు, మొక్కజొన్న లాంటిదినుసులు యిపుడు లభ్యం కాజొచ్చేయి. అమెరికాలో విస్తృతంగా లభించే పంచదార, కాఫీ, వరి. పత్తిలాంటి వనరుల ఉత్పత్తిని యూరప్‌వాసులకి సరఫరా చేయబడ్డాయి. యూరప్‌వాళ్లు అమెరికాఖండాన్ని కనిపెట్టడంవల్ల వచ్చిన గణనీయమైన పరిణామం ఏమిటంటే వెస్ట్ ఇండీస్, బ్రెజిల్ ఉత్తర అమెరికాలో ప్లాంటేషన్ సిస్టం ( బానిస చాకిరీతో పంచదార, పత్తిపండించే భూస్థితి) రావడం. ఈ కోవలో ఆఫ్రికా బానిసలు చాకిరీచేసేవాళ్లు. ఆఫ్రికా, అమెరికాఖండాలు దారుణమైన దోపిడీవల్ల దగ్గరయ్యాయి. అమెరికాలలోవుండేస్థానిక జనాభా(వాళ్లని అమెరికన్ ఇండియన్లని అనేవాళ్లు)ను భూస్వామ్య దాసులస్థాయికి దిగజార్చారు. యూరప్ వలసవాదుల సంస్థానాలలో వాళ్లు పనిచేసేవాళ్లు. తోటలలో బానిసలు పనిచేసేవారు.



27 అమెరికాలోని ఒక ఓడరేవులో వర్తకులు

పదిహేనవ శతాబ్దం ఉత్తరార్థంలో కొంతమంది వ్యక్తులు నావికులు. సముద్రదొంగలు బానిస వ్యాపారాన్ని ప్రారంభించారు. కాని పదహారవవతాబ్దం చివరినాటికి ఈవ్యాపారం క్రమబద్ధమైన బానిస వ్యాపార సంస్థల చేతుల్లోకి పోయింది . అది అధికారముద్రపొందింది. యూరప్‌దేశాల ప్రభుత్వాలు సమ్మతి తెలిపాయి. బానిస వ్యాపారులు, వారి ఏజెంట్లు, ఆఫ్రికాలో మూడువందల యేళ్లపాటు బానిసలని వెంటాడి, పట్టుకుని అట్లాంటిక్ మహాసముద్రం దాటించి రవాణాచేసి ప్లాంటేషన్లలో పని నిమ్మిత్తం అమ్మేసేవాళ్లు. మొదట్లో యీవేట తదితర కార్యక్రమాలు తీరం ద్వారనే సాగేవి. తర్వాత తర్వాత భూభాగం లోపలికంటూ పోయాయి. లక్షలాది ఆఫ్రికన్లని బందీలుగాచేసి రవాణాచేశారు.

ఓడల్లో చాల అపరిశుభ్రమైన పరిస్థితులు వుండేవి. దానితో వందల వేలసంఖ్యలో భానిసలు ప్రయాణమార్గంలోనే చనిపోయేవాళ్లు. వెస్ట్ ఇండీస్‌లోని బ్రిటిష్ వలసల్లోనే వంద యేళ్లకాలంలో 2 మిలియన్లకి పైబడి బానిసలు చనిపోయారని అంచనావేశారు. అమెరికాఖండాల్లోని యూరప్‌వలస వాదుల ఐశ్వర్యమంతా అమెరికాలో స్థానికులైన భూస్వామ్యదాసుల (Serfs) శ్రమ వల్లా, ఆఫ్రికా బానిసల(Slaves) శ్రమవల్ల సాధ్యమైంది.

యూరప్ అభివృద్ధిలో దీని ప్రభావంచాలావుంది. ముఖ్యంగా వలసలు స్థాపించుకుని, అంతర్జాతీయ వాణిజ్యంలో ప్రపంచంలోని యితర ప్రాంతాలలో పట్టు సాధించడంలో ముందు వీటికి వున్న దేశాలు యిలా ఐశ్వర్యవంతం అయినవే. యీ పరిణామాల వల్ల పెట్టుబడిదారివిధానం బాగాముందుకు పోయింది.

భౌగోళిక ఆవిష్కరణల వల్ల యావత్ ప్రపంచమూ మొట్టమొదటిసారిగా తెలియవచ్చింది. అలాగే మొట్టమొదటిసారిగా ప్రపంచంలోని అన్నిభాగాలు ప్రత్యక్ష సంబంధంలోకి వచ్చాయి. ఈ విషయాలు యింతకు ముందే తెలుసుకున్నాం.

అయితే యీ నిరంతర ప్రత్యక్షసంబంధంవల్ల ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల ప్రజలు కర్కశ దోపిడీకి గురయ్యేయి.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4**

1. యీక్రింది వాక్యాల్లో యేది ఒప్పు, యేది తప్పు (✓, × గుర్తులు వుంచండి)

అ) జాతి రాజ్యాలు యూరప్‌లో చాల తక్కువకాలంలోనే ఆవిర్భవించాయి. ( )

ఆ) బార్త్‌లోమియో డియాజ్ 1492 లో అమెరికా వెళ్ళాడు ( )

ఇ) ఆఫ్రికా జనాలని అమెరికాలో బానిసలుగా అమ్మేరు ( )

ఈ) దిక్సూచిని దూరం కొలవడానికి వాడతారు. ( )

2. భౌగోళిక ఆవిష్కరణల ప్రధాన పరిణామాలని పదిపంక్తుల్లో వివరించండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 7.12 ముగింపు

మతం ,సమాజం, రాజకీయవ్యవస్థలు, సంస్కృతి వంటి అంశాలపై మానవుల అభిప్రాయాలలో విప్లవాత్మకమైన మార్పు వచ్చి పునరుజ్జీవనం, మతసంస్కరణోద్యమానికి శ్రీకారం చుట్టాయి. ఈక్రమం అనేక సామాజిక ఆర్థిక పరిణామాల వల్ల వచ్చింది. బస్తీల్లో, నగరాల్లో పౌరస్వేచ్ఛ అవిర్భావం, వృత్తి పరశ్రేణుల (guilds) యేర్పాటు ,సముద్రయానం వల్ల సాగే వ్యాపారం, భౌగోళిక ఆవిష్కరణలు వగైరాలు దీనికి కారణం. పునరుజ్జీవనం మానవతావాదం వికసించింది. దీనితో దైవాంశ సూత్రాలనుంచి మానవత్వంవైపు దృష్టి మళ్లింది. మానవశరీరం పాపసంకేతం అన్న వైఖరి పోయింది. ఇది సౌందర్యఔన్నత్యం, ఆనందం అనే వాటిగా భావించడం వచ్చింది. ఈ దృక్పథంవల్ల నూతన రచనలు సాహిత్యం, కళ, వాస్తు శిల్పం పుట్టుకొచ్చాయి, యిక్కడ అందం, సౌందర్యం మానవ పరిస్థితులకు సంబంధించి ప్రమాణాలు అయ్యాయి.

లౌకిక భావాలు, హేతుబద్ధ చింతన పెరగడం వల్ల ఆధునిక విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి తలుపులు తెరుచుకున్నాయి. చర్చికి ,విజ్ఞాన శాస్త్రానికీ మధ్య ఘర్షణ జరిగింది. ఆఖరికి విజ్ఞానశాస్త్రం పైచెయ్యి సాధించింది. శాస్త్రీయ ఆవిష్కరణలకి, పురోగతికీ చర్చి అనుమతీ అవసరం తీరిపోయింది. పునరుజ్జీవన శక్తులు చర్చి అధికార దుర్వినియోగాన్ని మొహరించాయి. దీని కారణంగా జాతీయ చర్చీలు ఏర్పడ్డాయి. అంతేకాదు చర్చి క్రమశ్రేణిలో సంస్కరణలు వచ్చేటట్టు ఒత్తిడివచ్చింది. అంటే ప్రతిసంస్కరణోద్యమం వచ్చింది.

నూతన రాజకీయ సిద్ధాంతాలతో బాటుగా యూరప్‌లో జాతి రాజ్యాలు ఆవిర్భవించిన కాలం యిదే. వ్యాపారులూ, యితర వృత్తిబృందాలు రాజరికాల కింద రాజకీయ సంఘటితత్వాన్ని బలసరచడం జరిగింది. వలసల ఏర్పాటులో చివరిగా వలసరాజ్యాల స్థాపన అవి ముఖ్యపాత్ర వహించాయి.

## 7.13 ముఖ్య పదాలు

| | | |
|---|---|---|
| Absolutism | : | నిరంకుశత్వం, పాలకుడిదే యావత్ అధికారమూ అయిన ప్రభుత్వం. |
| Anabaptist | : | 16 వ శతాబ్దంనాటి మతసంస్కరణోద్యమ స్విస్‌శాఖ |
| Baptism | : | క్రైస్తవ విశ్వాస పరిధిలోకి ఓ వ్యక్తిని చేర్చుకునే కర్మకాండ(నీటిలోముంచిగాని, పవిత్ర జలాన్ని చిలకరించిగాని) |



BRAOU

| | | |
|---|---|---|
| Capitalism | : | లాభం కొసం ఎరకులను ఉత్పత్తిచేసే ఆర్థిక వ్యవస్థ |
| Deductive | : | తార్కికంగా ఊహించడం; తార్కికంగా అనుమానసిద్ధమైన |
| Empiricism | . | సాక్ష్యం మీద, పరిశీలన మీద ఆధారపడిన పద్ధతి. |
| Eucharist | : | దేవుని విందు, క్రైస్తవ సమావేశంలో రొట్టె, ద్రాక్షరసం సేవించడం. |
| Fresco | : | గోడమీద గచ్చు ఆరిపోకముందే నీటిరంగుతో చిత్రాలు గీయడం |
| Gothic | : | సూట్రికమానులు, దన్ను గోడలు వగైరాలున్న వాస్తుశైలి, యూరప్‌లో 12-16 శతాబ్దాలనాటి వాస్తు సంప్రదాయం. |
| Guild | : | మధ్యయుగాలలో వృత్తిపనివాళ్ల సంఘం |
| Heretie | : | చర్చికి విరుద్ధమైన విశ్వాసాలు వుండడం, ముఖ్యంగా దాని సభ్యులే అలావుండడం. |
| Humanism | : | మానవుల్లో నీతిబద్ధునిగా బావించే పద్ధతి మానవునికి గౌరవం యిచ్చేది. |
| Journey-men | : | ఉమేదువారు శిక్షణపొందిన,నిపుణులైన పనివాళ్లు |
| Sacrament | : | ఏసుక్రీస్తు ప్రవచించిన, క్రైస్తవులు అనుసరించాల్సిన నియమాల పట్టిక |
| Scholasticism | : | అరిస్టాటిల్ తర్కం మీద ఆధారపడిన ఒక తరహా ఆలోచనావిధానం. |
| Tithe | : | సాలుసరి భూ ఉత్పత్తిలో చర్చికి చెల్లించాల్సిన పదో వంతుభాగం. |

## 7.14 మీ అవగాహనను పరీక్షించుకోండి – జవాబులు

అభ్యాసం1

1 విభాగం 7.2 చూడండి

2 అ) × ఆ) × ఇ) ✓ ఈ) ✓

3 ఉప విభాగం 7.3.1 చూడండి

అభ్యాసం2

1. విభాగం 7.5 చూడండి

2. అ) ✓ ఆ) ✓ ఇ) ✓ ఈ) ×

అభ్యాసం 3

1 అ) ✓ ఆ) ✓ ఇ) ✓ ఈ) × ఉ) ✓

2. ఉపవిభాగం 7.9.1 చూడండి

3. ఉపవిభాగం 7.9.2 చూడండి

4. ఉపవిభాగం 7.9.3 చూడండి

అభ్యాసం 4

1 అ) × ఆ) × ఇ) ✓ ఈ) ×

2 విభాగం 7.11 చూడండి.

BRAOU

## 7.15 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I.** కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి

1. మత సంస్కరణోద్యమం అంటే ఏమిటి? ఐరోపా చరిత్రపై దాని ప్రభావాన్ని వివరించండి.
2. వివిధ భాషల అభివృద్ధికి పునరుజ్జీవనం చేసిన కృషి ఎట్టిది?
3. ఆధునిక శాస్త్ర విజ్ఞానానికి పునరుజ్జీవనం చేసిన కృషి ఎట్టిది?
4. భౌగోళిక ఆవిష్కరణలపై ఒక వ్యాసం రాయండి.

**II.** కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. ఐరోపాలో పెట్టుబడి దారీ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టడానికి గల కారణాలేమిటి?
2. పునరుజ్జీవనం అంటే ఏమిటి?
3. ప్రొటెస్టెంట్ విప్లవం అంటే ఏమిటి?
4. మత సంస్కరణోద్యమ పర్యవసానాలెట్టివి?

BRAOU

# భాగం - 8: పారిశ్రామిక విప్లవం

విషయక్రమం

8.0 లక్ష్యాలు
8.1 పరిచయం
8.2 పారిశ్రామిక విప్లవం
8.2.1 వ్యాపార పెట్టుబడి
8.2.2 వేతన కార్మికుల ఆవిర్భావం
8.2.3 వడ్డీకి అప్పుయిచ్చే పద్ధతి లేదా అమ్మకానికి సరకుల తయారీ
8.2.4 కంచెకట్టి ఆవరించే ఉద్యమం
విపణి
8.3 వ్యవసాయంలో మార్కెట్ సరకు ఉత్పత్తి
8.3.1 వ్యవసాయిక విప్లవం
8.3.2 వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ సంబంధాలు
8.4 కర్మాగారం, యంత్రం
8.4.1 నూతన సాంకేతిక పరిజ్ఞానం
8.4.2 కర్మాగార వ్యవస్థ, కార్మికులు, చట్టం
8.5 పెట్టుబడి వృద్ధి, లాభార్జన
8.5.1 పెట్టుబడి స్వరూపంలో మార్పులు
8.5.2 పెరుగుదలలో చక్రీయ క్రమం
8.6 పెట్టుబడిదారీ విధాన వ్యాప్తి
8.7 వ్యక్తిశ్రేయోవాద ఆవిర్భావం
8.8 ప్రపంచ విభజన, వలసలు
8.9 ముగింపు
8.10 ముఖ్య పదాలు
8.11 అవగాహన ప్రశ్నలకు జవాబులు
8.12 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 8.0 లక్ష్యాలు :

ఆధునిక ప్రపంచ రాజకీయ, ఆర్థిక, సామాజిక స్థితిగతుల్ని రూపొందిచడంలో పారిశ్రామిక విప్లవం ముఖ్య పాత్ర వహించింది. ఈ ఖండిక చదివితే మీరు కింది విషయాలు వివరించగలుగుతారు.

- పారిశ్రామిక విప్లవ పునాది ఎలా ఏర్పడింది
- వ్యవసాయ ఉత్పత్తిలో వృద్ధి, విస్తృతి పారిశ్రామిక విప్లవానికి ఎలా దోహదపడింది
- పారిశ్రామిక విప్లవంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, శ్రమ నిర్వహించిన పాత్రయేమిటి?
- రాజకీయ నిర్మాణాన్ని అది ఎలా ప్రభావితం చేసింది ?
- పారిశ్రామిక విప్లవం వలసవాద బీజాలు ఎలా నాటింది



BRAOU

## 8.1 పరిచయం :

మన భారతదేశంలో ప్రయాణం చేస్తే గనక ఫ్యాక్టరీలు మిల్లులు వున్న ప్రాంతాలకీ, వ్యవసాయికంగానే మిగిలి పోయిన ప్రాంతాలకీ మధ్యవున్న తేడా కొట్టవచ్చినట్టు కనిపిస్తూ వుంటుంది. అదేరకంగా మనం విదేశాలకు, వెళ్ళినట్లయితే అభివృద్ధిచెందిన పారిశ్రామిక దేశాలకీ, పారిశ్రామికంగా వెనకబడి వుండి జాతీయాదాయానికి యేదో చిన్న మొత్తం అందించే దేశాలకీ మధ్య తేడా మనకు కనిపిస్తుంది.. మొదటి తరహాదేశాలు యెక్కువగా యూరప్, అమెరికాలోని ఉత్తర భాగాలలో వున్నాయి. జపాన్, పూర్వపు రష్యా(USSR) దేశాలు ఆలస్యంగా రంగప్రవేశం చేశాయి. యివి కూడా యిరవయ్యో శతాబ్దంలోనే పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల వరసలో చేరాయి.

ఇటు పక్క రెండవ తరగతికిందికి వచ్చే ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు చాలా వున్నాయి. యివి పారిశ్రామికంగా వెనకబడి వున్నాయి. ప్రధానంగా ఇవి వ్యవసాయ దేశాలు. మొదటి తరగతి దేశాలైన అభివృద్ధి చెందిన దేశాలమీద సాంకేతిక పరిజ్ఞానం కోసం అనేక స్థాయిల్లో ఆధారపడ్డాయి. పారిశ్రామికంగా వెనకబడిన దేశాల్లో చాలా మట్టుకు యిటీవలి కాలం దాకా వలసలు లేదా అర్ధ వలసల రూపంలో ఉన్నాయి. యివి బ్రిటన్, ఫ్రాన్స్, హలండ్ తదితర యూరప్ దేశాలకీ అలా వలసలుగా, అర్ధ వలసలుగా వున్నాయి. గతంలో వలసలుగా వున్న ఈ దేశాల్లో కొన్ని యింకా ఆర్థికంగా ఇతర దేశాలపై ఆధారపడే స్థితిలో వున్నాయి. ఈ దేశాలన్నీ తరతమ భేదాలతో పేదరికంలోనే మ్రగ్గి వున్నాయి. అందుకని వాటిని బడుగు దేశాలని అంటున్నారు.

## 8.2 పారిశ్రామిక విప్లవం :

అభివృద్ధి చెందిన దేశాలకీ, వర్ధమాన దేశాలకీ మధ్య అంతరం లేదా ప్రపంచం సంపన్నదేశాలు, పేదదేశాలుగా విభజితం కావడం పారిశ్రామిక విప్లవంతో మొదలైన పరిణామాల ఫలితం అని చెప్పాలి. ఆధునిక ప్రపంచంలో మొట్టమొదట ఆవిర్భవించిన పారిశ్రామిక దేశం ఇంగ్లండ్. ఈ పరిణామాన్ని విప్లవం అన్నారు. అనేక కారణాలవల్ల అలా అన్నారు. వస్తువులని తయారు చేసే నైపుణ్యంలో లేదా వ్యాపారాన్ని నిర్వహించే పద్ధతుల్లో నిదానమైన మార్పులు సర్వదా వుంటూనే వుంటాయి. అయితే 19వ శతాబ్దంలో ఆ మార్పు గమనం చాలా తీవ్రమైన వేగంతో వుండడంతో విప్లవం అనేమాట వాడుకలో వచ్చింది. ఆ రకంగా ఇది, మామూలు మార్పు పరిణామక్రమంలో జరిగే తీరుకు భిన్నంగా వుంది.

అదీగాక ఈ పారిశ్రామికాభివృద్ధి రూపం మధ్యయుగాల ఫ్యూడలిజం నుంచి, ఆధునిక పెట్టుబడి దారీ యుగానికి జరిగిన పరివర్తనలో పరాకాష్ఠ అని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవానికి సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలని ఇక్కడ చూద్దాం. పారిశ్రామిక పెట్టుబడి దారీ విధానం అంటే:

- వర్గ సంబంధాలలో విప్లవాత్మకమైన మార్పు పెట్టుబడిదారు, వేతన కార్మికులు అనేవర్గాలు ఆవిర్భావం
- కొత్త యంత్రాలవల్ల, ఫ్యాక్టరీల వల్ల ఉత్పాదకత పెరగడం.
- పెరిగిన దేశీయ, విదేశీ మార్కెట్లకు అనుగుణంగా ఉత్పత్తిని నిర్దేశించబడటం
- యూరప్‌లో ఆవిర్భవించిన నూతన బూర్జువా వర్గ సంస్కృతి
- విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం పెనవేసుకొని సాగడం, రాజకీయ సిద్ధాంతాల మీద నూతన వర్గ నిర్మాణం ప్రభావం కలిగించడం.
- బూర్జువా ప్రజాస్వామిక వ్యవస్థ ఆవిర్భావం

వీటన్నిటివల్లా ఇంగ్లండ్‌లో చెప్పలేనన్ని మార్పులు వచ్చేయి. దానివల్లనే పారిశ్రామిక విప్లవం అన్న పదాన్ని వాడారు. దీనితో మార్పులయుగం మొదలైంది. ఈ మార్పులు అనేక స్థాయిల్లో 19 వ శతాబ్దిలో యితర యూరప్‌దేశాలకి విస్తరించాయి. అయినా ఇంగ్లండ్‌లో దీని ప్రభావం చాలా ఉంది. అందుచేత పారిశ్రామిక విప్లవం గురించి చర్చించుకునేటప్పుడు ఇంగ్లండ్ చరిత్రపై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సి వస్తుంది.

BRAOU

## 8.2.1 వ్యాపార పెట్టుబడి విధానం:

ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం రావడానికి చాలాకాలం ముందే, అంటే వ్యాపార పెట్టుబడి విధానదశలోనే ప్రాథమిక పెట్టుబడి సేకరణ మొదలైంది. భారతదేశం, ఇతర ఆసియాదేశాలతో వాణిజ్యం మొదలైంది. కొన్ని యూరపీయేతర దేశాలను నిలువునా కొళ్ళగొట్టడం వల్ల యూరప్ దేశాలకి సంపద వచ్చి చేరింది. ఈ నిలువుదోపిడీకి సాక్షీభూతాలు మధ్య, దక్షిణ అమెరికా దేశాలలోని అజ్టెక్‌ల, ఇంకాస్ (Incas) ల నుంచి కుప్పలుతెప్పలుగా యూరప్‌కి తరలించిన వెండి, బంగారాలే. ఈ వెండి, బంగారాల ప్రవాహం వల్ల వాణిజ్య సంపద వృద్ధిచెందింది. అదీగాక ఈ నూతన వ్యాపార ధోరణిగల ఆర్థిక వ్యవస్థ (వ్యాపార ఆర్థికవ్యవస్థ (Economics of Mercantalism) కొత్తగా యేర్పడ్డ జాతి, రాజ్య పాలకులైన ఇంగ్లండ్‌లో ట్యూడర్లు, ఫ్రాన్స్‌లో బేర్బన్లను - తమ తమ దేశానికి వెండిబంగారాల ప్రవాహాన్ని ప్రోత్సహించేటట్టు చేశాయి. దేశంనుంచి వెండి బంగారాలు బయటికి పోకుండా చూసేటట్టు ఉత్తేజపరిచింది. బహుశా ప్రొటెస్టెంట్ మత సంస్కరణోద్యమం కూడా యిందుకు దోహదపడిందనవచ్చు. పట్టణాల్లో చిగురిస్తువున్న మధ్యతరగతి బర్గర్ (బరో లేదా బస్తీ నివాసి) పెట్టుబడిని పోగు చేసుకునేందుకు తగిన మానసిక స్థితినీ లేదా ప్రపంచ దృక్పథాన్ని కల్పించేందుకు ఆ మతసంస్కరణ దోహదపడింది. కొన్ని చిన్నదేశాల్లోయితే వర్తక రాజకీయంగా తన మాట చెల్లేటట్టు స్థానం సంపాదించింది. భూస్వామ్య ప్రభుత్వం, రాజకీయంగా చెప్పుకోదగ్గ స్థానంలో వున్న ఇంగ్లాండ్‌లో కూడా పరిస్థితి మారుతూ వచ్చింది. వర్తకులు, యితర మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ వర్గంతోబాటు రాజకీయ వ్యవహారాల్లో తమ మాటనెగ్గించుకునే టట్టు ఎదిగారు.

## 8.2.2. వేతన కార్మికుల ఆవిర్భావం

ఫ్యూడల్ దశలో సంప్రదాయ చేతి వృత్తుల పనివాళ్ళు కూడా పారిశ్రామిక పని వాళ్ళకిందే లెక్క. ఇందులో సందేహంలేదు. కాని ఎలాంటి ఆ పనివాడు వేతన కార్మికుడు కాడు. మధ్యయుగాల నాటి చేతి వృత్తి పనివాళ్ళకి సొంత పనిముట్లు వుండేవి. వాటితో అతను వస్తూత్పత్తి చేసేవాడు. అతను ఏ కర్మాగారానికి వెళ్ళేవాడు కాదు. తనయింట్లోనో, తన సంఘంలోని యితర పనివాళ్ళతో కలిసి కర్మాగారంలోనే (Work shop) పని చేసుకునేవాడు. సామాన్యంగా అతని వస్తువులకు ధర కట్టబడేది. గుత్తారేటు పద్ధతిన లేదా తను తయారుచేసిన దాన్నిబట్టి వస్తువుకు యింత అని ముట్టేది. చేసిన పని గంటల్ని బట్టీ, రోజుల్ని బట్టి కూలీ చెల్లించబడేదికాదు. అయితే పరిస్థితి క్రమేణా మారింది. 16, 17 శతాబ్దాల్లో యిలాంటి స్వతంత్ర, వృత్తిపర ఉత్పత్తి పద్ధతి రూపం నుంచి నూతన పద్ధతికి పరివర్తన చెందినట్లు గుర్తించవచ్చు.

## 8.2.3.అమ్మకానికి సరకుల తయారీ (Putting - out system)

అంటే అమ్మకానికి వస్తువుల తయారీ పద్ధతి. ఈ పద్ధతిలో ఓ వర్తకుడు మధ్యవర్తిగా వుంటాడు. అనేకమంది వృత్తి పని వాళ్ల మధ్య సంధానం చేస్తూ వుంటాడు. ఓ వృత్తి పనివాడికి ముడి సరుకు సరఫరా చేస్తాడు. అక్కడ తయారైత దాన్ని తీసుకుని, ఆ తరవాతి దశ పని జరిపించడానికి మరో వృత్తి పని వానికి అందిస్తాడు. ఆ రకంగా ఈ పుట్టింగ్ - ఔట్ వర్తకుడు బట్టల తయారీలో నూలు వడికే వానికీ, నేతనేసే వానికీ మధ్య సంధాన కర్తగా వుంటాడు. అలాగే అద్దకం పనివానికీ వీళ్ళకీ మధ్య జౌళి పరిశ్రమ సంధానకర్తగా వుంటాడు. ఆర్థిక సామర్థ్యం దృష్ట్యా ఇది ప్రయోజనకరంగా వుంటుంది. ఇప్పుడు వృత్తి పనివాడికి ముడి సరుకు అందజేసేమనిషి సిద్ధంగా వున్నాడు. అదే సమయంలో కొనుగోలుదారు తయారుగా వున్నాడు. ఒక ప్రత్యేక ఉత్పత్తి క్రమంలో, లేదా ఉత్పత్తి దశలో శ్రమ విభజన, నైపుణ్య సాధన మరింత సానుకూల మవుతుంది. ఆ రకంగా మెరుగైన నైపుణ్యాలు వృద్ధి చెందాయి. ప్రత్యేక వృత్తి నైపుణ్యం వల్ల, మెరుగైన వ్యవస్థవల్లా భారీ స్థాయి ఉత్పత్తి ఆర్థిక స్థితిగతులు వచ్చాయి. ఒక ప్రత్యేక తరహా ఉత్పత్తికి కేటాయింపుగా అమరే ప్రాంతాలకు స్థానిక ఉత్పత్తి సౌకర్యాలూ మెరుగయ్యాయి. కొన్ని సందర్భాల్లో వృత్తిపని వాళ్ళు ఉత్పత్తి చేసింది ఓ ఫ్యాక్టరీకి పోయేది కాదు. అతనికి దక్కేది కూలి కాదు. యింతపనికి యింత అన్న తీరులోనే ముట్టేది. అయితే ఓ రకంగా ఆ తేడా చాలా ఎక్కువగా వుండేది. ఈ పుట్టింగ్-ఔట్ పద్ధతి వల్ల వృత్తి పని

BRAOU

వాళ్ల స్వేచ్ఛ కుదించుకుపోయింది. ఏమంటే తన ఉత్పత్తికి అవసరమైన సరకుల కోసం, తయారు చేసిన దాన్ని అమ్ముకోవడం కోసం వర్తకుని మీద ఆధారపడాల్సి వచ్చింది. ఈ మధ్యవర్తి ముఖ్యుడై, లాభం మూట కట్టుకునే అవకాశం ఎక్కువ అయింది. ఈ మధ్యవర్తి వర్తకుడు కావచ్చు లేదా మాస్టర్ ఆర్టిజాన్ కావచ్చు. ఈ బాపతు పుట్టింగ్-ఔట్ వర్తకుడయే వనరులు వుండాలి. యీ తర్వాతి పరిస్థితే యీ పద్ధతిని పారిశ్రామిక విప్లవం దిశగానెట్టడానికి ఎక్కువ సావకాశాలు వున్నదని కొందరి అభిప్రాయం.

ఈ పుట్టింగ్ - ఔట్ పద్ధతివల్ల కొంతమంది వృత్తి పని వాళ్లు ప్రత్యేక వృత్తుల్లో బాగుపడ్డారు. ఏమనగా పారిశ్రామిక విప్లవ సమయంలో కూడా చిన్న పారిశ్రామిక విభాగాలు వున్నాయి. చాలా మంది బాధలు పడ్డారు. వాళ్లు మరింతగా పెట్టుబడిదారుని మీద ఆధార పడవలసి వచ్చింది. ఈ పెట్టుబడిదారుడే సరుకుల ఉత్పత్తి నుంచి మార్కెట్‌లో అమ్మేదాకా అజమాయిషీ చేసేవాడు. 18వ శతాబ్దం నుంచి కొత్త యంత్రాలు వచ్చాయి. దానితో అంతకు ముందు దాకా వృత్తి పని వాళ్లుగా వున్న వాళ్లని అదుపులో వుంచుకోవడం పెట్టుబడి దారునికి సులభమైంది. చేతిలో తగినంత పెట్టుబడివున్న ఎవరైనా కొత్తగా వచ్చిన ఖరీదైన యంత్రాల్ని కొనవచ్చు. ఈ యంత్రాలు మధ్యయుగాల నాటి పాత పనిముట్లని పక్కకు నెట్టేశాయి. యీ కొత్త యంత్రాలని నడపడం కోసం పనివాళ్లను తీసుకునేందుకు పెట్టుబడి దారుడు నిపుణులైన వృత్తి పనివాళ్ల మీద ఆధారపడక్కర్లేక పోయింది. పారిశ్రామిక వేత్త కొత్త పని వాళ్లని తయారు చేసుకోగలిగాడు. ఇందుకు చాలా కారణాలు వున్నాయి. కంచెకట్టి ఆవరించే ఉద్యమం (Enclosure Movement) లాంటి వన్నమాట. ఇది ఇంగ్లండ్‌లో వచ్చింది.

### 8.2.4 కంచేకట్టి ఆవరించే ఉద్యమం (The Enclosure Movement)

"కంచెకట్టి ఆవరించే ఉద్యమం" వల్ల పారిశ్రామిక కూలిపనికి అవసరమైన జనాన్ని సిద్ధంగా తయారుచేసుకుంది. ఈ ఉద్యమంవల్ల రైతుల్ని పొలాలనుంచి గెంటి వేశారు. ఆ పొలాల్ని కంచెకట్టి కబ్జా చేసుకునేవారు. దీనితో చాలామంది జనం పనికోసం జీవన భృతికోసం పట్టణాలకి ఎగబడ్డారు. వీరంతా రైతాంగంలోని క్రింది తరగతి వారే. ఈ ఎంక్లోజర్ ఉద్యమం వల్ల వ్యవసాయ రంగంనుండి నెట్టబడినవాళ్లు. ఈ"కంచెకట్టు" (Enclosure Movement) ఉద్యమం రెండు దశలుగా జరిగింది.

1) మొదటి దశ 16, 17 శతాబ్దాల్లో వచ్చింది. అప్పుడు చిన్నకారు రైతులు, కౌలుదార్లను భూస్వాములు పొలాల నుంచి గెంటేసి, గొర్రెల పెంపకంద్వారా ఉన్ని రాబట్టడానికి ఆ భూస్వాములు స్వాధీనం చేసుకున్నారు.

2) ఇక రెండవ దశ 18, 19 శతాబ్దాల్లో వచ్చింది. అప్పుడు యిదే "కంచెకట్టు" పద్ధతులు మరో ప్రయోజనం కోసం వచ్చేయి. పొలాల్ని వ్యాపార పరంగా|మెరుగుపరిచిసాగుచెయ్యడం అన్నదే ఆ ప్రయోజనం.

ఈ రెండవ దశలో రాజు జారీచేసిన ఫర్మానాలు, పార్లమెంట్ ప్రైవేట్ యాక్ట్‌లని (Private Acts of Parliament) యింకా యితర మార్గాల్లోనూ రైతుల్ని పొలాల నుండి గెంటేశారు (యిలాంటి ప్రైవేట్ యాక్టులు 1700-1844 మధ్య కాలంలో 2,700 దాకా వున్నాయి ). 1883 నాటికి ఇంగ్లండ్, వేల్సులలో భూమి కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమైంది. 1.4 శాతం వున్న ప్రైవేట్ భూస్వాములు 73.9 శాతం భూమి కలిగియున్నారు. దీనివల్ల సాంకేతికంగా పురోగమించి, అధిక ఉత్పాదకత గల పెట్టుబడి దారీ సాగు పద్ధతులు పెరగడానికి దోహదం చేసింది. అయితే దీనివల్ల యిదేసమయంలో ఎలాంటి భూమిలేని శ్రామిక వర్గమూ అవతరించింది. తమ దగ్గరున్న ఒకే ఒక్క వస్తువు - శ్రమ శక్తి - అమ్ముకుంటే గాని పూట గడవని వర్గం యిది.

అలాంటి వాళ్లల్లో చాలా మంది పారిశ్రామిక కూలీలుగా బతకడానికి బస్తీలకూ చేరారని యిటీవలి దాకా అనుకుంటూ వుండేవాళ్ళు. యిటీవల ఈ సిద్ధాంతం గురించిన సందేహాలు తలెత్తాయి. పెట్టుబడి దారీ పద్ధతిలో వ్యవసాయ విప్లవం వచ్చింది కదా, అలాంటప్పుడు యీ బాపతు శ్రామికులు అక్కడా అవసరమే అన్న వాదన యిది. అయితే వ్యవసాయంలోనూ, కర్మాగారాల్లోనూ ఈ నూతన, వేతన శ్రామిక వర్గాన్ని వినియోగించుకుని ఉండవచ్చు.

B R A O U

అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

1. పారిశ్రామిక విప్లవం ముఖ్యలక్షణాలని కొన్నింటి గురించి రాయండి.

..........................................................................................................

2. కంచెకట్టే ఉద్యమంలోని (Enclosure Movement) లోని రెండు దశలూ యేమిటి?

(1) ..........................................................................................................

(2) ..........................................................................................................

3. ఈ కింది వాటిలో యేది సరైన జవాబో రాయండి.

(1) 16, 17 శతాబ్దాల్లో ఇంగ్లండ్‌లో భూస్వాములు చాలా కమతాల్ని ఎంక్లోజర్ ఉద్యమం ద్వారా ఎందుకు కబళించుకున్నారంటే

(అ) ధాన్యం పంటకి (ఆ) ఫ్యాక్టరీల నిర్మాణానికి

(ఇ) గొర్రెల పెంపకానికి (ఈ) అడవుల పెంపకానికి

2) 1700–1844 మధ్య ఇంగ్లండ్‌లో గ్రామీణ ప్రాంతాలనుంచి చాలా మంది పట్టణాలకి వలస పోవడం ఎందుకంటే

(అ) అక్కడ జీవనం మరింత సుఖంగా వుండడం

(ఆ) ఇంగ్లాండ్‌లో కరువులు రావడం

(ఇ) ఎడతెగని యుద్ధాలు (ఈ) వాళ్ళని భూముల నుంచి గెంటి వెయ్యడం.

## 8.3 వ్యవసాయంలో మార్కెట్, సరకుల ఉత్పత్తి

శ్రామికుడు పెట్టుబడి దారీ సంబంధాలు అని పిలిచే వాటి (అంటే శ్రమను అమ్ముకునే శ్రామికుడికి, ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం గల పెట్టుబడిదారునికీ) సమస్యనుంచి ముందుకు పోవడానికి యింకో మెట్టు యెక్కాలి. మనం యిప్పుడే అనుకున్న దానిమీద దృష్టి పెట్టడం ఆ మెట్టు. పారిశ్రామిక విప్లవానికి తోడుగా, దానికి ముందే వచ్చిన వ్యవసాయ విప్లవం. ఒకవైపు దానివల్ల వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంలో, ఉత్పాదకతలో గుణాత్మకమైన మార్పు వచ్చింది. మరో వైపున, వ్యవసాయాన్ని పెట్టుబడి దారీ పరిధిలోకి తేవడం వల్ల వచ్చిన ఉత్పత్తి సంబంధాలలో మార్పు.

వ్యవసాయ విప్లవం లేకుండా పారిశ్రామిక విప్లవం వచ్చి వుండేది కాదనడం అతిశయోక్తి ఎంతమాత్రం కాదు. ఎందుకని? పారిశ్రామికీకరణం అంటే వ్యవసాయం నుంచి పరిశ్రమ రంగానికి మానవ శ్రమని బదలాయించడం అవుతుంది. 1688లో ఇంగ్లాండ్‌లో ప్రత్యేకమైన పారిశ్రామికీకరణకు ముందు ఒక ప్రత్యేకమైన రీతిలో మానవ శ్రమ పంపిణీ జరిగిందని తెలుస్తోంది. గియొగరీ కింగ్ (Geogory King) వేసిన అంచనా ప్రకారం జనాభాలో 80 శాతం వ్యవసాయంలో వున్నారు. 20 శాతం వ్యవసాయేతర రంగంలో వున్నారు. 1800 సంవత్సర నాటికి వ్యవసాయరంగం వాటా సుమారు 40 శాతం కాగా, 1901 నాటికి 8.5 శాతం గాను వుంది. దీన్ని బట్టి వ్యవసాయ వృత్తుల నుంచి ఎంత పెద్ద బదలాయింపు జరిగిందో తెలుస్తుంది. అందుచేత వ్యవసాయరంగంలో తలసరి ఉత్పత్తి స్థాయి పెరిగితేనే వ్యవసాయోత్పత్తుల్లో తీవ్రమైన తరుగుదలని ఆపగలరు.

1850 దాకా బ్రిటన్ ఆహారదినుసులకి సంబంధించి దాదాపు స్వయం పోషకంగా వుంది. అదీగాక, పారిశ్రామికీకరణ అంటే పట్టణీకరణ అని కూడా చెప్పవచ్చు. గ్రామ ప్రాంతాలమీద, ముఖ్యంగా ధాన్య గింజలకు సంబంధించి,

BRAOU

పట్టణాల ఒత్తిడి పెరిగింది. ధాన్యం గింజల కొరత నగరాలలో పెద్ద తలనొప్పి తెచ్చి పెట్టవచ్చు. ఏమంటే, ముఖ్యంగా అస్థిర శ్రామిక వర్గం, అడపా దడపా పని దొరికే జనాభా వుండడం వల్ల యీ సమస్య తలెత్త వచ్చు. ఇంకా ముఖ్యమైంది. స్వదేశీ మార్కెట్ల అభివృద్ధిలో వ్యవసాయరంగానికి, పారిశ్రామిక రంగానికి మధ్య పరస్పరాధీనత గుర్తించబడింది. పరిశ్రమల్లో పెట్టిన పెట్టుబడిలో కొంత గ్రామీణ లేదా దేశవాళీ బ్యాంకుల నుంచి వచ్చిందే (ఇంగ్లీషు "సిటీ బేంక్"లని పిలిచే ప్రాంతాల నుంచి, యివి విదేశీ వాణిజ్యానికీ, బదలాయింపులు వగైరాలకీ సేవలు అందించేవి) వ్యవసాయరంగంలో మిగులుగా వున్న శ్రామికుల్ని పారిశ్రామికరంగం ఇముడ్చుక ది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ క్షేత్రాలకీ శ్రామికుల అవసరం వుంది. వ్యవసాయోత్పత్తులకి వికసిస్తూవున్న పారిశ్రామిక పట్టణాల్లో విస్తరించే గిరాకీ వుందన్న సంగతి సరేసరి.

### 8.3.1 వ్యవసాయిక విప్లవం:

విప్లవం అని చెప్పదగ్గ మార్పులు వ్యవసాయిక రంగంలో ఎలా వచ్చేయో విశ్లేషణ చేద్దాం. వ్యవసాయ ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం వల్ల వచ్చిన మార్పులు, ఈ ఉత్పత్తి క్రమంలో నిమగ్నమైన ప్రజల సంబంధాలలో వచ్చిన మార్పులూ యిందులో వున్నాయి. ఈ రెండు రకాల మార్పులూ ఒక దానితో ఒకటి పెనవేసుకుని వున్నాయి. మన చర్చ సౌలభ్యం కోసమే వాటిని విడి విడిగా చూస్తున్నాం. ఉదాహరణకు, భారీయంత్రాల వినియోగం లేదా పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేసిన రసాయన ఎరువులని భారీ స్థాయిలో వాడడం అంటే పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడం అవసరం. పెద్దపెద్ద వ్యవసాయ క్షేత్రాలు వుంటేనే యంత్రాలని పొదుపుగా వాడడం సాధ్యమవుతుంది. అలాగే సాగుకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడానికి భారీ కమతాలు వుండాలి. అప్పుడే ఈ రకం వ్యవసాయానికి అనుకూలంగా వుంటుంది. అందుచేత చిన్న చిన్న కమతాలు వున్న చిన్న చిన్న రైతులు భూస్వాముల చేతుల్లో తమ భూమిని పెట్టారు. వాళ్ళు భారీ కమతాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం నిమిత్తం పెద్ద మొత్తాల్లో పెట్టుబడులు పెట్టగలరు.

వ్యవసాయంలో వచ్చిన సాంకేతిక మార్పులు చాలా విస్తృతమైనవి. ఈ కింది మార్పులు మరింత ముఖ్యమైనవి:

i) నేల పునరుద్ధరణ వల్ల సాగుకింద వున్న భూమి పెరిగింది. బాడవల్ని (Swamps), చిత్తడినేలల్ని (Marshes) ఆధునిక పరికరాలైన పంపులద్వారా నీరు తోడేసి సాగుచేశారు. 1800 - 1900 మధ్య కాలంలో ఇంగ్లండ్‌లో 7,50,000 ఎకరాల భూమి కొత్తగా సాగులోకి తేబడింది

ii) ముమ్మర సాగుపద్ధతుల వల్ల, కొత్త పంట మార్పిడి పద్ధతుల వల్ల ఎకరం ఒక్కంటికి వచ్చే దిగుబడి పెరిగింది.

iii) కొంత మేరకు ఆధునికీకరణ జరిగింది. ఉదాహరణకు 1870లో ఇంగ్లండ్ లాంటి చిన్న దేశంలో 40,000 కోత యంత్రాలు వున్నాయి. ఈ సంఖ్య జర్మనీ, ఫ్రాన్స్ దేశాలలో వున్న మొత్తం సంఖ్యలు ఎక్కువ.

మొత్తంగా చూస్తే ఇంగ్లండ్ వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల కనిపించింది. 1700 సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా తీసుకుంటే, అంటే 100గా అనుకుంటే, సూచీ సంఖ్య 1750లో 111, 1800లో 143 గా వుంది. అక్కడి నుంచి 1850ల నాటికి సాంవత్సరిక సంయుక్త (Compound) ఉత్పత్తి స్థాయి 1.5 శాతం అయింది.

### 8.3.2. వ్యవసాయరంగంలో పెట్టుబడిదారీ సంబంధాలు:

ఇక వ్యవసాయిక విప్లవంలో వచ్చిన మరో పరిణామం అది వ్యవసాయ సంబంధాల్లో పెట్టుబడిదారీ సంబంధాలు పెరగడం. ఈ ధోరణి యూరప్‌లో సామాన్యంగా వున్నదే కాని ఒకదేశంలో ఒక్కోరకంగా సాగింది. ఒక ధోరణిలో పెద్ద భూస్వాములు, తరచుగా ప్రభుత్వ అధికారుల సహాయంతో, చిన్న రైతుల్ని గెంటేసి కమతాల్ని పటిష్టం చేసుకోవడం కనిపిస్తుంది. ఇంగ్లండ్‌లో ఎన్‌క్లోజర్ ఉద్యమం (Enclosure Movement) 18, 19 శతాబ్దాల్లో ఎలా జరిగిందో చూశాం. అది సరిగ్గా ఈ ధోరణిదే. యిందులో గ్రామ సమిష్టి భూముల్ని, అంటే గ్రామస్థులందరూ పశువుల మేతకీ వగైరాలకీ వాడుకునే భూముల్ని, స్వాధీనం చేసుకోవడం, బంజరు భూముల్ని కబళించడం వుంది. స్కాండినేవియాలో ఇలాంటి సంఘటీకరణే స్వచ్ఛంద బదలాయింపు (1749 చట్టం) ద్వారా, తర్వాత బలవంతపు పునః పంపిణీ (1783,

1807, 1827 చట్టాలు) ద్వారా జరిగింది. ఫ్రాన్స్‌లో మరోరకం ధోరణి చోటుచేసుకుంది. 1789 విప్లవం తర్వాత చిన్న కమతాల రైతులూ, కౌలుదారులు మెటాయాగే (Metayage) (ఫలసాయంలో కామందుకు సగం యిచ్చేటట్టూ, కామందు విత్తనాలూ, పశువులూ వగైరా సాగుదారుకు అందించేటట్టూ వుండే కౌలు విధానం) పద్ధతిలో కలిసిన ధోరణి యిది. జర్మనీలోని పశ్చిమభాగం కూడా చిన్నకమతాల రైతాంగం వున్నటువంటిదే. అయితే జర్మనీ తూర్పుభాగంలో జంకర్స్ (Junkers) అని పిలిచే పెద్ద భూస్వాములు వుండేవారు. వాళ్లు గ్రామీణ ప్రాంతాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. రష్యాలో భూస్వామ్యదాసుల విమోచన (1861, 1863 సంవత్సరాల్లో చేసిన చట్టాలవల్ల) జరిగిన నాటి నుంచీ భూమి విషయంలో వివిధ అంతస్తులుగా వున్న రైతాంగం ఏర్పడింది. లెనిన్ "రష్యాలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి" అన్న గ్రంథంలో అలాంటి అంతస్తులు మూడింటిని చూపించాడు. అవి: (1) కులక్‌లు, వీళ్లకి భారీ వ్యవసాయ క్షేత్రాలుండేవి. వాటిని వాణిజ్య వ్యవసాయం వైపు నడిపించారు. ఆ వచ్చిన లాభాల్లో కొంత సొమ్ము వడ్డీకి అప్పు ఇచ్చేందుకు కేటాయింపబడేది. (2) మధ్యరకం రైతులు. వీళ్లు చిన్నకమతాలసాగుతో వాణిజ్య వ్యవసాయంలో బాగుపడలేక వడ్డీ వ్యాపారుల మీద, కులక్‌ల మీద ఎక్కువగా అప్పుకోసం ఆధారపడేవాళ్లు. (3) ఇక మిగతా వాళ్ళు మూడవ రకం గ్రామీణ శ్రామిక వర్గం. యిరవయ్యో శతాబ్దం ఆరంభంలో కనీసం సగం రైతుకుటుంబాలు వీళ్లవే. అసలు ఏ భూమిలేని వాళ్లు వీళ్లు. లేదా, ఓ సెంటో, గుంటో వున్నవాళ్లు. దాంతో శ్రమచేసి ఆదాయం సంపాదించుకోవడమే వీళ్లకి వున్న ఆధారం. అంటే వీరు అనేక రకాల శ్రమ చేసేవాళ్లు.

ఇప్పటి దాకా చెప్పుకున్న ఈ పరిస్థితిలో కీలకమైనది సంపన్న రైతాంగం చేతిలో సంపద కేంద్రీకృతం కావడం. అంటే రైతు రైతుగా వుండకపోవడం (de-peasanting) లేదా అంతకు ముందు దాకా అంతో యింతో సొంత భూమివున్న రైతు వ్యవసాయ కూలీగా మారడం. ఆరకంగా మనం ఇంగ్లండ్‌లో ప్రత్యేకంగా కనిపించిన పరిస్థితి మళ్లీ రావడం అన్నమాట. అంటే వాణిజ్య స్వభావంతో సంతరించుకున్న వ్యవసాయరంగం అంటే -- మార్కెట్ కోసం సరకులు ఉత్పత్తి చెయ్యడం, పెట్టుబడి దారీ సంబంధాలు పెరగడం అన్నమాట.

## 8.4 కర్మాగారం (Factory), యంత్రం (Machine)

వ్యవసాయరంగంలో ఇలా రెండు వర్గాల మధ్య పెట్టుబడిదారీ సంబంధాలు పెరిగాయి. వ్యవసాయోత్పత్తి సాధనాలు, ముఖ్యంగా భూమిపై అజమాయిషీగల వాళ్లు ఒకవర్గం. (ఈ వ్యవసాయ ఉత్పత్తి సాధనాలలో నాగలి, యంత్రం, పశుగణం లాంటివన్నీ వుంటాయి). ఇక అటుపక్క, తమకంటూ ఏ ఉత్పత్తి సాధనాలు వుండక కేవలం తమ శ్రమ శక్తిని అమ్ముకోవడం మీదనే ఆధారపడే మరో వర్గం. వ్యవసాయంలో ఆవిర్భవించిన ఈ సంబంధాల లాంటివే పారిశ్రామిక రంగంలో కూడా పెట్టుబడిదారీ సంబంధాలు అభివృద్ధిచెందాయి. ఇక్కడ కూడా ఒక పక్క, ఫ్యాక్టరీలు, పరికరాలు, యంత్రాలు చేతిలో వున్న యజమానులున్నారు. అటుపక్క వీళ్లమీదనే పూర్తిగా ఆధారపడ్డ పనివాళ్లు లేదా శ్రామికవర్గం వుంది. ఆ సొంతదార్లకీ, యీ పనివాళ్లకీ మధ్య పెట్టుబడి దారీ విధాన సంబంధాలు పెరిగాయి. కాని ఇక్కడే ఓ విషయాన్ని గమనించాలి. ఉత్పత్తి సాధనాలు చేతిలో వున్నంత మాత్రాననే పెట్టుబడిదారునికి ఏమీ ఒరగదు. మార్కెట్‌లో అమ్ముకోవడానికి వస్తువులో, సరకులో తయారుచేసేందుకు ఈ సాధనాలని ఉపయోగించవలసిన పనివాళ్లు కావాలి.

ఉత్పత్తి ప్రక్రియలో స్వంతదారులకీ, పనివాళ్లకీ మధ్య పెరిగే సామాజిక సంబంధాల్లో ఉత్పత్తి సాధనాలు నిర్వహించే పాత్రని బట్టే అవి పెట్టుబడిగా అవుతాయి. ఉదాహరణకి ఒక యంత్రం వుంది. అది అలానే నిరుపయోగంగా వుంటే ఏదో ఆస్తి మాత్రమే అవుతుంది. కాని దాని సహాయంతో పనివాళ్లు వస్తువులు తయారుచేస్తే అది పెట్టుబడి అవుతుంది. వస్తువుల అదనపు విలువని సృష్టించే క్రమంలో యజమానులు కార్మికులకు వేతనాలు విదిలించి లాభాన్ని సొంతం చేసుకుంటారు. ఆరకంగా నూతన కర్మాగార వ్యవస్థ, అంటే కొంత పెట్టుబడి పెట్టడాన్ని సూచించే పెద్ద, మెరుగైన యంత్రాలు వుండే చోటు మాత్రమే కాదన్నమాట. దీన్ని సామాజిక సంబంధాలు చారిత్రకంగా నియంత్రితమైన వ్యవస్థ అన్న నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. యిందులో రెండు వర్గాలు; పెట్టుబడిదారులు,

పారిశ్రామిక కార్మికులు ఉండే రంగం అని మనం అర్థం చేసుకోవాలి.

### 8.4.1. నూతన సాంకేతిక పరిజ్ఞానం:

కొత్త కర్మాగారాల్లో మెరుగైన పెద్దయంత్రాలు వున్నాయి; 18వ శతాబ్దం నాటి సాంకేతిక పరిజ్ఞానానికి అనువర్తింపచేసిన విజ్ఞాన శాస్త్ర విజయం యిది. ఈ విజయాలలో కొన్ని :

- ఇనుము, ఉక్కు పరిశ్రమలో రోలింగ్ మెషీన్ ఆవిష్కరణ (1754) హార్‌గ్రీవ్ స్పిన్నింగ్ జెన్నీ (1769). ఇది ఏకకాలంలో 8 నుంచి 120 దారాల్ని వడుకుతుంది.
- ఆవిరిశక్తిని పత్తిమిల్లుల్లో ఉపయోగపెట్టడం (1785)
- కార్ట్‌రైట్ (Carturight) పవర్‌లూమ్ (శక్తితో నడిచే మగ్గం) (1787)
- బౌల్టన్, (Boulton) వాట్స్‌ల (Wats) సంయుక్త కృషివల్ల ఉత్పత్తి అయిన తొలి ఆవిరి స్వయంచలన యంత్రం (Steam Locomotive) (1800-2)

ఇక మరింత సాధారణంగా జౌళి, ఇనుము, ఉక్కు, ఇంజనీరింగ్ పరిశ్రమల్ని విప్లవాత్మకం చేసిన అనేక ఆవిష్కరణలు. ఇంగ్లాండ్ తొలి పారిశ్రామికీకరణకు పునాదిగా వున్నటువంటివి.

ఏది ఏమైనా ఒక విషయాన్ని మాత్రం మనం దృష్టియందుంచుకోవాలి. ఒక ఆవిష్కరణగాని, ఒక కొత్తదాన్ని కనిపెట్టడంగాని వాటంతట అదే చారిత్రకంగా ప్రాముఖ్యం సంతరించుకోదు. ఉత్పత్తిలో అది ఉపయోగమవుతేనే ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. అందుకనే మనం ముందే ప్రస్తావించుకున్నట్లు సామాజిక ఆర్థిక వాతావరణం "పారిశ్రామిక విప్లవాని"కి అంత ముఖ్యం అయింది. ఈ వాతావరణంలోని మరో అంశం మానసిక దృక్కోణం. అది అభివృద్ధికి, శాస్త్రవిజ్ఞాన అనువర్తనకు అనువుగా వుండాలి. ఈ నేపథ్యం యూరప్‌లో పునరుజ్జీవన కాలం నాటి నుంచీ వుంది.

### 8.4.2. కర్మాగార వ్యవస్థ, కార్మికులు, చట్టం

నూతన యంత్రయుగంలో శ్రామిక వర్గానికి లేదా వేతన కార్మికులకు కర్మాగార వ్యవస్థ వల్ల యేం లాభం? మధ్యయుగాలనాటి వృత్తిపనివాళ్లని, లేదా తొలి పారిశ్రామిక యుగం పుట్టింగ్-ఔట్ (అమ్మకానికి సరకుల తయారీ) వ్యవస్థ నాటి వృత్తిపనివాళ్ల పరిస్థితిని గాని గుర్తుచేసుకుంటే ఇది మనకి స్పష్టమవుతుంది. ఈ పుట్టింగ్-ఔట్ పద్ధతి వల్ల వృత్తిపనివాళ్ల స్వేచ్ఛ కుదించుకుపోయిందనే సంగతి చూడనేచూశాం. ఫాక్టరీ వ్యవస్థ పెరగడంతో పెట్టుబడికి పారిశ్రామిక కార్మికుడు దాసోహం అనడం మరింత స్పష్టమైంది. అందుకు కారణాలు యివీ:

i) ఉత్పత్తి ప్రక్రియలో పెట్టుబడి దారుడో లేదా అతని తరఫు మనుషులే ప్రణాళిక తయారీదార్లు, నిర్వాహకులు, పని పర్యవేక్షకులు. (పుట్టింగ్‌ఔట్ పద్ధతిలో వర్తకుడు ఉత్పత్తి ప్రక్రియలో బయటనే వుండేవాడు)

ii) కర్మాగార యంత్రాలలో ఆవిరిశక్తినీ, తర్వాత కాలంలో విద్యుచ్ఛక్తినీ వినియోగించడం వల్ల ఒక కొత్త దశ వచ్చింది. 19వ శతాబ్దం నాటి ఫ్యాక్టరీ వ్యవస్థలో పని తీరుతెన్నుల్ని యంత్రాలు నిర్వహించేయి. పనివాళ్లు తదనుగుణంగానే, అంటే దాదాపు యంత్రాల్లో భాగంగానే, కేవలం పనిముట్లుగానే పనిచెయ్యాలి.

iii) ఫ్యాక్టరీలంటే చెల్లాచెదురుగా విస్తరించుకునివున్న ఉత్పత్తి తీరునుంచి కేంద్రీకృత ఉత్పత్తికి పరివర్తన అన్నమాట. యిక్కడ చాలామంది పనివాళ్లు ఒకే కప్పుకింద పనిచేస్తారు. ఉత్పత్తి ప్రక్రియకు సమీప్సితత్వం వస్తుంది. దీనివల్ల పారిశ్రామిక నగరాల్లోకి చాలామంది పనివాళ్లు కలిసికట్టుగా వస్తారు. దీనివల్ల పారిశ్రామిక వేతన కార్మికులు ఉమ్మడి ప్రయోజనాలతో, ఒక వర్గంగా తయారయి, ఒక చైతన్యం వాళ్లలో పెరిగింది.

ఆ రకంగా ఫ్యాక్టరీ వ్యవస్థలో సాంకేతిక పరిజ్ఞాన పురోగతివల్ల ఉత్పత్తిని అధికంచేసినా, దీనివల్ల పనివాళ్లు పెట్టుబడిదారీ వ్యవస్థకు దాసోహమనడం తప్పలేదు. పారిశ్రామికీకరణ తొలిదశలో నగరాలలోని ప్రజల, ముఖ్యంగా కార్మికులు, దిగువ తరగతులవాళ్ల జీవన ప్రమాణం తగ్గిపోయింది. ఛార్లెస్ డికెన్స్ సాహిత్యంలో మనకి యీ పరిస్థితి కళ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. ఆయన నవలల్లో చిత్రించిన సాంఘికదృశ్యం ఆయన సొంత అనుభవాలనుంచీ, పరిశీలనల నుంచీ జనించిన చీకటి దృశ్యమే. ఆయనలాగే చాలామంది కవులు, పండితులూ 19వ శతాబ్దం నాటి పారిశ్రామికత లోని 'చీకటి దయ్యంమిల్లుల' లోనూ కనిపించిన వికార పార్శ్వాలకు తీవ్రంగా ప్రతిస్పందించేవారు.

నగరాల్లో దిగువ తరగతుల దయనీయ స్థితికీ, వేతన కూలీలని దారుణంగా దోపిడీ చేస్తున్న పెట్టుబడిదారీ వైపరీత్యాలకీ మానవతావాదులు చలించారు. అదీగాక, పెట్టుబడి దారీ పారిశ్రామిక విధానంతో భవిష్యత్తు ముడిపడి వున్నవాళ్లూ, ప్రజల అసంతృప్తి జ్వాలలు చుట్టుముట్టకుండా సమాజంలో స్థిరత్వాన్ని కాపాడాలని ఆతృతగా ఎదురుచూచే వాళ్ళు ఈ దారుణ దోపిడీని అదుపు చెయ్యాలని ఆరాటపడ్డారు, సంస్కరణాత్మక శాసనాలు ప్రవేశపెట్టాలనుకున్నారు. అందుచేత, ప్రభుత్వం ఫ్యాక్టరీలలో పనిని నియంత్రించేందుకు ఫ్యాక్టరీచట్టాలని ప్రవేశపెట్టింది. దీని ద్వారా పిల్లల్ని పనిలో పెట్టుకోవడం ఆపాలి, స్త్రీలకు పనిగంటలు తగ్గించాలి, తర్వాత దీన్ని పురుషులకూ కూడా వర్తింపజేశారు. మొదట్లో తయారైన చట్టాలు (ఉదాహరణకు రాబర్ట్ పీల్ ప్రవేశపెట్టిన 1802 నాటి|ఫ్యాక్టరీచట్టం) నిష్ఫలమయ్యాయి. కాని తర్వాత వచ్చిన చట్టాలు (1833, 1844, 1847 నాటివి) ఈ లక్ష్యాలలో కొన్నింటిని సాధించాయి. ఈ ఫ్యాక్టరీ చట్టాల వల్ల ఒక లాభం వచ్చింది. ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లు ఇంగ్లండ్‌లో కార్మిక వర్గ స్థితిగతుల గురించి నివేదికలు తయారుచేశారు. పారిశ్రామిక పెట్టుబడి దారీ విధానంలో కార్మికవర్గ స్థితిగతుల గురించి విశ్లేషించేందుకు కారల్‌మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్‌లు యీ నివేదికలని వాడుకున్నారు.

1740, 1850 మధ్యకాలంలో కార్మిక జీవన ప్రమాణం ఏమాత్రం వెసులుబాటు యివ్వకుండా దిగజారి పోతూనే వుంది. 1850 నుంచీ వేతనాలస్థాయి, వినిమయ ప్రమాణాలూ క్రమేపీ మెరుగవుతూ వచ్చాయి. ఒక అంచనా ప్రకారం సగటు పట్టణ కార్మికుని నిజవేతనం 1860-1910 మధ్య సుమారుగా 60 శాతం వుంది. కార్మికవర్గంలోనే సామాన్య కార్మికుని జీవన ప్రమాణంకంటే హెచ్చుస్థాయి జీవన ప్రమాణం కలిగిన విభాగం వచ్చింది. మరింత నైపుణ్యం అవసరమైన ఉద్యోగాలలోనుంచీ, అజమాయిషీ విధులు నిర్వహించే వాళ్లనుంచీ ఈ విభాగం వచ్చింది. ఇలా కొంచెం మెరుగైన ఈ విభాగాన్నే "శ్రామిక వర్గదొరలు" (Labour aristocracy) అనేవారు

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం – 2**

1. ఇంగ్లండ్ వ్యవసాయ విప్లవానికి దోహదపడిన మూడు ప్రధాన నైపుణ్యాలు వ్రాయండి.

   i) ..............................................................................................................

   ii) ..............................................................................................................

   iii) ..............................................................................................................

2. లెనిన్ రష్యాలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధికి సంబంధించి గుర్తించిన మూడు వర్గాల అంతస్తులను యీ కింది వాటిలో యేవో చెప్పండి.

   i) వర్తకులు ii) కులక్‌లు iii) చేతివృత్తులవాళ్లు iv) మధ్యరకం రైతులు v) కౌలుదార్లు vi) శ్రామిక వర్గం vii) మేధావులు viii) సంపన్న రైతులు

3. 18వ శతాబ్దం నాటి ఇంగ్లండ్‌లో వచ్చిన మూడు ముఖ్య సాంకేతిక పరిజ్ఞాన ఆవిష్కరణలు ఏమిటో చెప్పండి.

   i)................................ ii)........................... iii)..........................

4. 19వ శతాబ్దంనాటి ఇంగ్లండ్ ఫ్యాక్టరీలలో పని పరిస్థితుల్ని మెరుగు పరచేందుకు దోహదపడిన ఫ్యాక్టరీ చట్టాల ముఖ్య పరిధులు ఏమిటో రెండింటిని చెప్పండి.

i)........................ ii).......................

## 8.5 పెట్టుబడి సేకరణ, లాభాపేక్ష

పెట్టుబడి మౌలికంగా ఎలా సేకరించ బడుతుందనేది ముందే చెప్పుకున్నాం. మిగులు లేదా లాభం పారిశ్రామిక ఉత్పత్తిలో ఎలా పెట్టుబడి నిలవని పెంచుతాయో చూశాం. పెట్టుబడి ఏ నిష్పత్తిలో పెరుగుతుందో అదే ఆర్థిక వ్యవస్థ పెరుగుదల అవకాశాలకు సూచికగా వుంటుంది. 17వ శతాబ్దంలో ఇంగ్లండ్ జాతీయ ఆదాయనిష్పత్తిగా మూలధన సంచయనం మూడు నుంచి నాలుగు శాతం మాత్రమేనని ఒక అంచనా. అది 1860 నాటికి 10 శాతంకు చేరింది. 19వ శతాబ్దం చివరి ఉత్తరార్ధం నాటికి 7, 8 శాతం మధ్య వుంది. పారిశ్రామికమైన జర్మనీ, అమెరికా లాంటి యితర దేశాల్లో పెరుగుదల తొలిదశలో పెట్టుబడి వృద్ధి యింకా యెక్కువగానే వుంది. (సాధారణంగా 12 నుంచి 15 శాతం దాకా) బహుశా ఇంగ్లండ్ వాస్తవంగా తక్కువ నిష్పత్తి నుంచి పారిశ్రామికం కాగలిగింది. దీనితో పోలిస్తే యితర దేశాలు పారిశ్రామికం అయ్యే పందెంలో తర్వాత చేరాయి.

### 8.5.1 పెట్టుబడి స్వరూపంలో మార్పులు

గమనించాల్సిన ముఖ్య అంశం ఏమిటంటే పెట్టుబడి ఫలానా ఫలానా నిష్పత్తిలో రూపుతీసుకుంది అన్నదికాదు, పెట్టుబడి స్వరూపంలో వచ్చినమార్పు. నూతన యంత్రయుగంలో మనం గమనించాల్సిన అంశం సాంకేతిక పరిజ్ఞానం మార్పు చెంది, దానివల్ల "స్థిర" (Fixed) పెట్టుబడి భాగం (అంటే యంత్రాలు, ఫ్యాక్టరీ) "అస్థిర" పెట్టుబడితో (ఫ్యాక్టరీ నడవడానికి అవసరమైన మానవ శక్తితో సహా యితర ముడుపులు) పోలిస్తే పెరిగింది. ఇది పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానంలో ఇది ముఖ్య లక్షణం. అదే సమయంలో పెట్టుబడి సరకుల తయారీకి మారడంతో, శ్రామికులూ అదే దిశలో నడిచేవారు. వ్యవసాయంలో శ్రామిక సంఖ్య ఎందుకు తగ్గిందో ఈ మార్పు వివరిస్తుంది. 17వ శతాబ్దం ఆఖరు నాటికి ఇంగ్లండ్‌లో 80 శాతంగా వున్న శ్రామిక సంఖ్య 19వ శతాబ్దం ఆరంభం నాటికి 40 శాతానికీ, 1901 నాటికి 8.5 శాతానికీ పడిపోయింది.

ఇంగ్లండ్‌లో పారిశ్రామికీకరణ జరుగుతున్నది. ఈ దశలో వ్యవసాయం ప్రాముఖ్యం తగ్గిపోతూవచ్చింది. ఇది జాతీయ ఆదాయానికి వ్యవసాయ రంగం అందించిన వాటలో ప్రతిఫలించింది. ఈ వాటా 1750లో 40 నుంచి 45 శాతం దాకా వుంటే, 1851 నాటికి 20 శాతానికి, 1881 నాటికి 10 శాతానికి పడిపోయింది. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానంలో వున్న లక్షణం ఏమిటంటే, విదేశీ వాణిజ్యం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామిక దేశాలు మమేకం కావడం. 1680 నాటి ఇంగ్లండ్‌లో జాతీయాదాయంలో ఇంగ్లీషు ఎగుమతుల విలువ 5 నుంచి 6 శాతం వుంది. సుమారుగా వేసిన అంచనా ప్రకారం ఈ నిష్పత్తి 1790లో 14 శాతం, 1880లో 36 శాతం వుంది. పెట్టుబడి సంచయనానికి ఈ ఆదాయమే పెద్ద సాధనం అయింది. ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం తారస్థాయికి చేరుకున్నాక పెరుగుదల నిష్పత్తి కళ్లుచెదరగొట్టేటంత పెరిగింది. ఇది నికర జాతీయ ఆదాయం (Net National Income) తలసరి (1900 నాటి స్థిర ధరలతో) 1855లో వున్న 18.3 నుంచి 1890 నాటికి 37.8కి, 1910లో 41.9కి పెరిగింది.

### 8.5.2 పెరుగుదలలో చక్రీయ (Cyclical)దశలు

ఏది ఏమైనా ఇంగ్లండ్, ఇతర దేశాలలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధిలో గుర్తుంచుకోవాల్సిన ప్రధాన చారిత్రక లక్షణం ఏమనగా, అది అభివృద్ధి చెందుతూవున్నా మధ్యమధ్యలో మాంద్యం, స్తబ్దత చోటుచేసుకుంది. పారిశ్రామిక సరకులకు—పెద్ద గిరాకీ వున్న దశలు, సరకు ఉత్పత్తిలో భారీ పెట్టుబడులు వున్నదశలు, జేబులు పట్టనంత లాభాలు వచ్చిన దశలు (పారిశ్రామిక విజృంభణ వున్నదశలు) ఒకపక్క, వాటి వెనకాలే గిరాకీ లేకపోవడం, పెట్టుబడులు తగ్గిపోవడం, కర్మాగార లాభాలు తగ్గిపోవడం లాంటి (ఆర్థిక మాంద్యం) పరిస్థితులు మరోపక్క వచ్చేవి.

ఇవి వివిధ కాలాలలో, చక్రీయ (Cyclical) క్రమంలో, పునరావృతమయ్యేవి. ఈ చక్రీయ ధోరణిని చాలామంది చరిత్రకారులు, ఆర్థిక వేత్తలు అధ్యయనం చేసి, వారు స్వల్పకాలిక చక్రీయ దశలు, 8 నుంచి 10 సంవత్సరాలైతే, మధ్యకాలపు చక్రీయ దశలు, 50 సంవత్సరాలైతే దీర్ఘకాలిక చక్రీయ దశలు అని గుర్తించారు.

పశ్చిమ యూరప్ పారిశ్రామికీకరణలో ఈ మూడు దశలూ ఉన్న కాలాలు ఏవనగా : i) 1789-1815 మధ్యకాలం - ఈసంవత్సరాలలో విప్లవాలూ, నెపోలియన్ యుద్ధాలు ముమ్మరంగా వున్నాయి; ii) 1845-1873 మధ్యకాలం - ఈ కాలంలో జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు పారిశ్రామికీకరణ కోసం రంగంలోకి దూకాయి; iii)1895-1919 మధ్యకాలం - ఇది మొదటి ప్రపంచయుద్ధానికి దారితీసిన దశ, యుద్ధం సంభవించిన దశ, ఇక తీవ్ర ఆర్థిక మాంద్యంవున్న దశ 1873-1895 మధ్యకాలం. దీన్ని విపత్కర ఆర్థిక మాంద్యం దశ అన్నారు. 1929-35 మధ్యవున్న దశ. యీ సంవత్సరాలలో దాదాపు యావత్ప్రపంచాన్ని కుదిపివేసిన దారుణ ఆర్థిక మాంద్యం సంభవించింది.

## 8.6 పెట్టుబడిదారీ విధాన వ్యాప్తి

ఇంగ్లండ్‌లో 18వ శతాబ్దం మలిదశలో ఆవిర్భవించిన పారిశ్రామిక పెట్టుబడిదారీ విధాన రూపం యితర యూరప్ దేశాలకు 19వ శతాబ్దం మధ్యనుంచే వ్యాపించడం మొదలైంది. యిరుగుపొరుగు దేశాలైన జర్మనీ, ఫ్రాన్స్‌లకు పారిశ్రామిక విప్లవం తక్షణమే ఎందుకు విస్తరించలేకపోయింది? యిందుకు అనేక కారణాలు చెప్పారు. ఒక కారణం, ఈ దేశాల ఆంతరంగిక మార్కెట్ శిథిలంగా వుండడం. ఉదాహరణకు జర్మనీలో 1871దాకా రాజకీయ ఏకతలేక పోవడం. ఫ్రాన్స్‌లో వాణిజ్య ప్రాంతాలూ, అనేక అంతర్గత సుంకాల పద్ధతులూ వుండడం. దీనికితోడు విప్లవయుద్ధాలూ, నెపోలియన్ యుద్ధాలూ 1789 నుంచి 1815 దాకా సాగడం. వీటివల్ల యూరప్ ఖండం మొత్తంమీద ఇంగ్లండ్ నుంచి వేరై దూరంగానే వుంది. ఇంగ్లండ్‌లో ఆ సమయంలో కొత్తయంత్రాలూ, సాంకేతిక పరిజ్ఞానం పారిశ్రామిక రంగాన్ని మార్చివేస్తున్నాయి. యూరప్‌ఖండంలో నుంచీ బూర్జువా వర్గం హోదా, బలం ఇంగ్లీషు బూర్జువా వర్గం హోదా, బలంకంటే బహుశా తక్కువగా వుండడమూ యిందుకు కారణం అయివుండవచ్చు.

1789 నుంచీ, ముఖ్యంగా నెపోలియన్ పాలన నుంచీ, యూరప్ ఖండంలోని బూర్జువా వర్గానికి మంచి రోజులు వచ్చాయి. పెట్టుబడిమీదా, శ్రామికుల చలనం మీదా ఉన్న అనేక ఫ్యూడల్ పరిమితులు రద్దయ్యాయి. మొదటగా ఫ్రాన్స్‌లో, తర్వాత యితర యూరప్ దేశాల్లో అలా జరిగింది. జర్మనీలో దేశీయ మార్కెట్ మొదట అనూహ్యమైన రీతిలో ఏకం అయింది. సుంకాల ఒప్పందం ద్వారా (జోల్‌వెరిన్ (Zollverian) 1834) తర్వాత రాజకీయ ఏకీకరణద్వారా (1871లో బిస్మార్క్ సాధించిన విజయం యిది) యిలా జరిగింది. ఫ్రెంచి విప్లవం వల్ల సాంకేతిక పరిజ్ఞాన ఉత్కృష్టత పెంపొందించడానికి ఎకోల్‌పాలిటెక్నిక్ (Ecole Polytechnique) స్ఫూర్తి వచ్చింది. నూతన ఫ్రెంచి, ఇంగ్లీషు నమూనాల మీద వాణిజ్య, కార్పొరేట్ చట్టాలని పునః పరిశీలించడం జరిగింది. పెట్టుబడిదారీ వ్యాపారానికి తగిన రీతిలో న్యాయపర వ్యవస్థాత్మక నిర్మాణాన్ని అందించడానికి యిలా జరిగింది. 1850-70 మధ్య కాలంలో ఈ క్రమానికి దోహదపడే మరొరెండు యితర పరిణామాలు ఉన్నాయి అవి:

i) 1870లో రైల్వే మార్గాలు 15 వేల మైళ్లనుంచి 50 వేల మైళ్లకు విస్తరించాయి.

ii) 1850లలో కాలిఫోర్నియా, ఆస్ట్రేలియాలలో ఎగసిపడ్డ బంగారు వేట ఫలితంగా స్వల్ప ద్రవ్యోల్బణ పరిస్థితులు రుణ విస్తరణ పరిస్థితులూ వచ్చాయి.

పర్యవసానంగా జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు పారిశ్రామిక పందెంలో ఇంగ్లండ్‌ని అందుకున్నాయి. ఈ దేశాల ఉత్పత్తులూ ప్రపంచ మార్కెట్‌లోకి వచ్చాయి. ఈ శతాబ్ది ఆరంభం నాటికి ఇంగ్లీషు వాళ్లకి బెదురు పట్టుకుంది.

BRAOU

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం-3

1) 17వ శతాబ్ది నుంచి 1901 దాకా ఇంగ్లండ్‌లో వ్యవసాయ శ్రామిక వర్గం 30 శాతం నుంచి 8.5 శాతానికి తగ్గింది. ఎందుకని?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

2) పశ్చిమ యూరపియన్ పారిశ్రామికీకరణలోని మూడు ముఖ్యదశలు ఏవి?

i)................................ ii) ................................ iii)................................

3. పారిశ్రామిక విప్లవం ఇంగ్లండ్ తర్వాత ఫ్రాన్స్, జర్మనీ దేశాలకు చాలా కాలం తర్వాత గాని ఎందుకు చేరలేదు? రెండు కారణాలు చెప్పండి.

i) ..............................................................................................................................

ii) ..............................................................................................................................

## 8.7. వ్యక్తిశ్రేయోవాదం ఆవిర్భావం

హబ్స్ కాలం నుంచీ బ్రిటిష్ బూర్జువా వర్గం పెరగడంతోబాటు వ్యక్తిశ్రేయోవాదం ఆవిర్భవించడం జరిగింది. అయితే, పారిశ్రామిక విప్లవకాలంలోనే, అంటే 18, 19 శతాబ్దాలలో, మొత్తం రాజకీయ సంబంధ భావాలు అభివృద్ధి చెంది అవి రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో ఫలవంతమయ్యాయి. తీవ్రవాదానికి వ్యతిరేకంగా సంప్రదాయవాదుల నుంచి తీవ్రమైన నిరసన వచ్చిన కాలమూ యిదే. యీ తీవ్రవాద ధోరణులు ఇంగ్లీషు శ్రామిక వర్గంలో నుంచీ, బ్రిటిష్ ఛానెల్ అవతలి వేపువున్న విప్లవ ఫ్రాన్స్‌నుంచీ పుట్టుకొస్తున్నాయి. మధ్యతరగతివాళ్లు కొంత ఉదారంగానే వున్నారు. ఎక్కడో ఓ చోట గిరి గీసుకోవడం తెలివైందని భావించారు. లేకపోతే పరిస్థితి (సామాజిక అంతస్తులు) తల్లకిందులవుతందనిపించింది. అరకంగా రెండు విరుద్ధ ధోరణులు మనకి కనిపిస్తున్నాయి. ఈ విషయాన్ని, 19వ శతాబ్దం నాటి ఇంగ్లండ్ ప్రజాస్వామిక ఉదారవాద సంప్రదాయాల కీర్తిగానంలో తరచుగా విస్మరిస్తూ వున్నారు.

19వ శతాబ్దంనాటి ఉదారవాదం (యిక్కడ ఇంగ్లండ్ టోరీ/కన్సర్వేటివ్ పార్టీలకు ప్రతికక్షిగా వున్న లిబరల్‌పార్టీ గురించి మనం చర్చించుకోవడంలేదు). ప్రాథమికంగా ఆర్థిక వ్యక్తి శ్రేయోవాదం నుంచీ, స్వేచ్ఛా వ్యాపారం నుంచీ, ప్రభుత్వ జోక్యం కూడదనడంనుంచీ, స్వేచ్ఛా వాణిజ్యం, అంటే విదేశీవాణిజ్యంమీద పన్నులు విధించడం, వ్యాపారంలో ఏ పరిమితులూలేని పోటీ వుండాలనే వాదన నుంచీ పుట్టుకొచ్చింది. రాజకీయంగా దీని అర్థం ఏమిటంటే ప్రభుత్వ పాలన కనీస స్థాయిలోనే వుండడం; స్వంత ఆస్తికి రక్షణ, వ్యక్తులకు పౌరహక్కులు. ఈ కార్యక్రమాల వెనక ఒక భావజాలం వుంది. అది పటాటోపంలేకుండా, చర్చిని పట్టించుకోకుండా ఒక లౌకిక, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే మొగ్గతో వుంది. సమాజ భద్రతకు భంగం కలిగించని స్వేచ్ఛాయుత ఆలోచనకు ప్రోత్సాహం వచ్చింది. ఇతర యూరప్ దేశాల సామ్రాజ్యాలల్లో వలసల్లో మ్రగ్గే ప్రజలపట్ల, బానిసల పట్ల, అణగారిన జాతులపట్ల ఒకరకమైన సానుభూతిని సామాన్యంగా ప్రదర్శించడం జరిగింది. మధ్యతరగతి మొగ్గు ఉదారవాదం వైపే వుంది. అయితే అది అందుకు తగ్గట్టుగా వెల్లడించనూలేదు. మేధావివర్గం నుంచి అందిన తోడ్పాటు వర్గ ప్రయోజనాలని దాటి ముందుకు పోయేటట్టు చెయ్యనూలేదు.

### పార్లమెంటరీ తరహా ప్రభుత్వం :

ఉదారవాదం సాధించిన గొప్ప విజయం ఒకటుంది: అది ఇంగ్లండ్‌లో పార్లమెంటరీ, ప్రాతినిధ్య రాజ్యాంగ బద్ధ తరహా ప్రభుత్వాన్ని పదిల పరచడం. ఇది వోటు హక్కుని విస్తరింపచేసింది. ప్రాతినిధ్య పద్ధతిని సంస్కరించింది. ఎలా సంస్కరించిందంటే ఇక ఎన్నటికీ వూపిరి పీల్చుకోలేని విధంగా భూస్వామ్యప్రభువుల, కులీనపాలన, సంపన్నవాణిజ్య వేత్తల, స్వల్పవిభాగాల పాలనను అంతమొందించింది. కొత్తగా వచ్చిన పారిశ్రామిక నేత్తలూ, మధ్యతరగతులూ

పార్లమెంటరీ సంస్కరణల కోసం వత్తిడి చేశారు. వాళ్లకి జెర్మీ బెంథామ్, జేమ్స్ మిల్ లాంటి మేధావుల ... లభించింది. దీనిఫలితంగా 1832, 1867 నాటి రిఫార్మ్ చట్టాలు వచ్చాయి. వీటివల్ల ఆస్తి, ... చాలామంది శ్రామికులకు వోటు హక్కు విస్తరించింది. దీనితో ఇంగ్లండ్‌లోని నూతన పారిశ్రామిక నగరాల ... ప్రాముఖ్యం పెరిగింది.

అయితే యిదే సమయంలో కొంతమంది పేరున్న ఇంగ్లీషు ప్రజలు. శ్రామికుల్లో సోషలిస్టు భావాలు గల ట్రేడ్ యూనియన్ తత్వాన్ని గట్టిగా నిరుత్సాహపరిచేందుకు ప్రయత్నించారు. వీళ్లలో ఉదారవాదులూ వున్నారు, కన్సర్వేటివ్‌లూ కూడా వున్నారు. వీరు ఫ్రెంచి విప్లవ భావాల ప్రభావాన్ని శాయశక్తులా అడ్డగించ ప్రయత్నించారు. కార్మికుల ప్రతిఘటనను అణచివేసిన ఒక గొప్ప ఉదాహరణ "పీటర్‌లుక్ హత్యాకాండ". ఇది 1819లో కార్మికులు సభ జరుపుతూ వుండగా పోలీసులు దాడిచేశారు. దాని ఫలితంగా పై సంఘటన జరిగింది. ఆ సమయంలోనే కుట్ర అన్న ఆరోపణతో ట్రేడ్ యూనియన్ నాయకులను ప్రాసెక్యూట్ చెయ్యడానికి కాంబినేషన్ చట్టాన్ని వాడుకున్నారు.

1830-39లో సమాజంలోని క్రిందిస్థాయి వాళ్ల ఓటు హక్కు కోసం లేవదీసిన చార్టిస్టు (Chartist) ఉద్యమాన్ని ప్రభుత్వం గట్టిగా అడ్డగించింది. 1859 దాకా కూడా శాంతియుత ప్రదర్శనల హక్కు చట్టబద్ధంగా గుర్తించబడలేదు. (ట్రేడ్ యూనియనిజం చరిత్ర 19వ శతాబ్దం తొలిదశనుంచీ వున్నా) ట్రేడ్ యూనియన్ల పూర్తిస్థాయి గుర్తింపు 1875 నాటికి గాని రాలేదు. 19వ శతాబ్దం మధ్యనుంచి, ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల్ని వ్యవస్థీకరణం చెయ్యాల్సిన అవసరాన్ని, కార్మిక వర్గాన్ని పార్లమెంటరీ ప్రాతినిధ్య వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాల్సిన అవసరాన్ని ఇంగ్లండ్‌లో గుర్తించలేదు. ఏది ఏమైన యూరప్ ఖండంలో ఈ అవసరాన్ని గుర్తించడంలో వైఫల్యమే 1848లో లేచిన విప్లవ తిరుగుబాట్లకి కారణం అనవచ్చు. (1848లో అనేక యూరప్ దేశాలలో విప్లవాలు వచ్చాయి).

## 8.8 ప్రపంచ విభజన - వలసలు

యూరప్‌లో పెట్టుబడి వృద్ధి జరిగే తొలిదశ (ప్రాథమిక) క్రమంలో ఆసియా, అమెరికాలను కొల్లగొట్టడమూ, వ్యాపార పెట్టుబడిదారీ విధాన వాణిజ్యలాభాలూ ప్రముఖ పాత్రవహించాయి. ఈ విషయం ముందే చూశాం. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం పెరిగింది. దాంతో అభివృద్ధి చెందిన యూరప్ దేశాలు అ) చవకగా ముడి పదార్థాలు లభ్యం అవడంకోసమూ ఆ) పారిశ్రామిక వినిమయ వస్తువుల మార్కెట్ కోసమూ ఇ) మిగులు పెట్టుబడిని ఆసియా, దక్షిణ అమెరికా, ఆఫ్రికా ఖండాల్లో మదుపు పెట్టేందుకు తగ్గ మార్గాల కోసమూ అన్వేషించడం మొదలు పెట్టాయి. ఈ నూతన దోపిడీ సంబంధం పెట్టుబడిదారీ విధానంలో తప్పనిసరిగా వుండేదేనని వి.ఐ. లెనిన్ అభిప్రాయపడ్డాడు. సంపద, ఆదాయం పంపిణీ అందరికీ సమంగా లేదు. అంటే సమాజంలో తక్కువ వేతనాలు వచ్చే కింది శ్రేణుల వాళ్ల "వినిమయం తక్కువ" అని అర్థం. దానితో వస్తువుల కోసం గిరాకీ తగ్గిపోతుంది. అందుచేత పారిశ్రామిక వేత్తలు సరకుల మార్కెట్లకోసం విదేశాలకేసి చూశారు. పెట్టుబడిదారీ విధానం మరింత పురోగమించిన దశ చేరాక, ద్రవ్య పెట్టుబడి, బ్యాంకుల రూపంలో సాధించిన పారిశ్రామిక గుత్త నియంత్రణ, పెట్టుబడిదారీ విధానాన్ని విదేశాల్లో మరింత లాభదాయక పెట్టుబడులు పెట్టేటట్టు చేసింది. ముఖ్యంగా వలసల్లో అలా జరిగింది. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం ఫ్రాన్స్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA) లాంటి దేశాల్లో విస్తరించింది. దానితో ఆ దేశాలు తమ దేశీయ పరిశ్రమల్ని టారిఫ్ (Tariff) గోడలు కట్టి పదిలంచేసుకున్నాయి. మిగులు పెట్టుబడిని మదుపు పెట్టి, పారిశ్రామిక సరకుల్ని అమ్మి, అధిక లాభాలు దండుకోగల ప్రాంతాలు ఏవనగా ప్రతి పారిశ్రామిక దేశానికి చెందిన వలసలే. సామాన్యంగా యూరప్ దేశాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతూ వుంటే, పెట్టుబడి దారీవర్గం, ఆ వర్గం ఆధిపత్యం గల ప్రభుత్వాలు యితర దేశాలతో తీవ్రమైన పోటీలోకి దిగాయి. ఆరకంగా యూరప్ దేశాలు ప్రపంచాన్ని వలసలుగా, అర్థవలసలుగా, పలుకుబడి చెల్లే ప్రాంతాలుగా విభజించుకున్నాయి. ఈ క్రమంలోకి లాక్కుని వచ్చిన ఆఖరి ఖండం ఆఫ్రికా, 1780 నుంచీ యిలా జరిగింది.

BRAOU

మళ్లీ మనం బ్రిటన్ దేశాన్ని నమూనా తీసుకోవచ్చు. బ్రిటన్ ముడి సరుకులను వలసలనుంచి దిగుమతి చేసుకునేది. భారత్, ఈజిప్టు దేశాలనుంచి పత్తిని, వెస్టిండీస్ నుంచి పంచదారనీ, మలయానుంచి తగరాన్నీ, రబ్బర్‌నీ, నైజీరియానుంచి పామ్ ఆయిల్‌నీ, దక్షిణ ఆఫ్రికా నుంచి వజ్రాలు, బంగారాన్ని, యింకా అలా అలా ముడిపదార్థాలని దిగుమతి చేసుకునేది. బ్రిటన్ అర్ధవలస దేశాలైన అర్జెంటీనానుంచి గోధుమనీ, అవుమాంసాన్ని (Beef), చైనానుంచి తేయాకునీ, చిలీనుంచి నైట్రేట్స్‌నీ, రాగినీ, బ్రెజిల్‌నుంచి కాఫీనీ దిగుమతి చేసుకున్నది వలసలు పారిశ్రామిక ఉత్పత్తుల మార్కెట్ కోసం చాలా కీలకమయ్యాయి. ఉదాహరణకు 1840లో చైనా, భారతదేశాలు రెండు కలిపి బ్రిటిష్ జౌళి ఎగుమతులలో 22 శాతం ఖరీదు చేశాయి. 1893 నాటికి ఒక్క భారతదేశమే యీ జౌళి ఎగుమతుల్లో 40 శాతం ఖరీదు చేసింది. యిక విదేశాలలో బ్రిటిష్ పెట్టుబడుల విషయానికి వస్తే, 39 శాతం వలసల్లో పెట్టినదే. ఆసియాలోని వలస, అర్ధవలస దేశాలలో ఈ పెట్టుబడులు 14 శాతం వుంది. ఆఫ్రికా వాటా 11 శాతం వుంది (1870-1914), మొత్తం మీద యితర యూరప్ దేశాలతో చూస్తే పెట్టుబడి మదుపు ప్రాంతాలుగా బ్రిటన్‌కి వలసలు అంత ప్రాముఖ్యం వున్నవికాదు. బ్రిటన్‌కి వలసలు ముడిసరకు వనరులుగా, పారిశ్రామికంగా తయారు చేసిన వస్తువులకు మార్కెట్‌గా మరింత ముఖ్యంగా కనిపించాయి.

పెట్టుబడిదారీ విధాన ఫలితంగా వచ్చిన ఆర్థిక సామ్రాజ్యవాదాన్ని వి.ఐ. లెనిన్ విశ్లేషించాడు. ఆయన అలా విశ్లేషిస్తే భారతదేశ పండితులైన దాదాభాయ్ నౌరోజి, ఆర్.సి.దత్, ఎమ్.జి. రానడే వలసల స్థానిక ఆర్థిక వ్యవస్థమీద దాని ప్రభావాన్ని విశ్లేషించారు. వలసవాదం అంటే వలసల్లోని చేతివృత్తి నిపుణుల పరిశ్రమల విధ్వంసం అనీ, ఆధునిక పరిశ్రమ అభివృద్ధికి అవరోధమనీ, ముడిసరకుల విదేశీ దోపిడీ అనీ, ఖనిజవనరుల దోపిడీ అనీ, వలసల నుంచి సామ్రాజ్యవాద దేశాలకు సంపద తరలిపోవడమనీ ఈ పండితులు విశ్లేషించారు. కాలక్రమేణా పారిశ్రామికంగా పురోగమించిన దేశాలు అనుసరించిన సామ్రాజ్యవాద తత్త్వం తీవ్ర విమర్శలకు గురైంది. దానినుంచి భారత దేశంలో జాతీయోద్యమం పుట్టుకొచ్చింది.

అవగాహన ప్రశ్నలు -- అభ్యాసం -- 4

1. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధాన ఆవిర్భావం వల్ల వ్యక్తి శ్రేయోవాదమూ, ఉదారవాదమూ పెరగడానికి దోహదం కలిగిందంటారు. ఈ అంశాన్ని క్లుప్తంగా వివరించండి.

..................................................................................................................

..................................................................................................................

..................................................................................................................

2. వలసలనుంచి పారిశ్రామిక దేశాలు పొందిన మూడు లాభాలు వివరించండి

(1)................................ (2) ................................ (3)................................

3. భారతదేశంలో తొలి జాతీయవాదులు విశ్లేషించిన నాలుగు వలసవాద పరిణామాలను వివరించండి.

i) ..................................................................................................

ii) ..................................................................................................

iii)..................................................................................................

iv) ..................................................................................................

## 9.9 ముంగిపు

వ్యవసాయ విప్లవం, పారిశ్రామిక విప్లవం అనే రెండు ఘటనలూ ఆధునిక ప్రపంచ స్వభావాన్ని రూపొందించాయని చెప్పడం న్యాయమే.

BRAOU

ఫ్యూడలిజం పతనమైంది. దానితో, వ్యాపారపెట్టుబడి, వేతన కార్మికుల ఆవిర్భావం, 'పుట్టింగ్-ఔట్‌పద్ధతి, 'కంచెకట్టు' ఉద్యమం లాంటికొన్ని ముఖ్య పరిణామాలు పారిశ్రామిక విప్లవానికి రంగం సిద్ధం చేశాయి. వ్యవసాయోత్పత్తి అధికమవడం, నూతన సాంకేతిక పరిజ్ఞానం రావడం ఈ పెరుగుదలకు దోహదపడ్డాయి. పారిశ్రామిక అభివృద్ధివల్ల పెట్టుబడి స్వరూప స్వభావాలూ మారాయి. ఒక నూతన చక్రీయక్రమ అభివృద్ధి వచ్చింది. పారిశ్రామికాభివృద్ధిని మధ్యమధ్యలో ఆర్థిక మాంద్యం ఆవరించింది. అయినా గానీ, ఈ సమస్యని అధిగమించడం జరిగింది. పెరిగిన పారిశ్రామిక ఉత్పత్తి నుంచి ఎంతోకాలం గడవకుండానే పెట్టుబడి దారీ విధానం, నూతన సాంఘిక వర్గాలు పుట్టుకొచ్చాయి. నూతన రాజకీయ నిర్మాణమూ అనేక దేశాల్లో వచ్చింది. ఉత్పత్తి పెరగడంతో కొత్త మార్కెట్లు అవసరం ఎక్కువైంది. దానితో కొత్త మార్కెట్లు గుప్పిట్లోకి తెచ్చుకునేందుకు పారిశ్రామిక దేశాల మధ్య పోటీ పెరిగింది, వలసవాదం, సామ్రాజ్యవాదం ప్రోత్సాహం అందుకున్నాయి.

## 8.10 ముఖ్యపదావళి

Aztecs : మెక్సికోలోని సంచారతెగ, మధ్య మెక్సికోలో స్థిరపడింది.

Bourgeoisie : ఆధునిక పెట్టుబడిదారీ వర్గం, ఉత్పత్తి సాధనాల స్వంతదారులు.

Bullion : విలువకంటె యెక్కువగా పరిమాణం బట్టి పరిగణించే బంగారం, వెండి.

Burgeoning : వేగంగా అభివృద్ధి చెందేది

Burgher : ఒక బరో (Borough)లో వుండేవ్యక్తి, పౌరుడు, మధ్యతరగతి

Guild : వాణిజ్య సంఘాలు, శ్రేణి; మధ్యయుగాలలో తమ ప్రయోజనాలకోసం వాళ్లు యేర్పాటు చేసుకున్నవి.

Hegemony : ఆధిపత్యం, అజమాయిషీ చెలాయించడం

Incas : దక్షిణ అమెరికాలో స్థానిక ఇండియన్ తెగవాళ్లు సైనిక సామ్రాజ్యం స్థాపించారు. యిందులో పేరు, ఈక్వెడార్, చిలీ వున్నాయి.

Kulaks : వేతన కూలీలని నియమించుకోగల సంపన్నరైతు.

Metayage system : ఫ్రాన్స్‌లోవున్న ఒక తరహా భూస్వామ్య దాస్యం యిందులో రైతులు (Metayers) తమ కమతాలు అమ్ముకున్నందువల్ల కొత్త యజమానుల (Merchants) కింద నేలకు కట్టుబడ్డవాళ్లు. సగం సగం వాటాలకు నేలను సాగుచెయ్యడం.

Ostentation : ఆడంబరంగా సంపదనీ, పాండిత్యాన్ని వగైరాలనీ ప్రదర్శించడం.

Paddle Wheel : తెడ్డు చక్రం. అంటే చక్రానికి తెడ్ల లాంటి అమరిక వుంటుంది. యీ చక్రంతో యింజన్‌ని నడుపుతారు.

Proletariat : పారిశ్రామిక కార్మికవర్గం.

Share Cropper : పంటలో వాటాని కౌలుగా చెల్లించే కౌలుదారు రైతు.

Spinning Jenny : తొలి వడుకు యంత్రం. యిందులో రెండుమూడు కదుళ్లు వుండచ్చు. ఒకే కాలంలో అనేక దారాలు తీయవచ్చు.

BRAOU

## 8.11 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

1) విభాగం 9.2 చూడండి

2) ఉపవిభాగం 9.2.4

3) i) సి ii) డి

అభ్యాసం 2

1) ఉపవిభాగం 9.3.1 చూడండి

2) ii) iv) vi)

3) ఉపవిభాగం 9.4.1. చూడండి

4) ఉపవిభాగం 9.4.2 చూడండి

అభ్యాసం 3

1) ఉపవిభాగం 9.5.1 చూడండి

2) ఉపవిభాగం 9.5.2 చూడండి

3) విభాగం 9.6 చూడండి

అభ్యాసం 4

1) విభాగం 9.7 చూడండి

2) విభాగం 9.8 చూడండి

3) విభాగం 9.8 చూడండి

## 8.12 మాదిరి పరీక్ష ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి**

1. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అంటే ఏమిటి?
2. ఎంక్లోజర్ ఉద్యమంపై ఒక వ్యాసం రాయండి.
3. వలసలు, ప్రపంచ విభజనకు గల కారణాలు ఏమిటి?

**II. క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. పారిశ్రామిక విప్లవం అంటే ఏమిటి?
2. ఇంగ్లాండ్‌లో వ్యవసాయ విప్లవానికి గల కారణాలు ఏమిటి?
3. ఇంగ్లాండ్‌లో వ్యక్తి శ్రేయోవాదం ఆవిర్భవించడానికి గల కారణాలు ఏమిటి?

BRAOU

# భాగం-9 : ప్రజాస్వామిక సామ్యవాదం

విషయక్రమం

9.0 ఉద్దేశాలు

9.1 పరిచయం

9.2 పెట్టుబడిదారీ విధానంలోని లోపాలు

9.3 ప్రజాస్వామిక సామ్యవాదం

9.3.1 కొన్ని నిర్వచనాలు

9.3.2 ప్రధాన లక్షణాలు

9.3.3 పద్ధతి

9.4 ప్రజాస్వామిక సామ్యవాదానికి వ్యతిరేక వాదనలు

9.5 భారతదేశంలో ప్రజాస్వామిక సామ్యవాదం

9.6 ముగింపు

9.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

9.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 9.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు ఈ కింది అంశాలు వివరించగలుగుతారు.

- ప్రజాస్వామిక సామ్యవాదం పుట్టుక, పరిణామం.
- ప్రజాస్వామిక సామ్యవాదం ముఖ్య లక్షణాలు.

BRAOU

## 9.1 పరిచయం

19వ శతాబ్దపు ఉత్తరార్ధ భాగంలో ప్రజాస్వామిక సామ్యవాదం ఆవిర్భవించింది. పారిశ్రామిక విప్లవ ఫలితాలు ప్రజాస్వామిక సామ్యవాదానికి ప్రధాన కారణాలు. ఈ దశలోనే రాజ్యం గురించిన భావాలలో మార్పులు రావటం ఆరంభమైంది. వ్యక్తివాదంపై ఎక్కువగా ఆధారపడిన స్వేచ్ఛావాదం యూరోపియన్ సమాజాలలో సంభవిస్తున్న సామాజిక, ఆర్థిక మార్పులకు అనుగుణంగా ఉండలేకపోయింది. ఈ సందర్భంలో సామ్యవాదం, సమిష్టివాదం, వృత్తి సంఘ సామ్యవాదం, ఫేబియనిజం లాంటి సిద్ధాంతాలు ఆవిర్భవించి, రాజ్య కార్యక్రమాలలో సంక్షేమ కార్యక్రమాల ప్రాముఖ్యతను పెంచాయి. అందువల్లనే ప్రజాస్వామిక సామ్యవాదం ఉదారవాదానికి, కమ్యూనిజంకూ మధ్యే మార్గంగా భావించబడిందని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు, సామాజిక బహుత్వ స్వభావాలు గల పాశ్చాత్యదేశాల ప్రజాస్వామ్య సిద్ధాంతపు పరిధిలోనే సామ్యవాదం సాధించవచ్చని ప్రజాస్వామిక సామ్యవాదం నమ్ముతుంది. ఫలితంగా రాజ్య వ్యవహారాలలో, సంక్షేమ కార్యక్రమాల్లో గుణాత్మకమైన మార్పులు వచ్చాయి. పారిశ్రామిక విప్లవం తరువాత ఏర్పడిన పరిస్థితులలో నూతనంగా ఆవిర్భవించిన సామాజిక, ఆర్థిక శక్తులు రాజ్యస్వభావాన్నీ, పాత్రనూ మార్చివేశాయి.

సామ్యవాదం చాలా పురాతనమైన సిద్ధాంతమని, ప్లేటో వ్రాసిన "రిపబ్లిక్" గ్రంథంలో అది వివరించబడి ఉందని అలెగ్జాండర్ గ్రే వివరించాడు. ప్లేటో గ్రంథంలో ఆస్తిపాస్తులులేని పాలకవర్గం గురించి వివరింపబడి ఉంది. యజమానులకు ఆస్తిలేక పోయినట్లయితే వారు సమాజ శ్రేయస్సుకు పాటుపడతారని భావించబడింది. ప్లేటో "కమ్యూనిజం" సైద్ధాంతికపరమైనదేగాని అచరణ సాధ్యంకాదన్న విషయం మనం గుర్తించాలి. ప్లేటో కమ్యూనిజం

సమాజంలోని సభ్యులందరికీ వర్తించకుండా కేవలం పాలకవర్గానికి మాత్రమే నిర్దేశించబడింది. మధ్యయుగాల కాలంలో సంపన్నతకూ, వడ్డీ వ్యాపారానికి, వాణిజ్య వ్యవహారాలకూ సర్వత్రా విముఖత వెల్లడి అయింది. సామ్యవాదంలో సామాజిక అసమానతపట్ల వ్యతిరేకత ఉంది. సామాజిక అసమానతలకు వ్యతిరేకత వెల్లడించకుండా ఏ ఉద్యమంకూడా సామ్యవాద ఉద్యమం కాజాలదు. సామాజిక అసమానతలపట్ల వ్యతిరేకత పాశ్చాత్య నాగరికత ఆవిర్భవించిన నాటినుంచి ఉంటున్నది. గ్రీకు, క్రైస్తవ తత్త్వవిచారం, సంపన్నత, మంచి జీవనానికి ప్రాతిపదికలపై థామస్‌మోర్ ఆదర్శ సమాజ నిర్మాణాన్ని "యుటోపియా" గ్రంథంలో చిత్రించాడు. చరిత్రలో చాలా కాలంనుంచి సామ్యవాదం ఏదో ఒక రకమైన రూపంలో ఉంటూనే ఉంది.

ఆధునిక కాలంలో హేతువాద ఆలోచనలు రేకెత్తిన నాటినుంచి సామ్యవాదం నూతన రూపందాల్చింది సంపద ఉత్పత్తికి తోడ్పడుతున్న శ్రామికులపై జరుగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా, సామాజిక ఆర్థిక న్యాయం చేకూర్చటానికి ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అనేక అవలక్షణాలున్న పారిశ్రామిక విప్లవం సామ్యవాద తత్త్వవేత్తలలో విప్లవ బీజాలను నాటింది. బ్రిటిష్ పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి మేధా విప్లవం రెండూ కలిసి సామ్యవాద ఆలోచనలకు పునాదులను వేశాయి.

అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

(1) కింద సూచించిన వాటిలో ఏది సరైనది కాదో గుర్తించండి.

(అ) ప్రజాస్వామిక సామ్యవాదం ఉదారవాదానికి, కమ్యూనిజానికి మధ్యేయ మార్గం.

(ఆ) ప్లాటో వివరించిన 'కమ్యూనిజం' అనే భావన సమాజంలోని అందరికీ వర్తిస్తుంది.

(ఇ) బ్రిటన్‌లోని పారిశ్రామిక విప్లవం, ఫ్రాన్సులోని వైజ్ఞానిక విప్లవం రెండూ సామ్యవాద ఆలోచన ధోరణి ఆవిర్భావానికి దోహదంచేశాయి.

## 9.2 పెట్టుబడిదారీ విధానంలోని లోపాలు

స్వేచ్ఛావాదం వల్ల పారిశ్రామిక దేశాలలో కార్మికులు అనేక కష్టనష్టాలకు గురిఅయ్యారు. స్వేచ్ఛావాద సైద్ధాంతికులు పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానాన్ని అంతంలేని సంపన్నత పెరిగే దశగా తలచారు. పెట్టుబడిదారీ విధానంవల్ల ఏర్పడ్డ సంక్లిష్ట ఆర్థిక పరిస్థితులను వ్యక్తివాదం పరిష్కరించలేకపోయింది. పోటీల స్వేచ్ఛా ఉన్నందువల్ల గుత్తాధిపత్యం వృద్ధిచెందింది. గుత్తాధిపత్యాలు చిన్నతరహా పారిశ్రామికులకు, వాడకందార్లకు పీడగా పరిణమించాయి. నియంత్రణలేని పెట్టుబడిదారీ విధానం ప్రజాశ్రేయస్సుకు ప్రమాదకారిగా పరిణమించింది. ఎక్కువ లాభాలకొరకు ప్రజాశ్రేయస్సు బలిపశువుగా తయారైంది. ప్రణాళికా బద్ధతలేని ఉత్పత్తివల్ల ఆదాయాలలోనూ, నిరుద్యోగస్థాయిలోనూ స్థిరత్వం లోపించసాగింది. సమాన విభజనలేని సంపదవల్ల ఆదాయాలలో భేదాలు అపారంగా పెరిగి; సమాజాలలో ఉద్రిక్తతలకు దారితీశాయి. దారిద్ర్యం ఎక్కువ అవటంవల్ల ఉన్నవారికీ లేనివారికీ మధ్య అవిశ్వాసం అధికం కాసాగింది. ఫలితంగా కార్మికులు సమ్మెలు చేయటం, యజమానులు లాకౌట్లు ప్రకటించటం ఆనవాయితీ అయింది. ఫలితంగా పారిశ్రామిక సమాజాలలో సామాజిక వైరుధ్యాలు పెరిగి బహిరంగ సంఘర్షణలకు దారితీశాయి. ఈ విధమైన పరిస్థితులలో ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థపై నియంత్రణను అమలుచేయలేకపోతే, ధనిక వర్గాన్నే సమర్థించినట్టుగా భావించాల్సి ఉంటుందని పలువురు మేధావులు అభిప్రాయపడ్డారు. అట్టి పరిస్థితులలో సామాజిక ఐక్యతకు ప్రాతిపదిక ఉండదు.

19వ శతాబ్దపు ఆరంభ సంవత్సరాలలోనే సామ్యవాదం అన్న పదం వాడటం ప్రారంభమైంది. పెట్టు బడిదారీ వర్గానికి చెందిన జ్ఞానశీలి, పరోపకారీ అయిన రాబర్టు ఓవెన్ 'సోషలిజం,' 'సోషలిస్టు' అనే పదాలను మొదటిసారిగా వాడాడు. ఆయనతో పాటుగా సర్‌థామస్ మోర్, సెయింట్ సైమన్, ఛార్లెస్ ఫోరియర్, ఆర్.హెచ్.టానీ, జి.డి.హెచ్.కోల్, క్లెమెంట్ అట్లీ ఆధునిక ప్రజాస్వామిక స్వామ్యవాదానికీ నాయకులుగా పరిగణింప బడుతున్నారు.

పారిశ్రామిక విప్లవం మొదట సంభవించిన బ్రిటన్లో సామ్యవాద భావన ఒక రూపందాల్చుకొన్నది. ఉదారవాద రాజకీయ సంస్థలకు బ్రిటన్‌లో మంచి ప్రోత్సాహం లభించింది. చాలాకాలం బానిస వ్యాపారం సాగించిన బ్రిటన్‌లో



BRAOU

ప్రజాస్వామిక సామ్యవాదం ఆవిర్భవంచటం విచిత్రమైన విషయం. బ్రిటిష్ పెట్టుబడిదారుడైన రాజర్టు ఓవెన్ ప్రజాస్వామిక సామ్యవాద భావానిక సృష్టికర్తకావడం మరొక విచిత్రమైన విషయం.

స్వేచ్ఛావాద సిద్ధాంతంపై చెలరేగిన విపరీత విమర్శల ప్రభావంవల్ల, ప్రభుత్వమే ప్రజల జీవన పరి స్థితులు మెరుగుపరచుటకు, సమాజంలో సామాజిక, ఆర్థిక న్యాయాన్ని స్థాపించుటకు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చింది. 1929లో తలెత్తిన ఆర్థిక సంక్షోభంవల్ల ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలన్నీ తల క్రిందులయ్యాయి. నియంత్రణలు లేని పెట్టుబడిదారీ విధానంవల్ల కలిగే నష్టాలను ప్రభుత్వాలు తెలుసుకోవటం ప్రారంభించాయి. ఆర్థిక పునరావాసానికి ప్రభుత్వాలు నిర్ణయాత్మకమైన చర్యలను ప్రారంభించాయి. ప్రభుత్వ జోక్యం, ప్రభుత్వ నియంత్రణ గత్యంతరంలేని విషయాలయ్యాయి. ఉత్పత్తిదారుల, శ్రామికుల, వాడకందార్ల ప్రయోజనాలను కాపాడటంలో స్వేచ్ఛావాదం విఫలమైనందు వల్లనే ఆధునిక సామ్యవాదం లేక ప్రజాస్వామిక స్వామ్యవాదం ఆవిర్భవించింది.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2**

(1) పెట్టుబడిదారీ వ్యవస్థలోని లోపాలను జాబితా వేయండి.

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

............................................................................................................................................

## 9.3 ప్రజాస్వామిక సామ్యవాదం

సామ్యవాద మనగా ఏమిటో మనం ముందు తెలుసుకుందాం. విభిన్న నిర్వచనాలు ప్రశస్తిలో ఉన్నందు వల్ల సామ్యవాదం బహుముఖమైన సిద్ధాంతంగా భావించవచ్చు. "సామ్యవాదం ఒక టోపీవంటిది. ఎవరుపడితే వారు ధరించటంతో అది దాని అసలు రూపం కోల్పోయింది" అని సి.ఇ.యం.జోడ్ ఉన్నమాట ఉన్నట్లు చెప్పాడు. సామ్యవాదాన్ని వ్యాఖ్యానించిన ప్రతి రచయిత తలా ఒక రకంగా నిర్వచించారు. ప్రతి రచయితా సామ్యవాదపు ఒకానొక లక్షణాన్ని వివరించ ప్రయత్నించారు. కార్మికులు, యజమానులు లాభాలు పంచుకునే సంబంధాల దగ్గరనుంచి వ్యక్తి శ్రేయస్సుకు రాజ్యమే పాటుపడాలన్న దృక్పథం వరకు భిన్నమైన ఆదర్శాలను వ్యక్తీకరించడం జరిగింది. వివిధ నిర్వచనాలను పరిశీలించినప్పుడు సిద్ధాంతాల నిర్దిష్టత లోపించినట్లుగా కన్పిస్తుంది.

### 9.3.1 కొన్ని నిర్వచనాలు

(అ) ఎన్సైక్లోపీడియా బ్రిటానికాలో ఈ విధంగా నిర్వచింపబడింది. "కేంద్రీయ ప్రజాస్వామ్య ప్రభుత్వంచే ఇప్పుడున్న దానికంటే మేలుగా సంపద ఉత్పత్తినీ, పంపకాన్ని సాధించటమే సామ్యవాదమంటారు."

(ఆ) "సామ్యవాదంలో నాల్గు విషయాలు అంతర్లీనంగా ఉన్నాయి. అవి వర్గ విభేదాలు లేకుండా ఉండే సర్వమానవ సౌభ్రాతృత్వం, బీద, ధనిక భేదాలు యెక్కువగా లేకుండా అందరూ కలిసి మెలిసి ఉండగల్గిన సామాజిక వ్యవస్థ; ఉత్పత్తి సాధనాలమీద సాముదాయక యజమాన్యం; శక్తికొలది ఒకరికొకరు సహాయపడగల పౌర విధులు" అని జి.డి.హెచ్.కోల్ వ్యాఖ్యానించాడు.

(ఇ) సామాజిక శాస్త్రాల ఎన్సైక్లోపీడియాలో ఈ విధంగా నిర్వచింపబడింది. "వ్యక్తివాదానికి వ్యతిరేకమైనది సామ్యవాదం. సామాజికాభివృద్ధి భావననూ ప్రజాసంక్షేమ సిద్ధాంతాన్నీ, ఊహా స్వర్గ వ్యవస్థనూ నిర్దేశించుటకు విస్తృతంగా సామ్యవాదపదం వాడబడుతున్నది".

పైనిర్వచనాలను విశ్లేషిస్తే వ్యక్తివాదానికి విరుద్ధమైనదే సామ్యవాదమని తెలుస్తున్నది. ఉత్పత్తి సాధనాల మీద సమాజ నియంత్రణ లేక ప్రభుత్వ నియంత్రణ ఉండాలని నిర్దేశిస్తున్నాయి. నియంత్రణలేని ప్రైవేటు పెట్టుబడిదారీ



BRAOU

విధానంలో కంటే, ప్రభుత్వ కార్యక్రమాల విస్తరణను కోరుతుంటారు. ఆర్థిక వ్యవస్థల పైననే గాక, వివిధ ఆర్థిక వర్గాలు, కార్పొరేషన్లు, కార్మిక సంఘాలు, సహకార సంస్థలపైగూడా ప్రభుత్వ నియంత్రణ ఉండాలంటారు.

### 9.3.2 ముఖ్య లక్షణాలు

(1) వ్యక్తుల సామాజిక జీవనంపై ప్రజాస్వామిక సామ్యవాదం ఎక్కువ ఆసక్తిని కనబరుస్తుంది. వ్యక్తిగతమైన ప్రయోజనాలకన్నా సామాజిక ప్రయోజనాలకే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తుంది. సమాజం ద్వారా మాత్రమే వ్యక్తి అత్యున్నతమైన స్వేచ్ఛనూ, అభివృద్ధినీ సాధించగలడు. ఉత్పత్తి రంగం సమాజానికి అవసరమైన ఉత్పత్తులనే సాధిస్తుంది. సామ్యవాద రాజ్యంలో లాభార్జనలకన్నా, సమాజ శ్రేయస్సుకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

(2) లాభార్జన ప్రాతిపదికగా ఉన్న పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించటమే ప్రజాస్వామిక సామ్యవాదపు ప్రధాన లక్ష్యం. పెట్టుబడిదారీ విధానంవల్ల ఉన్నవారికీ, లేనివారికీ మధ్య అగాధం బాగా పెరిగింది. ఈ విధనంలో అన్యాయానికీ, వ్యర్థంకావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. సమాజపు అవసరాలతో నిమిత్తం లేకుండా ఉత్పత్తి సాధించబడుతున్నది. అందువల్ల సమాజ అవసరాల దృష్ట్యా ఉత్పత్తిని, సామాజిక న్యాయం దృష్ట్యా పంపకాన్ని సామ్యవాదం వ్యవస్థీకరిస్తుంది.

(3) సమాజ వ్యతిరేకమైన పోటీ రూపాలను అంతంచేయటానికి ప్రజాస్వామిక సామ్యవాదం కృషిచేస్తుంది. పెట్టుబడిదారీ విధానంలోని పోటీలు, మితిమీరిన ఖర్చులకు, దుర్వ్యయానికి దారితీస్తాయి. ఆదాయాలలో అధిక భేదాలుండటంవల్ల ధనిక, బీద వర్గాలమధ్య న్యాయమైన జేరం ఉండదు. ప్రజాస్వామిక సామ్యవాదం పోటీని తొలగించి, దాని స్థానంలో సహకారాన్ని పెంపొందిస్తుంది.

(4) ఆర్థిక సమానత్వ సాధన ప్రజాస్వామిక సామ్యవాదపు పవిత్ర ఆశయం. పెట్టుబడిదారీవిధానంవల్ల సంపద కేంద్రీకరింపబడుతుంది. అది శ్రామికులకు శ్రేయోదాయకమైన విషయంకాదు. ధనిక, బీద వర్గాల మధ్యగల భేదాన్ని తగ్గించటానికి ప్రజాస్వామిక సామ్యవాదం ఆస్తుల విభజన చేపడుతుంది.

(5) ఉత్పత్తి సాధనాలమీద సామాజిక నియంత్రణ నెలకొల్పటం ప్రజాస్వామిక సామ్యవాదపు ముఖ్య ఉద్దేశం. ప్రైవేటు సంస్థలకు జాతీయం చేయటంద్వారా దోపిడీని అరికడుతుంది. ప్రైవేటు వ్యవస్థల స్థానంలో సమాజ శ్రేయస్సుకు, సమిష్టి యాజమాన్యం, నియంత్రణ నెలకొల్పుతుంది. ప్రధానమైన ఉత్పత్తి అంశాలన్నీ ప్రభుత్వా అధికారంకింద ఉంటాయి. భూమి తదితరమైన ఉత్పత్తి సాధనాలు వ్యక్తి శ్రేయస్సుకుకాక, సమిష్టి ప్రజా సంక్షేమానికి ఉపయోగపడాలన్నదే సామ్యవాదం ప్రధాన లక్ష్యం.

### 9.3.3 పద్ధతి

మార్క్సిస్టు సిద్ధాంతానికి భిన్నంగా ప్రజాస్వామిక సామ్యవాదులు పరిణామాత్మక పద్ధతిద్వారా సామ్యవాదం సాధించవచ్చని నమ్ముతారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పద్ధతులు సామ్యవాద సాధనకు తోడ్పడతాయని వారి విశ్వాసం. సమాజం మరుతుంటుందని, సంస్కరణల ద్వారా మార్పును సాధించవచ్చనీ వీరి భావన. రాజ్యంలేకుండా చేయడంకంటే సామాజిక మార్పులకు రాజ్యాంగమును ఉపయోగించవచ్చునని వాదిస్తాయి ప్రజాస్వామిక సామ్యవాదులు మార్క్సిస్టుల తీవ్రవాద పద్ధతులకు వ్యతిరేకమైన పంథాను అనుసరిస్తుంటారన్న సంగతి విదితమౌతున్నది.

ప్రజాస్వామిక సామ్యవాదులు రాజ్యాన్ని పీడనకు ఉపయోగపడే సాధనంగా భావించటంలేదు. వారి దృష్టిలో రాజ్యం ప్రజల ప్రతినిధి, ప్రజల ధర్మకర్త, సర్వసమగ్రంగా ఉండకపోయినా విశ్వసనీయంగా ఉండేట్టు ప్రస్తుత రాజ్యాన్ని మార్చవచ్చని వీరు వాదిస్తారు. అవకాశాల పంపకంలోను, యంత్రాంగపు వృద్ధిలోనూ ప్రధానమైన మార్పులు రావాలని వీరు ఆశిస్తున్నారు. ప్రజలు తమ అధికారాలను ఉపయోగించగల్గినట్లయితే ప్రభుత్వాన్ని బాధ్యురాలిగా చేయటమేగాక, ఉత్పత్తి సాధనాలపై నియంత్రణనుకూడా అధికం చేయవచ్చని భావిస్తుంటారు. రాజ్యం నిశ్చయాత్మకమైన పాత్రను నిర్వహించటం ద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పవచ్చని కూడా వీరు వాదిస్తుంటారు.

BRAOU

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

(1) సామ్యవాదం టోపీతో ఎందుకు పోల్చబడింది ?

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

(2) ప్రజాస్వామిక సామ్యవాదం ముఖ్య లక్షణాలను పేర్కొనండి.

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

(3) ప్రజాస్వామిక సామ్యవాదుల ప్రకారం సామ్యవాదం ఎలా సాధించవచ్చు.

(అ) పరిణామాత్మక ('సంస్కరణల' పద్ధతి) ద్వారా.

(ఆ) విప్లవ పద్ధతుల ద్వారా.

## 9.4 ప్రజాస్వామిక సామ్యవాదానికి వ్యతిరేక వాదనలు

సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రజాస్వామిక సామ్యవాదం సరిఅయిన పరిష్కారమార్గం కాదని విమర్శించేవారు కూడా ఉన్నారు. వారి వాదం ఈ కింది విధంగా ఉంది. అది: (1) ప్రజాస్వామిక సామ్యవాదం పెట్టుబడిదారీ విధానంలోని లోపాలను నిర్మూలించలేదు. పెట్టుబడిదారీ స్థానాన్ని కేంద్రీకృతమైన ఉద్యోగి బృందం ఆక్రమిస్తుంది. చివరకు ఇది అధికార వాదానికి దారితీస్తుంది. (2) ప్రజాస్వామిక సామ్యవాదంలో శ్రామికునికి తన పని పరిస్థితులపై నిర్ణయం తగ్గిస్తుంది. (3) ఉత్పత్తి సాధనాల మీద ప్రభుత్వ యాజమాన్యం నెలకొల్పటం వల్ల ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానానికి, గుత్తాధిపత్యానికి దారి ఏర్పడుతుంది. కనుక అది మంచి విషయం కాదు.

BRAOU

## 9.5 భారతదేశంలో ప్రజాస్వామిక సామ్యవాదం

భారత రాజ్యాంగపు పీఠికలోనే సామ్యవాద సూత్రాలు నిర్దేశించబడి ఉన్నాయి. పంచవర్ష ప్రణాళికల ముసాయిదా లక్ష్యాల ప్రాధాన్యం పదేపదే ఉద్ఘాటించబడింది. సమాజంలోని బడుగు వర్గాల వారి సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించటం వల్ల ప్రభుత్వ యంత్రాంగం బాగా విస్తృతం చెందింది. భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా దేశాభివృద్ధికి సామ్యవాద మార్గం చేపట్టరాదన్న అభిప్రాయం వెలిబుచ్చలేని స్థితికి చేరుకున్నాయి.

స్వాతంత్ర్యానంతరం దేశాభివృద్ధికి దోహదపడే అనేక పథకాలు ప్రారంభించబడ్డాయి. ప్రణాళికలు, భూసంస్కరణల శాసనాలు, ప్రభుత్వరంగ సంస్థలలో పెట్టుబడులు, ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వ అజమాయిషీ, పేదరికం నిర్మూలన పథకాలు ఇందుకు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. వాగ్దానాలకు, వాస్తవ పరిస్థితులగకు మధ్యగల భేదాన్ని ప్రభుత్వ ప్రకటనలు, నివేదికలు బాగా వ్యక్తం చేస్తున్నాయి. సామాజిక ఆర్థిక వ్యవస్థలపై వివిధ పథకాల ప్రభావం చాలాకొద్దిగా ఉంది. ప్రభుత్వం చేపట్టిన సామ్యవాద చర్యలు సమాజ ప్రాతిపదిక నిర్మాణాన్ని మార్చగలవన్న విషయం భారతదేశం నిరూపించవలసి ఉన్నది.

పశ్చిమ రాజ్యాల ప్రజాస్వామ్య ఆదర్శాలకు, సామ్యవాదానికి రాజీ జరిగినప్పటికీ, అనుభవరీత్యా ప్రజాస్వామిక సామ్యవాదం, సామ్యవాద లక్ష్యాలను సాధించగలదన్న విషయం నిర్ధారింపబడుటకు వేచి చూడాల్సి ఉంది. ఈ విధమైన పద్ధతులు అనుసరించిన దేశాల అనుభావాన్ని బట్టి పై ప్రశ్న ఉదయిస్తుంది. సంపూర్ణమైన సమగ్ర సామాజిక, ఆర్థిక మార్పులకు ప్రజాస్వామిక సామ్యవాద పద్ధతి ఉపయోగపడగలదన్న విషయం ఇంకా పరిశీలింపబడాల్సి

ఉంది. పెట్టుబడిదారీ విధానం వృద్ధి చెందినందువల్ల ఉత్పత్తి శక్తులు పెరిగినప్పటికీ, మానవ సంబంధాలకుగానీ, సంపద పంపకంలో న్యాయానికిగాని స్థానం లేకుండా పోయింది. అలాంటి పరిస్థితులలో ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామిక సామ్యవాద సిద్ధాంతం ఆవిర్భవించింది.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4**

1. స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలెట్టివి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 9.6 ముగింపు

19వ శతాబ్దపు ఉత్తరార్థ భాగంలో ప్రజాస్వామిక సామ్యవాదం ఆవిర్భవించింది. పారిశ్రామిక విప్లవ ఫలితాలు ప్రజాస్వామిక సామ్యవాదానికి ప్రధాన కారణాలు. ప్రజాస్వామిక సామ్యవాదం ఉదారవాదానికి, కమ్యూనిజంకూ మధ్యే మార్గంగా ఉద్దేశింపబడిందని చెప్పవచ్చు. రాజకీయ పార్టీలు, సామాజిక బహుత్వ స్వభావాలు గల పాశ్చాత్య దేశాల ప్రజాస్వామ్య సిద్ధాంతపు పరిధిలోనే సామ్యవాదం సాధించవచ్చని ప్రజాస్వామిక సామ్యవాదం నమ్ముతుంది. చరిత్రలో చాలాకాలం నుంచి సామ్యవాదం ఏదో ఒకరకమై రూపంలో ఉంటూనే ఉంది. ఆధునిక కాలంలో హేతువాద ఆలోచనలు మొలకెత్తిన నాటినుంచి సామ్యవాదం నూతన రూపం దాల్చింది. బ్రిటీష్ పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి మేధా విప్లవం రెండూ కలిసి సామ్యవాద ఆలోచనలకు పునాదులను వేశాయి. 19వ శతాబ్దపు ఆరంభ సంవత్సరాలలోనే సామ్యవాదం అన్న పదం వాడటం ప్రారంభమైంది. రాబర్ట్ ఓవెన్ సోషలిజం, సోషలిస్టు అనే పదాలను మొదటిసారిగా వాడాడు.

వ్యక్తి వాదానికి విరుద్ధమైనదే సామ్యవాదం. ఉత్పత్తి సాధనాల మీద సమాజనియంత్రణ లేక ప్రభుత్వ నియంత్రణ ఉండాలని సామ్యవాదం నిర్దేశిస్తుంది.

ప్రజాస్వామిక సామ్యవాద లక్షణాలేవనగా : (1) వ్యక్తుల సామాజిక జీవనంపై ప్రజాస్వామిక సామ్యవాదం ఎక్కువ ఆసక్తిని కనబరుస్తుంది. (2) పెట్టుబడిదారీ విధానాన్ని తొలగించుటకై ప్రయత్నిస్తుంది. (3) సమాజ వ్యతిరేకమైన పోటీ రూపాలను అంతం చేయటానికి కృషి చేస్తుంది. (4) ఆర్థిక సమానత్వ సాధన. (5) ఉత్పత్తి సాధనాల మీద సామాజిక నియంత్రణ.

ప్రజాస్వామిక సామ్యవాదులు పరిణామాత్మక పద్ధతి (సంస్కరణల) ద్వారా సామ్యవాదం సాధించవచ్చని నమ్ముతారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పద్ధతులు సామ్యవాద సాధనకు తోడ్పడతాయని వారి విశ్వాసం. రాజ్యం నిశ్చయాత్మకమైన పాత్రను నిర్వహించటం ద్వారా సమాజంలో సమానత్వం నెలకొల్పవచ్చని వీరు వాదిస్తుంటారు.

సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రజాస్వామిక సామ్యవాదం సరైన పరిష్కార మార్గం కాదని విమర్శించే వారు కూడా ఉన్నారు. అది కేవలం పెట్టుబడిదారీ విధానంలోని లోపాలను నిర్మూలిస్తుందని, పెట్టుబడిదారీ విధానాన్ని కేంద్రీకృతమైన ఉద్యోగి బృందం ఆక్రమిస్తుందని వారు వాదిస్తారు. శ్రామికుని ఉత్సాహాన్ని చంపుతుందని కూడా అంటారు.

BRAOU

భారత రాజ్యాంగపు పీఠికలోనే సామ్యవాద సూత్రాలు నిర్దేశింపబడి ఉన్నాయి. ప్రణాళికలు, భూసంస్కరణల శాసనాలు, ప్రభుత్వరంగంలోని సంస్థలలో పెట్టుబడులు మొదలగునవి ప్రభుత్వం చేపట్టిన సామ్యవాద చర్యలలో కొన్ని. ప్రజాస్వామిక సామ్యవాదం, సామ్యవాద లక్ష్యాలను సాధించగలదన్న విషయం నిర్ధారింపబడుటకు వేచి చూడాల్సుంది.

## 9.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

(1) ప్లేటో వివరించిన కమ్యూనిజం కేవలం పాలక వర్గానికి మాత్రమే వర్తిస్తుంది.

అభ్యాసం 2

1. పెట్టుబడిదారీ విధానంలోని లోపాలు ఏవనగా :

(అ) స్వేచ్ఛాయుత పోటీ గుత్తాధిపత్య సంస్థల ఏర్పాటుకు దోహదం చేస్తుంది. ఇది చిన్నతరహా ఉత్పత్తి దారులకూ, వినియోగదారులకు భంగపాటు చర్య.

(ఆ) పెట్టుబడిదారీ విధానం ప్రధాన లక్ష్యం గరిష్ఠ లాభాలను ఆర్జించడమే అయినందున సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, లక్ష్యాలు నిలిచిపోయే ప్రమాదముంది.

(ఇ) సంపద అసమాన పంపిణి వల్ల సమాజంలో అల్లకల్లోలాలు బయలుదేరుతాయి.

(ఈ) ప్రణాళికా బద్ధంకాని ఉత్పత్తి జరిగి, ఆదాయ, ఉద్యోగితలలో అస్థిరత్వానికి (ఎగుడు, దిగుడులకు) దోహదం చేస్తుంది.

అభ్యాసం 3

(1) జవాబుకోసం 9.3 చూడండి.

(2) ప్రజాస్వామిక సామ్యవాదం ప్రధాన లక్షణాలు ఏవనగా :

(అ) వ్యక్తి ప్రయోజనం కన్నా సంఘ ప్రయోజనం ముఖ్యం.

(ఆ) పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలిస్తుంది. సామాజిక అవసరాలు, పంపిణి మేరకు ఉత్పత్తి జరుగుతుంది.

(ఇ) అక్రమ పోటీని తొలగించి, పోటీస్థానంలో సహకారాన్ని నెలకొల్పుతుంది.

(ఈ) ఆర్థిక సమానత్వాన్ని సాధించడానికై సంపద పంపిణి సమానత ఉండేటట్లు చూస్తుంది.

(ఉ) ఉత్పత్తి సాధనాలపై ప్రజల నియంత్రణకు పాటుపడుతుంది.

(3) పరిణామాత్మక (సంస్కరణల) పద్ధతులద్వారా

అభ్యాసం 4

(1) జవాబుకోసం 9.5 చూడండి.

## 9.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. ప్రజాస్వామిక సామ్యవాదం పుట్టుక, పరిణామాల గూర్చి చర్చించండి.
2. పెట్టుబడిదారీ విధానపు దుష్ప్రభావాలను తెలపండి.



B R A O U

3. ప్రజాస్వామిక సామ్యవాదం ప్రధాన లక్షణాలను గూర్చి వ్రాయండి.

4. భారతదేశంలోని ప్రజాస్వామ్య సామ్యవాదం గూర్చి సంక్షిప్తంగా తెలపండి.

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు వ్రాయండి.**

1. పెట్టుబడిదారీ విధానంపై సామ్యవాదుల విమర్శ.

2. ప్రజాస్వామిక సామ్యవాద పద్ధతులు.

3. ప్రజాస్వామిక సామ్యవాదాన్ని నిర్వచించండి.

4. 'జోక్యం చేసుకోకు' లేదా స్వేచ్ఛావాదం (Laissez-faire) అంటే ఏమిటి?

BRAOU

# భాగం 10: సమాచార సమాజం

విషయక్రమం

10.0 లక్ష్యాలు

10.1 పరిచయం

10.2 అర్థవివరణ

10.3 సమాచార సమాజం - పరిణామ క్రమం

10.3.1 పారిశ్రామిక పూర్వదశ

10.3.2 పారిశ్రామిక దశ

10.3.3 పారిశ్రామిక తర్వాతి దశ

10.4 ప్రాముఖ్యం

10.5 సమాచార సాంకేతిక సమాజం ఆవిర్భావ సూచికలు

10.6 సమాచార సాంకేతిక విజ్ఞాన ఉపయోగాలు

10.7 సమాచార సాంకేతిక విజ్ఞాన ప్రవేశం

10.8 ముగింపు

10.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 10.0 లక్ష్యాలు

ఈ భాగం చదివాక మీరు

1) సమాచార సమాజం అంటే అర్థం,
2) అలాంటి సమాజం ఆవిర్భావానికి దోహదం చేసిన అంశాలు,
3) నూతన సమాచార సమాజ ప్రభావం యేమిటో వివరించగలుగుతారు.

## 10.1 పరిచయం

మానవులు ఎలా పరిణామం చెందిందీ, ప్రకృతి మీద ఒక రకమైన ఆధిపత్యం ఎలా సంపాదించుకున్నదనేది గత భాగాలలో తెలుసుకున్నారు. వ్యవసాయంలో స్వావలంబన సాధించడంలో ఓ మేరకు మానవుడు విజయం సాధించాడు. పారిశ్రామిక విప్లవం పుణ్యమా అని రైతు సమాజాలు పారిశ్రామిక సమాజాలుగా మారాయి. మనం సాధించిన అభివృద్ధి ఏమన్నా వుందీ అంటే అది ఉన్నత జీవన ప్రమాణాన్నీ, జీవన పరిస్థితుల మెరుగుదలనీ అందుబాటులోకి తెచ్చుకునేందుకు మానవాళి జరిపిన పోరాటాల ఫలితమే అని చెప్పాలి. అయితే ఆ "అభివృద్ధి" ఫలాలు అందరికి సమంగా పంపిణీ కావడం లేదు. పేదరికానికి గల కారణాలను రాబోయే భాగాల్లో చర్చిస్తాం. అయితే మానవాళిని ఎదుర్కొంటున్న పెద్ద ప్రమాదాల్లో, ఇరవయ్యవ శతాబ్ది ఆఖరునాటికి సమాచార సమాజ ఆవిర్భావం కనిపిస్తుంది. ఇది మానవాళి సేవల్ని, ఉపయోగాల్ని భయకారకం చేస్తోంది. జాన్ వాన్ న్యూమాన్ (John Van Newman) అనే ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త కంప్యూటర్ల గురించి 1994లో ఒక ముఖ్యమైన పత్రం రాశాడు. తర్వాత చాలా మంది కంప్యూటర్ల వినియోగాన్ని ప్రచారం చేశారు. కంప్యూటర్లలో ఉపయోగపడే లేఖన కళకు "ప్రోగ్రామింగ్" (Progamming) అంటారు. యివాళ యివి చాలా వున్నాయి. వీటిలో బేసిక్ BASIC (Beginners

BRAOU

All Purpose Symbolic Instruction Code) కోబాల్ Cobol (Common Buiness Oriented Language) (స్ప్రెడ్‌షీట్స్, ఫార్మ్స్, (Spread Sheets and Forms) ఐబిఎమ్ మైయిన్ (ఫ్రేమ్స్ IBM (Main Frame), ఒరాకిల్ (Oracle), యూనిక్స్ (Unix) విజువల్ బేసిక్ (Visual Basic) సి, సి.++ వగైరాలెన్నో వున్నాయి, యెన్నో సంస్థలు తమ నిల్వవ్యవహారాల్లో కంప్యూటర్లని వాడుకుంటున్నాయి. ప్రైవేట్ సంస్థలూ వున్నాయి. సిస్టమ్‌లతో, సమాచార నిల్వతో (Data Storage), యాక్సెస్ (Access) రిట్రైవల్ (Retrival) వగైరాలతో సమాచారాన్ని ప్రాసెస్ చెయ్యడంలో, నిర్ణయీకరణ (Decision making)లో వుండే సాంకేతిక భాగాన్ని సమాచార సాంకేతిక పరిజ్ఞానం (Information Technology) అంటారు. అయితే, ఇదీ మరీ సులభ వివరణగా అన్పిస్తుంది. సమాచార సాంకేతిక పరిజ్ఞానం టెలివిజన్, టెలిఫోన్, కంప్యూటర్లని సంధించే సానుకూలం కలిగిస్తుంది. రాబోయే 21వ శతాబ్దా సమాచార యుగం అని చాలామంది పరిగణిస్తున్నారు. నాగలి, చక్రం ఆవిష్కృతమై వ్యవసాయాన్నీ, పరిశ్రమనీ ఎలా విప్లవాత్మకం చేశాయో, యింతకు ముందు పాఠాల్లో మీరు తెలుసుకున్నారు. ఇదే రకంగా కంప్యూటర్స్, సమాచార సాంకేతిక విజ్ఞానం సమాచారవైఖరినీ, తరహాని, పద్ధతిని విప్లవాత్మకం చెయ్యబోతున్నాయి. ఫ్రెడరిక్ విల్లియమ్స్ అనే ఆయన సమాచార సాంకేతిక శాస్త్రాల అధ్యయనం చేపట్టిన తొలి వాళ్లలో ఒక్కడు. టెలివిజన్, కేబిల్‌టీ.వి., కాసెట్ డిస్క్,వీడియోలాంటివి సూపర్ కంప్యూటర్లలో, సొంత కంప్యూటర్లతో దూరసమాచార అల్లికతో మిళితమై మన సమాజంలోని సంబంధాలను తిరిగి కలిపే ప్రక్రియ ఎలాజరుగుతుందో ఆయన చెప్పాడు. ఈ నూతన వైఖరి పాతదాన్ని అలా తీసి పక్కన పెడుతుంది.

## 10.2 అర్థవివరణ

సమాచార సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ఎంతో పురోగతి వచ్చినా, సమాపాచార సమాజం అంటే ఏమిటో సమగ్రమైన అవగాహన అందించే ఏ ఒక అర్థం గాని, నిర్వచనం గాని లేవు. ఫ్రెడరిక్ విలియమ్స్ అభిప్రాయంలో సమాచార సమాజం అంటే అనేక అర్థాల్ని ఇస్తుంది. (1) సాంకేతిక పురోగతి వల్ల ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చేందే సమాజం; (2) సంప్రదాయ సేవల్ని పునరుజ్జీవపరిచే, సానుకూలం కలిగించే సమాజం; (3) జ్ఞానమూ, సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానమూ (Know-how) అనేవి వాటికవే విలువ ఆధారాలుగా వున్న సమాజం. పారిశ్రామిక సమాజంలో యంత్రాలు పరికరాలు అయినట్టుగానే, కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు సమాచార ఆర్థిక వ్యవస్థ పరికరాలు.సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రాథమిక (Primary), అనుషంగిక (Secondary) రంగాలుగా విభజించవచ్చు.

### 10.2.1 ప్రాథమిక రంగం

సమాచార ప్రత్యేక నైపుణ్యంలో పెరుగుతున్న పరిశ్రమలు. యిందులో సమాచార సాంకేతిక పరిజ్ఞానం సేవలు వుంటాయి. యివన్నీ ప్రాథమికరంగంలో వుంటాయి.

### 10.2.2 అనుషంగిక రంగం

సమాచార సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వ్యవసాయ, ఉత్పత్తి, రవాణా, సేవల పరిశ్రమలు పునర్వ్యవస్థీకృతం కావడం యీ ద్వితీయ రంగంలోకి వస్తుంది. విద్య, ఆరోగ్యం లాంటి సాంఘిక విభాగాల్లో సేవకులను మెరుగు పరచుకునేందుకు ఉద్దేశించిన సాంకేతిక పరిజ్ఞానం అంతా ఈ విభాగం కిందికే వస్తుంది.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1**

1. సమాచారం అంటే ఏమిటి?

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 10.3 సమాచార సమాజం – పరిణామ క్రమం

డేనియల్ బెల్ (Daniel Bell) అనే ప్రసిద్ధ రచయిత "The Coming of Post Industrial Society" (పారిశ్రామికానంతర సమాజ ప్రవేశం) అనే ఒక ముఖ్యమైన గ్రంథం రాశాడు. సమాచార సమాజం భావన ఎలా రూపుతీసుకున్నదీ స్థూలంగా వివరించాడు. అభివృద్ధి మూడు దశలుగా వర్గీకృతమై, దాని మీద ఈ పరిణామం ఆధారపడిందని ఆయన వివరించాడు. అభివృద్ధి చెందిన దేశాల్లో యిందుకు దాఖలా కనిపిస్తోంది.

- పారిశ్రామికీకరణ పూర్వం
- పారిశ్రామికీకరణ
- పారిశ్రామికానంతరం

సమాచార రీతులలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చి, ప్రపంచ దేశాల మధ్య దూరం తగ్గి, ఈ ప్రపంచమే ఒక చిన్న గ్రామంగా మారింది. ప్రస్తుత పారిశ్రామిక సమాజం, సమాచార రంగంలో వూహించలేనంత మార్పు రావడంతో, సమాచార సమాజంగా పరివర్తన చెందింది. ఈ నూతన సమాజానికి జరిగిన పరివర్తన కనిపిస్తూనే వుంది. అభివృద్ధి ప్రక్రియలో సమాచారం ప్రముఖ పాత్ర నిర్వహించడమే సమాచార సమాజం అని పరిశీలకుల అభిప్రాయం. అందుచేత సౌకర్యాలని సమాజంలోని పేదవర్గాల వాళ్లకు అందగలిగేటట్టు చేసే సామాజిక, ఆర్థిక వ్యవస్థలను రూపొందించడమే పెద్ద సమస్య. యీ సందర్భంలో ఒక సంగతి చెప్పాలి. ఈ వర్ధమాన దేశాల్లో అధిక సంఖ్యాక ప్రజలకు, సమాజంలో, ముఖ్యంగా, సమాచార సాంకేతిక (ఐ.టి.) రంగంలో ఎలాంటి మార్పులు వస్తున్నాయో తెలీదు. ఎందుకంటే వాళ్లు నిరక్షరాస్యులు, ఏమీ తెలియని వాళ్ళు. అయితే మార్పు వస్తోందన్న అవగాహన వాళ్లని భవిష్యత్ సమస్యలని ఎదుర్కొనడానికి సన్నద్ధం చేస్తుంది. సమాచార సమాజ పరిణామంలోని ముఖ్యదశలు ఏమిటో యిపుడు చూద్దాం :

### 10.3.1 పారిశ్రామిక పూర్వదశ

ప్రకృతి వనరుల వినియోగం మీద ఆధారపడ్డ ఆర్థిక వ్యవస్థ. గనుల త్రవ్వకం, చేపల వేట, వ్యవసాయం లాంటి వన్నమాట. అనేక వర్ధమాన దేశాలు, అభివృద్ధి అంతంత మాత్రంగా వున్న దేశాలూ ఇంకా ఈదశలోనే వున్నాయి.

### 10.3.2 పారిశ్రామికదశ

ప్రకృతిని మన అవసరాలకు అనుగుణంగా మలచుకోవడం మీదా, సరకుల ఉత్పత్తిమీదా ఆధారపడింది. దీనిని డానియల్ బెల్ అనే రచయిత ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థ అన్నాడు.

### 10.3.3 పారిశ్రామిక తర్వాతి దశ

ఇది నూతన విజ్ఞానం అభివృద్ధి మీద, అనువర్తన మీద ఆధారపడిన ఆర్థిక వ్యవస్థ. ఇందులో సేవల నందించడంలో నూతన జ్ఞానాన్ని వినియోగించుకోవడం వుంది. ఈ ఆర్థిక వ్యవస్థలో ఎంతోమంది విషయజ్ఞులైన వాళ్లు పని చేస్తూవుంటారు.

పారిశ్రామిక దశ పూర్వ ఆర్థిక వ్యవస్థ ప్రకృతిమీద ఆధారపడింది. పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ ప్రకృతిని మలచుకోవడం మీద ఆధారపడింది. పారిశ్రామికానంతర ఆర్థిక వ్యవస్థ జ్ఞానం మీద ఆధారపడింది. ఇక్కడ బౌద్ధిక సాంకేతిక పరిజ్ఞానం యంత్ర సాంకేతిక స్థానంలో వస్తుంది. సమాచార సమాజం అంటే ఉత్పత్తి నుంచి, వినిమయానికి సమాజాన్ని నిర్మించే సూత్రం నమూనాలో మార్పు అని పాసి ఫాల్కె (Pasi Falk), కొలిన్ కాంప్ బెల్ (Colin Compbelle) వారి సంపాదకత్వంలో వెలువడిన "ది షాపింగ్ ఎక్స్‌పీరియన్స్" (The Shopping Experience, 1977) అనే గ్రంథంలో పేర్కొన్నారు.

BRAOU

పారిశ్రామికానంతర సమాజాల విశిష్ట లక్షణాలు ఏమనగా

- సరకులని ఉత్పత్తి చేసే ఆర్థిక వ్యవస్థనుంచి, సేవలను కల్పించే ఆర్థిక వ్యవస్థకు మార్పు, యిందులో ఆరోగ్యం, రవాణా, విద్య వగైరాలుంటాయి.
- వృత్తిపర నిపుణుల పెరుగుదల (శాస్త్రజ్ఞులు, యింజనీర్లు)
- సమాజాన్ని విజ్ఞాన కేంద్రంగా వ్యవస్థీకరించడం - నూతనకల్పన, సాంఘిక వ్యవస్థ, సమాచార సాంకేతిక, విజ్ఞాన శాస్త్రాలు, వీటిని విజ్ఞాననిర్వహణ, సామర్థ్యంతో జతచెయ్యడం. భవిష్యత్‌జోస్యంలో నూతన పద్ధతులు,సాంకేతిక పరిజ్ఞానం మదింపు.
- సాంకేతిక విజ్ఞానాభివృద్ధి నిర్వహణపై దృష్టి. భవిష్యత్ పరిణామాలను ముందే పసికట్టడంలో నూతన పద్ధతులు, సాంకేతిక విజ్ఞానం మదింపు.
- బౌద్ధిక సాంకేతిక పరిజ్ఞాన పద్ధతుల అభివృద్ధిపై దృష్టి, ప్రకృతికి వ్యతిరేకంగా సంక్లిష్ట క్రీడా నైపుణ్యం. కంప్యూటర్ గ్రాఫిక్స్‌తో తీసిన జురాసిక్ పార్క్ అన్న సినిమా చూసేవుంటారు. యిక్కడ కనిపించేది ఎలక్ట్రానిక్ విశ్వాన్ని ప్రదర్శించడం.

పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థకు యంత్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో పారిశ్రామికానంతర సమాజంలో మానవ వ్యవహారాలకు కూడా బౌద్ధికసాంకేతిక జ్ఞానం అంతే అవసరమని ఫ్రెడరిక్ విల్లియమ్స్‌తో పాటు, చాలా మంది రచయితల అభిప్రాయం. సరైన సైద్ధాంతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకుని సంక్లిష్ట పరిస్థితిని నిర్వహించేటందుకు పారిశ్రామికానంతర సమాజాల్లో బౌద్ధిక సాంకేతిక జ్ఞానమే ప్రాథమిక పరికరం అని డేనియల్ బెల్ నొక్కి చెప్పాడు.

విజ్ఞాన పరిశ్రమల (Knowledge Industries) పై యిటీవల అనేక రచనలు వచ్చాయి. వాటిలోబోధకులు, వైద్యనిపుణులు, ప్రభుత్వ అధికార్లు, ఇంజనీర్లు, పరిశోధకులు వున్నారు. ప్రసార సమాచార శాస్త్రాలు, ద్రవ్యవ్యవస్థ తదితర రంగాల్లోని ఉద్యోగాలు వున్నాయి. విజ్ఞాన వేత్తలు (Knowledge Workers) పెరుగుదల విజ్ఞానం పెట్టుబడి కేంద్రంగా, వ్యయకేంద్రంగా, కీలక వనరులుగా ఆర్థిక వ్యవస్థలో కనిపించడం లాంటి విషయాలు వస్తున్నాయి. సమాచార సంబంధ పరిశ్రమల్లో నియోగితులైన సమాచార కార్యకర్తల పెరుగుదల ధోరణుల మీద ముఖ్యమైన రచనలు వస్తున్నాయి. ఉదాహరణకు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో యింతకుముందు ఎన్నడు లేనంతగా సమాచార ఆర్థిక వ్యవస్థ, సేవాసంబంధ వృత్తులు పెరిగాయి.

ఉత్పాదకతకు సానుకూలం కలిగించి, నూతన వ్యాపార అవకాశాల సృష్టిలో పోటీ కలిగించిన సమాచార సాంకేతిక అంశాలు యేమిటి? యివి ప్రధానంగా టెలికమ్యూనికేషన్ రంగంలో వున్నాయి. ఇంకా నిర్వహణ సమాచార పద్ధతి (Management Information Systems) లాంటి నూతన అంశాలూ ముందుకు వస్తున్నాయి

ముందు ముందు జాతీయ హద్దులు లేని సమాచార సంబంధాలు (Networking) వేగంగా ఏర్పడుతున్నాయి. సమాచార విప్లవం వల్ల, ప్రపంచమే ఒక గ్రామం అనే భావన ఏర్పడబోతుంది.

ఉత్పత్తి ఇంజనీరింగ్,మార్కెటింగ్, అమ్మకాలు సేవలు లాంటి ఉపక్షేత్రాలకు యీ సాంకేతిక సముదాయాలు (Networks) విలువను జత చేస్తాయి.

1970, 1980లలో సాంప్రదాయిక సమాచార విజ్ఞాన శాస్త్రం చాలా మట్టుకు మద్దతు విధులు నిర్వహించాయి. 1990 లలో సమాచార సాంకేతిక రంగం వ్యూహాత్మక స్థానం ఆక్రమించింది. యీ పట్టికను బట్టి యీ విషయం తెలుస్తుంది. పట్టిక 1.

BRAOU




పటం 1.1 సమాచార సాంకేతిక వినియోగం పరిణామం

ఈ రకమైన సమాచార సాంకేతిక పరిజ్ఞాన పరిణామంలో ఉద్దేశించిన ప్రయోజనాలు క్రింది విధంగా ఉన్నాయి.

- అమలులో వ్యయం పొదుపు;
- నూతన తరహా మార్కెట్ అందుబాట్లోకి రావడం;
- ఉత్పత్తిలోగాని, సేవలలో గాని పోటీ;
- మార్పులకు అనుగుణ్యత;
- నూతన ఉత్పత్తుల్ని, సేవల్ని ప్రవేశ పెట్టే సామర్థ్యం.

సమాచార సాంకేతిక పరిజ్ఞానం పని పెరగడం వల్ల ఉత్పత్తి దారులకు, వినియోగదారులకు ఎంపిక చేసుకునే అవకాశాలు అందుబాటులో చాలా విస్తృతంగా వుంటున్నాయి. సమాచార సాంకేతిక పరిజ్ఞానం (ఐ.టి.)లో వస్తున్న నూతన పరిజ్ఞానం ప్రజలందరికీ ఉపయోగ పడదని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

ఐ.టి.నిపుణులు విభాగం వారీగా లభించే సౌకర్యాలని నమోదుచేశారు. ఐ.టి. వినియోగం వల్ల లభించే సౌకర్యాలు స్థూలంగా -

- వనరుల సంరక్షణ (ఉదా: నీటిపారుదల పద్ధతులు వగైరా)
- మార్కెట్ పరిశోధన
- వాతావరణ సమాచారం, విశ్లేషణ
- ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిధుల నిర్వహణ, బదిలీ
- పాలన

BRAOU

- సమాచారాన్నిమెరుగు పరచడం

ప్రజా పాలనా దృక్కోణం నుంచి చూస్తే, ఐ.టీ.ని ప్రతిపాదించేవాళ్ళు ఐ.టి. వినియోగంవల్ల సౌకర్యాలు మెరుగు పరచగల రంగాలు:

అ) పౌరుల, ఖాతాదార్ల సంబంధాలు

ఆ) సమాచారం నమోదు చెయ్యడం - స్వేచ్ఛాప లబ్ధి (Access) సమాచారాన్ని తిరిగి పొందడం

ఇ) పన్నుల చెల్లింపు (ఉదా: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖలో కంప్యూటర్‌తోడ్పాటుతో పరిపాలన)

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం**

1. పారిశ్రామికానంతర సమాజాల లక్షణాలను చర్చించండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

2. సమాచార సాంకేతిక పరిజ్ఞానం (IT) వలన కలిగే లాభాలు ఏమిటో జాబితా వేయండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 10.4 ప్రాముఖ్యం

సమాచార సాంకేతిక రంగంలో పురోభివృద్ధి వస్తోంది. దీనివల్ల సమాజ సభ్యుల భవిష్యత్ అవగాహనల్లో, వైఖరుల్లో నూతన దిశా నిర్దేశం జరుగుతుందని భావిస్తున్నారు. మార్పు క్రమం మనుగడలో వున్న సామాజిక విలువలని గురించి దృష్టి పెట్టాలి. యిది అంతర్ శిక్షణ సాంకేతిక పరిజ్ఞాన అనువర్తనా యుగం. బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కొత్త పదార్థాలు, సమాచారం, సమాచార ప్రసారం లాంటి వన్నీ యీ భూగోళ ముఖ చిత్రాన్నే మార్చి వేస్తున్నాయి. ఈ సాంకేతిక జ్ఞానాన్ని కెండు పదాల పరిశ్రమ బయట అంటే వ్యవసాయం, ఆరోగ్యం, విద్య లాంటి సేవలు విభాగలకీ వర్తింప చెయ్యవచ్చు. యివి వేగంగా విస్తరిస్తున్నాయి.

కంప్యూటర్లు, సెల్యులర్ ఫోన్లు, శాటిలైట్ టెలివిజన్ వంటి నూతన సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం వల్ల సమాచార యుగం ఆవిర్భవించింది. సమాచారం, ప్రసార సాకేతిక పరిజ్ఞానం సేవలు అన్ని దేశాల్లోనూ నిలకడ అయిన పెరుగుదలకు గణనీయమైన దోహదం చేసే అవకాశం వున్నట్టు భావిస్తున్నారు. నూతన విజ్ఞాన సాంద్రిత ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవిర్భవిస్తోంది. దీనివలన నూతన పరిశ్రమలు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయని అంటున్నారు. ఉదాహరణకు సమాచార సాంకేతిక పరిజ్ఞానం (IT) వలన 20 లక్షల కంప్యూటర్ సంబంధిత ఉద్యోగాలు రావచ్చని అంచనా. అయినా దేశంలో వున్న నిరుద్యోగ సమస్య దృష్ట్యా యిది అంత ఎక్కువ కాకపోవచ్చును.

అదీగాక సమాచార సాంకేతిక పరిజ్ఞానం(IT) వలన మౌళిక అవసరాలు తీర్చడానికీ, మానవ వనరులని అభివృద్ధి చేసుకోవడానికీ, ప్రజాసేవల్ని సమర్థంగా అందించడానికీ, ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు చేయడానికి, ప్రజలకు సమాచారం స్వేచ్ఛగా లభించే అవకాశాన్ని మెరుగు పరచడానికీ దోహదపడుతుందని భావిస్తున్నారు.

సమాచార సాంకేతిక విజ్ఞాన రంగంలో వచ్చిన ఆవిష్కరణ వల్ల భారత దేశంలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కొన్ని అభివృద్ధి దశలని దాటవేయవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలు కూడా భారీమదుపులతో ఆ దశలు దాటి వచ్చాయి. ఇంకా చెప్పాలంటే ఈ నాటి ఈ పోటీ యుగంలో, సమాచారాన్ని ఆరవ, అతిముఖ్యమైన వనరుగా పరిగణిస్తున్నారు. మిగిలిన అయిదూ, వనరులు ఏవనగా, యివి: మానవుడు (Man), యంత్రం (Machine), డబ్బు (Money), పరికరాలు (Material), కాలం (Time). గత శతాబ్దాల్లో పైవాటిలో ఏదో ఒకటి మాత్రమే ప్రాధాన్యతలో ఉండేది. 18వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవాన్ని అనుసరించి వచ్చిన యాంత్రిక పద్ధతులు; పంధొమ్మిదవ శతాబ్దం ఆవిరి యంత్రం యుగం; కాగా 20వ శతాబ్దంలో కీలక సాంకేతిక పరిజ్ఞానమైన సమాచార సాంకేతిక విజ్ఞానం, అందుచేత సముచితమైన మౌళిక సదుపాయాలని అభివృద్ధి చెయ్యడం, ఈ ఐ.టి. రంగంలో పెద్ద పెట్టుబడులు పెట్టడం చాలా ముఖ్యం. ఈ ఐ.టి. 21వ శతాబ్దంలో రేపటి సమాచార సమాజాన్ని (Information Society) యేర్పాటు చేస్తుంది.

పారిశ్రామిక విప్లవం వల్ల మన సమాజం వ్యవసాయ సమాజం నుంచి పారిశ్రామిక సమాజంగా మారిందని ముందే చెప్పుకున్నాం. ఇపుడు కంప్యూటర్, ఈ పారిశ్రామిక సమాజాన్ని సమాచార సమాజంగా మారుస్తోంది. భవిష్యత్‌లో ఇంటర్నెట్ వల్ల మన సమాజం సమాచార సమాజం నుంచి వసుధైక సమాజంగా మారుతోంది. మానవ సమాజంలో బ్రహ్మాండమైన మార్పులు జరుగుతున్నాయి. సమాచారం, సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐ.టి.) వినియోగం వూహించలేనంతగా పెరడం వల్ల ఈ మార్పులు వస్తున్నాయి. కంప్యూటరీకరణ,ఎలక్ట్రానిక్ సమాచార ప్రసారం చాలా హెచ్చుస్థాయిలో జరుగుతూ వున్నాయి. నూతన సమాచార సమాజంలో నిరంతరాయత, మౌళిక మార్పు రెండు వుంటున్నాయి. సమాచార సమాజం సారాంశం ప్రధానంగా అభివృద్ధికోసం సమాచారాన్ని వినియోగించుకోవడం అని నిపుణులు అంటున్నారు.

## 10.5 సమాచార సమాజం ఆవిర్భావ సూచిక

నేటి సమాచార సమాజంలో ఎంతటి సమాచారాన్నైనా తయారవడమే కాదు. కంప్యూటర్ హార్డ్‌వేర్, ప్రసార సాంకేతిక పరిజ్ఞానం అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయి. వీటితో పాటు, అవసరమైన సాఫ్ట్‌వేర్ పరికరాలూ వస్తున్నాయి. వీటివల్ల కోరుకున్న సమాచారాన్ని చిటికలో ఒక మీట నొక్కి తిరిగి పొందవచ్చు. సమాచార సమాజం ముఖ్యసూచికలలో,

- సరైన సమయంలో, సరైన సమాచారం లభ్యమవడం
- సమాచారంతో సంబంధం వున్న కంప్యూటర్లని, టెలికమ్యూనికేషన్లని ప్రవేశ పెట్టడం.
- సమాచారం పెట్టుబడిగా కంటే వ్యూహాత్మక వనరుల ఆధారంగా వుండడం.
- ఐ.టి. వినియోగానికి మౌళిక సదుపాయాలు వెన్నెముకల స్థిరం కావడం, అభివృద్ధి చెందడం.
- ఉత్పత్తి, సమాచార ఆధారితాల వృత్తి నిర్మాణాలకు మారడం.

## 10.6 సమాచార సాంకేతిక పరిజ్ఞాన ఉపయోగాలు (IT)

సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని పారిశ్రామిక రంగంలో, సంక్లిష్ట వైద్య ప్రయోగాల్లో, వాతావరణ సమాచారం (Weather forecast) వగైరాల్లో వినియోగపడుతుంది. సమాచార విజ్ఞానం వల్ల ఎక్కడి నుండి ఎక్కడికైనా రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చు. చదరంగం ఛాంపియన్ కాస్పారోవ్‌ని కంప్యూటర్ ఓడించింది. సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఎంతటి సాంకేతిక నైపుణ్యాన్ని అందుకుందో ఈ విషయం తెలియచేస్తుంది. బాంకింగ్ రంగం చాలా మట్టుకు కంప్యూటరైజ్ అయిందన్న సంగతి మీకు తెలుసు. ఎవరైనా ఎక్కడి నుంచైనా తమ ఎక్కౌంట్ నుంచి డబ్బు తీసుకోవచ్చు. పత్రికా కార్యాలయాలు చాలామట్టుకు కంప్యూటర్ల మీదే ఆధారపడుతున్నాయి. లోగడ మనుషులు

యంత్రం పనిని పర్యవేక్షించేవారు. యివాళ్ల కంప్యూటర్ల (Networking) అల్లిక సముదాయం వల్ల ప్రోగ్రామింగ్ వల్ల ఈ పని చేస్తున్నాయి. ఇదివరలో మనుషుల మధ్య యుద్ధాలు జరిగాయి. యివాళ్ల సమాచార పరిజ్ఞానం వ్యూహ నిర్మాణంలో తోడ్పడుతుంది. ఐ.టి. సాయంతో రోదసీ ఉపగ్రహాల్ని ప్రయోగిస్తున్నారు.

సమాచార సాంకేతిక పరిజ్ఞానంతో ఎవరైనా పుస్తకాలు కొనవచ్చు, ఆ పుస్తకాలు యెక్కడ దొరుకుతాయో తెలుసుకోవచ్చు. ఆ ప్రోగ్రామింగ్‌ని గ్రంథాలయ సమాచార అల్లిక (INFLIBNET) అంటారు. ఇలాంటి అంతర్జాతీయ అల్లికసముదాయం వల్ల విదేశాలలోని విశ్వవిద్యాలయాల్లో దొరికే పుస్తకాలు యేమిటో తెలుసుకోవచ్చు. అలాగే ఇదివరలో ఓ ఇంజనీర్ ఇంటి నమూనా గీయడం కోసం అనేక నమూనాలు రూపొందించేవాడు. యివాళ యే యింజనీరూ తన సమయాన్ని, డబ్బుని వ్యయం చెయ్యక్కర్లేదు. కంప్యూటర్ రూపొందించిన నమూనాలనే వాడవచ్చు.

రాబట్ (Rabot)ల సాహాయంతో అనేక ప్రయోగాలు జరుగుతున్నాయి. మొత్తం యీ రంగాన్ని "కృత్రిమ మేధా(Artificial intelligencé) అంటున్నారు. కొన్ని గణితశాస్త్ర సమీకరణలను కంప్యూటర్లతో పరిష్కరిస్తున్నారు. మనకి విశ్లేషణలను అందించడంలో మానవ మేధతో పోలిస్తే కంప్యూటర్లు చాలా వేగంగా పనిచేస్తున్నాయని ఈ సందర్భంలో చెప్పాలి. భారత ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అభివృద్ధికోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా వాడుకుంటున్నాయి. నేషనల్ ఇన్‌ఫర్‌మాటిక్స్ సెంటర్ (NIC) నిర్వహించే VISATS (Very Small Aperture Satellite Terminals) సముదాయం ద్వారా ఇలా చేస్తున్నాయి. ఇది భారత ప్రభుత్వ ప్లానింగ్ కమీషన్‌లో భాగం. జిల్లాలనుంచి ఢిల్లీకి అధికార సమాచారం పంపించడానికి ఈ సముదాయం చాలా సౌకర్యంగా వుంది. వ్యవసాయం గురించి, వాతావరణం, సహజ వనరులు, జలవనరులు, పర్యావరణం లాంటి యితర విషయాల గురించి అనేక జిల్లాస్థాయి సమాచారాలు వున్నాయి. జిల్లా స్థాయి ప్రణాళికల ఏర్పాటుకు ఇవి చాలా ముఖ్యం. అయితే ఇది ఒకేమార్గంలో వెళ్ళే పద్ధతి మాత్రమే.

అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3

1. సమాచార సమాజం అంటే ఏమిటో తెలిపే సూచికలను వివరించండి.

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

2. INF LIB NET (గ్రంథాలయాల సమాచార అనుసంధానం) అంటే ఏమిటి?

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

3. NIC అంటే ఏది ఒప్పు? గుర్తించండి

1. జాతీయ భీమా కార్పొరేషన్
2. జాతీయ సమాచార కేంద్రం
3. జాతీయ పారిశ్రామిక కార్పొరేషన్

B R A O U

## 10.7 భారతదేశంలో ఐ.టి. ప్రవేశం

అనేక రాష్ట్ర ప్రభుత్వాలు వెబ్‌సైట్‌లనీ, హోమ్ పేజ్‌లనీ ఏర్పాటు చేస్తున్నాయి. యివి విధానాల గురించీ, కార్యక్రమాల గురించీ సమాచారాన్ని అందిస్తాయి. ఈ వెబ్‌సైట్‌లని NIC కల్పించింది. దీన్ని వినియోగదారులకు అనుకూలంగా వుండేటట్టు చెయ్యడానికి ఇంకా ఎంతో చెయ్యవలసి వున్నా, సమాచార సాంకేతిక పరిజ్ఞానంలో వస్తున్న వేగవంతమైన పురోగతి వల్ల తృతీయ ప్రపంచదేశాల్లో సైతం నూతన సమాచార సమాజాలు, ఆవిర్భవిస్తున్నాయి. ఉదాహరణకు భారతదేశంలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్, యింకా యితర రాష్ట్రాల్లో వరల్డ్ టెల్ (World Tel) పథకాలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సమాచారం లభ్యం కావడం కోసం మౌలికమైన మార్పులు తేవాలని సూస్తోంది. ఎస్.టి.డి. బూతుల మాదిరీ ఇంటర్‌నెట్ బడ్డీలని తెరుస్తుంద. ఏటిని ప్రభుత్వం నడపదు. ప్రైవేట్ సంస్థలు। నిర్వహిస్తాయి

ఇంటర్‌నెట్ సాయంతో ఈ కేంద్రాలు అనేక విషయాలకు సంబంధించిన సమాచారాన్ని అందిస్తాయి. కళాశాల అడ్మిషన్లు,వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, నీటిపారుదల వాతావరణ సమాచారం లాంటి వన్నీ ఇందులో వుంటాయి. ఇవేకాదు. ప్రజలకు ఆయా రాష్ట్రాల్లో అర్థమయ్యే భాషల్లో – అంటే తెలుగు, మలయాళం, కన్నడ మొదలైన భాషల్లో కూడా అందిస్తాయి. ఈ సేవలన్నీ చాలా తక్కువ డబ్బుకే అందుబాటులో ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఐ.టి. వ్యాప్తి చాలా వేగంగా జరుగుతోంది. ఉదాహరణకు ఉత్తర ప్రదేశ్‌లోని జాన్‌పూర్‌లో నిర్వహించిన ఒక అధ్యయనంవల్ల ఉదాహరణకు తేలింది ఏమనగా ముంబాయి నుంచి టాక్సీ డ్రైవరు జాన్‌పూర్‌లో వున్న తన భార్యతో ప్రపంచంలోని తొలి కమర్షియల్ వీడియో ఇ-మెయిల్ వాడుకుని మాట్లాడాడు. మూడు నిముషాలకు పదిహేను రూపాయలు మాత్రమే అయింది. ఈ యేర్పాటు వీడియోని ప్రసారం చేస్తుంది. మాటను ఇ-మెయిల్ చేరవేస్తుంది. సమాచార సాంకేతిక విజ్ఞానం (IT) వల్ల అందించ దలచుకున్న సేవలు : ముఖ్యంగా విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తులు, ఋణం కోసం భూమి పట్టా బదలాయింపు, కళాశాల అడ్మిషన్ వగైరాలు. దీనివల్ల సౌకర్యం యేమిటంటే ఈ ఫారాలూ గీరాలూ సంపాదించుకోవడానికి జనం కాలు కాలిన పిల్లుల్లా తిరగక్కర్లేదు. వాటిని వెబ్‌సైట్‌లో ప్రాంతీయ భాషల్లో ప్రవేశపెడతారు. నెట్‌లో వాటిని అందుబాటులో వుంచుకోవచ్చును. వీటిని ఇంటర్ నెట్ సెంటర్లలో అచ్చు వేయించుకోవచ్చు. దీనివల్ల ప్రభుత్వానికి అచ్చు వ్యయమూ తగ్గుతుంది. జనాలకి కావాల్సినపుడు అవి దొరకనూ దొరుకుతాయి. జూలై 1999 దాకా భారత దేశంలో 23 లక్షల సొంత కంప్యూటర్లు 1,30,000 ఇంటర్‌నెట్ కనెక్షన్లు మాత్రమే వున్నాయి. భారతదేశంలో 100 మందికి 1.5 టెలిఫోన్లు వున్నాయి. ఇదే అమెరికాలో అయితే నూటికి డెబ్బై అంటే వందమంది జనాభాకు డెబ్బై ఫోన్‌లున్నాయన్న మాట.

రాష్ట్ర ప్రభుత్వం పేదలకోసం అనేక పథకాలు రూపొందించింది. కాని అధిక శాతం జనాభాకి వాటి గురించి తెలియనే తెలియదు – ఎందుకంటే వారికి సమాచారం అందు బాటులో లేదు.

## 10.8 ముగింపు

సమాచార సమాజం పారిశ్రామిక పూర్వ దశనుంచి పారిశ్రామిక, పారశ్రామికానంతర ధశకు, ఎలా పరిణామం జరిగిందో తెలుసుకున్నారు. సరకులను ఉత్పత్తిచేసే ఆర్థిక వ్యవస్థ నుంచి సేవల ఆర్థిక వ్యవస్థకు మార్పు చెందడం అభివృద్ధి చెందిన దేశాల్లోనే కాక అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా వస్తోంది. నిపుణుల సేవలు అద్భుతంగా పెరిగాయి. బౌద్ధిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రాథమిక పరికరంగా ఆవిర్భవిస్తోంది. అనేక సంక్లిష్ట విషయాలని పరిష్కరిస్తోంది. 1990 తొలిదశలో జ్ఞాన పరిశ్రమలు పుట్టుకొచ్చాయి. ప్రపంచీకరణ, ఉదారవాద సంస్కరణలు సాంకేతిక పరిజ్ఞానానికి ఊపునిచ్చాయి. ఇది లాభదాకమని మంచి మార్కెట్ లభ్యమవుతుందనీ, పోటీ పెరిగిందనీ, నూతనమైన వాటికి అనుగుణంగా మారగలదనీ, కొత్త ఉత్పత్తులనీ, సేవలనీ అందిస్తుందనీ అంటారు.

BRAOU

వనరుల సంరక్షణకూ, మార్కెట్ పరిశోధనకూ వాతావరణ సమాచారాలకూ, ఎలక్ట్రానిక్ నిధుల నిర్వహణకూ సమాచార సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడుతుంది. మెరుగైన సేవలు-వినిమయ దారుల సంబంధాలకూ, సమాచార లబ్ధికీ దాన్ని తిరిగి పొందడానికీ, అదునులో పన్నులు కట్టడానికీ వగైరాలకీ యిది ఉపయోగపడుతుంది. నూతన సమాచార సమాజ స్థాపనకు ఈ పరిణామాలు తోడ్పడుతున్నాయి. ఆ సమాజంలో సమాచారం ముమ్మరంగా వుంటుంది.

ఎన్నో సౌకర్యాలు వున్నా అభివృద్ధి చెందిన దేశాలకీ, వర్ధమాన దేశాలకీ మధ్య సమాచార సాంకేతిక విజ్ఞానం (IT) సౌకర్యాల వినియోగంలో చాలా అంతరం వుంది. యాభై శాతం మంది నిరక్షరాస్యులుగా వున్న దేశాల్లో ఐ.టి. ఆధారిత అభివృద్ధిమీద ఆధార పడటంలోని ఔచిత్యం యేమిటని పరిశీలకులు ప్రశ్నిస్తున్నారు. అదీగాక, ఉత్పత్తి క్రియల్లో బదలాయింపు వల్ల చాలామందికి ఉద్యోగ అవకాశాలు పోతాయి. దానివల్ల వర్ధమానదేశాల సామాజిక దృశ్యం మీద ప్రభావం పడుతుంది. తృతీయ ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థకు ఐ.టి. ఆధారిత సమాజానికి పారిశ్రామిక దశనుంచి మారడం బాధాకరమవుతోంది. యీ మార్పు ఎక్కువగా సామాజిక అసంతృప్తికి దారితీస్తుంది. ఇది హింస, ప్రభుత్వ దమనకాండ రూపాల్లో బయట పడుతోంది. తృతీయ ప్రపంచదేశాలు ముఖ్యంగా ఇక్కట్ల పాలవుతున్నాయి. ఏమిటంటే, మనుషులకి ఐ.టి. శిక్షణ నిప్పించి, నైపుణ్యాలు సమకూర్చడం లాంటి వ్యవస్థాపకరమైన యేర్పాట్లు లాంటి ప్రజల విద్యాపర ప్రాధాన్యక్రమంలో పెద్ద మార్పులే వస్తున్నాయి. అదీగాక కేబుల్ టి.వి. వలన ప్రజల దృక్పథాల్లో, విలువల్లో గణనీయమైన మార్పులు వస్తున్నాయి. బళ్లల్లోనేమో కాలం చెల్లిన చదువులు చెపుతున్నారు. ప్రజల విద్యాపర ప్రాధాన్యతలలో సమతౌల్యం దెబ్బతింటుంది. కొన్ని అంశాలు - ముఖ్యంగా మానవ, సామాజిక శాస్త్రాలు పోటీలో నిలబడలేక పోతున్నాయి.

ఇలా వస్తూ వున్న మార్పులతో వర్ధమాన దేశాలు యెలా తూగగలవో అన్నది సమస్యగా తయారవుతోంది. దీన్ని గురించి అందరం ఆలోచించాలి.

## 10.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

1 జవాబు కోసం 10.2 చూడండి

అభ్యాసం 2

1 జవాబు కోసం 10.3.3 చూడండి

2 జవాబు కోసం 10.3.3 చూడండి

అభ్యాసం 3

1. జవాబు కోసం 10.5 చూడండి
2. విస్తృతమైన కంప్యూటర్ కార్యక్రమం ద్వారా గ్రంథాలయాలను అనుసంధానం చేయడాన్ని గ్రంథాలయాల, సమాచార నెట్‌వర్క్ (INF LIBNET) అంటారు.

B R A O U

## 10.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు ఒక్కొక్క దానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. సమాచార సమాజం అర్థాన్ని, ప్రాధాన్యతను వివరించండి.
2. పారిశ్రామికానంతర సమాజం లక్షణాలను చర్చించండి.
3. సమాచార సాంకేతిక పరిజ్ఞానం లక్షణాలను చర్చించండి.

**II. కింది ప్రశ్నలకు ఒక్కోదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. సమాచార సమాజం అంటే ఏమిటి?
2. సమాచార సమాజం ప్రాధాన్యతను గుర్తించండి
3. సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టడంలో ప్రభుత్వ ప్రయత్నాలు ఎట్టివి?

BRAOU

BRAOU

# సామాజిక విజ్ఞానం : మౌలికాంశం

## పాఠ్య ప్రణాళిక

ఖండం - I : ...నవుడు, సామాజిక పరిణామం - ఒక దృక్పథం

భాగం-1 : మానవ అధ్యయనం - దృక్పథాలు

భాగం-2 : పనిముట్లు తయారుచేసి, ఉపయోగించే జీవిగా మానవుడు

భాగం-3 : ఆలోచన జీవిగా మానవుడు

భాగం-4 : సామాజిక పరివర్తన, పరిణామం

ఖండం - II : సామాజిక పరిణామ దశలు

భాగం-5 : సంచార, నదీలోయ నాగరికతలు (హరప్ప ...రికతతోపాటు)

భాగం-6 : భూస్వామ్య సమాజాలు

భాగం-7 : పునరుజ్జీవనం, మతసంస్కరణోద్యమం - ...ధ యుగం

భాగం-8 : పారిశ్రామిక విప్లవం (పారిశ్రామికానంతరం)

భాగం-9 : ప్రజాస్వామ్యం, సామ్యవాదం

భాగం-10 : సమాచార సమాజం

ఖండం - III : స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం

భాగం-11 : భారతదేశంలో వలస పాలన

భాగం-12 : జాతీయోద్యమం

భాగం-13 : భారత జాతీయోద్యమ వారసత్వం

భాగం-14 : మూడో ప్రపంచం, స్వతంత్ర్య భారం

ఖండం - IV : భారతదేశ అభివృద్ధి సమస్యలు

భాగం-15 : భౌగోళిక సందర్భం

భాగం-16 : ఆర్థిక సందర్భం

భాగం-17 : సామాజిక సందర్భం

భాగం-18 : రాజకీయ సందర్భం

భాగం-19 : సాంస్కృతిక సందర్భం

ఖండం - V : సామాజిక పరివర్తన

భాగం-20 : రాజకీయ, సామాజిక, సాంస్క...

భాగం-21 : అభివృద్ధి ప్రక్రియలో ప్రజల ...

భాగం-22 : సమాజంలో స్త్రీల పాత్ర

భాగం-23 : పర్యావరణ - నిలకడైన అ...

భాగం-24 : మానవ హక్కులు

భాగం-25 : జాతీయ సమైక్యత సమస్య...

భాగం-26 : విద్య - సామాజిక మార్పు

BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
సామాజిక శాస్త్రాల విభాగం
బి.ఎ. / బి.కాం. / బి.యస్సీ. మొదటి సంవత్స
కోర్సు - 4 : సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు

సమయం 3 గం॥లు మాదిరి పరీక్షా పత్రం గరిష్ఠ ...
కనిష్ఠ మార్కు 100

విభాగం - A : 15 x 4 = 60 మార్కులు

సూచన: క్రిందివాటిలో ఏ నాలుగింటికైనా 30 పంక్తులలో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు 15 మార్కులు.

1. సామాజిక ప్రక్రియలన్నింటికీ మానవుడే ఎలా కేంద్ర బిందువో వివరించండి.
2. మానవుల పనిముట్లు తయారుచేసే సామర్థ్యం సంస్కృతి పరిణామానికి ఎలా దోహదం చేసిందో వివరించండి.
3. సంస్కృతి పరిణామ సిద్ధాంతం చర్చించండి.
4. పరిణామం, మార్పు, అభివృద్ధి భావనల మధ్య గల బేధాన్ని వివరించండి.
5. తొలి నాగరికతలు విలసిల్లడానికి కారణాలను పరిశీలించండి.
6. భానిసత్వం అంటే ఏమిటి? ...లోని భానిసత్వాన్ని వివరించండి.
7. మత సంస్కరణోద్యమం ... ఐరోపా చరిత్రపై దాని ప్రభావాన్ని వివరించండి.
8. పారిశ్రామిక పెట్టుబడిదారీ ... ఏమిటి?

... B 5 x 8 = 40 మార్కులు

సూచన : క్రిందివాటిలో ఏ ఐదింటికైనా ... పంక్తులలో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

1. జాతి దురహంకారం, జాతి ...?
2. కంచు యుగంలోని ప్రధా... పరిశీలించండి.
3. స్థితి సూచక సిద్ధాంతం అ...
4. సామాజిక మార్పు అంటే ...
5. మెసపొటోమియా నాగరిక...
6. ఫ్యూడలిజం (భూస్వామ్య ...) వర్ణించండి.
7. ఐరోపాలో పెట్టుబడిదారీ ...కి గల కారణాలేమిటి?
8. పారిశ్రామిక విప్లవం అం...
9. పెట్టుబడిదారీ విధానం?
10. సమాచార సమాజం అ...

BRAOU

BRAOU

# అందరికీ అందుబాటులో ఉన్నతవిద్య




డా॥ బి. ఆర్. అంబేద్కర్

**సార్వత్రిక**

**విశ్వవిద్యాలయం**

**రోడ్డు నెం: 46**

**జూబ్లిహిల్స్, హైదరాబాద్ - 33**

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
## సామాజిక శాస్త్రాల విభాగం
## బి.ఏ. / బి.కాం. / బి.యస్సీ. మొదటి సంవత్సరం
## కోర్సు - 4 : సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు

సమయం 3 గం॥లు | మాదిరి పరీక్షా పత్రం | గరిష్ఠ మార్కులు : 100

కనిష్ఠ మార్కులు : 35

### విభాగం - A : 15 x 4 = 60 మార్కులు

సూచన: క్రిందివాటిలో ఏ నాల్గింటికైనా 30 పంక్తులలో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు 15 మార్కులు.

1. సామాజిక ప్రక్రియలన్నింటికి మానవుడే ఎలా కేంద్ర బిందువో వివరించండి.
2. మానవుల పనిముట్లు తయారు చేసే సామర్థ్యం సంస్కృతి పరిణామానికి ఎలా దోహదం చేసిందో వివరించండి.
3. సంస్కృతి పరిణామ సిద్ధాంతాలను చర్చించండి.
4. పరిణామం, మార్పు, అభివృద్ధి వంటి భావనల మధ్య గల భేదాన్ని వివరించండి.
5. తొలి నాగరికతలు విలసిల్లడానికి గల కారణాలను పరిశీలించండి.
6. బానిసత్వం అంటే ఏమిటి? భారతదేశంలోని బానిసత్వాన్ని వివరించండి.
7. మత సంస్కరణోద్యమం అంటే ఏమిటి? ఐరోపా చరిత్రపై దాని ప్రభావాన్ని వివరించండి.
8. పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అంటే ఏమిటి?

BRAOU

### విభాగం - B 5 × 8 = 40 మార్కులు

సూచన : క్రిందివాటిలో ఏ ఐదింటికైనా 15 పంక్తులలో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

1. జాతి దురహంకారం, జాతి వివక్ష అంటే ఏమిటి?
2. కంచు యుగంలోని ప్రధాన పరిణామాలను పరిశీలించండి.
3. స్థితి సూచక సిద్ధాంతం అంటే ఏమిటి?
4. సామాజిక మార్పు అంటే ఏమిటి?
5. మెసపొటోమియా నాగరికతపై ఒక వ్యాసం రాయండి.
6. ఫ్యూడలిజం (భూస్వామ్య విధానం)లో శ్రమ రూపాన్ని వర్ణించండి.
7. ఐరోపాలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టడానికి గల కారణాలేమిటి?
8. పారిశ్రామిక విప్లవం అంటే ఏమిటి?
9. పెట్టుబడిదారీ విధానంపై సామ్యవాదుల విమర్శ.
10. సమాచార సమాజం అంటే ఏమిటి?

# సామాజిక విజ్ఞానం : మౌలికాంశం

## పాఠ్య ప్రణాళిక

**ఖండం - I : మానవుడు, సామాజిక పరిణామం - ఒక దృక్పథం**

- భాగం-1 : మానవ అధ్యయనం - దృక్పథాలు
- భాగం-2 : పనిముట్లు తయారుచేసి ఉపయోగించే జీవిగా మానవుడు
- భాగం-3 : ఆలోచన జీవిగా మానవుడు
- భాగం-4 : సామాజిక పరివర్తన, పరిణామం

**ఖండం - II : సామాజిక పరిణామ దశలు**

- భాగం-5 : సంచార, నదీలోయ నాగరికతలు (హరప్ప నాగరికతతోపాటు)
- భాగం-6 : భూస్వామ్య సమాజాలు
- భాగం-7 : పునరుజ్జీవనం, మతసంస్కరణోద్యమం - హేతువాద యుగం
- భాగం-8 : పారిశ్రామిక విప్లవం (పారిశ్రామికానంతర సమాజం)
- భాగం-9 : ప్రజాస్వామ్యం, సామ్యవాదం
- భాగం-10 : సమాచార సమాజం

**ఖండం - III : స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం**

- భాగం-11 : భారతదేశంలో వలస పాలన
- భాగం-12 : జాతీయోద్యమం
- భాగం-13 : భారత జాతీయోద్యమ వారసత్వం
- భాగం-14 : మూడో ప్రపంచం, స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం

**ఖండం - IV : భారతదేశ అభివృద్ధి సమస్యలు**

- భాగం-15 : భౌగోళిక సందర్భం
- భాగం-16 : ఆర్థిక సందర్భం
- భాగం-17 : సామాజిక సందర్భం
- భాగం-18 : రాజకీయ సందర్భం
- భాగం-19 : సాంస్కృతిక సందర్భం

**ఖండం - V : సామాజిక పరివర్తన**

- భాగం-20 : రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరివర్తన రీతులు
- భాగం-21 : అభివృద్ధి ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం
- భాగం-22 : సమాజంలో స్త్రీల పాత్ర
- భాగం-23 : పర్యావరణ - నిలకడైన అభివృద్ధి
- భాగం-24 : మానవ హక్కులు
- భాగం-25 : జాతీయ సమైక్యత సమస్యలు
- భాగం-26 : విద్య - సామాజిక మార్పు

BRAOU

BRAOU

# అందరికీ అందుబాటులో ఉన్నత విద్య




డా॥ బి. ఆర్. అంబేద్కర్
**సార్వత్రిక విశ్వవిద్యాలయం**
**రోడ్డు నెం: 46**
**జూబ్లిహిల్స్, హైదరాబాద్ - 33**

FSS (T)

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
హైదరాబాద్

# సమాజ విజ్ఞానం

## మౌలిక అంశాలు

## ఖండాలు : 3, 4, 5

## స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం
## భారతదేశ అభివృద్ధి సమస్యలు
## సామాజిక పరివర్తన



BRAOU

# సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు

ఖండం - 3 : స్వాతంత్ర్య భారతావని ఆవిర్భావం

ఖండం - 4 : భారతదేశ అభివృద్ధి సమస్యలు

ఖండం - 5 : సామాజిక పరివర్తన

BRAOU

డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

**2004**

## కోర్సు రూపకల్పన కమిటీ

ఆచార్య అఫ్జల్ మహమ్మద్
ఆచార్య వి.యస్. ప్రసాద్
ఆచార్య వి. వెంకయ్య
ఆచార్య పి. రామయ్య
ఆచార్య ఆర్.వి.ఆర్. చంద్రశేఖరరావ్
ఆచార్య వి. రామకృష్ణ

## సంపాదకులు

ఆచార్య ఆర్.వి.ఆర్. చంద్రశేఖరరావు
ఆచార్య యోగేంద్ర సింగ్
ఆచార్య వి.యస్. ప్రసాద్

## పరిష్కృత ప్రతి సంపాదకుడు

ఆచార్య వి. రామకృష్ణ

## రచయితల బృందం

ఆచార్య హర్‌బాన్స్ ముకియ
ఆచార్య అర్జున్ దేవ్
ఆచార్య జి. హరగోపాల్
ఆచార్య వి.యస్. ప్రసాద్
ఆచార్య (శ్రీమతి) రామలక్ష్మి
ఆచార్య వి.ఎల్.యస్. ప్రకాశరావు
ఆచార్య కే. రంగారావు
ఆచార్య సి.పి. బాంబ్రి

ఆచార్య బిపిన్ చంద్ర
ఆచార్య డి.ఆర్. ప్రసాద్
ఆచార్య యస్. సచ్చిదానంద్
ఆచార్య అమితాబ్ కుందర్
ఆచార్య యస్. బట్టాచార్య
ఆచార్య రియాస్ అహమ్మద్
ఆచార్య విజయ గుప్త
డా॥ షిబ్.కె. మిత్ర
ఆచార్య సుబ్బారావ్

డా॥ యస్.కె. శ్రీవాత్సవ
డా॥ నరెందర్ సింగ్
డా॥ దీపాంకర్ గుప్త
డా॥ శరన్ రత్నాకర్
డా॥ యస్. సుధాకర్ రెడ్డి
డా॥ ఐ. రామబ్రహ్మం
శ్రీ జి. చక్రపాణి
శ్రీ ఆర్. వెంకటేశ్వర్ రావు
డా॥ శ్రీమతి వి. లలిత

B R A O U

## కోర్సు సమన్వయకర్త

శ్రీ సి. వెంకటయ్య

## ముఖ చిత్రం

చంద్ర

## అనువాదం

శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు (ఆర్వీఆర్)

**డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం**
**హైదరాబాద్ - 500 033.**

సంపూర్ణ మొదటి పరిష్కృత ప్రచురణ, 2000 రిప్రింటు 2000 - 2001 2002 2003 2004

© 2000, డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం
అన్ని హక్కులు విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగం అయినా
ఉపయోగించదలచుకొంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఇతర వివరాలకు : డైరెక్టర్ (అకడమిక్), డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్-33.

Lr. No. 697/Dr.BRAOU/DMP/PTG/F.No.70/J.O-104/2004-05/dated14-7-2004/copies:52,000

Printed at Subhodaya Publications Pvt. Ltd., Hyderabad-500 048.

# అధ్యయన పరిచయం

మానవ సమాజ పరిణామంలో చుట్టూగల పరిసరాల ప్రభావం, యుగ యుగాలుగా ఎలా మార్పులు చెందుతూ వస్తుందో దానిలోనున్న ప్రధాన ధోరణులను విద్యార్థులకు పరిచయం చేయడమే సమాజ విజ్ఞానం, మౌలికాంశాల ముఖ్య ధ్యేయం. ఈ బోధనా ప్రయత్నానికి ప్రధాన కారణం ఇప్పటి ఉన్నత విద్యలో సమగ్రమైన మానవ చరిత్రకు తగిన ప్రాముఖ్యం లేకపోవడమే. అయితే మానవ చరిత్రకు ప్రాముఖ్యంగల పాఠ్యాంశాలు విద్యార్థులకు ఉపయుక్తం, ఉత్తేజకరమని ప్రతిచోటా గుర్తించారు. ఈ రకమైన పాఠ్యాంశ బోధన మానవ చరిత్ర క్రమంపట్ల స్పృహను, మానవుడు సాధించిన విజయాల ప్రాముఖ్యంపట్ల చైతన్యాన్ని కలిగిస్తుంది. విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం దాదాపు ఈ పాఠ్యాంశాలు రూపొందించిన మార్గంలో సమాజ విజ్ఞానం మౌలిక అంశాలను ఉన్నత విద్యలో చేర్చాలని సూచించింది. కాబట్టి డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ పాఠ్యాంశాల్ని విద్యార్థులకు బోధించడం అవసరమని భావించింది.

ఈ సంపుటిలో సమాజ విజ్ఞానానికి సంబంధించిన అధ్యయనం ఈ క్రింది ఆశయాలను సాధించడానికి కృషిచేస్తుంది.

1. మానవ చరిత్రలో యుగయుగాలుగా సంభవించిన ప్రధాన పరిణామాలను ముఖ్యంగా సాంఘిక పరిస్థితులు, నమ్మకాలు, ఆలోచనలు, రాజకీయ మార్పులగూర్చి విద్యార్థికి అవగాహన కలగజేయడం. మరో విధంగా చెప్పాలంటే ప్రపంచ చరిత్రలో ప్రధాన చారిత్రక మార్పులను గురించి విద్యార్థులలో చైతన్యం కలగజేయటమే.

2. మానవ చరిత్రలో జరిగిన మార్పుల స్వభావాన్ని విద్యార్థి అర్థంచేసుకొనేటట్లు చేయడం, చారిత్రక మార్పులకు దారితీసిన పరిస్థితులను గురించి విద్యార్థి ఆలోచించేటట్లు చేయడం. ఈ సందర్భంలో మానవుని ఆలోచనలు, పనులు అతని చుట్టూవున్న భౌతిక ప్రపంచంపై కలుగచేసిన ప్రభావాన్ని విద్యార్థి దృష్టికి తేవడానికికూడా ప్రయత్నం చేయడం జరుగుతుంది.

3. నేటి కాలంలో ముఖ్యంగా భారతదేశం వంటి మూడవ ప్రపంచ దేశాలలో కలుగుతున్న పరిణామాలు వివరంగా విశదీకరించటంతోపాటు మూడవ ప్రపంచంపై ఆధునిక పరిణామాలు కలుగజేస్తున్న ప్రభావాన్ని వాటి పరిమితులను కూడా విద్యార్థి దృష్టికి తేవడానికి కృషిజరిగింది.

సమాజ శాస్త్రాలలో వివరించబడే వివిధ ధోరణులు సామాజిక శాస్త్రవేత్తలకున్న విలువలు, నమ్మకాలు, వారి చారిత్రక నేపథ్యాన్ని బట్టి ఉంటాయి. ఇవి వారి సిద్ధాంత ధోరణులను ప్రభావితం చేస్తాయి. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం వంటి సహజవిజ్ఞాన శాస్త్రాలతో పోల్చినట్లయితే సమాజశాస్త్రాలలోని సిద్ధాంత రూపకల్పనపై అనేక రకాల సాంఘిక కారకాలు ప్రభావానికి గురిచేస్తాయి. ముఖ్యంగా భారతదేశ సమాజ వాస్తవికతను, దాని చరిత్రను గూర్చి తెలుసుకుంటే మనకు ఈ విషయాలన్ని ద్యోతకమవుతాయి. భారతదేశ సామాజిక పరిణామాన్ని చూస్తే అది ఎన్నో దశల గుండా ప్రయాణం చేసింది. రాతియుగం నుండి హరప్పా, మొహంజోదారోలో విలసిల్లిన ప్రధాన ప్రాచీన నాగరికతలు, బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్రోద్యమ పోరాటం కూడా ఈ పరిణామానికి దోహదం చేసినవే. ఈ చారిత్రక అనుభవాలనన్నింటిని వివిధ పరిశోధకులు పరిశీలించి, విశ్లేషించారు.

సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు అనే ఈ అధ్యయనాంశం సామాజిక, సాంస్కృతిక, మానవీయ సామస్యల స్వభావానికి సంబంధించిన ప్రధాన భావనలను మీకందివ్వడానికి ప్రయత్నం చేస్తుంది. అది భారతదేశంలోని సమాజిక మార్పు ప్రగతికి సంబంధించిన లేదా చారిత్రక నేపథ్యానికి సంబంధించినవైనా సరే అవి అన్ని పరస్పరాధీనమైన ప్రక్రియలుగా గుర్తించినపుడే వాటినన్నింటిని సరైన విధంగా అర్థంచేసుకోవడానికి వీలవుతుంది.

సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు అనే ఈ అధ్యయనాంశంలో 26 భాగాలున్నాయి. విద్యార్థుల సౌలభ్యం కోసం దీనిని ఐదు ఖండాలుగా విభజించాం. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మానవ పరిణామ ప్రక్రియతోపాటు, చరిత్ర పూర్వ చరిత్రనుండి ప్రధాన నదీలోయ నాగరికతలు విలసిల్లడం, ఫ్యూడల్ వ్యవస్థ దాని తర్వాతి రాజరిక వ్యవస్థ

BRAOU

BRAOU

# విషయసూచిక


| భాగం | పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| 11 | భారతదేశంలో వలస పాలన | 1 - 15 |
| 12 | జాతీయోద్యమం | 16 - 42 |
| 13 | భారత జాతీయోద్యమ వారసత్వం | 43 - 55 |
| 14 | మూడో ప్రపంచం, స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం | 56 - 65 |
| 15 | భౌగోళిక సందర్భం | 66 - 74 |
| 16 | ఆర్థిక సందర్భం | 75 - 92 |
| 17 | సామాజిక సందర్భం | 93 - 100 |
| 18 | రాజకీయ సందర్భం | 101 - 108 |
| 19 | సాంస్కృతిక సందర్భం | 109 - 117 |
| 20 | రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరివర్తన రీతులు | 118 - 128 |
| 21 | అభివృద్ధి ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం | 129 - 139 |
| 22 | సమాజంలో స్త్రీల పాత్ర | 140 - 154 |
| 23 | పర్యావరణ - నిలకడైన అభివృద్ధి | 155 - 164 |
| 24 | మానవ హక్కులు | 165 - 181 |
| 25 | జాతీయ సమైక్యత సమస్యలు | 182 - 197 |
| 26 | విద్య - సామాజిక మార్పు | 198 - 213 |


BRAOU

BRAOU

# ఖండం III

## స్వాతంత్ర్య భారతావని ఆవిర్భావం

BRAOU

# భాగం - 11 : భారతదేశంలో వలసపాలన

విషయక్రమం

11.0 లక్ష్యాలు

11.1 పరిచయం

11.2 బ్రిటిష్ ఆక్రమణ సమయంలో భారతదేశం

11.2.1 రాజకీయ పరిస్థితులు

11.2.2 ఆర్థిక పరిస్థితులు

11.2.3 సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు

11.3 వలసవాదం అంటే ఏమిటి?

11.4 వలసల విస్తరణ దశలు

11.4.1 వర్తక పెట్టుబడి

11.4.2 పారిశ్రామిక పెట్టుబడి

11.4.3 ద్రవ్య పెట్టుబడి

11.4.4 తోటలు

11.5 వ్యవసాయంలో, పరిశ్రమలో, వాణిజ్యంలో వచ్చిన మార్పులు

11.5.1 వ్యవసాయం

11.5.2 పరిశ్రమలు

11.5.3 వాణిజ్యం

11.5.4 రైల్వేలు

11.6 చట్టాలు, వ్యవస్థాపర అభివృద్ధి

11.7 ఆర్థిక పరిస్థితి విమర్శక పరిశీలన

11.8 ముగింపు

11.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

11.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

11.11 సంప్రదించిన రచనలు

## 11.0 లక్ష్యాలు

భారతదేశంలో వలస పాలన కారణాలు, దాని పర్యావసనాలు వివరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఇది చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- బ్రిటిష్ ఆక్రమణ సమయంలో భారతదేశ స్థితిగతులు;
- వలసవాదం అంటే అర్థం, అది విస్తరించిన దశలు;
- వలసపాలన ఫలితంగా భారతదేశ ఆర్థిక, సామాజిక వ్యవస్థల్లో వచ్చిన మార్పులు.



BRAOU

## 11.1 పరిచయం

బ్రిటిష్ వాళ్లు భారతదేశాన్ని ఆక్రమించుకున్న దానికీ అంతకు ముందటి విదేశీ దాడులకీ మధ్య రెండు రకాల భేదం వుంది. (1) బ్రిటిష్ పాలన 1757 నుంచి 1947 దాకా రెండు శతాబ్దాలపాటు కొనసాగింది. అయినా, అది పరాయి పాలనగానే వుండిపోయింది. బ్రిటిష్ వాళ్లు తాము ఆక్రమించుకుని, పాలించిన ఈ దేశాన్ని ఎప్పుడు తమదిగా భావించలేదు. వాళ్ల లక్ష్యమంతా భారత ఆక్రమిత ప్రాంతాలనుంచి లాభాల్ని పెంచుకోవడమే. బ్రిటిష్ వర్తకులుగాని, అధికారులుగాని, గవర్నర్లుగాని దండుకోగలిగినంత మేరకు అందిపుచ్చుకుని ఎంత త్వరగా ఇంగ్లండ్‌కు తిరిగిపోగలిగితే అంత మంచిదనే అవకాశంకోసం కాచుకూచున్నవాళ్లె. ఇందులో ఎవరికి మినహాయింపు లేదు. ఇంగ్లాండ్‌కి భారత సంపద అనేక రూపాల్లో తరలిపోయింది. అయితే యిక్కడ చెప్పుకోవాల్సిన ప్రధాన అంశం ఏమంటే అంతకుముందు ఈ దేశాన్ని పాలించినవాళ్లు ఎంత కర్కశ నిరంకుశులైనా యిక్కడి రైతులనుంచి లాక్కున్న ఆదాయాన్ని యిక్కడే యీదేశంలోనే వ్యయం చేశారు. ఆరకంగా చెరువుల మీద, కాలవలమీద, దేవాలయల మీద, జౌళిపరిశ్రమ మీద, భవంతుల మీద, రహదార్లమీద, ఆఖరికి విలాసవస్తువులమీద ఖర్చుపెట్టిన సొమ్మంతా ఇక్కడి ప్రజలకే తిరిగి దక్కింది. ఆపాలనలో స్థానిక పరిశ్రమల్ని ప్రోత్సహించాయి. వాణిజ్యాన్ని ప్రోత్సహించాయి. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయి. అయితే బ్రిటిష్ పాలనలో ఇవన్నీ విస్మరించబడ్డాయి.

2 బ్రిటిష్ వాళ్లకు ముందు దేశంలో ఏ రాజకీయ పరిణామాలు జరిగినా, సుదూర ప్రాంతాల్లోని సామాన్య ప్రజలమీద వాటివల్ల ఏ ప్రభావమూ వుండేదికాదు. సామాన్య ప్రజలకు రాజకీయ పరిణామాలు ఏ రకంగానూ పట్టలేదు. ఏమంటే అవి పైస్థాయిలో వ్యక్తుల మార్పు మాత్రమే కాగా, స్వయం పోషక ఆర్థిక వ్యవస్థ ఏ తొట్రుపాటూ లేకుండా అలానే సాగుతూ వచ్చింది. అయితే బ్రిటిష్‌పాలన లోతుల్లోకి చొచ్చుకు వచ్చింది. స్వయంపోషకంగా వున్న ఆర్థిక వ్యవస్థను కలిచివేసింది. రైతుల, చేతివృత్తి పనివాళ్ల, వర్తకుల పరిస్థితుల్ని సమూలంగా మార్చివేసింది. భారతీయ ప్రయోజనాలు బ్రిటిష్ వాళ్ల ప్రయోజనాలకు దాసోహం అనేటట్లు చేసింది. భారతదేశం కేవలం ముడిపదార్థాలని సరఫరా చేసే దేశంగానూ, తయారైన వస్తువులకు సిద్ధంగా వున్న మార్కెట్‌గాను మారింది. బ్రిటిష్ పాలన భారతదేశాన్ని ప్రామాణిక వలసగా మార్చింది. ముష్కర దోపిడీ నుంచి, స్వేచ్ఛావాణిజ్యాల కప్పం నుంచి, పెట్టుబడి మదుపుల నుంచీ సామ్రాజ్యవాదం రెపరెపలాడుతూ ముందుకు సాగింది.

BRAOU

## 11.2 బ్రిటిష్ ఆక్రమణ సమయంలో భారతదేశం

బ్రిటిష్ వాళ్లు భారతదేశంపై అధిపత్యం పొందేనాటికి దేశంలో అనేక రాజ్యాలు అధికారంలో వుండి అవి అధికారం కోసం ఒకదానితో ఒకటి పోటీ పడుతూ వుండేవి. సమాజం ఘనీభవించిన కుల వ్యవస్థతో, సాంఘిక దురాచారాలతో, నిండిపోయింది. హిందూ, ఇస్లాం మతాల పేరు మీదా యుద్ధాలు జరిగినా, సైనికుల్ని మతం పేరు మీద సమీకరించగలిగినా ఈ రెండు యేదో మేరకు సహజీవనం సాగించవలసిన ఆవశ్యకత ఏర్పడింది. హిందువులు అధిక సంఖ్యలో వున్నా వారు ఓడిపోయిన జాతి; రాజకీయేచ్ఛ లేదు. ముస్లిమ్‌లు పాలకులే అయినా ప్రభుత్వ నిర్వహణలోనూ, యుద్ధాలు చెయ్యడంలోనూ వాళ్లకి హిందువుల సహకారం కావాలి. వాళ్ల సహకారం వల్ల ఇండో-ఇస్లాం సంస్కృతి నికరంగా యేర్పడింది.

### 11.2.1. రాజకీయ పరిస్థితులు

ఔరంగజేబ్ మరణించే దాకా యావద్భారతదేశంలోనూ మొగల్ సామ్రాజ్యం ఎలుబడి సాగించింది. ఆ తర్వాత కొంతకాలం నామమాత్రంగా కొనసాగింది. 18వ శతాబ్దం మధ్య నాటికి బెంగాల్, అయోధ్య, గోల్కొండ, మైసూరు మహరాష్ట్ర లాంటి ప్రాంతీయ రాజ్యాలు సర్వస్వతంత్రంగానే వున్నాయి. తమ తమ రాజ్యాధికారాన్ని విస్తరించుకోవడానికి అవి ఒక దానితో ఒకటి పోటీ పడుతూ వుండేవి. యూరప్ వాణిజ్య కంపెనీలు, ముఖ్యంగా ఇంగ్లీషు, ఫ్రెంచి
2, కంపెనీలు వ్యాపార ప్రయోజనాల కోసం ఒక దానితో ఒకటి పోటీపడుతూ స్థానిక యుద్ధాల్లో జోక్యం చేసుకునేదాకా

పోయాయి. స్థానిక యుద్ధాల్లో ఒకళ్లు ఒక పక్షాన్ని, యింకొకళ్లు మరో పక్షాన్ని బలపరిచేవాళ్లు. యూరప్‌లో వస్తూవున్న పరిణామాలకు వాణిజ్య హోదాకోసం అంతరంగిక పోటీ జత అయి, వాళ్ల తగాదాలను భారత గడ్డమీద తేల్చుకునేటట్టు యుద్ధాలు చేశారు. అధికారం కోసం స్థానిక రాజ్యాలు తలపడుతూ వున్నాయి కదా, వాటిలో అటూ ఇటూ బలపర్చి వీళ్లు తమ పోటీ ప్రదర్శించుకున్నారు.

ఈ రాజ్యాలు శాంతి భద్రతలు కాపాడడం కోసం, పరిశ్రమనూ, వాణిజ్యాన్ని అభివృద్ధి చెయ్యడానికి శాయశక్తులా కృషిచేశాయి. ఈ రాజ్యాలలో గల అనేక అంతస్తుల దొంతర్లు అప్పటికే బాగా చితికిపోతూవున్న వ్యవసాయ ఆదాయంలో వాటా కోసం తలమునకలయ్యేయి. అయితే, యూరప్‌లో వస్తూవున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞాన పరిణామాలని గూర్చి తెలుసుకుందామన్న ఆసక్తిని మాత్రం అవి ఆవగింజంత కూడా చూపించేవి కాదు. పరిశ్రమనూ ఆధునికీకరణం చెయ్యాలనీ ఏ మాత్రం చూసేవికాదు.

మధ్య యుగ సమాజంలో మతప్రాబల్యం అధికంగా వున్నా నిర్ణయాలు చేసేటప్పుడు లౌకిక ప్రయోజనాలే పై చెయ్యిగా వుండేవి. ఫలానా యుద్ధం చెయ్యాలా వద్దా, పౌర ఉద్యోగాల్లో, సైనిక కొలువులో నూతన నియామకాలు చెయ్యాలావద్దా అన్న విషయాల్లో కవులకు, కళాకారులకు ఆదరణ అందివ్వడం విషయంలో యీ ప్రయోజనాలే ప్రస్ఫుటంగా కన్పించాయి.

### 11.2.2 ఆర్థిక పరిస్థితులు

18వ శతాబ్దంనాటి భారతదేశంలో ఓ పక్క సకల భోగభాగ్యాలతో తులతూగే రాజకుటుంబాలు, ప్రభువర్గాలు వుంటె మరోపక్క ఆలనాపాలనా లేక పూటగడవడం గగనంగా వున్న రైతుకుటుంబాలు వుండేవి. యుద్ధాలు ఎప్పుడూ సంభవించేవి. దుందుడుకు దోపిడీలు, రెవెన్యూ అధికార్ల పీడన వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. సవాలక్ష పన్నుల పీడనుంచి తప్పించుకునేందుకు రైతులు యెక్కడెక్కడికో వలసవెళ్లి పోయేవాళ్లు. ఆనాటి భారతదేశ వ్యవసాయంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ఉపయోగించక వెనుకబడిపోయిన రైతు కాయకష్టంతో నష్టాన్ని భర్తీ చేసుకునేవాడు. భూమికి కొరతలేదు. విచారకరమైన అంశం ఏమిటంటే రైతు ఆరుగాలాలు శ్రమించి చెమటోడ్చినా అతనికి దక్కవలసిన వాటా దక్కేదికాదు, చాలీచాలని వాటాతో సరిపెట్టుకోవాల్సి వచ్చేది. దానితో కుటీర పరిశ్రమలు అందుకుని, కుటుంబ ఆదాయానికి వేన్నీళ్లకు చన్నీళ్లుగా వెల్లబుచ్చేవాడు. వ్యవసాయానికీ, చేతి వృత్తులకీ మధ్య ఒక సాంప్రదాయిక బంధం వుండేది. ఆరకంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వయంపోషకంగా వుండేది.

అనేక రకాల పరిశ్రమలు ఎన్నో వుండేవి. గ్రామీణ చేతి వృత్తిపనివాళ్లు గ్రామీణ ప్రజానీకం అవసరాలకి సరిపడా ఉత్పత్తిచేసే వాళ్లు. మరింత నైపుణ్యంవున్నవాళ్లు బస్తీల్లో వుండేవాళ్లు. వారు సమాజంలోని ఉన్నత వర్గం వాళ్ల ప్రాపకంలో వుండేవాళ్లు. వాళ్ల కవసరమైనవి తయారుచేసి యిచ్చేవాళ్లు. వాళ్లు ఉత్పత్తి చేసిన ఢక్కా మస్లిన్ లాంటి వాటికి జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతి వుండేది. వాటికి సర్వత్రా మంచి గిరాకీ వుండేది. అనేకమంది చిన్ని చిన్న రాజులూ, ఫ్యూడల్ భూస్వాములూ, జమీందారులూ రాజకుంటుబీకుల్ని అనుకరించేవాళ్లు. దానితో డాబూ, దర్పం ప్రదర్శించే వస్తువులకు సర్వదా గిరాకీ వుండేది. డాకా, మురిదాబాద్, పాట్నా, వారణాసి, అహమ్మదాబాద్, లక్నో, ఆగ్రా, మచిలీపట్టణం లాంటి పట్టణాలు వస్త్రపరిశ్రమకు కేంద్రాలుగా వుండేవి. బ్రిటిష్‌వాళ్లు భారతదేశంలో అడుగుపెట్టేటప్పటికి భారతదేశం అభివృద్ధిచెందిన దశలోనే వుండింది. యూరప్‌లోని దేశాల మాదిరిగానే పరిశ్రమలు కళకళ లాడుతూ వికసించాయి. స్వదేశీ, విదేశీ వర్తకం బాగా విస్తరించడమే దీనికి సాక్ష్యం. బెంగాల్, ఆంధ్ర, మహారాష్ట్రల్లో నౌకానిర్మాణం వృద్ధి చెందింది.

భారతదేశం అనేక ఆసియా, యూరప్, ఆఫ్రికా దేశాలతో వర్తకం కొనసాగించింది. పర్షియా సింధు శాఖనుంచి భారతదేశం ముత్యాలను, ముడి పట్టును, ఖర్జూరాలను, ఎండు ఫల్లనీ, గులాబీ జలాన్ని దిగుమతీ చేసుకునేది. అరేబియా, చైనానుంచి పింగాణీ, పట్టు, తేయాకు, చక్కెర వచ్చేవి. టిబెట్‌నుంచి బంగారం, ఉన్నిబట్టలు, దిగుమతి అయేవి. దంతం, ఔషధాలూ ఆఫ్రికానుంచి వచ్చేవి. యూరప్‌నుంచి ఉన్నిబట్టలు, కాగితం, ఇనుము, రాగి లాంటి

లోహాలు దిగుమతి అయ్యేవి. భారత్ నుంచి ఎగుమతి జరిగే వస్తువుల్లో నూలు బట్టలు, పట్టు, నీలిమందు, పెట్లుప్పు, నల్లమందు, బియ్యం, గోధుమలు, చక్కెర, సుగంధ ద్రవ్యాలు, నవరత్నాలు మొదలైనవి వుండేవి.

### 11.2.3 సామాజిక, సాంస్కృతిక పరిస్థితులు :

మధ్యయుగాలనాటి భారతదేశంలో అరబ్బులు, మంగోలులు, తురుష్కులు, పర్షియన్లు, ముస్లిం మతానికి మారినవాళ్లు, ఫ్రెంచివాళ్లు, ఇంగ్లీషు వాళ్లు - ఇలా ఎన్ని జాతుల వాళ్లో వుండేవాళ్లు. భారతదేశం ఒక విశ్వజనీన సమాజంలా వుండేది. దేవాలయాల్ని ధ్వంసం చేస్తారనీ, ఇస్లాం మతానికి మార్పిడి చేయిస్తారనీ, జిజియాపన్ను విధించారనీ, ఆవు మాంసం తింటారనీ హిందువులు ముస్లిమ్‌లనీ తిట్టిపోసేవాళ్లు. అలాగే బహుదేవతా రాధకులనీ, విగ్రహారాధన చేస్తారనీ, మడి, మైల, ఆచారం గీచారం అంటూ నియమాలు పాటిస్తారనీ, కులం అంతస్తులున్న వాళ్లనీ ముస్లిమ్‌లు హిందువులను తిట్టిపోసేవారు. ఉభయ పక్షాలూ యీ విమర్శలనుంచి భక్తి ఉద్యమం ద్వారా బయటపడ్డారు. హైందవ మతానికీ, ఇస్లామ్ మతానికి మధ్యవున్న యీ అంతరాన్ని పూడ్చడానికి హిందూ సంస్కర్తలూ, సూఫీ తత్వవేత్తలు చిత్త శుద్ధితో ప్రయత్నాలు చేశారు. దానివల్ల ఉభయ పక్షాల వాళ్లు యీ మహనీయుల్ని గౌరవించేవాళ్లు. సామాన్య మానవులు ఒకరి విశ్వాసాలని ఒకరు గౌరవించుకునేవాళ్లు. ఒకరి పండగ పబ్బాల్లో యింకొకరు పాల్గొనేవాళ్లు. ఈ సంయోజన ఫలితంగానే ఇండో-ఇస్లామ్ సంస్కృతి ఆవిర్భవించింది. బలమైన సాంస్కృతిక అనుసంధానంగా ఉర్దూ భాష ఉదయించింది. పర్షియన్ భాషలో ప్రావిణ్యం (Proficiency) వున్న హిందూ పండితులు వుండేవాళ్లు. సంస్కృతంలోనూ, ప్రాంతీయ భాషల్లోనూ, దురంధరులైన ముస్లిమ్‌లు వుండేవాళ్లు. ఈ రెండు భాషల్లోని పాండిత్య గ్రంథాలకీ అనువాదాలు జరిగేవి. పర్షియన్ రాగాలు భారతదేశ సంగీతంలోకి ప్రవేశించాయి. ఈ సంయోజన ఫలితమే హిందుస్థానీ. ఇండో-ఇస్లామిక్ వాస్తు శిల్పం రూపొందింది. చిత్ర లేఖనం రాజాదరణ పొందింది.

**అవగాహన ప్రశ్నలు : అభ్యాసం – 1**

1. భారత సామాజిక, రాజకీయ, ఆర్థిక లక్షణాలను సంక్షిప్తంగా వివరించండి.

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

## 11.3 వలసవాదం అంటే ఏమిటి?

1920లో మార్క్సిస్టులు "వలసవాదం" అనే మాటని వాడుకలోకి తెచ్చారు. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ తీర్మానాల్లో దీన్ని వాడారు. సామాజిక పెత్తందారీ వ్యవస్థ అన్న అర్థంలో అలా వాడారు. పరాయి దేశస్థుల పాలనకు ఆర్థిక వ్యవస్థ, సమాజం దాస్యం చేస్తూ వుండడం అన్న అర్థం వుందనీ చెప్పవచ్చు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం భారతదేశంలో ఒక నూతన వలస నిర్మాణాన్ని ప్రవేశపెట్టింది. ఇక్కడ బ్రిటిష్ అధికార్లు మాతృదేశ ప్రయోజనాల కనుగుణంగా వుండే విధానాల్ని అమలు జరిపారు. వలస ప్రాంతంలోని వనరుల్ని కొల్లగొట్టడం మాతృదేశం హక్కు అన్న విశ్వాసం పూర్వం వుండేది. దీని ఫలితంగా భారతదేశానికి మౌలిక పరివర్తన కలిగింది. తక్కిన యూరప్ దేశాలు ఫ్యూడలిజం నుంచి పెట్టుబడిదారీ విధానానికి మారడం జరిగితే, భారతదేశం ఈ రెండింటికీ మధ్యంతరంగా "వలసవాద ఆధునికీకరణ దశ దాటాల్సివచ్చింది. పరిపాలనలో, విద్యలో, రవాణాల్లో సమాచార ప్రసారాల్లో, పరిశ్రమల్లో, ఒక మేరకు వాణిజ్యంలో కొంత ఆధునికీకరణ జరిగినా, లొంగి వుండడం, వివక్ష కొనసాగాయి. ఆర్థిక పరమైన మార్పులు జరిగినా, ఆర్థికాభివృద్ధి జరగలేదు. ఏమంటే ఉద్దేశపూర్వకంగా భారత అభివృద్ధికి గండికొట్టారు. భారతదేశం సంపూర్ణంగా అభివృద్ధి చెందగలిగేటట్టు పాలకులు చెయ్యలేదు. వలస సంబంధాలు, "ప్రధానంగా ఆర్థికమైనవి" అన్నాడు పర్నివాల్. అయితే, వలసపాలన ఆర్థిక వ్యవస్థలోనే కాక రాజకీయ, సాంఘిక, పాలనాత్మక, సాంస్కృతిక రంగాలలోనూ మార్పులు తెస్తుంది.

## వలసవాద లక్షణాలు

(1) భారతదేశం ప్రపంచ పెట్టుబడిదారి విధానంలో ఏకమైంది, ద్వితీయ శ్రేణిలోనైనాగానీ. ఆరకంగా అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో ద్వితీయ శ్రేణి సభ్యత్వం పొందినదేశం అయింది.

(2) ప్రతిఫలం యేమీ లేకుండా మిగులును తోడుకు పోవడం లేదా ఏకపక్ష బదలాయింపు.

(3) పరాయి రాజకీయ పెత్తందారీతనం, యిక్కడ వలస నిర్మాణంపై అధికారం చెలాయించే రాజ్యం కీలకపాత్ర నిర్వహిస్తుంది.

(4) మహానగరానికీ వలసకీ అసమ ప్రతిఫలం ఉండటం, యిదోరకం అంతర్జాతీయ శ్రమ విభజనలో భాగం. మహానగరం ఉన్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని, హెచ్చుస్థాయి ఉత్పాదకతని, హెచ్చు వేతనాన్ని, మూలధన సాంద్రిత వస్తువుల్ని ఉత్పత్తిచేస్తే, వలసలో తక్కువ స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, తక్కువ ఉత్పాదకత, తక్కువ వేతనాలు, శ్రమ సాంద్రత వస్తువులు వుంటాయి.

(5) ఒక నిర్మాణంగా వలస వాదం నిరంతరంగా పునరుత్పత్తి చేసుకుంటూనే, శిధిలమయ్యేదాకా వుంటుంది. దాని విధ్వంసకర బీజాలు దానినుంచే వస్తాయి.

పారిశ్రామిక విప్లవం మూడు పువ్వులూ ఆరుకాయలుగా వర్థిల్లుతున్న రోజుల్లోనే వలసవాదం అంకురాలు వున్నాయి. పారిశ్రామిక విప్లవం రాకతో దానికి మరింతగా ముడి పదార్థాలు, మార్కెట్లో అవసరమయ్యాయి. పారిశ్రామిక విప్లవం, వలసవాదం యూరప్ రాజ్యాల అధికారం కింద ఒకదాని కొకటి పటుతరం చేసుకున్నాయి. వలసల మీద ఆధిపత్య సాధనకు ఒకదానితో ఒకటి పోటీ పడ్డాయి. యూరప్ రాజ్యాలు వాటి వ్యాపార సంబంధాలను అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలకు విస్తరించుకోవడం మొదలు పెట్టేయి. వాటిమీద పట్టు పెంచుకోగలిగాయి. వలసలు మాతృ దేశాల లబ్ధికోసమే వున్నాయన్న భావనను కలిగించాయి. ఆరకంగా వలసల ప్రయోజనాలని ఎన్ని రకాలుగా వీలైతే అన్ని రకాలుగా లొంగివుండేటట్టు చేసి, మాతృదేశ ప్రయోజనాలకు పరిచారికల్ని చేశారు. బ్రిటన్ వైభవోపేత పారిశ్రామిక దేశంగా ముందుకు వచ్చింది. ప్రధాన వలసదారు అయింది. మూలధనం పెట్టే వాళ్ల చేతులకు పెట్టుబడి అందడం జరిగింది. వాళ్ల ప్రయోజనాలు పరిరక్షించే జాతీయ ప్రభుత్వం వుంది. వలసల్లో పెరిగే జనాభా చవకగా శ్రమని అందించింది. దానితో అదొక సామ్రాజ్యవాద దేశంగా "రవి అస్తమించని" రాజ్యంగా తయారైంది.

BRAOU

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2

1) వలసవాదం అంటే ఏమిటి?

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

2) వలసవాద లక్షణాలను వివరించండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 11.4 వలసల విస్తరణ దశలు

1757లో భారతదేశం రాజకీయాధికారాన్ని పోగొట్టుకోవడానికి ముందు భారతదేశానికి చాలా అనుకూలమైన విదేశీ వాణిజ్యం వుండేది. ఆ వ్యాపారం భారతదేశానికి లాభదాయకంగానే వుండేది. ఏమంటే జౌళివస్త్రాల లాంటి

తయారీ వస్తువుల వాణిజ్యం అది. భారత వస్తువులకోసం నూతన మార్కెట్లని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించింది. దాన్నుంచి ఇంగ్లండ్ లాభాలకు లాభాల్ని మూటకట్టుకుంది. భారతదేశ వస్త్రాల నాణ్యాన్ని ఇంగ్లీషు నవలా రచయిత డెఫో (Defoe) కీర్తించాడు. అవి "మాయిళ్లల్లోకి పాక్కుంటూ వచ్చాయి. మా ఏకాంతమందిరాల్లోకి, శయ్యాగారాల్లోకి వచ్చాయి. పరదాలుగా, మెత్తలుగా, కుర్చీలకు ఆఖరుకు శయ్యా తల్పాలు కూడా తెల్లని నూలు వస్త్రాలూ, భారతీయ వస్తుమయముగానే" అన్నాడు. బ్రిటిష్ ఉత్పత్తిదార్లు ఆందోళన చేశారు. భారతదేశ మిల్లు, అద్దకం బట్టల అమ్మకాలమీద నిషేధాలు విధించమని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేశారు. చిత్రమైన సంఘటనలూ జరిగాయి. 1750లో దిగుమతి చేసుకున్న చేతి రుమాలు దగ్గరున్నందుకు ఒక పెద్దింటి ఆవిడకు రెండువందల పౌన్ల జరిమానా వేశారు. భారత నూలు వస్త్రాల మీద విపరీతమైన సుంకాలని, విధించడంలో యితర యూరప్ దేశాలూ ఇంగ్లాండ్‌ను, అనుసరించాయి. ఈ ధోరణి 18వ శతాబ్దం మధ్య దాకా సాగింది. అప్పుడు ఇంగ్లీషు వస్త్రపరిశ్రమ నూతన పురోగామి సాంకేతిక పరిజ్ఞానం మీద ఆధారపడి భారతపరిశ్రమ స్థానాన్ని ఆక్రమించింది.

భారత జౌళిపరిశ్రమ వైభవపూరిత దశ. బ్రిటిష్ సామ్రాజ్యవాద పాలనలో అదృశ్యమైంది. భారత ప్రయోజనాలను వెనక్కినెట్టి వెయ్యడం మూడు భిన్నదశలలో కొనసాగింది. అవి: వ్యాపారదశ (1765-1813), పారిశ్రామిక దశ (1813-58), ద్రవ్య సామ్రాజ్యవాద దశ (1858-1947). ఈదశలు ఒకదానిమీద ఒకటి రావడమో, రెండు కలిసే ఉండటమో జరిగింది. ముఖ్యంగా రెండోదశ, మూడవ దశ ఇలా సాగాయి.

### 11.4.1 వర్తక పెట్టుబడి దశ (1765-1813)

ఈ దశలో వ్యాపార సంస్థ దాపరికంలేని దోపిడీ సాగించింది. 1757లో ప్లాసీ యుద్ధం జరిగిన తర్వాత, ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ తను సంపాదించుకున్న రాజకీయాధికారాన్ని ఉపయోగించుకొని బెంగాల్ సంపదను అనేక రకాలుగా చేజిక్కించుకోవడం మొదలు పెట్టింది.

(1) కంపెనీ అధికారులకు యిచ్చే కానుకలు బెంగాల్ కోశాగారంలో ప్రధానాంశాలయ్యాయి. బెంగాల్‌లో కొత్త నవాబు గద్దె ఎక్కినప్పుడల్లా కంపెనీ అధికారులకు భారీ కానుకలు ముట్టచెప్పి ప్రసన్నం చేసుకోవడం రివాజు అయింది. కంపెనీకి, కంపెనీ అధికారులకు కానుకల కింద మూడు కోట్లకు తక్కువ కాకుండా నవాబులు ఖర్చు పెట్టారని క్లైవ్ అంచనా వేశాడు. 1766 నుంచి 1768 దాకా అంటే రెండు సంవత్సరాల కాలంలోనే బెంగాల్ యాభైయేడు లక్షల పౌన్లు కంపెనీ అధికారులకి కానుకల రూపంలో చెల్లించింది.

(2) రాజకీయాధికారం, బలం ప్రయోగించి కంపెనీ వాణిజ్య సౌకర్యాలను దండుకుంది. మార్పిడిలో సమానత్వం వుండాలన్న ముసుగును కూడా తీసిపారేసింది. హక్కులకోసం పట్టుబట్టింది.

(అ) సుంకాలు చెల్లించనక్కర్లేకుండా కంపెనీ వ్యాపారం చేసుకోవచ్చు. కంపెనీ ఉద్యోగులు దీన్ని సొంత వ్యాపారానికి దుర్వినియోగం చేసుకున్నారు.

(ఆ) కంపెనీ తాబేదార్లు రైతులనుంచీ, వర్తకుల నుంచీ వస్తువుల్ని నాలుగోవంతు ధరలకే బలవంతంగా లాక్కుపోయేవాళ్లు. మళ్లీ, తమ సరకులనేమో అసలు విలువకంటే నాలుగింతలు యెక్కువకు అమ్మేవాళ్లు.

(ఇ) ముడి పత్తి అమ్మకం మీద గుత్త హక్కు వుండడంతో బెంగాల్ నేతపనివారికి హెచ్చు ధర ఉంఛాలని కంపెనీ ఉద్యోగులు శాసించేవాళ్లు.

(ఈ) చేతి వృత్తులవాళ్లు ఇంగ్లీషు కంపెనీ కోసం తక్కువ కూలికి, ఎక్కువ సమయమూ పనిచెయ్యాలని ఒత్తిడి చేసే వాళ్లు. ఇతరులు ఎక్కువ కూలి ఇవ్వజూపిన వాళ్లు పనిచెయ్యకూడదన్న నిర్బంధం విధించారు. ఇక చేతివృత్తిపనివాళ్లు తాము తయారు చేసిన వాటిని చాలా చవగా యింకా చెపితే నష్టానికి కూడా అమ్ముకోవాలి. వస్తువుల ధరల్ని, సరకుల పరిమాణాన్ని కూడా ఇంగ్లీష్ ఏజెంట్లు ఇష్టారాజ్యంగా నిర్ణయించేసేవాళ్లు. పనివాళ్లు ఒప్పుకున్నట్లే సంతకాలు చేయించేవాళ్లు.

(ఉ) కంపెనీ బెంగాల్‌ని లోబరుచుకున్నాక ఒకవిధానాన్ని రూపొందించింది. బెంగాల్ నుంచి వచ్చే ఆదాయంలో ఒక భాగాన్ని అట్టే పెట్టుకుని, దానితో వస్తువుల్ని కొని ఇంగ్లండ్‌కి ఎగుమతి చెయ్యడం. దీన్ని మదుపు అని పిలిచేవాళ్లు. ఈరకంగా ఐదేళ్లలో, 1765 నుంచి 1770 దాకా, నలభై లక్షల పౌన్లు మొత్తాన్ని ఎగుమతి చేసేశారు.

(ఊ) బొంబాయి, మద్రాసులలో అయ్యే పరిపాలనా వ్యయాన్ని కూడా బెంగాల్ ఆదాయం నుంచే ఖర్చు చేసేవారు.

ఈ రకంగా 18వ శతాబ్దం మధ్యలో బెంగాల్ మీద విజయం తర్వాత భారతదేశానికి కంపెనీకి మధ్య వుండే సంబంధాల్లో గుణాత్మకమైన మార్పు వచ్చింది.

### 11.4.2 పారిశ్రామిక పెట్టుబడి దశ (1813-1858)

ఈ దశలో ఈస్టిండియా కంపెనీ గుత్త హక్కులకు స్వస్తిజరిగింది. పర్యవసానంగా భారతవాణిజ్యం బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలందరికీ, వాణిజ్యవేత్తలందరికీ తలుపులు తెరిచింది. అందుకనే ఈ దశను స్వేచ్ఛా వాణిజ్యదశ అంటారు. బ్రిటిష్‌వాళ్లు మరింతగా ముడిపదార్థాల కోసం ఆర్రులు చాచారు. బ్రిటిష్ పరిశ్రమల అవసరాలే బ్రిటిష్ వాణిజ్య విధానాన్ని నడిపించాయి. భారతదేశం ముడిపదార్థాల సరఫరాకు, కొనుగోళ్లకు సిద్ధమైన మార్కెట్‌కీ అనువుగా వుంది. తయారు చేసిన వస్తువులకు యీ మార్కెట్ అంది వచ్చింది. అంతకు ముందు దాకా తయారీ వస్తువుల వ్యాపారకేంద్రంగా వున్న దేశం క్రమేపీ ముడివస్తువుల్ని మారుమూల ప్రాంతాల నుంచి కూడా తరలించుకు పోయేందుకూ, ఉత్పత్తి అయిన వస్తువుల్ని భారత మార్కెట్లలో గుప్పించేందుకూ, తగ్గట్టుగా మారింది. బ్రిటిష్ వర్తకులు తమ లాభాలని యిబ్బడి ముబ్బడి చేసుకునేందుకు భారతీయులపట్ల ఉదారవాదం ప్రబోధించడం మొదలు పెట్టారు. భూమి పన్ను రాబడిని తగ్గించారు. దానితో భారతదేశీయులు బ్రిటిష్‌వాళ్ల జీవన విధానాన్ని అనుకరించి, బ్రిటిష్ వస్తువులకు గిరాకి పెంచుతారని ఉద్దేశ్యం, భారతదేశాన్ని ఆధునీకరించాలని చూశారు. దానివల్ల బ్రిటిష్ వస్తువుల పట్ల మోజు యెక్కువవుతుందని ఆశ.

లక్షణాలు :

- స్వేచ్ఛా వాణిజ్య విధానం ఆరంభమవడంలో భారత దేశం తీవ్రమైన, అసమ పోటీని ఎదుర్కొంది. బ్రిటిష్ యంత్ర ఉత్పత్తులు అడ్డూ ఆదుపూ లేకుండా భారతదేశంలోకి దూసుకు వచ్చాయి. వాటిమీద ఏ సుంకాలూ లేవు. వున్నా ఏదో నామ మాత్రంగా వుండేవి. ఆ వస్తువులేమో కంటికి యింపుగా వుండేవి. ధరేమో చవక. దానితో భారత పరిశ్రమలు అడుగంటి పోయే ప్రమాదం యెదురైంది. చేతి వృత్తుల వాళ్లు, ఇక చేసేదిలేక, వ్యవసాయరంగానికి మళ్లాల్సి వచ్చింది.
- వ్యవసాయంలో కూడా మార్పులు వచ్చాయి. పత్తి, నీలిమందు, చమురుగింజలు, పొగాకు లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. అంతకు ముందున్న జీవనాధార ఆర్థిక వ్యవస్థ స్థానంలో మార్కెట్ ఆర్థిక వ్యవస్థ వచ్చింది. ఆరకంగా వ్యవసాయం వాణిజ్యమయం అయింది.
- తోటల పెంపకం ద్వారా పత్తి, జనుము, చమురు గింజలు, నీలిమందు సాగు చెయ్యడానికి ప్రోత్సాహం ఏర్పడింది. 1833లో ఇంగ్లీషు వాళ్ళకు భూమి సంపాదించుకునేందుకు అనుమతి వచ్చింది. త్వరలోనే తోటలు పెరిగాయి. తోటల యజమానులు కటువైన పద్ధతులు అవలంభించారు. జరిమానాలు, కొరడా దెబ్బలు, జైల్లో పెట్టడాల లాంటి పద్ధతులన్నీ వచ్చాయి. భారత దేశంలోవున్న భిన్న భిన్న ప్రాంతాల్లో యేయే రకాల పంటలు పండించవచ్చో గుర్తించారు. పశ్చిమభారతంలో పత్తి, పంజాబ్‌లో గోధుమ, బెంగాల్‌లో జనుము బీహార్‌లో నీలిమందు, అస్సామ్‌లో తేయాకు, దక్షిణ భారతదేశంలో కాఫీ, చమురు గింజలు పండించవచ్చని గుర్తించారు. ఇలా వ్యవసాయ భారతదేశం పారిశ్రామిక బ్రిటన్‌కు వలసగా మారింది.

BRAOU

- సుంకాలు భారీగా వుండడంవల్ల భారతదేశంలో తయారైన వస్తువుల్ని బ్రిటన్‌కి ఎగుమతి చెయ్యడం తరిగిపోయింది. 1824లో భారత 'కాలికో' బట్టమీద $67\frac{1}{2}$ శాతం సుంకం విధించారు. భారత మజ్లిన్ బట్టమీద $37\frac{1}{2}$ శాతం సుంకం విధించారు. భారతదేశ చక్కెర, ఉత్పత్తి ధరకంటే మూడింతల సుంకాన్ని, సరకు దాచేటప్పుడు కట్టాల్సివచ్చింది. కొన్ని భారతీయ వస్తువులమీద ఒకోసారి సుంకాలు నాలుగుపందల శాతం వుండేవి. బ్రిటిష్ చరిత్రకారుడు హెచ్.హెచ్.విల్సన్ బ్రిటిష్ వాణిజ్య విధానం గురించి యిలాఅన్నారు. "విదేశీ ఉత్పత్తి దారుడు (బ్రిటిష్) అన్యాయ రాజకీయహస్తాన్ని పోటీదారుని అణగదొక్కడానికీ, అంతిమంగా పీకనొక్కడానికీ ప్రయోగించాడు. పోటీదారునితో సమానస్థాయిలో తలపడలేక యిలా చేశాడు." ఓ పక్కన భారత దేశ తయారీ వస్తువులు ఎగుమతీ తగ్గింది. మరోపక్క ముడిపత్తి, ముడిపట్టు, తోటల ఉత్పత్తులైన నీలిమందు, లేక యితర ధాన్యం పంటల ఎగుమతులు విపరీతంగా పెరిగిపోయాయి.. ఉదాహరణకు 1856లో భారతదేశం 43 లక్షల పౌన్ల విలువైన పత్తిని, 29లక్షల పౌన్ల విలువైన ధాన్యంగింజల్ని, 17,30,000 పౌన్ల విలువైన నీలిమందు వగైరాలనీ ఎగుమతి చేసింది. చైనా స్థానికంగా నిషేధంవున్నా, భారతదేశంనుంచి నల్లమందుని ఎగుమతి చేశారు. ఏమంటే దానివల్ల బ్రిటిష్ వాళ్ళకి భారీ లాభాలు వచ్చాయి.

### 11.4.3 ద్రవ్యపెట్టుబడి దశ (1858-1947)

సాధ్యమైనన్ని మార్గాల ద్వారా బ్రిటిష్ పెట్టుబడి, పారిశ్రామికత భారతదేశంలో విస్తరించాయి. బ్రిటిష్ పెట్టుబడి తోటల నిర్వహణకూ కర్మాగార పరిశ్రమలకూ, యాజమాన్య నిర్వహణ సంస్థలకూ, భీమా కంపెనీలకూ, రైల్వేలు లాంటి కార్యక్రమాలకు విస్తరించింది.

బ్రిటిష్ పెట్టుబడిదార్లు రైల్వేల లాంటి రవాణా సౌకర్యాలలో, నౌకా పరిశ్రమలాంటి పరిశ్రమల్లో, భారీ రసాయనాల్లో, బేంకింగ్‌లో, గనులు వగైరాలలో పెట్టుబడి పెట్టారు. రూపాయి - పౌను మారకం విలువ వల్ల బ్రిటిష్ వారు లబ్ది పొందారు. మేనేజింగ్ ఏజన్సీ పద్ధతి ప్రారంభమైంది. వాటి ఏజంట్లు కమీషన్లు తీసుకుని కంపెనీ వ్యవహారాలను నిర్వహించేవారు. వ్యాపార ప్రాంతాల్ని ఎలా విస్తరించుకోవాల్సిందనే విషయంలో ఈ ఏజంట్లు బ్రిటిష్ పెట్టుబడిదార్లకు సలహాలు ఇచ్చేవాళ్ళు. భారత ఫైనాన్సర్‌లనుంచి వసూళ్లు చేసే హోమ్ ఛార్జెస్ మరో ప్రధానాంశం.

### 11.4.4 తోటలు

నీలిమందు, జనుము, తేయాకు, కాఫీ తోటల నిర్వహణ పూర్తిగా యూరపియన్ల చేతిలోనే వుండేది. 1921 నాటికి కూడా 65 తోటల్లో 56 దాకా యూరపియన్లవే. భూమి సొంతంగా దక్కడంవల్ల, కాంట్రాక్ట్ స్వేచ్ఛవల్లా బ్రిటిష్ వాళ్లు తోటల వైపు ఆకర్షితులయ్యారు. బెంగాల్, బీహార్‌లలో నీలిమందు తోటల్ని, బెంగాల్‌లో జనుముతోటల్ని అతి ప్రాధాన్యతో పెంచారు. ఎందుకనగా వాటినుంచి వచ్చే లాభాలు అలాంటివి కాబట్టి. ఇది వ్యవసాయదారుల అభిరుచులకి విరుద్ధంగా ఉండేది. వ్యవసాయదారులు వరిధాన్యం పండించాలని కోరేవాళ్లు. నీలిమందు ఉత్పత్తి, దాని ఎగుమతీ, 1897లో సింథటిక్ అద్దకం కనిపెట్టేదాకా, ఎదురు లేకుండా సాగాయి. సింథటిక్ అద్దకం రాకతో నీలిమందు సాగు చావుదెబ్బతింది. నీలిమందు తోటల్లో కార్మికులని యెంత అమానుషంగా చూసేవాళ్లో దీనబంధుమిత్రా అనే రచయిత "నీల్ దర్పణ్"లో చిత్రించారు. అయితే నీలిమందుసాగు, రైతులలో తలెత్తిన యిబ్బందులవల్ల తగ్గలేదు. లాభాలు దిగజారడంవల్ల తగ్గింది. అస్సాంలో 1850లో ఒక తోట సాగుదారుడు వుంటే ఆ సంఖ్య 1871లో 295కి పెరిగింది. సాగుప్రాంతం 1876 ఎకరాల నుంచి 31,303 ఎకరాలకు పెరిగింది. ఈ తోటలవల్ల కర్మాగార పరిశ్రమలు అవసరమయ్యాయి. ఆ రకంగా పారిశ్రామిక పెరుగుదల ముందుకు సాగింది.

**అవగాహన ప్రశ్నలు : అభ్యాసం - 3**

1. వలస వాదంలోని మూడు దశలను తెలపండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

BRAOU

2. పారిశ్రామిక పెట్టుబడి దశ లక్షణాలను వివరించండి.

................................................................................................

................................................................................................

................................................................................................

................................................................................................

## 11.5 వ్యవసాయం, పరిశ్రమల, వాణిజ్యంలో మార్పులు

వలసపాలన భారత ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా మార్చివేసింది. వ్యవసాయం చిక్కి శల్యమైపోయింది. దేశీయ పరిశ్రమలు తుడిచిపెట్టుకుపోయాయి. వాణిజ్యం చతికిలబడింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఆధునిక పంథాలో లేకపోయినా, పూర్తిగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు మాత్రం లేకపోయాయి. ఇందుకు భారత ప్రయోజనాలని సామ్రాజ్యవాద లక్ష్యాలకు బలి పెట్టడమే కారణం.

### 11.5.1 వ్యవసాయం

రైతులు బ్రిటిష్ పాలనలో పడ్డపాట్లు యిన్నీ అన్నీకావు. ప్రభుత్వం భారీగా కౌలురూపంలో అద్దె గుంజడమే యిందుకు కారణం. శాశ్వత శిస్తు పరిష్కారం (Permanent Revenue Settlement) సంగతే చూడవచ్చు. ఇందులో ఎంత కౌలు వుండాల్సిందనేది జమీందార్లు శాసించేవాళ్లు. రైతులు వాళ్ల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడేవారు. ఇక మల్వారి, రైత్వారి సెటిల్‌మెంట్లలో రైతులు ప్రభుత్వ దయా దాక్షిణ్యాల మీద ఆధారపడాల్సివచ్చింది. ఎక్కడ చూసినా కౌళ్లు తలకుమించినవిగా ఉండేవి. వీటికి తోడు పీడన, అన్యాయంగా బకాయిలవసూళ్లు, వెట్టి వగైరాలు. 1826లో బిషప్ ఇతేబర్ యిలా రాశాడు. "ప్రస్తుతమున్న యీ పన్నుల తీరు చూస్తే స్థానిక వ్యవసాయదారుడుగాని, యూరప్ వ్యవసాయదారుడుగాని బాగుపడడం కల్ల అనిపిస్తుంది. పండినదాంట్లో సగం ప్రభుత్వమే లాక్కుపోతుంది."

సేద్యపు భూమికి మధ్యమధ్యలో నిర్వహించాల్సిన మెరుగులు నిర్వహించబడటంలేదు. సాగుదారుడు కడుపునిండా తిండికే నోచుకోకపోతే నేలమీద ఏంపెడతాడు. ప్రభుత్వమూ ఏమీ పట్టించుకోలేదు. ఏదో తప్పిదారిన ప్రభుత్వం గోదావరి కృష్ణ, కావేరి నదుల మీద ఆనకట్టలు కట్టించింది వీటివల్ల వలసపాలకులకీ, పాలితులకీ కూడా సౌకర్యం కలిగింది.

ఇక రైతుల ఈ స్థితికి తోడు కొత్త న్యాయ వ్యవస్థ ఒకటి వచ్చి పడింది. రైతులకు ఈ న్యాయ కార్యకలాపాలు మరీ డొంక తిరుగుడుగా, వ్యయ పూరితంగా తయారయ్యాయి. ఈ న్యాయవ్యవస్థవల్ల జమీందార్ల చేతుల్లోకి యింకా ఎక్కువ అధికారాలు వచ్చాయి. వడ్డీ వ్యాపారస్తులకు మరిన్ని హక్కులు వచ్చాయి. వడ్డీ వ్యాపారస్తులు భూమిని జప్తు చేసుకోవచ్చును కూడా. ఇది బ్రిటిష్ పాలనకు పూర్వం వున్న పరిస్థితికి వేరు. ఏమంటే అప్పట్లో రైతు యాజమాన్య హక్కును ఎన్నడూ ప్రశ్నించడలేదు. మహా అయితే రైతుల నగా నట్రా స్వాధీనం చేసుకునేవాళ్లు, కోతమీద వున్న పంటలో ఏదో ఇంతపాలు అని తీసుకునేవాళ్లు. బ్రిటిష్ వాళ్లు భూమి బదలాయింపుని ప్రవేశపెట్టారు. దీనివల్ల భూమి జమీందార్లు, వర్తకులు, వడ్డీ వ్యాపారస్తుల లాంటి వాళ్ల చేతుల్లోకి అంటే సాగుదార్లు కాని వాళ్ల చేతుల్లోకి పోయింది. బ్రిటిష్ పూర్వం రోజుల్లో వడ్డీ వ్యాపారస్తుడు గ్రామ సమాజానికి లొంగి వుండేవాడు. వడ్డీకూడా ధర్మవడ్డీగా వుండేది. ప్రజల అభీష్టాలనిబట్టి, సొమ్ము వినియోగం బట్టి వుండేది వడ్డీ. కాని బ్రిటిష్ వాళ్లు వచ్చాక వడ్డీ వ్యాపారస్తుడు భూమినే స్వాధీనం చేసుకునేట్లు తయారయ్యాడు. దానితో అతను ప్రభుత్వంతో సమంగా, భూస్వామితో సమంగా తయారయ్యాడు.

భూమి బదలాయింపు ఫలితంగా బెంగాల్, మద్రాస్ రాష్ట్రాలలో ఒక కొత్త భూస్వామి వర్గం పుట్టుకొచ్చింది. భారీ కౌళ్ళ వసూలులో వాళ్లకి న్యాయ న్యాయాలు వుండేవి కావు. కౌలుదార్లకి అనుకూలంగా వున్న హక్కులు పోయాయి. యేమంటే ప్రభుత్వం భూస్వాముల అధికారం పెంచింది. అలా అయితే, వాల్లు సకాలంలో శిస్తు కడతారు. రైత్వారీ ప్రాంతాల్లో కూడా యెక్కువ భూమి సాగుచెయ్యని వాళ్ల చేతుల్లోకి పోయింది.

BRAOU

ఇక, మధ్య దళారీలు విపరీతంగా పెరిగారు. వాళ్లూ భూమి నుంచి వాళ్ల వాటా తీసుకునేవారు. యీ దళారీలు అసలు కౌలుదారుకీ, ప్రభుత్వానికీ మధ్య వ్యవహారాలు నడిపేవాళ్లు. ఎక్కువమంది కౌలుదార్లు ఒకరితో ఒకరు పోటీపడుతూ ముందుకు రావడం ఒకపక్క, డబ్బున్న యజమానులు ఏ సాగు అనుభవమూ లేకుండా మరోపక్క వుండడంతో భూమిని యింకొకరికి కౌలుకి యివ్వడం లాభదాయకంగా కనిపించింది. పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడానికి దారిలేకపోవడంతో డబ్బున్నవాళ్లు భూమి మీద పెట్టుబడి పెట్టి కౌలుదార్లకి కౌలుకు యిచ్చేవాళ్లు. వాళ్లు కూడా దాన్ని మరొకళ్లకి కౌలుకు యిచ్చేవాళ్లు. దానివల్ల ఆ వచ్చే ఆదాయమే ఖాయంగా వచ్చేది. ఆరకంగా కౌలు అందుకునే కౌలుదార్లు వున్న ఉప భూస్వామ్య స్థితి వచ్చింది. ఒకసారి ఈ ఉప భూస్వాముల సంఖ్య బెంగాల్‌లో యాభై దాటిపోయేది.

బ్రిటిష్ హయాంలో వ్యవసాయం వాణిజ్యరూపం సంతరించుకుంది. అంతకు పూర్వం రైతులు తిండి దినుసులే పండించుకునేవాళ్లు. వాళ్ల వినిమయానికీ, కొంత పన్నులు కట్టడానికీ సరిపోయేది. ఆ పన్నుల్ని సొమ్మురూపంలో గాని, వస్తురూపంలోగాని కట్టవచ్చు. బ్రిటిష్ వాళ్లు డబ్బు రూపంలోనే కట్టాలనే వాళ్లు. దానితో రైతు మార్కెట్ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సి వచ్చేది. మార్కెట్లో ధాన్యం కొనుగోలుచేసే వ్యాపారి పలికిందే ధర. రైతు పంట పుష్కలంగా వున్న రోజుల్లో అమ్మేవాడు కాబట్టి, ఎప్పుడు నష్టపోయేవాడు. కాని ప్రభుత్వం, భూస్వామి, వడ్డీవ్యాపారి పీకనొక్కేస్తూ వుంటే అలా అమ్ముకోవడం తప్పనిసరి అయ్యేది. 1911లో 300 కోట్ల రూపాయలు వున్న గ్రామీణ రుణం 1937లో 800 కోట్లు అయింది.

భూమి మీద ఒత్తిడే అది ఉప విభజనలు, విఘటనలు కావడానికి దోహదం చేసింది. దానితో వ్యవసాయం గడ్డకట్టిపోయింది. ఈ తీవ్రతకు తరచూ సంభవించే కరువులూ, కొరతలూ తోడయ్యేవి.

### 11.5.2 పరిశ్రమలు

పరిశ్రమల మీద వలసవాద ప్రభావం రెండు దశలుగా పడింది. కుటీర పరిశ్రమలమీద ప్రభావం అవి అంతరించిపోవడానికి దోహదం చేసింది. ఆధునిక కర్మాగార పరిశ్రమల మీదగల ప్రభావం వల్ల వీటికి అవసరమైన రక్షణ కరువైంది.

దురహంకార పూరిత విధానానికి క్రౌర్యం తోడై పెరుగడించిన మధ్యయుగాల నాటి పరిశ్రమలు వినాశనానికి దారి తీశాయి. 18వ శతాబ్దం మధ్యలో రాజకీయ అధికారం చేజిక్కించుకున్న కంపెనీ వ్యాపారం చేతివృత్తుల వాళ్లని ఒత్తిడి చేసి అణగదొక్కింది. 1813లో స్వేచ్ఛావాణిజ్య విధానం వచ్చింది. దానితో మారుమూల ప్రాంతాలనుంచీ ముడి సరుకు రావడం మొదలైంది. దానితో చేతి వృత్తుల వాళ్లు తాతముత్తాతల నాటి వృత్తుల్ని వదలుకోవడం తప్ప గత్యంతరం లేక పోయింది. వ్యవసాయం కేసి మళ్లారు. అసలు వినియోగదార్లే తక్కువ అవుతున్న, కొద్దిమందీ కూడా యంత్రాల తయారీ వస్తువులు కొనుక్కోవడం మొదలు పెట్టారు. అవి చవక, చేతిపని వాటికంటే బాగుంటాయి. దేశీయంగా వున్న పాలకుల రాజకీయాధికారం పోవడంలో పట్టణ పరిశ్రమలకు పోషకులు కరువయ్యారు. ఆ పరిశ్రమలు ఖరీదైన విలాస వస్తువులు తయారుచేసేవి. చేతి వృత్తులు పోవడంతో ఢక్కా, మూర్షిదాబాద్, సూరత్‌లాంటి ప్రఖ్యాత నగరాలూ, పట్టణాలూ కూడా చితికిపోయాయి. ఈ నగరాలు దోపిడీలను, దండయాత్రలను తట్టుకు నిలబడగలిగాయి. కాని, ఆర్థికపరమైన దాడిని తట్టుకోలేకపోయాయి.

ఇంగ్లండ్‌లోనూ సాంప్రదాయంగా వస్తూవున్న పరిశ్రమలు నాశనం అయ్యాయి. అయితే, ఆధునిక పరిశ్రమలు, కర్మాగార వ్యవస్థతోబాటు వచ్చాయి. ఆరకంగా చేతివృత్తుల వాళ్లు నొప్పికలగని పరిణామం ద్వారా పునరావాసం పొందారు.

### ఆధునిక పరిశ్రమలు

వలసపాలకులు సాంప్రదాయక చేతివృత్తుల వాళ్లపీక నులిమెయ్యడానికి రాజకీయ హస్తాన్ని ప్రయోగిస్తే, స్థానిక పెట్టుబడిపట్ల వివక్షతను పాటించారు. జనుము, బొగ్గు, నేత, బాంకింగ్, భారీ రసాయనాలు వగైరా పరిశ్రమల్లో

విదేశీపెట్టుబడి ఆధిపత్యంలో వుంది. ఇరవయ్యో శతాబ్ది తొలి దశాబ్దందాకా భారతీయులు బ్రిటిష్ వాళ్ల వ్యవహారాల్లో సహాయకులుగానే వున్నారు. తర్వాత భారతీయ పెట్టుబడి మెల్లిగా పుంజుకుంది. భారతీయులు మొట్టమొదటిగా జౌళి పరిశ్రమలో పెట్టుబడులు పెట్టడమేగాక మొదటి నుండి ఈ పరిశ్రమలో భారతీయుల వాటా అధికంగానే ఉండేది. స్వాతంత్ర్యోద్యమం "స్వదేశీ" మీద పట్టు కలిగి ఉండటం వల్ల స్థానిక పరిశ్రమలకు వూపు ఇచ్చింది. చక్కెర పరిశ్రమను కూడా భారతీయులే అభివృద్ధి పరిచారు.

పత్తి, జనుము, బొగ్గు గనులు మూడూ మొదటి ముఖ్య పరిశ్రమలు. ఇవి అనేకమందికి ఉపాధి కలిగించాయి. వీటికి తోడు సిమెంట్, కాగితం, అగ్గిపెట్టెలు చక్కెర, గాజు పరిశ్రమలూ 1930లలో అభివృద్ధి చెందాయి. బియ్యం మిల్లులు, పిండి మిల్లులు, కలప మిల్లులు, ఇనుము ఉక్కు పరిశ్రమలు, తోళ్ల పరిశ్రమలూ, ఉప్పు, మైకాలాంటి ఖనిజ పరిశ్రమలూ వృద్ధి చెందాయి.

లక్షణాలు :

- అత్యధిక భాగం ఆధునిక పరిశ్రమల్ని బ్రిటిష్ తన పెట్టుబడీ గుప్పిట్లో వుంచుకుంది. ఏమనగా వీటివల్ల లాభాలూ బాగా వుండేవి; తేయాకు, జనుము మాంగనీస్‌లాంటి వాటికి మార్కెట్ కూడా తయారుగా వుండేది.
- వలస ప్రభుత్వం విదేశీ పెట్టుబడి పట్ల పక్షపాతం చూపించేది. తక్కువ వడ్డీకి బాంక్ అప్పులివ్వడం లాంటి ప్రోత్సాహకాలు కలిగించేది. 1914లో విదేశీ బాంకులలో భారతదేశంలో వున్న బాంక్‌లన్నింటిలోకి 70శాతం నిధులు వుండేవి. బహుశా యుద్ధావసరాల వల్లనో ఏమో 1937లో అవి 57 శాతానికి తగ్గాయి.
- బ్రిటిష్ వాళ్లతో వున్న సంబంధాల రీత్యా విదేశీ పెట్టుబడి బ్రిటిష్ సరఫరా దారుల నుంచి ఆదరణ పొందేది. ఆ సరఫరాదార్లు యంత్రాలని, పరికరాలనీ నౌకా, మార్కెటింగ్ ఏజెన్సీలని అందించేవారు. భీమా కంపెనీల సేవలు అందించేవారు. ఆరకంగా భారతీయ పోటీదార్లకంటే ఓ మెట్టు ఎక్కువలో వుండేవాళ్లు.
- భారతదేశంలోపల కూడా మేనేజింగ్ ఏజన్సీలు బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలకు పూర్తి తోడ్పాటు నందించాయి. వలస ప్రభుత్వం కూడా రైల్వేల రవాణా ఛార్జీలలో రాయితీలనిచ్చి బ్రిటిష్ పెట్టుబడికి సాయపడేది. భారతీయుల పట్ల వివక్ష వుండడంతో వాళ్లు సొంత బాంకుల్ని, ఇన్సూరెన్స్ కంపెనీలను ప్రారంభించుకున్నారు. ఇదీగాక, వలస ప్రభుత్వం భారతీయులచేతుల్లో వున్న పరిశ్రమలకు అవసరమైన రక్షణను కల్పించ నిరాకరించింది. కనీసం 20వ శతాబ్దం తొలి దశకం దాకా అలానే వుంది. ఇనుము, ఉక్కులాంటి పరిశ్రమలకు రక్షణ లేకపోయింది. అదే విదేశీ అగ్గిపెట్టెల పరిశ్రమని కూడా బాగా ఆదరించేవాళ్లు. సార్వభౌముల కిచ్చే ప్రత్యేక షరతుల కింద బ్రిటిష్ దిగుమతులకు ప్రత్యేక హోదా కల్పించారు. భారతీయులు నిరసన తెలియచేసినా లెక్క చెయ్యలేదు. 1920, 1930లలో స్వాతంత్ర్యోద్యమం తెచ్చిన ఒత్తిడివల్ల ప్రభుత్వం కొన్ని సుంకాల రక్షణ కల్పించింది.

ఆధునిక పారిశ్రామిక వృద్ధిలోని కొన్ని లక్షణాలు :

1) స్వదేశీ పరిశ్రమలు ప్రభుత్వ తోడ్పాటు లేకుండా, చాలాసార్లు వ్యతిరేకంగా, తమంత తామే అభివృద్ధి చెందాల్సిన పరిస్థితి ఏర్పడింది.

2) భారతీయ పెట్టుబడి నిదానంగా ముందుకు సాగింది. అయితే, స్థిరంగా అభివృద్ధి చెందింది.

3) పరిశ్రమలు కొన్ని ప్రాంతాల్లోనే కేంద్రీకృతం కావడం వల్ల ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి సమతౌల్యం లేకపోయింది.

4) నూతన సామాజిక వర్గాలు ఉద్భవించాయి. ఇవి కొత్త భావాలని ప్రతిబింబించాయి. పారిశ్రామిక వేత్తలు, శ్రామికులు అనేవర్గాలు ఇవి.

### 11.5.3 వాణిజ్యం

వాణిజ్యంలో రెండు చేతులా లాభాలు ఆర్జించుకునేందుకు బ్రిటిష్ వర్తకులకు ఇంగ్లండ్ ప్రభుత్వమూ, వలస ప్రభుత్వమూ నియమాల్ని అతిక్రమించి కూడా సాయపడ్డాయి. వాణిజ్య లక్షణాలు ఏవనగా :

1) ఆ దేశ ఉత్పత్తులకు రక్షిత సుంకాల ద్వారా భారతీయ పోటీకి రక్షణ కలిగించారు. స్వేచ్ఛా వాణిజ్య, వర్తక దశల్లో సుంకాల వివక్షతవల్ల భారతీయ పరిశ్రమలు నాశనం అయ్యాయి. భారతదేశంలో బ్రిటిష్ వర్తకులు సుంకంలేని వాణిజ్యాన్ని దుర్వినియోగపరచారు. విషమపరిస్థితి ఏమిటంటే ఇంగ్లండ్‌లో నేమో బ్రిటిష్ పారిశ్రామిక వేత్తలు తమకు అక్కడ రక్షణ కావాలని గోలపెడుతూ, భారతదేశంలో మాత్రం స్వేచ్ఛా వాణిజ్యం కావాలని అడగడం.

2) మేనేజింగ్ ఏజన్సీ వ్యవస్థ ఆవిర్భావంతో బ్రిటిష్ పెట్టుబడి, పర్యవసానంగా వాణిజ్య సౌకర్యాలూ విస్తరించాయి. ఏజంట్లు కమీషన్ తీసుకుని అక్కడికక్కడే సంస్థల్ని నిర్వహించేవాళ్లు, వాళ్లు వాణిజ్యం, బాంకింగ్, తోటలు లాంటి వాటి పట్ల మొగ్గు చూపించేవాళ్లు. ఆయా కంపెనీలకు ఎక్కడ ఎలా పెట్టుబడులు పెట్టేదీ సలహాలు ఇచ్చేవాళ్లు. మేనేజింగ్ ఏజెంట్ల కీర్తి ప్రతిష్టలమీద వాణిజ్యం, అమ్మకాలు ఆధారపడి వుండేవి. వాణిజ్య బాంకులు కూడా ఏజెంట్ సంతకం చూసి సంతృప్తి చెందితేనే రుణాలు అందించేవి. ఈ మేనేజింగ్ ఏజన్సీలు పారిశ్రామిక ద్రవ్యనిధిని, బాంకుల్ని, భీమా కంపెనీలను నియంత్రించేవి. అప్పుడే మొగ్గ తొడుగుతూవున్న భారత పెట్టుబడిని కూడా నియంత్రించేవి. ఆరకంగా యీ కంపెనీలు విదేశీపెట్టుబడినీ, భారత పెట్టుబడినీ కూడా అజమాయిషీచేసి నియంత్రిచేవి.

3) పౌన్-స్టెర్లింగ్‌కీ, రూపాయికీ మధ్య మారకం రేటు బ్రిటిష్ వాళ్లకి ఎప్పుడు అనుకూలంగా వుండేది. వాళ్లు రూపాయికి హెచ్చు మారకం రేటుని అడిగేవాళ్లు, అదే వాళ్లకు లాభం. 1920లో స్థిర పరచిన రేటు రెండు షిల్లింగులకు ఒక రూపాయి. ఎగుమతులు ఎక్కువగా వుండడంతో యిది సమసించింది. 1926లో మళ్లీ యీ రేటును మార్చారు. ఒక షిల్లింగు ఆరు పెన్నీలకు ఒక రూపాయి. భారతీయులు, ఒక షిల్లింగు నాలుగు పెన్నీలకు రూపాయి కావాలని చేసిన అభ్యర్థనను పక్కకు పెట్టారు. దీని వల్ల పెద్ద నష్టం వచ్చింది. ముఖ్యంగా స్వదేశానికి పంపించిన సొమ్ము విషయంలో అలా జరిగింది. ఈ హోమ్ ఛార్జెస్ అనేవి బ్రిటిష్ పాలనలో ఎప్పుడు ఉండేవే. 19, 20 శతాబ్దాల్లో ఇవి గబగబా పెరిగిపోయాయి. 1851లో అవి 2.5 మిలియన్ పౌను వుంటే 1933-34 నాటికి యీ మొత్తం 27.5 మిలియన్ పౌన్లకు పెరిగింది. ఈ పద్దుకింద పేరా మిలిటరీ అధికారుల పెన్షన్లు, శిక్షణ ఖర్చులు, రవాణా, రైల్వేలకు హామీవున్న వడ్డీ వగైరాలు వుండేవి. వీటన్నిటినీ భారతీయ ద్రవ్యనిధుల నుంచే వసూలు చేసుకునేవాళ్లు. ఆఖరకు నిల్వలను పంపించే పద్ధతి కూడా బ్రిటిష్ వాళ్లకు అనుకూలంగానే వుండేది. జాతీయ వాదులు యీ పద్ధతిని విమర్శించారు.

BRAOU

## 11.5.4 రైల్వేలు

రవాణా సౌకర్యాలు, ముఖ్యంగా రైల్వేలు, బ్రిటిష్ హయాంలో మెరుగయ్యాయి. బ్రిటిష్ పెట్టుబడిదార్లకుఅది లాభించింది. రైల్వేల్లో పెట్టుబడులు పెట్టడం అంటే గుండెమీద చెయ్యివేసుకు నిద్రపోవచ్చనే భావం ఏర్పడింది. బ్రిటిష్ ఉక్కు ఉత్పత్తిదార్లు మురిసిపోయారు. వాళ్లు తయారు చేసిన యినప పట్టాలు, ఇంజన్ల పెట్టెలు వగైరాలను ఎగుమతి చెయ్యవచ్చని రైల్వేల్ని ఆహ్వానించారు సైనికుల్ని, ముడిపదార్థాల్ని త్వరత్వరగా చేరవెయ్యవచ్చని వలస ప్రభుత్వం యిందులో లాభం చూసుకుంది. రైల్వేలను నిర్మించి నిర్వహించే పనికి ప్రైవేటు కంపెనీలకు అనుమతించారు. భారత ప్రభుత్వం కనీసం 5 శాతం ప్రతిఫలానికి హామీ యిచ్చింది. 1869 నాటికి హామీపొందిన కంపెనీలు 4000 మైళ్ల రైలు మార్గాన్ని నిర్మించాయి. ఆ తర్వాత, త్వరలోనే ప్రభుత్వం కూడా దీన్ని ప్రభుత్వ పరిశ్రమగా ప్రారంభించింది. 1905 నాటికి 28 వేల మైళ్ల రైల్వేలైన్లు నిర్మాణం అయ్యాయి.

రైల్వేలని 1) రవాణా ఛార్జీల విషయంలో భారత వ్యాపారస్తుల పట్ల వివక్షత చూపించడంవల్ల 2) భారతీయాదాయం నుంచి హామీ వడ్డీని చెల్లించడంవల్ల విమర్శించారు. రైల్వేలకు 40 మిలియన్ పేర్ల నష్టం వచ్చిందని అంచనా వేసి, ఆ భారాన్ని భారత బడ్జెట్ మీద రుద్దారు. రైల్వే అప్పు పేరుమీద 1933-34లో 9.7 మిలియన్ల పౌన్లను భారతదేశం నుంచి పంపించారు.

## 11.6 చట్టాలు, వ్యవస్థాపర అభివృద్ధి

బ్రిటిష్ హయాంలో భారతదేశం వలస ఆధునికీకరణ దీర్ఘదశను రుచి చూసింది. కేంద్రీకృత అధికారం, క్రమ శ్రేణి పాలన నిర్మాణంతో వలస ప్రభుత్వం ఆవిర్భవించింది. పాలన నిర్మాణం భారత వ్యతిరేకం. ఏమనగా అధికార్లు ఉదాసీనంగా, వైరీభావంతో, అణగదొక్కడం, వివక్ష చూపే స్వభావం ప్రదర్శిస్తూ వుండేవాళ్లు. యూరపియన్లకే కేటాయించిన క్లబ్బులు, రైళ్లలో రిజర్వడ్ బోగీల లాంటివి పాలకుల జాతి ఆధిక్య భావాన్ని చాటుతాయి.

వలస ప్రభుత్వం పాశ్చాత్య విద్యని ప్రవేశపెట్టింది. యిందులోని ముఖ్యోద్దేశ్యం పాలనా క్రమ శ్రేణిలోని దిగువస్థాయి ఉద్యోగాలకు భారతీయులను భర్తీ చేసుకోవడం, వారికి యూరప్ జీవన విధానం పట్ల అభిరుచిని కలిగించడం. ఆవర్గం జన్మతః భారతీయమే అయినా, మనస్తత్వంలో యూరపియన్లులాగా వుండాలని వాళ్ల ఉద్దేశించారు. అలా అయితే, పాలకులకీ పాలితులకీ మధ్య అంతరం ఏర్పడుతుంది. విద్యావంతులైన మధ్యతరగతి ఆవిర్భవించింది. ద్వంద్వ విలువలని అనుసరించడంలో ఔచిత్యం ఏమిటి? బ్రిటిష్ వాళ్లని నిలదియ్యడం మొదలెట్టింది. ఇంగ్లండ్‌లో ఒక నీతి, భారత దేశంలో మరో నీతి ఏమిటన్నది వాళ్ల ప్రశ్న. మరిన్ని ఉద్యోగాలు, మరింత స్వయం పాలన కావాలని వాళ్లు అడిగారు. అదే సమయంలో వాళ్లు సామాజిక, మతపర అచారాల్లో అవసరమైన సంస్కరణలను ప్రవేశపెట్టారు. అప్పటికీ, యీ వర్గం, మహానగర బౌద్ధిక జీవులకు ప్రాతినిధ్యం వహిస్తూనే ఆర్థిక రాజకీయరంగాల్లో మార్పుల కోసం పోరాడుతుండేది.

వలస ప్రభుత్వం తన అధికారాన్నీ, చట్టాల్నీ అమలు చేసేందుకు సృష్టించిన ఇతర రూపాలు పోలీస్, న్యాయ వ్యవస్థలు. 1773 నాటి రెగ్యులేటింగ్ చట్టం నుంచి 1935 నాటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం దాకా అనేక చట్టాలు చేయబడ్డాయి. ఇవి పరిపాలనలో మార్పుల్ని ప్రవేశపెట్టాయి. రాజ్యాంగ పరమైన అభివృద్ధి జరిగింది. భారతీయులను క్రమేపీ పాలనలో భాగం పంచుకొనిచ్చారు. అయితే, సమాజంలో అన్ని మార్పులూ వలసవాద చట్రంలోనే జరిగాయి. వలసవాదం భారతదేశంలో ఇంగ్లీషు మీద ఆధారపడిన సమాచారాన్ని అభివృద్ధి చేసింది. ఆర్థిక బంధాల్ని ముమ్మరం చేసింది. విశాల భారత జాతీయ సంస్థ (Pan - Indian National Organisation) స్థాపించబడి ఇదే ఆఖరుకు బ్రిటిష్ రాజ్‌కి ఎదురు నిలిచింది. ఒక నూతన సారుప్యతనీ, కార్యాచరణ చట్టాన్ని అందించింది. భారతదేశంలోని వలసవాదం, బ్రిటన్‌లోని పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అంతే ఆధునికమైనదనేది ఒక దృగ్విషయం. నిజం చెప్పాలంటే యీ రెండు చేతిలో చెయ్యివేసుకునే ముందుకు సాగాయి. వలసవాదం పాశ్చాత్య విద్యావంతులైన మధ్యతరగతి వర్గాన్ని తయారు చెయ్యడం ద్వారా, తన పురోగతికి అవరోధం కలిగించుకోవడమే కాదు, తననే కూలదోసే సాధనాలనీ కల్పించుకుంది. అంచేత వలసవాదం తన చట్రంలో జరిగి ప్రతి పరిణామానికీ నేపథ్యరంగంగా వుంది.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4

1) వలసపాలనలోని భారతదేశంలో ఆంగ్ల విద్యను ప్రవేశ పెట్టడానికి వెనుగగల ప్రధాన ఆశయం ఏమిటి?

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

.................................................................................................................

## 11.7 ఆర్థిక పరిస్థితి విమర్శక పరిశీలన

వలసవాదం అనేక దశలకు సంబంధించి 1870-1905 మధ్యకాలంలో తొలి భారత జాతీయ వాదులు మొట్టమొదటి వివరణాత్మక, సహేతుక విమర్శక పరిశీలనను చేశారు. దానివల్ల జాతీయవాదం బలపడింది. దాదాబాయి



BRAOU

నౌరోజీ, ఎమ్.జి. రనడె, జి.వి.జోషి, ఆర్.సి. దత్తు భారత ఆర్థిక వ్యవస్థమీద చర్చని ప్రారంభించారు. బ్రిటిష్ పరిపాలన వ్యక్తులకూ, ఆస్తులకూ భద్రత కల్పించింది; కేంద్రీకృత అధికారాన్ని ప్రవేశపెట్టింది; పాశ్చాత్యవిద్యని విస్తరింపచేసింది; రవాణా సౌకర్యాలు మెరుగు పరిచిందని పాశ్చాత్య పండితులైన సి.హెచ్. ఫిలిప్స్, జార్జి కాంప్‌బెల్, జాన్‌స్ట్రాచీ, రిచర్డ్ స్ట్రాచీలు అభిప్రాయ పడ్డారు. పైన చెప్పిన భారతీయ పండితులూ ఈ అభిప్రాయాలతో ఏకీభవించారు. ఆర్థికాభివృద్ధి ఎందుకు జరగలేదు అన్నదివాళ్ల ప్రశ్న. అభివృద్ధి లేకపోవడంతో భారతదేశం ఆర్థికంగా వెనకబడిపోయిందని వాళ్లు భావించారు. సామ్రాజ్యవాద పండితులు యిందుకు వలసపూర్వ, లేదా సంప్రదాయ వెనకబాటు తనం, కారణం అని వాదించారు. జాతీయ వాదులు దీన్ని ఒప్పుకోలేదు. అసలు కారణం పెట్టుబడి ఏకపక్ష బదలాయింపు, లేదా తరలింపు అని చెపుతూ వచ్చారు. వాళ్లు ఇంకా ఒకడుగు ముందుకు వేసి వ్యవసాయం, వాణిజ్యం, రవాణా, సుంకాలు, ద్రవ్యవిధానం, మారకం విలువలాంటి వాటి నన్నిట్నీ ప్రతి అంశాన్ని వివరంగా అధ్యయనం చేశారు. వ్యవసాయదార్లని పేదరికంలో మగ్గేట్టు చేసినందుకు, పరిశ్రమలలో తాతముత్తాతల నాటి నుంచీ వున్న అనుబంధాన్ని చిన్నాభిన్నం చేసినందుకు వాళ్లు బ్రిటిష్ పాలనను విమర్శించారు. సాంప్రదాయిక పరిశ్రమలని సాఫీగా ఆధునీకరణం అయేట్టు చెయ్యనందుకు విమర్శించారు. చేతివృత్తులు శిథిలం అవడం పెద్ద విచారించవల్సిన విషయంకాదు గాని, వాటిని ఆధునిక నేపథ్యంలో యిమడ్చడం బాగా విమర్శకు గురైంది. అభివృద్ధికి సూచిక సంపద పెరుగుదలకాదు. అయితే మరింత ముందుకు సాగేందుకు దానికి వున్న అవకాశాలు ఏమిటనేది. ఇక విదేశీ వాణిజ్యానికి సంబంధించి, దాని పెరుగుదల ముఖ్యం కాదనీ, కాని దాని వైఖరి, ముఖ్యంగా మార్పిడి అయిన వస్తువులు, వాటి ప్రభావం మరింత ముఖ్యమైనవనీ వాళ్లు అన్నారు. యేదో వ్యవసాయ రంగంలో, రవాణ రంగంలో అక్కడా యిక్కడా చెదురు ముదురుగా వచ్చిన పురోగతిని అభివృద్ధి అనలేమని, ఎందుకంటే అందుకు సమమైన పెరుగుదల యితరత్రా కూడా అదేకాలంలో వుండాలనీ వాళ్లు విమర్శించారు. గిడసబారిన పెరుగుదల విషయంలోనే "శైథిల్యం" (Decay) అని వాడారు. సుంకాల విషయంలో బ్రిటిష్ విధానాన్ని రైల్వేలకు విదేశీపెట్టుబడులకు సంబంధించిన విధానాలనీ విమర్శించారు. భారతదేశం పెట్టుబడిని దిగుమతి చేసుకోవాలిగానీ పెట్టుబడిదారుల్ని కాదని పెట్టుబడి గురించి అన్నారు. అంటే భారతదేశానికి కావలసింది రుణంగా పెట్టుబడి కాని పారిశ్రామికంగా పెట్టిన పెట్టుబడికాదని. ప్రభుత్వం పరిశ్రమల పెరుగుదలకి ఆర్థిక అభివృద్ధికి యెలాంటి పాత్ర నిర్వహించాలో యీ రచయితలు నొక్కి చెప్పారు. ఆరకంగా వాళ్లు భారతదేశ పారిశ్రామికాభివృద్ధి విధానానికి 1948లో భారత ప్రభుత్వానికి, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ జవహర్‌లాల్ నెహ్రూ భావనకు పునాది వేశారు.

## 11.8 ముగింపు

వలసవాదం అంటే బ్రిటిష్ వాళ్ల ప్రయోజనాలకు భారతదేశ ప్రయోజనాలు ఫణంగా పెట్టడం. ఇందులో మూడు ముఖ్యమైన దశలు వున్నాయి. వ్యాపార, స్వేచ్ఛా వాణిజ్య, ద్రవ్యపెట్టుబడి దశలు. మొదటి దశ 1813లో ముగిసింది. ఆ తర్వాతి రెండు దశలూ ఒకదాని సరసన ఒకటి, ఒకదానిమీద ఒకటి కొనసాగాయి. ఈ మూడు దశల్లోనూ వనరుల్ని ఏకపక్షంగా బదిలీచెయ్యడంగాని, బదులుగా యివ్వడం అనేది యేదీలేదు. దానివల్ల వ్యవసాయంలో దారుణమైన పరిణామాలు వచ్చాయి. పరిశ్రమల్లోనూ, వాణిజ్యంలోనూ అంతే జరిగింది. అనేక చట్టాల్ని చేశారు. వలసపాలనను బలోపేతం చెయ్యడానికి అనేకమైన వాటిని సృష్టించారు. బ్రిటిస్ అధికార్లు కూడా వనరుల తరలింపును అంగీకరించారు. ఉదాహరణకు రెవెన్యూ బోర్డు అధ్యక్షులు జాన్ సుల్లివాన్ (John Sullivan) యిలా అన్నాడు. "బ్రిటన్ వ్యవస్థ స్పాంజిలాగా వుంది గంగానది తీరంనుంచి సకల సద్విషయాలనీ పీల్చుకుని, థేమ్స్ నదీతీరంలో దాన్ని పిండుకుంటుంది." భారతీయుల ఆవేదన క్రమేణా జాతీయ విమర్శక పరిశీలనలో వెల్లడి అయింది. దాన్నుంచి స్వాతంత్ర్య ఉద్యమం ముమ్మరం అయింది.

BRAOU

## 11.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

**అభ్యాసం – 1**

(1) జవాబుకోసం 11.2 చూడండి.

**అభ్యాసం – 2**

(1) జవాబుకోసం 11.3 చూడండి.

(2) జవాబుకోసం 11.3 చూడండి.

**అభ్యాసం – 3**

1) (అ) వ్యాపార పెట్టుబడి దశ (ఆ) పారిశ్రామిక పెట్టుబడి దశ (ఇ) ద్రవ్య పెట్టుబడి దశ

2) జవాబుకోసం 11.4.2 చూడండి.

**అభ్యాసం – 4**

(1) క్రింది శ్రేణి పాలనా పదవులను భారతీయులచే భర్తీచేయడం, వారికి యూరోపియన్ జీవన విధానపు అభిరుచులను కలుగజేయడం.

## 11.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I.** ఈ కింది వాటికి 30 పంక్తుల్లో జవాబులు రాయండి.

1. బ్రిటిష్ ఆధిపత్యం సమయంలో భారతదేశంలోని పరిస్థితుల్ని వివరించండి.
2. వలసవాదం అంటే ఏమిటో వివరించి, అందులోని మూడు దశలనూ చెప్పండి.
3. వ్యవసాయం, పరిశ్రమ, వాణిజ్యంలో వలసవాదం తెచ్చిన మార్పులు యేమిటో వివరించండి.

**II.** ఈ కింది వాటికి 15 పంక్తుల్లో జవాబులు రాయండి.

1. వలసవాదం అంటే ఏమిటి దాని లక్షణాలు ఏమిటి?
2. మేనేజింగ్ ఏజన్సీ వ్యవస్థని గూర్చి వివరించండి.
3. పారిశ్రామిక పెట్టుబడి లక్షణాలను వివరించండి.
4. జాతీయవాదుల విమర్శ ఎట్టిది?

BRAOU

# భాగం 12 : భారత జాతీయోద్యమం

విషయక్రమం


12.0 లక్ష్యాలు

12.1 పరిచయం

12.2 1857 భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం

12.2.1 కారణాలు

12.2.2 వ్యాప్తి, ఓటమి

12.3 జాతీయోద్యమ తొలిదశ

12.3.1 మేధావుల పాత్ర

12.3.2 వలస రాజ్య పాత్ర

12.3.3 భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం

12.4 ఉదార, తీవ్ర జాతీయ వాదులు

12.4.1 ఉదారవాదులు : లక్ష్యాలు, పద్ధతులు

12.4.2 తీవ్రవాదులు : లక్ష్యాలు, పద్ధతులు

12.5 స్వదేశీ ఉద్యమం

12.6. గాంధీ ఆవిర్భావం

12.6.1 అధికార ప్రతిస్పందన

12.6.2 సహాయ నిరాకరణ, ఖిలాఫత్

12.6.3 తదనంతరం

12.7 శాసనోల్లంఘన ఉద్యమం

12.8 విప్లవోద్యమం

12.8.1 స్వరాజ్య సామాజిక ఆర్థిక విషయం

12.9 కమ్యూనిస్టు, సోషలిస్టు బృందాల ఆవిర్భావం

12.9.1 నెహ్రూపాత్ర

12.9.2 కాంగ్రెస్ మీద ప్రభావం

12.10 రైతుల, కార్మిక వర్గ, రాష్ట్ర ప్రజల ఉద్యమాలు

12.10.1 రైతు ఉద్యమాలు.

12.10.2 కార్మిక వర్గ పోరాటాలు

12.10.3 సంస్థానాలలో ఉద్యమాలు

12.10.4 ఇతర ఉద్యమాలు

12.11 స్వాతంత్ర్యం దిశగా

12.12 క్విట్ ఇండియా
12.13 స్వాతంత్ర్య సాధన
12.14 ముగింపు
12.15 ముఖ్యపదాలు
12.16 అవగాహన ప్రశ్నలకు జవాబులు
12.17 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 12.0 లక్ష్యాలు :

భారత జాతీయోద్యమాన్ని ప్రస్తావించకుండా ఆధునిక భారతదేశంలోని ఏ ప్రముఖ పరిణామాన్ని వివరించలేం, అర్థంచేసుకోలేం. భారత జాతీయోద్యమం విదేశీపాలన నుంచి విముక్తి కావాలన్న భారత ప్రజల ఆకాంక్షని వెల్లడించింది ఈ భాగం చదివితే మీరు కింది అంశాలు వివరించగలుగుతారు.

- 1857 నాటి తిరుగుబాటు, దాని దృక్కోణాలు,
- భారత జాతీయ వాదం ఆవిర్భావానికి దోహద పడిన అంశాలు,
- తొలి జాతీయ నాయకత్వ రాజకీయ లక్ష్యాలు, వ్యూహాలు,
- ఉదారవాద, తీవ్రవాద జాతీయ నాయకుల మధ్య గల వైఖరుల్లో తేడాలు,
- స్వదేశీ ఉద్యమం భారత జాతీయోద్యమంలో దాని ప్రాబల్యం,
- భారత జాతీయోద్యమంలో గాంధీ అవతరణ,
- సహాయనిరాకరణ, ఖిలాఫత్, శాసనోల్లంఘన ఉద్యమాల విశిష్టతలు,
- రెండవ ప్రపంచయుద్ధ కాలంలో జాతీయోద్యమం అభివృద్ధి, స్వాతంత్ర్య సముపార్జన.

## 12.1 పరిచయం :

ఈ భాగంలో భారత జాతీయోద్యంలోని అనేక పార్శ్వాలను మీకు పరిచయం చేయడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. అంతవరకు బ్రిటిష్ వాళ్ల ఔదార్యాన్ని నమ్మిన మేధావివర్గం దాని కర్కశత్వాన్ని తూర్పార బట్టడానికి ముందుకు వచ్చారు. రాజకీయ సంఘాలు ఏర్పడ్డాయి. స్వాతంత్రోద్యమాన్ని నడిపించడానికి భారత జాతీయ కాంగ్రెస్ కీలక పాత్ర వహించింది.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత భారత జాతీయోద్యం కొత్తదశలోకి ప్రవేశించింది. గాంధీ రాకతో, జన సమీకరణ మొదలైంది. స్వాతంత్ర్యం వచ్చేదాకా మూడు ప్రముఖ ప్రజా ఉద్యమాలని నడిపారు. సహాయనిరాకరణోద్యమం (1920-22), శాసనోల్లంఘన (1830-34), క్విట్ ఇండియా (1942). ఈ ప్రజోద్యమాలకు తోడుగా విప్లవోద్యమం, రైతు కార్మిక వర్గ ఉద్యమాలు, సంస్థాన ప్రజల ఉద్యమాలు కూడా స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర నిర్వహించాయి.

ఈ కాలంలో స్వరాజ్‌కి సంబంధించిన సామాజిక ఆర్థిక విషయం మీద తగినంత దృష్టి పెట్టారు. కాంగ్రెస్‌లో వున్న సోషలిస్టు బృందాలూ, భారత కమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య సమర ప్రాముఖ్యతతో పాటు, ప్రజా బాహుళ్యాన్ని ఆర్థికంగా విమోచన చెయ్యడం గురించి చూచించడం జరిగింది.

పైన చెప్పిన అనేక అంశాలతో పాటుగా స్వాతంత్ర్య సాధనలోని అనేక సంఘటనలనీ ఈ భాగం పరిచయం చేస్తుంది.

ఓటమి :

బ్రిటిష్ సామ్రాజ్య వాదం యావత్ప్రపంచంలో అధికార ఉన్నత శిఖరంమీద వుంది. అలాంటి సామ్రాజ్య వాదం ఈ తిరుగుబాటును అణచి వెయ్యగలిగింది. ఇందుకు అనేక కారణాలు వున్నాయి. ఈ తిరుగుబాటు చాలా విస్తృతంగానే వున్నా యావత్ దేశాన్ని, సమాజంలోని అన్ని వర్గాలను ఆకట్టుకోలేకపోయింది. బెంగాల్, దక్షిణ భారతం, పంజాబ్‌లోని చాలా ప్రాంతాలు ఈ తిరుగుబాటుకు, బ్రిటిష్ వ్యతిరేక పోరాటానికి దూరంగానే వుండిపోయాయి.

బ్రిటిష్ పాలననుంచి స్వాతంత్ర్యం సాధించడానికి భారత ప్రజలు సాగించిన మొదటి మహత్తర పోరాటం వృధాకాలేదు. అది భారత ప్రజల చైతన్యం మీద చెరగని ముద్రవేసింది. తర్వాత సాగిన స్వాతంత్ర్య పోరాటాలకు స్ఫూర్తి ప్రదాతగా మారింది.



బ్రిటీష్ వారు భారత తిరుగుబాటుదారులను ఉరితిస్తున్న దృశ్యం

BRAOU

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1. 1857 తిరుగుబాటుకు ముఖ్య కారణాలు ఏమిలో 100 మాటల్లో రాయండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

2. ఈ కింది వాటిల్లో యేది ఒప్పు (✓) యేది తప్పు (×) వివరించండి.

   1) బ్రిటిష్ పాలనను కూలదోయ్యడానికి జాతీయ స్థాయిలో జరిగిన తొలి ప్రయత్నం 1857 తిరుగుబాటు. (        )

   2) 1857 విప్లవం సిపాయీల తిరుగుబాటు మాత్రమే (        )

   3) 1857 తిరుగుబాటుని వర్తకులు, వడ్డీవ్యాపారులూ అందరూ బలపరిచారు. (        )

   4) 1857 తిరుగుబాటుకు హిందూ - ముస్లిం ఐక్యత మరింత బలాన్ని చేకూర్చింది. (        )

3. 1) 1857లో బ్రిటిష్ వాళ్లని సమర్థించిన ముగ్గురు సంస్థానాధీశు లెవరో చెప్పండి.

..........................................................................................................................................

.........................................................................................................

.........................................................................................................

2) 1857లో బ్రిటిష్ వాళ్లని ఎదిరించిన ముగ్గురు సంస్థానాధీశులెవరో చెప్పండి.

.........................................................................................................

.........................................................................................................

.........................................................................................................

## 12.3 జాతీయోద్యమ తొలిదశ

1857 తిరుగుబాటు ఓటమివల్ల ఒక విషయం తేటతెల్లమైంది. పాత దృక్పథాలు, సామాజిక శక్తులతో చేసే తిరుగుబాట్లు ఆదునిక సామ్రాజ్యవాదాన్ని ఓడించలేవు. అందుగ్గాను కొత్త సాంఘిక శక్తులు, కొత్త భావజాలం, ఆధునిక రాజకీయ ఉద్యమాలు, అధునిక సామ్రాజ్యవాదాన్ని అర్థం చేసుకున్న ఉద్యమాలు, జాతీయ స్థాయిలో జనబాహుళ్యాన్ని సమీకరించగలిగే సమర్థతగల రాజకీయ కార్యకలాపాలు అవసరం. అలాంటి ఉద్యమానికి 19వ శతాబ్దం ఉత్తర భాగంలో అంకురార్పణ జరిగింది. ఆధునిక జాతీయ మేధావివర్గం దాన్ని ప్రారంభించింది. ఈ కొత్త ఉద్యమానికి పునాది సంకుచితంగానే వున్నది. కొత్త రాజకీయ భావాలు, యదార్థ పరిస్థితి గురించిన నూతన బౌద్ధిక అవగాహన, నూతన సాంఘిక ఆర్థిక, రాజకీయ లక్ష్యాలు ఈ ఉద్యమానికి వున్నాయి. ఇది నూతన శక్తిని ప్రతిఫలింప చేసింది. పోరాట రూపాలని, కొత్త నాటక వర్గాలని, నూతన రాజకీయ వ్యవస్థా నైపుణ్యాలని ఇది ప్రతిఫలింప చేసింది.

ఈ **బలీయమైన** ఉద్యమం రావడానికి చాలా కారణాలు వున్నాయి. కాని నిర్ణాయకమైన అంశం ఏమిటంటే భారత ప్రజల ప్రయోజనాలకీ, బ్రిటిష్ పాలన ప్రయోజనాలకీ మధ్య వైరుధ్యాలు పెరగనారంభించాయి. బ్రిటిష్ పాలనవల్ల భారతదేశ ఆర్థిక వ్యవస్థ, సమాజం రాను రాను దిగజారిపోయింది. ఈ పాలన వల్ల భారతదేశ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, బౌద్ధిక, రాజకీయ అభివృద్ధి కుంటుపడనారంభించింది. ఇపుడు వ్యవస్థీకృత జాతీయవాద ఉద్యమం ఆవిర్భవించడానికి దారితీసిన అంశాలని పరిశీలిద్దాం.

BRAOU

### 12.3.1. మేధావుల పాత్ర :

మొదట్లో బ్రిటిష్ సామ్రాజ్యవాద కాంక్షను గ్రహించింది ఆధునిక భారతమేధావులే. అయితే విషమ పరిస్థితి ఏమిటంటే 19 వ శతాబ్దం పూర్వార్థంలో, వారు వలస పాలన పట్ల సానుకూల వైఖరే అవలంభించారు. ఇందుకు కారణం :

- బ్రిటన్ ఆనాడు సంపన్న దేశం కాబట్టి బ్రిటిష్ పాలనలోనే భారత సమాజం పునర్నిర్మిత మవుతుందని వాళ్ళు నమ్మారు.
- గత కాలపు వెనకబాటు తనం నుంచి భారతదేశం బయట పడడానికి బ్రిటిష్ వాళ్లు సాయపడతారని కూడా ఆశించారు.
- అధునిక పరిశ్రమల వల్ల, ఆధునిక ఆర్థికాభివృద్ధి వల్ల ఆకర్షితులైన మన మేధావులు బ్రిటన్ భారతదేశాన్ని పారిశ్రామికవంతం చేస్తుందనీ, ఆధునిక పెట్టుబడిదారీ విధానాన్ని ప్రవేశపెడుతుందని ఆశించారు.
- బ్రిటన్ ప్రజాస్వామ్యం పౌరహక్కులు ప్రజల సార్వభౌమత్వం అనే సిద్ధాంతాల వల్ల నడుచుకొని ఆధునిక విజ్ఞానశాస్త్రాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆధునిక జ్ఞానాన్ని భారతదేశంలో ప్రవేశపెడుతుందని నమ్మారు. వీటివల్ల ప్రజల సాంస్కృతిక, సాంఘిక పునరుజ్జీవనం జరుగుతుందని భావించారు.

ఇదే కాలంలో భారత ప్రజల ఏకీకరణ జరుగుతున్నందున అది శుభ సూచికగా భావించి వాళ్లు 1857 తిరుగుబాటు సమయంలో కూడా బ్రిటిష్ పాలనను సమర్థించారు. దాన్ని "దైవికం" అనీ, దేవుళ్ల ప్రసాదం అనీ భావించారు.

19వ శతాబ్ది రెండవ అర్ధ భాగంలో మేధావుల్లో నైరాశ్యం క్రమేపీ పుట్టుకొచ్చింది. ఏమంటే అదివరకటి వాళ్ల ఆశలు ఆలోచనలు తప్పనీ, బ్రిటిష్ పాలన స్వభావాన్ని, తత్వాన్నీ పొరపాటుగా అర్థం చేసుకున్నామనేది మేధావులు గ్రహించారు. అలాగే :

- ఆచరణలో బ్రిటిష్ వలసవాదం భారత ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తోందనీ, ఆధునిక పరిశ్రమలూ, వ్యవసాయం పెరగకుండా అడ్డం పడుతోందని గ్రహించారు.
- ప్రజాస్వామ్యాన్నీ, స్వయం పాలననీ పెంపొందించడానికి బదులుగా, బ్రిటిష్ పాలకులు శాశ్వత ఉదార నియంతృత్వాన్ని భారతదేశంమీద రుద్ద జూస్తున్నారనేది కూడా గ్రహించారు.
- జన బాహుళ్యానికి విద్యని అందించడాన్ని విస్మరించారని పౌరహక్కుల పీక నొక్కేరని. విభజించి పాలించాలనే సిద్ధాంతాన్ని అనుసరిస్తున్నారనేది గ్రహించారు.

ఆ రకంగా ఈ స్థితిలో మేధావులు ఏం చెయ్యాలి? క్రమేపీ మేధావులు రాజకీయ సంఘాలని ఏర్పాటు చేసుకున్నారు. రాజకీయ చైతన్యాన్ని విస్తరింప చెయ్యడానికి దేశంలో రాజకీయ కార్యకలాపాలకి శ్రీకారం చుట్టడానికీ ఈ సంఘాలు దోహదం చేశాయి. భారతదేశంలో రాజకీయ సంస్కరణల కోసం మొదటగా ఉద్యమం లేవదీసిన వాడు రాజారామమోహన్‌రాయ్. ప్రజా ప్రయోజనాలకు పాటుపడటానికి బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ సొసైటీ, లాంటి ఎన్నో సంఘాలు 1840లో, 1850లలో స్థాపితమయ్యాయి. కాని ఆ సంఘాలు స్వభావరీత్యా స్థానికమై. సంపన్న, ఉన్నత వర్గాల పెత్తనం కింద వుండేవి. అయితే 1870, 1880ల నాటికి ప్రత్యేకంగా రాజకీయ స్వభావం కలిగిన మరిన్ని ఆధునిక, సంఘాలు స్థాపించబడ్డాయి. అవి మధ్యతరగతి ప్రజలతో కూడి ఉండేవి. వీటిలో మహారాష్ట్రలో పూన (Poona) సార్వజనిన సభ, బెంగాల్ భారత సంఘం, మద్రాస్ మహాజన సభ, బొంబాయి ప్రెసిడెన్సీ సంఘం లాంటివి దేశమంతటా స్థాపించబడ్డాయి.

### 12.3.2 వలస రాజ్య పాత్ర :

లిట్టన్ (Lytton) వైస్రాయ్‌గా వున్న కాలంలో, 1876 నుంచి 1880 దాకా, ప్రతిఘాత (Reactionary) స్వభావం బహిరంగంగానే కొనసాగింది. దానివల్ల భారత జాతీయవాదం మరింత బలం పుంజుకుంది. లిట్టన్ అనుసరించిన తిరోగమన విధానాలలో కొన్ని యివీ :

- 1878 నాటి ఆయుధ చట్టం వల్ల ఒక్క దెబ్బతో యావన్మంది భారతీయులూ నిరాయుధులై పోయారు.
- 1878 నాటి దేశీయ భాషా పత్రికల చట్టం. దీనివల్ల బ్రిటిష్ పాలనను మరింతగా విమర్శిస్తూవుండే పత్రికల్ని అణగదొక్క జూశారు.
- ఇండియన్ సివిల్ సర్వీసుకు హాజరయే గరిష్ఠ వయోపరిమితిని 21 నుంచి 19 సం॥లకు తగ్గించడం వల్ల సివిల్ సర్వీసులో చేరేందుకు భారతీయులకు అవకాశాలు మరీ సన్నగిల్లాయి.
- లక్షలాది మంది భారతీయులు కరువు కోరల్లో చిక్కుకపోయిన స్థితిలో అట్టహాసంగా ఇంపీరియల్ దర్బార్‌ని (1877)లో నిర్వహించడం. భారత ఆర్థిక వ్యవస్థని పణంగా పెట్టి ఆఫ్ఘనిస్తాన్‌తో నష్టదాయకమైన యుద్ధాన్ని సాగించడం.
- బ్రిటిష్ బట్టల దిగుమతి మీద సుంకాల్ని తొలగించడం వల్ల కొత్తగా చిగురిస్తూవున్న భారతీయ జౌళి పరిశ్రమకు ముప్పు వచ్చింది.



ఇవన్నీ 1883 నాటికి భారతదేశంలో బ్రిటిష్ వలస పాలన స్వభావాన్ని వెల్లడించిన రీతులు. కొత్తగా వచ్చిన

BRAOU

వైస్రాయ్ లార్డ్‌రిప్పన్ ఇల్బర్ట్ బిల్లును ఆమోదించడం ద్వారా భారతీయుల అపోహల్ని తొలగించేందుకు ప్రయత్నం చేశాడు. ఈ చట్టంవల్ల కొట్టి వచ్చినట్టు కనబడే జాతి వివక్ష పద్ధతిని తొలగించాడు. భారతీయ జిల్లా, సెషన్స్ జడ్జీలు క్రిమినల్ కేసుల్లో యూరపియన్లని కూడా విచారించే వీలు కలిగింది. భారత దేశంలో నున్న యూరపియన్లు తీవ్రంగా, జాతిపర ఆందోళన లేవదీశారు. దానితో ప్రభుత్వం ఆ చట్టాన్ని సవరించవలసి వచ్చింది. వీటివల్ల భారత జాతీయవాదం పెరగడానికి అనుకూల వాతావరణం కలిగింది.

### 12.3.3 భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం

అప్పటికి ఒక అఖిల భారత స్థాయి సంస్థను ఏర్పాటుచేసి దేశమంతటా వున్న భారతీయులందర్నీ సంఘటిత పరచి, విదేశీపాలనకు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలని. ఎన్నోయేళ్లుగా చేసిన ప్రయత్నాలు ఒక కొలిక్కి వచ్చాయి. ఇండియన్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసి సురేంద్రనాథ్ బెనర్జీ ఒక మార్గం చూపాడు. రాజకీయ వేత్తలైన దాదాబాయ్ నౌరోజి, జస్టిస్ ఎమ్.జి. రనడె. కె.టి. తెలాంగ్, బద్రుద్దీన్ త్యాబ్జీ లాంటి వాళ్లందరూ ఎ.ఒ.హ్యూమ్ అనే రిటైర్డ్ సివిల్ సర్వెంట్ కలిసి సహకరించడంతో ఆ ప్రయత్నాలకు నిర్దిష్ట రూపం వచ్చింది. అది 1885 డిసెంబర్లో బొంబాయిలో భారత జాతీయ కాంగ్రెస్ ప్రథమ సమావేశం జరపడం ద్వారా ఒక స్థాయికి వచ్చింది. ఆరకంగా భారత స్వాతంత్ర్య పోరాటానికి, చిన్న అడుగే అయిన, శ్రీకారం చుట్టడం జరిగింది.



1885లో భారత తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశమైన దృశ్యం

స్వాతంత్ర్య పోరాటం ఇంకా చరిత్ర ఎజెండాలో చేరలేదని తొలినాటి జాతీయ నాయకులు భావించారు. అందుకు బదులుగా వాళ్ల పోరాటానికి పునాదులు వేశారు.

అంచేత, తొలి జాతీయవాదుల లక్ష్యం విశాలపరిధిలో వలస వ్యతిరేక, జాతీయోద్యమాన్ని అఖిల భారతస్థాయిలో ఏర్పాటు చెయ్యడం అని భావించవచ్చు.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. ఈ కింది వాటిలో ఏది ఒప్పు (✓) ఏది తప్పు (×) వివరించండి.

   1) సామ్రాజ్యవాదాన్ని ఓడించడానికి కొత్త పద్ధతులు అవసరం అని 1857 తర్వాత స్పష్టమైంది. (    )

   2) భారతీయ మేధావులు సర్వదా బ్రిటిష్ వాళ్లకి విధేయులుగానే వున్నారు. (    )

3) బ్రిటిష్ వాళ్లు పౌరహక్కుల్ని ప్రోత్సహించారు. ( )

4) బ్రిటిష్ పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ వర్థిల్లింది. ( )

2. తొలి జాతీయ వాదుల ప్రధాన ఆశయాలెట్టివో వివరించండి.

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

## 12.4 ఉదార, తీవ్ర జాతీయ వాదులు :

ఉదారవాదులుగా పేరుగాంచిన తొలితరం జాతీయవాదుల ప్రధాన కృషి ఏమిటంటే సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థను విమర్శించడం ఆర్థిక సమస్యల మీద పట్టువిడవని ఆందోళనను కొనసాగించడం. వలస ఆర్థిక దోపిడీలోని మూడురూపాలనీ – వాణిజ్యం పరిశ్రమలు, విత్తం ద్వారా దోపిడి – వాళ్లు నిశితంగా విశ్లేషించారు. బ్రిటిష్ వలసవాదం మౌలికాంశం అయిన భారత ఆర్థికవ్యవస్థను బ్రిటీష్ ఆర్థిక వ్యవస్థకు దారాదత్తం చెయ్యడంలో వుందని స్పష్టంగా గ్రహించారు. వలసవాద ఆర్థిక వ్యవస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను భారతదేశంలో అభివృద్ధి చెయ్యడానికి ప్రయత్నించిన బ్రిటిష్‌వారి ప్రయత్నాలను వాళ్లు తీవ్రంగా వ్యతిరేకించారు. అంటే భారతదేశాన్ని ముడిసరకుల సరఫరా కేంద్రంగా, బ్రిటిష్ సరుకుల విపణిగా విదేశీ పెట్టుబడికి క్షేత్రంగా మార్చడం అన్నమాట.

### 12.4.1 ఉదార వాదులు : లక్ష్యాలు, పద్ధతులు :

తొలినాటి జాతీయవాదులు ప్రజాస్వామిక పౌరహక్కుల కోసం, స్వేచ్ఛాయుత పత్రికారంగం కోసం, ప్రజాస్వామిక జాతి దురహంకారంలేని పాలనకోసం ఆందోళన చేశారు. జాతీయవాదుల రాజకీయ కృషి ఫలితంగా ఈ దశలోనే సాధారణ భారతీయులలోను ముఖ్యంగా మేధావి వర్గంలో ప్రజాస్వామిక భావాలు అధునిక విద్య, విజ్ఞాన శాస్త్రం సాంకేతిక విజ్ఞానం కావాలని వాళ్లు ఉద్యమించారు. పరిపాలన, శాసన సభలలో భారతీయులకు మరింత ఎక్కువ వాటా కల్పించబడటానికి రాజకీయపరంగా సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అయితే ఈ. ఉద్యమానికి విశాల సామాజిక ప్రాతిపదిక ఏర్పడకపోవడం తొలి జాతీయవాదుల బలహీనతే. ఈ ఉద్యమం ప్రజా బాహుళ్యానికి చేరలేదు. ఉదరావాదుల రాజకీయ కార్యకలాపాలు పట్టణప్రాంత విద్యావంతులకు మాత్రమే పరిమితం అయ్యాయి. అయితే వాళ్ల కార్యక్రమాలూ, విధానాలూ మాత్రం మధ్యతరగతి వాళ్ల ప్రయోజనాలకే పరిమితం కాలేదు. యావన్మంది భారతీయుల సమస్యలనీ వాళ్లు తీసుకున్నారు. వలసవాద పెత్తనాన్ని ఎదిరిస్తూ భారత జాతి మొత్తం ప్రయోజనాలకి వాళ్లు ప్రాతినిధ్యం వహించారు.

చట్టం నాలుగు గోడల మధ్యనే రాజకీయ పరమైన ఆందోళన పద్ధతులలో వాళ్లకి విశ్వాసం వుండేది. ఆ రకంగా వాళ్లు బహిరంగ సభల ద్వారా, వార్తాపత్రికల ద్వారా ఉద్యమం జరపడం మీద ఆధారపడ్డారు. వాళ్లు అనేక అర్జీలను, పత్రాలను తయారుచేసి ప్రభుత్వానికి పంపించేవాళ్లు. ఆ విజ్ఞాపనలూ వగైరాలన్నీ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రాసినవే. అయినా, అసలు లక్ష్యం భారత ప్రజల్ని చైతన్యవంతం చెయ్యడం, రాజకీయాలు నేర్పడం. ఉదాహరణకు జస్టిస్ రనడే 1891లో యువకుడైన గోఖలేకి తర్ఫీదు ఇవ్వడం. రాజకీయంగా చూస్తే ఇంత చిన్న విషయానికే బ్రిటిష్ అధికారుల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. రాజకీయ వేత్తలు వాళ్లని అవిధేయులనీ, దేశద్రోహ లక్షణాలువున్న వాళ్లనీ ఖండించారు. వైస్రాయ్ లార్డ్‌కర్జన్ తన కసి కాంగ్రెస్ చావుని చూడ్డం అని 1900లో అన్నాడు. ఏమంటే, ఇంత చిన్న నిరస ధ్వనితోనే ఉదారవాదులు దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యాన్ని రగిలించారు. ఇక బలమైన ఆర్థిక వాస్తవికవాద మిమర్శ తర్వాతికాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతికేకంగా జరిగిన ప్రజా ఉద్యమలో జాతీయవాదానికి

ప్రధాన భూమిక అయింది.

### 12.4.2. తీవ్రవాదులు; లక్ష్యాలు, పద్ధతులు :

ఇరవైయవ శతాబ్దం ఆరంభంలో భారత జాతీయ ఉద్యమం నూతన, ఉన్నత దశకు చేరింది. తీవ్రవాద జాతీయ నాయకత్వం వల్ల అది వచ్చింది. నిజానికి ఇది అంతకు ముందు వున్న జాతీయ ఉద్యమం ఫలవంతం కావడం, మరికొంతమేరకు 19వ శతాబ్ది అంతంలో సామ్రాజ్యవాదం మళ్లీ పుంజుకోవడం వల్ల వచ్చింది. కొత్త సామ్రాజ్యవాద దర్పానికి ప్రతీక లార్డ్‌కర్జన్. ఆయన 1899 నుంచీ వైస్రాయి. రాజకీయ వాదోప వాదాల ద్వారా, మెత్తని ఆందోళనా పద్ధతుల ద్వారా రాజకీయ రాయితీలు సాధించడం లాంటివి రాజకీయ వేత్తలకు ఏం లాభదాయకంగా కనిపించలేదు. భారతీయులు ఎవరి మీదా ఆధారపడకుండా, స్వశక్తితోనే ప్రజా రాజకీయాలు అందుకోవాలి. ప్రజా ఉద్యమాలు సాగించి, బ్రిటిష్‌వారి నుంచి స్వాతంత్ర్యం పొందాలనే తలంపుకు వచ్చారు.

దేశంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితులు కూడా ఈ దిశనే సూచించాయి. ఆర్థిక వ్యవస్థ పతనం కావడం, స్థంభించిపోవడం లాంటివి 19వ శతాబ్దం ఆఖర్లో కనిపించాయి. ఇందుకు సాక్షీ భూతంగా వున్న కరువులు. 1897 నుంచి 1900 దాకా దేశాన్ని మరుభూమిగా మార్చేశాయి. లక్షలాది మందిని బలితీసుకున్నాయి.

ఇదే సమయంలో అనేక అంతర్జాతీయ సంఘటనలూ చోటు చేసుకున్నాయి. అవీ తీవ్రవాద జాతీయవాదానికి దోహద పడ్డాయి. **1896లో** ఇథియోపియా సైన్యం ఇటాలియన్ సైన్యాన్ని ఓడించింది. 1905లో జపాన్ రష్యాని ఓడించింది. దీనితో యూరప్ ఆధిక్యం అన్న అభూత కల్పన పటాపంచలైంది. ఇంగ్లండ్, రష్యా, ఈజిప్టు, టర్కీ, చైనాలలో జరిగిన విప్లవోద్యమాల ప్రభావం తక్కువ యేమీలేదు. ప్రజలు ఐక్యమై, త్యాగాలకు సంసిద్ధులైతే బలిష్టమైన పరాయి నిరంకుశ పాలనను కూల దొయ్యవచ్చు అన్న నమ్మకం కలిగింది.

ఇప్పుడు తెర మీదకు కొత్త రాజకీయ నాయకత్వం వచ్చింది. ఆ నాయకుల్లో ప్రముఖుడు బాల గంగాధర తిలక్. ఆయనకు లోకమాన్య అని బిరుదు. అరవిందఘోష్, బిపిన్ చంద్రపాల్, లాలా లజపతిరాయ్ లాంటి నాయకులు వచ్చారు. భారతీయులు స్వయం ప్రయత్నాలనే నమ్ముకోవాలనీ, తమ రాజకీయ కార్యకలాపాలనే నమ్ముకోవాలనీ, తమ త్యాగాలనే నమ్ముకోవాలనీ బోధించారు. వాళ్ల రాజకీయ కృషివల్లా, దృక్పథంవల్లా స్వావలంబనకీ, ఆత్మస్థైర్యానికీ ప్రోత్సాహం వచ్చింది.

## 12.5 స్వదేశీ ఉద్యమం

ఆ రకంగా జాతీయోద్యమం పైమెట్టుకు సాగడానికి పరిస్థితులు తయారుగా వున్నాయి. 1905 జూలై 20న బెంగాల్ రాష్ట్రాన్ని విభజించాలన్న ప్రభుత్వ నిర్ణయం నిప్పు రగిల్చింది. దాంతో మంట లేచింది. బెంగాలీ ప్రజలు జాతీయ వాదులు, వాళ్లని విభజించడం ఇందులోని ఎత్తుగడ. ఆ రకంగా బెంగాల్, భారత దేశాల్లోని తీవ్ర జాతీయవాదాన్ని అడ్డగించాలని అనుకున్నారు.

సార్వత్రిక హర్తాళ్‌తో రాజకీయ ఆందోళనకు అంకురార్పణ జరిగిగింది కలకత్తాలో అక్టోబరు 16న నిరసన దీక్షలు చేపట్టారు. భారీజన సమూహాలు కలకత్తా వీధుల్లో ప్రదర్శనలు జరిపాయి. యాభైవేల మందితో బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. యావత్ బెంగాల్ రాష్ట్రం పల్లె నుంచి పట్టణం దాకా, సభలతో, ప్రదర్శనలతో ఊరేగింపులతో హోరెత్తి పోయింది.

కొత్త రాజకీయ కార్యక్రమం రూపుదిద్దుకుంది. సకల విదేశీ వస్తువులనీ బహిష్కరించాలనీ, స్వదేశీ భారతీయ వస్తువులనే వాడాలనీ, అనేక ప్రాంతాలలో విదేశీ వస్త్రాల్ని బహిరంగంగా తగలబెట్టారు. విదేశీ వస్తువుల్ని అమ్మే దుకాణాల దగ్గర పికెటింగ్‌లు జరిపారు. అధికారులకు అహింసాయుత ప్రతిఘటన తెలపాలని నాయకత్వం పిలుపు యిచ్చింది. అది సహాయనిరాకరణ రూపంలో వుండాలని, అందులో భాగంగా పాఠశాలల్ని, కళాశాలల్ని, కోర్టులను

ప్రభుత్వ సేవలను బహిష్కరించాలని సూచించబడింది. 1906 డిసెంబర్ కాంగ్రెస్ సభలో కాంగ్రెస్ గమ్యం" స్వయంపాలన, స్వరాజ్" అని దాదాభాయ్ నౌరోజీ అధ్యక్షోపన్యాసంలో చాటాడు.

ఈ ఉద్యమంలోకి పల్లె, పట్టణ ప్రాంత జనాలని భారీగా నిమగ్నం చెయ్యడంలో నాయకత్వం విజయవంతమైంది. ముఖ్యంగా విద్యార్థులు, స్త్రీలు, పట్టణ కార్మికులు మహోత్సాహంతో ఉద్యమంలో పాల్గొన్నారు. స్వదేశీ, స్వరాజ్ నినాదాలని సంస్థానాల్లోనూ త్వరలోనే అందుకున్నారు. యావద్భారత్ స్థాయిలో విదేశీ వస్త్ర బహిష్కరణ జరిగింది. ఉమ్మడి రాజకీయాలతో, సానుభూతితో యావద్దేశం ఏకమైంది.

ప్రభుత్వం వెంటనే అణచివేతకు దిగింది. సభల్ని రద్దుచేశారు. పత్రికల నోరు నొక్కేశారు. రాజకీయ కార్యకర్తల్ని జైళ్లలో పెట్టారు. అనేకమంది నాయకుల్ని ప్రవాసంలోకి పంపారు. విద్యార్థుల్ని చితక బాదారు. తీవ్రవాదులనుంచి ఉదార వాదుల్ని, హిందువులనుంచి ముస్లిమ్‌లనీ విడదియ్యడానికి ప్రయత్నాలు చేశారు. ఆ సమయంలో నూతన నాయకులు తమ నూతన పురోగామి రాజకీయ అవగాహనకు తగ్గరీతిలో నూతన వ్యవస్థలని, పోరాట రూపాలని ప్రవేశపెట్టలేకపోయారు.



అనిబిసెంట్

ప్రజా బాహుళ్య రాజకీయ కార్యకలాపాలలో యువతకు ఫలవంతమైన దారి కనిపించలేదు. ఉద్రేగభరితంగా, వీరోచితంగా ప్రభుత్వ దమనకాండకు ప్రతిస్పందించి, విప్లవ ఉగ్రవాదాన్ని అనుసరించారు. హింసించే అధికారుల్ని హతం చేశారు. అదొక రాజకీయ విధానమ్ని అనుకున్నారు. అనుశీలన్ యుగాంతర్ అనేవి రెండు ముఖ్యమైన విప్లవ బృందాలు. అయితే విప్లవ ఉగ్రవాదులకు ప్రజా పునాది లేకపోయింది., చాలా కాలం కొనసాగలేక పోయారు. అయినా వాళ్లు జాతీయోద్యమానికి విలువైన కృషి చేశారు. ఒక చరిత్రకారుడు చెప్పినట్టు, "మనపౌరుషత్వాన్ని వాళ్లు తిరిగి అందించారు."

1909 నుంచి 1916 దాకా జాతీయోద్యమం లుప్తస్థితిలో వుంది. మొదటి ప్రపంచ యుద్ధకాలంలో మళ్లీ ప్రాణం పోసుకుంది. అనిబిసెంట్ భారత సంస్కృతి పట్ల మమకారం పెంచుకున్న స్త్రీ. శ్రీ లోకమాన్య బాలగంగాధర్ తిలక్ అప్పుడే జైలునుండి విడుదలై వచ్చాడు. వీరు ఇద్దరు ఇండియన్ హోమ్‌రూల్‌లీగ్ తరపున ప్రజామోదం పొందిన యావద్భారత రాజ్యాంగబద్ధ ఆందోళన ప్రారంభించారు. యుద్ధ సమయంలో విదేశాల్లో వున్న విప్లవాదులూ చురుగ్గా కదిలారు. ప్రత్యేకించి చెప్పుకోవాల్సింది. ప్రజా గదర్‌పార్టీ (తిరుగుబాటు) అమెరికాలో, కెనడాలో ఆ పార్టీ చురుగ్గా వుంది. దానికి తూర్పు ఆసియాలోనూ, ఆగ్నేయాసియాలో శాఖలు వున్నాయి. భారతదేశంలో సాయుధ తిరుగు బాట్లకు సన్నాహాలు చేసింది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3

1. ఉదారవాదులు, తీవ్రవాదులు అనుసరించిన పద్ధతులు ఏమిటో వివరించండి.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

B R A O U

2. ఉదార జాతీయవాదుల్ని బ్రిటిష్ వాళ్లు రాజద్రోహులని ఎందుకు ఖండించారు?

3. స్వదేశీ ఉద్యమం అంటే యేమిటి? అంతకుముందు వున్న జాతీయవాదులు అనుసరించిన పద్ధతుల కంటే ఇది ఎందుకు పురోగమించింది?

## 12.6 గాంధీ ఆవిర్భావం

మూడవదీ, ఆఖరిదా అయిన జాతీయోద్యమ దశ 1919తో మొదలైంది. ప్రజా ఉద్యమాల యుగం ఆరంభమైంది.

మొదటి ప్రపంచయుద్ధ సమయంలో మిత్ర పక్షాలు అయిన బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా దేశాలు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, జాతుల స్వయం నిర్ణాయధికారం కోసం యుద్ధం చేస్తున్నట్టు ప్రకటించాయి. కాని విజయం సాధించాక వలసపాలనను అంతం చెయ్యడానికి కొంచెమైన ఆసక్తి కనబరచలేదు. భారతీయులు యుద్ధప్రయత్నాలకు సహకరించారు కాని, చాలా కష్టాలు అనుభవించారు. తగిన ప్రతిఫలం ముడుతుందని ఆశించారు. కాని అదంతా ఒట్టి కల్ల అని త్వరలోనే తెలిసి వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం రాజ్యాంగ సంస్కరణ పట్ల అంటి ముట్టనట్టు వ్యవహరించింది. రాజకీయ అధికారం వదులుకునే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. ఈ దశలో నూతన నాయకుడు మోహనదాస్ కరంచంద్ గాంధీ ముందుకు వచ్చాడు. అంతకు ముందువున్న నాయకత్వం బలహీనతలు ఏమిటో ఆయన గమనించాడు. వాటిని తొలగించాలనుకున్నాడు. 'సహాయనిరాకరణ' అనే నూతన పోరాట రూపాన్ని, 'సత్యాగ్రహం' కొత్త పోరాట పద్ధతిని ప్రతిపాదించాడు. సత్యాగ్రహం ఒక కార్యక్రమం మాత్రమే కాదు. అది ఆచరణలో పెట్టగలిగేది. ఆయన దక్షిణ ఆఫ్రికాలో అప్పటికే ఆ పద్ధతుల్ని అమలు చేశాడు. అక్కడ వలస వెళ్లిన భారతీయుల హక్కుల కోసం పోరాటం చేశాడు. గాంధీ చంపారన్ (బీహారు) రైతుల సమస్యని తీసుకున్నాడు. అలేగే అహమ్మదాబాద్ (గుజరాత్) శ్రామికుల సమస్యను తీసుకున్నాడు.

### 12.6.1 అధికార ప్రతి స్పందన :

మొదటి ప్రపంచ యుద్ధకాలంలో ప్రభుత్వం తీవ్రవాద జాతీయనాయకుల మీద దమనకాండ కొనసాగించింది. జాతీయవాద సమస్యను ఎదుర్కోవడానికి ఇప్పుడు మరిన్ని అధికారాలు కావలసి వచ్చాయి. 1919 మార్చిలో రౌలత్ చట్టాన్ని ప్రవేశ పెట్టింది (దీన్ని భారతీయులు నల్ల చట్టం అన్నారు). ఏ విచారణా లేకుండా ఎవరినైనా ఈ చట్ట ప్రకారం అదుపులోకి తీసుకోవచ్చు. దీనితో భారతీయుల అభిమానం దెబ్బతింది. 1919లో గాంధీ సత్యాగ్రహ సభ ప్రారంభించాడు. దాని సభ్యులు ఈ చట్టాన్ని ఉల్లంఘించడానికి కంకణం కట్టుకున్నారు. అరెస్ట్ అవడానికి సిద్ధమయ్యారు. జాతీయోద్యమాన్ని ఒట్టి ఆందోళనగా కాక అది ప్రజా రాజకీయ కార్యాచరణ ఉద్యమంగా చేసేందుకు మొదటి చర్య తీసుకున్నాడు. అదే సమయంలో రైతుల మీదా, చేతివృత్తుల వాళ్లమీదా ఎక్కువ ఆధారపడాలని ఆయన కాంగ్రెస్‌ని అర్థించాడు. ఈ నూతన పోకడకు ప్రతీకగా ఖాదీ వాడకం, చేత్తో వడికిన బట్ట వాడటం వచ్చాయి.

BRAOU

**"BLACK SUNDAY"**

**GREAT POPULAR DEMONSTRATION AGAINST THE BLACK ACT.**

**The following is the Programme of the demonstrations which have been arranged for SUNDAY NEXT:**

***SUNDAY, 6th APRIL, 1919:***

***SEA BATH 6 a. m. - 8 a. m. CHOWPATTY***

Me[illegible] Chowpatty Sands 8 a. m.
Mahatma Gandhi and others will speak and a resolution will be put to the Meeting regarding the Tragedy of Delhi.

***PROCESSION 8-30-10 a. m :—***

Chowpatty Sea Face | Girgaum Back Road
Sandhurst Bridge | C. P. Tank Road
Sandhurst Road | Madhav Baug.

***3-30--LADIES' MEETING, CHINA BAUG.***

Mrs. Jayakar presiding.
Mrs. Sarojini Naidu : Mahatma Gandhi :— Speakers.

***6-30--MASS MEETING--FRENCH BRIDGE.***

**If you value your freedo[illegible]**

రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రం

BRAOU

దానితో మొత్తం దేశం యావత్తూ రెండు నెలల్లోనే జీవం పుంజుకుంది. సమ్మెలు, హర్తాళ్లు, ఊరేగింపులు, ప్రదర్శనలు నిత్యకృత్యం అయ్యాయి. ఆ సమయంలోనే 1919 ఏప్రిల్ 13న జలియన్ వాలాబాగ్ దుస్సంఘటన



జలియన్‌వాలాబాగ్ దురంతరం

జరిగింది. ప్రహరిగోడలతో గల తోటల్లో వుండిపోయిన నిరాయుధ, శాంతియుత జనం బ్రిటిష్ సైన్యం మరఫిరంగుల కాల్పుల్లో హతులయ్యారు. వేలాదిమంది చనిపోయారు. గాయపడ్డారు. దేశమంతా అట్టుడికి పోయింది. వలసవాద క్రూరత్వం మరోసారి బట్టబయలైంది. అదే సమయంలో బ్రిటిష్ వాళ్లు యుద్ధం నాటి వాగ్దానాన్ని భంగం చేశారు. యుద్ధం తర్వాత టర్కీని ఉదారంగా చూస్తామని చేసిన వాగ్దానం. టర్కీ సుల్తాన్ ఆధిపత్యాన్ని ప్రమాదంలో పాడేశారు. ఆయన్ని చాలమంది కాలిఫ్, అంటే ముస్లిం మతస్థుల మత అధినాయకుడు, అని పరిగణిస్తారు. ఆ రకంగా భారతీయ ముస్లింల భావాలని గాయపరచడం జరిగింది.

### 12.6.2 సహాయ నిరాకరణ, ఖిలాఫత్ :

1920 సెప్టెంబర్లో గాంధీ, జాతీయ కాంగ్రెస్ అహింసాయుత సహాయనిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించాలని నిర్ణయం జరిగింది. పంజాబ్, ఖిలాఫత్ అన్యాయాలు తొలగేదాకా, స్వరాజ్యం వచ్చేదాకా కొనసాగించాలనీ నిర్ణయం జరిగింది. గాంధీ "ఒక ఏడాదిలో స్వరాజ్యం" అన్న నినాదం ఇచ్చారు. ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్ని, కళాశాలల్ని బహిష్కరించమన్నారు. కోర్టులు, శాసన సభల్ని త్యజించాలని పిలుపు నిచ్చారు. తర్వాతా ఈ కార్యక్రమాలు ప్రభుత్వ కొలువునుంచి రాజీనామాలకి విస్తరించాయి. ప్రజా బాహుళ్య పౌర శాసనోల్లంఘన, సుంకాలు చెల్లించక పోవడం వున్నాయి.

### 12.6.3 తదనంతరం :

సహాయ నిరాకరణ ఉద్యమం ఉపసంహరించుకున్నాక సి.ఆర్.దాస్, మోతీలాల్ నెహ్రూ లాంటి నాయకులు స్వరాజ్ పార్టీ ఏర్పాటు చేశారు. బ్రిటిష్ వాళ్లతో శాసన సభల్లో పోరాడగలనుని స్వరాజ్య పార్టీవాళ్లు భావించారు. వాళ్లు ఎన్నికల్లో పాల్గొన్నారు. కొన్ని విజయాలు సాధించారు. చాల స్థానిక శాసన సభల్లో విజయవంతంగా కార్యక్రమాల్ని నిలవరించారు.

1927 నవంబరులో బ్రిటిష్ ప్రభుత్వం సైమన్ కమీషన్ని ఏర్పాటు చేసింది. రాజ్యాంగ విషయాలని ఆ కమీషన్ పరిశీలించింది. ఈ కమీషన్లో ఇంగ్లీషువాళ్లు మాత్రమే సభ్యులు. అది భారతీయులకు చాలా అవమానం కలిగించింది. భారతదేశంలో కమీషన్ అడుగుపెట్టగానే దాన్ని బహిష్కరించారు. దేశమంతటా ప్రదర్శనలు జరిగాయి. నినాదాలు మిన్నుముట్టాయి. "సైమన్ గోబాక్".

BRAOU


POONA AVENGES INSULT TO INDIA

HOT "RECEPTION" OF SIMON SEVEN

COMPLETE HARTAL IN THE CITY

Miles of Black Flags Greet Unwelcome Guests

YOUTHS' SPLENDID RALLY

Maharashtra Upholds Lokmanya's Tradition

సైమన్ కమీషన్కు వ్యతిరేకంగా నిరసన తెలపడం

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4**

1 ఈ కింది వాటిలో యేది ఒప్పు (✓) ఏది తప్పు (×) వివరించండి

1) గాంధీ అంతకుముందటి నాయకత్వ బలహీనతల్ని దృష్టిలో వుంచుకుని వాటిని సవరించి చూశాడు. (   )

2) భారత ప్రజలు రౌలత్ చట్టాన్ని అహ్వానించారు. (   )

3) ఖిలాఫత్ ఉద్యమం బ్రిటిష్ వాళ్లు టర్కికి చేసిన అన్యాయాన్ని తొలిగించేందుకు వచ్చింది. (   )

4) కాంగ్రెస్ స్థానిక కమతాల నిర్వహణకు భాషా ప్రాతిపదికను అంగీకరించలేదు. (   )

2. సహాయ నిరాకరణోద్యమ దీర్ఘకాలిక పర్యవసానాలు యేమిటో? వివరించండి. (   )

..........................................................................................

..........................................................................................

..........................................................................................

..........................................................................................

## 12.7 శాసనోల్లంఘన ఉద్యమం

1928-1929 కాలంలో ఒక నూతన రాజకీయ ఉత్సాహం వెల్లివిరిసింది. యువకుడైన జవహర్ లాల్ నెహ్రూ జాతీయ కాంగ్రెస్‌కి 1929 డిసెంబర్‌లో జరిగిన చారిత్రక లాహోర్ సభలో అధ్యక్షుడయ్యాడు. కాంగ్రెస్ ఈ సమావేశంలో తన లక్ష్యం పూర్ణస్వరాజ్ అని ప్రకటించింది. 1930 జనవరి 26 తొలి స్వాతంత్ర్య దినోత్సవంగా ప్రకటించారు. అ రోజున త్రివర్ణ పతాకాన్ని ఎగరవేయాలని భావించారు. అలాగే ప్రజలు కూడా "పరాయిపాలనకు ఇక లొంగి వుండడం తోటి మనిషకీ, దేవునికీ పాపం చెయ్యడమే"నని ప్రమాణం చేశారు. 1930 మార్చి 12న కాంగ్రెస్ శాసనోల్లంఘన కార్యక్రమాన్ని అందుకుంది. గాంధీజీ ప్రఖ్యాత దండి యాత్రతో అది మొదలైంది. పర్యవసానంగా లక్షలాది మంది భారతీయులు ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించారు. ఉప్పు తయారుచేసి చట్ట వ్యతిరేకంగా ఉప్పును అమ్మారు. లక్షలాది మంది సత్యాగ్రహం చేశారు. హర్తాళ్లలో పాల్గొన్నారు. ప్రదర్శనలు జరిపారు. విదేశీ వస్తువుల్ని, మద్యాన్ని బహిష్కరించారు. దేశంలోని చాలా ప్రాంతాల్లో రైతులు పన్నులు కట్టలేదు. శిస్తు చెల్లించలేదు. వాళ్ల భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. అధిక సంఖ్యలో మహిళలు పాల్గోవడం మరో అంశం. ఉద్యమం వాయువ్య సరిహద్దుల్లోని హర్యానా దాకా, ఈశాన్య సరిహద్దులో నాగాలాండ్, మణిపూర్‌ల దాకా పాకడం. ఏప్రిల్ 24 నుంచి మే 4 దాకా పెషావర్‌లో బ్రిటిష్ ప్రభుత్వం ఉనికిలో లేదు.



జూన్ 1930లో ప్రతాప్‌ఘర్‌లో సత్యాగ్రహీల బృందం

1931లో గాంధీ ఇర్విన్‌లు తాత్కాలిక శాంతి ఒప్పందం మీద సంతకాలు చేశారు. కాని పోరాటం మళ్లీ 1932లో మొదలైంది. ఏ ప్రజా ఉద్యమమూ అనంతంగా కొనసాగలేదు. యీ పోరాటమూ క్రమేపీ దిగజారింది. 1934 మధ్యలో దాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ లోపున బ్రిటిష్ సమావేశాలు విఫల మయ్యాయి. భారతదేశంలోని రాజకీయ పరిస్థితికి సంబంధించి ఏ నియమావళీ రూపొందలేదు.

## 12.8. విప్లవోద్యమం

తీవ్రవాద విప్లవోద్యమం ఒక రాజకీయ కార్యకలాపంగా 20 వ శతాబ్దంలో తరంగాలుగా లేచింది. మొదట స్వదేశీ ఉద్యమం జావగారిపోయిన తర్వాత, రెండవసారి సహాయ నిరాకరణని విరమించుకున్నాక చాలా చైతన్యవంతులైన జాతీయ వాద యువకులు దీన్ని అనుసరించారు. ప్రధాన రాజకీయ పక్షాలతో వాళ్లకి నిరాశా నిస్పృహలు కలిగాయి. ఉత్సహంతో ఉరకలు వేస్తూ, స్వాతంత్ర్య లక్ష్యం కోసం అంకితమై ఈ యువకులు క్రమేపీ హింసాత్మక కార్యాచరణకు దిగారు. ప్రభుత్వ కార్యాలయాలమీద, ఆస్తుల మీద అధికారులమీద హింసాత్మక చర్యలకు దిగారు.



భగత్‌సింగ్

తీవ్రవాద విప్లవం **ఆవిర్భవించడానికి** ఒక కారణం రాజకీయ శూన్యం ఏర్పడ్డం. పెద్ద ఉద్యమాన్ని నడపడం, అది అవిరై పోవడం లేకనోతే ఉపసంహరణ జరగడం. అలా జరిగిన ప్రతిసారీ రాజకీయ వైరాగ్యం గూడు కట్టుకోవడం. విప్లవోద్యమానికి వ్యవస్థీకృత రూపం 1924లో హిందుస్థాన్ రిపబ్లికన్ అసోసియేషన్ ఏర్పాటు అవడం ద్వారా వచ్చింది. ప్రభుత్వం తక్షణ దమన కాండలో దాన్ని అడ్డింది. పర్యవసానం యేమిటంటే అనేక మంది రిపబ్లికన్ ఆర్మీ (హెచ్‌ఆర్‌ఏ) కార్యకర్తల్ని అరెస్టు చెయ్యడం, 1925లో కాకొరి కుట్రకేసులో విచారణ జరపడం, 1928లో, సోషలిస్టు భావాల వ్యాప్తి వల్ల, దీనివేరు హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషప్ (హెచ్.ఎస్.ఆర్ ఎ)గా మార్చారు. మీ అందరికీ పేరు పరిచితం అయిన చంద్రశేఖర అజాద్ యీ సంస్థ నాయకుడు.. భగత్‌సింగ్, రాజ్‌గురు, రాంప్రసాద్ బిస్మిల్, సుఖదేవ్ బటుకేశ్వర్‌దత్ 1920ల నాటి ప్రముఖ విప్లవకారులు.

తీవ్రవాద విప్లవోద్యమానికి ఒక పెద్దలోపం వుంది. అదేమిటంటే దీర్ఘకాలిక దర్శన లుప్తంకావడం. శంకించడానికి వీలులేని దేశభక్తి వాళ్లకి వుంది, అందులో యే సందేహమూలేదు. ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎదిరించే సత్తావుంది. అయినా వాళ్ల ఉద్యమం అల్పాయుష్షుతోనే వుండి పోయింది. ప్రభుత్వం దాన్ని అణిచివేసింది.

ఓడిపోయినా, అణగ దొక్కినా ఈ విప్లవకారులు జాతీయవాదనికి చేసిన సేవ తక్కువది మాత్రం కాదు. యువకులకు వాళ్లు ఉత్తేజం కలిగించారు. వాళ్ల త్యాగాల గాథలు జాతీయవాద జ్వాలల్ని మండిస్తూనే వున్నాయి. అవి అణగారి పోలేదు.

### 12.8.1 స్వరాజ్య సామాజిక, ఆర్థిక విషయం :

ఆదినుంచి కూడా జాతీయ వాదానికి ప్రజాపక్ష, పేదల పక్ష దిశానిర్దేశమే వుంది. వలసవాదంపై ఉదారవాదులు చేసిన ఆర్థిక విమర్శ, ఉద్యమం మొత్తం ఆర్థిక సమస్యల ఆందోళననే. ఇది అంతా భారత ప్రజల పేదరికం సమస్యమీదనే సాగింది. ఈ సమస్య పరిష్కారాన్ని ఉద్దేశించే వాళ్ల పారిశ్రామికాభివృద్ధి, సుంకం కార్యక్రమం రూపొందాయి. ఈ నాటి ప్రమాణాల రీత్యా చూస్తే వాళ్ల ఆర్థిక సంస్కరణల కార్యక్రమం చాలా మౌలికమైందనే చెప్పాలి. ఉద్యమ అగ్ర నాయకునిగా గాంధీ రావడంతో ప్రజలకి అంకితం కావడం మరింత బలపడింది. 1917లో రష్యాలలో జరిగిన విప్లవం వల్ల మరీ ప్రభావితం అయింది, 1919 నుంచీ ఆ ఉద్యమం మరింత తీవ్రతరం అయింది. బలమైన వామ పక్షం దీని దిశను మరింతగా నిర్వచించింది. కాంగ్రెస్‌లోనే బలమైన వామపక్షం ఏర్పడింది. వామపక్షం తన రాజకీయాలని సామ్రాజ్యవాద

BRAOU

వ్యతిరేక పోరాటానికే పరిమితం చెయ్యలేదు. ఇదే సమయంలో అంతర్గత వర్గపీడన సమస్యనీ లేవ నెత్తింది.

## 12.9. కమ్యూనిస్టు, సోషలిస్టు బృందాల ఆవిర్భావం :

1920లలో భారతీయ యువత తీవ్రవాద సిద్ధాంతాలతో ప్రభావితమైంది. సోషలిస్టు, కమ్యూనిస్టు బృందాలు ఏర్పడ్డాయి. 1928 నుంచీ విద్యార్థి, యువజన సంఘాలు దేశమంతటా ఏర్పడటం మొదలైంది. 1928లో 1929లో వందలాది సమావేశాలు జరిగాయి. అదీగాక, భారతీయ యువత సోషలిస్టు భావాలతో ప్రభావితం అయింది. "చంద్రశేఖర్ అజాద్, భగత్‌సింగ్‌ల నాయకత్వం కింద విప్లవ తీవ్రవాదులు సోషలిజం వైపు మొగ్గారు. వాళ్ల సంస్థ పేరును హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ అసోసియేషన్‌గా మార్చుకున్నారు. భగత్‌సింగ్ ఇలా రాశాడు :

"రైతులు విదేశీ పాలన నుంచే గాక భూస్వాముల, పెట్టుబడిదారుల నియంతృత్వం నుంచీ విముక్తులు కావాలి."

1930లో సోషలిస్టు భావాలు మరింత ప్రాచుర్యం పొందాయి. అప్పటికి ప్రపంచం ఆర్థిక సంక్షోభంతో అతలాకుతలమై పోయింది. 1935 తర్వాత పి.సి. జోషి నాయకత్వం కింద కమ్యూనిస్టు పార్టీ పునర్వ్యవస్థీకృతం అయింది. ఆచార్య నరేంద్రదేవ్, జయప్రకాష్ నారాయణ్‌ల నాయకత్వం కింద కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఏర్పడింది. 1920ల మధ్య భాగంలోనే కాంగ్రెస్‌లో వామపక్ష నాయకునిగా సుభాష్ చంద్రబోస్ ఉదయించాడు.

### 12.9.1 నెహ్రూ పాత్ర:



జవహర్‌లాల్ నెహ్రూ

1929 తర్వాత భారతదేశంలో సోషలిజానికీ, సోషలిస్టు భావాలకీ నెహ్రూ ప్రతీక అయ్యాడు. స్వాతంత్ర్యం అనేది కేవలం ఒక్క రాజకీయ సరంగానే వుండాలని కాదు, దానికి సామాజిక, ఆర్థిక కోణం కూడా ఉండాలి. ఒక సాంఘిక, ఆర్థిక సత్తా వుండేది అనే అంశాన్ని ఆయన పేరుతో జోడించి చెప్పడం వచ్చింది.

నెహ్రూ ఎన్నోసార్లు దేశం అంతా పర్యటించాడు. వేలాది మైళ్లు చుట్టి వచ్చాడు. లక్షలాది మందిని ఉద్దేశించి ప్రసంగించాడు. అధ్యక్షోపన్యాసంలోనూ, ప్రజాసభల్లోనూ కూడా నెహ్రూ సోషలిస్టు భావాలని ప్రచారం చేశాడు. ప్రజా బాహుళ్యం ఆర్థిక విమోచన పొందితేనే, ఆ రకంగా సోషలిస్టు సమాజం స్థాపితమవుతునే, రాజకీయ స్వాతంత్ర్యానికీ అర్థం వుంటుందని ఆయన చాటేవాడు.



1936లో లక్నో కాంగ్రెస్ సమావేశం సందర్భంగా ఒక ఊరేగింపు దృశ్యం

BRAOU

1933-36 మధ్యకాలంలో నెహ్రూ సోషలిస్టు నిబద్ధత మరింత వ్యక్తమైంది. భారతదేశం ఏ దిశలో పోతోంది అన్న ప్రశ్నకు జవాబు చెపుతూ 1933 అక్టోబరులో ఆయన ఇలా రాశాడు: "నిస్సందేహంగా మానవాళి లక్ష్యం అయిన సామాజిక ఆర్థిక సమానత్వం వేపు, సకల దోపిడీని అంతం చేసే దిశగా. ఒక జాతి మరొక జాతిని, ఒక వర్గం మరో వర్గాన్ని దోపిడీ చేసే విధానం రద్దయ్యే దిశలో, అలాగే 1933 డిసెంబర్‌లో "సిసలైన పౌర ఆదర్శం, సోషలిస్టు ఆదర్శం, కమ్యూనిస్టు ఆదర్శం" అని పేర్కొన్నాడు.

### 12.9.2 కాంగ్రెస్ మీద ప్రభావం :

దేశంలో తీవ్రవాద శక్తుల పెరుగుదల కాంగ్రెస్ కార్యక్రమాల్లో, విధనాల్లో ప్రతిబింబించింది. కరాచీలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రాథమిక హక్కులు, ఆర్థిక విధానం అన్న అంశం మీద ఒక వైవిధ్యమైన తీర్మానాన్ని ఆమోదించారు. అది నెహ్రూ అభ్యర్థన మేరకు జరిగింది. "ప్రజల్ని దోచుకోవడాన్ని అంతం చెయ్యడానికి రాజకీయ స్వాతంత్ర్యంలో ఆకలితో అలమటించే లక్షలాది ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యం కూడా వుండాలి" అని ఆ తీర్మానం ప్రకటించింది. తర్వాత 1945లో కాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ భూస్వామ్య వ్యవస్థ రద్దు కోరుతూ తీర్మానం చేసింది.

1938లో సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యాడు. అప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన జాతీయ ప్లానింగ్ కమిటీ ఏర్పాటైంది. కాంగ్రెస్ ఆర్థికాభివృద్ధికి నిబద్ధం అయింది. భారీ పరిశ్రమల్లో ప్రభుత్వరంగం వుండాలనీ, అలా అయితే కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతం కాదని, నెహ్రూ, వామపక్షీయులు మాత్రమేగాక గాంధీ కూడా భావించారు. నిజానికి 1930ల నాటి ప్రధాన పరిణామం గాంధీజీ తీవ్రవాద ఆర్థిక విధానాలని క్రమేపీ ఆమోదించడం. "స్వలాభ పేక్షగల పౌరుల ప్రయోజనాలలో పాదార్థిక మార్పు జరగనిదే ప్రజాబాహుళ్య పరిస్థితులు మెరుగు పడవు" అనే నెహ్రు అభిప్రాయాలతో 1933లో గాంధీజీ ఏకీభవించాడు. దున్నేవానికే భూమి అన్న నాదాన్ని ఆయన అంగీకరించాడు. "భూమి, ఎవరైతే దున్ని పండిస్తూ వుంటారో వాళ్లకేగాని ఇతరులది కాదు" అని ఆయన 1942లో ప్రకటించాడు.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 5**

1. ఈ కింది వాటిలో యేది ఒప్పు (✓) యేది తప్పు (×) తెలుపండి

   1) మహిళలు శాసనోల్లంఘనంలో ప్రముఖ పాత్ర నిర్వహించారు. ( )

   2) సోషలిస్టు భావాల ప్రభావం వల్ల "హెచ్ ఆర్.ఎ"ని "హెచ్.ఎస్.ఆర్.ఎ'గా మార్చారు. ( )

   3) భారతప్రజల పేదరికానికి నెహ్రూ సోషలిజాన్ని ఔషధంగా ప్రతిపాదించాడు. ( )

2. భారత జాతీయ కాంగ్రెస్ మీద సోసలిస్టు భావాల ప్రభావాన్ని పది పంక్తుల్లో వివరించండి.

......................................................................................................

......................................................................................................

......................................................................................................

......................................................................................................

## 12.10 రైతుల, కార్మిక వర్గ, రాష్ట్ర ప్రజల ఉద్యమాలు

### 12.10.1 రైతు ఉద్యమాలు :

బ్రిటిష్ వాళ్ల పీడనకు, భూస్వాముల పీడనకు, వడ్డీ వ్యాపారుల పీడనకు వ్యతిరేకంగా భారత రైతాంగం జరిపిన పోరాటాలకు ఎంతో చరిత్రవుంది. జాతీయోద్యం ఈ ఉద్యమానికి వూపు ఇచ్చింది. వాటిని స్వాతంత్ర్య పోరాట ప్రధాన వాహినిలోకి తీసుకుని వచ్చింది.

B R A O U

రైతులు తమ చొరవతో తామే తోడ్పాటు కోసం కాంగ్రెస్ వేపు తిరిగారు. కొన్ని రైతు ఉద్యమాల గురించి చూద్దాం.

- **చంపారన్ :**

యూరపియన్ తోట యజమానులు నీలిమందు సాగుచెయ్యమని రైతుల్ని నిర్బంధించేవాళ్లు. రైతులు తోట యజమానుల చేతిలో నరకయాతనలూ పడ్డారు. చితికిపోయిన రైతు రాజ్‌కుమార్ సుకుల్ రైతుల సమస్యను అందుకున్నాడు. 1916లో ఆయన లక్నో, కాంగ్రెస్ సమావేశానికి హాజరయ్యాడు. చంపారన్ రైతుల దుస్థితి గురించి సభలో మాట్లాడాడు. ఆయనే గాంధీని (1917) పరిస్థితిని స్వయంగా చూసేందుకు చంపారన్ తీసుకు వెళ్ళాడు. ఉద్యమం జరిగింది. కడకు ప్రభుత్వం కొన్ని కోరికలని ఆమోదించవలసి వచ్చింది.

- **అవధ్ :**



బాబా రామచంద్ర

అవధ్‌లో రైతుల కౌల్దారీకి రక్షణ కరవైంది. కమతాలని నిలబెట్టుకునేందుకు వాళ్లు నజారానాలు చెల్లించాల్సి వచ్చేది. నిర్బంధ శ్రమ, రసాద్ (నిర్బంధ సరఫరా) లాంటి అనేక రకాల ఇతర చట్ట వ్యతిరేక పన్నులు వాళ్ల మీద పడేవి. భూస్వాములు అలా చేయించే వాళ్లు. 1918లో చాలా రైతు సంఘాలు ఏర్పాటయ్యాయి. ఫిజీలో అంతకుముందు ఒప్పందం కూలిగా వున్న బాబా రామచంద్ర రైతుల్ని పోగుచేసి బలమైన ఉద్యమాన్ని నడిపాడు.

1921 జనవరిలో అవధ్‌లో భారీ రైతు తిరుగుబాటు జరిగింది, చాలా గ్రామాల్లో రైతులు స్వరాజ్ స్థాపించుకున్నారు. ప్రభుత్వం మహాక్రూరంగా ఉద్యమాన్ని అణచివేసింది. ఈ దశలోనే రైతుల దయనీయ పరిస్థితి గురించి నెహ్రూకు తెలియవచ్చింది. ఆయన ఆ సమస్యను అందుకున్నాడు. అదీ ఈ ఉద్యమంలోని ముఖ్యాంశం.

- **మలబార్ :**

ఇదే సమయంలో రైతుల అసంతృప్తి మలబార్‌లో (యీ నాటి కేరళ) కట్టలు తెంచుకుంది. ఇక్కడా మప్పిల కౌలుదార్లు (Mappila Tenants) అనేక యాతనలు అనుభవించారు. వారి కౌలుకు రక్షణ లేదని, శిస్తులు చాలా ఎక్కువని, అన్యాయంగా బాకీలు వసూలు చేశారని వీరు ఫిర్యాదు చేశారు. సహాయ నిరాకరణ ఖిలాఫత్ ఉద్యమాల్లో పాల్గొనడం ఫలితంగా రైతుల తిరుగుబాటు భారీస్థాయిలో సాగింది. అది త్వరలోనే సాయుధ తిరుగుబాటుగా మారింది, రైతులు ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించారు. కోర్టుల్ని, పోలీస్ స్టేషన్‌లని ముట్టడించారు. రికార్డులు దగ్ధం చేశారు. ట్రెజరీలను దోచుకున్నారు. ప్రజా కంటక భూస్వాముల మీద దాడి చేశారు. దురదృష్ట వశాత్తూ ప్రభుత్వ దమనకాండవల్ల ఉద్యమం అణిగి పోయింది. ఉద్యమానికి మతం రంగుపులిమి నొక్కేశారు.

- **ఆంధ్ర :**

బ్రిటిష్ వాళ్లు ప్రవేశపెట్టిన అటవీ చట్టాల వల్ల దేశంలో ప్రతిఘటన వచ్చింది. ఇది గిరిజన తెగల వాళ్లల్లో చెప్పుకోదగ్గ నిరసన. అల్లూరి సీతారామరాజు సహాయ నిరాకరణ ఉద్యమంతో ప్రేరితుడై, తూర్పుగోదావరి జిల్లా రంప ప్రాంతంలో గిరిజన తెగల వాళ్లని కూడ గట్టాడు. గ్రామ పంచాయితీలు ఆరంభమయ్యాయి. మద్య నిషేధ కార్యక్రమం బలంగా సాగింది. సీతరామ రాజుకు గాంధీ పట్ల అమితమైన విధేయత కాని బ్రిటిష్ వాళ్లని తుదముట్టించడానికి హింస అవసరం అని భావించాడు. ఉద్యమం త్వరలోనే హింసాపూరితం అయింది. పోలీసు స్టేషన్లమీద దాడులు జరిగాయి. సాయుధ దళాలకీ, రామరాజు అనుచరులకీ మధ్య గెరిల్లా తరహా యుద్ధం జరిగింది. చివరికి రామరాజును పట్టుకుని బ్రిటిష్ వాళ్లు కాల్చేశారు. ఇవాల్టికి కూడా సీతారామరాజు ఆ ప్రాంతంలో ప్రజల మనస్సుల్లో పురాణ వీరుడిగానే వున్నాడు.

BRAOU

- బార్డోలి :

1928లో సర్దార్ వల్లభాయి పటేల్ నాయకత్వాన గుజరాత్‌లోని బార్డోలి తాలూకాలో రైతులు పన్నుల నిరాకరణ ఉద్యమం నడిపారు. ప్రభుత్వం పన్నుల్ని 30 శాతం పెంచింది, వాటిని తగ్గించాలి. అదీ సమస్య. పెంచిన పన్నును రైతులు చెల్లించలేదు. నిర్బంధం చేసే ప్రయత్నాలన్నిట్నీ రైతులు ఎదిరించారు. ప్రభుత్వాధికారుల్ని పూర్తిగా బహిష్కరించారు. వాళ్ల ఇళ్లకు తాళాలు పెట్టారు. సమీపంలో వున్న బార్డోలి భూభాగంలోకి పారిపోయారు. పశువుల్ని తోలుకు పోయేరు. విచారణ జరిపించాలన్న వాళ్ల కోరికను చివరికి ఒప్పుకున్నారు. పెంచిన పన్ను శాతాన్ని 6కు తగ్గించారు.

ఉదయ్‌పూర్, మేవార్‌లలో కూడా మోతీలాల్ త్వేజావత్ నాయకత్వం కింద తెగలవాళ్ల, రైతుల తిరుగుబాట్లు జరిగాయి. స్వామీవిద్యానంద్ నాయత్వాన దర్భాంగలో తిరుగుబాటు జరిగింది. బీహార్‌లో స్వామీ సహజానంద సరస్వతి బీహార్ కిసాన్ సభ నిర్వహించాడు.

1930లలో రైతులు తమ వర్గ రక్షణ కోసం నూతన, జాతీయ స్థాయి చైతన్యంతో ముందుకు వచ్చారు. ఈ చైతన్యానికి ప్రతీకగానే 1936లో అఖిల భారత కిసాన్ సభ ఏర్పాటు అయింది. శిస్తులకు, భూమి పన్నులకు, బెగార్, వెట్టిలాంటి జమీందారీ సుంకాలకు వ్యతిరేకంగా రైతులు ధ్వజమెత్తారు. ఋణాలు తగ్గాలి. భూస్వాముల పీడన అంతం కావాలి. వడ్డీవ్యాపారుల పీడన అంతం కావాలి. అన్యాయంగా గుంజుకున్న భూముల్ని తిరిగి అప్పగించాలి. ఇవి కొన్ని ముఖ్యమైన సమస్యలు.

1945లో, స్వాతంత్ర్యం సమీపించే నాటికి రైతు ఉద్యమాలు కొత్త వూపిరి పోసుకున్నాయి. జమీందారీ వ్యవస్థ అంతం కావాలన్నది మరింత ఉధృతమైంది. యుద్ధానంతర పోరాటాల్లో మహాసమరశీలమైనది. బెంగాల్ కౌల్దారీ రైతులు నడిపిన తె.భాగ పోరాటం. వాళ్లు జోతేదార్లకి (మధ్యదళారీ భూస్వాములు) 1/2 గాక 1/3వ వంతుగా చెల్లిస్తామన్నారు. అదేరకంగా, తెలంగాణాలో చాలా బలమైన రైతు ఉద్యమం జరిగింది, ఈ రెండు ఉద్యమాలకీ కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు.

### 12.10.2 కార్మిక వర్గ పోరాటాలు:

1920లో కార్మిక వర్గపోరాటం, ట్రేడ్ యూనియనిజం వేగంగా పెరిగాయి. ఆధునిక పరిశ్రమలు, గనిపనులు, రైల్వేలు వృద్ధిచెందడం వల్ల కార్మికుల సంఖ్య పెరిగింది. స్వదేశీ ఉద్యమం వల్ల మొదటి పెద్ద పోరాటాలు జరిగాయి. ముఖ్యంగా బెంగాల్ రైల్వే పని వాళ్లు యీ పోరాటాలు జరిపారు.

మొదటి ప్రపంచ యుద్ధకాలంలోనూ, దాని తరువాత ధరలు పెరగడం వల్ల, సమకాలీన జాతీయ ఉద్యమాలవల్ల 1918 నుంచి 1920 దాకా దాదాపు ప్రతి పరిశ్రమలోనూ సమ్మెలు జరిగాయి. ముందు భాగాన నడిచింది రైల్వే వర్కర్లు. వాళ్ల పట్ల జాతివివక్ష కూడా వుండేది. యూరపియన్ సిబ్బందికి హెచ్చు జీతాలు ఇచ్చేవారు. ఆర్థికంగా, వర్గపరంగా వున్న పీడనకు ఇది తోడు అన్నమాట. కార్మిక వర్గ పోరాటాలని సంఘటితం చేసేందుకు ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఎ.ఐ.టి.యు.సి)ని 1920 అక్టోబరులో స్థాపించారు.

1928-29లో కార్మికుల పోరాటాలు ఊపు అందుకున్నాయి. బెంగాల్ జనుము **పరిశ్రమ** కార్మికులు సాధారణ సమ్మె జరిపారు. ఖరగ్‌పూర్ రైల్వే వర్కర్లు రెండు నెలలు దీర్ఘకాల సమ్మె జరిపారు. సౌత్ ఇండియన్ రైల్వే, ఈస్టిండియన్ రైల్వే వర్కర్లు సమ్మె జరిపారు. టాటా ఇనుము, ఉక్కు కర్మాగార కార్మికులు జంషెడ్‌పూర్‌లో సమ్మె జరిపారు. ఈ సమ్మెల్లో అతి ముఖ్యం అయింది. బొంబాయి జౌళి మిల్లుల కార్మికులు జరిపినది. దాదాపు 1,50,000 మంది వర్కర్లు అయిదు నెలలు సమ్మె జరిపారు. ఆ సమ్మెని ప్రఖ్యాత గిర్నిపనివారల సంఘం (Girni Kamgar Union) నడిపించింది. ఈ సమ్మెల వెల్లువల్లో ఆఖరిది బొంబాయి జి.ఐ.పి. రైల్వేలో జరిగింది.

ఈ సమ్మెల పోటుకు ప్రభుత్వం కదలిపోయింది. 1929లో 31 మంది శ్రామిక వర్గనాయకుల్ని అరెస్టు చేసింది. విచారణ జరిపింది. రాజుకి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాళ్లు కుట్ర పన్నారని ఆరోపించింది. దీనినే మీరట్ కుట్రకేసుగా

అభివర్ణిస్తారు. అదే సమయంలో ప్రభుత్వం భారతదేశంలో కార్మికుల పరిస్థితుల్ని అధ్యయనం చేసి, వాటిని మెరుగుపరచడానికి సూచన లివ్వవలసిందిగా రాయల్ కమీషన్‌ని ఏర్పాటు చేసింది. అదే విట్లీ కమీషన్ (Whitley Commission).

1935, 1936లలో కలకత్తాలో అహమ్మదాబాద్‌లో, కాన్పూర్‌లో పెద్ద సమ్మెలు జరిగేయి. కలకత్తా మద్రాస్, బొంబాయి, కాన్పూర్‌లలో 1937-38 మధ్యలో పెద్ద సమ్మెలు జరిగేయి.

## 12.10.3 సంస్థానాలలో ఉద్యమాలు

బ్రిటిష్ వాళ్లు వందలాది సంస్థానాలని మనడానికి అనుమతినిచ్చారు. అక్కడ వలస అధికారాన్ని పరోక్షంగా సాగించారు. సంస్థానాధీశులు బ్రిటిష్ వాళ్లకి తొత్తులుగా మారారు. తమ సంస్థానాల్లో మాత్రం ఇనుపముల్లు కర్రలతో పాలించారు. దారుణమైన ఆర్థిక, రాజకీయ సామాజిక పరిస్థితులు వుండేవి.

బ్రిటిష్ ఏలుబడిలోవున్న భారతదేశంలో జాతీయోద్యమం బలపడుతుండగానే మరోప్రక్క దానివల్ల సంస్థానాలలోని ప్రజలు ప్రభావితమయ్యారు. అఖిల భారత సంస్థాన ప్రజల కాన్ఫరెన్స్ 1927 నాటికే వచ్చింది. సంస్థానాల్లోని కార్యకలాపాలని సంఘటితపరచే ఉద్దేశంతో అది ఏర్పడింది. కాశ్మీర్, జైపూర్, రాజ్‌కోట్, హైదరాబాద్, తిరువానూర్ సంస్థానాలతో సహా అనేక సంస్థానాల్లో బహిరంగ ప్రజాపోరాటాలు జరిగాయి.

మొదట్లో జాతీయ కాంగ్రెస్ ఈ ఉద్యమాలకు దూరంగా వుంది. కాని 1937 తర్వాత వాటిని సమర్థించింది. వాటిని అణిచివేసే ప్రయత్నాలని ప్రతిఘటించింది. ప్రజాస్వామిక ప్రాతినిధ్య ప్రభుత్వాలని ప్రవేశపెట్టేటట్టు పౌరహక్కుల్ని ప్రజలకు యిమ్మని ఆయా ప్రభువుల్ని కోరింది. 1938లో కాంగ్రెస్ తన లక్ష్యం స్వాతంత్ర్య అనీ, అందులో సంస్థానాల స్వాతంత్ర్యమూ వుందనీ చాటింది.

## 12.10.4 ఇతర ఉద్యమాలు

రెండు యితర బలమైన ఉద్యమాలు వున్నాయి. వాటిని గుర్తుంచుకోవాలి. ఒకటి భాషాప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం. ఇది మొదట్లో జాతీయ చట్రం బయటే వుంది. భిన్న ప్రాంతాల సంస్కృతుల్ని, భాషల్ని పెంపొందించాలన్నదే దీని ఉద్దేశం. దీన్ని జాతీయోద్యమంతో జోడించారు. 1921లో కాంగ్రెస్ భాషా పరంగా స్థానిక కమిటీలని ఏర్పాటు చేసింది. ఇదేరకంగా, దిగువవర్గాల వాళ్లు దేశంలో అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా, వాళ్ల సాంఘిక ఆర్థిక పెత్తనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించారు. సత్యశోధక సమాజ్ ఉద్యమం, బ్రాహ్మణేతర ఉద్యమం మహారాష్ట్రలో వచ్చాయి. దక్షిణ భారతదేశంలో ఆత్మగౌరవ ఉద్యమం, బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమం వచ్చాయి. హరిజనుల ఉద్యమాలు వచ్చాయి. వీటికి నాయకుడు బి.ఆర్. అంబేద్కర్, అయితే వీటిలో చాలా వరకూ నీరసించిపోయాయి. ఏమనగా జాతీయ ఉద్యమమే వీటిలో చాలా వాటిని యిముడ్చుకుంది

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 6

1. "ఎ"లో రైతు ఉద్యమాలపేర్లు "బి"లో నాయకులపేర్లు వున్నాయి. జతచెయ్యండి.

| ఎ | | బి |
|---|---|---|
| (1) అవధ్ | ( ) | అ. రాజకుమార్ సకూర్ |
| (2) చంపారన్ | ( ) | ఆ. సీతారామరాజు |
| (3) ఆంధ్ర | ( ) | ఇ. మోతీలాల్ తేజావత్ |
| (4) దర్భాంగ | ( ) | ఈ. బాబా రామచంద్ర |
| (5) ఉదయ్ పూర్, మేవార్ | ( ) | ఉ. విద్యానంద్ |



BRAOU

2. 1920, 1930లలో జరిగిన కార్మిక ఉద్యమాల గురించి రాయండి.

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

3. సంస్థానాలలోని ప్రజా ఉద్యమాలపట్ల కాంగ్రెస్ వైఖరిని వివరించండి.

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 12.11 స్వాతంత్ర్యం దిశగా

ఈ విభాగంలో 1937 నుంచి భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించిన క్రమాన్ని క్లుప్తంగా తెలుసుకుందాం. అప్పటికి దేశంలోని అన్ని వర్గాల ప్రజలు పోరాటంలో నిమగ్నమయ్యారు.

1935 కొత్త గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చట్టం ఆమోదం పొందింది. 1937లో ఎన్నికలు జరగాలి. మద్రాస్, బొంబాయి, సెంట్రల్ ప్రావిన్సెస్, ఒరిస్సా, బీహార్ యునైటెడ్ ప్రావిన్సెస్‌లలో కాంగ్రెస్ అఖండమెజారిటీతో గెలిచింది. స్థానిక స్వపరిపాలన నూతన వ్యవస్థ కింద కాంగ్రెస్ ప్రభుత్వాలని యేర్పాటు చేసింది. తర్వాత అస్సాంలో, వాయవ్య సరిహద్దు సంకీర్ణ ప్రభుత్వాలని ఏర్పాటు చేసింది. వున్న అధికారం పరిమితమే. అయినా ఆయా రాష్ట్రాల్లో ప్రజలకి వూరట యిచ్చే పాలన సాగించింది. అనేక మౌలిక సంస్కరణల్ని ప్రవేశపెట్టింది.

వివిధ ప్రావిన్సులలో ఏర్పాటైన కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం యేమిటంటే బ్రిటిష్ పాలన రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు భావించేటట్లు చేసింది. యిక యివాళా, రేపా అన్నదే మిగిలివుంది.

1939లో రెండ ప్రపంచ యుద్ధం వచ్చింది. కాంగ్రెస్‌కి గొప్ప సంకటం వచ్చింది. బ్రిటిష్ వాళ్లు తమ స్వాతంత్ర్య నిబద్ధతను చాటుకునేందుకు సాక్ష్యంగా, ప్రజాస్వామిక నిబద్ధతకు రాజకీయాధికారాన్ని భారతీయులకు అందించి, యుద్ధం తర్వాత స్వాతంత్ర్యం యివ్వాలని కోరింది. దానివల్ల భారతీయులు పూర్తిగా అంగబలాన్ని అర్థబలాన్ని అందించి యుద్ధానికి సాయపడతారని చెప్పింది. కాని బ్రిటిష్‌వాళ్లు దీనిని ఒప్పుకోలేదు.

అందుకు నిరసనగా మంత్రుల్ని రాజీనామా చెయ్యమని కాంగ్రెస్ ఆదేశించింది. అయినా భారీ స్థాయిలో బ్రిటిష్ వ్యతిరేకపోరాటానికి పిలుపు యిచ్చి యుద్ధ ప్రయత్నాలకు భంగం కలిగించదలచుకోలేదు. అదే సమయంలో కాంగ్రెస్ నాయకులకూ, ప్రజలకీ సహనం నశించిపోతోంది. అప్పుడు గాంధీ, కొంతమంది ఎంపికచేసిన కార్యకర్తలతో పరిమిత సత్యాగ్రహం వ్యక్తిగత ప్రాతిపదికన నడపాలనుకున్నాడు. 1941మే ఆఖరు నాటికి 25,000 మంది సత్యాగ్రహులు అరెస్టయ్యారు. శిక్షలు పడ్డాయి.

1941లో రెండు ముఖ్యమైన మార్పులు జరిగాయి. పశ్చిమ యూరప్‌ని ఆక్రమించుకున్న నాజీ జర్మనీ 1941 జూన్ 22న సోవియట్ యూనియన్ మీద దాడిచేసింది. 1941 డిసెంబర్ 7న జపాన్ అకస్మాత్తుగా పసిఫిక్‌లో పెరల్‌హార్బర్‌లోని అమెరికన్ నౌకా దళంమీద దాడిచేసింది. ఫిలిప్పిన్స్ ఇండో-చైనా (వియత్నామ్) ఇండోనేషియా, మలయాల గుండా ముందుకు సాగుతూ జపాన్ 1942 మార్చిలో బర్మామీద దాడిచేసింది. ఆరకంగా యుద్ధం భారత సరిహద్దులకు చేరింది.

BRAOU

భారతనాయకులు డిసెంబర్లో విడుదల అయ్యారు. భారత రక్షణ గురించి ఆందోళన పడ్డారు. సోవియట్ యూనియన్, చైనాల గురించీ ఆందోళన పడ్డారు. అధికారం గనక అందిస్తే సహకరించడానికి సిద్ధపడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వం కూడా తన అమెరికా, చైనా మంత్రులనుంచి ఒత్తిడికి గురైంది. 1941 మార్చిలో క్రిప్స్ మిషన్ని (Cripps Mission) పంపిచింది. భారతనాయకులతో చర్చలు జరపాలి. చర్చల విఫలం అయ్యాయి. తక్షణ అధికార బదిలీకి బ్రిటిష్ వాళ్లు ఒప్పుకోలేదు. యిక చివరి దెబ్బ కొట్టాలని భారతీయులు కసిగా వున్నారు.

## 12.12 క్విట్ ఇండియా

ఆలిండియా కాంగ్రెస్ కమిటీ 1942 ఆగస్టు 8న బొంబాయిలో సమావేశం అయింది. "క్విట్ ఇండియా" తీర్మానం ఆమోదించింది స్వాతంత్ర్యం కోసం కడపటి ప్రజాపోరాటం జరపాలని ప్రతిపాదించింది. ఆగస్టు 8 రాత్రి ప్రతినిధులని ఉద్దేశించి గాంధీ మాట్లాడాడు. "కరో యా మరో" అన్న నినాదం యిచ్చాడు. మనం భారతదేశాన్ని విముక్తం చేస్తాం లేదా ఆప్రయత్నంలో అసువులు అర్పిస్తాం. **బానిసత్వం** కొనసాగడం చూస్తూ బతకలేం. ఉద్యమం ఆరంభం అవకముందే బ్రిటిష్ ప్రభుత్వం దెబ్బకొట్టింది. ఆగస్టు 9 ఉదయం గాంధీనీ, యితర కాంగ్రెస్ నాయకుల్ని అరెస్ట్ చేసింది. యుద్ధం జరిగినంత కాలం జైళ్లలోనే వుంచింది. యెక్కడ చూసినా జనం తిరుగుబాట్లు పాటికవిగా లేచాయి. హర్తాళ్లు సమ్మెలు సాగాయి. ప్రభుత్వం విపరీతంగా అరెస్టులు చేసింది. లాఠీ చార్జీలు చేసింది. కాల్పులు జరిపింది. కోపోద్రిక్తులైన జనం హింసాయుత చర్యలకు దిగారు. బ్రిటిష్ ప్రభుత్వ అధికార ప్రతీకలైన పోలీస్‌స్టేషన్లని, పోస్టాఫీసుల్ని, రైల్వే స్టేషన్లని ముట్టడించారు. పోలీసు, మిలిటరీ కాల్పుల్లో పదివేలమంది చనిపోయారు.



బ్రిటీష్ వాళ్లని భారత దేశం విడిచి వెళ్లిపొమ్మని అడుగుతున్న గాంధీ (కార్టూన్ చిత్రం)

ఈలోపున ఆగ్నేయ ఆసియాలో మరో స్వాతంత్ర్యపోరాట ఉద్యమ సంస్థ రూపొందింది. విరిసింది. సుభాస్ చంద్రబోస్ 1941 మార్చిలో భారతదేశం నుంచి పారిపోయేడు. 1943లో జపాన్ వెళ్లాడు. ఆగ్నేయ ఆసియా వెళ్ళాడు. వేలాది మంది భారతీయ సైనికుల్ని ఆఫీసర్లని వ్యవస్థీకరించాడు. వాళ్లు జపాన్‌కి లొంగిపోయినవాళ్లు. వాళ్లని ఇండియన్ నేషనల్ ఆర్మీగా సమీకరించాడు. ఐ.ఎన్.ఏ. జపాన్ సైన్యాలతో కలిసి భారతదేశాన్ని పరాయి పాలన నుంచి విముక్తి చెయ్యడం కోసం భారత సరిహద్దులదాకా వచ్చింది. కాని జపాన్‌లో 1944-45లో పతనం అయింది. సుభాస్ చంద్రబోస్ విమాన ప్రమాదంలో చనిపోయాడని అన్నారు.

## 12.13 స్వాతంత్ర్య సాధన

యుద్ధం ముగిసింది. దానితో స్వాతంత్ర్యపోరాటం నూతన దశకి చేరింది. భారత ప్రజలు క్రోధావేశాలతో వున్నారు. నూతన పోరాటం ఐ.ఎన్.ఎ.INA (Indian National Army) సైనికుల విచారణ(Trial)కు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఉద్యమ రూపంలో వెల్లడైంది. ఆఖరికి ప్రభుత్వం విచారణ ఆలోచనను వదులుకుంది. వాళ్లని విడిచి పెట్టింది. 1945-46 పూర్తిగా అనేక ఉద్యమాలతో నిండిపోయింది. సమ్మెలు, హర్తాళ్లు, ప్రదర్శనలు వగైరా లెక్కలేనట్టుగా సాగాయి. 1946 ఫిబ్రవరిలో నౌకాదళ విభాగం (Naval ratings) తిరుగుబాటు చేసింది. బొంబాయిలో వాళ్లకు సానుభూతి పూర్వకంగా బొంబాయిలో బ్రహ్మాండమైన ప్రదర్శన జరిగింది. ఉద్యమాన్ని అణచివెయ్యాలని సైన్యం 250 మందిని బొంబాయి వీధుల్లో కాల్చి చంపింది.



అండమాన్ జైలును పర్యవేక్షిస్తున్న సుభాస్ చంద్రబోస్

ఏది ఏమైనా బ్రిటన్ యుద్ధంలో విజయం సాధించింది. అయితే కొత్త పరిస్థితి ఎదురైంది. యావత్ ప్రపంచ అధికార స్వరూపమే మారిపోయింది. యుద్ధంవల్ల బ్రిటన్ నీరసపడిపోయింది. ప్రపంచ అధికార శక్తిగా తన స్థానం కోల్పోయింది. దాని ఆర్థిక, సైనిక శక్తి చిన్నాభిన్నమైంది. అదీగాక వలస విధానం పతనమైంది. ఫ్రాన్స్, హాలండ్‌లని ఆక్రమించుకోవడం జరిగింది. అవీ నీరసపడ్డాయి. జర్మనీ ఇటలీ, జపాన్ దేశాలు ఓడిపోయాయి. సోవియట్ యూనియన్ భారతదేశాన్ని బలపరిచింది. ఇతర స్వేచ్ఛాపిపాసులైన వలస దేశాలనీ సమర్థించింది. అమెరికా కూడా అందుకు వ్యతిరేకంగా ఏమిలేదు.

జాతీయోద్యమాన్ని అణిచివేసే తాజా ప్రయత్నాలకు బ్రిటన్‌లోని రాజకీయ పరిస్థితే అనుకూలంగా లేదు. పౌరుల నుంచి సైన్యంలోకి చేర్చుకున్నా బ్రిటిష్ సైన్యం అలసిపోయింది. దానికి యుద్ధం అంటే వెంపరం పుట్టింది. దానితో మరో అణచివేత యుద్ధం సాగించేందుకు అది సుముఖత చూపించలేదు. లేబర్ పార్టీ భారత్ పట్ల సానుభూతి చూపించింది. 1945లో జరిగిన ఎన్నికల్లో లేబర్ పార్టీ కన్సర్వేటివ్ పార్టీని ఓడించింది. బ్రిటిష్ ప్రజలు కూడా వలసవాదాన్ని బలపరచే స్థితిలో లేరు.

భారతదేశంలోకూడా వలస పాలనా విధానం అణచివేత ధోరణీ చతికిల పడిపోనారంభించాయి. ఉద్యోగిస్వామ్యం నమ్మదగ్గదిగా లేకపోతోంది. పోలీసులు యంత్రాంగం సరిగా పనిచేయడం లేదు. సైన్యంలో విధేయత తగ్గింది. ఆర్.ఐ.ఎన్.(RIN) తిరుగుబాటు అలావుంచినా సమ్మెలు వగైరాల్లాంటివి సైన్యంలోనూ, వైమానిక దళంలోనూ జరిగాయి. ఇక అన్నిట్నీ మించి భారతీయుల్లో విదేశీ పీడనకు అణగిమణగి వుండే ఓపిక నశించింది.

బ్రిటన్‌లో లేబర్ ప్రభుత్వం భారత ప్రజావాణి మనసు గ్రహించింది. రెండువందల ఏళ్ల వలసపాలన తర్వాత వెనక్కి తగ్గాలని నిర్ణయించుకుంది. 1947 ఆగస్టు 15న భారతదేశం ఆనందోత్సాహాల మధ్య స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకొంది. అయితే ఆ ఆనందలో విషాదచాయలు నెలకొన్నాయి. అవి రెండు స్వతంత్రదేశాలు - భారత్ పాకిస్థాన్ - ఆవిర్భావంవల్ల కలిగింది. భారత ఉపఖండం అలా రెండు దేశాలుగా చీలిపోయింది.



మహాత్మాగాంధీ

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 7

1. ఈ కింది వాటిలో యేది ఒప్పు ( ✓ ) యేది తప్పు (×) వివరించండి.

(1) కాంగ్రెస్ ఫాసిస్ట్ దాడిని ఖండించింది. (     )

(2) క్విట్ ఇండియా ఉద్యమ నినాదం 'సాధించండి లేదా పారిపోండి' ( )

(3) భారత జాతీయ కాంగ్రెస్ ఐ.ఎన్.ఎని సమర్థించింది. ( )

(4) ఇంగ్లండ్‌లో 1945 ఎన్నికల్లో కన్సర్వేటివ్ పార్టీ నెగ్గింది. ( )

## 12.14 ముగింపు

భారతీయులు దాస్యంపట్ల విముఖంగా వున్నారని తొలి భారత స్వాతంత్ర్య సంగ్రామం చూపించింది. అయితే ఆ ఉద్యమం విఫలం అయింది. బలహీనతలు వెల్లడీ అయ్యాయి భారత మధ్యతరగతి వర్గం ముందుకు వచ్చింది. వలస వ్యతిరేక చైతన్యం ప్రజల్లో కలిగించి పోరాటానికి నూతన రూపం యిచ్చింది. తొలి జాతీయ వాదులకు వలసపాలన అణచివేత విధానలు అందివచ్చాయి. పత్రికలద్వారా, అర్జీల ద్వారా ప్రచారం సాగించారు. వాళ్ళల్లోనుంచి కొంతమంది రాజ్యాంగ బద్ధవైఖరిని వ్యతిరేకించేవాళ్లు ముందుకు వచ్చారు. యితర పోరాట రూపాలను గ్రహించారు. వాళ్లని తీవ్రవాద జాతీయవాదులు అన్నారు.

బ్రిటిష్ వాళ్లు అణచివేత విధానాలు కొనసాగించారు. బెంగాల్ విభజన జరిగింది దానితో ఉద్యమం కొత్త పుంతలు తొక్కింది. అప్పటికి యింకా ఒక ప్రజా ఉద్యమంగా బలపడని స్వదేశీ ఉద్యమం ప్రజా సమీకరణలో ముందడుగు అయింది. మరోకొత్త ధోరణి విప్లవవాద అతివాదం ఆవిర్భవించడం.

భారత జాతీయోద్యమం క్రమేపీ ఎలా స్వాతంత్ర లక్ష్యాన్ని సాధించడానికి అభివృద్ధి చెందిందో ఈ భాగంలో చూశాం. మితవాద పద్ధతులనుంచి ప్రజా ఉద్యమాల వేపు ప్రయాణం సాగింది. గాంధీ కృషివల్ల యీ మార్పు వచ్చింది. కాంగ్రెస్ నాయకత్వం కింద ఉద్యమాలు వచ్చాయి. కాంగ్రెస్‌లోనే కమ్యూనిస్టు, సోషలిస్టు శిబిరాలు వచ్చాయి. రాజకీయ స్వాతంత్ర్య సాధనతనే వాటి కృషి ఆగిపోలేదు. ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాల కోసం కూడా వారు కృషి చేశారు.

ఈ సమయంలోనే రైతుల, కార్మికుల ఉద్యమాలూ వచ్చాయి. అఖిల భారత కిసాన్ సభ, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పడ్డాయి. సంస్థానాల్లో ప్రజలు ప్రజాస్వామిక హక్కుల కోసం పోరాడారు. ఆ పోరాటాలని జాతీయోద్యమానికి అనుసంధించారు. చివరకు మారిన అంతర్జాతీయ మార్పులవల్ల, భారత ప్రజల పోరాటంవల్ల బ్రిటిష్ వాళ్లు భారతదేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోవాల్సి వచ్చింది. భారత దేశం 1947 ఆగస్టు 15న స్వతంత్ర దేశం అయింది.

BRAOU

## 12.15 ముఖ్య పదాలు

| | |
|---|---|
| Adult Franchise | కులం, స్త్రీ, పురుష బేధం, ఆదాయం, మతం లాంటి వాటి సంబంధంలేని సార్వత్రిక వోటింగ్ హక్కు |
| Conservative Party | బ్రిటన్‌లోని భూస్వాముల, వర్తకుల ప్రయోజనాలు కాపాడే రాజకీయపార్టీ. |
| Exploitation | ఒక వర్గం ఉత్పత్తి చేసిన అదనపు విలువ మీద బతకడం. ఉదాహరణకు భూస్వాములు రైతులు ఉత్పత్తి చేసిన దానిమీద బతకడం. దోపిడీ. |
| Fascism | కమ్యూనిస్టులకు సోషల్ డెమొక్రట్లకు, శ్రామిక వర్గ ఉద్యమానికీ వ్యతిరేకంగా 20వ శతాబ్దంలో ఇటలీ, జర్మనీ దేశాల్లో తలెత్తిన తిరోగమన రాజకీయ సిద్ధాంతం. |
| Feudal Levies | బలవంతపు శ్రమ లాంటి ఆర్థికేతర స్వభావం గలవి. |
| Indebtedness | గ్రామీణ లేదా పట్టణ ప్రాంత పేదలని వడ్డీ వ్యాపారులు దీర్ఘకాలం చేతలో వుంచుకోవడం. |

| | |
|---|---|
| Labour Party | కన్సర్వేటివ్‌లతో విభేదించి, కమ్యూనిస్టులతో సంబంధంలేని బ్రిటిష్ పొలిటికల్ పార్టీ. శ్రామికుల ప్రయోజనాల కోసం పనిచేస్తుంది. |
| Land lordism | బ్రిటిష్ పర్మనెంట్ సెటిల్‌మెంట్ విధానం వల్ల మధ్యయుగాల నాటి జమీందార్లు శాశ్వత భూస్వాములుగా మారడం. |
| Mass Mobilisation | నిర్దిష్ట రాజకీయ లక్ష్యం కోసం ప్రజల్ని సంఘటితం చెయ్యడం. |
| Natioani Consiousness | జాతీయ చైతన్యం |
| Nationalism | 1. పోరాటం, ఆత్మబోధ ద్వారా 2. జాతీయ నాయకుల బోధల వల్ల సమీకరణవల్ల వలస పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా వచ్చిన సిద్ధాంతం. యిది ఒక రాజకీయ సాంఘిక ఆర్థిక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. ఒక ఐక్య విపణి అవసరం దృష్ట్యా యూరప్‌లో ఇది వచ్చింది. అందుకు భిన్నంగా భారత ప్రజలు వలస వాదానికి ప్రత్యామ్నాయం చూసే అవసరంతో యీ దేశంలో వచ్చింది. |
| Non-Violence | శత్రువును హింసించకుండా గాంధీజీ సాగించిన పోరాట రూపం. ఆయన సిద్ధాంతాల పునాది. |
| Partriotism | తనదేశం పట్ల విధేయత, దేశభక్తి. |
| Pickating | నిత్యం జరిగే పనిని శాంతియుతంగా అడ్డుకోవడం, ఒక నిరసన రూపం |
| Radicalisation | ఉద్యమంలో మౌలికంగా వామపక్షం వైపు మళ్ళే ఆలోచన, సిద్ధాంతం |
| Revolt | యేరకమైన పెత్తనాన్నైనా ఎదిరించే దృశ్యం. |
| Salt Law | ఉప్పును ఉత్పత్తి చేసే భారతీయులమీద బ్రిటిష్‌వాళ్ళు విధించిన పన్ను చట్టం. |
| Satyagraha | సత్యాగ్రహం, సత్యం ఆధారంగా అధికార పెత్తనాన్ని ఎదిరించడం. |
| Socialism | వనరులని, సంపదను సమానంగా సామాజిక ఆర్థిక పంపిణీ చెయ్యడం. |
| Zamindars | పల్లెల్లో భూమిమీద శాశ్వత గుత్తస్వామ్యం వున్నవాళ్లు, బ్రిటిష్ ప్రభుత్వం **వీళ్ళ** రెవెన్యూ వాటాని నిర్ణయించింది. |

## 12.16 అవగాహన ప్రనశ్నలకు జవాబులు

అభ్యాసం 1

(1) జవాబు కోసం 12.2.1 చూడండి

(2) (i) ✓ (ii) x (iii) x (iv) ✓

(3) గ్వాలియర్‌కు **చెందిన** సింధియా
ఇండోర్‌కు చెందిన హోల్కర్
హైదరాబాద్‌కు చెందిన నిజామ్ బ్రిటిష్ వాళ్ళని సమర్థించారు.

(4) ఝాన్సీ లక్ష్మీబాయి
కున్‌వార్ సింగ్
తాంతియా తోపే బ్రిటిష్ వారిని వ్యతిరేకించారు.



BRAOU

## అభ్యాసం 2

(1) (i) ✓ (ii) x (iii) x (iv) x

(2) జవాబు కోసం 12.3.3

## అభ్యాసం 3

(1) జవాబు కోసం 12.4.1, 12.4.2 చూడండి.

(2) జవాబు కోసం 12.4.1 చూడండి.

(3) జవాబు కోసం 12.4.5 చూడండి.

## అభ్యాసం 4

(1) (i) ✓ (ii) x (iii) ✓ (iv) x

(2) జవాబుకోసం 12.6.2 చూడండి.

## అభ్యాసం 5

(1) (i) ✓ (ii) ✓ (iii) ✓

(2) జవాబు కోసం 12.9.2 చూడండి.

## అభ్యాసం 6

(1) (i) ఈ (ii) అ (iii) ఆ (iv) ఉ (v) ఇ

(2) జవాబుకోసం 12.10.2 చూడండి

(3) జవాబు కోసం 12.10.3 చూడండి

## అభ్యాసం 7

(1) (i) ✓ (ii) x (iii) x (iv) ✓

BRAOU

## 12.17 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి**

(1) 1857 సిపాయిల తిరుగుబాటకు గల కారణాలు, దాని ప్రభావాలను వివరించండి.

(2) స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో ఉదారవాదులు, తీవ్రవాదులు అనుసరించిన పద్ధతులను చర్చించండి.

(3) భారత జాతీయ కాంగ్రెస్‌పై సామ్యవాదుల ప్రభావాన్ని వివరించండి.

(4) బ్రిటిష్ భారతదేశంలో రెండవ ప్రపంచ యుద్ధం అయిన వెంటనే నెలకొన్న రాజకీయ పరిస్థితిని వివరించండి.

**II. కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.**

(1) తొలి జాతీయవాదుల ప్రధాన ఆశయాలెట్టివి?

(2) స్వదేశీ ఉద్యమం అనగానేమి?

(3) శాసనోల్లంఘన ఉద్యమంపై ఒక సంక్షిప్త వ్యాసం రాయండి.

(4) సహాయ నిరాకరణ పర్యావసనాలెట్టివి?

# భాగం – 13 : భారతీ జాతీయోద్యమ వారసత్వం

విషయక్రమం

13.0 లక్ష్యాలు

13.1 పరిచయం

13.2 భారతదేశ ఏకత

13.3 లౌకిక వాదం

13.3.1 నిర్వచనం

13.3.2 లౌకికవాద ఆచరణ

13.3.3 గాంధీ, నెహ్రూ

13.4 సామ్యవాదం, ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి

13.5 ప్రజాస్వామ్యం, పౌర హక్కులు

13.5.1 వలస రాజ్య స్వభావం

13.5.2 ప్రజాస్వామ్య హక్కులకోసం జాతీయ పోరాటం

13.6 మానవతా వాదం

13.6.1 మానవతావాద ఆధారాలు

13.6.2 మానవతావాదం కోసం పోరాటం

13.6.3 బ్రిటిష్ పాలన

13.7 విశ్వ జనీన సోదరత్వం, శాంతి

13.7.1 కొన్ని తొలి సందర్భాలు

13.7.2 ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం

13.8 ముగింపు

13.9 ముఖ్య పదాలు

13.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

13.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 13.0 లక్ష్యాలు

ఈ ఖండిక చదివితే మీరు కింది అంశాలు వివరించగలగుతారు.

- జాతీయోద్యమం ద్వారా వచ్చిన ముఖ్యమైన విలువలు;
- ఈ విలువలు అభివృద్ధి చెందిన విధం;
- బ్రిటిష్ వాళ్లు, జాతీయ వాదులు నిర్వహించిన వైరుధ్య పూరిత పాత్రలు.

## 13.1 పరిచయం

జాతీయోద్యమ శక్తి ఒక నిర్దిష్ట ప్రత్యామ్నాయాన్ని సాధించడం. ఈ ప్రత్యామ్నాయం వెనక వున్న విలువలు, సంఘర్షణ పూరితమైన సామాజిక ధోరణులపై పరస్పర ఏకాభిప్రాయం సాధించడం ద్వారా ఉద్భవించాయి. ఇది సామ్రాజ్యవాద వ్యతిరేకోద్యమానికి ఒక విశాల ప్రాతిపదికను కల్పించింది. ఇది క్రమేణా ముందుకు సాగి



BRAOU

స్వతంత్ర భారతదేశంగా రూపు తీసుకోవడానికి దోహదం చేసింది.

## 13.2 భారతదేశ ఏకత

భారతదేశ ఏకత అంటే ఏమిటి? భారతదేశంలో మొగల్ సామ్రాజ్యం తర్వాత తలెత్తిన అరాచక పరిస్థితి నుంచి ఒక ఏకతను తాము అందించామనీ బ్రిటిష్ వాళ్ళు జబ్బలు చరుచుకుంటుండేవాళ్లు. భారతదేశంలో గల సాంస్కృతిక, మతపర వైవిధ్యాలను చూపించి, ఇది చీలిక సమాజమని, దీన్ని ఏకం చేసిన ఘనత తమదేనని బ్రిటిష్‌వాళ్ళు చాటుకునేవాళ్లు. అయితే ఆచరణలో చూస్తే బ్రిటిష్ విధానం 'విభజించు పాలించు' అన్న వ్యూహం అయింది. ఒక వర్గంలోని సాంస్కృతిక, మతపర ప్రత్యేకతలను మరొక వర్గానికి వ్యతిరేకంగా నిలిపారు. బెంగాల్ విభజనను (1905) హిందూ, ముస్లిం ఆధారంగా జరిపించారు. ప్రఖ్యాత "ద్విజాతి" సిద్ధాంతం ప్రవేశపెట్టడం, 1909లో ప్రతిపాదించిన ప్రత్యేక నియోజక వర్గాలు దీనికి దాఖలాలు.

భారత జాతీయ వాదులు ఈ ఎత్తు గడకి స్పందించారు. భారతదేశంలో వున్న ఈ వైవిధ్యాలన్ని ఏకత్వ అంశాలతో సంధించుకుని వున్నాయనీ, దాన్ని బ్రిటిష్ వాళ్ల నాశనం చేస్తున్నారనీ వాళ్లు వాదించారు. ఆ రకంగా బెంగాల్ విభజన తర్వాత దాన్ని రద్దు చెయ్యాలని పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చెలరేగింది. అదేరకంగా గాంధీజీ ప్రత్యేక నియోజక వర్గాలని వ్యతిరేకిస్తూ నిరాహార దీక్ష చేశాడు. సంస్థానాలలో జాతీయీకరణ కోసం జాతీయ వాదులు పోరాటాలు జరిపారు.

### సందేశాన్ని వ్యాపింప చేసే పద్ధతి :

జాతీయవాదుల ముందున్న కర్తవ్యం బ్రిటిష్ వాళ్ల విధానాలని ఖండించడం. ఎలా నిర్వహించాలీ కర్తవ్యాన్ని? జాతీయ చైతన్యాన్ని, ఆ భావ వ్యాప్తినీ జరిపించే పద్ధతులు ఏవనగా :

- జాతీయ నాయకుల ఉపన్యాసాలు, రచనల ద్వారా;
- కాంగ్రెస్ వార్షిక సభలను భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ జరిపించడం. అంటే పశ్చిమాన కరాచీ, తూర్పున గౌహతి, ఉత్తరాదిన లక్నో, దక్షిణాన మద్రాస్‌లలో నిర్వహించడం ద్వారా;
- జాతీయ పతాక – ఇది జాతీయ ఐక్యానికి చిహ్నం అయింది. కులం, విశ్వాసం, మతం అనేవాటితో సంబంధం లేకుండా ప్రతి భారతీయుని చైతన్యంలో భాగం అయింది.
- భారతదేశ ప్రజలలోగల వైవిధ్యాన్ని సుసంఘటితం చెయ్యడం. భాషాప్రయుక్త రూపాలకు తోడ్పాటు ఇవ్వడం ద్వారా ఈ అంశానికి గుర్తింపు ఇచ్చారు. వాళ్లని స్వాతంత్ర్య ఉద్యమ జాతీయ ప్రధాన వాహినిలో నిమగ్నం చేశారు.

ఈ కర్తవ్యాన్ని బ్రిటిష్ వాళ్లను ప్రతిఘటించడం, 'విభజించి పాలించు' అన్న సూత్రాన్నీ ఎదిరించడం ద్వారా సాధించారు. ఇదే సమయంలో భారతదేశంలో వున్న బహువిధ మత విధేయతలకు వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చింది. ఆ రకంగా ఈ ప్రజా ఉద్యమాలలో, అలాగే జాతీయ భావాలకోసం జరిగిన పోరాటంలో స్వాతంత్ర్యోద్యమ ఏకతాదర్శన రూపొందింది. దీనిని సాధించిన తీరు ఈ పోరాట విజయం, వైఫల్యాల (ఉదాహరణకు దేశ విభజన) పర్యవసానమే.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1. క్రింది వాటిలో ఏది ఒప్పో (✓), అది తప్పో (×) వివరించండి.

అ) భారత సమాజంలో విభజనలు లేవు ( )

ఆ) భారత సమాజం కలలోకూడా ఏకత రానట్టుగా విభజితమైంది ( )

ఇ) బ్రిటిష్ వాళ్ల ప్రకారం భారత్‌ని బ్రిటిష్ వాళ్లే ఐక్యత సాధించారు. అయితే భారతీయవాదుల

ప్రకారం బ్రిటిష్ వాళ్ళే భారతవైవిధ్యాలను అనుసంధానం చేసే అవకాశాలను నాశనం చేశారు. ( )

ఈ) బ్రిటిష్ వాళ్లే భారత దేశంలో ఐక్యతను సాధించారు. ( )

2. ఈ కింది వాటిలో ఏది ఒప్పు సూచించండి.

అ) జాతీయ వాదులు భారత దేశాన్ని ఏకం చేసే ఏ కార్యకలాపాన్ని చేపట్టలేదు. ( )

ఆ) భారతదేశాన్ని ఐక్యంగా వుంచేందుకు జాతీయవాదులు బెంగాల్ విభజనను వ్యతిరేకించడమో లేకపోతే ప్రత్యేక నియోజక వర్గాలకు వ్యతిరేకంగా నిరాహార దీక్షలు చేపట్టడం మాత్రమే చేశారు. ( )

ఇ) జాతీయ వాదులు బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ప్రజోద్యమాలను నిర్వహించడంతో బాటు, ఉపన్యాసాల ద్వారా, భాషా ప్రయుక్త రూపాల ద్వారా జాతీయ ఉద్యమాన్ని కొనసాగిస్తూ, జాతీయ పతాకాన్ని ప్రాచుర్యం చేస్తూ ఏకతా భావనను విస్తరింప చేశారు. ( )

ఈ) జాతీయ వాదులు ఏకతను గురించి ఊరికే మాట్లాడారంతే. ( )

3. ఏకతా భావాన్ని విస్తరింప చెయ్యడానికి జాతీయ వాదులు అవలంబించిన పద్ధతుల గురించి రాయండి:

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 13.3 లౌకిక వాదం ప్రాముఖ్యం

భారతదేశం ప్రధాన మతాల పుట్టిల్లు. చరిత్ర గతిలో బహు మత సమాజంగా ఏర్పడింది. భారతదేశ ప్రజలు గాఢ మత విశ్వాసాలు వున్నవాళ్లు. అది వాళ్ల జీవిత విధానాన్ని ప్రభావితం చేసింది. ఇలాంటి సన్నివేశంలో మత వైవిధ్యాల సహనం ఒక్కటే సాంఘిక వేర్పాటు తనాన్ని, వైషమ్యాలనీ తప్పించగలదు. బ్రిటిష్ వాళ్ళు అనుసరించిన 'విభజించి పాలించు' లాంటి విధానం వల్ల ఇలాంటి పరిస్థితిలో మతపర వైషమ్యాలూ, చీలికలూ తలెత్తుతాయి. జాతీయ నాయకత్వం ఈ ప్రమాదానికి సరిగ్గా స్పందించింది. లౌకిక తత్వ ప్రాముఖ్యాన్ని బహుమత సమాజంలో బలోపేతం చేయడం ద్వారా స్పందించింది.

### 13.3.1 నిర్వచనం : లౌకిక వాదం అంటే ఏమిటి?

భారతదేశంలో లౌకికి వాదం అంటే నాలుగు విధాల అర్థాలున్నాయి:

అ) మొదటిది, జాతీయ నాయకత్వం ప్రజలలో మతసహనం బోధించి, దాన్ని పెంపొందించ ప్రయత్నించింది.

ఆ) రెండవది, మతానుయాయుల్లో మౌఢ్యాన్ని, గుడ్డి నమ్మకాలనీ తొలగించడానికి ఎన్నో **సంస్కరణోద్యమాల్ని** చేపట్టారు.

ఇ) మూడు, అన్ని మతాల సమానత్వాన్ని జాతీయ నాయకత్వం నొక్కి చెప్పింది.

ఈ) నాలుగు, మతాన్ని, రాజకీయాలనీ వేర్పాటు చేసే విషయాన్ని నొక్కి చెప్పడం.

### 13.3.2 లౌకికతత్వం ఆచరణ :

భారతీయ సమాజంలో సంస్కరణోద్యమాల్ని రాజారామమోహన్ రాయ్, స్వామీ దయానంద సరస్వతి, స్వామీ వివేకానంద, రామకృష్ణ పరమ హంస ప్రారంభించారు. భారతదేశంలో ముస్లిం సంస్కరణకు సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ ప్రముఖ పాత్ర నిర్వహించాడు. ఇతడు మూడు విధాల పద్ధతిని అనుసరించారు.

అ) ఈ సంస్కరణలు ఇతర మతాల్ని ఏ రకంగాను **నిందించలేదు**



BRAOU

ఆ) విభిన్న మతాల్లోని హేతుబద్ధ, సంస్కరణాత్మక అంశాన్ని నొక్కి చెప్పారు.

ఇ) విభిన్న మత ప్రత్యేకతలు భారతజాతి ప్రత్యేక విశిష్టతలో అంతర్నిహితాలేనని నొక్కి చెప్పారు.

మత సంస్కరణ, సహనం అనే సంప్రదాయాల్ని మహాత్మగాంధి, అబ్దుల్ కలామ్ అజాద్ లాంటివారు మరింత బలోపేతం చేశారు. వాళ్లకి మతంలో విశ్వాసం వుంది. కాని మత సంస్కరణలని, ఒక మతం పట్ల మరొక మత సహనాన్ని నిరంతరం ముందుకు తీసుకుపోయారు. ఉదాహరణకు గాంధీజీ నిర్మాణాత్మక కార్యక్రమం" (Constructive Works) ప్రారంభిచాడు. హిందూ ముస్లిం ఏకత కోసం కృషి చేసింది కార్యక్రమం. ఇది ప్రజలు ఏకం కావడం కోసం దోహద పడింది. ఎలా చూసినా ఇది ప్రథమ కర్తవ్యమే.

ఈ కర్తవ్యాన్ని బ్రిటిష్ వాళ్ల "ద్విజాతి సూత్రం" (Two Nation Theory) అనే దాన్ని ఎదిరిస్తూ సాగించాల్సి వచ్చింది. హిందువులకు ముస్లిమ్‌లకు విడివిడి నియోజక వర్గాలు అన్న దాన్ని వ్యతిరేకిస్తూ సాగించాల్చి వచ్చింది. దీన్ని జాతీయ వాదులు అల్పసంఖ్యాక వర్గాల వాళ్లకి రక్షణ, మతపర స్వేచ్ఛ హామీ ఇస్తూ బ్రిటిష్ దమని నీతిని ఖండించారు. కాంగ్రెస్‌ని జాతీయ వేదికగా చేస్తామని చాటారు. భారత జాతీయ కాంగ్రెస్ మతపర విశ్వాసాలతో ప్రమేయం లేకుండా అన్నిమతాల వాళ్లనీ సమాయత్తం చేస్తూ వేర్పాటు నియోజక వర్గాలకు వ్యతిరేకంగా పోరాడింది. స్వదేశీ ఉద్యమం విదేశీ వస్తు బహిష్కరణ, స్వరాజ్య పోరాటాల్లో, ప్రజలందర్నీ సమాయత్తం చేసింది.

లౌకిక వాదానికి జాతీయవాదులు చేసిన కృషి :

- జాతీయ లౌకిక విద్యా వ్యవస్థ భావనను పెంపొందించింది.
- లౌకికవాద భావనను సమాజిక న్యాయం, సమానత్వం కోసం జరిపే పోరాటాలతో అనుసంధించడం.

### 13.3.3 గాంధీ, నెహ్రూ

*లౌకిక వాద పోరాటంలో గాంధీ, నెహ్రూ :* లౌకిక వాదం కోసం గాంధీ, నెహ్రూలు చేసిన పోరాటం లౌకిక వాద భావనల చుట్టూ తిరిగింది, భారతదేశంలో లౌకిక వాద ద్వివిధ సంప్రదాయాలనీ ఎత్తిచూపించేందుకు వాళ్లు వ్యక్తపరచిన భిన్న భావనలను పరిశీలించాలి.

గాంధీ రాజకీయాలని ఆధ్యాత్మికం చెయ్యాలన్న అంశాన్ని విశ్వసించాడు. కాని సర్వమతాలూ సమానమన్న భావాన్నీ, సహన భావాన్నీ నీళ్లు నమలకుండా చాటాడు. గాంధీజీ రాజకీయాలు ఆయన మతం నుంచి పుట్టుకొచ్చాయి. అయితే మతపర **ఏర్పాటుకీ,** మూఢ ఛాందసత్వానికీ వ్యతిరేకంగా పోరాడాడు. జాతీయ ఏకతనీ, సహన భావానికీ మధ్య వున్న సంబంధాన్ని నొక్కి చెప్పాడు. ఇలా చెయ్యడానికి ఆయన లౌకికవాదం కోసం జరిపే పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్ళాడు. ప్రభుత్వానికి మతంతో ఏ ప్రమేయమూ వుండరాదని స్పష్టం చేశాడు. మతం వ్యక్తిగతమైందని అన్నాడు. ప్రభుత్వం లౌకిక వ్యవహారాలని చూసుకోవాలి. యుద్ధం, ఆరోగ్యం, రవాణా, విదేశీ వ్యవహారాలు, ద్రవ్యం వగైరాలని అన్నమాట.

నెహ్రూ దీనికి భిన్నంగా, లౌకిక తత్వం కోసం చేసే పోరాటాన్ని పూర్తిగా శాస్త్రీయ హేతుబద్ధత (Rationality)తో అనుసంధించాడు. ఆయన దృష్టిలో మతం గుడ్డి విశ్వాసాన్ని, అజ్ఞానాన్ని పెంచి పోషిస్తుంది, ఆయన దృష్టిలో శాస్త్ర సారాంశం అంటే ప్రశ్నించడం,**అవగాహన** చేసుకోవడం. అందుచేత ఆయన దృష్టిలో లౌకిక వాదం కోసం పోరాడ్డం అంటే అందులో మతానికి ఏరకమైన స్థానమూ లేదన్న మాట.

ఈ రెండు రకాల లౌకిక సంప్రదాయాల వల్ల జాతీయ నాయకత్వం హిందూ మహాసభ, ముస్లింలీగ్ లాంటి సంకుచిత, మత దురహంకార సంస్థలకు వ్యతిరేకంగా పోరాడింది. ఇదేరకంగా మతపరంగా బ్రిటిష్ వివక్ష చూపించే బ్రిటిష్ ఆచరణనీ వ్యతిరేకించింది. లౌకిక వాద విలువల శక్తి ఈ రెండు పోరాటాల బలం మీద, బలహీనతల మీద ఆధారపడింది.



B R A O U

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2**

1. పై చర్చను బట్టి లౌకికవాదం అంటే :
   - అ) ఒక మతాన్ని మరోమతం పీడించడం;
   - ఆ) ఇతర మతాల మీద ఒక మతమే పెత్తనం చెయ్యడం;
   - ఇ) మూఢత్వానికి, గుడ్డి నమ్మకానికీ చోటు లేకుండా మతపర సహనం, సమానత్వం స్వేచ్ఛ వుండాలనీ, రాజకీయాలను మతం నుంచి వేర్పాటు చేసి రూపొందిచాలనీ చాటే సిద్ధాంత ఆచరణ;
   - ఈ) మతం, రాజకీయాల బలమైన అనుసంధానం.
2. ఇందులో ఏది ఒప్పు సూచించండి :
   - అ) రాజకీయాలకు మతమే ఆధారంగా ఉండాలని నెహ్రూ విశ్వసించాడు.
   - ఆ) రాజకీయాలు మతం నుంచి పుట్టుకొచ్చాయి అన్నాడు గాంధీ.
   - ఇ) రాజకీయాల పునాది శాస్త్రీయమైనదిగా వుండాలన్నాడు నెహ్రూ.
   - ఈ) లౌకిక వాదం పట్ల, గాంధీ నెహ్రూల భావాలు ఒకటే.
   - ఉ) ఆ మరియు ఇ రెండు సబబే.
3. హిందూమహాసభ, ముస్లిం లీగ్ లాంటి సంస్థలని జాతీయ వాదులు వ్యతిరేకించారు. ఏమంటే :
   - అ) అవి పోటీ జాతీయ వాద సంస్థలు
   - ఆ) వాళ్లకు అవంటే పడదు.
   - ఇ) వాటి దృక్పథాలు సంకుచిత మతపరమైనివి, మతపర రాజకీయాల కొసం కృషి చేశాయి.
   - ఈ) హిందూ, ముస్లింలకు వేరువేరు భిన్న రాజ్యాలు కావాలన్నాయి.
   - ఉ) ఇ మరియు ఈ లు రెండూ సబబే.
4. లౌకిక వాదాన్ని ముందుకు తీసుకురావడానికి జాతీయ వాదుల చేసిన సేవలు కొన్నింటిని వివరించండి.

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 13.4 సామ్యవాదం, ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి

భారతదేశంలో పేదరికం, ఆర్థిక పతనం బ్రిటిష్ పాలనవల్ల సంభవించిన ప్రత్యక్ష పరిణామాలు. ఈ సందర్భంలో దేశభక్తి పూరిత వాతావరణానికి రెండవ పరస్పరాధిత కర్తవ్యాల్ని నాయకత్వం నిర్వహించాల్సి వచ్చింది. అవేమిటంటే –

(i) వలస వాదుల వినాశకర విధానాల వ్యతిరేకంగా ప్రజలని చైతన్యవంతుల్ని చెయ్యడం

(ii) పేదరికం, లేమి లాంటి బాధాకర సమస్యలకు ప్రత్యామ్నాయ పరిష్కారాలని ప్రజలు నిర్దిష్టంగా అర్థం చేసుకో గలిగేటట్టు చెయ్యడం.

ఆర్థిక ప్రణాళిక, అభివృద్ధి అనే విషయాలకు సంబంధించి నిర్దిష్టమైన సామ్యవాద కార్యక్రమాన్ని జాతీయ వాద నాయకత్వం, కమ్యూనిస్టు నాయకత్వం నిర్వచిస్తూ వచ్చాయి. ఇందులో స్వాతంత్ర్యోద్యమ నాయకులు సోవియట్ యూనియన్ అభివృద్ధి, దాని పునర్ నిర్మాణం నుంచీ స్ఫూర్తిని పొందారు.



B R A O U

ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన రెండు పార్శ్వాలని స్పష్టంగా నొక్కి చెప్పారు.

- మొదటిది, వ్యవసాయ ప్రధాన భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు తేవడం. అనుపస్థితి భూస్వామ్య లేక పరోక్ష భూస్వామ్య (Absentee Landlordism) వ్యవస్థని రద్దుచెయ్యడం.
- రెండవది, ప్రణాళికా బద్ధ అభివృద్ధి ఒక్క ఉత్పత్తి పార్శ్వాన్ని మాత్రమే నొక్కి చెప్పదు. ఉత్పత్తిని పంపిణీకి అనుసందిస్తారు.

నెహ్రూ ఇంకా మరికొన్ని అంశాలని జాతీయోద్యమానికి అనుసంధించాడు. అనేక కాంగ్రెస్ వార్షిక సభల్లో సోషలిజం అంటే ఏమిటో అందుకు సందర్భం ఏమిటో నిర్దిష్టంగా చెప్పడం జరిగింది. స్వరాజ్యం అంటే సోషలిజం అని చెప్పారు.

**సోషలిజం ఆచరణ :** 1930, 1940లలో సోషలిజానికి ప్రజా బాహుళ్యంలో గొప్ప ప్రాముఖ్యం వచ్చింది. ఈ దిగువ సంఘటనలు దీన్ని నిర్దిష్టం చేశాయి.

- స్వాతంత్ర్యం కోసం, సోషలిజం కోసం పోరాటంలో రైతాంగాన్ని పారిశ్రామిక కార్మికుల్ని వ్యవస్థీకృతం చేసేందుకు కిసాన్ సభలని, కార్మికుల్ని ట్రేడ్ యూనియన్లని ఏర్పాటు చేశారు. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మొదటిసారి బొంబాయిలో 1920 అక్టోబరు 31 న సమావేశమైంది. ఆలిండియా కిసాన్ సభ మొదటిసారి 1928 లో సమావేశమైంది. ప్రముఖ నాయకులందరికీ కిసాన్ సభలతో, ట్రేడ్ యూనియన్ ఉద్యమంతో సంబంధాలున్నాయి. ఆ రకంగా స్వదేశీ అంటే స్వయం పాలనా, సోషలిజం అన్న రెండు అర్థాలూ వచ్చాయి.
- కాంగ్రెస్ వార్షిక సభలలో పేద ప్రజానీకం పట్ల మొగ్గు, ఆందోళన, కాంగ్రెస్ ప్రకటనల్లో వ్యక్తమైంది. గాంధీ అర్థాకలితో నకనకలాడే లక్షలాది భారతీయుల గురించి ఆవేదన చెందుతూ, అతను కూడా సాదా జీవితం గడుపుతు వాళ్ళతో మమేకం చెందాడు. ఇక నెహ్రూ మరింత ముందుకెళ్లి కాంగ్రెస్ భారతదేశ జాతీయ లక్ష్యాలకు కట్టుబడి ఉండటమే కాకు "సామాజిక మార్పును ఆశించే శ్రామిక వర్గ ఆశయాలకు కూడ సంకేతంగా ఉంటుందని" పేర్కొన్నాడు.
- 1938లో కాంగ్రెస్ ఒక జాతీయ ప్రణాళిక సంఘాన్ని నియమించింది. గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి చెయ్యడం, పారిశ్రామికీకరణ కార్యక్రమాలు రూపొందించడం దాని పనులు. ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధి భారత పారిశ్రామికీకరణలో అంతర్భాగంగా పరిగణించారు.
- 1931లో కరాచీ కాంగ్రెస్ ప్రాథమిక హక్కుల గురించీ, ఆర్థిక విధానం గురించీ ముఖ్యమైన తీర్మానాలు చేసింది. "ప్రజాబాహుళ్యాన్ని దోపిడీనుంచి విముక్తి చేసేటందుకుగాను, అర్థాకలితో అలమటించే జనాన్ని ఆదుకోవడానికి రాజకీయ స్వాతంత్ర్యంలో అసలైన ఆర్థిక స్వేచ్ఛ ఇమిడి వుండాలి" అని ఆ తీర్మానం చేసింది. ఈ తీర్మానంలో ప్రజలకు మౌలిక పౌర హక్కుల్ని, హామీలను ఇచ్చారు. అంటే : అ) కులం, మతం, స్త్రీ పురుష భేదం లేకుండా చట్టం అందరికీ సమానమే. ఆ) సార్వత్రిక వయోజన వోటింగ్ ప్రాతిపదికగా ఎన్నికల నిర్వహణ, ఇ) ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య.

**ఇంకా ఇలా వున్నాయి వాగ్దానాలు :**

అ) కౌలు, పన్ను గణనీయంగా తగ్గించడం, ఆ) లాభసాటిగాని కమతాలైతే (Uneconomic Holdings) కౌలు రాయితీ, ఇ) వ్యవసాయ రుణగ్రస్తత (Agricultural Indebtedness) నుంచి విముక్తి, సొమ్ము వడ్డీని క్రమబద్ధం చెయ్యడం, ఈ) పనికి తగినవేతనం, పరిమిత పనివేళలు, మహిళా కార్మికులకు రక్షణ లాంటి పనివాళ్లకి మెరుగైన పని పరిస్థితులు; ఉ) కార్మికులు, రైతులు యూనియన్లు ఏర్పాటు చేసుకొనే హక్కు కల్పించడం; ఊ) ముఖ్యమైన పరిశ్రమల్ని, గనుల్ని, రవాణా సాధనాల్ని ప్రభుత్వ అజమాయిషీలో వుంచడం.



**కరాచీ కాంగ్రెస్ తర్వాత ఫైజ్‌పూర్ కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు :**

అ) వ్యవసాయ విధానంలో మౌళికంగా మార్పు తేవడం

ఆ) ఫ్యూడల్ సుంకాల రద్దు

ఇ) రైతులకు, ట్రేడ్ యూనియన్లకూ సమ్మె హక్కు.

యివన్నీ భారత ప్రజలకు సంక్షేమాన్ని ఆశించి చేపట్టే ప్రణాళికల్ని, సామ్యవాద ఆశయాల్ని సమ్మేళనం చేసేందుకు ఉద్దేశించినవే. బ్రిటిస్ వాళ్లకు సోషలిజం అంటే వ్యతిరేకత. కమ్యూనిష్టు కుట్రలన్నా భయం. ఇవి కాన్పూర్, మీరట్ కేసులలో ప్రముఖంగా వెల్లడయ్యాయి. సామ్యవాద విలువల్ని ప్రచారం చెయ్యడంలో జాతీయోద్యమం ఎదుర్కొన్న కష్టాల్ని ఇవి ప్రస్ఫుటం చేశాయి.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

1. 1940లలో జాతీయవాదుల అభిప్రాయంలో సోషలిజం అంటే ఏమిటో సూచించండి.

అ) అర్థం పర్థం లేని సుదూర లక్ష్యం ( )

ఆ) బ్రిటిష్ పాలనతో పాటు ప్రణాళికాయుత అభివృద్ధి ( )

ఇ) స్వరాజ్యంతో బాటు ప్రణాళికా బద్ధ ఆర్థిక అభివృద్ధి ( )

ఈ) ప్రణాళికలేని అభివృద్ధి ( )

2. 1936 నాటికి భారత జాతీయ కాంగ్రెస్ సోషలిజాన్ని ఎలా ప్రచారం చేసిందంటే:

అ) స్వరాజ్యంతో బాటు మౌళికంగా వ్యవసాయరంగ పరివర్తన, ఫ్యూడల్ సుంకాల రద్దు, రైతులకూ ట్రేడ్ యూనియన్లకూ సమ్మెహక్కు ముఖ్య పరిశ్రమల మీద గనుల మీద, రవాణా మీదా ప్రభుత్వ అజమాయిషీ

ఆ) స్వరాజ్యంతో బాటు వ్యవసాయ సంస్కరణలు మాత్రమే

ఇ) స్వరాజ్యంతో బాటు రైతులకీ ట్రేడ్ యూనియన్లకీ సమ్మె హక్కు లేకపోవడం

ఈ) రైతు సంఘాలకే సమ్మె హక్కు

3. సోషలిజం, స్వరాజ్ గురించి అయిదు పంక్తులు రాయండి:

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## 13.5. ప్రజాస్వామ్యం, పౌరహక్కులు

భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజాస్వామ్యం కోసం, పౌరహక్కుల కోసం చేసిన పోరాటం అంతర్భాగమైంది. బ్రిటిష్ వాళ్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడటం. స్వాతంత్ర్యం కోసం పోరాడటం అంటేనే ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడటం అనికదా. ఇందుగ్గాను ప్రజాస్వామ్య సంస్కృతి స్ఫూర్తి ముఖ్యం అని వేరే చెప్పనక్కర్లేదు.

### 13.5.1 వలస రాజ్య స్వభావం

వలస రాజ్యం ముఖ్యంగా పీడనతో కూడిన నిరంకుశ పాలన. అది తయారు చేసిన న్యాయ, రాజకీయ వ్యవస్థ వివక్షా పూరితమేగాక దేశ పాలనలో ప్రజల భాగస్వామ్యానికి అవరోధంగా ఉండేది. పోలీసు వ్యవస్థ, సైనిక బలం తోడయి ఆ న్యాయ వ్యవస్థ బ్రిటిష్ పాలన ప్రయోజనాలకే ఊడిగం చేసింది. కొంత మంది బ్రిటిష్ పండితులు

BRAOU

ప్రజాస్వామ్యం అనేది బ్రిటిష్ వాళ్ల వరప్రసాదం అని చాటే మాటల్ని ఈ సందర్భంలో కొట్టి పారెయ్యాలి. 1909, 1919, 1935 చట్టాల ద్వారా బ్రిటిష్ వాళ్లు భారతీయులకు స్వయం పాలనలో శిక్షణని ఇవ్వలేదు. ఇంకా చెప్పాలంటే భారతీయులే అడుగడుగునా ప్రజాస్వామ్య యుత భాగస్వామ్యం కోసం పోర్డాడారు. ప్రతి అడుగులోనూ ఈ ప్రయత్నాన్ని అరకొర రాయితీలతో నడుం విరగొట్టారు.

### 13.5.2 ప్రజాస్వామ్య హక్కుల కోసం జాతీయ పోరాటం :

ఎంత తీవ్ర ప్రతిఘటన ఎదురైనా గానీ బ్రిటిష్ వాళ్లని జాతీయ నాయకులు ఒత్తిడి చేసి

- ఓటు హక్కు;
- భారతీయులకు ఎన్నికల పద్ధతిని, ప్రాతినిధ్యాన్ని ఇచ్చేట్టు ఒప్పించారు.

అదే సమయంలో కాంగ్రెస్ తన సంస్థాగత నిర్మాణానికి ఎన్నికలు నిర్వహించింది. ప్రజాస్వామ్య విలువలనీ ప్రజాస్వామిక పని తీరునీ అలవాటు చేసుకునేందుకు ఇది దోహదపడింది. పోరాటాలు ప్రారంభించాలన్న నిర్ణయాలన్ని బహిరంగ చర్చల ద్వారా తీసుకునేవాళ్లు, పోరాటాలు బహిరంగంగానే జరిగేవి. విభేదించే ప్రజాస్వామిక హక్కు కాంగ్రెస్‌లో వుండేది. అహింసాయుత ప్రత్యక్ష చర్యలతో ప్రజాబాహుళ్య పోరాటాలలో ఈ పద్ధతులు అవలంబించడం వల్ల ఆ పద్ధతుల పునాదులు పరీక్షకు పెట్టడం జరిగేది. కొన్ని సందర్భాల్లో ఏకపక్ష నిర్ణయాలూ వుండేవి. అవి: 1931 నాటి సహాయ నిరాకరణోద్యమ ఉపసంహరణ, 1931 నాటి పౌర ఉల్లంఘన ఉద్యమ ఉపసంహరణ లాంటివి. అవి ఈ పద్ధతుల బలహీనతకు నిదర్శనాలు. ఏమైనప్పటికీ దీనితో ఒక స్థిరమైన ఆరంభం జరిగింది.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4

ఈ కింది వాటిలో ఏది ఒప్పో (✓) సూచించండి.

1. వలస రాజ్యంలో న్యాయ రాజకీయ వ్యవస్థ
   - అ) ప్రజల ప్రయోజనాలకు పాటు పడింది. ( )
   - ఆ) ప్రజాస్వామికరణ వుంది. ( )
   - ఇ) ప్రజాస్వామిక పనితీరు లక్షణాలే లేవు. ( )
   - ఈ) ప్రజాస్వామ్య వ్యవస్థలున్నాయి. అవి వలస రాజ్య ప్రయోజనాలే కాపాడాయి. పోలీసు, సైనిక బలంతో కలిసి అణగ దొక్కే చర్యలు తీసుకున్నాయి. ( )
2. జాతీయ వాదులు అనుసరించిన విధానం ఏమిటో సూచించండి
   - అ) వలస రాజ్య న్యాయం రాజకీయ వ్యవస్థను అంగీకరించారు.
   - ఆ) ప్రజాస్వామిక భాగస్వామ్యం కోసం పరిమిత రాయితీలని అంగీకరించారు.
   - ఇ) పరిమిత రాయితీలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడింది.
3. జతీయ వాదులు సాధించిన ప్రజాస్వామిక రాయితీలు ఏమిటి?

.............................................................................................................

.............................................................................................................

.............................................................................................................

## 13.6 మానవతా వాదం

జాతీయోద్యమంతో భారత ప్రజానీకంలో ఒక నూతన మావవతా వాదం (Humanism) పెల్లుబికింది. ఏ పోరాటానికైనా గానీ దాని మానవ పార్శ్వాలు వున్నాయి. దానితో ఒక సమష్టి సోదరత్వ భావనలో విభిన్నతరహాల



B R A O U

ప్రజల్ని సమాయత్తం చేయడానికి వీలుపడింది.

### 13.6.1. మానవతా వాద అధారాలు

జాతీయోద్యమ మానవతా వాదం రెండు ఆధారాల నుంచి వచ్చింది:

- శాస్త్రీయ హేతు బద్ధత. ఈ అవగాహన వల్ల కులం, మత కర్మకాండలు, వెట్టి, నీతి లాంటివి తిరోగమన పూరిత, నకిలి సంస్థలనీ, అవి మానవాభివృద్ధికీ ఆటంకమనీ తెలియ వచ్చింది.
- భారత సాంస్కృతిక సాన్నిహిత్య భావన. ఈ భావనల వల్ల భారతదేశ వైవిధ్య పూరిత సాంస్కృతిక భావనలను జాతీయోద్యమ ప్రధాన వాహినిలోకి కలిసి కట్టుగా తీసుకు రావడం జరిగింది.

### 13.6.2 మానవతా వాదం కోసం పోరాటం

మానవతా వాదం కోసం పోరాటం సంఘ సంస్కర్తల కృషితో మొదలైంది. వాళ్లు ప్రత్యక్షంగా కుల వ్యవస్థనీ, అంటరానితనాన్ని ఖండించారు. నానారకాల భూస్వామ్య దాసత్వాన్ని (Feudal bondage), సతీసహగమనాన్ని ఎదిరించారు. దీన్ని సాధించడానికి రాజారామమోనరాయ్ శాస్త్రీయ హేతుబద్ధత మీద ఆధారపడ్డాడు. అయితే వివేకానంద, స్వామి దయానంద భారత సాంస్కృతిక వారసత్వాన్ని అవాహన చేసుకొని ఇలాంటి ఆచారాలని ఖండించారు. ఇలాంటి ఆచారాలకీ భారత సాంస్కృతిక విలువలకీ పొసగదని చూపించారు. ఇలాంటి ఆచారాల వల్ల మన సంస్కృతి మనిషి మనిషిని దోచుకునే పీడన సాధనంగా మారిందని చూపించారు. వివేకానంద, అంతగా ప్రాచుర్యం పొందని ఓ కరపత్రం "నేను ఎందుకు సోషలిస్టుని?" అన్నదాంట్లో ఈ అంశాన్ని నొక్కి చెప్పాడు.

ఈ దశలో కుల వ్యతిరేక ఉద్యమాలూ వచ్చాయి. ఉదాహరణకు మహాత్మ పూలే మహారాష్ట్రలో ఆధిపత్యం చెలాయిస్తూ వున్న బ్రాహ్మణ భావజాలానికి వ్యతిరేకంగా దిగువ కులాల వాళ్లని వ్యవస్థీకరించారు.

జాతీయోద్యంలో పై వాటినుంచి ప్రేరణ పొందిన మూడు ప్రత్యేక భావనల్ని మనం చూడవచ్చు:

1) ఒక దాన్ని నెహ్రూకి చెందినదని చెప్పవచ్చు. ఆయన శాస్త్రీయ మానవతా వాదం నుంచి ఉత్తేజం పొందాడు. సామాజిక ఆర్థిక మానవతావాద ధోరణిని బలపరిచే దాకా వెళ్ళాడు ఆయన. ఆ సమాజానికి మార్క్సిజం ఆధారం అని **అంగీకరించాడు.** రష్యాలాంటి దేశాల సోషలిస్టు మానవతా వాదం నుంచి తన మానవతా వాదాన్ని గ్రహించాడు. ఈ మానవతా వాద వ్యవస్థలోని ముఖ్య లక్షణం "ఎవరి శక్తి కొలది వారు పనిచేయడం." ఎవరి అవసరాల కొద్దీ వాళ్లు అనుభవించుట." ఇది పాశ్చాత్యదేశాల మాదిరి పూర్తిగ సంపద ఆధారంగా విభజితమయ్యే క్రమశ్రేణి ఆర్థికవ్యవస్థ గాని లేదా భారతదేశం వంటి అభివృద్ధి చెందని దేశాలలో మాదిరి కుల, మత క్రమ శ్రేణి తిరోగమన వ్యవస్థ కాదు.

2) గాంధీజీ మన సాంస్కృతిక వారసత్వాన్ని గురించి నొక్కి చెప్పాడు. కుల, మత వివక్షలని తోసి రాజని, తన మతం (హిందుమతం) నుంచి మానవ సోదరభావాన్ని సమర్థించేందుకు గల వాదనలని ప్రస్తావించాడు.

   ఈ ప్రయత్నం వల్ల ఖిలాఫత్ ఉద్యమ సమయంలో హిందూ – ముస్లింల ఐక్యత రూపొందింది. అవి 1920ల, 1940ల నాటి దారుణ మతకల్లోలాల రోజులు. అదే విధంగా ఆయన అస్పృశ్యులని నిర్దేశిస్తూ 'హరిజన్' అనే కొత్త పదాన్ని వాడాడు. వాళ్ల మంచి చెడ్డలు చూస్తూ వాళ్ల మధ్యనే క్రియాశీలంగా కృషి చేశాడు.

3) ఇక మూడవ భావన డా. అంబేద్కర్ వ్యక్తపరిచింది. ఆయన అగ్రకుల వ్యతిరేక సమరశీల ఉద్యమాల్ని జాతీయ పోరాటంతో మమేకం చేశాడు. ఒక నూతన సారూప్యతనీ స్థాపించాడు. ఇదేరకంగా మద్రాస్‌లో 'జస్టిస్" ఉద్యమం, శ్రీ నారాయణగురు కేరళ ఎజవాలని చైతన్యపరిచే ఉద్యమం లాంటివెన్నో వచ్చాయి.

### 13.6.3 బ్రిటిష్ పాలన :

జాతీయోద్యమంలోని మానవతావాద ధోరణులపట్ల బ్రిటిష్ వైఖరి కాలాన్ని బట్టి మారుతూ వచ్చింది. తొలిదశలో

వాళ్లు రాజారామమోహనరాయ్ లాంటి వారి సతీసహగమన వ్యతిరేకత లాంటి మానవతావాద చర్యలని సమర్ధించారు. కాని ఈ మానవతా వాదం జాతీయోద్యమంతో మిళిత మవడంతో దానిని నిర్దాక్షిణ్యంగా అణగ దొక్కడం జరిగింది. జాతీయోద్యమ దశలో నిజానికి, బ్రిటిష్ పాలన అమానుషత్వం వెల్లడి అయింది. వాళ్ల రాక్షసత్వానికి అమాయకులైన వందలాది వీరులను జలియన్‌వాలా బాగ్‌లో హత్యకావించడం ఉదాహరణగా నిలుస్తుంది. అయతే జాతీయోద్యమం ఈ అమర వీరుల త్యాగం నుంచి లబ్ది పొందింది. బ్రిటిష్ పాలనకంటే మానవీయ ప్రత్యామ్నాయం జాతీయోద్యమంలో చాలా మేలని ప్రజలు గుర్తించారు.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 5

1. జాతీయోద్యమ మానవతావాదం రెండు ఆధారాల నుంచి పచ్చింది. అవి : ఒప్పుయేదో (✓) గుర్తించండి

   అ) అణగారిన వాళ్ల పట్ల జాలి, ప్రేమ ( )

   ఆ) బ్రిటిష్ పాలన పట్ల నిరాశ, నిస్పృహ. ( )

   ఇ) బ్రిటిష్ పాలన పట్ల సంతోషం, ఇష్టం. ( )

   ఈ) శాస్త్రీయ హేతుబద్ధత, సాంస్కృతిక గుర్తింపు భావన అవికాలం చెల్లిన మూఢనమ్మకాలని తొలగించాలని, జాతీయ సాంస్కృతిక ప్రధాన వాహినిని కనిపెట్టాలని బోధించాయి. ( )

2. వివేకానంద చెప్పిన మాటలు ఏవో గుర్తించండి.

   అ) కుల రహిత, మతపర కర్మకాండలు, ఆచారాలు అత్యుత్తమ భారత విలువలు ( )

   ఆ) మనిషిని మనిషి దోచుకునేందుకు కులం, కర్మకాండలు మనిషి సృష్టించినవే ( )

   ఇ) మత కర్మకాండలు దేవుడిచ్చినవి కాబట్టి వాటిని ఆచరించాలి. ( )

3) జాతీయోద్యమంలోని మూడవ మానవతా వాద భావనలను వివరించండి. అవి ఒక దానితో ఒకటి ఎలా తేడాగా వున్నాయి?

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

B R A O U

## 13.7. విశ్వజనీన సోదరత్వం, శాంతి

జాతీయోద్యమం దేశ ఎల్లల్నిదాటి అంతార్జాతీయ సరిహద్దుల వైపు సాగుతోంది. ఇందుగ్గాను సామ్రాజ్యవాద వ్యతిరేక ధాటిని కొనసాగించింది. మానవతావాదాన్ని, **హేతుబద్ధ** విలువల్ని సమ్మిళితం చేసింది కూడా.

### 13.7.1 కొన్ని తొలి సందర్భాలు:

- 1885 నాటి నుంచీ కూడా ఆఫ్రికా, ఆసియాలలోని బ్రిటిష్ వారి ప్రయోజనాల కోసం భారత సైన్యాన్నీ, భారత వనరుల్ని వాడడం కూడదని ప్రతిఘటించారు జాతీయవాదులు.

- 1927 ఫిబ్రవరిలో జాతీయ కాంగ్రెస్ తరపున నెహ్రూ బ్రస్సెల్స్‌లో పీడిత జాతుల మహాసభకు హాజరయ్యారు. ఆ మహాసభను ఆర్థిక లేక రాజకీయ సామ్రాజ్యవాద పీడనలో మగ్గుతున్న ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల రాజకీయ ప్రవాసితులు, విప్లవకారులూ నిర్వహించారు. తర్వాత నెహ్రూని సామ్రాజ్యవాద వ్యతిరేక లీగ్ కార్యనిర్వాహక వర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు.

- 1937లో జపాన్ చైనామీద దాడి జరిపింది. అప్పుడు జాతీయ కాంగ్రెస్ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. "జపాన్ వస్తువుల్నీ కొనకూడదని, ఇది చైనాకు సానుభూతి తెలియచెయ్యడం అనీ" భారత ప్రజలకు పిలుపు నిచ్చే తీర్మానం.

### 13.7.2 ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటం

1930లలో పశ్చిమయూరోప్‌లో ఒక పెద్ద దురహంకార ధోరణి వెలుగులోకి వచ్చింది. ఆర్థిక సంక్షోభానికి, శ్రామిక రైతాంగ ఉద్యమాలు తోడై ఒక ప్రజాస్వామ్య వ్యతిరేక భావజాలానికి దారిపడింది. అది జర్మనీలో నాజీజం రూపంలోనూ, ఇటలీలో ఫాసిజం రూపంలోనూ ముందుకు వచ్చింది. వాటి కలయిక వల్ల 1930లలో యావత్ అభివృద్ధి చెందిన ప్రపంచాన్ని దాని వలసలనీ నాశనం చేసే ప్రమాదం తలెత్తింది. బ్రిటన్ కూడా భయకంపితురాలైంది. ఈ సందర్భంగా జాతీయోద్యమం తన వైఖరిని నిర్ణయించుకోవాల్సి వచ్చింది.

**మానవతావాద,** ప్రజాస్వామిక విలువల సంప్రదాయంతో భారత జాతీయ కాంగ్రెస్ నెహ్రూనాయకత్వం కింద ఫాసిజానికి వ్యతిరేక వైఖరిని అనుసరించింది. జాతీయోద్యమం అప్రతిహతంగా విస్తరిస్తోంది. అయినా కూడా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగే పోరాటాన్ని బలోపేతం చెయ్యడానికి ఫాసిజంతో చెయ్యి కలపడానికి భారత్ వ్యతిరేకించింది. భారత జాతీయ కాంగ్రెస్ రెండవ ప్రపంచ యుద్ధంలో చేరకపోయినా, అంతర్జాతీయ ప్రజాస్వామిక వ్యవస్థకే పెద్ద పీట వేస్తూ జర్మనీకి గాని, ఇటలీకిగాని ఏరకమైన నైతిక, వస్తురూపక సహాయాన్ని ఇవ్వలేదు, నిరాకరించింది.

ఇక చివరిగా చేస్తూ చెప్పుకోవాల్సిందేమిటంటే, భారత జాతీయోద్యమ విదేశాంగ విధానం, ఆ జాతీయోద్యమ లక్ష్యాలైన ప్రజాస్వామిక, మానవ విలువలకు అనుగుణంగానే ఏర్పడింది. ఈ స్థిర వైఖరీ స్వాతంత్ర్యానంతరదశలో అలీన విదేశాంగ విధానం ఆవిర్భవించడానికి దోహదం చేసింది.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 6

1. జాతీయోద్యమం తాలూకు అంతర్జాతీయ వాదం (ఒప్పు అయిన దాన్ని (✓) గుర్తుపెట్టి సూచించండి) :
   - అ) జాతీయ విలువలకు అనుసంధించివుంది. ( )
   - ఆ) జాతీయోద్యమం నుంచి విడివడింది ( )
   - ఇ) అసలు ఏ ప్రాముఖ్యమూ లేదు ( )
2. జాతీయోద్యం ( సరైన దాన్ని గుర్తు ✓ పెట్టండి)
   - అ) బ్రిటిష్ వాళ్ల పై అజమాయిషీ సాధించాలని ఫాసిస్టుకు వత్తాసు పలికింది ( )
   - ఆ) బ్రిటిష్ యుద్ధ ప్రయత్నాలకు తోడ్పడింది. ( )
   - ఇ) బ్రిటిష్ యుద్ధ ప్రయత్నాలనీ సమర్థించలేదు. బ్రిటిష్ వాళ్ల కంటే లబ్ధి పొందాలని చూసే ఫాసిస్టునీ సమర్థించలేదు. ( )

---

## 13.8. ముగింపు

భారత జాతీయోద్యమ వారసత్వం గురించి మనం చేసిన చర్చనుంచి ఈ ముఖ్యాంశాలు వెల్లడవుతాయి.

- ఏకత, లౌకిక వాదం, సామ్యవాద అభివృద్ధి విలువలు; ప్రజాస్వామ్యం, మానవతా వాదం, అంతర్జాతీయ తత్వం ఒక పోరాట క్రమంలో ఆవిర్భవించాయి. అవి బ్రిటిష్ వాళ్లు ఇచ్చినట్టు చెప్పుకునే పరప్రసాదాలు కావు.
- నిజానికి బ్రిటిష్ వాళ్లు ఈ విలువల అభివృద్ధిని వ్యతిరేకించారు. ఈ రకంగా పోరాటాన్ని కష్టతరం చేశారు.
- ఈ విలువలు జాతీయ ఎల్లలకే పరిమితం కాలేదు, వాటి ప్రభావం అంతర్జాతీయంగా కూడా వుంది.

B R A O U

## 13.9. ముఖ్య పదాలు

Absentee Land lordism : వలస భారతదేశంలో పెద్ద భూ కమతాలున్న వాళ్లు కమతాలకు దూరంగా బహుశా బస్తీల్లోనో, నగరాల్లోనో వుండే ధోరణి. వాళ్లు మాత్రం భారీగా దండుకునేవారు. ఆ వాటా పంటలో ఎక్కువ మొత్తంలో వుండేది. దాన్ని పండించేవాళ్లు భూమి దున్నే కర్షకులు.

Agricultural Indebtednes : వ్యవసాయం చేసే పేద రైతులు నిరంతరం వడ్డీవ్యాపారి కబంధ హస్తాల్లో చిక్కుకుని వుండడం. వీరు విత్తనాలనీ, ఇతర వ్యవసాయ పనిముట్లనీ కొనుక్కునేందుకు వడ్డీ వ్యాపారిపై ఆధారపడటం. దారుణమైన వడ్డీకి వడ్డీవ్యాపారి ఋణాలివ్వడం దాన్ని తిరిగి చెల్లించలేక రైతులు ఉచ్చులో చిక్కుకోవడం. దాన్ని చెల్లించడానికి మళ్లీ అప్పియ్యడం. ఈ రకంగా వడ్డీవ్యాపారి వ్యవసాయ వర్గాలమీద ఇనప పిడికిలి బిగిస్తాడు. ఆ పరిస్థితిని అనేక విధాలుగా దోపిడీకి వాడుకుంటాడు. ఈ దురాచారానికి వ్యతిరేకంగా 1876లో మహారాష్ట్రలో వడ్డీ వ్యాపారి వ్యతిరేక కల్లోలాలు చెలరేగాయి. అవి ప్రతిఘటనలో ఒక భాగం అని చెప్పవచ్చు.

Constructive Work : బడుగు వర్గాల ఉద్ధరణకు ఉద్దేశించిన కార్యక్రమ, సహాయ నిరాకరణోద్యమ విరమణ తర్వాత హిందూ - ముస్లింల ఐక్యత పెంపొందించడం కోసం గాంధీజీ ప్రారంభించినటువంటిది.

Economic Depression : విపరీతమైన ఆర్థిక సంక్షోభం. ఉత్పత్తి చాలా ఎక్కువై విపణి నిండిపోవడం. ఫలితంగా నిరుద్యోగం రావడం, ధరలు పడిపోవడం.

Humanism : మానవుడు మానవునిగా అభివృద్ధి చెందేందుకు సంబంధించిన విలువలు

**Lniguistic Formations :** సాంఘిక రూపాలు. భిన్న సాన్నిహిత్య భావనలకు ప్రమాణంగా భాష వుండడం. సాంస్కృతిక వైవిధ్యం వికసించడానికి జాతీయవాదులు అవకాశం కలిగించారు. వాటిని జాతీయ ప్రధాన వాహినిలోకి తీసుకు వచ్చారు కూడా.

Rationalist : హేతువును విశ్వసించే వ్యక్తి . చారిత్రకంగా హేతువాద చింతన పునర్వికాసంతో ముడిపడి వుంది. హేతువాది.

Separate Electorates: హిందువులనీ, ముస్లిమ్‌లనీ విడి వోటింగ్ నియోజక వర్గాలుగా విభజించి, ఎన్నికల ద్వారా విడిప్రాతినిధ్య హక్కును కలిగించాలన్న బ్రిటిష్ ప్రతిపాదన.

Two Nation Theory: చారిత్రకంగా భారతదేశం రెండు జాతులతో వుందని చెప్పే సిద్ధాంతం ఒకటి హిందూ, రెండవది ముస్లిం.

Un Economic Holding: భిన్నకమతాలు, సాధారణంగా, సాగు చేసుకునే వ్యక్తి కనీసావసరాలను కూడా తీర్చలేనది.

## 13.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం – 1

1. (ఇ) 2. (ఇ)

3. విభాగం 13.2 చూడండి.

అభ్యాసం – 2

1. (ఇ) 2. (ఉ) 3. (ఉ)

అభ్యాసం – 3

1. (ఇ) 2. (అ)

3. విభాగం 13.4 చూడండి.

అభ్యాసం – 4

1. (ఈ) 2. (ఇ)

3. ఉప విభాగం 13.5.2 చూడండి.

అభ్యాసం – 5

1. (ఈ) 2. (అ)

3. ఉప విభాగం 13.6.2 చూడండి.

అభ్యాసం – 6

1. (అ) 2. (ఇ)

## 13.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. లౌకిక వాదంపై నెహ్రూ, గాంధీ అభిప్రాయాలను పరిశీలించండి.
2. భారత జాతీయోద్యమానికి చెందిన మూడు మానవతా ధోరణులను వివరించండి.
3. లౌకిక వాదం – ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధికి మధ్యగల సంబంధం ఎట్టిది?

II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.

1. లౌకిక వాదం అంటే ఏమిటి?
2. మానవతా వాద ఆధారా లెట్టివి?
3. విశ్వజనీన సౌభ్రాతృత్వం అంటే ఏమిటి?

BRAOU

# భాగం–14 : తృతీయ ప్రపంచం, స్వతంత్రభారత ఆవిర్భావం

విషయక్రమం


14.0 లక్ష్యాలు

14.1 పరిచయం

14.2 రెండవ ప్రపంచ యుద్ధానంతర తృతీయ ప్రపంచ ఆవిర్భావం

14.2.1 తృతీయ ప్రపంచ దేశాల వలస దోపిడీ – భారత్

14.2.2 ఆసియా దేశాల ఆర్థిక దోపిడీ

14.3 తృతీయ ప్రపంచ దేశాలు స్వతంత్ర మవడం, వాటి అభివృద్ధి సమస్యలు

14.3.1 తృతీయ ప్రపంచ దేశాల్లో ఆర్థిక, రాజకీయ అభివృద్ధి

14.3.2 లాటిన్ అమెరికాదేశాలు

14.3.3 ఆఫ్రికా దేశాలు

14.4 భారత జాతీయోద్యమం

14.4.1 భారతవిదేశాంగ విధానం : జవహర్‌లాల్ నెహ్రూ

14.4.2 పంచశీల – సహ జీవన సిద్ధాంతం

14.5 ముగింపు

14.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

14.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 14.0 లక్ష్యాలు

ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- తృతీయ ప్రపంచ ఆవిర్భావం జరిగిన తీరు;
- తృతీయ ప్రపంచ దేశాల్లో జాతీయోద్యమాలు;
- స్వతంత్ర భారత ఆవిర్భావం;
- స్వతంత్ర భారత ఆంతరంగిక, విదేశీ విధానాల ఆశయం.

## 14.1 పరిచయం

యూరప్ సామ్రాజ్య వాదదేశాలు ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా ఖండాలలో చాలా దేశాల్ని వలసలుగా చేసుకున్నాయి. వలస దోపిడీ అనేక రీతులుగా ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక వుంది. 19 వ శాతాబ్దం ఆఖరునాటికి జాతీయ భావాలు పెరిగాయి. వలస వ్యతిరేక జాతీయ స్వాతంత్ర్య పోరాటాలు పెరిగాయి. వీటితో వలస వాదం బలహీనపడింది. ఆఖరికి రెండవ ప్రపంచ యుద్ధంతో వలస వాదం చావు దెబ్బతిన్నది. ఆ రకంగా విముక్తిపొందిన దేశాలని తృతీయ ప్రపంచ దేశాలు అన్నారు. భారత్, పాకిస్తాన్, బర్మా సింహళం, ఇండోనేషియా, జాంబియా, ఘనా లాంటి దేశాలన్నీ ఈ కోవలోకి వస్తాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఇంగ్లండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, కెనడా లాంటి పాశ్చాత్య దేశాలు తొలి ప్రపంచ దేశాలు. యూనియన్ ఆఫ్ సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్స్ తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలు ద్వితీయ ప్రపంచ దేశాలుగా పిలిచారు.

భారతదేశం 1947 లో స్వతంత్రదేశం అయింది. తన ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి అనువైన అంతరంగిక, విదేశీ విధానాలను భారతదేశం అనుసరించింది. ప్రణాళికాయుత అభివృద్ధి విధానాన్ని అనుసరించింది. తద్వారా ఆర్థిక రంగంలో గణనీయమైన అభివృద్ధిని సాధించింది. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక సంస్థలు లోతుగా వేళ్లూనుకున్నాయి. దీని వల్ల స్థిరమైన ప్రజాస్వామిక ప్రభుత్వం స్థాపితమైంది. ప్రపంచం ద్విధ్రువ (Bipolar) వ్యవస్థగా మారింది. ప్రచ్ఛన్న యుద్ధం సాగుతూవుంది. ఈ నేపథ్యంలో భారతదేశం అలీన విధానాన్ని అభివృద్ధి చేసింది. విదేశాంగ విధానంలో అది అమలు జరిగింది. రెండు అధికార కూటాలకూ సమాన దూరం పాటించింది. ఒక కూటమికి అమెరికా సంయుక్త రాష్ట్రాల నాయకత్వం, మరో కూటమికి యు.ఎస్.ఎస్.ఆర్. (రష్యా) నాయకత్వం. ఈ విధానం ద్వారా అలీన విధానం తృతీయ ప్రపంచ దేశాలని ఆకట్టుకుంది. అది బలమైన ప్రపంచ వ్యాప్త ఉద్యమంగా అభివృద్ధి చెందింది. కొన్ని సందర్భాలలో అధికార కూటాలను కూడా శాసించగలిగింది. భారతదేశ ప్రయత్నాల ప్రధాన లక్ష్యం ప్రపంచ శాంతిని కాపాడడం. తృతీయ ప్రపంచ దేశాలు సాఫీగా, యెడతెగకుండా సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే శాంతి ముఖ్యం. భారతదేశం యిరుగు పొరుగు దేశాలతో స్నేహ పూర్వక సంబంధాలని అభివృద్ధి చేసుకుంది. పంచశీల ఆధారంగా చైనా - భారత స్నేహం దృఢతరమైంది.

## 14.2 రెండవ ప్రపంచ యుద్ధానంతర తృతీయ ప్రపంచ ఆవిర్భావం :

యుద్ధం ఒక సందేశం లాంటింది. ముఖ్యంగా అందులో నిమగ్నమైన దేశాల ఆర్థిక, రాజకీయ, సాంఘిక పరిస్థితుల గురించి ముందుగా తెలియజేస్తుంది. యుద్ధం తీవ్రత, కాలపరిమితి భౌగోళిక వ్యాప్తి ఎంత ఎక్కువ వుంటే అందులో నిమగ్నమైన దేశాలలో అది కలిగించే మార్పులు కూడా అంత గాఢమైనవిగా వుంటాయి. రెండవ ప్రపంచ యుద్ధం అయిదేళ్ల పైబడి సాగింది, ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లోనూ సాగింది. అన్ని రకాల శాస్త్రీయ, సాంకేతిక పరిజ్ఞానాలనీ ఇముడ్చుకుంది. యుద్ధం, ముగింపు దీర్ఘకాలిక,ప్రముఖ పరిణామాల్ని ఆర్థిక, రాజకీయ, సాంఘిక రంగాల్లో కలిగించింది.

ప్రపంచంలోని వివిధ దేశాలలో విస్తృతమైన, వైవిధ్యభరితమైన లక్షణాలు కనిపించాయి. అవి దాదాపు రెండు ప్రపంచాలా అన్నట్టు భాసించాయి. ఈ నేపథ్యంలో అమెరికా, కెనడా, ఇంగ్లండ్, ఫ్రాన్స్, ఇటలీ, ఆస్ట్రేలియా లాంటి పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాలు ప్రథమ ప్రపంచం అని పేరు పడ్డాయి. తూర్పు యూరప్ సోషలిస్టు దేశాలు రష్యా లాంటి దేశాలు ద్వితీయ ప్రపంచ దేశాలుగా గణుతి కెక్కాయి. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని దేశాలను తృతీయ ప్రపంచ దేశాలన్నారు. తృతీయ ప్రపంచంలో వస్తూవున్న వేగవంతమైన మార్పుని ఈ విభజన నిర్దిష్టంగా ప్రతిబింబించదు. ఉదాహరణకు దక్షిణ కొరియా, తైవాన్ దేశాలు స్థిరమైన పురోగతిని సాధించాయి. అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయి. ఆసియాలోని చైనా, మలేషియా లాంటి దేశాలు గణణీయమైన పెరుగుదలను సాధించాయి. సౌదీ అరేబియా, మస్కాట్, అబుధాబి, బహరిన్, కువైట్ లాంటి పశ్చిమ ఆసియా దేశాలలో, చమురు ఆదాయాలు పెరగడం వల్ల ఆ దేశాల పౌరులకు గొప్ప ఆర్థిక లాభాలు సమకూరాయి.

### 14.2.1 తృతీయ ప్రపంచ దేశాల వలస దోపిడీ – భారత్

దగ్గర దగ్గర 20 వ శతాబ్దం మధ్యదాకా తృతీయ ప్రపంచదేశాలు సామ్రాజ్య వాద పాలన కింద వున్నాయి. లాటిన్ అమెరికన్ దేశాలు స్పెయిన్, పోర్చుగల్ దేశాల సమ్రాజ్యవాద అధికారం కిందకు 16వ శతాబ్దంలోనే వచ్చాయి. అవి సామ్రాజ్యవాద నిరంకుశ అధికారం నుంచి 19వ శతాబ్దంలో విముక్తం అయ్యాయి. తృతీయ ప్రపంచ దేశాలన్నీ సామ్రాజ్యవాద దోపిడీ అనుభవించడం వల్ల కొన్ని ఉమ్మడి లక్షణాలు కనిపించాయి. అవి: పేదరికం, నిరుద్యోగం, సహజ వనరుల అరకొర వినియోగం, తక్కువ తలసరి ఆదాయం, తక్కువ అక్షరాస్యత, హెచ్చు జనాభా పెరుగుదల లాంటివి. ఈ అంశాలన్ని మౌలికంగా తక్కువ ఆర్థికాభివృద్ధి స్థాయికి సంబంధించినవే. దేశాలలో పేదరికం, వెనకబాటుతనం అనే లక్షణాలకు కారణాలు. ఈ దేశాలు పాశ్చాత్య దేశాల వలస, సామ్రాజ్య వాద పాలనల కింద **వుండడమే**



BRAOU

సామ్రాజ్య వాద దేశాలు ఈ దేశాల మీద కర్కశ, ఆర్థిక పెత్తందారీతనాన్ని అమలు జరిపాయి. వలసల నుంచి, సంపదను కొల్లగొట్టి తరలించుకు పోయారు. దానితో వలసలు కనీవినీ ఎరగని దారిద్ర్యంలో కూరుకు పోయాయి.

"పరిపాలన దాపరికం లేని దోపిడితో భూమి శిస్తు పద్ధతితో మొదలైంది. ఈ పద్ధతివల్ల సజీవులైన రైతుల నుంచే గాక, చివరికి చనిపోయిన రైతుల నుంచీ కూడా పిండుకోవడం జరిగింది. ఇది కల్తీలేని దోపిడీ" అన్నాడు జవహర్‌లాల్ నెహ్రూ. వలసలు ముడిసరుకులు చవగ్గా దొరకడానికి స్థావరం అయింది. అలాగే ఉత్పత్తి అయిన సరుకు ఖాయంగా అమ్మేచోటు అయింది. సామ్రాజ్యవాద దేశం చవగ్గా ముడిసరుకు కొని, ఉత్పత్తి చేసిన వస్తువుల్ని పూర్తిగా తన నియంత్రణలో గల వలస దేశాల మార్కెట్‌లలో అమ్ముకొని లాభం మూటకట్టుకుంది. ఆ రకంగా అమ్మబోయినా, కొనబోయినా కూడా సామ్రాజ్యవాద దేశమే లబ్ధి పొందింది. సామ్రాజ్యవాద దేశాలు వలసలని ఎండగట్టి తాము బలిసాయి. తాము బలపడటంతో వలసలన్నీ కుంగిపోయాయి. "వాళ్ల రైతుల దగ్గర్నుంచి, వర్తకుల దగ్గర్నుంచి, ఇతరుల దగ్గర్నుంచి సరకుల్ని, వస్తువుల్ని బలవంతంగా వాటి విలువలో నాలుగో వంతుకే తీసుకుపోయే వాళ్లు. ఇక రూపాయి విలువ చేసే వస్తువుకు రైతులనుంచీ, ఇతరుల నుంచీ బలవంతంగా, చావగొట్టి చెవులు మూసి అయిదు రూపాయలు లాక్కుపోయేవాళ్లు.'

ఈస్టిండియా కంపెనీ అవినీతి పద్ధతుల్ని, దేశీయుల మీద దాని వినాశకర ఫలితాల్ని బ్రిటిష్ రచనలో దుయ్య బట్టడం కనిపిస్తుంది.

"పార్లమెంటరీ పరిశీలనల వల్ల తెలిసిన అంశం ఈస్టిండియా కంపెనీ నఖశిఖ పర్యంతం అవినీతిలో కూరుకుపోయింది అది తన స్థాపన లక్ష్యాల నుంచి సమూలంగా వక్రీకరణ చెందింది అని, ఆ లక్ష్యాలు రాజకీయమైన వైనా, వాణిజ్యపరమైనా, ఒకప్పుడు చాలా వైభవోపేతంగా వున్న దేశాలు నిర్వీర్యమై పోయాయి. శిథిలం అయిపోయాయి, నిర్జనం అయిపోయాయి అని"

సర్ జార్జి కార్న్‌వాల్ (Sir George Cornwall) 1858 ఫిబ్రరి 12న కామన్స్ సభలో భారతదేశ దోపిడీని నీళ్లునమలకుండా తూర్పారబట్టాడు.

"ఈ భూమ్మీద ఈస్టిండియా కంపెనీ ప్రభుత్వం కంటే అవినీతిమయమైన, దుర్మార్గమైన, దురాశాపూరితమైన అనాగరిక ప్రభుత్వం ఏదీ లేదని నేను గుండెమీద చెయ్యి వేసుకు చెప్పగలను."

"ఎకనామిక్ డెవలప్‌మెంట్ అఫ్ ఓవర్‌సీస్ ఎంపైర్" అన్న గ్రంథంలో ఎల్.సి.ఎ. నోలెస్ (LCA Knowles) ఇలా అన్నాడు. "శతాబ్దం తొలి అర్థ భాగంలో ఇంగ్లండ్‌కి భారతదేశ ప్రాముఖ్యం ఎందులో వుంది? ఆ దేశం ముఖ్యమైన ముడిపదార్థాలని ఇంగ్లండ్‌కి సరఫరా చెయ్యడంలో వుంది. అదే సమయంలో ఇంగ్లీషు ఇనుము, పత్తి ఉత్పత్తిదారుల సరకులకు గిరాకీగల మార్కెట్ గా వుంది."

భారతదేశంతో ప్రతిఫలంగా ఈస్టిండియా కంపెనీ చేతలు దారుణంగా వున్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం 1857 తిరుగుబాటు తర్వాత 1858లో ఈస్టిండియా కంపెనీని రద్దుచేసింది. భారతదేశ భూభాగాలని పరిపాలనను తనే నేరుగా చేతిలోకి తీసుకుంది. అయినా కూడా భారతదేశ అభివృద్ధిలో ఎలాంటి మెరుగుదల లేదు. ఇక్కడ వైస్రాయ్ లార్డ్‌కర్జన్ అన్నమాటలు గమనించ తగ్గవి. "పరిపాలన, దోపిడి చెయ్యీ చెయ్యి కలిపే సాగుతాయి" అన్నాడాయన. 1922 ఏప్రిల్ 2 నాటి "అబ్జర్వర్" పత్రికలో సర్ వాలెంటిన్ చిరాల్ (Sir Valentine Chirol) ఇలా రాశాడు:

"భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి గతంలో మన కృషి ప్రశంసనీయంగా ఏమీ లేదు. భారతదేశ పరిశ్రమల పట్ల అసూయ లేకపోయినా, యుద్ధ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరిని వదులుకోవాల్సి వచ్చింది. ఆ రకంగా అవసరాలు, పెరుగుతూ నున్న జాతీయ ఉద్యమం భారత దేశ పారిశ్రామికీకరణని, అయిష్టంగా నైనా సాధించాయి. పారిశ్రామిక మౌళిక సదుపాయాల కల్పన మాత్రం పూజ్యం అని చెప్పాలి.

B R A O U

### 14.2.2 ఆసియాదేశాల ఆర్థిక దోపిడీ

భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదం విషయంలో వర్తించేదే ఆఫ్రో-ఆసియన్ దేశాలతో ఇతర అన్ని యూరప్ సామ్రాజ్యవాద దేశాల విషయంలోనూ వర్తిస్తుంది. సామ్రాజ్యవాదులు తమ ప్రయోజనాలకు అనుకూలంగా వుండే ఆర్థిక లేదా పారిశ్రామిక అభివృద్ధినే చూశారు గాని, వలస ప్రజ స్థితిగతుల్ని మెరుగుపరుద్దామని మాత్రం కానేకాదు. రైల్వేలని నిర్మించినా, రవాణా, ప్రసార సౌకర్యాన్ని కలిగించినా సైనిక పటాలాల్ని త్వరత్వరగా తరలించడానికీ, కీలక సమాచారాన్ని గబగబా చేరవేసుకోవడానికీ, లేకపోతే సామ్రాజ్యవాద దేశానికి అవసరమైన ముడిసరుకుని త్వరగా సరఫరా చేసుకోవడానికీ చేసుకున్న ఏర్పాట్లేగాని ప్రజలకు సౌకర్యాలు కలిగించాలని కాదు. పాలకులకు కావాల్సింది ప్రజల అవసరాలు కాదు, సామ్రాజ్యవాద అవసరాలే.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1

1. తృతీయ ప్రపంచం అంటే ఏమిటి?

...................................................................................................................................................

...................................................................................................................................................

...................................................................................................................................................

...................................................................................................................................................

2. వలసలలో బ్రిటిష్ పాలకులు ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి చేపట్టిన చర్యల వెనుకగల ప్రధాన ఆశయం ఏది?

...................................................................................................................................................

...................................................................................................................................................

...................................................................................................................................................

...................................................................................................................................................

## 14.3 తృతీయ ప్రపంచదేశాలు స్వతంత్రమవడం, వాటి అభివృద్ధి సమస్యలు

వలసవాద దేశాలని రెండవ ప్రపంచ యుద్ధం ఓ మాదిరిగా బలహీన పరిచింది. జాతీయ విమోచనోద్యమాల పుణ్యమా అని తృతీయ ప్రపంచ దేశాలు అదే సమయంలో స్వాతంత్ర్యం పొందాయి. దానితో వాటికిగా అవి అభివృద్ధిచెందే అవకాశం వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినా వాటికి అభివృద్ధి చెందడానికి అవసరమైన పెట్టుబడులు, సాంకేతిక నైపుణ్యాలు, పరిజ్ఞానం లేకపోయాయి. దానితో అవి మునుపటి సామ్రాజ్య వాద దేశాల మీదా, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి లాంటి అంతర్జాతీయ సంస్థలమీదా ఆధారపడ్డాయి. ఈ అంతర్జాతీయ ద్రవ్యసంస్థల మీద పూర్వ సామ్రాజ్యవాద దేశాల పట్టు గట్టిగా వుంది. అవి అందించే సహాయం మీద అవి షరతులు పెట్టేవి. షరతులతో అనుసంధించిన ఈ సాయం వల్ల తృతీయ ప్రపంచ దేశాలకు కార్యకలపాల స్వేచ్ఛ కుంచించుకు పోతుంది. ఈ వెనకబడిన దేశాలని ఆదుకోవడానికి యు.ఎస్.ఎస్.ఆర్. (రష్యా) ముందుకు వచ్చింది.

### 14.3.1 మూడవ ప్రపంచ దేశాలలో రాజకీయ, ఆర్థికాభివృద్ధి

తృతీయ ప్రపంచ దేశాలకి స్వాతంత్ర్యం వచ్చింది. కాని ఆ తార్వాతి దశాబ్దాల్లో వేగంగా అభివృద్ధి చెందడానికి తగిన రీతిలో మూలధన సంచయనం పెరుగలేదు. అలాగే ఈ దేశాల మధ్య జరిగిన యుద్ధాలు, అంతర్యుద్ధాలు అభివృద్ధికి ఆటంకంగా మారింది. పాశ్చాత్య దేశాలు (అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, బెల్జియం లాంటివి) ఈ దేశాల మధ్య యుద్ధాలకి ఉసిగొల్పేవి. లేకపోతే అంతర్యుద్ధాలకు పొగరాజేసేవి. భారత-పాకిస్థాన్ యుద్ధాలు, అరబ్- ఇజ్రాయిలీ యుద్ధాలు, ఉత్తర దక్షిణ కొరియాల మధ్య యుద్ధాలు కాంగోలోని అంతర్యుద్ధం లాంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

BRAOU

ఈ దేశాల్లో చాల మట్టుకు అర్థికాభివృద్ధికి అవసరమైన స్థానిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తయారుచేసుకోలేకపోయాయి. పాశ్చాత్యదేశాల సాంకేతిక విజ్ఞానంలో శ్రామిక అవసరం అంతగా వుండదు. ఈ దేశాల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఆ పరిజ్ఞానం ఉపయోగపడదు. వాటి ఖర్చు సంగతి అలా వుంచినా. సమస్య ఏమింటే పాశ్చాత్యదేశాల మూలధన సాంద్రిత సాంకేతిక పరిజ్ఞానానికి మూడవ ప్రపంచ దేశాలకు అవసరమైన శ్రమ సాంద్రిత సాంకేతిక పరిజ్ఞానం పోటీగా నిలిచింది. ఇదీ తృతీయ ప్రపంచానికి కావలసింది. ఇటీవలి కాలంలో, సరళీకృత ఆర్థిక విధానం సాకుతో బహుళ జాతి కంపెనీలు ఈ వర్ధమానదేశాల మార్కెట్లలోకి ప్రవేశిస్తున్నాయి. అవి తమ పట్టు బిగించి, స్థానిక పరిశ్రమలకు పోటీగా నిలుస్తున్నారు. ఆఖరికి వినిమయ వస్తువుల రంగంలో కూడా. అసలు ఏ పరిజ్ఞానం గాని, అంత అభివృద్ధి చెందిన పరిజ్ఞానం గాని అవసరమే లేని రంగం ఇది. కొంతమంది అభిప్రాయంలో సరళీకృత ఆర్థిక విధానం, అర్థిక సామ్రాజ్యవాదానికి ఊతం కారాదు. లేనట్లయితే అది ఆమోదయోగ్యం కాకపోవడం అటుంచి ప్రజల నిరసనకు ప్రత్యక్షంగా దారితీసి చెడుగా పరిణమిస్తుంది. ఏ ప్రజాస్వామ్య ప్రభుత్వమూ దీన్ని ఉపేక్షించలేదు. సరళీకృత ఆర్థిక విధానం వేరే మార్గాల ద్వార వలస దోపిడీ కొనసాగింపు చేయకూడదు. కొందరు భయపడుతున్నట్టు సరళీకృత ఆర్థిక విధానం (Liberalisation) వలసవాదానికి దారి తియ్యకూడదు.

చాలా తృతీయ ప్రపంచ దేశాలు పశ్చిమ దేశాల రాజకీయ వ్యవస్థల్ని అనుకరించాయి. కాని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఓ విషయం తెలుస్తుంది. అనువుగాని నేలమీద ఈ రాజకీయ వ్యవస్థలు, ప్యాషన్ మొక్కల్లా కనిపిస్తాయి. ఎంత అందంగా రాసుకున్నా ప్రజాస్వామిక రాజ్యాంగం అంత సహాయకారి కానేరదు. ప్రజాస్వామిక నీతిలో ప్రజాహితం కంటే ఎక్కువగా సొంత లాభం ఉండకూడదు. ఎన్నికల తీర్పును శిరసావహించాలి. న్యాయం వేగంగా జరిగి వ్యయ పూరితం కాకుండా వుండాలి. ఉద్యోగిస్వామ్యం జవాబుదారీ తనంతో వుండాలి. పరిపాలనలో బాధ్యత పారదర్శకత వుండాలి. హస్తిమశకాంతర హెచ్చుతగ్గులు వుండకూడదు, ఆదాయం, సంపద విషయాల్లో అసమానతలు తొలగించాలి. చట్టాన్ని గౌరవించడం వుండాలి, చట్టం పని తీరులో జోక్యం చేసుకోకూడదు. పూర్తి పత్రికా స్వేచ్ఛ వుండాలి. ఇవి సూచన ప్రాయమైన కొన్ని నిబంధనలు మాత్రమే (ఇవీ సర్వం సంపూర్ణం కావు). ప్రజాస్వామ్యం సంతృప్తికరంగా పని చెయ్యాలంటే అవసరమైనవి ఇవి. ప్రజాస్వామిక పద్ధతులకు మనసా వాచాకర్మణాపాలకులూ, పాలితులూ కూడా నిబద్ధమై వుండాలి.

## 14.3.2 లాటిన్ అమెరికా దేశాలు

లాటిన్ అమెరిగా దేశాలు 16వ శతాబ్దాంలోనే యూరప్ రాజ్యాలకు వలసలుగా మారాయి. విజయవంతమైన పోరాటాల ద్వారా 19వ శతాబ్దంలో అవి స్వాతంత్ర్యం పొందాయనీ ముందే తెలుసుకున్నాం. స్పెయిన్, పోర్చుగల్ దేశాలు ప్రధానంగా లాటిన్ అమెరికా దేశాలమీద సామ్రాజ్యవాద ఆధిపత్యం కలిగివుండేవి. ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో వున్న ఇతర సామ్రాజ్యవాద దేశాల మాదిరిగానే స్పానిష్, పోర్చుగీస్ దేశాలు లాటిన్ అమెరికా దేశాలను తమ పెత్తనంలో వుంచుకోవడం, కొల్లగొట్టడం జరిగింది. అయితే లాటిన్ అమెరికా దేశాలకు స్వాతంత్ర్యం ముందే వచ్చింది. ఆ రకంగా ఆఫ్రో - ఆసియా దేశాల కంటే అవి గుడ్డిలో మెల్లగా వున్నాయి. సగటు ఆయుఃప్రమాణం, అక్షరాస్యతా స్థాయి ఆఫ్రో - ఆసియా దేశాల్లో కంటే యెక్కువ. అయినప్పటికీ కూడా అరవైయవ దశాబ్దం ఉత్తరార్థం దాకా ఆర్థిక దోపిడీ ఎంత కర్కశంగా వుండేదీ క్యూబా ఉదాహరణ తెలియజేస్తుంది. పేరుకు క్యూబా స్వతంత్ర దేశమే, కాని అక్కడి పొలాలు అమెరికా పెట్టుబడిదారీ చక్కెర మిల్లుల చేతుల్లో వుండేవి. ఆ రకంగా క్యూబా ఒకే పంట ఆర్థిక వ్యవస్థ వున్న దేశం అయింది. అక్కడి పనివాళ్లకి సంవత్సరం పొడుగూతా చేతినిండా పని వుండదు. అప్పుడు బాటిస్టా (Batista) స్థానంలో ఫైడెల్ కాస్ట్రో (Fidel Castro) అధ్యక్షుడు. ఏడు చక్కెర మిల్లులని జాతీయం చేశాడు. ఆర్థిక వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించాడు. ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని, ఆ రకంగా పనివాళ్లకు సంవత్సరమంతా పని దొరికింది. ఆగ్రహించిన అమెరికన్ పెట్టుబడి దార్లు క్యూబాకు వ్యతిరేకంగా సైనిక చర్య జరిపించాలనుకున్నారు. అపఖ్యాతి పాలైన "బే ఆఫ్ పిగ్స్" (Bay of Pigs) దండయాత్ర అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ సమయస్ఫూర్తి జోక్యంతో భగ్నమైంది.

BRAOU

### 14.3.3 ఆఫ్రికా దేశాలు

అఫ్రికాలో కనిపించే మరో ఉదాహరణ చూస్తే సామ్రాజ్యవాదం ఎత్తులు బోధపడతాయి. స్వాతంత్ర్యం ఇచ్చినా పూర్వపు వలస మీద తన ఆర్థిక పెత్తనాన్ని నిలబెట్టు కోవడానికి అవి ప్రయత్నించాయి. ఆ ప్రయత్నంవల్ల దేశం అంతర్యుద్ధంలో ఎలా రగిలిపోయిందో, కాంగోని చూస్తే ఈ సంగతి తెలుస్తుంది. కాంగో తొంభైయేళ్ళ వలస దాస్యం తర్వాత 1960లో బెల్జియం నుంచి స్వతంత్రం పొందింది. పాట్రిస్ లుముంబా (Patrice Lumumba) దేశ అధ్యక్షుడయ్యాడు. ఆయన కేంద్ర మినెరె (Union Minere) కంపెనీని జాతీయం చేశాడు. రాగి గనుల మీద ఆ కంపెనీకి గుత్తాధిపత్యం వుంది. ప్రపంచంలో రాగి నిక్షేపాల్లో మూడింట రెండు వంతులు కాంగోలోనే వున్నాయంటారు. బ్రిటీష్, ఫ్రెంచి, బెల్జియం పెట్టుబడిదార్ల తలరాతలు ఆ కంపెనీతోనే ముడిపడి వున్నాయి. వాళ్లు కతంగ (Katanga) రాష్ట్ర అధ్యక్షుడైన మొజిషే త్సాంబే (Mgzishe Tshombe) కి వుసిగొల్పారు. కతంగ కాంగోలోని ఆరు రాష్ట్రాల్లో ఒకటి. త్సాంబే అధ్యక్షుడు లుముంబాకి వ్యతిరేకంగా తిరుగుబాటు చెయ్యాలి. చేస్తే అతన్ని దేశాధ్యక్షుణ్ణి చేస్తారు. వాళ్లు మినెరె కంపెనీ యూరప్‌నుంచి డబ్బుకుమ్మరించి కిరాయి రౌడీలను (Merceneries) కతంగా రాష్ట్రంలోకి తెప్పించింది. లుముంబా సైన్యాలకీ, త్సాంబే సైన్యాలకీ మధ్య అంతర్యుద్ధం చెలరేగింది. అంతర్యుద్ధంలో ఎంతో మంది హతులయ్యారు. పాట్రిస్ లుముంబాకూడా హతుడయ్యాడు. ఆయన భార్య గర్భిణి, ఆమెని కిరాయిదార్లు తొక్కి చంపేశారు. ఈ సంఘటన యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. ఐక్యరాజ్య సమితి జోక్యం చేసుకుంది. సెక్రటరీ జనరల్ డాగ్ హమ్మర్షెల్డ్ నౌలగోకి (Dag Hammerskjocld) పరిశీలనార్థం వెళ్ళాడు. ఆయన విమానం కాంగో అడవుల్లో కూలిపోయింది. ఆయన చనిపోయాడు. ఐక్యరాజ్య సమితి అభ్యర్థన మేరకు భారత సైన్యం, సీనియర్ పౌర అధికార్లు భారతదేశంనుంచి కాంగో వెళ్ళారు. శాంతి భద్రతలు స్థాపించారు.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. సరళీకృత ఆర్థిక విధానం వల్ల గల అపాయాలు ఏమిటి?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

2. ఒకే పంట ఆర్థిక వ్యవస్థగల దేశంగా క్యూబాను ఎందుకు వర్ణించబడింది?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

3. కాంగోలోని పౌర యుద్ధానికి గల కారణాలు ఏమిటి?

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

.......................................................................................................................

BRAOU

## 14.4 భారత జాతీయోద్యమం

భారతదేశం కూడా చాలా ఆఫ్రికా, ఆసియా దేశాలు మాదిరీ బ్రిటిష్ సామ్రాజ్యవాద దౌర్జన్యాలు అనుభవించింది. భారత జాతీయ కాంగ్రెస్ 19వ శతాబ్దం (1885) ఆఖర్లో ఏర్పడింది. మొదట్లో అది బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు సంస్కరణల కోసం "అర్జీలు, విన్నపాలు" చేస్తూ వుండేది. పాలనలో మరింత భాగస్వామ్యం కావాలని అర్థించేది. తర్వాత తర్వాత భారత రాజకీయ రంగం మీదికి మహాత్మగాంధీ రాకతో కాంగ్రెస్ మరింత విశాల పునాది ఏర్పాటు చేసుకుంది. అంతకు ముందు అది సమాజంలోని పై వర్గాలకే పరిమితమై వుండింది. అంటే పాశ్చాత్య విద్య నభ్యసించిన శిష్టవర్గాలకు మాత్రమే. తొలినాటి "సంస్కరణ" విధానం స్థానంలో తీవ్రవాద సిద్ధాంతం వచ్చింది. "పూర్ణ స్వరాజ్" నినాదం వచ్చింది. అర్జీలు, విన్నపాలు పోయాయి. అధికార వర్గంతో ప్రత్యక్షంగా ముఖాముఖీ తలపడే దశ వచ్చింది. మరింత తీవ్రమైన రూపం తీసుకుంది. మహాత్మగాంధీ "కరో యా మరో" (సాధిద్దాం లేదా చనిపోదాం) అన్న నినాదం పతాక స్థాయికి చేరుకుంది. ఈ సమయంలోనే కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విధానాన్ని ఆమోదించింది. అన్ని దేశాలతోనూ దృఢమైన సంబంధాలు పెంపొందించుకోవడం అనేదే సహజంగా తలెత్తే విషయం. అవీ భారతదేశంలాగానే సామ్రాజ్య వాద బాధిత దేశాలు. అందుచేత ఆఫ్రికా, ఆసియా దేశాల పలసలు ప్రత్యేక స్థానం పొందాయి. జవహర్‌లాల్ నెహ్రూ సామ్రాజ్యవాద బాధితదేశాల వాణిగా ప్రస్తుతి కెక్కాడు. గాంధీజీ, నెహ్రూ, ఇతర నాయకులు అంతర్జాతీయ దృక్పథం సంపూర్ణంగా వున్న వాళ్లు.

"జాతీయవాదం అంటే నాదేశం స్వతంత్రం కావాలనే నా భావన. అవసరం అయితే, యావత్ మానవాళి మనుగడకోసం నా దేశం ఆత్మార్పణ చేసుకోగలగాలి. ఇక్కడ జాతి విద్వేషానికి తావులేదు. అదే మన జాతీయవాదం కావాలి. "నేను యావత్ ప్రపంచం దృష్టితో ఆలోచిస్తాను. నా దేశ భక్తిలో మానవాళిహితం సామాన్యంగా ఇమిడి వుంది. అందుచేత భారతదేశానికి నా సేవలో మానవాళి సేవలూ వున్నాయి" అన్నాడు గాంధీజి.

### 14.4.1 భారత విదేశాంగ విధానం, జవహర్ లాల్ నెహ్రూ

1927లో బ్రస్సెల్స్‌లో వలస దేశాల మహాసభ జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ ఆ సభలో పాల్గొన్నారు. ప్రపంచం పట్ల భారతవైఖరి పరిణామంలో అది ఒక ముఖ్య ఘట్టం. నెహ్రూ ఆ మహాసభలో భారత జాతీయ కాంగ్రెస్ ప్రతినిధిగా పాల్గొన్నాడు. అనేక ఆఫ్రికా, ఆసియాదేశాల జాతీయోద్యమాల నాయకులు ఆ మహాసభకు హాజరు అయ్యారు. వాళ్లతోబాటు యూరప్‌లోని శ్రామిక, సోషలిస్టు ఉద్యమాల నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు.

నెహ్రూకి వలస పీడిత దేశాల నాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఈ వ్యక్తిగత సంబంధాల వల్ల 1947లో స్వాతంత్ర్యం వచ్చాక లాభం కలిగింది. ఆ మహాసభ నుంచి నెహ్రూ సోవియట్ రష్యా వెళ్లాడు. అక్కడ సోవియట్ సోషలిస్టు రాజ్య స్థాపన దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్నాడు. దారిద్ర్య నిర్మూలనలో సోవియట్ రష్యా చేసిన ప్రయత్నాలు ఆయన్ని ముగ్ధుణ్ణి చేశాయి. జనాలకు తిండి, బట్ట, వసతి లాంటి కనీస అవసరాలని సమకూర్చడంలో జరగే ప్రయత్నాలూ ఆయన్ని ఆకర్షించాయి. ఆరోగ్యం విషయంలోనూ అంతే.

దేశాలు పరస్పరం ఆధార పడి వుండడం గురించి నెహ్రూకు స్పష్టమైన అవగాహన వుంది. ప్రపంచమంతా ఒకటేనని ఆయన నమ్మాడు.

"ప్రజావ్యవహారాల్లో నిమగ్నమైన బుర్రవున్న వాళ్లందరికీ తెలుసు. ఆధునిక ప్రపంచం నన్ను ముట్టుకోకు నామాల కాకి అంటూ గిరిగీసి కూర్చోలేదు. ఆఫ్రికాలోని ఎడారుల్లో, మరు భూముల్లో జరిగిన సంఘటనలు సుదూర ప్రాంతాల్లో మార్మోగుతాయి. వాటి నీడలు యూరోప్ మీద పరచుకుంటాయి. తూర్పు నైజీరియాలో పేలిన గండు ప్రపంచానికి నిప్పు అంటించవచ్చు. భారతదేశం, చైనా ప్రపంచరాజ్యాలు. వాటిని ఉపేక్షించడం, వాటి ప్రాముఖ్యాన్ని కుదించడం అంటే దయనీయమైన అజ్ఞానాన్ని ప్రదర్శించడమే మనం అందరం బాధపడుతూ వున్న అసలు జబ్బుని పూర్తిగా అర్థం చేసుకోలేక పోవడమే" నని జవహర్‌లాల్ నెహ్రూ అన్నారు.

భారత జాతీయోద్యమ నాయకులకు ఆధునిక ప్రపంచం గురించి, దీన్ని రూపొందించిన చారిత్రక శక్తుల గురించి, స్వాతంత్ర్య పోరాటాల-తప్పని సరి విజయాల గురించి, ప్రపంచంలో భారతదేశ పాత్ర గురించి తెలుసు. స్వాతంత్ర్యానంతర దశలో భారతదేశం దివ్యమైన పాత్ర వహించింది.

స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి విదేశాంగ విధానం రూపొందించు కోవాల్సి వచ్చింది. విదేశాంగ విధానం ఆంతరంగిక విధానానికి విస్తరింపు లేదా దాన్నుంచి ఆవిర్భవించింది. ఏమంటే అంతర్జాతీయ వ్యవహారాలకు సరైన ప్రతిస్పందన అది. దేశ ఆర్థిక అభివృద్ధికి ఎన్నడు వుండనంత పరిగణన ఇప్పుడు వచ్చింది.

అభివృద్ధి కార్యక్రమాలు శాంతియుత పరిస్థితుల్లోనే అంతర్జాతీయ సహకార వాతావరణంలోనే సాగుతాయి. రెండవ ప్రపంచ యుద్ధం 1945లో ముగిసింది. అయినా వెంటనే శాంతి నెలకొనలేదు. తీవ్రమైన ప్రచ్ఛన్న యుద్ధం వచ్చింది. ఇంగ్లాండ్, అమెరికా లాంటి పాశ్చాత్య దేశాలు ఒక వైపున, తూర్పు యూరప్, చైనా సోషలిస్టు దేశాలు రష్యా నాయకత్వం కింద మరోవైపున వున్నాయి. ప్రచ్ఛన్న యుద్ధం వల్ల ఆఫ్రికా, ఆసియాలోని దేశాల శాంతిని ప్రమాద పూరితం చేసింది.

జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ తొలి ప్రధాని. ఆయనే అలీన సిద్ధాంత విదేశాంగ విధానాన్ని రూపొందించాడు. కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన ఆఫ్రికా, ఆసియాలలోని సాధ్యమైనన్ని ఎక్కువ **దేశాలని** అమెరికా, రష్యాలు తమవైపు చేర్చుకోవాలని తన శిబిరం పెరగాలని చూశాయి. ప్రపంచం రెండు శత్రు శిబిరాలుగా విడిపోవడం ప్రమాదకరం. ఆంగ్లో - అమెరికన్ శిబిరానికీ, రష్యన్ శిబిరానికీ మధ్య వైషమ్యాల్ని తొలగించాలనీ, ఆ వైషమ్యాలు అర్థరహితమైందనీ నెహ్రూ భావించాడు. దాని వల్ల ప్రపంచ శాంతికి భంగం కలుగుతుంది. ఆఫ్రో ఆసియా దేశాల స్వాతంత్ర్యం, అభివృద్ధి ప్రమాదంలో పడతాయి. అందుకని ఆయన అలీన సిద్ధాంతం **రూపొందించాడు** అంటే ఈ ఉద్యమంలో నున్న దేశాలు ఏ వైరి శిబిరంలోనూ చేరవు. అంతర్జాతీయ సమస్యల్ని వాటి వాటి సన్నివేశ, యోగ్యతల్ని బట్టి అలీన దేశం నిర్ణయించుకుంటుంది. ఈ విధానం చాలా ఆఫ్రికా, ఆసియా దేశాల్ని ఆకర్షించింది. యుగోస్లావియా యూరప్ దేశమే. మార్షల్‌టిటో నాయకత్వం కింద నున్న ఆ దేశం ఈ విధానాన్ని అనుసరించింది. అలీన దేశాల సంఖ్య క్రమేపీ 100కు పెరిగింది. మొదట్లో ఆంగ్లో అమెరికన్ శిబిరం, రష్యా శిబిరం ఈ విధానాన్ని అసహ్యించుకున్నాయి. క్రమేణా ఈ విధానాన్ని ఉపయోగకరమైన మధ్యవర్తిత్వ పాత్ర వహించే దానిగా అంగీకరించాయి. ఆ రకంగా కొరియా యుద్ధంలో, వియత్నాం సంఘర్షణలో, కాంగో అంతర్యుద్ధంలో అనేక దేశాలు భారతదేశ సహాయాన్నీ, పలుకుబడినీ ప్రశంసించాయి.

భారతదేశ విదేశాంగ విధానం సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకిస్తుంది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ సైన్యాలు ఇండోనేషియానుంచి సైన్యాన్ని తరిమేసి తమ ఆధిపత్యాన్ని స్థాపించుకున్నాయి. యుద్ధం తర్వాత హాలండ్ సైన్యాలు మళ్లీ ఇండోనేషియాని ఆక్రమించుకోవాలని చూసాయి. అప్పుడు జవహర్ లాల్ నెహ్రూ 1949లో హాలండ్ దాడిని ఖండిస్తూ ఢిల్లీలో ఆఫ్రో-ఆసియా దేశాల సమావేశం జరిపించాడు. అంతర్జాతీయ ప్రజాభిప్రాయాన్ని అలాగే ఐక్యరాజ్యసమితి తోడ్పాటుని ఇండోనేషియాకు అనుకూలంగా సంఘటితం చేశారు. హాలండ్ **వెనుకడుగు** వెయ్యాల్సి వచ్చింది. భారతదేశం స్వాతంత్ర్యం కోసం వలస దేశాలకు అండగా నిలిచింది. వర్ణవివక్షకు వ్యతిరేకంగా, వర్ణ సమానత్వాన్ని చాటింది. ముఖ్యంగా దక్షిణ ఆఫ్రికాలో, దక్షిణాఫ్రికా వర్ణ వివక్ష లేదా జాతి వివక్ష (Apartheid) విధానాన్ని వ్యతిరేకించింది. దీన్ని అన్ని అంతర్జాతీయ సమావేశాల్లోనూ తూర్పార బట్టింది. భారతదేశం విముక్తి కోసం పోరాడింది. అందుచేత జాతీయ విమోచన పోరాటాలని ఉపేక్షించలేదు. ఆ రకంగా తూర్పు, పాకిస్తాన్ బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించడానికి దోహదం చేసింది.

## 14.4.2 పంచశీల – సహజీవన సిద్ధాంతం

భారతదేశం సహజీవన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. ప్రజలు ఏ దేశంలోనైనా తమకు నచ్చిన ఆర్థిక రాజకీయ విధానాలని అనుసరించవచ్చునన్న హక్కుని గుర్తించడం ఇందులో వుంది. ఈ సిద్ధాంతం విభిన్న సిద్ధాంతాల్ని



BRAOU

ప్రతిబింబిస్తుంది. అంటే పెట్టుబడిదారీ విధానాన్నీ, కమ్యూనిజాన్నీ, "నీకంటే పవిత్రుణ్ణినే"నన్న ధోరణిని ఎండగడుతుంది. పంచశీలల్లో అయిదు సూత్రాలున్నాయి. భారత ప్రధాని నెహ్రూ, చైన ప్రధాని చౌ-ఇయన్‌లై (Chow-E-N-Lai) 28-6-1954లో ఒక సంయుక్త ప్రకటన జారీచేశారు. అదులో

1. ఒకరి సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను మరొకరు గుర్తించడం.
2. ఒకరిమీద ఒకరు దాడి చెయ్యకుండా వుండడం.
3. ఒకరి అంతరంగిక విషయాల్లో మరొకరు జోక్యం చేసుకోక పోవడం
4. పరస్పర సహకారాన్ని, సమానత్వాన్ని కోరుతూ పని చెయ్యడం.
5. త్రికరణ శుద్ధిగా సహ జీవన సిద్ధాంతాన్ని అనుసరించడం.

ఈ అయిదు సూత్రాలనీ తర్వాత బాన్‌డుంగ్ (Bandung) సమావేశంలో ఇండోనేషియాలో మరింత విస్తృత దేశాధినేతల సమావేశంలో ఆమోదించారు. పార్టీ హద్దులని దాటి అంతర్జాతీయతను పెంపొందించడం ఆదేశిక సూత్రాలకు అనుగుణంగానే వుంది. అంతర్జాతీయ సంస్థలో ప్రపంచ శాంతికోసం ప్రభుత్వం కృషి చెయ్యాలని వాటిలో వుంది.

ఈ సూత్రాలు విదేశాంగ విధానంలో భాగంగా వున్నవి. పాకిస్థాన్ సైనిక చర్యల వల్ల (1948, 1965, 1971, 1990లలో), చైనా (1962) సైనిక చర్యవల్ల దెబ్బతింది. ఏమైనా, ఆచరణకు అనురూపంగా వుండాల్సిన అవసరం వల్ల భారతదేశం తన రక్షణను పటుతరం చేసుకోవాల్సి వచ్చింది. ఇందులో ఉత్తమ శ్రేణి పరిశోధన కూడా వుంది. దీనివల్ల భారత్ అణు శక్తినీ, క్షిపణి శక్తినీ సమకూర్చుకుంది. ఇవాళ బాగా పారిశ్రామిక వంతం అయిన 10 దేశాల్లో భారత్ ఒకటి. ప్రపంచంలో అతి పెద్ద సైనిక శక్తుల్లో నాల్గవది. శాస్త్రీయ ప్రతిభావిశేషాల నిధిగా మూడవది. ఇవాళ భారతదేశం వైద్య రంగంలో, ఇంజనీరింగ్‌లో, సాంకేతిక పరిజ్ఞానం విషయంలో మేలైన సంస్థల్ని అభివృద్ధి చేసుకుంది. చాలా అసియా, అఫ్రికా దేశాలు ప్రజాస్వామిక చట్రంలో అభివృద్ధికి అనుకరించ వలసిన దేశంగా భారత దేశాన్ని పరిగణిస్తున్నాయి.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

1. అలీన విధానం అంటే ఏమిటి? అందుకు నెహ్రూ చేసిన ప్రయత్నాలు ఏమిట?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

2. పంచశీల సూత్రాలను పేర్కొనండి.

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 14.5. ముగింపు

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాతి పరిస్థితుల్లో తృతీయ ప్రపంచ దేశాలు ఆవిర్భవించాయి. అప్పటికి వలస వాదం నీరసపడింది. ఈ దేశాలు ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాల్లో వున్నాయి. ఈ దేశాలు



BRAOU

వలస వాద నిరంకుశత్వాన్ని వదిలించుకోగానే, జాతీయ పునర్నిర్మాణ పథంలో రాజకీయ, ఆర్థిక, సామాజికాభివృద్ధి కార్యక్రమాల్ని ప్రారంభించాయి. ఈ దేశాలు తమ విదేశాంగ విధానంలో సైనిక శిబిరాలకు మధ్య సమదూరంలో వుండే విధానాన్ని అనుసరించాయి. అలీన విధానాన్ని అనుసరించాయి. భారతదేశం స్వాతంత్రంపొంది, పంచశీల ఆధారంగా ఇరుగు పొరుగు దేశాలతో మైత్రీ పూర్వక సంబంధాలు స్థాపించుకుని దక్షిణ ఆసియాలో బలమైన శక్తిగా రూపొందింది.

## 14.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

**అభ్యాసం – 1**

1. జవాబు కోసం 14.1, 14.2 చూడండి.
2. జవాబు కోసం 14.2.2 చూడండి.

**అభ్యాసం – 2**

1. జవాబు కోసం 14.3.1 చూడండి.
2. జవాబు కోసం 14.3.2 చూడండి.
3. జవాబు కోసం 14.3.3 చూడండి.

**అభ్యాసం – 3**

1. జవాబు కోసం 14.4.1 చూడండి.
2. జవాబు కోసం 14.4.2 చూడండి.

## 14.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I ఈ కింది వాటికి 30 పంక్తుల్లో జవాబులు రాయండి:

1. తృతీయ ప్రపంచదేశాలంటే ఏమిటి? రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో వాటి ఆవిర్భావం గురించి రాయండి.
2. భారత జాతీయోద్యమాని దృష్టిలో వుంచుకొని వలసలు నడిపిన సామ్రాజ్య వాద వ్యతిరేక పోరాటాల గురించి రాయండి.
3. స్వతంత్ర భారత దేశం అనుసరించిన రాజకీయ ఆర్థిక విధానాల గురించి రాయండి.

II. ఈ కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి:

1. మూడు ప్రపంచ దేశాలు ఏమిటి? వాటి విభజన ఎలా జరిగింది?
2. క్యూబా ఆర్థికాభివృద్ధిపై సంక్షిప్త వ్యాసం రాయండి.
3. కాంగో సంక్షోభం అంటే ఏమిటి?
4. పంచశీల సూత్రాల గూర్చి వివరించండి.

BRAOU

BRAOU

# ఖండం IV

## భారతదేశ అభివృద్ధి సమస్యలు

BRAOU



INDIA
PHYSIOGRAPHIC REGIONS
PAKISTAN
INDIAN DESERT
TROPIC OF CANCER
BANGLADESH
BURMA
ARABIAN SEA
BAY OF BENGAL
SRI LANKA
THE HIMALAYAS
THE PENINSULAR PLATEAU
THE GREAT PLAIN AND COASTAL PLAINS
70°
80°
85°
90°
95°
35°
30°
25°
20°
15°
10°N
75°E

# భాగం-15 భారతదేశ భౌగోళిక లక్షణాలు

విషయక్రమం

15.0 లక్ష్యాలు

15.1 పరిచయం – ప్రదేశం, విస్తీర్ణత

15.2 మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలు

15.2.1 హిమాలయ పర్వతాలు

15.2.2 మైదాన ప్రాంతాలు

1.5.2.3 ద్వీపకల్పం

15.3 వాతావరణం

15.4 వనరుల ప్రాంతీయ అసమానతలు, వాటి ఉపయోగం

15.5 ముగింపు

15.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

15.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 15.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- భారత ఉపఖండం ప్రధాన భౌగోళిక లక్షణాలను గుర్తించగలుగుతారు.
- దేశ ఏకత్వంలో గల భౌతిక వైవిధ్య స్వభావాన్ని వివరించ గలుగుతారు.

## 15.1 పరిచయం – ప్రదేశం, విస్తీర్ణత

BRAOU

నైసర్గిక భిన్నత్వాలలోని ఏకత్వ ప్రతీకయే భౌగోళిక స్వరూపం. సామాజిక, ఆర్థిక సాంస్కృతిక భిన్నత్వాలు, ప్రాంతాల, అంతర్గత ప్రదేశాలు భారతదేశ భౌగోళిక స్వరూపానికి తోడుగా వున్నాయి.

భారతదేశం 8° 4' ఉత్తర **అక్షాంశము** నుండి 37° 6' ఉత్తర అక్షాంశము వరకు, 68° 7' తూర్పు రేఖాంశం నుండి 97°25' తూర్పు రేఖాంశాల మధ్య గల 3.2 మిలియన్ల చదరపు కిలో మీటర్ల భూభాగంలో విస్తరించి వుంది. ఉత్తర దక్షిణాల మధ్య గల నైసర్గిక దూరం సుమారు 3,200 కిలో మీటర్లకు పైగా వుంది. అలాగే తూర్పు పడమరల మధ్య దూరం 3000 కిలో మీటర్లకు పైగా వున్నది.

భారతదేశ భౌగోళిక స్వరూపం, భారతదేశపు పొరుగు రాజ్యాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను కూడా కలుపుకొని దక్షిణ మధ్య ఆసియాకు చెందిన మహా ద్వీపకల్పంగా వ్యవహరింప బడుతున్నది. ఈ ద్వీపకల్పం హిందూ మహాసముద్రంలోకి చొచ్చుకొని పోయి ఉపఖండంగా కూడా వ్యవహరింపబడుతున్నది. ఉత్తర దిక్కున ఆసియాఖండ భూభాగంలో భారత దేశం ఎత్తైన శిఖరాలు గల హిమాలయ పర్వతాలచే వేరుచేయబడి ఉన్నది. పశ్చిమ దిక్కున ఆఫ్రికా ఖండం, సౌదీ అరేబియాలతోను. తూర్పు దిక్కున మైన్మార్ (బర్మా), థాయిలాండ్, మలేసియా, దేశాలు ఆస్ట్రేలియా ఖండంతో హిందూ మహాసముద్రం భారత దేశాన్ని వేరు చేస్తున్నది. భారత దేశ నైసర్గిక స్వరూపం త్రిభుజాత్మకంగా వున్నది. త్రిభుజ భూమిగా హిమాలయాలు వుంది, బంగాళఖాతం, అరేబియా సముద్రాలను వేరుపరుస్తూ భారత దేశం హిందుమహాసముద్రంలోకి చొచ్చుకొని పోయినట్లుగా వున్నది. భారత ద్వీపకల్పం దక్షిణంగా హిందూ మహాసముద్రంలోకి

చొచ్చుకొని పోయినట్లు వున్నందున దేశానికి దాదాపు 6040 కిలో మీటర్ల తీరరేఖలు (Coastal line) ప్రసాదించింది. భారత దేశపు భూసరిహద్దులు తీర రేఖను మించి 15,200 కి.మీ. దూరం వరకు విస్తరించి వున్నది. సుదీర్ఘంగాను, విస్తృతంగాను పర్వత ప్రాంతాలు వున్న భూసరిహద్దు కనుమలున్న కొద్ది చోట్ల తప్ప మిగతా ప్రాంతంలో భారతదేశాన్ని మిగతా పొరుగు రాజ్యాల నుండి వేరు పరుస్తున్నది. దేశంలో కూడా ప్రాంతాల మధ్య దూరం విస్తారంగా వున్నందువల్ల ప్రాంతాల మధ్య భేదాలు బాగా కన్పిస్తుంటాయి. అయితే నైసర్గికమైన భేదాలే ఈ రోజుల్లో దృఢమైన అటంకాలు కావు. ఆధునిక శాస్త్ర పరిజ్ఞానం దూరాన్ని జయించింది. వార్తా సౌకర్యాలలోను, రవాణా సాధనాలలోను వచ్చిన విప్లవాత్మకమై మార్పు దూరాన్ని కన్పించకుండా మాయం చేశాయి. భూగోళమందు భారతదేశం ఆసియా, యూరోపు, ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఖండాలకు మధ్యభాగాన ఉండటమేగాక, అంతర్జాతీయ వాణిజ్య మార్గాలకు చాల దగ్గరలో వున్నది. అలాగే భారతదేశం వివిధ సంస్కృతులకు, వాతావరణ స్థితిగతులకు జీవన సంబంధ విషయాలకు నిలయంగా వున్నది.

భారతదేశపు నైసర్గిక వైవిధ్యాలలోని స్వభావ పరిణామాలను అర్థం చేసుకోవటానికి అందుకు దోహదపడుతున్న ప్రధాన నైసర్గిక గుణాలను మనం పరిశీలించాల్సి వుంది. ప్రధాన నైసర్గిక లక్షణాలలో మృత్తికలు, వాతవరణం, నీటి పారుదల, పంట భూములు, చెట్టు చేమలు ముఖ్యమైనవి. ఆయా ప్రాంతాల పరిమాణ స్వరూపాలను బట్టి ప్రధాన నైసర్గిక లక్షణాలు పరస్పరం ఆధారపడి వుంటాయి.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

(1) భారతదేశం దక్షిణ మధ్య ఆసియాలోని ఒక మహా ద్వీపకల్పంగా ఎందుకు భావించబడుతుంది?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

## 15.2 మూడు ప్రధాన భౌగోళిక ప్రాంతాలు

భారతదేశపు ప్రధాన నైసర్గిక ప్రాంతాలు మూడు: (1) హిమాలయా పర్వతాలు, (2) గంగా, సింధు, బ్రహ్మపుత్ర నదుల మైదాన ప్రాంతాలు, (3) ద్వీప కల్పపు పీఠభూమి. ఈ పీఠభూమికి యిరు ప్రక్కలా గల తీర మైదానాలు, గోదావరి, కృష్ణ, కావేరి నదులు. పైన పేర్కొనబడిన నైసర్గిక ప్రాంతాలలో కూడా స్వాభావికమైన వైవిధ్యాలు వున్నాయి. ఆ ప్రాంతాలలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక భిన్నత్వాలు కూడా స్థానం పొందాయి. ఈ నైసర్గిక ప్రాంతాల గూర్చి కొంత వివరంగా తెలుసుకుందాం.

### 15.2.1 హిమాలయ పర్వతాలు

హిమాలయ పర్వతాలు 2,500 కిలో మీటర్ల పొడవున తూర్పున బ్రహ్మపుత్ర, పశ్చిమాన సింధు నదుల మధ్య వ్యాపించి వున్నాయి. హిమాలయా పర్వతాల భౌగోళిక విస్తీర్ణం 1,83,000 చదరపు కిలో మీటర్లు. ఉత్తర దక్షిణాలుగా హిమాలయాల మధ్య వెడల్పు దాదాపు 150 కి.మీ. నుండి 400 కి.మీ. దాక వుంటుంది. ఈ హిమాలయ పర్వత శ్రేణుల సరాసరి ఎత్తు దక్షిణాన గల పాదగిరుల వద్ద సముద్ర మట్టానికి 600 మీటర్లుగాను శివాలిక్ కొండల వరుసలు, రిడ్జిల వద్ద 6000 మీటర్లుగాను వుంటున్నది. హిమాలయా పర్వత శ్రేణులు చాలా ఎత్తైనవి కావటం వల్ల వీటి శిఖరాలు ఎల్లప్పుడూ మంచుతో కప్పబడి వుంటున్నాయి. అత్యంత ఎత్తైన లడక్ పీఠభూమి అనార్ద్ర మెట్ట ప్రాంతం. చెట్టు చేమలు లేని ప్రదేశం. ఈ పర్వత ప్రాంతాలలోనే కొన్ని ఎత్తైన శిఖరాలు వున్నాయి. వీటిలో మౌంట్ ఎవరెస్టు శిఖరం 8848 మీటర్లు, కాంచన గంగ 8598 మీటర్ల ఎత్తు వున్నాయి. హిమాచలం లేక చిన్న హిమాలయాలుగా

పేర్కొన బడుతున్న పర్వతశ్రేణులు సముద్ర మట్టానికి 5000 మీటర్ల ఎత్తులో వున్నవి. ఈ ప్రాంతాలలోనే ప్రసిద్ధి గాంచిన సిమ్లా, ముస్సోరి, నైనిటాల్ మనాలి, డలౌసీ లాంటి వేసవి విడిది పట్టణాలు నెలకొని వున్నాయి. హిమాలయాలలో హిమనినాదములు, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మంచు క్షేత్రాలు కూడా వున్నాయి. మంచు క్షేత్రాలు దాదాపు 15,500 చ.కి.మ. ప్రాంతం విస్తరించి వున్నాయి. వీటిలో పెద్దదైన గంగోత్రి హిమనినాదం దాదాపు 24 కి.మీ. దూరం వరకు వ్యాపించి వున్నది.

ఎత్తయిన హిమాలయా పర్వతాలు, మధ్య ఆసియానుండి వచ్చే చలి, వేడి గాడ్పులకు ప్రకృతి నిర్మించిన అడ్డుగోడలవలె వున్నాయి. హిమాలయా పర్వత ప్రాంతాల్లో కూడా ఎత్తు, వెడల్పులోని భేదాలను బట్టి విపరీతమైన వాతావరణ వైవిధ్యాలు నెలకొని వున్నాయి. ఎత్తులోని మార్పులకు అనుగుణంగా వాతావరణం, చెట్టు చేమల పరిస్థితులలో కూడా మార్పులున్నాయి. 12,000 అడుగులకు దిగువగల పర్వత సానువులు అరణ్యాలకు ప్రసిద్ధి కెక్కాయి. 20,000 అడుగులకు ఎత్తుగాగల ప్రదేశాలు హిమనినాదములతోను, మంచు క్షేత్రములతోను విస్తరించి వున్నాయి. ఈ రెండింటి మధ్య అనగా 20,000 అడుగులకు దిగువన 12,000 అడుగులకు ఎగువనగల ప్రాంతాలలో విస్తృతమైన పచ్చిక బయలు మైదానాలు విస్తరించి వున్నాయి. ఎత్తును బట్టి ఆయా ప్రాంతాలలో పెరుగుతున్న అడవులలోని వృక్ష సముదాయాలలో వైవిధ్యాలు వున్నాయి. 700 అడుగుల ఎత్తు దాకా ఇండియన్ సీడార్, బ్లూపైన్, వాల్నట్, విలో వృక్షాలు పెరుగుతున్నాయి. 10,500 అడుగుల ఎత్తు వరకు గల ప్రాంతాలలో కోనిఫెర్ వృక్షజాలం కన్పిస్తుంది. 12,500 అడుగుల ఎత్తు ప్రదేశాలలో బిర్చి ఆ తరువాత అల్పైన్ వృక్ష సంతతి **కన్పిస్తూంటుంది.** దేశంలోని అత్యున్నత ప్రమాణాలు కల కలపలో దాదాపు నాల్గవ వంతు కలప హిమాలయ పర్వత ప్రాంతాలలోనే దొరకుతున్నది.

హిమాలయ పర్వత ప్రాంతాలు కన్నుల విందైన కమనీయ దృశ్యాలు. మంచుతో కప్పబడిన పర్వత శిఖరాలు, విస్తృత హిమ ప్రాంతాలు, పెద్ద పెద్ద హిమనినాదములు, జలపాతాలు, 5000 అడుగుల నుండి 16000 అడుగల దాకా వుండే లోతైన లోయలు, పర్వత సానువులు, మైదానాలు చూడముచ్చటగా వుంటాయి. సముద్రమట్టానికి 1600 మీటర్ల ఎత్తున గల చూడముచ్చటైన కాశ్మీరీలోయ కూడా హిమాలయాల ప్రాంతానికి చెందినదే.

### 15.2.2 మైదాన ప్రాంతాలు

హిమాలయ పర్వత ప్రాంతాలు దక్షిణాన గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదుల వరప్రసాదమైన మహా మైదానమున్నది. హిమాలయాల నుంచి ప్రవహించే నదులు, ఒండ్రు మట్టిని తీసికొని వచ్చి మైదాన ప్రాంతాన్ని సంపన్నం చేస్తాయి. గంగానది దాని ఉపనదులు కలిసి మొత్తం 8047 కిలో మీటర్ల దూరం ప్రవహిస్తున్నాయి. బ్రహ్మపుత్రానది భారతదేశంలో 4000 కి.మీ. దూరం ప్రవహిస్తున్నది.ఈ మహామైదానం 150 నుండి 300 మైళ్ల వెడల్పుతో 1500 మైళ్ళ దూరం వరకు విస్తరించి వున్నది. ఈ మహా మైదానంలో గంగానది మైదాన ప్రాంతం చాలా పెద్దది. ప్రజాజీవనంలో కీలకమైన పాత్రను నిర్వహిస్తున్నది. హిమాలయాలనుండి ప్రవహిస్తున్న నదులు, ద్వీపకల్పం నుండి ప్రవహిస్తున్న నదులు మైదాన ప్రాంతం గుండా ప్రవహిస్తున్నాయి. మహా మైదానం సముద్రం వైపుకు కొంత వంగినట్లుగా **వుంది.** మైదాన ప్రాంతంలో స్థానికమైన వైవిధ్యాలు ఆయా గ్రామీణ ప్రాంతాల జీవన విధానాలపై ప్రబల ప్రభావాన్ని కనబరుస్తున్నాయి. కొన్ని ప్రాంతాలలో జనాభా దట్టంగాను, మరికొన్ని ప్రాంతాలలో జనాభా పలుచగాను వుంటున్నది. శివాలిక్ కొండలకు దిగువనగల ప్రాంతంలో పెద్ద రేణువులు వున్న ఇసుక, గులకరాళ్ళు ఎక్కువ వడిగా ప్రవహించి నదుల వల్ల నిక్షేపితమైనాయి., ఈ పర్వతపాద మైదానాన్ని 'బాబర్ భూమి' అంటారు. దీని దిగువన గల నేలలు చిత్తడిగా వుండి తరై భూములుగా పిలువబడుతున్నాయి. అడువులు కూడా విరివిగానే వున్నాయి. వరద మైదానాలకు పల్లంగా వున్న భూములను ఖాదర్ భూములని పిలుస్తున్నారు,. నదీలోయలకు ఎత్తుగా వుండి భంగర్ భూములుగా కూడా పిలవబడుతున్నాయి. ఈ మైదానంలో ప్రవహించే నదుల గట్లతో కూడిన ఎత్తయిన భూములను భంగర్లని, నదుల మైదానాల ప్రాంతాలను ఖాదర్ అని అంటారు. నదీ మైదాన ప్రాంతాలు పొరలు పొరలుగా వున్నాయి. పొరలు



BRAOU

పొరలుగా వున్న భూములు వివిధ పద్ధతుల ద్వారా చదను చేయబడుతున్నాయి. భూముల వాలును బట్టి, భూగర్భ నీటి మట్టం, నీటి పారుదల **సౌకర్యం**. భూసార వైవిధ్యాలు చాలా వున్నాయి. ప్రాంతీయమైన వాతావరణ స్వభావాలను బట్టి మహా మైదానాన్ని మూడు ప్రధాన ప్రాంతాలుగా వర్గీకరించవచ్చును. ఈ మూడు ప్రధాన ప్రాంతాలు (1) తేమగల పశ్చిమ ప్రాంతం (పంజాబు మైదానం), (2) తేమగల తూర్పు ప్రాంతం (గంగ, బ్రహ్మపుత్ర నదుల డెల్టా), (3) మధ్యస్థంగా ఆర్ద్రతకల మైదాన ప్రాంతం, భూములలోని వైవిధ్యాలు, జలనిక్షేపాలు, వాతావరణ భిన్నత్వంవల్ల పంటలు, పంటలు పండించే విధానాలలో కూడా వైవిధ్యం స్థానం కల్పించుకొన్నది. దేశపు ప్రధాన వ్యవసాయిక క్షేత్రం ఈ మహామైదాన ప్రాంతం, పంటల వుత్పత్తులు అధికంగా వుంటున్నాయి. జనాభాకూడా దట్టంగానే వున్నది.

### 15.2.3 ద్వీపకల్పం

వాయువ్య దిక్కున థార్ ప్రాంతం నుండి ఈశాన్య దిక్కున షిల్లాంగ్ ప్రాతం వరకు ద్వీపకల్పం 2500 కి.మీ. వెడల్పున వుంది. దక్షిణాన కన్యాకుమారి వరకు విస్తరించి వున్నది. ద్వీపకల్పం మొత్తం వైశాల్యం దాదాపు 25 మిలియన్ల చదరపు కిలోమీటర్లు.

ద్వీపకల్పంలో నైసర్గిక వైవిధ్యాలు చాలా వున్నాయి. ఈ ద్వీపకల్పంలో అల్ప వర్షపాతపు థార్ ఎడారి, ఆరావళి పర్వత శ్రేణులు, విపరీత వర్షపాతపు షిల్లాంగ్ పీఠభూములు కూడా వున్నాయి. నర్మదా, తపతి, మహానది, కృష్ణ, గోదావరి, కావేరి-ద్వీపకల్పం గుండా ప్రవహిస్తున్నాయి. ఆర్ద్రతకల పశ్చిమ తూర్పు కనుమల ప్రాంతాల. నదీతీర మైదానాలతోన, ద్వీపకల్పం నిండి వున్నది. ఇవన్నీ ద్వీపకల్పపు నైసర్గిక వైవిధ్యాలను సూచిస్తున్నాయి. ద్వీపకల్పానికి పడమర దిక్కున పశ్చిమ కనుమలు అంచులవలె లేచి వున్నాయి. పర్వత శ్రేణుల ఎత్తు తక్కువగా వున్నప్పటికి హిమాయ పర్వత శ్రేణులను పోలి వుంటాయి. పశ్చిమ కనుమల వుత్తరం నుండి దక్షిణానికి 1200 కి.మీ. పొడవున 5 నుండి 10 కి.మీ. వెడల్పును కలిగి వున్నాయి. పర్వత శ్రేణుల ఎత్తు 300 నుండి 1500 మీటర్ల దాకా వున్నది. దిగువ పర్వత సానువులలో (300-800) ఆకులు రాల్చే అడవులు వున్నాయి. అంతకంటె ఎత్తు ఎక్కువగల ప్రదేశాలలో పచ్చని అరణ్యాలు వున్నాయి. ఎత్తు, వర్ష పాతం, ఆనార్ద్ర పరిస్థితులలోని మార్పులు చెట్టు చేమల వృద్ధితో తేడాలను ప్రతి బింబిస్తాయి. మైదానపు అడుగు భాగంలో, పర్వత సానువులలో వరి, సుగంధ ద్రవ్యాలు పండించబడుతున్నాయి. ఎత్తైన ప్రదేశాలు ప్రకృతి సంపదను సంతరించుకొని దట్టమైన అడవులతో నిండివున్నాయి. మధ్యస్థంగా గల భూములు కాఫి. టీ, రబ్బరు తోటలకు వ్యాపించి వున్నాయి. ఇవి పశ్చిమ కనుమల కంటె చాలా తక్కువ ఎత్తులో వున్నాయి. ఎక్కువలో ఎక్కువ ఎత్తు సముద్ర మట్టానికి 900 మీటర్లకు పైగా వున్నది. ఇందులో మెట్ట ప్రాంతాలు, పచ్చటి అరణ్యాలు బాగ వున్నాయి. ఉత్తర భాగాన గల చింతపల్లి అరకులోయ ప్రాంతాలు స్థానికంగా ఆయన రేఖా శీతోష్ణ స్థితిని కలిగి వున్నాయి.

తూర్పు పశ్చిమ తీరాల పొడవు 9040 కి.మీ. ఇంతటి సుదీర్ఘమైన తీరరేఖ ద్వీపకల్పపు నైసర్గిక వైవిధ్యాలకు మరింతగా తోడ్పడుతున్నది. తేమగల పశ్చిమ తీర ప్రాంతం, తేమ ఎక్కువగా వుండే తూర్పు తీర ప్రాంతం, మహానది, గోదావరి, కృష్ణ, కావేరి నదుల ద్వీపకల్పంలోని భిన్నత్వాలకు నిదర్శనాలుగా నిలుస్తాయి. పశ్చిమ తీర మైదానం చాల సన్నగా వుంది. తూర్పు తీరమైదానం పశ్చిమ తీరమైదానం కంటె ఎక్కువగా విశాలంగా వున్నది.

మృత్తికలలోని భేదాలు, వాతవరణం, చెట్టు చేమలను బట్టి వివిధమై భూములు వున్నాయి. అనార్ద్ర, ఆర్ద్ర ఎడారి భూములు, పర్వత భూములు, ఎర్రటి భూములు, నల్లరేగడి భూములు, నదీమైదానాలోని ఒండ్రమట్టి **నేలలు** తీర మైదానాలు మొదలైన అన్ని రకాల భూములు మన దేశంలో వున్నాయి. భూములలోని వైవిధ్యం పంటల దిగుబడిలో బాగా కన్పిస్తుంది.

BRAOU

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం – 2**

(1) భారత దేశంలోని విభిన్న భౌతిక ప్రాంతాల పేర్లను వివరించండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

(2) హిమాలయాలలోని వేసవి విడిది పట్టణాల పేర్లను తెలపండి.

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................

## 15.3 వాతావరణం

BRAOU

వుత్తర, దక్షిణ తూర్పు పడమరల నైసర్గిక వైవిధ్యాలలో వాతావరణం ఒక్కటే ఏకత్వాన్ని సూచిస్తున్నది. ఋతువులు, ఋతుపవనాలు, నదీ ప్రవాహ స్థితిగతులను, జలనిక్షేపాలను, జలవిద్యుచ్ఛక్తి స్థితిని సూచిస్తుంటాయి. నదీ ప్రవాహాలలోని నీటిలో దాదాపు 95 శాతము నీరు ఋతుపవనాలయందు మాత్రమే ప్రవహిస్తుంటుంది. పశ్చిమాన థార్ ఎడారిలో 500 మిల్లీ మీటర్లు, తూర్పున షిల్లాంగ్ పీఠభూమిలోని చిరపుంజీలో 11,400 మిల్లీమీటర్ల వర్షపాతము వుంటున్నది. నైసర్గిక ప్రాంతాల భిన్నత్వంలో ఋతుక్రమం ఒక్కటే దేశమంతటా ఒకే తీరుగా వుంటున్నది. దేశంలోని ఋతువులను ఎండాకాలం, వానాకాలం, చలికాలంగా గుర్తించవచ్చును, వర్షపాతంలోని భిన్నతలకు అనుగుణంగా పంటలు ఋతువులు నెలకొని వున్నాయి. దేశంలో ఒక పంట, రెండు పంటలు, మిశ్రమ పంటలు పండించబడుతున్నాయి.

ఆధునిక వ్యవసాయంలో సంకరజాతి విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, సక్రమనీటి పారుదలను వుపయోగిస్తున్న రైతులు ఋతుక్రమానికి బద్ధులై వుండుట లేదు. పంటకాలాన్ని విత్తనం వేసిన నాటినుంచి లెక్కించాల్సిందే గాని ఋతువులను బట్టి పరిగణించ వీలులేదు. నీరు పుష్కలంగా లభిస్తున్నందువల్ల , అనుకూలం కాని వాతావరణ పరిస్థితులను తట్టుకోటానికి, తమకు అనుకూలమైన కాలమందె విత్తనాలు చల్లుతారు. ఒక పంటకు మరొక పంటకు విరామకాలం ఎక్కువగా లేకుండా సంవత్సరంలో యిదివరకటి కంటె ఎక్కువ పంటలను పండిస్తున్నారు. దీని పర్యవసానంగా వ్యవసాయ కార్మికులకు సంవత్సరం పొడుగున ముమ్మరంగా పని లభిస్తున్నది. సాంప్రదాయకమైన వ్యవసాయపు పని పాటలు లేని కాలం తగ్గటమో లేక పూర్తిగా లేకుండ పోవటమో జరుగుతున్నది. ఈ విధమైన ఆధునికీకరణం వల్ల వ్యవసాయ రంగంలో పాత పద్ధతుల స్థానంలో కొత్త పద్ధతుల అవతరించాయి. పూర్వం గోదావరి డెల్టా ప్రాంతంలో వర్షాకాలపు వరికోతల తరువాత, రెండో పంట వేయటానికి మధ్యలో చిరుధాన్యాల పంటలు వేసేవారు. తరతరాలుగా వస్తున్న ఈ సాంప్రదాయిక పద్ధతికి స్వస్తిపలికి అనుకూలంగా లేని వాతావరణ పరిస్థితులను తట్టుకొనే సంకర జాతి వరివంగడాలను మొదటి పంట కోయగానే రెండవ పంటగా వేస్తున్నారు. పూర్వం గోదావరి కాలువలో నీరు వున్నప్పటికి అనుకూల వాతావరణ పరిస్థితులుంటాయని భావించిన వెంటనే రెండో పంట వేసేవారు కాదు. ఇప్పటికి నీటి పాదుదల సౌకర్యాలు లేని వర్షా ధార ప్రాంతాలలో ఋతుక్రమాన్ని బట్టియే పంటలు వేస్తున్నారు. జల విద్యుచ్ఛక్తి వుత్పత్తి వర్షాధారాల నదుల మీద ఆధారపడి వుండటం వల్ల కూడా వ్యవసాయపు పనులు ఋతుపవనాల మీదనే ఇంకా ఆధారపడవలసి వస్తున్నది. పట్టణాలకు నగరాలకు అవసరమయ్యే త్రాగే నీటికి కూడా ఋతుపవనాల మీద ఆధార పడ్డ చెరువులు, జలాశయాల మీదనే ఆధారపడవలసి వస్తున్నది.

చలికాలంలో విపరీతంగా మంచు కురిసే హిమాలయ ప్రాంతాలు, చలి ఎక్కువగా వుండే గంగా, సింధూనదీ మైదానాలలో తప్ప మిగితా ప్రదేశాలలో వివిధ ఋతువులలోని ఉష్ణోగ్రతలలో పెద్దగా వైవిధ్యాలు లేవు.

అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3

(1) నైసర్గిక వైవిధ్యాలలో ఏకత్వాన్ని సాధించే అంశం ఏది?

............................................................................................................

............................................................................................................

............................................................................................................

............................................................................................................

## 15.4 వనరుల ప్రాంతీయ అసమానతలు – వాటి ఉపయోగం

ప్రాంతీయమైె నైసర్గిక వైరుధ్యాల వల్ల ఆయా ప్రాంతాలలోని వనరులు, వాటిని ఉపయోగించుకోవటంలోను భిన్నత్వం కనిపిస్తుంది. ఆహార ధాన్యాలు, నూలు, తృణధాన్యాలు, మసాలా దినుసులు, టీ, కాఫి, రబ్బరు తోటలు, ఫల వృక్షాల తోటలు, ఆర్ద్ర, అనార్ద్ర ప్రాంతాల అడవులు, ఆయా ప్రాంతాలలోని మృత్తికలు, వాతావరణం, భూముల సారంమీద ఆధారపడి వున్నాయి. ఖనిజ వనురులైన బొగ్గు, పెట్రోలియం, ముడి ఇనుము, మాంగనీసు, మైకా, ప్రాంతీయంగా అచ్చటచ్చట కేంద్రీకరింపబడి వున్నాయి. ద్వీపకల్పంలోని గోదావరి నది, దామోదరలోయ మధ్యగల ప్రాంతాలల్లో ఖనిజ సంపద విరివిగా లభ్యమవుతున్నది.

ప్రాంతీయ నైసర్గిక వైరుధ్యాలు వ్యవసాయరంగాన్ని ఎలా ప్రభావపరుస్తున్నాయో మనం ఈ క్రింది ఉదాహరణ ద్వారా గ్రహించ వచ్చు. భూమధ్యరేఖ వాతావరణం కల్గి 2500 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతంకల దక్షిణ, పశ్చిమ తీరంలో వర్షాధార వ్యవసాయమే చేయబడుతున్నది. నీటి పారుదల గల వ్యవసాయం నామమాత్రంగానే వున్నది. ఒండ్రమట్టి, ఇసుకనేలలు గల ప్రాంతాలలో కొబ్బరితోటలు, మిరియాలు, పోక చెట్లు, సగ్గుబియ్యం పంటలతో సహా సాలీన రెండు సార్లు వరిపంట పండించబడుతున్నది. పశ్చిమ కనుమల ప్రాంతంలోని లోయలు సముద్రమట్టానికి 600–1000 మీటర్ల ఎత్తుగల ప్రదేశాలలో సాలీన 2500–1250 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం వుంటున్నది లోయ ప్రాంతాలలో వరి, పప్పుధ్యానాలు, చెరకు పంటలు పండించబడుతున్నాయి. పర్వత సానువులు వ్యవసాయానికి అనుకూలంగా లేనందువల్ల, ఆ ప్రాంతాలలో మామిడి తోటలు, జొన్న పంట పండించ బడుతున్నాయి. గంగానది డెల్టాలోని వర్ష మైదానం సాలీన 1400 మిల్లీ మీటర్ల వర్షపాతం కల్గి ప్రాంతమంతటా నల్లటి ఒండ్రుమట్టితో కప్పబడి యున్నది. బాడువ నేలల్లో జనపనార విరివిగా పండిస్తున్నారు. హిమాలయాల్లోని ఎత్తైన పర్వతాల మధ్యగల పీఠభూములు సాలీన 250 నుండి 500 మి.మీ. వర్షపాతాన్ని పొందుతున్నాయి. ఈ ప్రదేశంలో శీతాకాలమందు చలి విపరీతంగా వుంటుంది. ఇచ్చట వ్యవసాయానికి నీటి పారుదల సౌకర్యం చాల అవసరం కనుక గోధుమ, బార్లీ, బంగాళ దుంపల పంటలు సాలీన ఒక్కసారి పండించ బడుతున్నాయి. అనార్ద్రతకల థార్ ఎడారిలోని ఇసుక భూములు వ్యవసాయరంగానికి అంతగా అనుకూలమైనవిగావు. సాలీన 200––300 మి.మీ. వర్షపాతం మాత్రమే పొందుతున్నది. చాలా ప్రదేశాలలో నీటిపారుదల సౌకర్యం లేదు. ఈ ఎడారి ప్రాంతంలో ప్రధానమైన జీవనోపాధి పశువులు, గొర్రెలు, మేకలు, ఒంటెల పెంపకం. ఈ విధమైన వ్యవసాయ పద్ధతులలోని వైవిధ్యాలు భారతదేశంలోని వివిధ ప్రాంతాల నైసర్గిక స్వభావాలను వెల్లడిస్తున్నాయి.

ఈ రకమైన నైసర్గిక వైవిధ్యాలు, జనాభా విభజనలోను తమ ప్రభావాన్ని కలుగచేస్తున్నాయి. భారతదేశ జనాభాలో నగరవాసులకంటే గ్రామీణ ప్రాంతాల ప్రజలే ఎక్కువగా వున్నారు. అందువల్లనే భారత దేశాన్ని గ్రామీణ ప్రాంతాల దేశంగా వర్ణిస్తున్నారు. మృత్తికలు, వాతావరణం, చెట్టు చేమలు, భూములు, వ్యవసాయం, ఆర్థిక పరిస్థితి

దేశంపై ప్రధాన ప్రభావాన్ని కలుగజేస్తున్నాయి. నదీమైదాన ప్రాంతాలు, సారవంతమైన తీరమైదానాలు అధిక వర్షపాతంతో జనాభా సాంద్రత (ప్రతి చదరపు కిలో మీటరుకు 800 మందికన్నా ఎక్కువ) ఎక్కువగా కల్గి వున్నాయి. మరికొన్ని ప్రాంతాలలో జనాభా చ.కి.మీ. 50 మంది కన్నా ఎక్కువలేరు. నీటి పారుదల సౌకర్యంలేని ఎడారి ప్రాంతంలోను, దట్టమైన అరణ్యాలుకల పర్వత ప్రాంతాలలోను చ.కి.మీ. 10 కంటే ఎక్కువ మంది నివసించటం లేదు. వ్యవసాయానికి బాగా అనుకూలంగా వున్న గంగానదీమైదాన ప్రాంతం, తూర్పు డెల్టాతో సహా తీరమైదానాలలో గ్రామీణ జనాభా **సాంద్రత** చాల ఎక్కువగా వున్నది. కొన్ని ప్రదేశాలలో చ.కి.మీ. 800 మంది నుండి 1000 మంది దాకా నివసిస్తున్నారు. ఈ ప్రాంతాలను "మానవ చీమల పుట్టలు"గా వ్యవహరిస్తున్నారు. పరిశ్రమలు, నగరాలు, ప్రయాణ సౌకర్యాలు బాగా అభివృద్ధి చెందుతుండటం వల్ల గ్రామీణ జనాభాలో మార్పులు వస్తున్నాయి. మృత్తికలు, పంట భూముల సారం అనేవి ఉత్పత్తి, గ్రామీణ జనాభా స్వరూపాలపై బాగా ప్రభావాన్ని కలుగచేస్తున్నాయి.

గ్రామీణ, పట్టణ జనాభాలు నైసర్గిక స్వరూపంవలె విభజింపబడి వున్నాయి. జనాభాను వృత్తులను బట్టి ఆర్థికంగాను, కుల, మత, భాషలను బట్టి సామాజికంగాను విభజింపవచ్చును. జనాభా వర్గాలలోని సంచార జాతులు, ఆటవిక, తెగలు, మత్స్యకారులు సామాజికంగా విభాగింపబడి వున్నారు. ఆయా ప్రాంతాల భిన్న నైసర్గిక స్వరూపాలను బట్టి ప్రజల జీవన విధానంలోను వైవిధ్యాలు ప్రదర్శితమైతున్నాయి.

హిమాలయ ప్రాంతాల ఆర్థిక పరిస్థితికి పచ్చిక బయళ్ళ జీవితమొక ప్రత్యేకత. మానవ మనుగడకు జంతుజాలము చాల అవసరం. పచ్చిక బయళ్ళలో వుండే సంచారతెగలు చలి బాగావున్న రోజుల్లో ఎత్తు ప్రదేశాలనుండి తక్కువ ఎత్తుగల ప్రదేశాలకు వలస వెళ్తుంటారు. వేసవికాలం ప్రారంభంకాగానే మళ్ళీ తమతమ ఎత్తు ప్రదేశాలకు తిరిగి చేరుకుంటారు. ఎత్తైన ప్రదేశాల పచ్చిక బయళ్ళ మార్గాలలో తాత్కాలిక వసతులను కల్పించుకుంటారు. ఈవిధమైన జీవన విధానాన్ని ట్రాన్స్హ్యుమన్స్ (Transhumance) అని పిలుస్తున్నారు. భారతదేశంలో సంచార తెగలు పచ్చికబయళ్ళ ప్రాంతాలలోను, పచ్చిక బయళ్ళులేని ప్రాంతాలోను నివసిస్తున్నారు. పచ్చిక బయళ్ళ వుండే తెగలవారు ఎడారి ప్రాంతంలో ఒంటెను, ఎత్తైన హిమాలయా ప్రాంతాలోను నివసిస్తున్నారు. పచ్చిక బయళ్ళు వుండే తెగలవారు ఎడారి ప్రాంతంలో ఒంటెలను, ఎత్తైన హిమాలయా ప్రాంతంలో జడల బఱ్ఱెలను, ఆర్ద్ర, అనార్ద్ర ప్రాంతాలలో గొర్రెలు, మేకలు, బర్రెల పెంపకంతో కాలం గడుపుతున్నారు. పచ్చిక బయళ్ళుకాని ప్రాంతాలలోని సంచార తెగలవారు వేటగాండ్రుగాను, మత్స్యకారులుగాను, వృత్తికారులుగాను జీవిస్తున్నారు.

గిరిజనులు పర్వతారణ్యాలలోను, మైదాన ప్రాంతాలలోను, వివిధ మతాలు, భాషలు, కులాలు కల్గి జీవనం సాగిస్తున్నారు. పర్వతారణ్యాలలో వుండు తెగలు ప్రత్యేకమైన వ్యవసాయ పద్ధతిని అనుసరిస్తున్నారు. దీనినే తూర్పు కనుమలలో **"పోడు"** అని, ద్వీపకల్పపు పీఠభూమిలోని మధ్య ప్రాంతపు కొండలలో "బేవార్" అని, ఈశాన్య పర్వతాలలో "జూమ్" అని వ్యవహరిస్తునారు. ఈ పద్ధతి వ్యవసాయంలో అడవిలో కొంతమేర చెట్లు నరికి తగుల బెట్టి చదును చేసి విత్తనాలు చల్లుతుంటారు. కొన్ని సంవత్సారాల తరువాత ఈ ప్రదేశాన్ని మార్చి మరొక చోట యిదే రకమైన పద్ధతిలో వ్యవసాయం సాగిస్తుంటారు. నేల సార్వాన్ని బట్టి వ్యవసాయాన్ని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి మారుస్తుంటారు.

9040 కి.మీ. పొడవు గల తీరం వెంబడి మత్స్యకారులు వందలాది గ్రామాల్లో జీవిస్తున్నారు. ఆ గ్రామీణ ప్రాంతాల జనాభాలో మత్స్యకారులు ప్రధాన భాగస్థులుగా వుండి నైసర్గిక పరిస్థితుల కనుగుణంగా జీవనం సాగిస్తుంటారు. తీరంలోని నిశ్చలనీరు గల ప్రదేశాలలోను, లోతైన సముద్ర ప్రాంతాలలోను చేపలు పట్టి జీవనం గడుపుతుంటారు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 4**

(1) ట్రాన్స్హ్యుమన్స్ అంటే మిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) పోడు వ్యవసాయం అంటే ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 15.6 ముగింపు

1551 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం 361 **మిలియన్లుగా** వున్న భారతదేశ జనాభా 1991 పరిగణనలో 846 మిలియన్లకు పెరిగింది. జనాభా పెరుగుతల దేశంలోని వనరుల మీద బాగా ప్రభావాన్నీ కలుగజేస్తున్నది. మానవులకు, పరిసరాలకు మధ్యగల సమతౌల్యంలో మార్పులు సంభవిస్తున్నాయి. వ్యవసాయ పరిశ్రమల రంగాలలో అభివృద్ధి ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి ఒకే తీరున వుండుటలేదు. ప్రజల జీవన విధానంపై అభివృద్ధి ప్రభావం ఒకే తీరుగా వుండటం లేదు. వివిధ ప్రాంతాలలోని వనరుల కేంద్రీకరణ, పరిశ్రమలవృద్ధి ఆయా ప్రాంతాల మధ్య పరస్పర ఆధారానికి ప్రజల వలసలకు కారణమవుతున్నది.

సాంకేతిక పరిజ్ఞానంతో సాధించబడిన అభివృద్ధి వల్లనూ, ఉత్పత్తి సరఫరా విధానాలలో వచ్చిన మార్పుల వల్లనూ నైసర్గిక ప్రభావం తగ్గిపోతున్నది. అయినప్పటికి భారతదేశానికి ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, కరువులు తప్పటంలేదు. నదీమైదానాలలోను, తీర ప్రాంతాలలోను వరద ప్రమాదాలు సంభవిస్తూనే వున్నాయి. దక్కను పీఠ భూమిలోని ఆర్ద్ర, అనార్ద్ర ప్రాంతాలలోను వరద ప్రమాదాలు సంభవిస్తూనే వున్నాయి. తూర్పు కోస్తా ప్రాంతం తరచు వుప్పెనలకు గురౌతున్నది. జనాభాలోని 80 శాతం మంది ప్రజలు సాగుకు వీలైన **ఋతుపవనాల** మీద ఆధారపడిన 70 శాతం భూమి మీదనే ఆధారపడి జీవిస్తున్నారు.

మూడు దశాబ్దాలుగా ప్రణాళికబద్ధమైన అభివృద్ధి సాధించబడుతున్నప్పటికి నైసర్గిక వైవిధ్యాల ప్రభావాలు యింకా కొనసాగుతూనే వున్నాయి. భారతీయ సమాజం వలె దేశంలోని నైసర్గిక భాగాలు కూడా వర్గీకరింపబడి వున్నాయి.

## 15.7 అవగాహన ప్రశ్నలకు – జవాబులు

అభ్యాసం – 1

(1) పొరుగు రాజ్యాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను కలుపుకొని భారతదేశాన్ని దక్షిణ మధ్య ఆసియాకు చెందిన మహా ద్వీపకల్పంగా వ్యవహరించ బడుతున్నది.

అభ్యాసం – 2

(1) భారతదేశ ప్రధాన భౌగోళిక ప్రాంతాలు : (అ) హిమాలయ పర్వతాలు (ఆ) నదీమైదాన ప్రాంతాలు, (ఇ) ద్వీపకల్ప పీఠభూమి.

(2) సిమ్లా, ముస్సోరీ, నైనిటాల్, మనాలి, డలౌసీ అనేవి హిమాలయాలలోని ప్రధాన వేసవి విడిది ప్రదేశాలు.

BRAOU

అభ్యాసం - 3

(1) ఉత్తర - దక్షిణ, తూర్పు - పడమరల నైసర్గిక వైవిధ్యాలలో వాతావరణం ఒక్కటే ఏకత్వాన్ని సూచిస్తుంది.

అభ్యాసం - 4

(1) పచ్చిక బయళ్ళలో ఉండే సంచార తెగలు చలి బాగా ఉన్న రోజుల్లో ఎత్తు ప్రదేశాలనుండి తక్కువ ఎత్తుగల ప్రదేశాలకు, వేసవికాలం ప్రారంభం కాగానే మళ్ళీ ఎత్తు ప్రదేశాలకు వెళ్తావుంటారు. ఎత్తైన ప్రదేశాల పచ్చిక బయళ్ళ మార్గాలలో తాత్కాలిక వసతులు కల్పించుకుంటారు. ఈ విధమైన జీవన విధానాన్ని ట్రాన్స్హ్యూమన్స్ అంటారు.

(2) పర్వతారణ్యాలలో ఉండే తెగలు అడవిలో కొంతమేర చెట్లను నరికి తగులబెట్టి, చదునుచేసి విత్తనాలు చల్లుతుంటారు. కొన్ని సంవత్సరాల తరువాత ఈ ప్రాంతాన్ని మార్చి వేరే ప్రాంతంలో ఇదే రకం వ్యవసాయం చేస్తుంటారు. భూసారాన్ని బట్టి వ్యవసాయం ఒక ప్రాంతం నుండి వేరే ప్రాంతానికి మారుస్తుంటారు . దీన్నే పోడు వ్యవసాయం అంటారు.

## 15.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1) భారతదేశ భౌగోళిక లక్షణాలెట్టివి?

2) "భారతదేశ భౌగోళిక స్థితి ఏకత్వంలోనే భిన్నత్వాన్ని ప్రతిబింబిస్తుంది" చర్చించండి.

3) భారతదేశ వాతావరణ విశిష్ట లక్షణాలను పేర్కొనండి.

4) వ్యవసాయరంగాన్ని మనదేశ భౌగోళిక లక్షణాలు ఏ విధంగా ప్రభావంతం చేస్తున్నాయి.

**II. ఈ క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1) పంట మార్పిడి లేదా పోడు వ్యవసాయం అంటే ఏమిటి?

2) "ట్రాన్స్ హుమన్స్ అంటే ఏమిటి?

3) భారతదేశాన్ని ద్వీపకల్పం అని ఎందుకంటారు?

4) భారతదేశ ప్రదేశం, పరిమాణాన్ని (విస్తీర్ణతను) వివరించండి.

BRAOU

# భాగం - 16 : భారతదేశ ఆర్థిక లక్షణాలు

విషయక్రమం


16.0 లక్ష్యాలు

16.1 పరిచయం

16.2 జనాభా స్వరూపం

16.3 వ్యవసాయ లక్షణాలు:

16.3.1 భూ పంపిణీ విధానం

16.3.2 వ్యవసాయ కార్మికులు

16.4 పారిశ్రామిక లక్షణాలు:

16.4.1 ప్రభుత్వ రంగం

16.4.2 ప్రయివేటు రంగం

16.4.3 సంవిధానాలు, సరుకుల ఎంపిక

16.4.4 చిన్న తరహా పరిశ్రమలు

16.5 విదేశీ వర్తకం లక్షణాలు:

16.5.1 దిగుమతుల స్వభావం

స్వాతంత్ర్యానంతరం వర్తకం

16.6 నల్లడబ్బు - సమస్య

16.7 అభివృద్ధిలో అసమానతలు

16.8 ముగింపు

16.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

16.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 16.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను గుర్తించగలుగుతారు.
- భారతదేశ ఆర్థికాభివృద్ధిలోని ప్రధాన సమస్యలను వివరించ గలుగుతారు.

## 16.1 పరిచయం

ఒక దేశప్రజల సంక్షేమం ఆ దేశ ఆర్థిక లక్షణాలపైనే ఆధారపడి యుంటుంది. ఈ ఆర్థిక లక్షణాలు ఒక్కో దేశానికి ఒక్కొక్క రకంగా ఉండి, అవి చారిత్రిక స్వభావం కలిగి వుంటాయి. వాటి కొనసాగింపు లేదా మార్పు అనేది ఆయా దేశాలకు అందుబాటులో ఉన్న వనరులపై, ప్రభుత్వ విధానాలపై ఆధారపడి ఉంటాయి.

చారిత్రికంగా ఆలోచిస్తే, భారతదేశం వ్యవసాయికదేశం. ఈనాటికి కూడా దేశంలో అధిక సంఖ్యాక ప్రజలు వ్యవసాయ రంగంపైనే ఆధారపడి వున్నారు. ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసినప్పటికి ఇంకా దేశం అభివృద్ధి చెందలేదు. దేశ ఆర్థికాభివృద్ధి మందకొడిగా సాగడానికి ప్రధాన కారణాలు ఏవంటే : జనాభా విస్ఫోటం, వ్యవసాయరంగంపై ఎక్కువగా ఆధారపడి ఉండటం, పారిశ్రామిక వెనుకబాటు, విదేశీ వ్యాపార పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం, నల్లధనం, ప్రాంతీయ అసమానతలు ప్రధానమైనవి. కనుక ఈ పాఠంలో భారత ఆర్థిక లక్షణాలు, అభివృద్ధి పథంలో ఎదురయ్యే సమస్యలను గురించి తెలుసుకుందాం.



BRAOU

## 16.2 జనాభా స్వరూపం

జనాభా అనేది పెరుగుదలను నిర్ణయించే అంశాలలో ఒకటి. అది సరుకుల, సేవల ఉత్పత్తిలో వినియోగింపబడే శ్రామిక బలాన్ని సమకూరుస్తుంది. ఆర్థిక వ్యవస్థ ఉత్పత్తి చేసే సరుకుల కొరకూ, సేవల కొరకూ డిమాండును కూడా అది సృష్టిస్తుంది. ఆదాయం తక్కువగా వుండి, అదనపు శ్రామికులు లభ్యమయ్యే దేశంలో జనాభా పెరుగుదల ఆర్థిక పెరుగుదలకు ఆటంకం కలిగిస్తుంది. అది మూలధన సంచయనానికి నిధుల లభ్యతను పరిమితం చేస్తుంది. జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా వుంటే, పెరుగుతున్న శ్రామిక సంఖ్యను ఉత్పాదక ఉద్యోగాలు, సమకూర్చడం కూడా కష్టమౌతుంది. జనాభాకు గల ప్రాముఖ్యం దృష్ట్యా దాని నిర్మాణాన్నీ, పెరుగుదలనూ, దాని భాగాలనూ అర్థం చేసుకోవడం అవసరం.

1921కి పూర్వం భారతదేశపు జనాభా పెరుగుదల మందకొడిగా వుండడమే కాక, ఎదురు ముదురుగా కూడా వుండేది. 1921 తర్వాత జనాభా స్థిరమైన వేగంతో పెరిగింది. ఆ తర్వాత అంతకంతకూ ఎక్కువ వేగంతో పెరిగింది. భారతదేశపు జనాభా చరిత్రలో 1921వ సంవత్సరాన్ని "విభజన రేఖ"గా పరిగణింప బడుతున్నది. 1921కి పూర్వం జనభా పెరుగుదల తక్కువగానూ, ఎగుడు దిగుడుగానూ వుండడానికి ప్రధాన కారణం ఏమిటంటే, మరణాల రేట్లు ఎక్కువగా వుండడం, దాని వల్ల జనాభా పెరుగుదలకు అవకాశం తక్కువగా ఉన్నది.

1. పట్టిక : 1891 నుండి 1911 వరకు భారతదేశపు జనాభా పెరుగుదల :

| జనాభాలెక్కల సంవత్సరం | జనాభా మిలియన్లలో | పెరుగుదల మిలియన్లలో |
|---|---|---|
| 1891 | 236.7 | – |
| 1901 | 236.3 | -0.4 |
| 1911 | 252.1 | 15.8 |
| 1921 | 251.4 | -0.7 |
| 1931 | 279.0 | 27.6 |
| 1941 | 319.7 | 40.7 |
| 1951 | 361.1 | 44.4 |
| 1961 | 439.2 | 78.1 |
| 1971 | 548.0 | 109.0 |
| 1981 | 683.0 | 135.0 |
| 1991 | 844.0 | 161.0 |
| 2001* | 996.7 | 152.7 |

మూలం : Census of India, 1991, series 1, Paper 1, Govt. of India, 1991.

సూచన : Projected figures based on the report of the expert Committee on Population.

మరణాల రేటు తగ్గినప్పుడు జననాల రేటులో అటాంటి తగ్గుదల జరగలేదు. 1911.20లో వెయ్యికి 47గా, వుండిన మరణాలరేటు 1993 నాటికి వెయ్యికి 9.2 తగ్గగా, జననాల రేటు అదే కాలంలో వెయ్యికి 49 నుండి 28.50 మాత్రమే తగ్గింది. యీ రెండు రేట్ల మధ్య గల అసమానతకు ప్రధాన కారణం మరణాల రేటు హఠాత్తుగా, వేగంగా పడిపోవడం, యీ అసమానతే భారతదేశపు జనాభా విపరీతంగా పెరగడానికి కారణమైంది. మరణాల రేటు హఠాత్తుగా పడిపోవడానికి కారణం 76

BRAOU

ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాలలో జరిగిన అభివృద్ధి, అపారమైన సంఖ్యలో ప్రాణాలు తీసే కరువులూ, అంటు వ్యాధులూ, రోగాలూ, యితర విపత్తులూ ఎక్కువగా అదుపులోకి తేబడినాయి. శిశు మరణాల రేటు అనేది కూడా జనాభా సమస్యను వివరించడంలో ఒక ముఖ్య సాధనం. దీని ప్రకారం శిశు మరణాలరేటు అనగా ప్రతి వెయ్యికి ఒక సంవత్సరపు లోపు పిల్లల మరణాలరేటు అని చెప్పవచ్చు. ఈ శిశువు మరణాలరేటు ప్రతి వెయ్యిమందికి 1820లో 218 నుండి 1995 నాటికి 70కి పడిపోయింది. అందువల్ల ఇది మన జనాభా పెరుగుదలకు ప్రేరిపితమైందని మనకు తెలుస్తుంది.

వ్యవసాయరంగానికి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వర్తింప జేయడంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా పెరిగింది. అంతేకాక, రవాణా సాధనాలలోను, ఆహార ధాన్యాలను నిలువచేసే పద్ధతులలోనూ జరిగిన మెరుగుదల మూలంగా ఆహారపు పంపకం గణనీయంగా సులభమైంది. దీని ఫలితంగా కరువులు వచ్చే అవకాశం దాదాపు తగ్గిపోయింది. వర్షాభావం వల్లనో, యేదైనా ప్రకృతి వైపరీత్యం వల్లనో యెప్పుడైనా ఆహారపు కొరత యేర్పడినా, వెనువెంటనే యితర ప్రాంతాల నుండి ఆహారం దిగుమతి చేసుకోవచ్చు. మెరుగైన ఆరోగ్య పరిసరాల వల్లా, టీకాలూ, అంటిబయోటిక్స్, యితర ఆధునిక ఔషధాలూ విస్తృతంగా వాడుకలోకి రావడం వల్లా కలరా, ప్లేగు, మశూచి మొదలైన అంటువ్యాధుల మూలంగా కలిగే మరణాలు యెంతో తగ్గి పోయినాయి.

జనన, మరణాల రేట్ల తీరు ననుసరించే జనాభా స్వరూపం ఆధారపడి వుంటుంది. మరణాల సంఖ్యకంటె జననాల సంఖ్య ఎక్కువగా వున్నప్పుడు జనాభా వయస్సు కుర్రతనంగా (యుక్తంగా) వుంటుంది. వయో నిర్మాణం యొక్క సామాజికార్థిక పర్యవసానాలు చాలా ముఖ్యమైనవి. జనాభా వయస్సు మీద వనరుల పంపకం ఆధారపడుతుంది. 14 యేండ్ల వయస్సుకు లోపల గల పిల్లలుప్రస్తుతంమన జనాభాలో 40 శాతం మంది వున్నారు. ఇది చాలా పెద్దభాగం. పిల్లల శాతం ఎక్కువగా ఉందంటే, అనుత్పాదక అనుభోక్తల సంఖ్య ఎక్కువగా ఉందని అర్థం. అనగా, పరాధీనుల భారం అమితంగా ఉందని అర్థం. వివాహం, జనాభా పెరుగుదల మొదలైన అనేక కారణాల వల్ల స్త్రీ – పురుష నిష్పత్తికి సంబంధించి సమాచారం చాలా ముఖ్యమైనది.

భారతీయ వృత్తుల నిర్మాణం ఈ శతాబ్ది ప్రారంభం నుండి దాదాపు మార్పు లేకుండావుంది. 80 యేండ్ల కాలంలో వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా శాతం కొద్దిగా తగ్గింది. పరిశ్రమలలోనూ, సేవలలోనూ నిమగ్నమైన జనాభా శాతం కొద్దిగా పెరిగింది. 1901–1921 మధ్య కాలంలో వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా శాతం 71 నుండి 76కు పెరిగింది. ఇంగ్లండులో యంత్రాలతో తయారైన సరుకులను భారతదేశంలోని చేతి వృత్తులకు పోటీగా తెచ్చి పెట్టిన బ్రిటీష్ వాణిజ్య విధానం మూలంగా యీ పెరుగుదల జరిగింది. యీ పోటీ ఫలితంగా, కుటీర పరిశ్రమలలో నిమగ్నులైన జనం తమ వృత్తులు వదిలి పెట్టి, జీవనోపాధి కొరకు వ్యవసాయం వైపు మళ్ళ వలసి వచ్చింది. 19వ శతాబ్ది మధ్యలో ప్రవేశపెట్ట బడిన పారిశ్రామికీకరణ ప్లాంటేషన్లకూ, జవుళిమిల్లులకు పరిమితమైంది. అంతేగాక ఈ పరిమితమైన ఆధునిక రంగం దిగుమతి చేయబడిన యంత్రాలమీదా, సాంకేతిక విజ్ఞానం మీదా ఆధారపడింది. అందువల్ల పారిశ్రామిక అభివృద్ధి ప్రక్రియకు పరిమితమైన తిరోగమన లక్షణాలు వుండినాయి.

భారతదేశంలో శ్రామిక జనాభా సుమారు 67 శాతం మంది ప్రాథమిక రంగ మనబడే వ్యవసాయరంగంలో నిమగ్నులై వున్నారు. అంకెలలో చెప్పాలంటే, 1951లో 10 కోట్ల మంది, 1961లో 18.7 కోట్ల మంది వ్యవసాయంలో నిమగ్నులై వుండినారు. భూమిమీద ఆధారపడే జనాభా వేగంగా పెరగడమూ, వ్యవసాయభూమి విస్తీర్ణం తదనుగుణంగా పెరగకపోవడమూ జరిగినందువల్ల, వ్యవసాయంలో అదనపు జనాభా నిమగ్నం కావడం జరిగింది. ఉత్పత్తి ప్రక్రియ నుండి కొంతమంది శ్రామికులను తొలగించినా, ఉత్పాదితపు పరిమాణం మారదు. రగ్నార్‌నర్క్సే అనే అర్థ శాస్త్రజ్ఞుని మాటల్లో చెప్పాలంటే అదనపు శ్రమయొక్క ఉపాంత ఉత్పాదకత శూన్యం. ప్రచ్ఛన్న నిరుద్యోగం, ప్రచ్ఛన్న అర్ధ నిరుద్యోగం అనబడే, ఈ రకం యొక్క ప్రధాన సమస్య యేమిటంటే ప్రతి వ్యక్తికీ పని వున్నట్లే కనిపిస్తుంది. కాని అందరికి తగినంత పని వుండదు.

స్వాతంత్ర్యం తర్వాత వృత్తుల నిర్మాణం దాదాపు మార్పు లేకుండా వుంది. స్వరాజ్యం వచ్చిన తర్వాత కూడా, శ్రామిక జనాభాలో అధిక సంఖ్యాక ప్రజలకు వ్యవసాయమే ప్రధాన ఆర్థిక కార్యకలాపంగా వుంది (వ్యవసాయ రంగాన్ని ప్రాథమిక



BRAOU

రంగమనీ, అవ్యవస్థీకృత రంగమనీ కూడా అంటారు). వ్యవసాయంలో నిమగ్నమైన జనాభా 66.8 శాతం. వ్యవస్థీకృత రంగంలో పారిశ్రామిక రంగం (ద్వితీయ రంగం) సేవా రంగం (తృతీయ రంగం) వున్నాయి. వ్యవస్థీకృత రంగంలో ప్లాంటేషన్లూ, గనులూ, పరిశ్రమలూ, సౌకర్యాలూ, పౌర సేవలూ, వర్తకానికీ, రవాణాకూ సంబంధించిన సమస్త సంస్థలూ వున్నాయి. ఈ రంగం జనాభాలో అతి స్వల్ప భాగానికి ఉపాధి సమకూరుస్తుంది. శ్రామిక సంఖ్యకు ఏటా కొత్తగా చేరే 92 లక్షల మందిలో అయిదున్నర లక్షల మందికి మాత్రమే అది ఉద్యోగం చూపిస్తుంది. అనగా వ్యవస్థీకృత రంగం కొత్త శ్రామిక జన సంఖ్యలో ఏటా 13 శాతాన్ని మాత్రమే స్వీకరిస్తుంది. తక్కిన 87 శాతం మంది బతుకు తెరువు కొరకు వ్యవసాయం మీద అధారపడక తప్పడం లేదు. శ్రామిక జనసంఖ్యలో కొత్తగా చేరేవాళ్ళలో అధిక భాగం ప్రజలు వ్యవసాయ రంగాలలోనే ఉపాధిని అన్వేషిస్తున్నారని దీన్ని బట్టి స్పష్టమవుతుంది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

(1) క్రింద పేర్కొన్న వాటిలో భారత దేశ జనాభా పెరుగుదలకు గల ప్రధాన కారణం ఏది?

(అ) మరణాల రేటు పడిపోవడం

(ఆ) బాల్య వివాహాలు

(ఇ) ఉమ్మడి కుటుంబ వ్యవస్థ

## 16.3 వ్యవసాయ లక్షణాలు

భూ వ్యవస్థ స్వరూపం వ్యవసాయ రంగం సంస్థాగత చట్రానికి సంబంధించిన భూమిమీద యాజమాన్య హక్కు పంపకం, భూమి కౌలు, రూపము, రుణ సౌకర్యాలూ, ఇతర అంశాలూ అందుబాటులో వుండడమూ దీనిలో చేరుతాయి. భూమి మీద స్వామ్యం ఆస్తి హక్కులకు సంబంధించింది. అనగా భూమి వ్యక్తుల ఆస్తిగా వుందా, సమాజం యొక్క ఆస్తిగా వుందా, సహకార సంఘాల ఆస్తిగా వుందా అనే విషయానికి సంబంధించినది. రాజకీయ, ఆర్థిక శక్తి కొద్ది మందిలో కేంద్రీకృతం కావడం దృష్ట్యా భూమి స్వామ్యపు సమస్య కీలకమైనది. భూమి కౌలు అనేది కౌలు కివ్వబడిన భూమికి గాను, భూస్వామికి డబ్బు చెల్లించే నియమాలకు, షరతులకు సంబంధించింది. భూమిని వినియోగించుకోవడంలో వివిధ రకాల హక్కులు గల మనషులు రెండు కొనల మధ్య వుంటారు. ఇటు సొంత వ్యవసాయ దారులకు, అటు భూమి లేని వ్యవసాయ కార్మికులకూ మధ్య, కౌలు ఏర్పాట్లు వ్యవసాయ ఉత్పాదితాల వినియోగాన్ని ప్రభావితం చేస్తాయి. పొలాన్ని సాగుచేయడంలో ఎదురయ్యే అనిశ్చితత్వపు స్థాయిని కూడా అవి ప్రభావితం చేస్తాయి. ఉద్యోగాల పద్ధతి వ్యవసాయ కార్మికులను వినియోగించుకోవడంలో ఉపయోగించే యేర్పాట్లను సూచిస్తుంది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతా జమిందారీ వ్యవస్థకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. దాన్ని తొలగించి, 'దున్నేవానికి భూమి' అనే పద్ధతిని ప్రవేశ పెట్టడం జాతీయ ఉద్యమంలో భాగమైంది. నష్ట పరిహారం చెల్లించి జమీందారి వ్యవస్థను రద్దుచేయడానికి ప్రతి రాష్ట్రమూ సొంత శాసనాలు చేసింది.

### 16.3.1 భూమి పంపిణీ విధానం

భూ కమతాలమీద గరిష్ఠ పరిమితి విధించడం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సమ సమాజాన్ని సృష్టించడానికి తీసుకున్న ముఖ్యమైన చర్యలలో ఒకటి. భూ కమతాల మీద గరిష్ఠ పరిమితికి విధించడంలో కనిష్ఠ పరిమితిని నిర్ణయించడం కూడా ఇమిడి వుంది. దీనిలో రెండు అంశాలు వున్నాయి. గరిష్ఠ పరిమితికి మించి యెవరికీ భూమి వుండకూడదనేది ఒక అంశం. రెండవ అంశం యేమిటంటే, గరిష్ఠ పరిమితిని మించి వున్న అదనపు భూమి స్వాధీనం చేసుకొని, దానిని చిన్న రైతులకూ, భూమి లేని శ్రామికులకూ కనిష్ఠ పరిమితిదాకా పంచి పెట్టడం, ఈ చర్యలోని రెండు లక్ష్యాలు ఏమిటంటే, ఒక వైపున పెద్ద భూ కామందుల భూ పరిమాణాన్ని తగ్గించడమూ, మరొక వైపున చిన్న రైతుల కమతాల పరిమాణాన్ని పెంచడమూ.

వ్యవసాయ జనాభా పెరిగి, దానికి అనుగుణంగా సాగు భూమి విస్తీర్ణం పెరగక పోవడం వల్ల, సాగు కమతాల సగటు

పరిమాణంలో తగ్గుదల ధోరణి ఏర్పడింది (పట్టిక-2). కమతాల సగలు పరిమాణాల ధోరణులు కూడా వివిధ రైతులలో సమానంగా లేవు. పెద్ద పరిమాణాల కమతాల మీద విధించిన గరిష్ఠ పరిమితులు భూ కమతాల పద్ధతి మీద స్వల్పంగానే అయినా కొంత ప్రభావం చూపినట్లు కనిపిస్తుంది.

1970-71 కి, 1990-91కి మధ్య చిన్న సన్నకారు కమతాల సంఖ్య 60 మిలియన్ల నుండి 96 మిలియన్లకు పెరిగినట్లుగా మనకు పట్టిక రెండు నుండి అర్థమవుతుంది.అనగా ఈ కాలంలో చిన్న సన్నకారు రైతుల సంఖ్య మొత్తం దేశంలోని రైతుల సంఖ్యలో 85 నుండి 92 శాతానికి పెరిగినట్లు గమనించ వచ్చు. పైన పరిశీలించిన కాలంలో (1971-91) చిన్న సన్నకారు రైతుల దగ్గర గల భూ విస్తీర్ణం 64 మిలియన్ హెక్టారుల నుండి 92 మిలియన్ హెక్టారులకు పెరిగింది. అనగా 1970-71లో మొత్తం భూ విస్తీర్ణంలో 39 శాతం నుండి 1990-91 నాటికి 46 శాతానికి పెరిగినట్లు గమనించవచ్చు.

పట్టిక 2 : గ్రామీణ సాగు కమతాలు

| కమత పరిమాణం కుటుంబాల సంఖ్య విస్తీర్ణం | సంవత్సరం | చిన్నకారు (1హెూలోపు) | సన్నకారు (1-4హెూలు) | మధ్యరకం (4 హెూలు) | పెద్ద (10హెూల కంటె ఎక్కువ) | మొత్తం |
|---|---|---|---|---|---|---|
| కుటుంబాల సంఖ్య | 1970-71 | 36(51) | 24(34) | 8(11) | 3(4) | 71(100) |
| మిలియన్లలో | 1990-91 | 62(58) | 34(33) | 8(7) | 2(1) | 106(100) |
| విస్తీర్ణం | 1970-71 | 15(9) | 49(30) | 48(30) | 50(31) | 162(100) |
| మిలియన్(హెూ) | 1990-91 | 25(15) | 67(41) | 45(27) | 29(17) | 166(100) |
| సగటువిస్తీర్ణం(హెూ) | 1970-71 | 0.40 | 2.04 | 6.08 | 18.09 | 2.28 |
| 1970-71 నుండి | 1990-91 | 0.39 | 1.98 | 5.88 | 17.16 | 1.57 |
| 1990-91 వరకు | | -2.50 | -2.90 | -3.29 | -5.14 | -31.14 |

° సగటు విస్తీర్ణంలో మార్పు శాతం.

సూచన : కుండలీకరణాలలోని అంకెలు వాటి వరసల మొత్తానికి శాతాలు.

మూలం : భారత ప్రభుత్వ వ్యవసాయ మరియు సహకార శాఖ, సంవత్సరిక నివేదిక 1994-95.

ఇదే కాలంలో మొత్తం కమతాలలో మధ్య పెద్ద కమతాలు గల కుటుంబాల సంఖ్య 15 శాతం నుండి 8 శాతానికి పడిపోయింది. వాటి కిందగల భూ విస్తీర్ణం కూడా 61 శాతం నుండి 44 శాతానికి తగ్గింది. వాస్తవికంగా మధ్యరకం రైతుల సంఖ్యలో గాని లేక వారు కలిగియున్న విస్తీర్ణంలోగాని పెద్ద మార్పు లేదు. కాని ఎక్కువ మార్పు పెద్ద కమతాలలోనే సంభవించినట్లు గమనించ వచ్చు. ఈ కాలంలో పెద్ద కమతాల సంఖ్య 3 మిలియన్లనుండి 1.6 కు, వారి కిందగల భూ విస్తీర్ణం 50 మిలియన్లనుండి 29 మిలియన్లకు పడిపోయింది. ఇది ముఖ్యంగా చిన్న, సన్నకారు కమతాలకు బదిలీ అయింది. ఇవి గరిష్ట పరిమితుల విధింపు మూలంగా జరిగిన ఆస్తి పంపకాల ఫలితం కావచ్చు. ఇది ఆహ్వానించదగిన పరిణామంగా చెప్పుకోవచ్చు.

1970-71కు 1990-91కు మధ్య సగటు విస్తీర్ణం 2.28 హెక్టారుల నుండి 1.57 హెక్టారుకు అనగా ఈ కాలంలో సగటు కమత పరిమాణం 31 శాతం పడిపోయినట్లుగా గమనించ వచ్చు. జనాభా పెరుగుదల వల్ల, వ్యవసాయేతర రంగాల ఉపాధి అవకాశాల మృగ్యత వల్ల వ్యవసాయ కుటుంబాల సంఖ్య పెరగడం దీనికి ముఖ్యకారణం కావచ్చు. ఇక్కడ గమనించవలసిన ఇంకొక విషయమేమంటే ఈ కాలంలో బలహీన వర్గాలకు ప్రభుత్వం మిగులు పోరంబోకు భూములను కేటాయించడం వల్ల కమత విస్తీర్ణంలో కొంత మార్పు మాత్రమే సంభవించింది.

### 15.3.2 వ్యవసాయ కార్మికులు

భారతదేశపు వ్యవసాయంలో అనిశ్చిత కార్మికులు ఎక్కువగా వుండడానికి కారణం ఏమిటంటే, ఒక వైపున కార్మికుల సరఫరా సమృద్ధిగా వుంచడమూ, మరొక వైపున వ్యవసాయపు పని యేడాది పొడవునా నిరంతరాయంగా వుండక పోవడమూ.

వ్యవసాయ కార్మికుల సత్వరమైన పెరుగుదల రెండు మార్గాల ద్వారా వచ్చే కొత్తవాళ్ళ వల్ల జరుగుతున్నది. మొదటిది. వ్యవసాయ కార్మికుల కుటుంబాలలో పెరిగిన జనాభాలో వ్యవసాయేతర రంగాలో ఉద్యోగాలు దొరకని వాళ్ళు వ్యవసాయ కార్మికులైనారు. రెండవది భూములు పోగొట్టుకొన్న ఉపాంత వ్యవసాయదారులు వ్యవసాయ కార్మికులైనారు. చిన్న కమతాల వ్యవసాయం గిట్టుబాటు కానందున కొందరు ఉపాంత వ్యవసాయదారులు తమ పొలాలు అమ్మి వేసి, వ్యవసాయ కార్మికులుగా మారినారు.

మొట్ట మొదటి విషయం యేమిటంటే, వ్యవసాయ కార్మికులు అవ్యవస్థీకృతులు. దీనికి ప్రధాన కారణం ఉద్యోగావకాశాలు ఒక చోట లేకుండా చెల్లా చెదురుగా వుండడం. రెండవది, వ్యవసాయ కార్మికులు నిపుణులు కాకపోవడం. మూడవది, వాళ్ళకు వలస పోయే స్వభావం వుండటం. నాల్గవది, హీనమైన వేతనాల మూలంగా, క్రమ పద్ధతి లేని ఉద్యోగం మూలంగానూ, వ్యవసాయ కార్మికుల, ముఖ్యంగా అనియత కార్మికుల, సాలుసరి ఆదాయాలు చాల తక్కువగా వుండటం.

వాళ్ళకు శరీర శ్రమ తప్ప ఇతర జీవనాధారం లేదు. కూలికి పనిచేయడం ప్రధాన ఆదాయ మార్గమైన వాళ్ళు వ్యవసాయ కార్మికుల వర్గంలో చేరుతారు. వీళ్ళలో రెండు రకాలు వున్నారు - భూమి లేని వ్యవసాయ కార్మికులు; కొద్ది పాటి భూమి కలిగి, ఆ భూమి మరీ చిన్నదైనందువల్ల కూలిపనే ప్రధాన ఆదాయ మార్గమైన రైతులు, భూమి లేని వ్యవసాయ కార్మికులను మళ్ళీ రెండు వర్గాలుగా విభజించవచ్చు. 1) రైతులు కుటుంబాలకు అంటి పెట్టుకున్న శాశ్వత కార్మికులు; 2) అనియత కార్మికులు.

అంటి పెట్టకున్న కార్మికుని ఒప్పందం గడువు మామూలుగా ఒక **సంవత్సరం** అతని వేతనం సంవత్సరాంతంలో కొంత, మధ్యలో కంతుల రూపంలో కొంత, ప్రతి దినము భోజన రూపంలో కొంత అతనికి ముట్టుతుంది. అనియత కార్మికుని ఒప్పందం గడువు ఒక్క దినం. ఆ దినం చివర అతనికి తన వేతనం ముట్టుతుంది.

బీదలు ధనికుల మీద ఆధారపడడం అంతట ఉన్న విషయమే. ఇది అన్ని రకాల గ్రామీణ బీదలకు వర్తిస్తుంది. ఉపాంత వ్యవసాయదారులకూ, చిన్న రైతులకూ, మధ్యరకం రైతులకూ, కౌలు దార్లకూ, వ్యవసాయకార్మికులకూ దనికులకూ లేదా ఉద్యోగదాతలకూ, బీదలమీద కొంత అదుపు వుంటుంది. దీనికి కారణం పేదవారు వీరి దగ్గర రుణం పొందడమే. ఉద్యోగదాత/రుణదాత/భూస్వామి వద్ద కార్మికుడు అప్పు తీసుకోవడానికి కారణం అతని కుటుంబంలో వివాహం లాంటి **సందర్భం**వచ్చినప్పుడు అసాధరణమైన ఖర్చు **తగలడం.** ఉద్యోగదాత/రుణదాత ఉద్దేశ పూర్వకంగానే ఆ అప్పు తీర్చలేని విధంగా ఏర్పాటు చేస్తాడు.

బీదవాళ్ళు 'ఋణ దాస్యం' లో తరచుగా చిక్కుకుంటారు, మరొక విధంగా చెప్పాలంటే, ఋణం అనేది ఒక కార్మికుడు ఋణదాతకు అనిర్దిష్టమైన నియమాలతో, షరతులతో అనిశ్చితమైన కాలం వరకు తీసుకున్న ఋణానికి హామీగా తనను గానీ, తన కుటుంబంలోని మరొక వ్యక్తిని గానీ కుదువ (తనఖా) వుంచుతాడు. ఋణం తీరినప్పుడు మాత్రమే కుదువలో వున్న మనిషికి స్వేచ్ఛ లభిస్తుంది. అంతవరకు అతను తన యజమాని కొరకు (ఋణదాత కొరకు) పని చేస్తూ వుండాలి. అతనికి ఆదాయం వుండదు గనుక. తన విముక్తికి అవసరమైన డబ్బు కొరకు అతను తన కుటుంబంలోని మరొక వ్యక్తి మీద ఆధారపడాలి. సాధారణంగా ఆ డబ్బు దొరకదు. అందువల్ల ఆ దాస్యం నెలల తరబడి, తరచుగా ఏళ్ళ తరబడి, ఒక్కోసారి జీవితాంతం సాగుతుంది. ప్రభుత్వం ఈ సమస్య తీవ్రతను గుర్తించి, వెట్టి బానిసల విముక్తికీ, వాళ్ళ పునరావాసానికిచర్య తీసుకుంది. చట్టరీత్యా దేశంలో వెట్టి చాకిరీ నిషేధించింది.

వ్యవసాయ రంగంలో పంటల ఉత్పత్తికి అవసరమైన శ్రమలో అత్యధిక భాగం సొంత వ్యవసాయం చేసే రైతులూ,



BRAOU

వాళ్ళ కుటుంబ సభ్యులూ సమకూరుస్తారు. పనులలో అత్యధిక భాగం శరీర శ్రమతో జరుగుతాయి. ఏడాదిలోని వివిధ కాలాలలో గల పని తీవ్రత ఋతువులమీదా, శీతోష్ణ స్థితులమీదా ఆధారపడుతుంది. పని అత్యధికంగా వున్న కాలాలలో శ్రమ సరఫరాకంటె డిమాండు ఎక్కువగా వుండవచ్చు. పని తక్కువగా వుండే కాలాలలో అప్పుడప్పుడు మాత్రమే కార్మికులకు పని దొరుకుతుంది. ఈ రంగంలో కూలి పని చేసే కార్మికులలో తాత్కాలిక ఉద్యోగులూ, అనియత ఉద్యోగులూ వుంటారు. వాళ్ళకు ఏ రోజు కారోజు ప్రాతిపదికమిద పని దొరుకుతుంది. వాళ్ళు ఒకే ఋతువులో వేరువేరు యజమానుల కింద పనిచేస్తారు. కొందరు రైతులు కూడా తమ ఆదాయాలు పెంచుకోవడానికి వ్యవసాయ రంగంలో గానీ, ఇతరత్రా గానీ అప్పుడప్పుడు పని చేస్తారు. మరొక వైపున, వ్యవసాయ వేతనాల మీద ఆధారపడే కొందరు కార్మికులకు చిన్న పొలాలు వుండవచ్చు. వాటి ద్వారా వాళ్ళకు అదనపు ఆదాయం వస్తుంది. వ్యవసాయ పనులు తక్కువగా వున్న ఋతువులలో వాళ్ళు ఒక్కోసారి వ్యవసాయేతర రంగాలలో తాత్కాలికమైన పనులు చేస్తారు.

వ్యవసాయ రంగంలో వేతనాలు చెల్లించే పద్ధతి చాలా మేరకు స్థానిక ఆచారాల మీద, ఆనవాయితీ మీద ఆధారపడుతుంది. అనేక సందర్భాలలో ఆర్థిక విషయాలకు ఏ పాత్రా వుండదు. వేతనాల పద్ధతి స్థానికంగా వుండే పరస్పర సంబంధాల, సేవల, వ్యవస్థల చేత ప్రభావితం చేయబడుతుంది. వేతనాలు చెల్లించే విధానం కూడా అనేక రకాలుగా వుంటుంది. వేతనాలు పూర్తిగా డబ్బు రూపంలో గానీ, కొంత డబ్బు రూపంలోనూ, కొంత వస్తురూపంలో గానీ చెల్లింపబడతాయి.ఒక్కోసారివేతనాలు కట్టుకూలి రూపంలో చెల్లింపబడతాయి.

వ్యవసాయ రంగంలో రోజువారీ పని గంటలు నిర్దిష్టంగా లేవు. పని ఫలానా వేళకు మొదలు కావాలని గానీ, ఫలానా వేళకు ముగియాలని గానీ లేదు. పని దినం పొద్దు పొడిచింది మొదలుకొని పొద్దు గునికిందాకా వుండవచ్చు. పని సమయం వాతావరణ పరిస్థితుల మీదా, పని తొందరగా పూర్తికావలసి వుందా లేదా అనేదాని మీదా, ఒక్కొక్క కార్మికునికి లభ్యమయ్యే పని పరిమాణం మీదా ఆధారపడుతుంది.

'అమ్మకమయ్యే మిగులు' అనేది పంటలో వాస్తవంగా అమ్మకమయ్యే భాగానికి వర్తిస్తుంది. అది వ్యవసాయం చేయని గ్రామీణ జనమూ, పట్టణ అనుభోక్తులూ కొనడానికి లభ్యమవుతుంది. ఏ సంవత్సరంలోనైనా అమ్మకమయ్యే మిగులు అమ్మకం కాగల మిగులుకంటే తక్కువగానూ వుండవచ్చు. దానికి సమానంగానూ వుండవచ్చు. దాని కంటె ఎక్కువగా కూడానూ వుండవచ్చు. ఇలా ఎందుకు జరుగుతుందంటే, ధరలు పెరుగుతాయనే ఆశతో రైతులు తమ మిగులు సరుకు అంతా అమ్మకపోవచ్చు. వాళ్ళు అమ్మగల పరిమాణం కంటె వాళ్ళు వాస్తవంగా అమ్మే పరిమాణం తక్కువగా వుండవచ్చు. ఈ మాట పెద్ద రైతులకు బాగా వర్తిస్తుంది. వాళ్ళకు అమ్మదగిన మిగులు ఎక్కువగా వుంటుంది. కానీ అందులో కొంతభాగాన్ని వాళ్ళు అమ్మకుండ నిలుపుకోవచ్చు.

వ్యవసాయపు ఖర్చులు, నగదు రూపంలోనూ, వస్తు రూపంలోనూ చెల్లించిన ఖర్చు పద్ధతుల వివరాలు తెలియనందున వేతనాలూ, వివిధ రైతు కుటుంబాల వినియోగపు ఖర్చులు లభ్యం కానందున అమ్మకం కాగల మిగులును అంచనా వేయడం అంత సులభం కాదు. భారత దేశంలో అమ్మకమయ్యే మిగులును గురించి క్రింది అంచనాలు లభ్యమవుతున్నాయి.

| | | |
|---|---|---|
| 1. | ధర్మ నారాయన్ | 33.4% |
| 2. | మార్కెటింగ్ ఇన్‌స్పెక్షన్ డైరెక్టరేట్ | 25.0% |
| 3. | భారత వ్యవసాయ పరిశోధన మండలి | 30.0% |
| 4. | ఫోర్డ్ ఫౌండేషన్ అధ్యయనాలు | 25.0% |

సగటున ఆహార ధాన్యాలలో అమ్మకంకాగల మొత్తం ఉత్పత్తిలో మూడింట ఒక భాగం వుంటుందని అధికార వర్గాలు సాధారణంగా చెప్తాయి. బియ్యం 32%, గోధుమలు 35%, చిరుధాన్యాలు 25%, వాణిజ్య పంటల విషయంలో అమ్మకం కాగల మిగులు దాదాపు 90 శాతందాకా ఉంటుంది. దేని ధరలైనా ఎక్కువగా వుంటే, నికర కొనుగోలు దారులు నష్టపడతారు. అమ్మకమయ్యే మిగులు గల రైతులు లాభపడతారు. యాదృచ్ఛిక ప్రతిచయన విశ్లేషణల ద్వారా కొందరు

రచయితలు కమత పరిమాణానికి మరియు అమ్మకమయ్యే మిగులుకు గల సంబంధాన్ని వివరించారు. ఈ సంబంధం ఆంగ్ల అక్షరం 'U' ఆకారంలో ఉంటుందని ధర్మనారాయణ్ కనుగొన్నాడు. అంటే మొదట కమత పరిమాణం పెరుగుతున్న కొలది అమ్మకమయ్యే మిగులు తగ్గడం ఆ తరువాత ఇది కమత పరిమాణంతో పాటు పెరుగుతుందని అర్థం. ఇంకొందరు రచయితలు ఈ సంబంధం ధనాత్మకంగా వుంటుందని (ఉత్సాపట్నాయక్, జి. పార్థసారథి, వి.యం. దండేకర్ వంటి వారు), మరికొందరు ఋణాత్మకంగా వుంటుందని (రాజ్ కృష్ణ, డి.ఎస్. థాకూర్) కనుగొన్నారు. పై విధంగా ప్రతిచయన సిద్ధాంతాలలో వైవిధ్యం కారణంగా వారి విధాన తీర్మానాలలో కూడా ఏకరూపతలేదని చెప్పవచ్చు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2**

(1) భూ పరిమితి అంటే ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

(2) వ్యవసాయ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరగడానికి గల కారణాలు ఏమిటి?

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 16.4 పారిశ్రామిక లక్షణాలు

భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని అనుసరిస్తున్నది. అంటే, ఉత్పత్తి సాధనాలు ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేటు రంగంలోనూ, వున్నాయని అర్థం. దేశంలో కీలక పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ రంగం యొక్క పాత్రను 1956 పారిశ్రామిక విధాన తీర్మానం నొక్కి చెప్పింది. ప్రభుత్వం చేతిలో ఎక్కువ స్వామ్యమూ **అదుపూ** వుంటే, మన రాజ్యాంగంలో చెప్పబడిన సోషలిష్టు తరహా సమాజాన్ని నిర్మించడం సులభమౌతుందని దాని ఉద్దేశం. 1956 నాటి పారిశ్రామిక విధాన తీర్మానం ప్రణాళికల స్థూల లక్ష్యాలను సాధించేటందుకు వీలుగా ప్రైవేటు పెట్టుబడిదార్ల కార్యకలాపాలను నియంత్రించే అధికారాన్ని ప్రభుత్వానికి ఇచ్చింది.

### 16.4.1 ప్రభుత్వ రంగం :

పరిశ్రమలలో కొన్ని క్షేత్రాలు ప్రభుత్వ పెట్టుబడికి కేటాయించబడినాయి. రవాణా, వార్తా సాధనాలూ, విద్యుచ్ఛక్తి లాంటి సంస్థలూ, ఉక్కు, రసాయనాలు, యంత్ర పరికరాలు, శక్తి, పెట్రోలియం శుద్ధి, ఎరువులు, కాగితం, సిమెంటు లాంటి కీలక పరిశ్రమలనూ ప్రభుత్వ పెట్టుబడి ద్వారా నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వరంగం లక్షణాలు స్థూలంగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1) కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో ఆర్థిక శక్తి కేంద్రీకరింపబడడాన్ని తగ్గించడం,

2) ఆర్థికాభివృద్ధి కొరకు మిగులును ఉత్పత్తి చేయడం,

3) పెరుగుతున్న జనాభాకు ఉద్యోగావకాశాలను సృష్టించడం,

4) దేశంలో సమతూకపు ప్రాంతీయ అభివృద్ధిని సాధించడం,

5) దేశంలో అరుదైన వనరులను సమంజసంగా వినియోగించడం,

6) భారతదేశం లాంటి మిశ్రమ ఆర్థిక వ్యవస్థ గల దేశంలో ప్రైవేటు రంగానికి పూరక పాత్ర.

భారతదేశంలోని ప్రభుత్వ రంగాన్ని స్థూలంగా డిపార్టుమెంటల్ సంస్థలూ, నాన్ డిపార్టు మెంటల్ సంస్థలూ, అని విభజించ వచ్చు. మొదటివి రైల్వేలు, రేవులు, తంతి తపాలాలూ మొదలైనవి. రెండవ రకంలోనివి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, యీ సంస్థలలో కొన్ని జాయింటు స్టాక్ కంపెనీల రూపంలోనూ, కార్పొరేషన్ల రూపంలోనూ కూడా వున్నాయి.



BRAOU

స్వరాజ్యం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగం సకల రూపాలలోనూ గణనీయంగా విస్తరించిన విషయం స్పష్టంగా తెలుస్తున్నది. ఉదాహరణకు, మొదటి ప్రణాళిక ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు దాదాపు రూ.29 కోట్ల స్వల్ప పెట్టుబడితో 5 మాత్రమే వుండినాయి. 1971 నాటికి ఈ సంస్థల సంఖ్య 97 కు, వాటిపై పెట్టుబడి రూ.లు 4,682 కోట్లకు పెరిగాయి. 1981 నాటికి ఈ సంస్థల సంఖ్య 168కీ వాటి మొత్తం పెట్టుబడి రూ. 18.231 కొట్లకూ పెరిగినాయి. ఇంకా 1995 నాటికి ఈ సంస్థల సంఖ్య 241 కి వాటి మొత్తం పెట్టుబడి రూ. 1,64,332 కోట్లకు పెరిగింది. వీటిలో 72.7 శాతం ప్రభుత్వాలు నిర్వహించే పారిశ్రామిక వాణిజ్య సంస్థలు కాగా మిగిలినవి ప్రభుత్వ డిపార్టు మెంట్లకు సంబంధించినవి. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేసే ఉద్యోగస్తుల సంఖ్య 1971లో 71 లక్షల నుండి 1995లో 192.1 లక్షలకు పెరిగింది. ఈ కాలంలో ప్రభుత్వం నిర్వహించే వాణిజ్య సంస్థలలో పని చేసే వారి సంఖ్య 1971లో 78.5 లక్షల నుండి 1995 కు 121 లక్షలకు పెరిగింది.

ప్రభుత్వ రంగ సంస్థల పనితీరు విషయానికి వస్తే 1994-95వ సంవత్సరంలో పని చేసే ప్రభుత్వ రంగ సంస్థలలో దాదాపు 120 సంస్థలే లాభాలతో నడుస్తున్నట్లు, ఇవి 1993-94లో 131 సంస్థలున్నట్లు ఆధారాలు కలవు. ఈ లాభాలార్జించే సంస్థల మొత్తం లాభాలు 1993-94లో రూ.7,384 కోట్ల నుండి 1994-95లో రూ.9,722 కోట్లకు పెరిగింది. ఇదే కాలంలో నష్టాలతో నడుస్తున్న సంస్థల మొత్తం నష్టాలు రూ. 4,113 కోట్లనుండి 5,287కు పెరిగింది. ఈ విధంగ ప్రభుత్వరంగ సంస్థల పని తీరు నిరాశాజనకంగా వుండడానికి ముఖ్యంగా వనరుల కొరత, అవినియోగ స్థాపిత శక్తి, హేతు బద్ధమైన ధరల విధాన లోపం, సాంకేతిక విలంభలనలు, ప్రభుత్వ జోక్యం, అత్యధిక సామాజిక వ్యయాలు, వ్యవస్థాపనా/యాజమాన్య లోపాలు, మార్కెటింగ్ కొరత, సుశిక్షితులైన మానవ శక్తి కొరత మున్నగునవి కారణాలుగా మనం చెప్పుకోవచ్చు. అయితే ఇక్కడ గమనించ వలసిన విషయం ఏమనగా ప్రభుత్వరంగ సంస్థల పనితీరును, వాటి స్థాపనా లక్ష్యాల దృష్ట్యా, మూల్యాంకనం చేయాలి కాని లాభ నష్టాల దృక్కోణం నుంచి కాదు.

### 16.4.2 ప్రయివేటు రంగం

అన్ని రకాల వ్యక్తిగత, కార్పోరేటు రంగంలో దేశీయంగా, విదేశీయంగా ఉత్పత్తి చేసే క్షేత్రాలను ప్రయివేటు రంగం అని పిలుస్తారు. ఏ సంస్థలైతే యాజమాన్యం, ఆజమాయిషీ ప్రయివేటు చేతులలో వుండి వారిచొరవతో, లాభోద్దేశ్యంతో నడవడం అనేవి ప్రయివేటు సంస్థల లక్షణాలుగా మనం చెప్పుకోవచ్చు.

స్వరాజ్యం రాకముందు, రైల్వేలు, తంతితపాలాలూ లాంటి కొన్ని సంస్థలను మినహాయిస్తే ప్రయివేటు రంగం ముఖ్యమైన పాత్ర నిర్వహించింది. దేశాన్ని దోచుకోవడానికి బ్రిటిష్ వర్తకులకూ, పెట్టుబడి దార్లకు మంచి అవకాశం కలిగించేటందుకు బ్రిటీష్ ప్రభుత్వం ప్రయివేటు వాణిజ్యాన్ని ప్రోత్సహించింది. స్వరాజ్యం వచ్చిన తర్వాత వివిధ అవస్థాపనా సౌకర్యాల ద్వారా ప్రభుత్వం ప్రయివేటు రంగ అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని 1956 నాటి పారిశ్రామిక విధాన తీర్మానం ఉద్ఘాటించింది. ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించి తోడ్పడడానికి ఎల్.ఐ.సి., ఐ.డి.బి.ఐ, ఐ.సి.ఐ.సి.ఐ, యు.టి.ఐ., నాబార్డు, భారతీయ పారిశ్రామిక విత్త సంస్థ, ఎగుమతి దిగుమతుల బ్యాంకు లాంటి ద్రవ్య సంస్థలను ప్రభుత్వం స్థాపించింది.

సాంకేతికాభివృద్ధి, మార్కెటింగ్, ముడిసరులకుల సరఫరా, అవస్థాపనా సౌకర్యాల కల్పనకై వివిధ సంస్థలను కూడా ఏర్పాటు చేసింది. ఇంతే కాకుండా సంస్థాగత నిబంధనలు నియంత్రణా సంస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రయివేటు పెట్టుబడి ప్రసరణ తీరును నియంత్రించడానికి పరిశ్రమల నిబంధనాభివృద్ధి చట్టాన్ని 1951లో రూపొందించింది. ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రయివేటు రంగ పెట్టుబడిని ప్రణాళికా లక్ష్యాలకు అనుగుణంగా మరలేటట్లు చూడడం. కార్పోరేటు రంగ పని తీరును సమీక్షించి నియంత్రించడానికి ప్రభుత్వం 1956లో భారత కంపెనీల చట్టాన్ని మరియు 1969లో గుత్త సంస్థల వ్యాపార లావాదేవీల నియంత్రణా చట్టాన్ని జారి చేసింది. ఈ చట్టం కింద ఏ కంపెనీలైతే తమ యొక్క ఆస్తులు రూ.20 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ (దీనిని 1985లో రూ. 100 కోట్లకు పెంచారు). వుంటే తమ సంస్థ విస్తరణ, అనుబంధ సంస్థల ఏర్పాటు/ కలుపుకోవడం/ స్వాధీన పరచుకోటానికి ప్రభుత్వానుమతి పొందాలి.

సాధారణంగా ప్రయివేటు రంగాన్ని ప్రభుత్వ రంగంతో పోలుస్తూ వుంటారు కనుక ఈ రెండు రంగాల పురోగమన తీరును ఈ కింది పట్టికలో చూడవచ్చు.

పట్టిక 3 : భారతదేశంలో ప్రయివేటు రంగ పురోగతి.

| కంపెనీల రకం | 1957 | 1971 | 1993 |
|---|---|---|---|
| కంపెనీల సంఖ్య | 29,357 | 30,322 | 2,75,664 |
| ఎ) ప్రభుత్వ సంస్థలు | 74 | 314 | 1,190 |
| బి) ప్రభుత్వేతర సంస్థలు | 29,283 | 30,008 | 2,74,474 |
| మూలధనం (రూ. కో.లో) | | | |
| అన్ని కంపెనీలు | 1,078 | 4,503 | 90.962 |
| | (100.0) | (100.0) | (100.0) |
| ఎ) ప్రభుత్వ కంపెనీలు | 73 | 2,064 | 60,477 |
| | (6.8) | (45.8) | (66.5) |
| బి) ప్రభుత్వేతర కంపెనీలు | 1,005 | 2,439 | 30,485 |
| | (93.2) | (54.2) | (33.5) |

సూచన : కుండలీకరణాలలోని అంకెలు అన్ని కంపెనీల మూలధనంలో శాతాలు.

మూలం : CMIE, Basic Statistics, Relating to the Indian Economy Mumbai, August,1994.

కంపెనీల సంఖ్య మరియు మూలధనం విషయంలో ప్రభుత్వ రంగ సంస్థల యొక్క వృద్ధి రేటు ప్రయివేటు సంస్థల వృద్ధి రేటు కంటే, అధికంగా పెరుగుతున్నట్లు మనం పై పట్టిక నుంచి గమనించవచ్చు. అయినప్పటికి మూడవ భాగం మూలధనం ప్రయివేటు రంగంలోనే కేంద్రీకృత మయినట్లుగా మనకు తెలియుచున్నది.

### 16.4.3 శిల్పపద్ధతుల, సరుకుల ఎంపిక

ఏ రకం శిల్పపద్ధతుల ఎంపిక చేయవలసిందనేది వనరుల లభ్యతమీదా, దేశానికి ఎదురయ్యే సమస్యలమీదా ఆధారపడుతుంది. భారతదేశంలో నిరుద్యోగ సమస్య చాలా పెద్దది. వీలైనంత ఎక్కువమందికి ఉద్యోగాలు సమకూర్చే సాంకేతిక విజ్ఞానమే మనకు తగినది. ఈ సందర్భంలో, అధిక శ్రమ అవసరమైన సాంకేతిక విజ్ఞానం మనకు ఉచితమైనది. శ్రమసాంద్రిత సాంకేతిక విజ్ఞానానికి భారీ పరిశ్రమలూ, విస్తృత స్థాయి పరిశ్రమలూ అనుగుణంగా వుండవు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఎక్కువ అనుగుణంగా వుంటాయి. వినియోగ సరుకుల రంగం శ్రమ సాంద్రిత సాంకేతిక విజ్ఞానాన్ని సులభంగా అవలంబిస్తుంది. వ్యవసాయంలోనూ, దాని సంబంధిత కార్యకలాపాలలోనూ ఇది ఉపయోగించ బడుతుంది. ఈ శిల్పపద్ధతులు ఆదాయం మరింత సమానంగా పంపకమయ్యేటట్లు కూడా చేస్తాయి. వీలైన శ్రమసాంద్రిత శిల్పపద్ధతులు ఉపయోగించబడుతాయి.

అనుభోగపు సరుకుల (Wage Goods) విస్తరణకు సాధారణంగా ప్రాముఖ్యం ఇవ్వబడుతుంది. దీనివల్ల అనుభోగపు సరుకుల లభ్యత పెరుగుతుంది. అనగా, ప్రజల తలసరి అనుభోగము పెరుగుతుంది. వనరులన్నీ అనుభోగపు సరుకుల ఉత్పత్తికి వినియోగింపబడితే, ఆర్థిక వ్యవస్థకు అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి. పెట్టుబడి సరుకుల పరిశ్రమలను ప్రోత్సహించడం తప్పనిసరి. వ్యవసాయ సరుకులలో అమ్మకం కాదగిన మిగులు పెరగకపోతే, పెట్టుబడి సరుకుల ఉత్పత్తిని పెంచడం కష్టమవుతుంది. పెట్టుబడి సరుకుల రంగంలో పనిచేసే వాళ్ళు తమ అవసరాల కొరకు అనుభోగపు సరుకుల మీద ఆధారపడవలసి వుంటుంది. పారిశ్రామిక రంగంలోని అభివృద్ధి వేగం వ్యవసాయ రంగంలోని అమ్మకం కాదగిన మిగులుచేత నిర్ణయింపబడుతుందని అనేది అందువల్లనే.

### 16.4.4 చిన్న తరహా పరిశ్రమలు

BRAOU

1956 నాటి పారిశ్రామిక విధానపు తీర్మానం చిన్న తరహా పరిశ్రమల పాత్రను ఈ విధంగా నొక్కి చెప్పింది.

1) చిన్న తరహా పరిశ్రమలు వెంటనే పెద్ద స్థాయిలో ఉద్యోగాలు సమకూరుస్తాయి.

2) ఇతరత్రా పూర్తిగా వినియోగంలోకి రాజాలని పెట్టుబడి వనరులనూ, నైపుణ్యాలనూ ఫలవంతంగా వినియోగించుకోవడానికి అవి వీలు కలిగిస్తాయి.

3) జాతీయ ఆదాయం మరింత న్యాయంగా పంపకమయ్యేటట్లు చేసే మార్గాన్ని అవి చూపిస్తాయి.

4) అవి వివిధ ప్రాంతాల మధ్య సమతూకం గల అభివృద్ధి కలిగిస్తాయి.

5) ప్రణాళికాబద్ధం కాని పట్టణీకరణ వల్ల కలిగే సమస్యలను పరిహరించడానికి అవి తోడ్పడతాయి.

భారతదేశంలో చిన్న తరహా పరిశ్రమలు చాలా విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఇందుకోసం 1948, 1956 1977 పారిశ్రామిక విధాన తీర్మానాలలో పొందు పరచారు. ముందుగా చిన్న తరహా పరిశ్రమల పెట్టుబడిని 5 లక్షలుగా నిర్ణయించారు. దీనిని 1975, 1980,1985, 1990 సంవత్సరాలలో ఈ పరిదిని పెంచుతూ వచ్చారు. 1990 పారిశ్రామిక విధాన తీర్మానం ప్రకారం ఈ పెట్టుబడి పరిమితిని చిన్న తరహా పరిశ్రమలకైతే 60 లక్షలు, అనుషంగిక పరిశ్రమలకు 75 లక్షలు చిన్న యూనిట్లకు 5 లక్షలకు పెంచారు. ఇవియే కాకుండా కొన్ని ప్రత్యేక రాయితీలను కూడా వీటికి కల్పించారు. ఏ పరిశ్రమలైతే ఉత్పత్తి సాధించిన 3 సంవత్సరముల వరకు తమ ఉత్పత్తిలో 30 శాతం వరకు ఎగుమతి చేస్తాయో అటువంటి ఉత్పత్తి సంస్థల పెట్టుబడి స్థాయిని ఈ మధ్య 95 లక్షలుగా నిర్ధారించారు. ఈ కింది పట్టిక 4 చిన్నతరహా పరిశ్రమల పురోభివృద్ధిని వివరిస్తుంది.

పట్టిక 4 : భారతదేశంలో చిన్న తరహా పరిశ్రమల పురోగతి

| సంవత్సరం | యూనిట్లసంఖ్య (లక్షలు) | ఉద్యోగిత (లక్షలు) | ఉత్పత్తి (రూ. కోట్లు) | ఎగుమతులు రూ.కోట్లు | మొత్తం ఎగుమతులలో వాటా |
|---|---|---|---|---|---|
| 1973-74 | 4.16 | 39.7 | 7,200 | 393 | 15.6 |
| 1980-81 | 8.74 | 71.0 | 28,060 | 1,643 | 24.5 |
| 1990-91 | 19.48 | 125.3 | 1,55,340 | 9,664 | 29.7 |
| 1994-95 | 25.71 | 146.6 | 2,93,031 | 25,301 | 36.3 |
| వృద్ధి రేటు % | | | | | |
| 1973-74 నుండి | | | | | |
| 1980-81 వరకు | 11.2 | 8.7 | 21.4 | 22.7 | |
| 1980-81 నుండి | | | | | |
| 1990-91 వరకు | 8.3 | 5.8 | 18.7 | 19.4 | |
| 1990-91 నుండి | | | | | |
| 1994-95 వరకు | 7.2 | 4.0 | 17.2 | 37.8 | |

Source : CMIE Industrial Structure in India, Mumbai, 1996.

చిన్న తరహా పరిశ్రమల యూనిట్లు, ఉద్యోగిత, ఉత్పత్తులు వేగంగా పెరుగుతున్నట్లు పై పట్టిక నుండి మనం గమనించవచ్చు. ఈ రంగం, సరళమైన అనుభోగపు వస్తువులను ఉత్పత్తి చేసే స్థితినుండి ఎలక్ట్రానిక్ కంట్రోల్ వ్యవస్థ, మైక్రోవేవ్ విడి భాగాలు, టెలివిజన్ సెట్లు మొదలైన ప్రాథమైన సరుకులు తయారు చేసే స్థితికి పురోగమించింది. చిన్న పరిశ్రమల రంగంలో మాత్రమే ఉత్పత్తి కావాలని కొన్ని సరుకులను ప్రత్యేకించే విధానాన్ని ప్రభుత్వం అనుసరించింది.

B R A O U

పై విధంగా ప్రభుత్వ రాయితీలు పొంది అభివృద్ధి చెందినా ఈ కింది రుగ్మతల కారణంగా చిన్న తరహా పరిశ్రమలు సంతృప్తికరంగా పురోగతి సాధించ లేదు. అవి ముఖ్యంగా, మానవ సంపద అసమర్థ వినియోగం, ముడిసరుకుల కొరత, యంత్ర పరికరాల లోపం, మార్కెంటింగ్ సౌకర్యాల కొరత, అవినియోగ స్థాపిత శక్తి, అననుకూల ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పడం, వంటివిగా మనం చెప్పుకోవచ్చు.

పై సమస్యలను నివారించడానికి ప్రభుత్వం 1991వ పారిశ్రామిక విధాన తీర్మానం ద్వారా కొన్ని చర్యలను ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల అడ్డంకుల తొలగింపు, పరపతి సౌకర్యాలపై గల ఆంక్షల తొలగింపు, ఎక్సైజ్ సుంకాల రాయితీ, ఉదార రుణసౌకర్యానికై ఏకగవాక్ష పథకం, నేషనల్ ఈక్విటీ ఫండు వంటి చర్యలను చేపట్టింది.

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థలో వైవిధ్యాన్ని కల్పించవలసిన ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వం ఈ మధ్య కాలంలో వాటి రక్షణ మరియు ఆధునికీకరణను తీసుకొని రావడానికి అనేక చర్యలు చేపట్టింది. ముఖ్యంగా : ఇంతకు ముందు గల ప్రభుత్వరంగ సంస్థలకు అత్యధిక ప్రాధాన్యత నివ్వడం అనే సంకల్పాన్ని తీసివేయడం పారిశ్రామిక లైసెన్సుల స్వభావాన్ని తగ్గించడం, స్థాపనా నియమ నిబంధనల సరళీకృతం, ప్రభుత్వ రంగానికి కేటాయించే సంస్థల కుదింపు, జాతీయ పారిశ్రామిక సంస్థలలో విదేశీయుల భాగ స్వామ్యాన్ని పెంచడం, వర్తక నియమ నిబంధనాల విధానాల సరళీకృతం, కస్టమ్స్, ఎక్సైజ్ వంటి సుంకాలను హేతు బద్ధంగా తగ్గించడం, MODVAT పథకాన్ని విస్తృత పరచడం.

పై చర్చను బట్టి ఇంతకు ముందు ప్రయివేటు రంగం ఎదుర్కొనే వివిధ సమస్యలను, నియమ నిబంధనాలను ప్రభుత్వం సరళీకృతం చేసిందని మనకు అర్థమవుతుంది.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3**

(1) ప్రభుత్వం రంగం ప్రధాన ఆశయాలు ఎట్టివి?

.....................................................................................................................

.....................................................................................................................

.....................................................................................................................

(2) కింద పేర్కొన్న దానిలో ఏది సరియైనది కాదో సూచించండి.

(అ) ప్రభుత్వరంగం, ప్రయివేటు రంగం రెండూ కలిగి ఉండే ఆర్థిక వ్యవస్థను మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అంటారు.

(ఆ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ప్రభుత్వ, ప్రయివేటు రంగాలకు రెండింటికి కూడా ఉంటుంది.

(ఇ) మిశ్రమ ఆర్థిక వ్యవస్థలో ప్రాధాన్యతగల కీలక పరిశ్రమలు ప్రయివేటు రంగం అజమాయిషిలో ఉంటాయి.

## 16.5 విదేశీ వర్తకం లక్షణాలు

రెండవ ప్రపంచ యుద్ధానికి పూర్వం భారతదేశం దిగుమతులకంటె ఎక్కువగా ఎగుమతులు చేసేటట్లు నిర్భందింపబడింది. జీతాలు, పింఛన్లు, రుణాలమీద వడ్డీ, భారతదేశంలోని బ్రిటీష్ పెట్టుబడిమీద డివిడెండ్లు అనే రూపాలలో భారతదేశం **బ్రిటన్‌కు** పెద్ద మొత్తాలు చెల్లించ వలసి వుండినందున అలా జరిగింది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో భారతీయులు బ్రిటన్‌కు పెద్ద మొత్తంలో సరుకులు ఎగుమతి చేయడం ప్రారంభించారు. బ్రిటన్ యుద్ధంలో నిమగ్నమై **వున్నందున**, భారతదేశానికి తగిన పరిమాణంలో సరుకులు ఎగుమతి చేయలేక పోయింది. ఆ విధంగా భారతదేశ విదేశి వర్తకపు లక్షణంగా వున్న ఎక్కువ ఎగుమతులూ, తక్కువ దిగుమతులూ అనే విధానం వల్ల భారతదేశానికి అనుకూలమైన వర్తకపు శేషం ఏర్పడింది.

### 16.5.1 దిగుమతుల స్వభావం

స్వరాజ్యం రాకముందు 1938–39 కీ, 1947–48కీ మధ్య ఎగుమతుల విలువ, పెరుగుతూ వుండింది. అయితే, దిగుమతులకంటె ఎగుమతులె ఎప్పుడూ ఎక్కువగా వుండినట్లు పట్టిక 5 ద్వారా తెలుస్తుంది.

పట్టిక 5 : 1938–39కీ, 1947–48కీ మధ్య కాలంలో భారతదేశపు విదేశ వర్తకం.

BRAOU

| సంవత్సరం | ఎగుమతులు | దిగుమతులు | వర్తకపు శేషం |
|---|---|---|---|
| 1938-39 | 169 | 152 | +17 |
| 1945-46 | 266 | 245 | +21 |
| 1946-47 | 319 | 288 | +31 |
| 1947-48 | 403 | 389 | +14 |

ఎగుమతి అయ్యే సరుకులలో కూడా మార్పు వచ్చింది. 1938-39 లో మొత్తం ఎగుమతులలో 45 శాతంగా వుండిన ముడిపదార్థాలు 1947-48 నాటికి 31 శాతానికి తగ్గినాయి. 1938-39లో 30 శాతంగా వుండిన తయారైన సరుకుల భాగం 1947-48 నాటికి 49 శాతానికి పెరిగింది.

ప్రణాళికల ప్రారంభానికి ముందు భారతదేశపు విదేశీ వర్తకంలో ఎగుమతులకంటె దిగుమతులు ఎక్కువగా వుండినాయి. దిగుమతులు పెరగడానికి ముఖ్య కారణాలు ఏమిటంటే, 1) దేశ విభజన ఫలితంగా ఆహార పదార్థాలూ, జనుము, ప్రత్తి లాంటి మౌళిక ముడిపదార్థాలూ కొరతగా వుండడం, 2) జల విద్యుత్, తదితర ప్రాజెక్టుల కొరకు యంత్రాలూ, పరికరాలూ ఎక్కువగా దిగుమతి చేసుకోవలసి రావడం.

## 16.5.2 స్వాతంత్ర్యానంతరం వర్తకం

వివిధ ప్రణాళికలలో భారతదేశ ఎగుమతి, దిగుమతి, వర్తక శేషధోరణులను పట్టిక 6 నుండి గమనించ వచ్చు. వర్తక శేషం ఒక్క నాల్గవ ప్రణాళిక తప్ప, మిగత అన్ని ప్రణాళికలలో, ఏడవ ప్రణాళిక వరకు ఋణాత్మకంగా వుంటూ నిరంతరంగా పెరుగుచున్నట్లుగా మనం పట్టిక నుండి గమనించవచ్చు. అనగా దిగుమతులు ఎగుమతుల కంటే ఎక్కువగా ఉన్నాయి అంతకు ముందుగల ఋణాత్మక చెల్లింపుల శేషలోటును తొలగించడం కోసం జూన్ 1966 వ సంవత్సరంలో రూపాయి విలువను 36.5 శాతం మూల్యానూనీకరణ కావింపబడడం వల్ల ఎగుమతులు పెరిగి నాల్గవ ప్రణాళికలో వర్తక చెల్లింపుల శేషం లోటు తగ్గింది.

**పట్టిక 6 : భారతదేశ ప్రణాళికలలో ఎగుమతి, దిగుమతులు వ్యాపార శేషం తీరు**

(రూ॥ కోట్లు)

| ప్రణాళిక | ఎగుమతులు | దిగుమతులు | వ్యాపార శేషం | సంవత్సరిక సగటు వ్యాపార శేషం |
|---|---|---|---|---|
| మొదటి ప్రణాళిక | 3,109 | 3,651 | -542 | -109 |
| రెండవ ప్రణాళిక | 3,063 | 5,402 | -2339 | -468 |
| మూడవ ప్రణాళిక | 3,735 | 6,119 | -2384 | -477 |
| నాల్గవ ప్రణాళిక | 9,049 | 9,862 | -813 | -163 |
| ఐదవ ప్రణాళిక | 23,648 | 27,697 | -4049 | -810 |
| ఆరవ ప్రణాళిక | 45,256 | 74,931 | -29675 | -5935 |
| ఏడవ ప్రణాళిక | 90,165 | 1,44,369 | -54204 | -10841 |
| ఎనిమిదవ ప్రణాళిక | 3,98,201 | 4,45,205 | -47004 | -94008 |

మూలం : వివిధ ప్రణాళిక నివేదికలు, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ.

ఇదే విధమైన పరిస్థితిని ఎదుర్కొనడానికి 1991వ సంవత్సరంలో ప్రభుత్వం నూతన ఆర్థిక విధానం ద్వారా ఎగుమతి దిగుమతుల ఆంక్షల తొలగింపు, మూల్యానూనీకరణ, రూపాయిని పూర్తి విదేశీమారకానికి మార్చుకొనే వీలు, వంటి చర్యలను చేపట్టడం వల్ల ఎనిమిదవ ప్రణాళికలో కూడా వర్తక చెల్లింపుల శేష లోటు తగ్గింది.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4

(1) స్వాతంత్ర్యం తరువాత కాలం నుండి భారతదేశానికి విదేశీవర్తక నయమాలు అనుకూలంగా లేవు. ఈ వాదనకు తగిన ఆధారాలు సూచించండి.

(అ) ఎగుమతుల విలువ కంటే దిగుమతుల విలువ భాగా పెరిగింది.

(ఆ) దిగుమతుల విలువ కంటే ఎగుమతుల విలువ భాగా పెరిగింది.

## 16.6 నల్లడబ్బు – సమస్య

నల్లడబ్బును 'లెక్కల కెక్కని ఆర్థిక వ్యవస్థ' అని, 'చట్ట వ్యతిరేకమైన **ఆర్థిక వ్యవస్థ**' అనీ, 'గుప్త ఆర్థిక వ్యవస్థ' అనీ, 'అనుమతింపబడని **ఆర్థిక వ్యవస్థ**' అనీ పలురకాలుగా అన్నారు. 'సమాంతర ఆర్థిక వ్యవస్థ', అనే మాట చట్టబద్ధ రంగం యొక్క లక్ష్యాలకూ, చట్ట వ్యతిరేక రంగం యొక్క లక్ష్యాలకూ మధ్యగల ఘర్షణను నొక్కి చెప్పుతుంది. చట్ట వ్యతిరేకమైన ఆర్థిక కార్యకలాపాలు చాలా యెక్కువగా జరుగుతున్నట్లు చెపుతున్నారు. గత రెండు దశాబ్దాలలో ఈ సమస్య తీవ్రమైన పరిణామాలకు చేరుకుంది. సమాంతర ఆర్థిక వ్యవస్థ మన దేశపు సాంఘిక, ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదకరంగా తయారైంది. నల్లడబ్బు అంటే యేమిటి? అది యెలా ఉత్పన్నమవుతుంది? దాని పరిమాణం యెంత? దాన్ని అరికట్టడానికి తీసుకున్న చర్యలేమిటి? అనే అంశాలను మనం చర్చించుకుందాం.

ప్రధానంగా చట్ట వ్యతిరేక పద్ధతుల ద్వారా సంపాయించబడి, కరెన్సీ నోట్ల రూపంలో వున్న డబ్బును నల్ల డబ్బుగా కొందరు పరిగణిస్తారు. చట్ట వ్యతిరేకంగా వుంచుకొన్న నోట్లు మాత్రమే కాక, బంగారు అభరణాలు, రత్నాలు, భవనాలూ, భూములు, ప్రభుత్వానికి చూపించే లెక్కల కెక్కని ఇతర వాణిజ్య ఆస్తులు కూడా నల్ల డబ్బులో చేరుతాయని కొంతరు [illegible] చెందిన సమస్యను దర్యాప్తు చేయడానికి భారత ప్రభుత్వం 1970లో ప్రత్యక్ష [illegible] (వాంఛూ సంఘం అనేదాన్ని) నియమించింది. ఈ సంఘం నల్ల డబ్బును లెక్క కెక్కని డబ్బు [illegible] చట్టవ్యతిరేకమైన వ్యాపారంలో పూర్తిగా గానీ పాక్షికంగా గానీ, వినియోగింపబడే సంపద అని నిర్వచించింది. నల్లడబ్బు ఖచ్చితంగా ఎంత వున్నదీ తెలియదు కాని దాని పరిమాణాన్ని అంచనా వేసిన వివిధ అధికారుల/ సంస్థల యొక్క నివేదికల గురించి పట్టిక 7 ఆధారంగా చర్చించుకుందాం.

పట్టిక 7 : భారత దేశంలో నల్ల డబ్బుపై వివిధ అంచనాలు

(రూ॥ కోట్లు)

| అధికారి/ సంస్థ పేరు | 1953–54 | 1961–62 | 1965–66 | 1969–70 | 1980–81 | 1983–84 | 1987–88 |
|---|---|---|---|---|---|---|---|
| 1. [illegible] | [illegible] | | | | – | – | – |
| 2. వాంఛూ కమిటీ | | 700 ([illegible]) | 1000 (4.2) | | – | – | – |
| 3. రంగనేకర్ | – | 1150 (7.2) | 2350 | 3080 (8.4) | – | – | – |
| 4. ఛోప్రా | – | 716 (4.5) | 1439 (6.4) | 2714 (7.4) | – | – | – |
| 5. పి.గుప్తా & ఎస్. గుప్తా | | | | 5459 (14.9) | | | |
| 6. NIPFP | | | | | 9958 to 11870 (15to18) | 31584 to 36784 (18 to 21) (18.21) | |
| 7. ఎస్.బి. గుప్తా | – | – | – | – | | 85208 (45.8) | 14929 (151.7) |

సూచన : అంచనా వేసిన సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తిలో నల్ల డబ్బు శాతం కుండలీకరణాలలోని అంకెలు తెలుపుతాయి.

మూలం : Indian Economy, Dutt R & KPM Sundaram, S. Chand & Company Ltd., New Delhi, 1996, P. 332.

పై పట్టిక ద్వారా నల్ల డబ్బు విస్తీర్ణమైన పరిమాణంలో వుందనీ, వేగంగా పెరుగుతున్నదనీ మనకు తెలుస్తుంది. ఇది 1953-54లో స్థూల జాతీయ ఉత్పత్తిలో 6 శాతం ఉండగా 1987-88 నాటికి 51.7 శాతానికి పెరిగినట్లు మనకు పట్టిక నుండి విదితమగుచున్నది. అంటే మన వాస్తవిక స్థూల దేశీయ ఉత్పత్తి వృద్ధిరేటు కంటే ఎక్కువగా నల్లడబ్బు పెరుగుతున్నట్లు మనకు అర్థమవుతుంది.

నల్లడబ్బుకు వివిధ జన్మ స్థానాలు వున్నాయి. కొరతలూ, కంట్రోళ్ళూ (నియంత్రణలు), నియమాలూ. ఈ కంట్రోళ్ళు సమర్థవంతంగా అమలు జరగలేదు. ప్రభుత్వానికి మంచి ఉద్దేశాలు వున్నప్పటికి, ఇవి తమ లక్ష్యాలు సాధించలేక పోయినాయి. ఈ కంట్రోళ్ళనూ, నియమాలనూ, వ్యాపారస్తులూ, వర్తకులూ, ప్రభుత్వోద్యోగులూ కూడా తమ తమ స్వలాభాల కొరకు ఉల్లంఘించినారు. ధరల కంట్రోళ్ళనూ, పంపకం కంట్రోళ్లనూ ఉల్లంఘించడానికి మౌలిక ప్రేరణ ఏమిటంటే, కంట్రోల్ ధరలకూ, మార్కెట్ ధరలకూ మధ్య భేదం అధికంగా వుండడం, తమకు నిర్ణయించి కోటాల ద్వారా కంట్రోల్ సరుకుల సరఫరాలు పొందే వ్యాపారస్తులకూ, పంపిణీదార్లకూ ఈ పెద్ద భేదం (కంట్రోల్ సరుకులలో అత్యధిక భాగం రకాలకు నల్ల మార్కెట్ ) వర్ధిల్లినట్లు తెలుస్తున్నది. అటాంటి చట్ట వ్యతిరేకమైన చర్యల ద్వారా వచ్చిన ఆదాయం నల్ల ఆదాయమౌతుంది. ఆ విధంగా, కంట్రోల్ విస్తరించే కొద్దీ నల్ల మార్కెటూ లంచగొండితనమూ పెరుగుతాయి. అవి నల్ల డబ్బు ఉత్పత్తికి కారణమైనాయి.

నల్ల డబ్బుకు రెండవ జన్మస్థానం ప్రత్యక్ష పన్ను ఎగవేత కూడా ఒక కారణంగా కనిపిస్తుంది. భారతదేశంలోని ప్రత్యక్ష పన్నుల రేట్ల వ్యవస్థ ప్రపంచంలోని అత్యున్నత రేట్ల వ్యవస్థలలో ఒకటిగా పరిగణింపబడుతున్నది. అధిక పన్ను రేట్ల మూలంగా వ్యక్తులు తమ ఆదాయాలను తక్కువగా చూపించి. పన్ను ఎగవేయడానికి ప్రయత్నిస్తారు. పన్నుల వ్యవస్థ తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదనీ, డబ్బు సంపాయించడానికి తాము శ్రమ పడినందుకు అది తమను శిక్షిస్తున్నదనీ వాళ్ళు అనుకోవడం వల్ల ఇలా జరుగుతున్నది.

ఇప్పుడు ఆర్థిక వ్యవస్థ మీద నల్ల డబ్బు కలుగజేసే ఫలితాలను పరిశీలిద్దాం. నల్ల డబ్బుకు ఆర్థిక వ్యవస్థ మీద పెద్ద అధికారమూ, ప్రభావమూ వున్నాయి. నల్ల డబ్బు సకల రకాల క్రమశిక్షణనూ, నియంత్రణనూ ధిక్కరించి, తన సొంత బోదక శక్తితో నడుస్తున్నది. నల్ల డబ్బు ప్రభుత్వం యొక్క అభివృద్ధి కృషినీ, స్థిరీకరణ కృషినీ ఈ కింది విధాలుగా భగ్నం చేస్తున్నదని అంటారు: 1) నల్ల మార్కెట్ వ్యాపారం కల్తీ, విదేశీ సరుకులను దొంగగా దిగుమతి చేయడం లాంటి వివిధ నిషిద్ధ ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడం, 2) చట్టా వ్యాపారం ద్వారానూ, సరుకులు నిలువ చేయడం ద్వారానూ అత్యవసర సరుకుల కృత్రిమ కొరతను సృష్టించడం, 3) ఆదాయపు పంపకాన్ని ధనికులకు అనుకూలంగా మార్చడం, 4) అరుదైన వనరులను సామాజికంగా అవాంఛనీయమైన రంగాలకు మళ్ళించడం, 5) ఈ శాసనాలను అమలు చేయవలసిన ప్రభుత్వోద్యోగులలో విస్తారమైన లంచగొండితనం వుండడం, 6) రత్నాల మీదా, అభరణాల మీదా, బంగారు మీదా డబ్బు పెట్టడాన్ని ప్రోత్సహించడం; ఈ ఆడంబర ప్రదర్శన ఆర్థికాభివృద్ధి మీద ప్రతికూల ప్రభావం నెరపుతుంది; 7) చట్ట వ్యతిరేకమైన మార్గాల ద్వారా నిధులను భారతదేశం నుండి విదేశాలకు బదలాయించడం.

నల్ల డబ్బును అరికట్టడానికి నాలుగు చర్యలు అమలులో ఉన్నాయి. అవి:1) పన్ను ఎగవేతకు గల అవకాశాలను తొలగించడానికి శాసనాత్మకమైనవీ,పరిపాలనలనిర్వహణాత్మకమైనవీ అనేక చర్యలు తీసుకోబడినాయి. 2) కరెన్సీ నోట్లకు విలువ లేకుండా చేయబడింది. 3) నల్లడబ్బును ఖచ్చితంగా వెల్లడించే వివిధ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. 4) ప్రత్యేక బేరర్ బాండ్ల పతకం నల్ల డబ్బును ఉత్పాదక ప్రయోజనాలను మళ్లించడానికి ఉద్దేశింపబడింది.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 5

(1) 'నల్ల డబ్బు' అంటే ఏమిటి?

(అ) ఎన్నికలకు కేటయించిన ధనం

(ఆ) లెక్కలోకి రాని, అక్రమ డబ్బు (గుప్తధనం)

(ఇ) చెల్లని పాత రూపాయలు.

## 16.7 అభివృద్ధిలో అసమానతలు

భారతదేశం అవలంబించిన అభివృద్ధి వ్యూహాల స్వభావంలో ప్రాంతాల పట్ల కూడా, వివిధ సామాజికార్థిక వర్గాలపట్ల కూడా పక్షపాత వైఖరి ఉంది. పాతపక్ష స్వభావాన్ని, ప్రాంతీయ ప్రకృతి వనరులను బట్టి అది ఎలా పనిచేసేది అర్థం చేసుకోవచ్చు. కానీ, ఈ అనుబంధాన్ని బట్టి దాన్ని వివరించలేము. అభివృద్ధి అనేది ఎప్పుడూ ఒక ఘటన కాదు. అది దానంతకదే జరగదు, వనరుల ప్రవాహాలనూ, సామాజికార్థిక వర్గ ప్రయోజనాల అంతర్గత ఉత్పత్తి సంబంధాలనూ మనం కోరినట్లు మళ్ళించడం ద్వారా అభివృద్ధి మన ఇష్టానుసారం నిర్వహించబడుతుంది.ఈ మొగ్గు సహజంగానే వుంది. ఆచరణలో ఇది ఎక్కువగా అమల్లోకి వస్తుంది. అందువల్ల, వివిధ ప్రాంతాలలో జరిగే అభివృద్ధిలో పెద్ద అసమానతలు ఏర్పడతాయి. ఇవి రెండు విధాలుగా వ్యక్తమౌతాయి. ప్రాంతాల వారీగానూ, సామాజికార్థిక వర్గాలవారీగానూ. అందువల్ల అభివృద్ధి ఫలితాలు అందరికీ సమానంగా అందుబాటులోకి రావు. ఈ భేదం ఎంతగా వుందంటే ఒక్కొక ప్రాంతంలోనూ, వవిధ ప్రాంతాలలోనూ గల్గి వివిధ సామాజిక వర్గాల జీవన స్థాయిలలో కొట్ట వచ్చినట్లు కనిపించే భేదాలలో వ్యక్తమౌతుంది.

సాంప్రదాయికంగా 'అభివృద్ధి' అనేది ఉన్నత పెరుగుదల రేట్లతోనూ, తలసరి ఆదాయాలతోనూ ముడిపడి వుంటుంది. అందువల్ల 1950ల, 60ల దశాబ్దాలలో అభివృద్ధి సమస్యల పట్ల అవలంబించిన వైఖరులలో దేశీయ ఉత్పాదితపు మొత్తం పెరుగుదల రేట్లు పెంచడానికి మాత్రమే ప్రాముఖ్యం ఇవ్వబడింది. సత్వర పారిశ్రామికీకరణ, నిర్మాణాలలో మార్పుల మూలంగా పెరుగుదలలో వచ్చే లాభాలను 'కొద్ది కొద్దిగా కిందికి దిగే' ప్రక్రియ ద్వారా సమాజంలోని వివిధ వర్గాల కన్నిటికీ అందజేస్తాయనే నమ్మకం వల్ల మొత్తం పెరుగుదల రేటుకు ప్రాముఖ్యం ఇవ్వబడింది. స్థూలజాతీయ ఉత్పాదితం ఒకానొక స్థాయిని చేరుకున్న తర్వాత మాత్రమే బీదరికాన్ని తగ్గించే సమస్యను ఎదుర్కోవచ్చు. ముందు రొట్టె పరిమాణం పెరిగితే తరువాత దానిని అందరికి సమానంగా పంచుకోవచ్చు అని ఊహించబడింది. ముందు ఉన్నత ఆదాయాల స్థాయిని సాధిస్తే, త్వరగా కింది వర్గాల వారందరికి పంపకం అనేది సులభంగా నెరవేరుతుందని ఊహించబడింది. అందువల్ల, సత్వరమైన పెరుగుదలకు తొలి దశలలో ఎక్కువ అసమానత తప్పనిసరి అవసరమని సూత్రీకరించబడింది.

ఆదాయాలలో హెచ్చుతగ్గులే పొదుపునూ, పెట్టుబడినీ ప్రోత్సహించి, తత్ఫలితంగా సత్వర ఆర్థికాభివృద్ధిని కలిగిస్తుందనే సూత్రం గత అనుభవాన్ని బట్టి సందేహానికి గురి అయింది. సామాన్య జనాల భౌతిక సంక్షేమం త్వరగా పెరగడానికి అవి హామి ఇవ్వవని త్వరలోనే స్పష్టమైంది. మరొక వైపున, భారత భిన్న ప్రాంతాల మధ్యా భిన్న సామాజికార్థిక బృందాల మధ్య అసమానతలు విస్తృతమైనా, ఒక్కోసారి అడుగున వున్న సామాజికార్థిక బృందాల జీవన స్థాయిలు గతంలో కంటె క్షీణించినాయి. పెరుగుదల వల్ల కలిగే లాభాలు ఎంతో మంది ప్రజలకు అందలేదు. జనాభాలో పెద్ద శాతానికి ఆర్థిక వృద్ధితో సంబంధం లేకుండా పోయిందని క్రమక్రమంగా గుర్తింపబడింది. దీని ద్వారా సగటు స్థూల జాతీయ ఉత్పాదితం యొక్క పెరుగుదల ఆర్థిక సంక్షేమపు పెరుగుదలకు విశ్వసనీయమైన సూచిక కాదనే స్పృహ యేర్పడింది. అంతేగాక వేగంగా పెరగడం వల్ల భారతదేశంలో భారీ ఎత్తున నిరుద్యోగం పెరుగినట్లు కూడా గమనించబడింది. దీని ఫలితంగా, జీవన స్థాయిలూ, ప్రజలు ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనడమూ క్షీణించినాయి. ఆర్థిక కార్యకలాపాలలో సామాన్య ప్రజలు ఎక్కువగా పాల్గొనడం ద్వారా మాత్రమే వాళ్ళ కొనగోలు శక్తి వాళ్ళ సంక్షేమ స్థాయి పెరుగుతాయని గ్రహించబడింది.

సమతూకం గల ప్రాంతీయ అభివృద్ధి మొత్తం ఆర్థికాభివృద్ధికి, ప్రత్యేకంగా రాజకీయ సమైక్యతకూ, జాతీయ

ఏకీకరణకూ ముఖ్యమైనది. సమతూకపు అభివృద్ధికి ప్రాముఖ్యం ఉన్నప్పటికీ, ప్రాంతీయ అసమానతలు, వెనుకబడిన ప్రాంతాలువెనుక బడిన ప్రాంతాలుగానే వుండడమూ ఇంకా మనకు కనిపిస్తున్నాయి. అందువల్ల, సమతూకపు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి పంచవర్ష ప్రణాళికలకన్నిటి ప్రముఖ లక్ష్యాలలో ఒకటిగా కొనసాగుతున్నది. ప్రాంతీయ అసమానతను తగ్గించేటందుకు ప్రతి ప్రణాళికా వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి నిర్దిష్ట చర్యలను ప్రతిపాదించింది. ప్రాంతీయ అసమానతలను తగ్గించడానికి కేంద్రస్థాయిలోనూ, స్థానిక స్థాయిలోను పలు కార్యక్రమాలు చేపట్టబడినాయి.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 6**

(1) ఐదవ **పంచవర్ష** ప్రణాళిక ప్రధాన ధ్యేయం ఏమిటి?

(అ) సాంఘిక అసమానతలను రూపుమాపుట

(ఆ) సంతులన ప్రాంతీయాభివృద్ధి

(ఇ) పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేయడం.

## 16.8 ముగింపు

భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రధాన లక్షణాలు అధిక జనాభా, వ్యవసాయ ప్రాధాన్యత కలిగి ఉండటం, పారిశ్రామిక వెనుకబాటు తనం, ప్రాంతీయ అసమానతలు. భారతదేశ జనాభా ఎంత విస్తృతంగా పెరుగుతున్నదంటే ఇది అభివృద్ధి ప్రయత్నాలనన్నింటిని వమ్ము చేయుచున్నది. పెరిగే జనాభాకు సరిపడే భూమి (వ్యవసాయం కోసం) మాత్రం పెరగడం లేదు. అదేరకంగా దేశంలోని అధిక సంఖ్యాక ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయమే. వృత్తుల విషయంలో కూడా మనకు మార్పు ఎక్కువగా కనిపించడం లేదు.

పారిశ్రామిక రంగాన్ని పరిశీలిస్తే కూడా పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారతదేశం మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానాన్ని అనుసరిస్తున్నది.

నల్లడబ్బు దేశ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తుంది. ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికి ఈ విష పరిణామాన్ని అరికట్టలేక పోతున్నది.

భారత ప్రభుత్వం అనుసరిస్తున్న అభివృద్ధి ప్రయత్నాలు కూడా సరియైన దృక్పథంతో లేవు. వాటి వల్ల ప్రాంతీయ అసమానతలు అదే విధంగా ప్రజల మధ్య అసమానతలు సృష్టించే విధంగా ఉన్నాయి. పంచవర్ష ప్రణాళికల ధ్యేయం సంతులన అభివృద్ధి చేయాలని ఉన్నప్పటికీ ఆచరణలో వాటికి అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

## 16.9 అవగాహన ప్రశ్నలకు – జవాబులు

**అభ్యాసం – 1**

(1) (అ) మరణాల రేటు తగ్గడం

**అభ్యాసం – 2**

(1) భూ కమతాలపై గరిష్ఠ పరిమితిని విధించి ఆ పరిమితి కంటే మించి ఉన్న భూమిని ప్రభుత్వం కైవసం చేసుకొని భూమి లేని పేదవారికి మిగులు భూమిని పంచడమే ' భూ పరిమితి' అంటారు.

(2) వ్యవసాయ కార్మికుల సంఖ్య గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణాలు రెండు. అవి : (1) పెరిగే జనాభాను ఇముడ్చుకునే విధంగా వ్యసాయేతర రంగం అభివృద్ధి చెందకపోవడం, (2) అనేక కారణాల వల్ల చిన్న తరహా వ్యవసాయం లాభదాయకంగా లేనందున చిన్న, సన్న కారు రైతులు వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు.

**అభ్యాసం – 3**

(1) మీ జవాబు కోసం 16.4ను చూడండి.

BRAOU

(2) (అ) మరియు (ఆ)

**అభ్యాసం - 4**

(1) (అ)

**అభ్యాసం - 5**

(1) (ఆ) లెక్కలోకి రాని (గుప్త) ధనం

**అభ్యాసం - 6**

(1) (ఆ) సంతులన ప్రాంతీయాభివృద్ధి

## 16.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. భారతదేశ వ్యవసాయ రంగం లక్షణాలను పేర్కొనండి
2. నల్లధనం ఏర్పడటానికి గల కారణాలను పేర్కొని, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాన్ని పేర్కొనండి.
3. "జనాభా పెరుగుదల దేశ పురోగతికి అడ్డుకట్ట చర్చించండి.
4. భారత ఆర్థికాభివృద్ధిలో ప్రభుత్వరంగ సంస్థల పాత్రను విశ్లేషించండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. చిన్న తరహా పరిశ్రమల పాత్ర
2. జనాభా పెరుగుదలకు గల - ప్రధాన కారణాలు పేర్కొనండి.
3. భారతదేశంలో వ్యవసాయ కూలీల పరిస్థితిని వివరించండి.
4. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగం ప్రాధాన్యతను వివరించండి.

BRAOU

# భాగం–17 : భారతదేశ సామాజిక లక్షణాలు

## విషయక్రమం


17.0 లక్ష్యాలు

17.1 పరిచయం : సమాజం, సంస్కృతి

17.2 భారత సామాజిక వ్యవస్థ నిర్మాణం

17.2.1 వర్ణం, కులం

17.3 ప్రధాన సామాజిక – సంస్కృతిక ప్రక్రియలు

17.3.1 సంస్కృతీకరణ

17.3.2 ఇస్లామీకరణ

17.3.3 పాశ్చాత్యీకరణ

17.3.4 అధునీకరణ

17.4 భిన్నత్వంలో ఏకత్వం

17.5 ముగింపు

17.6 అవగాహన ప్రశ్నలకు జవాబులు

17.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 17.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు :

- భారతదేశ సామాజిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను గుర్తించగులుగుతారు.
- సామాజిక విశ్లేషణలోని ప్రధాన భావనలను నిర్వహించ గలుగుతారు.
- సాంస్కృతీకరణ, ఇస్లామీకరణ, పాశ్చాత్యీకరణ, ఆధునీకరణ వంటి కొన్ని సామాజిక – సంస్కృతిక ప్రక్రియలను వివరించగలుగుతారు.

## 17.1 పరిచయం : సమాజం, సంస్కృతి

నిత్యజీవితంలో **భాగస్వాములుగా** వుండే మానవుల సమూహమే సమాజం. అలాంటి మానవుల సమూహం కలసి మెలసి శాంతియుత సహజీవనం గడపటానికి కావలసిన పరిస్థితులను ఏర్పరచుకొని ఉండాలి. సామాజిక సంబంధాల వ్యవస్థే సమాజం. సమాజం ఒక వ్యవస్థీకృత పద్ధతిగా వ్యవహరింప బడుతున్నది. సమాజంలోని వివిధ భాగాలన్ని పరస్పర ఆధార భూతాలు, అందువల్ల ఒకరిపై మరొకరు ఆధారపడే సంబంధ బాంధవ్యాల వ్యవస్థనే సమాజమంటున్నారు.

ప్రతి సమాజం తనదంటూ ఒక ప్రత్యేక సంస్కృతిని కలిగి వుంటుంది. సమాజ సభ్యులు అనుసరించే సర్వ సామాన్య జీవన విధానాన్ని మనం సంస్కృతిగా వ్యవహరించవచ్చు. భవనాలు, కట్టడాలు, పనిముట్లు, ఇతర భౌతిక వస్తువులు, నిపుణత్వం, సామాజిక సంస్థలు, ఆశయాలు, నమ్మకాలు, ఆకర్షణలు, సామాజిక విలువలు మొదలైనవన్నీ సంస్కృతిలో అంతర్భాగాలు, అంగీకరింపబడి, ఆచరణలో వున్న తాత్విక భావనలేగాక, సామూహిక జీవనం ద్వారా సాధించిన ప్రగతి కూడా సంస్కృతిలో భాగమే. సమాజంలోని సభ్యులందరూ తమ వ్యవహారాలలో అంగీకరించబడిన ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తుంటారు. ఈ ప్రవర్తనా నియమావళి కూడా సమాజ సంస్కృతిలో అంతర్భాగంగా వుంటుంది. సమాజం సంస్కృతి రెండూ పరస్పర ఆధారభూతాలు.

BRAOU

భిన్న ప్రయోజనాల సాధనకు వివిధ సంస్థలు ఏర్పడటం ఆధునిక సంక్లిష్ట సమాజపు ప్రత్యేక లక్షణం. ప్రయోజనాలు వివిధ రకాలుగా వుంటాయి. అవి ఆర్థిక, మత, కుల సంబంధమైనవి కావచ్చు. సర్వ సామాన్య ప్రయోజనం కొరకు సంస్థలు ఏర్పరచబడుతాయి. ఆర్థిక సంస్థ ప్రయోజనాల సారూప్యత కొరకు ఏర్పరచబడుతుంది. ప్రజాసంక్షేమం కొరకు ఏర్పడ్డ సంస్థ ఆయా భౌగోళిక ప్రాంతాల ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుంది. ఇలాంటి సంస్థలన్నీ సమజంలోని నియమావళికి బద్ధులై వుండవలె. సమిష్టి సంక్షేమ సాధన నిమిత్తం సమాజం నియమావళిని విలువలను ఏర్పరుస్తుంది. బహుళత్వ సమాజంలో భిన్న సంస్కృతులు, సామాజిక వర్గాలు వుంటాయి. ఆ సమాజంలోని వివిధ సామాజిక వర్గాలు మిశ్రమ సంస్కృతి వృద్ధి కావటానికి దోహదం చేస్తాయి. ఈ మిశ్రమ సంస్కృతి విలువలే విస్తృత సమాజానికి మార్గదర్శక విలువలుగా వ్యవహరిస్తుంటాయి. సమాజ సభ్యులకు సామాజిక విలువల వారసత్వం లభిస్తుంది. ఆ సామాజిక విలువలనే రాజకీయ, విద్యా, సంస్కృతీ వ్యవస్థలు సంతరించుకుంటాయి. సమాజంలోని వివిధ వ్యవస్థల ద్వారా వ్యక్తుల విస్తృత సామాజిక విలువలను అవగాహన చేసుకుంటాయి. ఇతర సంస్కృతులను తమ సంస్కృతితో పోల్చి చూచే లక్షణం వివిధ వర్గాల వారి మధ్య వృద్ధి చెంది అవగాహనకు అంతరాయంగా నిలుస్తుంది. అంతర్గత వర్గ భావనలు విస్తృత సామాజ విలువలకు వ్యతిరేకంగా వుండే ఆగత్యంలేదు.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

(1) 'సమాజం', 'సంస్కృతి' అను పదాల అర్థాలను వివరించండి.

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

..............................................................................................................................

## 17.2 భారత సామాజిక వ్యవస్థ నిర్మాణం

BRAOU

బహుజాతుల, భాషల, మతాల, కులాల సమాజం భారతదేశం. నీగ్రిటో, ప్రోటో, ఆస్ట్రలాయిడ్, మంగోలాయిడ్, మెడిటరేనియన్, పశ్చిమ బ్రాసినెఫలన్, నార్డిన్ జాతులవారు భారతదేశంలో వున్నారు. 1991 సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 846,302,688 మంది జనాభా వున్నారు. ఇందులో 43,75,97,929 మంది పురుషులు, 408,704,159 మంది స్త్రీలు. మొత్తం జనాభాలో స్త్రీ, పురుషులు 48.45, 51.55 శాతము వున్నారు. జనాభాలో 74.7% మంది గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. అక్షరాస్యులు దేశ జనాభాలో 52.11% మంది వున్నారు.

భారతీయులలో వివిధ భాషలు మాట్లాడే వారున్నారు. దాదాపు 25 ప్రధాన భాషలు వున్నాయి. ఇవిగాక గిరిజనులు మాట్లాడే 47 భాషలు కూడా వున్నాయి. ప్రధాన భాషావర్గాలలో హిందీ (ఉర్దూ, పంజాబీ, హిందుస్తానీ), తెలుగు, మరాఠీ, తమిళం, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మళయాళం, ఒరియా, అస్సామీ భాషలు వున్నాయి. ఇంగ్లీషు అనుసంధాన భాషగాను, హిందీ సహాయ అనుసంధాన భాషగాను గుర్తింప బడ్డాయి. భారతదేశం ఈనాడు 25 రాష్ట్రాలుగాను, 6 కేంద్రపాలిత ప్రాంతాలుగాను వ్యవస్థీకరింపబడివుంది. దేశంలో రాష్ట్రాలు భాష, సంస్కృతుల ఆధారంగా ఏర్పాటు చేయబడ్డాయి. దేశంలోని ఐదు రాష్ట్రాలలో హిందీ మాట్లాడే ప్రజలున్నారు.

1991 జనాభా లెక్కలు భారతదేశ జనాభా, ఏడు రకాలైన మత వర్గాలుగా విభజించాయి. వీరిలో హిందువులు 549,724,717; ముస్లింలు 755,71,514; క్రైస్తవులు 161.47.498; సిక్కులు 130,78,146; బౌద్ధులు 47,19,900; జైనులు 31,42,572; ఇతరులు 27,66,285 ఉన్నారు. భారతదేశంలోని మతస్థులందరిలోను హిందువులు అత్యధికంగా ఉన్నారు. సిక్కులు, బౌద్ధులు, జైనులు విశాల భారత సమాజ సంస్కృతిలో అంతర్భాగాలు. దేశ జనాభాలో 7 శాతము మంది గిరిజనులు. వారు అనుసరిస్తున్న మతం హిందుమతానికి చాలాదగ్గరగా వుంటుంది. ఇపుడు వారిలో చాలామంది హిందూ మతస్థులమని ప్రకటించుకొంటున్నారు. కాని వారిలో కొంత మంది క్రైస్తవ, ముస్లిం, మతాలను

స్వీకరించారు. భారతదేశంలో వుంటున్న ముస్లింలు, క్రైస్తవులు ప్రాథమికంగా హిందూ మతం నుండి మతాంతీకరణ పొందినవారే. 1947 భారత స్వాతంత్ర్యంతో సిక్కులు, పంజాబీలు సింధీ హిందువులు పశ్చిమ పాకిస్తాను నుండి బెంగాలీ మాట్లాడే హిందువులు తూర్పు పాకిస్తాను నుండి భారతదేశంలో ప్రవేశించారు.

గిరిజనులు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు. ముస్లింలు, క్రైస్తవులు, జైనులలో అత్యధిక భాగము నగరాలలోనే నివసిస్తున్నారు. పార్శీలు, యూదులు నగరవాసులే. మొత్తం మీద ప్రతి ప్రాంతంలోను, ఆర్థిక రంగంలో అందునా వ్యాపారంలో అధిక సంఖ్యాక మతాల వారికన్న, అల్ప సంఖ్యాక మతాల వారే అధికంగా రాణిస్తున్నారు. అలాగే అధిక సంఖ్యాక మత వర్గాల ప్రజలతో కంటే, అల్ప సంఖ్యాక వర్గాల వారిలోనే అక్షరాస్యత ఎక్కువగా వుంది.

## 17.2.1 వర్ణము, కుల వ్యవస్థ

హిందూ సమాజంలో వర్ణ వ్యవస్థ అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకొన్నది. హిందూ సమాజం నాలుగు విస్తృత వర్ణాలుగా విభజింప బడింది. బ్రాహ్మణులు (సాంప్రదాయికంగా పురోహితులు, విద్యావంతులు), క్షత్రియులు (పాలకులు, సైనికులు), వైశ్యులు (వాణిజ్యం), శూద్రులు (రైతులు, శ్రామికులు, సేవకులు), వీరిలో మొదటి మూడు వర్ణాలకు చెందిన వారిని ద్విజులంటారు. ద్విజులనగా వేదోక్తంగా ఉపనయనము చేసికొని, జంధ్యమును ధరించుటకు అర్హులైనవారని అర్థము. నేడు షెడ్యూల్డు కులాలుగా పరిగణింపబడుతున్న కులాలకు వర్ణ వ్యవస్థలో స్థానము లేదు. ప్రతి వర్ణములోను వివిధ వర్గాలవారున్నారు. వర్ణంలోని వివిధ వర్గాలనే కులాలుగా పిలుస్తున్నారు. శూద్రవర్ణములో అనేక కులాలున్నాయి. ప్రతి భాషా ప్రాంతంలోను దాదాపు 200 పైగా కులాల వారున్నారు. కులాలలో అంతర్భాగాలుగా దాదాపు 300 పైగా చిన్న చిన్న కులాలు వున్నట్లుగా అంచనా వేయబడింది. ప్రతి చిన్న కులము స్వయం వృద్ధి స్వభావము గలదై వ్యక్తుల జీవన విధానములో ప్రభావము కలిగిస్తున్నాయి.

కులవ్యవస్థ ప్రధాన లక్షణాలు ఈ క్రింది విధంగా పేర్కొనబడుతున్నాయి: (1) కులవ్యవస్థ సమాజాన్ని చిన్న చిన్న వర్గాలుగా విభజిస్తున్నది. (2) కులవ్యవస్థలో క్రమానుగత శ్రేణికి ప్రాధాన్యత వున్నది. (3) కులవ్యవస్థ భోజన విషయంలోను, సంబంధ బంధవ్యాలలోను పరిమితులను ఏర్పరచింది. (4) ప్రభుత్వ, మత వ్యవహారాలలో కులాల మధ్య తేడాలు ఏర్పడి వివిధ కులాలవారికి ప్రత్యేక గౌరవమర్యాదలు కల్పించబడ్డాయి. (5) వృత్తులను ఎంపిక చేసుకోవటంలో కుల వ్యవస్థ పరిమితులను ఏర్పరచింది. (6) వైవాహిక సంబంధాలలో కూడా కులవ్యవస్థ పరిమితులను ఏర్పరచింది. కులము, వర్ణము రెండూ ఒకే విధమైననవి కావు. ఒకే కులములో భూమి, సంపద, వున్న విభిన్న వర్గాలవారు వుండవచ్చు. అయినప్పటికి ఒక భాషా ప్రాంతంలోగానీ, లేక ప్రాంతీయ విభాగంలో గాని ఒక్కొక్క కులం ప్రాధాన్య కులంగా పరిగణింపబడుతున్నది. స్థానిక వ్యవసాయ భూములపై యాజమాన్యం, సంఖ్యాధిక్యత, స్థానిక వ్యవహారాల్లో అత్యున్నత స్థానం పొందివుండటం ప్రాధాన్యకులంగా పరిగణింపబడుటకు అర్హతలుగా భావింపబడుతున్నాయి. పైన వివరించిన అర్హతలన్నీ ప్రాధాన్యత వహించుటకు అవశ్యకమైన విషయాలే. ప్రాధాన్య కులానికి ప్రతి విషయంలోను అధిక్యత వుంటుంది. తరచుగా ఒక్కొక్క గ్రామంలో ఒకటి కంటె ఎక్కువ ప్రాధాన్య కులాలు వుండటం కూడా సంభవమే. ఒక్కొక్క కులం ప్రాధాన్యాత కల్గివుండవచ్చు.

భారతదేశంలోని గ్రామాలలో చాలా కులాలవారు వుంటున్నారు.గ్రామీణ ప్రాంతాలలో కులాల మధ్య సంబంధాలు చాలా ప్రభావవంతంగా వుంటాయి.గ్రామంలో వివిధ కులాలకు చెందినవారు వున్నప్పటికి, ఆర్థిక వ్యవహారాలలోను, పూజాదికార్యక్రమాలలోను వారు కలసి మెలసి సహజీవనం కొనసాగిస్తుంటారు. సర్వసామాన్యంగా రైతు కుటుంబానికి వ్యవసాయ పనుల్లో వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, చర్మకారుల సహాయం చాలా అవసరం. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఎలాంటి పూజాది **కార్యక్రమాల్లోనూ**, పురోహితుడు, క్షురకుడు, చాకలివారి సేవలు అవసరమవుతుంటాయి. ఈ సేవలందించే వివిధ వృత్తులవారికి ప్రతి సంవత్సరం పంట మార్పిడుల కాలంలో వస్తురూపేణా ప్రతిఫలం అందించబడుతుంటుంది.

BRAOU

పూజలలోను, ఆర్థిక వ్యవహారాలలోను నెలకొని వున్న పోషకుడు - ఆశ్రితుడు సంబంధం యజమాని పద్ధతిగా పిలువబడుతున్నది. ఈనాడు ఈ పద్ధతిలో అనేక మార్పులు వచ్చాయి. సాంప్రదాయకమైన గ్రామ మండలిలో గ్రామంలో ప్రధాన కులాలవారందరూ సభ్యత్వం కలిగి వుంటారు. గ్రామ మండలి అధినేతగా ప్రాధ్యాన కులానికి చెందిన వారుంటారు. కాలమాన పరిస్థితులలో వచ్చిన మార్పుల వల్ల కులవ్యవస్థ రాజకీయ కార్యకలాపాల్లో కూడా ప్రాధాన్యతను సంతరించుకొన్నది. అయితే విషయంలోను, కులాల మధ్యగల అంతరాలలోను ఉదారత్వం రోజురోజుకు ప్రబలిపోతున్నది. కులాల మధ్య సంఘర్షణలు, అగ్రకులాల వారు హరిజనులపై చేస్తున్న అత్యాచారాలవల్ల గ్రామీణ ప్రాంతాలలో మారుతున్న కుల ప్రాధాన్యతలు బహిర్గతమవుతున్నాయి. సాంప్రదాయికంగా వెనుకబడిన కులాలవారు, అగ్రకులాల ప్రాధాన్యతను ఎదిరించటం ప్రారంభించారు.

భారతదేశంలో కులవ్యవస్థకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు ప్రారంభింపబడ్డాయి. బ్రాహ్మణకుల ఔన్నత్యంకు క్రమానుగత శ్రేణి పద్ధతికి వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రారంభించాయి. కుల సిద్ధాంతానికి **వ్యతిరేకంగా** భక్తి ఉద్యమం ప్రారంభించబడింది. తమిళనాడు వైష్ణవాచార్యులు, హరిదాసులు, కర్ణాటకలింగాయతులు, గుజరాతు వల్లభాచార్యులు, అతని అనుయాయులు, బెంగాలుకు చెందిన చైతన్యుడు, ఉత్తర భారతంలో తులసీదాసు, కబీరు, రామానంద మొదలైన వారంతా భక్తి ఉద్యమంలో భాగస్వాములే.

భారతదేశంలో హిందూ మతానికి చెందని ఇతర మతస్థులలో కూడా కుల వ్యవస్థ గట్టిగా పాతుకొని పోయింది. ఉత్తర ప్రదేశ్‌లో పూర్వీకులు విదేశీయులైన ముస్లింలు (Muslims of foreign ancestry) షురాఫా, అష్రఫ్‌లుగా పిలువబడుతున్నారు. వారు ఉన్నత వర్ణాలవారుగా చలామణి అవుతున్నారు. హిందుమతం నుండి ముస్లిం మతానికి మారినవారు కూడా హిందూ మతంలోని కుల వ్యవస్థకు అనుగుణమై శ్రేణిగానే పరిగణింపబడుతున్నారు. కేరళలో మొప్లా ముస్లింలు వివిధ కులాలుగా విభజింపబడి వున్నారు. సిక్కులు, సర్దారులు, వహాబిలుగా వర్గీకరింపబడి, ప్రతి వర్గం వృత్తులను బట్టి కులాలుగా పరిగణింపబడుతున్నారు. భారతీయ క్రైస్తవులు కుల వ్యవస్థ స్వభావాలన్నింటిని సంతరించుకొని వున్నారు. అయితే వారిలో హిందువులలో లాగ కుల పవిత్రత, వర్ణ సంకరంభావాలు దృఢంగా లేవు. భారతదేశంలో నివసిస్తున్న యూదులు కూడా కుల వ్యవస్థకు అతీతులుకారు. వారుకూడా తెలుపు, నలుపు, మెషురారిమ్ అనే మూడు వర్గాలుగా విభజింపబడివున్నారు.

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

(1) భారతదేశంలో ఉన్న ప్రజలు వివిధ జాతులకు చెందిన వారు, భారతదేశంలో ఉన్న ప్రధాన జాతుల వారిని వివరించండి.

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

(2) 1991 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జనాభా ఎంత?

(అ) 84,63,02,688

(ఆ) 86,39,30,864

(ఇ) 86,39,86,301

(3) కుల వ్యవస్థ ప్రధాన లక్షణలను వివరించండి.

........................................................................................................................

........................................................................................................................

## 17.3 ప్రధాన సామాజిక, సాంస్కృతిక ప్రక్రియలు

చరిత్రను వివిధ యుగాల్లో జరిగిన సాంస్కృతిక వృద్ధిని దృష్టిలో పెట్టుకొని శాస్త్రజ్ఞులు ప్రధాన సామాజిక సంస్కృతిక ప్రవృత్తులను గుర్తించారు.ఈ ప్రధాన ప్రవృత్తులే సంస్కృతీకరణం, ఇస్లామీకరణం, పాశ్చాత్యీకరణం,ఆధునికీకరణం.

### 17.3.1 సంస్కృతీకరణ

హిందూ సమాజంలోని కుల వ్యవస్థలో క్రమానుగతశ్రేణి ప్రధానమైనదన్న విషయం మనం ఇంతకు మునుపే గుర్తించాము. ఆచారాలు, హక్కులు, జీవన విధానాలలో అగ్రకులాల, అధమ కులాల మధ్య చాలా భేదాలున్నాయి. ప్రధానంగా అగ్ర కులాలవారు అందునా ద్విజులు తక్కిన కులాలవారికి వుదాహరణలుగా నిలిచి పోయారు. ఆఖరు కులాలకు చెందినవారు తమ స్థాయిలో ఔన్నత్యం ప్రదర్శించుకోవటానికి అగ్రకులాల ఆచార వ్యవహారాలను, కట్టుబాట్లను అనుసరించటాన్ని ప్రముఖ సామాజిక శాస్త్రజ్ఞుడు 'సంస్కృతీకరణగా వర్ణించాడు. హిందూ మతంలో అధమ కులాలకు చెందినవారు అగ్రకులాల వారివలె ప్రధానంగా ద్విజులవలె ఆచార సాంప్రదాయలను పాటించటం సంస్కృతీకరణంగా వ్యవహరించబడుతున్నది. అలాంటి మార్పువల్ల కులక్రమానుగత శ్రేణిలో సాంప్రదాయికంగా అంగీకరించబడిన ఉన్నత స్థానం పొందాలని అభిలాష పడుతున్నారు. ఒక కులానికి చెందిన ఒక వర్గం ఆర్థికంగా ఉన్నత స్థితికి చేరుకున్నప్పుడు సంస్కృతీకరణం ద్వారా పూజాదిక కార్యక్రమాలలో తమ స్థానాన్ని మెరుగుపరచుకొంటున్నారు. ఎనిమిది శతాబ్దాల కాలగమనంలో మైసూరుకు చెందిన లింగాయతులు సంస్కృతీకరణం విస్తరణలోను, నిర్మాణంలోనూ బాగా వృద్ధి చెందింది. కేరళలో ఇలావన్‌లు, దక్షిణ భారతంలో లోహకారులు, పంజాబులో రామషరియాలు, ఉత్తరప్రదేశ్‌లో చమరులు తమ జీవన విధానంలో సంస్కృతీకరణను ప్రవేశ పెట్టుకొన్నారు. మత్తు పదార్థాలు సేవించడం నిషిద్ధ భోజనమును విడిచి పెట్టారు. వారు సంస్కృతీకరణను అనుసరించి పూజాధిక కార్యక్రమములు నిర్వహించుకోసాగారు. వివాహాది కార్యక్రమాలలో, అంత్యక్రియల యందు ఉత్తరక్రియల నిర్వహణలో బ్రాహ్మణ పురోహితులను ఉపయోగించుకోసాగారు. సంస్కృతీకరణంలో విఫలము చెందిన వారే మతాంతీకరణ చెందినారని అనవచ్చును. సంస్కృతిని అనుకరించటం సంస్కృతీకరణానికి ప్రేరణ కాదు. సామాజిక, ఆర్థిక భ్రష్టతకు ఎదురు తిరగటానికి సంస్కృతీకరణం వల్ల ప్రోత్సాహం లభించింది. సామాజిక ఆర్థిక శక్తి సాధనకు కులాల మధ్య రగులుతోన్న పోటికి సాంస్కృతికం ముసుగే సంస్కృతీకరణమని వ్యాఖ్యానించవచ్చు. సాంప్రదాయిక సమాజాల్లో అధికారం సామాజిక ఔన్నత్యం అగ్రకులాల వారే స్వంతం చేసుకొన్నారు. సంస్కృతీకరణ వల్ల వ్యక్తిగత చలనము కన్న సామూహిక ప్రగతికే ప్రాధాన్యత ఎక్కువగా లభిస్తుంది. సంస్కృతీకరణ వల్ల ఆయా కులాల స్థితిలో మార్పు కలుగుతుందేకాని నిర్మాణంలో మార్పులు రావు. సంస్కృతీకరణం వల్ల కుల వ్యవస్థలో ఎలాంటి మార్పులు సంభవించలేదన్న విషయం వ్యక్తమౌతున్నది.

### 17.3.2 ఇస్లామీకరణ

ముస్లింలు కానివారు (హిందువులు) తమ జీవన విధానాల్లో ఇస్లాం సంస్కృతిని అనుసరించటాన్ని ఇస్లామీకరణగా వ్యవహరింపబడుతున్నది. ముస్లిం పాలకుల కాలంలో వివిధ సామాజిక సాంస్కృతిక, ఆర్థిక ప్రయోజనాల నిమిత్తం బడుగుకులాల వారు ముస్లిం మతాన్ని స్వీకరించారు. ఇతర కులాలలోని వారు కూడా ముస్లిం పాలకులను ఆదర్శంగా తీసుకొని, తమ సామాజికస్థాయి పెంపు కొరకు, ఇస్లామిక్ జీవన పద్ధతులను, విలువలను అనుకరించారు. ఇస్లాం మతం స్వీకరించిన చాల మంది హిందువులు సాంప్రదాయికమైన తమ కుల వృత్తిని విడిచి పెట్టలేదు. అందువల్ల ఇస్లామీకరణంవల్ల ఆర్థిక స్థితిగతులలో మార్పులేవీ రాలేదు. ఇస్లామీకరణం వల్ల సామాజిక స్థితిలో కూడా మార్పులు సంభవించలేదు.

BRAOU

### 17.3.3 పాశ్చాత్యీకరణ

భారతీయులు పాశ్చాత్య జీవన విధానాన్ని ఆశయాలను అలవరచుకోవడాన్ని పాశ్చాత్యీకరణంగా నిర్వహింపబడింది. పాశ్చాత్యీకరణమనగా లౌకికవాదం, హేతువాదం, అవలంబించటమని కూడా అర్థం చెప్పవచ్చును. లౌకిక హేతువాదాల విషయంలో ఇస్లామీకరణ, సంస్కృతీకరణ వ్యతిరేకమన్న విషయం మనం గ్రహించాల్చి వుంది. ఆధునిక సాంకేతిక విజ్ఞాన ఫలితాలైన వార్తా పత్రికలు, రేడియో, చలన చిత్రాలు పాశ్చాత్యీకరణకు దోహదం చేసి సంస్కృతీకరణ వృద్ధికి సహాయ పడ్డాయి. అగ్రకులాల వారు పాశ్చాత్యీకరణను అవలంభించగా మధ్య తరగతకి చెందిన కులాల వారు సంస్కృతీకరణాన్ని ఆదరించారు. మరికొంత మంది క్రైస్తవ మతం పట్ల ఆకర్షణలు పెంచుకున్నారు. సంస్కృతీకరణమువలె గాక పాశ్చాత్యీకరణ వ్యక్తిగతమై కుటుంబ పరిధికి మాత్రమే పరిమితమై పోయింది. పాశ్చాత్యీకరణ ప్రభావంవల్ల భారతీయులు వివేచన శీలురై సతీసహగమనము, శిశుహత్యలు, బానిస వృత్తిలాంటి సాంఘిక దురాచారాల నిర్మూలనకు సంసిద్ధులయ్యారు.

### 17.3.4 ఆధునీరణ

పాశ్చాత్యీకరణం వల్ల కలిగిన ఫలితమే ఆధునికీకరణ. ఆధునికీకరణ విశ్వ వ్యాప్తమై జాతి భేద రహితమైనదై సైద్ధాంతిక కట్టు బాట్లకు లొంగని నూతన సంస్కృతి, ఆధునికీకరణం వల్ల హేతువాదం స్థానం పొందుతుంది. సంకుచిత దృష్టితో గాక విశాల దృక్పథంతో సమస్యల అవగాహనకు అధునికీకరణ తోడ్పడుతుంది. ఆధునీకరణం యొక్క మూలం శాస్త్రీయ విజ్ఞానంలోను ప్రాపంచిక దృష్టిలోను వుంది. మహాత్మాగాంధీ నాయకత్వంలో జరిగిన స్వతంత్ర్య పోరాటంలో ఆధునికీకరణం నూతన రాజకీయ సంస్కృతికగా ప్రవేశించింది. 1947 సంవత్సరంలో స్వాతంత్ర్యం తరువాత వలస పద్ధతులకు స్వస్తి చెప్పబడి ఆధునికీకరణం ద్వారా ప్రాథమిక మార్పులకు నాంది పలకటం జరిగింది. ప్రస్తుతం అభివృద్ధి వ్యూహంలో ఆధునికీకరణం అంతర్భాగంగా వున్నది. అన్ని రకాలైన సాంస్కృతిక నిర్మాణాత్మ స్థితులకు అది వ్యాప్తిచెందింపబడింది. సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులు, భూ సంస్కరణలు, గ్రామ పంచాయితీలు ఆధునీకరణను ప్రతి గ్రామానికి లభ్యమయ్యేటట్లు చేశాయి. భారతీయ సమాజంలోను, రాజకీయ రంగంలోను సమానత్వ విలువలు అంతర్భాగాలయ్యాయి. జాతి సంబంధమైన భావాలు ఆదిమ కాలపు విధేయతల ఆధునికీకరణ వ్యాప్తికి అవరోధాలుగా పరిణమించగలనన్న విషయాల్ని మనం విస్మరించరాదు.

BRAOU

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3**

(1) యం.యస్. శ్రీనివాస్ ప్రకారం సంస్కృతీకరణ అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

(2) ఇస్లామీకరణ అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 17.4 భిన్నత్వంలో ఏకత్వం

భారతీయ సమాజంలోని ప్రధాన సామాజిక సాంస్కృతిక పద్ధతులను క్లుప్తంగా మనం ఇంతవరకు అవగాహన చేసుకున్నాము. భారతీయ సమాజంలో భిన్నత్వం, ఏకత్వం రెండూ కలసి వున్నాయన్న విషయం ద్యోతకమైంది. చారిత్రిక దృష్టితో పరిశీలిస్తే ఆసియా, యూరోపు ఖండముల నుండి వచ్చిన వివిధ వలస వర్గాలవారికి భారతదేశం

స్థానం కల్పించింది. భారతీయ సమాజంలో శతాబ్దాలుగా కలిసి వుండటంవల్ల వలస వచ్చిన ప్రతి వర్గం సంస్కృతి పరంగా అనేకమైన మార్పులకు లోనైంది. వివిధ సంస్కృతుల సంయోగాల మేలు కలియికయే భారతీయ సంస్కృతి. అయితే కుల వ్యవస్థను భారతీయ సమాజపు ప్రత్యేక లక్షణంగా మనం పేర్కొనవచ్చు. హిందూ మతంలో ప్రత్యేకంగా కన్పిస్తున్న కుల వ్యవస్థ లక్షణాలు భారతదేశంలో ప్రదర్శితమౌతున్నవి. కులం ఈనాడు ఒక్క హిందూ మతస్థులకే పరిమితంగాక, ఇతర మతాల వారైన ముస్లింలు, క్రైస్తవులలో కూడా వ్యాపితమై పోయింది.

భారతదేశంలోని హిందూ మతంలో ఏకత్వ భావ సిద్ధాంతం అంతర్గతమై వుంది. భారతదేశంలో నలుమూలల హిందూ మతస్థుల పవిత్ర తీర్థయాత్రల పుణ్యక్షేత్రాలు వున్నాయి. భారతదేశం ఒక్క హిందువులకే గాక శిక్కులు, జైనులు, బౌద్ధులకు కూడా పుణ్యభూమి. ముస్లింలకు, క్రైస్తవులకు గూడా భారతదేశంలో దర్శనీయమైన పుణ్యక్షేత్రాలు వున్నాయి. ప్రతి భాషా రాష్ట్రంలోను అనేక మత వర్గాల వారున్నారు. దేశంలోని చాలా ప్రాంతాలలో కుల బాంధవ్యం ప్రాంతీయ సరిహద్దులకు పెనవేసుకొని పోయివుంది.

చారిత్రికంగా అనేకమంది ముస్లిం పరిశోధకులు హిందూ సాంప్రదాయాలను ముస్లిం మతంతో అనుసంధించటానికి ప్రయత్నాలు చేశారు. అక్బరు దీన్-ఇ-ఇలాహి మత స్థాపన ద్వారా హిందూ ముస్లిం సమైక్యతకు ప్రయత్నాలు చేశాడు.ఈ మతము ముస్లిం, జైన, హిందూ, జొరాష్ట్రియన్ మతాల సంయోగ మిశ్రమం. ఉపనిషత్తులలోని ఏకత్వ దైవభావమును, ముస్లిం మతాన్ని రెండింటిలోని పోలికల ప్రాధాన్యతలతో దారాషికో నూతన మతస్థాపనకు ప్రయత్నం చేశాడు. ఉత్తర భారతంలో ప్రారంభమైన భక్తి ఉద్యమం హిందూ – ముస్లిం సాంప్రదాయాల మేలు కలయికకు ప్రయత్నించింది. పరస్పర సహనము, సమానత్వ విలువలను ప్రతిపాదించింది. బ్రిటిష్ వారి పాలన కాలంలో హిందువులు ముస్లింల మధ్య విభేదాలు పెరిగాయి. ముస్లిం వ్యతిరేకత హిందూ మత పునరుద్ధరణ ఉద్యమానికి దారితీసింది. హిందూమత వ్యతిరేకత ముస్లిం మత పునరుద్ధరణ కార్యక్రమానికి నాంది పలికింది. ఈ పరిణామాలే చిట్ట చివరకు దేశ విభజనకు దారి తాశాయి. ఇప్పుడు భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య రాజకీయ సామాజిక వ్యవస్థగా ప్రకటింపబడింది. సాంప్రదాయబద్ధమైన సంస్కృతీ సమ్మేళనానికి, సహనానికి, వివిధ భాషా, మతవర్గాలు ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో వ్యవహరించటానికి ప్రతీక మన భారతదేశం. అందరికీ ఆమోద యోగ్యమైన రాజకీయ సంస్కృతి అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత వున్నది.

BRAOU

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 4**

(1) దీన్-ఇ-ఇలాహి అంటే ఏమిటి? దాన్ని ఎవరు ప్రవేశపెట్టారు?

.................................................................................................

.................................................................................................

.................................................................................................

.................................................................................................

## 17.5 ముగింపు

భారతదేశం విభిన్న జాతుల, విభిన్న భాషల, మతాల కలయిక గల సమాజం. ఇది వర్ణాలకు, కులాలకు పేరెన్నికగలది. భారతదేశంలోని గ్రామాలన్నియు వివిధ కుల సముదాయాలే. గ్రామాలలోని ప్రజలు వివిధ కులాల వారైనప్పటికి క్రతువులు, కర్మకాండలు, సాంప్రదాయ ఆచార్య వ్యవహారాల పేర వారందరు ఒకే దగ్గర జీవనం గడుపుతున్నారు. కొన్ని సందర్భాలలో వివిధ కులాల వారు తమ తమ కులాలను ఇతర కులాల వారినుండి రక్షించుకొనేందుకు వివిధ సంఘాలుగా కూడా ఏర్పడటం జరుగుతుంది. అలాగే కుల వ్యవస్థ విధానం కొనసాగింపుకు వ్యతిరేకంగా ఎన్నో నిరసనోద్యమాలు ప్రారంభించబడి కులాచారాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. కుల వ్యవస్థ అనేది కేవలం హిందువులలోనే గాక ఇతర మతాలలో కూడా ఉంది.

సంస్కృతిక ప్రక్రియ అనేక మార్పులకు లోనవుతుంది. ఇందులో ప్రధానమైనవి సంస్కృతీకరణ, ఇస్లామీకరణ, పాశ్చాత్యీకరణ, ఆధునీకరణ అనేవి ప్రధానమైనవి.

భారతదేశ సామాజిక వ్యవస్థ స్వభావాన్ని పరిశీలిస్తే అందులో మనకు ఏకత్వం, భిన్నత్వం రెండు గోచరిస్తాయి. భారతదేశ సామాజిక వ్యవస్థకు సుదీర్ఘ చరిత్ర ఉండటం. అలాగే విభిన్న ప్రభావాలకు లోనుకావడం వల్ల సమాజిక వ్యవస్థలో నిరంతర అంతర్ చర్య ఉంది. భారతదేశ సామాజిక వ్యవస్థకు అనేక విషయాలలోను విశిష్టమైన స్థానం ఉంది. అలాగే ఇది (సామాజిక వ్యవస్థ) పరివర్తన ప్రక్రియలో ఉంది.

## 17.6. అవగాహన ప్రశ్నలకు – జవాబులు

**అభ్యాసం – 1**

(1) మీ జవాబు కోసం 17.1 చూడండి.

**అభ్యాసం – 2**

(1) భారతదేశంలో ఉన్న ప్రధాన జాతుల వారు : నిగ్రిటోస్, ప్రాటో – అస్ట్రలాయిడ్, మంగోలాయిడ్, మెడిటెర్రెనియన్, పశ్చిమ బ్రెసి సెపలన్, నార్డిన్.

(2) 86,39,86,301

(3) మీ జవాబు కోసం 17.2.1 చూడండి.

**అభ్యాసం – 3**

(1) ఎమ్.యన్. శ్రీనివాస్ 'సంస్కృతీకరణ' అంటే సమాజంలోని తక్కువ కులం హిదువులు ఉన్నత వర్గాలవారి ఆచారవ్యవహారాలను, కర్మాకాండలను, గుర్తులను, జీవన విధానాన్ని అనుకరించడం లేదా పాటించడానికి ప్రయత్నించడం.

(2) ముస్లింలు కానివారు ముస్లింల సంస్కృతి విలువలు, జీవన పద్ధతులు పాటించడం లేదా అలవర్చుకోవడం.

**అభ్యాసం – 4**

(1) దీన్-ఇ-ఇలాహి అనేది ఒక కొత్త మతం లేదా దైవ విశ్వాసం. ఇది ముస్లీం. హిందూ, జైన, జొరాష్ట్రియన్ మతాల సమ్మేళనం. దీన్ని అక్బరు చక్రవర్తి స్థాపించారు.

## 17.7 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు రాయండి.

1. భారతదేశ సామాజిక వ్యవస్థ ప్రధాన లక్షణాలను వివరించండి.
2. వర్ణ, కుల వ్యవస్థ ప్రధాన లక్షణాలను తెలపండి.
3. 'సమాజం', 'సంస్కృతి' అనే భావనల అర్థాలను వివరించండి.
4. 'సంస్కృతీకరణ' చెందటాన్ని ఉదాహరణ సహితంగా వివరించండి.

II క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు రాయండి.

1. పాశ్చాత్య అంటే ఏమిటి?
2. ప్రాధాన్య కులం అంటే ఏమిటో నిర్వచించండి.
3. ఇస్లామీకరణ అంటే ఏమిటి?
4. కులానికి, వర్ణానికి గల భేదమేమిటి?

BRAOU

# భాగం-18 భారతదేశ రాజకీయ లక్షణాలు

విషయక్రమం

18.0 లక్ష్యాలు

18.1 పరిచయం

18.2 భారత రాజ్యాంగం

18.3 ప్రధాన రాజకీయ లక్షణాలు

18.3.1 సర్వసత్తాక రాజ్యం

18.3.2 ప్రజాస్వామ్యం

18.3.3 సామ్యవాదం

18.3.4 సమాఖ్య (ఫెడరల్) వ్యవస్థ

18.3.5 లౌకిక (మతరహిత) వ్యవస్థ

18.4 ముగింపు

18.5 అవగాహన ప్రశ్నలకు - జవాబులు

18.6 మాదిరి పరీక్ష ప్రశ్నలు

## 18.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు:

- భారత రాజకీయ వ్యవస్థ ప్రధాన లక్షణాలను తెలుసుకోగలుగుతారు.
- సర్వసత్తాక, మతరహిత, ప్రజాస్వామ్యం, సమాఖ్య వంటి పదాలకు అర్థాలను, వాటి ప్రాధాన్యతను వివరించగలుగుతారు.

## 18.1 పరిచయం

ఇరవయ్యో శతాబ్దాన్ని రాజకీయ యుగంగా అభివర్ణిస్తారు. ఒక విధంగా ఇది వాస్తవమే. ఎందుకంటె రాజకీయాలు సామాజికజీవనంలో ప్రధానపాత్ర వహిస్తున్నాయి. వీటిలో రాజ్యాధికారస్వభావం, పౌరునికి రాజ్యానికి మధ్యగల సంబంధాలు చర్చకువస్తాయి. ప్రభుత్వం ప్రజలకు చెంది ప్రజల సంక్షేమంలో రాజ్యం ప్రముఖ పాత్రవహించే ప్రజాస్వామ్య సంక్షేమ సమాజంలో రాజకీయాల ప్రాధాన్యం తక్కువేమీ కాదు. రాజకీయ లక్షణాలని గూర్చి పౌరుడు తెలుసుకోవడంవల్ల తన జీవితంపై ప్రభావం కలుగజేస్తున్న శక్తుల స్వభావాన్ని అతడు అర్థంచేసుకో గలుగుతాడు. అంతేకాక పౌరుడుగా తన హక్కులను, బాధ్యతలను అర్థంచేసుకోవడానికి కూడా ఇది సహాయపడుతుంది. మన దేశంలో అన్ని వ్యవస్థలకు చట్టపరమైన ఆధారంగా ఉన్న రాజ్యాంగం మన రాజకీయ వ్యవస్థకు మూలస్తంభంగా ఉంది. ఎటువంటి ప్రభుత్వం కలిగివుండాలో, రాజ్యంయొక్క వివిధ విభాగాల మధ్య సంబంధాలు ఏ విధంగా ఉండాలో రాజ్యం యొక్క విధులేవో, పౌరుల హక్కులు, బాధ్యతలు ఏవో రాజ్యాంగమే నిర్ణయిస్తుంది. భారతదేశానికి 407 అధికరణలు 10 షెడ్యూళ్ళు కలిగిన లిఖిత పూర్వక రాజ్యాంగం ఉన్నది. ఇది ప్రపంచ రాజ్యాంగాలలో అతి పెద్దది. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలోని ప్రభుత్వ స్థూల వ్యవస్థల లక్షణాలనేకాక, అనేక వివరాలను కూడా యిది తెలుపుతుంది.

## 18.2 భారత రాజ్యాంగం

పరిమిత వోటు విధానంపై ఎన్నుకోబడిన సభ్యులు, స్వదేశ సంస్థానాల ప్రతినిధులు గల రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని తయారుచేసింది. స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్ర కల్గిన నాయకులందరు రాజ్యాంగ సభలో సభ్యులుగా ఉన్నారు. దాదాపు మూడు సంవత్సరాలు కృషిచేసి వారు రూపొందించిన రాజ్యాంగం 1949 నవంబరు 26వ తేదీన చట్టరూపం దాల్చి 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చింది. అప్పటి నుండి ప్రతిసంవత్సరం జనవరి 26వ తేదీని రిపబ్లిక్ దినంగా జరుపుకుంటున్నాము. రాజ్యాంగ ప్రవేశికలో దాని మూల సిద్ధాంతాలు క్రోడీకరింపబడ్డాయి.

ప్రవేశిక :

"భారత ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, మతరహిత, ప్రజాస్వామిక రిపబ్లిక్‌గా రూపొందించడానికి కృతనిశ్చయులమై పౌరులందరికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, భావస్వాతంత్ర్యం, వాక్స్వాతంత్రం, మత స్వాతంత్రాలను, సమానత్వాన్ని కలిగించడానికి, పౌరులందరిలో వ్యక్తిత్వానికి, దేశ స్వాతంత్రానికి గౌరవం కలిగేవిధంగా సోదర భావాన్ని ప్రోత్సహించడానికి దేశ ఐక్యతను, సమగ్రతను రక్షించడానికి మా రాజ్యాంగ సభలో ఈ 1949 నవంబర్ 26వ తేదీన ఈ రాజ్యాంగాన్ని ఆమోదించి చట్టబద్ధం చేస్తున్నాము."

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1**

(1) భారత రాజ్యాంగం ఎప్పటినుండి అమలులోకి వచ్చిందో సూచించండి

(అ) నవంబర్ 26, 1949

(ఆ) జనవరి 26, 1950

(ఇ) ఆగష్టు 15, 1947

(2) భారత రాజ్యాంగ ముసాయిదా సంఘం అధ్యక్షుడు (ఈ క్రింది వారిలో) ఎవరు

(అ) డా॥ రాజేంద్ర ప్రసాద్

(ఆ) డా॥ అంబేద్కర్

(ఇ) జవహర్‌లాల్ నెహ్రూ

## 18.3 ప్రధాన రాజకీయ లక్షణాలు

రాజ్యాంగ నిర్మాణం జరిగిన పద్ధతులను పరిశీలిస్తే భారత రాజకీయ వ్యవస్థకు క్రింది రాజకీయ లక్షణాలు మూలాధారంగా వున్నాయని తెలుస్తుంది. అవి :

(1) సర్వసత్తాక రాజ్యం

(2) ప్రజాస్వామ్యం

(3) సామ్యవాద వ్యవస్థ

(4) ఫెడరల్ వ్యవస్థ

(5) మతరహిత వ్యవస్థ

### 18.3.1. సర్వసత్తాక రాజ్యం

ఆధునిక రాజ్యానికి సర్వసత్తాక ప్రతిపత్తి-హద్దులులేని పరిపూర్ణాధికారము - అతి ముఖ్యమైన లక్షణంగా భావించబడుతున్నది. భారత రాజ్యాంగం భారతదేశాన్ని సర్వసత్తాక రాజ్యంగా ప్రకటిస్తున్నది. రెండువందల సంవత్సరాల విదేశీపాలన నుండి పొందిన విముక్తి దృష్ట్యా ఇది ప్రత్యేక ప్రాధాన్యం పొందుతున్నది. స్వాతంత్ర్య సమర కాలంలో



BRAOU

బ్రిటిష్ ప్రభుత్వం మన దేశానికి డొమినియన్ ప్రతిపత్తి కల్పిస్తూ అనేక రాజ్యాంగ చర్యలు అమలు చేసింది. ఈ ప్రతిపత్తి వల్ల బ్రిటిష్ సామ్రాజ్యంలో మన దేశానికి పరిమిత స్వేచ్ఛ లభించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతదేశం సర్వసత్తాక రాజ్యంగా రూపొందింది. దీనితో జాతీయ, అంతర్జాతీయ విధానాలలో మనదేశానికి స్వేచ్ఛగా వ్యవహరించే వీలు కలిగింది. సిద్ధాంతరీత్యా సర్వసత్తాక రాజ్యం అనగా తన దేశ, విదేశీ వ్యవహారాలలో పూర్తి అధికారం గల రాజ్యం. భారత రాజ్యాంగం మన దేశానికి ఇట్టి పరిస్థితిని కలిగించింది. ప్రపంచ దేశాలలో భారతదేశం నేడు స్వేచ్ఛా రాజ్యంగా ఉన్నది. అంతర్జాతీయ వ్యవహారాలలో తన స్వప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటూ తనకు న్యాయంగా తోచినట్లు తన విధానాలను అమలు చేయగల స్వేచ్ఛను మన దేశం కల్గి వుంది. అగ్రరాజ్యాల రాజకీయాలకు దూరంగా అలీన ఉద్యమంలో పక్షపాతిగా ఉండడానికి భారత దేశం నిర్ణయించుకుంది.

భారతదేశంలో సార్వభౌమాధికారం వాస్తవంగా ప్రజలు కలిగి ఉన్నారు. మన దేశంలో అన్ని వ్యవస్థలకు రూపునిచ్చిన రాజ్యాంగం ప్రజలేర్పాటు చేసుకున్నారని రాజ్యాంగం ప్రస్తావనలో స్పష్టపరచబడింది. కాబట్టి భారత దేశంలో సార్వభౌమాధికారం ప్రజలే కలిగి ఉన్నారని చెప్పవచ్చును. అయితే ప్రజలు రూపంలేని సముదాయంగా ఉండడంవల్ల సార్వభౌమాధికారం కేవలం నామం అయినందువల్ల ప్రజలు ఆ అధికారాన్ని స్వయంగా అమలు చేయడంలో ఇబ్బందులు కలుగుతాయి. న్యాయ, రాజకీయ పండితులు తరచుగా సార్వభౌమాధికారం ఎక్కడ ఉన్నదన్న విషయంపై చర్చిస్తూ ఉంటారు. సాధారణంగా ఈ చర్చలు రాజ్యాంగం, పార్లమెంటు తిరుగులేని అధికారం చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారం, వాటి పాత్రను గూర్చి కూడా చర్చ జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా శాసనసభ, న్యాయ వ్యవస్థల పాత్రలు ఈ చర్చలలో ప్రాధాన్యం వహిస్తాయి. రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వంలో సార్వభౌమాధికారం అంతా ఏదో ఒక వ్యవస్థలో ఉంటుందనుకోవడం అర్థరహితం. రాచరిక వ్యవస్థలో అన్ని అధికారాలు కలిగిన రాజు లేక రాణి సార్వభౌమాధికారం కలిగి ఉన్నారని చెప్పవచ్చు. కాని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో అధికారాలు, బాధ్యతలు రాజ్యం యొక్క వివిధ శాఖలకు అప్పగించబడతాయి. ప్రతి శాఖ తన వ్యవహారాలలో పూర్తి అధికారాలు కలిగి ఉంటుంది. అయితే సార్వభౌమాధికారం ప్రజలకే చెంది ఉంటుంది.

అంతర్జాతీయ, జాతీయ రంగాలలో రాజ్యం సార్వభౌమాధికారానికి కొన్ని పరిమితులుంటాయి. దేశాలన్నీ ఒకదానితో ఒకటి సమానం అని అంగీకరించినా వాస్తవంలో కొన్ని దేశాలు మిగతావాటికంటే బలమైనవని ఒప్పుకోక తప్పదు. ప్రకృతి వనరులు అధికంగా కలిగి, అణ్వాయుధాలు కూడా ఉన్న దేశాలు స్వార్థంతో ప్రవర్తించినపుడు బలహీనమైన దేశాల సార్వభౌమాధికారానికి ముప్పు వాటిల్లచేస్తాయి. తమ అభివృద్ధి కొరకు ఇతర దేశాలపై ఎక్కువగా ఆధారపడే దేశాలు తమ సార్వభౌమాధికారాన్ని బలహీనపరుచుకుంటాయి. దేశాలన్ని పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్న నేటి ప్రపంచంలో దేశాల అభివృద్ధికి అంతర్జాతీయ సహకారం అవసరమైనప్పటికీ, బలమైన రాజ్యాలు బలహీనమైన వాటిపై ఆధిపత్యం చెలాయించటం సహకారం కాజాలదు.

## 18.3.2 ప్రజాస్వామ్యం

భారత రాజ్యాంగం భారత దేశాన్ని ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా నిర్ద్వంద్వంగా ప్రకటించింది. దేశాధినేత ప్రజలచే ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎన్నుకోబడతారు. పార్లమెంటు రాష్ట్ర విధానసభలకు ప్రజలు ఎన్నుకొన్న సభ్యులు అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. దేశాధినేత ప్రజలచే ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎన్నుకోబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వ పద్ధతి చిహ్నం.

మన రాజ్యాంగం వయోజనులందరికీ వోటు హక్కును కలుగచేస్తున్నది. 18 సంవత్సరాలు అంతకుపైబడిన ప్రజలందరూ కులం, మతం, జాతి విచక్షణ లేకుండా వోటు హక్కును కలిగి ఉన్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని 5 సంవత్సరాల నిర్ణీతకాలానికి ఎన్నుకుంటారు. అధికారం పొందిన వ్యక్తులు తమ అధికారాన్ని ప్రజల నుండి పొందుతారు. ప్రజలు నిర్ణీత సమయాలలో తమ పరిపాలకులను స్వేచ్ఛగా ఎన్నుకొనేందుకు వారికి అవకాశం

B R A O U

ఇవ్వాలని రాజ్యాంగం స్పష్టంగా తెలియచేస్తున్నది. నిరక్షరాస్యులయిన ప్రజలకు దేశపాలకులను ఎన్నుకునే బాధ్యత ఇవ్వడం వాంఛనీయమేనా? అని రాజ్యాంగసభలో కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. కాని అధిక సంఖ్యాకులు ఈ అనుమానాలను త్రోసిపుచ్చారు. సాధారణ ప్రజల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రాన్ని పొందాంగనుక ఆ సాధారణ ప్రజలమీద నమ్మకం ఉంచి వారు తమ ప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛనివ్వాలని రాజ్యాంగ సభలో అధిక సంఖ్యాకులు తీర్మానించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ మొత్తం స్వేచ్ఛగా, న్యాయంగా జరిగే ఎన్నికలమీదనే ఆధారపడి ఉంటుంది. దానిని గుర్తించి రాజ్యాంగాన్ని రూపొందించిన వారు 'ఎన్నికల సంఘం' అనే స్వతంత్రమైన ఎన్నికలు జరిపే వ్యవస్థను ఏర్పాటు చేశారు. అధికారంలో ఉన్న కార్యనిర్వాహక శాఖకు లోబడకుండా రాష్ట్ర విధానసభలకు, పార్లమెంటుకు ఎన్నికలు జరిపే బాధ్యత ఎన్నికల సంఘంపై ఉన్నది.

భారతదేశం పార్లమెంటరీ పద్ధతి ప్రభుత్వాన్ని కలిగి ఉన్నది. పార్లమెంట్ సభ్యులు ప్రజలచే ఎన్నుకోబడి ప్రధానమంత్రి, ఇతర మంత్రులు కలిగిన మంత్రివర్గం లేక కార్యనిర్వాహక శాఖను అదుపు చేస్తారు. కార్యనిర్వాహక శాఖ శాసన సభలో భాగంగా ఉండి, శాసన సభ ఇష్టమున్నంతకాలమే పదవిలో ఉంటుంది. ప్రజలు శాసన సభ ద్వారా కార్యనిర్వాహక శాఖపై అదుపు కలిగి ఉంటారు. ఈ రకమైన ప్రభుత్వ వ్యవస్థ ప్రజలపట్ల ప్రభుత్వంయొక్క బాధ్యతాయుత ప్రవర్తనను ప్రజల అవసరాలకు అనుగుణంగా నడుచుకోవడాన్ని పరిరక్షిస్తుంది.

భారత రాజ్యాంగం పౌరులందరికి కొన్ని ప్రాథమిక హక్కులను ఇస్తున్నది. ప్రజలందరికి గౌరవనీయమైన అర్థవంతమైన అస్తిత్వానికి అత్యవసరమని భావించడంవల్ల వీటిని ప్రాథమిక హక్కులంటున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం ఇష్టానిష్టాలకు లోనుకాకుండా ఈ హక్కులు రక్షింపబడుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అత్యధిక సంఖ్యాకులు పరిపాలన చేయడానికి, నిర్ణయాలు చేయడానికి హక్కులు కలిగి ఉన్నా, కొన్ని విషయాలను వారి అదుపులో లేకుండా చేయడం అవసరం. ప్రాథమిక హక్కులు ఈ రకమైనవే. భావస్వాతంత్రం, వాక్స్వాతంత్రం, చట్టం దృష్టిలో సమానత్వం, సమాన అవకాశాలు, మత స్వాతంత్రం మొదలైన ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్య మూలసూత్రాలుగా భావిస్తున్నారు. ప్రాథమిక హక్కులను ఆరు రకాలుగా విభజించవచ్చు. (1) సమానత్వ హక్కు, (2) స్వేచ్ఛా హక్కు, (3) దోపిడీకి వ్యతిరేకంగా హక్కు, (4) మత స్వేచ్ఛ హక్కు (5) సాంస్కృతిక, విద్యావిషయక హక్కులు, (6) రాజ్యాంగపరంగా న్యాయానికి హక్కు. ప్రాథమిక హక్కులను అమలుచేయాలని న్యాయస్థానం ద్వారా ఏ పౌరుడైనా కోరవచ్చు. ఈ హక్కులను రక్షించే బాధ్యత **న్యాయశాఖపై** ఉన్నది.

ప్రజాస్వామ్య పద్ధతి ప్రభుత్వంలో మరొక ప్రధాన లక్షణమైన 'న్యాయశాఖ స్వేచ్ఛ' మన రాజ్యాంగంలో పొందుపరచారు. రాజ్యాంగ సూత్రాలను వ్యాఖ్యానించడం లోనూ వాటిని అమలు చేయడంలోను న్యాయశాఖ ప్రజాస్వామ్యంలో ప్రధాన పాత్రను కలిగి ఉంటుంది. ప్రజలకు న్యాయాన్ని కలగచేయడంలో న్యాయశాఖ కార్యనిర్వాహకశాఖకు లోబడకుండా పూర్తిస్వేచ్ఛను కలిగి ఉండాలి. కార్యనిర్వాహకుడు, న్యాయనిర్ణేత ఒకే వ్యక్తిగా ఉండకూడదనే సూత్రంపై ఆధారపడి న్యాయశాఖ స్వేచ్ఛ రూపొందించారు. చట్టాలను అమలుచేసే కార్యనిర్వాహక శాఖ చర్యలు చట్టబద్ధంగా ఉన్నాయో లేదో తెలిపే న్యాయశాఖ వేర్వేరుగా వుండాలి. ఈ సూత్రం దీర్ఘకాల సంఘర్షణ తర్వాత రూపొందించబడ్డది. భారత రాజ్యాంగం న్యాయశాఖ స్వేచ్ఛను పరిరక్షిస్తూ ఏర్పాట్లు చేసింది. అత్యున్నత న్యాయస్థానాలైన సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు కార్యనిర్వాహక శాఖచే నియమించబడినప్పటికీ, వారి పదవీకాలం మాత్రం కార్యనిర్వాహక శాఖ అదుపులో లేదు. న్యాయమూర్తులను నియమించడంలో కూడా కార్యనిర్వాహక శాఖ కొన్ని మార్గదర్శక సూత్రాలను అనుసరించాలి. న్యాయమూర్తుల నియామకం తర్వాత వారు తమ విధి నిర్వహణలో కార్యనిర్వాహక శాక అదుపుకు లోబడి వుండరు. న్యాయశాఖ స్వేచ్ఛవల్ల కార్యనిర్వాహక శాఖ అధికార దుర్వినియోగం నిరోధింపబడుతుందని ఆశించవచ్చు.

BRAOU

భారత ప్రజాస్వామ్యం వయోజన వోటు హక్కు, స్వేచ్ఛగా సక్రమంగా జరిగే ఎన్నికలు, పౌరులందరికి ప్రాథమిక హక్కులు, ఈ హక్కులను పరిరక్షించడానికి న్యాయశాఖ స్వేచ్ఛ అనే లక్షణాలపై ఆధారపడి ఉన్నది. అంతేకాక పౌరుడు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తాడని రాజ్యాంగం ఆశిస్తున్నది. ఈ అంశాన్ని నొక్కి చెప్పడానికి పౌరుని ప్రాథమిక బాధ్యతలను రాజ్యాంగంలో చేర్చడానికి 1976లో సవరణలు చేశారు. పౌరుని ప్రాథమిక బాధ్యతలలో రాజ్యాంగంపట్ల, జాతీయ చిహ్నాలపట్ల గౌరవం, దేశ ఐక్యత, సార్వభౌమాధికారాల రక్షణ, ప్రజలలో శాస్త్రీయ ధోరణులను ప్రోత్సహించడం, సమిష్టి ఆస్తులకు రక్షణ మొదలైనవి చేరి ఉన్నాయి. పౌరులు ఈ బాధ్యతలను నిర్వర్తించేట్లు చేయడానికి రాజ్యాంగం ప్రభుత్వానికి అధికారాలనిస్తుంది.

భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, దాని అమలులో కొన్ని పరిమితులున్నాయి. డాక్టర్ అంబేద్కర్ వంటి ప్రముఖులు రాజ్యాంగంలో ఏర్పాటు చేసిన ప్రజాస్వామ్య వ్యవస్థ అర్థవంతం కావాలంటే ఆర్థిక ప్రజాస్వామ్యం అనగా వనరుల న్యాయమైన పంపకం కూడా ఉండాలని స్పష్టంగా తెలియజేశారు. సాంఘిక, ఆర్థిక అసమానతలు బాగా ప్రబలి ఉన్న స్థితిలో రాజకీయ ప్రజాస్వామ్యం అలంకార ప్రాయంగానే ఉంటుంది. ఈ సందర్భంగా సామ్యవాదం ప్రాధాన్యం పొందుతుంది.

### 18.3.3.సామ్యవాదం

భారత రాజ్యాంగానికి 1976లో చేయబడిన 42వ సవరణవల్ల రాజ్యాంగ ప్రవేశికలో సామ్యవాదం, మతరహిత విధానాలనే మాటలు చేర్చబడ్డాయి. ఉత్పత్తి సాధనాలపై సామాజిక అదుపు, దేశవనరుల న్యాయబద్ధమైన పంపిణీ సామ్యవాదంలో ముఖ్య సూత్రాలు. మన దేశంలో ప్రజల సంక్షేమానికి ప్రజాస్వామ్య విజయానికి సామ్యవాదం అత్యవసరమని భావించబడింది. రాజ్యాంగంలోని 4వ విభాగంలో ఆదేశిక సూత్రాలున్నాయి. ఇవి సామ్యవాద సిద్ధాంతానికి అనుగుణంగా ఉన్నాయి. ఆదేశిక సూత్రాలను ప్రాథమిక హక్కులవలె న్యాయస్థానాల ద్వారా అమలు పరచడానికి వీలులేకపోయినా, ప్రభుత్వ కార్యకలాపాలకు అవి మార్గదర్శకాలుగా వున్నాయి. సాంఘిక ఆర్థిక ప్రజాస్వామ్యం ఏర్పాటుకు ఈ ఆదేశిక సూత్రాలు దోహదం చేస్తున్నాయి. ఈ ఆదేశిక సూత్రాలలో కొన్ని సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాన్ని సాధించడానికి వీలయిన సామాజిక వ్యవస్థ ఏర్పాటు, పనిచేయడానికి ప్రజలందరికీ అవకాశాలు, దేశం వనరుల న్యాయబద్ధమైన పంపకం, కొద్దిమంది చేతులలో సంపద కేంద్రీకృతం కాకుండా చూడడం, గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటు, బలహీన వర్గాలకు ప్రత్యేక సౌకర్యాలు, దోపిడీ నుండి బలహీన వర్గాల రక్షణ, బాలబాలికలందరకు నిర్బంధోచిత విద్య, పౌరులందరికి ఒకే రకమైన సివిల్‌కోడ్, ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, పరిశ్రమల యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం మొదలైనవి. ఈ ఆదర్శాలను అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగ ప్రస్తావనలో సామ్యవాదం చేర్చడంవల్ల ఆదేశిక సూత్రాలలో ఈ ఆశయాలన్నింటికి బలమైన ప్రాతిపదిక ఏర్పడింది.

ఆదేశక సూత్రాల అమలుకు ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. బలహీన వర్గాలకు సహాయపడే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారు. సంపద కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఆదాయంపై పరిమితులు విధించి చట్టాలు చేశారు. వెట్టిచాకిరి రద్దు చేశారు. అంటరానితనం చట్టవిరుద్ధంగా ప్రకటించారు. అనేక పరిశ్రమలు ప్రభుత్వ వశంలోకి తేబడ్డాయి. ఇన్ని చర్యలు తీసుకున్నా అసమానతలు తగ్గించడంలోనూ, బీదరికాన్ని పారద్రోలడంలోనూ చెప్పుకోదగ్గ అభివృద్ధి జరగలేదు. దేశంలో సామ్యవాద సమాజం స్థాపించాలనే రాజ్యాంగ ఆశయం నెరవేరడానికి ఎంతో కృషి జరగవలసి ఉంది.

### 18.3.4 సమాఖ్య (ఫెడరల్) వ్యవస్థ

భారత రాజ్యాంగం దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా ప్రకటించింది. సమాఖ్య అనే పదం రాజ్యాంగంలో వాడకపోయినా, మనదేశం ఫెడరల్ వ్యవస్థ లక్షణాలు కలిగి వుందని చెప్పక తప్పదు. ఇతర ఫెడరల్ వ్యవస్థల్లో వలెనే రెండు

స్థాయిలలో - కేంద్ర (యూనియన్) రాష్ట్ర స్థాయిలలో - ప్రభుత్వాలున్నాయి. యూనియన్ స్థాయిలో ఉన్న ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వం అంటారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను, బాధ్యతలను రాజ్యాంగం స్పష్టంగా తెలియచేసింది. ప్రభుత్వ కార్యక్రమాలను కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అనే మూడు భాగాలుగా విభజించారు. కేంద్ర జాబితాలో పేర్కొన్న విషయాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. వీటిలో దేశరక్షణ, వార్త, రవాణా సౌకర్యాలు, విదేశ వ్యవహారాలు, కరెన్సీ మొ॥ చేరి ఉన్నాయి. రాష్ట్ర జాబితాలోని విషయాలకు రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహిస్తాయి. వీటిలో వ్యవసాయం, పరిశ్రమలు, శాంతి భద్రతలు మొ॥ చేరి ఉన్నాయి. ఉమ్మడి జాబితాలోని విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా అధికారం కలిగి ఉంటాయి. ఈ మూడు జాబితాలలో చేర్చని విషయాలపై సమిష్టిగా కేంద్రానికి అధికారం ఉంటుంది.

రాజ్యాంగంలో పొందుపరిచిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాల విభజనను విమర్శనాత్మకంగా పరిశీలిస్తే అనేక ఏకకేంద్ర ప్రభుత్వ లక్షణాలు గోచరిస్తాయి. అమెరికా వంటి కొన్ని ఇతర ఫెడరల్ వ్యవస్థలవలె కాకుండా మూడు జాబితాలలో లేని విషయాలు కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వబడ్డాయి. అంతేకాక ఉమ్మడి జాబితాలోని విషయాలలో రాష్ట్రాలకంటే కేంద్రం ఆధిక్యతకు ప్రాముఖ్యత ఇవ్వబడింది. అత్యవసర పరిస్థితి కాలంలో రాష్ట్ర జాబితాలోని విషయాలపై కూడా శాసనాలు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. రాజ్యాంగ సంక్షోభం ఏర్పడిన పరిస్థితులలో రాష్ట్ర పరిపాలనను కేంద్రం తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాల అధినేతలైన గవర్నర్లను కేంద్రమే నియమిస్తుంది. ఈ లక్షణాలవల్ల కొందరు పరిశీలకులు భారత దేశాన్ని ఏక కేంద్ర లక్షణాలు గల సమాఖ్యగా, మరికొందరు అర్ధ సమాఖ్య వ్యవస్థగా వర్ణించారు.

ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన రాజకీయ పరిణామాల వల్ల కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయం ప్రాధాన్యంలోకి వచ్చింది. భారతదేశం వంటి విశాల దేశంలో సాంఘిక ఆర్థిక రంగాలలో నెలకొని ఉన్న అశాంతిని తొలగించి దేశ సమైక్యతను పరిరక్షించడానికి బలమైన కేంద్ర ప్రభుత్వం అత్యవసరమని కొందరి వాదన. బలమైన కేంద్ర ప్రభుత్వం వేర్పాటు ధోరణులు అదుపు చేయగలుగుతుందని వీరి నమ్మకం. దానికి వ్యతిరేకంగా దేశంలో నెలకొని ఉన్న వైవిధ్యం కారణంగా రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు లభించాలని కొందరు వాదిస్తారు. రాజ్యాంగకర్తలు దేశంలోని వివిధ సంస్కృతులు అభివృద్ధి చెందడానికి వీలుగానే సమాఖ్య వ్యవస్థ ఏర్పాటు చేశారని వీరి వాదం.

సమాఖ్య వ్యవస్థ, కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాల విభజన గూర్చిన ఈ చర్చను మన ప్రజాస్వామ్య వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని పరిశీలించాలి. ఏ దేశంలోనైనా అన్ని స్థాయిలలో బలమైన ప్రభుత్వాలున్నప్పుడే, అవి తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించగలమని చెప్పవచ్చు. దేశ ఐక్యతను కాపాడడానికి అవసరమైన అధికారాలు గల బలమైన కేంద్ర ప్రభుత్వం వుండాలి. అదే సమయంలో తమకివ్వబడిన రాజ్యాంగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి, తమ తమ ప్రాంతాల విభిన్న సంస్కృతులను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా తగినన్ని అధికారాలు, వనరులు వుండాలి. తమ ప్రాంతంలోని సంస్కృతి, భాష అభివృద్ధిపరచుకొనడానికి, వివిధ రంగాలలో అభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశాలుండాలి. అయితే ప్రజాస్వామ్యం మరింత అర్థవంతం కావడానికి జిల్లా, ఆ క్రింది స్థాయిలలో కూడా అధికారాలు, బాధ్యతల వికేంద్రీకరణ జరగాలి. రాష్ట్రాలతో పోలిస్తే కేంద్రం ఎక్కువ అధికారాలు కలిగి ఉందని ఆరోపణలు చేసినట్లే క్రింది స్థాయిలతో పోలిస్తే రాష్ట్రాలు కూడా అధికారాలను కేంద్రీకృతం చేసుకున్నాయని ఆరోపించవచ్చు. కాబట్టి ఫెడరల్ వ్యవస్థ అధికారాల విభజన విషయమంతా విమర్శనాత్మకంగా పరిశీలించవలసిన అవసరం ఉంది.

### 18.3.5 మత రహిత (లౌకిక) విధానం

భారతదేశం మతరహితమైన రాజకీయ వ్యవస్థను కలిగి ఉంది. మత ప్రాతిపదికగా ఏర్పాటైన దేశాలకు యిది భిన్నమైనది. మనదేశంలో మతానికి, రాజ్యానికీ సంబంధంలేదు. అధికారికంగా ఏ ఒక్క మతం కూడా దేశ మతంగా

BRAOU

గుర్తించబడలేదు. మన రాజ్యాంగం పౌరులందరికి మత స్వాతంత్ర్యాన్ని ఇచ్చింది. మతం ఆధారంగా పౌరుల మధ్య ప్రభుత్వం తేడాలు చూపకూడదని రాజ్యాంగం నిర్దేశించింది. ప్రజల నైతిక జీవితానికి సంక్షేమానికి భంగం కలగని విధంగా తమ తమ ఆచారాలను అనుసరించడానికి పౌరులందరికీ స్వేచ్ఛ ఉంది.

హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు మొదలైన అనేక మతాలకు చెందిన ప్రజలు నివసిస్తున్న మన దేశంలో మత రహిత విధానం మాత్రమే వారందరిని ఐక్యంగా ఉంచగలుగుతుంది. మత రహిత విధానం, మతాలన్నీ సమాన గౌరవంతో, సమాన ఆదరణతో మనుగడ సాగించడానికి వీలు కల్గించే సరియైన విధానం. దీని వలన మహత్తమరమైన మన మత వారసత్వానికి ఎట్టి భంగం కలగదు. మానవునికి గౌరవాన్ని ఇస్తూ తోటి మానవుల పట్ల న్యాయంగా ప్రవర్తిస్తూ ప్రజలు జీవించడానికి, వివిధ మతాల ప్రజలమధ్య సన్నిహిత సంబంధాలేర్పరచడానికి మతరహిత విధానం తోడ్పడుతుంది. అనేక మతాలున్న సమాజంలో ఈ విధానం మతాన్ని ఒక వ్యక్తిగత విషయంగా చేస్తుంది. ఈ విధానాన్ని సూచిస్తూ "సెక్యులర్" అనే పదం రాజ్యాంగం ప్రవేశికలో చేర్చారు.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2**

1. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కులను పేర్కొనండి

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

2. భారత రాజ్యాంగ సమాఖ్య లక్షణాలను వివరించండి

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

3. లౌకిక (మతరహిత) రాజ్యం అంటే ఏమిటి?

........................................................................................................

........................................................................................................

........................................................................................................

........................................................................................................

## 18.4 ముగింపు

భారత రాజకీయ వ్యవస్థ కొన్ని ఆధునిక ప్రజాస్వామ్య విలువలను కలిగి ఉంది. మన రాజ్యాంగం భారత దేశానికి సర్వసత్తాక ప్రతిపత్తిని కల్గించడం వల్ల మన దేశం ప్రపంచ దేశాలలో గౌరవస్థానాన్ని కల్గి ఉంది. అంతర్జాతీయ సమస్యలపై న్యాయబద్ధమైన పద్ధతిలో మన దేశం తన అభిప్రాయాలను ప్రకటించగలుగుతోంది. దేశంలో సార్వభౌమాధికారం ప్రజల చేతుల్లో ఉంది. ప్రజలకు ఇష్టమైన వారిని ఎన్నిక చేసుకొనే ప్రజాస్వామ్య పద్ధతి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. మతరహిత, సామ్యవాద పద్ధతి సమాజ స్థాపనకు రాజ్యాంగం వాగ్దానం చేస్తున్నది. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కలిగిన ఫెడరల్ వ్యవస్థ మన దేశంలో ఉన్నది. అయితే ఇక్కడ రాజకీయ వ్యవస్థ రాజ్యాంగం వల్లనే కాక సమాజంలోని సాంఘిక, ఆర్థిక పరిస్థితుల మీద కూడా ఆధారపడి ఉంటుంది. అందువల్లనే కొన్ని విధానాలు



B R A O U

సరియైన పంథాలో జరగడంలేదు. రాజ్యాంగం దేశ ప్రజల ముందుంచిన ఆదర్శంతమైన లక్ష్యాలను సాధించడానికి అవసరమైన సాంఘిక, ఆర్థిక వాతావరణాన్ని, ప్రజల సహకారాన్ని సాధించడానికి కృషి చేయాల్సిన అవసరం ఉంది.

## 18.5 అవగాహన ప్రశ్నలకు - జవాబులు

**అభ్యాసం 1**

(1) జనవరి 26, 1950

(2) డా॥ అంబేద్కర్

**అభ్యాసం 2**

(1) (అ) సమానత్వ హక్కు

(ఆ) స్వేచ్ఛా హక్కు

(ఇ) దోపిడికి వ్యతిరేకంగా హక్కు

(ఈ) మత స్వేచ్ఛా హక్కు

(ఉ) సాంస్కృతిక, విద్యావిషయక హక్కు

(ఊ) రాజ్యాంగ పరిహారాల హక్కు

(2) భారతదేశ ప్రధాన సమాఖ్య రాజ్య (ఫెడరల్) లక్షణాలు :

(అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన

(ఆ) రెండు ప్రభుత్వాలు

(ఇ) లిఖిత రాజ్యాంగం

(ఈ) స్వతంత్ర్య ప్రతిపత్తిగల న్యాయస్థానం

(3) లౌకిక (మతప్రసక్తిలేని) రాజ్యం అంటే ప్రభుత్వం దృష్టిలో అన్ని మతాలు సమానమే. ఏ మతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా ఆదరించకూడదు (ఇతర మతాలకు భంగకరంగా)

BRAOU

## 18.6 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది వాటికి 30 పంక్తులలో జవాబులు వ్రాయండి**

1. భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలను వర్ణించండి
2. సర్వసత్తాక రాజ్యం అంటే అర్థాన్ని, ప్రాధాన్యతను చర్చించండి.
3. భారత రాజ్యాంగ సమైఖ్య లేదా ఫెడరల్ రాజ్య లోపాలపై వ్యాఖ్యానించండి.
4. భారత రాజ్యాంగంలో పొందు పరచిన సామ్యవాద సూత్రాలను పేర్కొనండి.

**II. క్రింది వాటికి 15 పంక్తులలో జవాబులు వ్రాయండి**

1. భారత రాజ్యాంగ ఏకకేంద్ర లక్షణాలు
2. భారతదేశంలో మతరహిత (లౌకిక) విధానం
3. పార్లమెంటరీ తరహా ప్రభుత్వం అంటే ఏమిటి
4. అర్ధసమాఖ్య అంటే ఏమిటి?

# భాగం - 19 : సాంస్కృతిక నేపథ్యం

విషయక్రమం

19.0 లక్ష్యాలు

19.1 పరిచయం

19.2 స్వాతంత్ర్యానంతర దశ

19.2.1 అవిచ్ఛిన్నత, మార్పు

19.2.2 సంప్రదాయం, విలువలు, ఆధునికత - సంప్రదాయ అనుసరణ

19.2.3 వారసత్వం

19.3 సాహిత్యం, భాషలు

19.3.1 భాషావైవిధ్యం

19.3.2 భారత భాషల్లో మార్పులు

19.3.3 ఆధునికీకరణ, ప్రజాస్వామికీకరణ

19.3.4 రూపాల్లో మార్పులు

19.4 ప్రభుత్వ కార్యక్రమాలు

19.4.1 అకాడెమిలు, మ్యూజియంలు, కళ, నాట్యం, సంగీతం

19.4.2 జానపద కళలు, తెగల కళలు

19.5 ప్రసార మాధ్యమాల యుగంలో సాంస్కృతిక నేపథ్యం సినిమా, టెలివిజన్

19.6 నేటికర్తవ్యాలు

19.7 ముగింపు

19.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

19.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 19.0 లక్ష్యాలు :

భారత సాంస్కృతిక వారసత్వం గురించి, నేటి సాంస్కృతిక వైఖరుల గురించి ఈ భాగం ప్రస్తావిస్తుంది. ఈ భాగం చదివితే కింది అంశాలు వివరించగలుగుతారు.

- ప్రజా సమీకరణ, ఐక్యమత్య సాధనలో సంస్కృతి పాత్ర;
- సంస్కృతి రంగంలో ఎదురవుతున్న సమస్యలు;
- ఆధునిక ప్రసార మాధ్యమాల నేపథ్యంలో సంస్కృతి ప్రస్తావన;
- మార్పుల యుగంలో సంస్కృతి పరిరక్షణ.

## 19.1 పరిచయం :

భారతదేశ ఏకత గురించి, భారత సంస్కృతి అంటే ఏమిటి అన్నదానిని గురించి మొట్టమొదట ఒక ప్రశ్న ఎదురవుతుంది. భాషలు, ఆచారాలు, జీవన విధానం ఎంతో వైవిధ్యపూరితంగా వున్నట్లు ఎవరికైనా అనిపిస్తుంది.

B R A O U

ఇదే విషయాన్ని భారత పండితులూ గుర్తించారు. "భారత జాతి అనేదిలేదు," "వేషభాషలు, శారీరక ఆకృతులు, ఆచారాలు, జీవన ధోరణులు, ఆహారం శీతోష్ణస్థితి, భౌగోళిక అంశాలు ఎంత విభిన్నంగా వుండాలో అంత వైవిధ్య భరితంగానూ వుంటాయి." అని డి.డి. కోశాంబి రాశాడు. ఊరికే పైపైన చూస్తే బయటివాళ్లెవరికైనా ఈ విశాల దేశంలోని విభిన్నతే కనిపిస్తుంది. కాని వాళ్లు దండకు వున్న పూసల్ని చూస్తున్నారుగాని, లోపలవున్న దారాన్ని చూడ్డంలేదు. "భారతదేశం లేదా భరతవర్షం ఒకటే దేశం అన్న భావన చరిత్రలో తొలినాటి నుంచీ వుంది. మౌర్యుల్లోను, గుప్తుల్లోను, మొగలాయిల్లోను, మరాఠాలతో సహా అందరికి సామ్రాజ్యకాంక్షలనీ రగిలించింది. మౌర్య, మొగలాయీ సామ్రాజ్యస్థాపనతో బలపడింది. బలమైన జాతీయోన్ముఖ భావాలు వున్నప్పటికీ ఒక జాతి అనే భావనగా రూపుతీసుకోలేదు. బ్రిటిష్ వాళ్లు వచ్చిన తర్వాతనే అలా జరిగింది. యిందులో వింత ఏమీలేదు. 'జాతి' 'జాతీయత' అనే భావాలు రెండూ పాశ్చాత్య భావనలు. "దీన్నిబట్టి భారతదేశ ఏకతని యెలా దర్శించారో, ఆధునిక యుగంలో ఒక జాతిగా రూపొందడానికి చారిత్రక మూలాలు ఎలా దోహదపడ్డాయో తెలుస్తుంది." ఒక జాతి అనేది ఆత్మ, ఒక ఆధ్యాత్మిక సూత్రం. రెండు అంశాలు మాత్రమే ఈ ఆత్మకు ఈ ఆధ్యాత్మిక సూత్రానికి దోహదపడతాయి. ఒకటి గతానికి చెందింది. రెండవది వర్తమానానికి చెందింది. ఒకటి ఉమ్మడి జ్ఞాపకాల సుసంపన్న వారసత్వం వున్నది. రెండవది వాస్తవమైన ఆమోదం, కలిసి జీవించాలన్న బోధన, వారసత్వాన్ని పదిలపరచుకోవాలని గొప్పగా భావించుకోవడం. ఇవన్నీ అందర్నీ కలిపి వుంచుతాయి. గతంలో అందరికీ చెందిన ఘనత వుంది. వర్తమానంలో సమష్టి సంకల్పం వుంది. అందరూ కలిసే గొప్ప పనులు సాధించిన గతం, అలానే యిప్పుడు సాధించాలన్న సంకల్పం. ఇదే జాతి ఒకటేనన్న భావనకు తప్పనిసరిగా వుండాల్సింది" అని ఎర్నెస్ట్ రెనన్ అన్నాడు. భావనాత్మకంగా భారతదేశం ఒకటే నన్నది సొడ్డులేకుండా ఈ నిర్వచన చట్రంలో ఒదుగుతుంది. అంచేత "పైకి కనిపించే వైవిధ్యం ఎంత వున్నాగానీ, యింతకు రెట్టింపు ఏకత వుంది" అని కోశాంబి అన్నాడు. "భారత సంస్కృతి స్వభావాన్ని ఒక్క మాటలో చెప్పవచ్చు. భిన్నత్వంలో ఏకత్వం లేక వైరుధ్యాల సామరస్యం" అని యిదే భావాన్ని సునీత్ కుమార్ ఛటర్జీ వెల్లడించారు. యిది వైరుధ్యాల గడ్డ అనడంలో విప్రతిపత్తి లేదు. కాని యీ వైరుధ్యాలన్నిటీ అంతర్లీనంగా కలిపే సమిష్టితత్వం ఏదో వుంది. కె.ఎమ్. పణిక్కర్ చెప్పినట్లు, స్థూలంగా చూస్తే ఏక రీతి ఆలోచనా విధానం వుంది. నడకలో, ప్రవర్తనలో సారూప్యత వుంది. మౌలిక సమస్యలకు సంబంధించి ఏకరీతి దృక్పథం వుంది. ఇవి ఉమ్మడి సంప్రదాయాల నుంచి వస్తాయి. యీ ఉమ్మడి దృక్పథమే ఒక దేశం సంస్కృతి అనీ, ప్రజల సంస్కృతి అనీ అంటారు.

ఈ దృష్ట్యా చూసినప్పుడు భారతదేశంలో ఒక ఉమ్మడి దృక్పథం వుంది. ఈ సంప్రదాయాలు వున్నాయి. భావాలు వున్నాయి. ఇవన్నీ ఈదేశ సంస్కృతి అవుతాయి. దీన్ని న్యాయంగా భారత సంస్కృతి అనవచ్చు. ఈ సంస్కృతిలోని మౌలిక లక్షణాలు సహనశీల సంప్రదాయం, సంయోజనాభావం విశ్వజనీన దృష్టి, తాత్త్వికవైఖరి. భారతదేశ సంస్కృతి జీవితం లాంటిదే. ఇది అన్నిటినీ యిముడ్చుకుంటుంది. అంచేత భారతదేశ సంస్కృతిలోని మూడు మౌలిక విలువల్ని మూడు భావనలుగా కులీకరించి చెప్పవచ్చు. "సమన్వయ, సత్యజిజ్ఞాస అహింసలు అని **సునీత్‌కుమార్** ఛటర్జీ ఈ త్రయాన్ని సూత్రీకరించారు.

ఈ సంస్కృతి ఎన్నో ఆటుపోట్లని తట్టుకుని నిలబడింది. 19వ శతాబ్దందాకా ఈ సంస్కృతిలోని మౌలిక భావనలకు లేదా ముఖ్యమైన లక్షణాలకు ప్రమాదం లేకపోయింది. అప్పుడు వచ్చింది యూరప్ ప్రభావం, అది ఇంగ్లండ్ నుంచి వచ్చింది. ఈ ప్రభావం పటుతరం అవుతుంది. దీనివల్ల "భారతదేశ సంస్కృతి తన విశిష్టతనీ, ప్రత్యేక లక్షణాన్ని కోల్పోయే ప్రమాదంలో పడింది." ఈ ప్రమాదం ఇటీవల మరీ యెక్కువ అయింది. ముఖ్యంగా గత రెండు మూడు దశాబ్దాలలో పరిస్థితి ఇలా తయారైంది.

## 19.2 స్వాతంత్ర్యానంతర దశ

ఈ ప్రమాదం గురించి అర్థం చేసుకోవాలి అంటే ఆ తర్వాత వచ్చిన దశను చూడాలి. తర్వాత దశను



BRAOU

స్వాతంత్ర్యానంతర దశ అనవచ్చును.

భారతదేశాన్ని చూసే ఎవరికైనా సంప్రదాయ వైశిష్ట్య పూరిత దేశం అనిపిస్తుంది. ఇక్కడి సంప్రదాయాలు సజీవమైనవి. యెన్నో వేల యేళ్లుగా అదే వ్యవస్థలు కొనసాగుతూ వున్నాయి. దీన్ని చూసిన యూరపియన్లు మొదట్లో ఈ దేశానికి చరిత్ర లేదని అన్నారు. ప్రేత రూపానికి వచ్చిన అవే పాత వ్యవస్థలు, కులంలాంటివి, దాటడానికి వీలులేని కట్టుబాట్లు, అసంఖ్యాక దేవతా మూర్తుల ఆరాధన మతపర కర్మకాండలు యిలాంటి అభిప్రాయాన్ని కలిగించి వుండచ్చు. విద్యావిధానం కూడా మారుతూవున్న కాలానికి అనుగుణంగా లేదు. మెకాలే, వుడ్, హంటర్ లాంటి ఆంగ్ల విద్యావేత్తలు, జేమ్స్ మిల్ లాంటి రాజకీయ వేత్తలు భారతీయ విద్యాపద్ధతినీ, విజ్ఞాన వ్యవస్థనీ ఖండించారు. దీనివల్ల భారతీయుల ఆత్మగౌరవం దెబ్బతింది. రాజారామమోహన్‌రాయ్ లాంటి పండితులు సంస్కరణలకు నడుం కట్టారు. భారతీయ సంస్కృతి మౌలికంగా చలన శీలమైందనీ, సకల సంస్కృతీ విలువలనీ పొదివి పుచ్చుకోగలదనీ యీ పండితులు చూపించేరు. పాలకుల ఖండనల్ని ఎదుర్కొనేందుకు భారత గత వైభవాన్ని పునరుద్ధరించారు. దేశస్థులలో దేశభక్తిపూర్వక భావాలు కలగడానికి యిది దోహదం చేసింది. ఐక్య పోరాటానికి సన్నద్ధం చేసింది. భారత స్వాతంత్ర్యోద్యమ దశలో పునరుద్ధరణ తలయెత్తింది. అలానే ఆధునిక యూరప్ భావాలకీ దారి యేర్పడింది. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, జాతి-దేశం అన్న భావన ఆ ఫలితాలే. సంప్రదాయాన్ని పునరుద్ధరించదలచుకున్న వాళ్లకి స్వాతంత్ర్యం పాతదాన్ని స్థాపించడానికి అవకాశం కల్పిస్తుందన్న ఉద్దేశం వుంటే, ఆధునిక భావాల వాళ్లకి లౌకికతత్త్వం, అసలైన భారతీయ విలువలు స్థాపించడానికి స్వాతంత్ర్య అవకాశం కలిగిస్తుంది అనిపించింది.

### 19.2.1 అవిచ్ఛిన్నత, మార్పు

భారతీయ వారసత్వంలో అవిచ్ఛిన్నత వుంది. అదేమిటి? కులంలాంటి వ్యవస్థలు యింకా వున్నాయి. ఆధునిక కాలంలో అది పొసగదు. అయితే యివి బాహ్యరూపాలు మాత్రమే. భారతీయ సంస్కృతి వీటికి ముడి వేసుకు పోయిలేదు. వ్యక్తిపట్ల గౌరవం, సకల ప్రాణుల పట్ల ఆదరణ, విభిన్న దృక్పథాల పట్ల సహనశీలత, లాంటివి అంతర్లీనంగా వున్నాయి. ఇవి ఉన్నతమైనవి. భారతీయ మనస్తత్వంలో ఒదిగి వున్నవీనీ. ఇలాంటి విలువలు వుండడం వల్ల మార్పు నాహ్వానించడానికి సంప్రదాయానికి ఆటంకం లేకపోయింది. ఉదాహరణకు యూరప్‌లో కొత్త సిద్ధాంతాలు వచ్చినప్పుడుల్లా సాంఘిక జీవితం కుదిలిపోయింది. అయితే భారతదేశంలో డార్విన్ పరిణామ సిద్ధాంతం కూడా అవతార తత్త్వంలోని విశ్లేషణలు సమసింపి ఆమోదయోగ్యం అయింది. రోమన్ కాథలిక్ చర్చి యిటీవలే డార్విన్‌ని క్షమాదృష్టితో చూసింది. ఇలానే అనేక యితర సిద్ధాంతాల విషయంలోనూ జరిగింది. ఈ సందర్భంలోనే సంప్రదాయం, విలువలు, ఆధునికత, సంప్రదాయ అనుసరణ లాంటి విషయాలు వస్తాయి.

### 19.2.2 సంప్రదాయం, విలువలు, ఆధునికత, సంప్రదాయ అనుసరణ

భారత సాంస్కృతిక వారసత్వంలో అవిచ్ఛిన్నత, సంప్రదాయం అనే అంశాలు వున్నాయి. సాంప్రదాయిక జ్ఞాన పద్ధతులు, నైపుణ్యాలు ఇవాల్టికీ ఇంకా వున్నాయి. గురు-శిష్య వైదిక సంప్రదాయం, ఆ పరంపర విజ్ఞానాన్ని తర్వాతి తరాలకు అందించడంలో యింకా కొనసాగుతోంది. వేలయేళ్లుగా అదే ఒరవడి. అలాగే వివాహ వ్యవస్థ, చాలా మార్పులు జరిగాయి. అయితేనేం పునాది అలానే వుంది. మిగిలిన యూరప్ దేశాలతో పోలిస్తే వివాహ వ్యవస్థ భారతదేశంలో పటువుగానే వున్నట్టు వుంది. ఇక కుల వ్యవస్థ వుంది. ఇందులో జన్మరీత్యా సంక్రమించిన సోపాన శ్రేణి హెచ్చు తగ్గులు వున్నాయి. అయితే వేషధారణ మార్చుకుని ఈనాడు ఈ వ్యవస్థ మనుతోంది. బ్రిటిష్‌వాళ్లు ప్రవేశపెట్టిన రాజకీయ, న్యాయవ్యవస్థలు విస్తృత వ్యాప్తిలో వున్నాయి. కాని సాంప్రదాయిక అధికారం, బోధకత్వం ఆచరణలో కనిపిస్తూనే వున్నాయి.

ఆధునిక నేపథ్యంలో ఆపాత వ్యవస్థలు యెలా సర్దుబాటు చేసుకుంటున్నాయి అనిపించవచ్చు. ఆధునికత అనేది కాల నిర్దేశకంకాదు, భావజాలం, ఆధునికత అనేది కొన్ని విలువల సమాహారం. మరింత శాస్త్రీయ, లౌకిక వాద

దృక్పథం వున్న జీవిత విలువలు వుంటాయి. సాంప్రదాయిక అధికారానికి లొంగివుండడం, అది వేదాలు కానివ్వండి, మరోటి కానివ్వండి - దీనికి సరిపడదు. హేతువాదం దీని పునాదిరాయి. భారతదేశం అంటే సంప్రదాయంలో మూలిగివున్న భూమి అని పైవాళ్ల భావన, ఆధ్యాత్మిక చింతన యెక్కువనీ, పారలౌకిక చింతన అధికమనీ భావిస్తూ వుంటారు. యిలాంటి దేశంలో వ్యతిరేకత లేకుండా, లేదా తక్కువ వ్యతిరేకతతో ఆధునిక భావాలని స్వాగతించారు. స్వతంత్ర భారత రాజ్యాంగమే యిందుకు దాఖలా, యెన్నో సాంఘిక హెచ్చుతగ్గులు, కులాల ఆధిక్య న్యూనతలు వున్న దేశంలో కులం, మతం, స్త్రీపురుష భేదం లేకుండా అందరూ చట్టం ముందు సమానమే అని చాటడం రాజ్యాంగంలో వున్న విశిష్టత, కులం హెచ్చుతగ్గులు, అస్పృశ్యత చట్టరీత్యా రద్దయ్యాయి. అయితే ఆచరణలో యీ ఆశయాలు సాకారం కావడానికి వ్యవధి పట్టవచ్చు, అది వేరే విషయం. కులానికి వున్న సాంఘిక కర్తవ్య పునాది పోయింది. కులం అన్న భావన వుంది ఇంకా, కాని దాని ప్రయోజనం వేరు. అది రాజకీయ ఆధునిక వ్యవస్థలు లౌకిక, ప్రజాస్వామిక రీతిలో వుండాలి. యిక్కడనే కొన్ని అవరోధాలు యెదురవుతున్నాయి. కులం, మతం లాంటి సారూప్యతలు ఉమ్మడి ప్రయోజనాలకంటే పైచెయ్యిగా వుంటున్నాయి. సున్నితమైన అంశాలని తీసుకుని రెచ్చగొట్టడం జరుగుతోంది. సమాజంలో అట్టడుగున వున్న వర్గాలని పీడించడం జరుగుతోంది. స్వార్థప్రయోజనాలకోసం కుల, మత ఘర్షణలను రెచ్చగొడుతున్నారు. గ్రామాల్లో యీ విషయం సామాజిక సామరస్యాన్ని కలుషితం చేస్తోంది. ఓ ప్రాంతం వెనకబడి వుంటే అక్కడ ఉద్రిక్తతలు ఎక్కువగా వుంటున్నాయి. ఇది భారత సంప్రదాయంలోని సహన గుణానికి విరుద్ధం. హిందూ ముస్లిం ఘర్షణలు సమాజ పునాదినే కదిలిస్తున్నాయి. అల్పసంఖ్యాక వర్గాల వారిని భయం పీడిస్తోంది. సంకుచిత రాజకీయాల ఫలితం యిది. స్వాతంత్ర్యాత్పూర్వపు పునరుద్ధరణవాద దుష్టఫలితం యిది. స్వాతంత్ర్యాత్పూర్వం గాంధీ, నెహ్రూ, టాగూర్, భారతి లాంటి నాయకులు, కవులు విస్తృత, విశాల భారత సంస్కృతిని ప్రస్తుతించారు. కాని ఆ తర్వాత భారత సంస్కృతిని హిందూ సంస్కృతితో సమంచేసి చాటుతుండడం కనిపించింది. భారత సంస్కృతికి సంబంధించి, యింకా ఎక్కువగా బ్రాహ్మణ సంస్కృతికి సంబంధించి, ఉన్నత వర్గాల సంస్కృతికి సంబంధించి సూచించడం జరుగుతోంది. ఏమంటే ఒక వర్గం, కులం, ఒక సంఘటితంగా విశాల అంశాలు ప్రదర్శిస్తూ వుంటాయి". అని ఇజాజ్ అహ్మద్ చెప్పారు. మతవాదం మూలంగా వుంది. హిందూ, ముస్లిం, ఛాందసవాదులు సహనశీలతను నాశనం చేస్తున్నారు. "హిందూ సంస్కృతి అనిపిలిచేది అగ్రవర్ణ సంస్కృతి" విరోధభావన ఏమిటంటే రాజ్యాంగం కులరహిత వర్గరహిత సమాజాన్ని కాంక్షిస్తుంది. సమానత్వం ప్రజాస్వామ్యం సూత్రాలు. అగ్రవర్ణ హిందూ సంస్కృతిని భారత సంస్కృతిగా చూడ్డం జరుగుతోంది. భారత సంస్కృతిలో అనేక వాహినులు కలిశాయి. అంచేత ఈ ధోరణి ఆందోళన కారకం అవుతోంది. సంస్కృతీకరణవల్ల కుల సంస్కృతిలో మార్పులు వచ్చేయి.

ఈ సంస్కృతీకరణవల్ల హిందూ సంస్కృతి భారత సంస్కృతి ఒకటేనన్న తప్పు అభిప్రాయం కలుగుతోంది.

### 19.2.3 వారసత్వం

అంచేత అసలైన వారసత్వం ఏమిటి? భారత సంస్కృతిలో సుసంపన్న జానపద సాహిత్యం, పండిత సాహిత్యం వున్నాయి. సంస్కృతం ఉన్నత స్థాయికి చెందింది. వేదాలు, ఉపనిషత్తులు, మహాభారతం, రామాయణం, పురాణాలు భారత సంస్కృతిని ప్రతిబింబించే ప్రతీకలుగా వున్నాయి. సంప్రదాయవాదులు జీవిత సత్యం యావత్తు ఈ మహాకృతుల్లో వున్నాయని భావిస్తే, ఆధునిక లౌకికవాదులు మనిషి అందుకోవాల్సిన విలువలు వాటిలో ప్రతిఫలిస్తున్నాయనీ, అవి అందించే మంచిని తీసుకుని ముందుకు సాగాలనీ భావిస్తున్నారు. ఇంకా సూటిగా చెప్పాలంటే సంప్రదాయ వాదులు గతంలోకి వెళ్లాలంటే, లౌకికవాదులు గతం సాయంతో ముందుకు సాగాలంటారు. వ్యవస్థాపరంగా పాతవై పనికిరాని వాటిని త్యజించాలి. ముందుకు నడిపించే సహనశీలత, అహింసలాంటి వాటిని కాపాడుకోవాలి. ఇదే ఆ వారసత్వాన్ని కొనసాగించడం.

BRAOU

## 19.3 సాహిత్యం, భాషలు

ఈ వారసత్వం మనకి భాషల ద్వారా అందుతోంది. జానపదసాహిత్యం తరవాతి తరాలకు మౌఖికంగా యెంతో సంపన్నమైన వారసత్వాన్ని అందించింది. సంస్కృత భాష లిఖిత వారసత్వాన్ని అందించింది. ఈ రెండూ కలిసే జాతీయ సంస్కృతి ఏర్పడింది. ఈ క్రమంలో సంస్కృతం గొప్పపాత్ర వహించింది. సునీతీకుమార్ ఛటర్జీ రాసినట్టు "భారతదేశ సాంస్కృతిక ఏకత, ఎంత భిన్నత్వం వున్నాగానీ, సంస్కృత సాహిత్య భావజాలాన్నీ అంగీకరించడంవల్ల వచ్చింది. ఉన్నతమూ, విశ్వవ్యాప్తమూ అయిన దాని స్థాయి నుంచి అది వచ్చింది". సంస్కృత భాషను సర్వవిధాలా వినియోగించడంవల్ల సాంస్కృతిక సారూప్యత వచ్చిందని రాధాకమల్ ముఖర్జీ రాశారు.

ఆ రకంగా సంస్కృతభాష సంస్కృతి రూపొందించడంలో ఒక పాత్రని నిర్వహించింది.

### 19.3.1 భాషా వైవిధ్యం

సంస్కృతం మూలస్థానంలో వున్నట్టు చెప్పుకుంటున్నా దేశీయ భాషలు ప్రజల వ్యవహారంలో వుండేవి. భారతదేశంలో యెన్నో భాషలు, మాండలికాలు వున్నాయి. కొన్ని భాషలకు యింకా లిపులు కూడా లేవు. జానపద సాహిత్యం యెంతో సుసంపన్నమైంది. ఈ భాషల్లో సంస్కృతం భావజాలం ప్రతిఫలించినా వాటి వాటి ప్రాదేశిక ఛాయలూ విశిష్టంగానే వున్నాయి.

ప్రాంతీయ భాషల్లో తమిళం లాంటి వాటికి చాలా చరిత్ర వుంది. చాలా భాషలు అర్వాచీనమైనవి. ఇన్ని భాషలు ఇంతవైవిధ్యభరితంగా వున్నా భారతదేశ ఏకత అన్ని భాషల్లోనూ స్తవనీయమైంది. భారత పునర్వికాస వుంస్కోకిల గళంలో సుబ్రహ్మణ్యభారతి, స్తుతించినట్టు "ఆవిడ (భరతమాత) పద్దెనిమిది భాషలు మాట్లాడుతుంది, అయినా ఆవిడ చింతన ఒకటే. "భారతదేశ సాహిత్య, సంస్కృతులకు యిది గొప్ప గుర్తింపు.

సంస్కృతీ వాహికలైన ఈ భాషలు పాండిత్య ప్రాగల్భ్య మేఘాలలో కమ్ముకుపోయేయి. ప్రజలు జానపద సాహిత్యాలు అడుగున పడిపోయేయి. స్వాతంత్ర్యానికి పూర్వమే అవి ఆధునికం అయ్యేయి. భిన్న భాషలు భిన్నదారుల్లో ఆధునికం అయ్యేయి. పాశ్చాత్య నాగరికత ప్రభావం యిందుకు కారణం. క్రైస్తవ మిషనరీలు అచ్చు యంత్రాన్ని ప్రవేశపెట్టేరు. దానివల్ల భాషలు ఆధునికం అయ్యాయి, విస్తరించాయి. ఇంగ్లీషు అధికార్లు స్థానిక భాషల్ని అభివృద్ధి చేశారు. భాషల ఆధునికీకరణ, ప్రజాస్వామికీకరణ జరిగింది. ప్రజల్లో చైతన్యం కలిగింది. భాషాసాహిత్యాలు ఉన్నతవర్గాల్లోని కొందరి సొత్తు అన్న భావన పోయింది. యావద్భారతంలోనూ పునర్వికాసం వచ్చింది. దాంతో ఆధునిక పాశ్చాత్యా విలువలు ప్రాచుర్యంపొందేయి. స్వాతంత్ర్య ఉద్యమం సాహిత్యాన్ని సంపద్వంతం చేసింది. సాహిత్యం స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపు ఇచ్చింది.

### 19.3.2 భారత భాషల్లో మార్పులు

స్వాతంత్ర్య సమరంలో ప్రజాబాహుళ్యం పోరాటంలో విధిగా పాల్గొనాలి. ఇలా పాల్గోవాలంటే ప్రజల్ని ఉద్యుక్తుల్ని చెయ్యాలి. జాతీయ నాయకులందరూ ప్రజల భాషల్లోనే మాట్లాడారు. అరకంగా భాషల్లో ఒక నూతన జవం వచ్చింది. గతకాలపు పాండిత్య గరిమ తలబరువు దిగింది. వాడుక భాషలు ప్రాచుర్యం పొందాయి. గ్రాంథిక భాష వెనక్కు తగ్గింది. ఉద్యమంలో దేశభక్తి పూరిత గేయాలు వెల్లువలా వచ్చేయి. సాహిత్యం ప్రజా భాషలో వెలువడింది. ప్రజల్ని ఉత్తేజపరిచే గేయాలు ప్రజల భాషల్లో వచ్చేయి. ఇదే సమయంలో సాహిత్యంలో యెన్నో ఉద్యమాలు వచ్చేయి. ఈ శతాబ్దం ఆదిలో రొమాంటిక్ సాహిత్యం విస్తరించింది. ఈ ఉద్యమం ఛాయావాదమనీ, నవోదయమనీ, కాల్పనికత అనీ, భావకవిత అనీ భిన్న భాషల్లో భిన్న నామాలతో వచ్చింది. వ్యక్తి చైతన్యాన్ని యీ ఉద్యమం ప్రేరేపించింది. భావవాద ఆదర్శం ప్రధాన ఇతివృత్తం అయింది. దాన్ని అనుకరించి అభ్యుదయ ఉద్యమం వచ్చింది. ప్రగతి ఉద్యమం అనీ దీన్ని పిలిచారు. స్వాతంత్ర్యం, సమానత్వం, సామ్యవాదం ఆదర్శాలయ్యేయి. అచ్చుయంత్రం వల్ల వర్ణక్రమం తీరులో మార్పులు వచ్చేయి. వర్ణమాలల్లో మార్పులు వచ్చాయి. యీ మార్పులు పాండిత్య గ్రాంథిక పడికట్లని చీల్చి



BRAOU

పారేశాయి. సాహిత్యం కొంతమంది గుత్త హక్కు స్థాయినుంచి ప్రజాపరం అయింది. భాషల ఆధునికీకరణ వల్ల సాంప్రదాయిక గజదంత గోపురాలు కూలిపోయాయి.

### 19.3.3 ఆధునికీకరణ, ప్రజాస్వామికీకరణ

సంప్రదాయం వున్నదాన్ని యథాతథంగా వుంచాలని చూస్తుంది. ఆధునికీకరణ వల్ల శాస్త్రీయ దృష్టి వస్తుంది. సమస్యల్ని పాతకొలమానాలతో గాక, హేతుబద్ధ విశ్లేషణలో పరిష్కరించడం జరుగుతుంది. సాంఘిక అసమానతలకు పాత ధోరణి దృక్పథంలో సమర్థన వుండేది కులం లాంటి వ్యవస్థలు ఆ పునాది మీదే నిలిచేయి. ఆధునిక దృష్టిలో అవి అహేతుకం అయ్యాయి. లౌకిక దృష్టివల్ల యీ భూమి, భౌతిక పరిస్థితులు యదార్థం అనీ, సమస్యలకు పరిష్కారం యీ దృష్ట్యానే అన్వేషించాలనీ అవగతం అయింది. మతం పరిధి లౌకిక వ్యవహారంలో కుంచించుకు పోయింది. పత్రికలు, రేడియో, ఇటీవలి కాలంలో టెలివిజన్ విద్యని నలుగురికీ అందుబాటులోకి వచ్చేటట్టు చేశాయి. ఇదే ప్రజాస్వామికీకరణ. సాంస్కృతికంగా నూతన సామీప్య భావనలు చోటుచేసుకుంటూ వచ్చేయి. బహుళత్వం వల్ల ఏకత భంగపడదని తెలియవచ్చింది. అంతేకాదు బహుళత్వం వల్ల మరింత బలమైన ఏకత సిద్ధిస్తుందన్న అవగాహన వచ్చింది. సకల కళలు, సంగీతం, నృత్యం, సాహిత్యం, వాస్తవాన్ని ప్రతిబింబించే దారిలోకి వచ్చేయి. భారతదేశంలాంటి బహుళ సమాజంలో దీనికి చాలా ప్రాముఖ్యం వుంది. ఒక సంఘటిత సూత్రం తెలియవచ్చింది.

### 19.3.4 రూపాల్లో మార్పులు

అధునికీకరణ వల్ల, ప్రజాస్వామికీకరణవల్ల సాహిత్యంలో, కళల్లో విద్యలో అనేక నూతన రూపాలు ప్రవేశించాయి. సాహిజత్యంలో ఈ రూపాలు ముఖ్యంగా ప్రవేశించాయి. జానపదరీతులు యీ దశలో శిష్ట సంప్రదాయంలో ఆమోదయోగ్యం అయ్యేయి. కవిత్వంలో పాతకాలపు ఛందోరీతులు, పదగుంఫన పోయాయి. నూతన గేయ బాణీలు వచ్చేయి. సంగీతం, సాహిత్యం జనామోద యోగ్య రూపాలు తీసుకున్నాయి. విద్యకూడా సంస్కారం చెందింది. ఎవరో స్థిరీకరించి చెప్పిదాన్ని ఆమోదించి తలకెక్కించుకునే బదులు, ప్రశ్నించి సత్యశోధన కావించే నవీన పద్ధతి వచ్చింది. పాత సూత్రాన్ని బట్టి యదార్థాన్ని అర్థం చేసుకునేబదులు, యదార్థాన్ని బట్టి సూత్రీకరణలు చేసే మార్గం యేర్పడింది. ఆధునికరీతి బోధన, అధ్యయనం ఫలితంగా వచ్చిన మార్పు యిది. భౌతిక పరిస్థితుల్లో, ఈ ప్రపంచాన్ని మరింతలోతుగా అవగాహన చేసుకునే శాస్త్రీయ పద్ధతి అలవడడం విద్య లక్ష్యం అయ్యింది. ఇవన్నీ కలిసి భారతదేశం స్వాతంత్ర్యం పొందేనాటికి ఒక సాంస్కృతిక పునాది యేర్పడింది. ఒక నూతన దిశా నిర్దేశం జరిగింది. బహుళత్వంలో ఏకత్వం అన్న సూత్రీకరణకి విఘాతం కలగలేదు. భారత రాజ్యాంగం యీ వారసత్వం నేపథ్యంలోనే రూపొందింది.

## 19.4 ప్రభుత్వ కార్యక్రమాలు

స్వాతంత్ర్యం సిద్ధించేక ప్రభుత్వం భారత సాంస్కృతిక వారసత్వాన్ని పదిలంచేసుకునే చర్యలు తీసుకుంది. భిన్న సంస్కృతులకి గుర్తింపు వచ్చింది. ఇవన్నీ భారత సంస్కృతి అనే ప్రధాన వాహినికి ఉపనదులు. భాషా ప్రయుక్త రాష్ట్రాల యేర్పాటు ఈ సమస్యని గుర్తించినట్టు చెప్పడానికి దాఖలా. ఏ విడి సంస్కృతికీ భంగం వాటిల్లదు. అధిక సంఖ్యాక వర్గాల దాడులవల్ల అల్పసంఖ్యాక వర్గాల సంస్కృతులు నశించకూడదు. తెగల సంస్కృతిలో కూడా విశిష్ట అంశాలు వుంటాయి. అవీ ప్రధాన చింతనకు దోహదం చేస్తాయి. బ్రిటిష్ పాలకులు ఈ బహువిధ వాహినుల పట్ల ఉపేక్షనే ప్రదర్శించారు. వైవిధ్యాన్ని చూడలేకపోవడమేకాదు, దాన్ని వక్రంగా వ్యాఖ్యానించారు. స్వభావతః యిది వేర్పాటు తనంతో వుందన్నారు. దాని ఫలితమే ఈ మహదేశం విభజన. ఈ విభజన గాయాలు అలానే నిలిచిపోయాయి. స్వతంత్ర భారతం తన శక్తియుక్తుల్ని కూడగట్టుకోవాల్సి వచ్చింది. నూతన జాతి నిర్మాణానికి సమాయత్తం కావాల్సి వచ్చింది. కొత్త రాజకీయ వ్యవస్థలు, కొత్త విద్యావిధానం, కొత్త ఆర్థిక కార్యక్రమాలు ముందుకు వచ్చేయి. వేర్పాటు తనం అన్న భావనను తొలగించుకోవాల్సిన అవసరం కనిపించింది. వలసవాద వేర్పాటు వైఖరిని వదిలించుకోవాలి. అంతస్సూత్రంగా వున్న ఏకతను పెంచి పోషించుకోవాలి. ప్రభుత్వపాలనలో ఫెడరల్ భావన పాదుకోవాలి. దానివల్ల

ఆయా ప్రాంతాల ప్రజలు తాము అభివృద్ధి చెందుతూ, దేశ ఉమ్మడి లక్ష్యానికి దోహదం చేస్తారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాల్ని రూపొందించేయి. ఇవి భారత రాజ్యాంగ మహత్తర లక్ష్యాన్ని ప్రతిఘటిస్తాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలి దశకంలో యెన్నో చిక్కులు ఎదురయ్యేయి. అయినా కూడా ప్రభుత్వం కొన్ని కార్యక్రమాల్ని సాంస్కృతిక రంగంలో ప్రారంభించింది. "తెగల, గ్రామీణ వారసత్వాన్ని కొత్త ఢిల్లీకి రిపబ్లిక్ దినంనాడు తీసుకురావడానికి జవహర్‌లాల్ నెహ్రూ చొరవ చూపించారు." జానపద నృత్య ఉత్సవాన్ని చేర్చడం, రిపబ్లిక్ దినోత్సవంలాంటి జాతీయ పండగలలో తెగల, గ్రామీణుల భాగస్వామ్యం కలగడం ఒక నూతన ప్రతిస్పందనను కలిగించింది, సారూప్యత వుంది అన్న భావానికి పరిపుష్టి కలిగింది" అని కపిలా వాత్స్యాయన్ రాశారు. ప్రతిగ్రామం, జిల్లా, రాష్ట్రం ఒక వారసత్వ భావనను పొందేయి. ఇది క్రమేణా జరిగింది. కాని కటువుగా జరిగింది. దీనివల్ల విద్యార్థుల్లో కుతూహలం పెరిగింది. గ్రామీణ, తెగల సంస్కృతిలోని జీవధాతువును పట్టణవాసులు గ్రహించగలిగేరు. భారత సంస్కృతిలోకి మూల మూల శోధనకిది యాత్ర అయింది.

## 19.4.1 అకాడెమీలు, మ్యూజియంలు, కళ, నాట్యం, సంగీతం

స్వాతంత్ర్యం వచ్చిన ఈ యాభైయేళ్లల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కార్యక్రమాల్ని చేపట్టేయి. ప్రాధాన్య క్రమాన్ని దృష్టిలో వుంచుకుని, వీలైనంత వరకూ ఈ కార్యక్రమాల్ని రూపొందించడం జరిగింది వాటిలో కొన్ని :

- భారతీయ నాగరికతమీద, సంస్కృతిమీద, కళల మీద విద్యావిధానంలో బోధనాంశాలని క్రమేపీ ప్రవేశపెట్టడం.
- అంతర్ రాష్ట్ర అవగాహన పెంపొందించడానికి, జాతీయ సమైక్యత బోధించడానికి ఉద్దేశించిన యువజన కార్యక్రమాలని చేపట్టడం.
- వయోజన విద్య ప్రోత్సహించడానికి అందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాల్ని రూపొందించడం.
- యిప్పటికే క్రియాశీలంగా వున్న సాంస్కృతిక సంస్థల్ని మరింత పటుతరం చెయ్యడం, సంస్కృతి గురించి తెలియచెయ్యడం. ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, జాతీయ మ్యూజియం - ఉదాహరణకు సాలార్ జంగ్ మ్యూజియం, కుద్బాబక్ష్, రామ్‌పూర్ రాజా, విక్టోరియా, మెమోరియల్ లాంటి వాటిని - జాతీయం చెయ్యడం.
- సాహిత్యానికి సంబంధించి, అభినయ, దృశ్యకళలకి సంబంధించీ అకాడెమీలను స్థాపించడం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సాయం అందించడం. విధానాలకు సంబంధించి వాటికి స్వయం ప్రతిపత్తి వుండడం.
- సంప్రదాయ చేతివృత్తుల వాళ్లకి, నిపుణులకి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా పునరావాసం కలిగించడం.
- చేతి వృత్తుల నిపుణులకు సాయం అందించడం
- ఇంగ్లీషులోను, భారతీయ భాషల్లోనూ ప్రచురణలు చేపట్టడం.
- మూడు జాతీయ అకాడెమీలను స్థాపించడం - సంగీత నాటక కళా అకాడెమీ, లలితకళా అకాడెమీ సాహిత్య అకాడెమీ జాతీయ మ్యూజియం. ఢిల్లీలో. వీటితోబాటుగా సాంస్కృతిక సంబంధాల మండలినీ స్థాపించడం.

"సకల కళారంగాలలోనూ సృజనాత్మక యత్నాలకి సంబంధించి ఆసక్తి" ప్రతిబింబించే సంస్థల్ని స్థాపించడం.

స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశం అనేక కేంద్రాల్లో భారతదేశం సాంస్కృతిక సంబంధాలని స్థాపించే ప్రయత్నాలు చేసింది. "ఆఖరిగా ప్రత్యేక విభాగాలకు సంబంధించి, ఉదాహరణకు - ఇస్లామిక్ అధ్యయనం, బౌద్ధమత అధ్యయనం ప్రామాణిక భాషల అధ్యయనం, ముఖ్యంగా సంస్కృతానికి సంబంధించి, ఆధునిక భారతీయ భాషలకు సంబంధించి, యూరప్ భాషలకు సంబంధించి, ఇంగ్లీషుకు సంబంధించి అధ్యయనాలు సాగించడానికి సంస్థల్ని యేర్పాటు చెయ్యడం".

చాలా గ్రంథాలయాల్ని మెరుగుపరిచారు. చాలా మ్యూజియంలని ప్రభుత్వం తీసుకుంది.

## 19.4.2 జానపద కళలు, ఆదివాసి కళలు

గత సాంస్కృతిక వారసత్వాన్ని పదిలంగా కాపాడుకునేందుకు చాలా ప్రయత్నాలు జరిగేయి. అయితే జానపదకళల్ని, జాతీయ సంస్కృతి అవి దోహదపడిన తీరునీ మర్చిపోలేదు, యెన్నో యూనివర్శిటీలు వాటిని ప్రోత్సహించడానికి



BRAOU

శాఖలు స్థాపించాయి. తెగల వారసత్వానికి గుర్తింపు వచ్చింది.

విదేశాల్లో భారత ఉత్సవాల్ని నిర్వహించారు. మాస్కోలో, జర్మనీలో, ఫ్రాన్స్‌లో ఆ ఉత్సవాలు జరిగాయి. వీటిలో అన్ని విభాగాలూ పాల్గొన్నాయి. ఆదేశాల్లో అనేక ప్రాంతాలు సందర్శించి భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని వాళ్లకి పరిచయం చేశాయి.

ప్రభుత్వ కార్యక్రమాలే కాకుండా ప్రభుత్వేతర సంస్థలూ, సంఘాలూ యీ సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించడమూ జరిగింది, జరుగుతోంది. మద్రాస్ తెలుగు సంఘం, భారతీయ సాంస్కృతిక సంఘం లాంటివి గణనీయమైన కృషి చేస్తున్నాయి.

## 19.5 ప్రసార ప్రసారసాధనాల మాధ్యమం నేపథ్యంలో సాంస్కృతిక రంగం

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ సాంస్కృతిక వారసత్వాన్ని పదిలపరచుకుందుకు భారతదేశం గణనీయమైన కృషి చేస్తోంది. ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టడం జరిగిందని చూశాం. ఈలోపున శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం ముందుకు సాగేయి. ప్రసారసాధనాల జోరు యెక్కువైంది. ప్రపంచం ఒక భౌగోళిక గ్రామంలా మారింది. టెలివిజన్, సినిమాల ప్రభావం పెరిగింది. బహుళ జాతి కంపెనీలు తమ భావజాల వ్యాప్తికి వీటిని వాడుకుంటున్నాయి. యీ నేపథ్యంలో చాలా దేశాలు ప్రేక్షక పాత్రనే వహిస్తున్నాయి. హింస, సెక్స్, నేరం, ఉగ్రవాదం వున్న యితివృత్తాల కళారూపాలు పెరిగిపోతున్నాయి. దక్షిణ కొరియాలో కళాకారులు యీ వెల్లువకి వ్యతిరేకంగా నిరసనల్ని తెలియజేస్తున్నారు. భారతదేశంలోనూ ఈ ప్రమాదం వుంది. సాంప్రదాయిక కళలు, సంగీతం మనుగడ కోల్పోతున్నాయి. పాశ్చాత్య సంస్కృతిని, ముఖ్యంగా అమెరికన్ సంస్కృతిని ప్రవేశపెట్టడం అనర్థం అనే భావన వచ్చింది. వినిమయ సంస్కృతిని ప్రవేశపెట్టడం ముప్పు అని గుర్తిస్తున్నారు. వీటివల్ల మానవీయ, సాంస్కృతిక విలువలు అడుగంటుతున్నాయి.

ఈ వైపరీత్యాలకు తోడు ఒక రకమైన అసహనం, విద్వేషం పెరుగుతున్నాయి. కళాకారుల మీద, సాహిత్య ప్రముఖుల మీదా దాడులు జరుగుతున్నాయి. అభిప్రాయాల భేదం అసహన కారణం అవుతోంది. ఎమ్.ఎఫ్.హుస్సేన్ లాంటి చిత్రకారుని మీద జరిగిన దాడి యిందుకు ఉదాహరణ. కొంతమంది కళాకారుల్ని హత్యచెయ్యడమూ జరిగింది. అంచేత యీ వైపరీత్యాన్ని అరికట్టడం అవసరం. విలువల పతనాన్ని ఆపడం అవసరం.

## 19.6 పౌర కర్తవ్యాలు

దేశభక్తియుత పౌరులందరూ ఈ వక్రీకరణల్ని గుర్తించాలి. భారతీయ సంస్కృతిని భారతీయ సంస్కృతిగానే దర్శించాలి. భిన్న అభిప్రాయాలని సహించే సంప్రదాయాన్ని నిలబెట్టాలి. భారతీయ సంస్కృతిని హైందవ సంస్కృతి స్థాయిని కుదించకూడదు. ఈ సందర్భంలో మహాత్మాగాంధీ చెప్పిన దాన్ని గుర్తుచేసుకోవాలి.

"హిందూమతంలో జీసస్‌కి, మహమ్మద్‌కి, జొరాస్టర్‌కి, మోసెస్‌కి చాలినంత విశాలస్థానం వుంది. భారతీయ భావనలో ఏకత అంటే సత్యం. ఇది బహుముఖ్యం. దీనివల్ల భారతం ఏకత్వంలో భిన్నత్వంలో వుంది" భారత సంప్రదాయం యితర విశ్వాసాలని సహనంతో చూడడమేకాదు. అంగీకరిస్తుంది కూడా అని స్వామి వివేకానంద అన్నారు. యీ సూత్రానికి భంగం కలిగించేవి, యీ పునాదిని కదిలించేవి ఏవైనా గానీ రాకూడదు. "నా యింటికి గోడలు కట్టి, కిటికీలు మూసి బంధించెయ్యడం నేను యిష్టపడను. అన్ని సంస్కృతులూ సకల దేశాలనీ ఎంత స్వేచ్ఛగా అయితే అంత స్వేచ్ఛగా నా యింటిలోకి ప్రవేశించాలి. కానైతే నాకాళ్ల కింద నేలని వాటిలో యేవీ దొలిచెయ్యడం సహించను." అన్నారు గాంధీ. ఇది యివాళ మార్గదర్శకం కావాలి.

## 19.7 ముగింపు

భారతీయ సంస్కృతి చాలా ప్రాచీనమైంది. ఈ సంప్రదాయాలు సజీవంగా వున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం

BRAOU

ఈ సంస్కృతి లక్షణం. ఎన్నోపాయలలతో ఇది సంపద్వంతమైంది. ఎన్నో పాయల్ని యిది సంపద్వంతం చేసింది. భారత సంస్కృతి అనే ఈ మహాసౌధానికి సహనం అనేది మూలస్తంభం. ఏ భిన్న అభిప్రాయానికీ యిది వ్యతిరేకంకాదు. స్వాతంత్ర్యోద్యమ పోరాట కాలంలో కూడా పోరాటం బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా కాని బ్రిటిష్ ప్రజలకు వ్యతిరేకంగా కాదు. ఎవళ్ల పట్లా యీ సంస్కృతిలో విద్వేషం లేదు. లౌకికవాదం హిందూ చింతనకు పరాయిది కాదు. ఇది ఈనాటి ఆధునిక భారత సంస్కృతికి ప్రధాన శాఖ అయింది. ఇటీవలి కాలంలో వేర్పాటు ధోరణులు వచ్చేయి. సంకుచిత రాజకీయ ప్రయోజనాలకోసం ఇలా జరుగుతుంది. వీటిని అరికట్టాలి. పూర్వపు సామ్రాజ్యవాదుల సాంస్కృతిక సామ్రాజ్యవాదాన్ని నిరోధించడం యివాళ అవసరం. ఆధునిక ప్రసార మాధ్యమాల ద్వారా ఈ దాడి జరుగుతుంది దాన్ని ఆపాలి. అప్పుడే భారతదేశ అభివృద్ధి జరుగుతుంది. ఒక సంఘటిత బలీయమైన శక్తిగా భారతదేశం ఎదుగుతుంది.

## 19.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I.** కింది ప్రశ్నలకు 15 పంక్తుల్లో జవాబులు రాయండి.

1. భారత సంస్కృతిలోని మౌళిక అంశాలు ఏమిటి?
2. లౌకిక వాదం లాంటి ఆధునిక భావాలు ఎలా భారత దేశం అందుకుంది?
3. సాంస్కృతిక రంగంలో ప్రభుత్వ కార్యక్రమాలు ఏమిటి?

**II** క్లుప్తంగా ఈ అంశాల గురించి వివరించండి.

1. స్వాతంత్ర్యానంతర భారతంలో సాంస్కృతిక రంగం.
2. ఈనాటి కర్తవ్యాలు ఏమిటి?

BRAOU

# ఖండం V

## సామాజిక పరివర్తన

BRAOU

BRAOU

# భాగం – 20 : సామాజిక, సాంస్కృతిక రాజకీయ పరివర్తన రీతులు

విషయంక్రమం


20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 మానవసమాజాల పరివర్తన

20.2.1 సామాజిక, సాంస్కృతిక పరివర్తన

20.2.2 సంప్రదాయానికీ, ఆధునికతకు మధ్య సంబంధం

20.2.3 సంప్రదాయ సమాజాల్లో సామాజిక - సాంస్కృతిక పరివర్తనలు

20.2.4 కొత్త వ్యవస్థలు, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం

20.2.5 భారతదేశంలో గ్రామ సమాజాల సామాజిక పరివర్తన

20.3 సామాజిక, సాంస్కృతిక పరివర్తన వ్యూహాలు

20.3.1 సామాజిక, సాంస్కృతిక పరవర్తనలో సంస్కరణ చర్యలు

20.3.2 ప్రజాస్వామ్య ప్రక్రియ

20.3.3 భారతదేశంలో మార్పు, సామాజిక చలనశీలత.

20.4 నగరవాదం, నగరీకరణ

20.4.1 నగరవాదం, ప్రభావం

20.4.2 భారతదేశంలో నగరవాద లక్షణాలు

20.4.3 నగరజనాభా, సామాజిక పరివర్తన

20.5 ముగింపు

20.6 ముఖ్యపదాలు

20.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

20.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 20.0 లక్ష్యాలు

ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు వివరించగలుగుతారు.

- మానవ సమాజంలో సామాజిక, సాంస్కృతిక పరివర్తన సాగిన తీరు.
- సామాజిక పరివర్తన ప్రక్రియలో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల పాత్ర.
- భారతదేశంలో సామాజిక, సాంస్కృతిక పరివర్తన చేపట్టిన వ్యూహాలు.
- భారతదేశంలో సామాజిక, సాంస్కృతిక పరివర్తనకు ఉదాహరణగా నగరీకరణ ప్రకియ.

## 20.1 పరిచయం

రాజకీయ పరివర్తన గూర్చి ఈ పుస్తకంలో మరో చోట చర్చించాం కాబట్టి ఈ భాగంలో కేవలం సామాజిక, సంస్కృతిక పరివర్తనలపై మాత్రమే దృష్టి కేంద్రీకరిద్దాం. సమాజ సాంఘిక, సాంస్కృతిక చలన శీలతలో సామాజిక పరివర్తన ఒక ముఖ్యమైన పార్శ్వం. ఒక సమాజంలో వుండే సాంఘిక, సాంస్కృతిక పరివర్తనల ముఖ్య పార్శ్వాలని ఈ భాగం పరిశీలిస్తుంది. ఆ క్రమంలో అధునికత సంప్రదాయం నుంచి మార్పు చెందడం, సాంఘిక పరివర్తనలో శాస్త్రసాంకేతిక

పరిజ్ఞానాల పాత్ర, భారతదేశ గ్రామాల్లోని సాంఘిక పరిణామం అనే అంశాలని ఈ భాగం పరిశీలిస్తుంది. భారతదేశంలో సామాజిక పరివర్తనలకోసం అనుసరించిన ముఖ్య వ్యూహాలనీ ఇక్కడ చర్చించడం జరిగింది. ఆఖరిగా ఈ భాగంలోనే నగరీకరణ క్రమాన్ని వివరించడం జరిగింది.

## 20.2 మానవ సమాజాల పరివర్తన

మానవ సమాజలు ఆవిర్భవించిన నాటినుంచీ సామాజిక పరివర్తన జరుగుతూనే ఉంది. ఇది అంతర్గత స్వభావంవల్లా, బయటి శక్తులవల్లా కూడా జరుగుతోంది. వివిధ రకాల మానవ సమాజాలు వాటి అభివృద్ధిలో కనిపించే అనేక దశలకు సంబంధించి అధ్యయనం చేసినపుడు ఈ ధోరణి వెల్లడవుతుంది. ఉదాహరణకు ఆదిమ దశనుంచి పారిశ్రామిక పూర్వ (సంప్రదాయ) దశకు జరిగిన పరివర్తన ఉంది. అక్కడి నుంచి పారిశ్రామిక (ఆధునిక) సమాజ రూపాలు వచ్చాయి. వీటిని బట్టి చూస్తే ఈ సమాజాలలో పరివర్తన క్రమాన్ని ప్రారంభించిన మౌలిక అంశాలు ఏమిటో తెలుస్తాయి. వీటిలో కొన్ని ఆ సామాజిక జీవ వ్యవస్థలనే నిరంతరంగా చర్యలు జరుపుతూనే వుంటాయి. ఉదాహరణకు జనన మరణాలు, జనాభా పరిమాణం, సాంకేతిక పరిజ్ఞాన స్థాయి, ఆర్థిక వ్యవస్థమీద దాని ప్రభావం లాంటివి. ఈ అంశాలన్నీ వెరశి ఈ సమాజాల సాంఘిక నిర్మాణం మీద అనేక విధాలుగా ప్రభావం కలిగిస్తూ వుంటాయి.

### 20.2.1 సామాజిక, సాంస్కృతిక పరివర్తన

వివిధ సమాజాల్లో "సామాజిక", "సాంస్కృతిక" పరివర్తనల మధ్య వున్న సంబంధాన్ని పరిశీలిద్దాం. "సాంఘిక" మైందీ "సాంస్కృతిక"మైందీ యేమిటి? ఎలా నిర్వచించవచ్చు అంటే వీటి వీటి అర్థాలు వివరించాలి. "సామాజిక" అంటే కొన్ని సంబంధాల, వాటి స్వరూపాల, బాధ్యతల సముదాయం. "సాంస్కృతిక" అంటే ఆ సంబంధ స్వరూపాల పరస్పర సహకార, ఉత్తమాభిరుచుల శైలీకరణ. ఉదాహరణకు వివాహ వ్యవస్థను తీసుకోండి. ఇవి సార్వజనీన సామాజిక సంబంధం. అయితే వివాహం జరిపించే తంతు, వేడుకలు ఆ సమూహాన్ని బట్టి మారవచ్చు. ఈ నిర్వహణ శైలి తీరులు ఆయా ప్రాంతాల సమూహాల విభిన్న విలువల్ని బట్టి మారుతూ వుంటాయి. నమ్మకాలని బట్టి, అభిరుచులు వగైరాలని బట్టి మారుతూ వుంటాయి. ఈ రీతుల్ని "సంస్కృతి" అనవచ్చు. ఇలాగే దాదాపు అన్ని సమాజాల్లోనూ ప్రత్యేక విధులు వున్న పురోహితుల, మంత్రగాళ్లు, దేవుళ్ళు కనిపిస్తూనే వుంటారు. సమాజ సభ్యులకు వీళ్ళకు మధ్య ఒక ప్రత్యేక సంబంధం వుంటుందని అనుకుంటాం. అయితే, ఆ సంబంధాన్ని వెల్లడించే తీరు లేదా శైలి ప్రతిమతంలోనూ, లేదా మతాన్ని అనుసరించే సమూహంలోనూ ఒక్క లాగానే వుండదు. ఈ ప్రతీకాత్మక వ్యక్తీకరణ (Symbolic Expression) వైవిధ్య భరిత రూపమే సంస్కృతి. ఏమైనా సంస్కృతికీ, సామాజిక నిర్మాణానికీ మధ్య వున్న వ్యత్యాసం విశ్లేషణాత్మక ప్రయోజనం కోసమే. నిత్యజీవిత వ్యవహారంలో సాంస్కృతిక, సాంఘిక వాస్తవికతలను అంత సులభంగా విడదీసి చూపించలేం. సమస్త సామాజిక సంబంధ బాంధవ్యాలూ సంస్కృతిలో పాదుకునే వుంటాయి.

సామాజిక మానవ శాస్త్రవేత్తలు "పాదార్థిక" "పదార్థేతర" సంస్కృతుల మధ్య ప్రత్యేకతలను విడదీసి చూపిస్తారు. పాదార్థిక సంస్కృతిలో సాంకేతిక పరిజ్ఞానం, కళారూపాలు, వాస్తుశిల్పం, వస్తువులు, నిత్య జీవితంలో వాడుకునే పరికరాలు - ఇందులో గృహోపకరణాలు, వ్యవసాయం, వాణిజ్యం, వ్యాపారం, యుద్ధాలు ఇతర సామాజిక కార్యకలాపాల్లో వాడుకునేవీ వుంటాయి. ఇక "పదార్థేతర" సంస్కృతిలో సాహిత్య, బౌద్ధిక సంప్రదాయాలు, విశ్వాసాలు, పురాణ కల్పనలు, వీరగాథలు, యితర రకాల మౌఖిక సంప్రదాయాలు ఉంటాయి. దీని వల్ల సంస్కృతి అంటే మరింత సమగ్ర నిర్వచనం మనకు లభిస్తుంది. సాంఘిక, సాంస్కృతిక మార్పులకి సంబంధించిన అనేక దశలను, సాంస్కృతిక విభిన్న సమాజాల్లో వర్గీకరించి పోల్చి చూడడానికి అనుకూలిస్తుంది. దీనివల్ల చరిత్రలో భిన్న సమాజాల మధ్య సాంస్కృతిక సంబంధాల స్థాయి, దశలను అర్థం చేసుకోవడానికి వీలు కలుగుతుంది.

BRAOU

### 20.2.2 సంప్రదాయానికి, ఆధునీకతకు మధ్య సంబంధం

"సంప్రదాయం", "ఆధునికత" అనే పదాలు కొన్ని విలువలని ప్రతిబింబంచే మాటలు. సమాజాలు ఆదిమ దశనుంచి పారిశ్రామిక పూర్వ దశదాకా, అక్కడి నుంచి పారిశ్రామిక దశదాకా, ఆ తర్వాత పారిశ్రామికానంతర దశకు సామాజిక అభివృద్ధిలో సాగుతూ వచ్చాయి. ఈ క్రమంలో సమాజాల్లోని సామాజిక, సాంస్కృతిక క్రమంలో వచ్చిన పరివర్తనలను పరిశీలించడానికి ఈ పదబంధాలు తోడ్పడతాయి. "ఆధునీకరణ" అనేది ఒక భావనాత్మక పద్ధతి. దీన్ని సామాజిక శాస్త్రవేత్తలు విస్తృతంగ వాడారు. సామాజిక పరిణామ క్రమాన్నీ దాని గుణాన్నీ విశ్లేషించడానికి వాడతారు. అన్ని సమాజాలకీ కూడా సంప్రదాయికత వుంటుంది. అయితే "సాంప్రదాయిక సమాజాలు" అని పిలిచేవాటి సామాజిక, సాంస్కృతిక అభివృద్ధిలో ఒక నిర్దిష్ట చారిత్రక దశకు ఇది వర్తిస్తుంది. సాంప్రదాయిక సమాజాల సామాజిక అంతస్తుల్లో తారతమ్యం గణనీయ స్థితిలో వుంటుంది. పల్లెలకీ పట్టణాలకీ, నగరాలకీ మధ్య విభజన వుంటుంది. సాపేక్షికంగా హెచ్చుస్థాయి సాంకేతిక పరిజ్ఞానం ఉండి అది జంతు శక్తిని ఉపయోగించుకోవడం మీద ఆధారపడి వుంటుంది. లిఖిత సాహిత్య సంప్రదాయం ఒక్కపక్క, దాని పక్కనే మౌఖిక సాంస్కృతిక సంప్రదాయమూ వుంటుంది. అలాంటి సమాజాల్లో వ్యవస్థీకృత రాజ్యపాలనా పద్ధతులూ వుంటాయి. వీటిలో ప్రత్యేకీకరణ గల రాజకీయ, సైనిక, మతపర విధులు వుంటాయి. ప్రత్యక నైపుణ్యం సంపాదించిన ఉన్నత వర్గం వీటికి వుంటుంది. ఇక, వ్యాపారం, వాణిజ్యం, ద్రవ్యం, బాంకింగ్ ఓ మాదిరిగా పరిణతి చెందిన స్థాయిలోనే వుంటాయి. ఈ సమాజంలో వాళ్ళు పాటించే విలువలు, విశ్వాసాలు, జీవన విధానాలు, అభిరుచులు, ప్రతీకలకు సంబంధించిన ప్రమాణాలూ, రూపాలూ కలిసి దాని సంప్రదాయం అవుతాయి. ఇది గతంతో కలిసిన ఒక నిరంతరాయతను కాపాడుతుంది. ఈ నిరంతరాయత అంశాన్నే, ఒక సమాజాన్ని "సాంప్రదాయిక" అని పిలిచే సామాజిక లేదా సాంస్కృతిక విలువని విలక్షణం చేసేదిగా పరిగణిస్తారు. అలాకాక పోయినట్లయితే, అంతర్గతంగా సాంప్రదాయిక అని పిలవగలిగే సాంస్కృతిక, సామాజిక రూపాల, ఆచారల కాలమానాన్ని ఏర్పాటు చేయ్యడం కష్టం అవుతుంది.

### 20.2.3 సంప్రదాయ సమాజాల్లో సామాజిక, సాంస్కృతిక పరివర్తనలు

సమాజం సంప్రదాయిక నుంచి ఆధునిక దశకు సాగేటపుడు గణనీయమైన సామాజిక, సాంస్కృతిక పరిణామానికి శ్రీకారం చుడుతుంది. ఇపుడు సంప్రదాయ సమాజం, సంస్కృతుల లక్షణాలేమిలో కొన్నింటిని చూద్దాం.

### 20.2.4 కొత్త వ్యవస్థలు, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం

సమాజం సంప్రదాయం నుంచి ఆధునిక దశ అభివృద్ధికి చేరేటపుడు హోదాకు సంబంధించిన అవకాశాలు తగ్గడం రానురాను మరింత బహిరంగం అవుతుంది. సమాజంలో నూతన వ్యవస్థాపర చర్యలు, సాంఘిక శక్తులు ఆవిర్భవిస్తాయి. వీటివల్ల సాంఘిక వ్యవస్థలు మరింత వెల్లడి అవుతాయి. ఈ చర్యలు సాంస్కృతికమైనవీ, నిర్మాణాత్మకమైనవీ కూడా. ఈ క్రమంలో విజ్ఞానశాస్త్రం సాంకేతిక పరిజ్ఞానం చాలా ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తాయి. వీటివల్ల ప్రజల దృక్పథాలలో విప్లవాత్మకమైన మార్పు వస్తుంది. దీనితో పాటు ఉత్పత్తి విధానంలో, ఆర్థిక వ్యవస్థలో మౌలికమైన మార్పులు చోటుచేసుకుంటాయి. భారతదేశంలో మాదిరిగా, ఈ పరిణామాలు - రాజకీయ వ్యవస్థపై కూడా ప్రభావాన్ని కనబరచి మార్పులకు గురిచేస్తుంది. కులవ్యవస్థ, భూస్వామ్య విధానం, పారలౌకికదృష్టి, పరలోకచింతన, జీవిత విలువలపై ఆధారపడిన సాంప్రదాయిక భారత సమాజం జాతీయోద్యమం ఆవిర్భావంతో గణనీయమైన మార్పులకు లోనైంది. ప్రజాస్వామిక, గణతంత్ర రాజ్య స్థాపన జరిగింది. లౌకిక వాద విలువల్నీ, సామ్యవాద వైఖరినీ, ప్రజాస్వామ్యాన్ని పదిలపరచుకోవడం లక్ష్యమైంది. వీటివల్ల కులం అసమానతల సంప్రదాయ విలువలకు సవాళ్ళు ఎదురైనాయి. భారతదేశ సమాజంలో యీ క్రమం ఎలా ఆవిర్భవించి, వేళ్ళూనుకుంది. దీనికి కారణం భారత సమాజం దాని శిష్టవర్గాలు విజ్ఞానశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాల ప్రభావానికి గురవడంలో, పాశ్చాత్య దేశాలలోని ప్రజాస్వామ్యం చవిచూడడంలో వుంది. అలాగే వలస పాలన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సామాజిక వ్యవస్థల్ని భారత దేశంలో ప్రవేశ పెట్టింది. విద్య, చట్టం, న్యాయం, పరిశ్రమ, వాణిజ్యం, ఆరోగ్యం, వైద్యం, రవాణా, ప్రసార సాధనాలు లాంటి వ్యవస్థలు



BRAOU

దేశంలోకి ప్రవేశించాయి. వీటి వలన సమాజంలో నూతన సాంఘిక, సాంస్కృతిక మార్పులు వచ్చాయి. ఇవి హేతువాదం, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం లాంటి పాశ్చాత్య విలువలతో సంబంధం కలిగించాయి. వీటిని వలస వాద బ్రిటీష్ ప్రభుత్వం తన వలస అధిపత్యాన్ని సంఘటితం చేసుకునేందుకు ప్రవేశపెట్టింది. కాని దీనివల్ల ఊహించని నూతన ఫలితాలు వచ్చాయి. భారతదేశంలో సాంస్కృతిక పునర్వికాసం కలిగింది. జాతీయ స్వాతంత్రోద్యమం రూపుతీసుకుంది.

భారతదేశంలో ప్రవేశపెట్టిన ఆధునిక శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాల వేర్లు పాశ్చాత్య దేశాల్లో వచ్చిన సాంస్కృతిక పునర్వికాసంలో, పారిశ్రామిక విప్లవంలో వున్నాయి. యూరప్ సమాజంలో రాజ్యం, మతం (చర్చి) పాత్రల మధ్య విభజన వచ్చేక్రమం నుంచి అది పెరిగింది. దానివల్ల మతం, రాజకీయాలు వేరు వేరు అవడమేగాక అది ప్రజాజీవితంలోని చాలా అంశాలలో ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ, విద్య, చట్టం, న్యాయం, పనిలో, పరిశ్రమలలో యింకా అలాంటి అనేక లౌకికవాద ప్రక్రియ విభాగాల్లో ఆరంభమైంది. మతంలాగా విజ్ఞాన శాస్త్రం దైవలీలల్లో, అంధ విశ్వాసాల్లో పుట్టింది కాదు. విజ్ఞానశాస్త్రం సంపాదించే జ్ఞానం ప్రయోగాల నుంచి, ప్రమాణ నియమాలనుంచి, రుజువులనుంచి వచ్చింది. అంటే రుజువు కాకపోతే నమ్మకం పోవచ్చు. మానవుని భవిష్యత్తు పట్ల మానవతావాద విశ్వాసాన్ని పెంచింది. లోకంలో మానవుని లౌకిక వాద స్వభావంలో యీ విశ్వాసాన్ని డార్విన్ పరిణామవాదం చాలా పటుతరం చేసింది. "దివ్య జ్ఞానం" "పతనం" లాంటి భావాల స్థానంలో పరిణామం, ప్రకృతి నియమం, విజ్ఞాశాస్త్ర ఆధారంగా దాని ఆవిష్కరణ కోసం శోధన వచ్చాయి. మానవుడే భూమి మీదా, దాని కాపలా తన భవిష్యత్తును స్వయంగా నిర్ణయించుకునే శక్తిసామర్థ్యాలతో సంపన్నమై వున్నాడు. మానవుడు శాస్త్ర విజ్ఞానాన్ని కూడగట్టుకోగలడు. దాని ద్వారా ప్రకృతితో, తోటి మానవులతో, అజ్ఞాతమైన దానితో నూతన సమీకరణలు ఏర్పరచుకోగలడు. పాశ్చాత్య దేశాల్లో వచ్చిన యీ పరిణామం వల్ల సమాజంలో లౌకికవాదం, హేతువాదం అనే విలువలు వచ్చాయి. సామాజిక జీవితంలో అధిక భాగం మతం పట్టు నుంచీ, చర్చి అజమాయిషీ నుంచీ బయటపడ్డాయి. పారిశ్రామిక సంఘం, రాజకీయ పక్షాలు, వృత్తిపర బృందాలు, ఎన్నికైన ప్రతినిధుల మండలాలు, ప్రభుత్వాలు లాంటి లౌకిక వ్యవస్థల అజమాయిషీ కిందికి చేరాయి. విజ్ఞాన శాస్త్రం ఈ నూతన ప్రపంచ దృక్పథాన్ని ఇచ్చింది. సాంకేతిక పరిజ్ఞానం దాని సాధనం.

శాస్త్ర, సాంకేతిక రంగాలలో వచ్చిన పరిణామాలు సాంస్కృతిక విలువల మీద గాఢ ప్రభావం కలిగించాయి. మొట్టమొదటి పరిణామం ఒక సామాజిక విలువగా ఉదారవాద ఆవిర్భావం. మానవుని గౌరవం, అతని స్వేచ్ఛ, సార్వజనీత గుర్తింపు పొందాయి. ఫ్రెంచి విప్లవ నినాదాలైన సమానత్వం, సోదర భావం, విశ్వమానవ ఐక్యత ప్రాచుర్యం పొందాయి. బ్రిటన్‌లోని పారిశ్రామిక విప్లవం వల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బలపడింది. ఫ్యూడలిజం, దాని కాలం చెల్లిన ప్రత్యేక హక్కులూ రద్దయ్యాయి. సమానత్వం, స్వేచ్ఛ, పౌరులందరికీ పౌరహక్కులు లాంటి భావాల వల్ల ప్రజాస్వామ్యయుత పరిపాలన వ్యవస్థలు ఏర్పాటయ్యాయి. ఫ్యూడల్ ప్రభువుల, రాజుల ఇష్టా రాజ్య పాలనకు ఉద్వాసన జరిగింది. రాజకీయ రంగంలో ఉదారవాదం బయలుదేరింది. దీని ఫలితంగా విద్యా, సాంస్కృతిక రంగాలలో ప్రజాస్వామిక విలువలు నెలకొల్పబడ్డాయి. విశ్వవిద్యాయాల స్థాపన జరిగింది. (ఇది సాంప్రదాయిక చర్చి బోధనాపాఠశాలలకి భిన్నం). ఇక చట్ట, న్యాయ పరిధుల్లో పౌరులుగా అందరికీ సమానహక్కులు, సమావేశ, వాక్ స్వాతంత్ర్యాలు వచ్చాయి. దీనివల్ల వార్తాపత్రికల ప్రచురణ, ముద్రించడం, ఇతర ప్రసార రూపాల అవిర్భావం ఏర్పడింది. వీటికి యే మతపరమైన అవరోధాలుగాని, గతకాలపు రాజకీయ శాసనాలుగాని అటంకాలు కావు. ఒక ఆధునిక అంశంగా ఉదారవాదం అనేది విజ్ఞాన శాస్త్రం, లౌకిక వాద విలువలతో కూడిన మానవతావాదాన్ని ప్రతి ఫలించింది.

## 20.2.5 భారతదేశంలో గ్రామ సమాజాల సామాజిక పరివర్తన

ఉదాహరణకు భారతదేశంలోని గ్రామ సమాజాల్ని తీసుకోండి. లోగడ అమ్మవారు, అంటువ్యాధుల వల్ల అసంఖ్యాంగా జననష్టం, పశునష్టం సంభవించేవి. మశూచి, కలరా, ప్లేగు, కరువులు ప్రజల్లో తెలియని భయాందోళనలని కలిగించేవి. ఆ భయహేతువు మానవుని చెయ్యిదాటిపోయి వుండేది. 'విధి', 'కర్మ' అనేవి సమాధానంగా వచ్చేవి.



BRAOU

మూఢనమ్మకాలు, మంత్రతంత్రాల ఛాందసం లాంటివి వచ్చేవి. దానితో, మత తాంత్రిక విశ్వాసాలు పెరిగేవి. పల్లెటూళ్ళల్లో ఆడవాళ్ళకీ మగవాళ్ళకీ దయ్యాలు, పిశాచాలూ, పూనడం సర్వసామాన్యంగా వుండేది. ఈ దుష్ట శక్తులు వూళ్ళల్లో చాలా చోట్ల విడిది చేసేవి. చెట్ల కొమ్మల్లో, చెరువుల దగ్గర, సరస్సుల దగ్గర, వూరిపొలిమేర మారుమూలల్లో వుండేవి. అటు ఎవరైనా వేళకాని వేళల్లో వెళ్ళినా పట్టేసుకునేవి. పూనకం తెప్పించేవి. నేడు వైద్య విజ్ఞానం పెరిగింది. దానితో పాత అమ్మవార్లు, అంటువ్యాధులు అదుపులోకి వచ్చాయి. వైద్యం వల్ల ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. నీటి పారుదల సౌకర్యాలు వచ్చాయి. కొత్త వంగడాలు విత్తనాలు వచ్చాయి. కొత్త సాగుపద్ధతులు వచ్చాయి. రవాణా, ప్రసార సౌకర్యాలు పెరిగాయి. వీటన్నిటి వల్లా భయంకర కరువులు గత కాలపు విషయాలుగా మిగిలాయి. వీటన్నిటి వల్లా ప్రజల మూఢనమ్మకాలు తగ్గాయి. పల్లెల్లో దెయ్యాలు ఆవహించడం బాగా తగ్గిపోయింది. తగ్గిపోవడమే కాదు, చాలా అరుదు అయింది. రోడ్లు, దుకాణాలు, బస్సులు లాంటివి వచ్చాయి. బ్యాంకులు, ఆరోగ్య కేంద్రాలు, అభివృద్ధి మండలాలు లాంటి నూతన వ్యవస్థలు గ్రామ స్వరూప స్వభావాలనే మార్చివేశాయి. దానితో దుష్ట శక్తులకు ఆలవాలమైన ఆవాసాలన్ని మూలమట్టంగా పెకులించుకు పోవడమో లేదా అదృశ్యమవడం జరిగింది. దానితో కొత్త తరం వాళ్ళకి ఆ బాపతు దుష్టశక్తుల ఆవాసాలు యేమిటో తెలియనే తెలియదు. ఇక వాటితో కలయికల సంగతి చెప్పనే అక్కర్లేదు. ఈ మార్పులన్నీ సాంస్కృతిక ఆధునికీకరణకు సూచికలు. ఇవి మూఢనమ్మకాలూ, కర్మవాదాలూ తగ్గడానికి దోహద పడ్డాయి.

సంప్రదాయ భారత సమాజంలోగల అస్పృశ్యత ఒక సామాజిక అంతర్గత సమస్యగా ఉండి ప్రజల ఎలాంటి సామాజిక ప్రతిచర్యకు వీలుకలుగనిదిగా ఉండేది. సాంప్రదాయిక భారత సమాజపు స్తబ్ధమైన, పీడక ధోరణికి ఇది ప్రతి రూపం. కులవ్యవస్థలోని అంశంగా యిది "బహిరంగతత్వం", ఉదారవాదం లాంటి వాటికి ఎదురు నిలిచి ప్రతిఘటించే శక్తులని వెల్లడి చేస్తుంది. సమాజంలోని వ్యక్తుల మధ్య సాంఘిక, భౌతిక చలన శీలతకు తలుపులు మూయడమేగాక, సమానత్వం, స్వేచ్ఛ అనే మానసిక అనుభూతులకు దారులు మూసి వేస్తుంది. అందుచేత సాంఘిక సంస్కరణ, ఆధునికీకరణ అనే ప్రేరణలతో భారత దేశంలో అస్పృశ్యత మీద దాడి మొదలైంది. చరిత్రలో పూర్వం ఎప్పుడో బౌద్ధమతం, జైనమతం కులవ్యవస్థమీద, అస్పృశ్యత మీద దాడిచేసి, వ్యతిరేకంగా ప్రచారం సాగించాయి. కాని స్థిరమైన, సార్వత్రికమైన ప్రభావం కలిగించలేదు. బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా రాజకీయ స్వాతంత్ర్యం కోసం పోరాటం ప్రారంభించినపుడు, ఆధునికీకరణ కోసం శోధన సాగించినపుడు ఈ దుర్మార్గానికి వ్యతిరేకంగా మరింత స్థిరమైన సార్వజనీనమైన ప్రచారం మొదలైంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారతరాజ్యాంగం ఈ అస్పృశ్యతా దురాచారాన్ని రద్దు చెయ్యడమే కాదు. వాళ్ళ జీవితాలను ఆర్థిక, సామాజిక వెనుకబాటు తనం నుంచి మెరుగు పరిచేందుకు రాజకీయ కార్యకలాపాల్లో, సేవలలో, విద్యల్లో, ఇతర సామాజిక ఆర్థిక రంగాలలో రిజర్వేషన్లు కల్పించింది. అస్పృశ్యతను పాటించడం అనేది నేడు శిక్షార్హమైన నేరంగా పరిగణింపబడుతుంది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

1. మానవసమాజాలు ఎప్పటి నుంచి పరివర్తన చెందడం ఆరంభమైంది.

   అ) ఇరవయ్యో శతాబ్దం నుంచి ఆ) పారిశ్రామిక విప్లవం నుంచి

   ఇ) మానవ సమాజం ఉనికిలోకి వచ్చినప్పటి నుంచి ఈ) క్రీ.పూ. 5వ శతాబ్దం నుంచి

2. పదార్థేతర సంస్కృతిక జీవితం అంటే యేమిటి? మూడు వాక్యాల్లో రాయండి.

   ..............................................................................................

   ..............................................................................................

   ..............................................................................................

BRAOU

3. భారతదేశంలో కులవ్యవస్థ మూసుకుపోయిన సాంఘిక వ్యవస్థకు ప్రతిరూపం

అవును కాదు.

## 20.3. సామాజిక, సాంస్కృతిక పరివర్తనల వ్యూహాలు

స్వాతంత్ర్యం కోసం భారత దేశంలో సాగిన జాతీయోద్యమం ద్వారా ఆధునికీకరణ క్రమం పరిణామం చెందింది. దీని మౌళిక స్వభావం దాని లక్ష్యాలు, సాధనాలు అనే దాని మీద ఆధారపడి వుంది. మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి జాతీయ నాయకులు ఆధునికీకరణ లక్ష్యాలు నిర్దేశించారు. సహనం, సహేతుకత, ప్రజాస్వామ్య భాగస్వామ్యంతో కూడిన సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛలను ప్రజలందరికి కల్పించే సామాజిక పరివర్తన వైపు భారత దేశాన్ని నడిపించాలని కలలుగన్నారు. గతకాలపు సత్ సంప్రదాయాలు, మంచి వారసత్వ విలువలను వదులు కోకుండానే భారతదేశం సుసంపన్నమైనదిగా, సాంకేతికంగా, ఆర్థికంగా స్వయంపోషకమైనదిగా ప్రజాస్వామ్య బద్ధమైన సమసమాజాన్ని నిర్మించాలని కాంక్షించారు. మన సంప్రదాయంలో కొన్ని సాంస్కృతిక విలువలున్నాయి. అవి: సహనం, అహింస, సాంస్కృతిక, మతపర బహుళత్వం, మానవత్వం అనేవి. అవి ఆధునిక సమాజంతో సహజీవనం చేస్తున్నాయి. మన రాజ్యాంగం భారతదేశాన్ని లౌకిక, ప్రజాస్వామ్య, సోషలిస్టు రిపబ్లిక్‌గా చాటింది. ప్రజలందరికీ స్త్రీపురుష భేదం, మత వివక్ష, జన్మ, జాతి వివక్షలేకుండా సమానత్వహక్కు ప్రసాదించింది. మత వివక్ష లేకుండా, స్త్రీ పురుష భేదం లేకుండా న్యాయం స్వేచ్ఛ ప్రసాదించింది. ఇవి యీ విలువల్ని సూక్ష్మంగా చాటుతాయి. బలహీన వర్గాల ప్రజలకు ప్రత్యేక రక్షణలు కల్పించారు. షెడ్యూల్డ్ తెగలు, కులాలు, స్త్రీలు, అల్పసంఖ్యాక వర్గాలు ప్రత్యేక రక్షణలు కల్పించారు.

### 20.3.1 సామాజిక, సాంస్కృతిక పరివర్తనలో సంస్కరణ చర్యలు

ఈ లక్ష్యాలను సాధించడానికి యెన్నుకున్న వ్యూహం ఏకాభిప్రాయ సాధన, రాజీ సర్దుబాటు అని చెప్పాలి. యీ లక్ష్యాల సాధనకోసం జాతీయోద్యమమే అహింసనీ, ప్రజాస్వామ్యాన్నీ సాధనాలుగా తీసుకుంది. స్వాతంత్ర్యం వచ్చేక కూడా యిదే భావం వ్యాపించింది. చట్టపర సంస్కరణల రూపంలో విద్యలో ప్రజాస్వామిక ఏకాభిప్రాయం బలహీన వర్గాల పట్ల సానుకూల పక్షపాతం, ఆధునికీకరణకీ అభివృద్ధికీ సాధనాలు అయ్యాయి. పంచవర్ష ప్రణాళికల ద్వారా సామాజిక పరివర్తన విధానాన్ని అచరణ యోగ్యం చేశారు. సామాజిక న్యాయానికి భద్రత కలిగించడం కోసం అనేక సంస్కరణ చర్యల్ని అమలు జరపడానికి స్వీకరించారు. మొదటగా, స్వాతంత్ర్యం వచ్చిత తర్వాత దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ జమీందారీ ఫ్యూడల్ భూ అస్తుల రద్దు ద్వారా, భూమిమీద మధ్యవర్తుల హక్కుల రద్దు ద్వారా భూసంస్కరణకు శ్రీకారం చుట్టారు. రైతులకీ, కౌలుదార్లకీ భూకమతాల పరిరక్షణ చేకూరింది. భారీకమతాల మీద పరిమితి విధించారు. దానితో మిగులు భూమిని గ్రామస్థుల్లో భమిలేని వాళ్ళకీ, బలహీన వర్గాలకీ పంచి పెట్టడం జరిగింది. ప్రజాస్వామికంగా ఎన్నికైన పంచాయితీలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల, సంక్షేమ కార్యక్రమాల అమలుకోసం ఏర్పాటయ్యాయి. గతంలో భూస్వాములూ, సంపన్న కులాలూ చెలాయించిన ఆధిపత్యం రద్దయింది. తర్వాత పట్టణ భూమిమీదా, ఆస్తిమీదా కూడా పరిమితీ విధించారు. **బ్యాంకులను** జాతీయం చేశారు. అలా అందుబాటులోకి వచ్చిన డబ్బుని పేదల అభివృద్ధికి సాంఘిక న్యాయం కల్పించడానికీ వినియోగించారు. భూస్వామిక హక్కులన్నీ రద్దయ్యాయి. బలహీన వర్గాలకు న్యాయం కలింగిచడానికీ, అభివృద్ధిని త్వరితం చేసి ఆదాయం పెంచడానికి, ఉత్పత్తి, ఉద్యోగావకాశాలు పెంచి, సమాజశ్రేయస్సుకు దోహదపడడానికీ, సమాజం ఆధునికం కావడానికీ యీ చర్యలన్ని ఉద్దేశించారు.

విద్యా, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో, పరిశ్రమల్లో, వ్యవసాయంలో, రవాణాలో, ప్రసార రంగంలో భారీ పెట్టుబడులు పెట్టారు. శిక్షణపొందిన మానవశక్తిని పొందడానికీ వ్యవస్థలూ, అవకాశాలూ రావడానికీ, స్వయం పోషకంగా వుండేందుకు మౌళిక ఆర్థికరంగంలో ఉత్పత్తిని పెంచడానికీ, విజ్ఞానశాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరగడానికీ ఈ పెట్టుబడులు



BRAOU

పెట్టారు. పెరుగుదల, ఆధునికీకరణ, సమాన న్యాయం అనేవి ప్రణాళికీకరణకు, సామాజికాభివృద్ధికి కీలకాంశాలు అయ్యాయి. ఆర్థిక వ్యవస్థపై ప్రయివేటు రంగ పరిశ్రమల గుత్తాధి పత్యాన్ని తొలగించడానికి, ప్రజాసంక్షేమం కోసం కీలక రంగాల్లో ప్రభుత్వ యాజమాన్య సంస్థలను స్థాపించడానికి పారిశ్రామిక విధాన తీర్మానాలను ప్రవేశ పెట్టారు. ఈ రెండు విధానాల వల్ల మంచి ఫలితాలు వచ్చాయి. హరిత విప్లవం వ్యవసాయంలో వచ్చింది. దీనివల్ల భద్రత, అదనపు ఉత్పత్తి వచ్చేయి. భారతదేశాన్ని ధనిక పారిశ్రామిక దేశాల సరసన యివి నిలబెట్టాయి. ఇదంతా కూడా విద్యా రంగంలో, విశ్వవిద్యాలయాల విజ్ఞాన శాస్త్ర పరిశోధనల్లో, జాతీయ శాస్త్ర ప్రయోగశాలల్లో జరిగిన ఆధునికీకరణ, అన్వేషణ, భారీ పెట్టుబడుల వల్ల సాధ్యపడింది.

## 20.3.2 ప్రజాస్వామ్య ప్రక్రియ

భారత సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరివర్తనలో ఏకాభిప్రాయ వ్యూహం పుంజుకుంది. ప్రజలు గ్రామ స్థాయి నుంచీ, మండల స్థాయినుంచీ బలం పుంజుకుంది. ప్రజలు గ్రామ స్థాయి నుంచీ, మండల స్థాయినుంచీ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలందాకా అన్ని దశల్లోనూ ప్రజాస్వామరీతిలో అభివృద్ధిలో పాల్గొవడం మీద యిది ఆధారపడింది. భారతదేశంలో ఎన్నికల నిర్వహణ విజయం కావడమే ఒక మహత్తర సామాజిక, సాంస్కృతిక రాజకీయ విజయానికి చిహ్నం. ఇవి సామాజిక సాంస్కృతిక పరివర్తనకు పటిష్టమైన సాధనంగా వుంది. సామాజిక, సాంస్కృతిక జీవితంలో ప్రయోజన వర్గాలు (Interest groups) చురుకు అయినప్పటికి ఏకాభిప్రాయం రూపొందడానికి యిది చాలా దోహదపడింది. ప్రణాళిక లక్ష్యాలూ, వ్యూహాలూ విస్తృతమైన, వికేంద్రీకృత చర్చలద్వారా రూపొందుతాయి. ప్రణాళికా కార్యక్రమం అనుభవం సంతరించుకున్న తరువాత మరింత వికేంద్రీకరణ వ్యూహాల్ని అభివృద్ధి లక్ష్యాలనీ రూపొందిచండం జరిగింది. శాసన సభ్యుల పాత్ర, పార్లమెంట్ సభ్యుల పాత్ర వాళ్ళ వాళ్ళ నియోజక వర్గాల అభివృద్ధి విషయంలో వుంటుంది. వాళ్ళని ఈ క్రమంలో నిమగ్నం చెయ్యడం ద్వారా అభివృద్ధికి హామీ కలిగించారు. అసెంబ్లీలకూ, పార్లమెంటుకూ మధ్య మధ్య ఎన్నికలు జరగడం వల్ల రాజకీయ పార్టీలు చేసిన కృషి గూర్చి, అభివృద్ధి లక్ష్యాల సాధన గూర్చి, వ్యవహారాల గూర్చి అంచనా వెయ్యడానికి ప్రజలకు అవకాశాన్ని కలుగుతోంది. దీనివల్ల ఆధునికీకరణ క్రమం పెరుగుతుంది. భారతదేశంలో సామాజిక, రాజకీయ, పరివర్తన కోసం ఏకాభిప్రాయ సాధన సిద్ధాంతం ఒక నామమాత్రమైనది కాదు. భారతదేశాన్ని ఆధునికం చెయ్యాలన్న ఆచరణాత్మక వ్యూహం ఇది.

## 20.3.3 భారతదేశంలో మార్పు, సామాజిక చలన శీలత

భారత సమాజంలో ప్రణాళికలు, అభివృద్ధి ప్రక్రియ సాంస్కృతిక సాంఘిక జీవనవిధానంలో గణనీయమైన మార్పులకు దోహదం చేశాయి. వీటివల్ల పారిశ్రామిక పెరుగుదల, నగరీకరణ, సాంఘిక చలన శీలత వచ్చాయి. ఇవి సాంస్కృతిక అధునికీకరణకు ప్రేరణ నిచ్చాయి. నగరీకరణం, సాంఘిక చలనానికీ మధ్య గాఢమైన సంబంధం వుంది. సాంప్రదాయిక భారత సమాజంలో చలన శీలతనకు అవకాశం తక్కువ. అదేరకంగా, నగరీకరణ ప్రక్రియ కూడా చాలా నెమ్మదిగా వుండేది. చాలా నగరాలు పారిశ్రామిక పూర్వ స్వభావంతో వున్నవే. పారిశ్రామిక కార్యకలాపాలు కులం మీదా వృత్తి సంఘాల మీదా ఆధారపడ్డ సాంప్రదాయిక శ్రమ విభజనతోనే సాగేవి. చాలా నగరాలు యాత్రస్థలాలలో, పాలకుల రాజధానులలోనే ఉన్నవే. ఈ నగరాలు సంక్లిష్టమైన సామాజిక నిర్మాణం గలిగినట్టివి. వాణిజ్య వ్యాపార కేంద్రాలే. అయినా, వృత్తిపర బృందాలు సాంప్రదాయక విలువల విషయంలో, సాంస్కృతిక ఆచారాలలో, సామాజిక ఆర్థిక ధోరణులలో లోతుగా పాదుకున్నాయి. సాంప్రదాయక భారత సామాజిక వ్యవస్థలో నగరాలు, సాంస్కృతిక ఆధిపత్యానికీ, ఉన్నత శ్రేణులకీ ప్రాతినిధ్యంగా వుండేవి. సాంస్కృతిక నవ్యత వస్తూవుండేది. కాని రూప సంబంధమైన వైవిధ్యం, విభిన్నత వుండేవి కాదు. సామాజిక ఆర్థిక నిశ్చలత దీనికి కారణం. నగరాలలో సాంకేతిక నూతన రీతులు ఆర్థిక సామాజిక కార్యకలాపాలలో మందంగా వుండేవి. సాపేక్షంగా మెల్లిగా వుండేవి. వాణిజ్య వ్యాపారాలు రవాణా సాధనాలు, ఇంధన వనరులు, శ్రమ స్థిరంగా వుండిపోయాయి. సామజిక పరిణామానికి పెద్దగా దోహదపడేవి కాదు.

BRAOU

సాంప్రదాయిక సమాజంలో సాంఘిక కదలికలు, చలనశీలత విధివ్యక్తుల కంటే గృహస్తులకే ఎక్కువ వుండేది. వ్యక్తుల కులవ్యవస్థ కూడా ఏ సుదూర ప్రాంతానికో, నగరానికో వలస పోయి అగ్రవర్ణంగా చలామణీ అవడానికి ఆధారంగా వుండేది. ప్రసార సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు చాలా పరిమితంగా వుండడం వల్ల అలా 'చెలామణీ' కావడం సులభంగా సాగిపోయేది. అగ్రవర్ణస్థాయిని పాలకుల శాసనాల ద్వారా సంపాదించు కోవడం వల్ల కూడా సాంఘిక చలన శీలత ఉండేది. ఏ ఘనకార్యమో సాధించడం, కొన్ని రంగాల్లో ముఖ్యంగా యుద్ధంలో పాండిత్యంలో విశిష్టత సంపాదించి యిలా కుల హోదాను పెంచేవాళ్లు. ఏమైనా అలాంటి చలనశీలత చాలా తక్కువ. సాంఘిక చలనశీలత క్రమం ఆధునిక నగరీకరణ, పారిశ్రామికీకరణ దశలో యెన్నో రెట్లు పెరిగింది.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2**

1) భారతదేశంలో సామాజిక పరివర్తన వ్యూహాలు ప్రతిఫలించినవి.

అ) పంచవర్ష ప్రణాళికలు ఆ) సర్కారీ కమిషన్ నివేదిక ఇ) భారత శిక్షాస్మృతి

2) గ్రామపంచాయితీల లక్ష్యం

అ) అధికార కేంద్రీకరణ ఆ) అధికార వికేంద్రీకరణ

ఇ) సమాజంలోని బలహీన వర్గాలకు ప్రత్యేక అధికారాలు యివ్వడం

3. భారత సమాజ పరివర్తనకు ప్రణాళికలు ఏవిధంగా దోహదపడిందీ తెలియ చెయ్యండి.

..................................................................................................................................

..................................................................................................................................

..................................................................................................................................

## 20.4 నగర వాదం, నగరీకరణ

BRAOU

నగర వాదం నగరజీవితంపై అజమాయిషి కలిగియుండే సాంస్కృతిక విలువలకు, ధోరణలకు వర్తిస్తుంది. నగరీకరణ అనేది సాంఘిక నిర్మాణం, జనాభా, భౌతిక పెట్టుబడులు, సాంస్కృతిక సంస్థలు లాంటి వాటి పెరుగుదలని నగరీకరణం అంటారు. నగర భౌతిక, సామాజిక నిర్మాణం చాలా వరకు నగర వాద స్వభావాన్ని ఏర్పరుస్తుంది. పరిమిత భూభాగంలో జనాభా అధికంగా వుండడం వలన సామాజిక ప్రతిచర్యలను, దృక్పథాలను, విలువల్ని, విశ్వాసాలన్ని గుణాత్మకంగా మారుస్తుంది. గృహవసతి స్వభావం కూడా ఈ క్రమాన్ని ప్రభావితం చేస్తుంది. పని స్వభావం, వర్తక వ్యాపారాలు, కళలు, విద్య పరిపాలన వగైరాలలో వచ్చే మార్పులు నగర ప్రజల సాంస్కృతిక శైలి మీద, జీవన సరళి మీద, ఆలోచనల మీద గట్టి ప్రభావం కలిగిస్తాయి. నగర జీవితానికి ప్రత్యేకంగా వుండే సాంస్కృతిక లక్షణాలు, విలువలు, జీవన విధానం లాంటి వాటిని సామాజిక శాస్త్ర వేత్తలు "నగర వాదం"గా అభివర్ణించారు. ఒక సమాజానికి మరోసమాజానికి నగర స్వభావం మారుతుంది. అందులో సందేహమేమి లేదు. ఈ మార్పు సాంస్కృతిక చారిత్రకత మీద, సంప్రదాయం మీదా ఆధారపడి వుంటుంది. నగరీకరణ జరిగేటప్పుడు విభిన్న చారిత్రక సంప్రదాయాలని బట్టి కూడా యిది మారుతుంది.

### 20.4.1 నగరవాద ప్రభావం

సంక్షిప్తంగా చెప్పుకోవాలంటే నగర వాదం అనేది ఒక జీవిత విధానంతో సార్వజనీనంగా అనుసంధించుకుని వుంది. ఆ జీవిత విధానం ఏకాంతంగా వుండాలని, అజ్ఞాతంగా వుండాలని, నూతన భావాలని, ఆవిష్కరణలని సులభంగా అందుకునే మానసిక చలనశీలతనీ లేదా సామర్థ్యాన్నీ, మరింత ఎక్కువ వ్యక్తి వాదాన్నీ లేదా గుర్తింపు భావాన్ని కోరుతుంది. జీవిత శైలులలో బహుళత్వం, ఉన్నత శ్రేణి శిష్టవర్గ సాంస్కృతిక జీవితం, పాండిత్య సముపార్జనలో సాహిత్య సంప్రదాయం, ఆర్థిక సాంస్కృతిక పరిధులలో నైపుణ్యం లాంటి వాటిని అవి ప్రోత్సహిస్తుంది. సామాజికంగా

నగరీకరణ అనేది చిన్న కుటుంబం, పనివేగం, సమయాన్ని సక్రమంగా ఏర్పాటు చేసుకోవడం అనే అంశాలతో ముడివడి వుంటుంది. బంధుత్వం, మతం, భాష, ప్రాంతం వగైరా సూత్రాల మీద ఆధారపడి అతివ్యాప్తి (over lapping) (మత పట్టింపులు లేని) సాంస్కృతిక, సామాజిక సంబంధాలు ఆవిర్భవించడాన్ని నగరవాదం ప్రోత్సహిస్తుంది. ఇందులో సాంస్కృతిక, సామాజిక నేపథ్యాలలో భిన్న స్థాయిల్లో ప్రజలు ప్రతిచర్యలు, స్పందనలను కలిగి వుంటారు. యీ బహుళ సామాజిక నేపథ్యం రూపొందడం నగర సామాజిక, సాంస్కృతిక జీవితాన్ని నడిపిస్తూ వుంటుంది. గ్రామాల్లో మాదిరి పొరుగు వాళ్ళతో ఉన్న సాన్నిహిత్యం నగరాల్లో కనిపించకపోవచ్చు. నగరంలో ఒకే వీధిలో వుంటున్న ప్రజలు సైతం, సన్నిహితమైన సంబంధాలు వుండకపోవచ్చు. మత సాన్నిహిత్యం, భాష ప్రాంతీయ, సంస్కృతి లాంటివన్నీ యిందుకు కారణాలు.

నగరవాద విశ్లేషణలన్నీ పై స్థాయిలో జరిగే సిద్ధాంతపర చర్యల సాధణీకరణకే యుక్తంగా వుంటాయి. ఒక ప్రత్యేకమైన నగర సంస్కృతి దృష్ట్యా ఆలోచిస్తే వీటి లక్షణాల రూపం, తీరు మారవచ్చు. భారతదేశ నగర సంస్కృతుల గూర్చి జరిగిన ఈ అధ్యయనాల వలన తెలిసిందేమనగా నగరాలలో నూతన పని రీతులు, సామాజిక చలనశీలత, కొత్త నైపుణ్యాలు, విద్య నేర్చుకునే పద్ధతులు వచ్చినా భారత సమాజంలోవున్న అనేక సాంస్కృతిక అంశాలు నగారాల్లో ఇంకా నిలదొక్కుకునే వున్నాయి. అవి: ఉమ్మడి కుటుంబాలు, సాంప్రదాయిక మతపర కర్మకాండలు, కులాలు, కుల సంబంధ ప్రతిచర్యల లాంటివన్న మాట. నగరాల్లో ఎవరు ఎవరో తెలీదు. వ్యక్తి స్వతంత్రత ఎక్కువ. కులాంతర, ప్రాంతీయేతర వివాహాలు జరుగుతూ వుంటాయి. కాని చాలా సాంప్రదాయిక విశ్వాసాలు, ఆచారాలు కొనసాగుతూ వుంటాయి. సాంప్రదాయిక జీవిత పరిధిని దాటి, నూతన తీరులో సాగే సాంఘిక చలనాలు లేవని కాదు. వున్నాయి. కాని వీటి గమనం యింకా మెల్లిగానే వుంది.

## 20.4.2 భారతదేశంలో నగరవాద లక్షణాలు

ఇది బహుశా భారతదేశంలో నగరీకరణ ప్రత్యేక చారిత్రక లక్షణాల వల్ల కావచ్చు. మొదటిది. వలస వాద ప్రభావంవల్ల నగరీకరణ స్థాయి పారిశ్రామికీకరణ తీవ్రతతో సమంగా లేకపోయింది. దానితో అసమ పెరుగుదల వచ్చింది. అంటే "అధిక నగరీకరణ" జరగడం. వలస వాదం వల్ల భారతనగరం భౌతిక లక్షణాలు ప్రభావితం అయ్యాయి. దీంట్లో అ) స్థానిక కేంద్రం (పాత నగరం), ఆ) పౌర ఆవాసాలు, ఇ) కాంటోన్మెంట్ (సైన్యం, పోలీసులు వుండే ప్రాంతాలు), ఈ) ప్రత్యేకమైన పౌరులు (ప్రభుత్వ ఉద్యోగులు, రైల్వేక్వార్టర్, వగరా, మురికి వాడలు బస్తీలు, నిరుపేద నివాసాలు), ఉ) గ్రామీణ ప్రాంత ఆవాసాలు. ఇవి నగరం పెరుగుతూ ఉండడంతో అందులో మునిగి పోయాయి. ఈ తరహా పెరుగుదల వల్ల తీరువల్ల పల్లెకీ, నగరానికీ సామాజిక జీవితంలో సాంస్కృతిక జీవితంలో ఒక అవిచ్ఛిన్న సంబంధం కొనసాగింది. అన్నీ కాకపోయినా ఎక్కువభాగం నగరాల్లో పైన చెప్పుకున్న లక్షణాలే వుంటాయి. ఇవి ఆధునికీకరణ క్రమంలో, సాంప్రదాయిక కొలకుల్ని, నిలబెట్టుకుని వుంటాయి.

## 20.4.3 నగర జనాభా, సామాజిక పరివర్తన

భారతదేశ నగరాల సంస్కృతి మీద సంప్రదాయం గాఢమైన ముద్ర వేసిన నిర్మాణాత్మక ప్రత్యేకత, సాంఘిక చలనశీలతకు సంబంధించి యిది తెచ్చిన స్థాయి సాదృచ్ఛికమైనది. పట్టణాలలో పెరుగుతున్న జనాభా గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణ కేంద్రాలకు జరుగుతున్న చలనాన్ని ఇది తెలియ చేస్తుంది. అంటే పట్టణీకరణకు ఇదే సూచిక కానప్పటికి సమాజంలో పెరుగుతూ వున్న గమనాన్ని సూచిస్తుందని తెలియజేస్తుంది. పట్టణ జనాభా పెరుగుదల 1881 నుంచి 1921 దాకా (9 నుంచి 10 శాతం) సాపేక్షికంగా తక్కువగా వుంది. 1931 నుంచీ క్రమేపీ స్థిరమైన పెరుగుదల శాతం కనిపించిది. 1931, 1941, 1951లలో పట్టణ జనాభా 11.1, 12.8, 17.3 శాతంగా వుంది. పట్టణ జనాభా శాతం 1961, 1971, 1981 సంవత్సరాలలో వరసగా 18.0, 19.9, 23.3 శాతం అయ్యాయి. ఈ ధోరణిని బట్టి చూస్తే పట్టణీకరణ జనాభా రీత్యానేగాక సామాజికాంశాలకి సంబంధించీ వున్నట్టు తెలుస్తుంది. అంటే పారిశ్రామిక, వాణిజ్యపర విస్తరణ, మహిళా ఉద్యోగాల పెంపుదల, స్త్రీ పురుష నిష్పత్తి సాధారణం కావడం. విడి వ్యక్తులకంటే కుటుంబాలుగా పట్టణాలకు వలస పోవడం లాంటివి అన్నమాట. నగరాలలో స్వచ్ఛంద సంస్థలు, వాటి కార్యకలాపాలలో



BRAOU

గణనీయమైన పెరుగుదల కనిపించింది. ముఖ్యంగా గృహవసతి, మార్కెటింగ్, ప్రజారోగ్యం, వినిమయ దారుల హక్కుల రక్షణ వగైరాల్లో. ఈ మార్పులతో పాటు విద్యావకాశాలు, సాంస్కృతిక విలువలు, వినోద కార్యకలాపాలు, వ్యవస్థలు విస్తరింప చేసే కేంద్ర బిందువులుగా నగరాలు ఉంటాయి.

జనాభా గణాంక వివరాలను బట్టి తెలిసేదేమంటే పట్టణమో, నగరమో పరిమాణంలో క్రమేపి పెరుగుతూ వుంటే వ్యవసాయం రంగంలో గల జనాభా నిష్పత్తి తగ్గుతోంది. పట్టణాలు, నగరాలు అలా పెరగడం వల్ల పాలనపర, వృత్తిపర సేవల ఆధిక్యం పెరిగినట్టూ కనిపిస్తుంది. నగరం పెరుగుదలతో బాటు వాణిజ్యంలో, వ్యాపారంలో నిమగ్నమైన వాళ్ళ నిష్పత్తి పెరుగుతోంది. వృత్తిపర చలన శీలత పల్లెల్లో కంటే పట్టణాల్లో ఎక్కువ కాని ఈ భేదం స్వభావరీత్యా మరీ విశాలం కాదు. ఏమంటే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర వృత్తుల ఆధిక్యం వల్ల. వ్యవసాయం నుంచి వ్యవసాయేతర వృత్తులకు జరిగే మార్పుని చూసినప్పుడు ఇది కొట్టు వచ్చినట్టు కనిపిస్తుంది. భారత దేశంలోని నగరాలు విద్యాపరంగా, పాలనా పరంగా, పారిశ్రామికంగా, వృత్తిపరంగా, సాంస్కృతికంగా ప్రజల జీవితాలని శాసిస్తున్నాయి. యివి చలనాన్ని మాత్రమే ప్రభావితం చెయ్యవు. ఇవి సమిష్టిగా సాంస్కృతిక విలువల్ని, పాత్రల్ని, వ్యవస్థల్ని, నిర్మాణాల్ని పెంపొందిస్తాయి. ఇవి ఆధునికీకరణను పెంపొందిస్తాయి. నగరీకరణ, నగరవాదం సాంస్కృతిక పరివర్తనకీ, ఆధునికీకరణనీ వేగవంతం చేస్తాయి. సాంప్రదాయిక విలువల్ని తొలగించడం వల్లనే కాదు. సంప్రదాయం ఆధునికతలలోని అంశాలని పాతకొత్తల మేలు కలయికగా సమీకృతం చేసే అనుసరణతో అలాచేస్తాయి. ఇదే భారతసమాజ సంస్కృతీ ఆధునికీకరణ అనేక ముఖాల్లో కనిపిస్తోంది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం – 3

1. నగరీకరణం అంటే యేమిటి? నాలుగు పంక్తుల్లో రాయండి.

   ..............................................................................................................................

   ..............................................................................................................................

2. సామాజిక చలన శీలత పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ.

   అవును          కాదు.

BRAOU

## 20.5 ముగింపు

ఈ భాగం మానవ సమాజంలో సామాజిక పరివర్తన క్రమాన్ని పరిశీలించింది. సామాజికసాంస్కృతికఅంశాలతో యిది మొదలైంది. కొత్త వ్యవస్థల పాత్ర, విజ్ఞాన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాల పాత్ర, సామాజిక సాంస్కృతిక పరివర్తనల్లో ఎలా వున్నదీ ఇక్కడ చర్చించడం జరిగింది. భారత సమాజంలో సాంఘిక సాంస్కృతిక పరివర్తనా క్రమాన్ని పరిశీలించడానికి దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఉదాహరణలని యివ్వడం జరిగింది. ఏమైనా, ఈ భాగం మానవ సమాజంలో సామాజిక సాంస్కృతిక పరివర్తనలకు సంబంధించి ఒక విశాల దృక్పథాన్ని అందిస్తుంది.

## 20.6 ముఖ్యపదాలు

| | |
|---|---|
| Cultural Renaissance | నూతన వికసిత ఉదారవాద విలువల్ని ఆచారాలని విశ్వాసాలని ప్రమాణాలు వగైరాలని సాధించడం. |
| Evolution | క్రమానుగత మార్పు, పరిణామం |
| Decentralization | అధికార వికేంద్రీకరణ |
| Sex-Ratio | స్త్రీ, పురుషుల లైంగిక నిష్పత్తి. వందమంది పురుషులకు వెయ్యిమంది పురుషులలో వుండే స్త్రీల నిష్పత్తి. |

## 20.7 అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం – 1

1) (ఇ)

2) భౌద్ధిక ఆసక్తులలో, అక్షరాస్యత, కళలు, విశ్వాసాలు ఆచారాలు, విలువలు, నీతులు, చట్టం వగైరాలలో ప్రతిఫలించే సంప్రదాయాలు యిందులో వుంటాయి.

3) అవును.

అభ్యాసం – 2

1) (అ)

2) (ఆ)

3) పారిశ్రామిక పెరుగుల, నగరీకరణ సాంఘిక చలనం వచ్చాయి. గ్రామీణ ప్రాంతంలో హరిత విప్లవం వచ్చింది. సాంస్కృతిక ఆధునికీకరణ శక్తులకు ప్రేరణ ఇచ్చింది.

అభ్యాసం – 3

1. నగరీకరణ అంటే సామాజిక నిర్మాణరీత్యా, జనాభారీత్యా, భౌగోళిక స్వరూపం రీత్యా, సాంఘిక వ్యవస్థల రీత్యా పట్టణాల పెరుగుదల క్రమాన్ని యిది సూచిస్తుంది.

2. అవును.

## 20.8 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. మానవ సమాజాల పరివర్తన తీరును వివరించండి.
2. సమాజ పరివర్తనలో విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం పాత్రను వివరించండి.
3. సామాజిక, సాంస్కృతిక పరివర్తనల వ్యూహాలను వివరించండి.
4. సామాజిక పరివర్తన కోసం చేపట్టిన చర్యలను వివరించండి.

**II కింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. సంప్రదాయం, ఆధునికతకు మధ్యగల భేదం ఏమిటి?
2. నగరవాదం, నగరీకరణ అంటే ఏమిటి?
3. భారత దేశంలో నగరవాద లక్షణాలను వివరించండి.
4. సామాజిక పరివర్తనపై ప్రజాస్వామ్య ప్రక్రియ ఎటువంటి ప్రభావాన్ని కలుగజేస్తుంది.

BRAOU

# భాగం – 21 : అభివృద్ధి ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం

విషయక్రమం

21.0 లక్ష్యాలు

21.1 పరిచయం

21.2 అభివృద్ధి అంటేయేమిటి?

21.3 భాగస్వామ్యానికీ, అభివృద్ధికీ మధ్య సంబంధం

21.4 మౌళిక విధాన చర్యగా ప్రజల భాగస్వామ్యం

21.5 భాగస్వామ్యం ఉద్దేశ్యాలు

21.6 భాగస్వామ్య దృక్కోణాలు

21.6.1 నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం

21.6.2 కార్యక్రమ అమలు, లాభాల పంపిణీ, మూల్యాంకనలో భాగస్వామ్యం

21.6.3 అనేక బృందాల భాగస్వాములు

21.6.4 భాగస్వామ్యం "ఎలా" అనే దృక్కోణం

21.7 భాగస్వామ్యంలో పరిమితులు

21.8 గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భాగస్వామ్య స్వభావం

21.9 ప్రస్తుత భాగస్వామ్య స్థాయి

21.10. ముగింపు

21.11 ముఖ్య పదాలు

21.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

B R A O U

## 21.0 లక్ష్యాలు

ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకోగలుగుతారు.

- అభివృద్ధి అంటే అర్థం,
- ప్రజల భాగస్వామ్యానికీ, అభివృద్ధి క్రమానికీ మధ్య ఎలాంటి సంబంధముంది,
- భాగస్వామ్యంలో గల దృక్కోణాలు ఏమిటి,
- ప్రజల భాగస్వామ్య స్థాయిని పెంచడానికి ఎలాంటి చర్యలను చేపట్టాలి అనేవి.

## 21.1 పరిచయం

అభివృద్ధి క్రమంలో ప్రజల భాగస్వామ్య స్వభావం గూర్చి ఈ భాగం పరిశీలిస్తుంది. అభివృద్ధి అనేమాట అర్థం ఏమిటి? ప్రజల భాగస్వామ్యానికీ అభివృద్ధికీ మధ్యగల సంబంధం ఎలాంటిది? ప్రజల భాగస్వామ దృక్కోణాలు, అభివృద్ధి క్రమంలో భాగస్వామ్య స్థాయిని పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలేమిటనే అంశాలు భాగంలో చర్చించాం.

## 21.2 అభివృద్ధి అంటే యేమిటి?

అభివృద్ధి అనేది ఒక క్రమం. ఇది సకల మానవ కార్యకలాపాలనీ ఇముడ్చుకుంటుంది. దీనికి సాంఘిక, రాజకీయ, పరిపాలనాత్మక, ఆర్థిక, సాంకేతికపరమైన అర్థాలలో వాడవచ్చు. అభివృద్ధికోసం ప్రయత్నం చెయ్యడం అంటే ప్రస్తుతం వున్న సామాజిక చట్రంలో, రాజకీయ పాలనాత్మక వ్యవస్థల్లో, సాంకేతిక పరిజ్ఞానంలో మౌళిక మార్పులు తీసుకు రావడం అని చెప్పవచ్చు. ఆర్థిక పరిభాషలో చెప్పాలంటే వీలైనంత తక్కువ వనరులతో అతియెక్కువ ఉత్పాదకతను సాధించడం. మానవ వనరుల్లో అంతర్భాగంగా ప్రజల భాగస్వామం అభివృద్ధిక్రమానికి ప్రాణభూత ఉన్న అంశం అన్నమాట.

అభివృద్ధి ప్రక్రియను అమలు పరిచేందుకు, సరైన రాజకీయ పరిపాలన వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలి. దీని ద్వారా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించడం, అలాంటి పరిజ్ఞానాన్ని వ్యవసాయానికి, పారిశ్రామిక, పెరుగుదలకు ఉపయోగించడం సాధ్యమవుతుంది. సాంకేతిక విజ్ఞానం పురోగతి, పారిశ్రామికీకరణ, నగరీకరణ వలన సంభవించే చెడుఫలితాలని యెదుర్కొనేందుకు తగినంత సామాజిక సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలి. అన్ని స్థాయిలలోనూ, అనేక రూపాలలో ప్రజలందరు స్థిరంగా పాల్గొనేటట్టు చేయడం ద్వారా ఈ క్రమాన్ని సాఫీగా, ప్రయోజనకరంగా సాధించవచ్చు. మరోరకంగా చెప్పాలంటే, ప్రజల భాగస్వామ్యం ఒక జీవన విధానంగా తయారవాలి. అప్పుడు ప్రతివ్యక్తి లాంఛనంగానో, మామూలుగానో అందులో నిమగ్నం అవడం జరుగుతుంది. అభివృద్ధిలో ప్రజలు క్రియాశీల పాత్ర నిర్వహించడం జరుగుతుంది. ఒక అభివృద్ధి కార్యక్రమం నెగ్గుకు రావడం అంటే ప్రజల ప్రమేయం, సామూహిక భాగస్వామ్యం ఏ స్థాయిలో వున్నాయో దానిమీద ఆధారపడ్డం జరుగుతుంది. హెచ్చుస్థాయిలో భాగస్వామ్యం వుంటే ఆ స్థాయిలోనే విజయమూ, అభివృద్ధి వుంటాయి.

## 21.3. భాగస్వామ్యానికీ, అభివృద్ధికీ మధ్య సంబంధం

భాగస్వామ్యానికీ, అభివృద్ధికీ మధ్య సంబంధం ఏనాడో గుర్తించారు. అయితే, భాగస్వామ్యం అంటే ఏమిటో అన్న దాన్ని గూర్చి అభిప్రాయ భేదాలు వున్నాయి. ఇవాళ భాగస్వామ్య ప్రాముఖ్యం, దాని అవసరం గూర్చి ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారు. అసలు భాగస్వామ్యం అభివృద్ధికి ఎలా తోడ్పడుతుందీ, ఈ భావమేమిటీ అని ఇవాళ ఎవరు అడగడం లేదు.

BRAOU

### సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి, వనరులు లభ్యం కావడం :

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన దేశాల సమస్యలపట్ల అమితాసక్తిని కనబరచాయి. సాంకేతిక పరిజ్ఞానం లేకపోవడం వెనకబడినతనానికి పెద్ద కారణం అని గుర్తించారు. దానితో ఆ దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాంకేతిక పరిజ్ఞానం బదలాయించడం మీద దృష్టి కేంద్రీకరించాయి. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆహ్వానించడమా లేదా తిరస్కరించడమా అనే దానిపై ప్రజలు తమ మనోభావాల్ని చెప్పడం ద్వారా వాళ్ల భాగస్వామ్యం వెల్లడైంది.

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆహ్వానించడం అంటే భాగస్వామ్యం వున్నట్లని, తిరస్కరించడం అందుకు వ్యతిరేకమని భావించబడింది. దాని తర్వాత వనరుల మీదకు దృష్టి మళ్లింది. ఏమంటే వనరుల లభ్యతను బట్టే, అభివృద్ధి వుంటుందన్న దాన్ని గుర్తించారు. సాంకేతిక పరిజ్ఞానం బదలాయింపు, వనరులు రెండు ముఖ్యంగా పెట్టుబడితో ముడివేయబడినటువంటివి. ఇందులో క్రియాశీలంగా, ప్రత్యక్షంగా పాలు పంచుకోడానికి ప్రజలకు అవకాశాలు తక్కువ.

సాంకేతిక పరిజ్ఞానం, వనరులు అభివృద్ధి చేసుకోవడానికి ప్రజాభిప్రాయ సమీకరణకీ, వాళ్ల శక్తియుక్తుల్ని వినియోగించుకోడానికీ, వాళ్ల ప్రతిస్పందన తెలుసుకోవడం అవసరమని 1960లో భావించారు. అభివృద్ధి ప్రయత్నాలలో

ప్రజలు పాల్గొనేటట్లు చేయాలంటే అందుకు అవసరమైన సంస్థలను నెలకొల్పకుండ కేవలం విదేశీ సాంకేతిక సహాయం లేదా వనరులపైన ఆధారపడటమంటే ఎలాంటి ప్రయోజనము ఉండదని భావించబడింది. ఈ నేపథ్యంలో అభివృద్ధి ప్రయత్నాలలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరిగా వుండాలని భావించబడింది.

## 21.4 మౌళిక విధాన చర్యగా ప్రజల భాగస్వామ్యం

అభివృద్ధి క్రమంలో సాంకేతిక పరిజ్ఞానం, వనరులు, వ్యవస్థ ఒక దాని కొకటి పూరకంగా వుంటాయని అందరూ అంగీకరిస్తున్నారు. జాతీయాభివృద్ధి వ్యూహంలో ఒక మౌళిక విధాన చర్యగా ప్రజా భాగస్వామ్యాన్ని ప్రభుత్వాలన్ని గుర్తించాలని ఐక్యరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక మండలి (UNESCO) సిఫార్సు చేసింది. లక్ష్యాలు నిర్దేశించుకోవడంలో, వ్యూహాలు ఏర్పాటు చేసుకోవడంలో, ప్రణాళికల్ని అమలు చెయ్యడంలో - యివన్నీ అభివృద్ధి కార్యక్రమాలే - వ్యక్తులందరూ, విస్తృతంగా పాల్గొనేటట్టు ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. అలాగే ప్రభుత్వేతర సంస్థలైన కార్మిక సంఘాలు, యువకులు, మహిళా సంఘాలు పాల్గొనేటట్టు ప్రోత్సహించాలి. తమ సంక్షేమాన్ని మెరుగుపరిచి, సమాజాన్ని పరివర్తన చేసే సంఘటనల్లో, చర్యలలో గణనీయ సంఖ్యలో ప్రజలు చైతన్యయుతంగా నిమగ్నం కావడమే భాగస్వామ్యం.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 1**

1. తక్కువ వనరులతో జరిగే అధికోత్పాదకతే ఆర్థికాభివృద్ధిని కలిగిస్తుంది. అవును ( ) కాదు ( )
2. వెనుకబడి ఉండడానికి రెండు ప్రధాన కారణాలేమిటో చెప్పండి.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

BRAOU

## 21.5 భాగస్వామ్యం ఉద్దేశ్యాలు

ప్రజల భాగస్వామ్యానికి సంబంధించిన చర్చలో తలెత్తె ప్రధాన ప్రశ్నలు ప్రజల భాగస్వామ్యం వల్ల ప్రయోజనం ఏమిటి? అభివృద్ధికి ఇది ఎలా పాటుపడుతుంది? దీనివలన ఎటువంటి లక్ష్యాలు, విధులు నెరవేరుతాయి? ఈ ప్రశ్నలకు జవాబు చెప్పడం కష్టం. ఏమంటే వాటి జవాబు కొన్ని విలువలతో ముడిపడి వుంటుంది. అయినప్పటికి ఇక్కడ కొన్ని ప్రధానమైన ఉద్దేశ్యాలని పేర్కొందాం. కొంత మంది సామాజిక శాస్త్రవేత్తల ప్రకారం ప్రజల భాగస్వామ్యం వల్ల స్థానికుల కోర్కెలు ఏమిటో తెలుస్తాయి; అభివృద్ధి సాధించే మార్గాలు తెలుస్తాయి; స్థానిక విషయాలు తెలుస్తాయి; తర్వాతవాటి సాధ్యాసాధ్యాల గురించి వర్గీకరించవచ్చు. వాటిని మెరుగు పరచవచ్చు. ప్రజలు తమ వ్యవహారాలని తామే నిర్వహించుకునేటట్టు చెయ్యవచ్చు. తమ పరిసరాలని నియంత్రించుకుని, వినియోగపరచుకోవచ్చు. స్థానిక వనరుల్ని సక్రమంగా వాడుకోవచ్చు. ప్రజలలో సహకారతత్వాన్ని పెంచి వారికి అనుకూలమైన సంబంధాలని పెంపొందించవచ్చు. ప్రజల చురుకైన భాగస్వామ్యంవల్ల అభివృద్ధికి అనుకూలమైన ఎటువంటి ప్రయోజనాలనైన సాధించవచ్చు.

## 21.6 భాగస్వామ్య దృక్కోణాలు

మనం భాగస్వామ్యం అనే అంశాన్ని గూర్చి ఆలోచిస్తున్నపుడు దానికి సంబంధించిన దృక్కోణాలను కూడా పరిశీలించాలి. అవి ప్రధానంగా భాగస్వామ్యం అంటే 'ఏమిటి?' 'ఎవరి' ద్వారా? 'ఎలా?' అనేవి ఈ భాగస్వామ్యంలో వుంటాయి. 'ఏమిటి' అనేది భిన్న రకాల భాగస్వామ్యం గురించి తెలియచేస్తుంది. ఈ ఏమిటి అనే దృక్కోణం కింద నాలుగు రకాల అంశాలు చర్చకు వస్తాయి. అవి :

అ) నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామం,

ఆ) అమలు జరపడంలో భాగస్వామ్యం,

ఇ) లాభాలు పంచుకోవడంలో భాగస్వామ్యం,

ఈ) పథకాల మూల్యాంకనలో భాగస్వామ్యం,

నిర్ణయాలు తీసుకోవడంలో, అమలు పరచడంలో భాగస్వామ్యం అంటే ఉత్పాదకాలు(Inputs)గా లాభాలు పంచుకోవడం, మూల్యాంకనలో భాగస్వామ్యం అంటే ఉత్పత్తి (Outputs)గా చెప్పబడుతుంది. వేరే వేరే మాటల్లో చెప్పాలంటే దీన్ని చేసిన కృషికి పొందిన ప్రతిఫలం అనవచ్చు. దీనినే తోడ్పాటు అంశం(Contributive aspect) అంటే నిర్ణయాలు తీసుకోవడంలో గాని అమలు పరచడంలోగాని ప్రజల తోడ్పాటు అనవచ్చు. పంపిణీ అంశం అంటే (Distributive aspect) అభివృద్ధి ప్రయోజనాలని అనుభవించడం, అలాగే కార్యక్రమాల మూల్యాంకనలో భాగస్వామ్యం కూడా.

## 21.6.1 నిర్ణయాలు తీసుకోవడంలో భాగస్వామ్యం

ఇది కొత్త కొత్త ఊహలు రావడంమీదా, ప్రణాళికల్ని రూపొందించడం మీదా, ఎంపికచేసుకోవాల్సిన అంశాల పరిగణన మీదా, వాటి నుంచి దేన్ని ఎంపిక చేసుకోవాలో దానిమీదా లగ్నం అవుతుంది. మూడు రకాల నిర్ణయాలని మనం చేయవచ్చు. అనగా తొలి నిర్ణయాలు, సాగుతున్న (Ongoing) నిర్ణయాలు, ఆచరణాత్మక నిర్ణయాలు, తొలి నిర్ణయాలు స్థానిక అవసరాలని పథకాలని గుర్తించడానికి సంబంధించి వుండొచ్చు. ఇది వ్యూహానికి, ద్రవ్యం ఏర్పాటు చెయ్యడానికి, పొదుపు చెయ్యడానికి, **విలువకట్టే** ప్రమాణాలని ఏర్పాటు చెయ్యడానికి వగైరాలకీ సంబంధించి వుండొచ్చు. సాగుతూవున్న నిర్ణయాలు ప్రాధాన్య క్రమాలకీ, కొనసాగించాలా, స్వస్తి చెప్పాలా అనేవాటికి సంబంధించి వాటికి, సేవలని పునఃపంపిణీ చెయ్యడం గూర్చి, మరింత బాగా అమలు జరపడానికి సింహావలోకనం చేయడానికి వర్తిస్తాయి. ఆచరణాత్మక నిర్ణయాలు అభివృద్ధి క్రమంలో మదింపు చెయ్యడానికి ప్రభుత్వేతర, సహకార సంస్థల, ఇతర సంస్థల సేవలకీ సంబంధించి వుంటాయి.

## 21.6.2 కార్యక్రమ అమలు, లాభాల పంపిణీ, మూల్యాంకనలో భాగస్వామ్యం

ప్రజలు వివిధ వనరులని అందించడం ద్వారా, పరిపాలనా కార్యక్రమ సమన్వయీకరణ ద్వారా, కార్యక్రమాల నమోదుచర్యల ద్వారా అమలులో పాల్గొనవచ్చు. కార్యక్రమాల అమలు వల్ల ప్రజలకు లబ్ధికలుగుతుంది. అభివృద్ధి ఫలితాలని వినియోగించుకోవడంలో ప్రజలు పాలు పంచుకోవచ్చు. ఇది పాదార్థిక లాభాలు కావచ్చు. సామాజిక ఆర్థిక లాభాలు కావచ్చు. వ్యక్తిగత లాభాలు కావచ్చు. అభివృద్ధి కార్యక్రమాలని అమలు జరిపాక కార్యక్రాల లక్ష్యాలు నెరవేరాయా లేదా అని అంచనా వేసుకోవచ్చు. ఉద్దేశించిన ప్రయోజనాలు ప్రజలకు సమకూరాయా లేదా అని చూసుకోవచ్చు. అలాంటి వాటిని ఎన్నింటినో పరిశీలించుకోవచ్చు. పథక రూపకల్పన అనేదే ప్రజల భాగస్వామ్యానికి వీలు కల్పించేదిగా ఉండాలి. దానివల్ల అంచనా అర్థవంతవవుతుంది. అలాంటి భాగస్వామ్యం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగానైన ఉండవచ్చు. యథాప్రకారం జరిగే సమీక్షల వల్లా కాని, సలహాలు, నిరసనల రూపంలోకాని, పత్రికలకు రాసే ఉత్తరాలు లేదా ఇతర పద్ధతుల ద్వారా ఈ భాగస్వామ్యం ఉండవచ్చు. అయితే మదింపు చెయ్యడంలో ప్రజల భాగస్వామ్యం అంటే కొంత కష్టంగానే ఉంటుందనేది గుర్తుంచుకోవాలి.

## 21.6.3 వివిధ సమూహాల భాగస్వామ్యం

భాగస్వామ్యంలో 'ఎవరు' అనేది నాలుగు అంశాలకు వర్తిస్తుంది. అది స్థానిక నివాసులు, స్థానిక నాయకులు, అధికారులు, విదేశీ నిపుణులు. అభివృద్ధి ప్రక్రియలో ప్రతి బృందం భాగస్వామ్యం అవసరాన్ని బట్టీ, సాంకేతిక నైపుణ్యాన్ని బట్టీ, అలాగే ప్రభుత్వవిధానాలని బట్టీ వుంటుంది. అయితే ప్రతి విభాగంలోనూ మనం వయసు, స్త్రీ పురుష భేదం, హోదా, వృత్తి, విద్య లాంటి అంశాలను దృష్టిలోకి తీసుకొని ఎలాంటివారు పాల్గొంటున్నారు. ఆ



BRAOU

భాగస్వామ్యం, స్వభావం, విస్తృతి ఎలా వున్నాయి అని అర్థ చేసుకోవాలి. ప్రజలు పాల్గొనడానికి ప్రాతిపదిక ఏమిటి? ప్రజలు ప్రలోభాలకు లొంగి పాల్గొంటున్నారా లేదా వత్తిడి వల్లనా లేదా స్వచ్ఛందంగానా? అనే విషయాలు ఈ పరిశీలనలోకి వస్తాయి.

ఇదే రకంగా భాగస్వామ్య రూపం ఏమిటో చూడాలి. అంటే అది ప్రత్యక్షంగానా? లేక పరోక్షంగానా? వ్యక్తిగతంగానా? లేక సంఘ తరపునో, సంస్థ తరపునో వుండాలనేదా అనేవి. ఇక భాగస్వామ్యం మరో అంశం వివిధ కార్యక్రమాలలో ప్రజలు పాల్గొన్న సమయం ఎంత, కార్యక్రమాల్లో వాళ్ల ఆసక్తి ఎలా వుంది లాంటివి ఇందులో వుంటాయి. ఇక ఆఖరిగా, భాగస్వామ్య 'ప్రభావం' అంటే ఇది ప్రజాస్వాధీనతకు వర్తిస్తుంది. అంటే ప్రజలకి భాగస్వామ్యం ద్వారా అనుకున్న ఫలితాలను సాధించడానికి ఎంత శక్తి వుంది అనేది.

### 21.6.4 భాగస్వామ్యం "ఎలా" అనే దృక్కోణం

భాగస్వామ్యాన్ని అర్థం చేసుకోడానికి మనం పథకం లక్షణాలు, పని పరిసరాల సందర్భం ద్వారా పరిశీలించాలి. పథకం లక్షణాలలో సాంకేతిక పరిజ్ఞాన సంక్లిష్టత, వనరుల అవసరాలు, స్పష్టమైన సాధనకు వీలయ్యే తక్షణ ప్రయోజనాలు; కార్యక్రమం అనుసంధాన అంశాలు; కార్యక్రమ సరళత, పాలనా పరమైన అందుబాటు, వ్యాప్తి వుంటాయి. ఇవి అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్య స్వభావాన్ని, పరిధిని నియంత్రిస్తాయి. ఈ కారకాలన్నింటిని "పథక రూపకల్పన అంటారు. ఇవి భాగస్వామ్యానికి ఏ మాత్రం అవకాశం కలిగించకపోవడం వల్లా, లేదా కొన్ని రకాల భాగస్వామ్యానికే వీలు కలిగిస్తాయి. పని పరిసరాలలో భౌతిక, జీవపర అంశాలు; సాంస్కృతిక చారిత్రక అంశాలు; సామాజికార్థిక, రాజకీయ అంశాలు వుంటాయి. ఈ అంశాలు "భాగస్వామ్య రీతులపై బలమైన, సున్నితమైన ప్రభావాన్ని కలిగిస్తాయి."

స్థానిక పరిపాలన, సహకార సంస్థలు, స్వచ్ఛంద సంస్థల్లో, సంఘాలలో ప్రజల భాగస్వామ్యం గూర్చి మనం పరిశీలించవచ్చు. అభివృద్ధి క్రమంలో ప్రతి విభాగం పాత్ర ఏమిటనేది ఇపుడు చూద్దాం.

### 1) స్థానిక పరిపాలన:

ఆధునిక ప్రజాస్వామిక ప్రభుత్వాలు ఆవిర్భవించడంతో, స్థానిక స్వపరిపాలన ఆవిర్భావం విశిష్టతను సంతరించుకుంది. ఉమ్మడి విషయాలకి సంబంధించి ప్రజలు పాల్గొనే స్వయం పరిపాలన మీద ఇది ఆధార పడింది. ఏం చెయ్యాలి? ఎవరు చెయ్యాలి, ఎలా చెయ్యాలి? అనే వాటిని ప్రజలే నిర్ణయించుకుంటారు. పరిమితమైన ప్రాంతం, జనాభా, కర్తవ్యాలు విధులు గల స్థానిక ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యానికి చాలా విస్తృత అవకాశాన్ని ఇస్తుంది. ఆధునిక ప్రభుత్వాలు సంక్లిష్టంగా వున్నాయి. పూర్తికాలం వాటి పనితీరుల మీద ఏకాగ్రత అవసరం. అందుచేత ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం వచ్చింది. ప్రాతినిధ్య ప్రభుత్వంలో పౌరులు తమ ప్రతినిధుల్ని ఎన్నుకుంటారు, ఆ ప్రతినిధులు ప్రభుత్వ విధుల్లో పాల్గొంటారు. అదీ ప్రజల తరపున. ప్రజలు నిర్దేశిత కాల పరిమితుల్లో ఆయా ప్రతినిధులు లోగడ పని చేసిన తీరుని బట్టి వారిని తమ ప్రతినిధులుగా ఎన్నుకుంటారు.

స్థానిక పాలనా సంస్థలకు పర్యాలోచక, కార్యనిర్వాహక (Deliberative and Executive) శాఖలు వుంటాయి. పర్యాలోచక శాఖలో ఎన్నికైన ప్రతినిధులు వుంటారు. ఈ శాఖకి కీలక నిర్ణయాధికారాలు, అజమాయిషీ విధులు వుంటాయి. కర్తవ్యాలు ఏమిటి? ఎవరు, ఎలా, ఎక్కడ, ఎప్పుడు అనే వాటిని ఈ శాఖ నిర్ణయిస్తుంది. అలా నిర్ణయించిన కర్తవ్యాలని యధార్థంగా అమలు పరిచే యంత్రాంగం కార్యనిర్వాహక శాఖ.

భారతదేశంలో స్థానిక సంస్థలకు ఆర్థిక పునాది అంతంత మాత్రంగా వుండడం వల్లా, స్థిరైన రాజకీయ వ్యవస్థ లేకపోవడం వల్లా, స్థానిక వ్యవహారాల్లో రాష్ట్రప్రభుత్వాల జోక్యం వల్లా, అంతర్గత కుమ్ములాటల వల్లా, ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాల్లో ఇలా వుండడం వల్లా, స్థానిక పరిపాలనా సంస్థలంటే ప్రజలకు విశ్వాసం సన్నగిల్లడం వల్లా భారతదేశంలో స్థానిక పాలన చెడిపోయింది. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొనడానికి పంచాయితీరాజ్ సంస్థలు పనిచేస్తాయని ఆశించారు.



BRAOU

కాలానుగతంగా వచ్చే ఎన్నికల్లో పాల్గొనడమే కాకుండా అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లోనూ ప్రజలు పాల్గొంటారని ఆశించారు. అధికార వికేంద్రీకరణ వల్ల ప్రజలే అభివృద్ధి కార్యక్రమాల్ని తమంత తామే రూపొందించుకుని అమలు పరచుకుంటారని ఆశించారు. పంచాయితీరాజ్ వ్యవస్థల ఎన్నికలలో వోటు వెయ్యడం అనేది ప్రత్యక్ష భాగస్వామ్యం. మిగిలిన భాగస్వామ్య రూపాలన్నీ పరోక్షం. ఈ భాగస్వామ్య ఎంత తక్కువ అయినప్పటికీ ఇది ప్రజల చైతన్యాన్నీ, ఆకాంక్షలనీ రగిలించింది. కాని దురదృష్టవశాత్తూ ఈ సంస్థలన్నీ నిద్రావస్థలోనే వున్నాయి.

పంచాయితీలు, పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు, మునిసిపల్ కౌన్సిళ్లు, ప్రజల ప్రతినిధులతో కూడి వుంటాయి. స్వయం పరిపాలనా సూత్రాల ఆధారంగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ బద్ధ వ్యవస్థలు ఇవి. కాని పార్టీ రాజకీయాలు వీటి లోపలికి చొచ్చుకు పొయి, అభివృద్ధి కార్యక్రమాలు పాక్షిక దృష్టితో అమలవుతున్నాయి. ఇవి స్వయం పాలనకు విరుద్ధం. భాగస్వామ్య తత్వానికే విరుద్ధం. ఇదిగాక కులతత్వం, ముఠారాజకీయాలు నోరున్న వర్గాలదే రాజ్యం అన్నట్లు చేస్తున్నారు. అభివృద్ధి ఫలాలు అధిక భాగం పెత్తందారీ వర్గం చేతిలోకి పోతున్నాయి దానితో అధిక సంఖ్యాకులు నష్టపోతున్నారు. ఓ పక్క ప్రభుత్వం కుహనా వికేంద్రీకరణ పద్ధతులను అనుసరిస్తూ, అనవసరమైన జోక్యం చేసుకుంటూ స్వయం పాలనా స్థానిక సంస్థల్ని తన ప్రయోజనాలకు మళ్లించుకుంటోంది. అటుపక్క స్థానిక రాజకీయ నాయకత్వం స్థానిక ప్రజా సమస్యల్ని ప్రతిబింబించడంలో విఫలమైంది.

ఈ లాంఛన ప్రాయమైన పాలనా సంస్థలు అల్పసంతుష్టంగా, బద్ధకంగా, నిర్లక్ష్యంగా, కొన్ని సందర్భాల్లో సమాజాల అవసరాలకి ప్రతికూల ఫలితాలనిచ్చేవిగా వుంటాయి. ఆఖరికి, ఎన్నికైన ప్రతినిధులు కూడా స్థానిక అవసరాలకు స్పందించరు. పార్టి వాటి ఎత్తుగడలు రాజకీయాలు, ప్రజాస్వామ్య స్ఫూర్తిమీద దాడి చేశాయి. స్థానిక పాలనా సంస్థల్ని నిర్వీర్య పరిచాయి. ఈ సమస్యల్ని అధిగమించడానికీ, అభివృద్ధి ప్రక్రియకు కొత్త రక్తాన్ని ఎక్కించడానికీ ప్రజల భాగస్వామ్యాన్ని పటిష్టపరచాలి.

## 1) సహకార సంఘాలు :

సహకార సంఘాలు ప్రధానంగా ప్రజల సంస్థలు. ఇవి వివిధ రంగాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని క్రియాశీలం చేసేందుకు ఏర్పాటు చేయబడినవి. సహకార పరపతి సంఘాలు, చక్కెర సహకార సంఘాలు, గృహవసతి సహకార సంఘాలు మొదలైనవన్ని సహకార సంఘాల చట్టం కింద ఏర్పాటు అయినవే.

సభ్యుల్లో నిర్ణయాలు చేసేందుకు తగ్గ చురుకుదనం లేకపోవడం దాదాపు అన్ని సహకార సంఘాల్లోనూ విస్తారంగా కనిపిస్తోంది. దానితో సహకార సంఘాలపై పెత్తనం చెలాయించే కొంతమంది వ్యక్తులు వాటిని తమ గుప్పెట్లో పెట్టుకున్నారు. అదీగాక సహకార సంఘాలకు ప్రభుత్వం క్రమపద్ధతిగా ఎన్నికలు నిర్వహించడంలేదు. దానితో ప్రజల్లో సహకార ఉద్యమంలో పాల్గొందామనుకున్న అసంతృప్తి రగులుకుంటోంది.

## 2) సంఘాలు :

ప్రజలు పాల్గొనడానికి వీలుకల్పించే మరో అంశం సంఘాలు. కొంతమంది వ్యక్తులు కలిసి సంఘాలు ఏర్పాటు చేసుకుంటారు. పన్నులు కట్టేవాళ్ల సంఘాలు, వినియోగదారుల సంఘాలు, స్థానిక వాసుల సంక్షేమ సంఘాలు వగైరా సంఘాలు వున్నాయి. ప్రతి సంఘం అందులోని సభ్యుల ప్రయోజనాలనీ సంక్షేమాన్నీ కాపాడటానికి ఏర్పాటవుతుంది. ఇవి వాటి సభ్యులకు సంబంధించిన సమస్యల్ని వెలుగులోకి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తాయి.

## 3) స్వచ్ఛంద సంస్థలు :

అభివృద్ధి క్రమంలో స్వచ్ఛంద సంస్థలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, శిశు సంరక్షణ, మహిళా సంక్షేమం, విద్య మొదలైన సేవలని ఈ స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్నాయి. ప్రజల భాగస్వామ్యాన్ని కూడగట్టుకుని ఇవి చెప్పుకోదగ్గంత అభివృద్ధి బాధ్యతను మోస్తున్నాయి. ఈ సంస్థలు సంపూర్ణ సామాజికార్థిక అభివృద్ధికి

BRAOU

కృషిచేస్తాయి. ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ అభివృద్ధి కార్యక్రమం విజయవంతం కాదు. అయితే అనేక సమస్యల్ల వల్ల స్వచ్ఛంద సంస్థలు అనుకున్నంతగా అభివృద్ధికి దోహద పడడం లేదు. స్వచ్ఛంద కార్యకలాపం చురుగ్గా వున్నా కూడా అభివృద్ధికి సంబంధించిన సమస్యల్ని పరిష్కరించబడటంలేదు.

స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంఘాల ద్వారా అభివృద్ధి ప్రయత్నాలకు మానవ స్పర్శను అందించ వచ్చు. స్వచ్ఛంద సంస్థలు సమర్ధవంతంగా పనిచేయడానికి కింది పరిస్థితులు అవసరమని కొంతమంది నిపుణుల అభిప్రాయం.

మొదటిది, ఈ సంస్థలే ప్రజా సంస్థలుగా వుండాలి. లేదా ప్రజల పూర్తి భాగస్వామ్యం తోడ్పాటుతోనే ఏర్పాటై వుండాలి. రెండవది, అట్టడుగు స్థాయి సంస్థలు పటిష్టంగా పనిచేయడానికి, వాటి స్వయం పోషకత్వానికి ఇవి కృషి చెయ్యాలి, మూడోది, ఈ సంస్థలు అభివృద్ధి పథకాలను తమ నేతృత్వంలో ప్రజలే నిర్వహించుకునేట్టు చూడాలి. నాల్గవది, ప్రభుత్వేతర సంస్థలు ప్రజలలో స్వయం ఉపాధి అవకాశాలని కల్పించి ప్రేరణ నందివ్వాలి. ఐదవది, ప్రభుత్వేతర సంస్థలు జాతీయాభివృద్ధి విధానాలని అధ్యయనం చేసి ప్రజలు ఆ పంథాలో ఆలోచించేటట్టు చెయ్యాలి. అప్పుడు ప్రజలు వాళ్లకోసం చేపట్టే ప్రణాళికల ప్రయోజనాలని పొందగలుగుతారు. ఆరవది, ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి ముఖ్యమైన సాధనంగా స్వచ్ఛంద సంస్థల్ని ప్రభుత్వం గుర్తించాలి. ఆఖరిదిగా, ప్రభుత్వేతర సంస్థలు ఇతర సంస్థలతో, పని పునరావృతం కాకుండా, వృథా కాకుండా చూసేందుకు సహకరించుకోవాలి. వాటి మధ్య సరైన సమన్వయం వుంటే మరిన్ని లాభాలు కలుగుతాయి.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 2

1. నాలుగు రకాల ప్రజల భాగస్వామ్యాన్ని గురించి రాయండి :

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

2. భాగస్వాముల నాలుగు గ్రూపులు ఏవి? ఒక పంక్తిలో రాయండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

3. స్థానిక స్వపరిపాలన సంస్థల గూర్చి, మీరు వాటిలో ఎలా పాల్గొనేది రాయండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

4. మీకు తెలిసిన నాలుగు స్వచ్ఛంద సంస్థల గురించి రాయండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 21.7 భాగస్వామ్యంలో పరిమితులు

అభివృద్ధి లక్ష్యాల సాధనలో ప్రజల భాగస్వామ్య ప్రాముఖ్యత కలిగియుందనే విషయంలో ఎలాంటి సందేహం లేకపోయినా దీని విషయంలో అనేక పరిమితులు మాత్రం వున్నాయి. ప్రజల తక్కువ ఆర్థిక హోదా, అవిద్య,



BRAOU

సామాజిక జాతిపర అవరోధాలు, నిబద్ధతగల అధికార గణం లేకపోవడం, సరియైన రాజకీయ నాయకత్వం లేకపోవడం, సమాచారం లేకపోవడం, సాంకేతిక, వ్యవస్థాపర సమస్యలు ప్రజల భాగస్వామ్యంలో అడ్డం వచ్చే ముఖ్య సమస్యలు.

నిరక్షరాస్యత, అనారోగ్యం, ఆర్థికపర వెనకబాటు తనం, కొద్ది మంది సంపన్నులు మాత్రమే పెత్తనం చెలాయించడం లాంటి వన్నీ అల్లుకు పోయిన సమస్యలు. చదువులేక పోవడం వల్ల వాళ్లు చదువు వచ్చిన వాళ్ల మీద ఆధారపడాలి. అదేరకంగా ఆర్థిక వెనకబాటు తనం వల్ల డబ్బున్న వాళ్ల మీద ఆధారపడాలి. ఇలా ఆధార పడ్డం అనే దాని వల్ల పౌరులు బలహీనమవుతారు. దానితో పాలు పంచుకోవాలన్న కోరిక చచ్చిపోతుంది.

స్థానికంగా ప్రాబల్యంగల ఉన్నత వర్గాల ఒత్తిడివల్ల, అధికారగణం ఒత్తిడివల్లా ఇది రెట్టింపవుతుంది. భాగస్వామ్యం అంటే సమయమూ, వనరులూ కూడా వెచ్చించడం అని. అయితే , దురదృష్ట వశాత్తూ పేదలు దేన్ని కూడా అందించ లేకుండా వునారు. ఏమంటే వాళ్లు వాటిని తమ జీవనాధారం కోసం ఖర్చు చెయ్యాల్సి వుంటోంది. దానితో వాళ్లు ఎక్కువగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు. భాగస్వామ్య ప్రాముఖ్యం గుర్తించినా భాగస్వామ్య అవసరం, ఆపేక్షలను అర్థం చేసుకునేందుకు తగ్గ సమాచారం వాళ్లకి లేదు. యిదో ఆటంకం. అనేక సందర్భాలలో పేదలకు అభివృద్ధి ప్రణాళికల గురించి తెలియదు, అవేమో వాళ్లకి ప్రయోజనం కలిగించడానికే ఉద్దేశించినవి. ఆరకంగా పేదలు అభివృద్ధి క్రమం నుంచి పక్కకు తప్పుకోవాల్సి వస్తోంది.

## 21.8 గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భాగస్వామ్య స్వభావం

సరైన ప్రజాసంస్థల ద్వారా భాగస్వామ్య స్ఫూర్తిని ఆచరణయోగ్యం చెయ్యవచ్చు. విడివ్యక్తుల ప్రయత్నాలకంటే వ్యవస్థీకృత ప్రయత్నాలు మంచి ఫలితాలని ఇస్తాయి. అయితే భారతదేశంలో పేదలని సరిగా వ్యవస్థీకరించడం జరగలేదన్న విషయం తెలిసిందే. ఆ కారణంగా వాళ్లు అభివృద్ధి సంస్థల్లోకి చొచ్చుకు పోలేక పోతున్నారు. ఈ సంస్థలు రాజకీయ, ఉద్యోగిస్వామ్య శిష్ట వర్గాల చేతుల్లోనే వుంటున్నాయి. గతంలో గ్రామీణ ప్రాంతాల, సమాజాభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యానికి అవకాశం కలిగించేవి. అయితే ఎడతెగని సమస్యలతో వున్న పంచాయతి రాజ్ ఆవిర్భావంతో సామూహిక భాగస్వామ్యానికి ప్రేరణ కలగడం లేదు. దీనికి కారణం పేద ప్రజలు ఆధారపడి జీవించడమే. ఆ రకంగా, పేదరికం, వ్యవస్థీకృతం కాకపోవడం అనే ఇబ్బందుల వల్ల పంచాయితి రాజ్, సహకార సంస్థల కార్యకలాపాల్లో పేదలు నిమగ్నం అవలేకపోతున్నారు.

పట్టణ ప్రాంతాల్లో ప్రజా భాగస్వామ్యం అక్షరాలా మునిసిపల్ ఎన్నికలకే పరిమితం అయిపోతోంది. ప్రజల భాగస్వామ్య అవసరం ఎంత వుందనేది ఇటీవల గుర్తించారు. పట్టణ మౌళిక సేవల రూపంలో, పట్టణ సమాజాభివృద్ధి కార్యక్రమాల రూపంలో యీ భాగస్వామ్యాన్ని కలిగించేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. పేదలు స్వతహాగా అభివృద్ధి చెందవలసిన అవసరం, యెంతో వుంది. విద్య ద్వారా, ప్రేరణ కలిగించడం ద్వారా దీన్ని సాధించాలని కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి తోడుగా ఆర్థిక సాంకేతిక సహాయాన్ని పేదప్రజల అభ్యున్నతికి అందిస్తున్నారు. సొంత సహాయం మీదా, సొంత విశ్లేషణ మీదా ఆధారపడ్డ సంస్థలు అవి చేపట్టే కార్యకలాపాలలో విస్తృత భాగస్వామ్యం రావడం చాలా ముఖ్యం.

## 21.9 ప్రస్తుత భాగస్వామ్య స్థాయి

సిద్ధాంత స్థాయిలో పరిశీలిస్తే భాగస్వామ్యం అంటే ప్రణాళికా రచనలో, అమలు పరచడంలో, ప్రయోజనాలని సమంగా అందుకోవడంలో, కార్యక్రమాల మదింపులో వుంటుంది. సాంప్రదాయికంగా ప్రణాళిక పట్లగల వైఖరి ఏమిటంటే, అవి పై స్థాయిలో రూపొందించబడుతాయి. జాతీయ, రాష్ట్రస్థాయిలోని నాయకత్వమే ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటుంది. స్థానిక స్థాయి ప్రణాళికలు మళ్లీ నిపుణులకే దత్తం చేస్తారు. అభివృద్ధి పథకాలని ప్రభుత్వ పాలన శాఖలు రూపొందించి అమలు చేస్తాయి. వాటిని అమలు పరచడంలో ప్రజల భాగస్వామ్యం



BRAOU

నామమాత్రమే. ఏదో మురికి వాడలని శుభ్రం చెయ్యడం, శిశుసంరక్షణ, కుటుంబనియంత్రణ, గృహవసతి లాంటి వాటిలో కొంతమేరకు ప్రజల భాగస్వామ్యం వుంటోంది.

ఇళ్ల స్థలాల పంపిణీ, రుణ సదుపాయం, పౌర సౌకర్యాలు, బలహీన వర్గాలకు ప్రోత్సాహకాలు లాంటి విషయాల్లో ప్రజల భాగస్వామ్యం పాత్ర ఎంతైనా వుంది. యిక్కడ వున్న ముఖ్య ఆటంకాలు మధ్య దళారీల బెడద, ఉన్నత వర్గాల ఆధిపత్యం లాంటివి. ప్రజాజీవితంలో అవినీతి ఈ పరిస్థితిని మరీ తీవ్రం చేస్తోంది.

అభివృద్ధి ప్రణాళికలని, పథకాలని మదింపు చెయ్యడంలో చురుకుగా పనిచేసేవి పత్రికా సంఘాలు, శిష్ట వర్గాలు ప్రజలు తమ కష్టాలను నివేదించుకునేందుకు అవకాశం కలిగించారు. పరిపాలన వీటిని గూర్చి శ్రద్ధ తీసుకొంటుంది. హోదా, ధన బలం ఎన్నికలలో ప్రధానపాత్ర వహిస్తున్నాయి. అభివృద్ధి సమస్యలు సమస్యలుగానే మిగిలిపోతున్నాయి.

## ప్రజా భాగస్వామ్యం పెంచడానికి చర్యలు

అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు చురుగ్గా పాల్గొనడానికి చాలా అవరోధాలున్నాయని తెలుసుకున్నాం. ప్రజలందరికీ లబ్ధి చేకూర్చి పెట్టే ఈ ప్రణాళికలను విజయవంతం చెయ్యడానికి ప్రజలందరి భాగస్వామ్యం పెరిగేటట్టు చేసే అవసరం ఎంతైనా వుంది. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనేటందుకు తీసుకోవాల్సిన కొన్ని చర్యలు:

1) మొదటగా, ఒక చిన్న బృందాన్ని ఆధారంగా తీసుకొని కార్యక్రమాలు రూపొందిస్తే అది ప్రయోజనకరంగా ఉంటుంది. ఆ బృందంలోని సమష్టి తత్వంవల్ల వాళ్లు సాన్నిహిత్యం పెంపొందించుకుని, ఆ కార్యక్రమం తమ కోసమేనని గుర్తించి పాల్గొంటారు. చురుకైన భాగస్వామ్యం ద్వారా, కార్యక్రమ లక్ష్యాలని గుర్తిస్తారు. బోధనద్వారా, వివరణల ద్వారా, సర్దుబాట్ల ద్వారా పెద్ద బృందాల కంటే చిన్న బృందాలని భాగస్వాముల్ని చెయ్యడం సర్వదా హర్షణీయమైనది. పెద్ద బృందాలైతే ఎవళ్లకీ ఎవళ్లూ తెలియరు. గుర్తింపు విషయం అలావుంచి ఒక లక్ష్యం చుట్టుతా బృందాల్ని సమీకరించే చొరవని మార్పు ప్రతినిధి చూపించాలి. నాయకత్వం లోపలినుంచి రావాలి, అప్పుడు వాళ్లు తమ కార్యకలాపాలని తామే నిర్వహించుకుంటారు.

2) రెండవది, ఆదాయాన్ని పెంపొందించేవీ, ఉత్పత్తి సంబంధమైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి ప్రజలు ఉత్సాహం చూపిస్తారు. సొంత ఆదాయం పెరగదన్న పక్షంలో రైతుకిగాని, వృత్తి నిపుణుడికి గాని ఆ కార్యక్రమాలలో పాల్గొనడం కష్టంగా ఉంటుంది. వాళ్లకి ఉత్పత్తి సాధనాల మీద ఏ నియంత్రణ లేకపోయినట్లయితే నిరుత్సాహం కలుగుతుంది.

3) సమాచారం అందుబాటులో వుండడం మరో ముఖ్యం అంశం. దాని వల్ల భాగస్వామ్యం పెరుగుతుంది. మనం ఇంతకు ముందే గమనించినట్టు గ్రామీణ పేదలకి వాళ్లకి ప్రయోజనం కలిగించే సిద్ధాంతాలూ, కార్యక్రమాలూ ఏమిటో తెలియదు. ప్రజలు పాల్గోవడం గురించి సరైన సమాచారం లేదు. సమాచార అవసరాలని సరిగా చూసుకుంటే ప్రజలకు కార్యక్రమాలు బాగా అర్థం అవుతాయి. అప్పుడు వాళ్లు సమస్యల్ని ఆ కార్యక్రమాల్ని అమలు జరిపించడం ద్వారా పరిష్కరించుకునే ప్రయత్నాలు చేస్తారు. దీనివల్ల నిర్ణయాలు తీసుకోవడంలో, అమలు పరచడంలో వాళ్ల భాగస్వామ్యం పెగుతుంది.

4) నాలుగవది నూతన సమాచార నైపుణ్యాలు, నలుగురూ కలిసి వుండే పద్ధతులూ, సభ్యుల క్రియాశీల నిమగ్నత, స్థానిక నాయకత్వం అభివృద్ధి చెందడం, బాధ్యతను నిర్ణయించడం, సరైన మద్దతు వ్యవస్థలని కల్పించడం లాంటి భాగుస్వామ్య పద్ధతుల వల్ల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనడం ఎక్కువ అవుతుంది.

5) అయిదోది. అందరికీ తెలిసిన విషయమే. అదేమిటంటే అజ్ఞానమే పేదరికానికి మూలం. దీనివల్ల ఉదాసీనత, కర్మవాదం తలెత్తుతాయి, ఇవి అభివృద్ధికి గొడ్డలి పెట్టు లాంటివి. అందుచేత యుక్తా యుక్త విచక్షణ

BRAOU

జ్ఞానం విద్య, శిక్షణ, అవసరమైన నైపుణ్యాలు కలిగించడం, ప్రజల భాగస్వామ అవసరాలని దృష్టిలో వుంచుకుని కల్పించడం అవసరం. అప్పుడు మాత్రమే పరాధీనత అనే లోపాలు తొలగిపోతాయి.

6) ఆఖరిగా, విధానం న్యాయపరమైన తోడ్పాటు, భాగస్వామ్య మదింపు, స్పష్టమైన లక్ష్యాల లాంటివి అవసరమైన యితర పద్ధతులు. వీటివల్ల అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం పెరుగుతుంది. ప్రభుత్వం వైపునుంచీ, ఇతరుల నుంచీ మరింత సానుకూలమైన వాతావరణం కావాలి. ప్రజల భాగస్వామ్యం పెంచడానికి, యిప్పుడున్న పద్ధతుల్ని దృఢ పరచడంతో బాటుగా, మరిన్ని అవకాశాలు కల్పించాలి.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

1. భాగస్వామ్యానికి వున్న ముఖ్య అడ్డంకులేమిటి? నాలుగు పంక్తుల్లో రాయండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

2. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో వున్న రెండు అభివృద్ధి సంస్థల గురించి తెలియ చెయ్యండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

3. ప్రజల భాగస్వామ్యం స్థాయి పెంచడానికి పనికొచ్చే ఏమూడు పద్ధతుల గురించైనా తెలియ చెయ్యండి.

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 21.10 ముగింపు

అభివృద్ధి క్రమం, ప్రజల భాగస్వామ్యం పరస్పరం ఎలా కలిసి వుందో ఈ భాగంలో చూశాం. ప్రజల భాగస్వామ్య పరిమాణ స్థాయిలు "భాగస్వామ్యం" అనేదాన్ని ఎలా వివరించేదీ చూశాం. తక్కువ స్థాయిలో వున్న భాగస్వామ్యాన్ని పెంచుకోగలిగే పద్ధతుల గురించి చర్చించుకున్నాం.

## 21.11 ముఖ్య పదాలు :

| | |
|---|---|
| Resources | వనరులు |
| Input | ఉత్పాదితం |
| Output | వస్తువుల రూపంలో, సేవల రూపంలో తిరిగి అందుకున్న ఉత్పత్తి |
| Local Self Government | స్థానిక స్వపరిపాలన, భారతదేశంలో గ్రామపంచాయితీలు ఉదాహరణ. |
| Empowerment | సామాజిక, ఆర్థిక రాజకీయ అధికార సంపాదన |

BRAOU

## 21.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు :

**అభ్యాసం – 1**

1 అవును

2 i) పురోగమించిన సాంకేతిక జ్ఞానం లేకపోవడం

ii) వనరులు లభ్యం కాకపోవడం

**అభ్యాసం – 2**

1. దోహదకర భాగస్వామ్యం అంటే నిర్ణయాలు తీసుకోవడంలోనూ అమలుపరచడంలోను భాగస్వామ్యం అని పంపిణీ భాగస్వామ్యం అంటే ప్రయోజనాలలో భాగస్వామ్యం అభివృద్ధి క్రమం మదింపులో భాగస్వామ్యం అని.

2. i) స్థానిక వాసుల ii) స్థానిక నాయకులు iii) అధికారులు iv) విదేశీ నిపుణులు

3. i) గ్రామీణ ప్రాంత పంచాయితీలు ii) పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కార్పోరేషన్లు

4. నివాసంవున్నప్రాంతాన్నిబట్టి, ఎన్నికల్లో వోటు వెయ్యడం కంటే ఎక్కువ పాల్గొనవచ్చు.

**అభ్యాసం –3**

1. తక్కువ ఆర్థిక స్థితి, నిరక్షరాస్యత, ఉద్యోగిస్వామ్యం, రాజకీయ నాయకత్వం, ఉదాశీనత, సమాచార లోపం, నిర్వహణ సమస్యలు - ఇవీ భాగస్వామ్యానికి అటంకాలు.

2. పంచాయితీరాజ్, సహకార సంఘాలు

3. i) ఆదాయం పెంపు ii) అభివృద్ధి ప్రణాళికల గురించి సమాచార లభ్యత, iii) సంపన్నుల మీదా, విద్యావంతుల మీదా ఆధార పడడం అనే వాటిని తొలగించడం.

## 21.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

BRAOU

**I. కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. భాగస్వామ్యం అంటే ఏమిటో వివరించి, ప్రజల భాగస్వామ్యానికి అభివృద్ధికి గల సంబంధం గూర్చి వివరించండి.

2. భాగస్వామ్యం వివిధ దృక్కోణాలను వివరించండి.

3. భాగస్వామ్యంలోని వివిధ పరిమితులను చర్చించండి.

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. ప్రజల భాగస్వామ్యం అంటే ఏమిటి?

2. అభివృద్ధి అంటే ఏమిటి?

3. భాగస్వామ్యం పెంపొందించడానికి గల పద్ధతులు ఏమిటి?

# భాగం - 22 : సమాజంలో స్త్రీల పాత్ర

## విషయక్రమం

22.0 లక్ష్యాలు
22.1 పరిచయం
22.2 ప్రాచీన భారతదేశంలోస్త్రీల హోదా
22.3 మధ్యయుగ కాలం నాటి స్త్రీల హోదా
22.4 19వ శతాబ్దంలోని సంఘ సంస్కరణోద్యమాలు
22.5 జాతీయోద్యంలో స్త్రీల పాత్ర
22.6 స్త్రీ విముక్తి ఉద్యమం
22.7 బీజింగ్ సమావేశం
22.8 స్త్రీల అధ్యయన ప్రారంభం
22.9 పితృస్వామ్యం
22.10 విద్య, ఆరోగ్యం, ఉద్యోగం, వీటి విషయాల్లో స్త్రీల అభివృద్ధి
22.11 సారాంశం
22.12 అవగాహనను ప్రశ్నలకు - జవాబులు
22.13 మాదిరి పరీక్షా ప్రశ్నలు

## 22.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు కింది అంశాలు వివరించ గలగాలి.

- ప్రాచీన - మధ్యయుగాల్లో స్త్రీలు నిర్వర్తించిన పాత్ర,
- సాంఘిక సంస్కరణ ఉద్యమాల్లో, స్వాతంత్ర్య పోరాటంలో స్త్రీల పాత్ర,
- స్త్రీల విముక్తి ఉద్యమాలు,
- స్త్రీల అధ్యయన ప్రాముఖ్యం,
- ఆధునిక యుగంలో స్త్రీల అభివృద్ధి అవసరం.

## 22.1 పరిచయం

స్త్రీల అభివృద్ధిని గూర్చిన అధ్యయనం ఇప్పుడిప్పుడే ప్రాముఖ్యాన్ని సంతరించుకుంటుంది. ప్రధానంగా స్త్రీవాద సిద్ధాంత వేత్తలు, సాంఘిక శాస్త్రవేత్తలు స్త్రీ అంశాల అధ్యయన పరిశోధకులు సమాజంలో స్త్రీలు వహిస్తున్న పాత్రను గూర్చి సమాజంలో వారికున్న హోదాను, గౌరవాన్ని గూర్చి శ్రద్ధగా అధ్యయనం చేస్తున్నారు. వీరి కృషి ఫలితంగా నేడు విలువైన సమాచారాన్ని సేకరించ గలుగుతున్నాం. మానవుడు పుట్టింది మొదలు స్త్రీలు పురుషులతో సమానంగా కృషి చేస్తూనే ఉన్నారు. ఎన్నో పోరాటాల్లో, ఉద్యమాల్లో పాల్గొంటూనే ఉన్నారు. వేదాంత మీమాంసాల్లో చర్చలు చేసిన స్త్రీలు మధ్యయుగంలో కేవలం గృహానికే పరిమితం అయినారు. 'గృహలక్ష్మి' అనీ 'ఇంటికి దీపం' అనే పేర్లతో మభ్యపెట్టి వారి శక్తిని నిర్వీర్య చేయడం జరిగింది. భూస్వామ్యం సంస్కృతి నాగరకతల మౌఢ్యానికి స్త్రీ

ఆటపట్టుగా ఉండేది. సమాజంలో స్త్రీ అక్షరాల బానిస. పురుషుల నిరంకుశత్వానికీ, మూర్ఖానికి బలిపశువు. అతి బాల్యంలోనే వివాహాలు, వృద్ధ వివాహాలు, కన్యాశుల్క,వరశుల్కాలు, పడుపు వృత్తి, స్త్రీల అవిద్య, సతీసహగమనం ఆనాడు సమాజాన్ని పట్టి పీడించిన చెడుగులు. అటువంటి సమాజాన్ని సంస్కరించిన మహానుభావులు ఎందరో ఈ నాటి స్త్రీ చైతన్యానికి మూలకారకులు. సంఘ సంస్కర్తలైన రాజారాంమోహనరాయ్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్ సంస్కరణలను ప్రారంభించి స్త్రీలలో చైతన్యాన్ని తెచ్చారు.

ఈ ఉద్యమాల మూలంగా స్త్రీ సంపూర్ణంగా విముక్తిని పొందలేక పోయినా కొంతవరకూ అణచివేత సాంప్రదాయం నుంచీ బయటపడి సాంఘిక, సాంస్కృతిక భావాలను నేర్చుకొంది.

స్త్రీల ధృక్పధంలో సాంఘిక సంస్కరణల తర్వాత గొప్ప మార్పును తెచ్చింది జాతీయోద్యమం. ఎన్నోవేల మంది దేశభక్తితో ఉత్తేజితులై మాతృదేశాన్ని స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో గణనీయమైన కృషి చేశారు.

భారతదేశంలో జరిగిన స్త్రీ ఉద్యమం ఇతర దేశాల్లో జరిగిన స్త్రీ ఉద్యమాల కంటే భిన్నమైంది. భారతదేశంలో స్త్రీ ఉద్యమం సాంఘిక, ఆర్థిక, రాజకీయ ఉద్యమాల్లో భాగంగా జరిగింది. సమాజంలో దోపిడీ వర్గం ఏర్పడ్డందు వల్ల స్త్రీల స్థానం సమాజంలో దిగజారి పోయింది. ఏంగిల్స్ ఎంతో బాధతో ఈ విధంగా అన్నారు. "మాతృస్వామిక హక్కును స్త్రీ కోల్పోవడ మనేది ప్రపంచంలో చారిత్రక విఫలం."

భారతదేశ స్త్రీ విముక్తి చరిత్రను అవగాహన చేసుకోవాలంటే అంతర్జాతీయ నేపథ్యం అవసరం. 1871లో చారిత్రక ప్రఖ్యాతి గాంచిన ప్యారిస్ కమ్యూన్‌లో వివిధ కోణాల నుంచి పనిచేస్తున్న స్త్రీలు పోరాటాన్ని చేశారు. ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయస్త్రీ దశాబ్దాన్ని 1975 జూలై నుంచీ 1985 జూలై వరకూ ప్రకటించింది. 1985లో నైరోబి సమావేశం స్త్రీలకు రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం ఉండాలని కోరింది. దశాబ్దం తర్వాత అంటే 1995లో బీజింగ్‌లో సెప్టెంబర్ 4 నుండి 15 వరకు జరిగిన నాల్గవ ప్రపంచ అంతర్జాతీయ సమావేశం వివిధ సమస్యలను చర్చిండం జరిగింది.

స్త్రీ అభివృద్ధిలో మరో మైలురాయి స్త్రీ అధ్యయనం. ప్రత్యేకమైన పాఠ్యాంశంగా విశ్వవిద్యాలయాలన్నింటిలోనూ ప్రారంభించబడ్డాయి, పరిశోధకులు ఆధునిక కాలంలో స్త్రీ ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మార్పులకు అనుగుణ్యంగా అభివృద్ధి చెందుతున్న విధానాలను గూర్చి పరిశోధనలు మొదలు పెట్టారు.

పురుషుల్లోనే కాక స్త్రీలలో కూడా మార్పు రావాల్సి ఉంది. సాంఘిక మార్పుకు విద్య ప్రధాన సాధనం. స్త్రీ ఆరోగ్యాన్ని గూర్చి ప్రస్తావించినప్పుడు 'మాతా శిశువులను' గూర్చి మాత్రమే మాట్లాడ్డం జరుగుతుంది గానీ, మిగిలిన అంశాల్ని గూర్చి మాట్లాడరు. స్త్రీ ఉద్యోగ పరిస్థితిని గూర్చి రానురాను దిగజారిపోవడాన్ని గమనించవచ్చు. ఎక్కువ మంది అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్నారు. ఈ విధంగా స్త్రీ అభివృద్ధి కార్యక్రమంలో విద్య, ఆరోగ్యం, ఉద్యోగం వంటివి ప్రధానమైన అంశాలు.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

1. స్త్రీల అభివృద్ధి అనగా నేమి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2. భారతదేశంలోని సంఘసంస్కరణల పిత ఎవరో సూచించండి.

ఎ) రాజారామ్ మోహన్‌రాయ్

బి) ఈశ్వర చంద్ర విద్యాసాగర్

సి) కందుకూరి విరేశలింగం



BRAOU

## 22.2 ప్రాచీన భారతదేశంలో స్త్రీల హోదా :

ప్రాచీన కాలం నుంచీ స్త్రీ అభివృద్ధి క్రమాన్ని పరిశీలించినట్లైతే స్త్రీల హోదా, గౌరవం సమాజంలో తక్కువ స్థానంలోనే ఉంధని చెప్పవచ్చు. ప్రాచీన కాలం నాటి సంస్కృతీ వికాసానికి నిలయమైన శిల్పకళను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమౌతుంది. ఈజిప్టు దేశంలో మహిళల పట్ల గౌరవ భావం లేదనలేం కానీ ఆ గౌరవంలో లాలిత్య భావం కుంటు పడింది. సుమేరియన్లలో పురుషుడు యజమాని. స్త్రీని బానిసగా అమ్మే అధికారం అతడికి ఉండేది. స్త్రీ జీవిత లక్ష్యం, పురుషుడికీ, దేశానికీ అవసరమైన బిడ్డలను కనడం. లేకుంటే పురుషుడు మరో వివాహం చేసుకోవచ్చు. బాబిలోనియాలో స్త్రీకి ఆస్థి అనుభవించే హక్కు ఉండేది. కొందరు మహిళలు వ్యాపారం చేసేవారు. ఈ విధంగా మానవ చరిత్రలో ప్రాచీన కాలంలో స్త్రీ స్వాతంత్ర్యం అనుభవించలేదు. అయితే భారతదేశంలో సఫలతకు ప్రాధాన్యత నిచ్చిన ఆదిమ వాసులు మాతృ దేవతారాధనకు అవకాశాన్ని ఇచ్చారు. కాలక్రమేణా తల్లి హక్కును తోసిపుచ్చి తండ్రి హక్కు ఏర్పడింది. కుటుంబం, మతం, రాజ్యం ఏర్పడే నాటికి చరిత్రలో పురుషాధిక్యత అమల్లోకి వచ్చింది. ఒకనాడు వ్యవసాయాన్ని ప్రారంభించి ఉత్పత్తిని సాధించ గలిగిన స్త్రీ రానురాను బిడ్డలను కనడం, పెంచడం, గృహానికి మాత్రమే పరిమిత మవడం వంటి బాధ్యతలనే వహించేది.

సింధు నాగరికతల కాలంలో మాతృస్వామ్య వ్యవస్థ అమల్లో ఉండేదనే విషయం స్పష్టం. రుగ్వేద కాలంలో సమాజంలో పుత్రిక స్థానం పుత్రునితో సమానం కాకపోయినా, కొంత వరకూ గౌరవం పొందడాన్ని గమనించవచ్చు. లోపాముద్ర, విశావర, ఘోష, ఇంద్రుని శచి మొదలైన పండితులు ఉండేవారు. ఆర్.కే. ముఖర్జీ ఉద్దేశంలో ఆనాటి స్త్రీలు అత్యున్నతమైన పరిజ్ఞానాన్ని పొందిన వారు. ఉదాహరణకు సులభ మైత్రేయి, గార్గి, చాలా గొప్ప పండితులు. మలివేద కాలంలో మత నియమాలు, కుల కట్టు బాట్లు, కుటుంబం, వివాహ ఆచారాలు పెరిగి స్త్రీల పరిస్థితిని కొంతవరకూ దిగజార్చాయి

B R A O U

### అవగాహన ప్రశ్నలు — అభ్యాసం 2

1. వేద సంబంధమైన చర్చల్లో పాల్గొన్న స్త్రీ

   ఎ) చాంద్‌బీబీ

   బి) రుద్రమదేవి

   సి) గార్గి

   డి) సుల్తానా రజియా

## 22.3 మధ్యయుగ కాలం నాటి స్త్రీ హోదా

మధ్య యుగంలో స్త్రీల అభివృద్ధి చాలా తక్కువ. సాంప్రదాయానికి వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు తలెత్తి కర్మ కాండలను తీవ్రంగా ఖండించాయి. మధ్యయుగ హైందవ సమాజ ప్రతిస్పందనయే భక్తి ఉద్యమం. భక్తి ఉద్యమ గురువులు మానవులందరూ సమానులు, అందరినీ సమానంగా గౌరవించాలని ప్రభోదించారు. వీరు స్త్రీలు పురుషులతో సమానంగా భక్తి ఉద్యమంలో పాల్గొనటానికి అవకాశాన్ని కల్పించారు. కాని ఈ ఉద్యమ ప్రభావం పరిమితం కావడంవల్ల దిగజారుతున్న స్త్రీల పరిస్థితులను మార్చలేకపోయింది. మధ్యయుగ సమాజంలో అనేక సాంఘిక దురాచారాలు ప్రబలి ఉన్నాయి. ఉన్నత కుటుంబాల్లో స్త్రీలను బయటకు పోనిచ్చే వారు కారు. అవసరమైతే పల్లకీలో వెళ్లేవారు. ఆనాటి రాణులైన రుద్రమదేవి, చాంద్‌బీబీ, నూర్జహాన్‌లు ఈ విధానాన్ని అనుసరించలేదు. 'పర్దా' పద్ధతి అమల్లో ఉండేది. స్త్రీలకు సంబంధించిన ఇతర సమస్యల్లో ప్రధానమైనవి వివాహం, సతి, స్త్రీ శిశువుల భ్రూణహత్యలు, వైధవ్యం ఆనాటి స్త్రీలనుభవించిన సాంఘిక హోదాకు ప్రతి బింబాలు. బాల్య వివాహాలతో పాటు వైధవ్యం, గొడ్రాలి తనం స్త్రీకి అవమానకరమైన విషయాలు. మధ్యయుగ సమాజాన్ని పీడించిన

మరో సమస్య వేశ్యావృత్తి. ఈ కాలంలో విద్య కొద్ది మందికి మాత్రమే పరిమితం. మూఢ నమ్మకాలు, మతం, శతాబ్దాల తరబడి స్త్రీల జీవితాలను పట్టి పీడించాయి. అందులోనూ డబ్బున్న వారికే విద్య నభ్యసించడానికి కొంతవరకైనా అవకాశం ఉండేది. రజియా సుల్తానా, జహన్నారా, రోషన్నారా, జేబున్నీసాలను ఈ సందర్భంగా, చరిత్రలో ఉదాహరణలుగా పేర్కొవచ్చు. స్త్రీ మానసికంగా బలహీనురాలని మధ్యయుగ చరిత్ర చాటింది. పురుషాధిక్య సమాజ అలవాట్లు, పద్ధతులు ఆమెను మరీ బలహీన పర్చాయి.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3

1) మధ్యయుగాల్లో నెలకొన్న కొన్ని సాంఘిక దురాచారాలను పేర్కొనుము.

..............................................................................................................

..............................................................................................................

..............................................................................................................

## 22.4 19వ శతాబ్దంలోని సంఘ సంస్కరణోద్యమాలు

ఈ విధంగా స్త్రీల అభివృద్ధి క్రమాన్ని పరిశీలిస్తూ పోతే, 19వ శతాబ్దంలోని మత, సాంఘిక పరిస్థితులు స్త్రీని మరీ అధ్వాన్న స్థితికి దిగజార్చాయి. మూఢ నమ్మకాలు, క్రూరమైన సాంఘిక దురాచారాలు వేళ్లూనాయి. సమాజంలో స్త్రీ అక్షరాలా బానిస. ఆడపిల్లలకు చదువుకొనే హక్కు లేదు. ఆమెకు వివాహం చేయాలి. అందులోనూ బాల్య వివాహం. దీనికితోడు బెంగాల్‌లో 'కులీన' విధానం అమల్లో ఉండేది. ఆనాటి వివాహ విధనంలో 'కన్యాశుల్కం', 'వరకట్నాలు' ఉండేవి. వీటికి తోడు 'దేవదాసీ' విధానం ఎక్కువగా పెరిగింది. వారిని 'భోగం' వాళ్లని పిలిచేవారు. సమాజంలో ధనవంతులు, మేధావులైన పురుషులు వారిని 'ఉంచు'కొనే వారు. సంఘంలో మరో దురాచారం నిర్బంధ వైధవ్యం. వైధవ్యం స్త్రీల జీవితంలో బాధాకరమైంది. ఆ బాధలను తప్పించు కోవాలంటే భర్తతో మరణించడం తప్ప గమ్యం లేదు. పైగా బ్రిటిషు పాలకులు భారతీయుల సాంఘిక,మత జీవితాలతో జోక్యం చేసుకోరాదని మొదట్లో భావించారు. 13వ శతాబ్దం నుండీ 19వ శతాబ్దం వరకూ చెప్పకోదగ్గ స్త్రీ పోరాటాలు లేవు. సతీ నిర్మూలనలో విలియం బెంటింగ్ నిశ్చయాత్మకమైన చర్యలు తీసుకోవడంలో రామ్మోహన్ రాయ్‌కి సహాయం చేశాడు. అట్లే భారతీయ సంస్కరణ వాదుల దృష్టిని ఆకర్షించిన మరో ముఖ్యమైన సమస్య బాల్య వివాహం. దీని మూలంగా శిశుమరణాల సంఖ్య పెరిగింది. అంతేకాక సమాజంలో అనేక మంది వైధవ్యాన్ని పొందారు. ఆ స్త్రీలకు పునర్వివాహం నిషిద్ధం. విధవా పునర్వివాహోద్యమం ఆంధ్రదేశంలోనేకాక ఇతర రాష్ట్రాల్లో కూడా వ్యాపించింది. ఆంధ్రదేశంలో వీరేశలింగం పంతులు, మహారాష్ట్రలో గోవింద రెనడే, బెంగాల్‌లో విద్యాసాగరుడు, కార్వే, ఈ ఉద్యమాన్ని నడిపారు.

BRAOU

19వ శతాబ్ది పూర్వ దశలో సాంఘిక సంస్కరణోద్యమం ప్రారంభమై స్త్రీలను అభ్యుదయ పథంలో నడిపించడానికి ప్రయత్నించింది. స్త్రీల వ్యక్తిత్వాన్ని అభివృద్ధి పర్చటానికి ఎంతో మంది స్త్రీలు ముందుకు వచ్చి స్త్రీల ఉద్యమానికి ఎంతో కృషి చేశారు. వీరేశలింగం పంతులు స్త్రీ విద్య సమాజ బాధ్యత అని దేశం వారిపట్ల నిర్వర్తించాల్సిన కర్తవ్యమని చెప్పారు. బెంగాల్, మహరాష్ట్ర, ఆంధ్రదేశ్‌లోనూ ఎందరో మేధావులు పత్రికలు ప్రారంభించి సంస్కరణోద్యమానికి పూనుకొన్నారు. 'సత్యశోధక్ సమాజ' స్థాపకుడైన జ్యోతిబా గోవిందరావు పూలే స్త్రీ విద్యకోసం ఎంతో కృషి చేశారు. పండిత రమాబాయ్ సరస్వతి ఆధునిక భారతదేశంలో స్త్రీ విముక్తి ఉద్యమాన్ని, ఉద్యమ పునాదుల్ని నిర్మించిన వ్యక్తి. ఆర్యసమాజ స్థాపకుడైన స్వామి దయానంద సరస్వతి స్త్రీల వివాహ వయోపరిమితిని 16 సంవత్సరాలకు నిర్ణయించాడు. వీరందరి కృషిఫలితంగానే స్త్రీలలో నూతన చైతన్యం ఏర్పడింది. పాశ్చాత్య భావాల ప్రభావం వల్ల భారతీయ సమాజ నిర్మాణంలో అనేక మార్పులు చోటు చేసుకొన్నాయి. స్త్రీల విద్య అంటే స్త్రీలను కేవలం మంచి గృహిణులుగా, ఆదర్శవంతమైన తల్లులుగా తీర్చిదిద్దడానికి అనువైందనే భావం సమాజంలో పేరుకొని పోయింది.

అంటే స్త్రీ పరిస్థితి అంత సంతృప్తికరంగా లేదనిచెప్పవచ్చు. అయితే ఈ సంఘ సంస్కరణోద్యమాలు సాంప్రదాయబద్ధమైన మన విశ్వాసాలను, పాత ఆచరణల పునాదులను బద్దలు కొట్టి భారతీయుల సామాజిక భావాల్లో మార్పు తెచ్చాయి.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 4**

ఎ) స్త్రీల విద్యకు కృషిచేసిన 5 గురు సంఘసంస్కర్తలను పేర్కొనండి.

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

బి) భారతదేశంలో స్త్రీ విముక్తి ఉద్యమానికి పునాదులు వేసిన మొదటి స్త్రీ సంస్కర్త ఎవరు?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 22.5 జాతీయోద్యమంలో స్త్రీల పాత్ర

సంస్కరణోద్యమాల తర్వాత స్త్రీ అభ్యుదయంలో ప్రధాన పాత్ర వహించింది, జాతీయ ఉద్యమంలోనే. ఆనాటి స్త్రీలకున్న చొరవ, ధైర్య సాహసాలు, నాయకత్వ గుణగణాలు, విదేశీ పాలన నుంచీ మాతృదేశానికి స్వాతంత్ర్యాన్ని సమకూర్చుకోవాలనే పట్టుదల స్త్రీలలో ఎంతో ఉత్తేజాన్ని కల్పించింది. ఆ ఉద్యమమే స్త్రీలను ముందడుగు వేయించ గలిగింది. ముఖ్యంగా మధ్య తరగతి స్త్రీలు 'పర్దా' వదలి రావటమే గొప్ప విషయం. ఈ ఉద్యమం పురుషాధిపత్యాన్ని వ్యతిరేకించే ఉద్యమం కాకపోయినా, కుటుంబాలకు కుటుంబాలు జాతీయోద్యమంలో పాల్గొని జాతికీ, దేశానికి పేరు ప్రతిష్ఠలను సంపాదించి పెట్టిన ఉద్యమంగా పేర్కోవచ్చు. గాంధీ నాయకత్వాన సాగిన సహాయ నిరాకరణోద్యమంలో వేల సంఖ్యలో స్త్రీలు పాల్గొన్నారు. ప్రజలు బ్రిటిషు ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ పన్నులు నిరాకరించారు. పల్నాడులో కన్నెగంటి హనుమంతు ఆధ్వర్యంలో సాగిన పుల్లరి వ్యతిరేకోద్యమంలోస్త్రీలు ఎంతో ధైర్యంతోనూ, చొరవతోనూ పాల్గొన్నారు. అట్లే చీరాల - పేరాల ఉద్యమంలో కూడా స్త్రీలు వందల సంఖ్యలో పాల్గొన్నారు. ఇవేకాక, విప్లవ కార్యకలాపాల్లో, సాయుధ పోరాటాల్లో కూడా స్త్రీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మేడమ్ కామా, ప్రీతిలత వాడేకర్, కల్పనాదత్, బీనాదాస్, సునీతి ఘోష్, అరుణా అసఫ్ అలీ మరెందరో వీరవనితలు విప్లవోద్యమాల్లో కృషిచేసారు. రైతాంగ పోరాటాలైన బెంగాల్ తెబాగ ఉద్యమం, తెలంగాణా సాయుధ పోరాటం, మహారాష్ట్ర వర్లి ఉద్యమాల్లో స్త్రీల పాత్ర జాతీయోద్యమాన్ని సుసంపన్నం చేసింది. ఉన్నత, మధ్య తరగతి స్త్రీలు మాత్రమే కాక మన్యప్రాంతాల్లో కూడా స్త్రీలు పురుషులతో సమానంగా పాల్గొని ఎన్నో చిత్రహింసలకు గురైనారు. కొమరం భీము నాయకత్వంలో సాగిన గిరిజన పోరాటంలోస్త్రీలు పాల్గొని తమ చైతన్యాన్ని చూపారు. అట్లే సంతాలులు, భిల్లులు, ముండాలు, ఖోండులు నిర్వహించిన ఉద్యమాల్లో స్త్రీలు నిర్వహించిన పాత్ర శ్లాఘనీయమైంది. రాణి గైడెలూ మణిపూర్‌లో పన్నుల నిరాకరణోద్యమానికి నాయకత్వం వహించింది. "ఆకాశంలో సగం నీవు" అనే చైతన్యం స్త్రీలకు వచ్చింది. రాజకీయాల్లోకి వచ్చిన స్త్రీల చైతన్యం పెరిగి తమ భర్తలలో ఉన్న భ్యూథల్ ధోరణలను ఖండించడం జరిగింది. అంతేకాక తెలంగాణా ఉద్యమంలోగానీ, ఇతర ఉద్యమాల్లో పాల్గొన్న స్త్రీలు ఆ ఉద్యమాల్లో కార్యకర్తలై, విప్లవ దీక్షతో పాల్గొని తమ కర్తవ్యాన్ని నిర్వర్తించ గలిగారు.

నాగరికత, సంస్కృతులు స్త్రీల పరిస్థితులను నిర్ణయించలేవు. ఆ సమాజాన్ని బట్టి కాక ఆ జాతి ఆర్థిక పరిస్థితిని బట్టి అంటే ఒక స్త్రీ ఆర్థికంగా స్వాతంత్ర్యాన్ని పొందిందా లేదా అనే దాన్ని బట్టి సమాజంలో ఆమె నిర్వహించే పాత్రను నిర్ణయించ వచ్చు. ఇది వర్గ సమస్య. స్త్రీ కేవలం పిల్లల్ని కనే యంత్రమైతే, పురుషుడు తన

BRAOU

రంగాన్ని అభివృద్ధి పరచుకుంటాడు. ఆమె అతని సొంత ఆస్థి. మతం, న్యాయసూత్రాల మూలగా స్త్రీపై పెత్తనం చెలాయిస్తాడు. ప్రాచీన ఆధునిక చరిత్రలోని నీతి, నాగరకత అంటే పురుషుని ఆధిక్యతయే. సమాజంలో వీరు అనుసరించే నీతి సూత్రాల్లో ద్వంద్వ ప్రవృత్తి ఉంటుంది. 1789లో జరిగిన ఫ్రెంచ్ విప్లవం స్వేఛ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నినాదాలతో ప్రపంచ మంతా మారుమ్రోగింది. ఈ సమానత్వం, మానవ హక్కుల్ని మూలంగానే స్త్రీ వాద ఉద్యమం ఏర్పడింది.

భారతదేశంలో వచ్చిన స్త్రీ ఉద్యమం ఇతర దేశాల్లో ఏర్పడ్డ ఉద్యమాల కంటే భిన్నమైంది. ఓటు హక్కు కోసం ఆ దేశాల్లో స్త్రీలు పోరాడాల్సి వచ్చింది. దక్షిణ ఐరోపా కాథలిక్ దేశాల్లో ఇంత వరకూ స్త్రీలకు సమాన హోదా ఇవ్వలేదు. మనదేశంలో సాంఘిక, ఆర్థిక, సంస్కరణోద్యమాల్లో భాగంగా ఈ ఉద్యమం ప్రారంభమైంది. అమెరికా, రష్యా తర్వాత రాజకీయ ప్రాబల్యాన్ని స్త్రీ పొందడంలో మనదేశం మూడోదిగా పేర్కొవచ్చు. విద్యావంతులైన స్త్రీలు సమానత్వం కోసం, ఓటు హక్కులను సాధించడం కోసం ఎంతో కృషి చేశారు. భారత్ స్త్రీ మండల్, పూనా సేవా సదన్, భారత స్త్రీ సంఘం, క్రైస్తవ యువతీ సంఘం, సరోజినీ దేవీ మహిళా సంఘం వంటి సంఘాలెన్నో భారత స్త్రీలను ఉత్తేజ పరచాయి. అనిబీసెంట్, శ్రీమతి సరోజినీ నాయుడు, డాక్టర్ ముత్తులక్ష్మి రెడ్డి ఈ ఉద్యమంలో పేరెన్నికగన్న స్త్రీలు.

ఎప్పుడైతే మాతృస్వామిక వ్యవస్థను కూలదోసి పితృస్వామిక వ్యవస్థ ముందంజ వేసిందో ఆనాటి నుంచీ సమాజంలో స్త్రీ ద్వితీయ స్థానానికి నెట్టబడింది. ఏంగిల్స్ అన్నట్లు, "మాతృస్వామిక హక్కును స్త్రీ కోల్పోవడమనేది ప్రపంచంలో చారిత్రక విఫలంగా పేర్కొవచ్చు". ఆనాటి నుండీ స్త్రీ అణచివేతకు గురైంది. ఆమె అతనికి దాసి. కామతృష్ణను తీర్చే బానిస. పిల్లలను కనే యంత్రం. స్త్రీకి విముక్తి రావాలంటే ఉత్పత్తిలో ప్రధాన పాత్ర వహించాలి. గృహ బాధ్యతల కోసం తక్కువ వ్యవధిని వెచ్చించాలి. అంటే స్త్రీ పూర్తిగా సమాజంలో మార్పు చెందితేనే విముక్తి సాధ్యమౌతుంది.

## అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 5

1. స్త్రీల అభివృద్ధికి జాతీయోద్యమం ఏవిధంగా బాటలు వేసిందో రాయుము.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

2. ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీలు పాల్గొన్న ఉద్యమాల్ని తెల్పుము.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

3. స్త్రీలు పాల్గొన్న గిరిజనోద్యమాలు ఏవి?

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

BRAOU

## 22.6 స్త్రీ విముక్తి ఉద్యమం

భారతదేశంలో స్త్రీ విముక్తి ఉద్యమాన్ని అవగాహన చేసుకోవాలంటే అంతర్జాతీయంగా స్త్రీ ఉద్యమం ఎలా కొనసాగిందో తెలుసుకోవాలి. 1871లోనే చారిత్రకంగా జరిగిన పారిస్ కమ్యూన్‌లో అన్ని రంగాలకు చెందిన స్త్రీలు ధైర్యంతో పోరాడి విప్లవాన్ని సాధించారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న స్త్రీల పేర్లు చరిత్రలో లభించలేదు. ఫ్రాన్స్‌లో 1789 ఫ్రెంచ్ విప్లవానికి ముందే స్త్రీలు హక్కుల కోసం పోరాడారు. క్లారాజడ్కిన్ హక్కుల సమానత్వం కోసం పోరాడిన ప్రథమ స్త్రీ. 1918 మార్చి 8వ తేదీని అంతర్జాతీయ స్త్రీ దినంగా ప్రకటించారు. లెనిన్, స్త్రీలు ద్వితీయ స్థానంలో ఉండటానికి కారణం పురుషులతో సమానమైన స్థానాన్ని చట్టం ప్రసాదించక పోవడమేనని అన్నాడు. అంతేకాక వారు గృహబానిసలు. వంటింటి కుందేళ్లు. 1960 అంతర్జాతీయ దినం స్వర్ణోత్సవాన్ని జరుపుకున్నది. ఇంగ్లండులోని స్త్రీలు 1928లో ఓటు హక్కును సంపాదించారు. 'ఐస్‌లాండ్‌లో 1915', 'ఫిన్‌లాండ్‌లో 1906', 'డెన్మార్క్‌లో 1915', 'న్యూజిలాండ్ 1893', 'ఆస్ట్రేలియా 1902', 'జర్మనీ, పోలెండ్ 1919', 'యు.యస్.ఎ. 1920', 'ఫ్రాన్స్ 1944', 'ఇటలీ 1945', 'స్విట్జర్లాండ్ 1972'ల్లో స్త్రీలు ఓటు హక్కును సంపాదించారు.

భారతదేశం విషయానికొస్తే, స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగం పౌరులందరికీ స్త్రీ పురుష వివక్ష లేకుండా సమానత్వాన్ని ప్రాథమిక హక్కుగా కల్పించింది. న్యాయ పరిరక్షణలో, ఉపాధి విషయాల్లో సమానావకాశాలను ఇవ్వడం ద్వారా స్త్రీలకు పురుషులతో సమాన ప్రతిపత్తిని కల్పించటమే కాక, స్త్రీలను తమ హక్కులపట్ల జాగృతం చేసింది. 1950 నుండి 1955 వరకు అమలుపర్చిన హిందూకోడ్‌లోని అనేక చట్టాలు హిందువుల్లో వివాహ వ్యవస్థ విడాకులు, దత్తత, వారసత్వం అనే అంశాలపై అనేక సవరణలు చేశాయి. వయోజన ఓటింగ్ విధానం స్త్రీలకు ఓటు హక్కు కల్పించింది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు స్త్రీల అభ్యున్నతికై తమ అంకితభావాన్ని ప్రకటించాయి. జాతీయ స్త్రీ సంక్షేమ సంస్థ స్త్రీల అభివృద్ధి కోసం స్థాపించబడింది.

స్త్రీ ఉద్యమంలో చెప్పుకోదగిన మార్పు 1970 దశాబ్దం చివరి భాగంలో వచ్చిందని చెప్పవచ్చు. ఈ దశాబ్దకాలంలో అనేక స్త్రీల సమస్యలు ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకు రాబడ్డాయి. బీహార్, గుజరాత్‌లో జరిపిన ధరల పెరుగుదల వ్యతిరేక ఉద్యమాలు, నవ నిర్మాణ యువజన ఉద్యమాలు, మహారాష్ట్రలోని రైతాంగ ఉద్యమాలు, ఆంధ్ర ప్రదేశ్‌లోని సారా వ్యతిరేక ఉద్యమం అని చెప్పవచ్చు. అనేక స్త్రీ సంఘాలు స్త్రీల ఉద్యమంకోసం వెలిశాయి. ప్రజాసంస్థలైన అస్సాంలోని నారిముక్తి సమత, కార్మిక సంఘాలైన 'సేవా' సేవాసంస్థలైన 'సహేలి', 'సఖి కేంద్రా'లు స్త్రీ ఉద్యమాన్ని సమర్థవంతంగా కొనసాగిస్తున్నాయి.

BRAOU

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 6

1. ప్రపంచంలో స్త్రీ విముక్తికి గల చారిత్రక నేపథ్యాన్ని వివరించండి.

............................................................................................................................

............................................................................................................................

............................................................................................................................

2. సమానత్వం కోసం పోరాడిన ప్రథమ మహిళ.

అ) క్లారా జడ్కిన్

ఆ) అనిబీసెంట్

............................................................................................................................

## 22.7 బీజింగ్ సమావేశం

ఐక్యరాజ్య సమితి 1975 జూలై తర్వాత ఒక దశాబ్ద కాలాన్ని అంతర్జాతీయ స్త్రీ దశాబ్దంగా ప్రకటించింది. 1985 జూలైలో ప్రపంచ దేశాలన్నీ ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిన ప్రభుత్వేతర సంస్థలు (Women's NGOs) నైరోబిలో సమావేశమై స్త్రీల అభివృద్ధిని సమీక్షించడానికి అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అంతకు ముందే వివిధ దేశాల్లో ఎన్నో సమావేశాలు జరిగాయి. అందులో భాగంగానే భారతదేశంలో సమావేశాలు జరిగాయి. వ్యక్తులు, సముదాయాలు, గ్రామీణస్థాయిలో ఉన్న కార్యకర్తలు, పరిశోధకులు స్త్రీల అణచివేతను, లైంగిక దోపిడీని గూర్చి ఆలోచించడం మొదలు పెట్టారు. 'సమానత్వం వైపుకు' అన్న పత్రం భారతదేశ స్త్రీల పరిస్థితులకు సూచిక. భారతదేశంలో జరిగిన అన్ని సమావేశాల్లోనూ ప్రధానమైంది బొంబాయి నగరంలోని యస్.ఎన్.డి.టి. విశ్వవిద్యాలయంలో జరిగిన సమావేశం. భారతదేశ స్త్రీ ఉద్యమ దశాబ్దం సాధించిన సమీక్ష ఇందులో అన్ని రాష్ట్రాల ప్రతినిధులు, అందులోనూ క్రియాశీలురు, పరిశోధకులు, ప్రభుత్వేతర సంస్థల్లో పనిచేసే వారందరూ పాల్గొన్నారు. వీరు అనేక విషయాలను చర్చించారు. ఈ సమావేశం భారతదేశంలోని స్త్రీల స్థితిగతులకు ఒక దర్పణం.

ఒక దశాబ్దం తర్వాత 1995లో బీజింగ్ నగరంలో సెప్టెంబర్ 4 నుంచి 15 దాకా అంతర్జాతీయ మహిళా సభలు జరిగాయి. ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థల మహిళా ప్రతినిధులు ఈ సభల్లో పాల్గొన్నారు. మహిళాభ్యుదయంలోనే ఇది ఒక మైలు రాయిగా పరిగణించ వచ్చు. వివిధ దేశాల మహిళలు ఈ సభల్లో పాల్గొని మహిళా లోకం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను కూలంకషంగా చర్చించుకొని నిగ్గు దేల్చాలని ఆ సమావేశాలకు వెళ్ళారు. ఈ నిగ్గు తేల్చడానికి నిజాయితీ, నిబద్ధత అవసరమని మానవాళిలోనే సగభాగమైన స్త్రీలు ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. 1945లో ఐక్యరాజ్య సమితి చార్టర్‌లో మౌలికమైన మానవ హక్కులను గూర్చి, స్త్రీ, పురుషుల సమానత్వాన్ని గూర్చి నిర్ద్వందంగా ప్రకటించి, స్త్రీ హోదాకు అభ్యున్నతికి ప్రత్యేక కమీషన్‌ను నెలకొల్పింది. మానవుల మధ్య వర్ణ, జాతి వివక్షతలు ఉండరాదని ప్రతి మనిషికీ స్వేచ్ఛను, హక్కులను అనుభవించడానికి సమానమైన అర్హత ఉండాలని ఉద్ఘాటించడమే స్త్రీల హక్కుల విషయంలో కొత్త పరవడిని ఏర్పరచింది. దానికోసమే కోపెన్ హేగెన్‌లో 1980లో జరిగిన రెండో ప్రపంచ మహిళా సమావేశం కానీ, 1985లో జరిగిన నైరోబి మూడో సమావేశం కొంతవరకూ రాజకీయ, సాంఘిక, ఆర్థిక రంగాల్లో స్త్రీలు చురుగ్గా పాల్గొనడానికి నూతనమైన ఎత్తుగడలు ఏర్పరచడం జరిగింది. ఆ సత్ఫలితాలను సమీక్షించడానికే బీజింగ్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్త్రీ నిర్వహించాల్సిన పాత్ర విషయంలోనూ, స్త్రీ స్వాతంత్ర్య ప్రతిపత్తి లోనూ అగ్రగణ్యమైన సర్వే ప్రారంభమైంది.

బీజింగ్ మహాసభల్లో 12 ముఖ్యాంశాలు ఉన్నాయి. అవి :

1. మహిళల ఆర్థిక దుస్థితిని తొలగించడం.
2. విద్యావకాశాలను మెరుగు పర్చటం.
3. ఆరోగ్య, రక్షణ విషయంలో అసమానతలను తొలగించడం.
4. స్త్రీల పట్ల హింసను రూపుమాపడం.
5. రక్షణ, ఇతరత్రా సంఘర్షణల విషయాల్లో తగు చర్యలను తీసుకోవడం.
6. ఆర్థిక నిర్ణయాలు, విధానాలు, ఉత్పాదక ప్రక్రియల విషయంలో స్త్రీ భాగ స్వామ్యాన్ని నిర్ణయించి, అసమానత్వాన్ని తొలగించడం.
7. వివిధ స్థాయిల్లో, అధికార పంపిణీ, నిర్ణయాకరణ విషయాల్లో స్త్రీ పురుషుల మధ్య అసమానత్వాన్ని తొలగించడం.
8. స్త్రీ అభ్యుదయం విషయంలో కుంటుపడ్డ యంత్రాంగాన్ని సవరించడం.
9. స్త్రీల హక్కులను జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తించి, చైతన్య రాహిత్యాన్ని తొలగించి, నిబద్ధతను ఏర్పరచడం.



BRAOU

10. సామాజిక అభ్యున్నతికి స్త్రీలు నిర్వహించే పాత్రను ప్రచార సాధనాల ద్వారా వ్యక్తీకరించడానికి అవకాశాన్ని కల్పించడం.

11. ప్రకృతి వనరులు, పర్యావరణ పరిరక్షణలో స్త్రీల క్రియాశీలక పాత్రను గుర్తించడం.

12. ఆడపిల్ల (Female Child) కు సంబంధించిన సమస్యల్ని చర్చించడం.

ఈ పన్నెండు అంశాలకు సంబంధించిన లోటుపాట్లను సవరించి అభివృద్ధిని సాధించడమే బీజింగ్ మహాసభల ప్రధాన ఆశయం.

ఈ సమావేశాలకు గెర్ట్రూడ్ మంగేలా సెక్రటరీ జనరల్. ఆమె "స్త్రీ నాయకత్వం వహిస్తే ప్రపంచాన్నే మారుస్తుంది. అయితే ఈ మార్పులో పురుషులు కూడా సహకరించాలనీ, అప్పుడే సమానత్వం సిద్ధిస్తుంది." అన్నారు. "ప్రపంచ మహిళలందరూ ఏకంకండి" అని చాటాల్సిన అవసరం ఆసన్నమైంది.

అందుకే బీజింగ్ సమావేశం తరువాత దక్షిణ ప్రాంతీయ సదస్సును హైదరాబాద్‌లో 1995 డిసెంబర్ 9 నుండి 11 వరకు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో :

"బంధనాలు ఛేదిద్దాం ముందుకు అడుగు వేద్దాం....
మన హక్కుల సాధనకై ఉద్యమించి లేద్దాం....
వ్యక్తిగతం ఏదీలేదూ అంతా రాజకీయమని
వంటింటి కుండనుంచీ భూగోళాన్నందు కుందాం
బీదరికం, అణచివేత, అన్యాయాన్ని ఎదిరించే
సమసమాజ, నవసమాజ నిర్మాతలం మనమేలే!"

అని అస్మిత అనే మహిళల రిసోర్స్ కేంద్రం వారు ఉద్వేగంగా పాడారు.

భారతదేశం నుండి బీజింగ్ సమావేశానికి హాజరైన కార్యాచరణ సంఘం నేడు నేషనల్ అలయన్స్ ఫర్ ఉమెన్ (National Alliance for Women) గా మారింది. ఈ సమావేశంలో స్త్రీలు ఎదుర్కొంటున్న రకరకాల సమస్యలనేగాక, ముఖ్యంగా హరిజన, గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్ని గూర్చి కూడా విపులంగా చర్చించి ఎన్నో తీర్మానాలను చేయడం జరిగింది. అభివృద్ధి ప్రణాళికలు మహిళల్లో బీదరికాన్ని పెంచడానికి ఎలా కారణమవుతున్నాయనేది కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. దళిత, గిరిజన మహిళలు ఎదుర్కొంటున్న అత్యాచారాలకు స్వస్తి పలకాలనీ ఈ మహిళల వెనుకబాటు తనం పోవడానికి వృత్తి విద్య; సాంకేతిక, నైపుణ్యం గల విద్యాసంస్థలలో వీరికి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, గ్రామీణ స్త్రీల గూర్చి ప్రత్యేక శ్రద్ధను ప్రభుత్వం తీసుకోవాలనీ, స్త్రీ సమస్యలంటే కేవలం స్త్రీలకు ప్రత్యేకమైన సమస్యలున్నాయనే దృష్టిపోయి, సమాజంలో ఉన్న సమస్యలన్నీ స్త్రీ సమస్యలే అనేటట్లు చూడాలని ఈ సమావేశం తీర్మానించడం జరిగింది.

21వ శతాబ్దంలో అడుగుపెడుతున్న మనం ఇంకా బాల్య వివాహాల్ని చూస్తున్నాం. సాంఘిక, ఆర్థిక, రాజకీయ, మత, వర్గ, వర్ణ విషయాల్లో ఎంతో హింసను మహిళలు అనుక్షణం ఎదుర్కొంటున్నారు. ఏ పత్రిక చూసినా కన్పించేవి బలాత్కారాలు, స్త్రీల ఆత్మహత్యలు, లైంగిక హింసలు, శారీరక చిత్రహింసలు, భ్రూణ హత్యలు రోజురోజుకూ హెచ్చుపెరుగుతున్నాయి. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన సర్వేలో తమకు పుట్టబోయే బిడ్డ మగపిల్లవాడే కావాలని కోరడం, దీనికోసం ఎంతో మంది భ్రూణ హత్యలకు తలపడటం ఇవన్నీ స్త్రీల పట్ల జరిగే అత్యాచారాలకు మచ్చుతునకలు మాత్రమే.

BRAOU

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 7**

1) బీజింగ్‌లో నాల్గవ అంతార్జాతీయ మహిళా సభలు జరిగిన సంవత్సరం ఏది

ఎ) 1915

బి) 1980

సి) 1985

డి) 1995

## 22.8. స్త్రీ అధ్యయన ప్రారంభం

స్త్రీల అభివృద్ధి కార్యక్రమంలో ఇంకో ముందడుగు ఏమంటే దాదాపు అన్ని విశ్వవిద్యాలయాల్లో ఒక ప్రత్యేక అధ్యయన విషయాంశంగా స్త్రీల అధ్యయనాలను ప్రారంభించడం స్త్రీలకు సంబంధించి పరిశోధనలు కూడా నిర్వహిస్తున్నారు. ఏ కొద్ది మందినో తప్ప యుద్ధాల్లో, పోరాటాల్లో, ఉద్యమాల్లో పాల్గొన్న స్త్రీలను చరిత్రలో ప్రస్తావించబడలేదు. సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో స్త్రీ నిర్వహించిన పాత్ర ఎట్టిది? స్త్రీ పాత్ర కేవలం సంక్షేమ సంబంధమైందేకాని, అభివృద్ధి సంబంధమైంది కాదని, ప్రణాళికా వేత్తలు, సాంఘిక శాస్త్రవేత్తలు ఎందుకు ఆలోచించారు? భారతదేశ సామాజికాభివృద్ధిలో స్త్రీలు నిర్వహించిన పాత్ర ఎట్టిది? వారు నిర్వహించిన పాత్రలు వారి హోదాకు, గౌరవానికి తగినట్లుగా ఉన్నవా? ఈ సమస్యలనూ, అంశాలన్నింటిని పరిశోధకులు స్త్రీ ఉద్యమాల నేపథ్యంలో విశ్లేషించాల్సి ఉంది.

స్త్రీల అవసరాలు, ఆధునిక కాలంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి, సామాజికంగా వచ్చే మార్పుల నేపథ్యంలో స్త్రీల పాత్ర అనే అంశాలపై పరిశోధకులు దృష్టి కేంద్రీకిస్తున్నారు. స్త్రీలకు సంబంధించిన పరిశోధనాంశాలు కింది విధంగా వున్నాయి.

1) సామాజిక, చారిత్రక, సాంస్కృతిక నేపథ్యంలో స్త్రీల పాత్ర.

2) సమాజంలో స్త్రీలపాత్రకు సంబంధించిన చారిత్రక, సిద్ధాంతపర దృక్కోణాలు

3) జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో స్త్రీల పాత్ర, స్త్రీల హోదాపై వాటి ప్రభావం

4) సిద్ధాంతీకరణను బట్టి, భావజాల వరస క్రమాన్ని బట్టి సమకాలీన **పరిస్థితుల్లో** ఉత్పన్నమవుతున్న మార్పులను బట్టి, సాంఘిక, జాతీయ అభివృద్ధి కార్యక్రమాల్లో ఉన్న ప్రాముఖ్యాన్ని బట్టి, పరిశోధనలు కొనసాగాల్సి ఉంది. ప్రధానంగా మానవ హక్కులు, స్త్రీలపై సాంఘిక అణచివేత, జనాభా విధానం, ప్రణాళికలు, దారిద్ర్యానికి సంబంధించిన అంశాలు, నిరుద్యోగ సమస్య, విద్య, ఆరోగ్యం, అభివృద్ధి కార్యక్రమాలలో వారి భాగస్వామ్యం మొదలైన అంశాలు స్త్రీల అధ్యయన కార్యక్రమంలో ప్రధానమైనవి.

కార్మిక శక్తి విషయంలో ఆర్థిక శాస్త్రవేత్తలు స్త్రీల పాత్రలను గూర్చి వివరించారు. అయితే సరైన ఆధారాలు లభ్యం కానందువల్ల పురుషులతో **పోల్చిచూసి** స్త్రీల పాత్రను నిర్ణయించడం కష్టమైంది. పైగా ఆర్థిక కార్యక్రమంలో స్త్రీల భాగస్వామ్యం అనేది ఆ సమాజం సాంస్కృతిక ధృక్పథాలపై ఆధారపడి ఉంటుంది. సమాజంలో మార్పులు వస్తేనే తప్ప స్త్రీల విద్య, ఉద్యోగాల్లో మార్పులు సంభవించవు. దానికి తోడు గ్రామీణ స్త్రీలు దైనందిన కార్యక్రామాల్లో వ్యవసాయోత్పత్తిని పెంచడానికి ఏ విధమైన పాత్రను వహిస్తున్నారు అన్నది కూడా చాలా ప్రధానమైన సమస్య. **'పనికి తగ్గ వేతనం'** అనే చట్టాన్ని స్త్రీలకు అన్వయించక తక్కువ వేతనం, తక్కువ నైపుణ్యం ఉన్న ఉద్యోగాల్లో చేర్చుకొని వివక్ష చూపిస్తున్నారు. కుటీర పరిశ్రమల మూలంగా శ్రమభారం పెరిగినందువల్ల స్త్రీల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం. అట్లే స్వశక్తితో చేసే ఉద్యోగాల్లో పురుషుల ఆధిపత్యం ఉండటం. ఇలాంటి అనేక రకాల సమస్యను స్త్రీ దైనందిన జీవితంలో అనుభవిస్తున్నది. ఈ సమస్యలను గూర్చి సూక్ష్మంగానూ, స్థూలంగానూ పరిశీలించాలి.



BRAOU

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 8**

1. స్త్రీల అధ్యయన ప్రాముఖ్యాన్ని గూర్చి క్లుప్తంగా వర్ణించండి.

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 22.9. పితృస్వామ్యం

స్త్రీల నిత్యజీవితంలో పితృస్వామ్యం మూలంగా ఎన్నో రకాలైన వివక్షకు, అగౌరవాలకు, అవమానానికి, నియంత్రణకు, హింసలకు అణచివేతకు గురౌతున్నారు. ఈ హింస కుటుంబాలకు సంబంధించినది. పనిచేసే ప్రదేశానికి సంబంధించినది, సమాజానికి చెందిందిగా కూడా పరిగణించవచ్చు. ఉదాహరణకు, మగపిల్లవాడు జన్మించాలనీ, అబ్బాయిలు, అమ్మాయిల పెంపకం విషయంలో చూపే వివక్ష, ఆడపిల్లలకు చదువుకోవడానికి అవకాశాలు లేకుండుట, ఆస్థిహక్కు, వారసత్వపు హక్కు వీటన్నింటిలో పురుషుని పెత్తనం అడుగడుగునా కన్పిస్తూనే ఉంటుంది. అల్లే స్త్రీల శరీరాలపై, లైంగికత్వంపై, పునరుత్పత్తి హక్కులపై పురుషులు పెత్తనాన్ని చెలాయిస్తారు. ఈ నియంత్రణ ప్రదేశాన్ని బట్టి, కాలాన్ని బట్టి, వ్యక్తుల దృక్పథాలను బట్టి మారుతూ ఉంటుంది. సిల్వియా వాల్బీ అనే స్త్రీవాది "సమాజంలో ముఖ్యమైన సంస్థలు అంటే, కుటుంబం, మతం, ప్రచార సాధనాలు, చట్టం మొదలైనవి పితృస్వామ్య విధాన నిర్మాణానికి మూల స్థంభాల వంటివని పేర్కొన్నది." దానికి తోడు పురుషాహంకారాన్ని స్త్రీలు అలవాటుగా. సహనంతో, ఓర్పుతో ఆమోదిస్తున్నారు. తమదంటూ ఏమీలేక డూడూ బసవన్నల్లాగా తలలూపడం వారికి సహజమే. మేరీడాలీ అనే మరో స్త్రీవాద సిద్ధాంత వేత్త భారతదేశంలో సతీసహగమనం, చైనాలో స్త్రీల పాదాలను కట్టివేయటం, ఆఫ్రికాలో యువతుల అవయవాలను కత్తిరించడం, యూరప్ 'పునర్వికాస' కాలంలో స్త్రీలను మంత్రకత్తెలనే పేరుతో చంపివేయడం, అమెరికాలో మానసిక చికిత్స పేరుతో ఆడపిల్లల్ని చంపడం వంటివి కోకొల్లలుగా పేర్కొవచ్చు. అంతేగాక లైంగిక అత్యాచారాలు, అవమానాలు, గర్భస్థ శిశువుల హత్య, వరకట్నచావులు, భార్యను కొట్టడం, సాంఘిక, ఆర్థిక అణచివేతలు లెక్కలేనన్ని జరుగుతూనే ఉన్నాయి.

స్త్రీలు అభివృద్ధి చెందలేదని చెప్పడం కాదు. వారికి సమాజంలో ఉన్న విలువ ఏమిటి? ఆ విలువ కట్టే హక్కు ఎవరికి ఉందనేది ప్రధానమైన సమస్య. అయితే పితృస్వామ్యం చరిత్రలో ఎప్పుడూ ఒకే విధంగా ఉండదు. స్త్రీ పురుషుల సంబంధాల్లో ఎన్నో మార్పులు వస్తున్నాయి. ఈ పురుషాధిక్యతను కుటుంబ స్థాయి నుంచీ అంతర్జాతీయ స్థాయి దాకా ఎదుర్కొంటూ, ఎత్తుగడలను నిర్మించుకుంటూ ముందుకు అడుగిడాలి. వీటికోసం ఎన్నో ఆందోళనలు జరుగుతున్నాయి. ఎందరో సిద్ధాంత వేత్తలు ప్రత్యామ్నాయ రూపాలను ప్రతిపాదిస్తున్నారు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 9**

1. స్త్రీ–శిశువు ఎడల సమాజంలో చూపుతున్న వివక్షా పద్ధతులు ఏవి?

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 22.10 విద్యా, ఆరోగ్యం, ఉద్యోగం విషయాల్లో స్త్రీల అభివృద్ధి

స్త్రీల అభివృద్ధి అంటే విద్య, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల్లో జరగాల్సిన అభివృద్ధి. అభివృద్ధి అనే పదానికి అర్థం మారుతూ ఉంటుంది.

BRAOU

సామాజిక మార్పుకు విద్య మౌళికాంశం. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో స్త్రీ పురుషు లిరువురూ ఒకే రకమైన నైపుణ్యాన్ని సంపాదించినా స్త్రీల నైపుణ్యాన్ని సమాజం ఎక్కువగా ఉపయోగించుకోలేక పోతుంది. స్త్రీ విద్య శాతం పురుషులతో పోల్చినపుడు, ఇంకా సగమే ఉండటం ఎంత అన్యాయమో ఆలోచించాలి.

స్త్రీల ఆరోగ్యం అంటే తల్లి ఆరోగ్యమే గుర్తుకు వస్తుంది. అంటే తల్లులు కాని స్త్రీలకు అనారోగ్యం రాదన్నమాట! ఆరోగ్య సంరక్షణ విషయంలో తల్లి - పిల్లల (Mother and Child) ఆరోగ్యం గురించే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. కేవలం పిల్లలుగన్న తల్లులు మాత్రమే గాక మొత్తం స్త్రీలందరూ ఆరోగ్య సంరక్షణ పొందే హక్కు కలిగి యుండాలి. ప్రభుత్వ పథకాల్లో బాల కార్మికులకు పునరావాసం కింద విద్యను గరపడానికి రోజుకు రూ.2.50 పైసలు కేటాయించడం ఎంత వరకూ సమంజసం? ఆ బిడ్డకు పోషక ఆహారాన్నివ్వాలంటే, కనీస ఆరోగ్య వసతులను ఏర్పరచాలంటే సాధ్యమౌతుందా? అందులోనూ ఆడపిల్లల పరిస్థితి మరీ అధ్వాన్నం. 1978లో భారత రిజిస్ట్రార్ జనరల్ జరిపిన సర్వేలో ప్రతి 1000 మంది బాలురలో 132 మంది బాల్యంలోనే మరణిస్తుండగా బాలికల్లో 148 మంది చనిపోతున్నారు. దానికి తోడు ఆడపిల్లలు పుట్ట కుండానే భ్రూణ హత్యలు పాలు చేస్తుంటే వారి సంఖ్య ఎంత ఉంటుంది? పైగా, ఈ నాటికీ వెనక బడ్డ తరగతుల్లోనూ, దళిత కుటుంబాల్లోనూ బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. 12, 13 సంవత్సరాలకే తల్లి అయ్యే పసిపాప జీవితాంతం ఆరోగ్యంగా ఎలా ఉండగలదు. ఈ సమస్యలను ప్రభుత్వం గుర్తిస్తుందన్న ఆశ రోజు రోజుకూ క్షీణిస్తుంది. కనీసం స్త్రీ సంఘాలైనా సర్వేలు జరిపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ఎంతో అవసరం.

భారతదేశం పేద దేశం కాదు. అయితే భారతీయుల్లో దారిద్ర్యరేఖకు ఇంకా అడుగున అష్టకష్టాలను అనుభవించే వారు ఎందరో ఉన్నారు. అంటే సంపద ఏకొద్దిమంది చేతుల్లోనో నిక్షిప్తమై ఉంది. క్రైస్తవ వైద్య కళాశాల నిపుణురాలు సారమ్మ థామస్ ఈ విధంగా తెల్పారు. "పేదరికంలో మగ్గే జాతుల్లో ఆడపిల్లలను పెంచడం చాలాకష్టం. చాలా కుటుంబాల్లో ఆడపిల్లలు ఇద్దరో, ముగ్గురో పుట్టడం అరిష్టంగా భావిస్తున్నారు. అటువంటి పిల్లలను "అక్కి" (అనవసరం), "కౌరి" (చేదు) అని పిలుస్తారు. దారిద్ర్యం, నిరక్షరాస్యత, అనారోగ్యాలకు ఆడపిల్లలకు అన్యోన్య సంబంధం ఉందని ఆమె చెప్పారు.

ఇక ఉద్యోగ విషయంలో, స్త్రీలు వ్యవస్థీకృత రంగంకంటే అవ్యవస్థీకృత రంగంలోఎక్కువ పని చేస్తున్నారు. నిర్వహణ బాధ్యతను వహించే వారి సంఖ్య అతి స్వల్పం. వ్యవసాయ రంగంలో స్త్రీ, పురుషులు ఇరువురూ సమానంగా పని చేస్తున్నప్పటికీ వేతనాల్లో వ్యత్యాసం ఉంది. అంతర్జాతీయ కార్మిక సంఘం నిర్వహించిన సర్వేలో పురుషులకంటే స్త్రీలకే నిశిత దృష్టి ఉందని తెలియచేసింది. ఉన్నత వర్గాల్లో వ్యవసాయ విషయాలు తెలిసినప్పటికీ ఆ స్త్రీలను బయటకు వెళ్లనీయరు. వ్యవసాయదారులైన స్త్రీలు, స్త్రీ ఉద్యమాలు, విద్యాంతులు, రాజకీయ పార్టీలకు చెందిన మహిళలు, మధ్య తరగతి స్త్రీలు ఏకమై మహిళా సంస్థలను ఏర్పరచుకుంటే తప్ప స్త్రీల విషయాల్లో మార్పురాదు. శ్రమకు తగ్గ వేతనం, వరకట్నం, భార్యను కొట్టడం వంటి లైంగిక హింస, అత్యాచారాలను అణచివేయటం, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరిపాలి. స్త్రీ ఉద్యమానికి సంబంధించి ఒక విప్లవం రావాలి. సామాజిక ఉత్పత్తిలో ఆమెకు భాగస్వామ్యం ఉండాలి. రాజకీయంగా, గ్రామీణ స్థాయి నుంచీ కేంద్ర ప్రభుత్వం వరకూ అన్ని స్థాయిల్లోనూ సభ్యత్వం ఉండాలి. ఈనాడు స్త్రీలందరూ విద్యావంతులు కారు. కాబట్టి వీరికి రాజకీయాల్లో పాల్గొనడానికీ, నాయకత్వం వహించడానికీ అవకాశం ఎంతవరకూ సాధ్యం అనే ప్రశ్న వేసుకొన్నా, విద్యావంతులైన మహిళలు దీన్ని ఒక సవాలుగా తీసుకొని గ్రామస్థాయి నుంచీ సమావేశాల మూలంగానూ, జాతర్ల మూలంగానూ, సాధారణ సంభాషణల్లో వాళ్లకు చైతన్యాన్ని ఉత్సాహాన్ని కల్గించాలి. సమాజంలో సగభాగమున్న స్త్రీలు ఉద్యమిస్తే తప్ప దేశాభివృద్ధి జరగదు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 10**

1. స్త్రీల జీవితాన్ని మెరుగుపరచటానికి గల అభివృద్ధి కార్యక్రమాలేవి?

........................................................................................................................................

........................................................................................................................................

........................................................................................................................................

## 22.11 సారాంశం

ప్రాచీన కాలం నుంచీ స్త్రీల అభివృద్ధి క్రమాన్ని పరిశీలించినట్లైతే స్త్రీల హోదా, గౌరవం సమాజంలో తక్కువ స్థానంలోనే ఉందని చెప్పవచ్చు. ఒకనాడు వ్యవసాయాన్ని ప్రారంభించి ఉత్పత్తిని సాధించగల్గిన స్త్రీ రానురాను పిల్లల్ని కనడం, పెంచడం, గృహానికి మాత్రమే పరిమితమవ్వడం వంటి బాధ్యతలనే వహించేది. అయినప్పటికీ లోపాముద్ర, విశ్వావర, ఘోష, శచి, సులభ మైత్రేయి, గార్గి వంటి పండితులు వేద వేదాంగాల్లో చర్చించి తమ పాండిత్యాన్ని చూపారు.

మధ్యయుగంలో స్త్రీల అభివృద్ధి చాలా తక్కువ. మధ్యయుగ హైందవ సమాజ ప్రతిస్పందనయే భక్తి ఉద్యమం. 19వ శతాబ్దంలోని మన, సాంఘిక పరిస్థితులు స్త్రీని మరీ అధ్వాన్న స్థితికి దిగజార్చాయి. సమాజంలో స్త్రీ అక్షరాల బానిస. 19 వ శతాబ్ది పూర్వదశలో సాంఘిక సంస్కరణోద్యమం ప్రారంభమై స్త్రీలను అభ్యుదయ పథానికి నడపడానికి ప్రయత్నించింది.

భారతదేశంలో వచ్చిన స్త్రీ ఉద్యమం ఇతర దేశాల్లో ఏర్పడ్డ ఉద్యమాల కంటే భిన్నమైంది. భారతదేశంలో స్త్రీ విముక్తి ఉద్యమాన్ని అవగాహన చేసుకోవాలంటే అంతర్జాతీయంగా స్త్రీ ఉద్యమం ఎలా కొనసాగిందో తెలుసుకోవాలి. ఐకరాజ్యసమితి 1975 జూలై తర్వాత ఒక దశాబ్ద కాలాన్ని అంతర్జాతీయ స్త్రీ దశాబ్దంగా ప్రకటించింది. 1995లో బీజింగ్ నగరంలో సెప్టెంబర్ 4 నుండి 15 దాకా అంతర్జాతీయ మహిళా సభలు జరిగాయి.

స్త్రీల అభివృద్ధి కార్యక్రమంలో ఇంకో ముందడుగు విశ్వవిద్యాలయాల్లో స్త్రీల సమస్యల్ని అధ్యయన విషయంగా ఏర్పర్చడం. స్త్రీల నిత్యజీవితంలో పితృస్వామ్యం మూలంగా ఎన్నోరకాలైన వివక్షకు, అగౌరవాలకు, అవమానానికి, నియంత్రణకు, హింసలకు, అణచివేతకు గురౌతున్నారు.

మార్పు పురుషుల్లో ఎంత అవసరమో, స్త్రీల్లో కూడా అంతే అవసరం. సాధారణ మార్పుకు విద్య మౌలికాంశం. స్త్రీ అభివృద్ధి కార్యక్రమంలో విద్య, ఆరోగ్య, ఉద్యోగం వంటివి ప్రధానాంశాలు.

## 22.12 అవగాహన ప్రశ్నలకు జవాబులు

**అభ్యాసం 1.**

1) స్త్రీలు పనిలో ఇతర బాధ్యతల్లో పాల్గొనడం, ఉద్యమాల్లో, పోరాటాల్లో, చర్చల్లో పాల్గొనడం మొదలైనవి.

2) రాజారాంమోహన్‌రాయ్

**అభ్యాసం 2.**

1) గార్గి

**అభ్యాసం 3.**

1) పర్దా 2) సతి 3) వ్యభిచారం 4) మతపరమైన మూఢనమ్మకాలు.

BRAOU

**అభ్యాసం 4.**

I 1) రాజారాంమ్మోహన్‌రాయ్

2) విద్యాసాగర్

3) రెనడే

4) పూలే

5) కార్వే

6) వీరేశలింగం

7) నారాయణ గురు

II 1) పండిత రమాబాయ్

**అభ్యాసం 5**

1) 1) భారత జాతీయోద్యమ స్త్రీల భావాల్లో మరింత తీవ్రమైన మార్పులు తీసుకు వచ్చింది. దాని ప్రభావంతో మాతృదేశంపై గల మక్కువతో అనేక మంది స్త్రీలు పురుషులు సరసన నిలబడి మాతృదేశ విముక్తి కొరకు పోరాడారు.

2) పల్నాడు, పెదనంది పాడు, చీరాల-పేరాల సత్యాగ్రహ ఉద్యమాలు.

3) 1) కొమరం భీము

2) సంతాలులు

3) భిల్లులు

4) ఖోండులు

5) తెలంగాణా సాయుధ పోరాటం.

**అభ్యాసం – 6**

1) 1871లో చారిత్రాత్మక పారిస్ కమ్యూన్ సందర్భగా , కార్మిక వర్గ స్త్రీలు కని, విని ఎరుగని వీరోచిత యుద్ధాన్ని చేశారు. ఫ్రెంచ్ విప్లవానికి ముందే ఫ్రాన్స్ దేశపు స్త్రీలు హక్కుల ఉద్యమాన్ని ప్రారంభించారు. స్త్రీలు తమ ఓటు హక్కును ఐస్‌లాండ్‌లో 1915లో, ఫిన్‌లాండ్‌లో 1906లో, డెన్‌మార్క్‌లో 1915లో, న్యూజిలాండ్‌లో 1893లో, ఆస్ట్రేలియాలో 1902లో, జర్మనీ, పోలెండ్‌లలో 1919లో, సోవియట్ రష్యాలో 1917లో, హంగరీ, అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో 1920లో, ఫ్రాన్స్‌లో 1944లో, ఇటలీలో 1945లో,స్విడ్జర్‌లాండ్‌లో 1972లో సాధించారు.

2) క్లారాజెట్కిన్.

**అభ్యాసం 7**

1) 1995

**అభ్యాసం 8**

1) అన్ని విశ్వవిద్యాలయాల్లో స్త్రీల అధ్యయనాన్ని ప్రత్యేక పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టడం, చక్కటి పరిశోధన ఈ అంశంపై జరుగుతున్నది.

**అభ్యాసం 9**

1) భారతదేశంలో స్త్రీలను చనిపోయిన భర్త చితిపై ఉంచి కాల్చడం (సి). కాళ్లను బంధించే చైనా పద్ధతి, ఆఫ్రికాలో యువతుల మర్మాంగాలను ఖండించడం, మధ్యయుగాల ఐరోపాల ఖండాల దయ్యాల పేరుతో స్త్రీలను

ఊచకోత చేయడం, స్త్రీ - శిశువులను చంపడం (భ్రూణ హత్యలు - ( 33 ) లాంటివి స్త్రీలను హింసించే పద్ధతులు.

**అభ్యాసం – 10**

1) శాస్త్ర - సాంకేతిక విద్యకు స్త్రీలకు సమాన అవకాశాలు ఉండాలి. పురుషులతో పాటు స్త్రీల ప్రతిభను సమాజం ఉపయోగించుకోవాలి. స్త్రీల ఆరోగ్య పరిస్థితిని అభివృద్ధి చేయాలి. స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతమైన విచారణలు జరిపి సర్వేలు జరపాలి. వరకట్న పద్ధతిని నిర్మూలించాలి. స్త్రీలపై అత్యాచారాలు నిలిపి వేయాలి. సంపూర్ణ మద్య నిషేధాన్ని అమలు పర్చాలి.

## 22.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. క్రింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు రాయండి :**

1) ప్రాచీన మధ్యయుగాల్లో స్త్రీల పాత్రను క్లుప్తంగా వివరించండి.

2) స్త్రీల అభివృద్ధికి సాంఘిక సంస్కరణోద్యమాలు తోడ్పడ్డాయన్న విషయాన్ని నీవు ఎలా **సమర్థించగలవు?**

3) స్త్రీల అభివృద్ధిలో, స్త్రీల అధ్యయనాంశాలు ఒక మైలు రాయిగా నీవు పరిగణించగలవా?

4) ప్రపంచ స్త్రీల మహాసభలను గూర్చి క్లుప్తంగా వర్ణించండి. ఈ సమావేశాలు కింద తరగతుల నుండి స్త్రీలలో శ్రద్ధను ఎలా కలిగించాయి?

5) స్త్రీల అభివృద్ధిలో ప్రధాన అంశాలు ఏవి?

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి**

1) పితృస్వామ్యం అంటే ఏమిటి?

2) జాతీయోద్యమంలో స్త్రీల పాత్ర ఎట్టిది?

3) స్త్రీల విముక్తి ఉద్యమాల గురించి వ్రాయండి.

4) బీజింగ్ సమావేశంలో చేపట్టిన స్త్రీల సమస్యలను చర్చించండి.

BRAOU

# భాగం – 23 : పర్యావరణ, నిలకడైన అభివృద్ధి

విషయక్రమం


23.0 లక్ష్యాలు

23.1 పరిచయం

23.2 పర్యావరణ అంటే ఏమిటి?

23.2.1 నిర్వచనం, స్వభావం

23.2.2 పర్యావరణ ప్రాముఖ్యం

23.3 పర్యావరణ సంక్షోభం

23.4 జీవావరణం

23.4.1 ప్రాముఖ్యం

23.4.2 జీవావరణాన్ని దుర్వినియోగం చెయ్యడం

23.5 పర్యావరణ పతనం

23.5.1 పర్యావరణ పతనం - కాలుష్యం సంబంధం

23.5.2 ఎడారి కావడం, ఎడారీకరణ

23.5.3 జనోష్ణస్థితి నియమం

23.6 నిలకడైన అభివృద్ధి

23.7 ముగింపు

23.8 ముఖ్యపదాలు

23.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

23.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 23.0 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరువాత మీరు కింది అంశాలు వివరించ గలుగుతారు. అవి:

- పర్యావరణ స్థితిని, దాని ప్రాముఖ్యత,
- పర్యావరణ సంక్షోభం గూర్చి,
- పర్యావరణ వ్యవస్థకు ప్రస్తుతం వున్న ముప్పుని, దాన్ని నివరించే చర్యలు.

## 23.1 పరిచయం

పర్యావరణ పరిస్థితి అంటే మీకు ఏమని బోధపడుతుంది? పర్యావరణ వ్యవస్థ అంటే ప్రాణులకీ వాటి పరిసరాలకీ మధ్యవున్న సంబంధం అని మీరు తెలుసుకుంటారు. ఈ సంబంధం చాలా సున్నితమూ, పరస్పరాధారమైంది. దురదృష్టవశాత్తూ యిది యిటీవలికాలంలో చాలా ఒత్తిడికి గురవుతుంది. "పర్యావరణ సంక్షోభం" పరిసరాల కాలుష్యం" లాంటి మాటలు యీ ఒత్తిడిని ప్రతిబింబిస్తున్నాయి. వీటి గురించి తెలుసుకుందాం.

## 23.2 పర్యావరణ అంటే యేమిటి?

అనేక రకాల, జాతుల ప్రాణులకి యీ భూమి నివాసంగా వుంది. యిది యదార్థం. అయితే ఈ భూమిని ఎంత దుర్వినియోగం చేస్తున్నామంటే త్వరలోనే యిది నివాసయోగ్యం కాకుండా పోతుంది. నిజంగా అదేగనక జరిగితే మనమే చేజేతులా మనల్ని నాశనం చేసుకున్న వాళ్ళమవుతామంటే మనల్ని భూమి కాపాడగలిగినంతకాలమే మనం వుంటాం.



BRAOU

### 23.2.1 నిర్వచనం, స్వభావం

మనం "భూమికి సంబంధించిన చైతన్యాన్ని పెంపొందించడం చాలా అవసరం. నిజానికి భవిష్యత్ కోసం భావి తరాలకోసం యిది చాలా అవసరం. "మానవ పర్యావరణం" లేదా పర్యావరణ పరిస్థితిని మనం ఉల్లంఘించలేం. ఇంగ్లీషులో ఎకాలజీ (Ecology) అని పిలిచే పదానికి రెండు గ్రీకు అర్థాలున్నాయి. ఓయికాస్ (Oikas) అంటే యిల్లు, లోగోస్ (Logos) అంటే చెప్పడం. దీన్నిబట్టి ఎకాలజీ అంటే "మానవుని లాంటి సజీవ ప్రాణుల నివాస అధ్యయనం" అని చెప్పవచ్చు. ఇంకా కచ్చితంగా చెప్పాలంటే "ది షార్ట్ ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు **డిక్షనరీ**" అర్థం ప్రకారం "The branch of biology which deals with the mutual relations between organisim and their environments" అంటే (ప్రాణులకీ, వాటి పరిసరాలకీ మధ్యవున్న పరస్పర సంబంధాలని అధ్యయనం చేసే జీవశాస్త్ర విభాగం") రెండవ అర్థం ప్రకారం "All the mutual relations taken collectively" అంటే ఏకమొత్తంగా తీసుకున్న సకల పరస్పర సంబంధాలు. అవి ఈ రకంగా చూస్తే ఎకాలజీ-పర్యావరణ శాస్త్రం - మొత్తం విశ్వవ్యాప్త పర్యావరణ పరిస్థితిని గూర్చి వివరిస్తుంది.

### 23.2.2 పర్యావరణ ప్రాముఖ్యం

మనం చూసినట్లు పర్యావరణ పరిస్థితి ప్రాణులకు పరిసరాలతో వున్న సంబంధాన్ని గూర్చి తెలియజేస్తుంది. ఈ సంబంధం సున్నితంగా వుంటుందనీ, పరస్పరంగా వుంటుందనీ కూడా ప్రసక్తమైంది. అంటే సజీవ రాశులకీ, వాటి పరిసరాలకీ మధ్య ఒక సమతౌల్యం వుంటుంది. పర్యావరణ పరిస్థితికి ముప్పు అని చెప్పుకుంటున్నామంటే అర్థం మనిషి చేతల వల్ల ఆ సంబంధం ప్రమాదంలో పడుతుందని. మానవుడే జీవరాశిలో అత్యున్నత ప్రాణి. ఆమేరకు పర్యావరణ పరిస్థితికి ముప్పు వస్తోందని.

**అవగాహన ప్రశ్నలు -- అభ్యాసం 1**

1. పర్యావరణ పరిస్థితి భావన గురించి వివరించండి.

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

.................................................................................................................................................

## 23.3 పర్యావరణ సంక్షోభం

"పర్యావరణ సంక్షోభం" గూర్చి మాట్లాడుకోవడమంటే యివాళ ప్రపంచ పర్యావరణ పరిస్థితి యెదుర్కొంటున్న సంక్షోభం అనేది గ్రహించాలి. పరిసరాలమీద మానవుని దురాక్రమణవల్ల, దోపిడీవల్ల వచ్చిన సంక్షోభం యిది. ఈ పరిస్థితి సమగ్రతను కాపాడి రక్షించడం మన ప్రయోజనాల రీత్యా చాలా అవసరం. ఈ పరిస్థితి యెంత సున్నితమైందీ అంటే కొన్ని స్థానిక పర్యావరణ దుర్వినియోగాలు కూడా పర్యావరణ సమతౌల్యం పతనం కావడానికి కారణం కావచ్చు.

**ప్రస్తుత పర్యావరణ సంక్షోభానికి ఉదాహరణలు :**

విషయం స్పష్టంగా బోధపడడానికి రెండు ఉదాహరణలు చాలు. దాన్నిబట్టి మనం పర్యావరణ సంక్షోభం గూర్చిన పొందికైన చిత్రం చూడగలుగుతాం. మొదటిది : మొక్కల్ని నాశనం చేసే క్రిమికీటకాల సంహరణకోసం వాడే పురుగుమందుల్ని చూడండి. ఇవి రసాయన విషపదార్థాలు. దీర్ఘకాలంలో యివి నాశనం కావచ్చు. వ్యవసాయ ఉత్పత్తి పెరగవచ్చు. ఏమైనా యిది స్వల్పకాలిక లాభం మాత్రమే. ఏమంటే క్రమేపీ పురుగులు కొంతకాలానికి తమ రక్షణ వ్యవస్థని పెంపొందించుకుని, మందులకు నిరోధకం పెంచుకోవచ్చు. ఫలితంగా యింకా శక్తివంతమైన విషపదార్థాల్ని తయారు చేసి వాడవలసి రావచ్చు, యెక్కువ మోతాదుల్లో వాడవచ్చు. యీ రకంగా ఒక విషవలయం ఆచరణలో సుళ్లు తిరుగుతూ వుంటుంది. వ్యవసాయ ఉత్పత్తిని అస్థాయిలో నిలబెట్టడానికి వాడే విషపదార్థాల మోతాదు అలా పెరుగుతూనే వుంటుంది.



BRAOU

ఇక్కడ మరో ఇబ్బందీవుంది. ఒకసారి వాడితే ఈ రసాయనిక విషపదార్థాలు మరింత దారుణంగా విషం అవుతాయి. అవి తగ్గిపోవు. అంటే వీటిని విరుగుడుచేసి, నిరపాయకరం గావించే ఎంజైమ్స్ భూమిలో లేవు. ఒకసారంటూ వాడితే ఇవి అలానే వుండిపోయి ప్రతిచోటా జీవ పదార్థాల్లో పేరుకుపోతాయి. ఉదాహరణకు యునైటెడ్ స్టేట్స్‌లో వాడిన పురుగుమందుల అవశేషాలు పిల్లలకి తల్లులిచ్చే పాలల్లో కనిపించేయి. అలాగే దక్షిణ ధ్రువంధగ్గరవున్న పెంగ్విన్ పక్షులలో కనిపించాయి. ఇదేరకంగా బ్రిటిష్ న్యూక్లియర్ ఫ్యూయెల్స్ లిమిటెడ్ వారు ఐరిష్ సముద్రంలో వదిలిన న్యూక్లియర్ పవర్ ప్లాంట్‌ల రేడియో యాక్టివ్ కాన్సర్ కారక వ్యర్థ పదార్థాలు బాల్టిక్ సముద్రంలో కనిపించాయి.

రెండోది "గ్రీన్ హౌస్ ఎఫెక్ట్" అని పిలిచే దానికి సంబంధించింది. గ్రీన్‌హౌస్‌ని (భూమి ఉష్ణోగ్రత వృద్ధి చెందడం) ఉష్ణగృహం (Hot house) అని కూడా అంటారు. దీనికి కప్పు కలిగి గోడలు అద్దాలతో వుంటాయి. (a building with roof and walls of glasses) యెక్కువ ఉష్ణం అవసరమైన మొక్కల్ని, పువ్వులని పెంచడానికి దీన్ని వాడతారు. ఈ ఉష్ణ గృహంలోకి వచ్చిన యెండ సూర్యుని ఉష్ణాన్ని గ్రహిస్తూ వుంటుంది. మొక్కలు కార్బన్‌డై ఆక్సైడ్‌ని విడుదల చేస్తాయి. అయితే, యీ బొగ్గుపులుసు వాయువు లోపలే వుండిపోయి ఎండని పొందుతూనే వుంటుంది. ఈరకంగా లోపలవున్న ఉష్ణోగ్రత గ్రీన్‌హౌస్‌లో పెరిగి మొక్క ఎదగడానికి దోహదపడుతుంది.

ఇదే పరిస్థితి లాంటిది ప్రపంచస్థాయిలో జరుగుతుంది. వాతావరణంలోని అన్ని వాయువుల్లో కార్బన్‌డై ఆక్సైడ్ 0.03 శాతంకంటే ఎక్కువ కాకపోయినా అది ఒక ముఖ్య కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది. భూమ్మీద ప్రాణికోటి వుండేటట్టు చేస్తుంది. ఇది సులభంగానే కనిపిస్తుంది. సూర్యరశ్మికి వాతావరణంతో సంబంధం కలగగానే, చాలామట్టుకు అందులో వెనక్కి గెంతిపోతుంది. అయితే వాతావరణంలోని బొగ్గుపులుసు వాయువు దాంట్లోని కొంత భాగాన్ని యిముడ్చుకుంటుంది. ఆరకంగా భూమి ఉపరితలం జీవులు మనగలగడానికి తగ్గంతగా ఉష్ణపూరితం అవుతుంది. అయితే, యిప్పుడు చాలా ప్రమాదకరమైంది జరుగుతుంది. బొగ్గు, చమురు లాంటి శిలాజ ఇంధనాల్ని మరింతగా కాల్చడంవల్ల, వాటిల్లో లక్షల ఏళ్ళుగా నిక్షిప్తమైపోయిన బొగ్గుపులుసు వాయువులు, విడుదలై వాతావరణంలోకి పోతున్నాయి. ఉష్ణమండలం వద్ద అరణ్యాలు దగ్ధం అవడంతో మరింత బొగ్గుపులుసు వాయువు తయారవుతుంది. ఆరకంగా 1850లో భూమి వాతావరణంలో ఈ వాయువు మిలియన్‌కి 265 భాగాలే వుండేది. ఇప్పుడది 340 అయింది. అదుపు చెయ్యకుండా యిలానే దీన్ని వదిలేస్తే తరువాతి శతాబ్దం మధ్యనాటికి 600కు పెరుగుతుంది. ఫలితంగా భూమి ఇప్పటికంటే మరింత ఉష్ణపూరితం అవుతుంది. నిజానికి ధ్రువప్రాంత ఉష్ణోగ్రత 7 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పెరుగుతుంది. దీనితో ధ్రువమంచు శిఖరాలు కరుగుతాయి. సముద్రాల్లో నీటి మట్టం ఐదునుంచి ఏడు మీటర్లు ఎత్తు పెరుగుతుంది. భూమి మీద ఉపరితలం చాలా ప్రాంతాలు జలమయం అవుతాయి. నిజానికి శాశ్వతంగా నీటిలో మునిగిపోయి వుండచ్చు. ప్రపంచ మహానగరాలైన కలకత్తా, బొంబాయి, లండన్, న్యూయార్క్ లాంటివి తుడిచిపెట్టుకు పోవచ్చు.

ఇవాళ ప్రపంచానికి పెను ముప్పు కలిగించేవాటిలో యిది ఒకటి అని గుర్తించారు. ఆరకంగా దీన్ని గుర్తించినట్లయితే ప్రస్తుతం వున్న నాగరికత ఔచిత్యాన్నే ప్రశ్నించకుండా వుండలేం. ప్రపంచ వాతావరణం వేడి ఎక్కే తీరు చూస్తే మానవ మనుగడే నాశనం అయిపోతుందా అనిపిస్తుంది. అంటే అభివృద్ధి, పెరుగుదల గూర్చి అభివృద్ధి ప్రణాళికల గూర్చి అభివృద్ధి సిద్ధాంతాల గూర్చి మనం పునః పరిశీలించుకోవాలన్నమాట.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2**

1) పర్యావరణ సంక్షోభం అంటే ఏమిటి?

.....................................................................................................

.....................................................................................................

2) ఇవాళ మన పర్యావరణానికి కలుగుతున్న ముప్పు యేమిటో చర్చించండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................



BRAOU

## 23.4 జీవావరణం

మనం ఒక్క ప్రపంచవాతావరణాన్నే గాక, మొత్తం జీవావరణాన్ని పరిగణలోకి తీసుకుంటే అభివృద్ధి విధానాల పునః పరిశీలన అవసరం తేటతెల్లమవుతుంది. జీవావరణం అంటే భూమి చుట్టూ వున్న జీవ ఆవరణం. ఇందులో హిత్తావరనం, మహాసముద్రాలు, భూసారం లాంటివి వుంటాయి. ఇందులో ప్రతిదానికీ మళ్లీ అసంఖ్యాక జీవరాశులు వుంటాయి.

ప్రతి ప్రాణిలాగే మనం కూడా ఈ జీవావరణంలో భాగమే. కాని భూమి జీవ అవకాశం కలిగించిన యితర ప్రాణులలాగా కాకుండా, మనకి దీన్ని మార్చగలిగే శక్తివుంది. అంటే, మిగతా అన్నీ జీవరాశిలాగా మనమూ దీంట్లో అంతర్భాగమే. దీనినుండే మనం జీవశక్తిని పొందుతున్నాం. మిగతా జీవరాశుల్లాగా కాకుండా మనం యింకా యిప్పటికీ యిందులో పూర్తి అంతర్భాగంగాలేం.

### 23.4.1 ప్రాముఖ్యం

ఇవాళ జీవావరణాన్ని ఒకేఒక జీవవ్యవస్థగా లేదా మానవ శరీరానికి సుమారుగా దగ్గరగావున్న జీవరాశిగా వున్నట్టు గుర్తించారు. అందుచేత మనం జీవావరణాన్ని కలుషితం చేస్తే, మనం ఆ గాయాలు భరించాల్సిందే, ఎప్పుడో ఒకసారి మనం వినాశనానికి గురికావాల్సిందే.

జీవావరణం ఒకే ఒక జీవవ్యవస్థగా వుంటుందన్న భావన ప్రొఫెసర్ జేమ్స్ లవ్‌లాక్ (James Lovelock) ప్రతిపాదించారు. ఆయన నేటి సుప్రసిద్ధ జీవ-శాస్త్రవేత్త. ఆయన దీన్ని "జైయ్యా" (Gaia) అన్నాడు. గ్రీకు దేశంలో భూమాతకు యిదొక గ్రీకు నామం. రెండోపేరు "జియో" (Geo) - యిది జియోగ్రఫీ, జియాలజీ, జామెట్రీ లాంటి మాటల ధాతుపదం.

"జైయ్యా" (Gaia) లేదా భూగోళ జీవావరణానికి అద్భుతమైన శక్తి వున్నదని, స్వయం సృష్టికీ, స్వయం వృద్ధికీ వీలైన అలాంటి అద్భుత శక్తి వున్నదని ఆయన అన్నాడు. అయితే జైయ్యాలో వున్న అన్ని జాతులకీ యిలాంటి శక్తి వున్న, ఏ ఒక్కదానికీ జైయ్యా అంతటి శక్తిలేదు. నిజానికి ఎన్నో యిప్పటికే పుట్టి, నాశనం అయిపోయాయి. కనీసం ఈ విషయానికి సంబంధించి అయినా మనం యితర జాతులకంటే మినహాయింపుకాదు. అయితే మన పరిస్థితి యింకా యితర ప్రాణులకంటే భిన్నంగా వుంది. ఏమంటే ఆ ప్రాణులు పూర్తిగా సహజకారణాల వల్లనే నాశనం అయ్యాయి. అందుకు భిన్నంగా మన వినాశనం అంటూ జరిగితే అది అసహజ, మానవకృత కారణాల వల్లనే జరుగుతుంది.

### 23.4.2 జీవావరణాన్ని దుర్వినియోగం చెయ్యడం

వినాశనకారక మానవ కల్పిత కారణాల్లో ఒకటి నిరంతరాయంగా జీవావరనాన్ని దుర్వినియోగం చెయ్యడం. జీవావరణం నిజానికి వ్యర్థపదార్థాలని పారేసేదిగా తయారైంది. ఏమంటే నానారకాల పారిశ్రామిక వ్యర్థ పదార్థాలని, అన్ని రకాల వాహనాల ఇంజన్ విసర్జితాలనీ, వ్యవసాయంలో వాడిన రసాయన పదార్థాలనీ, రాకెట్ ప్రయోగ పరీక్షల నిమిత్తం వాడిన విషపదార్థాలనీ, సైనికమైన వాటినీ ఏదో ఒకరకంగా జీవావరణంలో ప్రవేశించేటట్టు చేస్తున్నారు. అవి యింక యెక్కడికీ పోలేవు. ప్రతియేడు సుమారు 20,000 మిలియన్ టన్నుల బొగ్గుపులుసు వాయువు, 130 మిలియన్ టన్నుల సల్ఫర్ డై ఆక్సైడ్, 97 మిలియన్ టన్నుల హైడ్రోకార్బన్లు, 53 మిలియన్ టన్నుల నైట్రోజెన్ ఆక్సైడ్‌లు 3 మిలియన్ టన్నుల ఆర్సెనిక్, కాడ్మియమ్ లెడ్, మెర్క్యురీ వాతావరణంలోకి పోతున్నాయి. నికెల్, విషవాయుపదార్థాలు వీటికి తోడు సింథటిక్ జీవపదార్థాలు అనేకం. పాలీక్లోరినేటెడ్ బైఫెనైల్స్ (PCBs) నుంచి టాక్సాఫెనె దాకా, వీటివల్ల క్యాన్సర్, లోపాలతో కూడిన జననాలు, జన్యుపరమైన మార్పులు వస్తాయి.

వాతావరణంలోని తేమతో సల్ఫర్ డై ఆక్సైడ్, వివిధ రకాల నైట్రోజెన్ ఆక్సైడ్‌లు ప్రతిస్పందించి క్రమంగా సల్ఫ్యూరిక్, నైట్రిక్ ఆక్సైడ్‌లు ఏర్పడడానికి దారితీయిస్తాయి. దీనివల్ల అనేక రకాల ఆమ్లాలు త్వరితం అవుతాయి. ఫలితంగా ఆమ్ల వర్షం (acid rain), ఆమ్లహిమం, ఆమ్ల పూరిత వడగండ్లవాన, ఆమ్లభరిత వడగండ్లు, దానితో కూడిన పొగమంచు, ఆమ్ల నీటి

బిందువుల లాంటివన్నీ అలా వస్తాయి. ఈ బాపతు వాటిని "రసాయనిక కుష్టు" (Chemical Leprosy) వ్యాధి, అని వర్ణించడంలో వింతయేమీలేదు. యిది ఉత్తర అమెరికా, యూరప్‌లని కొరుక్కుతినేస్తోంది. ఇది ఏలాంటి అనుమానం లేకుండా వాతావరణంలోని శీతోష్ణస్థితులకి ముప్పు కలిగిస్తుంది. ఏమంటే 1) అధిక అభివృద్ధి సాధించిన దేశాలు పొగుచేసే విషాలు వాటికి మాత్రమే పరిమితం కావు. యిక 2) వర్ధమానదేశాలు బొగ్గులాంటి శిలాజ ఇంధనాల (Fossil fuels) మితిమీరిన వాడకానికి ఒడిగడ్డటమే.

దీనంతటిని బట్టి చూస్తే ముఖ్యంగా ఈ భూమిని మనుగడకు పనికిరాని దానిగా చెయ్యగల సామర్థ్యం మనకుందని, అదికూడా ఇది వరకే చేశామని అనిపిస్తుంది. అయినా ఇప్పటికి దీని సమగ్రతను కాపాడవలసిన అవసరం గురించి మనం అర్థం చేసుకోవడంలేదు. అందుకని ఈ భూమ్మీదవున్న అన్ని జీవులకంటే మిన్న అయిన మనం. మానవత్వాన్ని గూర్చి మాట్లాడే మనం, ఈ పరిస్థితిని సరిదిద్దగల అద్వితీయ శక్తి వున్న వాళ్లం. ఇప్పుడు ఈ భూమి వినాశనానికి పాల్పడుతున్నాం. ఈ సందర్భంలో బెట్రాండ్ రసెల్ ఒకప్పుడు చెప్పిన మాటల్ని గుర్తుచేసుకోవచ్చు. ఒక అంగారక గ్రహ తాత్విక జీవశాస్త్రవేత్త (Martian biologist) మన వృక్షజంతు సంపద (Flora and fauna) మీద రాసిన ఆఖరి అధ్యాయంలో రాసే మొదటి మాటలు యిలా వుంటాయట. "మానవుడు లేదా దురహంకార పూరితంగా వివేకశాలి అని తనని తాను వర్ణించుకునే హోమోసెపియన్ (Homo Sapiens) ఈ భూగోళం మీద జంతుజాలాలన్నింటిలోనూ చాలా ఆసక్తికరమైనదేగాక, చెడ్డ చిర్రెత్తించేటువంటి జంతువు". ఆ జీవశాస్త్రవేత్తే కేవలం మానవుడే ఆలోచనశీలి అనే దాన్ని త్రోసిపుచ్చడంగాక భూమిమీదగల జంతువులన్నింటిలోను పరమ మూర్ఖమైనటువంటిదిగా పేర్కొన్నాడు. ఏమంటే మనం. మన భవిష్యత్తుకి అణుయుద్ధం ద్వారానో, లేకపోతే వాతావరణ వినాశనం ద్వారానో భస్మాసురులం అవుతున్నామని.

నిజం చెప్పాలంటే అణు విధ్వంసం తచ్చాడుతున్నంత భయంకరంగా పర్యావరణ వినాశనం కనిపించడంలేదుకాని, యిదీ అంత తీవ్రంగానూ, ప్రమాదకరంగానూ వుంది. అంత ఆందోళన భరితంగానూ దీన్ని చూడాలి. యీ విషయం కనిపిస్తూనే వుంది. ఏమంటే యీ జీవావరణం ఒక సంక్లిష్టమైన అల్లిక. దీని పోగులు, ఒకదానితో ఒకటి అనేక రకాలుగా పెనవేసుకుపోయిన లక్షలాది జీవరాశులతో ఏర్పడింది. ఏ ఒకటి రెండు పోగులో తప్పించినా ఫరవాలేదు, అల్లిక తట్టుకో గలదు. అంటే జైయ్యా (Gaia) మృతి చెందదు. ఒకటి రెండు జీవరాశుల జాతులు పోయినా, తమంత అదృశ్యం అయినా పెద్ద కొంపలేం మునిగిపోవు.

కాని, యివాళ మనముందున్న పరిస్థితి అలా లేదు. ఒకటి రెండు జాతులో కనుమరుగై పోయేటంత మాత్రందేకాదు. మొత్తం జీవరూపాల సామూహిక వినాశనం మన ఎదురుగా వుంది. ఈ పరిస్థితిలోని తీవ్రత ఈ పరిస్థితి సంభవం అవుతుందన్న దాన్ని బట్టి గుర్తించవచ్చు. 2000వ సంవత్సరం నాటికి అరమిలియన్ నుంచి రెండు మిలియన్ల జాతుల దాకా - అంటే భూగోళం మీదవున్న సకల జీవరూపాల్లోనూ - అదృశ్యమయిపోయే ప్రమాదం వుంది. ఒక కారణం ఏమంటే అటవీ ప్రాణి తరిగిపోవడం. ముఖ్యవిషయం ఏమనగా ప్రపంచ వాతావరణ కాలుష్యం వల్ల ఇంతటి వినాశనం యింతకు ముందెన్నడు జరగలేదు. అందుకని మనం యీ యుగాన్ని "వినాశన యుగం" అని పిలవచ్చు.

## అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 3

1. జీవావరణంలో ఉండే అంశాలు

అ) వాతావరణం, మహాసముద్రాలు, నేల వుంటాయి

ఆ) వాతావరణం, మహాసముద్రాలు

ఇ) మహాసముద్రాలు, నేల

2. జీవావరణం అంటే యివాళ

అ) ఏక జీవ వ్యవస్థ వున్నట్టు చూస్తున్నారు

ఆ) బహుళ జీవవ్యవస్థ ఉన్నట్టు చూస్తున్నారు

ఇ) నిర్జీవ వ్యవస్థ ఉన్నట్టు చూస్తున్నారు.

3) ఒక జీవవ్యవస్థగా జీవావరణం అన్న భావనను ప్రతిపాదించినవారు

అ) ప్రొఫెసర్ జేమ్స్ లవ్‌లాక్

ఆ) ప్రొఫెసర్ ఆల్డస్ హక్సలీ

ఇ) ప్రొఫెసర్ జె.బి. హాల్డేన్

## 23.5 పర్యావరణ పతనం కావడం

పర్యావరణం పతనం కావడం ఆందోళన కారకంగా వుంది. మానవుని దోపిడీ కార్యకలాపాల వల్ల భౌతికపరిసరాలు యావత్ప్రపంచంలోనూ దుష్ఫలితాలని యిస్తున్నాయి. పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు, రసాయనాలు, విషవాయువులు - యివన్నీ ఆధునిక మానవుడు కనిపెట్టినవే - పరిసరవాతావరణానికి తప్పించ శక్యం కానంత హాని కలిగించాయి. అయితే ఓ విషయం గమనించాలి. సకల పరిసరవాతావరణ కాలుష్యం లేదా పతనం మానవ నిర్మితమేకాదు. వాతావరణం క్షీణించడం దానంత దానికిగానూ జరగొచ్చు. అది సహజం. దాన్ని తప్పించలేం. దాన్ని గురించి మనం ఏమీ చెయ్యనూలేం.

అది అంతేనన్నట్టు గ్రహించడం తప్ప మనం చెయ్యగలిగింది ఏమీలేదు. అంటే అర్థం, మన మానవ జాతి అనేది లేకపోయినా, పర్యావరణ వ్యవస్థ అలా శిథిలం అయిపోతూనే వుంటుంది, మన ప్రమేయం ఏమీ వుండదు. మరోలా చెప్పాలంటే ఆమాదిరిగా మానవుడు ప్రత్యక్షం కాకముందునుంచీ వుండచ్చు, ఆ తర్వాత అలా వుండొచ్చు.

### 23.5.1 పర్యావరణం పతనం - కాలుష్యం మధ్య సంబంధం

వాతావరణ పతనం, వాతావరణ కాలుష్యం మధ్య వున్న తేడా కనిపిస్తూనే వుంది. పతనం వృద్ధాప్యం సమీపించడం లాంటిది, కాని కాలుష్యం ఊపిరి తిత్తుల కాన్సర్ లాంటిది. ఊపిరితిత్తుల కాన్సర్ పొగ తాగేవాళ్లు తెచ్చిపెట్టుకుని జీవితాన్ని అర్థంతరంగా ముగించుకోవడం లాంటిది. అంటే, కాలుష్యం సహజ పరిసర పతనాన్ని వేగవంతం చేస్తుంది అన్నమాట. పరిసరాలకి సహజపతనం లేకపోతే కాలుష్యంనుంచీ విముక్తి వుంటుందన్నమాట. కాని వార్ధక్యం జీవితసహజం, అలానే పరిసరాలూనూ. నిజానికి యిలా శైథిల్యం వుండడం వల్లనే జీవం సాధ్యమవుతుంది - యీ సంగతి తరవాత చూద్దాం. కాని కాలుష్యం భూమి, జీవ వ్యవస్థను నిరంతరంగా నాశనం చెయ్యడానికి గురిచేస్తుంది. గత యాభై ఏళ్లుగా ఈ ప్రమాదం తీవ్రం అవుతుంది. అందుచేత యిప్పుడు చెయ్య ప్రయత్నించేది. శైథిల్యాన్ని ఆపడం కాదు, అది అసాధ్యం కూడా. అలాగాక, మనం ప్రకృతి మౌలిక నియమాన్ని చూడాలి. దాన్ని ఉల్లంఘించడం కుదరదు. దీనివల్ల, పరిసరాల దుర్వినియోగం చెయ్యడం కనీస స్థాయికి తగ్గించవచ్చు.

### 23.5.2 ఎడారికావడం, ఎడారీకరణ

సహజ శిథిలానికీ, వాతావరణ కాలుష్యానికీ మధ్య తేడాని తెలుసుకోవడానికి ఎండి ఆరిపోయిన పొడి నేలల్ని లేదా ఎడారుల్ని చూద్దాం. ప్రపంచంలో అలాంటి భూములు అయిదు వున్నాయి. భూమధ్యరేఖకు అటూయిటూ ఇవి వున్నాయి. సహారా ఎడారి, అరేబియా ఎడారి, గోబీ ఎడారి ముఖ్యమైనవి. ఇవీ, సగం పొడారిన భూములు ఇవి భూమి ఉపరితలం మీద మూడింట ఒకవంతు వుంటాయి. యిక పొడిగా వున్న యితర ప్రాంతాల్లో ఎడారులు ఆందోళనకు గురిచేసేవిగా పెరుగుతున్నాయి. సహజ పరిస్థితిగా వున్నప్పుడు దీనిని ఎడారి కావడం అంటాం. కాని యిది మన సాగుపద్ధతులవల్ల, అటవీ నిర్మూలనవల్ల, అతిగా పశువుల్ని మేపడం వల్ల, నీటి పారుదల లోపంవల్ల అయితే "ఎడారీకరణ" అంటాం. సహజ ఎడారులు దీర్ఘకాలం మీద విస్తరించుకుంటాయి. అదీ శీతోష్ణస్థితి మార్పులవల్ల జరుగుతుంది. అందుచేత ఎడారి కావడం చాలా మెల్లిగా జరుగుతుంది. ఇందుకు భిన్నంగా ఎడారీకరణ భయంకరమైన

వేగంగా జరుగుతుంది. ప్రతియేడు 12 మిలియన్ల హెక్టార్లు దీనిపాలబడి వ్యవసాయానికి పనికి రాకుండా పోతున్నాయి. వీటిలో 5 బిలియన్ హెక్టార్లు తడి, వర్షాధారం వలన వాటిపై పొరపోతోంది. మొత్తం వ్యవసాయోత్పత్తి నష్టం కనీసం సాలుకు 20,000 మిలియన్ల డాలర్లు వుంటుంది అయితే, యిందులో ఎనిమిదింట ఒకవంతు భూమిని బాగు చెయ్యడానికి, నష్టం భర్తీచేసుకోవడానికి చాలు.

అయినా కూడా, యీ వ్యయం ఎడారీకరణని ఆపు చేసేందుకు తోడ్పడుతుందేగాని ఎడారికావడాన్ని అరికట్టలేదు. యింతకు ముందే చెప్పుకున్న అంశాన్ని గుర్తుచేసుకోవడం కోసం చెప్పుకున్న మాట యిది. వాతావరణ కాలుష్యానికి సంబంధించి మనం కొంత చెయ్యగలమేమో గాని వాతావరణ పతనానికి సంబంధించి యేమీ చెయ్యలేం. కాలుష్యం ఒక జబ్బు, మనం దీన్ని నయం చెయ్యడానికి ప్రయత్నం చెయ్యవచ్చు. శైథిల్యం వృద్ధాప్యం రావడం లాంటిది.

### 23.5.3 జడోష్ణస్థితి నియమం (Entropy Law)

జడోష్ణస్థితి నియమం అనిపిలిచేది పైన చెప్పిన శక్తి రాహిత్యాన్ని గుర్తించడం అవుతుంది. నిజానికి యిది ప్రకృతిలో వున్న మౌలిక నియమాలలో ఒకటి. దీన్ని గూర్చి తెలుసుకోవడం మంచిది. ఆరకంగా దీన్ని శాస్త్రంలో ప్రధానమైన నియమం అని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ (Albert Einstein) అన్నాడు. సర్ ఆర్థర్ ఎడింగ్‌టన్ (Sir Arthor Eddington) దీన్ని మొత్తం విశ్వంలో తిరుగులేని ఆధి భౌతిక న్యాయం (Meta Physical Law) అన్నాడు. మరి యిటీవల బారీకామనర్ దీన్ని ప్రకృతి పనితీరుని లోతుగా శోధించే శక్తివంతమైన జ్ఞానం అన్నాడు.

ఈ నియమం చెప్పేది చాలా సరళం: సర్వశక్తి పదార్థం సద్యోజనితం (Spontaneous), వెనక్కి మళ్లించలేనిదీ. అందుచేత కాలక్రమంలో అది విచ్ఛేదనపొందుతుంది. సూర్యుడు యీ విచ్ఛేదనకు స్పష్టమైన ఉదాహరణ : సెకనుకు నాలుగు మిలియన్ల టన్నుల ద్రవ్యరాశిని, శక్తిలో ఒక సూక్ష్మాంశాన్ని కోల్పోతాడు. దాని ఫలితంగా అన్ని దిశల్లోనూ ప్రకాశమానం అయి, భూమికి ఉపయోగంగా మారి, జీవం మనగలిగేటట్టు వుంటుంది. యీ విచ్ఛేదనను నియతం చెయ్యనూలేము, వెనక్కి తిప్పనూలేము. యిదే విధంగా కొంత బొగ్గుని మండిస్తే, ఆ వచ్చిన బూడిదను మళ్లీ బొగ్గుగా మార్చలేం. ఒక సుగంధద్రవ్యాన్ని మూతతీసి విడిస్తే ఆ ద్రవంలో కేంద్రీకృతం అయిన అణువులు గది అంతటా విస్తరించుకుంటాయి. తర్వాత బయట విస్తరించుకుంటాయి. ఆ అణువుల్ని మళ్లీ "పట్టుకుని" సీసలో పెట్టే మార్గంలేదు.

సూర్యుడు, బొగ్గు, సీసా సుగంధ ద్రవ్యం అలా నియమితమైన నిర్మాణాలు. ఆరకంగా అవి ప్రత్యేక పనిని చెయ్యడానికి అందుబాటులో వున్నవి. విచ్ఛేదన వల్ల సూర్యుడు కాలక్రమేణా అనియత అరుణ మహాగ్రహంగా (Disordered red giant) మారవచ్చు. భూమిని వెచ్చబరచడానికి అందుబాటులో వుండకపోవచ్చు. బొగ్గు అనియమిత బూడిద కావచ్చు, ఆరకంగా నీళ్లు కాచుకోవడానికి పనికి రాకపోవచ్చు.

ఇలా "నియమిత" నుంచి "అనియమిత"కు సార్వజనీన పరివర్తన "జడోష్ణస్థితి" అనే సూచిక ద్వారా తెలియజేస్తుంది. ఈ పదబంధాన్ని 1868లో రుడాల్ఫ్ క్లాసియస్ అనే జర్మన్ భౌతిక శాస్త్రవేత్త పొందుపరిచాడు. Entropy యిందులో ధాతువులుగా రెండు గ్రీకు మూలాలు వున్నాయి. ఎన్ (లో) అంటే ఇన్(టు) ట్రోప్ (trope) అంటే తిరగడం. రెండు కలిపితే "పరివర్తన వస్తువు" అవుతుంది. సామాన్యంగా ఈ నియమం మనం వుండవలసిన పరిమితుల్ని, మనం ఉల్లంఘించలేని దాన్ని తెలియచేస్తుంది. ఆరకంగా అనియత ముడి ఇనుప ముక్కని నియమిత ఇనుప ముక్కగా మార్చుకున్నాక, మరింత నియమిత సమ్మెటగా మార్చుకున్నాక మనం ఒక నియమితమైన దాన్ని సృష్టిచుకుంటున్నాం. ఇది స్థానికమైందే కావచ్చుగాక. కాని మొత్తం వ్యవస్థలో మరింతగా అస్తవ్యస్తతని కలిగించకుండా ఈ వ్యవస్థిత నియమితత్వాన్ని కలిగించుకోలేం. నానారకాల భవనాలు, రోడ్లు, రైల్వేలైన్లు, ఫాక్టరీలు, చమురు శుద్ధి కర్మాగారాలు, మోటారు కార్లు, సైకిళ్లు, గుండుసూదులు వగైరాలన్నీ కృత్రిమంగా సృష్టించిన వ్యవస్థిత నియమితాలే. భూసారం తగ్గిపోవడం, నీరు నిలిచిపోవడం దుర్గంధపూరిత వాయువు, ఆమ్లవర్షం, కలుషిత నదులు లాంటివి యీ రకంగా కృత్రిమంగా సృష్టించిన అనియత వ్యవస్థలు. మరోలా చెప్పాలంటే కాలుష్యం మానవ నిర్మిత జడోష్ణస్థితి.



BRAOU

అలా అని సకల నిర్మాణాలనీ వదిలెయ్యమనికాదు, ఉత్పత్తి, వ్యవసాయ కార్యకలాపాలు మానెయ్యమనీకాదు. అందుకని గబగబా వనరుల్ని తరిగింపచేసి, వాతావరణ కాలుష్యాన్ని కలిగించే పనులు చెయ్యమనీ కాదు. ఇలాంటి జాగ్రత్తలు తీసుకోకపోతే మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నామన్నమాట.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 4**

1. వాతావరణ పతనం అంటే యేమిటో వివరించండి. దీనికి వాతావరణ కాలుష్యానికీ తేడా వివరించండి.

........................................................................................................................................................

........................................................................................................................................................

........................................................................................................................................................

## 23.6 నిలకడైన అభివృద్ధి

నిలకడైన అభివృద్ధి అనే భావన ఒక దేశ పర్యావరణ వ్యవస్థకు సంబంధించినది. భారత ఉపఖండం విషయంలో పర్యావరణ సమస్య చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే నిలకడైన అభివృద్ధి అనే భావన ప్రపంచంలోని అన్ని దేశాల ప్రధాన ఆశయంగా నేడు భావించబడుతుంది. ముఖ్యంగా "అంతర్జాతీయ ప్రకృతి, సహజ వనరుల పరిరక్షణ సంఘం" (International Union for the Conservation of Nature and Natural Resources (IUCN) చేపట్టిన ప్రపంచ పరిరక్షణ వ్యూహం దృష్ట్యా 1980 దశకంలో నిలకడైన అభివృద్ధి అనే భావన చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. నిలకడైన అభివృద్ధిలో వ్యవసాయ రంగం మనుగడను ప్రధాన భూమికగా గుర్తించబడింది.

నిలకడ అనే పదానికి సంబంధించి రెండు విభిన్న భావనలున్నాయి. ఒకటి ఆర్థిక శాస్త్రవేత్తలు వ్యక్తపరిచే భావన, రెండవది పర్యావరణ, జీవశాస్త్రజ్ఞులు వ్యక్తపరిచే భావనలు. ఆర్థిక శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం నిలకడైన అభివృద్ధి అనేది ఆర్థిక ఉత్పాదకత, ఆదాయం, వినియోగాలకు సంబంధించి దీర్ఘకాల నిశ్చలతకు సంబంధించినదిగా భావించబడుతుంది. పర్యావరణ, జీవశాస్త్రజ్ఞుల అభిప్రాయంలో నిలకడైన అభివృద్ధి అంటే వృక్ష, జీవజాల (Biosphere) అంటే చెట్లు, చేమలు, సమస్త జీవరాసుల పరిరక్షణకు సంబంధించినది. ఒక భౌగోళిక ప్రాంతంలో లభ్యమయ్యే సహజవనరుల నేపథ్యంలో సమస్త మానవాళి సంరక్షణ వృక్ష, జీవరాశి యెడల కారుణ్యం అనే అంశాలు ఇమిడి ఉంటాయి. పై రెండు దృక్పథాలలో ఆర్థికపరమైన నిలకడ అంటే ఉత్పత్తి, వినియోగ సంబంధం గలదైతే పర్యావరణ నిలకడ (Ecological sustainability) అంటే ప్రజా సంరక్షణ: వృక్ష, జీవ జంతుజాలం సంరక్షణగా చెప్పుకోవచ్చు.

నిలకడైన అభివృద్ధిలో వివిధ దృక్కోణాలుంటాయి. అవి : సాంకేతిక, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, నైతిక, రాజకీయ దృక్కోణాలు. తమ అవసరాలను తీర్చుకోవడంలో ముందు తరాల వారికి చాలా శక్తి సామర్థ్యాలుంటాయి అనే దానితో ఎలాంటి రాజీపడక ప్రస్తుత అవసరాలను తీర్చగలిగేదే అభివృద్ధిగా పేర్కొనవచ్చు. ఆర్థిక, పర్యావరణ, ఇతర ప్రమాణాలు, లక్ష్యాలను దృష్టిలోకి తీసుకునే ఆచరణ బద్ధమైన నిర్వచనం ప్రకారం నిలకడైన అభివృద్ధి అంటే సాంఘిక సమానత్వం, దీర్ఘకాలంలో సహజవనరుల సంపదను, స్వచ్ఛమైన వాతావరణానికి ఏలాంటి భంగకరం కలుగకుండా చూడటం, మానవ అవసరాల లక్ష్యాలను సంతృప్తికరంగా తీర్చడంతో కూడుకున్న అభివృద్ధి కార్యక్రమాల జాబితా. ఈ నిర్వచనం నిలకడైన అభివృద్ధి మార్గాల (Means) ప్రాధాన్యతను సూచిస్తుంది. అంటే నిలకడైన అభివృద్ధిలోని అంతిమ లక్ష్యాలపైనగాక అందుకోసం చేపట్టే కార్యక్రమాలు, వివిధ చర్యలను సూచిస్తుంది.

నిలకడైన అభివృద్ధి సాధనలోని ఆచరణాత్మకమైన సమస్యలతో తలమునకలయ్యే విధాన నిర్ణేతలకు, పాలకులకు ఈ నిర్వచనం బహుశ ఆచరణాత్మకమైనది, ఉపయోగకరమైనదికూడా.

BRAOU

సరళీకృత ఆర్థిక విధానం ఇప్పుడిప్పుడే వేళ్ళూనుకుంటున్న భారతదేశం నిలకడైన అభివృద్ధి భావన చాలా ఉపయుక్తమైనది. అయితే ఆచరణలోగల వివిధ అభివృద్ధి నమూనాలను మేళవించి అన్వయించుకోవడం కన్న మనకు కావల్సిందేముంది. ఏది ఏమైన అభివృద్ధి చెందుతున్న దేశాలలో పుష్కలంగా ఉన్న మానవ వనరులను అభివృద్ధిపరచి సరైన విధంగా ఉపయోగించుకుంటే ఏమైనా సాధించవచ్చు.

## 23.7 ముగింపు

పర్యావరణ పరిస్థితి అంటే యేమిటో, దానికి కలుగుతూ వున్న ముప్పు యేమిటో యిందులో చర్చించాం. మనల్ని చుట్టుముడుతున్న పర్యావరణ సంక్షోభాన్ని యెలా అదుపు చెయ్యాలో దాన్ని గురించి చూశాం.

## 23.8 ముఖ్యపదాలు

| | |
|---|---|
| Artificially Created | : మానవ సృష్టి |
| Depletion | : కుదించుకుపోవడం |
| Dismented | : ఖండాలుగా చీల్చడం |
| Fossil Fuels | : గత భౌగోళిక యుగంలో జంతువుల, వృక్షాల అవశేషాల నుంచి వచ్చిన ఇంధనాలు ఖనిజ శల్యాలనూ గవ్వల్లోనూ కనిపించే తీరువి. |
| Global | : లోక సంబంధమైన, భౌగోళిక |
| Habitation | : ప్రాణికోటి వున్న ప్రాంతం |
| Integral Component | : ఒక్క పెద్ద మొత్తంలో ముఖ్య భాగం |
| Localized | : ఒక ప్రత్యేక ప్రాంతానికి పరిమితం అయిన |
| Meta-physical | : భౌతికమైన దానికావల, ఆది భౌతిక |
| Nuclear Holocaust | : ప్రపంచ స్థాయిలో అణుయుద్ధంవల్ల సంప్రాప్తించే దారుణ విధ్వంసం. |
| Polar Ice-caps | : ఉత్తర, దక్షిణ ధ్రువాలలో పేరుకున్న హిమం. |
| Species | : జాతులు, తమలో తాము పునరుత్పత్తి జరుపుకోగల |
| Sustenance | : మనుగడ |
| System | : వ్యవస్థ |
| Toxic Waste | : పరిశ్రమలనుంచీ అలాంటి వాటి నుంచీ వచ్చే విషపూరిత వ్యర్థపదార్థాలు |

B R A O U

## 23.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు

1. సజీవ ప్రాణులకూ వాటి పరిసరాలకూ మధ్యవుండే పరస్పర సంబంధాల మూస. యిది సహజ సమతులనంలో వుంటుంది. ఆ సమతౌల్యం దానికదే వుంటుంది. దాన్ని కలిచివేసే ప్రయత్నాల వల్ల దారుణమైన నష్టం జరిగింది.

### నేర్చుకున్న దాన్ని సరిచూసుకోండి :

1. పర్యావరణ సంక్షోభం ముఖ్యంగా సహజ సమతౌల్యం దెబ్బ తినడానికి వర్తిస్తుంది. మనిషి కార్యకలాపాలు యిలా జరుగతోంది. మనిషి జోక్యం భౌతిక పరిస్థితుల్లో యెక్కువ అయింది. దీనివల్ల సంక్షోభం తలెత్తింది. దీన్నే "పర్యావరణ సంక్షోభం" అంటున్నారు.

2. యివాళ మన పర్యావరణానికి అనేక వైపుల నుంచి ముప్పు వస్తోంది. మొదటి విషపూరిత రసాయనాలు, పురుగు మందులు, రెండవది, "ఉష్ణగృహ ప్రభావం" అనే దాన్నుంచి వచ్చే ప్రమాదం. దీనివల్ల వాతావరణంలో బొగ్గు పులుసు వాయువు పోగు పడుతుంది. యివాళ చాలా ప్రమాదాలు మన పర్యావరణాన్ని చుట్టుముడుతున్నాయి.

## నేర్చుకున్నదాన్ని సరిచూసుకోండి - 3

1) అ 2) ఆ 3) అ

## నేర్చుకున్న దాన్ని సరిచూసుకోండి - 4

వాతావరణపతనం అంటే సహజరీతుల్లో వాతావరణం శిథిలం అవడం. అయితే యిది వాతావరణ కాలుష్యం కంటే భిన్నమైంది. వాతావరణ పతనం సహజ సిద్ధమైంది, తప్పదు. కాలుష్యం అనేది మనిషి సృష్టించింది.

## నేర్చుకున్న దాన్ని సరిచూసుకోండి - 5

పర్యావరణానికి ముఖ్యంగా నాలుగు కార్యకలాపాలు

1) ఉష్ణమండల వర్షారణ్యాల వినాశనం 2) పెట్రో కెమికల్ పరిశ్రమల స్థాపన. అవి విష వాయువుల్ని, రసాయన పదార్థాల్ని వెదజల్లడం 3) అణువిద్యుత్ ఉత్పాదన 4) అమితమైన సైనిక తత్త్వం. దీర్ఘకాల పరిష్కారం వీటికి కనిపెట్టాలి. ప్రాణిమనుగడకు సంబంధించిన వ్యవస్థల్ని అన్వేషించాలి.

## 23.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

I. కింది వాటికి 30 పంక్తులలో జవాబు రాయండి.

1. పర్యావరణ వ్యవస్థ అంటే అర్థాన్ని, దాని ప్రాధాన్యతను వివరించండి.
2. పర్యావరణ సంక్షోభంపై ఒక వ్యాసం రాయండి.
3. పర్యావరణ పతనం – కాలుష్యం మధ్యగల బేధాన్ని వివరించండి.

II. కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.

1. జీవావరణం అంటే ఏమిటి?
2. ఎడారి కావడం అంటే ఏమిటి?
3. జడోష్ణస్థితి నియమం అంటే ఏమిటి?
4. నిలకడైన అభివృద్ధి అంటే ఏమిటి?

BRAOU

# భాగం - 24 : మానవ హక్కులు

విషయక్రమం


24.0 లక్ష్యాలు - ఉద్దేశ్యాలు

24.1 పరిచయం

24.2 అర్థం - నిర్వచనం

24.3 ఆవిర్భావం - అభివృద్ధి

24.4 మానవహక్కుల వర్గీకరణ

24.5 భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ

24.6 మానవ హక్కుల ఉల్లంఘన

24.6.1 భారతదేశంలో మానవ హక్కులు

24.7 జాతీయ మానవ హక్కుల కమీషన్

24.7.1 మానవ హక్కుల కమిషన్ నిర్మాణం

24.7.2 జాతీయ మానవ హక్కుల కమిషన్ అధికారాలు

24.7.3 విశ్వసనీయత, కార్యకలాపాలు

24.8 ప్రభుత్వేతర సంస్థల పాత్ర

24.8.1 అంతర్జాతీయ సంస్థలు

24.8.2 జాతీయ స్థాయి సంస్థలు

24.9 ముగింపు

24.10 అవగాహన ప్రశ్నలకు - జవాబులు

24.11 మాదిరి పరీక్షా ప్రశ్నలు


BRAOU

## 24.0 లక్ష్యాలు - ఉద్దేశ్యాలు

ఈ భాగం చదివిన తర్వాత మీరు క్రింది విషయాలు వివరించగలుగుతారు.

- మానవ హక్కుల ప్రాధాన్యత,
- భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ సమస్యలు,
- భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం రూపొందిన వ్యవస్థాగత ఏర్పాట్లు.

## 24.1 పరిచయం

ప్రతి సమాజంలోనూ ప్రతివ్యక్తీ జీవించే హక్కును, జీవితాన్ని అర్థవంతంగా గడిపే హక్కును కలిగి వుంటాడు. ప్రజాస్వామ్య దేశాలు తమ దేశ పౌరులందరికీ ప్రాథమిక హక్కులు కల్పించే స్వంతరాజ్యాంగాలు కలిగి వున్నందున ఈ హక్కు ప్రాధాన్యత సంతరించుకున్నది. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ విలువలు క్రమేణా అంతరించిపోతున్నాయి. చివరకు ప్రజాస్వామ్య దేశాల్లో సైతం వ్యక్తుల మానవ విలువలను, గౌరవాన్ని కాపాడవలసిన రాజ్యం వ్యక్తుల హక్కులను అణచివేసి హరించి వేస్తున్నది.

ఈ పరిస్థితుల్లో 1983లో వియన్నాలో మానవహక్కులపై జరిగిన ఐక్యరాజ్య సమితి ప్రపంచ సదస్సు విశ్వవ్యాప్తంగా హక్కులపై అభిప్రాయాల్ని కూడగట్టడానికి ఎన్నదగిన కృషిచేసింది. ఈ సదస్సు అనంతరం భారతదేశంతో సహా ప్రపంచంలోని చాలా దేశాలు మానవహక్కులు, మానవీయత పరిరక్షణలకు జాతీయస్థాయి సంస్థలను ఏర్పాటుచేశాయి.

ఈ భాగంలో మనం మానవ హక్కుల అర్థం, నిర్వచనాన్ని చర్చిస్తాము. అదేవిధంగా మానవ హక్కుల పరిరక్షణ సమస్యలు, మానవ హక్కుల పరిరక్షణ కోసం భారతదేశంలో ఏర్పాటుచేసిన సంస్థల గురించి కూడా తెలుసుకుంటాము.

## 24.2 అర్థం – నిర్వచనం

సాధారణ అర్థంలో మానవహక్కులు అంటే మానవులకు సంబంధించిన హక్కులు. అంటే మనిషిగా జీవించడానికి అత్యవసరమైన, పరాయీకరణకు తావులేని ప్రాథమికహక్కులు. మానవహక్కులు అంటే ఒక వ్యక్తి గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన శక్తి సామర్థ్యాలను అభివృద్ధి పరిచే హక్కులు అని అర్థం. అయితే ఈ హక్కులు ఏమిటి? అన్న విషయంలో మాత్రం ఏకాభిప్రాయం లేదు. మానవహక్కులకు భాష్యం చెప్పడంలో సమాజానికీ సమాజానికీ మధ్య తేడాలున్నాయి. ప్రత్యేక సామాజిక, ఆర్థిక, సాంస్కృతికత కలిగిన ఆయాసమాజాలలో మానవహక్కుల నిర్వచనాలు విభేదిస్తాయి. ఈ కారణంగా మానవహక్కుల భావనకు సరైన, అర్థవంతమైన, విశ్వజనీన నిర్వచనం ఇవ్వడం సాధ్యం కాదు. నిజానికి, ఐక్యరాజ్యసమితి ప్రకటన కూడా మానవ హక్కులను కచ్చితంగా నిర్వచించలేదు. అయితే ఐక్యరాజ్యసమితి విధాన ప్రకటన మేరకు మానవహక్కులు అంటే అన్ని జాతులకు, అందరు ప్రజలకు ఒకేస్థాయి, ప్రామాణిక విజయం జాతులు, లింగ భేదాలు, భాషాభేదాలు, మతాలతో సంబంధంలేకుండా ఈ ప్రకటన అందరికీ ప్రాథమిక స్వేచ్ఛను నొక్కి చెప్పింది.

భారతీయ పార్లమెంటు 1993లో మానవహక్కుల పరిరక్షణ చట్టాన్ని రూపొందించింది. జాతీయ మానవ హక్కుల కమిషన్ మానవహక్కులను ఈవిధంగా నిర్వచించింది.

జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, వ్యక్తిగౌరవాలకు సంబంధించిన హక్కులు, అంతర్జాతీయ ఒడంబడికలు ఆమోదించిన హక్కులు, భారతరాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కులు. భారతదేశంలో ఈ హక్కుల అమలు కోర్టుల పరిధికి లోబడి వుంటుంది"

BRAOU

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

1. మానవ హక్కుల భావనను వివరించండి

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

## 24.3 ఆవిర్భావం – అభివృద్ధి

వ్యవస్థీకృత రాజకీయ, సామాజిక క్రమం ప్రారంభమైన తర్వాత మానవుడి చారిత్రక గమనానికి మానవ హక్కుల ఉద్యమం ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే సమూహాలకు సంబంధించి వ్యక్తి మూర్తిమత్వం, భావ ప్రకటన, అభివృద్ధి ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రాజ్యానికీ, వ్యక్తికీ మధ్య కొనసాగే నిరంతర సంబంధంవల్ల మానవుల ప్రాథమిక హక్కులకు గుర్తింపు లభించింది. ఈ క్రమబద్ధమైన పోరాటాలే వ్యక్తిని అధికారానికి, వ్యవస్థీకృత ఆధిపత్యానికీ వ్యతిరేకంగా పోరాడేవాడిగా తయారు చేశాయి. ఈ పోరాటాలే మానవుల ప్రాథమిక హక్కులు మరింత మెరుగుపడడానికి దోహదపడ్డాయి.

పోరాటాల ద్వారా హక్కుల ఆవిర్భావాన్ని తొలినాళ్ళ బానిసల తిరుగుబాటు నుంచీ చూడవచ్చు. మధ్యయుగాల చరిత్ర మానవ సంఘాలు చేపట్టిన పలు ఉద్యమాలకు సాక్షీభూతమైంది. అయితే, మానవహక్కుల ప్రస్తుత దృక్పథం మాత్రం పారిశ్రామిక విప్లవం సమయంలో మాత్రమే ఒక రూపం తీసుకున్నది. పారిశ్రామిక విప్లవం మార్కెట్ శక్తులను విస్తరించి ఉదారవాద సిద్ధాంతాల పుట్టుకకు మూలకారణమైంది.

మధ్యయుగాల యూరోపియన్ నైతిక, రాజకీయ సిద్ధాంతాలలో మానవహక్కుల ఆవిర్భావం వున్నప్పటికీ జాన్‌లాక్, హ్యూగోగ్రోషియస్, రూసో "ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషల్ కాంట్రాక్ట్", థామస్‌పేన్ "ది రైట్స్ ఆఫ్ మ్యాన్" లాంటి రచనలతోనే మానవహక్కుల తాత్విక భూమిక రూపుదిద్దుకున్నది. 17, 18 శతాబ్దాల్లో సామాజిక శక్తులకూ, పాలకులకూ మధ్య జరిగిన పోరాటాలు కూడా అగ్నికి ఆజ్యం పోశాయి.

సాంస్కృతిక పునరుజ్జీవనం, మత సంస్కరణలు, మానవ వికాసం హక్కులు, స్వేచ్ఛల భావనను మరింత ముందుకు తీసుకువెళ్ళాయి. ఇటలీ 14వ శతాబ్దపు సాంస్కృతిక పునరుజ్జీవనం, బ్రిటన్‌లో 1688లో జరిగిన రక్తరహితవిప్లవం, 1776లో అమెరికా స్వాతంత్ర్య ప్రకటన, 1789లో ఫ్రెంచి జాతీయ సభ ప్రకటించిన మానవహక్కుల అమలు, మానవహక్కుల సిద్ధాంతం ఆవిర్భావానికి దోహదపడ్డాయి. ప్రపంచ చరిత్రలో ఈ ఉద్యమాలు సువర్ణాక్షరాలతో లిఖించదగినవే కాకుండా, మానవ హక్కుల భావనను పెంచిపెద్దజేసి, సుసంపన్నంచేసిన ఉద్యమాలుగా చెప్పవచ్చు.

మానవ హక్కుల సిద్ధాంతాల పుట్టుకకు రెండవ కారణం భావజాలం అని చెప్పవచ్చు. మానవహక్కులపై మార్క్సిస్టు సిద్ధాంతం గణనీయమైన గుణాత్మక ప్రభావాన్ని కలగజేసిందని చెప్పవచ్చు. ప్రపంచాన్ని మార్క్సిస్టు దృక్పథం పీడితుల పక్షాన నిలిచి వారి దృక్కోణం నుండి వీక్షించింది. మార్క్సిస్టు సైద్ధాంతిక భావజాలం అంతా పీడితులవిముక్తి కేంద్రంగా నిర్మితమైంది. మార్క్సిస్టుల వర్గవిభజన ప్రపంచాన్ని రెండు వైరి శిబిరాలుగా విభజించింది. ప్రపంచ చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్రగా మార్క్సిజం అభివర్ణించింది. ఈ క్రమంలో హక్కులు, స్వేచ్ఛలు, సమానత్వాలు కొత్తగా రూపుదిద్దుకున్నాయి. మానవహక్కులకు సంబంధించి మార్క్సిజం కొత్తకోణాన్ని ఆవిష్కరించింది.

మానవ హక్కులపై, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో జరిగిన వలసవాద వ్యతిరేక పోరాటాల ప్రభావాన్ని మూడవ గణనీయ ప్రభావంగా అభివర్ణించవచ్చు. ఈ పోరాటాలు వలసరాజ్యాల్లో ప్రజలు, స్వాతంత్ర్యం, సమాన న్యాయాల కోసం పడ్డ తపనలనుంచి, పుట్టిన పోరాటాలు. ఇవి సహజంగానే చైతన్య స్ఫోరకాలయ్యాయి. ఇదేకాకుండా వలసరాజ్యాల సుదీర్ఘదోపిడి ఫలితంగా ఏర్పడిన భౌతిక పరిస్థితుల సంక్షోభాలు కూడా ఈ పోరాటాలకి కారణభూతాలయ్యాయి.

అభివృద్ధి ఫలాలకు పెరిగిన డిమాండ్, సామాజిక మార్పులో పెరిగిన అవసరాల మధ్య చరిత్ర నలిగిపోవడం ప్రారంభమయింది. రెండవ ప్రపంచయుద్ధానంతర ప్రపంచానికి ఈ ప్రశ్నలన్నింటికీ జవాబులు వెదికే అవసరం ఏర్పడింది. ఫాసిజం ఓటమి మానవ పోరాటాలకు స్ఫూర్తిని, ఉత్తేజాన్ని ఇచ్చింది.

ఇరవైయవ శతాబ్దంలో నాజీలపాలన సృష్టించిన భయబీభత్సం మానవ హక్కుల కోసం ప్రపంచం ఉద్యమించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ప్రాథమిక మానవహక్కులు, మానవుల గౌరవం, విలువలపై విశ్వాసం వుంచిన 1945 ఐక్యరాజ్య సమితి ఛార్టర్‌కు అట్లాంటిక్ ఛార్టర్ (1941) డంబార్టన్ ఓక్స్ ప్రతిపాదనలు బాటలు వేశాయి. 1948 డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సార్వత్రిక మానవహక్కుల ప్రకటనను ఆమోదించింది. ఈ ప్రకటనలో మానవహక్కుల విస్తృత జాబితాను అన్నిజాతులకు, అందరు ప్రజలకు ఒకేస్థాయి ప్రామాణిక విజయం దిశగా ప్రకటించారు. 1966 డిసెంబర్ 16న ఐక్యరాజ్యసమితి అసెంబ్లీ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులపై ఆమోదించిన అంతర్జాతీయ ఒడంబడిక, పౌర, రాజకీయ హక్కులపై ఆమోదించిన ఒడంబడికలతో ఈ హక్కులు అమలులోకి వచ్చాయి. అందువల్ల మానవహక్కుల దృక్పథం ప్రపంచ సంక్లిష్ట చారిత్రక శక్తుల కారణంగానే రూపుదిద్దుకున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2**

1. మానవ హక్కుల విభిన్న దృక్పథాలు ఏమిటి?

.......................................................................................................................................................

.......................................................................................................................................................

.......................................................................................................................................................

2. 'ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషల్‌కాంట్రాక్ట్' రాసిందెవరు?

ఎ) జాన్‌లాక్ బి) ప్లేటో సి) రూసో

## 24.4 మానవ హక్కుల వర్గీకరణ

మానవ హక్కులు అన్న పదం సర్వసాధారణమైన పదం. ఆయాదేశాల్లో, ఈ పదాన్ని వేర్వేరుగా వాడతారు. దీని ఉపయోగంలోని సందిగ్ధతలను నివారించడానికి ఐక్యరాజ్యసమితి ప్రకటన మానవహక్కులను ఒకటి, రెండు, మూడు తరాల హక్కులుగా విభజించింది.

ఈ వర్గీకరణ ప్రకారం పౌర, రాజకీయ, హక్కులు మొదటి తరం హక్కులుగా, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులు రెండవ తరం హక్కులుగా, సమూహ హక్కులు మూడవ తరం హక్కులుగా వర్గీకరించారు. దీని ప్రకారంగా పౌర, రాజకీయ హక్కులను ఆమోదించిన దేశంలో క్రూరత్వం, అమానవీయ లేద కించపరచడం నుంచి ఆదేశ చట్టాలు రక్షణ కల్పిస్తాయి. "ఈ చట్టం ప్రతిమనిషి జీవించడం, స్వేచ్ఛ, భద్రత, వ్యక్తి వ్యక్తిగతాలకు రక్షణ కల్పిస్తుంది. ఈ హక్కు బానిసత్వం, కోర్టులో వివక్షతని న్యాయానికి గ్యారంటీ, అక్రమ అరెస్టు, జైలు నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇది భావస్వేచ్ఛ, చైతన్యం, మతం, భావ ప్రకటనా స్వేచ్ఛ, శాంతియుత సమావేశ హక్కు, సంస్థల్లో చేరే హక్కు, సంస్థలు ఏర్పాటు చేసే హక్కును కల్పిస్తుంది.

2) ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులను ఆమోదించిన దేశంలో ఆదేశ ప్రజల జీవన పరిస్థితుల్ల మెరుగుదల బాధ్యతను స్వీకరించాల్సి వుంటుంది. "పని హక్కు, ఆర్థిక స్థిరత్వం, సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధి, ఉపాధి కల్పన, పని పరిస్థితుల మెరుగుదల, పనికి తగ్గ వేతనాలు, ఒకే విలువగల పనికి ఒకే రకమైన వేతనం, పురుషులతో మహిళలకు సమాన పని హక్కు, పనిలో రక్షణ, భద్రత, పని గంటల పరిమితులు, ట్రేడ్ యూనియన్ల ఏర్పాటుకోసం తగిన విశ్రాంతి, కోరుకున్న ట్రేడ్ యూనియన్లు ఏర్పరిచే హక్కును ఈ రెండవ హక్కుల్లో చేర్చారు. ప్రతి వ్యక్తికీ, అతని కుటుంబం వల్ల ప్రామాణిక జీవన స్థితి గతులు, ఆహారం, దుస్తులు, ఆశ్రయంతో పాటు, జీవన పరిస్థితుల నిరంతర అభివృద్ధి హక్కును ఈ దేశాలు గుర్తించాలని ఈ ప్రకటన సూచించింది. ప్రపంచంలోని ఆహార సరఫరాల్లో అవసరాలకు తగిన సమాన పంపిణీ, శారీరక, మానసిక ఆరోగ్యానికి తగిన వినోద సౌకర్యాలు, విద్య లేదా వ్యవస్థీకృత కార్యకలాపాలలో పాల్గొనే హక్కును కూడా దీనిలో చేర్చారు. ఈ జాబితా నిర్ణీతంగా వుందిగానీ అతి ఎక్కువగా లేదు.

3) మానవ హక్కుల భావన మూడవ తరం హక్కులు లేదా 'సంఘీభావ' హక్కులుగా పిలిచే హక్కులకు సంబంధించిన సమగ్రత రూపొందించలేదు. ఈ హక్కులలో మొట్టమొదట స్వయం నిర్ణయాధికారం అన్న హక్కు వ్యక్తుల హక్కు అనేకన్నా ప్రజల సామూహిక హక్కు అనడం సబబుగా ఉంటుంది. ఈ హక్కులు అంతర్జాతీయ శాంతి, అభివృద్ధికి అనుకూలంగా ఉండే సంతృప్తికరమైన పరిస్థితుల కల్పన హక్కు, అల్ప సంఖ్యాక జాతులు, మత తెగల హక్కుల వరకూ విస్తరించాయి. ఈ హక్కులలో కొట్టొచ్చినట్టు కనబడే అంశం ఏమిటంటే ఇవి వ్యక్తుల హక్కుల కన్నా సముదాయిక హక్కులకే అధిక ప్రాధాన్యత కల్పించాయి. అభివృద్ధి హక్కు, స్వయం నిర్ణయాధికార హక్కులు మూడవ తరం హక్కుల లక్షణాలకు మంచి ఉదాహరణలుగా చూపవచ్చు. 1970లలో మూడవ తరం

BRAOU

హక్కుల భావనలు ఉద్భవించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మొదటి తరం హక్కులకు సంబంధించిన అంశాలలో ఇవి వివాదాస్పదంగా తయారయ్యాయి.

మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన, ఆ తర్వాతి రెండు సాధికారిక ప్రకటనలు వ్యక్తి స్వాతంత్ర్యం, ఉదార విధానం, మానవులు, ఆర్థిక అభివృద్ధి అన్న అంశాలను పరిగణలోకి తీసుకున్నదనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఈ ప్రకటనలు రూపొందించిన నాలుగున్నర శతాబ్దాల అనంతరం ప్రపంచ వ్యాప్తంగా వీటి ఆచరణను పరిశీలించినప్పుడు ఐక్యరాజ్యసమితి ప్రకటనలకు, ఆచరణలకు మధ్య ఏ మాత్రం పొంతన లేదన్నది వాస్తవం. అయితే వాస్తవాలు, ప్రకటనలకు మధ్య పూర్తిస్థాయి అగాధం లేకున్నప్పటికీ, మానవుల ఆత్మ గౌరవాల ఉల్లంఘన మాత్రం పెరుగుతున్నదని నిస్సందేహంగా చెప్పవచ్చు. వ్యక్తుల సమూహాల ప్రాథమిక ఆర్థిక, సాంఘిక, రాజకీయ, **సాంస్కృతిక** హక్కుల పట్ల పూర్తి వివక్ష అమలు జరుగుతున్నది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల నిర్దేశిత లక్ష్యాలకు పూర్తి వ్యతిరేక కక్ష్యలో ప్రపంచం నడుస్తున్నదన్న విమర్శలో ఉన్నాయి. మానవ హక్కుల విషయంలో ఈ విమర్శలు రావడానికి హక్కుల అమలుకు ఎలాంటి చట్టాల దన్ను లేకపోవడం, రాజ్య వ్యవస్థలేవీ నిబద్ధత కలిగి లేకపోవడం కారణాలుగా చెప్పవచ్చు.

### 24.4.1 ఐక్యరాజ్యసమితి ప్రకటనలో మానవహక్కుల జాబితా

1) ప్రాణ హక్కు
2) జీవించే హక్కు
3) వ్యక్తిభద్రతా హక్కు
4) స్వతంత్ర్య, వివక్షారహిత ట్రిబ్యునల్‌లో బహిరంగ, వివక్షలేని విచారణా హక్కు
5) చట్టాల పరిరక్షణా హక్కు
6) ఏకాంత హక్కు
7) జాతీయతా హక్కు
8) కుటుంబ హక్కు
9) ఆస్తి హక్కు
10) ఎన్నికల హక్కు, పాలనా వ్యవస్థల్లో పాల్గొనే హక్కు
11) సామాజిక భద్రతా హక్కు
12) పని హక్కు.
13) ప్రామాణిక జీవన స్థితిగతుల హక్కు
14) వైద్య హక్కు
15) విద్యాహక్కు
16) శాస్త్రీయ ప్రగతి, సౌకర్యాల భాగస్వామ్య హక్కు
17) శాంతియుత సమావేశ హక్కు, సాముదాయ సాంస్కృతిక భాగస్వామ్య హక్కు.
18) భావాలు కలిగి వుండే స్వేచ్ఛ
19) మత స్వేచ్ఛ
20) భావప్రకటనా స్వేచ్ఛ, నిర్హేతుక నిర్బంధ వ్యతిరేక హక్కు
21) జైలు, ప్రవాస హక్కులు
22) చలన హక్కు, ప్రతిఘటనా హక్కు.



B R A O U

## అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3

1. ఐక్యరాజ్య సమితి ఛార్టర్ ప్రాతిపదికన మానవ హక్కులను వర్గీకరించండి.

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

2. పని హక్కు అనేది

ఎ) ప్రథమ హక్కు బి) ద్వితీయ హక్కు సి) తృతీయ హక్కు.

3. ఐక్యరాజ్యసమితి ప్రకటనలోని ఏవేని ఐదు హక్కులను పేర్కొనండి.

1)

2)

3)

4)

5)

## 24.5 భారతదేశంలో మానవ హక్కుల పరిరక్షణ

భారతదేశం 1947లో వలస పాలననుంచి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, 1947కు ముందు మూడు దశాబ్దాలు సాగిన స్వాతంత్ర్య పోరాటంలోనే నేటి ప్రాథమిక హక్కుల మూలాలున్నాయి.

1931లో కరాచీ కాంగ్రెస్‌లోనే ప్రాథమిక హక్కులపై ఒక తీర్మానాన్ని ఆమోదించారు. ఈ తీర్మానం రాడికల్ హ్యూమనిస్టుగా ప్రసిద్ధి గాంచిన ఎం.ఎన్.రాయ్ తయారు చేశారు. 1947 తర్వాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతన రాజ్యాంగాన్ని తయారు చెయ్యడానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ ఏర్పాటయింది. రాజ్యాంగ నిర్మాతలు ప్రధానంగా ఫ్రాన్స్, ఇంగ్లాండ్, అమెరికాల ఉదారతత్వ విచారాన్నుంచి రాజ్యాంగానికి పునాది ఏర్పాటు చేశారు. ఇప్పుడు రాజ్యాంగంలోని మూడవ విభాగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కుల అధ్యాయానికి రాజ్యాంగం అప్పుడే అత్యంత ప్రాధాన్యత కల్పించింది. మన రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక హక్కులు నామమాత్రపు అలంకరణ పదంగా కాకుండా ఆచరణలో చట్టబద్ధత కూడా కల్పించారు.

భారత రాజ్యాంగంలో రెండు భిన్నమైన, ముఖ్యమైన భాగాలు మానవ హక్కులు అంటే, పౌర, రాజకీయ హక్కులు, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులకు ప్రతిబింబంగా వున్నాయి. ఈ హక్కులలో కొన్ని మూడవ విభాగంలో చేర్చగా, మరికొన్నింటిని నాలుగవ విభాగంలో చూడవచ్చు. రాజ్యాంగం మూడవ భాగంలో ప్రాథమిక హక్కులు శాసన లేదా కార్యనిర్వాహక పరిధిలో చేర్చారు. నాలుగవ విభాగంలో ఆదేశిక సూత్రాలు పొందుపరిచారు. దేశ పరిపాలనను నిర్వహించే ప్రాథమిక సూత్రాలుగా ఆదేశిక సూత్రాలను తయారు చేశారు.

రాజ్యాంగంలోని అధికరణ 14 ప్రకారం రాజ్యం ఏ వ్యక్తికూడా ఏ హక్కునూ నిరాకరించరాదు. అధికరణ 16లో ప్రభుత్వ కార్యాలయాలు సంస్థల్లో, ఉపాధి నియామకాలలో సమాన అవకాశాలు కల్పించాలని నిర్దేశించారు.

అధికరణ 19 ప్రతి భారతీయునికీ మౌలిక హక్కులను ప్రసాదించింది. ఆ హక్కులేవనగా - భావప్రకటనా స్వేచ్ఛ, మాట్లాడే స్వేచ్ఛ, సమావేశ స్వేచ్ఛ, భారత భూభాగంలో ఏ చోటికైనా స్వేచ్ఛగా సంచరించగలిగే స్వేచ్ఛ, భారతదేశంలో ఎక్కడైనా నివాసముండే, స్థిరపడే స్వేచ్ఛ, ఆస్తి కలిగి వుండే హక్కు, అమ్ముకునే హక్కు, ఏవృత్తినైనా

ఎంచుకునే హక్కు, లేదా ఏ వ్యాపార వాణిజ్యాన్నైనా నిర్వహించుకునే హక్కులు మౌలిక హక్కులలో చేర్చారు. 1978లో మాత్రం ఆస్తి కలిగి వుండడం, అమ్ముకోవడం హక్కులను ప్రాథమిక హక్కుల విభాగంలో చేర్చారు.

ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులు మాత్రం నాలుగవ భాగంలో వున్నాయి. ఇదే భాగంలో రాజ్యం పాటించవలసిన పలు నియమాలు, పలువిధానాలు, నిబంధనలను చేర్చారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు మన రాజ్యాంగాం అంతరాత్మ. రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల ఉద్దేశ్యం సమ సమాజాన్ని సృష్టించడం, సమాజ నిర్బంధం నుంచి ప్రతిపౌరులకు రక్షణ, అందరికీ స్వేచ్ఛ ప్రసాదించడంగా చెప్పవచ్చు. ఆదేశిక సూత్రాల ఉద్దేశ్యం పౌరులకు సాంఘిక, ఆర్థిక లక్ష్యాలు కల్పించి, అహింసాయుత సాంఘిక విప్లవం ద్వారా త్వరితగతి విజయాలు సాధించడం.

కానీ, మారుతున్న సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మానవ హక్కులకు బెడదగా తయారయ్యాయి. ఈ పరిస్థితులు ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను కూడా పాటించలేని స్థితిలోకి నెట్టివేస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యక్తులు క్షేమంగా జీవించగలిగిన పరిస్థితులను కల్పించడంలో రాజ్యం విఫలమవుతున్నది. మానవ హక్కుల పరిరక్షణకు, మానవ హక్కుల అమలు పరిపుష్టికోసం భారత ప్రభుత్వం స్వయంగా ఏర్పాటు చేసిన జాతీయ మానవ హక్కుల కమీషన్ నివేదికలుగానీ, ఆమ్నెస్టీ (ప్రపంచ మానవ హక్కుల సంస్థ) నివేదికలు గానీ ఈ విషయాలను నివేదించాయి. ప్రతి ప్రభుత్వం కూడా ఇప్పటి వరకూ ఒక మానవ హక్కుల పరిరక్షణే కాదు, పౌరులు సరైన మానవీయ వాతావరణంలో సగౌరవంగా బ్రతికే పరిస్థితులను కల్పించడంలో విఫలమయ్యాయి.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 4**

1. భారత రాజ్యాంగం మానవ హక్కుల ఒడంబడికను ఎలా ప్రతిబింబిస్తున్నది?

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

2. కరాచీ కాంగ్రెస్‌లో మానవ హక్కుల తీర్మానాన్ని ఎవరు ప్రతిపాదించారు?

ఎ) మహాత్మా గాంధీ

బి) యం.ఎన్.రాయ్

సి) బి.ఆర్. అంబేద్కర్

3. భారత రాజ్యాంగ శాసనంలో 19వ నిబంధన ప్రాముఖ్యత ఏమిటి?

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

# 24.6 మానవ హక్కుల ఉల్లంఘన

రెండు ప్రపంచ యుద్ధాల భయభీభత్సాల నేపథ్యంలో ఆ యుద్ధాలు కల్పించిన జగమెరుగని విషాదాల నేపథ్యంలో 20వ శతాబ్దం ఆలోచనాధోరణులు పూర్తిగా కొత్త మార్గంలో పయనించాయి. ఈ కొత్త సిద్ధాంతం మార్క్సిస్టు సిద్ధాంతాన్ని పునరుద్ధరించింది. "ఎవరి శక్తి సామర్థ్యాలను బట్టి వారు, ఎవరి అవసరాల మేరకు వారు" అన్న ప్రాతిపదికన మనిషి ప్రాథమిక అవసరాల ప్రాధాన్యతను గుర్తెరిగిన సిద్ధాంతమైంది. దారిద్ర్య రేఖకు దిగువ జీవించే కోట్లాది జనాలకు ఇది సంబంధించి సిద్ధాంతమైంది. కూడు, గుడ్డ, గూడు లేని జనానికి రాజకీయ, ఇతర హక్కులు కల్పించడంలో అర్థంలేదని కొత్త ప్రతిపాదనలు, వాదనలు వినిపించాయి.



BRAOU

అభివృద్ధి చెందిన దేశమైనా, అభివృద్ధి చెందుతున్న దేశాలైనా ఏ దేశంలో అయినా ఇవ్వాళ్ల ప్రతి రోజూ మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే వున్నాయి. అది ప్రజాస్వామ్య దేశమైనా, నియంతృత్వ పాలనైనా ఇదేతంతుగా వున్నది. మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన ప్రతిసారీ అది మొత్తం మానవ జాతి గౌరవానికి సంక్షేమానికి బెడదగా తయారవుతున్నది. అందువల్ల మానవ హక్కుల పరిరక్షణ అనేది జాతీయ సిద్ధాంతాలు, చివరికి భౌగోళిక సరిహద్దులనేవి లేకుండా ప్రపంచం మొత్తం బాధ్యతగా తయారైంది.

మనలాంటి దరిద్ర నారాయణులున్న దేశాల్లో మానవ హక్కుల సమస్య నిజానికి సమాన భాగస్వామ్యం, అవసరాలు, అందుబాటుల సమస్యగా ఉన్నది. 1993 నాటి లెక్కల ప్రకారం ప్రపంచ జనాభాలో అయిదోవంతు జనాభా అంటే 1.1 బిలియన్ల జనాభా దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్నారు. జనాభా పెరుగుదలకన్నా దుర్భర దారిద్ర్యంలో మగ్గే జనాభా వేగంగా పెరుగుతున్నది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే సంవత్సరానికి దరిద్రుల జనాభా 1.5 బిలియన్లకు చేరుకుంటుందని ఒక అంచనా. దారిద్ర్యంలో మగ్గే వాళ్ళలో ఎక్కువ సంఖ్యలో వున్నది దేశీయ జనాభాయే అని ఐక్యరాజ్యసమితి గణాంక వివరాలు తెలుపుతున్నాయి. 70 దేశాల్లోని 30 కోట్ల జనాభా, దారిద్ర్యంలో మగ్గడమే కాదు వారు, దాదాపు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల నుండే నెట్టివేయబడినారు.

మానవహక్కుల ఉల్లంఘన పెరిగిపోతున్న రెండవ ప్రధాన కారణం స్థానభ్రంశం. 1951 నాటికే ప్రపంచ వ్యాప్తంగా కనీసం 20 లక్షల జనాభా శరణార్థులుగా వున్నారు. ఇవ్వాళ్ళ శరణార్థుల జనాభా ఒకకోటి 85 లక్షలుగా వుందంటే ఈ సమస్య తీవ్రత అర్థం చేసుకోవచ్చు. మరో రెండు కోట్ల జనాభా వారి సరిహద్దుల నుంచి స్థాన భ్రంశం చెందవలసి వచ్చింది. మరో మాటలో చెప్పాలంటే 135 మందిలో ఒకరు స్థాన భ్రంశం అవుతున్నది వాస్తవం.

దరిదాపు 190 దేశాల్లో ఉనికి కోసం, విముక్తి కోసం అవిశ్రాంతంగా పోరాటం జరుపుతున్న ప్రజా సమూహాలు వున్నాయి. ఈ ప్రజా సమూహాలు పౌర సంఘర్షణల్లో ఒక్క 1992 సంవత్సరంలోనే అయిదు లక్షల మంది పిల్లలు చనిపోయారు.

ప్రపంచం మొత్తం మీద 640 వేర్పాటు వాద ఉద్యమాలు ఉన్నట్టు అంచనా. ఈ వేర్పాటు వాద ఉద్యమాలు జాతీయత, రాజ్యం అన్న భావనలను సవాల్ చెయ్యడమే కాకుండా ప్రస్తుత అధికార వ్యవస్థలను, ఆధిక్యాన్ని కూడా ప్రశ్నిస్తున్నాయి. ఒకవేళ ఈ ఉద్యమాలే ఒక కొలిక్కి చేరితే ప్రపంచ పటమే మారిపోవాల్సిన పరిస్థితులు వున్నాయి.

## 24.6.1 భారతదేశ పరిస్థితులు

విదేశీపాలనలో ఏళ్ళతరబడి బానిసత్వంలో మగ్గిన తమ ప్రజానీకానికి ప్రాథమిక స్వాతంత్ర్యం కల్పించాలని స్వతంత్ర భారత్ ఆకాంక్షించింది. ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను కల్పించబడటం ద్వారా పౌరులందరికీ న్యాయం, సాంఘిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛలను, విశ్వాసం తదితర హక్కులను కల్పించింది. ఒక వ్యక్తి వీటిని అతిగా వినియోగించి దుర్వినియోగ పరచకుండా అదుపు చేసే అధికారాన్ని రాజ్యానికి అప్పగించింది. తత్ఫలితంగా భారతదేశం మానవ హక్కుల అంతర్జాతీయ ప్రకటనల్లో, అంతర్జాతీయ ఒడంబడికల్లో ఒక భాగమైందని చెప్పవచ్చు.

అంతర్జాతీయ మానవహక్కుల ప్రకటన వెలువడిన ఒక సంవత్సరం తర్వాతే భారతదేశం ఆ ప్రకటనలో భాగమైంది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల అంతర్జాతీయ ఒడంబడిక (ఐ.సి.ఇ.ఎస్.సి.ఆర్.) పై భారతదేశం 1976లో సంతకం చేసింది. 1979లో సాంఘిక, రాజకీయ హక్కుల ఒడంబడికను కూడా భారతదేశం ఆమోదించింది.

అయితే, మానవ హక్కుల ప్రకటన వెలువడిన 45 సంవత్సరాల అనంతరం పరికించి చూస్తే భారతదేశం అంతర్జాతీయ ఒడంబడికలు, మానవ హక్కుల ఒప్పందాల అమలుకు కట్టుబడి వుందా?

అయితే, భారతదేశంలో అత్యంత జాగరూకతతో కార్యనిర్వాహక వర్గం అమలుపరచిన కొన్ని చట్టాలను, అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని నిబంధనలను పోల్చిచూసి విశ్లేషించినప్పుడు కొన్ని దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అంతర్జాతీయ సామాజిక, సాంస్కృతిక హక్కుల ఒడంబడిక పీఠికలో ఈ విధంగా

వుంది. "ఒక వ్యక్తి ఇతరులు, సమూహం పట్ల కొన్ని విధులు కలిగి వుండాలి. ఈ ఒడంబడికలో పేర్కొన్న హక్కులను గుర్తించి, పాటించే బాధ్యత గుర్తించాలి." అ అధికరణలో ఈ అంగీకారం వుంది.

1. అధికరణ 10(3) ప్రకారం "పిల్లలు, యువకులకు ఆర్థిక, సాంఘిక దోపిడీ నుంచి రక్షణ కల్పించాలి." కానీ, భారతదేశంలో 4.5 కోట్ల పిల్లలకు శ్రమ దోపిడీ జరుగుతున్నది. ఉత్తరప్రదేశ్ గాజు పరిశ్రమలో ఒకటింట అయిదు వంతులు ఎనిమిది నుండి 14 సంవత్సరాలలోపు బాలకార్మికులు పని చేస్తున్నారు. శివకాశిలోని అగ్గిపెట్టెల తయారీ, బాణాసంచా తయారీ పరిశ్రమల్లో నాలుగు నుంచి 14 సంవత్సరాలలోపు పిల్లలు 50,000 మంది పని చేస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థను రాజ్యాంగం నిషేధించినప్పటికీ 1986 దాకా కూడా ప్రభుత్వం, దుర్భర దారిద్ర్య వాస్తవ పరిస్థితుల్లో బాలకార్మికుల వ్యవస్థను రూపుమాపడం సాధ్యం కాదని ప్రభుత్వం చేతులెత్తేసింది. 1986లో బాలకార్మిక చట్టం రూపొందించినప్పటికీ బాలకార్మిక వ్యవస్థ అంతం కాలేదు.

2. భారతదేశంలో స్త్రీ, పురుష అసమానత కొట్టొచ్చినట్టు కనబడే మరో అంశం. భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ వరకట్న హత్యలు, సర్వసాధారణం. వరకట్న హత్యలు, సతిలాంటి మహిళా వివక్షకు వ్యతిరేకంగా శిక్షార్హమైన చట్టాలు ఎన్ని రూపొందించినా వాటి అమలులో ప్రభుత్వ వైఫల్యం, నేరస్తులు డబ్బుపోసి చట్టాల కోరల్నుంచి తప్పించుకోవడంలాంటి కారణాల వల్ల ఈ చట్టాలు నిర్వీర్యమవుతున్నాయి. 1983లో ఢిల్లీ పోలీసులు ఏర్పాటు చేసిన వరకట్న నిరోధక విభాగం లెక్కల ప్రకారం, దేశ రాజధానీ నగరంలోనే 690 మంది నవ వధువులు వరకట్నానికి బలయ్యారు. వారిలో 23 మందిని సజీవదహనం చేశారు. ఇటీవలి సమాచారాన్ని పరిశీలిస్తే ఈ అమానుషాలు రోజురోజుకూ పెరుగుతున్నట్లు రుజువవుతున్నది. ఈ అమానుషాల్లో 'అత్యాచారం మహిళలు ఎదుర్కొంటున్నా అతిహేయమైన అమానుషం. భారతదేశంలో ప్రతి 54 నిమిషాలకూ ఒక అత్యాచారం జరుగుతున్నది. ప్రతి 26 నిమిషాలకు ఒక వరకట్న హత్య, దాడి జరుగుతున్నది. ఒక్క ఢిల్లీలో 1993లో వరకట్న హత్యలు మొత్తం 127 కాగా, 1994 లో ఈ సంఖ్య 146కు పెరిగింది. 1993లో వివాహిత మహిళలపై అత్యాచారాలు 809 జరుగగా, 1994లో ఈ సంఖ్య 982కు పెరిగింది. ఈ సమాచారాన్ని బట్టి చూపినప్పుడు భారతీయ సమాజం మహిళను గౌరవించడం కానీ లేదా వారి హక్కులను పరిరక్షించే బాధ్యత వహించడం కానీ చేయడం లేదని స్పష్టమవుతోంది.

అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కుల ఒడంబడికలోని అధికరణ 16 ప్రకారం "ప్రతి మనిషీ సహజంగా జీవించే హక్కు కలిగి వుంటాడు. ఈ హక్కును చట్టం రక్షించాలి. ఈ హక్కును ఎవరికీ నిరాకరించడానికీ వీలులేదు.

3. అధికరణ 9(1) ప్రకారం "ప్రతి మనిషికీ స్వేచ్ఛగా, భద్రంగా వుండే హక్కు ఉంది. ఎవరినీ అక్రముగా అరెస్టు చెయ్యరాదు. అధికరణ 10(1) ప్రకారం "స్వేచ్ఛ కోల్పోయిన వాళ్లను మానవత్వంతో, మనిషిగా గౌరవించి ఆదరించాలి. అధికరణ 19(1),(2) ప్రకారం 'ఎలాంటి జోక్యం లేకుండా ప్రతి వ్యక్తికీ అభిప్రాయ స్వేచ్ఛ వుంటుంది. ప్రతి వారికీ భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటుంది.

ఈ హక్కు సమాచారం అడిగే హక్కు, పొందే హక్కు, అన్ని రకాల ఆలోచనలు పంచుకునే హక్కు, రాతల్లో, మౌఖికంగా, ముద్రణ లేదా ఎవరికిష్టమైన ప్రసార సాధనాల్లో వారు వెల్లడించుకునే హక్కు వుంటుంది.

4. ఐక్యరాజ్య సమితి రూపొందించిన మార్గదర్శక సూత్రాలను పరిరక్షిస్తామని, భారత రాజ్యాంగం హామీ ఇచ్చింది. కానీ రాజ్యాంగం ఏర్పడిన 1950వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు భారతదేశం పౌరహక్కుల అణచివేతకు పలు చట్టాలను చేసింది. 21వ అధికరణలో ఒక ప్రక్క జీవించే హక్కు, స్వేచ్ఛలను హామీ ఇచ్చిన రాజ్యాంగం, 22వ అధికరణలో ముందు జాగ్రత్తచర్యగా నిర్బంధించడానికి నిబంధనలు ఏర్పరిచింది. ఈ లోపాలను చూపినప్పుడు మానవ హక్కుల అణచివేతకు, ఉల్లంఘనకు ప్రభుత్వాలు చట్టాలను రూపొందించడం

గమనించవచ్చు. ఉదాహరణకు రాజకీయ ఉద్యమాలను అణచివేయడానికి ఆయా ప్రభుత్వాలు కల్లోల ప్రాంతాల చట్టాన్ని ప్రకటించడం ఇందుకొక ఉదాహరణగా చెప్పవచ్చు.

ఈ చట్టాలు ప్రజల ప్రాథమిక హక్కులను నిరాకరించి, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన అధికారులకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకోకుండా అడ్డుపడుతున్నాయి.

1971లో ప్రకటించిన ఆంతరంగిక భద్రతా చట్టం (మీసా), 1980లో రూపొందించిన జాతీయ భద్రతా చట్ట(నాసా)లు మానవ హక్కులకు తీవ్రమైన ముప్పుగా పరిణమించాయి. ఈ చట్టాల ప్రకారం ఏ పౌరున్నైన ఎలాంటి కారణం తెలుపకుండానే ఏడాదికానీ అంతకుమించికానీ నిర్బంధించవచ్చు. 1985లో రూపొందించిన టెర్రరిస్టు, విచ్ఛిన్నకర శక్తుల వ్యతిరేకచట్టం (టాడా) పై రెండు చట్టాలు లేశమాత్రంగా మిగిలిన పౌరుల హక్కులను కూడా హరించి వేసింది. ఈ చట్టంలో దుర్వినియోగానికి వీలున్నందున ఈ చట్టాన్ని విరివిగా దుర్వినియోగ పరిచారన్న విమర్శలు వున్నాయి.

మొదట 'టాడా' చట్టం క్రింద కేసులను మామూలు కోర్టుల్లో కాకుండా ప్రత్యేక కోర్టుల్లోనే విచారించాలి. రెండవది విచారణ రహస్యంగా జరుగుతుంది. సాక్ష్యుల విచారణను రహస్యంగా ఉంచుతారు. 'టాడా' చట్టం ప్రకారం ఒక పోలీసు అధికారి నమోదు చేసిన వాంగ్మూలం సాక్ష్యంగా చెల్లుతుంది. ఈ చట్టంలోని అన్ని నిబంధనలూ క్రూర చట్టాలకు సంబంధించినవే. ఇప్పటి వరకు దాదాపు 80 వేల మందిని ఈ 'టాడా' చట్టం క్రింద నిర్బంధించారు. వారిలో జర్నలిస్టులు, సినిమాతారలు, రాజకీయనాయకులు, సామాన్యులు, మహిళలు, చివరకు పిల్లలు కూడా వున్నారు. అయితే, ఈ చట్టానికి వ్యతిరేకంగా వివిధ రంగాల ప్రజానీకం ఒత్తిడి తీసుకురావడంలో ప్రభుత్వం 'టాడా' చట్టాన్ని ఉపసంహరించుకుంది.

భారతదేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలో మరో అంశం దళితులపై హత్యాచారాలు. 1991లో 1,067 మంది దళిత మహిళలపై అత్యాచారం జరిగింది. 731 మంది దళితులు దారుణంగా హత్యకు గురయ్యారు. దళితులపై 645 దాడులు జరిగాయి. ఇదేవిధంగా మరో 187 మంది దళితులు దాడుల్లో తీవ్రంగా గాయపడ్డారు. మొత్తంగా దళితులపై దౌర్జన్యాలకు సంబంధించి 17,029 కేసులు నమోదయ్యాయి. మరోమాటల్లో చెప్పాలంటే ప్రతిరోజూ ముగ్గురు దళిత మహిళలు అత్యాచారానికి గురవుతున్నారు. ఇద్దరు దళితులు హత్యకు గురవుతున్నారు. సగటున రెండు దళితుల గృహాలు దగ్ధం చేస్తున్నారు.

ఐక్యరాజ్య సమితి ఛార్టర్ ప్రకారం భారత దేశంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరిగిపోతున్నది. కూడు, గుడ్డ, గూడు దొరకడం భారతీయ సగటు మనిషికి కష్టమవుతున్నది. పని పరిస్థితులు, జీవన స్థితిగతులు రోజురోజుకూ క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితుల కారణంగా భారతదేశమంతటా కొత్త సాంఘికోద్యమాలు తలెత్తుతున్నాయి. ప్రాంతీయ శక్తులు వేర్పాటు రాష్ట్రాలను కోరుకుంటున్నాయి. వారిలో కొందరు స్వయం ప్రతిపత్తి కోరుతున్నారు. ఈ ఉద్యమాలు ఆయా రాష్ట్రాల్లో రాజకీయ సమస్యలను సృష్టిస్తున్నాయి. ఈ ఉద్యమాలను అణచి వేయడానికే ఆయారాష్ట్రాలు సైనిక శక్తిని వినియోగిస్తున్నారు. ఫలితంగా మళ్ళీ సమస్యలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి ఇది ఆయా రాష్ట్రాలకూ, మిలిటెంట్ గ్రూపులకు మధ్య సంఘర్షణకు దారితీస్తున్నది. నాగా నుంచి నక్సల్బరీ ఉద్యమాల దాకా ఈ సంఘర్షణలు వేలాది మంది మిస్సింగ్‌లకూ, ఎన్‌కౌంటర్ చావులకు, లాకప్ చావులకూ కారణ భూతమవుతున్నాయి.

మానవ హక్కులకు సంబంధించి మరో వివాదాస్పద సమస్య స్వయం ప్రతి పత్తి హక్కు. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ముఖ్యంగా 'ఆమ్నెస్టీ' లాంటి సంస్థలు స్వయం నిర్ణయాధికారం హక్కుల విలువలను గట్టిగా కోరుతున్నాయి. జమ్ము, కాశ్మీర్, లాంటి రాష్ట్రాల్లో ఈ నేపథ్యంలో మానవ హక్కుల ఉల్లంఘనను అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. నిజానికి మానవ హక్కులన్నింటిలోనూ స్వయం నిర్ణయాధికార హక్కు వివాదాస్పదమైంది. ప్రపంచ క్రమానికి ఇటీవలి కాలంలో ఇది అతిపెద్ద సమస్యగా తయారయింది.

ఐక్యరాజ్య సమితి ఛార్టర్ అధికరణ 1, 5లో 'ప్రజల స్వయం నిర్ణయాధికారం, సమాన హక్కుల' పై



BRAOU

ప్రస్తావన వుంది. మూడవతరం హక్కులు లేదా సంఘీభావ హక్కుల్లో మొట్టమొదటి స్వయం నిర్ణయాధికార హక్కు ఒక జాతి, లేదా సంస్కృతికి చెందిన ఒక సమూహానికి చెందిన ప్రజల హక్కుగా అభివర్ణించారు. దీని సాధారణ రూపంలో అమలు చేసినట్టయితే ఒక జాతికి, ఒక రాష్ట్రానికి సంబంధించిన ఒకే సంస్కృతికి చెందిన సమూహం విడిపోయి లేదా రాష్ట్రాన్ని ఏర్పరచుకోవచ్చు.

భారతదేశంలో భాష, సంస్కృతి, జాతి, మతం, ప్రాంతీయతా విభేదాలు వున్న చాలా గ్రూపులు స్వయం నిర్ణయాధికారం కోసం రాజకీయ అధికారం కోసం పోరాటాలు చేస్తున్నారు. ప్రతి గ్రూపు ఇప్పుడున్న దేశ వ్యవస్థనుంచి విడివడి వేరే రాష్ట్రంగా రూపొందిందని ఆకాంక్షిస్తున్నారు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 5**

1. మౌలిక అవసరాల విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతం ప్రకారం

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

2. స్థాన భ్రంశంలో బాధితులైన ప్రజలెంతమంది?

ఎ) 82 మిలియన్లు బి) 18 మిలియన్లు సి) 18.5 మిలియన్లు

3. బాలకార్మికుల వ్యవస్థ మానవహక్కుల సమస్య ఎట్లా అయింది?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

4. స్వయం నిర్ణయాధికారం అంటే ఏమిటి?

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

5. మానవ హక్కుల వ్యతిరేక చట్టాల జాబితాను ఇవ్వండి.

.......................................................................................................

.......................................................................................................

.......................................................................................................

## 24.7 జాతీయ మానవ హక్కుల కమీషన్

1993 సెప్టెంబర్ 29న రాష్ట్రపతి ఆర్డినెన్స్ మేరకు జాతీయ మానవహక్కుల కమీషన్ ఏర్పాటయింది. ఆ తర్వాత ఈ ఆర్డినెన్స్ పార్లమెంటు ఆమోదం పొందింది. ఈ కమీషన్ ఏర్పాటులో అసలు ఉద్దేశం, భారతదేశంలో తలెత్తుతున్న సామాజిక వాస్తవాలు, నేరము, హింసలో తలెత్తుతున్న కొత్త ధోరణుల నేపథ్యంలో పరిపాలనా వ్యవస్థల్లో చట్టాలలో విధానాల్లో పారదర్శకతను, బాధ్యతను ప్రవేశపెట్టడానికి ఈ కమీషన్ రూపొందింది. ప్రస్తుత వ్యవస్థలో మానవ హక్కుల పరిరక్షణలో కోర్టులు గణనీయమైన పాత్రను పోషిస్తున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. అయితే, తప్పుల దిద్దుబాటు మరీ నత్తనడక నడుస్తుండడంతో, మరింత వేగవంతంగా న్యాయం కోరుతున్న వర్గాలను సంతృప్తి



B R A O U

పరచడానికి ఒక ఉన్నతస్థాయి మానవ హక్కుల కమీషన్ ఏర్పాటుచేయాలని, ప్రభుత్వం సంకల్పించింది. భారతదేశంలోని మానవ హక్కుల సంఘాలు ఎన్‌కౌంటర్లు, అదృశ్యాలు, లాకప్ డెత్‌ల గురించి పలుసార్లు ఫిర్యాదులు చేశాయి. కానీ అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అసలు వాస్తవాలను మరుగు పరుస్తున్నాయి. వివిధ రకాల తీవ్రవాద రాజకీయ సంస్థలు, మిలిటెంట్ గ్రూపులకు వ్యతిరేకంగా సాక్ష్యాలు తేవడం అధికారులకు కష్టతరమవుతున్నది. పోలీసులకు, మిలిటెంట్లకు వ్యతిరేకంగా మాట్లాడడానికి సామాన్యులెవరూ సాహసించడం లేదు. పోలీసు చర్యలు తీవ్రంగా వుండడం వల్ల సమస్య నుంచి ప్రజలు దూరమవుతున్నారు అందువలన మానవ హక్కుల కమీషన్ ప్రజలు సగౌరవంగా బ్రతకడానికి గల పరిస్థితులను ఏర్పరచడానికి హామీ ఇచ్చింది.

## 24.7.1 మానవ హక్కుల కమీషన్ నిర్మాణం

జాతాయ మానవ హక్కుల కమీషన్‌కు ఎ) ఒకఛైర్మన్ వుంటారు. సుప్రీం కోర్టు ఛీఫ్ జస్టిస్‌గా పనిచేసిన వ్యక్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తాడు. బి) ఒక హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌గా పనిచేసిన లేదా పనిచేస్తున్న ఒక సభ్యుడు సి) సుప్రీం కోర్టు జడ్జిగా పని చేసిన లేదా చేస్తున్న ఒక సభ్యుడు డి) మానవ హక్కులకు సంబంధించి క్రియాశీల అనుభవం, అవగాహన వున్న ఇద్దరు సభ్యులను నియమిస్తారు.

జాతీయమైనారిటీ కమీషన్ ఛైర్మన్, ఎస్.సి.ఎస్.టిల జాతీయకమీషన్ ఛైర్మన్, మహిళా కమీషన్ ఛైర్మన్‌లు కూడా జాతీయ మానవ హక్కుల కమీషన్ సభ్యులుగా వుంటారు. కమీషన్ ఛైర్మన్‌ను, సభ్యులను రాష్ట్రపతి స్వయంగా నియమిస్తాడు. ప్రధాని, హోంమంత్రి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్, పార్లమెంటు ఉభయసభల ప్రతిపక్ష నాయకులతో కూడిన కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్రాలు కూడా రాష్ట్ర హైకోర్టు ఛీఫ్ జస్టిస్‌గా పనిచేసిన న్యాయమూర్తి ఛైర్మన్‌గా రాష్ట్ర మానవ హక్కుల కమీషన్‌ను ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రానికి సంబంధించిన మానవ హక్కుల ఉల్లంఘనను ఈ కమీషన్ పరిశీలిస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోంమంత్రి, అసెంబ్లీ స్పీకర్, అసెంబ్లీ ప్రతిపక్షనేతలతో కూడిన కమిటీ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సభ్యులను నియమించేందుకు సిఫార్సు చేస్తుంది. ఈ సిఫార్సుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ ఏర్పాటు చేయవచ్చు.

## 24.7.2 జాతీయ మానవ హక్కుల కమీషన్ అధికారాలు

జాతీయ మానవహక్కుల కమీషన్ నిర్ధారించిన కార్యకలాపాలు, అధికారాల ప్రకారం అది దేశంలో ఎక్కడైనా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే వాటిని నిరోధించే లేదా శిక్షించే అధికారం వుంది. ఈ దౌర్జన్యాలు లాకప్ నేరాలనుండి మొదలుకొని, మతకల్లోలాలలో మిలాఖత్ దాకా కమీషన్ పరిధిలోకి వస్తాయి. ఈ నేరాలపై కమీషన్ స్వయంగా కానీ, బాధితుడు లేదా బాధితని తరఫున ఎవరైనా పెట్టుకున్న పిటిషన్లపై విచారణ జరుపుతుంది.

ఒక కోర్టులో పెండింగ్‌లో వున్న మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై విచారణ జరుగుతున్నప్పుడు కూడా కోర్టు అనుమతితో కమిషన్ జోక్యం చేసుకోవచ్చు. అక్రమ నిర్బంధాల నుంచి ప్రజలను రక్షించడానికి, సంరక్షించడానికి కమిషన్ జైలు లేదా ఏ ప్రాంతాన్నైనా సందర్శించే అధికారం వుంది. టెర్రరిస్టు చట్టాలతో సహా మానవ హక్కులకు సంబంధించిన అన్ని అంశాలనూ కమిషన్ సమీక్షించి సరైన సూచనలు కూడా చేస్తుంది.

అయితే, భద్రతాదళాలకు సంబంధించిన మానవ హక్కుల ఉల్లంఘన కేసులలో మాత్రం కమీషన్ స్వయంగా కానీ, ఎవరైనా బాధితుడు ఫిర్యాదు చేసుకున్నప్పుడుగానీ విచారణకు ప్రభుత్వం నుంచి నివేదిక కోరి, ఆ తర్వాత విచారణ ప్రారంభిస్తుంది. అయితే ఈ విషయమై ప్రభుత్వం మూడు నెలల్లో ఎలాంటి నివేదిక పంపనట్టయితే కమీషన్ అప్పుడు స్వయంగా విచారణ ప్రారంభించే వీలుకలుగుతుంది.

## 24.7.3 విశ్వసనీయత, కార్యకలాపాలు

జాతీయ మానవ హక్కుల కమీషన్ విశ్వసనీయత దానికి నియమించిన సభ్యుల శక్తి సామర్థ్యాలు, మానవ



BRAOU

హక్కుల పట్ల వారి నిబద్ధత, వారు వ్యవహరించే తీరుపై ఆధారపడి వుంటుంది. కమీషన్ చట్టం ప్రకారం వివిధ జిల్లాలలో మానవ హక్కుల వ్యతిరేక కేసులను చూడడానికి ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్లను కూడా నియమించవచ్చు.

కానీ, మానవ హక్కుల పరిరక్షణలో జాతీయ మానవ హక్కుల కమీషన్ పాత్ర సమర్థంగా లేదు. కమీషన్‌కు ప్రత్యేకంగా కేసులను దర్యాప్తు చేయడానికి, దానికి మాత్రమే బాధ్యత వహించే నియంత్రిత, స్వతంత్ర యంత్రాంగం ఏదీ లేదు. భారత దేశంలో అధికారులు, పోలీసులు మానవ హక్కులను ఉల్లంఘించడం పరిపాటి. ఈ పరిస్థితుల్లో మానవ హక్కుల ఉల్లంఘన కేసులలో తమపై అధికారాలపై విచారణకు పోలీసులు నిష్పాక్షికంగా, నిర్భీతిగా దర్యాప్తు చేస్తాయనుకోవడం అవాస్తవం.

కమీషన్ కార్యకలాపాల్లో కేవలం సిఫార్సులు ప్రధానమైనవి. మానవ హక్కులను ఉల్లంఘించిన వారిని శిక్షించడానికి ప్రత్యక్షంగా కమీషన్‌కు అధికారం లేదు. బాధితులకు లేదా వారి కుటుంబాలకు నష్టపరిహారం కానీ, సత్వర మధ్యంతర పరిహారం కానీ ఇచ్చే అధికారం కూడా కమీషన్‌కు లేదు. మానవ హక్కుల ఉల్లంఘనపై ప్రాసిక్యూషన్‌కు బాధితులకు నష్టపరిహారం చెల్లించడానికి కమీషన్ కేవలం సిఫార్సులు చేసే అధికారం మాత్రమే వుంది. ఈ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించినట్లయితే ఆకేసు, ఆబాధితులు, అరి కుటుంబాలు అంతటితో ముగిసిపోయినట్టే. 1994లో ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ మానవ హక్కుల కమీషన్ సందర్శించినప్పుడు ఆంధ్ర ప్రదేశ్ పౌరహక్కుల సంఘం (ఎ.పి.సి.ఎల్.సి.) లాంటి మానవ హక్కుల సంఘాలు వేలాది పిటిషన్లు సమర్పించాయి. రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణాలో జరుగుతున్న అత్యాచారాలపై కమిషన్ కూడా తీవ్రంగా స్పందించింది. కానీ తప్పు చేసిన వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

కమిషన్ పరిధినుంచి సైనిక భద్రతా దళాలను మినహాయించడం దాని అధికారాన్ని మరింత క్షీణింప జేసినట్టు చెప్పవచ్చు. జమ్మకాశ్మీర్, నాగాలాండ్, పంజాబ్, ఆంధ్రప్రదేశ్‌లో మిలిటెంట్లు, తీవ్రవాదులతో సైనిక బలగాలు, సాయుధ సంఘర్షణలు జరుపుతున్నచోట మానవ హక్కుల ఉల్లంఘనలు ఎక్కువగా జరుగుతున్నదనడానికి ఎన్నో సాక్ష్యాలున్నాయి.

ఇదిలావుండగా, బాధితులు పిటీషన్లు దఖలు పరుచుకునే గడువును కూడా ఏడాదిగా నిర్ణయించారు. ఇది చాలా తక్కువ సమయంగా చెప్పవచ్చు. చాలా ఫిర్యాదులు గడువులోగా రాలేదని తిరస్కరిస్తున్నారు. ఈ పరిమితుల వల్ల, కమీషన్ అధికార పరిమితుల కారణంగా జాతీయ మానవ హక్కుల కమీషన్ సామాన్యుడి అంచనాల మేరకు పనిచేయడం లేదు. నిజానికి కమీషన్ కేవలం సిఫార్సులు చేయడంతో ఉల్లంఘనలపై మళ్లీ చర్యలు తీసుకునే విషయం ప్రభుత్వం పరిధిలోనే ఉంది. అందుచేత కమీషన్‌కు కాగితం పులిగా వర్ణించే వారు ఉన్నారు.

**అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 6**

1. జాతీయ మానవ హక్కుల కమీషన్ ఏర్పాటుకు అవసరం ఏమిటి?

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

2. జాతీయ మానవ హక్కుల కమీషన్‌లో సభ్యులు ఎవరు?

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................

.............................................................................................................................



BRAOU

3. జాతీయ మానవ హక్కుల కమీషన్ కార్యకలాపాలు ఏమిటి?

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

## 24.8 ప్రభుత్వేతర సంస్థల పాత్ర

మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడంలో, మానవ హక్కుల భావనలను ఉద్దీపనం చేయడంలో ప్రభుత్వేతర సంస్థలు (నాన్‌గవర్నమెంటల్ ఆర్గనైజేషన్స్ – ఎన్జీవోలు) గొప్ప పాత్రను నిర్వహిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల ఉల్లంఘనల కేసులను ప్రజానీకం దృష్టికి తీసుకురావడంలో స్వతంత్ర్య పౌరహక్కుల సంఘాలు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి.

### 24.8.1 అంతర్జాతీయ సంస్థలు

ప్రపంచ స్థాయిలో అమెరికాలో ప్రధాన కార్యాలయం గల అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ (ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ పనిచేస్తున్నది. అంతర్జాతీయంగా గుర్తింపు, గౌరవం కలిగిన ఈ సంస్థ ప్రపంచ మొత్తంమీద మానవ హక్కుల అభివృద్ధికి, పరిరక్షణకు కృషి జరుపుతున్నది. భారతదేశంలో మానవ హక్కులకు సంబంధించి వివిధ అంశాలపట్ల కూడా ఆమ్నెస్టీ ప్రతిస్పందిస్తున్నది. భారతదేశం ఒక బాహాట దేశమేనని చైతన్యవంతమైన ప్రసార సాధనాలు, సమర్థ న్యాయవ్యవస్థ వున్న దేశమేనని గుర్తిస్తూనే ఆమ్నెస్టీ, ఈ దేశంలో జరుగుతున్న చిత్రహింసలు, అత్యాచారాలు, లాకప్‌డెత్‌ల లాంటి మానవ హక్కుల ఉల్లంఘనలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నది.

ఒక క్రమ పద్ధతిలో రాజకీయ అణచివేతల్లో జరుగుతున్న చిత్రహింసలు, అదృశ్యాలు, చట్టవ్యతిరేక హత్యలు, రాజకీయ కార్యకర్తలను ఎన్‌కౌంటర్లలో చంపివేయడానికి వ్యతిరేకంగా ఆమ్నెస్టీ ప్రచారం చేపట్టింది.

అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న మరో మానవహక్కుల సంస్థ 'ఆసియావాచ్' కూడా, భారత ప్రజల మానవ హక్కుల 'ఉల్లంఘనకు' పాల్పడుతున్న ప్రభుత్వాన్ని విమర్శించింది. అయితే విదేశీ సంస్థలన్నీ, ప్రాథమికంగా మానవ హక్కుల ఉల్లంఘనల్లో కొట్టొచ్చినట్టు కనబడే చిత్రహింసలపైనే ఎక్కువ గురిపెట్టాయి. అయితే, ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, ఆసియావాచ్ లాంటి విదేశీ సంస్థలు భారతదేశంలో జరుగుతున్న వ్యవహారాలపై ప్రచారం నిర్వహించడం ద్వారా ఆ దేశపు ఆంతరంగిక వ్యవహారాలలో తలదూరుస్తున్నాయని కొందరి విమర్శ. కానీ, మానవహక్కులనేవి ఎంత జాతీయమో, అంత విశ్వజనీనం అన్న విషయాన్ని ఈ విమర్శకులు గుర్తుంచుకోవాలి. అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు ఈ విషయాలపై ప్రజల అభిప్రాయాన్ని కూడగడ్తున్నవన్న వాస్తవాన్ని కూడా గుర్తించాలి. 1992 ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ నివేదిక ఇతర దేశాలలో కూడా చర్చనీయాంశమైంది.

1993 ఫిబ్రవరిలో ఆసియావాచ్, మానవ హక్కుల ఫిజీషియన్లు కాశ్మీర్‌లో భద్రతాదళాల మానవ హక్కుల ఉల్లంఘనల పై సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. 1992 ఆసియావాచ్ 'ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాల హింస – పోలీసు హత్యల' పేరిట రాష్ట్రంలో భద్రతాబలగాలు, పోలీసులు రైతాంగం, గిరిజనులపై జరిపిన అత్యాచారాలు, చిత్రహింసలు, హత్యలపై నివేదిక సమర్పించింది. ఇదేకాకుండా రాష్ట్రంలో పోలీసులు మానవ హక్కుల కార్యకర్తలను, స్థానిక జర్నలిస్టులను కూడా హత్యచేస్తున్నారని ఈ నివేదిక వెల్లడించింది.

ఈ రెండు సంస్థలతో పాటు మరికొన్ని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు కూడా పనిచేస్తున్నాయి. అయితే, ఈ సంస్థల నివేదికలలో వెల్లడించిన విషయాలు వాస్తవాలే అయినప్పటికీ, వారు వాస్తవాలను మసిబూసి మారేడుకాయ చేస్తున్నారన్న విమర్శకూడా వుంది. పాఠం తొలి పాదంలోనే చర్చించినట్టుగా మానవ హక్కులకు ఒకే నిర్వచనం ఇవ్వడం సాధ్యంకాదు. మానవ హక్కులకు సార్వజనీన నిర్వచనం ఏదీలేదు. అట్లాగే అభివృద్ధి చెందిన



BRAOU

దేశాలు రూపొందించిన విధానాలను వెనుకబడిన దేశాలు పాటించడం కూడా వీలుకాదు.

### 24.8.2 జాతీయస్థాయి సంస్థలు

భారతదేశంలో చైతన్యవంతమైన మానవ హక్కుల ఉద్యమాలున్నాయి. ఈ సంస్థలు కూడా అత్యాచారాలు. లాకప్ హత్యలు, చిత్రహింసలు జరిగినప్పుడు ప్రత్యక్షంగా నిజనిర్ధారణలు జరిపి పలు నివేదికలను వెల్లడిస్తున్నాయి. మానవ హక్కులకోసం కృషిచేస్తున్న జాతీయ సంస్థల కారణంగానే భారతదేశంలో మారుమూల ప్రాంతాల్లో కూడా జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు వెలుగుచూస్తున్నాయి జాతీయ స్థాయిలో పనిచేస్తున్న సంస్థల పేర్లు ఇవి. ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం **(ఎ.పి.సి.ఎల్.సి.)**, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ (ఎ.పి.డి.ఆర్.) కలకత్తా, మణిపూర్‌లో గల పౌరహక్కులు, మానవ హక్కుల సంస్థ (సి.ఎల్.ఏ.హెచ్.ఆర్.ఒ.), ఢిల్లీలోగల ప్రజాస్వామ్య పౌరులు (సి.ఎఫ్.డి.) బొంబాయికి చెందిన ఉచిత న్యాయ పరిరక్షణకమిటీ (ఎఫ్.ఎల్.ఎ.సి.), ప్రజాస్వామ్య హక్కుల ప్రజాసంస్థ (పి.యు.డి.ఆర్.) పౌరహక్కుల ప్రజాసంస్థ (పి.యు.సి.ఎల్.) లు మానవ హక్కుల కోసం పోరాడుతున్న సంస్థలు.

దేశంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కేసులపైన ఈ సంస్థలు క్రమం తప్పకుండా నివేదికలు తయారు చేసి, సమాచారాన్ని వెల్లడిస్తున్నాయి. కానీ, ఎన్జీవోల కృషికి సంబంధించి భారత ప్రభుత్వం అంత సుముఖంగా లేదు. పైగా ఎన్జీవోల పని తీరును ప్రభుత్వం విమర్శిస్తున్నది. గడిచిన అయిదు దశాబ్దాలుగా నిజంగా క్షేత్ర పరిధిలో కృషి జరుపుతున్న ఈ స్వచ్ఛంద సంస్థల నుంచి జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో ఒక సభ్యున్నీ కూడా ప్రభుత్వం చేర్చలేదు. మానవ హక్కుల ఉల్లంఘనలపై స్వతంత్ర దర్యాప్తు సంస్థలు, పౌరహక్కుల సంఘాలు వెల్లడిస్తున్న నివేదికలను ప్రభుత్వం గుర్తించిన నిరాకరిస్తున్నది. పైగా ఇవి ఏకపక్షంగా, పక్షపాతంతో కూడినవని నిందిస్తున్నది.

భారతదేశంలో ఇరవయవ శతాబ్దపు తుదిదశ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో పెనుమార్పులను చవిచూసింది. ప్రపంచీకరణ, సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా సామాజిక విలువలు, సంస్థలు కూడా తీవ్ర మార్పులకు లోనవుతున్నాయి. ఆకస్మికంగా వేగంగా సంభవిస్తున్న ఈ మార్పులు సగటు మనిషిని విపరీతంగా ప్రభావితం చేస్తున్నాయి. దారిద్ర్యం, **నిరుద్యోగం,** అమానవీయ పరిస్థితులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రభుత్వ విధానాలు సామాజిక జీవితానికి, మనిషి గౌరవానికి, అస్తిత్వానికి సవాల్‌గా పరిణమిస్తున్నాయి. అందువల్ల మానవీయత పరిరక్షణకు మానవ విలువల సమున్నతికి స్వతంత్ర మానవ హక్కుల ఉద్యమం అవశ్యకత ఎప్పటికన్నా ఎక్కువ పెరిగింది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 7

1. మానవ హక్కుల కార్యకలాపాల్లో పనిచేస్తున్న అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు ఏవి?

.....................................................................................................

.....................................................................................................

2. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రధానకార్యాలయం ఎక్కడ వుంది?

.....................................................................................................

.....................................................................................................

3. జాతీయ స్థాయిలో మానవ హక్కుల ప్రభుత్వేతర సంస్థల జాబితా ఇవ్వండి.

.....................................................................................................

.....................................................................................................

.....................................................................................................

## 24.9 ముగింపు

మానవ హక్కుల భావన ఇప్పుడు నడుస్తున్న చరిత్ర. మానవ హక్కులు అంటే వ్యక్తి లేదా ఒక మనిషి హక్కులు. జీవించే హక్కు, స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం లాంటివన్నీ మానవ హక్కుల్లో వున్నాయి. మానవ హక్కులు అనే భావన పురాతనమైందే అయినప్పటికీ, అనేక ఉద్యమాలు, పోరాటాల అనంతరం 20వ శతాబ్దం చివరి పాదంలో హక్కులు ఒకరూపం తీసుకున్నాయి. ఐక్యరాజ్య సమితి ఛార్టర్‌లో మానవ హక్కులుగా, 22 హక్కులను గుర్తించింది. కానీ, పలు దేశాలు ఈ హక్కులకు ఉల్లంఘిస్తూనే వున్నాయి. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్, ఆసియావాచ్, తదితర ప్రభుత్వేతర సంస్థలు, ఇతర సంస్థలు, మానవహక్కుల పరిరక్షణకు, అభివృద్ధికి కృషి జరుపుతున్నాయి. భారతదేశంలో మానవ హక్కులపై ఆందోళనను పరిగణలోకి తీసుకున్న భారతదేశం జాతీయ మానవ హక్కుల కమీషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ ఛైర్మన్‌గా ఏర్పాటయింది. కొన్ని పరిమితులున్నప్పటికీ ఈ కమీషన్ దేశంలో మానవ హక్కుల పరిరక్షణకు కృషి జరుపుతున్నది.

## 24.10 అవగాహన ప్రశ్నలకు జవాబులు

### అభ్యాసం - 1

1. మానవ హక్కులు అంటే మనిషికి చెందిన హక్కులు, మనిషి గౌరవంగా బ్రతకడానికి గల నైపుణ్యానికి, శక్తి సామర్థ్యాలను పెంచేవే మానవ హక్కులు. అవి ప్రాథమికమైనవి, అవిచ్ఛిన్నమైనవి, ప్రతిమనిషికి అవసరమైనవి.

### అభ్యాసం - 2

1. జవాబు కోసం 24.3 చూడండి.

2. ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషల్ కాంట్రాక్ట్ రాసిందెవరు? రచయిత రూసో

### అభ్యాసం - 3

1. జవాబు కోసం 24.4 చూడండి.

2. బి.

3. ఐక్యరాజ్యసమితి ప్రకటనలో మానవహక్కుల జాబితా

   1) జీవించే హక్కు

   2) భద్రతా హక్కు

   3) **జాతిహక్కు**

   4) వైద్య సదుపాయాల హక్కు

   5) విద్యా హక్కు మొదలైనవి. వివరాల కోసం 24.4.1 చూడండి.

### అభ్యాసం - 4

1. జవాబు కోసం 24.5 చూడండి.

2. బి.

3. ప్రతి భారతీయుడికి రాజ్యాంగం మౌలిక హక్కులను ప్రసాదించింది.

B R A O U

### అభ్యాసం - 5

1. ఎవరి శక్తి సామర్థ్యాలను బట్టి వారు పని చేయడం, ఎవరి అవసరాలమేరకు వారు తీర్చుకోవడం.
2. సి.
3. 24.6.1 చూడండి
4. జవాబు కోసం 24.6.1 చూడండి.
5. నాసా, నిసా, టాడా

### అభ్యాసం - 6

1. జవాబు కోసం 24.7 చూడండి.
2. జవాబు కోసం 24.7.1 చూడండి
3. జవాబుకోసం 24.7.3 చూడండి

### అభ్యాసం - 7

1. అమ్నెష్టి ఇంటర్నేషనల్, ఆసియావాచ్
2. అమెరికా
3. జవాబుకోసం 24.8.2 చూడండి.

## 24.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు 30 పంక్తులు మించకుండా జవాబు రాయండి.**

1. మానవ హక్కులను నిర్వచించి, ఈ భావన పుట్టుక, అభివృద్ధిని పేర్కొనండి.
2. భారతదేశంలో మానవ హక్కుల ఉల్లంఘనను విమర్శనాత్మకంగా పరిశీలించండి.
3. మానవ హక్కుల పరిరక్షణలో ప్రభుత్వేతర సంస్థల పాత్రను వివరించండి.
4. జాతీయ మానవహక్కుల కమీషన్ గూర్చి వివరించండి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. మొదటి తరం హక్కులు అంటే ఏమిటి?
2. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ గూర్చి వివరించండి?
3. ఎ.పి.సి.ఎల్.సి. ప్రయత్నాలను వివరించండి?
4. స్వయంనిర్ణయాధికార హక్కు అంటే ఏమిటి?

BRAOU

# భాగం – 25 : జాతీయ సమైఖ్యత సమస్యలు: కులం, మతం, ప్రాంతీయ అసమానతలు

విషయక్రమం


25.0 లక్ష్యాలు

25.1 పరిచయం

25.2 కులవ్యవస్థ

25.2.1 కులవ్యవస్థ యెడల బ్రిటీష్ విధానం

25.2.2 బ్రిటీష్ పాలన కాలంలో సాంఘిక సంస్కరణలు

25.2.3 కుల చైతన్యం, సంస్కృతీకరణ

25.2.4 స్వతంత్ర్య భారతావనిలో కులం

25.2.5 ఆధునీకరణ, జాతీయ సమైక్యత, కులం

25.3 గిరిజన సంస్కృతులు : విభిన్న రీతులు, సమస్యలు

25.3.1 గిరిజన రైతుల సమస్యలు

25.3.2 నగర నేపథ్యంలో గిరిజనులు

25.4 మతం

25.4.1 లౌకిక వాద సూత్రాలు

25.4.2 లౌకిక వాదంలో సమస్యలు

25.4.3 లౌకిక తత్వాన్ని పెంపొందించడానికి చర్యలు

25.5 ప్రాంతీయ అసమానతలు

25.5.1 పెరుగుదల రేటు : ప్రాంతీయాభివృద్ధి

25.5.2 ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ప్రాంతీయ సూచికలు, వివిధ రంగాలు పరస్పరం ఆధారపడటం

25.6 ముగింపు

25.7 ముఖ్యపదాలు

25.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

25.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు


## 25.0 లక్ష్యాలు

జాతీయ సమైఖ్యత సమస్యలను వివరించడానికి ఈ భాగం ఉద్దేశించబడింది. ఈ భాగం చదివితే క్రింది అంశాలు వివరించగలుగుతారు. అవి :

- జతీయ సమైక్యత అవసరం;
- జతీయ అసమైక్యతకు దోహదం చేసే కారణాలు.

## 25.1 పరిచయం

భారతదేశం బహుళ జాతుల సమాజం. చాలా తక్కువ పరిమాణం గలిగి కేవలం స్థానికమైన కులం, గిరిజన సమూహం నుండి భాషా, మతపరంగా అధిక సంఖ్యాక బారీ సమూహాలుగల ఎన్నో జాతులు భారతదేశ సమాజంలో

ఉన్నాయి. అలాగే ఏ ఒక్క సమూహం ఆధిపత్యం కలిగి యుండటమో లేదా వివిధ సమూహాలు, జాతుల మధ్య కలిసిపోలేనంత హద్దులు కలిగియుండటమో లేదు. ఇలాంటి జాతులు, సమూహాలు గల భారతదేశ సమాజంలో జాతీయ సమైక్యత సూత్రాలను వివరించడం కొంత కష్టంతో కూడిన పనే. ఇటీవలి కాలంలో దేశంలోని రాజకీయాభివృద్ధిపై వెలువడిన సాహిత్యంలో ప్రతివ్యక్తి హక్కులను, విధులను, హోదాలను ప్రతిబింబించే మాదిరి అన్ని జాతులు, సమూహాలను జాతీయ స్రవంతిలో మేళవించేటందుకు జాతీయ సమైక్యత భావనపై దృష్టి కేంద్రీకరించబడింది.

ఇలాంటి జాతీయ సమైక్యత విధానం అనేది రాజకీయ సమైక్యతతో విభేదం కలిగియుంది. రాజకీయ సమైక్యత అంటే రాజ్యానికి సంబంధించిన ప్రాంతీయ సమగ్రతేకాని, రాజ్యంలో నివసించే విభిన్న జాతుల, సమూహాల సాంస్కృతిక సమ్మేళం కాదు. భారతదేశ ఐక్యతకు సంబంధించిన ఈ రెండు క్రమాలపై, ప్రాంతీయ సమగ్రత, వివిధ జాతుల సమ్మేళనం, అవగాహన లేకుండా జాతీయ నిర్మాణాన్ని చేపట్టడం కష్టం. అయితే మనం నేడు ప్రత్యక్షంగా చూసే సమస్యలైన భాష, మతం, కులం, తెగలు ప్రాంతాల నేపథ్యంలో కొన్ని విచ్ఛిన్నకర శక్తులు జాతీయ సమైక్యతకు, దేశ సమగ్రతకు ముప్పు తెచ్చేరీతిలో ప్రవర్తిస్తున్నారు. ఈ ఇలాంటి సమస్యలను ఈ భాగంలో విశదంగా పరిశీలిద్దాం.

## 25.2 కుల వ్యవస్థ

కులం (జాతి) ఒక వ్యవస్థగా అసమానతలతో ఉంటుంది. ఈ అసమానతలు **పుట్టుకనిబట్టి,** అంటు సొంటు లాంటి వాటిని బట్టీ, వృత్తుల ఆధిక్యన్యూనతలని బట్టీ సమర్థించుకుంటూ వచ్చారు. కులాలలో సంపద, ఆదాయం, అధికారం లాంటి వాటికి సంబంధించిన అసమానతలే గాక సాంస్కృతిక, సామాజిక వేర్పాటు తనం కూడా వున్నాయి. కొన్ని కులాలు మరి కొన్నిటికంటే పవిత్రం అన్న భావన మీద యివి ఏర్పడ్డాయి. ఈ అంశాలే వాటి సాంఘిక హోదాని నిర్ణయిస్తాయి.

కులాలని సాంప్రదాయికంగా వర్ణక్రమ శ్రేణి వ్యవస్థను బట్టి హెచ్చు తగ్గులు ఏర్పాటు చేశారు. బ్రాహ్మణులు (పురోహితులు), క్షత్రియులు (యుద్ధ వీరులు), వైశ్యులు (వర్తకులు చేతివృత్తి నిపుణులు), శూద్రులు (వ్యవసాయం, సాంఘిక సేవలు అందించే వాళ్ళు), పంచములు (అస్పృశ్యులు లేదా కుల పట్టిక వెలపలి వాళ్లు) అనేది యీ శ్రేణి.

### 25.2.1 కుల వ్యవస్థ యెడల బ్రిటీష్ ప్రభుత్వ విధానం

వలస పాలకులకు భారతదేశంలోని కులం పట్ల, మతం పట్లా ఆసక్తి ఉండేది. ఓరకంగా తాము పాలించడానికే. వాళ్ళ సామాజిక ఆచారాలని, వ్యవస్థలనీ అర్థం చేసుకునేందుకే ఆసక్తి ఉండేది. ఇంకా ముఖ్యమైన దేమిటంటే భారతదేశం ఒక సంఘటిత సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ సంపుటి కాదనీ, అందుచేత ఈ దేశం ఒకదేశం కాదనీ ఎత్తి చూపించేందుకు అనీ చెప్పవచ్చు. కులం, సంస్కృతి గురించీ ఈ రకమైన విశ్లేషణ చెయ్యడం ఎందుకంటే భారత సామాజిక చిత్రాన్ని ఒక ఏకకృత మొత్తంగా కాకుండా చీలికల మయం అని చాటేందుకు. కులం, తెగ మతం లాంటి సామాజికాంశాలని భూతద్దంలో ప్రదర్శించి, కులానికీ, తెగకీ మధ్య వున్న కొలుకుల్ని, అలాగే కులానికీ ఆర్థిక నిర్మాణానికీ రాజ్యపాలన వగైరాలకీ మధ్యవున్న కొలుకుల్ని యేమాత్రం చూడకుండా ఉపేక్షించారు.

### 25.2.2 బ్రిటీష్ పాలనా కాలంలో సాంఘిక సంస్కరణ చర్యలు

బ్రిటిష్ పాలన సాంఘిక సంస్కరణల పట్ల ఆతృత కనబరచింది. అణగారిన కులాలని (స్వాతంత్ర్యం తర్వాత షెడ్యూల్డ్ కులాలు) 1931 జనాభా లెక్కల ద్వారా గుర్తించడంలో యిది తెలుస్తుంది. అలాగే 1769లో కలకత్తాలో కుల కచేరీలని నిషేధించింది. అప్పటి దాకా బ్రాహ్మణులే హిందూవుల ఆచార వ్యవహారాలని నిర్ణయించే యేకైక వ్యాఖ్యాతలుగా వుండేవాళ్లు. కుల వివక్షతల నిర్మూలన చట్టం (Caste Disabilities Removal Act) 1850లో వచ్చింది. నిజానికీ దీనిని క్రైస్తవ మతం స్వీకరించిన క్రైస్తవుల ప్రయోజనం కోసం చేశారు. 1923లో ప్రత్యేక వివాహ



BRAOU

చట్టం వచ్చింది. దీని ప్రకారం ఏ కులం వారైనా, ఏ కులం వారిని వివాహమాడవచ్చు. ఈ చట్టాలన్నీ భారతదేశంలో ఒక హేతుబద్ధ సాంఘిక న్యాయవ్యవస్థను స్థాపించాలన్న బ్రిటిష్ వాళ్ళ ప్రయత్నాలని తెలియజేస్తాయి. అయినా కులం గురించి వాళ్ళ సామాజిక విధానంలో వ్యతిరేక అంశాలున్నాయి. ఇవి తెలిసో, తెలియకో చేసినప్పటికి వీటి వల్ల కులతత్వం పెరిగి, భారతదేశంలో మతతత్వాన్ని ప్రోత్సహించేటట్లు చేసింది. 1909లో మత ప్రాతిపదికన హిందువులకీ, ముస్లిమ్‌లకీ ప్రత్యేక నియోజక వర్గాలని ప్రవేశ పెట్టారు. అలాగే డా॥ అంబేడ్కర్ అణగారిన కులాలను (Dippressed Classes) రాజకీయంగా ఎదిగేటట్లు చేయడానికి వీరికి ప్రత్యేక నియోజక వర్గాలు కావాలని పట్టుబట్టారు. దానికి వ్యతిరేకంగా మహాత్మగాంధి అమరణ నిరహార దీక్ష చేపట్టడంతో అంబేడ్కర్‌ను ఈ ప్రతిపాదన విరమించుకునేటట్లు చేశారు. కుల ప్రాతిపదికన ప్రత్యేక ఎలక్టొరేట్‌లు వచ్చివుంటే గనక దేశ నిర్మాణం చాలా గడ్డు పరిస్థితిలో పడి ఉండేది.

### 25.2.3 కుల చైతన్యం, సంస్కృతీకరణ

ఇదిలా వుండగా మరో పక్క బ్రిటిష్ వాళ్లు సామాజిక వ్యవస్థల పట్లా, వాటి పాలన పట్లా అనుసరించిన విధానాల వల్ల భారతదేశ చరిత్రలో ముందు ఎన్నడూ లేనంతగా స్థానిక, ప్రాంతీయ చైతన్యం వచ్చింది. యిది దేశ సమగ్రత అవసరాలకు వ్యతిరేకం. ఒక జాతి – రాజ్యంగా భారతదేశం సజావుగా అవతరించేందుకు ఆటంకం. వలస పాలకులు విభజించి పాలించు అన్న నీతితో భారతదేశాన్ని పాలించారు.

కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు తీయడంతో జనంలో ఒక్కసారి కులచైతన్యం, కుల సాన్నిహిత్యం ఉనికి వచ్చాయి. సాంఘిక హోదానీ, ప్రభుత్వం ఇచ్చే హక్కులకు వేదికనీ అందించే పరికరంగా తయారైంది. కులాలు, ఉపకులాలు జనాభా లెక్కలోనికి ఎక్కాలని విస్తృతమైన ఉద్యమం లేచింది. హెచ్చుస్థాయి హోదాని కోరే అవకాశంగా జనాభా లెక్కలు పనికి వచ్చాయి. ఈ లెక్కల ద్వారా హెచ్చు స్థాయిని ఒకసారంటూ దక్కించుకుంటే ఇతర సాంఘిక హక్కులు ఎలానూ వస్తాయి, లేకపోతే కావాలని కోరవచ్చు. జనాభా లెక్కల్లో తక్కువ కులాల వాళ్ళు ఎక్కువ కులాల హోదా కోరిన ధోరణి విస్తృతమైన "సంస్కృతీకరణ" అని పిలిచే ఉద్యమంగా తయారైంది.

### 25.2.4 స్వతంత్ర భారతావనిలో కులం

బ్రిటిష్ వలస పాలన అనుసరించిన విధానాల వల్ల కులాల రాజకీయీకరణ క్రమానికి ఊపు వచ్చింది. కులాల చైతన్యం దృఢం అయింది. కాంగ్రెస్ స్వాతంత్రోద్యమం, కాంగ్రెస్ నాయకత్వం జాతీయ లౌకిక వాద భావజాలం పునాదిగా ఆ బ్రిటిష్ విధానాలకి వ్యతిరేకంగా పోరాటం జరిపాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగ నిర్మాణ సభలో యీ విధానాల చట్రం రూపొందిచారు. దాన్ని భారత రాజ్యాంగం ఆమోదించింది. న్యాయ, ప్రభుత్వ వ్యవహారాలతో అన్ని విషయాలకి సంబంధించి యేవ్యక్తి విషయంలోనైనా పౌర హోదాని మాత్రమే రాజ్యాంగం గుర్తించింది. చారిత్రకంగా అణగారిన సామాజిక వర్గాలకు, దళిత వర్గాల లాంటి వాళ్ళకు, తెగలకు, అల్పసంఖ్యాక వర్గాలకు రాజ్యాంగం ఇతర పౌర హక్కులతో బాటుగా ప్రత్యేక అవకాశాలని కలిగించింది.

షెడ్యూల్డ్ కులాలకు రక్షిత ప్రత్యేక సౌకర్యం (Protective discrimination) కలిగించడం అనేది సమసమాజ స్థాపనకు వేసిన జాతీయ వాగ్దానంలో చర్య. మన సమాజంలో ఒక వర్గం చిరకాల దోపిడీకి గురయింది. ఆ వర్గం అభివృద్ధిని త్వరితంగా సాధించడం, సాంఘిక చలనం కలిగించడం జరగాలి. అప్పుడు జాతీయ సమైక్య శక్తులు బలపడతాయి. అందుకే యీ చర్యలు తీసుకోవడం జరిగింది. జాతీయ నిర్మాణ క్రమానికి అవసరమైన ఆత్మిక బంధాలను దృఢతరం చెయ్యడంతో పాటుగా సమతౌల్య ఆర్థికాభివృద్ధికి ఇది హామి అవుతుంది.

*1) కుల, ఎన్నికల రాజకీయాలు :*

ఎన్నికల రాజకీయాలు కుల సంఘాల స్థాపనకు దారి తీశాయి. అంతకు పూర్వం కులాలు సామాజిక, ధార్మిక, విద్యా విషయాలకే పరిమితమై ఉండేవి. యిప్పుడు, రాజకీయరంగంలోకి దూకడానికి వచ్చాయి కులాన్ని రాజకీయంగా

సంఘటితం చెయ్యడంతో నూతన తరహా కులపరమైన పొత్తులు వచ్చాయి. దీనివల్ల కుల నిర్మాణంలో సమ్మేళన, ఘర్షణ మొదలయ్యాయి

నిర్ణయాలు తీసుకునే క్రమం ప్రజాస్వామ్యయుతంగా ఎన్నిక అయిన సంస్థల ద్వారా జరగడం, ఆర్థిక వనరులని, అవకాశాలనీ ఈ దారిలో పంపిణీ చెయ్యడం వచ్చాయి. దానితో అధికారాన్ని, వనరులనీ సాధించుకునేందుకు ఎన్నికల గోదాలోకి దూకవలసిన అవకాశం కనిపించింది. కుల సంఘాలకు యీ చైతన్యం వచ్చింది.

*2) కులాన్ని రాజకీయం చెయ్యడం వల్ల కలిగిన పర్యవసానాలు :*

కుల సంఘాల విలీనత, విచ్ఛిన్నత క్రమాన్ని ఆ కులసంఘాలు రాజకీయ ఆధునికీకరణకూ, జాతీయ సమైక్యతకు దోహదపడిన సందర్భం నుంచి విశ్లేషించడం జరిగింది. కులాలని కుల సంఘాలుగా పరివర్తన **చెందించడంలో** తీసుకున్న ప్రతిచర్య కులచైతన్యంలోని ఆచారాలను, కుల విధేయతలని బలహీనపరిచే దిశలో తీసుకున్న చర్యే. ఏమంటే వీటివల్ల సామాజిక పొందికలో లౌకిక లక్ష్యం ఆవిర్భవించడానికి దారి తీస్తుంది. దీనివల్ల, పరోక్షంగానైనా, సాంప్రదాయిక కుల భావజాలంతో, యిబ్బందికర మానసిక, సాంస్కృతిక సంబంధంలో ఒక పౌర చైతన్యం మొన దేలడానికి దోహదం (Sharpening of Civic consciousness) చేసింది.

*భారతదేశంలో కుల ఉద్యమాలు :*

భారతదేశంలో వలసపాలన కుల చైతన్యాన్ని పెంపొందించడం, స్వాతంత్ర్యానికి పూర్వం షెడ్యూల్డ్ కులాలకు ప్రత్యేక నియోజక వర్గాలని యివ్వజూపడం ఎలా జరిగిందో చర్చించుకున్నాం. అయితే ప్రత్యేక నియోజక వర్గాలని గాంధీజీ దూర దృష్టివల్ల, డా.బిర్. అంబేద్కర్ దూరదృష్టి వల్ల నివారించడం జరిగింది. ఏమైనా కులాలని రాజకీయం చెయ్యడం ఆపలేక పోయేరు. దానివల్ల షెడ్యూల్డ్ కులాల్లో యితరుల్లో అనేక సాంఘిక ఉద్యమాలు పుట్టుకొచ్చాయి.

## 25.2.5 ఆధునికీకరణ, జాతీయ సమైక్యత, కులం

సమాజంలో సాంఘిక నిర్మాణంలో, విలువలలో ఆధునికీకరణ నూతన చలనశీల అంశాలని ప్రవేశ పెడుతుంది. ఇది పెరిగితే జాతీయ సమైక్యతా క్రమం బలపడుతుంది. భారతదేశంలో సామాజిక సాంస్కృతిక అధునికీకరణ క్రమాలు వీటిని వికసించుకుంటూ సుదూర ప్రయాణం సాగించింది. ఈ క్రమం రాజ్యాంగంవల్ల, ప్రజాస్వామిక ఎన్నికల రాజకీయాల వల్ల, సామాజిక ఆర్థిక సంస్కరణల వల్ల మరింత పుష్టి సంతరించుకున్నాయి. ఇవన్నీ సమాజంలో దోపిడీ, అసమానత్వం నిర్మూలించే దిశలోనే వున్నాయి. ప్రణాళిక ద్వారా, విద్య, శాస్త్ర సాంకేతిక రంగాల్లో, పారిశ్రామికీకరణ ఆర్థికవృద్ధి సాంఘిక సంస్కరణలు, సమాన న్యాయం లాంటి రంగాల్లో భారీ ప్రయత్నాలు జరిగాయి. ఈ పరిణామాల వల్ల భారతదేశంలోని కులాల సామాజిక నిర్మాణంలో, విలువలలో ఆచారాలలో గాఢమైన ప్రభావం కనిపించింది.

ఆ రకంగా భారతదేశంలో ఆధునికీకరణ కుల వ్యవస్థ సామాజిక నిర్మాణాన్నీ, సాంస్కృతిక పునాదినీ బలహీన పరిచింది. భారతదేశంలో చాలా స్వచ్ఛంద సంస్థలు తమ సంస్థల సభ్యత్వానికి కుల ప్రాతిపదికను త్యజించాయి. అవి సామాజిక లక్ష్యాల మీద, వృత్తిపర ప్రయోజనాల మీద, ప్రజా సమస్యల మీద ఆధారపడి పనిచేస్తున్నాయి. ఆ రకంగా కులం తన సాంప్రదాయిక ఉనికి నుంచి తిరిగి స్థాపించడానికి వీల్లేని రీతిలో పోవచ్చు. పరిస్థితుల కనుగుణంగా పరివర్తన చెందవచ్చు. యీ పరిణామాలన్నీ క్రమేపీ జాతీయ సమైక్యతా శక్తులని బలోపేతం చెయ్యవచ్చు.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం - 1

1. రక్షిత విచక్షణ విధానం అంటే ఏమిటి?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

2. కుల సంఘాలు ప్రభావ వర్గాలుగా ఎలా పని చేస్తాయి?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

3. ఆధునికీకరణ ప్రక్రియ భారతదేశంలోని కుల వ్యవస్థను బలహీన పరిచింది. .................. అనును / కాదు.

4. స్వాతంత్ర్యానంతరం కుల వ్యవస్థను ప్రభావితం చేసిన ప్రధాన కారకాలేమిటి?

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

..............................................................................................................................................

## 25.3 గిరిజన సంస్కృతులు : విభిన్న రీతులు, సమస్యలు

భారత నాగరికతలోని ఒక దృక్కోణంగా మాత్రమే **గిరిజనతెగల** సంస్కృతిని చూడాలి. ప్రాచీనకాలం నుంచీ కొన్ని గిరిజన తెగల వాళ్ళకు పురోగమించిన నాగరికతతో సంబంధాలు వున్నాయి. అలాంటి సంబంధాలు రామాయణ, మహాభారత కాలాలనుంచీ వున్నట్టు దాఖలాలున్నాయి. వాటిలో గిరిజన తెగలని "జన" అని వ్యవహరించే వాళ్ళు. "జాతి" లేదా కుల సమాజం దానికి భిన్నం. యీ గిరిజన తెగలవారికి శారీరక నిర్మాణంలో కొంత తేడా కనిపించేది. వీరు వింతైన దేవుళ్ళని కొలిచే వాళ్ళు, కొండల్లో, అడవుల్లో నివసించే వాళ్ళు.

### 25.3.1 గిరిజన తెగ రైతుల సమస్యలు

భారతదేశంలో గిరిజన తెగల చరిత్ర అనేది రైతులుగా మారే చరిత్ర అనే చెప్పాలి. మార్పిడి వ్యవసాయాన్ని (Shifting Cultivation) సాధ్యమైనంత వరకూ తగ్గించడం, మైదాన ప్రాంతాల సాగుని ప్రోత్సహించడం, తెగ ప్రాంతాలలో నూతన వ్యవసాయ వ్యూహాన్ని అనుసరించడం, అక్కడికి వ్యవసాయ పెట్టుబడి అందడాన్ని వేగవంతం చెయ్యడం ప్రభుత్వ విధానాలుగా వున్నాయి. ప్రభుత్వ సంస్థలు మెరుగైన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరింప చేస్తూ వున్నాయి. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసే ప్రయత్నాలూ సాగుతున్నాయి. దీనివల్ల వర్షాభావ ప్రాంతాల్లోనూ, ఎత్తైన భూముల్లోనూ మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నారు. ప్రస్తుతం చేసే స్థిరమైనసాగు బోటాబోటిగా బతకడానికి సరిపోతుంది. తెగల ఉత్పత్తిలో అధికభాగం మార్కెట్‌కు పోనేపోదు. కొన్ని సందర్భాల్లో వాళ్ల అయిన కాడికి తెగ నమ్ముకోవాల్సి వస్తోంది, ఏదో అవసరమైన వాటిని కొనుక్కునేందుకు.

ఏమైనప్పటికీ, భారతదేశంలోని గిరిజన తెగల సమాజాలు సాంప్రదాయిక రైతు ఆర్థిక వ్యవస్థలకు తూగుతాయి. సాంప్రదాయిక రైతు ఆర్థిక వ్యవస్థలు "సరళమైన సాంకేతిక పరిజ్ఞానంతో, పరికరాలతో ఉండే చిన్న ఉత్పత్తిదారుల వ్యవస్థ"లన్న మాట. యీ పద్ధతి ఉత్పత్తిలో వాళ్ళు పండించింది ప్రధానంగా వాళ్ళ పోషణకే ఉంటుందన్న మాట.

*(i) భూమి పరాయీకరణ, భూమి లేకపోవడం* : మధ్య భారతంలోని అన్ని ప్రాంతాలలోనూ గిరిజన తెగల వాళ్ళనుంచి గిరిజనేతరులకు భూమిని పరాయీకరణ (బదలాయించడం) చెయ్యకుండా నిరోధించడానికి ప్రయత్నాలు జరిగాయి. అయితే చట్టాల్లో అనేక లొసుగులు వుండడం వల్ల ఫలవంతం కాలేదు. ఆ లొసుగుల్ని తర్వాత కనిపెట్టారు. ఈ పీడనను అరికట్టడానికి ఢేబర్ కమీషన్ (Dhebar Commission) చాలా సూచనలు చేసింది. గిరిజన తెగల ప్రాంతాల్లో వ్యవసాయ సమస్యలు చాలా ముఖ్యం అయినవి. ఏమంటే గిరిజన తెగల వాళ్లకు మిగులు ఉత్పత్తి అంటే ఏమీ పోగుపడి వుండదు. ఇక వర్షాభావ ప్రాంతాల్లో రుతుపవనాలు గాడి తప్పితే చెప్పడానికి వీలైనంత కష్టం వచ్చిపడుతుంది. చాలా ప్రాంతాల్లో నిరంతరం కరువు పరిస్థితే ఉంటుంది.

BRAOU

*(ii)* *రుణగ్రస్తత, వెట్టి చాకిరీ:* దాదాపు అన్ని తెగ ప్రాంతాల్లోనూ అతి దారుణమైన దోపిడీ వుంది. దీనికి ప్రజలు గతంలో గురయ్యారు, ఇప్పటికీ గురవుతూ ఉన్నారు. ఇది ఎప్పట్నుంచో వస్తూవున్న వడ్డీ పద్ధతి.

రుణగ్రస్తుల పాలిటి శాపం అయిన మరో సమస్య ఏమిటంటే వెట్టిచాకిరీ. ఈ మాదిరి పద్ధతి చాలా ప్రాంతాల్లో వుంది. ఆయా ప్రాంతాల్నిబట్టి అనేక పేర్లు యీ పద్ధతికి ఉన్నాయి. చట్టరీత్యా వెట్టిచాకిరీ రద్దుకు చర్యలు తీసుకున్నారు. కాని ఒక విషయాన్ని గుర్తించలేదు. వెట్టి చాకరీ నుంచి విముక్తి చెయ్యడం అనేది దాన్ని గుర్తించి, పునరావాసం కల్పించడం అంత ముఖ్యం కాదు. పునారావాస చర్యల్ని త్వరితంగా అమలు జరిపించాలి. యీ దురన్యాయాన్ని ఛేదించి ముందుకు పోవాలంటే యిది తప్పదు.

## 25.3.2 పట్టణ నేపథ్యంలో గిరిజన తెగలు

భారతదేశ తెగలలో వేళ్ళ మీద లెక్క పెట్టగలిగిన సంఖ్యలోనే పట్టణాల్లో నివసిస్తున్నారు. చాలా కాలం పాటు తెగల వాళ్లు పట్టణ నేపథ్యానికి చాలా దూరంలో వుండే వాళ్ళు అన్న మాట నిజమే. ఏమైనా యిటీవలి కాలంలో కొంత గిరిజన తెగల జనాభా బస్తీలకు మారింది. యిందుకు, తెగల ప్రాంతంలో పాలనా కేంద్రాలను స్థాపించడం, రవాణా పెరుగుదల, పారిశ్రామికీకరణ పెరగడం కారణాలు.

**(1)** *పారిశ్రామికీకరణ, తెగతత్వం పోవడం :*

పట్టణీకరణం అనేది మందకొడిగా సాగుతుంది. పట్టణ విలువల్ని ఇముడ్చుకోవడానికి వ్యవధి పడుతుంది. అయితే పారిశ్రామికీకరణ వల్ల మరింత పదునైన మార్పులు వస్తాయి. ఓ పారిశ్రామిక నేపథ్యంలో ప్రత్యేక ప్రాంతాన్ని వలస జనాభా బృందాలు లగ్నం చేసుకుని ఉండాలని చూస్తాయి. ఏమైనా కొంతకాలం వరకే యీ ధోరణి సాగవచ్చును కాని తర్వాత జనం చెదిరి పోతారు.

**(2) *నగరీకరణ, విద్యావ్యాప్తి* (Monetisation) :**

డబ్బు, చెలామణీ ఆర్థిక వ్యవస్థ ప్రవేశించడంతో పట్టణ తెగల వాళ్ళ జీవితాల్లో మౌలికమైన మార్పులు వచ్చాయి. సాంప్రదాయిక సామూహిక లక్ష్యాల నుంచి వ్యక్తిగత లక్ష్యాల సాధనకీ, వ్యక్తిగత జీవనానికీ అది మార్పు కలిగించింది. దీనితో కుటుంబ నిర్మాణంలో మౌలికమైన మార్పు వచ్చింది. కుటుంబంలోని ఆడ, మగ స్థానాలలోనూ అలాంటిది వచ్చింది. పెద్దల పట్ల పిల్లలమన్నన, పురుషుల పట్ల స్త్రీల మన్నన, తెగ పెద్దపట్ల సామాన్యుల మన్నన, విస్తృత స్థాయి కర్మకాండలు, గౌరవాలు పారిశ్రామిక సమాజంలో వుండవు. కొత్తగా పరిశ్రమలలో వచ్చిన హోదా నాయకత్వ రూపాన్ని, స్వభావాన్నీ ప్రభావితం చేస్తుంది.

పట్టణాల్లో ఆధునిక విద్యావకాశాలు లభ్యమవుతున్నాయి. ఇవి కార్యకారణ సిద్ధాంతాలకి సంబంధించి మౌలికమైన మార్పులు ప్రవేశ పెట్టాయి. నూతన శాస్త్రీయ, హేతువాద ధోరణుల వలన మూఢ నమ్మకాలు, మంత్రతంత్రాలపై ఉండే విశ్వాసాలని తగ్గించాయి.

**(3).** *గిరిజన తెగ సామాజిక జీవన విధానంలో మార్పులు :*

ఏకరూపత (Homogeneity) లేకపోవడం ప్రధాన మార్పు. వలస వచ్చిన తెగ శ్రామికులు కబాడీ బస్తీల్లో (Shanty townes) యితర శ్రామికులతో కలిసి వుండాలి. ఆ పరిస్థితుల్లో వాళ్ళ వ్యక్తిగత లక్షణాలు మసక కమ్ముకు పోతాయి. ఇక చివరిగా చెప్పుకునేదైనా చిన్నదికాని విషయం తెగల వాళ్ళల్లో నేరధోరణులు పెరగడం. తెగ యువకులు నేరముఠాల్లో చేరి చురుగ్గా పనిచేస్తున్నట్టు రాంచి, జెమ్‌షెడ్ పూర్ పట్టణాల్లో జరిపిన పరిశీలనల్లో తేలింది. శ్రామిక వాడలో ఉండడం వల్ల ఓ మాదిరిగా, అందరికీ అందరూ తెలిసే వీలు ఉండదు. దీనితో తెగ వ్యక్తుల్లో సంఘ వ్యతిరేక ధోరణులు రావడానికి అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. పెద్దలు, సాంప్రదాయిక గ్రామ పెద్ద అజమాయిషీ చేసే సామాజిక నియంత్రణ పట్టణాలలో ఉండదు.

BRAOU

గతంలో ఏదన్నా కష్టం వచ్చినా, పని దొరక్కపోయినా, జబ్బుచేసినా తెగ మనిషి సాయం కోసం బంధువుల కేసి తిరిగేవాడు. బంధుత్వ సంబంధాలు ఒక భద్రతను సూచించేవి. ఇప్పుడు వివాహబంధాలు వంశావళికంటే ముఖ్యం అవుతాయి. ఆహారపు అలవాట్లు కూడా శీఘ్రంగా మారిపోతున్నాయి.

ఇపుడు గిరిజనులు, గిరిజనేతరులు కలిసి మెలసి తిరుగుతున్నారు. వాళ్ళ మధ్య ఎక్కువగా వివాహాలు కూడా జరుగుతున్నాయి. భాషా పరంగా ఒకరినుంచి మరొకరికి ఆదాన ప్రదనానాలు చేసుకుంటున్నారు. తెగల జీవితంలో మతాలకు ఉన్న ప్రాముఖ్యం తగ్గుముఖం పట్టింది.

భారతదేశంలో తెగల సమస్య అనేది నిర్మాణాత్మక ఆలోచనకూ, ప్రణాళికయుత పరివర్తనకూ మంచి అవకాశాన్ని ఇచ్చి, సాధ్యమైనంత వేగంగా వాళ్లని జాతీయాభివృద్ధి ప్రధాన వాహినికి సన్నిహితంగా తీసుకు వచ్చేందుకు దోహదం చేస్తుంది. గిరిజన తెగల సమస్య గ్రామీణ పేదల సమస్య ప్రతిరూపం ఎంత మాత్రం కాదని అందరూ గుర్తించారు.

**అవగాహన ప్రశ్నల : అభ్యాసం 2**

1. గిరిజన తెగలు ప్రధానంగా తమను పోషించు కోవాడనికే ఉత్పత్తి చేస్తారు. తప్పు / ఒప్పు
2. పర్యావరణ అసమతౌల్యం వల్ల గిరిజన తెగలు నష్టపోయాయి. తప్పు / ఒప్పు
3. గిరిజన - గిరిజనేతర తెగలు కలిసి జీవించడం (Interaction) పరస్పర చర్యవలన గిరిజన తెగలకు భూమి, సహజవనరులు ఎక్కువగా అందుబాటులోకి వచ్చాయి. తప్పు / ఒప్పు
4. గిరిజన తెగలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించండి.

   ........................................................................................................................

   ........................................................................................................................

   ........................................................................................................................
5. గిరిజన తెగ రూపురేఖలు మారిపోవడం (detribalisation) అంటే ఏమిటి?

   ........................................................................................................................

   ........................................................................................................................

   ........................................................................................................................
6. నగర సమాజనేపథ్యంలో గిరిజన తెగలు వారి ఏక రూపత స్వభావాన్ని నిలుపుకోవడానికి వీలవుతుంది.

   తప్పు / ఒప్పు

## 25.4 మతం

భారతదేశం అనేక మత విశ్వాసాలకు సర్వదా పుట్టిల్లుగానే వుంది. నిజం చెప్పాలంటే భారతదేశమంత బహుళమత సమాజంగా మరే సమాజమూ లేదని చెప్పవచ్చు. అనేక మతాలు ఇక్కడ సహజీవనం చేస్తున్నాయి. వీటిలో ఒక దానికీ ఏ సారూప్యమూ లేనంత భిన్నమైనవీ వున్నాయి. ఇది బహుళ తత్వానికీ, సహనానికీ దివ్యమైన ఉదాహరణ. యీ లక్షణం వల్లనే యీ దేశం విఖ్యాతమైంది. అది న్యాయమే.

అలా అని భారతదేశంలో మత ఘర్షణలు ఉద్రిక్తలూ అసలు లేనే లేవని చెప్పడం కాదు. అయితే మూడు వేల సంవత్సరాలకు పైబడి వున్న భారత చారిత్రక దృశ్యాన్ని పరిశీలిస్తే తీవ్ర మత ఘర్షణలకు, యుద్ధాలకూ సంబంధించిన దాఖలాలు ఏ మాత్ర పట్టునా లేవనే చెప్పాలి. ముస్లింల దాడుల వల్ల కూడా పెద్దగా మతపర యుద్ధాలు జరగలేదు. అదపాదడపా ముస్లిం పాలకులు అసహనంగా వున్నా మొత్తం మీద మతపర సామరస్యంతో

BRAOU

వున్నట్టే చెప్పాలి (అటు పక్క, ఇదే సమయంలో యూరప్ కర్కశ మత ఘర్షణలతో నలిగిపోయింది). ముస్లిం పాలన పతనమయ్యాక బ్రిటిష్ పాలన వచ్చింది. మతపర సహనం, సహజీవనం అనే భారత సంప్రదాయం కొనసాగింది. 1857 నాటి ప్రథమ భారత స్వాతంత్ర్య సమరంలో ముస్లిమ్‌లూ, హిందువులూ భుజం భుజం కలిపే పోరాడారు.

అయితే ఇరవైయ్యో శతాబ్దం అడుగు పెట్టాక పరిస్థితి మారింది. బ్రిటిష్ వాళ్లు ఆధునికీకరణను ప్రవేశ పెట్టారు. దీనితో బరిమీదకు దూకిన ఆర్థిక, రాజకీయ పోటీవల్ల మతభేదాలు తొంగి చూశాయి. అరశతాబ్ది చిన్న కాలవ్యవధిలోనే మత ఉద్రిక్తతలు, హింస భారత సమాజంలో ఊడలు దించుకున్నాయి. హిందూ మహాసభ, ముస్లింలీగ్ లాంటి పార్టీలు భారత రాజకీయాల్ని బాగా మతపూరితం చేశాయి. 1947లో వలస పాలన నుంచి భారతదేశ విముక్తి జరిగింది. దాన్ని అనుకరించి మానవ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రక్తపాతం సంభవించింది. ఇదే విచిత్రం. విభజనకు నడిపించిన ఘటనల వల్ల అసలుకు విభజన వల్ల హిందూ, ముస్లింల మధ్య తీవ్రమైన విద్వేషానికీ, పగలకీ మార్గం కలిగింది. అసలు మత సహజీవన సంప్రదాయం మొత్తానికే తుడిచి పెట్టుకు పోయిందా అనే పరిస్థితి వచ్చింది.

అయినాకూడా, విభజన జరిగిన రెండేళ్ళకే నెహ్రూ పోత్సాహంతో, నెహ్రూ నాయకత్వం కింద భారత ప్రథమ రాజ్యాంగం రూపుతీసుకుంది. భారతదేశం లౌకిక రాజ్యంగానే ఉంటుందని నిర్ణయించుకుంది. అంటే "ఏ మతవిశ్వాసాలని అనుసరించే వాళ్లైనా కానీ, అందరు పౌరులూ, అన్ని మతాలూ నిష్పాక్షికంగా, సమాన హోదానే పొందుతాయి.

మరోవైపు నుంచి కూడా లౌకిక రాజ్యంగా వుండాలన్న నిర్ణయం ఘనమైందని చెప్పాలి. చరిత్రలో భారతదేశం సర్వదా మతం పట్ల ఆసక్తి కలిగేవుంది. మతానికి అనుసంధితమయ్యే వుంది. మతానికి విధేయమయ్యే వుంది. నిజానికి భారత సమాజం, సంస్కృతి రూపొందడంలో మతం కీలకమై ప్రభావాన్ని కలిగించిందని చెప్పినా అతిశయోక్తి లేదు. అయినా మతపర రాజ్యంగా వుండాలా, లౌకిక రాజ్యంగా వుండాలా అన్న సమస్య ఎదురైనపుడు భారతదేశం రెండోదాన్నే ఎంచుకుంది.

ఇలాంటి చరిత్ర, సంప్రదాయం గల భారతదేశం లౌకిక రాజ్యంగా ఉండాలని ఎందుకు నిర్ణయించుకుంది? భారతదేశ లౌకిక తత్వం యీ దేశ అద్వితీయ చారిత్రక, రాజకీయ, సాంస్కృతిక అనుభవాల వల్ల ఎలా ప్రభావితం అయింది?

సమకాలీన భారతదేశంలో లౌకిక తత్వ ప్రాముఖ్యాన్ని అవగతం చేసుకుని, బోధపరచుకోవాల్సిన అవసరం నేడు ఎందుకు కలిగిందంటే భారత సమాజం రాను రాను హిందూమత పునరుద్ధరణ (Hindu revivalism) వైపు; ముస్లిం, సిఖ్ మతచాందసవాదం (Fundamentalism) దిశలో సాగుతున్నాయి. రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు, ఆకాంక్షలకు ఇది విరుద్ధం.

### 25.4.1 లౌకిక వాద నియమం

ఇప్పుడు భారత నేపథ్యంలో లౌకిక వాదం గురించి చూద్దాం.

పాశ్చాత్యదేశాల్లో ఐహిక జీవితం నుంచి మతం సర్వం సహాధిపత్యాన్ని తగ్గించడానికీ, తప్పించడానికీ జరిగిన క్రమంలో, దానితోబాటు లౌకిక వాదం వచ్చింది. ఈ సందర్భంలో "లౌకిక" అనేది "మతేతర" అనే దానితో సమం అయింది. అయితే భారతదేశంలో "లౌకిక, లౌకిక తత్వం" అనేవి రాజ్యానికి సంబంధించిన నేపథ్యంలోనే వాడుకలో వున్నాయి. ఆ రకంగా మనదేశంలో, లౌకిక రాజ్యం గురించి చెపుతారు గాని, లౌకిక సమాజం అని ఎన్నడూ అనరు. ఇలా ఎందుకు జరిగిందంటే, భారత దేశంలో లౌకిక వాద సంబంధిత విషయాలు పాశ్చాత్య దేశాల్లో వాటికంటే చాలా భిన్నం అయినవి. భారతదేశ లౌకిక వాదం ప్రధానంగా మతతత్వ ధోరణికి ప్రతివాదనగా వాడినట్టిదే.

భారత నేపథ్యంలో లౌకిక వాదం అంటే ప్రభుత్వం ఏమతంతోనూ సంబంధం పెట్టుకోదని, అన్ని మతాల పట్లా స్నేహపూర్వకంగానే వుంటుందని, అన్ని మతాలకీ సమదూరంలోనే ఉంటుందని ఇలా తటస్థ వైఖరిని అనుసరిస్తూ

భారత ప్రభుత్వం ఒకమతంవారికి మరోమతంవారితో ఘర్షణలు లేకుండా చూడాలి. ఇదే సమయంలో స్పర్థించే మతాలని, కొన్ని సందర్భాలలో ఘర్షణ పడే మతాలని, భారత సమాజపు ప్రతీక అయిన బహుళ మత సముదాలను ఒక జాతిగా అయ్యేటట్టు పెంపొందించాలి. ఈ విధమైన లౌకిక పంథావల్ల పౌరులు అందరు ఒక జాతీయ సారూప్యత పొందుతారని ఆశిస్తున్నారు. ఈ భావన వివిధ మత సాన్నిహిత్యాలనీ అధిగమించి ఉంటుంది. అయితే వివిధ మత సాన్నిహిత్యాలనీ రద్దు చేయకుండానే ఉంటుంది. నిర్దిష్టంగా చెప్పాలంటే, పౌరులందరూ ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, ప్రజా జీవితంలో ఓపక్క తమ హక్కులకు బాధ్యతలకు, మరోపక్క విశ్వాసాలు, ఆచారాలకు విభజన కలిగి ఉండాలి. లౌకికతత్వ విషయంలో పాశ్చాత్య దేశాలకీ, భారతదేశానికీ భేదాలు కలిగి ఉండటానికి కారణం భారతదేశంలో లౌకిక తత్వం ఆవిర్భవించిన భిన్న చారిత్రక, రాజకీయ, సామాజిక పరిస్థితుల కారణంగానేనని చెప్పాలి.

భారతదేశ విభజన కల్లోలం నేపథ్యంలో భారతదేశం లౌకిక రాజ్యాంగా వుండాలని నిర్ణయించుకోవడం, అనేక బలమైన కారణాల వల్ల జరిగింది.

మొదటిది : జాతీయోద్యమం. భారత జాతీయ కాంగ్రెస్ నాందీకలిగి ఆ ఉద్యమాన్ని నిర్వహించింది. అది మతేతర జాతీయత అనే లౌకిక సిద్ధాంతం ప్రకారమే సాగింది. హిందూ - ముస్లిం వైషమ్యాల దారుణ సమయంలో కూడా యీ అంశం విషయంలో ఏ మాత్రం సడలింపు జరగలేదు. పాకిస్థానే ఉద్యమంలో ఆవైషమ్యాలు వచ్చాయి. విభజన అనివార్యం అని తేలింది. అప్పుడు కూడా గాంధీ, నెహ్రూ లాంటి నాయకులు మతేతర జాతీయవాద సూత్రానికి మరింత దృఢంగా కట్టుబడి వున్నారు. లౌకిక రాజ్య స్థాపన అనే లక్ష్యం ఏమాత్రం పక్కకి మళ్ళడమైనా, జాతీయ నాయకులు సర్వదా కాంక్షిస్తూ వచ్చిన ఆదర్శానికి భగ్నం చెయ్యడమే అవుతుంది. భారతదేశాన్ని హిందూ రాజ్యంగా ప్రకటించడం, జిన్నా, ద్విజాతి సిద్ధాంతాన్ని సమర్థించడమే అయ్యేది.

రెండవది : భారతదేశం ఏనాటినుంచో అసంఖ్యాక మత విశ్వాసాలకూ, శాఖలకూ నిలయంగా వుంది. స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా యీ బహుళ-మత నిర్మాణంలో ఎలాంటి మార్పు రాలేదు. నిజానికి ముస్లింలు గణనీయమైన సంఖ్యలో పాకిస్థాన్‌కు వలన పోవడానికి ఇష్టపడలేదు. తమ భవిష్యత్తు మిగతా దేశమంతటితో బాటే వుంటుందని ఈ దేశంలోనే ఉండిపోయారు. అనేక మతాలు సహజీవనం సాగించిన సుదీర్ఘ సంప్రదాయంగల భారతదేశం ముస్లిమ్‌లకు, ఇతరులకు ఈ దేశంలోనే శాంతిగా, గౌరవంగా నివసించాలనే విశ్వాసాన్ని కలిగించింది. ఈ రకంగా, ఈ మత బహుళత్వం కూడా లౌకిక రాజ్యానికి ముఖ్యం అయింది.

ఇక అన్నిటినీ మించి, 1948లో జరిగిన మహాత్మాగాంధీ విషాదకర హత్య. ఈ దారుణ విషాదం హిందువుల్నీ, హైందవేతరులని ఒక్కలాగే కుదిపివేసింది. మతాన్ని, రాజకీయాలని విడదీయడం, కష్టించి సాధించుకున్న స్వాతంత్ర్యానికి 'శ్రీరామరక్ష' అని అందరికీ గుర్తింపు వచ్చింది. ఈ ఏర్పాటు జరగకపోతే మత విభేదాలు దేశాన్ని సర్వనాశనం చేస్తాయన్న గుర్తింపు కూడా వచ్చింది.

### 25.4.2 లౌకిక వాదంలో సమస్యలు

భారతదేశంలో లౌకికవాదం సరిగా నడుచుకోవడంలో ఎదురయ్యే సమస్యల్నీ పరిశీలించడం ముఖ్యం. దీనివల్ల భారతదేశంలో లౌకిక వాదం పెంపొందించడానికి అవసరమైన చర్యలను చేపట్టడానికి వీలవుతుంది. లౌకిక వాదం ఆచరణలో ఎదురయ్యే సమస్యలలో ప్రధానమైనవి:

- ఉమ్మడి పౌర స్మృతి సమస్య

పౌరులందరికీ వర్తించే ఉమ్మడి పౌరస్మృతిని క్రమేణా రూపొందించాలని రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారు. ఒక జాతీయ సారూప్యతను నిర్మించడానికి, ఆ రకంగా సకలమతాల వారిని ఉమ్మడి పౌరసత్వబంధంతో కలపడానికీ ఉమ్మడి పౌరస్మృతి ఆవశ్యకం. అది లేకపోయినట్లయితే, యీ దేశ పౌరులు ఎప్పటికీ ఏర్పాటుగానే ఉంటారు. ఏమంటే వాళ్ళ వాళ్ళ వ్యక్తిగత న్యాయ సూత్రాలు వాళ్ళకి ఉంటాయి. అనేక మతాల్లో యివి గాఢంగా పాతుకని ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చాక లౌకిక సమాజాన్ని తీర్చి దిద్దడానికి యీ చర్య తీసుకోవాలని ఆశించారు.

అయితే, గత నలభై యేళ్ళల్లోనూ, ఉమ్మడిపౌర స్మృతిని రూపొందించే దిశలో ఏ చర్యనీ తీసుకోలేదు. రాజ్యాంగం తయారు చేసిన నాటికంటే, యివాళ యిది మరీ సమస్యాత్మకం అయింది. ఆ రకంగా, 1986లో ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాలు విడాకులు యిచ్చిన స్త్రీల భరణం గురించి ప్రభుత్వం చట్టం చేసేటట్టు ఒత్తిడి చేశాయి. వాళ్ళ వ్యక్తిగత న్యాయ సూత్రాలకు అది సన్నిహితంగా ఉంటుందని వాళ్ళ భావన. అందుచేత మతపరంగా అది మరింత ఆమోదయోగ్యం అవుతుందని వారు అనుకున్నారు. ఆధునిక లౌకికతత్వం గురించిగాని భౌతిక దృక్పథం వున్న ముస్లింల అభిప్రాయాల్ని గాని ప్రభుత్వం పట్టించుకోలేదు.

ఇదే రకంగా క్రైస్తవులు, సిఖ్ఖులు లాంటి యితర అల్పసంఖ్యాక వర్గాలు కూడా ఉమ్మడి పౌరస్మృతిని రూపొందించడం, అమలు జరపడం అసాధ్యమన్న సూచనలనే అందించాయి.

- **రాజకీయాలు, మతం**

దేశవిభజన, దాని ఫలితంగా జరిగిన సంఘటనల తర్వాత భారతదేశంలో రాజకీయాలు మతం నుంచి దూరం అవుతాయని ఆశించారు. అయితే ఈ ఆశలు భగ్నమయ్యాయి. మన రాజకీయ కార్యకలాపాలన్నీ కుల, మత, కుక్షితాలు, సంకుచిత భావనలతో కూరుకుపోయాయి. యిది చాలదన్నట్టు, రాజకీయ లబ్ధికోసం కుల, మత విభజనలని బహాటంగా వాడుకుంటున్నారు. రాజకీయ లక్ష్యాలని దృష్టిలో వుంచుకునే మతపర హింసాకాండలని రెచ్చగొడుతున్నట్లు సాక్ష్యాధారాలు కూడా వున్నాయి. దీనివల్ల ఎన్నికల్లో మతేతర, వర్ణేతర వైఖరి వృద్ధిపొందడానికి, యితర రాజకీయ వ్యవహారాల నిర్వహణకి ఆటంకం కలిగింది. అవి ముఖ్యంగా పౌర, లౌకికవాద విషయాలకి సంబంధించినవి.

భారతదేశ పరిమిత లౌకిక తత్వం మసక కమ్ముకుపోయింది. యిందుకు బాధ్యత నెహ్రూ తర్వాత వచ్చిన నాయకులదే అని చెప్పాలి, ఈ నాయకుల్లో చాలామంది బౌద్ధికంగా ఎదగలేదనే చెప్పాలి. ఎందుకనగా వాళ్ల సంప్రదాయ నేపధ్యం అలాంటిది. అసలైన లౌకిక తత్వాన్ని అర్థం చేసుకుని, అంచనావేసే బౌద్ధిక సామర్థ్యం వాళ్లకు రాలేదు. ఆ నాయకులు వాళ్ల నవ్య సంప్రదాయ దిశా నిర్దేశంవల్ల భారత సమాజ లౌకికీకరణకు నిబద్ధం కాలేకపోతున్నారు. మతేతర దృక్పధాన్ని పెంపొందించే ధోరణిలోనేకాదు, హేతుబద్ధ శాస్త్రీయ వైఖరిని పెంపొందింపజేసే తీరులో కూడా యిదే జరుగుతోంది నాయకత్వ వైఫల్యంవల్ల భారతదేశంలో రానురాను మతమూ, రాజకీయాలు ఏర్పాటు అవడానికి భంగం కలుగుతోంది.

- **సాంస్కృతిక ప్రతీకలు చిహ్నాలు, లౌకిక వాదం**

భారతదేశంలో లౌకికవాదం మరో ప్రమాదంలో చిక్కుకుంది. హిందూమతం అధిక సంఖ్యాకుల మతం. యిది ఓరకమైన "జాతీయ" మతం కూడా. అంటే, యిది యీదేశ హద్దులకే పరిమితం అయింది. (నేపాల్ యిందుకు మినహాయింపు అనుకోండి). పర్యవసానంగా, అందరికీ కాకపోయినా, అధిక సంఖ్యాకులకు, హిందూమతం అంటే జాతీయత, జాతీయ సంస్కృతి అనే గుర్తింపే కలుగుతుంది.

హిందూమతం, జాతీయత అనే పదాల సందర్భ కలయిక హైందవ మానసిక స్థితిలో దానంతట అదే ఏర్పడినటువంటిదీ, సహజంగా వున్నది కూడా అదే. అయితే హైందవేతరులకు ఇది సులభంగా మింగుడు పడనటువంటిది. ఈ భిన్నమైన దృక్కోణాలనుంచి అనేక అధిక - అల్ప సంఖ్యాక పొరపాటు అవగాహనలు తలెత్తుతున్నాయి. ఆ విధంగా, భూమి పూజలు, సుముహూర్తాలకు కొబ్బరికాయలు కొట్టడం, హారతులు పట్టడం, ప్రముఖులకు నుదుట తిలకం దిద్దడం లాంటి ఆచారాలన్ని హిందువుల దృష్టిలో సాంస్కృతిక, జాతీయ వ్యక్తీకరణలు. కాని హైందవేతరుల దృష్టిలో హిందూసంస్కృతి ప్రదర్శితమవుతుంది. ఈ బాపతు ఆచారాలని ప్రభుత్వ ఉత్సవాల్లో కూడా జరిపిస్తున్నారు. దానితో ప్రభుత్వ ఉద్యోగుల తటస్థతకు సంబంధించి లేనిపోని అనుమానాలు తలెత్తుతున్నాయి.

అందుచేత త్రికరణ శుద్ధిగా అన్ని మతాలనీ సమానంగా చూడవలసిన ప్రభుత్వం చాలా హెచ్చరికగా వుండాలి. భారత "విలువలనీ, సంస్కృతినీ, పెంపొందించడంలో యీ హెచ్చరిక వుండాలి. లేకపోతే "భారత" ముసుగులో హిందూ విలువలు పెరుగుతాయి.

"హైందవ", "భారతీయ" భావనల మధ్య గందరగోళం వచ్చింది. ఇందుకు ఎక్కువగా కారణమైంది గత నలభై యేళ్లలో, లౌకికవాద సాంస్కృతిక పార్శ్వాన్ని మొత్తంగా ఉపేక్షించడం. దానితో మనం సకల మతాల ఉపసంస్కృతుల ఆధారంగా ఒక మిశ్రిత సంస్కృతిని నిర్మించలేకపోయేం. లౌకికవాద విలువలు భూమికగా, లౌకిక ప్రతీకల మీద ఆధారపడే ఒక కొత్త సంస్కృతిని అభివృద్ధి చెయ్యలేకపోయేం. యిది అంత తేలికైన వ్యవహారంకాదు గాని, అసలు ప్రయత్నాలే కరువయ్యాయి.

ఈ అంతరం వల్ల భారతదేశంలో అధిక శాతం జనాభాకు ఉమ్మడి పౌరసత్వం చట్టం ముందు సమానత్వం, సమాన అవకాశాలు లాంటి భావనలు నిర్దిష్టరూపం తీసుకోకుండా అమూర్తంగానే మిగిలిపోయేయి. దాని ఫలితంగా, ఉద్యోగం, విద్య సంబంధ విషయాల్లో వివక్ష వుండరాదన్న రాజ్యాంగ హామీలు పూర్తిగా కార్యరూపం ధరించడంలేదు.

- అల్ప సంఖ్యాకవర్గ భావనలు

అనేక రంగాల్లో ఎంపిక క్రియ మతవివక్షవల్ల విషపూరితం కాదని అనుకున్నా, అల్పసంఖ్యాక వర్గాలకు మానసిక అభద్రత భావం కలుగుతుంది. అన్ని రకాల వివక్షతకు తాము గురవుతున్నామని వాళ్లు భావించుకుంటారు. సాంఘికంగా వివక్షకు గురవుతున్నామేమోనన్న భావన వారిలో చొరవ, ఆకాంక్షలు విజయాలూ దెబ్బతినడానికి దోహదం చేస్తున్నాయి. అధిక సంఖ్యాకులు ఏమనుకుంటున్నారో దానిమీదగాక, అల్పసంఖ్యాక వర్గాల వాళ్లు ఏమనుకుంటున్నారో దానిమీదే భారత లౌకికవాదం ఆధారపడుతుందనీ, అదే గీటురాయి అని నెహ్రూ అనడంలో కొంత నిజం వుంది.

ఉద్యోగాలు, విద్య లాంటి విషయాల్లోనే గాకుండా, మురా తగవులు, హింసలాంటి విషయాల్లో కూడా దురభిప్రాయాలు వివక్ష వున్నట్టు అగుపిస్తున్నాయి. మతకల్లోలాల సమయంలో ప్రభుత్వ పాలనా యంత్రాంగం నిష్పాక్షికంగా వుండడం లేదనడానికి తగినంత సాక్ష్యం కనిపిస్తోంది. శాంతిభద్రతలు కాపాడవలసినవాళ్లు లౌకికేతర విధంగా నడుస్తున్నారు. అల్పసంఖ్యాక వర్గాల వారిని బాధలకు గురిచేస్తున్నారనే అభిప్రాయం వుంది.

## 25.4.3 లౌకిక తత్వాన్ని పెంపొందించేందుకు చర్యలు

హేతుబద్ధ 'శాస్త్రీయ ప్రపంచ దృక్పథాన్ని పెంపొందించడానికి ఏం చెయ్యాలనే ప్రశ్న యిపుడు ఉదయిస్తుంది. "లౌకిక రాజ్యాన్ని లౌకిక సమాజంలో బలంగా స్థాపించవచ్చు. ప్రజల దృక్పథం మార్పడం అనేది యిందులో అంతర్గర్భితంగా వుంటుంది. నెహ్రూగారి దృష్టిలో ప్రజల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిస్తే మతం తెరవెనక్కిపోతుంది. కాని మనం యింతకుముందే చూసినట్లు భారతదేశంలో ఈ ఆశ అడియాస అయింది. ఇకవున్న రెండో ప్రత్యామ్నాయం విద్య. కొంతమంది అభిప్రాయంలో ఆర్థికాభివృద్ధి కంటే కూడా యిది మరింత ముఖ్యమైన పరిష్కారం. అందుచేత లౌకిక వాదాన్ని సానుకూలం చేసే విద్యపాత్రను గురించి ఇపుడు పరిశీలిద్దాం.

### (1) విద్య

హేతుబద్ధ, శాస్త్రీయ విలువలనీ, దృక్కోణాన్ని పెంపొందించే సాధనంగా నేడు యావత్ ప్రపంచంలోనూ విద్యను పరిగణిస్తున్నారు. ఆధునికీకరణ కావించడంలో విద్యపాత్రను పూర్తిగా విశ్వసించడం అతిశయోక్తిగా చెప్పడమే. కాని, జాతి నిర్మాణ కార్యక్రమంలో వున్న రాష్ట్రాలు, జనాభా దృక్పథంలో, ప్రపంచదర్శనలో ఆధునిక ధోరణి రావడానికి విద్యమీదే ఆధారపడ్డాయి.

పూర్వం రోజుల్లో విద్య పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో మదారసలలో సాగేది. అక్కడ మతపర - సంప్రదాయ బోధనే ఎక్కువగా వుండేది. యివాళ అలాకాదు. ఆధునిక విద్య ప్రధానంగా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని, హెచ్చుస్థాయి సాంకేతిక నైపుణ్యాలనీ అందిస్తుంది. అదే సమయంలో యీ విద్య ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నేర్చుకునేవాళ్ల బుద్ధిని ప్రభావితం చేస్తుంది, ముఖ్యంగా యువతరాన్ని, యువకుల కొత్త భావాలని, విలువలని ఆకళింపు చేసుకుంటుంది, అందుచేత పిల్లల మనసుమీద విద్య గొప్ప ప్రభావం కలిగిస్తుంది. యిదీగాక పిల్లల మనసులు జిజ్ఞాసాత్మకంగా వుంటాయి, వాళ్లకి బోధించిన దాన్ని మదువు చేసుకునేటంత విమర్శనాత్మకంగా వుంటాయి. కాబట్టి నూతన సమాజాన్ని ఆహ్వానించేవాళ్లు వాళ్లేనని వాళ్లమీద విశ్వాసాన్ని వుంచచ్చు.



BRAOU

కొన్ని ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో లౌకిక తత్వాన్ని పెంపొందింపచేయడానికి ప్రయత్నాలు జరిగాయి. జాతీయ విద్యాపరిశోధన, శిక్షణా మండలి (NCERT) లాంటివి పాఠశాలలకు పాఠ్య గ్రంథాలు తయారు చేస్తాయి. మన లౌకిక ఆదర్శాలతో సరితూగే విలువల్ని ఈ గ్రంథాలు నొక్కి చెపుతాయి. యిదీగాక, ఏ ఒక్క ప్రత్యేక బృందానికీ వ్యతిరేక భావనలు కొనసాగకుండా కాలానుగుణంగా నిపుణులు ఈ గ్రంథాల్లోని పాఠాలని పరిశీలిస్తూ వుంటారు. ఈ విషయానికి సంబంధించి ఏ వర్గం నుంచి ఫిర్యాదులు వచ్చినా వాటిని ఎంత శ్రద్ధగా పరిశీలిస్తారు. ఏవన్నా పొరపాట్లు దొర్లితే సరిచేసి, సవరిస్తారు. ఏ ఒక్క వర్గానికీ, సమూహానికీ వ్యతిరేకంగా దురభిప్రాయాలూ, పక్షపాతాలూ లేకుండా జ్ఞానాన్ని, విలువలనీ విస్తరింపచేసేందుకు తీసుకున్న ముఖ్యమైన చర్యలు యివి. దీనితో పాటుగా 1986లో విద్యకు సంబంధించిన జాతీయ విధానాన్ని రూపొందించారు. కొన్ని సార్వజనీన విలువలని, భారత ప్రజల ఐక్యమత్యాన్ని, సమగ్రతను సాధించేదిశలో అవసరమైన విలువలనీ పెంపొందించడానికి యీ విధానం నడుం కట్టింది. అదీగాక, విద్య ద్వారా ఛాందసత్వాన్ని వ్యతిరేకిస్తూ పోరాడి, వాటిని విద్యావ్యాప్తి ద్వారా తొలగించాలనీ గుర్తించారు. యీ సమస్యల గురించి మన విద్యావిధానంలో ఖచ్చితమైన గుర్తింపు వుంది. దీనివల్ల భారతదేశంలో లౌకిక సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించే పరిస్థితులను తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

విద్యా విధానానికి సంబంధించిన మరో లౌకిక దృక్కోణం "సమానత్వం కోసం విద్య" అనేది. అందుకు అనుగుణంగా విద్యావకాశాలలో తారతమ్యాన్ని తొలగించి, అందరికీ సమాన అవకాశాలు అందించడానికి యీ కొత్త విధానం ప్రయత్నిస్తుంది. ఇంతవరకూ విద్య అవకాశాలు లభ్యంకాని వాళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. దీని వల్ల స్త్రీలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, యితర అల్ప సంఖ్యాక వర్గాల లాంటి బలహీన వర్గాలకు లబ్ధి కలుగుతుంది. లౌకికీకరణ క్రమంలో స్త్రీల విద్య ముఖ్యంగా కీలకమైంది. ఎందుకంటే ప్రతివాళ్ల తొలిసాంఘికీకరణ తల్లులనుంచే జరుగుతుంది. విద్యావంతులైన తల్లులే ఆధునిక, లౌకిక సాంఘిక వ్యవస్థ పునాదిని నిర్మించడానికి ఆధారం. అంచేత భారత మహిళలు విద్యావంతులై, విమోచన పొందితే, భారత సమాజంలో గాఢమైన మార్పులు వస్తాయి. అదీ సమీప భవిష్యత్తులో.

## (2) స్వచ్ఛంద సంస్థలు

ఒక సమాజం ఛాందసత్వం, మూఢనమ్మకాలు, మతతత్వం లాంటి వాటి కబంధ హస్తాల్లో నలిగి పోతూవుంటే ప్రజలలో లౌకిక దృక్పథాన్ని కలిగించడానికి విద్య ఒక్కటే సరిపోదు. సాంఘిక సంస్కరణ ఉద్యమాలు నిర్మించాలి, ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలి. జాతీయ జీవన స్రవంతిలో అల్ప సంఖ్యాక వర్గాలు భాగమయ్యేటట్టు ప్రోత్సహించాలి. సామాజిక న్యాయం, సమానత్వం అనే సాంఘిక సంస్కరణ మనస్తత్వం ప్రజల్లోని అన్ని వర్గాలలోనూ రావాలి. ఈ ప్రయత్నాలను మతం ఆటంక పరచకుండా చెయ్యాలి. ఈ విషయంలో ప్రభుత్వ చర్యలు ఎంత ముఖ్యమో స్వచ్ఛంద సంస్థలూ, సంఘాల కృషీ కూడా అంతే ముఖ్యం.

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 4

1) లౌకిక తత్వం ఆచరణలో గల సమస్యలు ఎట్టివి?

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

2) భారతదేశంలో లౌకిక తత్వాన్ని పెంపొందించడానికి మీరెలాంటి సలహాలిస్తారు.

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................

..........................................................................................................



B R A O U

## 25.5. ప్రాంతీయ అసమానతలు

జాతీయ నిర్మాణంలో అసంపూర్తిగా వున్న వాటి ఫలితమే ప్రాంతీయ భేదాలు. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ అనుసరిస్తూవున్న అభివృద్ధి వ్యూహంలో వున్న లోటుపాట్లని యివి ముఖ్యంగా ప్రతిఫలింపచేస్తూ వుంటాయి. వలసపాలన వల్ల సంప్రాప్తించిన లొసుగులను సవరించుకోలేకపోవడంవల్ల కలిగిన వైఫల్యం యిది. యిటీవలి కాలంలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. జాతి రాజ్య పునాదులకే ఎసరు రాబోతోంది. దీనివల్ల ప్రాంతీయీకరణ, ప్రాంతీయ అసమానతల స్వరూప స్వభావాలని అర్థంచేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

ఏమైనా దేశంలో సామాజిక, ఆర్థిక వైవిధ్యాలు స్వాతంత్ర్యం లభించిన కొద్ది కాలానికే పెరగనారంభించాయి. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం ఈ సమస్యని లోతుగా పరిశీలించవలసి వచ్చింది. తొలిరోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా వ్యవస్థలో పెరుగుదలరేటు ప్రయత్నాలు చేసింది. సాపేక్షకంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో, ఎంపిక చేసిన రంగాలలో పెట్టుబడులు కేంద్రీకృతం చెయ్యడం ద్వారా యీ ప్రయత్నాలు చేసింది. వలసపాలననుంచి అందివచ్చిన పారిశ్రామిక పట్టణ మౌలిక సదుపాయాలని ఉపయోగించుకోవడం యిందులో వుంది.

1950లలో విధాన విషయాలకు సంబంధించి కొన్ని ప్రాంతీయ నమూనాలని రూపొందించారు. వీటిని ఎక్కువగా భౌతిక అంశాలమీద ఆధారపడే తయారు చేశారు. భారత జనాభా లెక్కలు (1951) సహజ ప్రాంతాల భావనని పైకెత్తిసి, అందులో అయిదు వనరుల ప్రాంతాల్ని గుర్తించాయి. భారతీయ రిజర్వు బాంక్ భౌతిక ప్రాతిపదికమీద, జనాభా ప్రాతిపదికమీద ఆధారపడి ప్రాంతీయ పథకాలని రూపొందించింది. వ్యక్తిగత పరిశోధకులు కూడా యిదే మార్గాల్లో ప్రాంతీయీకరణకు ప్రయత్నించారు. వ్యవసాయ ప్రాంతాలని కేటాయింపు చెయ్యడం యాభైల మధ్యనుంచీ మొదలైంది.

1950లలో భారతదేశంలో ప్రాంతీయీకరణ మొత్తం మీద భూగర్భ, భౌగోళిక శాస్త్రవేత్తల వ్యవసాయ నిపుణులా బాధ్యతగానే వుండింది. వనరులు వున్న ప్రాంతాలు ఏమిటో చూపించడమే ఉద్దేశ్యం. అయితే విధాన నిర్ణాయక క్రమంలో ప్రాంతీయ పార్శ్వాన్ని పారిశ్రామిక విధాన తీర్మానం 1956లో మాదిరి మొత్తంగా ఉపేక్షించడమో (యిందులో ప్రాంతీయ దృక్కోణమే అసలు లేదు) లేదా 1955 నాటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ నివేదికలో కనిపించినట్లు దృష్టిని భాషాపర, జాతిపర అంశాలకు మళ్లించడమో జరిగింది. భారత దేశంలో ప్రాంతీయీకరణ ప్రయోగం రూపొందే దశలో ప్రాంతీయీకరణలోని సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తగినంత ప్రాముఖ్యం లభించలేదు.

### 25.5.1 పెరుగుదల రేటు - ప్రాంతీయాభివృద్ధి

ప్రాంతీయ అసమానతలో మారే రూపాన్ని అభివృద్ధి దామాషా స్థాయిలని బట్టి విశ్లేషించవచ్చు. ఈ అభివృద్ధిని రాష్ట్ర అంతరంగిక ఉత్పత్తుల (స్టేట్ డొమెస్టిక్ ప్రాడక్ట్ ఎస్.డి.పి) తలసరి ఆదాయం వెల్లడి చేస్తుంది. లేదా యితర దామాషాలు వెల్లడి చేస్తాయి. యివి పైన చర్చించుకున్న రంగాల దృక్కోణాలకుతోడు అన్నమాట. ఒక అంతర్జాతీయ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఒక అధ్యయనంలో భారతదేశంలో రాష్ట్రాలమధ్య అసమానత ధోరణి గురించి యాభైలలో అధ్యయనం చేశారు. ఆ దశాబ్దంలో తొలిదశ అభివృద్ధి క్రమం ప్రాంతీయ అసమానతలతో వున్నట్టు తేలింది. జాతీయాభివృద్ధి, ప్రాంతీయ అసమానతలు ఒక తలకిందులు చేసి U వంపులో కలిసి వున్నట్టు నిశ్చితమైంది అంటే యీ తొలిదశ తర్వాత, భారతదేశ అభివృద్ధితో బాటు ప్రాంతీయ అసమానతలు తగ్గుముఖం పట్టే అవకాశం వుందని గర్భితం అన్నమాట.

### 25.5.2 ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, ప్రాంతీయ ప్రత్యేకతలు, వివిధ రంగాల పరస్పరాభివృద్ధి

వారసత్వంగా సంక్రమించిన వలస నిర్మాణాన్ని భవిష్యత్ అభివృద్ధికి పునాదిగా అంగీకరించడం వల్ల వ్యవసాయ అభివృద్ధిలో పెద్ద అంతరాలు వస్తున్నాయన్న వాదన వుంది. దానివల్ల ప్రాదేశిక పారిశ్రామిక సముదాయాల విస్తృతి పరిమితం అయింది. స్థానిక వనరులను వినియోగించుకుని సాగే సాంకేతిక కార్యకలాపాలతో కూడి వున్నాయి.



BRAOU

వనరులు పుష్కలంగా ఉండి, ఆర్థికంగా అంత అభివృద్ధి చెందని ప్రాంతాల్లో బలమైన ప్రాదేశిక అంతస్సంబంధాలు ఏర్పడలేదు. వెనకబడిన ప్రాంతాల్లో ఉక్కు కర్మాగారాలు నెలకొల్పినప్పటికి దీనితో బలమైన సాంకేతిక సంబంధాలువున్న ఇంజనీరింగ్ పరిశ్రమ మాత్రం కొన్ని భారీనగరాల చుట్టూ వికసించింది. ఆ రకంగా, వెనకబడ్డ ప్రాంతాల నుంచి నూతన కల్పనాత్మక, లాభదాయక ఉత్పత్తి వ్యవస్థ అంతర్భాగాల్ని బస్తీ కేంద్రాలకు తరలించడంతో ఉత్పత్తి సముదాయాలు చిన్నాభిన్నమయ్యాయి. యీ ద్వైవిధ్యం, భారీ ప్రభుత్వ రంగ కార్మాగారాలైన భిలాయ్, బొకారో, భోపాల్ వగైరా పారిశ్రామిక కేంద్రాల్లోనూ కనిపించింది. అత్యంత పురోగామి ఫెర్రస్ మెటల్లర్జీ, లేదా భారీ విద్యుత్ పరికరాల నుంచి కొత్త రాతియుగం వెనక భూమికి మళ్లడం కనిపిస్తుంది. అదికూడా యిరవై ముప్పై కిలోమీటర్ల దూరంలోనే ఈ నగరాలలో చాలా వాటికి సంబంధించి పరిస్థితి యిలానే వుంది.

ఓ పక్క, విస్తరించిన పారిశ్రామికీకరణ లాభాలు ఎక్కువ ప్రాంతాలకి, జనాభాలోని అన్ని వర్గాలకు పంపిణీ అయ్యేయి. అయితే యీ మాదిరి పారిశ్రామికీకరణలో ఓ దురదృష్టకర పార్శ్వం వుంది అదేమిటంటే యిది చాలా దూరం సాగదు, యింకా చెప్తే దీర్ఘకాలంపాటు బతికి బట్టకట్టదు - నిబిడీకృత ధోరణిలో సంఘటితం చేస్తే తప్ప ఆరకంగా జాతీయ విపణికి సంఘటితం చేస్తే తప్ప వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి కమీషన్ (శివరామన్ కమిటీ) కొన్ని సిఫార్సులు చేసింది. ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధించిన నిబిడీకృత పారిశ్రామిక అభివృద్ధి (Agglomerated Industrial development) కేంద్రాలు ఒకవంద స్థాపించాలి. ఉత్పత్తి విధానం ద్వారా, మార్కెట్ సంబంధాలతో అవి వుండాలి. విస్తరణ లేకుండా కేంద్రీకృతం చెయ్యడం గతంలో Enclaves కి దారితీస్తే నిబిడీకృతం లేని విస్తరణ వల్ల సాంకేతిక వెనకబాటు తనం, సమర్థతా రాహిత్యం అనే ప్రమాదం ముంచుకొచ్చింది. అందుచేత ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలో పారిశ్రామికీకరణ, వ్యవసాయ అభివృద్ధి అనే రెండు క్రమాలనీ సంపుటీకరించడం ముఖ్యం. స్థానికంగా లభ్యమయ్యే వనరులమీద ఆధారపడి ఆ ప్రాంతంలోని ఉత్పత్తి విధానాన్ని అభివృద్ధి చెయ్యాలి. దాన్ని స్థానిక అవసరాలను విస్మరించకుండా జాతీయ విపణితో కలిపి సాగించాలి. రాష్ట్ర, జాతీయ ఉభయ స్థాయిల్లోనూ స్థానిక అవసరాలని దృష్టిలో వుంచుకుని ప్రణాళికలు తయారు చేస్తేనే యిది సాధ్యం. భారతదేశంలో భవిష్యత్తులో సమతౌల్య ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడానికి ప్రణాళిక ప్రాముఖ్యాన్ని, ప్రభుత్వ జోక్యం అవసరాన్ని యిది ప్రస్ఫుటం చేస్తుంది. భారతదేశంలోని ప్రాంతాలన్నీ ఆర్థికంగా సమానంగా అభివృద్ధి చెందడం దేశ జాతీయ ఐక్యతకు మూలస్తంభాల్లో ఒకటి.

BRAOU

### అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 5

1. సంతులనాభివృద్ధి అనేది ఎలా సాధ్యపడుతుందో వివరించండి.

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

.................................................................................................................................

## 25.6 ముగింపు

ఇంతవరకు మనం ఈ భాగంలో జాతీయ సమైక్యతకు ఆటంకం కలిగించే అంశాలైన మత చాందసవాదం, ప్రాంతీయతత్వం, కులవ్యవస్థ, ప్రజల విభిన్న సాంస్కృతిక రీతులను గూర్చి పరిశీలించాం. కులవ్యవస్థ అసమానతలను పాటిస్తుంది. సమాజంలో ప్రజల మధ్యగల ఈ అసమానతలు వారి విలువల నిర్మాణంపైనేగాక, సమాజపు ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు పుట్టుకొస్తాయి, నిర్మించబడతాయి. వాస్తవానికి కులానికి లేదా కుల వ్యవస్థకు ఇతర వ్యవస్థలతో సన్నిహిత సంబంధాలుంటాయి.

బ్రిటీష్ ప్రభుత్వం కూడా జాతీయ అసమైక్యతను / విచ్ఛిన్నానికి కులాన్ని ఒకసాధనంగా వాడుకుంది. స్వాతంత్ర్యానంతరం కూడా భారత ఎన్నికల రాజకీయాలలో కులమే ఒక అతి ప్రధానాంశమైంది. రాజకీయ ఆధునీకరణ వల్ల కుల వ్యవస్థ వృత్తి ధర్మం కూడ బలహీనపడింది. భారతదేశంలో గిరిజన తెగలకు సంబంధించి వారి భాషా, ఆర్థిక విధానం విషయంలో విభిన్న తరహాల జాతుల ద్వంద్వత్వాన్ని (Ethnic Plurality) ప్రతిబింబిస్తుంది. ఈ మధ్యకాలంలో పర్యావరణ అసంతులనల వలన (ecological imbalances) గిరిజన తెగల సంస్కృతులు, ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. దానికితోడు వారి భూముల పరాయికరణ (బదలాయింపు), ఋణగ్రస్తత, సాగుభూములు లేకపోవడం లాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే నగర ప్రాంతాలలో జీవించే గిరిజనులలో పారిశ్రామికీకరణ, విద్యా, నగదీకరణ, పట్టణీకరణ మూలంగా వారి సామాజిక మార్పు ప్రక్రియ వేగవంతం చెందింది.

ఈ భాగంలో భారతదేశంలో లౌకికవాద స్వభావం; దాని పుట్టుపూర్వోత్తరాలు; పాశ్చాత్య సమాజాలలోని లౌకిక వాదంతో పోలిస్తే ఇది ఎటువంటి బేధం కలిగియుంది, అందులోని సమస్యలు; లౌకికవాదాన్ని పెంపొందించడంలో విద్యా విధానం పాత్ర మున్నగు అంశాలు కూడా తెలుసుకున్నాం.

భారతదేశం దాని పరిమాణంలో ఒక ఉపఖండం. ప్రకృతివరంగా శీతోష్ణస్థితి, నేల, ఖనిజాలు, అడవులు నీరు వగైరాలన్నీ చాలా వైవిధ్యభరితంగా వుంటాయి. అలాగే భాష, జనాభా, సామాజిక ఆర్థిక లక్షణాలు ఎంతో వైవిధ్యభరితంగా వుంటాయి. ఈ ప్రాంతీయవైవిధ్యాన్ని ఆర్థిక శక్తులు దివ్యంగా ఉపయోగించుకుని సమానంగా ఆ ప్రాంతాలని అభివృద్ధి చెయ్యనైనా చెయ్యచ్చు లేదా యీ వనరులని ప్రాంతాల మధ్య అంతరాలని తీవ్రం చెయ్యడానికైనా వాడవచ్చు ననేది కూడా మనం గ్రహించాలి.

## 25.7 ముఖ్య పదాలు

**Caste** : పవిత్రత-అపవిత్రత; ఎక్కువ-తక్కువ అనే క్రమశ్రేణి నియమంపై ఆధారపడి నిర్మించిన సామాజిక వ్యవస్థ. ఈ విభజనకు వారి వృత్తులే ప్రధానాధారం.

**Caste fission** : ఆర్థిక, సామాజిక, రాజకీయ శత్రుత్వాలు, వైశమ్యాల ఆధారంగా ఒక కుల సమూహపు అంతర్గత పత్తిడుల వ్యక్తీకరణ.

**National Integration** : విభిన్న జన సమూహాలను ప్రధాన జాతీయ స్రవంతిలో మేళవించే ప్రక్రియ.

**Sanskritisation** : పాత జీవన విధానాన్నే అంటి పెట్టుకోకుండా సమాజంలోని అదమ కులాల వారు ఉన్నత హోదాకోసం అగ్రవర్ణాల వారి ఆచార వ్యవహారాలను తమ జీవన విధానంలో అనుకరించే ప్రక్రియ.

**Detribalisation** : గిరిజన తెగల ప్రధాన ఆచార వ్యవహారాలు, నమ్మకాలు, విలువలు, జీవన విధానాని గిరిజనులు త్యజించే క్రమం.

**Physiographic factors** : ఒక దేశంల లేదా దేశంలోని ఒక ప్రాంతపు భౌతిక, సహజ లక్షణాలు. ఇవి వాతావరణం, శితోష్ణస్థితి, వర్షపాతం, భూసార లక్షణాలు, భౌగోళిక స్వరూపం, నిర్మాణం, చెట్లు, చేమలు, సహజ వనరులు మొదలగునవి ఇందులోకి వస్తాయి.

**Region** : జాతీయ ఆర్థిక వ్యవస్థలో ఒక విస్తీర్ణ / భూఖండ పరిమాణాన్ని ప్రాంతం (Region) అంటారు. దీని సహజ, భౌతిక లక్షనాలను బట్టి, వనరులను, బట్టి దీనిని నిర్వచిస్తారు. వీటని బట్టి ఒక ప్రాంతాన్ని సమ రూపత వున్న దానిగా పరిగణిస్తారు. ఓ ఫలానా ప్రాంతాన్ని నిర్వచించేందుకు ఎంపిక చేసుకునే విశిష్ట లక్షణాలు, ఆ విశ్లేషణ ప్రయోజనాన్ని బట్టి, విధానాన్ని బట్టి వుంటాయి.

BRAOU

## 25.8 అవగాహన ప్రశ్నలకు జవాబులు

**అభ్యాసం–1**

(1) షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు శాసన సభ, పార్లమెంటు చట్ట సభలలోనూ, ప్రభుత్వ సర్వీసులలోనూ విద్యా సంస్థలలోనూ, ప్రభుత్వానికి సంబంధించిన ఆర్థిక, సామాజిక కార్యక్రమాలన్నింటిలోనూ వీరికి సీట్ల రిజర్వేషన్లు, ప్రత్యేక రక్షణలు కల్పించడం.

(2) న్యాయబద్ధమైన పౌర మార్గాల ద్వారా సామాజిక, రాజకీయ, ఆర్థిక డిమాండ్లను వ్యక్తపరచుకొనే విధానం.

(3) అవును

(4) రాజ్యాంగం ఏర్పాటు, ఎన్నికలు రాజకీయాలు, సామాజిక, ఆర్థిక సంస్కరణలు, విద్య, శాస్త్ర – సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామికీకరణ, ప్రణాళికలు, సంస్కరణ ఉద్యమాలు మొదలగునవి కులవ్యవస్థను విచ్ఛిన్నం చేశాయి.

**అభ్యాసం–2**

(1) అవును, (2) అవును, (3) కాదు

(4) గిరిజనుల ప్రధాన సమస్య భూ పరాయికరణ, భూమి లేకపోవడం, ఋణగ్రస్తత, వెట్టి చాకిరి, జీవనాధారమైన వ్యవసాయం, పాతపద్ధతులతో సాగుచెయ్యడం.

(5) గిరిజనులు గిరిజన సంస్కృతిని, ఆచార వ్యవహారాలను వదులుకునే క్రమం

(6) కాదు.

**అభ్యాసం–3**

(1) జవాబు కోసం 25.4.1 చూడండి.

(2) జవాబు కోసం 25.4.3 చూడండి.

(3) జవాబు కోసం 25.4.2 చూడండి.

**అభ్యాసం–4**

(1) జవాబు కోసం 25.5.2 చూడండి.

## 25.9 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబులు రాయండి.**

1. జాతీయ సమైక్యత సందర్భంలో కుల వ్యవస్థ పాత్రను చర్చించండి.
2. భారతదేశంలో గిరిజన తెగలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పేర్కొనండి.
3. లౌకికవాదం ప్రధాన నియమాలను పేర్కొనండి.

**II. కింది వాటికి 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. సంస్కృతీకరణ అంటే ఏమిటి?
2. జాతీయ సమైక్యత సాధనలో గల ప్రధాన అడ్డంకులు ఏమిటి?
3. జాతీయ సమైక్యతపై ప్రాంతీయ అసమానతల ప్రభావం ఎట్టిది?

BRAOU

# భాగం 26 : సామాజిక పరివర్తన సాధనంగా విద్య

విషయక్రమం


26.0 లక్ష్యాలు

26.1 పరిచయం

26.2 విద్యలో బ్రిటిష్ వలస వారసత్వం

26.2.1 మెకాలె మినిట్స్ 1835

26.2.2 ఉడ్స్ పత్రం 1854

26.2.3 భారత విద్యాకమీషన్ 1882

26.2.4 ప్రభుత్వ తీర్మానం, 1904

26.2.5 జాతీయ విద్యాకౌన్సిల్, 1906

26.2.6 విద్యలో పురోగతి లేకపోవడానికి కారణాలు

26.3 విద్యపట్ల జాతీయోద్యమం వైఖరి

26.3.1 జాతీయోద్యమం, విద్యావిధానం 1920–37

26.3.2 బేసిక్ ఎడ్యుకేషన్ పథకం

26.3.3 సార్జెంట్ నివేదిక, 1944

26.4 స్వతంత్ర భారతదేశంలో విద్యారంగం

26.4.1 పాఠశాలల్లో విద్యార్థుల నమోదు

26.4.2 వెనకబడ్డ రాష్ట్రాల్లో విద్య

26.4.3 ఉన్నతవిద్య

26.5 నూతన విద్యా విధానం దిశలో

26.5.1 పరిమాణాత్మక విస్తృతి

26.5.2 సమానత్వం

26.5.3 శ్రేష్ఠత, నూతన ఆలోచన

26.5.4 జాతీయవాద, మానవతావాద, శాస్త్రీయ విలువలు

26.6 సాంకేతిక పరిజ్ఞానం, విద్య, సామాజిక మార్పు

26.7 ముగింపు

26.8 ముఖ్య పదాలు

26.9 అవగాహన ప్రశ్నలకు జవాబులు


## 26.0 లక్ష్యాలు

ఈ భాగం చదివితే మీరు కింది విషయాలు తెలుసుకుంటారు.

- భారతదేశంలో విద్యకు సంబంధించిన వలస విధానం,
- జాతీయోద్యమంలో విద్య పట్ల కనబరిచిన వైఖరి,



BRAOU

- స్వతంత్ర భారతదేశంలో విద్యారంగ దృశ్యం,
- నూతన విద్యా విధానం ఆశయాలు,
- భారతదేశంలో విద్యా విధానం ప్రవేశ పెట్టిన మార్పులు.

## 26.1 పరిచయం :

ఈ భాగం భారతదేశంలో వలసవాద విద్యావిధానం గూర్చి వివరించడంతో మొదలవుతుంది. ఇందులో మెకాలె మినిట్స్ 1835, ఉడ్స్‌పత్రం 1854, భారత విద్యాకమీషన్ 1882, ప్రభుత్వ తీర్మానం 1904, జాతీయ విద్యాకమీషన్ 1906 చర్చకు వస్తాయి. అలాగే భారత విద్యావిధానంలో జాతీయోద్యమ పాత్రగురించి కూడా చర్చవుంది. స్వతంత్రభారతదేశంలో విద్యా, సాక్షరతా యేమేరకు సాగింది కూడా ఈ భాగంలో చర్చించబడింది. 1986 నూతన విద్యావిధానంలోని ప్రధాన అంశాలు, ఉన్నత విద్య సమస్యలు, విద్యావిధానంవల్ల భారతదేశంలో వచ్చిన సామాజిక మార్పుల గూర్చి కూడా ఈ భాగంలో చర్చించాం.

## 26.2 విద్యలో బ్రిటిష్ వలస వారసత్వం

బ్రిటిష్ భారతదేశంలో విద్యకి సంబంధించిన ప్రభుత్వ విధానం 1813లో మొదలైంది. అప్పుడు ఛార్టర్ యాక్ట్ (Charter Act) వచ్చింది. దానితో భారతీయుల విద్యా బాధ్యతను ఈస్టిండియా కంపెనీ భుజాలకెత్తుకోవాల్సి వచ్చింది. అప్పట్లో విద్యకోసం ఒక లక్ష రూపాయలను కేటాయించారు. ఆ రకంగా భారతదేశంలో విద్యలో వలస విధానం మొదలైంది.

ఆ తర్వాత కొద్ది రోజులకే బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ అధికారులలోనున్న ప్రామాణిక సంప్రదాయ వాదులకీ, ఇంగ్లీషు భాషా జాతీయ వాదులకీ మధ్య కొంత తగవు వచ్చింది. 1813 నాటి ఛార్టర్ యాక్ట్‌లో గల భాషాపర సందిగ్ధత ఇందుకు కారణం. విషయమేమిటనగా పాశ్చాత్య విద్యనీ ఒక భాషగా ఇంగ్లీషునీ ప్రవేశ పెట్టాలని బ్రిటిష్ వాళ్లు భావించారు. సంప్రదాయ వాదులు దీన్ని వ్యతిరేకించారు. ఇంగ్లీష్ భాషను ప్రవేశ పెట్టకూడదని అయితే విజ్ఞాన శాస్త్రం, పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టాలని భావించారు.

### 26.2.1 మెకాలే మినిట్స్, 1835

లార్డ్ టి.బి. మెకాలే గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక వర్గంలో లా సభ్యునిగా భారతదేశం వచ్చాడు. గవర్నర్ జనరల్ విలియం బెంటింగ్ ఆయన్ని ప్రజావిద్య (Public Instruction) జనరల్ కమిటీ ప్రెసిడెంట్‌గా నియమించాడు. సాంప్రదాయిక వాదులకీ, ఆంగ్లికన్ (బ్రిటిష్ అధికారులు)లకీ మధ్య సాగిన రగడ గురించి మెకాలేకు నివేదించారు. ఫలితంగా 1835లో మెకాలే మినిట్స్ రూపొందించబడింది. ఇందులో ఆయన ఇంగ్లీషు భాషా మాధ్యమం ద్వారా పాశ్చాత్య విద్య కావాలనే వాదించాడు... మనకున్న పరిమిత వనరులతో ప్రజలని విద్యావంతుల్ని చేయ ప్రయత్నించడం అసాధ్యమని గుర్తించాడు. "ప్రస్తుతం మనం దుబాసీలను (Interpreters) తయారుచేసుకోవాలి. వాళ్లు మనకు, మనం పాలించే అసంఖ్యాక జనానికీ మధ్య దుబాసీలుగా వుంటారు. ఈ వర్గం, (Interpreters) రంగులో, రక్తంలో భారతీయులే, కాని అభిరుచుల్లో, అభిప్రాయాల్లో, నీతిలో, బుద్ధిలో ఇంగ్లీషువాళ్లుగా వుండాలి." "దేశంలో నున్న స్థానిక భాషలని సంస్కరించుకుని, ఆ భాషల్లో పాశ్చాత్య భాషా జాలం నుంచి తీసుకున్న పదావళితో సుసంపన్నం చేసుకునే పనిని ఆ వర్గానికే వదిలేద్దాం. వాళ్లే జ్ఞానాన్ని అశేష జనానికి అందించుకుంటారు." ఇదీ ఆంగ్ల విద్యపై మెకాలే అభిప్రాయాల సారాంశం. 1835 మార్చి నాటి బ్రిటీష్ ప్రభుత్వ తీర్మానమే భారతదేశంలో విద్యకు సంబంధించిన తొలి ప్రకటన.

### 26.2.2 ఉడ్స్ పత్రం (Wood's Dispatch) 1854

మెకాలే మినిట్స్‌ని 1854 నాటి ఉడ్స్ పత్రం ధ్రువపరిచింది, మరింత బలోపేతం చేసింది. "యూరప్‌లో

మెరుగ్గావున్న కళల్ని, విజ్ఞాన శాస్త్రాన్ని, తత్వశాస్త్రాన్ని, సాహిత్యాన్ని విస్తరింపచెయ్యడమే భారతదేశంలో విద్య లక్ష్యంగా వుండాలని మనం గట్టిగా నొక్కి చెప్పాలని, భారతదేశంలో యూరపియన్ జ్ఞానాన్ని విస్తరింపచెయ్యడం ప్రధాన లక్ష్యంగా విద్య ఉండాలని ఆ పత్రం చాటింది (జె.సి. అగర్వాల్, లాండ్ మార్క్స్ ఇన్ ది హిస్టరీ ఆఫ్ మోడర్న్ ఇండియన్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ, వికాస్ పబ్లిషింగ్ హౌస్, 1984) (పేజి 17).

ఉడ్స్ పత్రం ప్రకారం 1857లో వేర్వేరు చట్టాల ద్వారా కలకత్తా, బొంబాయి, మద్రాస్ నగరాల్లో విశ్వవిద్యాలయాలని స్థాపించారు. వీటిని లండన్ యూనివర్సిటీ నమూనాలో స్థాపించారు. లాహోర్ యూనివర్సిటీని 1869లో స్థాపించారు. 1877లో మాత్రమే కలకత్తా విశ్వవిద్యాలయం ఆడపిల్లలకి మెట్రిక్యులేషన్ అర్హతని కలిగించింది. తర్వాత, 1881లో మద్రాస్ యూనివర్సిటీ, 1883లో బొంబాయి యూనివర్సిటీ దీన్ని అనుసరించాయి.

### 26.2.3 భారత విద్యా కమీషన్ 1882

1854 నాటి ఉడ్స్ పత్రాన్ని అమలు చెయ్యడానికి కొన్ని చిక్కులు ఎదురయ్యాయి ముఖ్యంగా ప్రాథమిక విద్యకి సంబంధించి యీ పరిస్థితి తలెత్తింది. ఆ పత్రం ముఖ్యలక్ష్యం ప్రాథమిక విద్యకు సంబంధించిందే. దానితో 1882లో భారత విద్యా కమీషన్‌ని ఏర్పాటు చేశారు. దానికి సర్ విలియం హంటర్ (వైస్రాయ్ కార్యనిర్వాహకమండలి సభ్యుడు) అధ్యక్షుడు. మరో యిరవైమంది సభ్యులు అందులో వున్నారు. దాన్ని హంటర్ కమీషన్ అని కూడా పిలుస్తారు.

ఈ కమీషన్ చేసిన ముఖ్య సిఫార్సులు : 1) స్థానిక విద్యకు ప్రోత్సాహం యివ్వడం, 2) ప్రాథమిక విద్యని అందించి విస్తృత పరచి, మెరుగు పరచడానికి ఎక్కువ చర్యల్ని తీసుకోవడం, 3) సెకండరీ విద్యారంగంలో - **ఒక** నమూనా హైస్కూల్‌ను ప్రజావసరాల దృష్ట్యా, ప్రజలు తమంత తామే అలాంటి పాఠశాలల్ని స్థాపించుకోలేని ప్రాంతాల్లో యేర్పాటు చెయ్యడం. 4) హైస్కూళ్లలోని పై తరగతుల్లో రెండు డివిజన్లు వుంటాయి ఒకటి యూనివర్సిటీల ప్రవేశ పరీక్షలకు ఉద్దేశించిందైతే, రెండవది మరింత ఆచరణాత్మక స్వభావం వున్నటువంటిది.

BRAOU

### 30.2.4 ప్రభుత్వ తీర్మానం 1904

ప్రాథమిక విద్య ప్రాముఖ్యాన్ని 1904 నాటి ప్రభుత్వ తీర్మానం పునరుద్ఘాటించింది. లార్డ్‌కర్జన్ వైస్రాయి. ఈ విస్తరణ ప్రభుత్వ ముఖ్యకర్తవ్యాల్లో ఒకటని ఆతీర్మానంలో వుంది. విద్యా ప్రమాణాలు ఆర్థిక స్థిరత్వం, సరైన నిర్వాహక కమిటీ గురించీ, మాధ్యమిక విద్యకి సంబంధించి హెచ్చు స్థాయి ప్రమాణాల గురించీ యీ తీర్మానం నొక్కి చెప్పింది. అదే 1904వ సంవత్సరంలో ఇండియన్ యూనివర్సిటీల చట్టం వచ్చింది. దానివల్ల విశ్వవిద్యాలయాలకు పరీక్షల నిర్వహణతోబాటుగా బోధనాపరమైన హక్కు కూడా వచ్చింది. అధ్యాపకుల నియామకం, గ్రంథాలయాలు, లేబరేటరీల అభివృద్ధి లాంటి హక్కులు యూనివర్సిటీలకు దక్కాయి. అధ్యాపకులు పరిశోధనలు చేసుకోవచ్చు. సెనెట్ సభ్యుల సంఖ్య, కాలపరిమితి అయిదేళ్లు ఉండాలని నిర్ణయించారు. సెనెట్ సభ్యులు యిరవై మందిదాకా కలకత్తా, బొంబాయి, మద్రాస్ యూనివర్సిటీల్లో ప్రతి దానికీ ఎన్నుకోవచ్చు. సిండికేట్‌కు చట్టపరహోదా వచ్చింది. సిండికేట్, సెనెట్‌లలో ప్రొఫెసర్ల ప్రాతినిధ్యం తగినంతగా వుండాలన్న నిబంధన చేశారు.

### 26.2.5 జాతీయ విద్యా కౌన్సిల్ 1906

1906లో బెంగాల్‌లో జాతీయ విద్యా మండలి స్థాపించబడింది. విద్యారంగంలో బ్రిటిష్ ప్రభుత్వ విధానాల పట్లా, కార్యక్రమాల పట్లా భారత నాయకుల అసంతృప్తిని అది సూచించింది. భారతీయులు విద్యను తమ చేతుల్లోకి తీసుకున్న తొలి ప్రయత్నం యిదే.

జాతీయ విద్యా కౌన్సిల్ లక్ష్యం విద్యను జాతీయ పంథాలో నడిపించడం. అంటే 1) భారతీయ భాషల్లో విద్యను బోధించడం, 2) భారతీయ భాషల్లో పాఠ్యగ్రంథాల రూప కల్పన 3) శారీరక నైతిక బోధన, 4) దేశ జ్ఞానం అందించడానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వడం, 5) భారతీయ జ్ఞానంతో పాటు విజ్ఞాన శాస్త్ర, వృత్తిపర, సాంకేతిక

విద్యను అందించడం, 6) క్రమశిక్షణ, ప్రావీణ్యం.

1882 సెప్టెంబరు 16న దాదాభాయ్ నౌరోజీ భారత విద్యా కమీషన్‌కు ఒక నివేదిక సమర్పించాడు. భారతదేశంలో సార్వత్రిక ప్రాథమిక విద్య ప్రవేశపెట్టాలని అందులో కోరాడు. కాని దాన్ని ఆమోదించలేదు అన్న విషయం మనందరికీ తెలుసు. బ్రిటన్‌లో 1833లో విద్యకోసం మొదటి పార్లమెంట్ యిరవైవేల పౌండ్లు గ్రాంట్, మంజూరు చేసిన బ్రిటన్‌లో నిర్బంధ విద్యా చట్టాలు 1882 నాటికే వచ్చినా, బ్రిటన్ జనాభాలోని ప్రతి ఏడుమందికీ ఒకరు బడిలో చేరుతూవున్నా, 1882లో భారతదేశంలో సార్వత్రిక ప్రాథమిక విద్య కోసం దాదాభాయ్ నౌరోజీ విన్నపం చేసే నాటికి 114 మందిలో ఒక్కరు పాఠశాలకు వెదుతున్నారు. వలస వాద విద్యా విధానం ఎలా వుందో దీని వలన మనకు అర్థమవుతుంది.

1906లో బరోడాను పాలిస్తున్న గైక్వాడ్ బరోడా రాష్ట్రమంతటా నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాడు. ఇదే గోఖలేకు ప్రేరణను అందించివుండచ్చు. ఆయన 1910లో ఒక తీర్మానాన్ని, 1911లో ఒక బిల్లును ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రవేశపెట్టాడు. స్థానిక సంస్థల ద్వారా నిర్బంధ ప్రాథమిక విద్యను ఏర్పాటు చెయ్యాలన్నది దానిలో వుంది. కాని ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. బిల్లు ఆ కౌన్సిల్‌లో వీగిపోయింది. (ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, జె.పి. నాయక్ 1966 చూడండి)

## 26.2.6 విద్యలో పురోగతి లేకపోవడానికి కారణాలు

బ్రిటిష్ పాలన తొలిరోజులలో ముఖ్యంగా ఈస్టిండియా కంపెనీ రోజుల్లో భారతదేశంలో విద్యారంగంలో పురోగతి లేకపోవడానికి ప్రధాన కారణం అధోఃముఖ వడపోత సిద్ధాంతం (Downward Filtration Theory) అనే విద్యావిధానం అప్పట్లో ఆచరణలో ఉండటం. ఈ సిద్ధాంతాన్ని 1780-1833 మధ్య రూపొందించారు. 1854లో ఉడ్స్ పత్రం వచ్చేదాకా 1883 వరకు దీన్ని అనుసరించారు. ఆ పత్రం రాకతో అంతకు ముందు వున్న విధానం మారింది. ఆ విధానం ప్రకారం బ్రిటిష్ ఉన్నత వంశీకుల మాదిరి భారత దేశంలో ఒక పాలనాపర వర్గాన్ని సృష్టించడమే లక్ష్యం. ఆ రోజుల్లో పాలకులు చేసిన మరో పెద్ద తప్పువుంది. ఉన్నత విద్యని ఇంగ్లీషు భాషలోనే వుండాలని చెప్పడం. సెకండరీ విద్య, కళాశాలలో, విశ్వవిద్యాలయాలు ఇంగ్లీషు మాధ్యమంలో వుండాలి. దీన్ని ఆధారం చేసుకునే పాలక వర్గాన్ని నిర్మించాలి. ఇంగ్లీషు మాధ్యమంలో సెకండరీ పాఠశాలల్ని, కళాశాలల్ని స్థాపించడానికి ప్రైవేట్ చొరవని ప్రోత్సహించారు.

సార్వత్రిక ప్రాథమిక విద్యను ఉపేక్షించడాన్ని 1854 ఉడ్స్ పత్రం గుర్తించింది. 1882లో భారత విద్యా కమీషన్ గుర్తించింది. 1904లో లార్డ్ కర్జన్ గుర్తించాడు. దేశీయ విద్యావిధానంలో సామూహిక విద్యా విధానంగా అభివృద్ధిచెందే అవకాశాలు ఎన్నో వున్నాయని మన్రో, ఆడమ్‌లు సూచించారు. 1854-1901 మధ్యకాలంలో దేశీయ విద్యావిధానం మెల్లమెల్లిగా అంతర్ధానమై పోయింది.

ప్రభుత్వం విద్యా శాఖల్ని ప్రారంభించింది. 1904 తర్వాత నూతన తరహా పాఠశాలలు ప్రారంభించబడ్డాయి. ప్రత్యేక నిర్మితమైన భవనాల్లో అవి వచ్చాయి. విశాల బోధనాంశాలు వచ్చాయి. పండితులైన ఎక్కువ సంఖ్యలో శిక్షణ పొందిన ఉపాధ్యాయుల్ని నియమించారు. క్రమ పద్ధతి తరగతులూ, ప్రమోషన్లు వుండేవి. అచ్చయిన పుస్తకాలని, మెరుగైన పరికరాల్ని వాడేవాళ్లు.

విద్యకు సంబంధించని అంశాల వల్ల 19వ శతాబ్దంలో ప్రాథమిక విద్య అభివృద్ధి దెబ్బతిన్నది. ఈ అంశాలు ఏమనగా: (1) బ్రిటిష్ పరిపాలన కేంద్రీకృతమై, నగర లక్షణాలతో వుండడం వల్ల గ్రామాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. (2) ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపరచడంలో బ్రిటిష్ పాలకులు విఫలమయ్యారు. (3) విద్యకు అందే ఆర్థిక వనరులు చాలా స్వల్పం కావడం. 1870లో మేయో ఆజ్ఞల ప్రకారం ప్రాథమిక విద్యకు ప్రభుత్వ గ్రాంట్లు మొత్తం వ్యయంలో మూడింట ఒకవంతు మించకూడదని. 1870లో మేయో ఆర్డర్స్ వచ్చిన సమయంలోనే ఇంగ్లండ్‌లో స్థానిక సుంకాలు విధించడం, నిర్బంధ విద్యను ప్రవేశపెట్టడం జరిగాయి. అయితే 1851-1871 మధ్య కాలంలో

BRAOU

భారత దేశం వసూళ్లయితే ఆమోదం పొందాయి. కాని నిర్బంధ ప్రాథమిక విద్యని మాత్రం నిరవధికంగా వాయిదా వేశారు. ఇప్పటిదాకా చెప్పుకున్న కాలం అంతా ఉదాసీన దశ 1813-1902 అని చెప్పవచ్చు.

వాళ్ల ప్రకారం ప్రాథమిక విద్య అభివృద్ధిలో రెండవ దశ 1902-1918 మధ్య ముమ్మరమైన ఆందోళనతో ప్రారంభమైంది. ఈ దశలోనే ప్రాథమిక విద్య అంతకు ముందు ఎన్నడూ లేనంతగా విస్తరించింది. బరోడా మహారాజు సాయాజీ రావు గైక్వాడ్ ఇందులో శ్లాఘనీయమైన పాత్ర వహించాడు. 1906లో తన యావత్ బరోడా రాష్ట్రంలో 1906లో నిర్బంధ సార్వత్రిక విద్యను ప్రవేశపెట్టాడు. దీనివల్ల ప్రేరణ పొందిన గోపాల కృష్ణగోఖలే తను సభ్యునిగా వున్న ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో 1910లో విద్యకు సంబంధించిన ఒక తీర్మానం ప్రవేశపెట్టాడు.

ఈ రకంగా మనకు తెలిసేదేమంటే, బెంగాల్, బొంబాయి, మద్రాస్ మూడు ప్రెసిడెన్సీలలోనూ వలస పాలన దశలో విద్య నామమాత్రంగా కూడా పురోగమించలేదు. బ్రిటిష్ ప్రభుత్వం మెకాలే మినిట్స్‌ని బట్టి నడుచుకుంది. భారతదేశంలో పాలక వర్గాన్ని తయారు చెయ్యడం అందులో ముఖ్యంగా వున్న విషయం. మరింత విస్తృతస్థాయిలో, నాణ్యమైన విద్యని అందించే ఏర్పాట్లు చెయ్యాలని బ్రిటిష్ అధికారులు కొంతమంది ఆలోచనాశీలురూ సిఫార్సు చేసినా యీ విధానమే కొనసాగింది.

## 26.3 విద్యపట్ల జాతీయోద్యమం వైఖరి

1906 నాటికే బెంగాల్‌లో జాతీయ విద్యా కమీషన్ ఏర్పాటైందనీ చూశాం. బరోడా మహారాజు సార్వత్రిక నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాడు. గోఖలే 1911లో ఇంపీరియల్ లెజిస్లేచర్‌లో తీర్మానం ప్రవేశపెట్టాడు కాని అది వీగిపోయింది. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది. 1920లో మాత్రమే జాతీయ స్థాయిలో విద్యపై ఒక బలమైన ఆకాంక్ష పెరిగింది. విద్యపై అజమాయిషి కలిగియుండాలనే ఆలోచన కలిగిన కాంగ్రెస్ ద్వారా అది వ్యక్తమైంది.

### 26.3.1 జాతీయోద్యమం, విద్యావిధానం 1920-37

1920 నాగపూర్ కాంగ్రెస్ ఒక తీర్మాణాన్ని ఆమోదించింది. బ్రిటిష్ ప్రభుత్వం కింద వున్న, లేదా సహాయం పొందుతన్న లేదా అజమాయిషీ కలిగియున్న పాఠశాలల నుండి, కళాశాలలనుండి పిల్లల్ని, విద్యార్థుల్ని బయటకు తీసుకు వచ్చెయ్యాలని పిలుపు యిచ్చింది. దానితోపాటే జాతీయ పాఠశాలల్ని, కళాశాలల్ని అనేక రాష్ట్రాల్లో ఏర్పాటు చేసేందుకు భారీ ప్రయత్నాలు సాగాయి. ఆరకంగా ఒక ఏడాది లోపునే ఆలీఘర్ ముస్లిం యూనివర్సిటీ, గుజరాత్ విద్యా పీఠ్, బీహార్ విద్యాపీఠ్, కాశీ విద్యాపీఠ్, బెంగాల్ నేషనల్ యూనివర్సిటీ, తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠ్, లాహోర్ క్వాయి విద్యాపీఠ్ లాంటి జాతీయ సంస్థలెన్నో స్థాపితమయ్యాయి. భారత జాతీయ కాంగ్రెస్ అన్ని స్థాయిలలోనూ జాతీయ సంస్థలకు అనుకూలంగా ఉద్యమం ప్రారంభించింది. దీనికి భారతనాయకత్వం, ఆర్థిక సహకారం తోడు నిలిచాయి. ఆ రకంగా 1920-37 మధ్య ప్రైవేట్ బళ్లకీ, కాలేజీలకీ, యూనివర్సిటీలకి అనుకూలంగా ఉద్యమం వచ్చింది. అవి జాతీయవాద వైఖరిలో వున్నవి. భారతదేశంలోని రాజులు పెద్ద భూస్వాములూ, సంపన్నులూ ఆర్థికంగా వాటికి సహాయం చేవారు. విద్యాపరంగా జాతీయ నాయకులు సహాయంచేశారు. యీ దశలోనే భారతీయ భాషా పత్రికలు వికసించడం మొదలైంది. యిదంతా మహాత్మాగాంధీ ప్రోత్సాహంతో బేసిక్ ఎడ్యుకేషన్ పథకంగా రూపుతీసుకుంది. ఈ విధానం మంచి చెడ్డలన్నీ విచారించడానికి డా. జాకిర్ హుస్సేన్ నాయకత్వాన 1936న ఒక కమిటీ యేర్పాటైంది. 1937 హరిపురా కాంగ్రెస్‌లో దీన్ని చర్చించి ఆమోదించారు. బ్రిటిష్ ప్రభుత్వం స్థానిక స్వయంపాలనను యిచ్చింది. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. అందుచేత బేసిక్ విద్యా విధానాన్ని 1937లోనే దేశం అంతటా ప్రవేశపెట్టారు.

## 26.3.2 బేసిక్ ఎడ్యుకేషన్ పథకం

బేసిక్ ఎడ్యుకేషన్ పథకమే వార్ధా విద్యాపథకంగా పేరు గడించింది. పాఠశాలలో వృత్తి విద్యా అనే అంశం కొంత వివాదాన్ని సృష్టించింది. తర్వాత వార్ధాలో 1937 అక్టోబరులో మహాత్మాగాంధీ అధ్యక్షతన జాతీయ కార్యకర్తల సమావేశం జరిగింది. బేసిక్ ఎడ్యుకేషన్‌పై జరిగిన చర్చలోని ప్రధానాంశం ఏమిటంటే, విద్యావిధానం అనేది శారీరక శ్రమ ఉత్పత్తి రూపం చుట్టూ కేంద్రీకృతమవడం. మరోరకంగా చెప్పాలంటే 1978లో ఆదిశేషయ్య కమిటీ వివరించిన సామాజికంగా ఉపయోగకరమైన ఉత్పత్తికరమైన పని (Socially Useful Productive Work), అన్న భావనలో ఇది భాగం. పిల్లలు సామాజికంగా ఉపయోగపడే పనిలో నిమగ్నమైతే శారీరక పనిచేసే శ్రామికులు, బుద్ధి జీవుల (intellectuals) మధ్య వున్న అడ్డుగోడలు తొలగిపోతాయనీ, శ్రమపట్ల గౌరవభావం పెరగడానికి దోహదపడుతుందని భావించారు. జ్ఞానాన్ని జీవితానికి ఉపయోగపడేటట్టు చేయడానికి కూడా యిది ఉపయోగపడుతుందని భావించారు.

బేసిక్ ఎడ్యూకేషన్ బోధనాంశాల్లో మూడు రకాల పాఠ్యాంశాలు వున్నాయి. అంటే, వృత్తి పని, భౌతిక వాతావరణం సామాజిక వాతావరణం. ఈ మొత్తం బోధనాంశాల దృక్పథం ఏమిటంటే జీవనానికి అవసరమైన ప్రాథమిక కార్యకలాపం, జ్ఞానం, నైపుణ్యంతో సమ్మిళితం చేయడం, తర్వాత ఇది చాలా వివాదాస్పదం అయింది.

బేసిక్ ఎడూక్కకేషన్ పాఠ్యప్రణాళికకు ఏడేళ్ళ కాలపరిమితి వుంటుంది. ప్రాథమిక విద్య నాలుగేళ్ళదే వుండేది. అదే బేసిక్ ఎడ్యూకేషన్ ప్రవేశించేదాకా విద్యారంగలో జాతీయ కృషి ముఖ్య ఉద్దేశంగా వుండేది.

బేసిక్ ఎడ్యూకేషన్ ఏడు ఏళ్ల బోధనాంశాలు ఇలా వుంటాయి.

| | | | |
|---|---|---|---|
| 1) | మౌలిక వృత్తి | - | వడకడం, నేత, వడ్రంగం, వ్యవసాయం, పండ్లు, కాయకూరలు పెంచడం, తోలుపని, లేదా భౌగోళిక, స్థానిక పరిసితులని బట్టి అవసరం అనిపించే ఏ ఇతర వృత్తి అయినా. |
| 2) | మాతృభాష | - | బోధనా భాష మొత్తం మాతృ భాషలోనే వుండాలి. |
| 3) | గణితం | - | వ్యవహారం, వ్యాపారం కేంద్రంగా వుండే గణితం |
| 4) | సామాజిక శాస్త్రాలు | | |
| 5) | సాధారణ విజ్ఞాన శాస్త్రం | | |
| 6) | బొమ్మలు గీయడం | | |
| 7) | సంగీతం | | |
| 8) | హిందూస్తానీ | - | పిల్లలు ఏదో ఒక జాతీయ భాషను నేర్చుకోవాలన్నది ఉద్దేశ:ం. హిందీకాక, హిందూస్తానీ అనేది వాడుకలో ఉన్న భాషగా వుంటుందని, ఇదులో కొంత ఉర్దూ కలిసి\|వుంటుందనీ భావన. |

ఆడ పిల్లలకీ మొగపిల్లలకీ మధ్య బోధనాంశాల విషయంలో వివక్ష వుండదు. ఆరో తరగతిలోనో, ఏడో తరగతిలోనో ఆడ పిల్లలు వృత్తి పని బదులు గృహ శాస్త్రం నేర్చుకుంటారు.

## 26.3.3 సార్జెంట్ రిపోర్ట్

వలస దశలో జరిగిన మరో ముఖ్య పరిణామం యుద్ధానంతర విద్యానివేదిక (Report on Post War Educational Development) అని నలుగురికీ తెలిసిన సార్జెంట్ రిపోర్ట్. ఇది 1944లో వచ్చింది. కేంద్ర సలహా సంఘం పేర్కొన్నరీతిలో **సార్జెంట్‌రిపోర్ట్** బేసిక్ ఎడ్యూకేషన్ భావనను ఆమోదించింది. ఇది బేసిక్ ఎడ్యూకేషన్‌లో రెండు దశలు ఉండాలని సూచించింది. జూనియర్, సీనియర్. జూనియర్ దశ అయిదేళ్ళది సీనియర్ దశ మూడేళ్లది. సామాన్య భాషలో చెప్పుకోవాలంటే, ప్రాథమిక విద్య అయిదేళ్ళు. మాధ్యమిక విద్య మూడేళ్లు.



BRAOU

సార్జెంట్ రిపోర్టు కేంద్ర సలహా సంఘం సిఫార్సులను అనుసరించింది. బేసిక్ ఎడ్యుకేషన్ సీనియర్, జూనియర్ విద్యాదశలను సిఫారసు చేసింది.

బేసిక్ విద్యా నమూనానే కాక సార్జంట్ రిపోర్ట్ ప్రి ప్రైమరీ పాఠశాల గురించీ కూడా ప్రస్తావించింది, రెండు రకాల హైస్కూళ్లు వుండాలనీ, హైస్కూల్ విద్య ఆరేళ్ళు వుండాలనీ కూడా చెప్పింది. బడిలో చేర్చుకోవడానికి వయసు 11 సంవత్సరాలనీ, హైస్కూల్ విద్య సాంకేతిక, విద్యావిషయక (Technical and Academic) అనే రెండు రకాలుగా ఉండాలని కూడా చెప్పింది. సార్జెంట్ నివేదిక ఇంటర్మీడియేట్ కోర్సును రద్దు చేసింది. మూడు సంవత్సరాల యూనివర్సిటీ తొలి డిగ్రీ కోర్సునీ సిఫార్సు చేసింది. ఈ రకంగా సార్జెంట్ రిపోర్టు ఈ నాటి 10+2+3 సిఫార్సు చేసింది.

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 1

1. భారతదేశ విద్యారంగంలో బ్రిటిష్ ప్రభుత్వ తొలి పత్రం యేది?

   అ) ఉడ్స్ పత్రం ఆ) భారత విద్యాకమీషన్

   ఇ) మెకాల్స్ మినిట్స్ ఈ) భారత ప్రభుత్వ తీర్మానం

2. అధోముఖ వడబోత సిద్ధాంతం (Downward Filtration Theory) అంటే ఏమిటి?

   ......................................................................................................................................

   ......................................................................................................................................

   ......................................................................................................................................

3. స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశంలో వున్న బేసిక్ ఎడ్యుకేషన్ స్కీమ్ ప్రసిద్ధమైన తీరు

   అ) బేసిక్ ఎడ్యుకేషన్ ఆ) బేసిక్ పాలసీ ఆన్ ఎడ్యుకేషన్

   ఇ) వార్థా విద్యా పథకం ఈ) విద్యకు సంబంధించిన మెహతా పథకం

## 26.4 స్వతంత్ర భారతదేశంలో విద్యా విధానం

భారతదేశంలో విద్యాభివృద్ధికి విద్యాకమీషన్ (1964–66) చాలా సిఫార్సులు చేసింది. 1968లో భారత ప్రభుత్వ విధాన తీర్మానం వచ్చింది. ఇది విద్యాకమీషన్ సిఫార్సులను కొన్నింటిని ఆమోదించింది. అప్పటినుంచీ భారతదేశంలో విద్యాభివృద్ధి కొంచెం ఇంచుమించు 1968 విధాన తీర్మానాన్ని అనుసరించే సాగింది.

### 26.4.1 బడిలో చేరిక (Enrolment)

భారతదేశంలో విద్యాభివృద్ధికి సంబంధించి కొన్ని గణాంకాలు ఆసక్తి దాయకంగా వుంటాయి. వయసు వారీగా, ప్రాంతాల వారీగా, ఆడ, మగ సంఖ్య వారీగా భారత దేశంలోని పెద్ద రాష్ట్రాలలో బడికి వెళ్లే పిల్లల శాతం చూపించే పట్టిక. (1981 జనాభా లెక్కల ఆధారంగా)

| | 5–9 ఏళ్లు | | | 10–14 ఏళ్లు | | |
|---|---|---|---|---|---|---|
| | వ్యక్తులు | పురు. | స్త్రీ | వ్యక్తులు | పురు. | స్త్రీ. |
| అందరూ | 38.45 | 44.33 | 32.21 | 50.45 | 62.07 | 37.47 |
| గ్రామీణ | 32.95 | 39.63 | 25.83 | 44.27 | 57.75 | 29.18 |
| పట్టణ | 58.69 | 61.65 | 55.55 | 71.58 | 77.00 | 65.60 |

ఈ పట్టికను బట్టి చూస్తే 5–9 మధ్య వయసు పిల్లలు 91 శాతం బడకి హాజరవుతున్నట్లు తెలుస్తుంది. మిగిలిన 5–11 మధ్య వయస్సు పిల్లల్ని బడికి తీసుకురావడం పెద్ద కష్టం కాదు. అయితే సమస్య అంత కూడా 100



BRAOU

కంటే తక్కువ జనాభావున్న ఊర్లనుంచి, వాళ్లని తీసుకురావాలి. అలాంటి ఊర్లు దాదాపు 2,50,000 వుంటాయి. ఇందుకు తోడు పెద్ద అడవులూ, దారీ తెన్నూ లేని ప్రాంతాలు ఉన్నాయి. ఇక ఆడపిల్లల చదువుల విషయంలో చూస్తే ఎప్పటి నుంచో వ్యతిరేకత ఉంది. షెడ్యూల్డ్ కులాల, తెగల వెనకబడిన జనాభా నుంచీ, ఇంకా ఇతర వెనకబడిన ప్రాతాల నుంచీ బళ్లోకి తీసుకురావాలి. ప్రాథమిక విద్యకు సంబంధించినంత వరకూ 1990 నాటికే నూటికి నూరు శాతం హాజరు సాధించడం ఏడవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యం. మాధ్యమిక పాఠశాల స్థాయిలో ఎలాగైనా హాజరు కొరత వుండనే వుంటుంది. 11-14 వయసు మధ్యవున్న పాఠశాల మాధ్యమిక స్థాయికి సంబంధించి నాల్గవ అఖిల భారతసర్వే దీన్ని స్పష్టంగా తెలియ చేస్తోంది.

1982-83లో గుర్తింపు పొందిన పాఠశాలలు కింది విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| ప్రాథమిక పూర్వ పాఠశాలలు | 12,716 |
| ప్రాథమిక పాఠశాలలు | 5,03,741 |
| మాధ్యమిక పాఠశాలలు | 1,23,323 |
| ఉన్నత, ఉన్నత సెకండరీ | 52,279 |
| మొత్తం సంఖ్య సుమారుగా | 7లక్షల పాఠశాలలు |

1981-82లో మొదటి తరగతినుంచి ఎనిమిదో తరగతి దాకా చేరిన పిల్లల సంఖ్య 100 మిలియన్లు. 1982-83లో పాఠశాల స్థాయి ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలకు 13 లక్షలు, మాధ్యమిక 8.5 లక్షలు, ఉన్నత/ఉన్నత సెకండరీ 9.93 లక్షలు. మొత్తం సంఖ్య 31.4 లక్షలు. ఆ రకంగా 1982-83లో 0.7 మిలియన్ స్కూల్స్, 100 మిలియన్ల విద్యార్థులు (1-8వ తరగతిదాకా) సుమారు 3 మిలియన్ల ఉపాధ్యాయులు వున్నారు.

భారతదేశంలో పాఠశాల విద్యకు సంబంధించి భారీ వ్యవస్థ వుంది. రాజ్యాంగ ఆదేశ సూత్రాల రీత్యా ఇలా ఉంది. రాజ్యాంగంలో 14 ఏళ్ల వయసు వున్న పిల్లలందరికీ ఉచిత, నిర్బంధ విద్యను అందిస్తామని పేర్కొనబడి వుంది. ఈ లక్ష్యాన్ని 11 ఏళ్ల వయసు పిల్లల విషయంలో సాధించాం, ఈ శతాబ్దం ఆఖరుకు 14 ఏళ్ల వయసు లక్ష్యాన్ని సాధిస్తామని ఆశ.

B R A O U

## 26.4.2 సవెనకబడ్డ రాష్ట్రాల్లో విద్య :

పాఠశాలల్లో పిల్లల చేరికకు సంబంధించి విద్యా మంత్రిత్వ శాఖ తొమ్మిది రాష్ట్రాలను "వెనకబడ్డవిగా గుర్తించింది. ఈ రాష్ట్రాల్లో కేంద్ర సహాయంద్వారా పిల్లల చేరికకు ప్రత్యేక ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాఠశాల భవనాలకు గాను భారీమొత్తాల్ని కేటాయించడం, కుర్చీలకు, బెంచీలకు, ఇతర సామాగ్రికి, అదనంగా ఉపాధ్యాయుల నియామకానికీ, వగైరాలకీ చాలా వనరులు కావాలి. ఎక్కువ సంఖ్యలో విద్యార్థుల్ని, ముఖ్యంగా ఆడపిల్లల్ని చేర్చుకునేందుకు సంబంధించిన ప్రయత్నాలకు తోడు షెడ్యూల్డ్ కులాలు, తెగల పిల్లలను కూడా చేర్పించాలి. అలాగే బీడు భూముల ప్రాంతాలు, ఎడారులు. కొండ ప్రాంతాలాల్లో జనాభా చెల్లాచెదురుగా అక్కడ కొంతా ఇక్కడ కొంతా వుంటుంది. అందుచేత ఈ వెనకబడ్డ ప్రాంతాల్లో హెచ్చు సంఖ్యలో చేర్పించడం సర్వదా అనుకూలంగా వుండదు. ఏక ఉపాధ్యాయ పాఠశాలల శాతం కూడా ఎక్కువగానే వుంది. దానితో వాళ్లు బడి మానేస్తూ వుంటారు. దీనితో ఈ బళ్లల్లో అదనంగా ఉపాధ్యాయులను ఎంపిక చేసుకొని పిల్లల పట్ల తగినంత శ్రద్ధ చూపించడానికి అదపు వనరులు అవసరమవుతాయి. విద్యను సార్వత్రికం కావించాలంటే ప్రాథమిక స్థాయిలో అవసరమైన అదనపు పాఠశాలలు చాలా ఎక్కువగా అవసరం.

## 26.4.3 ఉన్నత విద్య

స్వాతంత్ర్యానంతర దశ ఉన్నతవిద్య దశ అని చెప్పాలి. చాలా వేగంగా విస్తరించింది. 1977-78 కాలంలో ఉన్నతవిద్యా సంస్థలు 9000 దాకా వున్నాయి. ఇందులో యూనివర్సిటీలు 125, పరిశోధనాలయాలు 47, సాధారణ

విద్యా కళాశాలలు 3,848, వృత్తి విద్యా కళాశాలలు 3,428, ఇతర విద్యా కళాశాలలు 1,399. 1977-78లో ఉన్నత విద్యలో మొత్తం విద్యార్థులు 5,65,000. ఆ సమయంలో ఉపాధ్యాయుల సంఖ్య 2,35,000 ఉంది. విద్యావంతుల సంఖ్య పెరుగుతూండటం, విద్యాధికుల నిరుద్యోగం. విద్యార్థుల్లో చొరవ నీరసించిపోవడం, అశాంతి, క్రమశిక్షణారాహిత్యం పెరగడం, పరిపాలన తరచూ కుప్ప కూలిపపోవడం. ప్రమాణాలు దిగజారడం. చేసే పనికి ఒక లక్ష్యమూ, గమ్యమూ లేకపోతున్నాయేనన్న నిస్పృహ ఉండటం మూలంగా ఉన్నత విద్యలో సంక్షోభం కొనసాగుతుందనడంలో ఆశ్చర్యంలేదు అని జె.పి. నాయక్ అభిప్రాయం.

లోగడ ప్లానింగ్ కమీషన్ సభ్యునిగా వున్న జె.డి. సేథి తన పుస్తకం "ది క్రైసిస్ అండ్ కొల్లాప్స్ ఆఫ్ హైయ్యర్ ఎడ్యూకేషన్ ఇన్ ఇండియా" (వికాస్ పబ్లికేషన్స్, న్యూఢిల్లీ, 1983)లో ఇలా అంటారు: "ప్రస్తుతం వున్న ధరల రీత్యా స్థూలజాతీయోత్పత్తి (GNP) 6 శాతం నుంచి 7 శాతానికి పెరిగింది. విద్యమీద ప్రభుత్వం వ్యయం 11 నుంచి 12.5 శాతం మధ్య పెరిగింది. తలసరి జాతీయాదాయం 3.5 నుంచి 4.5 శాతం పెరిగింది. తలసరి వ్యయం 9 నుంచి 10 శాతం. ప్రభుత్వం, ప్రణాళికా కర్తలు విద్యకు తగినంత వనరులు కేటాయించలేదని చెప్పడం అవాస్తవం అంటారు.

"జనాభా రీత్యా, ఆర్థిక అవసరాల రీత్యా చూసినప్పుడు భారతదేశంలో శాస్త్రజ్ఞుల సంఖ్య సాపేక్షికంగా తక్కువ. వెయ్యిమంది జనాభాకి శాస్త్ర సాంకేతిక సిబ్బంది సంఖ్య 3.6 మాత్రమే. ఇదే సంఖ్య అమెరికాలో 12, పశ్చిమ జర్మనీలో 19, సోవియట్ రష్యాలో 82, జపాన్‌లో 185 మంది ఉన్నారు.

"ఇదే విధంగా పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాల్లో నిమగ్నమైన శాస్త్రజ్ఞుల సంఖ్య, ఇంజనీర్ల సంఖ్య మనదేశంలో వెయ్యికి 0.9 మంది ఉంటే, అమెరికాలో 2.68 మంది, పశ్చిమ జర్మనీలో 2.97 మంది, సోవియట్ రష్యాలో 3.72, పోలెండ్‌లో 4.99 మంది ఉన్నారు.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలలో లభ్యమైన సమాచారం ప్రకారం నమోదైన నిరుద్యోగుల సంఖ్య 1961లో 18.33 లక్షలు ఉంటే 1978 నాటికి అది 126.78 లక్షలకు పెరిగింది. అంటే సాలీనా 12 శాతం పెరుగుతున్నట్లన్నమాట. అలాగే సాలీన మెట్రిక్యులేట్స్ 14.5 శాతం, పట్టభద్రులు, ఉన్నత విద్య నేర్చిన వాళ్లు 23 శాతం పెరుగుతున్నారు అని జె.డి.సేథీ రాశారు.

ఆ రకంగా ఉన్నత విద్యా దృశ్యం కలవరం కలిగిస్తోంది. ఇక అటు చూస్తే మనకి శాస్త్రజ్ఞులు, సాంకేతిక నిపుణులు అవసరం. ఓ పక్క ఇంటర్మీడియేట్‌లో చేరడం అధికం అవుతుంది. సాదా గ్రాడ్యూయేట్‌ని తయారు చెయ్యడానికి సాలీనా 10 వేలు ఖర్చు అవుతోందని జె.డి. సేథీ అన్నారు. ఇది చాలా కలవరపెట్టే విషయం.

## ఉన్నత విద్యా పరివ్యాప్తి

స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ ఉన్నతవిద్య వ్యాప్తిలో రెండు స్పష్టమైన దశలు కనిపిస్తున్నాయి. 1) వేగవంతమైన పరివ్యాప్తి దశ, 2) స్థిరీకృత దశ. పెరుగుదల రేటు 1975-76 మధ్య, 1981-82 మధ్య 3.9 శాతం వుంది. ఇక శాఖల నిర్మాణం చూస్తే సైన్సులో కంటే ఆర్ట్స్, కామర్స్ విభాగాల్లోనే పెరుగుదల ఎక్కువ. విద్యార్థుల ప్రవేశం చూస్తే గ్రాడ్యూయేట్ స్థాయిలో ఆర్ట్స్, కామర్స్ రంగాల్లో ఎక్కువ వున్నట్టు తెలుస్తోంది. మొత్తం దేశంలో అండర్ - గ్రాడ్యూయేట్ విద్యార్థులు 90 శాతం వుందనీ, ఈ పరిస్థితి గత ఇరవై యేళ్లల్లో మారలేదనీ తెలుస్తోంది.

ఉన్నత విద్యలో దిగువ సూచించిన ఎగుడు దిగుళ్లు చాలా కనిపిస్తాయి.

1) షెడ్యూల్డ్ కులాలకు ఇతరులకు 2) షెడ్యూల్డ్ తెగలకు ఇతరులకు 3) ఆడపిల్లలకు మగపిల్లలకు 4) అభివృద్ధి చెందిన ప్రాంతాలకు, అభివృద్ధి తక్కువగా వున్న ప్రాంతాలకు.

1977-78లో షెడ్యూల్డ్ కులాల శాతం సాధారణ విద్యల్లో 7.7 శాతం ఉండగా వృత్తి విద్యలో 7 శాతం ఉంది. ఉన్నత విద్యలో ఆడపిల్లల శాతం 27.7 శాతం వుంది. స్త్రీ, పురుష నిష్పత్తి 3:1 గా వుంది

### ఉన్నత విద్య సమస్యలు

ఉన్నత విద్యకు సంబంధించిన ముఖ్య సమస్యలు కింద తెలిపిన విధంగా వున్నాయి.

1) దిశా నిర్దేశ (Orientation) సమస్య

అ) రాసి కావాలా? వాసి కావాలా? ఆ) సమానత్వం కావాలా? సమర్థత కావాలా?

ఇ) విలువలు కావాలా? ప్రయోజం కావాలా? ఈ) నిబద్ధత కావాలా? నిర్దిష్టత కావాలా?

2) విషయం (Context) సమస్య

అ) ఐక్యీకరణనా? ప్రత్యేకీకరణనా? ఆ) అభ్యసననా? బోధననా? ఇ) నిపుణులా? సాధారణ పండితులా?

2) నిర్వహణ (Management) సమస్యలు

అ) కేంద్రీకరణనా? వికేంద్రీకరణనా? ఆ) స్వయం ప్రతిపత్తా? జవాబుదారీ తనమా?

ఇ) ప్రజాస్వామ్యమా? కేంద్రీకృతమా? ఈ) మదింపా? గుర్తింపా?

### అవగాహన ప్రశ్నలు – అభ్యాసం 2

1. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో 1968 దాకా ఏ విద్యావిధానం అనుసరించారు?

అ) సార్జంట్ రిపోర్ట్ ఆ) నౌరోజీ రిపోర్ట్ ఇ) మెకాలే రిపోర్ట్ ఈ) నాయిక్ రిపోర్ట్

2. విద్యార్థులని చేర్పించడంలో ఎన్ని రాష్ట్రాలను వెనుకబడినవి అని గుర్తించారు?

అ) 5 ఆ) 6 ఇ) 9 ఈ) 10

3. భారతదేశంలో ఉన్నతవిద్య వ్యాప్తిలో ముఖ్య దశలు ఏవి? రెండు పంక్తుల్లో రాయండి :

...........................................................................................................

...........................................................................................................

...........................................................................................................

4. ఉన్నత విద్యకి సంబంధించిన మూడు సమస్యల్ని చెప్పండి :

అ)

ఆ)

ఇ)

## 26.5 నూతన విద్యావిధానం దిశలో

నూతన విద్యావిధానంలో నాలుగు అంశాలు వున్నాయి. అవి:

అ) పరిమాణాత్మక పరివ్యాప్తి

ఆ) సమానత్వం

ఇ) విశిష్టత, నవీనత

ఈ) జాతీయ, మానవతావాద, శాస్త్రీయ విలువలు.

### 26.5.1 పరిమాణాత్మక పరివ్యాప్తి :

1951లో 2.09 లక్షల ప్రాథమిక పాఠశాలలు ఉంటే 1985 నాటికి 5.5 లక్షలకు పెరిగాయి. ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు పెరిగాయి. ప్రాథమిక పాఠశాలలు పదిరెట్లు, ఉన్నత పాఠశాలలు తొమ్మిది రెట్లు పెరిగాయి. 1985లో



BRAOU

ప్రాథమిక పాఠశాలలు $1\frac{1}{2}$ లక్షలు వున్నాయి. ఉన్నత పాఠశాలలు 60,000 వున్నాయి. 1950–51 నాటికి కళాశాలల సంఖ్య 548 మాత్రమే వుంటే, 1985 నాటికి ఇది 3,500 అయింది. ఈ అంకెలు ఆర్ట్స్, సైన్స్, కామర్స్ కోర్సులకు సంబంధించింది మాత్రమే. వృత్తి కళాశాలల్ని ఈ గణాంకాలకు చేరిస్తే, 1985 నాటికి మొత్తం కళాశాలల సంఖ్య దగ్గర దగ్గర 5,000 వరకు వుంటుంది. ఆ రకంగా ఈ పెరుగుదల అమోఘం అని చెప్పాలి. 1985లో విద్యార్థుల సంఖ్య వందమిలియన్లకు పైగానే వుంటుంది. ఉపాధ్యాయుల సంఖ్య కూడా 3.5 మిలియన్లపైగానే వుంది. అయితే, జనాభా పెరుగుదలని, విద్యపట్ల మన నిబద్ధతనీ బట్టి చూస్తే, రాబోయే కొన్ని ఏళ్లలోనూ పరిమాణాత్మక వ్యాప్తి ఇంకా హెచ్చుగా వుండొచ్చు.

షెడ్యూల్డ్‌కులాలు షెడ్యూల్డ్ తరగతులు, బడుగు బలహీన వర్గాల వారిపిల్లలు, బాలికలు పాఠశాలలో చేరే సంఖ్య తక్కువగానే వుంది. అందుచేత వెనకబడినవిగా గుర్తించిన తొమ్మిది రాష్ట్రాలలోనూ, మరియు ఈ కులాలు, తరగతుల పిల్లల్ని చేర్చుకునేందుకు ప్రత్యేక కృషి జరుగుతోంది.

విద్యకు సంబంధించిన పరిమాణాత్మక వ్యాప్తి నియతవిద్యకే పరిమితం కాలేదు. అనియత విద్యలో కూడా పరిణామాత్మక వ్యాప్తి కనబడుతుంది. ముఖ్యంగా కొండప్రాంతాల్లో, తెగవాళ్లు అధికంగా వున్నచోట, పట్టణ మురికివాడల్లో, పనిచేస్తున్న పిల్లలకి సంబంధించీ అనియతవిద్య మరీ ముఖ్యం అని చెప్పాలి.

### 26.5.2 సమానత్వం

నూతన విద్యావిధానం విద్యావకాశాలని అందరికీ సమానంగా అందించడం మీద దృష్టి పెడుతుంది. ముఖ్యంగా ఇప్పటి దాకా అవకాశాలు లభించనివారి విషయంలో యిది దృష్టి పెడుతుంది.

1) **మహిళల సమానత్వం కోసం విద్య :** మహిళల హోదాని పెంచడానికి విద్య ఒక సాధనంగా పనిచేస్తుంది. కొత్తగా రూపొందించిన బోధనాంశాలతో, పాఠ్యగ్రంథాలతో, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడంతో పాలకులు, నిర్ణయాధికారుల దృక్పథాలు మార్చడంతో, విద్యాసంస్థల్ని ఎక్కువగా నిమగ్నం చెయ్యడంతో నూతన విద్యావిధానం కొత్త విలువల్ని అభివృద్ధి చేస్తుంది. వృత్తిపర, సాంకేతిక, ప్రొఫెషనల్ విద్యను నేర్చుకునేందుకు మహిళలు ఎక్కువగా పాల్గొవడం మీద దృష్టి లగ్నం చెయ్యాలి.

2) **షెడ్యూల్డ్ కులాల కోసం విద్య :** షెడ్యూల్డ్ కులాల విద్యాభివృద్ధిలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించబడుతుంది. ఈ కులాల వారు ఇతర కులాలతో సమంగా విద్యాపరంగా అభివృద్ధి చెందడం కోసం కింద పేర్కొన్న ప్రత్యేక చర్యల్ని తీసుకుంటారు.

- పేదరికంతో వున్న కుటుంబాలవాళ్లు తమపిల్లల్ని బళ్లకు పంపించేందుకు ప్రోత్సాహకాలు ఇవ్వడం క్రమం తప్పకుండా 14 యేళ్లు వచ్చేదాకా పిల్లల్ని అలా బడికి పంపే ఏర్పాట్లు.
- పాకిపని లాంటి అపరిశుభ్ర వృత్తుల్లో, వున్న కుటుంబాల పిల్లలు చదువుకునేందుకు మెట్రిక్ దాకా ఉపకారవేతనాలు అందించే పథకం.
- షెడ్యూల్డ్‌కులాల నుంచి ఉపాధ్యాయులుగా భర్తీచేసుకోవడం. పాఠశాలలు, బాలవాడీలుషెడ్యూల్డ్ కులాల పిల్లలకు అందుబాటులో వుండే రీతిలో యేర్పాటు చెయ్యడం.

ఇవన్నీ నూతన విద్యావిధానంలలో సూచించిన కొన్ని పథకాలు.

3. షెడ్యూల్డ్ తెగల విద్య :

- తెగల ప్రాంతాల్లో ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుకు ప్రాధాన్యం.
- విద్యావంతులైన యువకులకు తెగల ప్రాంతాల్లో బోధానారంగంలో పని చేసే ప్రోత్సాహం శిక్షణ ఇవ్వడం.



BRAOU

● ఆశ్రమ పాఠశాలల్లో సహా రెసిడెన్షియల్ స్కూళ్లని స్థాపించడం.

ఇవీ 1986 నూతన విద్యావిధానంలో ప్రతిపాదించిన కొన్ని చర్యలు.

విద్యాపరంగా వెనకబడిన వర్గాలకు సంబంధించి ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, కొండప్రాంతాల్లో, ఎడారి ప్రాంతాల్లో, సుదూరంగా రాకపోకల సౌకర్యం లేని ప్రాంతాల్లో విద్యాకార్యకలాపాల విస్తరణకు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు.

### 26.5.3 విశిష్టత, నూతన ఆలోచన :

నూతన విద్యావిధాన పత్రంలో ఇలా వుంది: "సంస్థలు, వ్యక్తులు విశిష్ట కృషి చేస్తే వారికి గుర్తింపు వుంటుంది. బహుమానం వుంటుంది. తక్కువ విద్యాప్రమాణాలు గల సంస్థల్ని అదుపు చేయాలి. ఆయా శాఖల పూర్తి నిమగ్నతతో విశిష్టతకీ, నూతన ఆలోచనకీ దోహదపడే వాతావరణం కలిగించబడాలి.

"ఎంపిక చేసిన సంస్థలకు వివిధరకాలుగా పాలన, ఆర్థిక విషయాలలో స్వయం ప్రతిపత్తి కల్పించబడుతుంది. జవాబుదారీతనంకోసం తగిన ఏర్పాట్లు చేయబడుతాయి." ఆధునికీకరణకు, పాతకాల అలవాట్లని నిర్మూలించడానికి ప్రాధాన్యం వుంటుంది.

### 26.5.4 జాతీయవాద, మానవతావాద, శాస్త్రీయ విలువలు :

"సమాజంలో మౌలిక విలువలు అడుగంటుకుపోవడం, నిరాశా నిస్పృహలు పెరుగుతూ ఆందోళనకరంగా వున్నాయి. దానితో పాఠ్యాంశాలలో మార్పులు అవసరం అవుతున్నాయి. విద్యను సామాజిక నైతిక విలువలని పెంపొందించేటట్లు చేసే బలమైన సాధనంగా వినియోగించుకోవచ్చు" అని విద్యావిధానం ప్రకటించింది.

"సాంస్కృతికంగా భిన్నత్వంగల మన సమాజంలో విద్య సార్వత్రిక, సమీకృత విలువలకు దోహదపడాలి. మన ప్రజల ఏకతకూ, సమగ్రతకు పాటుపడేదిగా ఉండాలి. తిరోగమన మనస్తత్వాన్ని, మతపర మౌఢ్యాన్నీ, హింసనీ, మూఢ నమ్మకాలనీ, కర్మవాదాన్ని ప్రేరేపించేదిగా ఉండకూడదు."

"ఈ పోటీ తత్వాన్ని పెంచేదిగానేగాక, దేశ వారసత్వం, జాతీయ లక్ష్యం, సార్వత్రిక దృక్పథం మీద అది ఆధారపడి. సానుకూలమైన విలువలను పెంపొందించేదిగా ఉండాలి.

ఇవాళ కులతత్వం, భాషా పరసంకుచిత భాషా దృష్టి, మతతత్వం వగైరాలు బాగా కనిపిస్తున్నాయి. వీటి దృష్ట్యా జాతీయ వాదం, మానవతావాదం, శాస్త్రీయ విలువలు మొదలైన వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఇటీవలి భారతదేశ చరిత్రను పరిశీలిస్తే రాష్ట్రాల మధ్య, భాషా బృందాల మధ్య, కులాల మధ్య, మతాల మధ్యా తగాదాలు పెరుగుతున్నాయని కనిపిస్తుంది. కాబట్టి ఈ విచ్ఛిన్నకర శక్తుల్ని ఎదిరించడం అనేది అన్ని స్థాయిల విద్యా పాఠ్య ప్రణాళికలో ప్రధానాంశంగా ఉండాలి. మానవతావాదం, జాతీయవాదం, శాస్త్రీయ విలువలను పెంచడానికి తగిన ప్రాధాన్యత యివ్వాలి.

### 26.6 సాంకేతిక పరిజ్ఞానం, విద్య, సామాజిక పరిణామం :

సామాజిక మార్పులో ముఖ్యమైనవి : విద్య సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి. నాగరికత చరిత్రలో, ఉత్పత్తి సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధితోమానవుడు అన్ని రకాల ముందడుగు వేశాడు. ఉత్పత్తికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిర్భవించగానే, ప్రకృతిలో ఆలానే తోటి మానవులతో నూతన సంబంధాలను ఏర్పరచుకోవడాన్ని మనం గమనించవచ్చు. మానవ విజ్ఞానం అభివృద్ధి చెందడానికి, అది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడానికీ ముద్రణా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి దోహదం చేసింది. ఇదేరకంగా శాస్త్ర, సాంకేతికరంగాలలో జరిగిన అభివృద్ధి ఫలితంగా ఆహారోత్పత్తిలో మార్పు వచ్చింది. భారీస్థాయిలో మానవ విధ్వంసానికి కూడా సాంకేతిక పరిజ్ఞానం దోహదం చేసిందనడంలో కూడా సందేహం లేదు. కాబట్టి ప్రత్యామ్నాయ సాంకేతిక పరిజ్ఞానం గూర్చి నేడు మనం మాట్లాడుకుంటున్నాం. అంటే

మానవ మనుగడకు అనుకూలంగా మారే నిపుణతలను మానవుడు స్వీకరించాలి. మానవుడు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి కొత్త విద్య కావాలి, మానవ సంబంధాల్లో తత్సంబంధమైన మార్పులు రావాలి. అందుచేత పురోగమిస్తూవున్న మానవ పరిణామంలో విద్య, సాంకేతిక పరిజ్ఞానాల ప్రాముఖ్యాన్ని పరిగణించడం సమంజసం.

బ్రిటిష్ విద్యను ప్రవేశపెట్టడంవల్ల భారతీయుల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ జీవితాల్లో మౌలికమైన మార్పులు వచ్చాయి. ఆధునిక జీవనశైలికీ, పురోగమించిన సమాచార వ్యవస్థ పరిపాలనా స్వామర్థ్యం, న్యాయ వ్యవస్థలో, పెరుగుతూవున్న రాజకీయాల్లో ఎక్కువగా ప్రజలు పాల్గొనడం లాంటి వాటన్నిటికీ విద్య వల్లే పునాదులు పడ్డాయి. పాఠశాలలు, విద్యాసంస్థలు పెరగడం వలన, ప్రింటింగ్ ప్రెస్ రావడం వల్ల ఆధునిక, సంప్రదాయ జ్ఞానం భారీస్థాయిలో దేశం నలుమూలలా వ్యాపించడం ఆరంభమైంది. ముద్రితపుస్తకాలు, వార్తాపత్రికలు, మాసపత్రికల వలన ప్రజల విజ్ఞాన సరిహద్దులు విస్తరించడానికి దోహదం చేసింది.

విద్య సాధారణంగా సామాజిక పరివర్తనకు భారీగా దోహద పడింది. సంస్కృతీకరణ క్రమంలో, పాశ్చాత్యీకరణ, లౌకిక వాద విస్తరణ; జాతీయ చైతన్యం పెరగడంలో విద్యచాలా దోహదం చేసింది.

సమాజంలోని వివిధ వర్గాల ప్రజల అధికారం, హోదా పెరగడానికి విద్యే ఒక ప్రధాన కారణం. పట్టణాల్లో విద్య వల్ల ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, దానితోపాటు విద్యావంతులైన జన సామాన్యంలో ఆత్మగౌరవం పెరగడానికి, సాంస్కృతిక వైవిద్యాలు తగ్గడానికీ, విద్యావంతుల్లో ఏకరూపత పెరగడానికీ విద్య ఒక సాధనం. భారత జనాభాలో విద్యావకాశాలు అందరికీ సమంగా అందకపోయినా విలువలకు, దృక్పథానికి జీవన శైలికి సంబంధించి విద్య చాలా అనుకూలమైంది. దీనివలన సమాజంలో నూతన భావాలు వచ్చాయి.

గ్రామీణ ప్రాంతాలలో ఒక కులానికి అధిపత్య స్వభావం రావడానికి విద్య కూడా ఒక కారణం, తక్కువ కులం వారు సమాజంలోని పై కులాలవారితో కలిసి సాగడానికి విద్య ఒక కారణం. సాధారణంగా సంస్కృతీకరణ ద్వారా కులాలు పై స్థాయికి ఎదగడానికి విద్యే కారణమని ఎం.ఎన్. శ్రీనివాస్ అభిప్రాయం.

ఇక విద్యవల్ల పాశ్చాత్యీకరణకూ అనుకూలత ఏర్పడింది. పాశ్చాత్యీకరణవల్ల పాత ఆచారాలు మారాయి. (సతి, బాల్యవివాహాలు, కులం కట్టుబాట్లు వగైరా). పాశ్చాత్య విలువల వల్ల కొత్త సంస్థలు (వార్తా పత్రికలు, ఎన్నికలు, పౌరసేవలు, లా కోర్టుల వగైరా) వచ్చాయి. పాశ్చాత్య సంసర్కంవల్ల మానవతా వాదం లాంటి విలువలు వచ్చాయి. అంటే కులం, ఆర్థిక స్థాయి, మతం, వయస్సు, స్త్రీ పురుష భేదం లాంటివి లేకుండా అందరి సంక్షేమం కోరేటటువంటి దృక్పథం అన్న మాట.

భారతదేశంలో ఆధునికీకరణ శక్తులకి విద్య సానుకూల అవకాశం కల్గించింది. పాశ్యాత్యదేశాలతో, వాళ్ల భావాలతో, ఆకాంక్షలతో, సంస్కృతితో సంపర్కం పెంచింది. సామాజిక ఆలోచనకు ఆ దశలో విద్యే నిజంగా సహకరించింది. పునర్వికాసయుగ మేధావులకు ప్రేరణ ఇచ్చింది. బెంగాల్‌లో రాజారామమోహనరాయ్ పునర్వికాస యుగానికి మార్గం వేశాడు.

లౌకికవాద దృష్టి భారత సమాజంలో పెరగడానికి విద్య దోహదం చేసింది. లౌకిక వాదం అనే పదబంధం లోగడ మతపరం అని భావించినది. ఇప్పుడు అలా కాదని తెలియజేస్తుంది. సాంప్రదాయిక విశ్వాసాలు, విలువలు భావాలు పోయి వాటి స్థానంలో ఆధునిక, శాస్త్రీయ విజ్ఞానం వుండే హేతువాదం రావడానికి విద్య దోహద పడుతోంది.

భారతదేశ జాతి రాజ్య భావన విద్య వల్ల వచ్చిందే. స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఉద్యమానికి విద్యావంతులే బలమైన నాయకత్వాన్ని అందించారు.

స్వాతంత్ర్యానంతర కాలంలో భారతదేశంలో విద్య వేగవంతమైన సామాజిక మార్పులకు, ఆర్థిక అభివృద్ధికీ, సమాజ ఆధునీకరణకు బాటలు వేసింది. సమాజంలోని బడుగు వర్గాల అభ్యున్నతిని కాంక్షించింది విద్యే. అయితే



BRAOU

సమానత్వం, సోదరత్వం, న్యాయం అనే భావాలు ప్రజానీకం యావన్మందికీ సమాన విద్యావకాశాలు వున్నప్పుడే వీలవుతాయి.

భారతదేశంలో విద్యావంతుల నిరుద్యోగానికి కారణం వలసపాలకులు ప్రవేశపెట్టిన విద్యావిధానమే. విద్యా విధానానికి సరైన దిశానిర్దేశం చెయ్యాల్సిన సమయం వచ్చింది. నూతన విద్యావిధానం సమాజంలో మారుతూవున్న అవసరాలకు ప్రతిబింబం కావాలని ఆశిద్దాం.

**అవగాహన ప్రశ్నలు - అభ్యాసం 3**

1. నూతన విద్యా విధానంలోని నాలుగు ప్రముఖ పార్శ్వాలు ఏమిటి?

అ)

ఆ)

ఇ)

ఈ)

2) విద్యావకాశాలను అందరికి సమానంగా కల్పించడంలో గుర్తుంచుకోవలసిన అంశాలు ఏవి?

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

..........................................................................................................................................

## 26.7 ముగింపు

భారతదేశంలో విద్యాభివృద్ధి జరిగిన తీరుల గురించి ఇందులో తెలుసుకున్నాం. వలస, వలసవాదానంతర దశలోని విద్యా విధానాలా గురించి పరిశీలించాం. వలస ప్రభుత్వంలోనూ, వలసపాలన తరువాత అనుసరించిన విద్యా విధానంలోని ప్రధాన అంశాలను పరిశీలించాం. విద్యా విధానంలో వచ్చిన మార్పుల గురించీ తెలుసుకున్నాం. భారతదేశంలో విద్యాభివృద్ధి గురించీ, సామాజిక పరిణామం గురిచీ ఈ భాగం మనకు సంక్షిప్తంగా వివరిస్తుంది.

## 26.8 ముఖ్య పదావళి :

| | | |
|---|---|---|
| Equity | : | జనాభాలో ఎవ్వరికీ ప్రత్యేక హోదా లేనిస్థితి; సమానత |
| Humanist | : | మానవ సంక్షేమం కోసం పాటుపడేవారు. |
| Values | : | మంచికీ, చెడుకీ; చేయవలసిందానికి, చేయకూడని దానికి మధ్య బేధాన్ని చూపించే మానసిక స్థితి. |
| Sanscritization | : | కింది తరగతుల వాళ్ల పై వర్గాల వాళ్ల విలువల్ని జీవన శైలినీ, కట్టు బాట్లనీ అనుసరించడం లేక అలవరచుకోవడం. |

## 26.1. అవగాహన ప్రశ్నలకు జవాబులు

అభ్యాసం 1

1) ఇ

2) ఇంగ్లండ్‌తో సమానంగా భారతదేశంలో పాలకవర్గాన్ని తయారు చెయ్యడం



BRAOU

3) ఇ

**అభ్యాసం 2**

1. అ)
2. ఈ)
3. వేగంగా విస్తృతమైన దశ, స్థిరీకృతమైన దశ
4. దిశా నిర్దేశ సమస్య విషయ సమస్య, నిర్వహణ సమస్య

**అభ్యాసం 3**

1. అ) పరమాణాత్మక విస్తృతి — ఆ) సమానత్వం
   ఇ) విశిష్టత, నూతన ఆలోచనలు — ఈ) జాతీయ, మానవతా వాద, శాస్త్రీయ విలువలు
2. మహిళల సమానత్వ కోసం విద్య
   షెడ్యూల్డ్ కులాల కోసం విద్య
   షెడ్యూల్డ్ తెగల కోసం విద్య

## 26.10 మాదిరి పరీక్షా ప్రశ్నలు

**I. కింది ప్రశ్నలకు 30 పంక్తులలో జవాబు రాయండి.**

1. భారతదేశంలో విద్యావ్యాప్తి కోసం వలస ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను వర్ణించండి.
2. భారతదేశ విద్యారంగంలో భారత జాతీయోధ్యమం చేసిన కృషిని పరిశీలించండి.
3. సామాజిక మార్పులో విద్యపాత్రను వివరించండి.
4. నూతన విద్యావిధానంలోని ప్రధానాంశాలపై ఒక వ్యాసం రాయండి.

**II. కింది ప్రశ్నలకు 15 పంక్తులలో జవాబు రాయండి.**

1. విద్యారంగంలో దేశం ప్రగతి సాధించకపోవడానికి గల కారణాలెట్టివి?
2. బేసిక్ విద్యాపధకం అంటే ఏమిటి?
3. వెనుకబడిన రాష్ట్రాలలో విద్యా స్థితిగతుల గూర్చి పేర్కొనండి.
4. 1944 సార్జెంట్ నివేధికపై ఒక సంక్షిప్త వ్యాసం రాయండి.

BRAOU

# డా॥ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## జూబిలీహిల్స్, హైదరాబాద్ - 33.

# సామాజిక విజ్ఞానం : మౌలికాంశాలు

పాఠ్య ప్రణాళిక

**ఖండం - I : మానవుడు, సామాజిక పరిణామం - ఒక దృక్పథం**

భాగం-1 : మానవ అధ్యయనం - దృక్పథాలు

భాగం-2 : పనిముట్లు తయారుచేసి, ఉపయోగించే జీవిగా మానవుడు

భాగం-3 : ఆలోచన జీవిగా మానవుడు

భాగం-4 : సామాజిక పరివర్తన, పరిణామం

**ఖండం - II : సామాజిక పరిణామ దశలు**

భాగం-5 : సంచార, నదీలోయ నాగరికతలు (హరప్ప నాగరికతతోపాటు)

భాగం-6 : భూస్వామ్య సమాజాలు

భాగం-7 : పునరుజ్జీవనం, మతసంస్కరణోద్యమం - హేతువాద యుగం

భాగం-8 : పారిశ్రామిక విప్లవం (పారిశ్రామికానంతర సమాజం)

భాగం-9 : ప్రజాస్వామ్యం, సామ్యవాదం

భాగం-10 : సమాచార సమాజం

**ఖండం - III : స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం**

భాగం-11 : భారతదేశంలో వలస పాలన

భాగం-12 : జాతీయోద్యమం

భాగం-13 : భారత జాతీయోద్యమ వారసత్వం

భాగం-14 : మూడో ప్రపంచం, స్వతంత్ర్య భారతావని ఆవిర్భావం

**ఖండం - IV : భారతదేశ అభివృద్ధి సమస్యలు**

భాగం-15 : భౌగోళిక సందర్భం

భాగం-16 : ఆర్థిక సందర్భం

భాగం-17 : సామాజిక సందర్భం

భాగం-18 : రాజకీయ సందర్భం

భాగం-19 : సాంస్కృతిక సందర్భం

**ఖండం - V : సామాజిక పరివర్తన**

భాగం-20 : రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పరివర్తన రీతులు

భాగం-21 : అభివృద్ధి ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం

భాగం-22 : సమాజంలో స్త్రీల పాత్ర

భాగం-23 : పర్యావరణ - నిలకడైన అభివృద్ధి

భాగం-24 : మానవ హక్కులు

భాగం-25 : జాతీయ సమైక్యత సమస్యలు

భాగం-26 : విద్య - సామాజిక మార్పు

BRAOU

# డా॥ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

## సామాజిక శాస్త్రాల విభాగం

## బి.ఏ. / బి.కాం. / బి.యస్సీ. మొదటి సంవత్సరం

## కోర్సు - 4 : సమాజ విజ్ఞానం : మౌలికాంశాలు

సమయం 3 గం॥లు — మాదిరి పరీక్షా పత్రం — గరిష్ట మార్కులు : 100

కనిష్ట మార్కులు : 35

విభాగం - **A** : 15 x 4 = 60 మార్కులు

సూచన: క్రిందివాటిలో ఏ నాల్గింటికైనా 30 పంక్తులలో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు 15 మార్కులు.

1. బ్రిటీష్ వలసపాలన కాలంలో భారతదేశంలోని పరిస్థితులను వివరించండి.
2. 1857 సిపాయిల తిరుగుబాటుకు గల కారణాలు, దాని ప్రభావాలను వివరించండి.
3. లౌకికవాదంపై నెహ్రూ, గాంధీల అభిప్రాయాలను వివరించండి.
4. స్వతంత్ర భారతదేశం అనుసరించిన రాజకీయ, ఆర్థిక విధానాల గురించి వివరించండి
5. "భారతదేశ భౌగోళిక స్థితి ఏకత్వంలోనే భిన్నత్వాన్ని ప్రతిబింబిస్తుంది" చర్చించండి.
6. నల్లధనం ఏర్పడటానికి గల కారణాలను, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావాలను వివరించండి.
7. మానవ సమాజాల పరివర్తన తీరును వివరించండి.
8. మానవ హక్కుల పరిరక్షణలో ప్రభుత్వేతర సంస్థల పాత్రను చర్చించండి.

B R A O U

విభాగం - **B** 5 x 8 = 40 మార్కులు

సూచన : క్రిందివాటిలో ఏ ఐదింటికైనా 15 పంక్తులలో జవాబు రాయండి. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు

1. వలసవాదం అంటే ఏమిటి? దాని లక్షణాలు ఏమిటి?
2. స్వదేశీ ఉద్యమం అంటే ఏమిటి?
3. క్యూబా ఆర్థికాభివృద్ధిపై సంక్షిప్త వ్యాసం వ్రాయండి.
4. పంచశీల సూత్రాల గురించి వ్రాయండి.
5. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ సంస్థల ప్రాధాన్యతను వివరించండి.
6. భారత రాజ్యాంగ ప్రధాన లక్షణాలను వివరించండి.
7. ప్రజల భాగస్వామ్యం అంటే ఏమిటి?
8. బీజింగ్ సమావేశంలో చర్చించిన స్త్రీల సమస్యల గూర్చి వివరించండి.
9. పర్యావరణ అర్థాన్ని, ప్రాధాన్యతను వివరించండి.
10. సామాజిక మార్పులో విద్య పాత్రను చర్చించండి.

BRAOU

BRAOU

BRAOU